ఈనాడు
అల్లూరి సీతారామరాజు

గురువారం 4 డిసెంబరు 2025

దారంతా బురద.. రోజంతా బాధ!

జి.మాడుగులలో రోడ్డుపై బురద కారణంగా వాహనదారుల పాట్లు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల - పాడేరు మార్గంలో జాతీయ రహదారి 516-ఈ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇదే సమయంలో వర్షం కారణంగా రహదారి పూర్తిగా బురదమయమైంది. దీంతో ఇక్కడ ప్రయాణం ప్రజలకు నరకప్రాయంగా మారింది. బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, లారీలు బురదలో ఇరుక్కుపోయి కదలలేని పరిస్థితి ఏర్పడింది. రహదారిపై ఎక్కడ చూసిన వాహనాలు దారిపొడవునా నిలిచిపోయాయి. కొద్దిదూరం ప్రయాణించడానికి గంటల సమయం పడుతోందని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు బురదలో పడుతూ, లేస్తూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు, ఉద్యోగులు రోజువారీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణ పనులు సక్రమంగా నిర్వహించకపోవడం, ఒకే సమయంలో రహదారి మొత్తంగా పనులు చేయడం, వర్షంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం ఈ పరిస్థితికి కారణమని చెబుతున్నారు. వాహనాలు వెళ్లేందుకు తాత్కాలికంగా అప్రోచ్ రహదారి అయినా నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సీలేరు నదిలో భారీ చేప

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరుకు సమీపాన కొందుగూడం వద్ద సీలేరు నదిలో గిరిజనుల వలకు బుధవారం భారీ చేప చిక్కింది. సుమారు 22 కేజీల బరువున్న ఈ చేపను స్థానికులు దోబీ జాతికి చెందిన చేపగా పిలుస్తారు. ఈ చేపను స్థానికంగా రూ.4400కి కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో ఇటీవల కాలంలో సీలేరు నదిలో దొరికిన పెద్ద చేప ఇదే.

ఇంకాస్త సరదాగా.. చూసొద్దాం అరకు!

కుండల తయారీని తిలకిస్తున్న పర్యాటకులు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రాఊటీ అరకులోయను పర్యాటకులకు మరింత ఆకర్షించేందుకు వీలుగా ఈనెల 6 నుంచి రెండు రోజులపాటు 'అరకు కల్చరల్ ఫెస్టివల్'ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుత పర్యాటక సీజన్‌లో సందర్శకులను మరింత అలరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రైకసమ్, విస్తారా రిసార్ట్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. పర్యాటకులకు కేవలం రూ. 299 ప్రవేశ రుసుం ద్వారా వీటిని ఆస్వాదించే వెసులుబాటుని కల్పిస్తున్నారు.

ఫెస్ట్‌లో ఏముంటాయంటే..: రెండు రోజులపాటు నిర్వహిస్తున్న అరకు కల్చరల్ ఫెస్టివల్‌లో మొదటి రోజు అడ్వెంచర్, క్రాఫ్ట్స్. రెండో రోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాతో పాటు గిరిజన వాయిద్యకారులతో డప్పు, మృదంగ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. అరకు కాఫీని ఆస్వాదించే అవకాశాన్ని పర్యాటకులకు కల్పిస్తారు. ఇందులో భాగంగా స్వయంగా నిపుణుల సమక్షంలో దీనిని తయారుచేసే అవకాశాన్ని అందుబాటులో ఉంచుతారు. అదేవిధంగా బొంగులో చికెన్‌ను ఆస్వాదించడం, చికెన్‌ని కాల్చే విధానాన్ని స్వయంగా వీక్షించే వెసులుబాటు కల్పిస్తారు. దీంతోపాటు సంప్రదాయకంగా కుమ్మరి చక్రంతో కుండలు తయారు చేయటం.. వెదురుతో తయారు చేసే బొమ్మలు రూపొందించడాన్ని ఈ వేడుకలో వీక్షించొచ్చు.

జేబులు నింపితేనే జన్‌మన్

పెదబయలు, న్యూస్‌టుడే

గృహనిర్మాణం పేదల కల. పైసా పైసా కూడబెట్టి సొంత గూడు సమకూర్చుకోవాలన్న వారి ఆశలను కొందరు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ప్రభుత్వ సాయంతో నిర్మించుకునే ఇళ్లకు సకాలంలో బిల్లులు చెల్లించాలంటే లంచం ఇవ్వాల్సిందేనంటూ గిరిజన లబ్ధిదారులను భయపెడుతున్నారు. పెదబయలు మండలం జామిగుడ పంచాయతీలోని జామిగుడ, కెందుగూడ, కొత్తగిగూడ, కొత్తూరు, మెట్టగూడ, చింతల వీధి, గుంజివాడ, సర్సిగుడ, గబ్బంగి తదితర 14 గ్రామాల్లో పీఎం జన్‌మన్ పథకం కింద సుమారు 230 ఇళ్లు మంజూరు చేశారు. పాకలు తొలగించి కొని పక్కా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. బిల్లులు చెల్లించాలంటే ఒక్కో లబ్ధిదారుడు రూ. 6 వేల వరకు చెల్లించాలని గ్రామ స్థాయి నాయకులు వసూళ్లు మొదలెట్టారు. ఒకేసారి ఇవ్వలేమని విడతల వారీగా అయినా ఇవ్వాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. మొదటి విడత బిల్లుకు రూ. 2 వేలు, తరవాత మరో రూ. 2 వేలు, చివరి బిల్లుకు రూ. 2 వేల చొప్పున డిమాండ్ చేస్తున్నారని లబ్ధిదారులు వంతాల సురేష్, మల్లేశ్వరరావు, కామరాజు, వెంకటరావు, నాగేష్, తదితరులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇల్లు మధ్యలో ఆగిపోతుందని భయంతో చాలామంది లబ్ధిదారులు చెల్లించామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పంచాయతీలో ఎక్కడ చూసినా మొండిగోడలతో ఆగిపోయిన ఇళ్లే కనిపిస్తున్నాయి. పనులు చేసినా బిల్లులు ఇవ్వలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా కొంతమంది ఇళ్ల పూర్తిచేసుకున్నారు. వెంటనే స్పందించి బిల్లులు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

గృహ లబ్ధిదారుల నుంచి వసూళ్లు

అసంపూర్తిగా నిలిచిన ఇంటివద్ద మహిళ

రూ. 6 వేలు అడిగారు: నిర్మితమవుతున్న ఇల్లుకు బిల్లులు చెల్లించాలంటే రూ. 6 వేలు ఇవ్వాలని సర్పంచి భర్త అడిగారు. చేసేది ఏమీలేక సొమ్ము చెల్లించాం. చివరి బిల్లు చెల్లించకపోవడంతో ఎక్కడున్న నిర్మాణాలు అక్కడే ఆగిపోయాయి. - వంతాల సురేష్, కెందుగూడ, జామిగుడ పంచాయతీ, పెదబయలు మండలం

ఒక్కపైసా తీసుకోలేదు: ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారుల నుంచి ఒక్క పైసా కూడా నేను తీసుకోలేదు. గృహనిర్మాణసంస్థ ఏఈ గతంలో వచ్చి తనకు ప్రతి ఒక్కరి వద్ద నుంచి రూ. 15 వేలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయ ఖర్చుల కోసం ఒక్కో బిల్లుకు రూ. ఆరువేల వసూలు చేసుకోవాలని గృహనిర్మాణ సంస్థ సిబ్బందికి చెప్పా! వారే వసూలు చేసుంటారు. నేను వసూలు చేసినట్లు రుజువుచేస్తే ఎటువంటి విచారణకైనా సిద్ధం. - తెరవాడ వెంకటరావు, జామిగుడ

ఏడేళ్లయింది.. ఏం మారకుంది!

అటవీ అభ్యంతరాలతో తాళ్లపాలెం-వాడపల్లి నడుమ నిలిచిన రోడ్డునిర్మాణం

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం మండలం పందిరిమామిడి నుంచి వై.రామవరం మండలం చవిటిదిబ్బల ఏళ్ల గడుస్తున్నా గ్రహణం వీడటం లేదు. ఎప్పుడు రహదారి నిర్మాణం పూర్తవుతుందా అని ఎదురుచూస్తున్న గిరిజనులకు నిరాశే మిగులుతోంది. 30 కిలోమీటర్ల బీటీ రోడ్డుతోపాటు మార్గమధ్యలో కొండవాగులపై కల్వర్టు నిర్మాణం నిమిత్తం ఏడేళ్ల క్రితం రూ. 29 కోట్లు మంజూరయ్యాయి. అయితే 20 కిలోమీటర్ల రోడ్డు పనులతోపాటు కల్వర్టు పనులను పూర్తి చేశారు. మిగిలిన రోడ్డు పనుల్లో తాళ్లపాలెం నుంచి వాడపల్లి వరకు 10 కిలోమీటర్ల మేర అటవీ అభ్యంతరాలతో నిలిచిపోయాయి. కేవలం మెటల్ పరిచి వదిలేశారు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే రంపచోడవరం, మారేడుమిల్లి, వై.రామవరం మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పలుమార్లు ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారితోపాటు ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. అయినప్పటికి నేటికి రోడ్డు పనులు పూర్తి కాలేదు.

అటవీశాఖ అలక...: పందిరిమామిడి-చవిటిదిబ్బల రోడ్డు నిర్మాణం అటవీ అభ్యంతరాలతో తాళ్లపాలెం-వాడపల్లి వరకు పది కిలోమీటర్ల రోడ్డు పనులు నిలిచిపోయాయి. అయితే దీనిపై ఆర్‌అండ్‌బీ అధికారులు అటవీశాఖకు పరిహారం కింద రూ. 90 లక్షలను చెల్లించడంతో పాటు రహదారిలో నష్టపోతున్న భూమికి సంబంధించి మరోచోట భూమిని కేటాయించారు. అయితే చూపించిన భూమికి సర్వే నంబరు జాప్యంతో రోడ్డు పనులు నేటికీ ప్రారంభంకాలేదు.

జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లినా..: పందిరిమామిడి-చవిటిదిబ్బల రోడ్డు అటవీ అభ్యంతరాలతో నిలిచిపోవడం వల్ల రంపచోడవరం మండలంతో పాటు మారేడుమిల్లి, వై.రామవరం మండలాలకు చెందిన పలు గ్రామాల గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే శిరీషాదేవి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డంతా పూర్తయిన తాళ్లపాలెం-వాడపల్లి రోడ్డు అటవీ అభ్యంతరాలతో నిలిచిందని దీనికి సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు రూ. 90 లక్షలు పరిహారం సైతం చెల్లించినా రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై చర్యలు తీసుకొంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఇళ్ల మంజూరుకు మరోసారి గడువు పొడిగింపు

కూనవరం, న్యూస్‌టుడే: పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన 2.0 పథకంలో నమోదు గడువు మరోసారి పొడిగించింది. వాస్తవంగా ఈ ఏడాది ఏప్రిల్‌లోనే గడువు ముగిసినా రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా నవంబరు నెలాఖరు వరకు గడువు పెంచారు. అయినా కొందరు లబ్ధిదారులు నమోదు కాకుండా ఉండడంతో మరో 15 రోజులు (ఈ నెల 14 వరకు) అవకాశం కల్పించారు. దీంతో గృహ నిర్మాణ, సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది చివరి లబ్ధిదారులను వెతికి సర్వే చేస్తున్నారు. చివరి లబ్ధిదారు వరకు ఈ పథకాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా అధికారులు వేగంగా సర్వే పనులు చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు చేసిన సర్వేలో 75 వేలకు పైగా నమోదులు జరిగాయి. అదనపు గడువు ఇవ్వడం వల్ల 18,500 మందికి అవకాశం దొరికింది. మరోసారి ఈ గడువు పెంచడంతో అయిదు నుంచి ఆరు వేల మందికి అదనంగా లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు జరిగిన నమోదులో జి.మాడుగుల 7,458, ముంచంగిపుట్టు 6,038, పెదబయలు 5,784, అనంతగిరి 5,591, అరకలోయ 5,512 నమోదులతో ముందు వరుసలో ఉన్నాయి. చింతూరు డివిజన్ నుంచి చింతూరు 2,050, ఎటపాక 1,811, వరరామచంద్రాపురం 403, కూనవరంలో 377 చొప్పున పేర్లు నమోదు చేశారు. విలీన మండలాల్లో పోలవరం ప్రభావం ఉండడంతో ఆశించిన మేర నమోదు కావడం లేదు.

సర్వే చేస్తున్న గృహనిర్మాణ సంస్థ అధికారులు

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ దినేష్‌కుమార్ హెచ్చరించారు. పాడేరులో బుధవారం జిల్లాస్థాయి వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రిజిస్టర్ కాని 15 అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను తక్షణమే రిజిస్ట్రేషన్ చేసి వెంటనే అందుబాటులో తీసుకురావాలన్నారు. స్కానింగ్ చేయటానికి వైద్య విధాన పరిషత్ పరిధిలోని గైనకాలజిస్టులను ప్రతి నెల 9, 10 తేదీల్లో వినియోగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కృష్ణమూర్తినాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ హేమలత, డాక్టర్ నరసింగరావు, డాక్టర్ శ్రీలత, సృజన, జిల్లా డిప్యూటీ డీఎం పి.సింహాచలం, ఐసీడీఎస్ పీడీ ఝాన్సీరామ్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లాలో ఈనెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలకు తప్పనిసరిగా చుక్కలమందు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ వైద్యాధికారులకు, పిల్లల తల్లిదండ్రులు వేయించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 1,954 పాఠశాలలతోపాటు 225 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఐదేళ్లలోపున్న 1,23,037 మంది పిల్లలకు మందు వేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సేంద్రియ సాగుతో అధిక దిగుబడి: ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలంటే రైతులు సేంద్రియ వ్యవసాయం చేయడం తప్పనిసరని కలెక్టర్ సూచించారు. గుత్తులపుట్టు గ్రామంలో బుధవారం జరిగిన 'రైతన్నా మీకోసం' ముగింపు సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఘన జీవామృతం, ద్రవ జీవమృతం వినియోగించడం, సేంద్రియ వ్యవసాయం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. గబ్బంగి సర్పంచి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్. నంద్, డీపీఎం భాస్కరరావు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి అప్పారావు, వీహెచ్‌ఓ జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా తనిఖీలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. మావోయిస్టులు పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహిస్తుండటంతో గాలింపులు చేపడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి మావోయిస్టులు ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోకి ప్రవేశించారని భావిస్తున్న పోలీసులు సరిహద్దులో నిఘా పెంచారు. ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్ పరిధిలో జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆర్‌ఎస్సై అనిల్‌కుమార్ బుధవారం ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించి వాహన చోదకుల రికార్డులను తనిఖీ చేశారు. రూఢకోట ఔట్‌పోస్టు పరిధిలోనూ సాయుధ పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. వారోత్సవాలు ముగిసే వరకు పాడేరు నుంచి బూసీపుట్టు, జామిగుడ వెళ్లే ఆర్టీసీ సర్వీసును కుమడ వరకు, మధురువాడ నుంచి జోలాపుట్టు, పాడేరు నుంచి దోడిపుట్టు వెళ్లే రాత్రి సర్వీసులను ముంచంగిపుట్టు పోలీసు స్టేషన్ వరకు పరిమితం చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు.

సెల్లూం కూడలి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సినిమా చిత్రీకరణ నిలిపివేత: మోతుగూడెం, న్యూస్‌టుడే: రవితేజ హీరోగా నటిస్తున్న నూతన సినిమా మోతుగూడెం పరిసర ప్రాంతాల్లో మూడు రోజులపాటు చిత్రీకరించిన అనంతరం నిలిచిపోయింది. పొల్లూరులో బుధవారం రవితేజతో కొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. మన్యంలో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) వారోత్సవాలు ఈనెల రెండు నుంచి 8 వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సినిమా చిత్రీకరణను బుధవారం మధ్యాహ్నం నుంచి నిలిపివేశారు. 250 మందికిపైగా చిత్ర యూనిట్ బృందాన్ని ఖాళీగా ఎనిమిది రోజులపాటు రిసార్ట్స్‌లో ఉంచి వసతి కల్పించడం చాలా ఖర్చుతో కూడిన పనికావడంతో వారిని హైదరాబాద్ పంపించారు. తిరిగి సినిమా చిత్రీకరణ రెండో షెడ్యూల్ జనవరిలో ఉంటుందని చిత్ర బృందం తెలిసింది.

'సూపర్-50' విద్యార్థులకు క్విజ్ పోటీలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో 10/10 సాధన నిమిత్తం 'సూపర్-50'కి ఎంపికై ప్రత్యేక శిబిరాల్లో శిక్షణ పొందుతున్న పదో తరగతి విద్యార్థులకు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు పి.బి.పరిమళ ఆధ్వర్యంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన నిమిత్తం 'సూపర్-50' పేరుతో ప్రత్యేక శిక్షణ నిర్వహించి బోధన చేస్తున్న సంగతి తెలిసిందే. పాడేరు మండలం మోదాపుట్టు, గుత్తులపుట్టు ఆశ్రమాల్లో.. చింతపల్లి మండల పరిధిలో రెండు కేంద్రాల్లో (బాలురు, బాలికలకు వేర్వేరుగా) ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించినట్లు డీడీ పరిమళ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో జిల్లా ఉత్తమ స్థానం సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

జిల్లా ఉప వైద్యాధికారిపై నేడు విచారణ

చింతూరు, న్యూస్‌టుడే: జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖాధికారి పుల్లయ్యపై గురువారం చింతూరులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉప సంచాలకులు విచారణ చేపట్టనున్నారు. చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈయనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు కొందరు రాష్ట్ర అధికారులకు ఇటీవల ఫిర్యాదులు చేశారు. నిధుల దుర్వినియోగంతోపాటు ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బందిని వేధిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరగనుంది.

★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని భద్రాచలం ఐటీడీఏ పరిధిలో వైద్యుడిగా విధుల్లో చేరినప్పటి నుంచి పుల్లయ్య ఈ ప్రాంతంలోనే పలు హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విభజనకు తరవాత విలీన మండలాల్లో వైద్యుడిగా విధుల్లో చేరారు. విభజన తర్వాత చింతూరు కేంద్రంగా జిల్లా ఉప వైద్యాధికారి పోస్టును ప్రభుత్వం మంజూరుచేసింది. గతంలో భద్రాచలంలో అదనపు జిల్లా వైద్యాధికారిగా అనుభవం ఉండటంతో ఆయనకు జిల్లా ఉప వైద్యాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. 2022 నుంచి ఆయనకు పూర్తి బాధ్యతలు అప్పగించారు. పలువురు రాజకీయ నాయకులు గతంలోనే పుల్లయ్యపై ఫిర్యాదులు చేశారు. కానీ పలు కారణాలతో వాటిపై సమగ్ర విచారణ జరగలేదు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులే నేరుగా రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. వైద్యులతో పొసగకపోవడంతోపాటు దీర్ఘకాలంగా ఈ ప్రాంతంలోనే పనిచేస్తున్న నేపథ్యంలో ఈ విచారణ తరవాత పుల్లయ్యను బదిలీ చేసే అవకాశం ఉందని సమాచారం.

ఇంకా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వద్ద జరుగుతున్న పనుల నేపథ్యంలో గోదావరిలో నీటి మట్టం పెరుగుతూనే ఉంది. బుధవారం సాయంత్రానికి గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపైకి వరద నీరు చేరింది. ఆలయం సమీపంలోని మొత్తం దుకాణాలను వరద నీరు ముంచెత్తింది. అమ్మవారి ఆలయం పూర్తిగా వరద ముంపునకు గురైంది. పి.గొందూరు- దండంగి గ్రామాల మధ్య పలు చోట్ల ఆర్‌అండ్‌బీ రహదారిపైకి వరద నీరు చేరడంతో సీతానగరం వైపునకు వాహనాల రాకపోకలు స్తంభించాయి. పూడిపల్లి, చిన్నరమణయ్యపేట పంచాయతీల పరిధిలోని పంట భూముల్లో వేసిన మొక్కజొన్న చేలను వరద నీరు ముంచెత్తడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సీతపల్లి వాగులో వరద ఉద్ధృతి పెరగడంతో సీతారం వద్ద సీతపల్లి వాగులో రాకపోకలకు అంతరాయం నెలకొంది. మరో రెండు రోజులపాటు గోదావరి పెరుగుదల ఉంటుందని తెలుస్తోంది.

పోశమ్మగండి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై నీరు

నర్సీపట్నానికి నాలుగులైన్ల రోడ్డు

నర్సీపట్నం గ్రామీణం, మాకవరపాలెం, న్యూస్‌టుడే

నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని పెదబొడ్డేపల్లి కూడలి నుంచి మాకవరపాలెం మీదుగా కశింకోట మండలం తాళ్లపాలెం వరకు 32 కి.మీ. రోడ్డును జాతీయ రహదారిగా మార్పు చేసి నాలుగు వరసలుగా అభివృద్ధి చేయనున్నారు. దిల్లీకి చెందిన ప్రైవేట్ కన్సల్టెన్సీ బృందం, రోడ్లు భవనాల శాఖ అధికారులు ఇటీవల ఈ రోడ్డును పరిశీలించి వెళ్లారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు.

★ ప్రస్తుతం 7 మీటర్ల వెడల్పు ఉన్న ఈ రోడ్డును 14 మీటర్లకు విస్తరించనున్నారు. 21 చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉంటుంది. కొండల అగ్రహారం, తాళ్లపాలెం సంత సమీపంలో వంతెనలను విస్తరిస్తారు.

మాకవరపాలెం మండలం యరకన్నపాలెం నుంచి ఎలమంచిలి మండలాన్ని కలుపుతూ రెండు కొండల మధ్య నుంచి రోడ్డు నిర్మాణానికి కొద్దిరోజుల కిందట చర్యలు మొదలయ్యాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూముల్లో తొలుత పనులు పూర్తి చేసి అనంతరం విస్తరణకు అవసరమైన అటవీ భూమిని సేకరించనున్నారు. ఎలమంచిలి రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

మాకవరపాలెం వద్ద ఇరుగ్గా ఉన్న రహదారి

★ మాకవరపాలెం మండలం పారిశ్రామికంగా విస్తరిస్తోంది. రాచపల్లిలో ఇప్పటికే అల్యూమినియం కర్మాగారం నడుస్తోంది. కాఫీ పరిశ్రమ ఏర్పాటుకు జీసీసీ ఇటీవల భూములు తీసుకుంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు వందల ఎకరాలను సిద్ధం చేస్తున్నారు. ఎంఎస్ఎంఈ పార్కుకు ఇటీవల సభాపతి అయ్యన్న శంకుస్థాపన చేశారు.

భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రోడ్డు విస్తరణ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అల్యూమినియం కర్మాగారం నుంచి తాళ్లపాలెం వరకు రహదారి మరమ్మతుకు కొద్దిరోజుల కిందట పరిశ్రమ యాజమాన్యం రూ.25 లక్షలు కేటాయించింది. కలెక్టర్ నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభంకానున్నాయి.

సచివాలయాల్లో కౌశలం పరీక్షలు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో కంప్యూటర్ ఆధారిత కౌశలం పరీక్షలు జరుగుతున్నాయి. ప్రభుత్వం కౌశలం సర్వే నిర్వహించి వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లు ముందుగా నమోదు చేసింది. వీరందరికి ఈనెల 6 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం సచివాలయాలకు వెబ్‌కెమెరాలు, ఇతర పరికరాలు అందించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ముందుగా ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి నాలుగు గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సచివాలయాల ఉద్యోగులు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. సర్వర్ సమస్యతో బుధవారం చాలాచోట్ల అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు.

తెల్లరాయి క్వారీ తవ్వకాలు నిలిపివేయాలి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తెరపల్లిలోనున్న తెల్లరాయి (గ్రానైట్) క్వారీ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, క్వారీ వల్ల గ్రామ గిరిజనులు అస్వస్థతకు గురవుతున్నారని గ్రామానికి చెందిన గిరిజనుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు బుధవారం మైనింగ్ అధికారులు విచారణ చేపట్టారు. మైనింగ్ టెక్నికల్ అధికారి హరీశ్, సిబ్బంది క్వారీలో జరుగుతున్న తవ్వకాలు, రికార్డులు తనిఖీ చేశారు. స్థానిక గిరిజనులతో మాట్లాడారు. లక్ష్మి ఎస్టీ మైనింగ్, లీజింగ్ లేబర్ కాంట్రాక్టు మ్యూచవల్ ఎయిడెడ్ కార్పొరేటర్ సొసైటీ ప్రభుత్వ అనుమతులతో గ్రానైట్ తవ్వకాలు నిర్వహిస్తుందన్నారు. స్థానిక గిరిజనులు మాట్లాడుతూ క్వారీలో తవ్వకాలు నిర్వహించడం వలన వాయు కాలుష్యం పెరిగిపోతోందని, తెరపల్లి గ్రామంలో 16 మంది ఈ వ్యాధి బారినపడ్డారన్నారు. గ్రామస్థులు నీటి కాలుష్యం వలన తరుచూ వ్యాధులకు గురవుతున్నారన్నారు. క్వారీలో తవ్వకాలు తక్షణమే నిలిపివేసి, గ్రామస్థుల ఆరోగ్యాలు కాపాడాలని స్థానిక గిరిజనులు మైనింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టరుకు అందజేస్తామని, కలెక్టర్ తదుపరి చర్యలు తీసుకుంటారని మైనింగ్ అధికారులు తెలియజేశారు.

తెరపల్లి గ్రామంలో విచారణ నిర్వహిస్తున్న మైనింగ్ అధికారులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్ | పదవీ విరమణ శుభాకాంక్షలు | జన్మదిన శుభాకాంక్షలు | లీగల్ ప్రకటనలు | జయంతి, వర్ధంతి | అంత్యక్రియలు,

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

నగరానికే తలమానికం.. హెల్త్ సిటీ!

విశాఖలో అత్యాధునిక శస్త్రచికిత్సలు

హెల్త్‌సిటీలో ఆసుపత్రులు

ఈనాడు, విశాఖపట్నం: హనుమంతవాక కూడలి నుంచి ముడసర్లోవ రోడ్డు వరకు వరుసగా అన్నీ ఆసుపత్రులే. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న విశాఖ వైద్య విజ్ఞాన సంస్థతోపాటు అనేక ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. అదే చినగదిలి పరిధిలోని హెల్త్ సిటీ. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన హెల్త్ సిటీ వైద్య పర్యాటకాన్ని ఆకర్షిస్తోంది. రోగులు అత్యాధునిక చికిత్స కోసం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లకుండా.. ఇక్కడే అన్నిరకాల శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ★ వాటిలో ఆర్థోపెడిక్, కీళ్ల మార్పిడి, గుండె, సంతాన సాఫల్య, రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇక్కడి ఆసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలతోపాటు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులున్నారు.

2006లో ఏర్పాటు: ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలందించేందుకు 2006లో చినగదిలిలో హెల్త్‌సిటీ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ) దాదాపు 100 ఎకరాలు కేటాయించింది. ప్రైవేటు ఆసుపత్రులు నెలకొల్పడానికి మార్కెట్ ధర కంటే తక్కువకే స్థలాలు కేటాయించారు.

★ అప్పట్లో ఎకరాకు రూ.2.4 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు తీసుకున్నారు. ప్రస్తుతం అక్కడ 18 ప్రైవేటు ఆసుపత్రులుండగా.. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి రోగులు వస్తుంటారు.

★ మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో వెళ్తున్న రోగులను కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు దోచుకుంటున్నాయనే ఫిర్యాదులున్నాయి.

ఫిర్యాదులూ ఉన్నాయ్..

★ శస్త్రచికిత్స చేయించుకుంటే వివిధ రుసుముల పేరిట జేబులు గుల్ల చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి.

★ హెల్త్‌సిటీలోని ఆసుపత్రుల్లో మొత్తం ఓపీ సేవల్లో 10 శాతం పేద, దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలకు ఉచితంగా సేవలందించాలి.

★ 15 శాతం పడకలు ఉచితంగా పేదలకు చికిత్స అందించేందుకు కేటాయించాలి.

★ ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచిత చికిత్స అందించాలి. కొన్ని ఆసుపత్రుల్లో ఏపీఐఐసీ విధించిన ఈ నిబంధనలను పట్టించుకోవట్లేదని ఆరోపణలున్నాయి.

మాడవీధుల్లో శోభాయాత్ర నిర్వహిస్తున్న ఈవో సుజాత, అర్చకులు, భక్తులు

నృసింహ దీక్ష.. భక్తులకు రక్ష

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న స్వామి భక్తులు పవిత్రంగా ఆచరించే శ్రీనృసింహ దీక్షలకు బుధవారం సింహగిరిపై శ్రీకారం చుట్టారు. మండలం (41 రోజులు) రోజులపాటు ఈ దీక్షలు కొనసాగనున్నాయి. తొలుత ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు తులసి మాలలు, రాగిమాడలు, పూజా సామగ్రిని అంతరాలయంలో స్వామి చెంతన ఉంచి పూజలు చేశారు. అనంతరం ఈవో ఎన్.సుజాత, ఏఈవో తిరుమలేశ్వరరావు, అర్చకులు, భక్త బృందాలు దీక్షా సామగ్రితో నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. తూర్పు మాడవీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై సింహాద్రినాథుడి ప్రతిరూపాన్ని కొలువుదీర్చి అర్చకులు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపారు. అనంతరం వేదమంత్రాల నడుమ వందలాది మంది భక్తులకు మాలధారణ చేశారు. దీక్షాధారులు నరహరిని సంకీర్తనలతో ఆరాధించారు.

మాలధారణలో పాల్గొన్న భక్తులు

ఒకటే టికెట్ తొమ్మిది ప్రదేశాలు చూడొచ్చు!

ఈనాడు, విశాఖపట్నం: సమీకృత టికెట్ (ఇంటిగ్రేటెడ్ కార్డు)తో పర్యాటకులను ఆకట్టుకునేలా... ఆదాయం పెంచుకునేలా వీఎంఆర్‌డీఏ ప్రణాళిక రూపొందించింది. ఈ కార్డుతో మ్యూజియంలతో పాటు పార్కులను సందర్శించొచ్చు. రోజూ నడకకు వెళ్లేవారు, తరచూ పార్కులను సందర్శించే వారిని దృష్టిలో పెట్టుకొని ఒక రోజు నుంచి ఏడాది కాల పరిమితితో సభ్యత్వ కార్డులు రూపొందిస్తున్నారు. త్వరలోనే వీటిని అందుబాటులోకి తేనున్నారు. వీఎంఆర్‌డీఏకు నగరంలో తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలున్నాయి. తీసుకునే సభ్యత్వం ఆధారంగా ఉచిత ప్రవేశం ఉండనుంది. క్యూఆర్ కోడ్, పాస్ విధానంలో దీన్ని అమలు చేయనున్నారు. దానిపైనే విశాఖ పర్యాటకం గురించి ప్రచారం చేయనున్నారు.

నూతన విధానం ప్రకారం..

కార్డు రకం	గడువు	ధర (రూ.)
ఒక రోజు(టికెట్)	ఒక రోజు	250-300
సిల్వర్	నెల	1,500
గోల్డ్	3 నెలలు	4,000
ప్లాటినం	6 నెలలు	8,000
డైమండ్	ఏడాది	15,000

ప్రస్తుత రుసుములు ఇలా (రూ.లలో)..

సందర్శనీయ ప్రదేశం	పెద్దలు	పిల్లలు
కురుసుర జలాంతర్గామి	100	50
టీయూ-142	100	50
సీ-హారియర్	100	50
యూహెచ్-3హెచ్ హెలికాప్టర్	100	50
తెలుగు మ్యూజియం	20	10
సెంట్రల్ పార్క్	30	15
వీఎంఆర్‌డీఏ పార్క్	20	10
కైలాసగిరి	10	10
తొట్లకొండ	5	5

రెవెన్యూ పెంచేలా: సమీకృత కార్డుతో పర్యాటకుల వ్యయం తగ్గనుంది. సాధారణ టికెట్‌తో పర్యాటక ప్రదేశాలన్నిటినీ సందర్శించాలంటే పెద్దలకు రూ.485, పిల్లలకు రూ.250 ఖర్చవుతుంది. సమీకృత కార్డు తీసుకుంటే పెద్దలు రూ.250-300తో అన్నీ చూడొచ్చు.

పర్యాటకుల సౌలభ్యం కోసం: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు ఇంటిగ్రేటెడ్ కార్డు కొత్తగా తెస్తున్నాం. ప్రతి చోట టికెట్ తీసుకోవటానికి నిరీక్షించనక్కర్లేదు. అన్నిటికీ కలిపి తీసుకుంటే డబ్బు కూడా ఆదా అవుతుంది. వీటిలో కొన్నైనా ఎంపిక చేసుకోవచ్చు. రెండు నెలల్లో నూతన విధానం అమలులోకి రానుంది. ఇందుకు తగ్గ సాఫ్ట్‌వేర్ సిద్ధమవుతోంది. క్యూఆర్ కోడ్ సాయంతో ఎవరు ఎన్నిసార్లు సందర్శించారనే లెక్క కూడా తెలుసుకోవచ్చు.
– తేజ్‌భరత్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

రంపచోడవరం, న్యూస్‌టుడే: మన్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోవడం దారుణమని గిరిజన యువత పేర్కొన్నారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా బుధవారం రంపచోడవరంలో ఐటీడీఏ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన యువత మాట్లాడుతూ మావోయిస్టుల కారణంగా ఏజెన్సీలో అభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రహదారులు వేస్తున్న జేసీబీలను, వాహనాలను తగలబెట్టడంతోపాటు గుత్తేదారులను కొట్టడంతో పలురోడ్లు నిలిచిపోయాయన్నారు. మావోలు వద్దు... అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు.

రంపచోడవరంలో గిరిజన యువత ర్యాలీ

గిరిజనుల జీవన విధానంపై అధ్యయనం

కొక్కిరాపల్లిలో వైద్య బృందం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: కేంద్ర మంత్రిత్వ శాఖ - విజ్ఞాన, సాంకేతిక, భారత ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న సూక్ష్మ జీవశాస్త్ర పరిశోధన సంస్థ వైద్య బృందం బుధవారం కొక్కిరాపల్లిలో పర్యటించింది. ఈ పరిశోధన సంస్థ, గిరిజన సమాజాలపై దృష్టి పెట్టినట్లు, గిరిజనుల జీవన విధానాలు, సహజమైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులు, ప్రకృతి ఆధారిత జీవనం వంటి వాటిపై బృంద సభ్యులు పరిశోధనలు చేసినట్లు జిల్లా వైద్యాధికారి కృష్ణ నాయక్, అదనపు జిల్లా వైద్యాధికారి ప్రతాప్ తెలిపారు. ఇందులో భాగంగా కొక్కిరాపల్లి పరిసర గ్రామాల గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యవంతులు, వ్యాధులతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ అధ్యయనం ద్వారా కొత్త సూక్ష్మజీవులు, ఆరోగ్యానికి మేలు చేసే జీవక్రియ మార్గాలు, వ్యాధి, ఆరోగ్యం మధ్య సంబంధాలను అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందని వైద్య బృంద సభ్యులు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్ వైద్య శాస్త్రానికి విలువైన దిశానిర్దేశం అవుతుందన్నారు. వైద్య పరీక్షలు చేసుకున్న ప్రతి ఒక్కరికీ దుప్పటి, టవల్ అందజేశారు. వైద్య బృంద సభ్యులు డాక్టర్లు వి.వెంకటరమణ, సురేస్ కొర్పొలే, అనిల్‌కుమార్, దేవదత్తా, హరియమ్ కుస్వాహా, స్థానిక వైద్యులు కిషోర్, ఇందిరా, ఆరోగ్య విస్తరణాధికారి ప్రకాష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సౌర విద్యుత్తుతో ఆదాయం

అరకులోయ పట్టణం: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో సౌరవిద్యుత్తు యూనిట్ ఏర్పాటుతో బిల్లుల ఆదాతోపాటు మిగులు విద్యుత్తు విక్రయం ద్వారా ఆదాయ మార్గంగా మార్చుకోవచ్చని ఏడీఈ శ్రీనివాసరావు, ఏఈ ముకేష్ అన్నారు. అరకులోయలో అరకులోయ, డుంబ్రిగుడ మండలాల విద్యుత్తు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ రెండు మండలాల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అరుకులో ఎంపీ జన్మదిన వేడుకలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు ఎంపీ తనూజారాణి జన్మదిన వేడుకలు బుధవారం ఇక్కడ జరిగాయి. అరకులో జడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, ఎంపీపీ ఈశ్వరి సమక్షంలో ఆ పార్టీ శ్రేణులు కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. సర్పంచి శారద, నాయకులు మురళి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

కొయ్యూరు, న్యూస్‌టుడే: డిప్యూటీ ఎంపీడీవోగా టి.శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సీపట్నం పీఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై వచ్చారు. రాజేంద్రపాలెం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పర్యవేక్షణకు ప్రభుత్వం తనను నియమించిందన్నారు. సచివాలయ సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

రాజేంద్రపాలెం సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

త్వరలో పింఛన్ల సొమ్ము పంపిణీ

కొయ్యూరు, న్యూస్‌టుడే: చింతలపూడి పంచాయతీ లుబ్బుర్తి, లొద్దిపాకలు గ్రామాల్లోని పింఛను లబ్ధిదారుల సొమ్మును పంపిణీ చేయకుండా ఎం.మాకవరం గ్రామ సచివాలయ వెటన్నరీ అసిస్టెంట్ కె.చైతన్య వరప్రసాద్ పరారైన సంగతి తెల్సిందే. ఈ గ్రామాల్లోని పింఛను లబ్ధిదారులతో ఎంపీడీవో ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పింఛన్లకు సంబంధించిన రూ.2.88 లక్షల నగదు తీసుకుని వెళ్లిన చైతన్య వరప్రసాద్ విధులకు హాజరుకాకుండా పరారైన దానిపై ఉన్నతాధికారులకు తెలియజేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. త్వరలోనే అతన్ని రప్పించి నగదు రికవరీ చేసి పంపిణీ చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు.

పింఛను లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రసాదరావు

దివ్యాంగులను సమాన పౌరులుగా గుర్తించండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులను సమాజంలో సమాజంలో సమాన పౌరులుగా గుర్తించి, వారి హక్కులు, గౌరవాన్ని కాపాడుదామని ఎంఈఓ పనసల ప్రసాద్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా అందరిలా సమాన అవకాశాలు కల్పించాలని, వారి వ్యక్తిగత ప్రతిభను, సామర్థ్యాన్ని గౌరవించాలన్నారు. ఎంఈవో 2 బోడంనాయుడు, దివ్యాంగ చిన్నారులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. భవిత కేంద్రం ఐఈఆర్‌టీలు మంజుభార్గవి, పావని ఆధ్వర్యంలో కేక్ కోసి పంచారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు దూడ స్మిత్ స్వచ్ఛందంగా దివ్యాంగ పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. బండి స్వరూప్‌తేజ్, స్నిగ్ధ, బబ్లూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు రగ్గులు పంపిణీ చేస్తున్న స్మిత్

పక్కాగా పోలింగు కేంద్రాల వివరాలు

వై.రామవరం, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల వారీ పోలింగు కేంద్రాల వివరాలు, జనాభా తదితర అంశాలపై బుధవారం తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబూరావు ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టారు. మండలంలోని పోలింగు కేంద్రాలు తదితర విషయాలపై మండల తెదేపా అధ్యక్షులు కాంతారెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు మడకం రామలక్ష్మి ఆధ్వర్యంలో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగు కేంద్రాల్లో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఆయా ఓటర్లు ఏయే కేంద్రాల్లో ఓటు వేయాల్సి ఉంది, తదితర విషయాలపై పూర్తి సమాచారం ఉండాలని అన్నారు. దేవీపట్నం మండల తెలుగు రైతు కార్యదర్శి వీరబాబు, తెలుగు యువత అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

సీలేరు, న్యూస్‌టుడే: బాలికను మోసగించిన కేసులో గూడెంకొత్తవీధి మండలం సీలేరుకు చెందిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాసీన్ తెలిపారు. సీలేరుకు చెందిన బాలికను, అదే గ్రామానికి చెందిన యువకుడు నమ్మించి మోసగించి అత్యాచారం చేశాడని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ యువకునిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు అరకులోయలో రక్తదాన శిబిరం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయలో గురువారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కుమారస్వామి తెలిపారు. అరకులోయ మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ శిబిరానికి దాతలు స్వచ్ఛందంగా హాజరు కావాలని ఆయన కోరారు.

‘జిరాయితీ భూముల్లో అనుమతులు లేకుండా పనులు’

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కిరండూల్-కొత్తవలస రెండో రైల్వే లైన్ నిర్మాణం గిరిజనుల భూముల్లో అనుమతులు లేకుండా చేస్తున్నారని సీపీఎం నాయకులు ఆరోపించారు అనంతగిరి మండలం ఎగువశోభ పరిధిలోగల పోర్నపోదర్ గ్రామంలో జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు బుధవారం తన బృందంతో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల అనుమతులు లేకుండా జిరాయితీ భూముల్లో పనులు చేస్తున్నారని.. దీంతో భూములు ధ్వంసం అవుతున్నాయన్నారు. సాగర సన్యాసికి సంబంధించిన భూమిలో సొరంగం కూలిపోవడంతో సుమారుగా అర ఎకరా మేర భూమి కుంగిపోయిందని అన్నారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. టోకూరు సర్పంచి కిల్లో మోస్యా, స్థానిక సర్పంచ్ కొర్రా సింహాద్రి, సాగర ప్రసాద్, కుమార్, దాసు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే లైన్‌లో తవ్విన సొరంగం వద్ద సీపీఎం నాయకులు

పంచసూత్రాల ప్రణాళికతో సాగు లాభసాటి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాల ప్రణాళికతో రైతులు లాభసాటిగా వ్యవసాయం చేయవచ్చని చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త బాలహుస్సేన్‌రెడ్డి తెలిపారు. దుచ్చరిపాలెం సచివాలయంలో పంచసూత్రాల ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా, సాంకేతిక పరంగా రైతులకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. స్థానిక సర్పంచి లక్ష్మి, తెదేపా మండల క్లస్టర్ బాధ్యుడు పాండురాజు, సచివాలయం, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

దుచ్చరిపాలెంలో అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త బాలహుస్సేన్‌రెడ్డి

సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

చింతూరు, న్యూస్‌టుడే: మీ కోసం కార్యక్రమంలో వచ్చిన వినతులు పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని పీవో శుభం నొఖ్వాల్ అధికారులను ఆదేశించారు. ఐటీడీఏలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా పోలవరం నిర్వాసితులు ఇచ్చిన వినతుల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని చెప్పారు. ఏవో రాజ్‌కుమార్, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న పీవో

రైతులకు అవసరమైన పరికరాలు అందజేస్తాం

వై.రామవరం, న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన పరికరాలు అందజేసేలా చర్యలు చేపడతామని మండల ప్రత్యేక అధికారి దయానంద్ తెలిపారు. మండలంలోని కానివాడ పంచాయతీలో ప్రత్యేక అధికారి దయానంద్, ఎంపీడీఓ బాపన్నదొర బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కానివాడ సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. రబ్బరు, జాఫ్రా రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయ పరికరాలు కావాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రత్యేకఅధికారి దయానంద్ ఈ విషయం పీవో దృష్టికి తీసుకువెళతామన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల మెనూ తదితర అంశాలపై ఆరా తీశారు.

కానివాడ సమావేశంలో మాట్లాడుతున్న దయానంద్

రోలర్ బాస్కెట్‌బాల్‌లో బంగారు పతకం

హుకుంపేట, న్యూస్‌టుడే: విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా రోలర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్స్-2025 అండర్-11 కేటగిరిలో గంధవరపు లాస్య బంగారు పతకం సాధించింది. గత నెల 29, 30 తేదీల్లో జరిగిన పోటీల్లో పతకం సాధించటం సంతోషంగా ఉందని తండ్రి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

గంధవరపు లాస్యతో తండ్రి సత్యనారాయణ

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించండి

అనంతగిరి, న్యూస్‌టుడే: కేజీబీవీలో ఉంటున్న విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించాలని సమగ్ర శిక్షా ఏపీసీ స్వామినాయుడు తెలిపారు. కొత్తూరు కేజీబీవీని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఉదయాన్నే ఇక్కడకు చేరుకున్న ఆయన విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. పదో తరగతి విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ వారు ఏ స్థాయిలో ఉన్నారో ఏ సబ్జెక్‌లో వెనుకబడి ఉన్నారో గమనించి వాటిని సరిచేయాలని అన్నారు. అదేవిధంగా సమగ్రశిక్షా నిధులతో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని ఆయన పరిశీలించారు.

విద్యార్థినులతో అల్పాహారం చేస్తున్న ఏపీసీ

కబడ్డీ విజేతలకు బహుమతులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఫజుల్లాబాద్‌లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి ఉత్సవాల సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భాజపా నాయకులు కంబాల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో తాళ్లరేవు మండలం రామన్నపాలెం, ఠాగూర్‌పాలెం, గాదరాడ బృందాలు తొలి మూడుస్థానాలు దక్కించుకున్నాయి. విజేతలకు వరుసగా రూ. 20వేలు, రూ. 15 వేలు, రూ. 10 వేల చొప్పున అందజేశారు. అనంతరం టోపీలు, మెడల్స్‌ను అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని సూచించారు.

కవలలకు పాల డబ్బాల వితరణ

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కవల పిల్లలకు జన్మనిచ్చి పాలకు దూరమైన బాధిత కన్నతల్లికి యూనిటీ ఫర్ ఛారిటబుల్ సంస్థ పాల డబ్బాలను అందించింది. అరకులోయ మండలం చొంపి గ్రామానికి చెందిన డాలిమ్మకు నాలుగు నెలల క్రితం కవలలు జన్మించారు. ఈ పిల్లలకు పాల డబ్బాలు కొనేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గిరిజన సంఘం నాయకులు ఛారిటబుల్ సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. సంస్థ ప్రతినిధులు నారాయణ, నీలిమ జోస్మిన్ స్పందించి పేద కుటుంబానికి ఆదుకున్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

‘ప్రొటోకాల్ ఉల్లంఘన సరికాదు’

వై.రామవరం, న్యూస్‌టుడే మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సమయంలో సమాచారం ఇవ్వకుండా తమను కించపరుస్తున్నారంటూ ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వీరంతా ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ప్రొటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదన్నారు. ఎమ్మెల్యే ఆదివాసీ అయినప్పటికీ ఆదివాసీ ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వై.రామవరం, పి.ఎర్రగొండ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు ఇటీవల స్థానిక తెదేపా నాయకులు ఎలా శంకుస్థాపనలు చేస్తారని ప్రశ్నించారు.

అత్తను హత్యచేసిన కేసులో.. కోడలికి ఏడేళ్ల జైలు శిక్ష

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం కొండపల్లిలో 2024 సెప్టెంబరు 2న జరిగిన హత్య కేసుకు సంబంధించి నిందితురాలు కొర్రా జ్యోతికి రాజమహేంద్రవరం తొమ్మిదో అదనపు జిల్లా, కుటుంబ కోర్టు బుధవారం ఏడేళ్ల జైలు శిక్ష, రూ వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై శివకుమార్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... 2024లో నిందితురాలు తన అత్త లక్ష్మిపై కర్రతో దాడి చేసింది. ఆ దాడిలో లక్ష్మి మృతి చెందింది. ఈ మేరకు అప్పట్లో రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై విచారణ అనంతరం న్యాయమూర్తి ఎం.మాధురి బుధవారం తుది తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి సీఐ సన్యాసినాయుడు దర్యాప్తు చేయగా అదనపు పీపీ పి.వి.వి.ఎస్.బి.రాజు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. కేసు విచారణ త్వరగా ముగియడానికి కారణమైన స్థానిక సీఐ గౌరీశంకర్, ఎస్సై శివకుమార్, రంపచోడవరం సీఐ సన్యాసినాయుడును ఎస్పీ అమిత్ బర్దార్ అభినందించారు.

JOBS

అరకు వ్యాలీలో రిసార్ట్/ రెస్టారెంట్‌కి కుక్స్ (వంటవారు) సౌత్ ఇండియన్ బ్రేక్ ఫాస్ట్/ బిర్యానీ/ పలావ్ చేసేవారు, వెయిటర్స్, హెల్పర్స్ కావలెను. ఫోన్: 9440346269

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు పర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

కంప్యూటర్ విద్య ప్రాధాన్యం తెలుసుకోండి

చింతూరు, న్యూస్‌టుడే: కంప్యూటర్ విద్య ప్రాధాన్యంపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిసోర్సు పర్సన్ ఆనంద్ మాట్లాడుతూ ప్రతి రంగంలో కంప్యూటర్ కీలపాత్ర పోషిస్తుందని, ప్రతి విద్యార్థికి దీనిపై అవగాన తప్పనిసరిగా ఉండాలని వివరించారు. ప్రిన్సిపల్ రత్న మాణిక్యం, అధ్యాపకులు శేఖర్, పద్మ, శకుంతల, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సుంకరమెట్ట ఫీడర్‌లో విద్యుత్తు నిలిపివేత

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండలం సుంకరమెట్ట విద్యుత్తు ఫీడర్ పరిధిలో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ముఖేష్ ప్రకటనలో తెలిపారు. సుంకరమెట్ట పరిధిలోని బెంజిపూర్, బోసుబెడ, కొత్తభల్లుగుడ, పొట్టంగిపాడు, సుంకరమెట్ట పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

కూటూరును ముంపు గ్రామంగా గుర్తించాలి

కూనవరం, న్యూస్‌టుడే: కూటూరును ముంపు గ్రామంగా గుర్తించి, పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కూటూరులో ఆపార్టీ కార్యకర్తలు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే పోలవరం అధికారుల ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. పార్టీ మండల కమిటీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొని యువకుడి మృతి

లక్ష్మణరెడ్డి (పాత చిత్రం)

రంపచోడవరం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై వెళ్తూ రంపచోడవరంలో ఆర్టీసీ బస్సును ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంపచోడవరం మండలం బందపల్లి గ్రామానికి చెందిన సోముల లక్ష్మణరెడ్డి (24), సోకులగూడెం గ్రామానికి చెందిన విండెల రవీంద్ర పదో తరగతి వరకు చదివి ఖాళీగా ఉంటున్నారు. ఇద్దరూ వ్యవసాయ, ఉపాధిహామీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వ్యక్తిగత పనులపై బుధవారం రంపచోడవరం వచ్చారు. తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై బందపల్లి వెళ్తుండగా స్థానిక పీఎంఆర్‌సీ ఎదురుగా గోకవరం వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుకనుంచి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో లక్ష్మణరెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, రవీంద్ర తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని స్థానికులు ఏరియా ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం ఆసుపత్రికి రిఫర్ చేశారు. లక్ష్మణరెడ్డి మృతితో కుటుంబంలో విషాదం అలముకుంది.

ప్రమాద దృశ్యం

సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక వ్యవసాయం

చింతపల్లి, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా గిరిజన రైతులు వ్యవసాయంలో సాంకేతికను అందిపుచ్చుకోవాలని డిజిటల్ గ్రీన్ ప్రోగ్రాం మేనేజరు శ్రీకాంత్ అన్నారు. చింతపల్లిలో బుధవారం గిరిజన వికాస్, మాతోట ఎఫ్‌పీఓ, మైక్రోసాఫ్ట్ ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. వాతావరణ వివరాలను ఎప్పటికప్పుడు తమ చరవాణుల సాయంతోనే తెలుసుకుని వ్యవసాయం చేయడంతోపాటు, నిపుణుల సలహాలు, సూచనలు పాటించేందుకు డిజిటల్ వేదికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటితోపాటు పండించిన పంటలకు అంతర్జాతీయ మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు, వాటిని ఎగుమతి చేసేందుకు అనువైన ప్రాంతాల వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన వికాస్, మాతోట ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న డిజిటల్ గ్రీన్ ప్రతినిధి శ్రీకాంత్

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	147	138
డ్రెస్డ్	213	246
స్కిన్‌లెస్	243	256

(c) eenadu

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ గ్రామంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయైన పండ్ల కృష్ణ కుటుంబానికి ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించి ఉదారత చాటుకున్నారు. గత శుక్రవారం ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయారు. దీంతో జడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, నారాయణస్వామి ఆయా పాఠశాలల సిబ్బంది సహకారంతో అందించిన రూ.24 వేల నగదు, 25 కిలోల బియ్యం బస్తా, పిల్లలకు వస్త్రాలను ఎంఈవో మల్లేశ్వరరావు అందజేశారు. ఎంపీపీ పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్ కృష్ణవేణి, తెదేపా నేతలు ముర్ల అన్నవరం, బాలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

ఎనిమిది నెలలుగా ఎదురుచూపులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

'దళారులను నమ్మితే మోసపోతారు. మీ కాఫీ పంట మాకు ఇవ్వండి అంతర్జాతీయ మార్కెట్లో మంచి ధరకు విక్రయించి 24 గంటల్లో మీ ఖాతాల్లో సొమ్ము జమచేస్తాం' అంటూ కాఫీ ప్రాజెక్టు అధికారులు చెబుతున్న చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తున్నారు. గతేడాది ఇచ్చిన కాఫీ పంటకు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సొమ్ములు చెల్లించలేదని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.

జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట కాఫీ. గిరిజన రైతులు సేంద్రియంగా పండించే ఈ పంటకు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉంది. అయితే సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేక దళారుల చేతుల్లో రైతులు మోసపోయేవారు. ఈ సమస్యను అరికట్టే క్రమంలో రైతులకు మంచి ధర అందేలా ఐటీడీఏ, జీసీసీ కాఫీ ప్రాజెక్టును అమలు చేస్తోంది. నాలుగేళ్లుగా సీజన్లో కాఫీ కొనుగోలు చేస్తోంది. పంట ఇచ్చిన 24 గంటల్లో సొమ్ములు జమ చేస్తామని, దళారులకంటే అధిక ధర ఇస్తామని ప్రకటించడంతో గతేడాది గిరిజన రైతులు జీసీసీ వైపు మొగ్గు చూపారు. గూడెంకొత్తవీధి మండలం కొత్తపల్లిలో 6,200 కేజీల పంట జీసీసీకి అప్పగించారు. ఇందులో 3,325 కేజీలే గోదాముకు చేరాయని, 2875 కేజీలు రాలేదని అధికారులు తరవాత మాటమార్చారు. రైతులు ఇచ్చిన పంటకు లెక్కలు తేలకపోవడం, వారి ఖాతాల్లో సొమ్ములు జమకాకపోవడంపై గత మే 17న 'కాఫీ కొనుగోళ్లలో కిరికిరి' శీర్షిక ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై అప్పటి చింతపల్లి జీసీసీ డీఎం వెంకటేష్ విచారణ చేపట్టారు. 32.5 క్వింటాళ్లకు సొమ్ములు ఖాతాల్లో జమ చేశారు. కొందరికి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. ఈ గ్రామంలోనే ఇంకా రూ. 10.71 లక్షల బకాయిలు రావాల్సి ఉందని అక్కడి గిరిజనులు తెలిపారు. జమ చేయకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రసీదులు ఇచ్చి సొమ్ము జమ చేయలేదని చెబుతున్న బాధిత కొత్తపల్లి కాఫీ రైతులు

'ఈనాడు' కథనంతో కొంత చెల్లింపు

కొత్తపల్లి గిరిజన రైతుల నుంచి తీసుకున్న కాఫీ పంటకు లెక్కలు తేలకపోవడం, వారి ఖాతాల్లో సొమ్ములు జమకాకపోవడంపై గత మే 17న 'కాఫీ కొనుగోళ్లలో కిరికిరి' శీర్షిక ప్రత్యేక కథనం ప్రచురించింది. దీనిపై అప్పటి చింతపల్లి జీసీసీ డీఎం వెంకటేష్ విచారణ చేపట్టారు. 32.50 క్వింటాళ్లకు సొమ్ములు ఖాతాల్లో జమ చేశారు. మిగిలిన రూ. 10.71లక్షలు ఎనిమిది నెలలవుతున్నా చెల్లించలేదు. ఇంకా గ్రామానికి చెందిన గుంట రామారావు, జర్ర లక్ష్మీకాంత్, జర్ర అనేశ్వరి, గుంట మోతి, జర్ర లక్ష్మీలకు ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. ఇలా ఆ ఒక్క గ్రామానికి రూ. 10.71 లక్షల కాఫీ సొమ్ములు రావాల్సి ఉందని అక్కడి గిరిజనులు తెలిపారు.

చెల్లింపునకు చర్యలు తీసుకుంటాం: కొత్తపల్లి గిరిజన రైతులకు కొంత నగదు చెల్లింపు జరిగింది. ఇంకా ఎంత రావాల్సి ఉందో విచారిస్తాం. ఉన్నతాధికారులకు నివేదించి పంపిణీకి చర్యలు తీసుకుంటాం. – రాజుబాబు, జీసీసీ బ్రాంచి మేనేజరు, జీకేవీధి.

పది కిలోమీటర్లు నడిస్తేనే గ్రామానికి చేరేది!

మారేడుమిల్లి, న్యూస్‌టుడే

ఆ గిరిజనులు తమ గ్రామానికి చేరాలంటే అటవీ ప్రాంతం మీదుగా సుమారు పది కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం చేయాల్సిందే. గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే, గర్భిణులైనా డోలీ కట్టుకుని, రోగిని మోసుకుంటూ మారేడుమిల్లి తరలించాల్సిందే. గుజ్జుమామిడివలస పంచాయతీ పరిధిలోని ఇజ్జలూరులో పరిస్థితి ఇది. ఈ గ్రామానికి చేరాలంటే మారేడుమిల్లి నుంచి చింతూరు వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో సుమారు 16 కిలోమీటర్లు వెళ్లి అక్కడి నుంచి అటవీ ప్రాంతంలో కాలినడకన మరో 10 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుంది. ఈ గ్రామంలో సుమారు 13 కుటుంబాలకు చెందిన సుమారు వంద మంది వరకు గిరిజనులు నివసిస్తున్నారు. వీరంతా పోడు వ్యవసాయం, వెదురుతో బుట్టలు అల్లడం వంటి పనులతో జీవనం సాగిస్తున్నారు. కనీస రహదారి సదుపాయం లేకపోవడంతో వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. 2017లో అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా కాలినడకన అధికారులతో కలిసి ఈ గ్రామాన్ని సందర్శించారు. అక్కడి పరిస్థితులపై చలించిన ఆయన గిరిజనులకు ప్రధాన రహదారి పక్కన ఇళ్లు నిర్మించి ఇస్తామని అక్కడికి రావాలని కోరారు. ఇందుకు వారు అంగీకరించక పోవడంతో జీసీసీ మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారు. సోలార్‌తో నడిచే తాగునీటి పథకం ఏర్పాటు చేసి, సోలార్ లైట్లు పంపిణీ చేశారు. విద్య, వైద్య సదుపాయం కల్పిస్తామంటూ ప్రకటించారు. ఇది జరిగి సుమారు ఎనిమిదేళ్లు గడిచిపోయినా... వారి పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేదు. ఇటీవల గ్రామంలో ఒకరు అనారోగ్యానికి గురైతే అక్కడి యువత డోలీ కట్టి, మోసుకుంటూ మారేడుమిల్లి తీసుకువచ్చారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ శాఖలు స్పందించి, వారికి సరైన అవగాహన కల్పించడం ద్వారా పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉంది.

అనారోగ్యానికి గురైన వ్యక్తిని డోలీపై మోసుకొస్తున్న స్థానికులు

పోలీసుల చొరవ.. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వారపు సంత రోజు అయిన బుధవారం చింతపల్లి ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో పాదచారులు సైతం రాకపోకలకు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కారానికి చింతపల్లి సీఐ వినోద్‌బాబు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారపు సంత రోజున ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని గస్తీ ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. రహదారిపై ఆటోలు, ఇతర వాహనాలు నిలిపివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారపు సంతకు ద్విచక్ర వాహనాల్లో వచ్చే వారందరిని ఒక చోట రహదారి పక్కన వాహనాలను పార్కింగ్ చేసుకునేలా సూచనలు ఇస్తున్నారు. వాహనాలు నిలిపివేయకుండా పోలీస్ సైరన్‌తో ప్రత్యేకంగా సిబ్బంది తిరుగుతున్నారు. పోలీసులు చర్యలు కారణంగా వారపు సంత రోజుల చాలా వరకూ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి.

చింతపల్లిలో రహదారి పక్కన వరుస క్రమంలో వాహనాల పార్కింగ్

పూర్తిస్థాయి కార్యదర్శిని నియమించరూ!

పెదలబుడు పంచాయతీకి పూర్తిస్థాయి కార్యదర్శి లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మూడు నెలలుగా ఇన్‌ఛార్జి అధికారితోనే నెట్టుకొస్తున్నారు. పెదలబుడు పంచాయతీ ఈవోగా పనిచేసిన రాజ్‌కుమార్‌ను దుకాణ సముదాయం అక్రమ నిర్మాణానికి బాధ్యుడిగా చేస్తూ కలెక్టర్ సస్పెండ్ చేయడంతో ఈవోపీఆర్డీ సత్యనారాయణకు ఇన్‌ఛార్జి ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన పూర్తిస్థాయిలో పంచాయతీపై దృష్టిసారించని పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, అరకులోయ

కిలగాడలో తడిసిన వరిని ఆరవేస్తున్న రైతులు

ఆందోళనలో అన్నదాత

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మూడు రోజులుగా జల్లులు కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతలు ముగించి కొందరు కల్లాల్లో కుప్పలు వేస్తుండగా, మరికొందరు ధాన్యపు కట్టలను పొలాల్లోనే వదిలేశారు. తడిసిన ధాన్యం కట్టలను కల్లాలకు చేర్చి ఆరవేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి రాగి కంకులు రాలి పోయి నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు.

వందరోజుల ప్రణాళికతో సత్ఫలితాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: వందరోజుల ప్రణాళికను అమలు చేసి, పదో తరగతి పరీక్షల్లో సత్ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ సూచించారు. బుధవారం మండలంలోని కిలగాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులయ్యేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఉన్నత పాఠశాలల్లో వందరోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి కృష్ణమూర్తిని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 5న నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చెల్లయ్య, ఎంఈఓ కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ బ్రహ్మాజీ

పీఎంఆర్‌సీ జీసీడీఓగా శాంతిమతి

అడ్డతీగల, న్యూస్‌టుడే: రంపచోడవరం పీఎంఆర్‌సీ బాలికాభివృద్ధి అధికారిణిగా డి.శాంతిమతిని నియమించారు. ఆమె అడ్డతీగల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యుటేషన్‌పై జీసీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

మండల యూటీఎఫ్ కమిటీ ఎన్నిక

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శ్రీను, కె.శ్రీను

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.శ్రీను, కె.శ్రీను, గౌరవాధ్యక్షుడిగా ఎమ్.ఉదయ్, సహాధ్యక్షుడిగా జి.రాంబాబు సహాధ్యక్షురాలిగా కె.లోవరాజు, కోశాధికారిగా లక్ష్మి నరసింహమూర్తి, మహిళా కార్యదర్శిగా లక్ష్మీ ప్రసన్న ఎన్నికయ్యారు. వీరిని సంఘంలోని ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కూనవరం, న్యూస్‌టుడే: ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లగా పనిచేసేందుకు అర్హత కలిగిన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో తెలిపారు. డిగ్రీ, టెట్ ఇతర అర్హతలు కలిగిన వారు స్థానిక ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గంజాయి సాగు చేయొద్దు

చింతపల్లి, న్యూస్‌టుడే: గంజాయి సాగుకు గిరిజనులు పూర్తిగా దూరంగా ఉండాలని సీఐ వినోద్‌బాబు అన్నారు. చింతపల్లి వారపుసంతకు వచ్చిన గిరిజనులతో బుధవారం ఆయన మాట్లాడారు. లాభదాయక పంటలసాగుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గంజాయి వ్యాపారుల మాయమాటలు నమ్మి, డబ్బుకు ఆశపడి అసాంఘిక కార్యక్రమాలకు సహకరించొద్దని హితవు పలికారు. ఎస్సై వెంకటరమణ, ఈగల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

స్థానిక సమరంలో విజయమే లక్ష్యం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మద్దతుదారుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని టీఎన్‌టీయూసీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, జీకేవీధి మండల పరిశీలకుడు ఎం.గురుస్వామి సూచించారు. మొండిగెడ్డ, జర్రెల పంచాయతీల్లో బూత్ కమిటీల తెదేపా మండల అధ్యక్షుడు పి.కొండలరావుతో కలసి బుధవారం సమావేశమయ్యారు. బూత్ కమిటీల ప్రతినిధులు సంతోష్, కామరాజు, కుశరాజు, మత్స్యరాజు, రాంబాబు పాల్గొన్నారు.

నేడు టేకులబోరులో గ్రామసభ

కూనవరం: పోలవరం నిర్వాసితుల ఇంటి స్థలాల అభిప్రాయ సేకరణ నిమిత్తం టేకులబోరులో గురువారం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ధర్మేంద్ర తెలిపారు. ఉదయం పది గంటలకు సభ మొదలవుతుందన్నారు. నిర్వాసితులు ఇంటి స్థలాల కోసం తమ విలువైన అభిప్రాయాలను గ్రామసభలో చెప్పాల్సి ఉంటుందన్నారు. నిర్వాసితులంతా హాజరుకావాలన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చింతపల్లిలో మాట్లాడుతున్న పూర్ణచంద్రరావు, వేదికపై ఊర్మిళ, ఏవో మధుసూదనరావు

చింతపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని మండల తెదేపా అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. 'రైతన్నా మీకోసం' ముగింపు కార్యక్రమం బుధవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద నిర్వహించారు. కొత్తపాలెంలో జరిగిన కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ ఊర్మిళ, మండల వ్యవసాయాధికారి మధుసూదనరావు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: రేఖపల్లి, చిన్నమట్టపల్లిలో వ్యవసాయాధికారి వర్మ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రేఖపల్లి వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ముంచంగిపుట్టు: రైతులు లాభాలు ఆర్జించే పంటలపై దృష్టి పెట్టాలని ఏఓ మురళీకృష్ణ అన్నారు. జర్జులలోని రైతు సేవా కేంద్రంలో వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలు అందించేందుకు పరిశీలిస్తోందన్నారు.

ఎటపాక, న్యూస్‌టుడే: రైతులు లాభదాయకమైన పంటలు ఎంచుకోవాలని రంపచోడవరం వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఎస్.జె.వి.రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. గన్నవరం రైతుసేవా కేంద్రంలో బుధవారం ఎంపీటీసీ సభ్యుడు కంటెరాజు అధ్యక్షతన 'రైతన్నా మీకోసం' సదస్సు నిర్వహించారు. పాల్గొన్న ఏడీఏ రైతులతో మాట్లాడుతూ మండలంలోని స్థానిక వ్యవసాయాధికారులు రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. తెదేపా మండల అధ్యక్షులు పుల్లయ్య, జయమ్మ రైతులు పాల్గొన్నారు.

కూనవరం: సాంకేతిక పరిజ్ఞానంతో రైతుకు సాగులో ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయాధికారి దేవి, తెదేపా ఎస్టీసెల్ నాయకులు మధుసూదన్‌రావు వివరించారు. కోతులగుట్ట, రేగులపాడులలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. సాగులో డ్రోన్ వినియోగిస్తే కలిగే లాభాలను వివరించారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టిందని మండల వ్యవసాయాధికారి కె.లక్ష్మణరావు పేర్కొన్నారు. పెదగెద్దాడ రైతుసేవా కేంద్రంలో బుధవారం సర్పంచి వడగల ప్రసాద్ అధ్యక్షతన సమగ్ర కార్యాచరణపై సమావేశం జరిగింది. ఆదర్శ రైతు అవార్డుగ్రహీత బాబ్జిని సన్మానించారు. వ్యవసాయానికి సంబంధించి ఆర్‌పీడీఎం కిట్లను రైతులకు పంపిణీ చేశారు.

గన్నవరంలో మాట్లాడుతున్న ఏడీఏ రామ్మోహన్‌రావు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఏఓ వాసుదేవరావు సమక్షంలో తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావుతో కూటమి శ్రేణులు సీఎం చంద్రబాబు వీడియో సందేశం తిలకించారు.

హుకుంపేట: వచ్చే ఏడాది 75 శాతం ప్రకృతి వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తామని ఏఓ సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక సచివాలయంలో తెదేపా నాయకులు, రైతులతో మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా అభివృద్ధి సాధించేలా వ్యవసాయశాఖ కృషి చేస్తోందని తెలిపారు. సర్పంచి పూర్ణిమ, ఎంపీటీసీ సభ్యురాలు రమ, తెదేపా నాయకులు బొంజుబాబు పాల్గొన్నారు.

కొండపోడు భూములకు పట్టాలివ్వాలి

అడ్డతీగల, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్న కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం సీపీఐ (ఎంఎల్) వినోద్‌మిశ్రా కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు అన్నారు. అడ్డతీగల మండలం కొత్తూరుపాడు గ్రామంలో బుధవారం గిరిజనులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినోద్‌మిశ్రా వర్ధంతి పురస్కరించుకుని ఏలేశ్వరంలో ఈ నెల 20న చారుముజుందార్, షహీద్ భగత్ సింగ్‌ల విగ్రహావిష్కరణలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు, సోమల కుశల, తీగల రాజారావు, నాగులపల్లి శంకర్, బలువు రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి పట్టని అటవీ శాఖ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: 'గుడిస' పర్యాటకం పేరుతో గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించి, అభివృద్ధి చేస్తామని ప్రకటించిన అధికారులు ఆదివాసీలను మోసగిస్తున్నారని, ఈ కారణంగా 'గుడిస' పర్యటకాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రజాప్రతినిధులు, పెసా కమిటీల ఉపాధ్యక్ష, కార్యదర్శులు సమష్టిగా వెల్లడించారు. పుల్లంగిలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ పుల్లంగి పంచాయతీ పరిధిలోని 'గుడిస' కొండపై పర్యటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా పర్యటకుల నుంచి అటవీశాఖ ఆధ్వర్యంలో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఒప్పందం చేసినట్లుగా గ్రామాల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మంచినీటి ట్యాంకు, రహదారి నిర్మాణం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఐటీడీఏ కూడా పాఠశాల భవనం ఏర్పాటు చేయలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అటవీశాఖ తీరుపై నిరసనగా 'గుడిస' పర్యటకాన్ని వ్యతిరేకిస్తున్నామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎంపీటీసీ సభ్యురాలు సాదల బున్నమ్మ, మాజీ సర్పంచులు అందాల మంగిరెడ్డి, సాదల సోమిరెడ్డి, పెసా కమిటీల ఉపాధ్యక్ష, కార్యదర్శులు, గిరిజనులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ప్రతినిధులు

రహదారి లేక ఇక్కట్లు

ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న లక్ష్మీపురం గ్రామస్థులు

ఎటపాక, న్యూస్‌టుడే: లక్ష్మీపురం గ్రామంలోని ఒడ్డు గుంపనకు రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు బుధవారం చింతూరు ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించారు. గిరిజన సంఘం జిల్లా నాయకుడు సురేశ్ మాట్లాడుతూ సరైన రహదారి లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అనంతరం పీఓ శుభం నొఖ్వాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు సుబ్బారావు, రాము, ముత్తయ్య పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ దృష్టికి నిర్వాసితుల సమస్యలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలను ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దేవీపట్నం మండలం భాజపా అధ్యక్షుడు కారం రామన్నదొర ఆధ్వర్యంలో నిర్వాసితులు బుధవారం అమరావతిలో ఆయన కార్యాలయంలో కలిసి సమస్యలను విన్నవించారు. మండలంలోని 44 గ్రామాలు ముంపునకు గురయ్యాయని.. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు, ముంపు గ్రామాల్లో చెట్లకు పరిహారం అందించాలని ఆయనకు విన్నవించారు. మన్యంలో ఆదివాసీ పూజారులకు గౌరవ వేతనం కల్పించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మురళి, నాగేశ్వరరావు, అబ్బులు, వెంకన్నదొర పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డికి సమస్యలను విన్నవిస్తున్న నిర్వాసితులు

శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: శిశు సంరక్షణపై అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రద్ధ వహించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఝాన్సీరామ్ పడాల్ అన్నారు. బుధవారం ముంచంగిపుట్టులో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి గైర్హాజరైన కార్యకర్తలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని సూచించారు. ప్రతినెల డీఆర్ డిపోల నుంచి సకాలంలో సరకులు తీసుకుని కేంద్రాల్లో సక్రమంగా పోషకాహారం అందించాలని చెప్పారు. డీఆర్‌డిపోల నుంచి సకాలంలో నిత్యావసర సరుకులు ఇవ్వటం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు ఏకరువుపెట్టారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ విమలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సరకులు అందించాలి : అంగన్‌వాడీ కేంద్రాలకు సకాలంలో నిత్యావసర సరకులు అందించాలని సీఐటీయూ నాయకులు శంకరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పీడీకి వినతిపత్రం అందించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజన సంఘం నాయకులు శ్రీను పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ ఝాన్సీరామ్ పడాల్

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి యూనియన్ బ్యాంకుకు సమీపంలో విద్యుత్తు తీగలు అక్కడ చెట్టు కొమ్మలకు ఆనుకుని ఉన్నాయి. ఏదైనా ప్రమాదం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.
– రమణ చింతపల్లి ✓: సిబ్బందిని పంపించి అవసరమైన చర్యలు చేపడతాం.
– ప్రభాకరరావు, ఏఈ చింతపల్లి.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: వనబసింగి పంచాయతీలో పెదగుడ రోడ్డు నుంచి టొంగికోట గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లుతేలింది. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. – రాఘవేంద్ర, స్థానికుడు
✓: ఈ మార్గంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి పరిశీలిస్తున్నాం. – సీతమ్మ, ఎంపీపీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: దొరచింతలపాలెంలో పాఠశాల భవనం పూర్తిగా శిథిలస్థితికి చేరింది. నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ భవనంలోనే బిక్కుబిక్కుమంటూ తరగతులు నిర్వహిస్తున్నారు. – లచ్చిరెడ్డి, దొరచింతలపాలెం ✓: దొరచింతలపాలెం పాఠశాలకు అవసరమైన మరమ్మతు చేయడానికి చర్యలు చేపడతాం.– ముత్యాలరావు, ఎంఈవో–2

తెదేపాలో పలువురి చేరిక

అనంతగిరి/ గ్రామీణం, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసే వారికి పార్టీ అండగా ఉంటుందని ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొన్నుదొర అన్నారు. కొత్తూరు పంచాయతీలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వైకాపా ఎస్టీసెల్ జిల్లా కన్వీనర్ భీమవరపు గంగులుతో పాటు పలువురు తెదేపాలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు శివలింగపురం నుంచి కొత్తూరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వారికి వివరించారు. నియోజకవర్గ పరిశీలకులు శివరామకృష్ణ, పార్టీ మండలాధ్యక్షుడు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు భీమరాజు, నాయకులు దుంబరి శ్యామ్, సందీప్, ఈశ్వరరావు, శంకరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు. అనంతగిరి మండల తెదేపా యూత్ అధ్యక్షునిగా దుంబరి శ్యామ్‌ను నియమించామని నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొన్నుదొర ప్రకటించారు.

కండువా కప్పి ఆహ్వానిస్తున్న దొన్నుదొర తదితరులు

విద్యుత్తు తీగలు తొలగించండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామం మధ్యలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వెంటనే తొలగించాలని తురుతంపాడు గ్రామ గిరిజనులు ఆ సంస్థ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం లోతుగెడ్డ సర్పంచి చింతర్ల సునిల్‌తో కలసి ఏఈ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. సర్పంచి మాట్లాడుతూ గిరిజనులకు పీఎం జన్‌మన్ పథకం ద్వారా 25 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇళ్లు నిర్మించుకునేందుకు విద్యుత్తు తీగలు అడ్డుగా ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రింతాడకు చెందిన ఉపాధ్యాయుడు కిల్లంగి మత్స్యలింగం మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి పరామర్శించారు. గ్రామంలో ఉపాధ్యాయుడి అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. అంత్యక్రియల్లో పాల్గొనేందుకు గిడ్డి ఈశ్వరి బయలుదేరినా మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో వచ్చేందుకు వీలుకాలేదు. దీంతో సాయంత్రం రింతాడ వచ్చి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. స్థానిక తెదేపా నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న గిడ్డి ఈశ్వరి

(c) eenadu

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

సీఎం ఆదేశించారు.. ఆహ్లాదకరంగా మార్చారు!

సచివాలయ ఆవరణలో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంపై మంగళవారం గమనించిన సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ఆవరణలో ఎక్కడా బారికేడ్లు పెట్టవద్దని, సచివాలయానికి వచ్చే వారు ఇబ్బందులు పడకూడదని.. ఆహ్లాదకర అనుభూతిని వారికి కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. దీంతో బుధవారం ఉదయం బారికేడ్లు తొలగించి.. అన్ని బ్లాకులు ముందు రంగురంగుల పూల మొక్కల కుండీలు, మొక్కలను ఏర్పాటు చేశారు. సీఎం బ్లాకు ప్రవేశమార్గం వద్ద అందమైన పూలమొక్కల కుండీలను వరుసగా ఉంచారు. **-ఈనాడు అమరావతి**

నొప్పింపక... ఒప్పించి..

పకడ్బందీ ప్రణాళికతో రెండోవిడత భూసమీకరణ

ఈనాడు - అమరావతి

రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండోవిడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరించనున్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించి మెజారిటీ రైతుల అభిప్రాయాలు సేకరించగా.. అత్యధికులు సానుకూలంగా స్పందించారు. తొలివిడత భూసమీకరణలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు రెండో విడతలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

అధికారులు.. రైతులకు వివరిస్తున్నారిలా...

☛ కొత్తగా సమీకరించే భూమి ద్వారా అభివృద్ధి పనులకు మార్గం సుగమం అవుతుందని రైతులకు వివరిస్తున్నారు. కంపెనీలకు కేటాయిస్తామని, తద్వారా అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెబుతున్నారు. ☛ స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడంతోపాటు రైతులకు అందుబాటులో ఉంటూ అన్ని విషయాలను తెలియజేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

స్పష్టమైన ప్రణాళికతో....

☛ గ్రామాలవారీగా ప్రభుత్వ, పట్టా, అసైన్డ్, దేవాదాయశాఖ భూముల వివరాలతో రికార్డులు సిద్ధం చేశారు. ☛ గ్రామాల్లో ఎక్కడెక్కడ భవనాలు ఉన్నాయో పరిశీలించి నివేదిక తయారు చేశారు.

☛ భూసమీకరణకు డిప్యూటీ కలెక్టర్లు.. తహసీల్దార్లు.. సిబ్బంది ఎంత అవసరమో గుర్తించి రెవెన్యూశాఖ నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నారు. ☛ మార్గదర్శకాలు స్పష్టంగా ఉండడంతో అక్రమాలకు అవకాశం లేదని చెబుతున్నారు.

☛ తొలివిడతలో ప్రతీదీ ప్రయోగాత్మకం కావడంతో సమస్యలొచ్చాయి. నాటి అనుభవాల ఆధారంగా రైతులకు వీలైనంత తొందరగా రిటర్నబుల్ ప్లాట్లు అందించి, వాటిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు.

☛ రెండోవిడత తీసుకునే భూముల్లోనూ పనులు ప్రారంభించనున్నారు.

☛ ఇందుకు అనుగుణంగా భూసమీకరణలో భాగమయ్యే అధికారులకు తొలి సమావేశం నిర్వహించి మంత్రి నారాయణ, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్లు దిశానిర్దేశం చేశారు.

స్కాన్ చెయ్.. ఓపీ రాసెయ్..!

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ గుంటూరు జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీలు చేసి వెళ్లాక.. అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే ఓపీ వద్ద రోగులకు ఇబ్బంది లేకుండా కౌంటర్లలో మార్పులు చేయగా.. బుధవారం ఓపీ నమోదుకు వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేందుకు కొత్తగా క్యూఆర్ కోడ్‌లు అమల్లోకి తెచ్చారు. వాటిని స్కాన్ చేసి వచ్చిన లింక్‌లో వివరాలు నమోదు చేస్తే ఓపీ నంబరు జనరేట్ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. నిరక్షరాస్యులు కౌంటర్లలో వివరాలు నమోదు చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. దీంతో క్యూలైన్లలో వేచిఉండే సమయం చాలావరకు తగ్గనుంది. **- ఈనాడు, అమరావతి**

ముసిరిన చీకటి..

విజయవాడ-గుంటూరు నగరాలను కలిపే ఎంతో కీలకమైన వారధి ఇది. దీనిపై రాత్రిపూట సగానికి పైగా దీపాలు వెలగడం లేదు. తక్షణమే బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. **-ఈనాడు, అమరావతి**

కళల భారతం.. కమనీయ భరితం..

పాల్గొన్న రాష్ట్రాలు: 22
పోటీల్లో రకాలు: 18
హాజరైన విద్యార్థులు: 1800 మంది

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-తాడేపల్లి

కేఎల్‌యూలో ఘనంగా ఉద్భవ్ వేడుకలు

కర్ణాటక కళాకారులు

గిరిజన వాయిద్యం ఊదుతున్న కేంద్ర మంత్రి జుయెల్ ఓరం

సంస్కృతి పరవళ్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది.. జానపదం ఝల్లుమనగా.. గిరిపుత్రుల జీవన వైవిధ్యం గుండెను తాకింది. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలల విద్యార్థులు ప్రత్యేక వేషధారణలతో అమరావతిలోని వడ్డేశ్వరంలో కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో సందడి చేశారు. బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలను (ఉద్భవ్-2025) కేంద్ర మంత్రి జుయెల్ ఓరం, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. నెస్ట్స్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్స, గిరిజన సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి మల్లికార్జున నాయక్, లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ షేక్ హుస్సేన్ బాషా, కేఎల్‌యూ డీన్ ప్రొఫెసర్ జీపీఎస్ వర్మ, తెదేపా ఎస్టీసెల్ అధ్యక్షుడు ధారునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మట్టితో నంది విగ్రహాన్ని తయారు చేస్తున్నా. శ్రీకాళహస్తి అంటే శివుడు, నంది గుర్తొస్తారు. మా ఊరి గుర్తును ఈ పోటీలో చూపాలన్నది నా ప్రయత్నం. **- శివ, బుచ్చినాయుడుకండ్రిగ, శ్రీకాళహస్తి**

థారు తెగ హోలీ...: ఉత్తరప్రదేశ్‌లోని నేపాల్ సరిహద్దు ప్రాంతాలతోపాటు ఉత్తరాఖండ్ ప్రాంతంలో నివసించే థారు తెగ నెరజాణలు జరుపుకొనే హోలీ వేడుకలు చేస్తారు. ఈ నృత్యం హోలీకి ఎనిమిదిరోజుల ముందు మొదలై.. హోలీ రోజున పతాకస్థాయికి చేరుకుంటుంది.

కర్ణాటక గిరిజన నృత్యం

ధింసాలో భళా : పంట పండించాక ధాన్యం ఇంటికి తీసుకొచ్చే సమయంలో ఆనందాన్ని పంచుకునేందుకు చేసే నృత్యమే ధింసా. అరకులోయ ఏకలవ్య మోడల్‌స్కూల్ విద్యార్థులు కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. ఇటుకల పండగ.. కొమ్ము నృత్యం.. కూడా ఆకట్టుకున్నాయి. కనుమరుగవుతున్న సంప్రదాయాన్ని నిలబెట్టాలనే ధింసా ప్రదర్శించామని స్వప్నశ్రీ, సునీత చెప్పారు.

గుజరాత్ ప్రత్యేకం గర్బా : గుజరాత్‌లో ప్రజాదరణ పొందిన గర్బా నృత్యాన్ని నవరాత్రుల్లో ప్రదర్శిస్తారు. దీనికి అర్థం కుండలోని దీపం. రంగురంగుల దుస్తులు ధరించి.. చప్పట్లు కొడుతూ.. వలయాకారంలో వేగవంతంగా నృత్యం చేస్తారు.

అలరించిన కినారి : హిమాచల్‌ప్రదేశ్ సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైనది కినారి నృత్యం. దీన్నే కిన్నౌరీ నాటి అని కూడా పిలుస్తారు. పంట కోతలు, పండగలు, నూతన సంవత్సర వేడుకల్లో అక్కడి గిరిజనులు ఆడిపాడే నృత్యమిది. నెమ్మదిగా.. లయబద్ధమైన కదలికలతో నాట్యం చేస్తారు.

గఢ్వాలి నృత్యం: ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతానికి చెందిన నృత్యమిది. పండగలు, వివాహాలు, సామాజిక సమావేశాల్లో ప్రదర్శిస్తుంటారు. ఇందులో చోలియా అనే యుద్ధ నృత్యం కూడా ఉంది. పురుషులు ఆయుధాలతో దీన్ని ప్రదర్శిస్తారు.

పోనుంగ్: అరుణాచల్‌ప్రదేశ్‌లో ఆదితెగ ప్రజలు ప్రదర్శించే నృత్యమిది. పంట కోత కాలానికి ముందు జరిగే సోలుంగ్ పండగ సందర్భంగా మంచి దిగుబడులు రావాలని కోరుకుంటూ నృత్యం చేస్తారు. యువతులు, వివాహితలు ఒకరి భుజంపై ఒకరు చేతులు వేసుకుని వలయాకారంలో తిరుగుతూ చేస్తారు. దీనికి నాయకత్వం వహించే వ్యక్తిని మిరి అంటారు.

100 రోజులు.. కోటి మంది మహిళలు

ఈనాడు - అమరావతి

ఆర్టీసీ గుంటూరు రీజియన్ పరిధిలో స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి విపరీతమైన స్పందన వస్తోంది. గత ఆగస్టు 15న కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చినప్పట్నుంచి వంద రోజుల వ్యవధిలో 1.07 కోట్లమంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. తద్వారా రూ.34 కోట్ల రాయితీ వర్తించిందని అధికారులు తెలిపారు. సగటున ప్రతినెలా 30 లక్షలమంది మహిళలు ప్రయాణిస్తున్నట్టు లెక్క తేలింది. కార్తిక మాసంలో మాత్రం ఈ సంఖ్య ఎక్కువగా నమోదైంది. దేవాలయాల సందర్శనకు అతివలు స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో మొత్తం డిపోలు 9. బస్సులు 650కుపైగానే ఉన్నాయి. నిత్యం దాదాపుగా 2 లక్షలమంది ప్రయాణం చేస్తున్నారు.

రోజువారీ గణాంకాలిలా...

జిల్లా	డిపోలు	బస్సులు	ప్రయాణికులు	కిలోమీటర్లు
గుంటూరు	5	412	1.20లక్షలు	1.45 లక్షలు
బాపట్ల	4	272	75వేలు	90 వేలు

☛ రీజనల్ మేనేజర్ సామ్రాజ్యం 'ఈనాడు'తో మాట్లాడుతూ.. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని చెప్పారు. వాటి నిర్వహణపైనా దృష్టి పెట్టినట్లు వివరించారు. క్రిస్మస్, సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకుని మెరుగైన సౌకర్యాల కల్పిస్తామన్నారు.

నెల	మహిళలు లక్షల్లో	రాయితీ రూ.కోట్లలో
ఆగస్టు	14	4.5
సెప్టెంబర్	30	9.5
అక్టోబర్	30	9.5
నవంబర్	33	10

మొక్కజొన్న వేస్తున్నారా... కాస్త ఆలోచించండి

■ అధిక విస్తీర్ణంలో సాగు లాభదాయకం కాదు

■ నల్లబర్లీ అనుభవమే నిదర్శనమంటున్న నిపుణులు

ఈనాడు - అమరావతి

పంటల ఎంపికలో రైతులు అనుసరిస్తున్న విధానాలు కొన్నిసార్లు వారికి ప్రతిబంధకంగా మారుతున్నాయి. అంచనాలకు మించి అధిక విస్తీర్ణంలో ఒకే పంట సాగు చేస్తుండడంతో అనూహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి. ఆశించిన ధరలు దక్కక నష్టాలపాలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇందుకుదాహరణ.. గతేడాది నల్లబర్లీ సాగు. ఈ అనుభవమే ప్రస్తుత రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఎదురవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కారణం.. సాగు విస్తీర్ణం అనూహ్యంగా పెరుగుతుండడమే. గత నెల రోజుల నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న విత్తన కొనుగోళ్లు ఊపందుకోవడం గమనార్హం.

రబీలో మొక్కజొన్న సాగు హెక్టార్లలో..

జిల్లా	2025	2024
గుంటూరు	19,879	14,710
బాపట్ల	24,163	18,663
పల్నాడు	15,400	3,743

ఈ పంటే ఎందుకంటే...

గత మూడేళ్లుగా మొక్కజొన్నకు మంచి ధర దక్కుతోంది. క్వింటా రూ.2 వేలకు తగ్గకుండా రేటు లభిస్తోంది. ఈ పంటకు అత్యంత ప్రమాదకారి అయిన కత్తెర పురుగు బెడద కూడా కనిపించడం లేదు. మిరప, పత్తి, శనగ, కంది, మినుములకు ధరల సమస్య ఉంది. ఈ నేపథ్యంలో రబీలో మొక్కజొన్నను రైతులు ఎంచుకుంటున్నారు.

అధిక ఉత్పత్తి వల్లనే డిమాండ్ పడిపోతోంది. ప్రస్తుత రబీ పంట చేతికొచ్చే సమయానికి మరిన్ని నిల్వలు ఉంటాయి. ఈ నేపథ్యంలోనే మొక్కజొన్న విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

వ్యవసాయరంగ నిపుణులు ఏం చెబుతున్నారంటే...

ఏ పంటైనా అధికంగా సాగు చేయడం సరికాదు. దీనివల్ల సరఫరా పెరిగి.. డిమాండ్ పడిపోయి.. ధరలు పతనమయ్యే అవకాశం ఉంటుంది. బహిరంగమార్కెట్ పరిస్థితులను పరిశీలించి. . పంటలను ఎంపిక చేయాలి.

☛ 2025-26 సంవత్సరానికి మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400. ప్రస్తుతం బహిరంగమార్కెట్లో దక్కుతున్నది కేవలం రూ.1,600. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి.

☛ అందుకే సాగు విస్తీర్ణాన్ని పరిమితం చేసుకోవాలి. ఐదారు ఎకరాల్లో పంట వేయాలనుకున్నవారు రెండుమూడెకరాలకు తగ్గించుకోవడం ఉత్తమం.

☛ ఖరీఫ్‌లో మన రాష్ట్రంలో మొక్కజొన్న సేద్యం తక్కువే. తెలంగాణలో ఖరీఫ్‌లో బాగా పండింది. మన రాష్ట్రంలోనూ రబీలో విస్తీర్ణం పెరిగితే మార్కెట్ మరింత పతనమయ్యే ప్రమాదం ఉంది.

☛ మార్కెట్ పరిస్థితులు.. గోదాముల్లో నిల్వల స్థాయి తదితర అంశాలను పరిశీలించి మొక్కజొన్న సాగుపై నిర్ణయం తీసుకోవాలి.

పర్యావరణహిత హరిత రాజధానిగా అమరావతి

జనవరి నెలాఖరు నుంచి బ్యూటిఫికేషన్ పనులు

రైతుల సమస్యల పరిష్కారానికి సీఆర్డీఏ కార్యాలయాల్లో ప్రత్యేక సెల్

తుళ్లూరు, కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, మ్యూజికల్ ఫౌంటెయిన్స్‌తో ఆకట్టుకునేలా ఆహ్లాదకరంగా అమరావతిని తీర్చిదిద్దుతామని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అమరావతి అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఏం చెప్పారంటే....

☛ శాఖమూరులో 190 ఎకరాలు, మల్కాపురం వద్ద 21 ఎకరాల్లో పబ్లిక్ రిక్రియేషన్ పార్కులు, అనంతవరం వద్ద 31 ఎకరాల్లో లంగ్ స్పేస్, కురగల్లు వద్ద 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ☛ శాఖమూరు పార్కులో 30 ఎకరాల్లో అమ్యూజ్‌మెంట్ పార్కు వస్తోంది. ☛ బోటింగ్ డక్, మ్యూజికల్ ఫౌంటెయిన్, స్నోవరల్డ్, ఎకో రిసార్ట్స్, కన్వెన్షన్ సెంటర్లు, రెస్టారెంట్స్, బోటింగ్,మ్యూజికల్ ఫౌంటెయిన్, కిడ్స్ ప్లే ఏరియా, ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటవుతాయి. పనులు జనవరి నుంచి మొదలవుతాయి. ☛ రైతులకిచ్చిన 7,743 ప్లాట్లకు రిజిస్ట్రేషన్‌లు చేయాల్సి ఉంది. ☛ అంతర్జాతీయ విమానాశ్రయం, స్మార్ట్ ఇండస్ట్రీస్‌కు మరికొంత భూమి అవసరం.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ, ఏడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీపార్థసారథి తదితరులు

రికార్డులు సిద్ధం చేయాలి : రెండో విడత భూసమీకరణ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు. 2500 ఎకరాల్లో స్మార్ట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జరీబు భూములు, గ్రామ కంఠాలు వంటి సమస్యలున్నాయని, వాస్తు ప్రకారం ప్లాట్లు రాలేదని రైతులు ఇచ్చిన అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ☛ అంతకుముందు సమావేశంలో మంత్రి నారాయణ గ్రామకంఠాలు, జరీబు భూములకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ☛ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, కలెక్టర్లు ఎ.తమీమ్ అన్సారియా, కృతికా శుక్లా పాల్గొన్నారు.

ఎయిమ్స్ వరకు రోడ్డు నిర్మాణానికి అనుమతులు

తాడేపల్లి: మంగళగిరి పాత జాతీయ రహదారి నుంచి ఎయిమ్స్ పశ్చిమ గేటు వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు వచ్చాయి. ఇందుకుగాను రూ.10 కోట్లతో రోడ్డు విస్తరణ చేపట్టనున్నారు. రోడ్డు భవనాల శాఖ ఇంజినీరింగ్ చీఫ్ దీనికి సంబంధించిన లేఖ రాయడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు కేటాయించి పరిపాలనా అనుమతులను ఇచ్చింది. దాదాపుగా 0/6 కిలోమీటర్ల పొడవున దీన్ని నిర్మించనున్నారు. తూర్పు వైపున నాలుగులైన్ల రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ పశ్చిమ గేటు వైపు విస్తరణ పనులు నిలిచాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వేగంగా అటవీశాఖ అనుమతులు తీసుకొచ్చింది. అనంతరం రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించింది.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తం

జీజీహెచ్‌లో రక్త పరీక్షలకు ఏర్పాట్లు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో స్క్రబ్‌టైఫస్ కేసులు పెరుగుతుండడం.. అక్కడక్కడా మరణాలు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. బుధవారం ఆ శాఖ కమిషనర్ అన్ని జిల్లాలతో సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి క్షేత్రస్థాయి పరిస్థితిపై ఆరా తీశారు. మండలాలవారీగా ఎక్కడెక్కడ ఎన్ని కేసులు నమోదయ్యాయి? బాధితుల ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుని ఆయాచోట్ల తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 34 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు గుర్తించారు. అనుమానిత లక్షణాలున్న వారి రక్త నమూనాలు పరీక్షించేందుకు జీజీహెచ్ ప్రయోగశాలలో ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్యఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

రూ. 50 కోట్ల విలువైన భూమి విక్రయానికి యత్నం

ఫోర్జరీ సంతకాలు, నకిలీ అగ్రిమెంట్ల సృష్టి

బేరం పెట్టిన భూమిలో ఓ ఎమ్మెల్యేకు చెందిన ప్లాట్?

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: చినకాకానిలో రూ.50 కోట్ల విలువైన భూమికి ఫోర్జరీ సంతకాలు, వంద రూపాయల స్టాంప్ పేపర్లపై ఫోర్జరీ సంతకాలతో నకిలీ అగ్రిమెంట్ పత్రాలను సృష్టించి విక్రయానికి ప్రయత్నించిన వ్యక్తిని మంగళగిరి గ్రామీణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు పెదవడ్లపూడికి చెందిన రౌడీషీటర్ షేక్ జలీల్ చినకాకానిలోని 12 మంది రైతులకు చెందిన 10.25 ఎకరాలు భూమిని విక్రయించేందుకు కొంత మంది వ్యక్తులతో రూ.14 కోట్లకు ఒప్పందం చేసుకున్నాడు. రూ.70లక్షల వరకు అడ్వాన్స్ తీసుకున్నాడు. ఆరుగురు రైతుల వద్ద భూములను కొనుగోలు చేసినట్లు వారి సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ అగ్రిమెంట్లు తయారు చేశాడు. మరో ఆరుగురు రైతులకు చెందిన అగ్రిమెంట్లపై సంతకాలు లేవు. నాలుగు రోజుల క్రితం విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావు భూమిని చదును చేస్తుండగా గమనించిన రైతులు అడ్డుకున్నారు. జలీల్ అనే వ్యక్తి వద్ద భూములు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నానని, కొలతలు వేసేందుకు చదును చేస్తున్నట్లు ఆయన చెప్పడంతో నిర్ఘాంతపోయిన రైతులు.. తమ భూములను ఎవరికీ అమ్మలేదని స్పష్టం చేశారు. రైతు సంఘం నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అంకినీడు ప్రసాద్, సాంబశివరావు, శివన్నారాయణ, నరసింహారావులకు చెందిన సంతకాలను ఫోర్జరీ చేసినట్లు ఉంది. ఓ ఎమ్మెల్యేకు 45 సెంట్లు భూమి ఉన్నట్లు తెలిసింది. 2012లో ఆయన ఈ భూమిని కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితుడు జలీల్‌కు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని ఎస్ఐ వెంకట్ తెలిపారు. జలీల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

డీఎస్పీ కార్యాలయ మార్గంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చినకాకాని రైతులు

అమ్మ.. నాన్నకు స్వాగతం

ఈ నెల 5న తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

పొన్నూరు, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించకపోవడంతో వారి అడుగులు బడివైపు పడలేదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కొరవడింది. విద్యార్థుల పురోగతిపై తల్లిదండ్రులతో చర్చలు జరగలేదు.

☛ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యారంగంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఈ నెల 5న ప్రతి పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత ఇది మూడో సమావేశం. ఇలాంటి ఎన్నో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతికి బాటలు వేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

ప్రగతిని వివరిస్తూ... పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ప్రగతి నివేదిక, ఆరోగ్య కార్డులను తల్లిదండ్రులు ముందుంచి వారితో చర్చించనున్నారు. విద్యలో వెనకబడిన విద్యార్థుల గురించి చెబుతూ తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. తల్లిదండ్రులు అభిప్రాయాలను కూడా సేకరించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎస్ఎస్ఏ పీడీ పద్మావతి 'న్యూస్‌టుడే' కు తెలిపారు.

నారాకోడూరుకు ఉప ముఖ్యమంత్రి.. నారాకోడూరు హైస్కూల్‌లో నిర్వహించే తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు. దీంతో అధికారులు ఏర్పాట్ల పనుల్లో నిమగ్నమయ్యారు.



(c) eenadu

రూ.1,167 కోట్ల నిధులతో భూగర్భ డ్రైనేజీ

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో 513 కిలోమీటర్ల మేర రూ.1167 కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అన్నారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో బుధవారం రాత్రి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. హైబ్రిడ్ యూనిటీ విధానంలో మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు సీఆర్డీఏ నిధులతో రెండు ఫేజ్‌లలో నిర్మాణం చేపడతామన్నారు. రాబోవు మంత్రి వర్గ సమావేశంలో పెట్టి ఆమోదం తీసుకుని వెంటనే టెండర్ పిలిచి పనులు చేపడతామన్నారు. ఆత్మకూరు డంపింగ్ యార్డును మంత్రి పరిశీలించారు. నగరపాలక కమిషనర్ అలీంబాషా, తెదేపా నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్రంలో పది వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారని మంత్రి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం ఎనిమిది ప్లాంట్లను రద్దు చేసిందన్నారు.



బినామీలదే హవా!

✤ ఎస్సీ కార్పొరేషన్ దుకాణాలు సబ్‌లీజుకిచ్చి దండుకుంటున్న వైనం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

గుంటూరు నగరంతో పాటు మున్సిపాలిటీ కేంద్రాల్లో దుకాణాల అద్దె రూ.700. గ్రామీణ ప్రాంతాల్లోనైతే అద్దె రూ.500. ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన దుకాణాలకు వసూలు చేస్తున్న అద్దెలివి. ఇంత తక్కువ ధరకు లీజుదారులకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు దుకాణాలు కేటాయించారు.

✤ వాస్తవంగా పట్టణ ప్రాంతాల్లో ఇంటి ప్రహరీలకు ఆనుకుని రోడ్డుపై ఏర్పాటు చేస్తున్న మెకానిక్ దుకాణాలు, ఇతర బడ్డీ కొట్లకు రూ.2 వేల నుంచి రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. దుకాణాలకు ఎంత డిమాండ్ ఉందో దీనిని బట్టి చూస్తే అర్థమవుతుంది.

✤ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన దుకాణాల సముదాయాల్లో లీజుదారుల కంటే బినామీలు తిష్ఠ వేసి హవా సాగిస్తున్నారు. ఇది బహిరంగంగా కనిపిస్తున్నా అధికారులు, ఉద్యోగులు ఎవరూ వారి వైపు కన్నెత్తి చూడడం లేదు. నిరుపేద ఎస్సీలు స్వయం ఉపాధిని పొందేందుకు ఉమ్మడి రాష్ట్రంలో దుకాణాల సముదాయాలను ఏర్పాటు చేసి కేటాయించింది. దుకాణాల్లో ఇతర వర్గాలకు చెందిన వారు ఉంటున్నారు. దీనివల్ల లక్ష్యం నెరవేరకపోగా.. ఇతర ఎస్సీలకు అవకాశాలు రాకపోవడంతో అభివృద్ధికి దూరంగా ఉంటున్నారు.

గుంటూరు తాలూకా కేంద్రం ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల సముదాయం

దశాబ్దాల క్రితం నిర్ణయించినవే..

గుంటూరు నగరం, మంగళగిరి, తెనాలి, తాడికొండ, నరసరావుపేట, చిలకలూరిపేటలో మొత్తం 83 దుకాణాలు ఉన్నాయి. పట్టణాల్లో నెలకు రూ.700, గ్రామాల్లో రూ.500 చొప్పున అద్దెలను 20 ఏళ్ల కిందట నిర్ణయించారు. ఇప్పటికీ పెంచకపోవడంతో లీజుదారుల్లో ఎక్కువ మంది ఇతర వర్గాల వారికి సబ్ లీజులకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణాల్లో రూ.5 వేల నుంచి రూ.7 వేలు, గ్రామాల్లో రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్ణయించిన నెల అద్దెలను కూడా సక్రమంగా చెల్లించనివారే ఎక్కువ. రూ.లక్షల్లో అద్దెలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీ చేసినా ఖాతరు చేయడం లేదు. కొన్నిచోట్ల లీజుదారులు మరణించినా.. వారి వారసుల ఆధీనంలోనే దుకాణాలున్నాయి.

జీవో ప్రకారం అద్దెల సవరణ

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ దుకాణాల సముదాయాలను వ్యవస్థీకరించి క్రమవిధానంలో నిర్వహించేందుకు జీవో నం.26 తీసుకొచ్చింది. దీని ప్రకారం అద్దెలను సవరించి కొత్త అద్దెలు నిర్ణయిస్తాం. పదేళ్ల కన్నా ఎక్కువ కాలం దుకాణాలు ఎవరి పేరుతో ఉన్నాయో పరిశీలించి తప్పిస్తాం. బినామీలనూ తొలగిస్తాం. లీజుదారులు మరణిస్తే.. వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయిస్తాం.

- కె.శ్రీనివాస్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

నైపుణ్యం పెంచుకొని.. ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, వేదికపై ఎమ్మెల్యే నసీర్, ప్రభాకర్

పట్టాభిపురం: యువత నైపుణ్యం పెంపొందించుకొని ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ముస్లిం కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాను కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగం ఎక్కడొచ్చినా.. వెళ్లేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. వేతనం తక్కువని వెనుకంజ వేయవద్దన్నారు. వచ్చిన ఉద్యోగంలో చేరి నైపుణ్యం పెంపొందించుకొంటే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 18 ఉద్యోగ మేళాలు నిర్వహించామని, 3,500 మందికి ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు మెగా ఉద్యోగ మేళా మెట్టుగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం గొప్ప విషయమన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తద్వారా ఉద్యోగం, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దాసరి రాజామాస్టారు, మాజీ ఎమ్మెల్యే నంబూరి సుభాని, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ విజయలక్ష్మి, ముస్లిం కళాశాల ప్రిన్సిపల్ షహీనా తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్‌ను కలిసి.. దీక్ష విరమించి

ఈనాడు-అమరావతి: తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా కొండగట్టుకు చెందిన చట్టా సతీష్ పవన్‌కల్యాణ్‌పై అభిమానంతో ఆయన గెలిచే వరకు చెప్పులు వేసుకోనని గతంలో దీక్ష పూనారు. 2024, జనవరి 22న అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ రోజు ఈ నిర్ణయం తీసుకున్నారు. అభిమాన నాయకుడిని కలిసే వరకు పాదరక్షలు ధరించనని ప్రతిన పూనారు. 2024 ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు ఎన్డీయే కూటమితో కలిసి గెలిచి ఉపముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సతీష్ మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి కార్యాలయానికి బుధవారం వచ్చి ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్.. సతీష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

'ఆర్ఓఐ' చిప్‌ను అభివృద్ధి చేసిన వీఐటీ చెన్నై

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి చిప్ అందుకుంటున్న వీఐటీ చెన్నై బృందం

చెన్నై, న్యూస్‌టుడే: వీఐటీ చెన్నై సెంటర్ ఫర్ నానో ఎలక్ట్రానిక్స్ అండ్ వీఎల్ఎస్ఐ డిజైన్(సీఎన్‌వీడీ) విభాగం.. స్వీయ రోగ నిర్ధారణ అప్లికేషన్ కోసం పోర్టబుల్ వైద్య పరికరాలలో అనుసంధానించేందుకు వీలుగా ప్రత్యేకమైన మిక్స్‌డ్ సిగ్నల్ రీడౌట్ ఇంటర్‌ఫేస్(ఆర్ఓఐ) చిప్‌ను రూపొందించింది. ఇది అనలాగ్, డిజిటల్ సర్క్యూట్లను అనుసంధానించి, రెండు డిజైన ప్రయోజనాలను ఉపయోగించుకుంటుందని వీఐటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది. మొహాలీలోని సెమీ కండక్టర్ లేబొరేటరీలో ద్యూయల్ ఫ్లై విధానంలో ఈ చిప్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసినట్లు వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జీవీ సెల్వం, వీఐటీ చెన్నై ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.త్యాగరాజన్ తెలిపారు. జీవీఐ మొహాలీలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ చిప్‌ను వీఐటీ చెన్నై బృందానికి అధికారికంగా అందజేశారు.

సతీష్‌కుమార్ మృతిపై ఉన్నత స్థాయి విచారణ జరపండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: తితిదే పరకామణి కేసులో ఫిర్యాదుదారు సతీష్‌కుమార్ మృతిపై ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు కోరారు. ఈ మేరకు ఆ సంఘం నాయకులు అశోక్‌కుమార్ గౌడ్, మేకా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన డీజీపీని కలిసి వినతిపత్రం అందజేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నిందితులకు అనుకూలంగా కేసును మాఫీ చేయడానికి ప్రయత్నించారని, 2023 నాటి తితిదే అధికారులు, పాలకవర్గంపై న్యాయ విచారణ జరపాలని పేర్కొన్నారు. మృతి చెందిన సతీష్‌కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	43,369
అమ్మకాలు:	41,814
నిల్వలు:	12,872
నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.లలో)	
334	10,000-17,000
నంబర్ 5	11,500-15,600
341	10,500-16,800
సూపర్ 10	11,500-16,000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-15,500
బాడిగ	10,500-17,200
దేవనూరు డీలక్స్	11,000-16,500
ఆర్మూర్	10,500-13,300
ఏసీ కామన్ వెరైటీ	
334	10,500-16,800
నంబర్ 5	11,000-15,500
341	12,000-17,300
4884	12,000-14,200
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	11,000-15,000
బాడిగ	11,000-17,500
దేవనూరు డీలక్స్	10,500-16,000
తాలు	5,200-7,800

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

రేషన్ దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి కలెక్టర్ తమీమ్ అన్సారియాకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ వైకాపా హయాంలో నుంచి ఉన్న రేషన్ డీలర్లు కొందరు ఆ ప్రభుత్వంలోని మొబైల్ వ్యాన్ డ్రైవర్లతో కుమ్మక్కై పంపిణీ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారు. సకాలంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి. ఇటీవల పశ్చిమ నియోజకవర్గంలోని రేషన్ దుకాణాలపై తహసీల్దార్, తెదేపా నాయకులతో నిర్వహించిన సమీక్షలో కొందరు డీలర్లు రెండో తేదీనే షాపులు మూసివేసి స్టాక్ లేదని చెబుతున్నారని తేలింది. బియ్యం ఇవ్వకుండా డబ్బులు తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. దుకాణాల లోకేస్తున్న మార్చేస్తున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్న డీలర్ల అంశాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి, కమిషనర్, ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం. వారు పశ్చిమ నియోజకవర్గంలోని 11 రేషన్ దుకాణాల నిర్వాహకులపై చర్యలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి బెదిరింపులకు దిగే డీలర్లను ఉపేక్షించబోం. 90 రేషన్ దుకాణాల్లోనూ సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేయాలి. సీసీ కెమెరాల లైవ్ యాక్సిస్ కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలకు అందేలా మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఇది జనవరి 1 నుంచి అమలు చేయాలి'.. అని కోరారు.

91.9FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు (సోమవారం నుంచి శుక్రవారం)

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వు నేను	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లి.. విగతజీవిగా మారి..

కరెంటు షాక్‌కు గురై విద్యార్థి మృతి

వెంకట హిమేష్‌రెడ్డి (పాతచిత్రం)

పెదకాకాని, న్యూస్‌టుడే: స్నేహితుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లి విద్యుత్తు షాక్‌కు గురై విద్యార్థి మృతి చెందిన ఘటన బుధవారం నంబూరులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. తణుకుకు చెందిన లోకేశ్ నంబూరులోని వీవీఐటీయూలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. వల్లభాపురానికి చెందిన ప్రవీణ్‌రెడ్డి, లత దంపతుల కుమారుడు వెంకట హిమేష్‌రెడ్డి (19) కేఎల్‌యూలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. చెర్రీ అనే విద్యార్థి ద్వారా లోకేశ్, వెంకట హిమేష్‌రెడ్డి స్నేహితులయ్యారు. వీవీఐటీయూ రోడ్డులో ఓ ప్రైవేటు హాస్టల్లో లోకేశ్ ఉంటున్నాడు. స్నేహితుడి పుట్టిన రోజు సందర్భంగా సర్‌ప్రైజ్ ఇవ్వాలని హిమేష్‌రెడ్డి, చెర్రీ ఇద్దరూ బ్యానర్ తీసుకుని హాస్టల్ వద్దకు వెళ్లారు. హాస్టల్ ఎదుట ఉన్న విద్యుత్తు స్తంభానికి కట్టే ప్రయత్నం చేయగా యజమాని అభ్యంతరం చెప్పారు. దీంతో వారు ఫ్లెక్సీని అక్కడే ఉన్న గది వద్ద పెట్టగా.. స్థానికంగా ఉన్న ఓ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు గార్డులు వచ్చి అక్కడ ఫ్లెక్సీ పెట్టకూడదని విద్యార్థులకు చెప్పారు. దీంతో అదే హాస్టల్లో ఉంటున్న రామకృష్ణ, వెంకట హిమేష్‌రెడ్డి అక్కడి నుంచి ఫ్లెక్సీని తీస్తుండగా.. పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యారు. వెంటనే వారిని గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే హిమేష్‌రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. రామకృష్ణకు తేలికపాటి గాయాలయ్యాయి. హిమేష్ తండ్రి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నారాయణ స్వామి తెలిపారు.

రోదిస్తూనే పరీక్షకు.. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన స్నేహితుడు విగతజీవిగా మారగా.. మరో వైపు జీవితాన్ని నిర్ణయించే పరీక్ష లోకేశ్ రాయాల్సి ఉంది. దీంతో ఏడుస్తూనే యూనివర్సిటీకి వెళ్లి బాధను దిగమింగి పరీక్ష రాశాడు లోకేశ్. పరీక్ష అనంతరం ఆసుపత్రికి వెళ్లి కన్నీరుమున్నీరుగా విలపించాడు.

గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు

పత్రికా ప్రకటన

నెంబర్.1289/E4/2025 తేదీ: 04.12.2025

వైద్య విద్య సంచాలకులు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క పరిపాలనా నియంత్రణలో గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు నందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన "Course Coordinator for NELS SKILL CENTER" (One Post) నందు నియామకం కొరకు ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు వారి ద్వారా ప్రకటన విడుదల చేయడమైనది.

వివరాల కోసము దయచేసి http://gunturmedicalcollege.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. దరఖాస్తులు స్వీకరించబడు తేదీ: 04.12.2025 నుండి ది:10.12.2025, దరఖాస్తు రుసుము: రూ.500/-లు

సం/- డా.యన్.వి.సుందరాచారి,
ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు.

వైకాపాలో రచ్చకెక్కిన వర్గపోరు

ఎంపీపీ, ఉప ఎంపీపీ పదవులపై పట్టు

ఈనాడు, గుంటూరు: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండల ఎంపీపీ పదవి కోసం వైకాపా నాయకులు రచ్చకెక్కారు. నియోజకవర్గంపై ఎవరి పట్టు కోసం వారు వైకాపాలో ముఖ్య నేతలు ఇద్దరు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంపీపీపై అవిశ్వాసం కోసం ఇటీవల వైకాపాకు చెందిన ఎంపీటీసీలు చాలా ప్రయత్నాలు చేశారు. చివరకు ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి ఆర్డీవో సమావేశం ఏర్పాటు చేస్తే ఆ సమావేశానికి మాత్రం ఒక్కరు కూడా హాజరు కాలేదు. అవిశ్వాసం నెగ్గాలంటే 9 మంది ఎంపీటీసీ సభ్యులు కావాలి. అయితే తిరుగుబావుటా ఎగుర వేసిన ఎంపీటీసీలు 8 మంది మాత్రమే ఉన్నారు. దీంతో ఆ సమావేశం రద్దు చేశారు. ప్రస్తుతం ఉప ఎంపీపీ సుల్తానా పై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని తిరిగి ఎంపీటీసీలు కోరారు. దీంతో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు బుధవారం సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి కూడా ఒక్క ఎంపీటీసీ కూడా హాజరు కాలేదు. దీంతో ఈ సమావేశాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

అవిశ్వాసం కోసం మాజీ మంత్రి ప్రయత్నం..?

ఇది ఇలా ఉండగా ఉప ఎంపీపీ అవిశ్వాసం తీర్మానంపై వైకాపా మాజీ మంత్రి కార్యాలయం నుంచి తెదేపా మహిళా ఎంపీటీసీ భర్తకు ఫోన్ వచ్చింది. అవిశ్వాసం కోసం మాజీ మంత్రి కూడా ప్రయత్నం చేసినట్లు సమాచారం. దాన్ని తెదేపా ఎంపీటీసీ భర్త కూడా తమ పార్టీ అధిష్ఠానం ప్రకారం నడుచుకుంటామని చెప్పి సున్నితంగా తిరస్కరించినట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా మాజీ మంత్రికి అనుచరుడైన ముస్లిం మైనార్టీ నేత ఒకరు ఉప ఎంపీపీ భర్తకు ఫోన్ చేసినట్లు ఆడియో కాల్ కూడా వైరల్ అవుతుంది. అయితే మొత్తం మీద ఎంపీపీ, ఉప ఎంపీపీ పదవుల విషయంలో వైకాపాలో ముఖ్య నేతల వర్గాల వారు పోటీ పడటం గమనార్హం. దీంతో ప్రత్తిపాడు నియోజకవర్గం తమదంటే తమది అంటూ వైకాపా ముఖ్య నేతలు ఇద్దరు, అనుచరులు ప్రచారం చేసుకోవడంతో వర్గ పోరు తారస్థాయికి చేరింది.

అత్తాకోడళ్ల హత్య కేసులో ముగ్గురికి జైలు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: స్థలం విషయంలో దాడి... అత్తా కోడళ్ల హత్య కేసులో ముగ్గురు నిందితులకు జైలుశిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు ఐదో అదనపు జిల్లా జడ్జి కె.నీలిమ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామానికి చెందిన పసుపులేటి చిన బాపయ్య కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఆలూరి బ్రహ్మయ్య కుటుంబానికి అనంతవరం వెళ్లే దారిలో ఉన్న ఇంటి స్థలం విషయంలో గొడవలున్నాయి. ఈ నేపథ్యంలో 2019 ఏప్రిల్ 5న ఆ స్థలం వద్ద ఇరు కుటుంబాలవారు పరస్పరం దాడులు చేసుకున్నారు. చినబాపయ్య కుటుంబ సభ్యులు గాయపడడంతో వారిని ట్రాక్టరులో ఆసుపత్రికి తరలిస్తుండగా.. బ్రహ్మయ్య కుటుంబానికి చెందిన ఆలూరి సుధాకర్ మరొకరితో కలిసి ఉద్దేశపూర్వకంగా కారును అతివేగంగా నడిపి రోడ్డుపై ఉన్న బాపయ్య తల్లి పసుపులేటి మహాలక్ష్మి(74), భార్య వీరకుమారి (34)లను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. తీవ్రంగా గాయపడిన వీరిద్దరినీ ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. అదే రోజు మహాలక్ష్మి, పదిరోజుల తరువాత వీరకుమారి మృతి చెందారు. చినబాపయ్య ఫిర్యాదు మేరకు ఆలూరి సుధాకర్, విజయబాబు, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, ఆదినారాయణతోపాటు యర్రమాసు శ్రీనివాసరావులపై హత్య, దాడి కేసులు నమోదయ్యాయి. ముగ్గురిపై నేరం రుజువు కావడంతో సుధాకర్, శ్రీనివాసరావులకు పదేళ్ల జైలుశిక్ష, 11 వేల జరిమానా; విజయబాబుకు మూడేళ్ల జైలుశిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ మిగిలిన నిందితులపై కేసును కొట్టేస్తూ జడ్జి నీలిమ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.దుర్గాప్రసాద్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ఘర్షణ జరిగిన సమయంలో తమ మీదే పసుపులేటి బ్రహ్మం, భూపతిరావు, శ్రీనివాసరావు, చిన బాపయ్య, కాటంరాజు, మాడపాటి వెంకటేశ్ దాడి చేశారని ఆలూరి బ్రహ్మయ్య ఇచ్చిన ఫిర్యాదుపై నేరు రుజువు కాకపోవడంతో కేసును న్యాయమూర్తి నీలిమ కొట్టేశారు.

వసతిగృహ భవన నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం

మల్లెల హరీంద్రనాథ్ చౌదరికి చెక్కు అందజేస్తున్న పోసాని పార్థసారథి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్మిస్తున్న నూతన వసతిగృహ భవనానికి దాతలు రూ.25 లక్షల విరాళం అందజేశారు. పోసాని పార్థసారథి రూ.10 లక్షలు, పోసాని వినీత్ రూ.5 లక్షలు, పోసాని శివకుమార్ రూ.5 లక్షలు, పోసాని సౌజన్య రూ.5 లక్షలు చెక్కుల్ని సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరికి బుధవారం కార్యాలయంలో ఇచ్చారు. హరీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ దాతల సహకారాన్ని మరువలేమన్నారు. వీలైనంత త్వరగా భవనాన్ని పూర్తి చేసి విద్యార్థినులకు వసతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, సంయుక్త కార్యదర్శులు రాయపాటి గోపాలకృష్ణ, ఘంటా పున్నారావు, పాలకవర్గ సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, మద్రిపూడి సీతారామయ్య, పెద్ది సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, రిటైల్ ధర - 159, చికెన్ విత్‌స్కిన్ - 231, చికెన్ స్కిన్‌లెస్ - 262.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 268 చికెన్ స్కిన్‌లెస్ - 278.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT.వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq.Yards గజాలు Site 10,000+Sq.Ft విల్లా అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్ Ph.99662 28370.

JOBS

Wanted area SalesManager. Qua:Inter/Degre. Min Exp. 2Yrs in building Material Industry. Sal: 25K. Ema Timbers, Gnt. 9989920203.

Need Supervisor for Mirchi Business - Godown - Pls contact: 9032431999.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

Wanted Office asst. (male) Qua: Any Degree with Computer knowledge. Maxmuller Publication Guntur. 9494161313.

హోటల్ కుంభకర్ణ, కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ॥6) కావలెను. ✆ 80564 30833.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

జగన్ మోహన్ రైస్ మిల్లులో రైస్ డెలివరి చేయుటకు 2&3 వీలర్ వచ్చినవారు డెలివరి బాయ్స్ కావలెను. ✆ 93464 92827 & 98851 98095.

తెనాలిలోని ప్రముఖ సంస్థకు Tallyలో అకౌంట్స్ చేయగలిగిన అకౌంటెంట్స్ (M/F) కావలెను. కొత్తవారికి కూడా అవకాశం. ✆ 98483 42241.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బ్యాంక్ ఆఫ్ బరోడా — Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచ్

డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు -522007. ఫోన్ : 0863-2272003, Mail:lakshm@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 3 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ [illegible]

తెనాలి

•తెనాలి •పొన్నూరు

10 వేల మందికి కుట్టు శిక్షణ ఇప్పించడమే లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మదర్ ఫౌండేషన్, పురపాలక సంఘం మెప్మా విభాగం సంయుక్తంగా బుధవారం తెనాలిలోని మహిళా సాధికారత భవనంలో నిర్వహించిన కుట్టు శిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'పట్టణంలోని 10 వేల మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా సాధికారత భవనంలో శిక్షణతోపాటు, కుట్టు సామగ్రి హోల్‌సేల్ ధరలకు అందించే సహకార పరపతి సంఘంగా తీర్చిదిద్దుతాం. కుట్టు శిక్షణ తీసుకున్న ప్రతి మహిళ ఆ కుటుంబంలో కనీసం రూ.10 వేలు సంపాదించే రెండో ఆదాయ వనరుగా ఎదగాలి'. అని ఆకాంక్షించారు. 10 వేల మంది మహిళలకు కుట్టులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి చూపనున్నట్లు తెలంగాణకు చెందిన మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బొజ్జా సంధ్యారెడ్డి తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. సభకు మెప్మా సీఎంఎం విజయకుమారి అధ్యక్షత వహించారు.

ఆర్థిక అక్షరాస్యతపై కార్యశాల

అవగాహన కల్పిస్తున్న విజయ్‌కుమార్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగ విద్యార్థులకు బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. చెన్నైకి చెందిన విత్రితి క్యాపిటల్స్ తన సీఎస్ఆర్ నిధుల్లో భాగంగా విద్యార్థులకు ఈ కార్యశాల ఏర్పాటు చేసింది. ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు విజయ్‌కుమార్ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. స్టాక్ మార్కెట్‌లో ఎలా పెట్టుబడులు పెట్టాలి? ఏ సమయంలో కొనాలి, విక్రయించాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. దేశంలో ఎక్కువగా మధ్యతరగతి ప్రజలే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని.. వారికి ఎలా పెట్టుబడులు పెట్టాలో తెలియక నష్టపోతున్నట్లు తెలిపారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన సదస్సుల వల్ల విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ సంస్థ ధ్రువపత్రాలు ప్రదానం చేసింది. విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

వ్యర్థాలకు నిప్పు.. ఏదీ కనువిప్పు..!

చేబ్రోలు, న్యూస్‌టుడే

వ్యర్థాల దహనంతో వచ్చే పొగతో నానా అనర్థాలు వస్తాయని తెలుసు. అయినా మండలంలోని అనేక గ్రామాల్లో ఈ ప్రక్రియ ఆగడం లేదు. గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్త వంటి హానికర వ్యర్థాలను వేరు చేయాలి. పంచాయతీలకు ఇది అదనపు భారం కావడంతో సేకరించిన వ్యర్థాలను తగలబెడుతున్నారు. వాటి నుంచి వచ్చే పొగ పీల్చుకోవడంతో విపరీతమైన దగ్గు, కళ్ల మంటలు, దురద, ఇతర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని స్థానికంగా ఉండే ప్రజలు వాపోతున్నారు.

☛ చేబ్రోలులోని డంపింగ్ కేంద్రం సమీపంలో పోలీస్‌స్టేషన్, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అక్కడ వ్యర్థాలను కాల్చడంతో ఆయా కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ☛ గుంటూరు తెనాలి రోడ్డులోని వడ్లమూడిలో ఉన్న పలు వసతి గృహాల నుంచి పైపులైన్ల ద్వారా జిల్లా పరిషత్ క్వారీ గుంతల్లోకి మురుగును వదులుతున్నారు. గ్రామాలతో పాటు వసతిగృహాల నుంచి సేకరించిన చెత్తను క్వారీ గుంతల్లో వేసి తగలబెడుతున్నారు. ఇక్కడ వ్యర్థాల దహనం కారణంగా దట్టమైన పొగతో వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి.

రోడ్డును కమ్మేసిన పొగ..

క్వారీ వద్ద తగలబడుతున్న వ్యర్థాలు

☛ గుండవరం, గొడవర్రు గ్రామాల మధ్య ఉన్న రైతు సేవా కేంద్రం వద్ద సేకరించిన వ్యర్థాలు దగ్ధం చేయడంతో సిబ్బంది అక్కడ పనిచేయలేమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తులే నిప్పంటిస్తున్నారు

సేకరించిన వ్యర్థాలను కొన్ని గ్రామాల్లో కేంద్రాలకు తరలించడం లేదు. గుర్తు తెలియని వ్యక్తులు వాటిని దగ్ధం చేస్తున్నారు. వడ్లమూడిలో పొగ రోడ్డుపైకి రాకుండా మంటలపై నీళ్లు చల్లి అదుపులోకి తెస్తున్నాం.

- రవిశంకర్, ఈవోపీఆర్డీ, చేబ్రోలు

సత్యనారాయణ పార్కులో తనిఖీ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం రాత్రి స్థానిక సత్యనారాయణ పార్కులో తనిఖీలు నిర్వహించారు. వ్యాయామ, ఆటల పరికరాలను పరిశీలించి, సందర్శకులు, వ్యాయామ సాధకుల అభిప్రాయాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ రామ అప్పలనాయుడు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1200
అత్యల్పం: 800
సగటు: 1000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

5న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక

అధికారులకు సూచనలిస్తున్న సబ్ కలెక్టర్ సంజనా సింహ

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు మండలం నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 5న నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరు కానున్నట్టు తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె పాఠశాలను పరిశీలించారు. వాహనాలు నిలిపే ప్రదేశం, సభా ప్రాంగణం, వేదిక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనే మైదానాన్ని పరిశీలించారు. మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ శ్రీనివాస శర్మ, ఎంపీడీవో ఊహారాణి, ఈవోపీఆర్డీ రవిశంకర్, ఎంఈవో సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు, విద్యా కమిటీ ఛైర్మన్ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భరోసా కల్పించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రతి గింజా కొనుగోలు చేస్తామని రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, ధాన్యం తరలింపులో ఇబ్బందులు, రవాణా, తూకం, తేమ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు ప్రసాద్, హుస్సేన్‌వలి, సుబ్రహ్మణ్యం, రాజశేఖర్ కోరారు. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏవో శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందించారు.

ఏఎన్‌యూలో మాక్ డ్రిల్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆక్టోపస్ దళాలు, జిల్లా పోలీస్ యంత్రాంగం బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉగ్ర, సంఘ విద్రోహ శక్తులు దాడులు చేసిన సమయంలో ప్రజల ప్రాణాలు ఎలా రక్షించాలి.. దాడులను ఎలా తిప్పికొట్టాలి? ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏపీ ఆక్టోపస్ విభాగంలోని డెల్టా బృందం, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఆక్టోపస్ డీఎస్పీ కృష్ణ, ఎస్‌బీ సీఐ రాంబాబు, ఆక్టోపస్ ఆర్ఐ వరప్రసాద్, రామ్‌మోహన్, పెదకాకాని ఎస్ఐ రామకృష్ణ, అగ్నిమాపక అధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ రమణమూర్తి పాల్గొన్నారు.

యువజనోత్సవాలు వాయిదా

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల యువజనోత్సవాలను వాయిదా వేస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య మురళీమోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నెల 6 నుంచి జరగాల్సిన యువజనోత్సవాలను 8 నుంచి నిర్వహిస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? ఐతానగర్ వైఎస్ఆర్ సర్కిల్ పక్కనే ఉన్న మట్టి రోడ్డులో వీధి దీపాలు 15 రోజులుగా వెలగడం లేదు. **- రూతమ్మ, స్థానికులు - ఐతానగర్.** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. ? బాలాజీరావుపేట లారీ స్టాండ్ రోడ్డులో కుక్కల బెడద అధికంగా ఉంది. **- నాగేశ్వరరావు, బాలాజీరావుపేట.** ✔ సమస్యను పరిష్కరిస్తాం. **- రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్.** ? పొన్నూరు పరిధిలోని 8వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. **-కె.రాంబాబు, 8వ వార్డు.** ✔ వీధి దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. **-షేక్ హసీనా, సహాయ ఇంజినీరు.** ? పొన్నూరు పరిధిలోని టీచర్స్ కాలనీలో చెత్త పేరుకుంది. **- ఎ.వెంకట్రావు, టీచర్స్ కాలనీ.** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

స్పందనకు వందనం

★ తెనాలి పట్టణంలోని రోడ్డు విభాజికల్లో ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. కార్మికులతో తొలగింపజేశారు. ★ తెనాలి పట్టణ నెహ్రూ రోడ్డులో మురుగు సమస్య ఉందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి పరిష్కరించారు. ★ గంగానమ్మపేట వేణుగోపాలస్వామి గుడి రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్.** ★ పట్టణ పరిధి ముబారక్‌నగర్‌లోని మురుగు నీటి కాలువలో చెత్త తీయడం లేదని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. కార్మికులతో శుభ్రం చేయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

సైన్స్ ప్రయోగశాల ప్రారంభం

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎమ్మెస్సీ డాటా సైన్స్, దూరవిద్యా కేంద్రం విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రోజుల్లో డాటా అత్యంత విలువైన వనరుగా మారిందన్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, హెల్త్‌కేర్, వ్యవసాయం, బ్యాంకింగ్, ఈ కామర్స్ తదితర రంగాల్లో డాటా నిక్షిప్తం కీలకమవుతోందని చెప్పారు. ఈ నేపథ్యంలో డాటా సైన్స్ విద్యార్థులకు భారీ డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా ఈ ల్యాబ్‌ను తీర్చిదిద్దామన్నారు. సీడీఈ సంచాలకులు ఆచార్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దూరవిద్యా కేంద్రంలో విద్యనభ్యసించే సైన్స్ విద్యార్థులకు ఈ ల్యాబ్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అధ్యాపకులు బసవేశ్వరరావు, లావణ్య, నీలిమ, సూర్యకామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశరావు విద్యారంగ సేవలు ఆదర్శనీయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలిలో 50 సంవత్సరాల కిందట నెహ్రూనికేతన్ పాఠశాలను ప్రారంభించి, వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన దాసరి వెంకటప్రకాశరావు సేవలు ఆదర్శనీయమని విద్యావేత్తలు, ప్రముఖులు కొనియాడారు. తెనాలి బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ప్రకాశరావు సంస్మరణ సభలో పెద్ద సంఖ్యలో ప్రముఖులు, స్థానికులు పాల్గొని నివాళులు అర్పించారు. ఆయన సతీమణి రంగలక్ష్మి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

'తెనాలిలో సమగ్రమైన మార్పు తెస్తా'

మంత్రి మనోహర్‌తో ఎన్జీవో అసోసియేషన్ ప్రతినిధులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలిలో సమగ్రమైన మార్పు తెస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయన బుధవారం తెనాలిలో నిర్వహించిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. 'చెత్తను రోజు వారీ తరలించేందుకు 30 టన్నుల సామర్థ్యం కలిగిన కాంపాక్టర్‌ను పురపాలక సంఘానికి అందించాం. పూడిక తీత పనులకు రూ.1.50 కోట్లు మంజూరవగా.. ఇప్పటికే రూ.60 లక్షలతో పనులు చేపట్టాం. పారిశుద్ధ్య విభాగంలో ఇదొక ముందడుగు. అంతర్జాతీయ ఆటగా పేరొందిన పికిల్‌బాల్‌కు ఫైకస్ పార్కులో క్రీడా స్థలాన్ని సమకూర్చనున్నాం. సంక్రాంతి కల్లా పార్కును అందుబాటులోకి తెస్తాం. రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు పేరున బుర్రిపాలెం రోడ్డులో నూతన ఆర్చి, విగ్రహం నిర్మించి సముచితంగా గౌరవించుకుందాం' అని పేర్కొన్నారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి ఎన్జీవో అసోసియేషన్ నూతన కమిటీ ప్రతినిధులు మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిశారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ఎంపికైనట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఏడు జాతీయ పురస్కారాలు అందుకున్న యంగ్ జనరేషన్ బృంద వ్యవస్థాపకుడు సాధిక్‌ను మంత్రి అభినందించారు.

భవిత కేంద్రాలతో బంగారు భవిష్యత్తు

విద్యార్థినికి బహుమతులు అందిస్తున్న ఎంఈవో రూన్సీలత

కొల్లిపర, న్యూస్‌టుడే: దివ్యాంగుల బంగారు భవిష్యత్తుకు భవిత కేంద్రాలు బాటలు వేస్తాయని మండల విద్యాశాఖ అధికారిణి రూన్సీలత అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లిపర భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. అవసరమైన ఉపకరణాలు, వైద్యసేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని చెప్పారు. క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఐఆర్‌పీ సురేష్‌బాబు, మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ ఆధారిత పంటలు వేసుకోండి

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి నరసింహారావు పక్కన మోహనరావు, రమణ కుమార్

పెదకాకాని, న్యూస్‌టుడే: బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకుని లాభదాయ వ్యవసాయం చేయాలని మండల ప్రత్యేక అధికారి నరసింహారావు పేర్కొన్నారు. నంబూరులో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎం.శ్రావణ్ మోహన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో మార్పు తెచ్చి రైతులకు మేలు చేయాలని చూస్తోందని చెప్పారు. వరి అనంతరం వేసే మినుము, పెసర పంటల్లో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అనంతరం తమకు టార్పాలిన్ పట్టాలు, రోటవేటర్లు, ట్రైనర్ స్ప్రేయర్లు కావాలని రైతులు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు హామీనిచ్చారు. ఏవో రమణకుమార్, రైతులు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

చేబ్రోలు, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకే ప్రభుత్వం పంచసూత్రాలు ప్రవేశపెట్టిందని మండల ప్రత్యేక అధికారిణి జయలక్ష్మి అన్నారు. మండలంలోని కొత్తరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రం వద్ద 'రైతన్నా మీకోసం'పై అవగాహన కల్పించారు. ఏడీఏ రామకోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయిలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఈ నెల 5న జరిగే సమావేశంలో బహుమతులు అందజేయనున్నట్లు ఎంఈవో చలపతిరావు తెలిపారు.

అక్రమ మత మార్పిడిని అడ్డుకున్న పోలీసులు

చేబ్రోలు: చేబ్రోలు కొమ్మమూరు కాల్వలో అక్రమంగా మత మార్పిడి చేస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అడ్డుకున్న ఘటన బుధవారం పొన్నూరు మండలంలోని పలు గ్రామాల నుంచి సుమారు 100 మందిని తీసుకొచ్చి మత మార్పిడి చేసేందుకు కాలువలోకి దింపుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని తిరిగి పంపించేశారు. ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని ఎస్సై వీర నారాయణ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతం

కొత్తపేట: వైదిక పూజ చేస్తున్న అర్చకులు

పొన్నూరులో

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ షరాబ్‌బజార్‌లోని సువర్చల సమేత పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం రాత్రి హనుమత్ వ్రతం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక వైదిక పూజ నిర్వహించారు.

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని వీరాంజనేయస్వామి దేవాలయంలో తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకాలు చేశారు. స్వామివారిని పూలు, వెండి ఆభరణాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

వేలల్లో ఖాళీ స్థలాలు.. రూ.కోట్లలో పన్ను బకాయిలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

పురపాలక సంఘం పరిధిలో ఖాళీ స్థలాలు వేలల్లో ఉండగా, వాటి బకాయిలు రూ.కోట్లకు చేరాయి. వీటి యజమానులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయకుండా గాలికొదిలేయడంతో పిచ్చిమొక్కలు పెరిగి పందులు, విష పురుగులు సంచరిస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఛైర్‌పర్సన్, కమిషనర్ వార్డు పర్యటనలకు వెళ్లినపుడు స్థానికులు వారి ఇబ్బందుల గురించి వివరించి పరిష్కారం చూపాలని అనేక సార్లు కోరారు.

బుర్రిపాలెం రోడ్డులోని ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు

తలనొప్పిగా మారాయని ఫిర్యాదులు..

తెనాలి పురపాలక సంఘం పరిధిలోని 40 వార్డుల్లో సుమారు 2 లక్షల జనాభా ఉంటున్నారు. ఐతానగర్, సుల్తానాబాద్, చినరావూరుతోట, నాజర్‌పేట, రామలింగేశ్వరపేట, బుర్రిపాలెం రోడ్‌లో ఎక్కువ సంఖ్యలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఇవి తలనొప్పిగా మారాయని స్థానికులు కమిషనర్‌కు తరచూ ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తున్నారు. స్థల యజమానుల చిరునామా తెలిపి.. చెబితే చర్యలు తీసుకుంటామని అధికారులు బదులిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది 2,695 ఖాళీ స్థలాల యజమానులకు ఫోన్‌చేసి బకాయి రూ.9 కోట్లు, ఏడాది పన్ను రూ.కోటి చెల్లించాలని కోరగా.. వారు అసక్తిగా మాట్లాడటం పరిపాటి అయింది. దీంతో సిబ్బంది అలాంటి వారితో మాట్లాడాలంటే భయపడుతున్నారు. ఇటీవల మంత్రి మనోహర్ సూచనల మేరకు కమిషనర్ పలు వార్డుల్లోని 50 ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగింపజేశారు.

ఆలయాల అభివృద్ధికి రూ. 2.13 కోట్లు మంజూరు

పొన్నూరు, న్యూస్‌టుడే: నారాకోడూరు, శలపాడు గ్రామాల్లోని దేవాలయాల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.2.13 కోట్ల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి చింతలపూడిలోని తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నారాకోడూరులోని పురాతన గణపలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.1.20 కోట్లు, శలపాడులోని రామలింగేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.93.33 లక్షలు దేవాదాయ శాఖ మంజూరు చేసిందని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొల్లిపర ఎస్సైగా రామారావు

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర స్టేషన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి.కోటేశ్వరరావు బదిలీ కావడంతో.. ఎస్సైగా ఎన్‌వీ రామారావు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. రామారావు ఇప్పటివరకు పాత గుంటూరు ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై కొల్లిపరకు వచ్చారు.

సామాజిక తనిఖీకి సమాయత్తం

మాట్లాడుతున్న విజయభాస్కర్

కొల్లిపర, న్యూస్‌టుడే: ఉపాధి పనులపై సామాజిక తనిఖీ చేపట్టనున్నట్టు స్టేట్ రిసోర్స్ పర్సన్ విజయభాస్కర్ అన్నారు. బుధవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. మండల పరిధిలో రూ.3.12 కోట్ల నిధులు ఉపాధి పనులకు వెచ్చించారని చెప్పారు. పంట కాలువలు, చెరువుల పూడికతీత పనులు, సీసీ రోడ్లు, గోకులం నిర్మాణ పనులు ఇందులో అంతర్భాగమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తామని, చేసిన పనులపై తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎంపీపీ పద్మావతి, ఎంపీడీవో భార్గవ, డీఆర్‌పీలు రాఘవ, సురేష్, కిరణ్‌కుమార్, ఏపీవో వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవోలు

చేబ్రోలు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులను తీర్చిదిద్దాలని ఎంఈవో చలపతిరావు ఉపాధ్యాయులకు సూచించారు. స్థానిక కొత్తపేట ఎంపీపీ పాఠశాలలోని భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అదనపు ఎంఈవో సుబ్బారావు, భవిత కేంద్రం ఉపాధ్యాయిని అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

విపత్తులో రైతులకు బాసటగా...

కొల్లిపర, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తోందని ప్రత్యేక అధికారి అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్నంగిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో కొల్లిపర మండలం ముందుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మండల పరిధిలో 1300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. స్థానిక నేతలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

తెనాలి టౌన్: తెనాలి మానవత సంస్థ ఆధ్వర్యంలో సంగంజాగర్లమూడిలోని కాలనీలో పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సౌత్ ఇండియా సీఎస్ఆర్ సమ్మిట్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ఛైర్మన్ డాక్టర్ రాంచంద్ తెలిపారు.

ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలన్నింటిలోనూ ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ కమిటీ సమన్వయకర్త షేక్.ఖలీల్ బుధవారం కోరారు.

అమ్మవారి వెండి కిరీటం మాయం

పెదకాకాని, న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు శివాలయంలోని అమ్మవారి వెండి కిరీటం మాయమైంది. పోలీసుల కథనం ప్రకారం.. అర్చకుడు ఉదయం 5.30 గంటలకు దేవతామూర్తులకు పూజలు చేశారు. ఆ సమయంలో కిరీటం ఉంది. గంట తరువాత చూడగా అమ్మవారికి అలంకరించిన వెండి కిరీటం కనిపించలేదు. అర్చకుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఆలయానికి వెళ్లి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

KVB Karur Vysya Bank Smart way to bank

గుంటూరు మెయిన్ బ్రాంచ్
డి.నెం.22-4-105, జిన్నా టవర్ సెంటర్ దగ్గర, లాలాపేట, గుంటూరు-522003
ఫోన్ నెం. : (0863)-2235399, సెల్ నెం.: 99496 24490. ఈ-మెయిల్: guntur@kvbmail.com

డిమాండ్ నోటీసు ప్రచురణ

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం **ఋణగ్రహీత (01) : మెస్సర్స్ శ్రీరామ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ తటవర్తి వెంకట చైతన్య,** షాప్ నెం.2, టిఆర్ కాంప్లెక్స్, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. **మరియు శ్రీ తటవర్తి వెంకట చైతన్య, తండ్రి : టి. శ్రీనివాసరావు, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ శ్రీరామ ట్రేడర్స్,** డి.నెం.9-11-80, కళ్యాణం వారి వీధి, ఆకురాతి కల్యాణ మండపం ఎదురుగా, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్. **హామీదారు(02) : శ్రీ తటవర్తి వెంకట సుబ్బయ్య, తండ్రి : లేటు శ్రీ టి.సుబ్బయ్య,** ఇంటి నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లేన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03): మెస్సర్స్ శ్రీరామేశ్వర మెడికల్ కార్పొరేషన్, భాగస్వాములుగా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు,** ఇంటి నెం.9-7-80/ఎ, గాంధీ విగ్రహం ఎదురుగా, రైలుపేట, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522001 **హామీదారు(04): శ్రీ తటవర్తి వెంకట చెన్నా సురేష్‌కృష్ణ, తండ్రి : లేటు తటవర్తి శ్రీనివాసరావు,** ఇంటి నెం.3-14-94, ఫ్లాట్ నెం.401, బాలాజీ ఎన్‌క్లేవ్, 2వ లేన్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **హామీదారు(05) : శ్రీ కందే మోహన్ రావు, తండ్రి : కె.నరసింహారావు,** ఇంటి నెం.9-11-13, షాప్ నెం.9, సంజీవని నిలయం, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001 **ప్రత్యామ్నాయ చిరునామా : శ్రీ కందే మోహన్ రావు, తండ్రి : కె. నరసింహారావు,** ఇంటి.నెం.1-13, అగతవరప్పాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509 వారు చెల్లించవలసిన బకాయిలు వసూలు కొరకు నోటీసు జారీచేయటమైనది. పైవారు దిగువ తెలిపిన ఋణ సౌకర్యాలను పొందియున్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన బ్యాంక్ వారికి పైన తెలిపిన ఋణఖాతావారు బకాయి చెల్లించుటలో విఫలమైనందున, బ్యాంక్ వారికి చెల్లించవలసిన **దిగువ పట్టికలో తెలిపిన** బకాయి వసూలు కొరకు SARFAESI Act క్రింద **తేది.24.11.2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

సౌకర్యం స్వభావం	ఖాతా నెం.	మంజూరు చేసిన వడ్డీ రేటు	దిగువ తెలిపిన తేది నాటికి బకాయి	NPA తేది
Secured Over Draft	1403280000002127	14.70 %	తేది.31.10.2025 నాటికి రూ.12,02,503.01 పై.	14.11.2025

మీలోని నెం.01 నుండి 04 వ వారికి ఎక్నాలెడ్జ్‌మెంట్‌తో కూడిన రిజిష్టర్డ్ పోస్ట్ / కొరియర్ ద్వారా పంపిన నోటీసులు బట్వాడా కాక తిరిగి వచ్చినవి. బ్యాంకుకు తనఖా చేసిన సెక్యూరిటీలు, ఋణ బకాయిల యొక్క పూర్తి వివరములతో కూడిన నోటీసు కాపీని బ్రాంచ్‌ను సందర్శించి పొందవలసినదిగా మిమ్ములను కోరడమైనది.

మీరు అందరూ పైన తెలిపిన బకాయి మొత్తమును నేటి వరకూ వడ్డీతో సహా ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని యెడల సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ వారు దిగువ తనఖావుంచిన ఆస్తిపై SARFAESI Act నందు పేర్కొనబడిన నిబంధనల ప్రకారము చర్యగైకొనుట అనివార్యమౌతుంది.

షెడ్యూలు -ఎ :
మెస్సర్స్ శ్రీ రామేశ్వర మెడికల్ కార్పొరేషన్ వారి పేరున గల తనఖా చేయబడిన ఆస్తి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, కనకదుర్గ నగర్, ఇంటి నెం.39-బి1, 39-బి2 ల వద్ద అగతవరప్పాడు, ప్లాటు నెం.90 గా గల 102.70 చ.గ.లు విస్తీర్ణం రెసిడెన్షియల్ ఖాళీ భూమి.
షెడ్యూలు-బి : వాణిజ్య ప్రాంగణంలో గల సంస్థ యొక్క తనఖాలో ఉన్న ప్రస్తుత ఆస్తులు.

తేది : 03.12.2025 అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ప్రభుత్వ సంస్థ - ప్రాయోజిత బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చేబ్రోలు (జి) బ్రాంచి, చేబ్రోలు గ్రామం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 9390478358.

స్వాధీనత ప్రకటన

{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8(1)} (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002లోని 54వ చట్టం) ప్రకారం **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చేబ్రోలు(జి) బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు : **1) శ్రీ పసుపులేటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు,** డి.నెం.1-128, గుండవరం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212, **పసుపులేటి శ్రీనివాసరావు యొక్క చట్టబద్ధమైన వారసులు: 1(ఎ). పసుపులేటి రవి, తండ్రి: శ్రీనివాసరావు,** 1-128, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, **1(బి) చిక్కం నాగలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు,** 1-120-బి2, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, **2. పసుపులేటి శివకుమారి, భర్త: శ్రీనివాసరావు,** డి.నెం.1-128, గుండవరం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212, **పసుపులేటి శివకుమారి యొక్క చట్టబద్ధమైన వారసులు: 2(ఎ). పసుపులేటి రవి, తండ్రి: శ్రీనివాసరావు,** 1-128, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, **2(బి). చిక్కం నాగలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు,** 1-120-బి2, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, సహ-పూచీదారు/హామీదారు: **యలవర్తి శ్రీనివాసరావు, తండ్రి: అంజయ్య,** 1-83బి, బ్రాహ్మణకోడూరు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212. తనఖాదారు/లు **:1) శ్రీ పసుపులేటి శ్రీనివాసరావు, తండ్రి: వెంకటేశ్వర్లు,** డి.నెం.1-128, గుండవరం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522212, **పసుపులేటి శ్రీనివాసరావు యొక్క చట్టబద్ధమైన వారసులు: 1(ఎ). పసుపులేటి రవి, తండ్రి: శ్రీనివాసరావు,** 1-128, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, **1(బి) చిక్కం నాగలక్ష్మి, భర్త: శ్రీనివాసరావు,** 1-120-బి2, గుండవరం, చేబ్రోలు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522212, వారికి నోటీసులో తెలిపిన ప్రకారం చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.8,13,872.75 (అక్షరాల ఎనిమిది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మరియు డెబ్బైఐదు పైసలు మాత్రము)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.24-09-2025 న డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు/చట్టబద్ధమైన వారసులు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువన పేర్కొన్న ఆస్తిని **ది.29-11-2025న స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు/చట్టబద్ధమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా **రూ.8,13,872.75 (అక్షరాల ఎనిమిది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మరియు డెబ్బైఐదు పైసలు మాత్రము)** మరియు తదుపరి జమకాదు వడ్డీ మరియు ఇతర ఖర్చులు **తేది.23-07-2025** నుండి **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చేబ్రోలు(జి) బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు/చట్టబద్ధమైన వారసులు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీతలు/చట్టబద్ధమైన వారసులు తనఖా ఆస్తులను గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు :
గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, గుండవరం గ్రామం, సమీప డోర్ నెం.2-90, డి.నెం.297, నందలి **శ్రీ పసుపులేటి శ్రీనివాసరావుకు** చెందిన 218 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** 4చ॥గ॥ల వెడల్పు గల ఉమ్మడి బజారు; **దక్షిణం:** సి. హెచ్ రామారావు మరియు ఇతరుల యొక్క ఆస్తి; **పడమర:** వరప, **ఉత్తరం:** ఆర్&బి రోడ్డు.

తేది : 29-11-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలము : చేబ్రోలు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, చేబ్రోలు(జి) బ్రాంచ్.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

క్రీడా పోటీల్లో సత్తా

ప్రణవి, ముఖేష్

తాడేపల్లి: రాజస్థాన్‌లో జరుగుతున్న 'ఖేలో ఇండియా' యూనివర్సిటీ గేమ్స్ షూటింగ్ పోటీల్లో కేఎల్‌యూ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లకు చెందిన బీటెక్ విద్యార్థులు నేలవల్లి ముఖేష్ (గుంటూరు), ప్రణవి (ఒంగోలు)కు రజత పతకం లభించింది. పది మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో వీరు సత్తా చాటారు. కేఎల్‌యూకి ప్రాతినిధ్యం వహిస్తున్న బృందం చివరిరోజైన బుధవారం పంజాబ్ యూనివర్సిటీ జట్టు సభ్యులైన ఒలంపియన్ సరబ్‌జ్యోతిసింగ్, అంతర్జాతీయ క్రీడాకారిణి పాలక్‌గులియాల జట్టుతో హోరాహోరీగా తలపడ్డారు. 17/15 స్కోర్ సాధించి రజత పతకాన్ని గెలుపొందారు. వారిని రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి రాజ్‌కుమార్, కేఎల్‌యూ స్పోర్ట్స్ విభాగం డీన్ కాకర్ల హరికిషోర్ అభినందించారు.

దస్తావేజు పోయినది

నేను, బుల్లా అబ్రహామ్, S/o. గోపయ్య తెలియజేయునది ఏమనగా మా అమ్మ బుల్లా పెద్ద లక్ష్మమ్మ గారికి చెందిన ఆస్తి దస్తావేజు నెం. 2673/1996 రు ది.03.12.2025 న కుంచనపల్లి నుండి తాడేపల్లి జిరాక్స్ సెంటరుకు వెళ్ళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్: 9985695681

CHANGE OF FATHER'S NAME, MOTHER'S SUR NAME & SPOUSE SUR NAME

I Ambati Venkata Rao s/o Ambati, (old name), M/o Venkayamma (Old name) W/o Bhanuja (old name) residing at 11-70/1, S.S. nivas-2, Annapurna Nagar, 5th Lane Flat no.302 venkateswara colony, Gorantla Guntur A.P., 522034 in my passport no. U3284132 I have changed my father's name, mother's sur name & spouse sur name Ambati Venkatarao S/o Ambati Subba Rao (new name), M/o Ambati Venkayamma (new sur name) w/o Bhanuja Nanduri (new sur name) here after my Father's Name, Mother's sur name & Spouse sur name is known as Ambati Venkatarao S/o Ambati Subba Rao (new name), M/o Ambati Venkayamma (new sur name) W/o Bhanuja Nanduri (new sur name).

తీరనున్న దారి కష్టాలు

రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు

న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు

ముట్లూరు ప్రధాన రహదారికి మహర్దశ పట్టనుంది. ర.భ శాఖ ఆధీనంలోని ఈ రహదారిని మార్కెట్ కూడలి నుంచి పడమర వీధివైపునకు సీసీ రహదారిగా మార్చేందుకు రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఏడు మీటర్ల వెడల్పు, 800 మీటర్ల పొడవున దీన్ని నిర్మించనున్నారు. పనులు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జేఈ అబ్బాస్‌కెనడి తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈ మార్గం పూర్తయితే గుంటూరు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల్లోని ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుంది. గతంలో వర్షం కురిస్తే రెండు అడుగుల లోతున నీరు నిలిచి రాకపోకలకు కష్టంగా ఉండేది.

అభివృద్ధి చేయనున్న ప్రధాన రహదారి ఇదే..

దీనికి తోడు గోతులతో నిత్యం ఇబ్బందులు ఎదురయ్యేవి. ● మండలంలోని గారపాడు సమీపంలో గుంటూరు వాహినికి అనుబంధంగా ఉన్న కొండేపాడు మేజరు కాలువ తూములు శిథిల దశకు చేరాయి. వీటిని తొలగించి పైపుకల్వర్టు నిర్మించేందుకు రూ.7 లక్షలు మంజూరు అయ్యాయి. ఈ పనులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఏఈ తెలిపారు.

రుణం చెల్లింపుల్లో అవకతవకలపై విచారణ

మేడికొండూరు, న్యూస్‌టుడే: స్త్రీనిధి రుణం చెల్లింపుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. మేడికొండూరుకు చెందిన కొంత మంది మహిళలు ఓం సాయి డ్వాక్రా గ్రూపుగా ఏర్పడ్డారు. వారు గతంలో స్త్రీనిధి పథకం ద్వారా బ్యాంకులో రుణం పొందారు. ఈ క్రమంలో చెల్లింపుల విషయంలో రూ.20వేలు లెక్క తేడా వస్తోంది. 2023లో ఒక నెలకు సంబంధించి డబ్బులు అదనంగా చెల్లింపులు జరిగాయని పొదుపు సంఘం సభ్యులు ఆరోపిస్తూ వారు ఇటీవల గుంటూరులో జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. స్త్రీనిధి మేనేజర్ రాజ మేడికొండూరు వచ్చారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి బ్యాంకు లావాదేవీల వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఏపీఎం విజయభారతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే చెప్పండి

గొడవర్రు (దుగ్గిరాల): స్వామిత్వ సర్వేలో నమోదు చేసిన ఇళ్ల స్థలాల కొలతలపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని, వాటిని పరిష్కరించి అధికారిక ప్రకటన కోసం పంపుతారని డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూ తెలిపారు. బుధవారం గొడవర్రులో సర్పంచి విశ్వనాథపల్లి ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

బడి చెంత.. మురుగుతో చింత

మండడం జిల్లా పరిషత్ పాఠశాలలో వర్షం పడినప్పుడు స్కూలు ఆవరణలో నీరు నిలుస్తోంది. వర్షపు నీటితో పాటు మురుగు నీరు బయటకు పోయే మార్గం లేక పాఠశాల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూలు ప్రాంగణం ఆర్ అండ్ బి రోడ్డు, సైడు కాలువల కన్నా తక్కువ ఎత్తు ఉండటంతో ఈ సమస్య ఏర్పడింది. స్కూల్లోని మురుగు నీరు బయటకు పోవటం లేదు. పాఠశాల లోపల నుంచి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు ఎత్తుగా కాలువ నిర్మించినా ప్రయోజనం లేకుండా పోయింది. వర్షం పడినప్పుడు మైదానంలో నీరు నిలిచి గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారుతోంది. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల 'స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే స్వయంగా పరిస్థితిని పరిశీలించారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కానీ ప్రయోజనం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుళ్లూరు

బహిరంగ ప్రకటన

నాక్షయింట్లు 1) పులిచర్ల వెంకట నారాయణ రెడ్డి గారి భార్య పులిచర్ల అనూష దేవి, ఫ్లాట్ నెం. 401రు, ఫ్లాట్ నెం. [illegible] రాఘవేంద్రటవర్స్, మిథిల నగర్, జె యన్ టి యు ఎదురు [illegible] హైదరాబాద్, 2) బచ్చు వీరప్రతాప్ గారి భార్య [illegible] నెం.5-1-545రు, రేబలవారివీధి, నెల్లూరు గార్ల సంబంధ [illegible] యావన్మందికీ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియ జేయు [illegible] నాక్షయింట్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులను [illegible]

(విక్రయ ద.నెం.8537/2018) :– గుంటూరు జి.తాడికొండ సబ్–డి. తాడికొండ గ్రామ పంచాయితీ, తాడికొండ గ్రామం తాలూకా డి.నెం. 819–ఎరుయ.0.23 సెంట్ల భూమికి హద్దులు: తూర్పు:– కంతేటి పెదపానయ్యగారి భూమి హద్దు దక్షిణం:– కాకొల్లు రమేష్ బాబు గారి భూమి హద్దు పడమర:– సర్కారు డొంక హద్దు ఉత్తరం:– పులిచర్ల అనూషదేవి గారి భూమిహద్దు.

మంగళగిరి, ది.04-12-2025

ఇట్లు: వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్ నెం: 9848116475

జీవన ప్రమాణాల పెంపునకు సాంకేతికత దోహదం

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అమర్‌నాథ్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆధునిక వైద్య సాంకేతికత దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపులో కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అమర్‌నాథ్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆర్వీఆర్ అండ్ జేసీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల ప్రతిభను వెలికితీసి వారికి సమాజంలో సుస్థిర స్థానం కల్పించటంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధితో విభిన్నప్రతిభావంతులకు కొత్త అవకాశాలు చేరువయ్యాయన్నారు. వారిని మరింత శక్తివంతంగా మార్చే కార్యక్రమాలకు యువత నాంది పలకాలన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ డెరెక్టర్ డాక్టర్ రవీంద్ర, కార్యక్రమ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఔట్ల ధ్వంసం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఏపీ సీఆర్డీఏ పరిధిలోని అక్రమ లేఔట్లను బుధవారం అధికారులు ధ్వంసం చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం పాతపాడు సర్వే. నం 114లోని 5.50 ఎకరాలు, సర్వే.నం.145లోని 1.20 ఎకరాల భూమిలోని లేఔట్లను సీఆర్డీఏ అభివృద్ధి ప్రమోషన్ విభాగం అధికారులు యంత్రాలతో తొలగించారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్‌ను ఉండవల్లి నివాసంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ అనూష బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయిలో ఎన్క్వాస్ ధ్రువపత్రం లభించిందని, శుభ్రత పాటించడంతో వైద్యశాలకు ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రి పురస్కారం లభించినట్లు ఆయనకు వివరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెకు సూచించారు.

చువ్వలు తేలి.. గండంగా మారి..

పేరేచర్ల కూడలి నుంచి నరసరావుపేట వెళ్లే దారిలో వంతెనపై అక్కడక్కడ గుంతలు పడ్డాయి. పలు చోట్ల ఇనుప చువ్వలు బయటకు వచ్చాయి. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు చేరుతుంది. దీంతో వారధి నాణ్యత దెబ్బతింటుంది. మరో పక్క అవి రాత్రిళ్లు కనిపించడం లేదు. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. సంబంధిత అధికారులు కలగజేసుకుని గుంతలు పూడ్చాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, మేడికొండూరు**

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

రత్నకుమార్


ఫణిరెడ్డి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండల యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా రత్నకుమార్, ఫణిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళాధర్, రాష్ట్ర నాయకుడు హనుమంతరావుల సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించారు. మహిళా కార్యదర్శిగా కె. కల్పన, సహ అధ్యక్షుడిగా వెంకట నారాయణ, కోశాధికారిగా గోపిరాజులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు: మంగళగిరి
ఐ.ఎ.సం.1048/2016 ఇన్ ఓ.యెస్.సం.309/2005.
బిట్వీన్: అందె రామారావు అండ్ అదర్స్ ... పిటీషనర్/వాది
అండ్
అందె కనక లింగేశ్వరరావు అండ్ అదర్స్ ... రెస్పాండెంట్/ప్రతివాది
టు: మునగాల వెంకటేశ్వరమ్మ భర్త బాలకృష్ణ, తండ్రి అందె కనక లింగేశ్వరరావు, నివాసం-పాత మంగళగిరి, మంగళగిరి టౌన్ అండ్ మండల, గుంటూరు డిస్ట్రిక్ట్. (రెస్పాండెంట్–9)
[illegible]
మంగళగిరి, ది: 4/12/2025
ఇట్లు: కుంచాలపాటి [illegible] న్యాయవాది, మంగళగిరి. సెల్ నం. 98495 00305.

ప్రకటన

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు: మంగళగిరి
ఐ.ఎ.సం.367/2020 ఇన్ ఓ.యెస్.సం.309/2005.
బిట్వీన్: అందె రామారావు అండ్ అదర్స్ ... పిటీషనర్/వాది
అండ్
అందె కనక లింగేశ్వరరావు అండ్ అదర్స్ ... రెస్పాండెంట్/ప్రతివాది
టు: మునగాల వెంకటేశ్వరమ్మ భర్త బాలకృష్ణ, తండ్రి అందె కనక లింగేశ్వరరావు, నివాసం-పాత మంగళగిరి, మంగళగిరి టౌన్ అండ్ మండల, గుంటూరు డిస్ట్రిక్ట్. (రెస్పాండెంట్–9)
[illegible]
మంగళగిరి, ది: 4/12/2025
ఇట్లు: కుంచాలపాటి [illegible] న్యాయవాది, మంగళగిరి. సెల్ నం. 98495 00305.

సమస్యలు చెప్పండి.. పరిష్కరిస్తాం

అంజిరెడ్డి కాలనీలో స్థానికులతో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలో బుధవారం తెదేపా నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని నమోదు చేసుకుని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు ముమ్మిడి సత్యనారాయణ, తాడేపల్లి తెదేపా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాసరావు, దుబాయి మస్తాన్, ఇట్టా పెంచలయ్య, అద్దంకి మురళి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నివేశన స్థలాలు ఇవ్వండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నాయకులు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్‌ని కలిసి మంగళవారం రాత్రి వినతి పత్రం అందజేశారు. ఇళ్లస్థలాలు, ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలివ్వాలని కోరారు. వారు వివరించిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేశ్ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఇప్పటికే పలు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ముసునూరి సుహాస్, కంచర్ల కాశయ్య, జాలాది జాన్‌బాబు, అన్నవరపు ప్రభాకర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశం.. తీసింది ప్రాణం

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

బొబ్బిలి, న్యూస్‌టుడే: మద్యం తాగి రావడంతో భార్య కోపగించుకుందని వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తాడేపల్లికి చెందిన మామిడిపల్లి నాగేంద్రబాబు (25) ఈనెల 1న బొబ్బిలి పట్టణంలోని సింగారపువీధిలో ఉంటున్న అత్తవారింటికి భార్య, పిల్లలతో వచ్చారు. 2న మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య కోప్పడింది. దీంతో క్షణికావేశంలో పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి సోదరుడు చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సతీష్‌కుమర్ తెలిపారు. మృతుడు తుని వద్ద ఓ ప్రైవేటు కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు.

NOTICE TO THE RESPONDENT TO SHOW CAUSE
(SCR, Order XXII)

IN THE SUPREME COURT OF INDIA
CRIMINAL APPELLATE JURISDICTION
PETITION FOR SPECIAL LEAVE PETITION (CIVIL) No. 13169 OF 2025
WITH
I.A.No. 117463/2025-APPLICATION FOR EXEMPTION FROM FILLING C/C OF THE IMPUGNED JUDGEMENT
AND
I.A.No. 118358/2025-APPLICATION FOR PERMISSION TO FILE ADDITIONAL DOCUMENTS/FACTS/ANNEXURES

GORIJAVOLU SRININVASA RAO ....Petitioner(s)
VERSUS
MUSUNURI SATYANARAYANA AND ANOTHER ....Respondents(s

To,
DR. TUMMALA INDIRA DEVI W/O VEERAIAH, NOWLURU VILLAGE, MANGALAGIRI MANDAL, DISTRICT GUNTUR, ANDHRA PRADESH
PID: 269182/2025 FOR R(2) IN SLP(C) NO.13169/2025 (SEC XII-A)

Whereas the Petition for SPECIAL LEAVE PETITION (CIVIL) above-mentioned (copy enclosed) filed in the Registry by **Mrs. D. BHARATHI REDDY**, advocate on-record, on behalf of the Petitioner(s) above named, was listed for hearing before th Court on **18th July, 2025** and the Court was pleased to pass the following order:-

" 1. The contention of learned counsel for the petitioner is that there was no decree for delivery of possession and, therefore, to redeliver possession by way of restitution is unwarranted.
2. The matter requires consideration. Issue notice, returnable within six weeks.
3. In the meantime, the effect and operation of the order dated **10.03.2025** passed by the Hight Court of Andhra Pradesh in Civil Revision Petition No.2636 of 2023 shall remain stayed."

" Respondent No.1-in-person is present.
Counter affidavit has already been filed by respondent No.1-in-person. Ld. Counsel for the petitioner has filed an application seeking substituted service on respondent No.2 through paper publication. Newspapers mentioned in the application are "Eenadu", Telugu language and "The New India Express", English language. Application is hereby allowed. Four weeks' time is granted to Ld. Counsel for the petitioner to file proof of publication.
List again on **11.12.2025.**"

NOW, THEREFORE, TAKE NOTICE that the above matter(s) will be posted for hearing before the Court in due course when you may appear before this Court either in person or through an advocate-on-record of this Court duly appointed by you in that behalf within thirty days from the date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why special leave and interim relief, as prayed for, be not granted and the resultant appeal be not allowed.

You may file your affidavit in opposition to the petition as provided under Rule VI of Order XXII, SCR 2013, within thirty days from the date of receipt of notice or not later than two weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out in the SPECIAL LEAVE PETITION (CIVIL) and may produce such pleadings and documents filed before the Court against whose order the SPECIAL LEAVE PETITION (CIVIL) is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance, as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absence.

Dated : 12th November, 2025 **ASSISTANT REGISTRAR**

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రతిపాడు

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా పెట్టండి

తాడికొండ: ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ పోలీసు శాఖపై భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అనర్థాలను వివరించాలన్నారు. తాడికొండలో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేసి వాటిని అరికట్టాలని తెలిపారు. సాధారణ వార్షిక తనిఖీల్లో భాగంగా తాడికొండ పోలీస్ స్టేషన్‌ను ఆయన బుధవారం తనిఖీ చేశారు. పోలీస్ అధికారులతో సైబర్ నేరాలపై అవగాహన, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేసి వాటిని కట్టడి చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల వివరాలు పరిశీలించారు. డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్పీ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వాసు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగరపాలక కార్యాలయం ఎదుట అందులో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యాన జరిగిన నిరసనలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ చెంగయ్య నాయకత్వం వహించారు. 12వ పీఆర్సీ కమిటీ మేరకు మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. తమను ఆదుకోవాలన్నారు.

శ్రీరామదూత.. వీరాంజనేయ..

దుగ్గిరాల: పూజలో పాల్గొన్న దంపతులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల 42 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద బుధవారం హనుమత్‌వ్రతం వైభవంగా జరిగింది. పలువురు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

తాడేపల్లి, న్యూస్‌టుడే: విజయవాడ దుర్గగుడి దత్తత ఆలయమైన సీతానగరంలోని శ్రీమద్వీరాంజనేయ సమేత కోదండరామస్వామి ఆలయంలో మంగళ, బుధవారాల్లో హనుమద్వ్రత అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం మన్యసూక్త హోమం, లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. అన్నప్రసాద వితరణ చేశారు. దుర్గ గుడి ఆలయ అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: హనుమత్ వ్రతం సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక వినాయకుని గుడిలో మహిళలు పారాయణం చేశారు. తొలుత పూజలు నిర్వహించారు. హనుమత్ చరిత పారాయణం అనంతరం అర్చనలు చేశారు.

తాడేపల్లి: సీతానగరంలో

సీతానగరంలో పింఛన్ డబ్బులు గల్లంతు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని సీతానగరంలో పింఛన్ పంపిణీకి సంబంధించిన నగదు గల్లంతైంది. బ్యాంకు నుంచి దాదాపు రూ.28 లక్షలు నగదును తీసుకొచ్చారు. బుధవారం పంపిణీ చేసే సమయంలో రూ.47 వేలు తగ్గాయి. ఈ అంశంపై నగరపాలక అడిషినల్ కమిషనర్ దృష్టికి వెళ్లడంతో జరిగిన ఘటనపై ఆరా తీశారు. పింఛన్ పంపిణీకి ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగించే విధంగా చర్యలు తీసుకున్నట్లు అడిషినల్ కమిషనర్ శకుంతల తెలిపారు. నగదు గల్లంతుపై పూర్తిస్థాయిలో విచారించనున్నారు.

మంత్రి లోకేశ్ చొరవతో రహదారుల అభివృద్ధి

కంతంరాజు కొండూరు (దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ తోడ్పాటుతో ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న రైతులకు రోడ్డు ఏర్పడిందని ఎంపీపీ షేక్ జబీన్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి, తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత అన్నారు. పల్లె పండగలో భాగంగా తొలుత రూ.20 లక్షలతో రోడ్డు పనులు మొదలు పెట్టగా.. అవి చాలకపోవడంతో మళ్లీ లోకేశ్ రూ.12 లక్షలు కేటాయించారని గ్రామానికి చెందిన నాయకులు ధన్యవాదాలు తెలిపారు. దీని వల్ల కర్షకులు వ్యవసాయ ఉత్పత్తులు తెచ్చుకోవడానికి మార్గం సుగమమైందన్నారు. ఈ మొత్తం నిధులకు రైతులు శ్రమదానం జోడించారని పోసాని వెంకటఅప్పారావు, మల్లేశ్వరరావు తదితరులు తెలిపారు.

శ్రమదానంలో పాల్గొన్న జబీన్, ఝాన్సీరాణి, శ్రీఅనిత, తెదేపా నాయకులు

సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ఇటీవల ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో ఐఐసీ2025 ప్రాంతీయ పోటీ సమావేశంలో వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఐటీ విద్యార్థులు ప్రదర్శించిన 'అగ్రి డ్రోన్‌ప్రో'కు ప్రథమ బహుమతి లభించింది. ఇందులో కీలకపాత్ర వహించిన విద్యార్థులు మల్లికార్జునరావు, నితిన్, నాగబాబు, గౌరీనిఖిల్‌లను ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ పి.బాబు బుధవారం అభినందించారు.

పెన్షనర్ల కార్యాలయం ప్రారంభం

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగరపరిధిలోని శ్రీరామ్‌నగర్‌లో ఆధునికీకరించిన ఏపీఎస్పీ పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయాన్ని కమాండెంట్ నగేష్‌బాబు బుధవారం ప్రారంభించారు. అడిషినల్ కమాండెంట్ ఆశీర్వాదం, అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారావు, గోవర్ధనరావు అతిథులను సత్కరించారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

వేదికపై కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, పద్మావతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సిరిపురంలో బుధవారం నిర్వహించిన 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో ఆమె.. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.6 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.53.16 కోట్లు, పీఎం కిసాన్ ద్వారా రూ.16.84 కోట్లు మొత్తం రూ.70 కోట్లు అందాయన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం రాయితీ ద్వారా బిందు సేద్యం పరికరాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 70 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తుందన్నారు. ముందుగా తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా టీవీలో వీక్షించారు. రైల్వే లైను పనుల్లో తమ వ్యవసాయ భూమి, ఇల్లు కోల్పోతున్నామని ఆదుకోవాలని స్థానిక మహిళలు కలెక్టర్‌కు విన్నవించారు. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి, నాయకులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవం.. పునీత శౌరి తిరునాళ్ల

ప్రార్థనలు చేస్తున్న గుంటూరు పీఠాధిపతులు చింతాబత్తిని భాగ్యయ్య, మత గురువులు

ముట్లూరు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: శౌరి వంటి పునీతుని స్మరించుకోడం ఆనందంగా ఉందని, ఆయన ప్రభువు మార్గంలో పనిచేసి క్రీస్తు సువార్తను ప్రపంచ దేశాలకు చాటారని గుంటూరు పీఠాధిపతులు చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. ముట్లూరు పునీత శౌరి తిరునాళ్ల చివరి రోజైన బుధవారం పలు ప్రాంతాల నుంచి వచ్చిన క్రీస్తు మత గురువులతో జరిగిన సమష్టి దివ్య పూజాబలిలో ఆయన మాట్లాడారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో 25 అడుగుల ఎత్తైన భారీ శౌరి విగ్రహం నిర్మాణానికి భాగ్యయ్య, ఫాదర్‌లు కొచ్చర్ల జ్యోతిరాజ్, మార్నేని దిలిప్‌కుమార్‌లు శంఖుస్థాపన ప్రార్థనలు చేశారు. తొలుత గ్రామ శివారు నుంచి ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై భక్తులు ప్రదర్శన నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశ్వాసులు పెద్ద ఎత్తున హాజరై ప్రదక్షిణలు చేస్తూ శౌరి సన్నిధిలో వత్తులు సమర్పించారు. అనంతరం తేరు ప్రదర్శన జరిగింది. భారీగా బాణాసంచా కాల్చడం తిరునాళ్లకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వివిధ ప్రాంతాల నుంచి హాజరైన విశ్వాసులు

పంట మార్పిడి విధానంతో మేలైన దిగుబడులు

తాడికొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తోందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని తాడికొండ మండలం రావెల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట మార్పిడి విధానాన్ని చేపట్టి రైతులు అధిక దిగుబడి పొందాలని సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై మక్కువ ఉన్న రైతులకు 6 రకాల విత్తనాలు ఉన్న కిట్‌ను పంపిణీ చేశారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి :

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: రసాయన ఎరువుల అధిక వాడకం తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని లాం ఫాం వ్యవసాయ శాస్త్రవేత్త శ్యాంరాజు నాయక్ అన్నారు. బుధవారం నుదురుపాడులో జరిగిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త పాల్గొని మాట్లాడారు.

లోపాల్ని పట్టించుకోవద్దు.. విజయమే మీ హద్దు

న్యూస్‌టుడే బృందం: విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు తమ వైకల్యాన్ని పట్టించుకోకుండా ముందుకు సాగి విజయం సాధించాలని రేవేంద్రపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హెచ్ఎం బీవీ కృష్ణారావు అన్నారు. బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్కూలులో ఉన్న 31 మందికి వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందజేశారు. ❖ పెదనందిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు జాకబ్, రమేష్‌బాబులు, తాడికొండ ఎంపీపీ వెస్ట్ పాఠశాలలో ఎంఈవో ఇందిర, ఎంఈవో-2 ప్రభాకర్, హెచ్ఎం శంకర్‌బాబు పాల్గొని దివ్యాంగులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

రేవేంద్రపాడు: పరుగు పందెం పోటీలో దివ్యాంగులు

మంగళగిరి ఎయిమ్స్‌లో ..

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎయిమ్స్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం డైరెక్టర్ అహంతేమ్ శాంతాసింగ్ నేతృత్వంలో ఫిజికల్ మెడిసిన్, పునరావాస విభాగం ఆధ్వర్యాన నిర్వహించారు. వైకల్యం రావడానికి గల కారణాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

ప్రేమతత్వం అలవరుచుకోవాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ప్రేమతత్వం అలవరుచుకుని ఆధ్యాత్మిక చింతన పాటిస్తూ శాంతియుతంగా జీవించాలని నెల్లూరు మేత్రాసన పీఠాధిపతి అంతోనిదాస్ అన్నారు. కట్రపాడులో పునీత ఫ్రాన్సిస్ శౌరివారి దేవాలయ మహోత్సవం బుధవారం ముగిసిన సందర్భంగా సమిష్టి పూజ బలి నిర్వహించి విశ్వాసులనుద్దేశించి ప్రసంగించారు. తేరుపై శౌరి వారి విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ విచారణ గురువులు చిన్నప్ప, ప్రకాష్, బాలస్వామి, రాజేష్, మరియదాసు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పెదనందిపాడు: విశ్వాసులను ఉద్దేశించి మాట్లాడుతున్న నెల్లూరు మేత్రాసన పీఠాధిపతి అంతోనిదాస్

షెడ్డు కూల్చివేతపై విచారణ

తాడికొండ: తాడికొండ అడ్డ రోడ్డు సమీపంలో విశ్రాంత ఏఎస్ఐ పోలరాజు సమాజ సేవల కోసం నిర్మించుకున్న షెడ్డును రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా కూల్చివేశారు. దీనిపై విచారణ నిమిత్తం డీఎస్పీ మురళీకృష్ణ షెడ్డు కూల్చిన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. స్థానికుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: గడ్డి మందు తాగి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం రాత్రి మృతిచెందాడని నల్లపాడు పోలీసులు తెలిపారు. రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన యిమ్మడాబత్తిన దత్తారాయుడు(79) జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుటుంబసభ్యులు 15 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగుచేస్తున్నారు. పంటల సాగు కోసం రూ. 15 లక్షల అప్పులు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నష్టాలు రావటంతో అప్పుల భారం పెరిగిపోయింది. బాకీలు తీర్చే మార్గం కనిపించకపోవటంతో దత్తారాయుడు ఈ నెల 2వ తేదీన గడ్డి మందు తిని ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డారు. కుమారుడు వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చదువు

■ **e-mail:** edc@eenadu.in

సమన్వయమే.. విజయానికి కీలకం

కార్పొరేట్ సంస్థల్లో చేరిన యువ ఉద్యోగులు జూనియర్స్, సీనియర్స్, ఇతర విభాగాలలో ఉండే వారిని సమన్వయం చేసుకోవడం ఎంతో ముఖ్యం. భిన్న వ్యక్తిత్వాలు, మనస్తత్వాలున్న వారితో పనిచేస్తున్నప్పుడు ఏదో ఒక సందర్భంలో అక్కడి అంతర్గత రాజకీయాల ప్రభావానికి గురికాక తప్పదు. యువ ఉద్యోగులు 'పని చేసుకుపోతుంటే సరిపోతుంది కదా' అనుకుంటారు. కానీ సంస్థల్లో మిత్రులు, ప్రత్యర్థులు, తటస్థులను గుర్తించి వారి మధ్య సమతుల్యత పాటిస్తూ పని సంస్కృతిని అర్థం చేసుకోవడం ఎంతో ముఖ్యం. ఇలాచేస్తేనే ఉద్యోగంలో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వీలవుతుంది. లిఖించని నియమాలతో కార్పొరేట్ రాజకీయాలు నడుస్తుంటాయి. వీటిని ఆకళింపు చేసుకోవడం ద్వారా విజయావకాశాలను మెరుగుపరుచుకోవచ్చు.

ప్రత్యర్థులు

ఒక మార్కెటింగ్ సంస్థలో సేల్స్ బృందంలో చేరిన స్వప్న టీమ్ లీడర్ కావాలన్న దృఢ సంకల్పంతో పని చేస్తోంది. తనలాగే ప్రయత్నిస్తున్న ఉదయ్ స్వప్న తనకు పోటీగా ఉందని భావించాడు. ఆమె చేసే ప్రతి పనిలోనూ ఆటంకాలు కలిగిస్తూ, ఆమెకు లీడర్ అయ్యే లక్షణాలు లేవన్న అభిప్రాయం కలిగించి, ఆమె సరైన అభ్యర్థి కాదనేలా చేయాలనుకున్నాడు. చివరకు యాజమాన్యం స్వప్ననే టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది. దీంతో ఉదయ్‌కు నిరాశే మిగిలింది. ఎన్ని పొరపాట్లు చూపినప్పటికీ యాజమాన్యం స్వప్నను ఎలా ప్రమోట్ చేసిందో అర్థం చేసుకోలేకపోయాడు. అయితే అతడు సృష్టించిన ప్రతి అవరోధాన్ని స్వప్న సలహాగా తీసుకుంది. తనను తాను సరి చేసుకుంటూ, ప్రాజెక్టును మెరుగ్గా తయారు చేసుకుంది. దాన్ని క్లయింట్‌కు అందించే సమయానికి ఎలాంటి లోపాలూ లేని ఒక మంచి ప్రాజెక్టుగా రూపొందించింది. దీంతో ఆమె ప్రతిభను సంస్థ గుర్తించి, పదోన్నతి కల్పించింది. ప్రతిచోటా ప్రత్యర్థులు ఉంటారు. అయితే వారిని గుర్తించి, వాళ్లు చేసిన వ్యాఖ్యలు, విమర్శలు, సవాళ్లను సలహాలుగా తీసుకుని, తనను తాను సరి చేసుకుంటే విజయం సాధించవచ్చు.

తటస్థులు

✦ కొన్ని సవాళ్లతో కూడిన అంశాలను చర్చించే క్రమంలో ఉద్యోగుల మధ్య అభిప్రాయ భేదాలు రావడం సాధారణమే. యువ ఉద్యోగుల్లో సహజమైన వాద ప్రతివాదనలు, విజయం సాధించాలన్న తపన సంఘర్షణలకు మూల కారణమవుతాయి.

✦ రవి ఒక బహుళ జాతి సంస్థలో ట్రెయినీగా చేరాడు. బృందంలో సీనియర్ ఉద్యోగులుగా ఉన్న రాము, రాజేష్‌లు ప్రతి అంశంలోను ఏదోలా సమస్య సృష్టించి ఘర్షణ పడేవారు. ఎవరికి వారు రవిని తమ వాదనకు మద్దతుగా మాట్లాడించే ప్రయత్నం చేసేవారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకున్న అతడు ఇద్దరికీ సమాన దూరం పాటిస్తూ, సమయస్ఫూర్తితో వారిని బ్యాలెన్స్ చేస్తూ, సయోధ్య కుదర్చడానికి ప్రయత్నించేవాడు.

✦ ఒక క్లయింట్‌ను సంస్థకు పరిచయం చేసే క్రమంలో వారిద్దరూ పోటీపడ్డారు. సరైన సమయంలో రవి చొరవ తీసుకుని.. రాజేష్ తన సత్సంబంధాలతో క్లయింట్‌ను సంపాదించినట్లు, రాము దరకు సంబంధించిన సవాళ్ళను అధిగమించినట్లు ఇద్దరికీ ఆమోదయోగ్యమైన వాతావరణాన్ని సృష్టించాడు. దీంతో వాళ్లు సంస్థకు ఒక విలువైన కస్టమర్‌ను తీసుకువచ్చేలా చేశాడు. రవిలో విభేదాలను పరిష్కరించగల సామర్థ్యం గమనించిన యాజమాన్యం అతడిని టీమ్ లీడర్‌గా ప్రమోట్ చేసింది.

మిత్రులతో ఇలా...

రమేష్ ఒక సాఫ్ట్‌వేర్ డెవలపింగ్ సంస్థలో ట్రెయినీగా చేరాడు. విద్యార్థిగా కోడింగ్‌లో కొన్ని ప్రాజెక్టులు సమన్వయం చేసినట్లు ఇంటర్వ్యూలో చెప్పాడు. దీంతో ఒక క్లిష్టమైన కోడింగ్ ప్రాజెక్ట్‌లో అతడికి పని కేటాయించారు. అక్కడ రమేష్‌కు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. ఒక దశలో ప్రాజెక్ట్ విఫలం అవుతుందని ఆవేదనకూ గురయ్యాడు. పురోగతి గురించి సీనియర్ ఇంజినీర్ సమాచారం కోరినప్పుడు తన పరిస్థితి వివరించి అతడు ఆవేదన చెందాడు. తన సామర్థ్యానికి ఇది చాలా చిన్న సమస్యగా భావించిన అతడు ఈ ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సహోద్యోగుల నుంచి ఎదురయ్యే ప్రతిబంధకాలను ఊహించలేదు. ఈ పని సులభంగా చేయగలననుకున్నాడు. సమస్యను అర్థం చేసుకున్న సీనియర్ ఇంజినీర్ ప్రకాష్ ఇతర సభ్యులతో ఎదురయ్యే ఇబ్బందులను రమేష్‌కు వివరించి, బృందంతో ఎలా మెలగాలో తెలిపాడు. సహోద్యోగులను బృంద సభ్యులుగానే కాకుండా మిత్రులుగా భావించి సహాయం తీసుకుంటే వృత్తిలో వేగంగా ఎదగగలమని, కార్పొరేట్ విజయానికి ఇతరుల సహకారం శక్తిమంతమైన ఆయుధమని ఈ సంఘటనతో రమేష్ అర్థం చేసుకున్నాడు. ఎంతటి విషయ పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఇతరులతో మమేకం కావాలని తెలుసుకోవడంతో అతడు ప్రకాష్‌కు మంచి స్నేహితుడయ్యాడు.



కార్పొరేట్ సంస్థల్లో చేరాలని ఆశించే యువ ఉద్యోగార్థులు ప్రతి కార్యాలయంలోనూ అదృశ్య రాజకీయాలు ఉంటాయని అర్థం చేసుకోవాలి. వీటిని ఎవరూ చెప్పరు, పుస్తకాల్లో రాసి ఉండవు. కానీ అవి ప్రతి చోటా ఉంటాయి. వీటిని అర్థం చేసుకున్నవారే విజయం సాధించగలరు. మనం ఎవరికి అనుకూలంగా ఉండాలన్నది ముఖ్యం కాదు. రాజకీయాలకు అతీతంగా ఎలా ప్రవర్తిస్తే కెరియర్‌లో విజయవంతంగా ముందుకు సాగగలమన్న కోణంలో ఆలోచించాలి. ఇలాంటి ఉద్యోగులే సంస్థల్లో మంచి ఫలితాలను సాధించగలరని గుర్తుంచుకోవాలి.

– దొరైరాజ్,
సీనియర్ జనరల్ మేనేజర్,
ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

హైదరాబాద్‌లో..

బిజినెస్ ఆపరేషన్స్

సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్ **నైపుణ్యాలు:** అటెన్షన్ టు డిటెయిల్, ఈమెయిల్ మేనేజ్‌మెంట్, ఇంగ్లిష్ మాట్లాడటం, గూగుల్ వర్క్‌స్పేస్, మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, టైమ్ మేనేజ్‌మెంట్
స్టైపెండ్: రూ.8,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 25
☛ https://shorturl.at/pe945

టూర్ గైడ్

సంస్థ: నైన్ టవర్స్ **నైపుణ్యాలు:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, టైమ్ మేనేజ్‌మెంట్
స్టైపెండ్: రూ.10,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 31
☛ https://shorturl.at/amE2D

సీబీఎస్ఈలో 124 పోస్టులు

సెంట్రల్ బోర్డు ఫర్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ).. వివిధ హోదాల్లో 124 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- అసిస్టెంట్ సెక్రటరీ: 08
- అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్స్/ట్రైనింగ్/స్కిల్ ఎడ్యుకేషన్): 27
- అకౌంట్స్ ఆఫీసర్: 02 ● సూపరింటెండెంట్: 27 ● జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్: 09 ● జూనియర్ అకౌంటెంట్: 16 ● జూనియర్ అసిస్టెంట్: 35

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంఏ, ఐసీడబ్ల్యూఏ. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
వయసు: పోస్టులను అనుసరించి 27 ఏళ్ల నుంచి 35 ఏళ్లు ఉండాలి. ఎస్సీ,ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు వర్తిస్తుంది.
దరఖాస్తు ఫీజు: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఈఎస్ఎం/ మహిళలకు అప్లికేషన్ ఫీజు లేదు. వీరు రూ.250 ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్‌లకు గ్రూప్-ఏ పోస్టులకు రూ.1750. గ్రూప్-బీ, సీ పోస్టులకు రూ.1050.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: డిసెంబరు 22.
ఎంపిక: స్క్రీనింగ్ పరీక్ష, ప్రధాన పరీక్ష, ఇంటర్వ్యూ/స్కిల్ టెస్టులతో.
వెబ్‌సైట్: https://www.cbse.gov.in/cbsenew/cbse.html

ఏఎన్ఆర్ఎఫ్‌లో సైంటిస్టులు

అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్).. సైంటిస్ట్-సీ, డీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

● సైంటిస్ట్-సీ: 05 ● సైంటిస్ట్-డీ: 02

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీతో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
వేతన శ్రేణి: నెలకు సైంటిస్ట్-డీకు రూ.78,800- రూ.2,09,200; సైంటిస్ట్-సీకు 67,700- రూ.2,08,700.
వయసు: సైంటిస్ట్-డీకు 40 ఏళ్లు; సైంటిస్ట్-సీకు 35 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తుకు చివరి తేదీ: ప్రకటన వెలువడిన 45 రోజుల్లోగా(ప్రకటన వెలువడిన తేదీ: 17.11.2025) ఆఫ్‌లైన్ దరఖాస్తులను స్పీడ్‌పోస్ట్‌లో పంపాలి.
చిరునామా: డైరెక్టర్, అనుసంధాన్ నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్, నాలుగో అంతస్తు, బ్లాక్-II, టెక్నాలజీ భవన్, న్యూ మెహ్రౌలీ రోడ్, న్యూదిల్లీ.
వెబ్‌సైట్: https://serb.gov.in/

బీటెక్ (సీఎస్ఈ) పూర్తిచేశాను. బ్యాంకింగ్ లోన్స్ డిపార్ట్‌మెంట్‌లో టీమ్ లీడర్‌గా ఏడేళ్ల నుంచి పనిచేస్తున్నాను. ఇప్పుడు ఎంబీఏ చేయాలనుంది. భవిష్యత్తులో బిజినెస్ చేయాలనే ఆలోచన కూడా ఉంది. ఏ స్పెషలైజేషన్ తీసుకుంటే ఉద్యోగం, బిజినెస్‌లకు అనువుగా ఉంటుందో చెప్పండి? - రాశి

ఉద్యోగ, వ్యాపారాలకు.. ఎంబీఏ ఏ స్పెషలైజేషన్?

■ బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్) పూర్తిచేసి, బ్యాంకింగ్ రంగంలో ఆపరేషన్స్ విభాగంలో ఏడు సంవత్సరాల అనుభవాన్ని సొంతం చేసుకున్న తర్వాత ఎంబీఏ చేయాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. ప్రస్తుత ఉద్యోగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంతో పాటు, భవిష్యత్తులో సొంత వ్యాపారం ప్రారంభించాలన్న మీ ఉద్దేశం దృష్ట్యా అత్యంత జాగ్రత్తగా ఎంబీఏ స్పెషలైజేషన్ ఎంచుకోవాలి.

◗ మీ ప్రస్తుత బ్యాంకింగ్ అనుభవానికి ఫైనాన్స్ స్పెషలైజేషన్ బాగా ఉపయోగపడుతుంది. రిస్క్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ అనాలిసిస్, క్రెడిట్ అప్రైజల్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లానింగ్, ట్రెజరీ ఆపరేషన్స్ వంటి విభాగాలలో ఉన్నతస్థాయి ఉద్యోగాలకు ఫైనాన్స్ స్పెషలైజేషన్ ఉపయోగకరం. అంతేకాకుండా భవిష్యత్తులో మీరు సొంత వ్యాపారం ప్రారంభించినా ఫైనాన్స్ పరిజ్ఞానం అందులో విజయానికి కీలకం అవుతుంది.

◗ మీ అనుభవానికి అత్యంత దగ్గరగా ఆపరేషన్స్ అండ్ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్ ఉంటుంది. ఆపరేషన్స్ విభాగంలో పనిచేస్తున్నందున ప్రాసెస్ ఆప్టిమైజేషన్, వ్యయ నియంత్రణ, నాణ్యత పరిరక్షణ, సప్లయ్ చెయిన్ కోఆర్డినేషన్ వంటి అంశాల్లో నైపుణ్యాల్ని పెంపొందించుకోవడానికి ఇది ఉత్తమ మార్గం.

వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారికి మార్కెటింగ్ స్పెషలైజేషన్ అత్యంత ఉపయోగకరం. మార్కెట్ ధోరణులు, వినియోగదారుల ప్రవర్తన, బ్రాండ్ నిర్మాణం, డిజిటల్ మార్కెటింగ్, విక్రయ వ్యూహాలు వంటి అంశాల్లో లోతైన అవగాహన కలిగించడం ద్వారా వ్యాపారాన్ని విస్తరించడానికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఉద్యోగ రంగంలో కూడా మార్కెటింగ్ మేనేజర్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్, సేల్స్ హెడ్ వంటి వివిధ అవకాశాలు ఉంటాయి.

◗ భవిష్యత్తులో సొంత వ్యాపారం ప్రారంభించే ఉద్దేశం ఉంది కాబట్టి, ఆంత్రప్రెన్యూర్‌షిప్ స్పెషలైజేషన్ కూడా మంచి ఎంపికే. కొత్త వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేయడం, మార్కెట్‌ను అంచనా వేయడం, వ్యాపార ప్రణాళిక రూపొందించడం, స్టార్టప్ నిర్వహణ వంటి అంశాల్లో ఇది బలమైన పునాది వేస్తుంది.

◗ అవకాశం ఉంటే.. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లేదా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్ నుంచి ఎంబీఏ పూర్తిచేస్తే మీ కెరియర్ మరింత ఉన్నత స్థాయికి వెళ్తుంది. ఈ సంస్థల నుంచి పొందే డిగ్రీలు.. నెట్‌వర్కింగ్‌కు, వృత్తి అభివృద్ధికి, భవిష్యత్తులో వ్యాపార ప్రణాళికలకు ఉపయోగకరంగా ఉంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

(c) eenadu

గుంటూరు తూర్పు

శ్రీనివాసబాబుకు ఎస్ఈగా పదోన్నతి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని టౌన్-1 డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరుగా పని చేస్తున్న టి.శ్రీనివాసబాబు ఎస్ఈగా పదోన్నతి పొందారు. ఆయనకు విజయవాడలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలో ఓఅండ్ఎం జనరల్ మేనేజర్‌గా పోస్టింగ్ ఇస్తూ.. ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. టెక్నికల్ ఈఈ నాగేశ్వరరావును టౌన్-1 డివిజన్‌కు ఇన్‌ఛార్జి ఈఈగా నియమించారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.లో) టమాట 37, వంగ 24, బెండ 44, పచ్చిమిర్చి 38, కాకర 36, క్యారెట్ 44, క్యాబేజీ 26, బీర 30, దొండ 29, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుడు 44, దోస 25, పొట్ల 39, చామదుంప 23, మునగ 10, గోంగూర 12, తోటకూర 15, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 35, కీర 30, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచ్ బీన్స్ 54, సొర 13, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

✦ వాసవీనగర్ ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని స్థానికుడు మధు 'మేమున్నాం.. మీకు తోడుగా' తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.

✦ నందివెలుగురోడ్డు మారుతీనగర్‌లో సైడుకాలువల్లో పూడికలు చేరి మురుగునీటిపారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు నరేష్‌కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు. - **న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ప్రత్యేక కంటైనర్ రైల్ టెర్మినల్‌గా రెడ్డిపాలెం గూడ్స్ షెడ్

పట్నంబజారు: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్లోని రెడ్డిపాలెం గూడ్స్ షెడ్‌ను నవంబరు 13 నుంచి ప్రత్యేక కంటైనర్ రైల్ టెర్మినల్‌గా నోటిఫై చేసినట్లు రైల్వేశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్డిపాలెంలోని ప్రస్తుత గూడ్స్ రవాణాతోపాటు ప్రత్యేకంగా కంటైనర్ ట్రాఫిక్‌ను కూడా నిర్వహిస్తుందన్నారు. ఈ విధానం వల్ల రవాణా సామర్థ్యం పెరగటం, పరిశ్రమలకు అనుగుణంగా రవాణా అవసరాలు తీర్చటం, వినియోగదారులకు మెరుగైన లాజిస్టిక్స్ సేవలు అందించేందుకు అవకాశం ఉందన్నారు.

చెత్త కథ మారదా?

కాగితాల్లో లెక్కలు ఘనం.. క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

నగర పరిధిలో నిత్యం 300 మంది కార్మికులు పని చేస్తున్నారని... 50కు పైగా ట్రాక్టర్లు తిరుగుతున్నాయని లెక్కలు చూపించి.. బిల్లులు చేసుకుంటున్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తే ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. ప్రత్యేకించి శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉంటోంది. అంటే ఈ లెక్కల్లో తేడాలున్నట్టేగా..

పట్నంబజారు ప్రధానరోడ్డులో పేరుకుపోయిన చెత్త

నగర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ ఏమాత్రం గాడిన పడడం లేదు. కమిషనర్ శ్రీనివాసులు నిత్యం కొన్ని ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నా. . కిందిస్థాయి సిబ్బందిలో చలనం రావడం లేదు. ప్రధాన ప్రాంతాల్లోనే చెత్త, వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తుంటే శివార్ల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అనేక రహదారులు డంపింగ్‌యార్డులుగా మారిపోయాయి.

నగరంలోని నివాసాలు: 2 లక్షలకుపైగానే
పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ ఆపై అధికారులు: 60 మందికిపైగానే
నిత్యం ఉత్పత్తి అవుతున్న చెత్త: 450 మెట్రిక్ టన్నులు

సీతమ్మకాలనీ ఎక్స్‌టెన్షన్ నల్లపాడురోడ్డులో చెత్త డంపింగ్

పర్యవేక్షణ ఎక్కువ.. పని తక్కువ..

గతంలో 22 శానిటరీ డివిజన్లు ఉండగా.. 57కు పెంచారు. శానిటరీ మేస్త్రీలుగా చేసిన సిబ్బందిని శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు. 206 వార్డు సచివాలయాల్లో పారిశుద్ధ్య, పర్యావరణ సిబ్బంది 150 మంది వరకు ఉన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సైతం 2 వేలమందికిపైగానే ఉన్నారు. ఇంత వ్యవస్థ ఉన్నా. . క్షేత్రస్థాయిలో ఆ ప్రభావం కనిపించడం లేదు. కారణం.. ప్రతీ స్థాయిలో అవినీతి పెచ్చుమీరిపోవడమే. కార్మికులు పనికి వచ్చినట్టు కాగితాల్లో చూపిస్తూ.. వారి నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అక్రమంగా డబ్బు దండుకుంటున్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని ప్రభుత్వం గట్టిగా చెబుతున్నా ఇక్కడ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఫేస్ రికగ్నైజ్ అటెండెన్స్ అమలు కావడం లేదు. ఇంటింటికీ ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లు వేసి పక్కాగా చెత్త సేకరించాలి. ఇదీ జరగడం లేదు.

ఏటీ అగ్రహారం ప్రధాన రోడ్డు వద్ద పీకలవాగులో భారీగా పూడిక

విద్యార్హతల ఆధారంగా పదోన్నతులు కల్పించండి

మంత్రి సత్యప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న వార్డు సచివాలయం పారిశుద్ధ్య కార్యదర్శుల సంఘం నాయకులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వార్డు సచివాలయం పారిశుద్ధ్య, పర్యావరణ కార్యదర్శులకు విద్యార్హతల ఆధారంగా అనుబంధ శాఖల్లో పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శుల సంఘం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం సంఘం నాయకులు వెంగపూడి సచివాలయం వద్ద మంత్రి సత్యప్రసాద్, ఉన్నతాధికారులను కలిసి వినతి అందించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుల్లియ్య మాట్లాడుతూ సీనియారిటీ జాబితా తయారీలో ఉద్యోగ నిబంధనలను అనుసరించి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చింతల రాజకుమార్, దుర్గారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంస్మరణ సభ 7న

గుంటూరు నేరవార్తలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సభ ఈ నెల 7న బ్రాడీపేటలో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం బ్రాడీపేటలో ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు. అంబేడ్కర్, జాషువా, పులె, పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు విల్సన్, బీసీ వీసీకే పార్టీ మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు జయసుధ పాల్గొన్నారు.

యువత కలలు.. సాకారం

నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

పేర్లు నమోదు చేసుకుంటున్న యువత

ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లలో ఒక్క ఏడాదీ ఉద్యోగ మేళాలు నిర్వహించలేదు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు హామీలు గుప్పించి.. చివరికి ఉసూరుమనిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో పరిస్థితి మారింది. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందడుగేసింది. ప్రతి నియోజకవర్గంలో నాలుగు నెలలకోసారి ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో ఆంధ్ర ముస్లిం కళాశాలలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. 1,287 మంది ఉద్యోగాల కోసం పోటీపడగా.. 518 మందికి ఉద్యోగాలు లభించాయి.

33 సంస్థలు రాక

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రెండు, మూడు జాబ్ మేళాలు జరిగాయి. గతంలో 600 మందికి పైగా ఉద్యోగాలు రాగా.. తాజాగా 518 మందికి అవకాశాలు దక్కాయి. బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు 33 సంస్థలు తరలివచ్చాయి. రూ.నాలుగైదు లక్షల వేతనాలతో ఉద్యోగాలు పొందారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే నసీర్, సంస్థల ప్రతినిధులు నియామకపత్రాలు అందజేశారు. ★ లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో గతేడాది అక్టోబరులో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు 42 ప్రముఖ సంస్థలు వరుస కట్టాయి. 2,000 మంది ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోగా 1,200 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గతంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి క్యాంప్ కార్యాలయంలో ఆరు ఉద్యోగ మేళాలు నిర్వహించారు. 648 మందికి ఉద్యోగాలు దక్కాయి.

మంచి ప్యాకేజీ: చంద్రశేఖర్, ఆర్.అగ్రహారం

బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా. నైపుణ్యాభివృద్ధి సంస్థ వరంగా మారింది. పేటీఎం, లూసియా ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యాను. ఓ సంస్థకు రూ.5 లక్షల వేతనంతో ఎంపికయ్యాను. నా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నసీర్‌కు ధన్యవాదాలు.

బీటెక్ పూర్తయిన వెంటనే..: తేజశ్రీ, మంగళదాస్‌నగర్

ఈ ఏడాదే బీటెక్ పూర్తయింది. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నా. ఇక్కడ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిసి పాల్గొన్నా. నింజా మ్యాన్ పవర్ సర్వీస్‌కు రూ.18,000 వేతనంతో ఎంపికయ్యా. నియామకపత్రం అందజేశారు. ఇంజినీరింగ్ పూర్తయిన వెంటనే ఉద్యోగం లభించడం ఆనందంగా ఉంది.

వివక్షకు తావు లేకుండా అభివృద్ధి పనులు

స్థాయీ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, చిత్రంలో కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రతి డివిజన్‌లో వివక్షకు తావు లేకుండా అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం స్థాయీ సంఘం అధ్యక్షులు, మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా డివిజన్‌లకు సంబంధించి ప్రజాప్రతినిధులు, జీఎంసీ అధికారులు ప్రతిపాదించిన 84 అంశాలపై చర్చించి ఆమోదం తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ రవీంద్ర మాట్లాడుతూ డివిజన్లవారీగా తాగునీరు, రహదారులు, డ్రెయిన్లు, పచ్చదనం అభివృద్ధికి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి ఆమోదించామన్నారు. నగరంలో పార్కులు, కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆమోదించామని తెలిపారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, జీఎంసీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వాహనం దొంగకు ఏడాది జైలు

పట్టాభిపురం: ద్విచక్ర వాహనం చోరీ కేసులో దొంగకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి శారా దానమ్మ తీర్పు చెప్పారు. విజయవాడకు చెందిన గాజుల రామాంజనేయులు చంద్రమౌళీనగర్‌లోని తన స్నేహితుడి ఇంటి వద్ద ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి సినిమాకు వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికే వాహనం చోరీకి గురైంది. మే 7న పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దేవాపురానికి చెందిన పులి రమేష్ ద్విచక్ర వాహనాన్ని అపహరించినట్లు తేలింది. పోలీసులు దొంగను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా జైలు శిక్ష విధించారు.

ఆ 21 మందికి న్యాయం చేయండి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతి పత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయులుగా ఎంపికైన 21 మంది గ్రామ సచివాలయాల సంక్షేమ, విద్య సహాయకుల రిలీవ్‌లో జరిగిన అన్యాయాన్ని సరిచేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖలీద్ కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 21 మంది సహాయకులను అక్టోబరు 2న రిలీవ్ చేయకుండా 13న రిలీవ్ చేయడం వల్ల 11 రోజుల సర్వీస్ నష్టపోయారని చెప్పారు. సాంఘిక సంక్షేమశాఖ డీడీ వైఖరి వల్లనే వీరికి నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. బదిలీలతోపాటు రేషనలైజేషన్, హెచ్ఎం పదోన్నతుల్లో నష్టపోతారన్నారు. వీరికి న్యాయం చేయకుంటే సాంఘికసంక్షేమ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరు సిటీ, బ్రాడీపేట 3/7 లైను, డోర్.నెం.5-25-90 కాపురస్థులు 1)కాంకరియా దిలీప్‌కుమార్ జైన్, S/o.శేషమల్ 2) కాంకరియా మేఘ, C/o.యాష్ కుమార్, 3) కాంకరియా దీపక్ జైన్, S/o.మహావీర్ జైన్ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి హైదరాబాద్ సిటీ, ముషీరాబాద్ ఆర్.టి.సి ఎక్స్ రోడ్, లేపాక్షిషోరూమ్ ఎదురు రోడ్డు, జవహర్ నగర్, డోర్.నెం.1-1-5/4 కాపురస్తురాలు సుబ్రమణ్య ప్రసాద్ మల్లాది గారి భార్య సరిత మల్లాది గారు ది.01-12-2025న దఖలు దస్తావేజు నెం.4169/2025 యస్.ఆర్.ఓ. మందడం ద్వారా సుబ్రమణ్య ప్రసాదు మల్లాది గారి వద్ద నుండి దఖలు పొందిన ఆస్తి అని, అట్టి ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నానని చెప్పి నా క్లయింట్లకు విక్రయించుచున్నందున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు, ఇతర అగ్రిమెంట్లు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 10 రోజుల లోగా నాకు గాని, నాక్లయింట్లుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. గడువులోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎట్టి క్లయిములు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింట్లు లేదా వారి కుటుంబసభ్యులు సదరు మల్లాది సరిత గారి వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజులను పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తినిగాని,నాక్లయింట్ల హక్కులనుగాని భైండుచేయజాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి., జి.యం.సి. ఏరియాలో చేరి టౌన్ సర్వే నెం:7/డి దాఖలా డోరు నెం:5-90-18, అసిస్మెంటు నెం: 1021019974, చంద్రమౌళినగర్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, ఎండార్సుమెంటుప్రకారం, టి.యస్.పి. నెం.179918/2025-26/జి2, ఎఫ్.యల్.ఆర్. నెం.1505/2025/టి.యస్.ఐ.ఐ., సిటీప్లానర్ నగర పాలక సంస్థ, గుంటూరు వారు ది.29-11-2025, రెవిన్యూ వార్డు:18, బ్లాక్ నెం:28, టి.యస్.నెం:1973-40 దాఖలా చ.గ.433లు స్థలము అందలి ఆర్.సి.సి.డాబా ఇల్లు యావద్విశిష్టములతో సహాకు **హద్దులు. తూర్పు:** మున్సిపల్ లే అవుట్ రోడ్ హద్దు. అ.52 1/2లు, **దక్షిణం:** కొమ్మినేని పుల్లయ్య వగైరాల ఆస్తి హద్దు. అ.74లు, **పడమర:** పమిడిముక్కల రామకృష్ణయ్య గారి ఆస్తి హద్దు. అ.53 1/2లు, **ఉత్తరం:** పిల్లలమర్రి హనుమాయమ్మ గారి ఆస్తి హద్దు. అ.73 1/4లు.

ఏ.ఆర్. శ్రీనివాస మూర్తి, అడ్వకేట్
కృష్ణనగర్, 2వ లైను, గుంటూరు, సెల్: 8019326548

నత్తనడకన పనులు.. తప్పని పాట్లు

నిత్యం అత్యంత రద్దీగా ఉండే పాతబస్టాండు సెంటర్లో ఇటీవల అధికారులు పైపులైన్ల కోసం రహదారుల పక్కన తవ్వించారు. పనులను పూర్తి చేయకపోవడంతో గోతులు ప్రమాదకరంగా మారాయి. శంకర్ విలాస్ వంతెన పనుల కారణంగా బస్టాండు వైపు నుంచి బ్రాడీపేటకు వెళ్లే వారంతా ఇటుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. రాత్రిపూట వాహనదారులు ప్రమాదవశాత్తు అందులో పడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి పనులను పూర్తి చేసి గుంతల్ని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

ఇలా ఉంటే రోగాలు రావా?

ఎన్టీఆర్ రైతుబజారు సెంటర్‌లోని సిటీ బస్టాండు వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇక్కడ నీరు లీకై రోడ్డు పైకి చేరుతోంది. ఇదే ప్రాంతంలో కొంతమంది వ్యాపారులు పువ్వులు, ఇతర వ్యర్థాలను పడేస్తున్నారు. దోమలు వృద్ధి చెంది ఇబ్బందిగా ఉందని స్థానికులు చెబుతున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

రోడ్లపైనే ఆటోలు.. వీడని ట్రాఫిక్ కష్టాలు..

ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్‌లో రోడ్డుపై నిలిపిన ఆటోలు

ఎన్టీఆర్ ఐలాండ్ సెంటర్లో ఆటోలను అడ్డదిడ్డంగా నిలిపేస్తున్నారు. తెనాలి, పొన్నూరు, బాపట్ల తదితర ప్రాంతాల నుంచి గుంటూరుకు వచ్చే ప్రయాణికులు ఇక్కడ బస్సులు దిగుతుంటారు. వారి కోసం కొందరు ఆటో డ్రైవర్లు రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో వెనుకగా వచ్చే వాహనాలు ఆగిపోతున్నాయి. ఎన్టీఆర్ ఐలాండ్‌కు ఎదురుగా తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఉన్నా ఈ పరిస్థితిని చక్కదిద్దడం లేదు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

పర్యావరణ పరిరక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషి అభినందనీయం

మాట్లాడుతున్న ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీరు మహమ్మద్ నజీనాబేగం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషి అభినందనీయమని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీరు మహమ్మద్ నజీనా బేగం అన్నారు. బుధవారం ఎస్‌కేబీఎం పాఠశాలలో ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 1 ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆకులవారితోటలో చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారిణి సంతోష్ కుమారి, ఎస్‌కేబీఎం పాఠశాల హెచ్ఎం ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపాలకు వారిదే బాధ్యత

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో భాగంగా నూతన రహదారుల నిర్మాణ సమయంలో మొక్కలు నాటేందుకు వీలుగా స్థలం వదలాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆయన ముత్యాలరెడ్డినగర్, స్వర్ణభారతినగర్, విజయపురికాలనీ, జేకేసీ కాలేజీరోడ్డు, శ్రీనివాసరావుతోట ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, మిషన్ గ్రీన్‌లో భాగంగా పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలకు మౌలిక సదుపాయాల కార్యదర్శులు, ఏఈలదే బాధ్యతన్నారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు తరలించకుండా రహదారులు, డ్రెయిన్లు నిర్మిస్తున్నట్టు ఫిర్యాదులొస్తున్నాయని, తొలుత స్తంభాలను తీసిన తరువాతే పనులు చేపట్టాలని ఆదేశించారు. డంపింగ్ పాయింట్లు ఉండానికి వీల్లేదన్నారు. పర్యటనలో సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, డీఈఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

☛ కమిషనర్ శ్రీనివాసులు అమరావతిరోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు.

కాలువలో పడి వృద్ధుడి మృతి

పట్నంబజారు, న్యూస్‌టుడే: ముఫ్తీ స్ట్రీట్‌లో బుధవారం సాయంత్రం కాలువ గట్టుపై కూర్చున్న వృద్ధుడొకరు (73) ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్టు లాలాపేట పోలీసులు తెలిపారు. స్థానికులు వెంటనే బయటకు తీసి చూడగా.. అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు గుర్తించారు. మృతుడి సంబంధీకులు లాలాపేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

ప్రభుత్వాసుపత్రి సమీపంలో...

గుంటూరు నేరవార్తలు: ప్రభుత్వాసుపత్రి సమీపంలోని ఏసీ కళాశాల ప్రాంతంలో రోడ్డుపై 45 సంవత్సరాల వ్యక్తి మృతి చెందిన ఘటనపై బుధవారం కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పేరు, వివరాలు తెలియలేదని కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్యచౌదరి తెలిపారు.

ఆ విద్యార్థి ఎలా చనిపోయాడు?

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: తాడేపల్లి సమీపంలోని ఓ విశ్వవిద్యాలయంలో బీటెక్ విద్యార్థి సురేష్ మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ విద్యార్థి చనిపోయిన విషయం ఎవరికీ తెలియనీయకుండా సదరు యాజమాన్యం, వారి సిబ్బంది.. మృతదేహాన్ని గోనె సంచిలో పెట్టి బయటకు తీసుకెళ్లడం దుర్మార్గమన్నారు. విద్యార్థి తల్లిదండ్రులకు నష్టపరిహారం ప్రకటించాలన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్, అజయ్, ఆనంద్, తేజ, సతీష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనిద్దాం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ, రామనర్సయ్య

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: వైకల్యంతో అవరోధాలు, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయించి స్ఫూర్తిగా నిలుస్తున్న దివ్యాంగులను గౌరవించి వారికి చేయూతనివ్వాలని ఎంఈవో కె. జ్యోతికిరణ్ అన్నారు. బుధవారం రాజాగారితోటలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. మరో అతిథి పశ్చిమ ఎంఈవో నాగేంద్రమ్మ మాట్లాడుతూ దివ్యాంగులు శారీరక వైకల్యాన్ని మరచి మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామనర్సయ్య పాల్గొన్నారు.

రైల్వే లోకో ఉద్యోగుల దీక్షకు సీపీఎం మద్దతు



మాట్లాడుతున్న నేతాజీ, దీక్షలో రైల్వే లోకో ఉద్యోగులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్ ఆవరణలో రైల్వే లోకో రన్నింగ్‌స్టాఫ్ 48 గంటల దీక్షకు సీపీఎం మద్దతు తెలియజేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై. నేతాజీ తెలిపారు. బుధవారం దీక్ష శిబిరం సందర్శించిన ఆయన మాట్లాడుతూ రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్‌కు తగినంత విశ్రాంతి సమయం ఇవ్వాలని కోరారు. భారీ సంఖ్యలో ఖాళీలున్నా భర్తీ చేయడం లేదన్నారు. మద్దతు తెలిపినవారిలో సీపీఎం నాయకులు లక్ష్మణరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు ఉన్నారు.

పులివాహనంపై ఊరేగిన ఉమామహేశ్వరుడు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖకు చెందిన కొత్తపేట శివాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అర్చకుడు వేణుగోపాల్ బృందం స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించింది. రాత్రి పులివాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈవో వీరారెడ్డి, పాలకమండలి ఛైర్మన్ శేషతల్పసాయి, సభ్యులు పాల్గొన్నారు

వైభవంగా హనుమత్ వ్రత మహోత్సవం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గుజ్జనగుండ్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రత మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR

I.P No: 36 / 2025

BETWEEN :
Ponnaganti Ravi Kumar, S/o.Siva Ram, R/o.D.No: 5-17, Near Gandhi Statue,Turakapalem Village, Guntur West Mandal & Dist. ....Petitioner
And
1)Sarimella Venkata Srinivasa Rao, S/o.Atchaiah, 3 Metas Edwan Twist Mission Compound, Near Girls Hostel, Athwa Lane, Post Box No:3, Surat-395001, 2) Shaik Imam Hussain,S/o.Madar Saheb, Farookh Nagar, Nandyala Town, Nandyala Dist., 3)Alokam Rama Devi, W/o.Not Known, Flat No:401, Sai's Dream Castle, Near Talamba Devi Temple, Stambalagaruvu, Guntur,4)S.N.Gajendra,S/o. Narayana Swamy, D.No:2117, Ward No:6, Sweeper Colony, Prashantha Nagar,Chik Ballapur,Chik Ballapur Town and Mandal , Karnataka - 562101, 5)G. Naresh,S/o.G.Ratnappa,R/o.H.No:4-61,Bommala Kunta, Pedda Panjani, Chittoor Town and (Md), PIN - 517408, 6)Kummara Mohan, S/o.K.Sriramulu, H.No: 9-47, Lakshmipuram, Mogili Mittoor, Bangaru Palem, Mogili,Chittoor- 517429.,7)Gochipathala Ravi Kumar, S/o.Not Known, R/o.S.C. Colony, Brahmanakraka (V and Md), Nelloore Dist -524223.,8)Kotari Lalitha, W/o. Not known, R/o.7-5-18, Town 56 Railway Station, Gandhi Nagar, Kakinada Town and Dist-533004., 9)Koka Pitchaiah, S/o.Not known,O/o.Survive System,D.No:34/254,Ward No:44,Donka Road, Main Road,Guntur, 10)Ravuri Krishna Rao, S/o.Vinoda Rao,R/o.D.No:14-126, Arundilati Nagar, Vallabha Puram,Kollipara(Md),Guntur Dist.,11)Kopuri Srinivasa Rao, S/o.Not known, Current Office, Swaraj Show Room, Kondamodu, Piduguralla(V&Md), Palanadu Dist. PIN-522413.12)Boligarla Venkateswarlu, S/o.Not known, Opp.Mee Seva, Malavya Nagar, Gudur, PSR Nellore Dist.- 524101, 13)Mudunuri Sowjanya, W/o.Prasada Raju, Sashi Boutique, Main Road Lakshmipuram, Guntur.,14) Kongara Siva Prasad, S/o.Not known, Holi Shop, Main Road, Lakshmi Puram, Chandramouli Nagar, Guntur-522007,15)P.Sudhakar Babu, S/o.Not known, 4th lane, 1stcross Road, Arundelpet, Guntur-522002.,16)Perali Anjaneyulu, S/o.Not known, Narayana Coaching Centre, Near Rama Building, Amaravathi Road, Guntur-522007, 17)N.Sheshu Kumari, W/o. Not known, Near Gandhi Nagar Church, Gandhi Nagar, Kolluru (V&Md), Guntur Dist.,18)Shaik Ahamed Basha, S/o.Khadar Vali, Pandaripuram, Chilakaluripet Municipal and (Md), Palanadu Dist.,19) Tadisetty Pedda Rao,S/o.Not known, Near Panchayat Office, Chinna Lingayapalem, Prattipadu Mandal, Guntur Dist. 20)Shaik Nooruddin, S/o. Not known, Masjid Lane, Main Road, Vengalayapalem, Guntur West (Md & Dt.).,21)Avaduthala Mahesh, S/o. Not known, Near RTC Bus Stand, Gajuwaka, Vishaka Patnam,22)Bhavanam Konda Reddy, S/o.Not known, Podili Road, Darsi, Prakasham Dist., 23) Thumu Venkateswara Reddy, S/o.Not known, Podili Road, Darsi, Prakasham Dist., 24)Gangisetty Nageswara Rao, S/o.Not known, Maredpalli, Dona Konda Road, Prakasham Dist.,25)Indla Janardhana Reddy, S/o.Not known, Addanki Road, Darsi, Prakasam Dist., 26)Shaik Chan Basha, S/o.Not known, 3rd lane, Pattabhipuram, Guntur, 27)P. Prem Kumar, S/o.Not known,RCM Church,Burripalem Road, Tenali, Guntur Dist. 28)Pasupuleti Yayathi Raju, S/o.Tirupataiah, D.No: 601-55, Potthuru(V),Guntur West (Md & Dt.)-522005, 29)N.Shivaji, S/o. Not known,O/o.Tirumala Traders, Kothapet, Near Baskar Cineemas, Guntur, 30)Mamidi Venkata Subba Rao,S/o.Not known, O/o. MV Bakery, Burripalem Road, Tenali, Guntur Dist., 31) Md.Javeed, S/o.Akthar, Satyanarayanapuram, Vijayawada, 32)M.Jashuva,S/o.Not known, Velanginimata Nagar, Amaravathi Road, Gorantla, Guntur West Mandal, Guntur, 33)Challagundla Rajeswari, W/o.Not known, APHB Colony, Apollo Pharmacy,Guntur Town and Dist., 34)Vedulla Gopinadh, S/o.Not known, C/o Veladri, R/o.D.No: 14-291/9, Cahakali Bazar, Jaggaiahpet, Krishna Dist., AP-521175, 35)Linganaboina Ramesh,S/o.Not known, R/o.D.No:14-291/19,Chakali Bazar, Jaggaiahpet, Krishna Dist.,AP.,36)The Official Receiver,Dist.Court Complex Guntur. ...Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:23-12-2025కి** వాయిదావేసినారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:23-12-2025.

Chaanukyas "Fight for Right"
శ్రీనివాసరావు, G.CH. వాది తరపు అడ్వకేట్,
పట్టాభిపురం, గుంటూరు, సెల్: 98496 58005

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM MOBILE COURT, AT: GUNTUR

O.S. NO. 509 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Sri Sai Lakshmi Mahila Podupu Sangham, Rep. by it's President Bellapu Ramya Latha, W/o. Pothu Raju & Secretary, Vericherla Annamma, W/o. Ravi Kumar, R/o. Door No. 3-178-104, Anjaneya Colony, Kothapet, Guntur-522001.
2) Bellapu Ramya Latha, W/o. Pothuraju, Aged about 28 Years, R/o. Door No.3-16-64, 2/21 Lane, Brodipet, Guntur-522002.
3). Vericherla Annamma, W/o. Ravi Kumar, Aged about 38 Years, R/o. Door No.5-64-52, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
4). Gaddam Mery Latha, W/o. Rajesh, Aged about 38 Years, R/o. Door No. 1-20-11, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
5). Bandlamudi Mary, W/o. Subba Rao, Aged about 38 Years, R/o. Door No.4-6-226/A/1, 1st Lane, Mutyalareddy Nagar, NTR Colony, Amaravathi Road, Guntur-522007.
6). Patchala Elishamma, W/o. Amruthulu, Aged about 43 Years, R/o. Door No.2-61-65, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
7). Pilli Roja Mary, W/o. Loodar Paul, Aged about 38 Years, R/o. Door No.25-14-154, Srinivasa Rao Thota, Guntur, Guntur District-522004.
8). Parre Suvarthamma, W/o. Babu Rao, Aged about 43 Years, R/o. Door No.2-42-44, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
9). Pilli Swathi D/o. Loodhar Paul, Aged about 28 Years, R/o. Door No.4-6-226/A/1, 1st Lane, Mutyalareddy Nagar, NTR Colony, amaravathi Road, Guntur -522007.
10). Karri Devika, W/o. Kotaiah, Aged about 38 Years, R/o. Door No.2-43-34, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District - 522002.
11). Vagolu Raja Lakshmi, W/o. Babu Rao, Aged about 38 Years, R/o. Door No.3-96-22, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522002. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు ది.**04.12.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.04.12.2025
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాడీపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

సత్తా చాటారు.. బహుమతులు పట్టారు

గెలుపొందిన విద్యార్థులతో టీజేపీఎస్ కళాశాల ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: టీజేపీఎస్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ఇంటర్ చదువుతున్న పి.లిదియా(సీనియర్ ఇంటర్), టి.షారోను (సీనియర్ ఇంటర్), కె. కార్తిక్ (జూనియర్ ఇంటర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీవీహెచ్ కామేశ్వరశాస్త్రి బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ సుశీల

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారంలోని జేకేసీ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. చరవాణి వల్ల కలిగే ఉపయోగాలు, అనర్థాల గురించి విద్యార్థులు వివరించారు. రమ్య (ఏడో తరగతి) ప్రథమ, మహబున్నీసా ద్వితీయ, అవినాష్ (ఆరో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ సుశీల బహుమతులు అందజేశారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.లో): టమాట 40, వంగ 34, బెండ 42, పచ్చిమిర్చి 39, 16, పొట్ల 30, అరటికాయ 10, పెద్దచిక్కుడు 95, చామదుంప 23, మునగ 10, బీట్‌రూట్ 43, కీరదోసకాయ కాకర 39, బీర 45, క్యాలీఫ్లవర్ 26, క్యాబేజీ 27, 29, బీన్స్ 58, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 25, ఆకుకూరలు 55, దొండ 26, బంగాళదుంప 29, ఉల్లి కూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లిపాయలు 22, గోరుచిక్కుడు 44, దోస 25, సొర 110. -న్యూస్‌టుడే, పట్టాభిపురం

యువత కలలు.. సాకారం

ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన

నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లలో ఒక్క ఉద్యోగ మేళాను నిర్వహించలేదు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు హామీలు గుప్పించి. చివరికి ఉసూరుమనిపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో పరిస్థితి మారింది. యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందడుగేసింది. ప్రతి నియోజకవర్గంలో నాలుగు నెలలకోసారి ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో ఆంధ్ర ముస్లిం కళాశాలలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన లభించింది. 1,287 మంది ఉద్యోగాల కోసం పోటీపడగా. 518 మందికి ఉద్యోగాలు లభించాయి.

33 సంస్థలు రాక

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రెండు, మూడు జాబ్ మేళాలు జరిగాయి. గతంలో 600 మంది పైగా ఉద్యోగాలు రాగా.. తాజాగా 518 మందికి అవకాశాలు దక్కాయి. బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు 33 సంస్థలు తరలివచ్చాయి. రూ. నాలుగైదు లక్షల వేతనాలతో ఉద్యోగాలు పొందారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే నసీర్, సంస్థల ప్రతినిధులు నియామకపత్రాలు అందజేశారు. ★ లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో గతేడాది అక్టోబరులో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు 42 ప్రముఖ సంస్థలు వరుస కట్టాయి. 2,000 మంది ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోగా 1,200 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గతంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి క్యాంప్ కార్యాలయంలో ఆరు ఉద్యోగ మేళాలు నిర్వహించారు. 648 మందికి ఉద్యోగాలు దక్కాయి.

మంచి ప్యాకేజీ: చంద్రశేఖర్, ఆర్.అగ్రహారం

బీకాం కంప్యూటర్స్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నా. నైపుణ్యాభివృద్ధి సంస్థ వరంగా మారింది. మేడేమ్, లాసియా షైనాన్షియల్ సర్వీసెస్ తదితర కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యాను. ఓ సంస్థకు రూ.5 లక్షల వేతనంతో ఎంపికయ్యాను. నా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నసీర్‌కు ధన్యవాదాలు.

బీటెక్ పూర్తయిన వెంటనే..: తేజశ్రీ, మంగళదాస్‌నగర్

ఈ ఏడాదే బీటెక్ పూర్తయింది. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నా. ఇక్కడ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని తెలిసి పాల్గొన్నా. నింజా మ్యాన్ పవర్ సర్వీస్‌కు రూ. 18,000 వేతనంతో ఎంపికయ్యా. నియామకపత్రం అందజేశారు. ఇంజినీరింగ్ పూర్తయిన వెంటనే ఉద్యోగం లభించడం ఆనందంగా ఉంది.

విభిన్న ప్రతిభావంతులు అన్నిరంగాల్లో రాణించాలి

విభిన్న ప్రతిభావంతులతో సూపరింటెండెంట్ రమణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ అన్నారు. సూపరింటెండెంట్ కార్యాలయంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు దివ్యాంగులను బుధవారం సత్కరించారు. పారా ఒలింపిక్స్‌లో ప్రతిభ చాటిన జీజీహెచ్ స్టాఫ్‌నర్స్ విజయ, వీల్‌ఛైర్ వాలీబాల్, క్రికెట్ క్రీడల్లో రాణిస్తున్న సిబ్బందిని కొనియాడారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంవో బి.వి.రావు, ఆర్ఎంవో శ్రీదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 మాధవి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

మాట్లాడుతున్న నజీనాబేగం

ఏటీ అగ్రహారం: ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయమని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీరు నజీనాబేగం అన్నారు. ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు ఆకులవారితోటలో వారం రోజుల పాటు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ముగింపు కార్యక్రమం ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ వి.ఆర్.జ్యోత్స్నకుమారి మాట్లాడారు. పీవో సంతోష్, ఐటీసీ ప్రాజెక్టు అధికారి కె.వెంకటనారాయణ, హెచ్ఎం ఖాజావలి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులు

మాట్లాడుతున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, వేదికపై ఎమ్మెల్యే మాధవి, కోటేశ్వరరావు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దివ్యాంగులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణిస్తున్నారని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం నిర్వహించారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దివ్యాంగులు చాలామంది అత్యంత ప్రతిభావంతులుగా, మోటివేటర్లుగా ఉన్నారన్నారు. ప్రతిభకు కొదవ లేదని, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ దివ్యాంగులు ఎవ్వరికీ తీసిపోరన్నారు. వైకల్యాన్ని ఆత్మవిశ్వాసంతో జయిస్తూ.. సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు. విభిన్న రంగాల్లో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందిపుచ్చుకుని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు దుర్గాబాయి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కొల్లగాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై అవగాహన అవసరం

నగరంపాలెం: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని ఛాంబర్‌లో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి కీటకాల కాటు ద్వారా ఈ బాక్టీరియా బారిన పడతారు. శరీరంపై నల్ల మచ్చలతో కూడిన దద్దు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. సకాలంలో గుర్తించకపోతే, శ్వాస సంబంధిత వ్యాధులకు దారి తీస్తుందన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు జీజీహెచ్‌లో మాత్రమే అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యాధి పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.

జీవన ప్రమాణాల పెంపునకు సాంకేతికత దోహదం

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అమర్‌నాథ్

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఆధునిక వైద్య సాంకేతికత దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపులో కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అమర్‌నాథ్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆర్వీఆర్ అండ్ జేసీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల ప్రతిభను వెలికితీసి వారికి సమాజంలో సుస్థిర స్థానం కల్పించటంలో విద్యార్థుల భాగస్వామ్యం అవసరమన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధితో విభిన్నప్రతిభావంతులకు కొత్త అవకాశాలు చేరువయ్యాయన్నారు. వారిని మరింత శక్తివంతంగా మార్చే కార్యక్రమాలకు యువత నాంది పలకాలన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి కొండబోలు కృష్ణప్రసాదు, ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ డెరెక్టర్ డాక్టర్ రవీంద్ర, కార్యక్రమ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

కాలువల్లో పూడికతీత: గుండారావుపేట ప్రధాన వీధుల్లోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందితో కాలువల్లో పూడిక తీయించారు.

చెత్త, వ్యర్థాల తొలగింపు: నల్లచెరువులోని ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలను తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

కొమ్మల్ని నరికారు సరే.. తొలగించేదెవరు?

విద్యుత్తు శాఖ సిబ్బంది తీరులో మార్పు రావడం లేదు. విద్యుత్తు తీగలకు అడ్డుగా వస్తున్నాయని చెట్ల కొమ్మల్ని నరికేసి అక్కడే వదిలేసి వెళ్లిపోతున్నారు. కటింగ్, లిఫ్టింగ్ పద్ధతిని వారు అవలంబించడం లేదు. రామన్నపేట ఒకటో లైను అయిదో అడ్డరోడ్డులో విజ్ఞాన్ టవర్స్ వద్ద నెల రోజుల క్రితం చెట్ల కొమ్మల్ని నరికి అక్కడే వదిలి వెళ్లిపోయారు. శానిటేషన్ సిబ్బంది సైతం వాటిని తొలగించలేదు. చెట్ల కొమ్మల్ని నరకడంతో పాటు తొలగించే బాధ్యత కూడా విద్యుత్తు శాఖ సిబ్బందేనని వారు గుర్తు చేస్తున్నారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ప్రమాదకరంగా వంతెన

ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి రెడ్డిపాలెం గ్రామానికి వెళ్లే రహదారిలో వాగుపై నిర్మించిన వంతెనకు నెల కిందట ఓ వైపు రెయిలింగ్ ఊడిపోయింది. దాంతో ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు ఎదురెదురుగా వచ్చినపుడు వంతెనపై రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఏమాత్రం పట్టు తప్పినా ఎత్తులో ఉన్న వంతెన నుంచి కింద వాగులోకి పడే ప్రమాదముంది. అధికారులు స్పందించి వంతెనకు రెయిలింగ్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు**

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన గుంటూరు సిటీ, బ్రాడీపేట 3/7 లైను, డోర్.నెం.5-25-90 కాపురస్థులు 1)కాంకారియా దిలీప్‌కుమార్ జైన్, S/o.శేషమల్ 2) కాంకారియా మేఘ, C/o.యాష్ కుమార్, 3) కాంకారియా దీపక్ జైన్, S/o.మహావీర్ జైన్ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి హైదరాబాద్ సిటీ, ముషీరాబాద్ ఆర్.టి.సి ఎక్స్ రోడ్, లేపాక్షిషోరూమ్ ఎదురు రోడ్డు, జవహర్ నగర్, డోర్.నెం.1-1-5/4 కాపురస్థురాలు సుబ్రమణ్య ప్రసాద్ మల్లాది గారి భార్య సరిత మల్లాది గారు ది.01-12-2025న దఖలు దస్తావేజు నెం.4169/2025 యస్.ఆర్.ఓ. మందడం ద్వారా సుబ్రమణ్య ప్రసాదు మల్లాది గారి వద్ద నుండి దఖలు పొందిన ఆస్తి అని, అట్టి ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నానని చెప్పి నా క్లయింట్లకు విక్రయించుచున్నందున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టు జప్తులు, ఇతర అగ్రిమెంట్లు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 10 రోజుల లోగా నాకు గాని, నాక్లయింట్లుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేయగలరు. గడువులోగా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎట్టి క్లయిములు రానియెడల నిష్పేచి ఆస్తిగా భావించి నాక్లయింట్లు లేదా వారి కుటుంబసభ్యులు సదరు మల్లాది సరిత గారి వద్ద నుండి సక్రమమైన విక్రయ దస్తావేజులను పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తినిగాని,నాక్లయింట్ల హక్కులనుగాని భైండుచేయ జాలవు.

షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి., జి.యం.సి. ఏరియాలో చేరి టౌన్ సర్వే నెం:7/డి దాఖలా డోరు నెం:5-90-18, అసిస్మెంటు నెం: 1021019974, చంద్రమౌళినగర్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, ఎండార్సుమెంటుప్రకారం, టి.యస్.ఏ. నెం.179918/2025-26/జి2, ఎఫ్.యల్.ఆర్. నెం.1505/2025/టి.యస్.ఐ.ఐ., సిటీప్లానర్ నగర పాలక సంస్థ, గుంటూరు వారు ది.29-11-2025, రెవిన్యూ వార్డు:18, బ్లాక్ నెం:28, టి.యస్.నెం:1973-40 దాఖలా చ.గ.433లు స్థలము అందలి ఆర్.సి.సి.డాబా ఇల్లు యావద్విశిష్టములతో సహాకు **హద్దులు. తూర్పు:** మున్సిపల్ లే అవుట్ రోడ్ హద్దు. అ.52 1/2లు, **దక్షిణం:** కొమ్మినేని పుల్లయ్య వగైరాల ఆస్తి హద్దు. అ.74లు, **పడమర:** పమిడిముక్కల రామకృష్ణయ్య గారి ఆస్తి హద్దు. అ.53 1/2లు, **ఉత్తరం:** పిల్లలమర్రి హనుమాయమ్మ గారి ఆస్తి హద్దు. అ.73 1/4లు.

ఏ.ఆర్. శ్రీనివాస మూర్తి, అడ్వకేట్
కృష్ణనగర్, 2వ లైను, గుంటూరు, సెల్: 8019326548

GENERAL NOTICE
IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION):: GUNTUR
I.P No: 36 / 2025

BETWEEN :
Ponnaganti Ravi Kumar, S/o.Siva Ram, R/o.D.No: 5-17, Near Gandhi Statue,Turakapalem Village, Guntur West Mandal & Dist. ....Petitioner
And
1)Sarimella Venkata Srinivasa Rao, S/o.Atchaiah, 3 Metas Edwan Twist Mission Compound, Near Girls Hostel, Athwa Lane, Post Box No:3, Surat-395001, 2) Shaik Imam Hussain,S/o.Madar Saheb, Farookh Nagar, Nandyala Town, Nandyala Dist., 3)Alokam Rama Devi, W/o.Not Known, Flat No:401, Sai's Dream Castle, Near Talamba Devi Temple, Stambalagaruvu, Guntur,4)S.N.Gajendra,S/o. Narayana Swamy, D.No:2117, Ward No:6, Sweeper Colony, Prashantha Nagar,Chik Ballapur,Chik Ballapur Town and Mandal , Karnataka - 562101, 5)G. Naresh,S/o.G.Ratnappa,R/o.H.No:4-61,Bommala Kunta, Pedda Panjani, Chittoor Town and (Md), PIN - 517408, 6)Kummara Mohan, S/o.K.Sriramulu, H.No: 9-47, Lakshmipuram, Mogili Mittoor, Bangaru Palem, Mogili,Chittoor- 517429.,7)Gochipathala Ravi Kumar, S/o.Not Known, R/o.S.C. Colony, Brahmanakraka (V and Md), Nelloore Dist -524223.,8)Kotari Lalitha, W/o. Not known, R/o.7-5-18, Town 56 Railway Station, Gandhi Nagar, Kakinada Town and Dist-533004., 9)Koka Pitchaiah, S/o.Not known,O/o.Survive System,D.No:34/254,Ward No:44,Donka Road, Main Road,Guntur, 10)Ravuri Krishna Rao, S/o.Vinoda Rao,R/o.D.No:14-126, Arundilati Nagar, Vallabha Puram,Kollipara(Md),Guntur Dist.,11)Kopuri Srinivasa Rao, S/o.Not known, Current Office, Swaraj Show Room, Kondamodu, Piduguralla(V&Md), Palanadu Dist. PIN-522413,12)Boligarla Venkateswarlu, S/o.Not known, Opp.Mee Seva, Malavya Nagar, Gudur, PSR Nellore Dist.- 524101, 13)Mudunuri Sowjanya, W/o.Prasada Raju, Sashi Boutique, Main Road Lakshmipuram, Guntur.,14) Kongara Siva Prasad, S/o.Not known, Holi Shop, Main Road, Lakshmi Puram, Chandramouli Nagar, Guntur-522007,15)P.Sudhakar Babu, S/o.Not known, 4th lane, 1stcross Road, Arundelpet, Guntur-522002.,16)Perali Anjaneyulu, S/o.Not known, Narayana Coaching Centre, Near Rama Building, Amaravathi Road, Guntur-522007, 17)N.Sheshu Kumari, W/o. Not known, Near Gandhi Nagar Church, Gandhi Nagar, Kolluru (V&Md), Guntur Dist.,18)Shaik Ahamed Basha, S/o.Khadar Vali, Pandaripuram, Chilakaluripet Municipal and (Md), Palanadu Dist.,19) Tadisetty Pedda Rao,S/o.Not known, Near Panchayat Office, Chinna Lingayapalem, Prattipadu Mandal, Guntur Dist. 20)Shaik Nooruddin, S/o. Not known, Masjid Lane, Main Road, Vengalayapalem, Guntur West (Md & Dt.).,21)Avaduthala Mahesh, S/o. Not known, Near RTC Bus Stand, Gajuwaka, Vishaka Patnam,22)Bhavanam Konda Reddy, S/o.Not known, Podili Road, Darsi, Prakasham Dist., 23) Thumu Venkateswara Reddy, S/o.Not known, Podili Road, Darsi, Prakasham Dist., 24)Gangisetty Nageswara Rao, S/o.Not known, Maredpalli, Dona Konda Road, Prakasham Dist.,25)Indla Janardhana Reddy, S/o.Not known, Addanki Road, Darsi, Prakasam Dist., 26)Shaik Chan Basha, S/o.Not known, 3rd lane, Pattabhipuram, Guntur, 27)P. Prem Kumar, S/o.Not known,RCM Church,Burripalem Road, Tenali, Guntur Dist. 28)Pasupuleti Yayathi Raju, S/o.Tirupataiah, D.No: 601-55, Potthuru(V),Guntur West (Md & Dt.)-522005, 29)N.Shivaji, S/o. Not known,O/o.Tirumala Traders, Kothapet, Near Baskar Cineemas, Guntur, 30)Mamidi Venkata Subba Rao,S/o.Not known, O/o. MV Bakery, Burripalem Road, Tenali, Guntur Dist., 31) Md.Javeed, S/o.Akthar, Satyanarayanapuram, Vijayawada, 32)M.Jashuva,S/o.Not known, Velanginimata Nagar, Amaravathi Road, Gorantla, Guntur West Mandal, Guntur, 33)Challagundla Rajeswari, W/o.Not known, APHB Colony, Apollo Pharmacy,Guntur Town and Dist., 34)Vedulla Gopinadh, S/o.Not known, C/o Veladri, R/o.D.No: 14-291/9, Cahakali Bazar, Jaggaiahpet, Krishna Dist., AP-521175, 35)Linganaboina Ramesh,S/o.Not known, R/o.D.No:14-291/19,Chakali Bazar, Jaggaiahpet, Krishna Dist.,AP.,36)The Official Receiver,Dist.Court Complex Guntur. ...Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్ సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపుకొన వలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:23-12-2025కి** వాయిదావేసినారు. కావున అరోజున ఉ॥గం॥**10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).
వాయిదా తేది:**23-12-2025.**

Chaanukyas "Fight for Right"
శ్రీనివాసరావు, G.CH. వాది తరపు అడ్వకేట్,
పట్టాభిపురం, గుంటూరు, సెల్. 98496 58005

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభానికి సిద్ధం

డీఎల్‌డీవో ఛాంబర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు, చిత్రంలో ఉద్యోగులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏడు డీఎల్‌డీవో కార్యాలయాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం ఉదయం 11 గంటలకు చిత్తూరులో డీఎల్‌డీవో కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం వర్చువల్ విధానంలో గుంటూరులోని జిల్లాపరిషత్తు ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించనున్నారు. జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, 'సి' విభాగం పర్యవేక్షణ అధికారి నిర్మల భారతి, సిబ్బంది.. డీఎల్‌డీవో కార్యాలయాన్ని బుధవారం సందర్శించి ఛాంబర్లను పరిశీలించారు. ఛాంబర్‌లో రెండు వైపులా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలు అమర్చడంతో ఆకట్టుకున్నాయి.

డీఎల్‌పీవో కార్యాలయ సామగ్రి చేరవేత: డీఎల్‌పీవో, ఉపాధి పథకం ఏపీడీలను కూడా డీఎల్‌డీవో కార్యాలయంలో పని చేయాలని ఆదేశించారు. దీంతో గుంటూరులోని డీఎల్‌పీవో సిబ్బంది రికార్డులు, రిజిస్టర్లు, బీరువాలు, కుర్చీలు, టేబుళ్లు, ఇతర సామగ్రి వాహనంలో నూతన డీఎల్‌డీవో కార్యాలయానికి తీసుకొచ్చారు. వాటిని ఆయా విభాగాల్లో సర్దారు. కొత్తగా 15 మంది సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. ★ జడ్పీ ప్రాంగణంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఈఈ కార్యాలయాన్ని ఆధునికీకరించి డీఎల్‌డీవో కార్యాలయంగా తీర్చిదిద్దారు. గురువారం నుంచే డీఎల్‌డీవో కార్యాలయంలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు వివరించారు.

శ్రీనివాసబాబుకు ఎస్ఈగా పదోన్నతి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని టౌన్-1 డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరుగా పని చేస్తున్న టి.శ్రీనివాస బాబు ఎస్ఈగా పదోన్నతి పొందారు. ఆయనకు విజయవాడలోని విద్యుత్తు శాఖ కార్యాలయంలో ఓఅండ్ఎం జనరల్ మేనేజర్‌గా పోస్టింగ్ ఇస్తూ.. ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు. టెక్నికల్ ఈఈ నాగేశ్వరరావును టౌన్-1 డివిజన్‌కు ఇన్‌ఛార్జి ఈఈగా నియమించారు.

వివక్షకు తావు లేకుండా అభివృద్ధి పనులు

స్థాయీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రవీంద్ర, చిత్రంలో కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ప్రతి డివిజన్‌లో వివక్షకు తావు లేకుండా అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం స్థాయీ సంఘం అధ్యక్షులు, మేయర్ ఛాంబర్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా డివిజన్‌లకు సంబంధించి ప్రజాప్రతినిధులు, జీఎంసీ అధికారులు ప్రతిపాదించిన 84 అంశాలపై చర్చించి ఆమోదం తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ రవీంద్ర మాట్లాడుతూ డివిజన్లవారీగా తాగునీరు, రహదారులు, డ్రెయిన్లు, పచ్చదనం అభివృద్ధికి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి ఆమోదించామన్నారు. నగరంలో పార్కులు, కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆమోదించామని తెలిపారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, జీఎంసీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తున్నట్లు ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. 27, 28 డివిజన్ల పరిధిలోని డ్రెయిన్ అభివృద్ధి పనులకు ఆమె బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రూ.2 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన డ్రెయిన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో మూడు అడుగుల వెడల్పు, ఏడు అడుగుల లోతుతో నిర్మించిన డ్రెయిన్ పైనుంచి వచ్చే భారీ నీటి ప్రవాహాన్ని తట్టుకోలేకపోవడంతో మళ్లీ అంచనాలు తయారుచేయించి 550 మీటర్ల పొడవునా నిర్మిస్తున్నామన్నారు.

'కోగంటి' శతజయంత్యుత్సవాలు ప్రారంభం

మాట్లాడుతున్న డీఎన్ దీక్షిత్

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవిగా, పండితుడిగా, వక్తగా, గ్రంథకర్తగా కీర్తి పొందిన సారస్వతమూర్తి కోగంటి సీతారామాచార్యుల శతజయంత్యుత్సవాలు బుధవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు చిటిపోతు మస్తానయ్య జ్యోతి వెలిగించి ఉత్సవాలను ప్రారంభించారు. సభలో హిందూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డీఎన్ దీక్షిత్ మాట్లాడుతూ ఎన్నో ప్రముఖ మూల రచనలకు వన్నెలద్ది అనువాద కౌశలంతో అరుదైన సాహిత్యాన్ని భావి తరాలకు అందించారన్నారు. సభకు కోగంటి వీరరాఘవాచార్యులు అధ్యక్షత వహించారు. ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి హనుమత్ వైభవంపై ప్రసంగించారు. కార్యక్రమంలో భారతి ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, నూతలపాటి తిరుపతయ్య, కోగంటి అప్పలాచార్యులు, డాక్టర్ కోగంటి శ్రీరంగ నాయకి తదితరులు పాల్గొన్నారు.

సర్‌ఛార్జి బకాయిల విడుదలకు విజ్ఞప్తి

మంత్రి సత్యప్రసాద్‌తో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌కు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రావాల్సిన సర్‌ఛార్జి బకాయిలు రూ.35.71 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేసినట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆమె మంత్రిని కలిసి మాట్లాడారు. 2022 నుంచి సర్‌ఛార్జి విడుదల చేయలేదన్నారు. గుంటూరు జిల్లాకు రూ.22.34 కోట్లు, పల్నాడు జిల్లాకు రూ.11.19 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.2.18 కోట్లు రావాల్సి ఉందన్నారు. నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటానని మంత్రి సత్యప్రసాద్ హామీ ఇచ్చారని క్రిస్టినా పేర్కొన్నారు.

సన్మండలి అధ్యక్షురాలి కన్నుమూత

సూర్యకాంతం (పాత చిత్రం)

గుంటూరు సాంస్కృతికం: గాయత్రి మహిళా సంగీత సన్మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ వేదుల సూర్యకాంతం(91) మంగళవారం హైదరాబాద్‌లో అనారోగ్య కారణంగా కన్నుమూశారు. గాయత్రి మహిళా సంగీత సన్మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఆమె సంగీత రంగానికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి.విజయ, పి.లలిత, ఎం.వై.శేషురాణి, సంగీతాభిమానులు నివాళులర్పించారు.

దివ్యాంగుల దినోత్సవ ఏర్పాట్లపై అసహనం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ స్టేడియంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అధికారులు చేసిన ఏర్పాట్లపై విభిన్న ప్రతిభావంతులు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిధులు కేటాయించినా.. భోజనాలు సక్రమంగా ఏర్పాటు చేయలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ దుర్గాబాయిని ప్రశ్నించారు. కార్యక్రమాలను స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయడంతో మెట్లు ఎక్కి లోపలకు వెళ్లేవారు ఇబ్బందులు పడ్డారన్నారు. కనీసం ట్రైసైకిల్స్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. దీనికి ఆమె ఆరోగ్యం బాగా లేదని.. కళ్లు తిరుగుతున్నాయని, ఆసుపత్రికి వెళ్లాలంటూ సరిగా సమాధానం చెప్పకుండానే వెళ్లిపోయారని దివ్యాంగులు పేర్కొన్నారు.

6న కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 6న కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షుడు మద్దిరాల మ్యాని తెలిపారు. ఏసీ కళాశాలలో చేస్తున్న ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు వేడుకలు జరుగుతాయన్నారు. క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వాహనం దొంగకు ఏడాది జైలు

పట్టాభిపురం: ద్విచక్ర వాహనం చోరీ కేసులో దొంగకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి శారా దానమ్మ తీర్పు చెప్పారు. విజయవాడకు చెందిన గాజుల రామాంజనేయులు చంద్రమౌళీనగర్‌లోని తన స్నేహితుడి ఇంటి వద్ద ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి సినిమాకు వెళ్లారు. ఆయన తిరిగి వచ్చేసరికే వాహనం చోరీకి గురైంది. మే 7న పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా దేవాపురానికి చెందిన పులి రమేష్ ద్విచక్ర వాహనాన్ని అపహరించినట్లు తేలింది. పోలీసులు దొంగను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా.. శిక్ష విధించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: చెట్ల కొమ్మలు తొలగించడం, లైన్లలో మరమ్మతుల కారణంగా నగరంలో పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈఈ గురవయ్య తెలిపారు. దీని కారణంగా కృష్ణబాబునగర్, ఐస్ కంపెనీ రోడ్డు, జీఎంసీ ఎంప్లాయీస్ కాలనీ, రత్నగిరినగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE CUM MOBILE COURT, AT: GUNTUR
O.S. NO. 509 OF 2024

Between:
Union Bank of India, Brodipet Branch,
Rep. by it's Branch Manager .....Plaintiff
AND
1). Sri Sai Lakshmi Mahila Podupu Sangham, Rep. by it's President Bellapu Ramya Latha, W/o. Pothu Raju & Secretary, Vericherla Annamma, W/o. Ravi Kumar, R/o. Door No. 3-178-104, Anjaneya Colony, Kothapet, Guntur-522001.
2) Bellapu Ramya Latha, W/o. Pothuraju, Aged about 28 Years, R/o. Door No.3-16-64, 2/21 Lane, Brodipet, Guntur-522002.
3). Vericherla Annamma, W/o. Ravi Kumar, Aged about 38 Years, R/o. Door No.5-64-52, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
4). Gaddam Mery Latha, W/o. Rajesh, Aged about 38 Years, R/o. Door No. 1-20-11, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
5). Bandlamudi Mary, W/o. Subba Rao, Aged about 38 Years, R/o. Door No.4-6-226/A/1, 1st Lane, Mutyalareddy Nagar, NTR Colony, Amaravathi Road, Guntur-522007.
6). Patchala Elishamma, W/o. Amruthulu, Aged about 43 Years, R/o. Door No.2-61-65, 2/20 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
7). Pilli Roja Mary, W/o. Loodar Paul, Aged about 38 Years, R/o. Door No.25-14-154, Srinivasa Rao Thota, Guntur, Guntur District-522004.
8). Parre Suvarthamma, W/o. Babu Rao, Aged about 43 Years, R/o. Door No.2-42-44, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522002.
9). Pilli Swathi D/o. Loodhar Paul, Aged about 28 Years, R/o. Door No.4-6-226/A/1, 1st Lane, Mutyalareddy Nagar, NTR Colony, amaravathi Road, Guntur -522007.
10). Karri Devika, W/o. Kotaiah, Aged about 38 Years, R/o. Door No.2-43-34, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District - 522002.
11). Vagolu Raja Lakshmi, W/o. Babu Rao, Aged about 38 Years, R/o. Door No.3-96-22, 2/21 Lane, Brodipet, Guntur, Guntur District-522002. ..... Defendants

పై నెంబరు దావాను వాది, బ్యాంకునకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పైన తెలిపిన కోర్టు వారి నుండి దావా సమనులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమనులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని కోర్టు వారు ది.**04.12.2025** తేదీనకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజున ఉదయం **10.30 ని.లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పైనతెలిపిన కోర్టు వారిచే చట్టప్రకారం మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.04.12.2025
యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా, బ్రాడీపేట బ్రాంచి, గుంటూరు వారి తరపున ఈమని నాగేంద్ర ప్రసాద్, అడ్వకేట్,
ఏ.టి. అగ్రహారం, గుంటూరు.
ఫోన్: 9490542445, 7981901988.

(c) eenadu

భౌగోళిక వర్తింపు.. బందరుకే గుర్తింపు



తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందడంతో పాటు భౌగోళిక గుర్తింపు కూడా పొందిన బందరు లడ్డూ గురించి తెలుసుకోవాలంటే దిల్లీ సుల్తానుల కాలానికి వెళ్లాల్సిందే. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్ సరిహద్దుల్లో ఉండే బుందేల్‌ఖండ్ నుంచి మచిలీపట్నానికి వలస వచ్చిన బొందిలీలు.. బందరు తొక్కుడు లడ్డూ తయారీదారులు. తొలినాళ్లలో స్థానిక బుట్టాయిపేటలో స్థిరపడ్డ రామ్‌సింగ్ అనే వ్యక్తి వీటిని తయారీ చేసి విక్రయించే వారని చెబుతున్నారు. శనగపిండి, నెయ్యి కలిపి బూందీ చేసి, వాటిని రోకలితో దంచి, బెల్లంపాకంలో పోసి తయారు చేసే ఈ లడ్డూకు స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచే ఎంతో పేరు ఉంది. దీని ప్రాధాన్యంను గుర్తించిన వ్యాపారులు ఆ పేరుతో ముంబయి, దిల్లీ, చెన్నై, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేసి మరీ విక్రయాలు చేస్తున్నారు. ఈ లడ్డూ తయారీ కార్మికులకు మంచి డిమాండ్ ఉంది. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు వారిని తీసుకెళ్లి లడ్డూలు తయారు చేయించుకొని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మచిలీపట్నం

142 రోజులు.. 1,652 టీఎంసీలు

కడలిలో కలిసిన వరద నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రస్తుత ఖరీఫ్ సీజనులో కృష్ణా నది నీరు పంటల సాగుకు వినియోగం కన్నా.. సముద్రంలో విలీనం అయినదే ఎక్కువగా ఉంది. జూన్ నుంచి ఇప్పటి వరకు నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు మొత్తం 142 రోజుల పాటు వరద నీరు ప్రవహించింది. ఈ నేపథ్యంలో కృష్ణా నది నుంచి మొత్తం 1,652.09 టీఎంసీలు కడలిలో కలిసిపోయింది. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువ ద్వారా కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు 87.76 టీఎంసీలు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువ నుంచి గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు 58.21 టీఎంసీల నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించారు. ఖరీఫ్ పనులు ఆరంభ తరుణంలో కృష్ణా పరివాహకంలో నీటి ఎద్దడి కారణంగా ఈ సీజనులో పట్టిసీమ నుంచి గోదావరి జలాలు 8.45 టీఎంసీలు తీసుకున్నారు.

కలశజ్యోతుల ఊరేగింపు నేడు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : భవానీ దీక్షల విరమణను పురస్కరించుకొని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో కలశజ్యోతుల ఊరేగింపు సత్యనారాయణపురం శివరామ కృష్ణ క్షేత్రం నుంచి గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుందని ఈవో శీనా నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గంగా, పార్వతీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం అలంకరించిన వాహనంలో ఊరేగింపు నిర్వహిస్తారని చెప్పారు.

7న జూడో జట్ల ఎంపికలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: కంకిపాడులోని ఎలెర్ స్పోర్ట్స్ అకాడమీలో ఈ నెల 7వ తేదీన ఎన్టీఆర్, కృష్ణా జిల్లా క్యాడెట్, జూనియర్ బాలబాలికల జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా జూడో సంఘం కార్యదర్శి ఎన్.పవన్ సందీప్, కృష్ణా జిల్లా జూడో సంఘం కార్యదర్శి వెంకట్ నామిశెట్టి తెలిపారు. వివరాలకు 83338 23118, 73862 25278 నంబర్లను సంప్రదించాలన్నారు.

కళల భారతం.. కమనీయ భరితం..

పాల్గొన్న రాష్ట్రాలు: 22
పోటీల్లో రకాలు: 18
హాజరైన విద్యార్థులు 1800 మంది

ఈనాడు–అమరావతి, న్యూస్‌టుడే–తాడేపల్లి

సంస్కృతి పరిఢవిల్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది... జానపదం ఝల్లుమనగా. . గిరిపుత్రుల జీవన వైవిధ్యం గుండెను తాకింది. దేశభక్తిని ప్రేరేపించే నృత్యాలు ఓ వైపు.. దైవభక్తితో ఉత్తేజపరిచే ప్రదర్శనలు మరోవైపు.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల నుంచి వచ్చిన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలల విద్యార్థులు వారి ప్రాంత వేషధారణలతో సందడి వాతావరణం నెలకొంది. ఇందుకు అమరావతిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణం వేదికగా నిలిచింది. ఇక్కడ బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆరో జాతీయ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలు (ఉద్భవ్-2025) ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమాలను కేంద్ర మంత్రి జువల్ ఓరమ్, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు.

కినారి నృత్యం

హిమాచల్‌ప్రదేశ్ సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైనది కినారి నృత్యం. దీన్నే కిన్నౌరీ నాటి అని కూడా పిలుస్తారు. పంట కోతలు, పండగలు, నూతన సంవత్సర వేడుకల్లో అక్కడి గిరిజనులు ఆడిపాడే నృత్యమిది. నెమ్మదిగా.. లయబద్ధమైన కదలికలతో నాట్యం చేస్తారు. ఒకప్పుడిది పురుషులకే పరిమితమయ్యేది. ఇప్పుడు మహిళలు కూడా ఆడిపాడుతున్నారు.

కేఎల్‌యూ వేదికగా ఘనంగా ప్రారంభమైన ఉద్భవ్-2025 వేడుకలు

థారు తెగ హోలీ

ఉత్తరప్రదేశ్‌లోని నేపాల్ సరిహద్దు ప్రాంతాలతోపాటు ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో నివసించే థారు తెగ నెలరోజులపాటు హోలీ వేడుకలు చేస్తారు. వీటిని వారు జండీ హోలీ అని పిలుస్తారు. ఈ నృత్యం హోలీకి ఎనిమిది రోజుల ముందు మొదలై.. హోలీ రోజున పతాకస్థాయికి చేరుకుంటుంది.

గఢ్వాలి భంగిమ

ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతానికి చెందిన నృత్యమిది. పండగలు, వివాహాలు, సామాజిక సమావేశాల్లో ప్రదర్శిస్తుంటారు. ఇందులో చోలియా అనే యుద్ధనృత్యం కూడా ఉంది. పురుషులు ఆయుధాలతో దీన్ని ప్రదర్శిస్తారు.

పోనుంగ్ భళా..

అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఆది తెగ ప్రజలు ప్రదర్శించే నృత్యమిది. పంట కోత కాలానికి ముందు జరిగే సోలుంగ్ పండగ సందర్భంగా మంచి దిగుబడులు రావాలని, సమాజం బాగుండాలని కోరుకుంటూ నృత్యం చేస్తారు. యువతులు, వివాహితలు ఒకరి భుజంపై ఒకరు చేతులు వేసుకుని వలయాకారంలో తిరుగుతూ చేస్తారు. దీనికి నాయకత్వం వహించే వ్యక్తిని మిరి అని పిలుస్తారు. ఇతను కత్తిలాంటి వాయిద్యపరికరం పట్టుకుని కదిలిస్తూ లయబద్ధంగా శబ్దం చేస్తాడు.

నిధులు మెక్కేశారు.. నివేదిక తొక్కేశారు..

- వైకాపా హయాంలో పంచాయతీల్లో భారీ అక్రమాలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కాలయాపన

ఈనాడు, అమరావతి

పల్లె ప్రగతికి వైకాపా పాతరేసింది. నిధులు తెచ్చింది లేకున్నా ఉన్న నిధులను స్థానిక నాయకులు, అధికారులు కుమ్మక్కై స్వాహా చేశారు. కూటమి వచ్చాక పంచాయతీలపై విచారణ చేపట్టినా ఫలితం లేదు. కాలం గడిచిపోతున్నా విచారణలు పూర్తి కావు. నివేదికలు వచ్చినా బాధ్యులపై చర్యలు, స్వాహా చేసిన సొమ్ము తిరిగి రాబట్టడంలో వైఫల్యాలు వెక్కిరిస్తున్నాయి.

పెనుగంచిప్రోలులో అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు (పాతచిత్రం)

☛ **జగ్గయ్యపేట మండలం** ముక్త్యేశ్వరపురంలో వైకాపా పాలనలో రూ.6కోట్లు దోచేశారు. పనులు చేయకుండానే చేసినట్లు బిల్లులు చేసుకున్నారు. సర్పంచి భర్త, కార్యదర్శి బాధ్యులని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జులైలో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టినా నివేదిక ఊసే లేదు. ఉపముఖ్యమంత్రి చెప్పినా లెక్కలేదు.

☛ **కోడూరు పంచాయతీలో** వైకాపా పాలనలో చేయని పనులకు బిల్లులు పెట్టినట్లు, దాదాపు రూ.34లక్షల వరకు దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ పూర్తి చేసినట్లు చెబుతున్నా నివేదిక వెలుగు చూడడం లేదు.

☛ **గన్నవరం పంచాయతీలో** వైకాపా సమయంలో కుంభకోణం జరిగింది. పారిశుద్ధ్య పనుల్లో యంత్రాల వినియోగం, ఇంటి పన్నుల సొమ్ము జమ చేయకపోవడం.. వంటి విషయాల్లో రూ.1.5కోట్లు స్వాహా చేశారు. విచారణ నివేదిక వచ్చినా స్వాహా చేసిన సొమ్ము మాత్రం ఏళ్లు గడుస్తున్నా రికవరీ చేయలేదు.

☛ **పెనుగంచిప్రోలు పంచాయతీలో** చేసిన పనులకు కొత్తగా బిల్లులు చేసుకోవడం, పారిశుద్ధ్య కార్మికులను హరితరాయబారులుగా చూపి సర్పంచి, కార్యదర్శి రూ.కోటికి పైగా దోచుకున్నారని పంచాయతీ వార్డు సభ్యుడే ఫిర్యాదు చేశారు. నివేదిక ఇవ్వడానికి తాత్సారం చేస్తున్నారు. విచారణ ఆలస్యం చేయించి ఫైళ్లలో లోపాలు సరి చేసుకుంటున్నారని తాజాగా స్పందనలో మరోసారి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సైతం వారం రోజుల్లో విచారణ కొలిక్కి తేవాలని డీపీవోకి చెప్పారు. ఇప్పటికీ పురోగతి లేదు.

ప్రభుత్వం మారినా పట్టదా..

పంచాయతీలకు వచ్చే కాస్తో కూస్తో ఆదాయాన్ని సైతం వైకాపా హయాంలో స్వాహా చేశారు. అప్పుడు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ప్రభుత్వం మారాక చర్యలు తీసుకుంటారని..దోచేసిన సొమ్ము తిరిగి కట్టిస్తారనుకున్నవారికి నిరాశే మిగులుతోంది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగితే కానీ విచారణ పట్టాలెక్కడం లేదు. ఉన్నతాధికారుల నుంచి విచారణ అధికారుల వరకు నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతోంది. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు విచారణల గురించి సదరు జిల్లా అధికారిణికి ఫిర్యాదుదారులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం స్పందించడం లేదు. దీంతో కార్యాలయానికి వెళ్లినా కలవడం గగనమే. ★ కృష్ణా, ఎన్టీఆర్ కలెక్టర్లు బాలాజీ, లక్ష్మీశ మాట్లాడుతూ.. వేగంగా విచారణలు పూర్తి చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైకాపా పాలన పోయినా.. ఇంకా పాత వాసన వదల్లేదు

కృష్ణా జిల్లాలో 'వైఎస్సార్ ఆర్‌బీకే' పేరుతో రసీదులు

కంకిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా వైకాపా వాసన పోలేదని.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జారీ చేస్తున్న రసీదులు స్పష్టం చేస్తున్నాయి. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల(ఆర్‌బీకే) పేరును ఏడాది కిందట 'రైతు సేవా కేంద్రాలు(ఆర్ఎస్‌కే)'గా అధికారికంగా మార్చిన విషయం తెలిసిందే. కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ఇంకా పాత పేరుతోనే ధాన్యంలో తేమ శాతాన్ని సూచించే రసీదులు జారీ అవుతున్నాయి. గతేడాది ఖరీఫ్, రబీలోనే పలువురు రైతులు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాఫ్ట్‌వేర్ ఇంకా అప్‌డేట్ కాలేదని.. వచ్చే ఖరీఫ్‌నకు మారుతుందని సమాధానమిచ్చారు. గత నెల రోజులుగా కృష్ణా జిల్లావ్యాప్తంగా పాత పేరుతోనే రసీదులు జారీ అవుతుండటంతో రైతులు మరోసారి అధికారులకు తెలిపారు. దీంతో 'రసీదులు ఇవ్వవద్దని.. అవసరమైతే స్క్రీన్‌షాట్'ను సంబంధిత రైతులకు వాట్సప్ చేయాలని ఆర్ఎస్‌కే సిబ్బందిని జిల్లా అధికారులు మౌఖికంగా ఆదేశించినట్లు తెలిసింది.



Dr. Y.S.R. RBK
GOVT. OF A.P.
M. No.:
Date : 03/12/25
Time : 17:07:06
Comm. : PADDY (SHORT)
Moist.: 24.3 %
Temp. : 24.2 deg.C
Depos.:

కోలవెన్ను ఆర్ఎస్‌కేలో జారీ చేసిన రసీదు

5 నుంచి ఫల, పుష్ప ప్రదర్శన

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహించనున్నట్లు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు సూరపనేని ఉషారాణి అన్నారు. ప్రదర్శన జరిగే చోట బుధవారం కార్యక్రమ గోడప్రతులు ఆవిష్కరించారు.

కుండీలో మొక్క.. నిచ్చెనలా ఎంచక్కా



హనుమాన్‌జంక్షన్‌కు చెందిన కడియాల సాంబశివరావు, శిరీషా దంపతులకు మొక్కల పెంపకమంటే ఆసక్తి. ఈ క్రమంలోనే తమ ఇంటి ఆవరణలోనూ, భవనంపైనా అనేక రకాల మొక్కలు పెంచుతున్నారు. ఎనిమిదేళ్ల క్రితం స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ నర్సరీ ప్రారంభానికి వెళ్లిన వీరు క్రోటన్ జాతి మొక్కగా భావించి ఒకదాన్ని కొనుగోలు చేశారు. ఆ మొక్కను ఇంటికి తీసుకొచ్చి చిన్నపాటి కుండీలో నాటారు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా అదే కుండీలో ఈ మొక్క బాగా పెరుగుతూ ఇప్పుడు దాదాపు 15 అడుగుల ఎత్తు ఎదిగింది. చూపరుల్ని ఆకట్టుకునే విధంగా పెరిగిన ఈ మొక్క యూఫోర్బియా జాతికి చెందినదని, దీన్ని 'ఆఫ్రికన్ మిల్క్' అంటారని మండల ఉద్యానాధికారి జోసెఫ్ సుందరం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. కొన్ని మొక్కలు ఇలా అసాధారణ ఎత్తుకు పెరుగుతాయని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

పిక్కలు పీకేస్తున్నాయ్..!

జిల్లాలో ఇప్పటికే పదివేలకు పైగా కేసుల నమోదు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

జిల్లాలో వీధి కుక్కలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గుంపులుగా తిరుగుతుండటంతో చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. రోజుకు సగటున 30 మందిపైగా వాటి బారిన పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా రేబిస్ వ్యాధి ప్రతి తొమ్మిది నిమిషాలకు ఒకరిని బలిగొంటోందని ఇటీవల డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది. మూడోవంతు మరణాలు భారత్‌లోనే నమోదవుతున్నాయని స్పష్టం చేసింది. కుక్కలకు సామూహికంగా వ్యాక్సినేషన్, పీఈపీ (పోస్ట్ ఎక్స్‌పోజర్ ప్రొఫైలాక్సిస్) చేయిస్తేనే రేబిస్ సంక్రమణకు అడ్డుకట్ట పడుతుంది. వీధి శునకాలను షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా.. జిల్లాలో ఇలాంటి చర్యలేవీ కనిపించట్లేదు. కుని శస్త్రచికిత్సలు చేయించడమే మానేశారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోనే 5వేలకు పైగా వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. ఏడాదికిపైగా వీటికి శస్త్ర చికిత్సలు చేయించకపోవడంతో సంతతి మరింత పెరిగింది.

❖ మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో ఈ ఏడాది ఇప్పటి వరకు సుమారు 3000 కేసులు నమోదవగా అందులో 400 మందికి పైగా ఐదేళ్ల లోపు చిన్నారులే.

❖ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటికే సుమారు 10వేల కేసులు నమోదయ్యాయి.

గుడివాడ మండలం రామనపూడి గ్రామానికి చెందిన ఆరేళ్ల మోక్షిత ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా మీదకు వచ్చాయి. ఓ కుక్క పాప ఎడమ తొడను గట్టిగా పట్టుకుని వదల్లేదు.. సమీపంలోని వారు దాన్ని కొట్టినా ఎంతసేపటికీ వదల్లేదు. చిన్నారికి పెద్ద గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇలాంటి ఘటనలు రోజూ జరుగుతూనే ఉన్నా జిల్లా యంత్రాంగం మేలుకోవట్లేదు.

జాగ్రత్తలు తప్పనిసరి

★ కుక్క కరిచాక గాయాన్ని సబ్బుతో కుళాయి, పారే నీళ్లలో 10 నిమిషాల పాటు శుభ్రం చేయాలి. రక్తం రాకుండా వస్త్రం కట్టాలి. కుక్క పిచ్చిదైనా కాకపోయినా.. గాయం చిన్నదైనా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ★ యాంటీ రేబిస్ టీకా వేయించుకోవాలి. ★ మద్యం అలవాటు ఉంటే కొంతకాలం ఆపేయాలి. రోగనిరోధక శక్తి పెంచే సమతుల ఆహారం తీసుకోవాలి. ★ వైద్యుల సూచన మేరకు నాలుగు డోసుల టీకా వేయించుకోవాలి. 14 రోజుల పాటు మందులు వాడాలి. ★ జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో యాంటీ రేబిస్ టీకా, యాంటీ బయాటిక్స్ అందుబాటులో ఉన్నాయని డీఎంహెచ్‌వో యుగంధర్ తెలిపారు.

ఉచితంగా టీకాలు

వీధి కుక్కల సంతతి నిరోధానికి నగర, పురపాలక సంస్థలు, పంచాయతీలే చర్యలు తీసుకోవాలి. వాటిని పట్టుకొని ఏబీసీ, ఏఆర్‌వీ టీకాలు వేయించడంతో పాటు శస్త్రచికిత్సలు చేయించాలి. పెంపుడు శునకాలకు రేబిస్ నిరోధక టీకాలు ఉచితంగా వేస్తున్నాం.

-సీహెచ్ నరసింహులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

రూ.50 కోట్ల విలువైన భూమి విక్రయానికి యత్నం

- ఫోర్జరీ సంతకాలు, నకిలీ అగ్రిమెంట్ల సృష్టి
- బేరం పెట్టిన భూమిలో ఓ ఎమ్మెల్యేకు చెందిన ప్లాట్.?

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం చినకాకానిలో రూ.50 కోట్ల విలువైన భూమిని ఫోర్జరీ సంతకాలు, వంద రూపాయల స్టాంప్ పేపర్లపై ఫోర్జరీ సంతకాలతో నకిలీ అగ్రిమెంట్ పత్రాలను సృష్టించి విక్రయానికి ప్రయత్నించిన వ్యక్తిని మంగళగిరి గ్రామీణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం.. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన రౌడీషీటర్ షేక్ జలీల్ చినకాకానిలోని 12 మంది రైతులకు చెందిన 10.25 ఎకరాలు భూమిని విక్రయించేందుకు కొంత మంది వ్యక్తులతో రూ.14 కోట్లకు ఒప్పందం చేసుకున్నాడు. రూ.70లక్షల వరకు అడ్వాన్స్ తీసుకున్నాడు. ఇందులో రైతుల వద్ద భూములను కొనుగోలు చేసినట్లు ఆరుగురు రైతులకు చెందిన భూములకు సంబంధించి వారి సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ అగ్రిమెంట్లు తయారు చేశారు. మరో ఆరుగురు రైతులకు చెందిన అగ్రిమెంట్లపై సంతకాలు లేవు. నాలుగు రోజుల కిందట విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి భూమిని చదును చేస్తుండగా గమనించిన రైతులు అడ్డుకున్నారు. జలీల్ అనే వ్యక్తి వద్ద భూములు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నానని, కొలతలు వేసేందుకు భూమి చదును చేస్తున్నట్లు ఆయన చెప్పడంతో నిర్ఘాంతపోయిన రైతులు.. తమ భూములను ఎవరికీ అమ్మలేదని స్పష్టం చేశారు. దీంతో ఇరువురి మధ్య వివాదం చోటు చేసుకుంది. జరిగిన ఘటనపై రైతులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఇందులో రైతు సంఘం నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అంకినీడు ప్రసాద్, సాంబశివరావు, శివన్నారాయణ, నరసింహారావులకు చెందిన సంతకాలను ఫోర్జరీ చేసినట్లు ఉంది. మిగిలిన ఆరుగురికి చెందిన పత్రాలపై సంతకాలు లేనట్లు గుర్తించారు. ఇందులో జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యేకు 45 సెంట్ల భూమి ఉన్నట్లు తెలిసింది. 2012లో ఇక్కడ సదరు భూమిని ఆయన కొనుగోలు చేసినట్లు సమాచారం. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని జలీల్‌ను పెదవడ్లపూడిలో బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట్ తెలిపారు. నిందితుడికి మంగళగిరి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. మంగళగిరి, గుడివాడ, నల్లపాడు తదితర చోట్ల అతడిపై కేసులు ఉన్నాయని పేర్కొన్నారు.

నిందతో నిండు ప్రాణం బలి

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు శివారు ప్రాంతానికి చెందిన విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 10వ తరగతి చదువుతున్న బాలుడు మంగళవారం రాత్రి వీధిలోకి వచ్చిన కుక్కను తోలే క్రమంలో తమ ఇంట్లోకి వచ్చాడని.. అనంతరం ఇంట్లోని రూ.1500 కనిపించడం లేదని ఎదురింటి యజమాని ఆరోపించాడు. బాలుడి తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. దీంతో మనస్తాపం చెందిన బాలుడు తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పామర్రు ఎస్సై రాజేంద్రప్రసాద్ తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. మృతదేహాన్ని గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం పూర్తిచేయించి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. కొడుకు మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

నిధుల దుర్వినియోగంపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 2022లో 69 బిల్లుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా సాధారణ నిధులు రూ.54.97 లక్షలు విడుదల చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు బాధ్యులైన అప్పటి 19 మంది అధికారులపై చర్యలు తీసుకోనున్నారు. వారు వీరే. . ☛ మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్ (రిటైర్డ్), ☛ అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు (ప్రస్తుత మండపేట మున్సిపల్ కమిషనర్), ☛ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శేఖర్ (ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు విశాఖపట్నం), ☛డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కరుణాకర్ (ప్రస్తుత విజయవాడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు), పీఆర్‌సీ ప్రవీణ్‌కుమార్ (ప్రస్తుతం మచిలీపట్నం), ☛ టీవీ రాజు (విశ్రాంత ఉద్యోగి), ☛ ఎండీ ఎస్ఎస్ రత్న అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్(ప్రస్తుత కృష్ణా వర్సిటీ ఆర్థిక అధికారి), ☛ అసిస్టెంట్ ఇంజినీర్లు పి.జ్వాల దీప్తి, తేజస్వి, (ప్రస్తుత అసిస్టెంట్ ఇంజినీర్లు మచిలీపట్నం), ప్రభాకర్ (రిటైర్డ్), ☛ గుడివాడ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎల్ఎస్ అప్పారావు, డి.ఆదినారాయణ (ప్రస్తుత పెద్దాపురం శానిటరీ ఇన్‌స్పెక్టర్), ☛ ఎ.రాంబాబు (ప్రస్తుత చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్), ☛ బీపీకేవీఎన్ సుబ్రహ్మణ్యం(ప్రస్తుత హెల్త్‌అసిస్టెంట్ తాడిగడప), హెల్త్ అసిస్టెంట్, ఆర్.నరేశ్, ☛ టౌన్‌ప్లానర్ పి.నాగేంద్ర (రిటైర్డ్), ☛ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వై.రామ్‌బాబు (ప్రస్తుత విజయవాడ అసిస్టెంట్ సిటీ ప్లానర్), ☛ సీనియర్ అసిస్టెంట్ కె.చెన్నకేశవరావు (ప్రస్తుత సీనియర్ అసిస్టెంట్ ఉయ్యూరు), ☛ సీనియర్ అకౌంటెంట్ ఆర్.జోలి.

నకిలీ మద్యం కేసులో.. సిద్ధమవుతున్న ప్రాథమిక ఛార్జిషీట్

ఈనాడు, అమరావతి

ఇందులోనే జోగి సోదరుల పాత్ర, కుట్రపై ప్రస్తావన



ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు కసరత్తు చేస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్ష పడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు.

దొరికిన ఆధారాలు..

మాజీ మంత్రి జోగి రమేష్, అతని సోదరుడు రాము పాత్ర గురించి ఇప్పటికే ఎక్సైజ్ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. సెప్టెంబరు 23న జనార్దనరావు ఆఫ్రికా వెళ్లే ముందు జోగి రమేష్‌ను అతని ఇంట్లో కలిసినట్లు ఆధారాలు లభించాయి. జనార్దనరావు చెప్పిన సమయానికి.. జోగిరమేష్ ఇంటి సమీపంలో తిరిగినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. అద్దేపల్లి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను తీసుకుని ప్రతి లావాదేవీని పరిశీలించారు. జోగి సోదరులకు మూడేళ్లలో విడతలవారీగా రూ.70లక్షలు ఇచ్చినట్లు విచారణలో వెల్లడించారు. వీటికి సంబంధించి కీలక ఆధారాలు దొరికినట్లు తెలిసింది. 2022లో అక్టోబరు 25న జనార్దనరావు యూపీఐ ఖాతా నుంచి జోగి రాముకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. ఇటీవల కాలంలో జోగి రాము, జనార్దనరావు మధ్య 18 ఫోన్ కాల్స్ ఉన్నట్లు బయటపడింది. జోగి సోదరుల పాత్ర, కుట్రలో వీరి ప్రమేయంపై తొలి ఛార్జిషీట్‌లో పొందుపర్చనున్నారు.

ఫోరెన్సిక్ విశ్లేషణలో..

ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకా స్క్రీన్‌షాట్లు, పలు ఫొటోలు బయటపడ్డాయి. తిరుమలశెట్టి శ్రీనివాసరావు నుంచి తలారి రంగయ్యకు వెళ్లిన వాట్సాప్ ఛాట్స్‌లో లేబుళ్లకు సంబంధించి ఫొటోలు ఉన్నాయి. రవి, అల్లాభక్ష్, చెక్కా సతీష్ మధ్య జరిగిన వాట్సాప్ ఛాట్స్‌లో ఆధారాలు వెలికి తీశారు. జనార్దనరావు, మనోజ్, ధారబోయిన ప్రసాద్‌ల మధ్య మూతల సరఫరా కోసం సాగిన బేరసారాలు, లావాదేవీలు, చెల్లింపుల వివరాలు ఉన్నాయి. వీటన్నింటితో రెండు, మూడు రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు.

(c) eenadu

గృహాల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత

ప్రతిఘటించిన 42 ప్లాట్ల యజమానులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: జోజి నగర్‌లోని 42 ప్లాట్లను ఖాళీ చేయించేందుకు లక్ష్మీ రామ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు భారీ పోలీసు బందోబస్తు నడుమ పొక్లెయిన్లు తీసుకు రావడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యి, బ్యాంకుల్లో రుణాలు తీసుకుని చెల్లిస్తున్న పేదల గృహాలను కూల్చుతున్నారని వ్యతిరేకిస్తూ ప్లాట్ల యజమానులు, కుటుంబ సభ్యులు సితార సెంటర్ సమీపంలోని బైపాస్ రోడ్డుపై నిరసన తెలిపారు. ఒక యువకుడు పెట్రోల్ మీద పోసుకుని ఆత్మహత్యాయత్నానికి దిగడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఏసీపీ దుర్గారావు, భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు బాధిత కుటుంబాలను అక్కడి నుంచి పంపించి ట్రాఫిక్‌ను సుగమం చేశారు.

కూల్చివేసిన భవనం

యజమానులు నిరసన వ్యక్తం చేయడంతో నిలిచిన ట్రాఫిక్

పెట్రోల్ పోసుకొంటున్న యువకుడిని అడ్డుకుంటున్న స్థానికులు

అసలు జరిగినది ఇది

ఇరవై ఏళ్ల కిందట ప్లాట్ల యజమాని మజీద్ లక్ష్మీరామ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు అగ్రిమెంట్ రాశారు. వారు రిజిస్ట్రేషను చేయించుకోక పోవడంతో తర్వాత వాటిని 42 మందికి విక్రయించి రిజిస్ట్రేషను చేశారు. దీనిపై సొసైటీ సభ్యులు పదేళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రెండు నెలల కిందట సొసైటీకి అనుకూలంగా ఆర్డర్ ఇవ్వడంతో పోలీసు బందోబస్తు మధ్య 42 ఇళ్లను కూల్చేందుకు రాగా స్థానిక రాజకీయ నాయకులు అడ్డుపడి నెల సమయం అడిగారు. తర్వాత వారు ఈ విషయంపై మరి కొంత సమయం కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు పోలీసుల సహకారంతో కోర్టు ఉత్తర్వులు అమలు చేసేందుకు బుధవారం వచ్చి 16 ఇళ్లను కూల్చేశారు. అయితే సాయంత్రానికి ఈ నెల 31 వరకు ఇళ్ల తొలగింపు ప్రక్రియను నిలిపివేయాలని సుప్రీం కోర్టు నుంచి ఆర్డర్ వచ్చింది.

చేదెక్కుతున్న చెరకు

- ఏటా సాగుకు దూరమవుతున్న రైతులు
- ఈ సీజన్‌లో కేవలం 8 వేల ఎకరాల్లోనే..

కేసీపీలో నేడు క్రషింగ్ ప్రారంభం

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారంలో 2025-26 క్రషింగ్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ప్రస్తుత సీజన్‌లో రైతులకు చెరకు ధర టన్ను రూ.3,690గా (రూ.400 బోనస్‌తో) యాజమాన్యం ప్రకటించింది. కేసీపీ కర్మాగారానికి గుంటూరు, ఉమ్మడి కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైతులు చెరకు అందించే అనుకూలతున్నాయి. అయినా ఈ ఏడాది కూడా చెరకు సాగు ఆశాజనకంగా లేదు.

వరి, స్వల్పకాలిక పంటల వైపే దృష్టి..

చెరకు సాగు దీర్ఘకాల పంటగా ఉన్నందున, రైతులు స్వల్పకాలిక పంటల వైపు దృష్టి మళ్లిస్తున్నారు. దీనికితోడు సాగులో చేపట్టిన యాంత్రీకరణ ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేదు. ఒకానొక సమయంలో కేసీపీ కర్మాగారం పరిధిలో 25 వేల మంది రైతులు 35 వేల ఎకరాల్లో చెరకు పండించారు. అప్పుడు కర్మాగారంలో 12 లక్షల టన్నుల చెరకు గానుగాడింది. ప్రస్తుతం 230 గ్రామాల్లో 2,898 మంది రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు.

నాలుగు లక్షల టన్నుల లక్ష్యం

రాష్ట్రంలో ఇప్పటికే పలు కర్మాగారాలు మూతపడ్డాయి. ప్రస్తుత సీజన్‌లో చిట్టూరు, ఉయ్యూరు, శ్రీకాకుళంలోని కర్మాగారాల్లోనే చెరకు గానుగాడుతోంది. ఆంధ్రా షుగర్స్(తాడువాయి)లో క్రషింగ్ నిలిపివేయడంతో ఈ సీజన్‌లో అక్కడి నుంచి 60 వేల టన్నుల చెరకు ఉయ్యూరు కేసీపీకి రానుంది. వచ్చే సీజన్‌కు లక్ష టన్నులు రప్పించాలనే ప్రయత్నం జరుగుతోంది. మొత్తంగా కేసీపీ పరిధిలోనే సాగు విస్తీర్ణాన్ని పెంచి కనీసం నాలుగు లక్షల టన్నులు చెరకు గానుగాడే లక్ష్యంతో యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది.

ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం	8167 (ఎకరాలు)
గానుగ ఆడే అంచనా	3.10 లక్షల టన్నులు
సరాసరి దిగుబడి	36 టన్నులు (ఎకరాకు)
పంచదార శాతం	8.50%
వచ్చే సీజన్ విస్తీర్ణం సుమారు	11,500 (ఎకరాలు)
గానుగ లక్ష్యం	4 లక్షల టన్నులు

ఉయ్యూరులోని కేసీపీ చక్కెర కర్మాగారం

సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు

- వై.సీతారామదాస్, కేసీపీ యూనిట్ హెడ్



రైతులకు అండగా ఉంటూ సాగు విస్తీర్ణం పెరిగేలా కేసీపీ యాజమాన్యం దృష్టి కేంద్రీకరించింది. సాగులో యాంత్రీకరణ పద్ధతులు పాటించేందుకు ప్రోత్సాహం అందిస్తోంది. పది ఎకరాలకు తక్కువ విస్తీర్ణం ఉన్న పంటను కూడా యంత్రాల ద్వారా నరికేందుకు ప్రయత్నిస్తున్నాం. దీంతో రైతులకు ప్రయోజనం ఉంటుంది.

డిమాండ్ ఆధారిత పంటల సాగుతో లాభాలు

గుండుపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: డిమాండ్ ఆధారిత పంటలు పండించి రైతులు లాభాలు గడించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మండలం గుండుపాలెంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మాట్లాడుతూ శాస్త్రవేత్తల సూచనల మేరకు రైతులు పంటలు సాగుచేయాలన్నారు. ఎరువుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. రహదారులు వేసే బాధ్యతను తాను తీసుకుంటానని, వాటిపై దమ్ము ట్రాక్టర్లు తిప్పకుండా గ్రామస్థులు కట్టడి చేయాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టును పుష్కరాలకు ముందే పూర్తి చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. తొలుత మంత్రి ఎన్టీఆర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, తెదేపా సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, నాయకులు కాగిత వెంకటేశ్వరరావు, తూమాటి బసవశంకరరావు, వెంకయ్య, లంకే నారాయణప్రసాద్, తలారి సోమశేఖర్, వీరమాచనేని నరసింహారావు, వ్యవసాయ శాఖ జేడీ పద్మావతి, వ్యవసాయ శాస్త్రవేత్త నాగేంద్రరావు, ఏవో రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

బ్రహ్మయ్య, వెంకట కృష్ణారావుల అనుబంధం ఎంతో గొప్పది

ఘంటసాల, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గొట్టిపాటి బ్రహ్మయ్య 127వ జయంతి, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతిలను పురస్కరించుకొని ఘంటసాల విశ్వేశ్వరస్వామి కల్యాణ మండపంలో వారి చిత్రపటాలకు బుధవారం పలువురు నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మయ్య, వెంకట కృష్ణారావుల అనుబంధం ఎంతో గొప్పదని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ పిలుపునందుకుని సైమన్ గోబ్యాక్ నినాదంతో ఘంటసాలలో చట్ట ఉల్లంఘన ఉద్యమాన్ని నిర్వహించడంలో రైతుపెద్ద గొట్టిపాటి బ్రహ్మయ్య కీలకపాత్ర వహించారన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రైతు ఉద్యమాల్లో, జమిందారీ రద్దు ఉద్యమంలో బ్రహ్మయ్య ప్రధాన పాత్రను వహించారని పేర్కొన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ బ్రహ్మయ్య, వెంకటకృష్ణారావు గురుశిష్యులుగా సమాజానికి అనేక సేవలు, త్యాగాలు చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బ్రహ్మయ్య మనవడు గొట్టిపాటి జవహర్-నీరజ దంపతులను, మునిమనవడు కొండపల్లి భానుప్రసాద్-కల్యాణి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య బృందం 202 మంది రోగులకు ఉచిత వైద్యసేవలు అందజేశారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన కనకదుర్గ భక్తసమాజానికి ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ చిన్నా ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. కూటమి నాయకులు రాజా, చౌదరిబాబు, వెంకటరామకృష్ణ, కనకదుర్గ, భానుప్రకాష్, వరప్రసాద్, శ్రీనివాసరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మయ్య, వెంకటకృష్ణారావు చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, తదితరులు

'పెంచలయ్య హత్యపై ప్రభుత్వ స్పందన సరిగా లేదు'

రాఘవయ్యపార్కు కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో గంజాయి ముఠా ఆగడాలు.. పెంచలయ్య హత్యోదంతంపై ప్రభుత్వ స్పందన సరిగా లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. నెల్లూరు ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రులు స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. కందుకూరులో రాజకీయ హత్య జరిగితే భారీ పరిహారం ప్రకటించిన ముఖ్యమంత్రి.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తి హత్యకు గురైతే కనీస సాయం చేయలేరా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే పెంచలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. గంజాయి మాఫియాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలో చేరుతున్నాయని ఆరోపించారు. తెదేపా, వైకాపాలు స్పందించి తమ తమ పార్టీల్లో ఉన్న గంజాయి వ్యాపారులు, సరఫరాదారులను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పది వైద్య కళాశాలల టైటిల్ బోర్డు మాత్రమే ప్రభుత్వం చేతిలో ఉంటుందని, పెత్తనం ప్రైవేటు కంపెనీల వద్ద ఉంటుందని చెప్పారు. జీవో 847, 107, 108 లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఫుట్‌బాల్ విజేత వీఆర్ సిద్ధార్థ

సిద్ధార్థ కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

మైలవరం, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ పరిధిలోని అంతర కళాశాలల సెంట్రల్ జోన్ ఫుట్‌బాల్ పోటీలు స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బుధవారం తుది పోటీలు నిర్వహించగా, కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కళాశాల గౌరవ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు బహుమతులు అందజేశారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 144, 153, 164 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

12న జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి సైన్సు ప్రదర్శన ఈ నెల 12న ఉంటుందని జిల్లా సైన్సు అధికారి జాకీర్ అహ్మద్ తెలిపారు. పాఠశాల స్థాయిలో ఈ నెల 8న, మండల స్థాయిలో 10న ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ, ఉమ్మడి కృష్ణా జిల్లా
ల్యాబ్ అటెండెంట్ (LAB ATTENDANT) పోస్టుల
నియామక ప్రకటన సవరణ:- తేది 03-12-2025
ఈనాడు పత్రికా ప్రకటన ప్రచురించిన మొత్తము ఖాళీలు: 6 (పొరుగు సేవల క్రింద మెరిట్ ప్రాతిపదికన)

OC		BC-B		BC-E		SC		ST	
G	W	G	W	G	W	G	W	G	W
0	1	1	0	0	1	1	1	1	0

సంయుక్త సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, ఉమ్మడి కృష్ణా
సం/- శ్రీ D.K.బాలాజీ I.A.S., కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేటు, ఉమ్మడి కృష్ణా జిల్లా

మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

పటమట, న్యూస్‌టుడే: పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులకు విజయవాడ జిల్లా కోర్టు రిమాండ్ పొడిగించింది. బుధవారం వర్చువల్ విధానంలో విజయవాడ కోర్టులో వారిని పోలీసులు హాజరుపర్చారు. విచారణ అనంతరం వారి రిమాండ్‌ను డిసెంబర్ 16 వరకు పొడిగించారు. ప్రస్తుతానికి వీరు నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

ముసిరిన చీకటి..



విజయవాడ-గుంటూరు నగరాలను కలిపే ఎంతో కీలకమైన వారధి ఇది. దీనిపై రాత్రిపూట సగానికి పైగా వీధి దీపాలు వెలగడం లేదు. వెలగని దీపాలను తక్షణమే బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

- ఈనాడు, అమరావతి

అమ్మ దర్శనం అపురూపం

వినాయకుడి గుడి నుంచి బ్రాహ్మణ వీధి వరకు క్యూలైన్లు

మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా నిర్మాణంలో షెడ్డు

భవానీ దీక్షల విరమణ కోసం ఇంద్రకీలాద్రిపైన ఘాట్ రోడ్డులోను, కొండ కింద క్యూలైన్ల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. క్యూలైన్లలో వెళ్లే వారికి వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా పైన టార్పాన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా పెద్ద ఎత్తున భవానీలు వచ్చినప్పుడు వారిని విడతల వారీగా వదిలేందుకు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పెద్ద షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇతరత్రా పనులు సైతం వేగంగా జరుగుతున్నాయి. **- ఈనాడు, అమరావతి**

విశ్రాంత డీఎంవో పింఛనులో కోతకు ఆదేశం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: అనిశాకు పట్టుబడిన విశ్రాంత జిల్లా మలేరియా అధికారి(డీఎంవో) పింఛను నుంచి 3 శాతం కోత విధించాలని ప్రభుత్వం ఆదేశించింది. మచిలీపట్నంలో 2009లో డాక్టర్ ఆర్.ఆదినారాయణ డీఎంవోగా పని చేస్తున్న సమయంలో రూ.6000 లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ(అనిశా) అధికారులకు పట్టుబడటంతో కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ నివేదిక అందిన నేపథ్యంలో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా.. ఉద్యోగ విరమణ చేసిన ఆదినారాయణ పొందుతున్న పింఛను నుంచి రెండేళ్ల పాటు 3 శాతం చొప్పున కోత విధించాలంటూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

గోనె సంచులకు కొరత లేదు

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మర్రివాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: గోనె సంచులకు కొరత లేదని జిల్లా కలెక్టర్ డి.బాలాజీ స్పష్టం చేశారు. కలెక్టర్ బుధవారం మర్రివాడలో రహదారులపై ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు పట్టాలు, గోనెసంచులు కావాలని రైతులు కోరగా..గత సంవత్సరం కంటే 30 లక్షల గోనెసంచులు అదనంగా రైతులకు అందుబాటులో ఉంచామని కలెక్టర్ తెలిపారు. వర్షాలతో కంకి మానుగాయ వేసి నల్లరంగు రావడంతో ధాన్యాన్ని మిల్లర్లు ఎవరూ కొనడం లేదని రైతులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ధైర్యంగా ఉండాలని.. సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ బాలాజీ భరోసా ఇచ్చారు. పట్టాలు సరిపడా లేవని చెప్పడంతో..కలెక్టరు అధికారులతో చరవాణిలో మాట్లాడి రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందించాలని ఆదేశించారు.

స్వామిత్వ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో స్వామిత్వ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ ఆదేశించారు. స్వామిత్వ సర్వే పురోగతిపై గన్నవరం తహసీల్దార్ కార్యాలయం నుంచి సర్వేయర్లు, ఆర్ఎస్ డిప్యూటీ తహసీల్దార్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. నిబంధనల ప్రకారం.. ప్రతి ఇంటితో పాటు ఖాళీ స్థలాలకు కూడా పర్సన్ ప్రాపర్టీ నంబరు(పీపీఎన్) కేటాయించాల్సిందేనని సూచించారు. పీపీఎన్‌ల విస్తీర్ణం, గ్రామకంఠం విస్తీర్ణం లెక్క సరిపోవాలన్నారు. ఆక్రమణలతో సంబంధం లేకుండా అంతర్గత రహదారులను తిన్నగా మార్కింగ్ చేసి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. తహసీల్దార్ కేవీ.శివయ్య, డీపీవో అరుణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్లతో మాట్లాడుతున్న డీకే.బాలాజీ

In the Court of the Hon'ble XIV Additional District Judge: At Vijayawada
G.W.O.P. No. 85 of 2025
Between:
Kamana Vamsi Krishna ...Petitioner(s)
And
NIL ...Respondent(s)

పై నెంబర్ పిటీషన్‌ను కామన వంశీకృష్ణ గారు వారి మైనర్ కుమారుడు అయిన కామన శ్రీకర కృష్ణకు తండ్రి/గార్డియన్‌గా వారి కుమారుడి దిగువ ఉదహరించిన ఆస్తిని అమ్ముటకు దాఖలు పరచి ఉన్నారు. అట్టి అమ్మకమునకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో, ది. 17-12-2025న ఉ. 10.30 A.M.కు పై ఉదహరించిన గౌరవనీయ కోర్టు వారి ముందు స్వయంగా లేదా వారి వకీలు ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలుపవచ్చు. లేనిచో కోర్టు వారు కేసును ఎక్స్ పార్టీగా ముందుకు తీసుకెళ్ళెదరు.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము
వాయిదా తేది: 17-12-2025
షెడ్యూలు: కంకిపాడు సబ్-రిజిస్ట్రార్‌లో, కంకిపాడు SROలో, ఒక LPM నంబర్ 531తోపాటు, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, పునాదిపాడు గ్రామ పంచాయితీ, పునాదిపాడు గ్రామం, పునాదిపాడు గ్రామంలో R.S.No. 311-1Cలో Ac. 0.12 Cents పరిధి, R.S.No.312-1A-1Aగా రీ సర్వే చేయబడింది. R.S.No.312-1A-1లో Ac. 0.07 Cents పరిధి R.S.No.31Bలో Ac. 0.01 సెంట్లు వెరశి మొత్తం మూడు కలిపి Ac. 0.20 Cents, క్రింది సరిహద్దుల మధ్య: తూర్పు: పొట్లూరి విష్ణువర్ధన్‌రావు మరియు కమ్మిలి శ్రీనివాసరావుకి చెందిన ఆస్తి, దక్షిణం: అక్కినేని గోపాలకృష్ణకు చెందిన ఆస్తి. పడమర: మూసిబోయిన లక్ష్మణరావు తదితరులకు చెందిన ఆస్తి, దక్షిణం: రోడ్డు.
వెన్నా కళ్యాణ్ చక్రవర్తి
పిటిషనర్ తరపు న్యాయవాది, Cell: 77298 96768

మహారాజశ్రీ XII అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, విజయవాడ
O.S.No. 94/2024
Between:
Chimmili Kishore ... Plaintiff
and
Kalapala Phanindra ...Defendant
To, Defendant
Kalapala Phanindra, S/o K.Rama Rao, R/o Flat No. 501, KNR Residency, Opp. Mahadevapuram Arch, Kanuru, Vijayawada, Krishna District-520 007.
పై నెంబరు దావాలో వాది మీ మీద ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది. 15-12-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా కానీ, లాయర్ గారి ద్వారా కానీ హాజరై వారి అభ్యంతరములు తెలియచేసుకోవలెను. లేనియెడల ప్రతివాదిపై పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 15-12-2025
Gundra K.Jaya Krishna
Advocate, Vijayawada.
Cell: 99632 34517

దిత్వా దెబ్బకు నేలవాలిన వరి

టి.కొత్తపాలెం ఆయకట్టు ప్రాంతంలో ఈదురుగాలులకు నేలవాలిన వరి పంట, మోదుమూడి ఆయకట్టు ప్రాంతంలో..

నాగాయలంక, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ధాటికి మంగళవారం, బుధవారాల్లో వీచిన ఈదురుగాలులకు, కురిసిన వాన జల్లులకు చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. నాగాయలంక మండలంలో టి.కొత్తపాలెం, తలగడదీవి, మర్రిపాలెం, తదితర గ్రామాలలో ఈ పరిస్థితి నెలకొంది.

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ మండలంలోని మోదమూడి, అశ్వారావుపాలెం, రామచంద్రపురం ఆయకట్టు ప్రాంతంలో 70 శాతం పైనే పైరు నేలవాలిందని రైతులు పేర్కొంటున్నారు.

విజయ్‌భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై తీర్పు వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: పోలీసులపై దాడి చేసిన కేసులో అరెస్టై జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై తీర్పు ఈ నెల 9కి వాయిదా పడింది. సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతలు, న్యాయమూర్తులు, మహిళలపై అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో విజయ్‌భాస్కర్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు వెళ్లిన క్రమంలో పోలీసులపై దాడి చేయడంతో కేసు నమోదవగా.. నెల్లూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అసభ్యకర పోస్టుల కేసులో నిందితుడికి షరతులతో కూడిన బెయిల్ మంజూరవగా.. పోలీసులపై దాడి కేసులో రిమాండ్‌లో ఉండటంతో బయటకు వచ్చే అవకాశం లేదు. ఈ కేసులోనూ బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌పై బుధవారం ఇరువర్గాల వాదనలు విన్న న్యాయాధికారి తీర్పును వాయిదా వేశారు.

విచారణకు హాజరైన జోగి సోదరుల కుమారులు

అరెస్టు సమయంలో స్వాధీనం చేసుకున్న ల్యాప్‌టాప్‌లను వారితో తెరిపించిన ఎక్సైజ్ అధికారులు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న జోగి సోదరుల కుమారులు రాజీవ్, రోహిత్, రామ్మోహన్, రాకేష్‌లు ఎక్సైజ్ అధికారుల ఎదుట హాజరయ్యారు. బుధవారం వీరు.. విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చారు. 3వ తేదీ ఎక్సైజ్ స్టేషన్‌కు రావాలని పోలీసులు ఇచ్చిన నోటీసుల మేరకు వీరు వచ్చారు. జోగి సోదరులను అరెస్టు చేసిన సమయంలో వారి నివాసాల నుంచి నాలుగు ల్యాప్‌టాప్‌లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి పాస్‌వర్డ్‌లు గురించి అడిగితే జోగి రమేష్, రాము చెప్పలేదు. వాటిని తాము ఉపయోగించమని, తమ కుమారులు వాడుతుంటారని చెప్పారు. దీంతో వీరి కుమారులకు నోటీసులిచ్చి పిలిపించారు. వీరితో నాలుగు ల్యాప్‌టాప్‌లను తెరిపించారు. అనంతరం వాటిని విశ్లేషణ నిమిత్తం ఫోరెన్సిక్ బృందానికి అప్పగించారు. అవసరమైనప్పుడు తిరిగి విచారణకు పిలుస్తామని, రావాల్సి ఉంటుందని చెప్పి వారిని పంపించారు. నిపుణుల విశ్లేషణ తర్వాత నివేదికను సిట్, ఎక్సైజ్ పోలీసులకు ఇవ్వనున్నారు.

✤ అనంతరం ఎక్సైజ్ స్టేషన్ వెలుపల జోగి రాజీవ్ మీడియాతో మాట్లాడారు. కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తమను సిట్ అధికారులు పిలిపించారని, తమ తండ్రిని కూడా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఇంత వరకు తమకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలను పోలీసులు సంపాదించలేకపోయారని విమర్శించారు.

విచారణకు వస్తున్న జోగి రమేష్ కుమారులు రాజీవ్, రోహిత్, చిత్రంలో వైకాపా నాయకుడు దేవినేని అవినాష్ తదితరులు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 96767 01122, 97047 41122

REAL ESTATE

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

HOUSE FOR SALE

కొలనుకొండ,జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq.Yards గజాలు Site 10,000+Sq.Ft విల్లా అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్ Ph.99662 28370

PLOT FOR SALE

12గ్ర॥ గోల్డ్& రిజి ఫ్రీ కంచికచర్ల-అమరావతి ORRకి దగ్గర ఇళ్ళకు అనుకొని CRDA &4 గ్ర॥ గోల్డ్& రిజి ఫ్రీ ఇళ్ళకు దగ్గర పంచాయతీ ప్లాట్లు. 88018 03689

TO LET

కస్తూరిబాయిపేట నవోదయ స్కూలు రోడ్డులో ఆఫీస్, హాస్టల్‌కు అనువుగా 4000 S.Ft మొత్తంగా లేక విడిగా అద్దెకు కలదు. సంప్ర. ✆ 98664 72288.

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama & Vijayawada and Telecallers. ✆ 94324 54545.

స్వగృహ ఫుడ్స్‌లో VJA లో పనిచేయుటకు సేల్స్‌గరల్స్/ సేల్స్ బాయస్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 20 సం॥ to 30సం॥లోపు. పార్ట్‌టైం/ ఫుల్‌టైం. ✆ 81425 45000

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో మెడికల్‌షాపు (ఫార్మశి)లో పనిచేయుటకు B.Pharmacy చదివి అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర. 93973 41745.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 897763 9662, 89776 39663

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 91000 58959, 96185 08494

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రామారావు తెలిపారు. బందరుకోటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ, గిలకలదిండి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హిందీ, ఆకుమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ పోస్టులకు అర్హులైన వారు ఈ నెల 5 లోపు దరఖాస్తులను మండల వనరుల కేంద్రంలో సమర్పించాలన్నారు. డెమో ఆధారంగా ఈ నెల 7 నాటికి ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సేవలు తాత్కాలికమైనవని, వారికి ఇచ్చిన ఉత్తర్వులు 2026 మే 7 వరకే అమల్లో ఉంటాయన్నారు.

ధర వరలు

టమాట 41, వంగ 24, బెండ 42, పచ్చిమిర్చి 40, కాకర 36, క్యాబేజీ 24, క్యారెట్ 56, దొండ 27, బంగాళదుంప 31, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 46, దోస 28, సొర 20, అరటికాయ 7.6, చిక్కుళ్లు 95, బీర 32, చామదుంప 28,మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 44, కీరదోస 32, బీన్స్ 65, క్యాప్సికం 80, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 18/09, పుదీన 15/05 గురువారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సినిమాలు

రేవతి: రివాల్వర్ రీటా
మినీరేవతి: ప్రేమంటే
సిరికృష్ణ: రాజు వెడ్స్ రాంబాయి
సిరివెంకట్: ఆంధ్రాకింగ్ తాలూకా
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

✦ నగరంలోని జిల్లా కోర్టు కూడలి నుంచి నాయర్‌బడ్డీ సెంటర్‌కు వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ సిబ్బంది స్పందించారు. సమస్య పరిష్కరించారు.

✦ నగరంలోని చిలకలపూడి కూడలి సమీపంలో కుళాయి ట్యాప్ విరిగిపోవడంతో తాగునీరు వృథాగా పోతోందని స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి.. కొత్త ట్యాప్ ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

శబరిమలకు తరలిన అయ్యప్పదీక్షాధారులు

అర్తమూరు (బంటుమిల్లి): అర్తమూరు, బంటుమిల్లి గ్రామాలకు చెందిన అయ్యప్పదీక్షాధారులు ఇరుముడులు కట్టుకుని బుధవారం శబరిమలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెడన జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

కరఅగ్రహారం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: విజయవాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ కేవీ సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం కరఅగ్రహారంలో నిర్వహించిన దాడుల్లో ఓ మహిళ నుంచి 3.5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు.

ధాన్యం ఆరేనా.. కష్టాలు తీరేనా..!

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట): ఆరుగాలం శ్రమించి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపిస్తుండటంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిత్వా తుపాను కారణంగా వర్షాలు కురుస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ధాన్యం ఆరబెట్టేందుకు అవకాశం లేకపోవడంతో రంగు మారిపోతాయేమోనని ఆందోళన చెందుతున్నారు.

సుల్తానగరం సమీపంలో వడ్లను ఆరబెడుతున్న రైతు

వారం రోజులుగా..

పది రోజులు అయితే అందరం గట్టెక్కేవారమనుకుంటున్నారు. తరుణంలో వర్షాలు పడటంతో ఒక్కసారిగా ఆగిపోయాయి. ఇప్పటికే వారం రోజులవుతోంది. బందరు, పెడన నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాల్లో వరిసాగు చేయగా ప్రస్తుతం 60 శాతానికి పైగా కోతలు పూర్తయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్‌లో ఎక్కువ శాతం యంత్రాలతో పంట కోయించారు. దీంతో ధాన్యం అంతా రహదారుల పక్కన, పొలాల దిబ్బలపై ఉండిపోయింది. వర్షం కురిసినప్పుడు పరదాలు కప్పి కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. పెడన, గూడూరు, బందరు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని పలు గ్రామాల్లో ఎక్కడ చూసినా ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. మరో వైపు పరదాలకు చెల్లించాల్సిన రుసుము కూడా పెరిగిపోతోందని, రైతు సేవా కేంద్రాల ద్వారా ఇచ్చిన పట్టాలు చాలడం లేదని రైతులు వాపోతున్నారు. ఫలితంగా ధాన్యం ఆరకపోతే రంగు మారే అవకాశం ఉందని, విక్రయించడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అపరాల విత్తనాలు కుళ్లుతాయి

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా అపరాల పంటలు కూడా నష్టపోవాల్సి వస్తుందని కర్షకులు చెబుతున్నారు. వరి పంటపై ఎకరాకి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టారు. దీంతో పాటు రబీ పంటగా కేజీ రూ.100ల నుంచి రూ.150లకు పైగా వెచ్చించి మినుములు కొనుగోలు చేసి ఎకరానికి 25 నుంచి 30 కేజీలు చల్లారు. వర్షాల కారణంగా పొలాల్లో నీళ్లు నిలబడటంతో విత్తనాలు కుళ్లిపోతాయని, మళ్లీ చల్లుకోవాలంటే పెట్టుబడి పెరిగిపోతుందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రెండు విధాలా నష్టపోవాల్సి వస్తుందంటున్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తమను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిభా పాటవ పోటీలతో సామర్థ్యాల అంచనా

విజేతలతో ప్రిన్సిపల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ సామర్థ్యాలను అంచనా వేసుకుని భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణించవచ్చని స్థానిక జవహర్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ వీవీ శివప్రసాద్ అన్నారు. 'ఈనాడు', 'ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ఆ పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంలో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసపోటీలు నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో జె.జోషిత (9వ తరగతి), బి.నిహారిక(8వ తరగతి), పి.సుమశ్రీ(7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయిని జె.శ్రీమాదేవి తదితరులు బహుమతులు అందజేశారు.

షెడ్యూల్ మేరకు సమావేశాలు

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పాఠశాలల్లో ఈ నెల 5న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్దేశిత షెడ్యూల్ మేరకు నిర్వహించాలని ఎంఈవో-1 సలోమి తెలిపారు. విద్యార్థుల సమగ్ర వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాలకు సంబంధించిన క్రీడా వస్తువులు, గ్రంథాలయ పుస్తకాలను ప్రదర్శించాలన్నారు.

అగాధం.. ప్రమాదం

మచిలీపట్నం-చిన్నాపురం వెళ్లే జాతీయ రహదారిలో నగర శివారులోని ఫ్లైఓవర్ ప్రాంతంలో రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఎప్పటి నుంచో ఉన్నా పట్టించుకోకపోవడంతో క్రమేపీ అగాధంలా మారింది. వర్షం పడితే నీరు చేరి గుంత కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డులో గుంత పూడ్చకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

పైడమ్మ ఉత్సవాలకు వేళాయె!

దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

న్యూస్‌టుడే, పెడన

పెడన గ్రామ దేవత పైడమ్మ ఉత్సవాలు ఈ నెల 4 నుంచి 14 వరకు నిర్వహించనున్నారు. ఆ మేరకు స్థానిక ఒకటో వార్డులోని అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. పెడన పట్టణ ప్రజల తొలి ప్రభలు ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. భక్తులు వాటిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకురావడం ఆనవాయితీగా వస్తోంది.

అమ్మవారి ఆలయం

పైడమ్మ మూల విరాట్

11 రోజుల కోలాహలం.. గత నెల 26న పైడమ్మ ఉత్సవ విగ్రహాన్ని అలంకరణ కోసం మచిలీపట్నం తీసుకెళ్లారు. ఆయా పనులు పూర్తయి.. అక్కడి గొడుగుపేటలోని ఓ ఆలయంలో ఉన్న అమ్మవారిని ఊరేగింపుగా పెడనకు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత తీసుకొస్తారు. అనంతరం అత్తింటి దాసు వంశీయులు, పుట్టింటి తోట వంశీయుల ఇళ్లకు తీసుకెళ్లి సంప్రదాయ రీతిలో పూజలు చేస్తారు. ఈ క్రతువులు పూర్తయ్యాక శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో అమ్మవారిని ఆలయానికి తీసుకొస్తారు. అప్పటి నుంచి భక్తుల రాక మొదలవుతుంది. ప్రధానంగా ఈ నెల 7, 8, 9 తేదీల్లో భారీ సంఖ్యలో భక్తులు ప్రభలతో ఆలయానికి వస్తారు.

13న తెప్పోత్సవం.. ఈ నెల 13న రాత్రి 7గం.లకు అమ్మవారి ఆలయం వెనుక ఉన్న చెరువులో తెప్పోత్సవం నిర్వహిస్తారు. 21న అన్నసమారాధన ఉంటుందని ఈవో గోవాడ వెంకట కృష్ణారావు తెలిపారు. ఈఏడాది అమ్మవారికి పూజా క్రతువును మెట్టినింటి వంశీయుడైన దాసు వాయునందనరావు నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బొడ్డు ఆనందరావు, మల్లంపల్లి శ్రీనివాసరావు ఇతర సభ్యులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

వైద్య, ఆరోగ్య సేవలపై ఆరా

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే: ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు బుధవారం చిన్నాపురం పీహెచ్‌సీ పరిధిలోని రుద్రవరం హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. 104 సర్వీసు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. రక్తపోటు, మధుమేహం రోగులకు అందుతున్న సేవలు, వైద్య పరీక్షలు, మందులు, చికిత్స గురించి తెలుసుకున్నారు. తొలుత చిన్నాపురం పీహెచ్‌సీని సందర్శించారు. బృందంలో వైద్యులు అభిషేక్, రాధా, జోస్నా, శ్రవణ్, అబ్దుల్ వాసే, రామచేంద్ర, సురేష్ ఉన్నారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ హిమబిందు, చిన్నాపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు లావణ్యారిత, గాయత్రి, ఎంపీహెచ్‌వో వీవీ పరమేశ్వరరావు, పీహెచ్‌ఎన్ మంగతాయారు, సూపర్‌వైజర్ ఎస్.రాంబాబు తదితరులు రోగులకు సేవలందించారు.

రోగులతో మాట్లాడుతున్న బృంద సభ్యులు

కంచడంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

పంచసూత్రాలతో ఆధునిక వ్యవసాయం

కంచడం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: పంచసూత్రాల ద్వారా ఆధునిక వ్యవసాయం చేయవచ్చని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లి మండలం కంచడం గ్రామంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పంటల వర్గీకరణ, సాగు పద్ధతులు, నీటి పర్యవేక్షణ, మార్కెటింగ్, ప్రాసెసింగ్ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, తెదేపా మండల అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వృథా ఆగదు.. సమస్య పట్టదు!

నగర శివారులోని వ్యవసాయ పరిశోధనా స్థానం ఎదురుగా తాగునీటి పైపులైన్ వాల్వ్ నుంచి కొంత కాలంగా తాగు నీరు లీకై వృథాగా పోతోంది. పక్కనే ఉన్న పంట బోదెలోకి చేరుతోంది. ఎప్పటి నుంచో ఈ పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. సమస్యను అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇంత వరకు ఎవరూ వచ్చి చూసిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేసి నీటి వృథాని అరికట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

మడుగు కాదు.. మురుగు!

నగరంలోని బస్టాండ్ కూడలి నుంచి బెల్ కంపెనీకి వెళ్లే దారిలో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు మురుగు రహదారిపైకి చేరుతోంది. దీంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇదే ప్రాంతంలో ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం కూడా ఉంది. అక్కడికి వెళ్లడానికి మురుగులో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. తరచూ ఈ సమస్య పునరావృతమవుతోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగు రోడ్డుపైకి చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

గుట్టగా వేసి వదిలేశారు..!

నగరంలోని 45వ డివిజన్ సచివాలయ సమీపంలో చెట్లకొమ్మల వ్యర్థాలను గుట్టగా వేసి వదిలేయడంపై స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్ల పక్కన వేయడంతో ఆ ప్రాంత వాసులతో పాటు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వ్యర్థాలను తొలగించాలని ఇప్పటికే అనేకసార్లు సచివాలయ సిబ్బందితో పాటు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నూతులపాటి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

5న ఉద్యోగ మేళా

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగర శివారులోని వైజే ఆర్‌డీఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 5న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి.రవికుమార్ తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కళాశాలతో పాటు సీడ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న యువత అర్హులన్నారు. దాదాపు 18 వరకు గుర్తింపు పొందిన కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల యువత కోసం ప్రత్యేకంగా మేళా నిర్వహిస్తున్నామన్నారు. 150 నుంచి 200 మంది ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉందన్నారు. కళాశాల వైస్‌ప్రిన్సిపల్ బి.నాగజ్యోతి, ప్రాంగణ ఎంపికల అధికారి జె.ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాబూ రాజేంద్రప్రసాద్‌కు నివాళి

చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, తదితరులు

లక్ష్మీపురంపల్లెపాలెం (కృత్తివెన్ను): మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం దేశ తొలి రాష్ట్రపతి దివంగత బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు టీవీ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్యప్రకాష్, విజయ్‌కుమార్, మురళీకృష్ణ, ప్రభ, రేఖ, దుర్గాజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మచిలీపట్నం: మాట్లాడుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

గూడూరు: సదస్సులో మాట్లాడుతున్న డీసీఛైర్మన్ లక్ష్మీనరసింహస్వామి, వేదికపై ఎంపీపీ మధుసూదనరావు తదితరులు

ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సమగ్ర శిక్షా ఏపీసీ కుముదినీసింగ్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం మచిలీపట్నం భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని క్రమం తప్పకుండా భవిత కేంద్రాలకు తీసుకురావాలన్నారు. అనంతరం పలువురు చిన్నారులకు మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంఈవోలు దుర్గాప్రసాదు, వీవీఎస్ఆర్కే గురుప్రసాదు, సహిత విద్య జిల్లా సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ✦ నగరంలోని జ్యోతిబాపులె విజ్ఞాన కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగుల చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు తదితరాలను వివరించారు. జె.లక్ష్మణ్, వి.హేమలత, ఎన్.సత్యనారాయణ, మరీదు నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ✦ గూడూరు భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహస్వామి, డీవైఈవో శేఖర్‌సింగ్, ఎంఈవో పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిసారిస్తే సాధారణ విద్యార్థులకు దీటుగా రాణిస్తారన్నారు. ఐఈఆర్టీలు పి.రమాదేవి, సజీనాబేగం, సీహెచ్ శిరీష, కె.తేజస్విని, ఉపాధ్యాయులు విజయకుమారి, భారతి, ట్రైనీ ఎస్సైలు బషీరా, చందన తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం భవిత కేంద్రంలో వివిధ వేషధారణల్లోని చిన్నారులతో ఏపీసీ కుముదినీసింగ్, ఎంఈవో తదితరులు

పెడన, న్యూస్‌టుడే: స్థానిక బంగ్లా స్కూల్ దివ్యాంగ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవోలు సలోమి, హరినాథ్‌లు పాల్గొని.. దివ్యాంగ బాలల్ని ప్రోత్సహించి జీవితంలో రాణించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన బాలలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

వైభవంగా హనుమద్ వ్రతం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధ పరాసుపేట ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమద్ వ్రతం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులు సామూహిక వ్రతాలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆలపాటి రమేష్, ఈవో తిక్కిశెట్టి వీరవెంకటమోహనరావు తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఈడేపల్లి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులు, చామంతి పూలు తదితరాలతో స్వామిని అలంకరించారు.

పరాసుపేట: సామూహిక వ్రతంలో భక్తులు

రహదారి అభివృద్ధి చేయాలని వినతి

గూడూరు,న్యూస్‌టుడే: తరకటూరు-జక్కంచర్ల వెళ్లే రహదారిని అభివృద్ధి చేయాలని పీఏసీఎస్ అధ్యక్షుడు మత్తి సుబ్రహ్మణ్యంతో పాటు గ్రామస్థులు కలెక్టర్ డీకే బాలాజీని కోరారు. బుధవారం ఆయన జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల పరిశీలనలో భాగంగా మండలంలోని పినగూడూరులంక నుంచి కల్పటం గ్రామానికి వెళ్లే దారిని పరిశీలించారు. ఈసందర్భంగా జక్కంచర్ల గ్రామస్థులు తమ గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, అభివృద్ధి చేయాలని కోరారు.

కలెక్టర్‌కు సమస్య వివరిస్తున్న జక్కంచర్ల గ్రామస్థులు

పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర కీలకం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని తెదేపా 39వ డివిజన్ ఇన్‌ఛార్జి కట్టా అంజిబాబు అన్నారు. డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్‌లు, క్యాప్‌లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు వర్షాలు, చలిగాలులకు ఇబ్బందులు పడకుండా.. వీవీ సుందరరామ్ సహకారంతో రెయిన్‌కోట్‌లు, క్యాప్‌లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెయిన్‌కోట్లు పంపిణీ చేస్తున్న అంజిబాబు

కౌశల్ 2025కు బల్లిపర్రు విద్యార్థిని

పెడన, న్యూస్‌టుడే: తిరుపతిలో ఈ నెల 27న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషణ పరీక్ష కౌశల్-2025కు పెడన మండలం బల్లిపర్రు జడ్పీ హైస్కూలు 8వ తరగతి విద్యార్థిని శీలం చైత్ర ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని కొల్లాటి లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో 1, 2 సలోమి, హరినాథ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

చైత్రను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు

బల్లిపర్రుకు పరీక్ష కేంద్రం: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే హిందీ పరీక్షలకు బల్లిపర్రు జడ్పీ హైస్కూల్‌ను కేంద్రంగా ఎంపికచేసినట్లు ప్రధానోపాధ్యాయిని కొల్లాటి లక్ష్మీదేవి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

పెనమలూరు
● పెనమలూరు ● గన్నవరం

ఉత్సాహంగా విజ్ఞానయాత్ర

యాత్రకు బయలుదేరి వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విద్యా, వైజ్ఞానిక యాత్రలో భాగంగా వేలేరు జవహర్ నవోదయ విద్యార్థులు బుధవారం రాజమహేంద్రవరం తరలివెళ్లారు. తొలివిడతగా 6 నుంచి 12వ తరగతి వరకు బాలికలు, 6వ తరగతి బాలుర్ని కలిపి మొత్తం 269 మందిని ఆర్టీసీ బస్సుల్లో ఈ యాత్రకు తీసుకువెళ్లారు. ధవళేశ్వరం బ్యారేజ్, సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియం, సాంకేతిక కేంద్రం(సైన్స్ సెంటర్) సందర్శించేలా ఏర్పాట్లు చేశారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నున్న, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియా అధికారులను ఆదేశించారు. బుధవారం నున్న గ్రామంలో పర్యటించిన ఆమె ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. వాతావరణం మబ్బు పట్టి ఉన్నందున ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం చౌక ధరల దుకాణాన్ని తనిఖీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ పోరంకి బందరు రోడ్డులో గత కొన్ని రోజులుగా చెత్తకుప్పలు తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్‌నజీర్ సిబ్బందిని పంపి చెత్త తీయించారు. ★ కానూరు తులసీనగర్‌లో మురుగు నిలిచి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ మురుగుకాల్వలో పూడికతీత పనులు చేయించి సమస్య పరిష్కరించారు.

– న్యూస్‌టుడే, కానూరు, పోరంకి

దస్త్రాలను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలి

★ కలెక్టర్ డీకే.బాలాజీ

రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రెవెన్యూ దస్త్రాల్లో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఆదేశించారు. గన్నవరం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. కార్యాలయ ఆవరణలోని పలు రికార్డులను పరిశీలించారు. రిజిస్టర్ల నమోదు విషయాల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంపై వెంటనే స్పందించాలన్నారు. తహసీల్దార్ వెంకటశివయ్య, డీటీ భవానీలకు పలు సూచనలు చేశారు.

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో గండిగుంట-2 సచివాలయంలోని రైతు సేవా కేంద్రం నుంచి స్థానిక రైతులతో కలిసి కలెక్టర్ వర్చువల్‌గా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.

అండర్-16 బౌలింగ్ కోచ్‌గా లక్ష్మణ్

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ అండర్-16 జట్టు బౌలింగ్ కోచ్‌గా మండలంలోని ఉప్పులూరుకు చెందిన వంగల లక్ష్మణ్ ఎంపికయ్యారు. డిసెంబరు 7 నుంచి 31 వరకు రాయ్‌పుర్‌లో జరిగే విజయ్ మర్చంట్ ట్రోఫీ మ్యాచ్‌లలో రాష్ట్రం తరఫున పాల్గొనే జట్టుకు ఆయన శిక్షణ ఇవ్వనున్నారు. లక్ష్మణ్ కోచ్‌గా నియమితులు కావడంపై సంఘం జిల్లా కార్యదర్శి, ఏసీఏ సభ్యులు, ఇతర కోచ్‌లు అభినందించారు.

ఆదాయం పెంచుకునే తరుణమిదే..

☛ హోర్డింగ్‌ల ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
☛ తాడిగడప పురపాలికలో 200 చోట్ల నిర్వహణ

కానూరు, పోరంకి, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే: పురపాలికలలో హోర్డింగ్‌లు, ఇతర వ్యాపార ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నిబంధనలు సవరించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటైన తాడిగడప పురపాలక సంఘంలో ఈ హోర్డింగ్‌ల ఆదాయంపై అధికారులు ఇప్పటివరకు పెద్దగా దృష్టి సారించలేదు. ప్రస్తుతం కొత్త నిబంధనలు రావడంతో ఇప్పుడైనా ఈ అంశాన్ని పట్టించుకుంటే రూ.కోట్లలో ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బందరు రోడ్డు వెంట ఏర్పాటు చేసిన వ్యాపార ప్రకటన బోర్డులు

బందరు రోడ్డు, పంట కాలువ రోడ్డు, తాడిగడప మెయిన్ రోడ్డు, యనమలకుదురు డొంక రోడ్డు, వంద అడుగుల రోడ్డు ఇలా సుమారు 20 కిలోమీటర్ల పరిధిలో 200 చోట్ల హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. వీటిలో కేవలం ఒకటి లేదా రెండు ఏజెన్సీలు మాత్రమే పురపాలిక నుంచి పూర్తిస్థాయిలో అనుమతి తీసుకుని హోర్డింగ్‌లు, ఇతర వ్యాపార ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయగా, మిగిలినవి ఎలాంటి అనుమతి తీసుకున్న దాఖలాలు లేవు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారు కూడా యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు.

కేవలం రూ.15 లక్షలే..

తాడిగడప పురపాలికలో గత 60 నెలల్లో హోర్డింగ్‌లు, ఇతర వ్యాపార ప్రకటనల బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా వచ్చిన ఆదాయం కేవలం రూ.15 లక్షలు మాత్రమే. అది కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సరంన్నర కాలంలో వసూలు చేసినవే. పురపాలికలోని కానూరు, తాడిగడప, యనమలకుదురు, పోరంకిలలో

మార్గదర్శకాలు ఇవే..

✦ ఏజెన్సీలు లైసెన్సు నిమిత్తం పురపాలిక నుంచి అనుమతి తీసుకోవాలి. ఈ లైసెన్సు మూడు సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది.

✦ అనుమతులు లేకుండా హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తే రోజుకు రూ.50 వేల జరిమానా విధిస్తారు. ఉల్లంఘన పునరావృతమైతే ఏజెన్సీ అనుమతులు రద్దు చేస్తారు.

✦ హోర్డింగ్‌పై అనుమతి నంబరు, ప్రింటర్ వివరాలు, ఫోన్ నంబరు ముద్రించాలి.

✦ ఈ హోర్డింగ్‌లకు అనుమతి ఇచ్చే పోర్టల్ 45 రోజుల్లో అందుబాటులోకి రానుంది. దరఖాస్తులు, కొత్త లైసెన్సులు, ఫీజుల చెల్లింపు, ఈ పోర్టల్ ద్వారా చేయవచ్చు.

అనుమతుల్లేని వాటిపై చర్యలు

ప్రస్తుతం హోర్డింగ్‌లు, వ్యాపార ప్రకటనలపై ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. అందుకు అనుగుణంగా వ్యవహరించి అనుమతుల్లేని వాటిపై చర్యలు తీసుకుంటాం. అన్ని ప్రాంతాల్లో సర్వే చేసి పురపాలికకు ఆదాయం పెంచేలా చూస్తాం. **- షేక్‌నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం**

వంశీ అరాచకాలకు కాలం చెల్లింది

✧ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు

నున్న, న్యూస్‌టుడే: గన్నవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత వల్లభనేని వంశీ అరాచకాలకు కాలం చెల్లిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తేల్చిచెప్పారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. రూ.78 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో 1.28 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రూ.ఆరు లక్షల గ్రామ పంచాయతీ నిధులు, రూ.ఆరు లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన క్రికెట్ బాక్స్ నిర్మాణానికి, రూ.20.60 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఐదు సీసీ రోడ్లకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పి.నైనవరం గ్రామంలో కృష్ణా వర్సిటీ పీజీ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని, త్వరలోనే అది కూడా సాకారం అవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వంశీ, అతని అనుచరులు అనేక చోట్ల ఆక్రమణలకు పాల్పడ్డారని వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం అంబాపురంలో జరిగిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమానికి హాజరయ్యారు. అన్నదాత సుఖీభవ కింద రూ.48.65 లక్షల మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.6,310 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. 90 శాతం రాయితీపై బిందుసేద్యం పరికరాలు ఇవ్వడం ద్వారా రైతులకు రూ.1654 కోట్ల లబ్ధి కలిగిందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల తెదేపా అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్నరామారావు, సర్పంచి సీతయ్య, మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, ఎంపీటీసీ సభ్యురాలు జోగా శివకుమారి, నాయకులు సందీప్, రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

భాజపా కార్యకర్తల సమావేశంలో అపశ్రుతి

గాయపడిన ప్రకాష్‌రెడ్డిని ఆసుపత్రికి తరలిస్తున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడులో బుధవారం నిర్వహించిన భాజపా కర్మణ్యే జ్యేష్ఠ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో అపశ్రుతి చోటుచేసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సీనియర్ కార్యకర్త ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డి వేదికపైకి వెళ్లే సమయంలో కిందపడ్డారు. దీంతో కళ్లజోడు పగిలి ముక్కు భాగంలో గుచ్చుకుని రక్తస్రావమైంది. సమావేశ ప్రాంగణంలో ఉన్న వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కాన్వాయ్‌లో ఉన్న అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఎస్‌వీఎస్ ప్రకాష్‌రెడ్డికి ఎలాంటి అపాయం లేదని వైద్యులు సమాచారం అందించారు. ఈ విషయాన్ని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వేదికపై ప్రకటించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కూడా పాల్గొన్నారు.

అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం

రైతులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: రైతులు ప్రధాన పంటల సాగుతో పాటు అదనపు ఆదాయం వచ్చే మార్గాలపైనా దృష్టిసారించాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పెదపులిపాక రైతు సేవాకేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాల కారణంగా రైతులు పంటలు కోల్పోయి నష్టపోతున్నట్లు చెప్పారు. ఈ సమస్యను ఎదుర్కోవాలంటే ప్రధాన పంటలతో పాటు అంతర పంటల సాగు చేపట్టాలన్నారు. అనంతరం టార్పాలిన్ పట్టాలు అందజేశారు. సర్పంచి గుంటూరు శ్రీనివాస్‌చౌదరి, మాజీ సర్పంచి దాసరి హరినీడు, నేతలు కోయ ఆనంద్, ముసునూరి శ్రీనివాస్, ముసునూరి శ్రీధర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న దంత వైద్య శిబిరం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల నేపథ్యంలో చిన్న అవుటపల్లి డాక్టర్ సుధా, నాగేశ్వరరావు దంత వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తోంది. గత నెల 26 నుంచి ఈ నెల 6 వరకు శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వైద్యసేవలు, పరీక్షలు పూర్తి ఉచితంగా, కొన్ని రకాల చికిత్సలు 50 శాతం రాయితీతో అందిస్తున్నారు. దీంతో రోజూ వందల సంఖ్యలో రోగులు శిబిరానికి తరలివస్తున్నారు. ఇప్పటివరకు 8,400 మంది సేవలు పొందారని, 6వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ ఉచిత, రాయితీ సేవలు లభించేలా కార్యాచరణ చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎంవీ.రామోజీరావు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

క్రీడాదినోత్సవంలో పాల్గొన్న రైల్వే డీఎస్పీ రత్నరాజు, సీఐ దుర్గారావు

కానూరు, న్యూస్‌టుడే: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని విజయవాడ రైల్వే డీఎస్పీ రత్నరాజు అన్నారు. బుధవారం కానూరు భాష్యం విద్యాసంస్థలో కృష్ణాజోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. రైల్వే సీఐ దుర్గారావు మాట్లాడుతూ. . రోజూ పిల్లలను ఆటలు ఆడించాలన్నారు. క్రీడల కోటాలోనే తాను ఉద్యోగం సాధించానన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు జోసఫ్‌జోషి, శివ, అరుణ పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంగణం.. పొంచి ఉంది ప్రమాదం..!

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే

బాపులపాడు జడ్పీ పాఠశాల ప్రాంగణంలో దట్టంగా పెరిగిన గడ్డి

నిర్వహణ లోపాలతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ప్రాంగణాలు, మరుగుదొడ్లు, క్రీడా మైదానాల్లో పచ్చగడ్డి మేటలు వేసింది. ఇటీవల ఈ సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది. వివిధ అవసరాల నిమిత్తం విద్యార్థులు నిత్యం అటువైపు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. పాముల సంచారం ఎక్కువైన నేపథ్యంలో ఏదైనా అనర్థం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. నిర్వహణకు అవసరమైన బిల్లులు సమకూరే పరిస్థితి లేకపోవడంతో ఉపాధ్యాయ వర్గాలు పాఠశాలల్లో పరిస్థితుల గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. జడ్పీ వర్గాలు సైతం మిన్నకుండిపోవడంతో ప్రమాదాలకు తావిచ్చేలా పరిస్థితి తయారైంది.

◆ ఉంగుటూరు మండలంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఇటీవల పట్టపగలే బోధనేతర సిబ్బంది ఒకరు పాముకాటుకు గురయ్యారు. ఆఘమేఘాల మీద బాధితుడిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు రక్షించగలిగినా, ఇప్పటికీ ఆ ఘటన తాలూకా భయం అందరిని వెంటాడుతూనే ఉంది.

◆ మూడు ప్రధాన మండలాల్లో 25 వరకు హైస్కూళ్లు ఉండగా మూడొంతులకు పైగా పాఠశాలల్లో సరైన నిర్వహణ లేదు. పైగా చాలా వరకు పాఠశాలలు ఊరికి దూరంగా.. పొలాలు, చెరువులకు సమీపంలో ఉండటంతో పాములకు నిలయాలుగా మారాయి. పలుచోట్ల మరుగుదొడ్ల సముదాయాల వద్ద కూడా దట్టంగా గడ్డి పెరగడంతో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా వాటి వద్దకు వెళ్లాల్సి వస్తోంది.

పూర్తి స్థాయి ప్రహరీలేవీ..?

ఉంగుటూరు మండలం వెల్దిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేదు. బాపులపాడు మండలం వేలేరు, వీరవల్లి, కానుమోలు, రామన్నగూడెం, రేమల్లె హైస్కూళ్లకు పూర్తిస్థాయిలో నిర్మించలేదు. దీంతో పాములు, ఇతర విష పురుగుల సంచారానికి ఆస్కారం పెరిగింది.

చొరవ చూపితేనే..

హైస్కూళ్లకు జిల్లా పరిషత్తు నుంచి సక్రమంగా నిధులు కేటాయించడం లేదు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నుంచి పెద్దగా నిధులు రావట్లేదు. ఈ నేపథ్యంలో స్థానిక గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు చొరవ తీసుకుని, విద్యార్థులు, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేలా పాఠశాల ప్రాంగణాలను శుభ్రం చేయడం, ప్రహరీలు నిర్మించడం వంటివి సత్వరం చేపట్టాల్సి ఉంది.

ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి

దావాజీగూడెం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి డా.అరుణశ్రీ, సొసైటీ ఛైర్మన్ రజితవెంకట్ తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సేవలను వినియోగించుకోవాలని గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి డా. అరుణశ్రీ అన్నారు. గన్నవరం, ఉంగుటూరు మండలాల్లోని భవిత కేంద్రాలతో పాటు దావాజీగూడెం స్పందన మానసిక వికాస కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. దావాజీగూడెం స్పందన మానసిక వికాస కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి డా. అరుణశ్రీ, విశ్రాంత అధ్యాపకులు గన్నె వెంకట్రావు, భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఏఈ. రాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎలాంటి తారతమ్యం లేకుండా దివ్యాంగులతో ప్రతిఒక్కరూ సన్నిహితంగా మెలగాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో డీవైఈవో రవికుమార్, ఎంపీడీవో స్వర్ణలత, సొసైటీ ఛైర్మన్ రజితవెంకట్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల వ్యాప్తంగా పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలలో విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో కేకు కోశారు. విద్యార్థులకు మిఠాయిలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం సమకూర్చారు.

చిన్నఅవుటపల్లి తెదేపా గ్రామ అధ్యక్షుడి మృతి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం చిన్నఅవుటపల్లికి చెందిన తెదేపా గ్రామ అధ్యక్షుడు చల్లా డేవిడ్ రాజు(53) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం రాత్రి స్థానిక చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న ఆయన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. రోడ్డు పక్కన పడి ఉన్న డేవిడ్‌రాజు మృతదేహాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు విషయం తెలియజేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డేవిడ్‌రాజు మృతదేహానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నివాళులర్పించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కరవుకాల్వలో మృతదేహం లభ్యం

పెనమలూరు : చోడవరం వద్ద కరవుకాల్వలో గుర్తుతెలియని వ్యక్తి(45) మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. బుధవారం సాయంత్రం ఎగువ నుంచి కొట్టుకొచ్చిన మృతదేహం స్థానిక వంతెన వద్ద చెట్లకు చిక్కుకొంది. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

రంగన్నగూడెంలో రైతులు, అధికారులతో కలిసి కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో కూటమి సర్కారు చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని 19 రైతు సేవా కేంద్రాల్లో కార్యశాల నిర్వహించారు. రంగన్నగూడెంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, జిల్లా ఉద్యానాధికారిణి జ్యోతి, సర్పంచి కసుకుర్తి రంగామణి, సహకార సంఘం ఛైర్మన్ కనకవల్లి శేషగిరిరావు, వీరవల్లిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమాప్రసాద్, సహకార సంఘం ఛైర్మన్ కలపాల నాని, నాయకులు మండాది రవీంద్ర, లంక అజయ్ పాల్గొన్నారు. సాగులో అధునాతన పద్ధతుల్ని రైతులకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కార్యాచరణ చేపట్టినట్లు నాయకులు వివరించారు.

జూదరుల తరలింపుపై నిఘా

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జూదరులు, యువతులను గన్నవరం విమానాశ్రయం మీదుగా గోవాకు తరలిస్తున్న ముఠా గుట్టురట్టు చేసేందుకు పోలీసులు దృష్టి సారించారు. విజయవాడకు చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన మహిళతో కలిసి అక్రమార్జనే లక్ష్యంగా జూదరులను తరలిస్తున్న వైనంపై వివరాలు సేకరించారు. గోవా వెళ్లిన తర్వాత తమ వద్ద నుంచి రూ.లక్షల్లో నగదు తీసుకొని మోసగించారంటూ ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. బాధితుల్లో గొల్లపూడి, రామవరప్పాడుకు చెందినవారు ఉండగా.. ముఠాకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటుకు భవనాల పరిశీలన

కానూరు, న్యూస్‌టుడే: కానూరులో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి కేటాయించింది. దీంతో కానూరులో నిర్మించిన చిల్డ్రన్స్ సంక్షేమ భవనంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయడంపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి యుగంధర్ నేతృత్వంలో బుధవారం సాధ్యాసాధ్యాలు పరిశీలించారు. అనంతరం పోరంకిలో ఆసుపత్రి నిర్మాణానికి అనువుగా ఉండే పురపాలక స్థలాలను సైతం చూశారు. తాడిగడప పురపాలక సంఘం కమిషనర్ షేక్‌నజీర్, డాక్టర్ సుష్మిత పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

FIVE STAR Business Finance Limited
ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: కొత్త నెం.27, పాత నెం.4, టేలర్స్ రోడ్, కిల్పాక్, చెన్నై-600010. CIN: L65991TN1984PLC010844
బిడ్డింగ్ నోటీసు ద్వారా బహిరంగ వేలం – అనుబంధం-IV-A [రూల్ 8 (6) నిబంధనను చూడుము]
స్థిరాస్తి అమ్మకము కొరకు విక్రయ ప్రకటన
దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీత దిగువ వివరించబడిన స్థిరాస్తిని ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టబడియున్నదని మరియు SARFAESI చట్టం 2002 మరియు అందలి రూల్స్ యొక్క నియమాలకు అనుగుణంగా అధీకృత అధికారిచే సదరు స్థిరాస్తిని (సెక్యూర్డ్ ఆస్తి/ ప్రాపర్టీ) స్వాధీనపరుచుకోవడమైనదని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. దిగువ వివరించబడిన విధంగా ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించవలసిన రుణబకాయిలు, వరించు వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొదలగు వాటిని రాబట్టుకోవడానికి బిడ్డింగ్ ద్వారా బహిరంగ వేలంలో సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడును. [illegible]

క్ర. సం.	ఖాతా & బ్రాంచి పేరు	రుణగ్రహీతల పేరు	బకాయి మొత్తం & డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వు ధర (INR)/ ధరావతు/ బిడ్ పెంపుదల మొత్తం
1	రుణ ఒప్పంద నెంబర్ LA390103 ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]	[illegible]	02-3-2023 నాటికి రూ.29,90,170/- [illegible] 3-3-2023	[illegible]	రిజర్వు ధర: రూ.17,00,000/- [illegible] ధరావతు: రూ.1,70,000/- [illegible] బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- [illegible]

వేలం తేది & సమయం: 09-01-2026 ఉ॥గం॥ 10:30 నుండి మ॥గం॥ 1:30 వరకు
ఆస్తి తనిఖీ తేది & సమయం: 23-12-2025ఉ॥గం॥ 10-00 గం నుండి సా.4.00 గం వరకు
[illegible]
తేది: 04-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

గుడివాడ
•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఏజేకే ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న ఐలవ్ గుడివాడ సుందరీకరణ పనులను పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ సిబ్బందితో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం పోస్టాఫీసు రోడ్డులోని డ్రైనేజీ ఆధునికీకరణ పనులను కూడా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంఐ ప్రసాద్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కోడూరులో ప్రజాదర్బార్

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌ను కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాప్రవీణ్ విలేకరులతో చెప్పారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పెనుమూడి సాయిబాబు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

కుటిలేశ్వరపురం(పామర్రు), న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ కుటిలేశ్వరపురం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గీతామందిరం ఆవరణలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్‌జోన్స్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు డాక్టర్ మాధవి దుప్పట్ల వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షులు తాతినేని సాయిదత్, కార్యదర్శి టి.వెంకటగంగాధరరావు, సభ్యులు సిహెచ్.శ్రీకృష్ణ బ్రహ్మానందరావు, సీహెచ్ జగదీష్, టి.లక్ష్మీనారాయణ, ఎమ్.నరేంద్ర పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

పామర్రు, న్యూస్‌టుడే: ఈనెల 5న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్‌కు సంబంధించిన ఆహ్వానపత్రికను పామర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాకు బుధవారం అందించారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో జరిగే సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? గుడివాడ పట్టణం సత్యనారాయణపురం నవత ట్రాన్స్‌పోర్టు సమీపంలో, బాపూజీనగర్ మెయిన్ రోడ్డు మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి, వర్షం పడిన సమయంలో మురుగు రోడ్డుపై చేరుతోంది. అధికారులు సమస్యను పరిష్కరించాలి.
- వెంకటేశ్వరరావు, చిరు వ్యాపారి ✔ మురుగు కాలువలో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగిస్తాం. **- మున్సిపల్ సహాయ కమిషనర్ పి.శ్రీనివాసరావు**
– న్యూస్‌టుడే, గుడివాడ(సత్యనారాయణపురం)

శిథిలావస్థలో గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం

బీటలువారి పిచ్చిమొక్కలతో నిండిన భవనం

నిరుపయోగంగా కార్యాలయ ఫర్నిచర్

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: పేదలందరికీ గృహాలు నిర్మించే గుడివాడ గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఇందిరమ్మ, రాజీవ్, టిడ్కో గృహాలు అంటూ పలు పథకాల కింద వందల కోట్ల రూపాయలను వ్యయం చేసే సంస్థ తమ కార్యాలయాన్ని మాత్రం శిథిలావస్థ నుంచి బయట పడేసే మార్గం మాత్రం అన్వేషించడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. స్థానిక సత్యనారాయణపురం ఆంధ్ర నలంద ఉన్నత పాఠశాల సమీపంలో ఈ గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం ఉంది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. కనీసం తాత్కాలిక మరమ్మతులకు నోచుకోక సిబ్బంది భయాందోళనలకు గురిచేస్తోంది. కార్యాలయం పై అంతస్తుకు చేరుకునే మెట్లు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మెట్లకు రెయిలింగ్ లేకపోవడంతో తాత్కాలికంగా అట్టముక్కలను అడ్డు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. శ్లాబ్ పెచ్చులు ఊడి ఏ క్షణాల్లో రాళ్లు పడతాయోనన్న ఆందోళనకరమైన వాతావరణం నెలకొంది. దీనిపై గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఈఈ శివప్రసాద్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా కార్యాలయ మరమ్మతులకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించామని, ఇప్పటివరకు వ్యయ అంచనాలను రూపొందించలేదని తెలిపారు. కార్యాలయ సిబ్బంది భద్రత కోసం సొంత నిధులు వెచ్చించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామన్నారు.

వాతావరణం అనుకూలించడంతో ఆరబోత

చల్లపల్లిలో జాతీయ రహదారిపై ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతులు

చల్లపల్లి: వాతావరణం అనుకూలించడంతో బుధవారం రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొన్నారు. దిత్వా తుపాను ప్రభావంతో ధాన్యపు రాశులను పరదాలతో కప్పి ఉంచగా, వాతావరణం పొడిగా ఉండటంతో ధాన్యాన్ని ఆరబెట్టుకొంటున్నారు. తేమశాతం అనుకూలంగా ఉన్న రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకొన్నారు.

ధాన్యం వర్షార్పణం

తడిచిన ధాన్యం బస్తాలను సర్దుతున్న రైతులు

ధాన్యం రాశులపై ప్లాస్టిక్ పరదాలు కప్పి ఉంచిన దృశ్యం

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ మండలంలో వరి సాగు చేస్తున్న సుమారు 6 వేల హెక్టార్లలో సుమారు 1880 హెక్టార్లలోని పంటను వివిధ పద్ధతుల ద్వారా కోసేశారు. దీంతో చాలా మంది రైతులు పంట కోసినా ఇంటి వద్ద నిల్వ చేసుకునే అవకాశం లేక అవస్థలు పడుతున్నారు. రోడ్లపైనే ఆరబెట్టుకుంటున్నారు. ఈనేపథ్యంలో దిత్వా తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతుల ధాన్యం తడిచి పోతోంది. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కళ్లముందే వర్షానికి పాడవుతుండటంతో దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు. కొంత మేరకు పంటను ఇప్పటికే ఆర్ఎస్‌కేల ద్వారా రైసు మిల్లులకు తరలించారు. ఇంకా చాలా వరకూ ధాన్యం రోడ్డుపైనే ఉంది. వాహనాల కొరత, అధిక తేమ శాతం కారణంగా ఈ సమస్య ఎదురైంది.

రైతు బాగే ప్రభుత్వ లక్ష్యం

ప్రచార పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ, న్యూస్‌టుడే : రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలోని మోటూరు గ్రామంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో మాదిరిగా రైతుకు ఏ కష్టం రాకూడదని అన్నదాత సుఖీభవ పేరుతో ప్రభుత్వం రైతుకు ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ చాత్రగడ్డ రవికుమార్, జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షుడు వాసే మురళీ, తహసీల్దారు కిరణ్ కుమార్, ఏడీఏ కవిత, ఏవో అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం యార్లగడ్డలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో ఏవో కె.మురళీకృష్ణ మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని లైవ్ ద్వారా రైతులు వీక్షించారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

పంచసూత్రాలు రైతన్న కోసమే...

ఘంటసాల, న్యూస్‌టుడే: 'రైతన్నా... మీ కోసం పంచసూత్రాలు' వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం ఘంటసాలలో రైతుభరోసా కేంద్రం వద్ద సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని దృశ్యశ్రవణం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటివరకు 18,673 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 43.14 కోట్లు రైతులకు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలసి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రయోగాత్మక సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో సాగు పంటలను పరిశీలించారు. రైతన్నా మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. శాస్త్రవేత్తలు డి.సుధారాణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

మోదుమూడి(అవనిగడ్డగ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక రైతు సేవా కేంద్రంలో వ్యవసాయశాఖ అధికారులతో కలసి రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు నిర్వహించారు. వ్యవసాయశాఖ ఏడీఏ జయప్రద మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పంచసూత్రాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఏవోలు సంజీవ్ కుమార్, శుభహారిక పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ సమయంలోనే ఇంటి పన్ను పేరు మార్పు

పురపాలక అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

గుడివాడ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ ప్రజల సౌలభ్యం కోసం గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ఆటోమ్యుటేషన్ (రిజిస్ట్రేషన్ సమయంలోనే ఇంటి పన్ను పేరు మార్పు)ను ప్రవేశ పెట్టిందని కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. కార్యాలయంలో బుధవారం అధికారులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఇళ్లు, ఖాళీ స్థలాలు రిజిస్ట్రేషన్ జరిగేటప్పుడు ఆ రుసుముతో పాటు ఇంటి పన్ను పేరు మార్పునకు చెందిన మ్యుటేషన్ రుసుము కూడా చెల్లించాలన్నారు. దీనివలన రిజిస్ట్రేషన్, పురపాలక రికార్డులలో ఆస్తి ఒకేసారి పేరు మారుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. అధికారులు ఈ విషయంపై ప్రజలను చైతన్యపరచాలన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

చల్లపల్లి-మచిలీపట్నం జాతీయ రహదారిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న వనజాక్షి

చల్లపల్లి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి రైతులకు సూచనలు చేశారు. మండలంలోని పురిటిగడ్డ, లక్ష్మీపురం, పాగోలు, మంగళాపురం గ్రామాల్లో బుధవారం పర్యటించి ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడారు. పురిటిగడ్డలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు తీసుకువస్తున్న ధాన్యం వివరాలను నమోదు చేసుకొన్నారు. చల్లపల్లి-లక్ష్మీపురం జాతీయ రహదారిలో ఆరబెట్టుకొంటున్న ధాన్యాన్ని పరిశీలించారు. 25, 26 తేమశాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

నాగాయలంక, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నవంబరు 27 నుంచి 29 వరకు కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం ఆహోబిలం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అండర్ 17 బేస్‌బాల్ స్టేట్ టోర్నమెంట్ జరిగింది. నాగాయలంక జడ్పీ పాఠశాల విద్యార్థినిలు తమ్మ తనూష, పి.వల్లిశ్రీలు అద్భుత ప్రదర్శన కనపరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ తెలిపారు.

రాష్ట్రస్థాయి కౌశల్ క్విజ్‌కు..

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి చాపల మోక్షజ్ఞ జిల్లాస్థాయి కౌశల్ క్విజ్‌లో ద్వితీయ స్థానం సాధించింది. తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు.

సీనియర్ న్యాయవాది శశాంకబాబు మృతి

తుంగల శశాంకబాబు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సీనియర్ న్యాయవాది తుంగల శశాంకబాబు (51) మంగళవారం ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన ఇటీవల అనారోగ్యానికి గురై, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిసింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామ్‌ప్రసాద్, సభ్యులు నివాళులర్పించారు. ఆయన ఇటీవల మచిలీపట్నం న్యాయస్థానంలో సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్‌గా రెండేళ్లు పనిచేశారు. కొత్తగా అవనిగడ్డ న్యాయస్థానంలో సెకండ్ క్లాసు మేజిస్ట్రేట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆ ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్న సమయంలో మరణించడం దురదృష్టకరమని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 20 సంవత్సరాలకుపైగా ఆయన న్యాయవాదిగా అవనిగడ్డ, మచిలీపట్నంలలో ప్రాక్టీసు చేశారు. కొంత కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కూడా న్యాయవాదిగా పనిచేశారు. ఆయనకు తల్లి, భార్య, ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

రాయితీపై మేలైన విత్తనాల పంపిణీ

కూచిపూడి, న్యూస్‌టుడే: రైతులకు రాయితీపై మేలైన విత్తనాలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఏడీఏ ఎస్.శ్యామల తెలిపారు. మొవ్వ మండలం మంత్రిపాలెంలో రైతన్నసేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. జిల్లా శిక్షణ కేంద్రం డీడీ కె.జ్యోతిరమణి, ఏడీఏ కె.శ్రీనివాసరావు, మొవ్వ ఏవో బి.సురేష్‌బాబునాయక్, పీఏసీఎస్ అధ్యక్షులు కొండపల్లి ఆత్రేయబాబు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

కూచిపూడి, న్యూస్‌టుడే: ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి..సరకు మిల్లులకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కోరారు. మొవ్వ మండలంలో బుధవారం ఆయన పర్యటించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ మొవ్వ ఎమ్మార్వో మస్తాన్‌కు వినతిపత్రం అందించారు.

రోడ్డు అధ్వానం... నడకే నరకం

ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ మండలంలోని మోదుమూడి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది. కంకర లేచి గుంతలు పడ్డాయి. నడకే నరక ప్రాయంగా ఉన్నదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో కనీసం గుంతలను కూడా పూడ్చలేదని వారు వాపోయారు. వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఇటీవల చోటు చేసుకున్నాయి. అధికారులు స్పందించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలి

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని కురుమద్దాలిలో రైతన్నా..మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రధానంగా రైస్ మిల్లర్లు, రైతుల మధ్య తేమశాతం విషయంలో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం రైతులకు బీపీఎన్-8, 9, 10 రకం మినుము వంగడాలను, ధాన్యం భద్రపర్చుకోవడానికి టార్పాలిన్ పట్టాలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో పామర్రు డీసీ ఛైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, మాజీ ఛైర్మన్ మండవ వెంకటకృష్ణారావు, ఏవో శివ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

సూర్యప్రభ వాహనంలో స్వామివారు

డోకిపర్రు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని డోకిపర్రు శ్రీభూసమేత వేంకటేశ్వర స్వామి ఆలయ దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలలో బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి మూర్తులను సూర్యప్రభ, హంస, శేషవాహనాలపై గ్రామవీధుల్లో ఊరేగించారు. ఆలయ నిర్వాహకులు నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక సంతరోడ్డులోని సత్యనారాయణస్వామి ఆలయంలో శ్రీఆంజనేయస్వామి మండపం వద్ద పెద్దసంఖ్యలో మహిళలు వ్రతాలను ఆచరించారు.

సచివాలయం పరిశీలన

పెదపారుపూడి: గ్రామ, వార్డు సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో పూర్ణచంద్రరావు బుధవారం మండలంలోని పాములపాడు సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలన్నారు. ఒకవేళ క్షేత్రస్థాయికి వెళితే మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

స్క్రబ్‌టైఫస్ లక్షణాలపై విస్తృత అవగాహన

మోపిదేవి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను వణికిస్తున్న స్క్రబ్‌టైఫస్ అనే నల్లితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెదకళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శ్రీరాంసాయి పేర్కొన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో సున్నం, బ్లీచింగ్ చల్లించారు. జ్వరంతో బాధపడుతున్న రోగులను పరీక్షలు నిర్వహించారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రద్ధాంజలి
మా తల్లి గారైన లకనం శారదంబ గారు ది. 20-11-2025 తేదీన పరమపదించారని తెలియజేస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ...
కుమారుడు: లకనం నాగాంజనేయులు
కోడలు: వెంకటరమణ
మనుమడు: మోకా సీతబాబు
మరియు కుటుంబ సభ్యులు
కీ॥శే॥ లకనం శారదాంబ గారు
మరణం: 20-11-2025, నాగాయలంక
పెద్దకర్మ: ది. 04-12-2025 గురువారం, నాగాయలంక గ్రామములోని మా స్వగృహము నందు జరుపబడును.

దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించాలి

తోట్లవల్లూరు: కార్యక్రమంలో గురుమూర్తి, తహసీల్దార్ కుసుమకుమారి తదితరులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివ్యాంగులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని ఎంఈవో-2 అన్నపరెడ్డి పిచ్చయ్య చెప్పారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక భవిత కేంద్రంలోని చిన్నారులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.సుజాత, సత్యసాయి సేవా సమితి ప్రముఖులు సనకా నాగమునీశ్వరరావు, ఐఈడీఎస్ఎస్ సుబ్బారావు, ఐఈఆర్పీ ఎం.నాగదుర్గ, పాల్గొన్నారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక కె.పాలెం ప్రాథమిక పాఠశాల స్థలంలో ఉన్న భవిత సెంటరులో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మండల విద్యాధికారి ఎస్.శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు వి.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి, న్యూస్‌టుడే: వికలాంగుల ఐక్య సేవా సంఘం రామానగరం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి దివ్యాంగులను సన్మానించారు. సీఐ కె.ఈశ్వరరావు, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు అడపా గురవయ్య, మదర్‌థెరిస్సా సంస్థ నిర్వాహకులు గురుప్రసాద్ పాల్గొన్నారు.

ఘంటసాల, న్యూస్‌టుడే: దివ్యాంగులు ప్రతిభతో పలు రంగాలలో రాణిస్తున్నారని ఎంఈవో ఎన్.శివశంకరరావు అన్నారు. బుధవారం శ్రీకాకుళం పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి ముప్పనేని రవిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎస్.సురేష్, వై.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. సర్పంచి తూము పూర్ణచంద్రరావు, ఎమ్మీవోలు ఎ.భానుప్రకాష్, కె.శ్రీలక్ష్మి, హెచ్ఎం ఎన్.ఉమశ్రీ పాల్గొన్నారు.

పామర్రు: దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

బహుమతులతో దివ్యాంగ చిన్నారులు

ఉపాధ్యాయిని గీతా మహాలక్ష్మితో విద్యాశాఖ అధికారి బాలాజీ, విద్యార్థులు

ఆత్మన్యూనత రూపుమాపాలి

గుడివాడ, న్యూస్‌టుడే: దివ్యాంగుల హృదయాలలో ఉన్న ఆత్మన్యూనత భావాన్ని రూపుమాపి వారి ఉన్నతికి సహకరించాల్సిన బాధ్యత అందరిదని గుడివాడ మండల విద్యాశాఖ అధికారి 2 బి.బాలాజీ పేర్కొన్నారు. మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని గీతా మహాలక్ష్మిని బుధవారం ఘనంగా సత్కరించారు. ఆమె ఉన్నతంగా విద్యా బోధన చేస్తూ అందరి మనస్సులను గెలుచుకున్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు కె.డానియేల్ పాల్గొన్నారు. ఏజీకే ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో మండల విద్యాశాఖ అధికారులు సీహెచ్.రజినీ, బి.బాలాజీ, మానవతా సంస్థ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, పర్యావరణ కమిటీ జిల్లా ఛైర్మన్ జయలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర బాబు తదితరులు పాల్గొని దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందించారు.

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: దివ్యాంగులను అందరు కరుణతో చూడాలని పెదప్రోలు సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, ఎంఈవో-2 ఆలా వెంకట రమణలు పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని భవిత కేంద్రంలో నిర్వహించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. హెచ్ఎం సుజాత, ఐఈఆర్ఎస్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అవనిగడ్డ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో..

గుడివాడ చిన ఎరుకపాడులోని శ్రీ అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో..

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక పుట్లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆంజనేయస్వామికి హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు రామకృష్ణారెడ్డి, సుశీల దంపతుల ఆధ్వర్యంలో జరిగాయి.

అలంకరణలో రెడ్డిపాలెం శ్రీఅభయాంజనేయ స్వామి

లాభాల పంట

మోపిదేవి: వెదురు సాగు చేపట్టేందుకు కృష్ణానదీ తీరం అనువైనదని ఉద్యానశాఖాధికారి ఎన్.రమేష్ తెలిపారు. ఈ అంశంపై నాగాయతిప్ప సర్పంచ్ గరికపాటి వేంకటేశ్వరరావు అధ్యక్షతన అవగాహన నిర్వహించారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
గత 38 సం॥లుగా ఇరిగేషన్ శాఖలో లష్కర్‌గా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ చేసిన
శ్రీ తోట జగన్మోహనరావు
లష్కర్, ఇరిగేషన్ శాఖ, కోడూరు డివిజన్
తల్లి: బసవమ్మ

శ్రీ దత్త జయంతి శుభాకాంక్షలు
శ్రీ ఉషోదయ
చేనేత, హస్తకళామేళా
అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్రప్రదర్శన & అమ్మకం
కొద్ది రోజులు మాత్రమే
పోచంపల్లి, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల, కాటన్ సిల్క్, డ్రెస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్, ఖాళీ వస్త్రాలు, అలంకృత ఆభరణాలు మొ॥నవి లభించును.
Exhibition cum Sale
వేదిక: ఆర్యవైశ్య కళ్యాణ మండపము, శరత్ టాకీస్ దగ్గర, గుడివాడ
సమయం: ఉదయం 10-00 గం॥ నుండి రాత్రి 9-00 గం॥ వరకు
పాత పట్టుచీరలు కొనబడును.

(c) eenadu

సీఎం ఆదేశించారు.. ఆహ్లాదకరంగా మార్చారు!

సచివాలయ ఆవరణలో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంపై మంగళవారం గమనించిన సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ఆవరణలో ఎక్కడా బారికేడ్లు పెట్టవద్దని, సచివాలయానికి వచ్చే వారు ఇబ్బందులు పడకూడదని.. ఆహ్లాదకర అనుభూతిని వారికి కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. దీంతో బుధవారం ఉదయం బారికేడ్లు తొలగించి.. అన్ని బ్లాకులు ముందు రంగురంగుల పూల మొక్కల కుండీలు, మొక్కలను ఏర్పాటు చేశారు. సీఎం బ్లాకు ప్రవేశమార్గం వద్ద అందమైన పూలమొక్కల కుండీలను వరుసగా ఉంచారు. - ఈనాడు అమరావతి

పవిత్ర సంగమం.. నిర్వహణ ఘోరం..

ఇబ్రహీంపట్నం సమీపంలో ఉన్న పవిత్ర సంగమం ఘాట్ వద్ద నిర్వహణ లోపంతో ఆ పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఘాట్ల పరిసరాలు, మెట్లు ఇటీవల వచ్చిన వరదలకు పూర్తిగా బురదమయంగా మారాయి. దీనిని ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో మట్టితో నిండిపోయింది. పర్యాటకులు వచ్చినా ఇక్కడి పరిస్థితి చూసి నిరాశగా వెనుదిరుగుతున్నారు. - ఈనాడు, అమరావతి

కలశజ్యోతుల ఊరేగింపు నేడు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : భవానీ దీక్షల విరమణను పురస్కరించుకొని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో కలశజ్యోతుల ఊరేగింపు సత్యనారాయణపురం శివరామ కృష్ణ క్షేత్రం నుంచి గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుందని ఈవో శీనానాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గంగా, పార్వతీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం అలంకరించిన వాహనంలో ఊరేగింపు నిర్వహిస్తారని చెప్పారు.

7న జూడో జట్ల ఎంపికలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: కండ్రిక లోని ఏఆర్ స్పోర్ట్స్ అకాడమీలో ఈ నెల 7వ తేదీన ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల క్యాడెట్, జూనియర్ బాలబాలికల జూడో జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా జూడో సంఘం కార్యదర్శి ఎన్.పవన్ సందీప్, కృష్ణా జిల్లా జూడో సంఘం కార్యదర్శి వెంకట్ నామిశెట్టి తెలిపారు. వివరాలకు 83338 23118, 73862 25278 నంబర్లను సంప్రదించాలన్నారు.

కళల భారతం.. కమనీయ భరితం..

పాల్గొన్న రాష్ట్రాలు: 22
పోటీల్లో రకాలు: 18
హాజరైన విద్యార్థులు 1800 మంది

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-తాడేపల్లి

సంస్కృతి పరిఢవిల్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది... జానపదం ఝల్లుమనగా. . గిరిపుత్రుల జీవన వైవిధ్యం గుండెను తాకింది. దేశభక్తిని ప్రేరేపించే నృత్యాలు ఓ వైపు.. దైవభక్తితో ఉత్తేజపరిచే ప్రదర్శనలు మరోవైపు... కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల నుంచి వచ్చిన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలల విద్యార్థులు వారి వారి ప్రాంత వేషధారణలతో సందడి వాతావరణం నెలకొంది. ఇందుకు అమరావతిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణం వేదికగా నిలిచింది. ఇక్కడ బుధవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆరో జాతీయ ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల సాంస్కృతిక ఉత్సవాలు (ఉద్భవ్-2025) ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు కార్యక్రమాలను కేంద్ర మంత్రి జువల్ ఓరమ్, రాష్ట్ర మంత్రి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు.

కేఎల్‌యూ వేదికగా ఘనంగా ప్రారంభమైన ఉద్భవ్-2025 వేడుకలు

కినారి నృత్యం

హిమాచల్‌ప్రదేశ్ సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైనది కినారి నృత్యం. దీన్నే కిన్నౌరీ నాటి అని కూడా పిలుస్తారు. పంట కోతలు, పండగలు, నూతన సంవత్సర వేడుకల్లో అక్కడి గిరిజనులు ఆడిపాడే నృత్యమిది. నెమ్మదిగా.. లయబద్ధమైన కదలికలతో నాట్యం చేస్తారు. ఒకప్పుడిది పురుషులకే పరిమితమయ్యేది. ఇప్పుడు మహిళలు కూడా ఆడిపాడుతున్నారు.

ధారు తెగ హోలీ

ఉత్తరప్రదేశ్‌లోని నేపాల్ సరిహద్దు ప్రాంతాలతోపాటు ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో నివసించే ధారు తెగ నెలరోజులపాటు హోలీ వేడుకలు చేస్తాయి. వీటిని వారు జిందీ హోలీ అని పిలుస్తారు. ఈ నృత్యం హోలీకి ఎనిమిది రోజుల ముందు మొదలై.. హోలీ రోజున పతాకస్థాయికి చేరుకుంటుంది.

గద్వాలి భంగిమ

ఉత్తరాఖండ్‌లోని గర్వాల్ ప్రాంతానికి చెందిన నృత్యమిది. పండగలు, వివాహాలు, సామాజిక సమావేశాల్లో ప్రదర్శిస్తుంటారు. ఇందులో చోలియా అనే యుద్ధనృత్యం కూడా ఉంది. పురుషులు ఆయుధాలతో దీన్ని ప్రదర్శిస్తారు.

పోనుంగ్ భళా..

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఆది తెగ ప్రజలు ప్రదర్శించే నృత్యమిది. పంట కోత కాలానికి ముందు జరిగే సోలుంగ్ పండగ సందర్భంగా మంచి దిగుబడులు రావాలని, సమాజం బాగుండాలని కోరుకుంటూ నృత్యం చేస్తారు. యువతులు, వివాహితలు ఒకరి భుజంపై ఒకరు చేతులు వేసుకుని వలయాకారంలో తిరుగుతూ చేస్తారు. దీనికి నాయకత్వం వహించే వ్యక్తిని మిరి అని పిలుస్తారు. ఇతను కత్తిలాంటి వాయిద్యపరికరం పట్టుకుని కదిలిస్తూ లయబద్ధంగా శబ్దం చేస్తాడు.

నిధులు మెక్కేశారు.. నివేదిక తొక్కేశారు..

- వైకాపా పాలనలో పంచాయతీల్లో భారీ అక్రమాలు
- బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కాలయాపన

ఈనాడు, అమరావతి

పల్లె ప్రగతికి వైకాపా పాతరేసింది. నిధులు తెచ్చింది లేకున్నా ఉన్న నిధులను స్థానిక నాయకులు, అధికారులు కుమ్మక్కై స్వాహా చేశారు. కూటమి వచ్చాక పంచాయతీలపై విచారణ చేపట్టినా ఫలితం లేదు. కాలం గడిచిపోతున్నా విచారణలు పూర్తి కావు. నివేదికలు వచ్చినా బాధ్యులపై చర్యలు, స్వాహా చేసిన సొమ్ము తిరిగి రాబట్టడంలో వైఫల్యాలు వెక్కిరిస్తున్నాయి.

పెనుగంచిప్రోలులో అక్రమాలపై ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు (పాతచిత్రం)

☛ **జగ్గయ్యపేట మండలం** ముక్త్యేశ్వరపురంలో వైకాపా పాలనలో రూ.6కోట్లు దోచేశారు. పనులు చేయకుండానే చేసినట్లు బిల్లులు చేసుకున్నారు. సర్పంచి భర్త, కార్యదర్శి బాధ్యులని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జులైలో గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టినా నివేదిక ఊసే లేదు. ఉపముఖ్యమంత్రి చెప్పినా లెక్కలేదు.

☛ **కోడూరు పంచాయతీలో** వైకాపా పాలనలో చేయని పనులకు బిల్లులు పెట్టినట్లు, దాదాపు రూ.34లక్షల వరకు దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ పూర్తి చేసినట్లు చెబుతున్నా నివేదిక వెలుగు చూడడం లేదు.

☛ **పెనుగంచిప్రోలు పంచాయతీలో** చేసిన పనులకు కొత్తగా బిల్లులు చేసుకోవడం, పారిశుద్ధ్య కార్మికులను హరిత రాయబారులుగా చూపి సర్పంచి, కార్యదర్శి రూ.కోటికి పైగా దోచుకున్నారని పంచాయతీ వార్డు సభ్యుడే ఫిర్యాదు చేశారు. నివేదిక ఇవ్వడానికి తాత్సారం చేస్తున్నారు. విచారణ ఆలస్యం చేయించి ఫైళ్లలో లోపాలు సరి చేసుకుంటున్నారని తాజాగా స్పందనలో మరోసారి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సైతం వారం రోజుల్లో విచారణ కొలిక్కి తేవాలని డీపీవోకి చెప్పారు. ఇప్పటికీ పురోగతి లేదు.

☛ **గన్నవరం పంచాయతీలో** వైకాపా సమయంలో కుంభకోణం జరిగింది. పారిశుద్ధ్య పనుల్లో యంత్రాల వినియోగం, ఇంటి పన్నుల సొమ్ము జమ చేయకపోవడం.. వంటి విషయాల్లో రూ.1.5కోట్లు స్వాహా చేశారు. విచారణ నివేదిక వచ్చినా స్వాహా చేసిన సొమ్ము మాత్రం ఏళ్లు గడుస్తున్నా రికవరీ చేయలేదు.

ప్రభుత్వం మారినా పట్టదా..

పంచాయతీలకు వచ్చే కాస్తో కూస్తో ఆదాయాన్ని సైతం వైకాపా హయాంలో స్వాహా చేశారు. అప్పుడు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. ప్రభుత్వం మారాక చర్యలు తీసుకుంటారని.. దోచేసిన సొమ్ము తిరిగి కట్టిస్తారనుకున్నవారికి నిరాశే మిగులుతోంది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగితే కానీ విచారణ పట్టాలెక్కడం లేదు. ఉన్నతాధికారుల నుంచి విచారణ అధికారుల వరకు నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతోంది. జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు విచారణల గురించి సదరు జిల్లా అధికారిణికి ఫిర్యాదుదారులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం స్పందించడం లేదు. దీంతో కార్యాలయానికి వెళ్లినా కలవడం గగనమే. ★ కృష్ణా, ఎన్టీఆర్ కలెక్టర్లు బాలాజీ, లక్ష్మీశ మాట్లాడుతూ.. వేగంగా విచారణలు పూర్తి చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైకాపా పాలన పోయినా.. ఇంకా పాత వాసన వదల్లేదు

కృష్ణా జిల్లాలో 'వైఎస్సార్ ఆర్‌బీకే' పేరుతో రసీదులు

కంకిపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా వైకాపా వాసన పోలేదని.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జారీ చేస్తున్న రసీదులు స్పష్టం చేస్తున్నాయి. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల(ఆర్‌బీకే) పేరును ఏడాది కిందట 'రైతు సేవా కేంద్రాలు(ఆర్ఎస్‌కే)గా అధికారికంగా మార్చిన విషయం తెలిసిందే. కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ఇంకా పాత పేరుతోనే ధాన్యంలో తేమ శాతాన్ని సూచించే రసీదులు జారీ అవుతున్నాయి. గతేడాది ఖరీఫ్, రబీలోనే పలువురు రైతులు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాఫ్ట్‌వేర్ ఇంకా అప్‌డేట్ కాలేదని.. వచ్చే ఖరీఫ్‌నకు మారుతుందని సమాధానమిచ్చారు. గత నెల రోజులుగా కృష్ణా జిల్లావ్యాప్తంగా పాత పేరుతోనే రసీదులు జారీ అవుతుండటంతో రైతులు మరోసారి అధికారులకు తెలిపారు. దీంతో 'రసీదులు ఇవ్వవద్దని.. అవసరమైతే 'స్క్రీన్‌షాట్'ను సంబంధిత రైతులకు వాట్సప్ చేయాలని ఆర్ఎస్‌కే సిబ్బందిని జిల్లా అధికారులు మౌఖికంగా ఆదేశించినట్లు తెలిసింది.



Dr. Y.S.R. RBK
GOVT. OF A.P.
M. No.:
Date : 03/12/25
Time : 17:07:06
Comm. : PADDY (SHORT)
Moist.: 24.3 %
Temp. : 24.2 deg.C
Depos.:

కోలవెన్ను ఆర్ఎస్‌కేలో జారీ చేసిన రసీదు

కుండీలో మొక్క.. నిచ్చెనలా ఎంచక్కా



హనుమాన్‌జంక్షన్‌కు చెందిన కడియాల సాంబశివరావు, శిరీషా దంపతులకు మొక్కల పెంపకమంటే బాగా ఆసక్తి. ఈ క్రమంలోనే తమ ఇంటి ఆవరణలోనూ, భవనంపైనా అనేక రకాల మొక్కలు పెంచుతున్నారు. ఎనిమిదేళ్ల క్రితం స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ నర్సరీ ప్రారంభానికి వెళ్లిన వీరు క్రోటన్ జాతి మొక్కగా భావించి ఒకదాన్ని కొనుగోలు చేశారు. ఆ మొక్కను ఇంటికి తీసుకొచ్చి చిన్నపాటి కుండీలో నాటారు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా అదే కుండీలో ఈ మొక్క బాగా పెరుగుతూ ఇప్పుడు దాదాపు 15 అడుగుల ఎత్తు ఎదిగింది. చూపరుల్ని ఆకట్టుకునే విధంగా పెరిగిన ఈ మొక్క యూఫోర్బియా జాతికి చెందినదని, దీన్ని 'ఆఫ్రికన్ మిల్క్' అంటారని మండల ఉద్యానాధికారి జోసెఫ్ సుందరం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. కొన్ని మొక్కలు ఇలా అసాధారణ ఎత్తుకు పెరుగుతాయని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

పేపరు కర్మాగారాల సిండికేట్

- సుబాబుల్ ధర తగ్గింపు
- రైతుల ఆగ్రహం

నందిగామ, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

పేపరు కర్మాగారాలు సిండికేట్ అయ్యాయి. సుబాబుల్ ధర తగ్గించి రైతులను దోపిడీ చేస్తున్నాయి. టన్నుకు రూ.700 ధర తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కర్మాగారాలు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి తగ్గిన ధరను అమలు చేస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో 75 వేల ఎకరాల్లో సుబాబుల్ తోటలు ఉన్నాయి. గత మూడేళ్ల నుంచి ధర బాగుండడంతో రైతులు సాగుకు ఆసక్తి చూపారు. దీనివల్ల సాగు గణనీయంగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో కర్ర దిగుబడి పెరగడంతో కర్మాగారాలు మళ్లీ దోపిడీకి తెరలేపాయి. కొద్దికొద్దిగా ధర తగ్గిస్తూ ఇప్పటి వరకు ఏకంగా టన్నుకు రూ.వెయ్యి వరకు తగ్గించాయి.

జిల్లాలో నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో సుబాబుల్ వేశారు. ప్రతి రెండు, మూడేళ్లకోసారి కర్ర కోతకు వస్తుంది. ఎకరానికి 30 నుంచి 40 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. గత నెల వరకు వర్షాలు విపరీతంగా ఉండడం వల్ల కర్ర నరికి విక్రయించడం రైతులకు వీలుకాలేదు. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో అమ్మకాలు చేస్తున్నారు. ఒకేసారి కర్ర కర్మాగారాలకు చేరుతుండడంతో యాజమాన్యాలు దోపిడీకి తెర తీశాయి. గతంలో టన్ను రూ.6500లకు కొనుగోలు చేశారు. తర్వాత రూ.6300 నుంచి రూ.6200లకు కొన్నారు. ఇప్పుడు మళ్లీ కోత పెట్టి టన్నుకు కేవలం రూ.5500 ఇస్తున్నారు. కేవలం ఒక కర్మాగారం మినహా మిగిలినవన్నీ సిండికేట్‌గా మారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాయి. సుబాబుల్ కర్ర క్రయ, విక్రయాలపై మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నాయి.

లారీకి కర్ర లోడింగ్ చేస్తున్న కూలీలు

వర్షాలు తగ్గడంతో విక్రయాలకు అనువు

గతంలో మార్కెట్ యార్డుల అధీనంగా డంపింగ్ యార్డుల ద్వారా కర్మాగారాలు కర్ర కొనుగోలు చేసేవి. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్సీ)పై స్థానిక వ్యాపారులు, దళారుల ద్వారా నేరుగా కర్మాగారాలు కొనుగోలు చేస్తుండడం రైతులకు శాపంగా మారింది. తమకు కర్ర అవసరమైనప్పుడు ధర పెంచడం లేకపోతే తగ్గించడం అలవాటుగా మార్చుకున్నారు. వీరికి కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో మరింత దోపిడీ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

142 రోజులు.. 1,652 టీఎంసీలు

కడలిలో కలిసిన వరద నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రస్తుత ఖరీఫ్ సీజనులో కృష్ణా నది నీరు పంటల సాగుకు వినియోగం కన్నా.. సముద్రంలో విలీనం అయినదే ఎక్కువగా ఉంది. జూన్ నుంచి ఇప్పటి వరకు నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు మొత్తం 142 రోజుల పాటు వరద నీరు ప్రవహించింది. ఈ నేపథ్యంలో కృష్ణా నది నుంచి మొత్తం 1,652.09 టీఎంసీలు కడలిలో కలిసిపోయింది. కృష్ణా తూర్పు (కేఈ) ప్రధాన కాలువ ద్వారా కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు 87.76 టీఎంసీలు, కృష్ణా పశ్చిమ (కేడబ్ల్యూ) ప్రధాన కాలువ నుంచి గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు 58.21 టీఎంసీల నీటిని వ్యవసాయ అవసరాలకు వినియోగించారు. ఖరీఫ్ పనులు ఆరంభ తరుణంలో కృష్ణా పరివాహకంలో నీటి ఎద్దడి కారణంగా ఈ సీజనులో పట్టిసీమ నుంచి గోదావరి జలాలు 8.45 టీఎంసీలు తీసుకున్నారు.

రూ.50 కోట్ల విలువైన భూమి విక్రయానికి యత్నం

- ఫోర్జరీ సంతకాలు, నకిలీ అగ్రిమెంట్ల సృష్టి
- బేరం పెట్టిన భూమిలో ఓ ఎమ్మెల్యేకు చెందిన ప్లాట్.?

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం చినకాకానిలో రూ.50 కోట్ల విలువైన భూమిని ఫోర్జరీ సంతకాలు, వంద రూపాయల స్టాంప్ పేపర్లపై ఫోర్జరీ సంతకాలతో నకిలీ అగ్రిమెంట్ పత్రాలను సృష్టించి విక్రయానికి ప్రయత్నించిన వ్యక్తిని మంగళగిరి గ్రామీణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం.. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన రౌడీ షీటర్ షేక్ జలీల్ చినకాకానిలోని 12 మంది రైతులకు చెందిన 10.25 ఎకరాలు భూమిని విక్రయించేందుకు కొంత మంది వ్యక్తులతో రూ.14 కోట్లకు ఒప్పందం చేసుకున్నాడు. రూ.70 లక్షల వరకు అడ్వాన్స్ తీసుకున్నాడు. ఇందులో రైతుల వద్ద భూములను కొనుగోలు చేసినట్లు ఆరుగురు రైతులకు చెందిన భూములకు సంబంధించి వారి సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ అగ్రిమెంట్లు తయారు చేశారు. మరో ఆరుగురు రైతులకు చెందిన అగ్రిమెంట్లపై సంతకాలు లేవు. నాలుగు రోజుల కిందట విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి భూమిని చదును చేస్తుండగా గమనించిన రైతులు అడ్డుకున్నారు. జలీల్ అనే వ్యక్తి వద్ద భూములు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నానని, కొలతలు వేసేందుకు భూమి చదును చేస్తున్నట్లు ఆయన చెప్పడంతో నిర్ఘాంతపోయిన రైతులు.. తమ భూములను ఎవరికీ అమ్మలేదని స్పష్టం చేశారు. దీంతో ఇరువురి మధ్య వివాదం చోటుచేసుకుంది. జరిగిన ఘటనపై రైతులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఇందులో రైతు సంఘం నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, అంకినీడు ప్రసాద్, సాంబశివరావు, శివన్నారాయణ, నరసింహారావులకు చెందిన సంతకాలను ఫోర్జరీ చేసినట్లు ఉంది. మిగిలిన ఆరుగురికి చెందిన పత్రాలపై సంతకాలు లేనట్లు గుర్తించారు. ఇందులో జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యేకు 45 సెంట్ల భూమి ఉన్నట్లు తెలిసింది. 2012లో ఇక్కడ సదరు భూమిని ఆయన కొనుగోలు చేసినట్లు సమాచారం. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని జలీల్‌ను పెదవడ్లపూడిలో బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట్ తెలిపారు. నిందితుడికి మంగళగిరి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. మంగళగిరి, గుడివాడ, నల్లపాడు తదితర చోట్ల అతడిపై కేసులు ఉన్నాయని పేర్కొన్నారు.



నకిలీ మద్యం కేసులో.. సిద్ధమవుతున్న ప్రాథమిక ఛార్జిషీట్

- ఇందులోనే జోగి సోదరుల పాత్ర, కుట్రపై ప్రస్తావన

ఈనాడు, అమరావతి

ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంపై సిట్, ఎక్సైజ్ అధికారులు ఈ వారంలో ప్రాథమిక ఛార్జిషీట్ దాఖలుకు కసరత్తు చేస్తున్నారు. అక్టోబరు 6న భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఇప్పటివరకు సాగిన దర్యాప్తు ఆధారంగా ఎక్సైజ్ కోర్టులో అభియోగపత్రం వేయనున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 25 మందిని నిందితులుగా చేర్చారు. మూతలు సరఫరా చేసిన మనోజ్‌కుమార్, ధారబోయిన ప్రసాద్, సీసాలు సమకూర్చిన సెంథిల్ తదితరులు అరెస్టు కావాల్సి ఉంది. చట్ట ప్రకారం పదేళ్లలోపు శిక్షపడే కేసులకు 60 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్‌ను ఫైల్ చేయాల్సి ఉంది. దీంతో డిసెంబరు 6వ తేదీలోగా అభియోగపత్రం దాఖలు చేయాలన్న ఆలోచనలో ఎక్సైజ్ అధికారులు ఉన్నారు. ములకలచెరువు కేసులో ఉన్న పలువురు నిందితులను కస్టడీకి తీసుకుని విచారించాల్సి ఉంది. ఇంకా కొందరు అరెస్టు కావాల్సి ఉంది. తొలుత ప్రాథమిక ఛార్జిషీట్ వేసి, ఆ తర్వాత అనుబంధ పత్రాలు దాఖలు చేయాలని తలపోస్తున్నారు.

దొరికిన ఆధారాలు..

మాజీ మంత్రి జోగి రమేష్, అతని సోదరుడు రాము పాత్ర గురించి ఇప్పటికే ఎక్సైజ్ అధికారులు కీలక ఆధారాలు సేకరించారు. సెప్టెంబరు 23న జనార్దనరావు ఆఫ్రికా వెళ్లే ముందు జోగి రమేష్‌ను అతని ఇంట్లో కలిసినట్లు ఆధారాలు లభించాయి. జనార్దనరావు చెప్పిన సమయానికి.. జోగిరమేష్ ఇంటి సమీపంలో తిరిగినట్లు సీసీ కెమెరాల్లో నమోదైంది. అద్దేపల్లి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను తీసుకుని ప్రతి లావాదేవీని పరిశీలించారు. జోగి సోదరులకు మూడేళ్లలో విడతలవారీగా రూ.70లక్షలు ఇచ్చినట్లు విచారణలో వెల్లడించారు. వీటికి సంబంధించి కీలక ఆధారాలు దొరికినట్లు తెలిసింది. 2022లో అక్టోబరు 25న జనార్దనరావు యూపీఐ ఖాతా నుంచి జోగి రాముకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. ఇటీవల కాలంలో జోగి రాము, జనార్దనరావు మధ్య 18 ఫోన్ కాల్స్ ఉన్నట్లు బయటపడింది. జోగి సోదరుల పాత్ర, కుట్రలో వీరి ప్రమేయంపై తొలి ఛార్జిషీట్‌లో పొందుపర్చనున్నారు.

ఫోరెన్సిక్ విశ్లేషణలో..

ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులు తమ ఫోన్లలో చెరిపేసిన ఆధారాలను ఫోరెన్సిక్ నిపుణులు తిరిగి రాబట్టారు. నిందితుల మధ్య సాగిన యూపీఐ చెల్లింపులు, వాటి తాలూకు స్క్రీన్‌షాట్లు, పలు ఫొటోలు బయటపడ్డాయి. తిరుమలశెట్టి శ్రీనివాసరావు నుంచి తలారి రంగయ్యకు వెళ్లిన వాట్సాప్ ఛాట్స్‌లో లేబుళ్లకు సంబంధించి ఫొటోలు ఉన్నాయి. రవి, అల్లా భక్ష్, చెక్కా సతీష్ మధ్య జరిగిన వాట్సాప్ ఛాట్స్‌లో ఆధారాలు వెలికి తీశారు. జనార్దనరావు, మనోజ్, ధారబోయిన ప్రసాద్‌ల మధ్య మూతల సరఫరా కోసం సాగిన బేరసారాలు, లావాదేవీలు, చెల్లింపుల వివరాలు ఉన్నాయి. వీటన్నింటితో రెండు, మూడు రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయనున్నారు.

(c) eenadu

శత శాతం సాధనకు.. వంద రోజుల ప్రణాళిక

గుంటుపల్లి (ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే

పదో తరగతి పరీక్షల విధానంలో కూటమి ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నవంబరు 30 నాటికి సిలబస్ పూర్తి అయింది. దీంతో ఈ నెల ఆరవ తేదీ నుంచి 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలని చూస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 వరకు ఒక్కో సబెక్టును బోధించనున్నారు. అదే రోజు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు దానిపై పరీక్ష నిర్వహించనున్నారు. ఈ వంద రోజుల ప్రణాళికలో ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యార్థులు పాటించాల్సిన విషయాలు పొందుపరిచారు.

ఉపాధ్యాయుల బాధ్యతలు

విద్యార్థులను ఏబీసీడీ గ్రేడులుగా విభజించి సీడీ గ్రేడుల్లో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. కొందరిని దత్తత తీసుకుని అవసరమైన విద్యా సామగ్రి అందించాలి. రోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరు పిరియడ్లు, స్టడీ అవర్స్ నిర్వహించాలి. ప్రతి రోజూ పాఠ్యాంశ నిపుణులు తయారు చేసిన ప్రశ్నపత్రాన్ని ఆన్‌లైన్‌లో నుంచి తీసుకుని విద్యార్థులతో పరీక్షలు రాయించాలి. మార్చిలో జరిగే తుది పరీక్షల వరకు ప్రీఫైనల్, గ్రాండ్ టెస్టులు పెట్టాలి. అంతర్గత పరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను తల్లిదండ్రులకు అందజేయాలి.

విద్యార్థులు పాటించాల్సినవి

ప్రతి రోజు తెల్లవారుజామున అయిదు గంటలకే నిద్రలేచి చదువుకోవాలి. గతంలో జరిగిన పబ్లిక్ పరీక్షల పత్రాలు చదివి సాధన చేయాలి. ఆ ప్రశ్నలను చూడకుండా వేగంగా రాసే అలవాటు చేసుకోవాలి. ప్రతి సబ్జెక్టును రెండు మూడు భాగాలుగా విభజించుకుని పరీక్ష గడువును బట్టి పునశ్చరణ చేయాలి. బిట్‌పేపరుపై నిర్లక్ష్యం చూపకూడదు. పాఠ్యాంశాల్లో ఉన్న సందేహాలను ఉపాధ్యాయులతో చర్చిస్తూ అనుమానాలను నివృత్తి చేసుకోవాలి. రోజు 20 నిమిషాల పాటు ధ్యానం చేస్తే మేలు.

జిల్లాలో ఇలా..

జిల్లాలో 519 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 27,797 మంది విద్యార్థులు మార్చి 16 నుంచి 140 కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల ఎంపిక, అక్కడున్న వసతులపై విద్యా శాఖ అధికారులు పరిశీలన చేశారు. అవసరమైన చోట వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు.

గుంటుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థులు

పురోగతి తెలుసుకుంటాం

ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా లక్ష్యం పెట్టుకున్నాం. వంద రోజుల ప్రణాళికను పగడ్బందీగా అమలు చేస్తాం. వారాంత, మాసాంత పరీక్షలు నిర్వహించి వారి పురోగతి తెలుసుకుంటాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.
- సుబ్బారావు, జిల్లా విద్యాశాఖాధికారి

గృహాల తొలగింపులో తీవ్ర ఉద్రిక్తత

ప్రతిఘటించిన 42 ప్లాట్ల యజమానులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే : జోజి నగర్‌లోని 42 ప్లాట్లను ఖాళీ చేయించేందుకు లక్ష్మీ రామా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు భారీ పోలీసు బందోబస్తు నడుమ పొక్లెయిన్లు తీసుకు రావడంతో బుధవారం ఉద్రిక్తత నెలకొంది. ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యి, బ్యాంకులో రుణాలు తీసుకుని చెల్లించిన పేదల గృహాలను కూల్చడాన్ని వ్యతిరేకిస్తు ప్లాట్ల యజమానులు, కుటుంబ సభ్యులు సితార సెంటర్ సమీపంలోని బైపాస్ రోడ్డుపై నిరసన తెలిపారు. ఒక యువకుడు పెట్రోల్ మీద పోసుకుని ఆత్మహత్యాయత్నానికి దిగడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో ఏసీపీ దుర్గారావు, భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు బాధిత కుటుంబాలను అక్కడి నుంచి పంపించి ట్రాఫిక్‌ను సుగమం చేశారు.

కూల్చివేసిన భవనం

యజమానులు నిరసన వ్యక్తం చేయడంతో నిలిచిన ట్రాఫిక్

పెట్రోల్ పోసుకొంటున్న యువకుడిని అడ్డుకుంటున్న స్థానికులు

అసలు జరిగినది ఇది

ఇరవై ఏళ్ల కిందట ప్లాట్ల యజమాని మజీద్ లక్ష్మీరామా కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు అగ్రిమెంట్ రాశారు. వారు రిజిస్ట్రేషను చేయించుకోక పోవడంతో తర్వాత వాటిని 42 మందికి విక్రయించి రిజిస్ట్రేషను చేశారు. దీనిపై సొసైటీ సభ్యులు పదేళ్ల తర్వాత కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రెండు నెలల కిందట సొసైటీకి అనుకూలంగా ఆర్డర్ ఇవ్వడంతో పోలీసు బందోబస్తు మధ్య 42 ఇళ్లను కూల్చేందుకు రాగా స్థానిక రాజకీయ నాయకులు అడ్డుపడి నెల సమయం అడిగారు. తర్వాత వారు ఈ విషయంపై మరి కొంత సమయం కావాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు పోలీసుల సహకారంతో కోర్టు ఉత్తర్వులు అమలు చేసేందుకు బుధవారం వచ్చి 16 ఇళ్లను కూల్చేశారు. అయితే సాయంత్రానికి ఈ నెల 31 వరకు ఇళ్ల తొలగింపు ప్రక్రియను నిలిపేయాలని సుప్రీం కోర్టు నుంచి ఆర్డర్ వచ్చింది.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని ఎన్జీవో భవన్‌లో నిర్వహించిన సంఘం నగర శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఐదు దశాబ్దాలుగా ఉద్యోగులు పడిన ఇబ్బందులను పరిష్కారం అయ్యే దిశగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఉద్యోగుల ఐక్యమత్యమే సంఘానికి బలమని చెప్పారు. సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఏపీ ఎన్జీవో సంఘానిదే అన్నారు. పీఆర్సీ కమిషనర్ నియామకం విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న 11వేల మంది ఉద్యోగులను ఓపీఎస్ పరిధిలోకి తీసుకొస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. నగర అధ్యక్షుడు సి.వి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలో జరిగే నగర శాఖ ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎం.రాజుబాబు, డి.విశ్వనాథ్, కె. ఇక్బాల్, పి.రాజశేఖర్, డీవీఎస్ శ్రీనివాస్, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో కానుకల లెక్కింపు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం లెక్కించారు. ఇందులో నగదు రూ.81,03,052, అమెరికా డాలర్లు 21, కెనడా డాలర్లు 5 వచ్చాయి. అదే విధంగా బంగారం 57 గ్రాములు, వెండి మూడు కిలోల 200 గ్రాములు కానుకలుగా వచ్చాయని ఆలయ ఈవో కిశోర్ కుమార్ తెలిపారు. దేవాలయ ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ధర్మకర్తలు పర్యవేక్షించారు.

పర్యవేక్షిస్తున్న ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరావు, ఈవో కిశోర్ కుమార్

చేదెక్కుతున్న చెరకు

- ఏటా సాగుకు దూరమవుతున్న రైతులు
- కేసీపీలో నేడు క్రషింగ్ ప్రారంభం

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం	8167 (ఎకరాలు)
గానుగ ఆడే అంచనా	3.10 లక్షల టన్నులు
సరాసరి దిగుబడి	36 టన్నులు (ఎకరాకు)
వచ్చే సీజన్ విస్తీర్ణం సుమారు	11,500 (ఎకరాలు)
గానుగ లక్ష్యం	4 లక్షల టన్నులు

ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారంలో 2025-26 క్రషింగ్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ప్రస్తుత సీజన్‌లో రైతులకు చెరకు ధర టన్ను రూ.3,690గా (రూ.400 బోనస్‌తో) యాజమాన్యం ప్రకటించింది. కేసీపీ కర్మాగారానికి గుంటూరు, ఉమ్మడి కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రైతులు చెరకు అందించే అనుమతులున్నాయి. అయినా ఈ ఏడాది కూడా చెరకు సాగు తగ్గుముఖం పట్టింది.

వరి, స్వల్పకాలిక పంటల వైపే దృష్టి.. : చెరకు సాగు దీర్ఘకాల పంటగా ఉన్నందున, రైతులు స్వల్పకాలిక పంటల వైపు దృష్టి మళ్లిస్తున్నారు. ఒకానొక సమయంలో కేసీపీ కర్మాగార పరిధిలో 25 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాల్లో చెరకు పండించేవారు. అప్పుడు కర్మాగారంలో 12 లక్షల టన్నుల చెరకు గానుగాడేది. ప్రస్తుతం 230 గ్రామాల్లో 2,898 మంది రైతులు మాత్రమే సాగు చేస్తున్నారు.

నాలుగు లక్షల టన్నులు లక్ష్యం.. : రాష్ట్రంలో ఇప్పటికే పలు కర్మాగారాలు మూతబడ్డాయి. ప్రస్తుత సీజన్‌లో చిత్తూరు, ఉయ్యూరు, శ్రీకాకుళంలోని కర్మాగారాల్లోనే చెరకు గానుగాడుతోంది. ఆంధ్రా షుగర్స్(తాడ్వాయి)లో క్రషింగ్ నిలిచిపోవడంతో ఈ సీజన్‌లో అక్కడి నుంచి 60 వేల టన్నుల చెరకు ఉయ్యూరు కేసీపీకి రానుంది. వచ్చే సీజన్‌కు లక్ష టన్నులు రప్పించాలనే ప్రయత్నం జరుగుతోంది. మొత్తంగా కేసీపీ పరిధిలోనే సాగు విస్తీర్ణాన్ని పెంచి కనీసం నాలుగు లక్షల టన్నులు చెరకు గానుగాడే లక్ష్యంతో యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది.

అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లించండి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం విజయవాడలో ఆవేదన దీక్షలు ప్రారంభించారు. తొలుత విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు డబ్బులు చెల్లిస్తామని చెప్పి ఏడాదిన్నర గడుస్తున్నా.. ఇప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఒక్క రూపాయి చెల్లించకుండా.. సీఐడీ అటాచ్ చేసిన ఆస్తులను విక్రయించి బాధితులందరికీ న్యాయం చేయవచ్చన్నారు. బాధితులు ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్నారని తెలిపారు. ఫ్లాట్లు, స్థలాలు కొనుగోలు చేసిన వారు నేటికీ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని గుర్తు చేశారు. సీఐడీ వద్ద అటాచ్‌లో ఉన్న ఆస్తులను కోర్టు అనుమతితో రిలీజ్ చేస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చి.. నేడు విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించి బాధితులందరికీ న్యాయం చేయాలని ఆయన కోరారు. స్పందించని పక్షంలో ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఇ.వి.నాయుడు, ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, వివిధ రాష్ట్రాలు, జిల్లాల బాధితులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరావు. చిత్రంలో తిరుపతిరావు, నాయుడు, సభ్యులు

స్మార్ట్ మీటర్‌తో వీధి దీపాల నియంత్రణ

ప్రారంభ కార్యక్రమంలో పుల్లారెడ్డి తదితరులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : వీధి దీపాలను స్మార్ట్ మీటర్ ద్వారా నియమిత సమయంలో ఆన్/ఆఫ్ చేయవచ్చని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం గుణదలలోని ఏపీసీపీడీసీఎల్ ఐటీ కార్యాలయం నుంచి స్మార్ట్ మీటర్ల ద్వారా వీధి దీపాలు వెలిగించడం, ఆఫ్ చేసే విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రోజూ సాయంత్రం 5.30 గంటలకు ఆటోమెటిక్‌గా వీధి దీపాలు వెలుగుతాయని.. ఉదయం 6 గంటలకు అవి ఆగిపోతాయని తెలిపారు. వీటి వల్ల మనుష్యులపై పని ఒత్తిడి తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, జీఎం (ఐటీ) యోగానంద్, ఎన్టీఆర్ జిల్లా విద్యుత్తు ఎస్ఈ హనుమయ్య, గుణదల ఈఈ పరిమి హరిబాబు, ఈఈ (ఐటీ) సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మురిసిన చీకటి..



విజయవాడ-గుంటూరు నగరాలను కలిపే ఎంతో కీలకమైన వారధి ఇది. దీనిపై రాత్రిపూట సగానికి పైగా వీధి దీపాలు వెలగడం లేదు. వెలగని దీపాలను తక్షణమే బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.
- ఈనాడు, అమరావతి

అమ్మ దర్శనం అపురూపం

వినాయకుడి గుడి నుంచి బ్రాహ్మణ వీధి వరకు క్యూలైన్లు

మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా నిర్మాణంలో షెడ్డు

భవానీ దీక్షల విరమణ కోసం ఇంద్రకీలాద్రి పైన ఘాట్ రోడ్డులోను, కొండ కింద క్యూలైన్లు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. క్యూలైన్లలో వెళ్లే వారికి వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా పైన టార్పాన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా పెద్ద ఎత్తున భవానీలు వచ్చినప్పుడు వారిని విడతల వారీగా వదిలేందుకు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట పెద్ద షెడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఇతరత్రా పనులు సైతం వేగంగా జరుగుతున్నాయి. - ఈనాడు, అమరావతి

5 నుంచి ఫల, పుష్ప ప్రదర్శన

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహించనున్నట్లు రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు సూరపనేని ఉషారాణి అన్నారు. ప్రదర్శన జరిగే చోట బుధవారం కార్యక్రమ గోడప్రతులు ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చే పూలు, పండ్ల మొక్కలకు వందకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొక్కలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో పాఠశాల విద్యార్థులకు నాలుగు రోజులు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రదర్శన ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని, 5వ తేదీ ఉదయం ఫల, పుష్ప ప్రదర్శనను రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, వి.అనిత ప్రారంభిస్తారని తెలిపారు. సొసైటీ కార్యదర్శి ఘంటసాల లక్ష్మి, స్వామి, పద్మప్రియ, సీతా మహాలక్ష్మి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం కేసులో..

కస్టడీ పిటిషన్లపై ముగిసిన వాదనలు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుల రెండో విడత కస్టడీపై ఎక్సైజ్ కోర్టులో వాదనలు ముగిశాయి. నిందితులు బాదల్ దాస్, ప్రదీప్‌దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్‌బాబు, అల్లాభక్ష్, సతీష్‌లను రెండో విడత విచారించాలని ఎక్సైజ్ అధికారుల పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. హాజీ, రాజు, మిథున్ దాస్, అంతదాస్‌లను కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్లపై వాదనలు ముగిశాయి. వీటిపై తీర్పు నిమిత్తం న్యాయాధికారి ఈనెల 8వ తేదీకి వాయిదా వేశారు.

విచారణకు జోగి సోదరుల కుమారులు హాజరు

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టు అయి రిమాండ్‌లో ఉన్న జోగి సోదరుల కుమారులు రాజీవ్, రోహిత్, రామ్మోహన్, రాకేష్‌లు ఎక్సైజ్ అధికారుల ఎదుట హాజరయ్యారు. బుధవారం వీరు.. విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చారు. 3వ తేదీ ఎక్సైజ్ స్టేషన్‌కు రావాలని పోలీసులు ఇచ్చిన నోటీసుల మేరకు వీరు వచ్చారు. జోగి సోదరులను అరెస్టు చేసిన సమయంలో వారి నివాసాల నుంచి నాలుగు ల్యాప్‌టాప్‌లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి పాస్‌వర్డ్‌లు గురించి అడిగితే జోగి రమేష్, రాము చెప్పలేదు. వాటిని తాము ఉపయోగించమని, తమ కుమారులు వాడుతుంటారని చెప్పారు. దీంతో వీరి కుమారులకు నోటీసులిచ్చి పిలిపించారు. వీరితో నాలుగు ల్యాప్‌టాప్‌లను తెరిపించారు. అనంతరం వాటిని విశ్లేషణ నిమిత్తం ఫోరెన్సిక్ బృందానికి అప్పగించారు. అవసరమైనప్పుడు తిరిగి విచారణకు పిలుస్తామని, రావాల్సి ఉంటుందని చెప్పి వారిని పంపించారు. నిపుణుల విశ్లేషణ తర్వాత నివేదికను సిట్, ఎక్సైజ్ పోలీసులకు ఇవ్వనున్నారు.
✤ అనంతరం ఎక్సైజ్ స్టేషన్ వెలుపల జోగి రాజీవ్ మీడియాతో మాట్లాడారు. కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే తమను సిట్ అధికారులు పిలిపించారని, తమ తండ్రిని కూడా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఇంత వరకు తమకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలను పోలీసులు సంపాదించలేకపోయారని విమర్శించారు.

విచారణకు వస్తున్న రాజీవ్, రోహిత్, అవినాష్ తదితరులు

వైద్య విద్య బలోపేతమే లక్ష్యం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ చంద్రశేఖర్, వెంకటేశ్వర్ తదితరులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: రోగి భద్రతను మెరుగుపర్చడం, వైద్య విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం కృషి చేస్తోందని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో అనస్తీషియా డ్రగ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 'అనస్తీషియా డ్రగ్ ఎర్రర్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా వెబెక్స్ ద్వారా వర్చువల్‌గా జరిగిన కార్యక్రమానికి అమెరికాలోని ఐపార్‌కోవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వెంకటేశ్వర్ కరుపర్తి, ఐయోవా యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ మాజీ అనస్తీషియా ప్రొ.డాక్టర్ రాబర్ట్ ఎం.రాలు ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా 250లకు పైగా వైద్య సంస్థలు పాల్గొన్నారు. అనస్తీషియా డ్రగ్ ఎర్రర్స్ పుస్తకం భారతీయ పాఠకులకు 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎల్‌యూఎల్‌యూ.కామ్'లో అందుబాటులో ఉంటుందని వీసీ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ఎం.లక్ష్మీసూర్యప్రభ, రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 144, 153, 164 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

సంజయ్ బెయిల్ పిటిషన్ విచారణ 5వ తేదీకి వాయిదా

ఈనాడు, అమరావతి: అగ్నిమాపక శాఖ, సీఐడీ డీజీగా పని చేసిన కాలంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగించింది. బుధవారంతో రిమాండ్ గడువు ముగియనుండడంతో ఏసీబీ అధికారులు నిందితుడిని న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. రిమాండ్‌ను ఈనెల 17వ తేదీ వరకు పొడిగించారు. బెయిల్ పిటిషన్‌పై ప్రాసిక్యూషన్ కౌంటర్ దాఖలు కోసం 5వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ✤ ఇదే కేసులో నిందితుడైన కొండలరావు (ఏ4) కస్టడీ బుధవారం ముగిసింది. విచారణ అనంతరం ఏసీబీ అధికారులు నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. రిమాండ్ గడువు కూడా బుధవారంతో ముగియనుండడంతో ఈ నెల 17వ తేదీ వరకు పొడిగిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులిచ్చారు.

సంజయ్‌ను జిల్లా జైలుకు తరలిస్తున్న పోలీసులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్థక శాఖ, ఉమ్మడి కృష్ణా జిల్లా
ల్యాబ్ అటెండెంట్ (LAB ATTENDANT) పోస్టుల నియామక ప్రకటన సవరణ:- తేది 03-12-2025
ఈనాడు పత్రికా ప్రకటన ప్రచురించిన మొత్తము ఖాళీలు: 6 (పొరుగు సేవల క్రింద మెరిట్ ప్రాతిపదికన)

OC		BC-B		BC-E		SC		ST	
G	W	G	W	G	W	G	W	G	W
0	1	1	0	0	1	1	1	1	0

సంయుక్త సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, ఉమ్మడి కృష్ణా
సం/- శ్రీ D.K.బాలాజీ I.A.S. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేటు ఉమ్మడి కృష్ణా జిల్లా

'పెంచలయ్య హత్యపై ప్రభుత్వ స్పందన సరిగా లేదు'

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో గంజాయి ముఠాల ఆగడాలు.. పెంచలయ్య హత్యోదంతంపై ప్రభుత్వ స్పందన సరిగా లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విజయవాడలో విలేకర్లతో మాట్లాడారు. నెల్లూరు ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి, హోమ్ శాఖా మంత్రులు స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. కందుకూరులో రాజకీయ హత్య జరిగితే భారీ పరిహారాన్నిచ్చిన ముఖ్యమంత్రి.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తి హత్యకు గురైతే కనీస సాయం చేయలేరా అని ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే పెంచలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. గంజాయి మాఫియాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలో చేరుతున్నాయని ఆరోపించారు. తెదేపా, వైకాపాలు స్పందించి తమ తమ పార్టీల్లో ఉన్న గంజాయి వ్యాపారులు, సరఫరాదారులను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పది వైద్య కళాశాలల టైటిల్ బోర్డు మాత్రమే ప్రభుత్వం చేతిలో ఉంటుందని, పెత్తనం ప్రైవేటు కంపెనీల వద్ద ఉంటుందని చెప్పారు. జీవో 847, 107, 108లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేరెంట్ టీచర్స్ సమావేశాలను రాజకీయ వేదికలుగా మార్చొద్దని సూచించారు. పాఠశాలల ఆవరణలో రాజకీయాలకు, విద్యార్థి సంఘాలకు అవకాశం లేదని ఇటీవల జీవో ఇచ్చి.. ఇప్పుడు తెదేపా కార్యకర్తలు పీటీఎంలకు వెళ్లాలని చెప్పడం విద్యా వ్యవస్థను చెడగొట్టడమేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని పంటలకు మద్దతు ధరలు తగ్గాయని, రైతులను కాపాడకుండా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రకటలను చేయడం సరికాదన్నారు. ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

పటమట, న్యూస్‌టుడే: పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులకు విజయవాడ జిల్లా కోర్టు రిమాండ్ పొడిగించింది. బుధవారం వర్చువల్ విధానంలో విజయవాడ కోర్టులో వారిని పోలీసులు హాజరుపర్చారు. విచారణ అనంతరం వారి రిమాండ్‌ను డిసెంబర్ 16 వరకు పొడిగించారు. ప్రస్తుతానికి వీరు నెల్లూరు జైలులో రిమాండ్‌లో ఉన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 96767 01122, 97047 41122

REAL ESTATE

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

HOUSE FOR SALE

కొలనుకొండ,జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq.Yards గజాలు Site 10,000+Sq.Ft విల్లా అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్ Ph.99662 28370

PLOT FOR SALE

12గ్రా|| గోల్డ్& రిజి ఫ్రీ కంచికచర్ల-అమరావతి ORRకి దగ్గర ఇళ్ళకు ఆనుకొని CRDA &4 గ్రా|| గోల్డ్& రిజి ఫ్రీ ఇళ్ళకు దగ్గర పంచాయతీ ప్లాట్లు. 88018 03689

TO LET

కస్తూరిబాయిపేట నవోదయ స్కూలు రోడ్డులో ఆఫీస్, హాస్టల్‌కు అనువుగా 4000 S.Ft మొత్తంగా లేక విడిగా అద్దెకు కలదు. సంప్ర. ✆ 98664 72288.

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama & Vijayawada and Telecallers. ✆ 94324 54545.

స్వగృహ ఫుడ్స్‌లో VJA లో పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్/సేల్స్ బాయస్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 20 సం|| to 30సం||లోపు. పార్ట్‌టైం/ ఫుల్‌టైం. ✆ 81425 45000

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో మెడికల్‌షాపు (ఫార్మశి)లో పనిచేయుటకు B.Pharmacy చదివి అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్ర. 93973 41745.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం.జీతం 20K ✆ 897763 9662, 89776 39663

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs. Good Salary with weekly off, For all over andhra. ✆ 91000 58959, 96185 08494

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ఉరుసు నిర్వహణకు సహకరిస్తాం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి షాబుఖారీ దర్గా ఉరుసు నిర్వహణకు అన్ని విధాలా సహకరిస్తామని ఎన్టీటీపీఎస్ ముఖ్య ఇంజినీర్ శివరామాంజనేయులు తెలిపారు. కొండపల్లి బి.కాలనీ వద్ద ఉన్న షాబుఖారీ దర్గాను ఎన్టీటీపీఎస్ ఇంజినీర్లతో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ప్లాంట్ కోసం ట్రాక్ పనులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ట్రాక్‌పై నుంచి దర్గాకు వెళ్లే కాలినడక వంతెన పిల్లర్ వద్ద కూడా ఈ పనులు జరుగుతున్నాయన్నారు. అయితే ఈనెల 30న దర్గా ఉరుసు జరగనున్న నేపథ్యంలో వంతెనకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉరుసు పూర్తయ్యే వరకూ ట్రాక్ పనులు నిలిపి సహకరిస్తామని దర్గా అభివృద్ధి కమిటీకి తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అల్తాఫ్ రజా, చైర్మన్ బిట్టిబాబు, తెదేపా నాయకులు జంపాల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రైతులను వెంటాడుతున్న తుపాను భయం

గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు నియోజకవర్గంలో ఖరీఫ్ వరి సాగు చేసిన రైతులను తుపాను భయం ఇంకా వెంటాడుతూనే ఉంది. ప్రస్తుతం దిత్వా తుపాను రైతులను కలవరపెడుతోంది. బుధవారం కూడా మబ్బులు కమ్మి అక్కడక్కడ చిరుజల్లులు కురవడంతో సాగుదారులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునేందుకు పరుగులు తీశారు. వర్షాలతో తేమ తగ్గేందుకు ఇబ్బందికరంగా వాతావరణంలో మార్పులు చూసి హడావుడిగా పరదాలు కప్పారు. యంత్రాలతో నూర్పిడి చేసిన ధాన్యాన్ని వేగంగా సురక్షిత ప్రాంతానికి ట్రాక్టర్లతో తరలించారు. పలు గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని హమాలీలతో గోనె సంచుల్లో నింపి బస్తాలుగా మార్చారు. మరికొందరు మైదాన్ వ్యాపారులకు విక్రయించగా కాటాలు వేసుకుని లారీల్లో తీసుకెళ్లారు. నియోజకవర్గంలో వరి సాగు చేసిన రైతులను గత నెలలో వచ్చిన మొంథా తుపాను, ప్రస్తుత దిత్వా తుపాను కంటి మీద కునుకులేకుండా చేశాయి. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల్లో ఇంకా నూర్పిడి చేయాల్సిన వరి పంట 20వేల ఎకరాల్లో ఉంది. డిసెంబరు నెలాఖరు వరకు వరి కోతలు, నూర్పిడిలు కొనసాగుతాయి. పక్షం రోజుల పాటు తుపానుల బెడద లేకుండా వాతావరణం అనుకూలిస్తే రైతులు గట్టెక్కుతారు.

ఉపన్యసించి.. బహుమతులు సాధించి..

విజేతలతో ఎస్‌కేఎన్ పాఠశాల కరస్పాండెంట్ భవాని, ఉపాధ్యాయులు

మైలవరం, న్యూస్‌టుడే: వర్తమాన అంశాలపై అనర్గళంగా ఉపన్యసించిన విద్యార్థులు బహుమతులు సాధించారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక ఎస్‌కేఎన్ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. బి.ఇషిత, పి.మాధుర్యలాలి, బి.జోషితలు వరుసగా తొలి మూడు స్థానాలు సాధించారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ జి.భవాని, ఉపాధ్యాయులు కె.నాగేశ్వరరావు, ఎ.రేవతీదేవిలు బహుమతులు అందజేశారు.

విస్సన్నపేట: విజేతలతో శ్రీశ్రీనివాస జూనియర్ కళాశాల డైరెక్టర్ పూర్ణచంద్రారెడ్డి, అధ్యాపకుడు వెంకటేశ్వరరావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేటలోని శ్రీశ్రీనివాస జూనియర్ కళాశాలలో బుధవారం ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'కృత్రిమ మేధ(ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో కళాశాల బాలికలు రామిశెట్టి తేజస్విని, ఆత్తులూరి పూజిత, గరికపాటి జ్యోతి ప్రతిభ కనబరిచి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కళాశాల డైరెక్టర్ ఎం.పూర్ణచంద్రారెడ్డి విజేతలకు బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, బి.హరి, ఎం.పుల్లారావు పాల్గొన్నారు.

మంచి ఫలితాలు సాధించాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఇరిగేషన్ ఎస్ఈ రామ్మోహన్‌రావు కోరారు. స్థానిక సాంఘిక సంక్షేమ వసతిగృహాన్ని ఆయన ప్రత్యేకాధికారి హోదాలో బుధవారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయిని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాత చేతుల మీదుగా విద్యార్థులు చలికి తట్టుకునేందుకు మంకీ క్యాప్‌లను అందజేశారు. అనంతరం పండ్లను పంచి పెట్టారు.

ప్రతిజ్ఞ.. పరివర్తన

విద్యార్థుల్లో ఉత్తేజం నింపుతున్న ప్రత్యేక కార్యక్రమాలు

మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వ్యాయామోపాధ్యాయుడు శ్రీనివాస్

న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

విద్యార్థులు నిత్యం చదువు, అనుబంధ కార్యక్రమాలతో ఒత్తిడికి గురవుతున్నారు. ఈ తరుణంలో వారిలో మానసిక, శారీరక వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రోజూ ఉదయం వేళ జాతీయగీతం, మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాడించడం, భారతదేశం నా మాతృభూమి అంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఈ క్రమంలో వారిలో సామాజిక బాధ్యత, దేశభక్తి పెంపొందించే నూతనంగా ప్రతి మంగళవారం రహదారి భద్రత, బుధవారం పాఠశాల భద్రతపై ప్రతిజ్ఞ, శుక్రవారం ప్రకృతి ప్రార్థన చేయిస్తున్నారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని 13 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సుమారు 15 వేల మందికి పైగా విద్యార్థులను ఈ దిశగా నడిపిస్తున్నారు. ఈ ప్రక్రియ విద్యార్థుల్లో మంచి ప్రభావం చూపుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

విజ్ఞతతో వ్యవహరిస్తామంటూ.. రహదారి నాగరికతకు చిహ్నం, ప్రయాణం ప్రగతికి సంకేతం, యుగ వారసులమైన మనకు ప్రయాణం ఒక తప్పని అవసరం. ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ పోలీసులను గౌరవిస్తూ వివేకంతో వాహనాలు నడపడం మన కర్తవ్యం. రహదారులు పచ్చని చెట్లతో నిండి ఉండాలి కానీ..రక్తపు మరకలతో తడిచిపోకూడదని చెబుతూ..విజ్ఞతతో వ్యవహరిస్తానని ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ..అంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్నారు.

పరిసరాల ఆకాంక్షతో.. మేము అనగా..జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులం. ..మా పాఠశాల అందరికీ సురక్షితమైంది. సంతోషకరమైన లోగిలి..అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి బడి పరసరాలను ఆకళింపు చేసుకుంటున్నారు.

ప్రకృతికి ప్రణామం.. కింకిలారావాలతో ప్రభాతగీతం పాడే పక్షిజాతికి, ప్రాణవాయువు ఇచ్చే వృక్షాలకు వినమ్రతతో నమస్కరిస్తున్నాను. చిట్టి చీమలతో శ్రమైకజీవన సౌందర్యాన్ని, కాకుల గుంపుతో ఐక్యతా సందేశాన్ని ఉపదేశిస్తున్న ఓ ప్రకృతి మాతా నీకు పాదాభివందనం అని ప్రార్థన చేస్తూ పంచభూతాల గురించి తెలుసుకుంటున్నారు.

మంచి ప్రభావం కనిపిస్తోంది..

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రతిజ్ఞలను విద్యార్థులతో చేయిస్తున్నాం. రోజూ పాఠశాలల్లో చేస్తున్న ప్రార్థన, ప్రతిజ్ఞ మంచి ప్రభావం చూపుతున్నాయి. పాఠశాలలో ఎలా ఉండాలి..ఎలా ఉండకూడదో విద్యార్థులకు తెలుస్తోంది. దేశభక్తి, సామాజిక బాధ్యతలు కూడా అలవాటవుతున్నాయి.

-శ్రీనివాస్, ఆశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు, మూలపాడు, గుంటుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు

అనధికార దారులు మూసేసిన పోలీసులు

ఈనాడు కథనానికి స్పందన

తొలగించిన రెయిలింగ్ స్థానంలో డివైడర్‌పై తాత్కాలికంగా తాళ్లను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం (గ్రామీణం), న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం-జగ్దల్‌పూర్ జాతీయ రహదారిలో ఇబ్రహీంపట్నం-కొండపల్లి గ్రామాల మధ్య తొలగించిన రెయిలింగ్ స్థానంలో తాత్కాలికంగా బారికేడ్ తాడులు ఏర్పాటు చేసి అనధికార దారులను ట్రాఫిక్ పోలీసులు బుధవారం మూసేశారు. కొండపల్లి కూడలి జాతీయరహదారి డివైడర్‌పై ఏర్పాటు చేసిన ఐరన్ రెయిలింగ్‌లను తొలగించి అనధికార దారులు ఏర్పాటు చేసుకున్నారు. పాదచారులు ఈ అనధికార దారుల ద్వారా జాతీయ రహదారిని దాటే సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నట్లు 'ఈనాడు'లో బుధవారం కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన నగర పోలీసు కమిషనర్ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ విభాగం ఆర్ఐ కృష్ణ, ఆర్ఎస్ఐ లక్ష్మణరావులను ఆదేశించారు. దీంతో వారు జాతీయరహదారి నిర్వహణను పర్యవేక్షిస్తున్న మైలవరం సమీపంలోని బాదా టోల్‌గేట్ అధికారులకు సమస్య వివరించారు. వారు సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ పోలీసు అధికారుల పర్యవేక్షణలో రెయిలింగ్ తొలగించిన ప్రదేశాల్లో తాత్కాలిక బారికేడ్ తాడులతో అనధికార దారులను మూసేశారు. అనంతరం ట్రాఫిక్ ఆర్ఐ లక్ష్మణరావు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రస్తుతం తాత్కాలికంగా అనధికార దారులను మూసేసి ప్రమాదాలను నివారించడంతోపాటు వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నాలుగైదు రోజులలో పూర్తి స్థాయిలో ఐరన్ రెయిలింగ్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామన్నారు.

వైభవంగా హనుమత్ వ్రతాలు

మైలవరం: వ్రతంలో భక్తులు

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక రామకృష్ణ కాలనీలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో, నూజివీడు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెం శివారు ఎన్టీఆర్ కాలనీలోని సంకటహర హనుమాన్ దేవస్థానం వద్ద నాగేశ్వరరావు సేవా ఫౌండేషన్ భక్త బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, రామాయణ పఠనం, అష్టోత్తర శతనామావళి, తమలపాకుల పూజ నిర్వహించారు. గంపలగూడెం సీతారామచంద్ర ఆలయంలో బుధవారం సువర్చల ఆంజనేయ స్వామి విగ్రహానికి అర్చకులు విశేష అలంకరణలు, పూజలు నిర్వహించారు.

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పారిశ్రామికవాడలోని లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో విశ్వక్షేణ పూజలను బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహాసంప్రోక్షణ జరిగి 16 రోజులు పూర్తయిన సందర్భంగా ఈ పూజలను ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటాలను ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో రమాదేవిరెడ్డి, కృష్ణారెడ్డి, రంగస్వామి, దీపక్‌కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం భీమరాజుగుట్టపై దాసాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ దీక్షల విరమణ అనంతరం హనుమత్ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో విఘ్నేశ్వర పూజతో హోమ పూజలను ప్రారంభించారు. హోమ పూర్ణాహుతితో పూజలు ముగిసిన ఆలయకమిటీ దాతల సహకారంతో భక్తులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు.

గంపలగూడెం: హనుమాన్ ఆలయంలో ..

కొండపల్లిలో పూజలు

ఫుట్‌బాల్ విజేత వీఆర్ సిద్ధార్థ

సిద్ధార్థ కళాశాల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న అతిథులు

మైలవరం, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ పరిధిలోని అంతర కళాశాలల సెంట్రల్ జోన్ ఫుట్‌బాల్ పోటీలు స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బుధవారం తుది పోటీలు నిర్వహించగా, కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కళాశాల గౌరవ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు బహుమతులు అందజేశారు.

నేత్ర దానం

కంచర్ల భిక్షావతి

గంపలగూడెం, న్యూస్‌టుడే: గంపలగూడెంకు చెందిన కంచర్ల భిక్షావతి(82) బుధవారం మృతి చెందగా ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి జి.కృష్ణారెడ్డి చొరవతో నేత్రదానం ఆవశ్యకతను వివరించగా కుటుంబ సభ్యులు అంగీకరించారు. వైద్యులు గంపలగూడెం వచ్చి ఆమె కళ్లలోని కార్నియాలను సేకరించారు.

దుమ్ము ఎగసి.. ధూళి కమ్మేసి..

విజయవాడ పశ్చిమ బైపాస్ మీదకు వెళ్లే వాహన చోదకులు దుమ్ము, ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా గొల్లపూడి నల్లకుంట సమీపంలోని సర్వీసు రోడ్డులో నుంచి పశ్చిమ బైపాస్ మీదకు వాహనాలు వెళ్తుంటాయి. అక్కడ రహదారి అధ్వానంగా ఉండటంతో వాహనాలు వెళ్తున్న సమయంలో దుమ్ము లేస్తోంది. ఈ మార్గాన్ని అభివృద్ధి చేసేందుకు గుత్తేదారు సంస్థ దృష్టి సారించక పోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, గొల్లపూడి

పత్తి కొనుగోలు ఒకరోజుతో సరి..!?

న్యూస్‌టుడే, గంపలగూడెం

భారత పత్తి సంస్థ (సీసీఐ) గంపలగూడెం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ఒకరోజే మురిపించింది. తాము ఉత్పత్తి చేసిన దూదిని ఇక్కడి కేంద్రంలో కొనుగోలు చేయడం లేదని పత్తి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పత్తి సాగుకు వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండగా, దిగుబడిగా వచ్చిన కొద్ది మొత్తం దూదిని కూడా కొనుగోలు చేసేందుకు సీసీఐ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నవంబరు 12న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికారులతో కలిసి సీసీఐ కేంద్రం ప్రారంభించారు. అదే నెల 21న రైతుల నుంచి 400 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అప్పుడు కూడా తేమ ఉందని క్వింటాల్‌కు రూ.300కు పైగా కోత విధించారు. ఆతరువాత సదరు సీసీఐ బయ్యర్ ఈ కేంద్రం వైపు కన్నెత్తి చూడలేదు. మరోవైపు సీఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పత్తి విక్రయాలకు తమ పేర్లు నమోదు చేసుకున్నా..సీసీఐ అధికారులు స్లాట్‌లో ఆమోదించడం లేదని రైతులు వాపోతున్నారు.

గంపలగూడెంలో ఒక రైతు వద్ద పత్తి నిల్వ

క్వింటాలుకు రూ. 1500 నష్టంతో..

తిరువూరు నియోజకవర్గంలో 20 వేల ఎకరాల్లో ఈ ఏడాది పత్తి సాగు చేశారు. వాతావరణం అనుకూలించక దిగుబడి సగానికి తగ్గింది. ఈ పరిమిత పత్తిని మద్దతు ధరకు(క్వింటాలు రూ. 8,110) అమ్ముకోవాలన్నా అధికారులు సహకరించడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ సీసీఐ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు రైతుల కష్టం, ఆవేదన దృష్టిలో పెట్టుకుని రోజూ పత్తి కొనుగోలు చేయాలని కోరారు. అయినా ఒక్కరోజు మాత్రమే కొనుగోలు చేశారు. తమ ఇబ్బందులను అధికారులు పట్టించుకోవడం లేదని, స్లాట్ బుకింగ్ జరగడం లేదని, ఫలితంగా దళారులకు తక్కువ ధరకు విక్రయించి.. క్వింటాల్‌కు రూ. 1500 వరకు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇక్కడ నవంబరు 21వ తేదీ తరువాత మళ్లీ పత్తి కొనుగోలు ఎప్పుడు జరుగుతుందో ప్రకటిస్తామని తెలిపిన మార్కెటింగ్ శాఖ అధికారులు ఆ విషయాన్ని విస్మరించారు.

పాల సొసైటీలో వివాదాలపై విచారణ

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగూడెం పాలకేంద్రంలో డైరెక్టర్ల ఎన్నిక విషయంలో జరిగిన వివాదానికి సంబంధించిన ఫిర్యాదుపై బుధవారం ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్(ఏపీడీడీసీఎఫ్ఎల్) నియమించిన అధికారులు బుధవారం సంఘ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. అక్రమ పద్ధతుల్లో డైరెక్టర్లను ఎన్నుకుంటున్నారంటూ అభ్యంతరాలు వ్యక్తం కాగా, గతంలో రెండు పర్యాయాలు ఘర్షణకు దారి తీసింది. చివరికి అభ్యంతరాల నడుమ ఎన్నిక నిర్వహించగా, అధ్యక్షుడి ప్రత్యర్థి శిబిరం ఆ ఎన్నికను బహిష్కరించడంతో, ఇద్దరు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా, అక్రమంగా ఎన్నిక నిర్వహించారంటూ ఏఎంసీ మాజీ ఛైర్మన్, తెదేపా సీనియర్ నాయకుడు వజ్రాల కుమార్‌రెడ్డి, తదితరులు ఏపీడీడీసీఎఫ్ఎల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సంస్థ తరఫున ఎం.వెంకటసిద్ధులు, పి.గంగాధర్‌లను విచారణ అధికారులుగా నియమించగా బుధవారం వారు క్షేత్ర స్థాయి విచారణ ప్రారంభించారు.

ఎన్ఎంయూకు గుర్తింపు హర్షణీయం

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ ఎన్ఎంయూ(నేషనల్ మజ్దూర్ యూనిటీ)కి సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో స్థానం కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించిందని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో వద్ద యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మోహన్, శేషగిరి, శంకర్, కుమారి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: మాట్లాడుతున్న జిల్లా ఉప విద్యాశాఖాధికారి సాంబశివరావు

జి.కొండూరు: బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, ఇందిరాప్రియదర్శిని తదితరులు

విస్సన్నపేట: విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రాట్నాలు, ఎంఈవో సుధాకర్ తదితరులు

లక్ష్య సాధనకు వైకల్యం అడ్డుకాదు

కొండపల్లి, న్యూస్‌టుడే: లక్ష్యానికి అంగవైకల్యం అడ్డుకాదన్న విషయాన్ని యశ్వంత్ నిరూపించాడని కొండపల్లి క్రాంతి పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రాంతి పాఠశాల పూర్వ విద్యార్థి, క్రికెటర్ యశ్వంత్‌ను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ యశ్వంత్ ఇండియా టీమ్‌లోకి వెళ్లాలన్న లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ దిశగా చిన్నతనం నుంచే శ్రమించాడన్నారు. ఇండియా తరఫున అనేక మ్యాచ్‌లలో ఆడి సత్తా చాటాడని చెప్పారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉద్యోగ కల్పనలో ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని రాష్ట్ర ఐఈడీ కో-ఆర్డినేటర్ వనజ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా ఐఈడీ కో-ఆర్డినేటర్ నారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో సహిత విద్య జిల్లా సమన్వయకర్త కె.నారాయణ, ఎంఈవోలు పుష్పలత, మాలిని పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు.

మైలవరం: స్థానిక భవిత కేంద్రంలో చిన్నారులకు మదర్‌థెరిసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఎం.లలితశ్రీ, చక్రధరరావు, రత్నమాల, ఝాన్సీ లక్ష్మీబాయిల వితరణతో కేంద్రంలో చిన్నారుల ఫిజియోథెరఫీకి అవసరమైన న్యూరో బ్లడ్ స్టిములేషన్ పరికరాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు బి.రాజు, ఎల్.బాలు, ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ, కొప్పు సత్యనారాయణ, శ్రీపద్మ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి: క్రికెటర్ యశ్వంత్‌తో ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో సహితవిద్య అధికారులు, ఉపాధ్యాయులు

మైలవరం: విజేతలతో ఎంఈవోలు, నిర్వాహకులు

ధాన్యం రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎ.కొండూరు: కోడూరులో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మాధురి

కోడూరు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుంచి సమాచారం అందిన నేపథ్యంలో ధాన్యం రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో కె.మాధురి సూచించారు. మండలంలోని కోడూరులో బుధవారం పర్యటించిన ఆమె రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. సదరు రైతులు తేమ శాతం నిబంధనల మేరకు ఉంటే వెంటనే తూకం వేసి ఎంపిక చేసిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. హమాలీల సమస్య ఉంటే సమీప గ్రామాల నుంచి కూలీలను తీసుకొచ్చి కాటాలు వేయించాలన్నారు. వర్షం కురిసి ధాన్యం తడిచే పరిస్థితి ఉంటే వ్యవసాయాధికారుల నుంచి టార్పాలిన్లు తీసుకోవాలని తెలిపారు. కోడూరులో చౌకధరల దుకాణం, పోలిశెట్టిపాడులో పెట్రోలు బంకును ఆమె తనిఖీ చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న ఏఈ రమేష్‌బాబు

మైలవరం, న్యూస్‌టుడే: పునరుత్పాదక ఇంధన వనరైన సోలార్ పవర్‌ను ఇళ్లపై ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎంతో మేలు కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ జి.రమేష్ బాబు, ఈఈఈ ప్రొఫెసర్ ఉమావాణి పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని మొర్సుమిల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం అక్కడి పాఠశాలలో విద్యార్థులకు వికసిత్ భారత్, సోలార్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ కింద ప్రతి ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుకు రాయితీలు ఇస్తోందని వివరించారు. ప్రోగ్రాం అధికారి శివహరిప్రసాద్, హెచ్‌ఎం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా పీటీఎం విజయవంతం చేయాలి

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఈనెల 5న మండలంలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పీటీఎం)ను జయవంతం చేయాలని ఎంఈవో-2 వీరాస్వామి కోరారు. మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలోని హెచ్‌ఎంలకు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించాలని, విద్యాకిట్లు, స్పోర్ట్ కిట్లను ప్రదర్శించి ప్రభుత్వ బడుల్లో విదార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: ఈనెల 5న నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ (పీటీఎం) విజయవంతం చేయాలని ఎంఈవో ఎల్.బాలు సూచించారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల చదువు పురోగతి, పాఠశాలల అభివృద్ధి తదితర అంశాలతో పాటు అందరికీ భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

జీతాల సమస్య త్వరగా పరిష్కరించండి

ఎంఈవో పి.రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ-2025 ఉపాధ్యాయుల జీతాల సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎంఈవో పి.రమేష్‌బాబుకు ఎస్టీయూ రెడ్డిగూడెం మండలశాఖ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. కొన్ని పాఠశాలలకు సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలు అందలేదని, వెంటనే అందజేయాలని, సేవాపుస్తకాలు నవీకరణ తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బి.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వై.మోహన్ కృష్ణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూదరులపై కేసు నమోదు

జి.కొండూరు, న్యూస్‌టుడే: వెలగలేరు శివారులో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న జి.కొండూరు ఎస్సై కె.సతీష్‌కుమార్ సిబ్బందితో కలిసి బుధవారం శిబిరంపై దాడి చేశారు. అయిదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 4,450 నగదు, ఒక కోడి పుంజు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

◆ తిరువూరు 8వ వార్డులో నివాసగృహాల మధ్య పిచ్చిమొక్కలు ఎక్కువగా పెరిగాయని స్థానికుడు ప్రశాంత్ సమస్యను 'ఈనాడు మీతోడుగా' ద్వారా మున్సిపల్ శానిటరి అధికారి సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి మున్సిపల్ సిబ్బందిని పంపి పిచ్చిమొక్కలను తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

◆ **విస్సన్నపేట:** తాతకుంట్ల గ్రామం ప్రధాన రహదారి వెంట పిచ్చిచెట్లు పెరిగి, చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ కార్యదర్శి గోపాలకృష్ణ స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

మాగల్లు: బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని మాధవీలత, శ్రీనివాస్

ఎంజీహెచ్ పాఠశాల విజేతలతో హెచ్ఎం చలపతిరావు, రామారావు

జగ్గయ్యపేట: గెలుపొందిన వారితో ప్రిన్సిపల్ నరసింహారావు, ఉపాధ్యాయులు రామానుజం

దూలాస్ అకాడమీ పాఠశాల విద్యార్థులతో రత్నవినోద్, ఉపాధ్యాయులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో నందిగామ ఎంజీహెచ్ పాఠశాల విద్యార్థులు రాఘవేంద్ర విష్ణు(పదో తరగతి), ఉప్పుత్రి ఇంద్రజ (తొమ్మిదో తరగతి), తిరుమలకొండ బావి (పదోతరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు చలపతిరావు, ఉపాధ్యాయుడు బి.రామారావు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. * దూలాస్ అకాడమీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ఎం.తరుణికేష్(పదో తరగతి), ఎన్.హరిక(ఎనిమిదో తరగతి), కె.పుష్ప(పదో తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ పి.రత్నవినోద్, కరస్పాండెంట్ పి.దేవసహాయం, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీరామ్‌రాహుల్(9వ తరగతి), కుశల్ కుమార్ (10వ తరగతి), బాలాజీ(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయిని మాధవీలత, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ బహుమతులు అందజేశారు.

జగ్గయ్యపేట: స్థానిక చేను విద్యాలయంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.రాజతేజస్విని, ఎ.షణ్ముక శ్రీహర్ష, జి.వరుణ్ చౌదరి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రాయపూడి నరసింహారావు, ఉపాధ్యాయుడు రామానుజం బహుమతులు ప్రదానం చేశారు.

సాగుకు ఆధునిక సాంకేతికత జోడిస్తే మేలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ కోరారు. బుధవారం మండలంలోని ఐతవరం రైతు భరోసా కేంద్రంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని టీవీలో విన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్‌ప్రాసెసింగ్ వంటి 'పంచ సూత్రాలను' అమలు చేస్తోందని చెప్పారు. డ్రిప్, స్ప్రింకర్ల ద్వారా నీటి వినియోగ సామర్థ్యం 50 శాతానికి పెంచాలని అన్నారు. డ్రోన్ల వినియోగం, పంట మార్పిడి, ఉద్యాన పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. నందిగామ వ్యవసాయ శాఖ ఏడీఏ ఐకే శ్రీనివాస్, డీడీవో జి.జ్యోతి, తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చందాపురం గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే మునేటి చిన్న వంతెనపై ఉన్న పైపులైన్‌కు బుధవారం మరమ్మతులు చేయించారు. 'పైపులైన్ పగిలి తాగునీరు వృథా' శీర్షికన ఈనెల 3న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి హలీం మహ్మద్ కార్మికులతో పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు.

నిర్వహణపై నిర్లక్ష్యమేల?

సాగునీటికి అన్నదాతల అవస్థలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

నాగార్జునసాగర్ కాలువల అభివృద్ధిపై ఏళ్లుగా నిర్లక్ష్యం చోటుచేసుకుంది. దీంతో పిచ్చిమొక్కలతో నిండి ఆ స్వరూపం కోల్పోయాయి. అన్నదాతలు సాగునీటికి నానా అవస్థలు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అధికారులు, పాలకులు కనీసం పట్టించుకోలేదు. కుప, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో దిగువకు సాగునీరు వెళ్లడం లేదు. పెనుగంచిప్రోలులో సాగు నీటికి ఎన్నెస్పీ కాలువలే ప్రధాన ఆధారం. నందిగామ బ్రాంచి కెనాల్ నుంచి పెనుగంచిప్రోలు మేజర్, శనగపాడు మేజర్-1, 2, నవాబుపేట-1, 2 మేజర్‌తో పాటు పలు మైనర్ కాలువలకు సాగునీరు సరఫరా అవుతుంది. గత తెదేపా ప్రభుత్వం కాలువలను కొంతవరకు అభివృద్ధి చేసింది. గత వైకాపా సర్కారు ఈ పనులకు కనీసం రూపాయి కూడా కేటాయించలేదు. దీనివల్ల కర్షకులు కొన్నేళ్లుగా సాగునీరు అందక, పంటలు పండక నష్టపోతున్నారు. నీటి కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. పెనుగంచిప్రోలు మేజర్ కాలువ నీరు ముక్కపేట నుంచి దిగువకు రావడం కష్టంగా మారింది. అదేవిధంగా శనగపాడు-1, 2 మేజర్ కాలువల పరిధిలోనూ రైతులు ఇబ్బందిపడుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి పైర్లకు నీరు అందటం లేదు. పత్తి తొలగించి రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సాగునీటి కోసం అన్నదాతలు రాత్రింబవళ్లు ఎన్నెస్పీ కాలువలపై నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. అయినప్పటికి ఫలితం లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటి తడులు అందిస్తున్నారు. కొంతవరకు ఎత్తిపోతల పథకాలు నుంచి సాగునీరు సరఫరా అవుతుంది. లేకపోతే పరిస్థితి ఘోరంగా ఉండేదని రైతులు తెలిపారు.

పిచ్చి చెట్లతో అధ్వానంగా శనగపాడు మేజర్ కాలువ

రెండు దశాబ్దాలుగా లస్కర్ల కొరత

ఎన్నెస్పీ కాలువల నుంచి దిగువకు సరఫరా చేయడంలో లస్కర్ల పాత్ర కీలకం. వీరు కాలువలను నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. ఎక్కడైనా ఆక్రమంగా గండ్లు పెట్టి తూములు ఏర్పాటు చేసి నీటిని మళ్లిస్తే వీరే గమనించి తొలగిస్తారు. కనీసం రెండు తడులైనా దిగువకు అందించడానికి ప్రయత్నిస్తుంటారు. గత రెండు దశాబ్దాలుగా వీరి ఉద్యోగాలు భర్తీ చేయలేదు. దీనివల్ల కాలువలకు ఒక్కొక్కరే లష్కర్లు విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే కాలువల అభివృద్ధి, లష్కర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

నందిగామ గ్రామీణం: మండలంలోని మాగల్లు మదన గోపాలస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప మండలదీక్షలు పూర్తిచేసుకున్న స్వాములకు ఇరుముడుల కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు, భక్తులతో అయ్యప్ప శరణుఘోష మార్మోగింది. పలువురు గురుస్వాములు, ప్రముఖులు పాల్గొన్నారు.

'మెగా పీటీఎంలను ప్రచారానికి వాడుకోవద్దు'

నందిగామ గామీణం, న్యూస్‌టుడే: ఈనెల 5న పాఠశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శాఖ కమిటీ సభ్యుడు జి.గోపీనాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెగా పీటీఎంలను రాజకీయ వేదికలుగా మార్చవద్దని అన్నారు. ఇవి విద్యార్థులు, విద్యారంగ సమస్యలపై చర్చించే వేదికలుగా మారాలని అన్నారు. విద్యా సంస్థల్లోకి విద్యార్థి సంఘాలు రాకూడదని సర్క్యులర్ జారీ చేసిన ప్రభుత్వం పార్టీ నాయకులు హాజరవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశాలకు విద్యార్థి సంఘాలను అనుమతించాలని అన్నారు. తెదేపా నాయకులు హాజరైతే విద్యార్థులు, తల్లిదండ్రులు అడ్డుకోవాలని కోరారు.

సేంద్రియ సాగుతో లాభాలు

నందిగామ, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా లాభాలు ఆర్జించవచ్చని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం నందిగామలోని 13వ వార్డులో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొని కర్షకులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తుందని చెప్పారు.

మూల్యాంకనం పూర్తి అయితేనే కార్యాచరణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదించిన భూముల విషయంలో సాంకేతిక మూల్యాంకనం పూర్తి అయితేనే తదుపరి కార్యాచరణ మొదలవుతుందని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సీఎండీ ఎ.మాధవరావు, జీఎంఎన్ సత్యనారాయణ తెలిపారు. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం జగ్గయ్యపేట మండలం వేదాద్రి, జయంతిపురంలోని భూములను బీడీఎల్ అధికారుల బృందం బుధవారం పరిశీలించారు. కలెక్టర్ లక్ష్మీశ, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యలతో కలిసి ప్రతిపాదిత స్థలాలు, మ్యాపులను చూశారు. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ఉన్న అనుకూల, ప్రతికూల పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి నివేదిస్తామని తెలిపారు. భూసామర్థ్య, భూసార పరీక్షలు కూడా నిర్వహించామని, మరో 15 రోజుల్లో సాంకేతిక విభాగాలు వచ్చి లోతైన పరిశీలన చేస్తుందన్నారు. ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ మనోహర్, ఎంపీ కార్యాలయం ప్రతినిధి మోహన్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మ్యాప్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, అధికారులు

దారంతా గుంతలు.. తప్పని అవస్థలు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు నుంచి అనిగండ్లపాడు మీదుగా గుమ్మడిదురు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పెనుగంచిప్రోలు కాజ్‌వే వద్ద నుంచి గుమ్మడిదురు మీదుగా నందిగామ మండలం జొన్నలగడ్డ గట్టు వద్ద మధిర రోడ్డులో కలుస్తుంది. నిత్యం ఆయా గ్రామాల ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఇటీవల మునేరుకు వచ్చిన భారీ వరదల వల్ల అనిగండ్లపాడు కూచివాగు వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతింది. లోలెవల్ కల్వర్టుకు ఇరువైపులా రోడ్డు వరదకు కొట్టుకుపోయింది. అనిగండ్లపాడు నుంచి గుమ్మడిదురు వరకు రోడ్డుపై కొంత దూరం వరకు మునేరు వరద ప్రవహించడంతో తారు పూర్తిగా కొట్టుకుపోయింది. ఆర్‌అండ్‌బీ అధికారులు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భవనాలు పూర్తయ్యేదెన్నడో?

మండలంలోని పాత కంచలలో వైకాపా ప్రభుత్వంలో మొదలు పెట్టిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలు అసంపూర్తిగా నిర్మించారు. గ్రామ సచివాలయం నిర్మాణం తుది దశకు చేరింది. తుది మెరుగులు దిద్ది తలుపులు, కిటికీలు, విద్యుద్దీకరణ పనులు చేస్తే వినియోగంలోకి వస్తుంది. ప్రస్తుతం వీఆర్వో భవనంలో ఇరుకుగదిలో గ్రామ సచివాలయ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఆర్ఎస్‌కే పునాదుల దశలో, విలేజ్ క్లినిక్ భవనం స్లాబ్ దశలో నిలిచాయి. కూటమి ప్రభుత్వం వీటిని పూర్తి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

నిలిపారు.. సమస్యలు సృష్టిస్తున్నారు

కంచికచర్లలో జుజ్జూరు, గొట్టుముక్కల, చెవిటికల్లు రోడ్లలో లారీలను ఇరువైపులా నిలిపి ఉంచడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వీటికితోడు ఆటోవాలాలు రహదారులపై ఎక్కడపడితే అక్కడ ఆటోలను ఉంచుతూ సమస్య తీవ్రతరం చేస్తున్నారు. అధికారులు స్పందించి వాహనాలు రహదారులపై నిలపకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

దుమ్ముతో ఇక్కట్లు

కీసర నుంచి గండేపల్లి మీదుగా బోడవాడ వెళ్లే రహదారి మొత్తం కంకర లేచి భారీ గుంతలతో అధ్వానంగా మారింది. గండేపల్లి వద్ద ఉన్న ఓ ప్రైవేటు కర్మాగారానికి వందల సంఖ్యలో భారీ వాహనాలు ఈ రహదారిలో వస్తుంటాయి. దీంతో దుమ్ము లేవడంతో వాహనదారులు, స్థానికులు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు శ్వాస పరమైన వ్యాధులు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారిని నిర్మించి సమస్యను తీర్చాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

పాఠశాలకు పళ్లేలు, కుర్చీల వితరణ

చందర్లపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలకు దాతలు పళ్లేలు, కుర్చీలు బహూకరించారు. గ్రామానికి చెందిన గోలి నరసింహారావు, సుబ్బరావమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రసాద్, వెంకటేశ్వరరావు, కుమార్తె సరోజిని 30, పూర్వ విద్యార్థులు అలూరు సుజాత 40, గడుపూడి శివకుమారి ఎనిమిది, భద్రం రెండు కుర్చీలను ఇచ్చారు. విద్యార్థులు భోజనం చేయడానికి పూర్వ విద్యార్థులు 350 పళ్లేలను ప్రధానోపాధ్యాయిని ఎన్.శ్రీలతకు అందజేశారు.

దాతలతో ఉపాధ్యాయులు

విద్యార్థినికి చేయూత

నందిగామ, న్యూస్‌టుడే: ఆర్య వైశ్య సంఘ ఆధ్వర్యంలో పేద విద్యార్థిని కటకం హారిక విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం చేశారు. చందర్లపాడు మండలం బొబ్బిల్లపాడుకు చెందిన ఆమె బీటెక్ చదువుతోంది. తల్లిదండ్రులు గ్రామంలో చిన్న హోటల్ నిర్వహిస్తున్నారు. ఆమె ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో చదువుకు ఇబ్బంది కలగకూడదని బుధవారం జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బొగ్గవరపు రాజారావు, నాయకుడు పారేపల్లి సాయిబాబు, సంఘ నాయకులు రూ.66987 అందజేశారు. మాజీ సర్పంచి గోపాలకృష్ణ సాయి, జిల్లా ఆర్య వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి చిన్న సత్యం బాబు, సంఘ నాయకులు మారం అమరయ్య, పులిపాటి శ్రీనివాస్, పబ్బుతి జనార్దన రావు, చవట సుధాకర్, చైతన్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో వార్షిక పత్రిక

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : మెప్మా ఆధ్వర్యంలో రూపొందించిన అవని వార్షిక పత్రికను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మెప్మా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ కృష్ణారావు, టీఎల్ఎఫ్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పొద్దు'

నందిగామ గ్రామీణం: కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును స్మార్ట్ కిచెన్‌ల పేరుతో ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలనే ఆలోచన విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎంసీహెచ్ శ్రీనివాస్ డిమాండు చేశారు. బుధవారం కార్మికులతో కలిసి ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో-2 ఎం.పద్మకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తే మహిళలు ఉపాధిని కోల్పోతారని అన్నారు. సీఐటీయూ మండల శాఖ కార్యదర్శి కటారపు గోపాల్, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు సుశీల, తులసమ్మ, దుర్గా, మౌలాబి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలని వినతి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయ(శివాలయం) భూములు, కోనేరును ఆక్రమణల నుంచి కాపాడాలని భాజపా పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు కోరారు. బుధవారం ఆలయ ఈవో కంచర్ల సురేశ్‌కు నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కోనేరు ఆక్రమణులను తొలగించి స్వామివారి తెప్పోత్సవం నిర్వహించేలా చూడాలని కోరారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే స్వామివారి తిరునాళ్ల నాటికి శివాలయ గర్భగుడి, ఉపాలయాల పునర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఆలయ ధర్మకర్త వాసిరెడ్డి మురళీ రాఘవకుమార్ తమ పూర్వీకులు ఇచ్చిన మాన్యాలు స్వామివారికే ఉపయోగపడేలా చూస్తున్నామని అన్నారు. భాజపా జిల్లా శాఖ అధికార ప్రతినిధి బండారు కేదార్ నాథ్ శర్మ, నియోజకవర్గ మాజీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, వందేమాతరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కంచికచర్ల: బహుమతి అందజేస్తున్న ఎంఈవో బాలాజీ

నందిగామ: బిస్కెట్లు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి వందన

జగ్గయ్యపేట : చిన్నారికి బహుమతి ప్రదానం చేస్తున్న రఘురాం

నందిగామ: సన్మానం అందుకున్న విభిన్న ప్రతిభావంతులతో ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో దివ్యాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులను సన్మానించారు. వారిలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ◆ నందిగామ కాకానినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పాల్గొని అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులను ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయగలరని పేర్కొన్నారు. రాయితీపై మూడు చక్రాల వాహనాలు, ఇతర పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఏ అవసరం ఉన్నా తనకు ఫోన్ చేసినా, నేరుగా వచ్చినా తగు సహాయం అందిస్తానని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

6 నుంచి బాల చైతన్య స్ఫూర్తి క్రీడలు పునఃప్రారంభం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : జగ్గయ్యపేట నియోజకవర్గంలో క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసేలా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దశాబ్దిన్నర కిందట ప్రారంభించిన బాల చైతన్య స్ఫూర్తి క్రీడోత్సవాలను ఈ నెల 6 నుంచి పునఃప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని పలువురు క్రీడోపాధ్యాయులు అన్నారు. స్థానిక జీవీజే జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం తాతయ్య నిర్వహించిన సన్నాహక సమావేశంలో సీనియర్ క్రీడోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, గంటా వెంకటేశ్వరావు తదితరులు మాట్లాడారు. సొంత నిధులతో తాతయ్య చేపట్టే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు, పర్యావరణానికి, నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ బాల చైతన్య స్ఫూర్తి కార్యకలాపాలు ఉంటాయన్నారు. 14వ వార్షికోత్సవంలో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు 6న స్పోర్ట్స్, 8 నుంచి 10 వరకు గేమ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. హెచ్ఎం పీవీ.నాగేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

మాట్లాడుతున్న పీఈటీలు

రెండు బంగారు పతకాలు సాధించిన గణేష్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : శాప్ ఆధ్వర్యంలో గుంటూరులో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా బ్యాట్మింటన్ పోటీల్లో వత్సవాయి క్రీడాకారుడు ఎం.గణేష్ పాల్గొన్నాడు. ప్రతిభ చాటి రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా గణేష్‌ని జగ్గయ్యపేట క్రీడాకారులు, క్రీడాభిమానులు అభినందించారు. జగ్గయ్యపేట ఇండోర్ స్టేడియం శాప్ కోచ్ గోపి శిక్షణలో తొలి టోర్నమెంట్‌లోనే గణేష్ తన సామర్థ్యం చాటుకున్నాడు.

విజేత గణేష్‌తో శిక్షకుడు గోపి

గ్రామ వ్యవసాయ ప్రణాళికపై అవగాహన

ధాన్యం కొనుగోలు పత్రం అందిస్తున్న రామకృష్ణారెడ్డి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : మండలంలోని గౌరవరం రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు గ్రామ వ్యవసాయ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు కట్టా నరసింహారావు అన్నదాతలతో పలు కార్యకలాపాలు చేపట్టారు. రైతన్నా.. మీ కోసం ముగింపు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడంతో పాటు వారితో కలిసి కరదీపికలు ఆవిష్కరించారు. సర్పంచి ముత్తవరపు పావని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

◆ పోచంపల్లి పీఏసీఎస్‌లో అధ్యక్షుడు ముల్లంగి రామకృష్ణారెడ్డి రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు ప్రక్రియను చేపట్టారు. రైతు రామచంద్రారెడ్డి నుంచి కొనుగోలు చేసిన 150 క్వింటాలకు పత్రం అందించారు. సీఈవో నరాల అశోక్‌రెడ్డి, కార్యదర్శి హుస్సేన్ సాహెబ్, ఆర్‌బీకే షేక్ ఖాశీం, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు

సత్యనారాయణ స్వామి ఆలయంలో హోమం చేస్తున్న అర్చకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : స్థానిక ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు పరాంకుశం బాలకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు మంగళవారం రాత్రి నుంచి వీటిని ప్రారంభించారు. బుధవారం వేదమంత్రాలతో ప్రత్యేక హోమాలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : ప్రసిద్ధ తిరుమలగిరి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఛైర్మన్ కె.రవీంద్ర భరద్వాజ, ఏసీ నూతక్కి వెంకట సాంబశివరావు పాల్గొన్నారు.

భక్తితో హనుమత్‌వ్రతం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : పట్టణంలోని బ్రాహ్మణ బజార్ అభయాంజనేయ స్వామి ఆలయంలో అయిదు రోజులుగా జరుగుతున్న హనుమత్ వ్రత మహోత్సవాలు బుధవారం ముగిశాయి. వివిధ వైదిక క్రతువులు నిర్వహించిన వేద పండితులు వైభవంగా సువర్చలాంజనేయ స్వామి కల్యాణం నిర్వహించారు. అనంతరం హోమ పూర్ణాహుతి, వేదపఠనం, భక్తులకు ప్రసాద వినియోగం జరిగాయి.

నేడు గిరి ప్రదక్షిణ

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : ప్రసిద్ధ తిరుమలగిరి పుణ్యక్షేత్రంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఏసీ నూతక్కి వెంకట సాంబశివరావు తెలిపారు.

నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీవైఈవో శ్యామసుందరరావు కోరారు. బుధవారం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో డివిజన్‌లోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఓరియంటేషన్ శిక్షణ తరగతులు ముగిశాయి. ఆయన మాట్లాడుతూ మార్చి 16 నుంచి నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని అన్నారు. చివరి రోజున సాంఘికశాస్త్ర సబ్జెక్టు ఉపాధ్యాయులకు మోడల్ ప్రశ్నాపత్రం తయారీ, బ్లూప్రింట్‌పై ఆర్పీలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ రాంబాబు నాయక్, ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి, ఆర్పీలు ఆరుద్ర కొండ, నాగార్జున, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుకలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : పట్టణంలోని డాలర్స్ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఏపీ క్రిస్టియన్ ప్రొటెక్షన్ అసోసియేషన్ జిల్లా నాయకులు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. బి.చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతినిధులు ఏసుదాసు, ఓబద్యా, ప్రకాశరావు, ఆదాం, రామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

వేద ఆశీర్వచనం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే : డిఫెన్స్ క్లస్టర్ భూముల పరిశీలన కోసం వచ్చిన బీడీఎల్ అధికారులు మాధవరావు, సత్యనారాయణలు ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, ఎంపీ కార్యాలయం ప్రతినిధి మోహన్ బాబుతో కలిసి వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహ స్వామిని సందర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వారికి ఆలయ అర్చకులు సంప్రదాయ రీతిలో వేద ఆశీర్వచనం చేశారు.

బ్యాడ్మింటన్‌లో అధ్యాపకుల సత్తా

కంచికచర్ల, న్యూస్‌టుడే : పీబీ సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నాలజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నవంబరు 29, 30న విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కాలేజ్ టీచర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తమ కళాశాలకు చెందిన అధ్యాపకులు ఎస్.గాంధీ బాబు, ఆర్.రంజిత్ కుమార్‌లు ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని సాధించినట్లు మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ టి.వంశీ కిరణ్ తెలిపారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులను అభినందించారు. మెరిట్ ధ్రువపత్రాలను అందజేశారు. కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


మెరిట్ పత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపల్ వంశీ కిరణ్

విద్యుదాఘాతంతో తాపీ కార్మికుడి దుర్మరణం

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక ఎనిమిదో వార్డులో భవన నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై తాపీ కార్మికుడు రామారావు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. స్థానిక కుమార స్వామి నగర్‌కు సమీపంలో ముక్కపాటి రాము తన ఇంటి నిర్మాణ పనులు చేపట్టారు. మంగళవారం పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామానికి చెందిన కొర్రపాటి రామారావు(45) తాపీ పనికి వచ్చారు. రామారావు భవనంపై నుంచి ఐరన్ రాడ్ తరలిస్తుండగా విద్యుత్తు తీగలకు తగడంతో షాక్ కొట్టింది. దీంతో భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం విజయవాడకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. దీనిపై బుధవారం సీఐ వైవీవీఎల్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన రామారావు

చరవాణి చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

మార్టూరు : చరవాణి చోరీ కేసులో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఉప్పతళ్ల అశోక్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు. మంగళవారం వేకువజామున రాజుపాలెం కూడలి సమీపంలోని రెస్ట్ ఏరియాలో పనులకు వచ్చిన పశ్చిమబెంగాల్‌కు చెందిన కార్మికులు నిద్రిస్తున్న సమయంలో అశోక్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు మూడు చరవాణిలను దొంగలించారన్నారు. సైట్ ఇంజినీర్ సుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు బుధవారం సీఐ వెల్లడించారు.

హోటల్ భవనంపై దాడి

నందిగామ : స్థానిక గాంధీ సెంటర్‌లోని పాత మెజిస్టిక్ హోటల్ భవనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి సామగ్రి ధ్వంసం చేశారు. మంగళవారం అర్ధరాత్రి ఒకటిన్నర గంటల సమయంలో నలుగురు వ్యక్తులు మూడు ద్విచక్ర వాహనాలపై ముసుగులు ధరించి భవనం వద్దకు వచ్చారు. వైకాపా నాయకుడు చిరుమామిళ్ల శ్రీనివాసరావు ఈ భవనాన్ని స్వీట్ షాప్ ఏర్పాటుకు అద్దెకిచ్చారు. అద్దెకు తీసుకున్న వారు సామగ్రి సిద్ధం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అక్కడే నిద్రపోతున్న వారిని లేపి భయభ్రాంతులకు గురిచేశారు. భవనంలో ఉన్న సామగ్రిని ధ్వంసం చేసి వెళ్లిపోయారు. యజమాని శ్రీనివాసరావు బుధవారం నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాపు అద్దెకు తీసుకున్న వ్యక్తికి ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరించాడని యజమాని తెలిపారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

8న అప్రెంటిస్ మేళా

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 8వ తేదీన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సంస్థలు పాల్గొని ఉద్యోగావకాశాలు కల్పిస్తాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఈ ఏడాది(2025) చివరి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులంతా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. పదో తరగతి, ఐటీఐ మార్కుల జాబితాలు, టీసీ, ఆధార్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు/రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువపత్రంతో మూడు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకురావాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

❖ 3వ డివిజన్ గుణదల పంచాయతీ రోడ్డు, కరెన్సీనగర్ ప్రాంతాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి పెద్ది రెడ్డి వెంకటేశ్వరరావు 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని ఫాగింగ్ చేయించారు. ❖ నాలుగో డివిజన్ వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి సాంబశివరావు ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ❖ 5వ డివిజన్ గుణదలలోని విజయనగర్ కాలనీ 5-16/27 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగడంలేదని స్థానిక నివాసి సుబ్బారావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

క్రీడలతో మానసిక వికాసం

పటమట: క్రీడలతో శారీరక, మానసిక వికాసం సాధ్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ అన్నారు. బుధవారం అశోక్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల జెర్సీలను ఆయన ఆవిష్కరించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కృష్ణలంక: ఏపీ నూర్‌బాషా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్పునకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంతో ఆ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ డైరెక్టర్ పీరుబాబు ఆధ్వర్యంలో బుధవారం రాణిగారితోట 18వ డివిజన్‌లో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రహదారులు బాగుపడేదెప్పుడో?

సంక్రాంతి సమీపిస్తున్నా పట్టించుకోని పాలకులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

తూర్పు నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో రహదారులు ధ్వంసమైనా కనీస మరమ్మతులు చేయడం లేదు. ద్విచక్ర వాహనచోదకులు పడిపోయి గాయాలకు గురవుతున్నారు. గుంతలకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు.

★ మూడో డివిజన్ కరెన్సీనగర్, శ్రీరామచంద్రనగర్ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. మధ్యలో భారీ గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. కాలనీలోని దాసాంజనేయ ఆలయం రోడ్డులో ఆరు నెలల క్రితం ఏర్పడిన గొయ్యి ఇంత వరకు పూడ్చలేదు. ఈ రహదారి సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి ఈ ఏడాది మేనెలలో ఎంపీ, ఎమ్మెల్యేలు శంకుస్థాపన

కరెన్సీనగర్ దాసాంజనేయ ఆలయం వీధిలో భారీ గుంత

చేసినా ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు. సర్కిల్-1 ఇంజినీర్లు కుంటి సాకులతో దాటవేస్తున్నారు. దీని తర్వాత మంజూరైన రహదారుల పనులు ప్రారంభించినా, దీనిని ఆపేయడంలో అంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

★ మహానాడు రోడ్డు, సర్వీస్ రోడ్డులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో అధికారుల సూచన మేరకు గుత్తేదారులు చిన్నచిన్న గుంతలను పూడ్చేవారు. ప్రస్తుతం అధికారులు చెప్పినా వారు పట్టించుకోవడం లేదు. అధికారులు ఇప్పటికైనా కాలనీల్లో పర్యటించి రహదారులను పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

★ నాలుగో డివిజన్ గురునానక్ కాలనీ గురుద్వారా రోడ్డు నుంచి శ్రీనగర్ కాలనీకు వెళ్లే మలుపు వద్ద భారీ గుంత ఏర్పడి వాహనాలు తరచూ పడిపోతున్నాయి. రాత్రి సమయాల్లో దీపాలు లేక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అన్న క్యాంటీన్‌లో అల్పాహారం భేష్: కమిషనర్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పేదల కోసం అన్నక్యాంటీన్‌లో ప్రభుత్వం రూ.5లకే అందిస్తున్న అల్పాహారం చాలా రుచిగా ఉందని కమిషనర్ ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ ఫర్వీన్ జూహిద్‌లు సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణ కోసం నగరానికి వచ్చిన ఫర్వీన్ జూహిద్, కార్పొరేషన్ అధికారులు విద్యాధరపురం ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. టోకెన్లు కొనుగోలు చేసి ఇడ్లీ, పొంగలిను రుచి చూశారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి అన్నక్యాంటీన్‌కు నోడల్ అధికారులు నిత్యం ఏదో ఒక సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత తెలుసుకోవాలన్నారు. అక్కడకు వచ్చేవారితో మాట్లాడి అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. వీరి వెంట అధికారులు కె.అర్జునరావు, పి.సత్యకుమారి, రమ్యకీర్తన పాల్గొన్నారు.

పందులను విచ్చలవిడిగా వదిలితే చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలో యథేచ్ఛగా పందులు తిరగడాన్ని పూర్తిగా నిషేధించినట్లు ప్రజారోగ్య విభాగం అధికారులు గోపాలకృష్ణ నాయక్, బి.సోమశేఖర్‌రెడ్డి అన్నారు. పందుల పెంపకందార్లు, యజమానులతో బుధవారం ప్రధాన కార్యాలయంలో సమావేశమై చర్చించారు. అధికారులు మాట్లాడుతూ పందులను విచ్చలవిడిగా వదలొద్దని తెలిపారు. నగర శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా కేటాయించిన పునరావాస కేంద్రాలకు వీటిని తరలించాలని సూచించారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే సంబంధిత యజమానులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీ

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌ఛార్జులు, హెల్త్ అసిస్టెంట్లు, మేస్త్రీలను అంతర్గత బదిలీ చేస్తూ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఖాళీలు ఉన్నప్పటికీ ప్రస్తుతం 64 మందిని అంతర్గతంగా బదిలీ చేశారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను ఇకపై మరింత మెరుగుపర్చేందుకు వీలుగానే వారందరినీ అంతర్గతంగా బదిలీ చేసినట్లు కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దస్తావేజు పోయినది

విజయవాడ రామచంద్రానగర్ కాపురస్తులు సూరపనేని రామతులశమ్మ అలియాస్ తులసిరావు, W/o శేషగిరిరావు పేరుమీద వున్న ఈ నెం: 2199/1996 రు గల ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా పటమటలో పోయినది. దొరికినవారు ఈ దిగువ నెంబరుకు సంప్రదించగలరు.

శంకర్‌సింగ్ - 95532 44404

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

కృష్ణలంక: తూర్పు నియోజకవర్గంలోని సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 16వ డివిజన్ పరిధిలోని గీతానగర్ కట్ట, భూపేష్‌గుప్తానగర్ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.1.93 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన యూజీడీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్రాస్ ఐఐటీ నిపుణులకు చూపించి నిధులు మంజూరు చేయించుకుని పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. ఇప్పుడు వర్షం పడినా నిమిషాల వ్యవధిలో అక్కడ నీరు కాలువల్లో కలిసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బహుదూర్, రత్నం రమేష్, రాధాకృష్ణ, శివరామకృష్ణ, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, భారీ వ్యాపార సంస్థల నిర్వాహకులు, యజమాన్యం పూర్తి అప్రమత్తంగా ఉండడం ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా నిలువరించుకోవాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని పలు షాపింగ్‌మాల్స్, వ్యాపార సంస్థను బుధవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై వ్యాపార సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని ఏ విధంగా ఉపయోగించాలో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని కోరారు. ఫైర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు, స్మోక్ అలారాన్ని అమర్చుకోవాలని తెలిపారు. సంస్థల ప్రాంగణాల వెంట ఫైర్‌సేఫ్టీ మెజర్స్ అమర్చుకోవాలని అన్నారు. అధికారులు మాల్యాద్రి, కె.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భవానీ భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ కోసం నగరానికి వచ్చే భక్తులకు ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరంలోని కృష్ణవేణిఘాట్, బ్రాహ్మణవీధి, అంబేడ్కర్ రోడ్డు, కేటీ రోడ్డు ప్రాంతాల్లో బుధవారం పర్యటించి అధికారులకు సూచనలు చేశారు. భక్తులు ఎక్కువగా ఉండే స్నానఘాట్లలో సౌకర్యాలపై దృష్టి సారించాలని తెలిపారు. నగరంలోని 50 ప్రాంతాల్లో తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని, 15 చోట్ల తాత్కాలిక మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, భక్తులు గిరిప్రదక్షిణ చేసే ప్రాంతాల్లో అదనపు మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని, రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. భక్తుల కోసం సామాన్ల భద్రపర్చే గదులు, చెప్పుల స్టాండ్లు సిద్ధం చేయాలని, అన్ని ఏర్పాట్లపై రెండు రోజుల్లో ప్రణాళిక సిద్ధంచేసి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని, అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట అసిస్టెంట్ కలెక్టర్ ఫర్వీన్ జూహిద్, కె.అర్జునరావు, పి.సత్యకుమారి, రమ్యకీర్తన, కె.శ్రీనివాస్, చంద్రబాస్, అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

26న విశాఖలో 'రంగా నాడు'

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న విశాఖలో 'రంగా నాడు' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రాధా రంగా రాయల్ అసోసియేషన్ పేర్కొంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ నోవోటెల్ హోటల్‌లో 'రంగా నాడు' గోడపత్రికను వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రాధా రంగా మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా ఉంటుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా డిసెంబరు 26న విశాఖలో రంగా నాడు పేరుతో భారీ సభ పెడుతున్నాం.. ఇది కేవలం రంగా అభిమానుల కోసం నిర్వహించే సభ.. అన్ని పార్టీల్లో ఉన్న ఆయన అభిమానులంతా కలసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. 'చేయి చేయి కలుపు.. చేజారదు గెలుపు' అని నాన్న చెప్పేవారని గుర్తు చేశారు. నేను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు. రాధా రంగా మిత్ర మండలి తరపున పనిచేయడానికి వచ్చానని, ఏ పార్టీతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. నా రాజకీయ నిర్ణయం తర్వాత ప్రకటిస్తా.. ప్రస్తుతం ప్రజలకు నా వంతుగా సేవ చేస్తా. అన్న వంగవీటి రాధాకృష్ణతో ఎటువంటి విభేదాలు లేవు. అనవసరంగా గాసిప్స్ ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. విశాఖలో సభకు అన్నను ఆహ్వానించాం. వచ్చే మూడేళ్లు నా పని తీరు, సేవా కార్యక్రమాలు అందరూ చూస్తారు.. అని ఆమె పేర్కొన్నారు. ❖

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఆశా కిరణ్, శంతన్ తదితరులు

రంగా దూరమై 38 ఏళ్లయినా నేటికీ ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారని శంతన్ కుమార్ అన్నారు. రాజకీయం మన దగ్గరికి రావాలి.. మనం రాజకీయం దగ్గరకు వెళ్లకూడదని నా సోదరి ఆశా కిరణ్‌ను సూచిస్తున్నానని తెలిపారు. రాధా రంగా మండలి బాధ్యతలు ఆశాకు అప్పగించామని పేర్కొన్నారు. రాధా రంగా రాయల్ అసోసియేషన్ కన్వీనర్ గాదె బాలాజీ మాట్లాడుతూ 2019లో రాధా రంగా రాయల్ సంఘాన్ని ఏర్పాటు చేసి 2023లో కాపునాడు పేరుతో సభ ఏర్పాటు చేశామని, రంగా ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాలకు అభిమాన నాయకుడన్నారు. రంగా అభిమానులు, మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రకటన

ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, విజయవాడ-1 నందు గల కర్ణాటక బ్యాంక్ తరపున మేనేజర్ గారి సూచన ల మేరకు యావన్మందికీ తెలియచేయునది ఏమనగా.. ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పున్నమ్మ తోట, డోరు నెం. 38-4-10/1 కాపురస్తులు కొణపర్తి (లేటు) వెంకటేశ్వరరావు గారి కుమారుడు హరికృష్ణ గారు ఈ దిగువ స్థిరాస్తిని పశ్చిమ బెంగాల్, కోల్‌కత్తా, సంతోష్‌పూర్, డోర్ నెం. 198/2 కాపురస్తులు శ్రీ బొట్ల అనిల్‌కుమార్ భార్య శ్రీమతి పూడి సౌజన్య గారి నుండి మరియు వారి సోదరుడు మహారాష్ట్ర, ముంబయి, చెంబూర్ షెల్ కాలని, సహాకనగర-2 కాపురస్తులు పూడి (లేటు) వెంకటేశ్వర్లు గారి కుమారుడు సునీల్ గారి నుండి కొనుగోలు చేయుటకు ఒక క్రయ ఒప్పందము చేసుకుని కొంత సొమ్ము అడ్వాన్సుగా చెల్లించి, త్వరలో మిగిలిన క్రయధనం చెల్లించి వారల నుండి సక్రమమైన క్రయ దస్తావేజు రిజిష్టరు పొందుటకు రుణ సౌకర్యము నిమిత్తము నా క్లయింటు బ్యాంకు వారిని సంప్రదించియున్నారు. దిగువ స్థిరాస్తిని సదరు పూడి నరసింహులు గారి కుమారుడు పూడి వెంకటేశ్వర్లు వారి జీవిత కాలములో ది. 29-03-1979న మ॥ శ్రీ॥ విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం. 2041/ 1979 రుగా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి వారల సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో నుండగా సదరు పూడి వెంకటేశ్వర్లు ది. 19-05-2004న ఇంటెస్టేటుగా మరణించగా వారి భార్య పూడి సరోజిని గారు కూడా ది. 03-05-2011న ఇంటెస్టేటుగా మరణించగా వారల సంతానమైన పై విక్రయదార్లకు సంక్రమించి వారల సర్వ స్వాధీన హక్కు భుక్తములలో నున్న స్థిరాస్తిగా సదరు విక్రయదారులు పేర్కొనియున్నారు. కావున, దిగువ స్థిరాస్తిని సదరు కోణపర్తి హరికృష్ణ గారు నా క్లయింటు బ్యాంకు వారి రుణ సౌకర్యముతో కొనుగోలు చేయుటలో ఎవరికి ఎట్టి క్లయిములు, అభ్యంతరములు, వారసత్వ లేదా కోర్టు తగాయిదాలు, ఎటాచ్‌మెంట్లు వగైరా ఉన్నచో ఈ ప్రకటన లగాయతు ఏడు దినములలోగా చేరునట్లుగా తిరుగు రశీదు జతపరిచిన రిజిష్టరు పోస్టు ద్వారా నా చిరునామాకు తెలియచేయవలసినది. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిములు వగైరా నా క్లయింటు బ్యాంకు వారిని గాని, సదరు కొనుగోలు దారుని గాని బైండు చేయజాలవు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పటమట, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటి కాలని, ప్లాటు నెం.97, ప్రస్తుత డోరు నెం. 59A-8/7-2, ఆర్.ఎస్.నెం. 142/5 దాఖలా చ॥గ॥ 369.9ల నివేశన స్థలము మరియు అందుగల డాబాతో సహా **హద్దులు:- తూర్పు:** రోడ్డు అ॥ 49.8, **దక్షిణం:** రోడ్డు అ॥ 66.0, **పడమర:** ప్లాటు నెం. 98 అ॥ 47.0, **ఉత్తరం:** ప్లాటు నెం.98 అ॥ 74.3.

ఇట్లు: **అన్నం ఏడుకొండలరావు, న్యాయవాది**
76-8/1-14, లలితానగర్, భవానిపురం,
విజయవాడ-12 సెల్: **98485 73999**
విజయవాడ
తేది: 3-12-2025

క్షయ, గుండె సమస్యలపై సదస్సు

లబ్బీపేట (విజయవాడ సిటీ): ఆంధ్రప్రదేశ్ టీబీ అసోసియేషన్ సమావేశం ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో బుధవారం నిర్వహించారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కొడాలి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీబీ, గుండె సమస్యలపై మార్చి 21, 22 తేదీల్లో కాన్ఫరెన్స్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో టీబీ వ్యాప్తి, నియంత్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.జయకర్‌బాబు, పీఎస్ శర్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల అమలుకు ఆదేశం

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులన్నింటినీ బాధ్యులైన అధికారులు కచ్చితంగా అమలు చేయాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్‌రత్నకుమార్ ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో ప్రణాళికాధికారులు, సచివాలయ ఉద్యోగులతో ఆయన బుధవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు.

5లోపు వక్ఫ్ భూములు నమోదు చేసుకోవాలి

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఉమీద్ పోర్టర్‌లో ఈ నెల 5వ తేదీలోపు వక్ఫ్ ఆస్తుల వివరాలను నమోదు చేయాలని ముస్లిం ఐక్యకార్యాచరణ సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నమోదు గడువును పొడిగించేది లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఏప్రిల్ 8, 2025 సంవత్సరం వరకు ఉన్న వాటిని వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తామని సుప్రీంకోర్టు తెలియజేసిందని గుర్తుచేశారు. సాంకేతిక లోపాలు, మరేదైనా కారణాలు వల్ల డిజిటలైజేషన్, అప్‌లోడింగ్ పని పూర్తికాకపోతే సపోర్ట్-ఉమీద్ జీజీవోవీ.ఇన్‌ను సంప్రదించి సందేశం పంపాలని కోరారు.

పాటిబండ్ల శేఖర్ సేవలు చిరస్మరణీయం

కృష్ణలంక: తెదేపా నాయకుడు పాటిబండ్ల శేఖర్ పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కృష్ణలంక సత్యం హోటల్ సెంటర్‌లో బుధవారం ఆయన వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు అన్నదానం నిర్వహించారు.

6, 7 తేదీల్లో గ్రీవెన్స్ డే

విజయవాడ సిటీ: ఏపీ సీఆర్డీఏ ఎస్టేట్స్ వింగ్ ఆధ్వర్యంలో పాయకాపురం టౌన్‌షిప్‌నకు(రాజీవ్ గాంధీ నగర్) సంబంధించి గ్రీవెన్స్‌డే ఈ నెల 6, 7 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ లెనిన్ సెంటర్‌లోని పాత సీఆర్డీఏ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జాయింట్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాల పరిష్కారం, ప్రస్తుతం జరుగుతున్న ధ్రువీకరణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలో పేర్లు చేర్పించడంపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

మనస్తాపంతో గృహిణి ఆత్మహత్య

బాలాపూర్: భార్యాభర్తల మధ్య జరిగిన గొడవతో మనస్తాపం చెందిన ఇల్లాలు.. ఆత్మహత్య చేసుకున్న సంఘటన హైదరాబాద్‌లోని మీర్‌పేట ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని విజయవాడకు చెందిన సురేష్, శబరి(27) దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొన్నేళ్లుగా వారంతా బడంగ్‌పేటలో నివాసం ఉంటున్నారు. సురేష్ ప్రైవేటు ఉద్యోగి. భార్యాభర్తల మధ్య మంగళవారం చిన్నపాటి తగాదా జరిగింది. దీంతో మనస్తాపం చెందిన శబరి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: దివ్యాంగుల నైపుణ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని మండల విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి అన్నారు. ఏపీఐఐసీ కాలనీకి చెందిన రేగుల అనూరాధ మున్సిపల్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటయ్య ప్రత్యేక అవసరాల కలిగిన పిల్లలకు ప్రభుత్వం రవాణా భత్యం, స్కాలర్‌షిప్పులు, హియరింగ్ మిషన్స్ వంటి ప్రోత్సహకాలు అందిస్తుందని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. వికాస్ పరిషత్ ట్రస్టు తరపున పాఠశాలలోని భవిత సెంటర్‌కు ఆడియో స్పీకర్‌ను బహూకరించారు. విద్యార్థులకు పరుగు పందెం, చిత్రలేఖనం, నృత్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పి టీచర్లు పి.కెజియ, వి.విసిత, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేషధారణ పోటీల్లో చిన్నారులు

పటమట, న్యూస్‌టుడే: సమాజం వికలాంగులపై మరింత సానుభూతి, ప్రోత్సాహంతో ముందుకు రావాలని ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని జిల్లా వైకాపా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రజాదర్బార్‌కు స్పందన

పటమట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. బుధవారం 14వ డివిజన్ చిన్న వంతెన సెంటర్ వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. డివిజన్ పార్టీ అధ్యక్షుడు కర్ణా రమేష్, నాయకులు తగరికపాటి బద్రీ, నాగరాజు, సందీప్, వీరంకి డాంగే కుమారి, ఎల్లబాబు, రేపాకుల ప్రసాద్, సాంబయ్య, ఫాతిమా, జ్యోతి, రమేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న గద్దె క్రాంతి

పరిశోధనలకు ప్రభుత్వం ప్రాధాన్యం

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నూతన పరిశోధనలు చేయాలనుకునే వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ఉపాధ్యక్షుడు ప్రొ. ఎస్.విజయభాస్కరరావు అన్నారు. సిద్ధార్థ ఫార్మసీ ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన బయోటెక్నాలజీ విభాగం సహకారంతో క్యాన్సర్ వైద్యచికిత్సలపై రెండ్రోజులు నిర్వహించే జాతీయ సదస్సు బుధవారం కళాశాలలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన విజయ భాస్కరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఔషధాల కంటే ఇంకా మెరుగైన వాటిని తయారు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు చనుమోలు కృష్ణారావు, ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమం కార్యనిర్వహణాధికారి సీహెచ్ సుప్రియ, హైదరాబాద్ బిట్స్ పిలానీ ప్రొఫెసర్ స్వాతి విశ్వాస్, డాక్టర్ జి.చంద్రయ్య ప్రసంగించారు.

జ్యోతి వెలిగిస్తున్న విజయ భాస్కరరావు, పక్కన సునీత, కృష్ణారావు

విభిన్న ప్రతిభావంతుల పట్టుదల రాష్ట్రానికి గర్వకారణం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల కృషి, పట్టుదల రాష్ట్రానికి గర్వకారణమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ ఎస్.భరణి పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం శాప్ కార్యాలయంలో క్రీడాకారులను సన్మానించారు. వారు మాట్లాడుతూ వారికి శాప్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఇటీవల కొలంబోలో ముగిసిన తొలి అంధుల మహిళా టీ20 ప్రపంచ కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టుకు సారథ్యం వహించిన దీపిక (మడగశిర), జట్టులో విశేష ప్రతిభ కనబర్చిన పి.కరుణ కుమారి (పాడేరు)లను సన్మానించారు. శాప్ బోర్డు సభ్యుడు ఎస్.సంతోష్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, పలు విభాగాల విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దీపిక, కరుణకుమారిలకు జ్ఞాపికలు బహూకరిస్తున్న రవినాయుడు, ఎండీ భరణి

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, VIJAYAWADA

EP No: 84/2016 in O.S.No: 403/2014

Between:
STBL Project Limited, Vijayawada, Rep. by its Managing Director, Guttikonda Veerabhadra Rao @ Balaji ..Decree Holder
And
Naidu Satyanarayana (Died) & Others ...Judgement Debtors

వేలం ప్రకటన

కృష్ణా జిల్లా, ప్రస్తుత NTR జిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ వారి ఇలాకా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుణదల గ్రామములోని JDRల తాలూకు జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 20-01-2026వ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి బహిరంగ వేలము పై కోర్టు వారి ఎదుట జరుపబడును. కావున ఆసక్తిగల పాటదారులు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. కావున యావన్మందికీ ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: 1వ అయిటమ్: కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన గుణదల గ్రామ రీ సర్వే నెం: 466/1రు దాఖలా చ.గ. 2384.50 స్థిరాస్తికి **హద్దులు: తూర్పు:** నల్లూరి కాశీవిశ్వేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం:** నల్లూరి కాశీవిశ్వేశ్వరరావు గారి ఆస్తి, **పడమర:** అ.50.0లు వెడల్పుగల మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** ఎస్.వి.సుబ్రహ్మణ్యేశ్వరరావు గారి ఆస్తి. ఈ నాలుగు హద్దుల మధ్యగల చ.గ. 2384.50లు లేక చ.మీ. 1993-26ర్లలో అనిర్దిష్టపు అవిభాజ్యపు జాయింటు హక్కు చ.గ. 75-0లు లేక చ.మీ 62-70ర్లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ.

2వ అయిటమ్: పై 1వ అయిటమ్ దాఖలా మొత్తం స్థలములో నిర్మించిన పొట్లూరి రెసిడెన్సీ-5 అను పేరు గల అపార్టుమెంటు డోర్ నెం. 54-20/1-4ఎ, అసెస్‌మెంట్ నెం: 615479, గ్రౌండ్ ఫ్లోర్, బి-బ్లాక్, ప్లాటు నెం. 102రుకు **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్ మరియు ఓపెన్ టు స్కై. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.అ. 2091.0లు ప్లింతేరియా గల ప్లాటును, సదరు ప్లాటుకు అమర్చబడిన యావదిశ్విష్ట కలప వగైరా సామానులతోయూన్నూ, కామన్ ఏరియా చ.అ. 140.0లు 2-కారు పార్కింగ్‌లు చ.అ. 160-0లుతో సహా సదరు అపార్టుమెంటుకు గల యావత్తు కామన్ వసతులతో జాయింటు హక్కులతో సహా మరియు యావత్తు ఈజ్‌మెంటు హక్కులతో సహా గల అపార్టుమెంటు.

D.Hr. విలువ: రూ.75,00,000/-, Amina విలువ: రూ. 1,00,00,000/-
మార్కెట్ విలువ: రూ. 1,30,45,200/-, వేలం తేది: 20-01-2026

GOLI NARASIMHA RAO, GOLI RAMA DEVI
Advocates, # 32-13/1-3, Anjaiah Street,
Near Sivalayam, Moghalrajpuram. Vijayawada-520 010
Cell: 98482 20034, 97008 46688
విజయవాడ, ది.3-12-2025

క్రీడాకారిణులకు అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు క్రీడాకారులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. సీనియర్ ఇంటర్ చదువుతున్న ఎస్.కీర్తన గత నెల 28 నుంచి 30వ తేదీ వరకు కాకినాడలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పసిడి పతకాలతో పాటు ఆల్‌రౌండ్ పసిడి పతకాన్ని కైవసం చేసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రతిభ ఆధారంగా వచ్చే నెలలో కోల్‌కతాలో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బుట్టా భావన గత నెల 28 నుంచి 30వ తేదీ వరకు శ్రీసత్యసాయి జిల్లా చిగిచర్లలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో -70 కేజీల కేటగిరీలో తలపడి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. అదే విధంగా గత నెల 22, 23వ తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ జూడో ఛాంపియన్‌షిప్‌లో -70 కేజీల కేటగిరీలో ఎన్టీఆర్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి పసిడి పతకాన్ని సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ ప్రతిభ ఆధారంగా మణిపూర్‌లో ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు జరిగే జాతీయ సీనియర్స్ జూడో ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

వాలీబాల్ పోటీల్లో ఎస్‌డీఎంఎస్‌ఎంకే జట్టు సత్తా

విజయవాడ క్రీడలు: స్థానిక శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల (ఎస్‌డీఎంఎస్‌ఎంకే) ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీల్లో ఆతిథ్య ఎస్‌డీఎంఎస్‌ఎంకే జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో ఆరు జట్లు తలపడగా.. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించామని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.హేమ వెంకటలక్ష్మి తెలిపారు. లీగ్ దశలో ఎస్‌డీఎం సిద్ధార్థ జట్టు.. పీబీ సిద్ధార్థ, మారిస్ స్టెల్లా, పద్మావతి మహిళా కళాశాల జట్లపై విజయం సాధించి ఆరు పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచింది. పద్మావతి మహిళా కళాశాల(మచిలీపట్నం) జట్టు.. మారిస్ స్టెల్లా, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్లపై విజయం సాధించి నాలుగు పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలవగా.. మారిస్ స్టెల్లా జట్టు.. పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టుపై విజయం సాధించి రెండు పాయింట్లతో తృతీయ స్థానంలో నిలిచాయి. పీబీ సిద్ధార్థ జట్టు నాల్గవ స్థానంలో నిలిచింది. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, పోటీల కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ వీవీ సుబ్రహ్మణ్య కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహూకరించారు. పలు కళాశాలల పీడీలు పాల్గొనగా.. టోర్నీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.హేమ వెంకటలక్ష్మి పోటీల నివేదికను ప్రకటించారు.

క్రికెట్ జట్టుకు కాజా మొహిద్దీన్ ఎంపిక

విజయవాడ క్రీడలు: జిల్లాకు చెందిన క్రికెటర్ ఎస్‌కే కాజా మొహిద్దీన్ అఖిల భారత విశ్వవిద్యాలయ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి తెలిపారు. బుధవారం ఐజీఎంసీ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో సాధన చేస్తున్న పలువురు క్రికెటర్లు, కోచ్ పి.బాపిరాజుతో కలిసి రవీంద్ర చౌదరి.. కాజా మొహిద్దీన్‌ను అభినందించారు. ఈ నెల 7 నుంచి 19వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో జరిగే ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్‌లో అఖిల భారత విశ్వవిద్యాలయం క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. కాజా మొహిద్దీన్ గతంలో వినూ మాకండ్ ట్రోఫీలో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాడని వివరించారు.

7వ వర్ధంతి

జననం 1937 మరణం 2018

కీ॥శే॥ **M.G.K.మూర్తి** గారు
IAS, Rtd. కేరళ

మంచితనం, మమతానురాగాలు మాకు పంచి, మాకై జీవితాంతం శ్రమించి మమ్ములను వీడి, దివికేగి 7 సం॥లు గడచినను మీ జ్ఞాపకాలను మరువలేకున్నాము. అనునిత్యం మిమ్ములను స్మరిస్తూ... బాధాతప్త హృదయాలతో

భార్య: **M.లక్ష్మీదేవి**
కుటుంబ సభ్యులు మరియు బంధు మిత్రులు

విజయవాడ పశ్చిమ

వ్యాధి నిరోధక టీకాలు పరిశీలిస్తున్న డా.ఎం.సుహాసిని

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తనిఖీ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతబస్తీ కొత్తపేట- 1, చిట్టినగర్- 5(పాత రాజరాజేశ్వరీపేట పరిధి) పీహెచ్‌సీలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించారు. ఇదే క్రమంలో ఫార్మసీ విభాగంలో లభ్యమయ్యే మందుల వివరాలు, రిజిష్టర్‌ను చూశారు. కార్యక్రమంలో ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు పాల్గొన్నారు. అనంతరం పాత రాజరాజేశ్వరీపేటలో జరుగుతున్న ఫీల్డ్ వర్క్‌ను పరిశీలించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? చిట్టినగర్ ఫ్రైజర్‌పేట సీఎస్ఐ చర్చి కొండ ప్రాంతంలో మెట్లు ధ్వంసమయ్యాయి. **- సుబ్బలక్ష్మి, స్థానికుడు** ✔ పరిశీలించి మెట్లకు మరమ్మతులు చేయిస్తాం. **- శ్రీనివాస్, సర్కిల్-1 ఈఈ**

? భవానీపురం స్వాతి థియేటర్ వెనుక ప్రాంతంలో కోతులు సంచారం అధికంగా ఉంది. **- రత్నకుమారి, స్థానికురాలు** ✔ కోతులను పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. **- సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి**

? సామారంగం చౌకే రామాలయం పక్క వీధిలో పూడిక తీయడం లేదు. **- చంద్రశేఖర్, స్థానికుడు** ✔ కార్మికులతో పూడిక తీయించేందుకు చర్యలు తీసుకుంటాం. **- యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి** **- విజయవాడ వన్‌టౌన్**

స్పందనకు వందనం

● గొల్లపాలెం గట్టు ఆర్‌సీఎం పాఠశాల సమీపంలో గోవులు రోడ్లపై వేస్తున్న పేడను పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజు తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు సమస్యను 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో ఆ పేడను ఎత్తించి రహదారిని శుభ్రం చేయించారు. ● వించిపేట సీఎస్ఐ చర్చి వద్ద రోడ్డుపై ఉన్న చెత్త కుండీలోని వ్యర్థాలను మూడు రోజులుగా తరలించడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

పశ్చిమ తహసీల్దార్‌కు ఉద్యోగోన్నతి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పలువురు తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగోన్నతులు లభించాయి. విజయవాడ పశ్చిమ (భవానీపురం) తహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషాను అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం యూనిట్-1 ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ)గా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పండుటాకులకు తిప్పని వెతలు

కొండ దిగలేక పింఛనుదారుల పాట్లు

నగదు కోసం రోడ్డు మీద నిలుచున్న లబ్ధిదారులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే

పశ్చిమ నియోజకవర్గంలో సచివాలయ ఉద్యోగుల్లో కొందరి నిర్లక్ష్యం కారణంగా పింఛనుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన క్లస్టర్‌లో లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ ఆదేశాలను కొందరు సచివాలయ ఉద్యోగులు పాటించడం లేదని పింఛనుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

☛ పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ప్రజలు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు కొండపైకి వెళ్లకుండా ఒక ప్రాంతంలోని సెంటరులో కూర్చుని పింఛనుదారులకు కబురు చేస్తారు. వారు వచ్చిన తర్వాత పింఛను అందజేస్తున్నారు. ఒక వేళ ఉద్యోగులు చెప్పిన సమయానికి రాకుంటే పింఛనుదారులు సచివాలయానికి వెళ్లి తీసుకోవాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.

పర్యవేక్షణ లోపం.. పింఛనుదారుల ఇంటికి పింఛను ఇవ్వాలని ఆదేశాలు ఉన్నప్పటికి సచివాలయ ఉద్యోగులు వెళ్లకపోవడంపై కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. సచివాలయ అడ్మిన్లు, జోనల్ కమిషనర్ ఉద్యోగుల పనితీరు పర్యవేక్షించాల్సి ఉంది. విద్యాధరపురం, రావిచెట్టు సెంటరు, కబేళా సెంటర్, చిట్టినగర్, కొత్తపేట కొండ ప్రాంతాల్లో పింఛనుదారులు కొండ ఎక్కి దిగలేక అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇంటి వద్దే పింఛను ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌ఛార్జులు, హెల్త్ అసిస్టెంట్లు, మేస్త్రీలను మూకుమ్మడిగా అంతర్గత బదిలీ చేస్తూ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఖాళీలు ఉన్నప్పటికీ ప్రస్తుతం 64 మందిని అంతర్గతంగా బదిలీ చేశారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను ఇకపై మరింత మెరుగుపర్చేందుకు వీలుగానే వారందరినీ అంతర్గతంగా బదిలీ చేసినట్లు కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

భవానీ దీక్షాధారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

అధికారులకు సూచనలు ఇస్తున్న మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

విద్యాధరపురం, న్యూస్‌టుడే : ఘాట్స్, గిరిప్రదక్షిణ మార్గంలో భవానీ దీక్షాధారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ నెల 11 నుంచి 15 వరకు భవానీ దీక్షల విరమణకు వేలాది మంది దీక్షాధారులు తరలివచ్చే అవకాశం ఉన్నందున క్షేత్ర స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. సీతమ్మ వారి పాదాల ఘాట్ వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. దీక్షా వస్త్రాలు ఎప్పటికప్పుడు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఘాట్స్ వద్ద పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన సిబ్బందిని ముందుగానే నియమించుకోవాలని ఆదేశించారు. పాదరక్షలు లేకుండా దీక్షాధారులు గిరిప్రదక్షిణ చేయనుండటంతో రోడ్డుపై ఎటువంటి గోతులు లేకుండా మరమ్మతులు చేపట్టాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, సీఎంవోహెచ్ అర్జునరావు, సీఈ ఇన్‌ఛార్జి సత్యకుమారి, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ భారతీనగర్‌కు చెందిన కె.సతీష్ కుమార్ రూ.1,00,116 విరాళాన్ని బుధవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈవో శీనానాయక్ వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించారు.

దాత సతీష్ కుమార్‌కు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదానానికి విజయవాడ మధురానగర్ నివాసి కనపర్తి వెంకట రవిరాజా రూ.1,00,116 విరాళాన్ని బుధవారం అందజేశారు. దేవస్థానం ఏఈవో వెంకట రెడ్డి వారికి విరాళం రసీదుతో పాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాతకు రసీదు అందిస్తున్న ఏఈవో వెంకట రెడ్డి

'రైల్వేలో ప్రైవేటీకరణ తగదు'

దీక్షలో పాల్గొన్న రన్నింగ్ సిబ్బంది

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే : రైల్వే రన్నింగ్ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ విజయవాడ డివిజనల్ కార్యదర్శి ఆర్.వి.రఘు కోరారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం రైల్వే డీఆర్ఎం కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రైల్వేలో ప్రైవేటీకరణ ఆపాలని, కొత్త పింఛను విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రన్నింగ్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంతో పాటు డీఏ 50 శాతం దాటినందున కిలోమీటరేజ్ అలవెన్సును 25 శాతం పెంచాలని, కోచింగ్ రైళ్లకు 6 గంటలు, గూడ్స్ రైళ్లకు 8 గంటల డ్యూటీని పరిమితం చేయాలన్నారు. రాత్రి డ్యూటీలు వారంలో రెండ్రోజులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రన్నింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల వసతి గృహాలకు ప్రోత్సాహం హర్షణీయం

చిట్టినగర్: పాడి పరిశ్రమ అభివృద్ధికై పశువుల వసతి గృహాలు ఏర్పాటుకు రూ.10 లక్షలు చొప్పున ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమ అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి రూ.10 లక్షల వ్యయంతో ఒక పశువుల వసతిగృహం ఏర్పాటును పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సామూహిక నిర్వాహణ ద్వారా పని, వ్యయ భారం తగ్గించుకోవడంతో పాటు ఉత్తమ పశుపోషణ, పశువుల ఆరోగ్యం మెరుగు పరుస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వానికి కృష్ణా మిల్క్ యూనియన్ 1.50 లక్షల పాడి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

వికసిత్ భారత్ లక్ష్యం యువతతోనే సాధ్యం

పట్టాలు అందిస్తున్న ప్రసాద్, పక్కన ఆంజనేయులు, మల్లికార్జునరావు, అమర్ సుధీర్ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే : వికసిత్ భారత్ లక్ష్యాలను నిర్ధేశించి దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని జేఎన్‌టీయూ ఉపకులపతి సీఎస్ ఆర్‌కే ప్రసాద్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి గ్రాడ్యుయేషన్ దినోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక రంగంలో వేగవంతమైన పురోగతులను సమర్థవంతంగా వినియోగించుకునే బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరైనా వ్యాపారవేత్తగా వెలుగులోకి రావాలని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సంకల్పం నెరవేరేందుకు పట్టభద్రులు అడుగులు ముందుకు వేయాలని సూచించారు. రాష్ట్ర ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ వి.ఆంజనేయులు మాట్లాడుతూ పట్టభద్రులు సామాజిక పాత్రపై దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎంటెక్ విభాగంలో ప్రతిభ కనబరచిన సంజుధనుంజయ్, ఎంబీఏలో బూస సాయివెంకటలక్ష్మి, ఎంసీఏలో కొత్తకోట అరుణకు బంగారు పతకాలు అందించి సత్కరించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, చిట్టా అమర్‌సుధీర్, ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాయలసీమలో బలపడుతున్న భాజపా

మాధవ్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే : రాయలసీమ ప్రాంతంలో భాజపా బలపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. రాయదుర్గం మాజీ శాసన సభ్యుడు కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో పలువురు నాయకులు విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భాజపాలో బుధవారం రాత్రి చేరారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి జిల్లాలో చేరికల సంఖ్య పెంచుకుని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఎంపీపీ మున్నారు స్వామి, ఇద్దరు ఎంపీటీసీలు, ఎనిమిది మంది సర్పంచులు, నాయకులు పార్టీలో చేరారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, నాగోతు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా కబ్జా.. భవిష్యత్తులో ఎట్టా?

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం 43వ డివిజన్ చర్చి సెంటర్ వద్ద కొందరు బైపాస్ రహదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. కళ్లెదుటే రోడ్డును ఆక్రమించినా నగరపాలక సంస్థ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా బైపాస్ రహదారికి 120 అడుగులు పైగా భూమిని సేకరించారు. అయితే... కొంత వరకు మాత్రమే రోడ్డును అభివృద్ధి చేశారు మిగిలిన స్థలాన్ని ఖాళీగా వదిలేశారు. దీంతో ఆ స్థలాన్ని కొందరు ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్నారు. మరి కొందరైతే ఏకంగా పక్కా నిర్మాణాలను చేపడుతున్నారు. బైపాస్ రహదారి పొడవునా ఈ విధంగా ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. విద్యాధరపురం సితార సెంటర్ వద్ద నుంచి హెచ్‌బీ కాలనీ బీఎస్ఎన్ఎల్ భవన్ వరకు అనధికారిక నిర్మాణాలు అనేకం ఉన్నాయి. ఈ విధంగా నిర్మాణాలు చేయడం వల్ల భవిష్యత్తులో రహదారి విస్తరణ చేపట్టలేని పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణాలను అడ్డుకోకపోతే తర్వాత వాటిని తొలగించడం కష్ట సాధ్యమవుతుంది.

చర్చి సెంటర్ వద్ద నిర్మించిన షెడ్డు

సర్వే చేయిస్తే మేలు

బైపాస్ రహదారికి ఒక వైపు మాత్రమే అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మించారు. మరో వైపు నిర్మించ లేదు. దీంతో ఆ వైపున అనధికారిక నిర్మాణాలు చేపడుతున్నారు. అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మించక పోవడంతో మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. భవిష్యత్తులో కాలువ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఆ సమయంలో ఈ అనధికారిక నిర్మాణాలు అడ్డుగా మారుతాయి. అయినప్పటికీ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అడ్డుకోకుంటే భవిష్యత్తులో అనధికారిక నిర్మాణాలను తొలగించడం కష్టంగా ఉంటుంది. బైపాస్ రహదారి ఎంత మేర వెడల్పు ఉందనే విషయమై సర్వే చేయించి హద్దులు నిర్ణయించాల్సిన అవసరం ఉంది. ఆ హద్దు దాటి చేపట్టే నిర్మాణాలు అడ్డుకునేందుకు వీలు ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సాయం

మాట్లాడుతున్న సహాయ ఇంజినీరు రాజేష్

భవానీపురం, న్యూస్‌టుడే : సొంత స్థలం ఉండి ఇల్లు లేని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీరు రాజేష్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో భవానీపురంలోని పశ్చిమ శాసన సభ్యుడు సుజనా చౌదరి కార్యాలయంలో సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేస్తాయన్నారు. ఇళ్ల స్థలాలు లేని ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇందుకు భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వైద్యురాలు మౌనిక మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని కోరారు. వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

దివ్యాంగుడికి పండ్లు అందిస్తున్న నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే : జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలోని ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు హాజరై దివ్యాంగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే : దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎంఈవోలు రామరాజు, సోమశేఖర్ అన్నారు. పాతబస్తీ దళవాయి సుబ్బరామయ్య ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకునేందుకు అన్ని రకాల అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. అనంతరం పలు పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

పందులను విచ్చలవిడిగా వదలొద్దు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో యథేచ్ఛగా పందులు తిరగడాన్ని పూర్తిగా నిషేధించినట్లు ప్రజారోగ్య విభాగం అధికారులు గోపాలకృష్ణ నాయక్, బి.సోమశేఖర్‌రెడ్డి అన్నారు. పందుల పెంపకందార్లు, యజమానులతో బుధవారం ప్రధాన కార్యాలయంలో సమావేశమై చర్చించారు. అధికారులు మాట్లాడుతూ పందులను విచ్చలవిడిగా వదలొద్దని తెలిపారు. నగర శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా కేటాయించిన పునరావాస కేంద్రాలకు వీటిని తరలించాలని సూచించారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే సంబంధిత యజమానులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దుర్గమ్మ దర్శనానికి వచ్చి అదృశ్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : దుర్గమ్మ దర్శనానికి వచ్చిన లంక చంద్రరావు(45) కనిపించడం లేదని తూర్పు గోదావరి జిల్లా రంగంపేటకు చెందిన తాతారావు వన్‌టౌన్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. తిరుమలలో స్వామి వారి దర్శనం చేసుకుని గత నెల 29న చంద్రం దుర్గగుడికి వచ్చారు. ఇంకా ఇల్లు చేరక పోవడంతో బంధువులు చుట్టుపక్కల ఆరా తీశారు. ప్రయోజనం లేకపోవడంతో తమకు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ ఉమామహేశ్వరరావు, ఎస్సై శ్రీధర్

విద్యాధరపురం, న్యూస్‌టుడే : నిబంధనలు ఉల్లంఘించి రోడ్డును ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు అన్నారు. పాతబస్తీలో వన్‌ట్రాఫిక్ పోలీసులు బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సైడ్ కాల్వ దాటి వెలుపల సరకులను పెట్టే దుకాణదారులకు జరిమానా విధిస్తామని సీఐ హెచ్చరించారు. ఇది పునరావృతం అయితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలను కూడా పార్కింగ్ పాయింట్లలోనే నిలపాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులన్నింటినీ బాధ్యులైన అధికారులు కచ్చితంగా అమలు చేయాలని చీఫ్ సిటీప్లానర్ సంజయ్‌రత్నకుమార్ ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో ప్రణాళికాధికారులు, సచివాలయ ఉద్యోగులతో ఆయన బుధవారం ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్‌ఆర్ఎస్, బీపీఎస్ పథకాలు విజయవంతంగా అమలయ్యేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక, డిస్‌ప్లే డివైజెస్‌కు సంబంధించిన ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. టీడీఆర్ దస్త్రాలను మరింత వేగంగా పరిష్కరించాలని సూచించారు. నగరంలో పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి తొలగించాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బీపీఎస్, ఎల్‌ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. అధికారులు చంద్రబోస్, మోహన్‌బాబు, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంజయ్ రత్నకుమార్

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సూచనలిస్తున్న అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, భారీ వ్యాపార సంస్థల నిర్వాహకులు, యజమాన్యం పూర్తి అప్రమత్తంగా ఉండడం ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా నిలువరించుకోవాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని పలు షాపింగ్‌మాల్స్, వ్యాపార సంస్థను బుధవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై వ్యాపార సంస్థల ప్రతినిధులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అగ్నిప్రమాదాల నివారణా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని ఏ విధంగా ఉపయోగించాలో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని కోరారు. ఫైర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు, స్మోక్ అలారాన్ని అమర్చుకోవాలని తెలిపారు. సంస్థల ప్రాంగణాల వెంట ఫైర్‌సేఫ్టీ మెజర్స్ అమర్చుకోవాలని అన్నారు. అధికారులు మాల్యాద్రి, కె.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సినిమాలు

★ ఆంధ్ర కింగ్, లవ్ ట్రూడ్ ఆటా, ప్రేమంటే : జీ- 3(రాజ్‌యువరాజ్), శైలజ, మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా త్రీస్టార్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా, పీవీపీ, పీవీఆర్ మాల్స్(బందరు రోడ్డు), ట్రెండ్ సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్‌మాల్(రామవరప్పాడు) ★ స్టూల్ లైఫ్: జయరామ్(గాంధీనగర్), పీవీఆర్ మాల్(బందరు రోడ్డు) ★ రాజు వెడ్స్ రాంబాయి : జీ-3(రాజ్‌యువరాజ్), మీరాజ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), లైలా, పీవీపీ, పీవీఆర్ మాల్స్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్‌ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(రామవరప్పాడు) ★ పాంచ్‌మినార్: మీరాజ్, జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), పీవీపీ, పీవీఆర్ మాల్స్(బందరు రోడ్డు) ★ మస్త్‌షేడ్స్ ఉన్నాయ్ రా..: ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణ కాంప్లెక్స్(గవర్నర్‌పేట), రవీంద్ర సినిమాస్(పాయకాపురం), పీవీపీ, పీవీఆర్ మాల్స్(బందరు రోడ్డు) **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

ప్రకటన

[illegible]

T.V.N.VASUDEVA RAO
Advocate, Gudivadavari Street, Vijayawada-1

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కాలువకు మరమ్మతులు చేయరూ..!



[illegible] **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ఫుట్‌బాల్ విజేత వీఆర్ సిద్ధార్థ

మైలవరం, న్యూస్‌టుడే: [illegible]

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

? మారుతీనగర్‌లోని డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ వీధిలో డోర్ నం: 31-10-23/1 వద్ద గల విద్యుత్తు స్తంభం దీపం కొద్ది రోజులుగా వెలగడం లేదు. - **ఎం.రాధాకృష్ణ**

✔ పరిశీలించి దీపం ఏర్పాటు చేస్తాం. - **ఎం.బాలసుబ్రహ్మణ్యం, ఏఈ, వీఎంసీ**

? సూర్యారావుపేటలోని పీసపాటివారి వీధి, బోయపాటివారి వీధి, తాడేపల్లివారి వీధుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పిల్లలు, పెద్దలు రోడ్ల మీదకు రావాలంటే భయపడుతున్నారు. - **జె.బసవేశ్వరరావు, స్థానికులు**

✔ తగిన చర్యలు తీసుకుంటాం. - **డాక్టర్ సోమశేఖరరెడ్డి, వీఏఎస్, వీఎంసీ** – న్యూస్‌టుడే, సీతారాంపురం

జీవో నంబరు 138 అమలు చేయాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ దివ్యాంగ ఉద్యోగులకు జీవో నంబరు 138 ప్రకారం ప్రత్యేక సెలవులు అమలు చేయాలని దివ్యాంగుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నేత డి.జయరామయ్య డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ.. ప్రభుత్వంలో విలీనమైన తర్వాత దివ్యాంగులకు పదోన్నతుల జీవో అమలు చేయడంలో తమ సంఘం విశేషంగా కృషి చేసిందని గుర్తు చేశారు. దివ్యాంగులకు సంబంధించి అన్ని జీవోలు అమలు చేయాలని, వేతనంతో కూడా సెలవులు ఇవ్వాలని, 2016 చట్ట ప్రకారం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పోలిశెట్టి దామోదరరావు, రాజేష్‌కుమార్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాసటగా పీ4 పథకం

అజిత్‌సింగ్‌నగర్: ఒక కుటుంబం పట్ల ఎమ్మెల్యే తన ఉదారత చాటుకున్నారు. వాంబేకాలనీకి చెందిన ఎం.జనార్దన్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయం స్థానిక తెదేపా నాయకుల ద్వారా తెలియడంతో.. ఆయన స్పందించారు. సొంత నిధులు రూ.60 వేలతో డౌన్ పేమెంట్ కట్టి.. పీ4 పథకం ద్వారా ఎలక్ట్రిక్ ఆటోను జనార్దన్‌కు అందజేశారు. బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఘంటా కృష్ణమోహన్, ఆకుల సూర్యప్రకాష్, భీమన ఆంజనేయులు, శివయ్య, నందు, శ్రీను, బాషా, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుక్కు అపరిమితం.. తనిఖీలు పరిమితం

మధురానగర్, న్యూస్‌టుడే

వాహనచోదకులూ జరభద్రం

మినీ వ్యానుల్లో పరిమితికి మించి లోడ్ చేస్తున్న తుక్కు మూటలు వాహన చోదకులను వణికిస్తున్నాయి. ఏ మలుపులో అదుపు తప్పి పడిపోతుందోనని భయపడుతూ.. వాటి పక్క నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. నిత్యం నగరంలోని ముఖ్య కూడళ్ల మీదుగా పరిమితికి మించిన లోడుతో రాకపోకలు సాగిస్తున్నా అరకొర సంఖ్యలో కేసులు నమోదు చేసి అధికారులు మమ అనిపిస్తున్నారు.

మధురానగర్ నుంచి అధికం

మధురానగర్, దాని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు ఇలా తుక్కు లోడ్ చేసుకుని వెళుతుంటాయి. బి.ఆర్.టి.ఎస్.రోడ్డు.. గుణదల మీదుగా ఆటోనగర్‌కు తరలిస్తున్నారు. మధ్యలో కీలకమైన కూడళ్లను దాటుకుని ఈ వ్యానులు వెళుతుంటాయి. కానీ ఎక్కడా కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. పట్టపగలు మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రాకపోకలు సాగిస్తున్నా.. ఎవరూ పట్టించుకోవటం లేదు. వెరసి తుక్కు మూటల రవాణా యథేచ్ఛగా సాగుతోంది.

రైలు గేటు వద్ద ప్రమాదకర పరిస్థితులు

వాహనం ఢీ కొని విరిగిపోయిన రైలు గేటు

మధురానగర్ పప్పులమిల్లు రైలు గేటు వద్ద అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ రైలు విద్యుత్తు తీగలకు అత్యంత సమీపానికి తుక్కు మూటలు తాకేలా ఉంటున్నాయి. గేటు దాటిన తర్వాత అప్రోచ్‌రోడ్డు ఎత్తుగా ఉంటుంది. ఇక్కడ ఓవర్‌లోడ్‌తో ఉన్న వాహనం వెళ్లేటపుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. వెనుక టైర్ల మీదకు లేచిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గత నెల 7వ తేదీన వాహనంపై పరిమితికి మించి వేసిన తుక్కు మూటలు తగిలి రైల్వేగేటు విరిగిపోయింది. అది రోడ్డు మీద పడిపోయింది. కానీ అదే 25వేల ఓల్టుల సామర్థ్యం ఉన్న రైల్వే విద్యుత్తు లైన్లకు తాకితే పెను ప్రమాదం సంభవిస్తుంది. వాహనం బోల్తా కొట్టే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు. ఒక వేళ ట్రాక్‌పై వాహనం బోల్తాకొడితే రైళ్ల రాకపోకలు నిలిచిపోతాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అపరిమితమైన ఎత్తులో తుక్కు మూటలను తీసుకువెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

లెక్కలివి... మధురానగర్‌లో

తుక్కు దుకాణాలు	12
పరిమితికి మించి సరకు తరలించే వాహనాలు	40
వ్యర్థాల బరువు	20 టన్నులు

క్రైస్తవులకు అండగా ఉంటా

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : క్రైస్తవులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ నెల 13న అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌లో నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలకు హాజరవ్వాలని కోరుతూ నిర్వాహకుడు వేల్పుల రాజేష్ బుధవారం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించారు. నగరం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున క్రైస్తవులు తరలివస్తారని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు యువత మధ్య నియోజకవర్గం అధ్యక్షుడు [illegible] షేక్ గౌస్ బాషా, నవీన్, చక్రవర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో గ్రీవెన్స్ డే

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఏపీ సీఆర్డీఏ ఎస్టేట్స్ వింగ్ ఆధ్వర్యంలో పాయకాపురం టౌన్‌షిప్‌నకు(రాజీవ్ గాంధీ నగర్) సంబంధించి గ్రీవెన్స్ డే ఈ నెల 6, 7 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విజయవాడ బెంజి సెంటర్‌లోని పాత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జాయింట్ డైరెక్టర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టౌన్‌షిప్‌నకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాల పరిష్కారం, ప్రస్తుతం జరుగుతున్న ధ్రువీకరణ, సెటిల్‌మెంట్ ప్రక్రియలో పేర్లు చేర్పించడంపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్జీలను వ్యక్తిగతంగా వచ్చి అందజేయాలని కోరారు. కేటాయింపు లేఖ, ఆర్డర్, చెల్లింపుల రసీదులు, చలాన్లు, రిజిస్టర్ సేల్ డీడ్ ప్రతులు, ఆధార్, ఓటర్ ఐడీ తమ వెంట తీసుకురావాలని తెలిపారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, భారీ వ్యాపార సంస్థల నిర్వాహకులు అగ్నిప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు సూచించారు. బందరు రోడ్డులోని పలు షాపింగ్‌మాల్స్, వ్యాపార సంస్థలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నివారణా పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని ఏ విధంగా ఉపయోగించాలో సిబ్బందికి శిక్షణ ఇప్పించాలని కోరారు. ఫైర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు, స్మోక్ అలారాన్ని అమర్చుకోవాలని తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

పాయకాపురం, న్యూస్‌టుడే : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం కండ్రికలోని తెదేపా కార్యాలయం వద్ద 100మంది వికలాంగులకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దివ్యాంగులకు అండగా ఉన్నానని, వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొచ్చానని చెప్పారు. ప్రభుత్వం వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పలగాని శివ, కాకొల్లు రవికుమార్, శంకర్‌రెడ్డి, దేవతోటి నాగరాజు, షేక్ బాబూ, కొమ్మరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సరకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, నాయకులు

❖ రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో నారీశక్తి విభాగం మహిళలు చిన్నారులకు చేయూతనిచ్చారు. ఎల్బీఎస్ నగర్‌లోని ప్రభుత్వ వికలాంగుల వసతి కేంద్రంలోని 35మంది విద్యార్థులు పడుకునేందుకు అవసరమైన పరుపులు, దిండెలను బుధవారం అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఏపుగంటి లక్ష్మి, అపర్ణ, దాసరి సుజాత, గడి ఝాన్సీ, వార్డెన్ నాగస్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ చట్టం అమలుకు డిమాండ్

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని న్యాయవాదులు లక్ష్మీశెట్టి కృష్ణప్రసాద్, కె.ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బుధవారం ధర్నా చౌక్‌లో 50గంటల నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డోన్ నుంచి పాదయాత్రగా విజయవాడకు వచ్చి, మంత్రి లోకేష్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. రక్షణ చట్టాన్ని మూడు నెలల్లో అమలు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఏపీ ప్రభుత్వం కూడా వెంటనే స్పందించాలని కోరారు. బార్ అసోసియేషన్ సభ్యుడు శివరామ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో.. న్యాయవాదులు కె.నరసింహారావు, గుంటూరు సదానందబాబు, పి.పరమేశ్వరయ్య, డి.ఎల్.ఎన్.శాస్త్రి, రామాయణం అజయ్‌కుమార్, ఎం.శ్రావణ్‌కుమార్, కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షలో న్యాయవాదులు

స్వచ్ఛంద సంస్థల సేవలు స్ఫూర్తిదాయకం

అరండల్‌పేట (సీతారాంపురం), న్యూస్‌టుడే : స్వచ్ఛంద సంస్థల సేవలు స్ఫూర్తిదాయకం అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కొనియాడారు. అరండల్‌పేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 36వ ఉచిత కృత్రిమ కాళ్లు, కాలిపర్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఫౌండేషన్ వారు కృత్రిమ అవయవాలు అందించడం ద్వారా ప్రతిభావంతులు సాధారణ జీవితాన్ని కొనసాగిస్తారని వివరించారు. ఇది శారీరక సహాయం మాత్రమే కాదని.. మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ కృషికి స్వచ్ఛంద సంస్థల చేయూత తోడైనప్పుడు ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయన్నారు. విభిన్న ప్రతిభావంతులు సమాజంలో భాగమేనని, వారికి అవసరమైన తోడ్పాటు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ విజయవాడ ఛైర్మన్ చిగురుపాటి విమల, రాచకొండ రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ టి.డి.జనార్దన్, ఏపీ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గా రత్నప్రదీప్ పాల్గొని వంద మంది విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు అందజేశారు.

లబ్ధిపొందిన విభిన్న ప్రతిభావంతులు

ఫుట్‌బాల్ విజేత వీఆర్ సిద్ధార్థ

మైలవరం, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ పరిధిలోని అంతర కళాశాలల సెంట్రల్‌జోన్ ఫుట్‌బాల్ పోటీలు స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బుధవారం తుది పోటీలు నిర్వహించగా, కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కళాశాల గౌరవ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు బహుమతులు అందజేశారు.

పశ్చిమ తహసీల్దార్‌కు ఉద్యోగోన్నతి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పలువురు తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగోన్నతులు లభించాయి. విజయవాడ పశ్చిమ (భవానీపురం) తహసీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషాను అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం యూనిట్-1 ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ)గా నియమించారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), తణుకు వారి కోర్టులో

H.M.O.P. No. 28/2022

Between:
పిటీషనరు: పసుపులేటి వీర వెంకట సుబ్బారావు
రెస్పాండెంట్: పసుపులేటి పద్మావతి

పిటీషనరు తరఫున చేసిన ప్రకటన

రెస్పాండెంట్: పసుపులేటి పద్మావతి, W/o. వీరవెంకట సుబ్బారావు, స్త్రీ, గృహిణి, 41 సం॥లు, D/o. యర్రంశెట్టి శేషగిరిరావు, 1వ అంతస్తు, NCC బిల్డింగు, పప్పుల మిల్లు రోడ్డు, మధురానగర్, విజయవాడ.

పై నెంబరు OP గ్రంథములో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపించినసూ మీకు అమలు జరుగనందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా. ది. 8-12-2025న ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు OP గ్రంథములో మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లు కాని యెడల శ్రీ కోర్టు వారు మీపై పరోక్షమున తీర్మానించుదురని తెలియజేయడమైనది.

Sd/- **VENNAPU SUDHAKARA RAO**
KAKOLLU VIJAYA, Advocates
Tanuku, Cell: 98661 07904

26న విశాఖలో 'రంగా నాడు'

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఆశా కిరణ్, శంతన్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న విశాఖలో 'రంగా నాడు' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రాధా రంగా రాయల్ అసోసియేషన్ పేర్కొంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ నోవోటెల్ హోటల్‌లో 'రంగా నాడు' గోడపత్రికను వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రాధా రంగా మిత్ర మండలి సభ్యులను చూస్తే ఒక కుటుంబాన్ని చూసినట్లుగా ఉంటుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా డిసెంబరు 26న విశాఖలో రంగా నాడు పేరుతో భారీ సభ పెడుతున్నాం.. ఇది కేవలం రంగా అభిమానుల కోసం నిర్వహించే సభ.. అన్ని పార్టీల్లో ఉన్న ఆయన అభిమానులంతా కలసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. 'చేయి చేయి కలుపు.. చేజారదు గెలుపు' అని నాన్న చెప్పేవారని గుర్తు చేశారు. నేను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు. రాధా రంగా మిత్ర మండలి తరఫున పనిచేయడానికి వచ్చానని, ఏ పార్టీతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. నా రాజకీయ నిర్ణయం తర్వాత ప్రకటిస్తా.. ప్రస్తుతం ప్రజలకు నా వంతుగా సేవ చేస్తా. అన్న వంగవీటి రాధాకృష్ణతో ఎటువంటి విభేదాలు లేవు. అనవసరంగా గాసిప్స్ ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. విశాఖలో సభకు అన్నను ఆహ్వానించాం. వచ్చే మూడేళ్లు నా పని తీరు, సేవా కార్యక్రమాలు అందరూ చూస్తారు.. అని ఆమె పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం సూర్యారావుపేట చెరుకుపల్లి వారి వీధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సెంట్రల్ నియోజకవర్గాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పార్కుల అభివృద్ధితో పాటు అన్ని రకాల సౌకర్యాలను ప్రజల ముంగిట్లోకి తెస్తున్నామని వివరించారు. స్థానిక కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో 23వ డివిజన్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. శ్రీధర్, సాయి, శ్రీనివాస్, డాక్టర్ పాలడుగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో విప్ ఉమా, బాలస్వామి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పండ్ల మార్కెట్‌లో అపరిశుభ్రత

నగరంలోని కేదారేశ్వపేట పండ్ల మార్కెట్‌లోని సచివాలయం ముందు చెత్త పేరుకుపోయింది. తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. సమీపంలో ఇళ్లు, వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉన్నాయి. నివాసితులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎప్పటికప్పుడు చెత్త తొలగించకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. భరించలేని దుర్వాసనతో సచివాలయంలోకి రాకపోకలు సాగించే వారు.. అసౌకర్యానికి గురవుతున్నారు. ముక్కుమూసుకొని వెళ్లాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కేదారేశ్వరపేట

సచివాలయం ముందు పేరుకుపోయిన చెత్త

రాయలసీమలో బలపడుతున్న భాజపా

భవానీపురం: రాయలసీమ ప్రాంతంలో భాజపా బలపడుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. రాయదుర్గం మాజీ శాసనసభ్యుడు కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో పలువురు నాయకులు విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భాజపాలో బుధవారం రాత్రి చేరారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి జిల్లాలో చేరికల సంఖ్య పెంచుకుని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు. ఎంపీపీ మున్నారు స్వామి, ఇద్దరు ఎంపీటీసీలు, ఎనిమిది మంది సర్పంచులు, నాయకులు పార్టీలో చేరారు.

మాధవ్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

విశ్రాంత ఉద్యోగిని అదృశ్యం

పాయకాపురం, న్యూస్‌టుడే : విశ్రాంత వీఎంసీ ఉద్యోగిని అదృశ్యం అయిన ఘటనపై బుధవారం నున్న పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. కొండవీటి వెంకట్రావు, నాంచారమ్మ (60) దంపతులు సుందరయ్య నగర్ రెడ్డిగారి మార్కెట్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. కొన్నాళ్లుగా నాంచారమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం రాత్రి బడ్డీకొట్టుకు వెళ్లి వస్తానని చెప్పి.. బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కంగారుపడిన వెంకట్రావు, అతని కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికారు. ఆచూకీ లభ్యం కాకపోవడంతో నున్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాంచారమ్మ (పాత చిత్రం)

భార్య బంధువులు దాడి చేశారని ఫిర్యాదు

పాయకాపురం, న్యూస్‌టుడే : తన భార్యకోసం అత్తంటికి వెళ్లగా.. ఆమె బంధువులు తనను దూషించి, గాయపరిచారని భర్త ఇచ్చిన ఫిర్యాదుపై నున్న పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పాయకాపురం రాధానగర్‌కు చెందిన షేక్ సుభానీకి రాజీవ్‌నగర్‌కు చెందిన వహీదాకు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. భర్త బిల్డింగ్ పనులు చేస్తుంటారు. వీరికి మూడు సంవత్సరాల కుమార్తె ఉంది. భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో.. తరచూ గొడవ పడుతున్నారు. గత నెల 17వ తేదీన భార్య రాజీవ్‌నగర్‌లోని పుట్టింటికి వెళ్లింది. అక్కడికి వెళ్లి భార్యను బతిమాలుతుండగా.. ఆమె తరఫు బంధువులు సుభానీపై దాడి చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి ఫిర్యాదు మేరకు నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపుల భర్తపై కేసు

పాయకాపురం, న్యూస్‌టుడే : భర్త మద్యానికి బానిసై.. ప్రతి రోజు తనపై దాడి చేసి మానసికంగా వేధిస్తూ, శారీరకంగా గాయపరుస్తున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు... పాతపాడుకు చెందిన సతీష్, రిబ్కాలు భార్యాభర్తలు. వీరికి ఏడు సంవత్సరాల క్రితం పెళ్లయింది. వీరికి ముగ్గురు సంతానం. భర్త తాపీ పని చేస్తుంటాడు. కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. భార్యను కొడుతూ దూషిస్తున్నాడు. ఇలా ఎందుకు చేస్తున్నావని భర్తను నిలదీయగా.. మంగళవారం తనపై దాడి చేసి గాయపరిచాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హామీల అమలుకు చర్యలు తీసుకోండి

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : గత 18ఏళ్లపాటు ప్రభుత్వ అర్బన్ 'ఇ' మీసేవా కేంద్రాల్లో విధులు నిర్వహించి.. గత వైకాపా హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన 605 మందికి ఉద్యోగాలు ఇవ్వాలని ఏపీ ఇ(మీ)సేవ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. సంఘం ఆధ్వర్యంలో బాలోత్సవ భవన్‌లో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరావు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నాగేశ్వరరావులు మాట్లాడారు. ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన తిరుపతి నుంచి అమరావతి సచివాలయం వరకు పునర్జీవన సైకిల్ యాత్ర, 16, 17, 18, 19 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న 2003సంవత్సరంలో ప్రజలకు అన్ని రకాల సర్వీసులకు ఒకే చోట అందించాలన్న ఉద్దేశంతో మీసేవ వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం 2019లో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ.. ప్రభుత్వ అర్బన్ ఇ-సేవా కేంద్రాలను మూసివేసిందని విమర్శించారు. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రం ఇవ్వగా.. ఆయన స్పందించి.. న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేకూర్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాబూరావు, పి.గౌరీశ్వరరావు, ఎం.రమేష్, రాజ్‌కుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక విడుదల చేస్తున్న నాగేశ్వరరావు తదితరులు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల అంతర్గత బదిలీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌ఛార్జులు, హెల్త్ అసిస్టెంట్లు, మేస్త్రీలను మూకుమ్మడిగా అంతర్గత బదిలీ చేస్తూ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఖాళీలు ఉన్నప్పటికీ ప్రస్తుతం 64 మందిని అంతర్గతంగా బదిలీ చేశారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను ఇకపై మరింత మెరుగుపర్చేందుకు వీలుగానే వారందరినీ అంతర్గతంగా బదిలీ చేసినట్లు కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

భవిత కేంద్రాలతో చిన్నారులకు భరోసా

గాంధీనగర్, న్యూస్‌టుడే : భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ మండల విద్యాశాఖాధికారి ఆర్.విజయ రామారావు కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో బుధవారం సీతన్నపేట ఎస్పీఆర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వారంలో ఒక రోజు ఫిజియోథెరపి శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కేంద్రాలకు హాజరయ్యే పిల్లలకు అలవెన్సులు ఇస్తామని తెలిపారు. ప్రత్యేక అవసరాల చిన్నారులకు సహాయం అందించడంలో తమ వంతు సాయం అందిస్తామని వేద ఛారిటబుల్ సేవా ట్రస్టు డైరెక్టర్ యడ్లపాటి శేషసాయి తెలిపారు. అనంతరం విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లు, మంచినీటి బాటిళ్లు, స్టీల్ ప్లేట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.అమృతమేరీ, కె.దివ్యసాయి, కె.వెంకటసుధ, జె.కుమార్‌మధు, శిరీషారాణి తదితరులు పాల్గొన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు. పక్కన విజయ రామారావు

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ VIIవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

EP No. 9/2024 in O.S. No.: 89/2022

Between:-
Musiboina Siva Parvathi ... DHR
and
Popuri Vijaya Lakshmi, W/o. Shaik Basha, R/o. D.No. 18-8-4, 5th lane, Kedareswarapet, Vijayawada-520 003. ...JDR

వేలం ప్రకటన

కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కేదారేశ్వరపేటలో JDR తాలూకు జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 23-12-2025 ఉదయం 10.30 గంటల నుండి బహిరంగ వేలం పై కోర్టు వారి ఎదుట జరుపబడును. కావున ఆసక్తి గల పాటదారులు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. కావున యావన్మందికీ ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: Item No.1: RCC building in an extent of 58.53 Sq. Yards equivalent to 48.93 Sq. Meters bearing door No. 18-8-4, Municipal Ward No. 16, Revenue Ward No. 8, Block No. 3, NTS No. 17/C, Asst. No. 17280/17279F, New Asst. No. 122615, Situated in 5th lane, Kedareswarapeta, Vijayawada, Vijayawada Municipal Corporation, Krishna District, Vijayawada Sub-Registry and being **bounded by: East:** Property of Kalidindi Bangara Raju, **South:** Property of Mandadi Durgamma, **West:** Property of Popuri Christhu Aachary, **North:** Joint Passage.

Item No.2: An extent of 12.88 Sq. Yards or equivalent to 10.76 Sq. Meters of joint passage out of the total extent of 25.77 Sq. Yards of joint passage in door No. 18-8-4, Municipal Ward No. 16, Revenue Ward No. 8, Block No. 3, NTS No. 17/C, Asst No. 17280/17279F, New Asst. No. 122615, Situated in 5th lane, Kedareswarapeta, Vijayawada, Vijayawada Municipal Corporation, Krishna District, Vijayawada Sub-Registry and being **Bounded by: East:** Property of Kalidindi Bangara Raju, **South:** Property Vide part of item No. 1 and others, **West:** Municipal Road, **North:** Property of G.Guruvulu.

పైన తెలిపిన మొత్తం విస్తీర్ణం గజాలు 71.41 లేదా 59.70 చదరపు మీటర్లు మరియు అందలి గల RCC బిల్డింగ్.

డి.హెచ్.ఆర్. విలువ : Rs. 40,00,000/-
అపెట విలువ : Rs. 50,00,000/-
వేలం తేదీ: 23-12-2025

Note: [illegible]

గోలి నరసింహారావు, గోలి రమాదేవి
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాదులు, 32-13/1-3, Anjaiah Street, Near Sivalayam, Mogharajpuram, Vijayawada-520 010.
Ph: 98482 20034, 97008 46688.
Vijayawada, Dt: 03-12-2025.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, తూర్పుగోదావరి జిల్లా [illegible]

Vijayawada,
Dt.03-12-2025.

6న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

విశాఖ సాగర తీరాన 5 దశాబ్దాల క్రితం పురుడుపోసుకున్న తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు విశాఖ నగరం వేదిక కాబోతోంది. ఈనెల 6న అక్కయ్యపాలెంలోని విశాఖ పోర్ట్ అథారిటీ డైమండ్ జూబ్లీ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, స్కిట్స్, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్‌ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు సునీత, వందేమాతరం శ్రీనివాస్, రమ్య బెహరా, మోహన భోగరాజు, శ్రీకృష్ణ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్లు పండు, పల్సర్ బైక్ ఝాన్సీ, మురళీ బాబాయ్‌లు డాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. -ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

రేపు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 5న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు అక్కయ్యపాలెంలోని పోర్ట్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

పెరగనున్న చలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: రాబోయే ఐదు రోజులు జిల్లాలో చలి పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ పరిశోధనా కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఏడీఆర్ డాక్టర్ సీహెచ్. ముకుందరావు మాట్లాడుతూ రాత్రి ఉష్ణోగ్రతలు 21.5 సెల్సియస్ డిగ్రీల నుంచి 19.1 డిగ్రీలకు తగ్గిపోతుందన్నారు.

ఆటకు ఆయుధం

పాఠశాలలకు క్రీడా పరికరాలు

పాయకరావుపేట, నర్సీపట్నం న్యూస్‌టుడే: క్రీడలకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. అటు చదువుతోపాటు ఆటలూ ప్రోత్సహించాలనే లక్ష్యంతో పాఠశాలలకు క్రీడా పరికరాలను సరఫరా చేసింది. ఇప్పటికే ఉపాధ్యాయులకు సైతం క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

» క్రీడా కిట్లలో ఫుట్‌బాల్, వాలీబాల్, చదరంగం, క్యారమ్స్, హాకీ, బేస్‌బాల్, జావెలిన్ పరికరాలు ఉన్నాయి. హైజంప్ పోల్స్, వాలీబాల్, బేస్‌బాల్ కోర్టుల పోల్స్ సరఫరా చేశారు. కావాల్సిన వారికి యోగా మ్యాట్‌లు చేర్చారు.

▸▸ జిల్లాలో 1436 ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు 1,00,915 మంది ఉన్నారు. ఒక్కో పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ. 17 వేలు, రూ. 30 వేల విలువైన కిట్లు అందుతున్నాయి.

▸▸ **ఎవరికి ఏం కావాలో:** పరికరాలు అందించడానికి ముందే ఆయా పాఠశాలల నుంచి నివేదికలు తీసుకున్నారు. పాఠశాలకు కేటాయించిన నిధుల ఆధారంగా ఏ పరికరాలు అవసరమనే దానిపై వచ్చిన అంచనాలతో సుమారు 67 రకాల పరికరాలు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం కొన్ని క్లస్టర్లకే ఇవి వచ్చాయని, త్వరలో అన్నింటికీ పంపిణీ అవుతాయని సమగ్రశిక్ష ఏఎంఓ కెజియా తెలిపారు.

ఆటలకు మరింత చేయూత

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్నప్పటికీ విద్యార్థులను ఇప్పటివరకు ఆట వస్తువుల కొరత వేధిస్తోంది. దీంతో క్రీడల్లో వెనుకబడిపోతున్నారు. తాజాగా చేరిన పరికరాలతో విద్యార్థులకు నూతనోత్సాహం రానుంది. ప్రతిభకు సానబట్టి మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేయవచ్చు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు మాట్లాడుతూ ఇప్పటికే అన్ని పాఠశాలలకు క్రీడా పరికరాలు, ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ అందుబాటులోకి తెచ్చామన్నారు.

బండి తీయాలంటే భయం!

పట్టణాల్లో హడలెత్తిస్తున్న ట్రాఫిక్

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

జిల్లాలో వాహనదారులకు ట్రాఫిక్ ఇక్కట్లు తప్పడం లేదు. అనకాపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల పరిధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ వాహనదారులను హడలెత్తిస్తోంది. ముఖ్యమైన కూడళ్లలోనూ ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతోంది. జిల్లా పోలీసు యంత్రాంగం ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదు. సాయంత్రమైతే కొందరు రోడ్డు మధ్యలో బళ్లు పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో.. సమస్య మరింత జటిలమవుతోంది.

నర్సీపట్నం శ్రీకన్య కూడలి సమీపంలో ట్రాఫిక్

వాహనాలు నిలిపేందుకు ఇక్కట్లు..

అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఎక్కడికక్కడ వ్యాపార సముదాయాలు వెలుస్తున్నాయి. కానీ.. పట్టణాల్లో ఏ ఒక్క షాపింగ్ మాల్ దగ్గర కూడా పార్కింగ్ సదుపాయాలు లేవు. రోజూ సాయంత్రం వేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా.. అటు మున్సిపాలిటీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదు. పట్టణంలో ఎక్కడా పార్కింగ్ చేసేందుకు కూడా స్థలం లేదు. ఫలితంగా రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది.

» అనకాపల్లి పట్టణంలోని రింగ్ రోడ్డు, గాంధీబొమ్మ సెంటర్లు నిత్యం రద్దీగా ఉంటాయి. వారాంతాల్లో అయితే చెప్పనక్కర్లేదు. దీంతోపాటు ఈ కూడలి మధ్యలోనే ఆర్టీసీ బస్సులు, ఆటోవాలాలు నిలుపుతున్నారు. ఫలితంగా ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటోంది. కనీసం వారాంతాల్లోనూ ట్రాఫిక్ సిబ్బంది ఉండకపోవడంతో ఈ కూడలి దాటలానికి 20 నిమిషాలకు పైగా పడుతోంది.

» ఎలమంచిలి పట్టణంలో పార్కింగ్ స్థలాలు లేవు. దుకాణాల ముందే వాహనాలు నిలుపుతున్నారు. దిమిలి రోడ్డులో వాహనాలు ఇరువైపులా నిలుపుతుండటంతో.. అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి మీదుగా నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా.. ఒక ట్రాఫిక్ పోలీసుతో నెట్టుకొస్తున్నారు.

» నర్సీపట్నం శ్రీకన్య కూడలి, అబీద్ కూడలి, ఐదురోడ్ల కూడలిలో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. అబీద్ కూడలి - కృష్ణదేవిపేట వెళ్లే దారి ఇరుగ్గా ఉండటంతో ఇరువైపులా వాహనాల రాకపోకలకు వీలవడం లేదు. నర్సీపట్నం ప్రధాన రహదారిలో చిన్నచిన్న ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఐదురోడ్ల కూడలిలో సిగ్నల్ పెట్టాలని ఎప్పటి నుంచో ప్రతిపాదనలు ఉన్నా.. కార్యరూపం దాల్చలేదు. ఈ కూడలిలో కనీసం ముగ్గురు ట్రాఫిక్ సిబ్బంది అవసరమవుతారు.. ఒక్కరితో సరిపెట్టారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తాం: జిల్లాలో ట్రాఫిక్ అధికంగా ఉన్న కూడళ్లను గుర్తిస్తున్నాం. ప్రధాన కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో బారికేడ్లు, ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఇటీవల ఆధునిక సీసీ కెమెరాలు కూడా ప్రధాన కూడళ్లలో పెట్టాం. వాటితో కూడా ట్రాఫిక్ సమస్యను గుర్తించి సమీపంలోని సిబ్బందిని పంపించి సరిచేస్తాం. – **తుహిన్ సిన్హా, ఎస్పీ, అనకాపల్లి**

నిబంధనలకు పరదా!

ఎలమంచిలి బార్‌లో అధికారుల లీలలెన్నో

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, ఎలమంచిలి

ఎలమంచిలి పట్టణంలో ఏర్పాటు చేసిన రెండో బార్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. జిల్లా అధికారులే తెరవెనుక ఉండి మద్యం దుకాణాల యజమానుల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేసి ఇక్కడ బార్ పెట్టించారని ఇప్పటికే వివాదం రేగింది. ఈ బార్ ఏర్పాటే కాదు.. నిర్వహిస్తున్న తీరూ వివాదాస్పదంగా ఉంది. నిబంధనలకు నీళ్లొదిలేసి.. చుట్టూ పరదాలు కట్టి, పక్కనే ఉన్న ఓ చిన్న రేకుల షెడ్‌లో నడిపిస్తున్నారు. రాంబిల్లి మండలం నారాయపురంలో దీనిని తాత్కాలిక లైసెన్స్‌తో సెప్టెంబర్ 27న బార్ పెట్టారు. నవంబరు 8న అక్కడ మూసివేసి నాలుగు రోజుల తరువాత ఎలమంచిలి పాత పెంకులమిల్లు ప్రాంతానికి మార్చారు. అప్పటి నుంచి ఇక్కడ చిన్న షెడ్డులో నడుపుతున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. బార్ నిర్వహణకు 150 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పక్కా భవనం ఉండాలి. ఇక్కడ మరుగుదొడ్లు, కూర్చోవడానికి కుర్చీలు బల్లలు ఏర్పాటు చేయాలి. సీసీ కెమెరాలు ఉండాలి. కానీ.. ఇక్కడ ఇవేవీ పాటించడం లేదు. కేవలం చిన్న షెడ్ తప్పితే.. ఎటువంటి వసతులూ లేవు. ఖాళీ ప్రదేశంలో పరదా కట్టి దాన్నే బారుగా చూపిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే చందాన ఇక్కడ పరిస్థితులు ఉన్నాయి. ఆరుబయట తాగుతున్నారని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అయినా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎక్సైజ్ ఇన్‌ఛార్జి సీఐ రాజారావును వివరణ కోరగా తాత్కాలిక లైసెన్స్‌తో ఇక్కడ బార్ పెట్టారన్నారు. దీనికి నిబంధనలు వర్తించవన్నారు.

షెడ్ పక్కనే ఖాళీస్థలంలో పరదా కట్టి బార్‌గా చూపిస్తున్నారిలా..

ఈ బార్ ఏర్పాటుకు తమ నుంచి డబ్బులు వసూలు చేశారంటూ వ్యాపారులు ఉన్నతాధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. దీనిపై 'బెదిసికొట్టిన బార్ వసూళ్లు' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం కథనం ప్రచురితమైంది. దీనికి ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్, సీఐ జ్ఞానేశ్వరిని విజయవాడ కమిషనర్ కార్యాలయానికి రమ్మని ఆదేశించారు. ఈ వ్యవహారంపై అక్కడ విచారణ చేయనున్నట్లు సమాచారం.

లారీపై రైలింజన్

పాయకరావుపేట - అనకాపల్లి 16వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం ఓ భారీ లారీపై రైలింజన్ తరలించారు. హైవేపై కోల్‌కతాకు తరలిస్తున్న ఈ వాహనాన్ని చూసేందుకు పలువురు ఆసక్తి కనబరిచారు.
- పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే

సచివాలయాల్లో కౌశలం పరీక్షలు

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో కంప్యూటర్ ఆధారిత కౌశలం పరీక్షలు జరుగుతున్నాయి. ప్రభుత్వం కౌశలం సర్వే నిర్వహించి వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల పేర్లు ముందుగా నమోదు చేసింది. వీరందరికి ఈనెల 6 వరకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం సచివాలయాలకు వెబ్‌కెమెరాలు, ఇతర పరికరాలు అందించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ముందుగా ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి నాలుగు గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సచివాలయాల ఉద్యోగులు నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. సర్వర్ సమస్యతో బుధవారం చాలాచోట్ల అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు.

అనకాపల్లి సచివాలయం-2లో పరీక్షకు హాజరైన అభ్యర్థిని

నర్సీపట్నానికి నాలుగులైన్ల రోడ్డు

నర్సీపట్నం గ్రామీణం, మాకవరపాలెం, న్యూస్‌టుడే

నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని పెదబొడ్డేపల్లి కూడలి నుంచి మాకవరపాలెం మీదుగా కశింకోట మండలం తాళ్లపాలెం వరకు 32 కి.మీ. రోడ్డును జాతీయ రహదారిగా మార్పు చేసి నాలుగు వరసలుగా అభివృద్ధి చేయనున్నారు. దిల్లీకి చెందిన ప్రైవేట్ కన్సల్టెన్సీ బృందం, రోడ్లు భవనాల శాఖ అధికారులు ఇటీవల ఈ రోడ్డును పరిశీలించి వెళ్లారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నారు.

★ ప్రస్తుతం 7 మీటర్ల వెడల్పు ఉన్న ఈ రోడ్డును 14 మీటర్లకు విస్తరించనున్నారు. 21 చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉంటుంది. కొండల అగ్రహారం, తాళ్లపాలెం సంత సమీపంలో వంతెనలను విస్తరిస్తారు.

మాకవరపాలెం వద్ద ఇరుగ్గా ఉన్న రహదారి

మాకవరపాలెం మండలం యరకన్నపాలెం నుంచి ఎలమంచిలి మండలాన్ని కలుపుతూ రెండు కొండల మధ్య నుంచి రోడ్డు నిర్మాణానికి కొద్దిరోజుల కిందట చర్యలు మొదలయ్యాయి. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూముల్లో తొలుత పనులు పూర్తి చేసి అనంతరం విస్తరణకు అవసరమైన అటవీ భూమిని సేకరించనున్నారు. ఎలమంచిలి రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

★ మాకవరపాలెం మండలం పారిశ్రామికంగా విస్తరిస్తోంది. రాచపల్లిలో ఇప్పటికే అల్యూమినియం కర్మాగారం నడుస్తోంది. కాఫీ పరిశ్రమ ఏర్పాటుకు జీసీసీ ఇటీవల భూములు తీసుకుంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు వందల ఎకరాలను సిద్ధం చేస్తున్నారు. ఎంఎస్ఎంఈ పార్కుకు ఇటీవల సభాపతి అయ్యన్న శంకుస్థాపన చేశారు.

భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రోడ్డు విస్తరణ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అల్యూమినియం కర్మాగారం నుంచి తాళ్లపాలెం వరకు రహదారి మరమ్మతుకు కొద్దిరోజుల కిందట పరిశ్రమ యాజమాన్యం రూ.25 లక్షలు కేటాయించింది. కలెక్టర్ నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభంకానున్నాయి.

సాగుబడి

పాయకరావుపేట, న్యూస్‌టుడే

కాలం మారుతున్న కొద్దీ యువత దృక్పథంలో మార్పు వస్తోంది. సాఫ్ట్‌వేర్ రంగం ఆకర్షణ ఉన్నా పొలం పాఠాలపై ఆసక్తితో గ్రామీణబాట పడుతున్నారు. సాగు'బడి'లో కొత్త పాఠాలు వల్లె వేస్తున్నారు. పాయకరావుపేట స్నేసెస్ డిగ్రీ కళాశాల బీఎస్సీ (ఆనర్స్) విద్యార్థులు ఒక పూట కళాశాలలో విద్యనభ్యసిస్తూ మరో పూట పంటల్లో మెలకువలపై పట్టు సాధిస్తున్నారు. స్వయంగా పంటలను పండిస్తూ ప్రయోగాలు చేస్తున్నారు.

ఆనప పాదులు సరి చేస్తూ...

★ పాఠ్యాంశాల్లో భాగంగా శ్రీరాంపురం, పీఎల్ పురం తదితర గ్రామాల్లోని సేంద్రియ విధానంలో పండిస్తున్న పంటల సాగుపై నైపుణ్యం సాధిస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో భాగంగా ప్రకృతి వ్యవసాయం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించటం తదితర అంశాలను నేర్చుకుంటున్నారు. ఉల్లి, కూరగాయలు, ఆకుకూరలు, పాదు జాతుల పెంపకంపై అవగాహన పెంచుకుంటున్నారు. పాదు జాతి విత్తనాన్ని నేరుగా భూమిలో నాటకుండా ముందు చిన్న సంచిలో పెంచి ఆ తర్వాత దీన్ని పొలంలో నాటుతున్నారు. అంత పంటలతో ఆదాయం, వ్యవసాయ ఉప ఉత్పతులతో అదనపు ఆదాయం పొందే విధానాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దీనిలో ఎక్కువగా అమ్మాయిలే ఉండటం విశేషం. పర్యావరణానికి హాని కలిగించని వాటితో పంటల దిగుబడి సాధించడంపైనా దృష్టి సారిస్తున్నారు.

వ్యవసాయంపై మక్కువతో...

అందరూ వెళ్లే దారికి భిన్నంగా ఉండాలన్నదే మా ఆశయం. దీనికోసమే బీఎస్సీ ఆనర్స్‌లో చేరాం. వ్యవసాయమంటే చిన్నప్పట్నించి ఎంతో మక్కువ. కొత్త విధానాలపై సమగ్రంగా నేర్చుకునే అవకాశం దక్కింది. సేంద్రియ విధానాలతో చక్కటి ఫలితాలు ఎలా సాధించవచ్చునేది అవగాహన వచ్చింది. – ఎస్.ఎన్.వి.ఇందు, కె.షైనీ జాస్మిన్

నేలకు తగిన పంట వేస్తేనే...

నేలకు తగిన పంట వేస్తేనే మంచి దిగుబడి సాధించవచ్చునే విషయం తెల్సింది. రైతులతో మాట్లాడటం వల్ల ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన జాగ్రత్తలపైనా పట్టు వస్తోంది. అంతర పంటలతో ఎక్కువ ఆదాయం పొందే దిశగా ప్రయోగాలు చేస్తున్నాం.
– టి.వైష్ణవి, ఎం.సుప్రియ

విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించం

మంత్రి అనిత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తప్పవని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. పాయకరావుపేట విచ్చేసిన ఆమె బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇద్దరు వైద్యులకు ఒక్కరే విధుల్లో ఉండటంతో మండిపడ్డారు. నర్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టకపోవడాన్ని గుర్తించారు. సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణ ఇలాగేనా అంటూ ప్రశ్నించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంపై ప్రశ్నించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుడు సుభాష్‌కు సూచించారు. తక్షణమే సిబ్బందికి తాఖీదులు ఇవ్వాలంటూ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆసుపత్రి గోడను ఆనుకుని వెలిసిన ఆక్రమణలను అనిత పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేయడం, వాటిని పేటకు చెందిన కొందరు అద్దెలకు ఇచ్చారని తెలిసి అవాక్కయ్యారు. తక్షణమే ఆక్రమణలు తొలగించాలని అధికారులకు సూచించారు. ఇష్టారాజ్యంగా ప్రభుత్వ స్థలాల్లో పాగా వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రధాన రహదారిని విస్తరిస్తామని వెల్లడించారు. అభివృద్ధికి అంతా సహకరించాలని హోంమంత్రి అనిత కోరారు.

సిబ్బందితో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి »

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ఆదేశాలు జారీచేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారికి సంబంధించి 11 పోలీస్‌స్టేషన్ల పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తరచూ ప్రమాదాలు సంభవిస్తున్న ప్రమాదాలను ప్రత్యేకంగా గుర్తించాలని పేర్కొన్నారు. బ్లాక్‌స్పాట్లలో తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రమాదాలను నివారించేలా బ్లింకర్లు, అల్యూమినియం లైట్స్, స్పీడ్ లిమిట్ సైన్‌బోర్డులు, కెమెరాలు, సిగ్నల్ లైట్ల ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతామన్నారు. ప్రమాదాల నివారణలో స్థానిక అవసరాలను జాతీయ రహదారి, ఆర్ అండ్‌బీ, జీవీఎంసీ అధికారులు గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

సమీక్షా సమావేశంలో ఎస్పీ తుహిన్‌సిన్హా

క్రీడాపోటీల్లో దివ్యాంగ విద్యార్థి ప్రతిభ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి గురుకుల పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థి **ఎస్.వంశీ** పారాలింపిక్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 1, 2 తేదీల్లో గుంటూరులో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. విద్యార్థి వంశీ కృత్రిమ పాదంతోనే క్రీడల్లో గెలుపొంది అందరి ప్రశంసలు అందుకున్నాడు. గురుకుల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు వినోద్ అతడిని ప్రత్యేకంగా అభినందించారు.

నర్సీపట్నంలో ఉద్యోగ మేళా రేపు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5న నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా ఏర్పాటైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. డెక్కన్ ఫైన్ కెమికల్స్, బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ ప్రైవేటు లిమిటెడ్, స్పైడర్ ఎలక్ట్రానిక్స్, ఎంఆర్ఎఫ్ టైర్స్, ప్రీమియర్ ఎనర్జీస్, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో ఫార్మసీ తదితర పన్నెండు కంపెనీల ప్రతినిధులు హాజరవుతాయన్నారు. దాదాపు 1500 మందిని నియమించుకోవడానికి అవకాశం ఉందన్నారు. వివరాలకు 9014765287 నంబరును సంప్రదించాలన్నారు.

బడే గుడి

ఎలమంచిలి ఉపాధ్యాయుడికి లోకేశ్ ప్రశంస

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి బాలికోన్నత పాఠశాల కళాశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు మువ్వల రాంబాబును విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. బడినే గుడిగా భావించి అంకిత భావంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న రాంబాబును ఆయన ఎక్స్‌లో అభినందించారు. 60 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను సహోపాధ్యాయులు, గ్రామస్థుల సహకారంతో 130 మందికి పెంచిన ఆయన కృషి అభినందనీయమన్నారు. తెలుగు బోధిస్తూ, తెలుగు పాఠ్య పుస్తకాలు రచిస్తూ, తెలుగు భాషా వికాసానికి పాటుపడుతూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్న బడే గుడి మాస్టార్‌కు ఆయన జేజేలు చెప్పారు.



మాస్టార్‌ను అభినందిస్తూ మంత్రి ఎక్స్‌లో పెట్టిన పోస్ట్

సేంద్రియ సాగు విధానమే మేలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పంటల సాగులో పరిమితికి మించిన ఎరువుల వాడకంతో దుష్ఫలితాలు వస్తున్నాయని, ఈ తరుణంలో సేంద్రీయ పద్ధతులకు మారాలని కలెక్టరు విజయకృష్ణన్ సూచించారు. కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం 'రైతన్న మీకోసం' వర్క్‌షాప్ నిర్వహించారు. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆహార ధాన్యాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మనం తినే ఆహారం, గాలి, నీరు, భూమి కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. జిల్లాలోని 24 మండలాల్లో 12 మండలాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నట్లు వివరించారు. మిగతాచోట్ల వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చెయ్యాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతులంతా సహకరిస్తే అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసి ఈ ప్రాంతానికి గోదావరి నీళ్లను తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ. . చోడవరం నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతమని తెలిపారు. దీన్ని అగ్రికల్చర్ హబ్‌గా తయారుచేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ శీతల గిడ్డంగులు నిర్మిస్తామని, రైతులందరికీ ఫార్మర్ కార్డులను అందిస్తామని చెప్పారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ మాట్లాడుతూ కొండెంపూడి, బుదిరెడ్లపాలెంలో పాఠశాలలకు వసతి సదుపాయం లేదని, పక్కాభవనాలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాదేవి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి వై.శ్రీనివాసరావు, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త రాజ్‌కుమార్, ఇతర శాస్త్రవేత్తలు, ఎంపీటీసీ సభ్యుడు దేవర అప్పారావు, ఆది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టరు, ఎమ్మెల్యే రాజు తదితరులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్‌

వినతులు పరిశీలిస్తున్న మంత్రి అనిత

నక్కపల్లి, ఎస్‌.రాయవరం, న్యూస్‌టుడే: ప్రతి సమస్య పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదర్బార్‌ నిర్వహిస్తున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లిలోని ఆమె క్యాంపు ఆఫీసులో బుధవారం సాయంత్రం ప్రజాదర్బార్‌ నిర్వహించి, వినతులు స్వీకరించారు. సుమారు 150 మంది అర్జీలు ఇచ్చారు.

★ సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని, వచ్చే ఏడాది 50 శాతం సేంద్రియ వ్యవసాయం అమలు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. 'రైతన్నా మీ కోసం'... రైతు వారోత్సవాల్లో భాగంగా ఎస్‌.రాయవరం మండలం గుడివాడలో బుధవారం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. లక్ష్మీపతిరాజుపేటలో సేంద్రియ విధానంలో సాగుచేస్తున్న డ్రాగన్‌ పంటను పరిశీలించారు. గుడివాడ రైతు సేవా కేంద్రంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. సాగులో ఎదుర్కొంటున్న సమస్యలు, సాగు పరిస్థితులను రైతులు మంత్రికి వివరించారు. పలువురు కౌలు రైతులకు కార్డులు పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయ స్టాళ్లను పరిశీలించారు. బంగారమ్మపాలెంకు చెందిన మదర్‌ థెరిసా మహిళా సహకార సంఘం సభ్యులకు రూ. 2.54 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. ఏడీ ఉమాప్రసాద్‌, ఏవో సౌజన్య, తెదేపా నియోజకవర్గ కన్వీనర్‌ కొప్పిశెట్టి వెంకటేష్‌, మాజీ ఎంపీపీ వినోద్‌రాజు, అమలకంటి అబద్దం, అల్లు నరసింహమూర్తి, మాజీ అధ్యక్షుడు వెంకట రాజు, సర్పంచి దూలి శ్రీనుబాబు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రత్యేక పథకాలు

మాట్లాడుతున్న న్యాయమూర్తి స్పందన

ఎలమంచిలి, న్యూస్‌టుడే: దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన జూనియర్‌ సివిల్‌ జడ్జి జె.స్పందన కోరారు. ఎలమంచిలి భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు సాధించిన విజయాలను వివరించారు. వీరిని ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు సూర్యప్రకాష్‌, అరుణ్‌కుమార్‌, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు టి.సత్యనారాయణ, హరి శంకరరావు, హెచ్‌ఎం ఎన్‌.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదపల్లిలో పెల్లుబికిన ప్రజాగ్రహం

దీక్షా శిబిరం వద్దకు వస్తున్న మూడు గ్రామాల ప్రజలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పెదపల్లిలో ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ భాజపా పట్టణశాఖ అధ్యక్షులు బొద్దపు శివ, పడాల సగేష్‌, బొద్దపు రాజా చేపట్టిన దీక్ష బుధవారం మూడో రోజుకు చేరుకుంది. వీరికి మద్దతుగా ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని మూడు గ్రామాల ప్రజలు భారీ ర్యాలీగా ఈ శిబిరానికి చేరుకుని పాత జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. అనంతరం తహసీల్దార్‌ కార్యాలయాన్ని ముట్టడించారు. దీక్ష చేస్తున్నవారికి మద్దతుగా శిబిరంలో కూర్చున్నారు. వెయ్యిమందికి పైగా జనం తరలిరావడంతో రహదారులు జనసంద్రంతో నిండిపోయాయి. మున్సిపల్‌ ఛైర్‌పర్సన్‌ రమాకుమారి, భాజపా, జనసేన, తెదేపా, వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ సాగింది. దీక్షలో ఉన్న బొద్దపు శివ ఒక్కసారి అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించడానికి అధికారులు ప్రయత్నించగా గ్రామస్థులు అడ్డుకున్నారు. 108 వాహనాన్ని శిబిరం వద్దకు రప్పించి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో అంబులెన్స్‌లోనే అతని వైద్యం చేయించారు. పరవాడ డీఎస్పీ ఉదయం నుంచి ఇక్కడే ఉండి పరిస్థితి పర్యవేక్షించారు. ఒక సీఐ ఎనిమిది మంది ఎస్సైలతో పట్టణంలో బారీబందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వీరికి మద్దతు తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE AT ANAKAPALLI

E.P. No: 3/2022 in O.S.No: 2/2015

Between:
Kovvuri Satya Venkata Suryanarayana Reddy ...D.Hr
And:
Smt. Reddy Bhavani ...J.Dr

వేలం ప్రకటన

పై నెంబర్‌ డిక్రీ బాకీ రాబట్టే నిమిత్తం ప్రతివాది J.Drకు హక్కు అనుభవములు గల ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్‌ ఆస్తిని శ్రీ కోర్టువారు తేది. 23-12-2025 న పగలు గం॥ 10:30 ని॥లకు లగాయతు పై కోర్టులో బహిరంగముగా వేలం వేయుదురు. గావున కావలసిన వారు వేలం రోజున పై కోర్టుకు హాజరు అయి వేలంపాట పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

SCHEDULE

The property is situated in Anakapalle district (formerly Visakhapatnam Dist.,) with in the limits of Greater Visakhapatnam Muncipal Corporation, Anakapalle, Lankelapalem Sub registry, Desapatrunipalem Village, Zeroithi mettu survey no. 260 extent of 956.66 sq. yds or 799.86 sq.mts., vacant site and bounded as follows: East: Road; South: Road; West: Pilla Venkata Rao gari Land; North: P.Subbaraju Gari Land
Measurements: East to West: 82 feet or 25.00 mts; North to South: 105 feet or 32.01 mts
D.Hr value: 15,00,000/-,
Amin Value: 95,66,600/-,
Market Value : 95,66,600/-
/ / By Court Order //

RAPETI GOVINDA RAJU
Advocate, Anakapalle.
Mobile: 9247236244
Anakapalle
28-11-2025

పోలీసింగ్‌ డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసింగ్‌ డిజిటలైజేషన్‌పై సిబ్బంది దృష్టి సారించాలని ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. క్రైం, క్రిమినల్‌ ట్రాకింగ్‌ నెట్‌వర్క్‌ సిస్టమ్‌ (సీసీటీఎన్‌ఎస్‌)పై సిబ్బందికి రోటరీ కల్యాణ మండపంలో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీటిని సమయానికి నమోదు చేయాలన్నారు. పెండింగ్‌ లేకుండా ప్రతి పోలీస్‌స్టేషన్‌లో కేసుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. దీనివల్ల కేసుల దర్యాప్తు వేగవంతం చేయడానికి, నేరస్థులను గుర్తించడానికి వీలవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర డేటా సమన్వయానికి దోహదపడుతుందన్నారు. అదనపు ఎస్పీ మోహనరావు, డీసీఆర్‌బీ సీఐ లక్ష్మి పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌కు స్వచ్ఛ పారిశ్రామిక పార్కు పురస్కారం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి బ్రాండిక్స్‌ అపెరల్‌ సిటీకి సుస్థిర అభివృద్ధిలో స్వచ్ఛ పారిశ్రామిక పార్కు పురస్కారం దక్కింది. ఫెడరేషన్‌ ఆఫ్‌ ఇండియన్‌ ఛాంబర్స్‌ ఆఫ్‌ కామర్స్‌ అండ్‌ ఇండస్ట్రీస్‌ నిర్వహించిన స్వచ్ఛ ఇండస్ట్రియల్‌ పార్కు అవార్డ్స్‌-2025లో భాగంగా బ్రాండిక్స్‌ సంస్థను ఎంపిక చేసి దిల్లీలో ఈనెల 2న పురస్కారాన్ని అందించింది. అర్హత ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ స్థిరత్వం, మౌలిక వసతుల కల్పన వంటి నాలుగు విభాగాల్లో ఈ సంస్థ ముందువరసలో ఉండడంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారని బ్రాండిక్స్‌ భారతీయ భాగస్వామి దొరస్వామి తెలిపారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాన్ని పొందడం ఆనందంగా ఉందన్నారు. సంస్థ తరపున ఈ అవార్డును కుషాల్‌ మోతియాని స్వీకరించారని తెలిపారు. దీనికి కృషిచేసిన ఉద్యోగులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న బ్రాండిక్స్‌ ప్రతినిధి కుషాల్‌ మోతియాని

నేరుగా పది, ఇంటర్‌లో ప్రవేశాలు

6 వరకు సమయం పొడిగింపు

ఇంతవరకు పదో తరగతికి రుసుం చెల్లించినవారు	353
ఇంటర్‌కు	837
పదిలో ఒక సబ్జెక్టు తప్పి రుసుం చెల్లించినవారు	120

అనకాపల్లి, న్యూస్‌టుడే: వివిధ కారణాలతో విద్యకు దూరమై మళ్లీ చదువుకోవాలనుకునే వారికి ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పించింది. నేరుగా పది, ఇంటర్‌లో చేరే అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్‌ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్‌ స్కూల్‌) ద్వారా కల్పిస్తోంది. వాస్తవానికి గత నెల 15వ తేదీతో సమయం ముగిసింది. చాలా మంది ఇందులో చేరడానికి ఆసక్తి చూపడంతో రూ. 600 అదనపు రుసుంతో ఈనెల 6 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది.

14 ఏళ్లు నిండాలి

14 ఏళ్లు నిండి, చదవడం, రాయడం వచ్చి మధ్యలో బడిమానేసిన విద్యార్థులు నేరుగా పదో తరగతిలో చేరవచ్చు. సెలవు రోజుల్లో శిక్షణ పొంది పరీక్షలు రాయవచ్చు. అదేవిధంగా పదో తరగతి ఉత్తీర్ణత సాధించి కళాశాలలో చేరకుండా ఉండిపోయిన వారు, చేరిన తర్వాత పలు కారణాలతో మధ్యలో మానేసిన వారు నేరుగా ఇంటర్‌లో చేరవచ్చు. వీరి వయస్సు 15 సంవత్సరాలు నిండి ఉండాలి. నచ్చిన సబ్జెక్టు ఎంపికచేసి సెలవు రోజుల్లో తరగతులకు హాజరై నేర్చుకోవచ్చు. గతంలో పది, ఇంటర్‌ పరీక్ష తప్పితే ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన రెండు సబ్జెక్టుల మార్కులను ఓపెన్‌ స్కూల్‌ పరీక్షలకు బదలాయించుకునే అవకాశాన్ని కల్పించారు.

పదిలో ఒక సబ్జెక్టు తప్పితే...

గత ఏడాది నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో కేవలం ఒక్క సబ్జెక్టు తప్పిన విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పించారు. సార్వత్రిక విద్యాపీఠం ద్వారా వీరు ఆ సబ్జెక్టు తిరిగి పరీక్ష రాస్తే సరిపోతుంది.

ఉచితంగా పుస్తకాలు

పది, ఇంటర్‌లో చేరే వారికి ఉచితంగా పాఠ్య పుస్తకాలు, సులభతరమైన స్వీయ అభ్యసన సామగ్రిని అభ్యర్థుల ఇంటికే పంపుతారు. జ్ఞానదర్శిని యూట్యూబ్‌ ఛానల్‌, ఓపెన్‌ స్కూల్‌ వెబ్‌సైట్‌ ద్వారా సంబంధిత సబ్జెక్టుల పాఠ్యాంశాలు, పరీక్షల విధివిధానాలు, నమూనా ప్రశ్న పత్రాలు వంటి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌ సార్వత్రిక విద్యాపీఠం పరీక్ష ఫలితాలు ప్రధానస్రవంతితో సమానంగా గుర్తింపు ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, మాజీ సైనికులకు ప్రవేశ రుసుంలో రాయితీ ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి

చదువును మళ్లీ కొనసాగించడానికి ప్రభుత్వం కల్పించిన చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. చాలా మంది చదువుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. సమయం పొడిగించినందున అదనపు రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. — గిడ్డి అప్పారావునాయుడు, డీఈఓ

బాధితులను ఆదుకుంటాం

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: రాజుపాలెం రైల్వే వంతెన నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చెప్పారు. పట్టణంలోని రింగురోడ్డు జనసేన కార్యాలయంలో బుధవారం వంతెన నిర్మాణంలో భూములు కోల్పోతున్న కొత్తూరు నరసింగరావుపేట బాధితులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను మొరపెట్టుకున్నారు. రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. వెంటనే ఎమ్మెల్యే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బాధితులు, గ్రామస్థుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పనులు నిలిపివేయాలని ఆదేశించారు. 84వ వార్డు జనసేన ఇన్‌ఛార్జి దూలప్రసాద్‌, రాజుపాలెం మాజీ సర్పంచి జీ రెడ్డి సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజుపాలెం గ్రామస్థులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

భూవివాదంపై దేవరాపల్లిలో ఉద్రిక్తత

ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ సత్యనారాయణ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: భూఆక్రమణ విషయమై తలెత్తిన ఓ వివాదం ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. రెండు వర్గాల మధ్య తలెత్తిన ఈ గొడవ వారివారి అనుచరులను కూడగట్టుకొని తగువుకు సిద్ధమయ్యారు. ఎస్‌.ఐ. పి.సత్యనారాయణ ఈ విషయాన్ని ఎస్పీ తుహిన్‌సిన్హా దృష్టికి తీసుకెళ్లడంతో ఘటన స్థలానికి భారీగా బలగాలు చేరుకున్నాయి. దేవరాపల్లిలో భూమికి సంబంధించి ఇరువర్గాల మధ్య చిచ్చురేపిన ఘటనపై అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి సమీక్షించారు. వివాదానికి కారణమైన స్థలాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. అనంతరం దేవరాపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఇరువర్గాలను పిలిపించి మాట్లాడారు. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించి న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందంటూ తనకున్న ఆధారాలను కిలపర్తి భాస్కరరావు డీఎస్పీకి చూపించారు. పూర్వీకుల నుంచి తమకు సంక్రమించిన భూమిని రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేసి రిజిస్ట్రేషన్‌ చేయించుకున్నారంటూ వేచలపు అప్పలనాయుడు, జాగరపు రాజునాయుడు, జాగరపు వెంకటరావు వివరించారు. ఇరువర్గాల నుంచి వివరాలు తెలుసుకున్న అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. భూమి కొనుగోలు చేసి, న్యాయస్థానం నుంచి అనుకూల తీర్పు పొందిన కిలపర్తి భాస్కరరావు తన భూమిని అభివృద్ధి చేసుకోవడానికి ఎటువంటి ఆటంకం కలిగించవద్దంటూ ఎదుటి వర్గానికి చెప్పామన్నారు. అన్యాయం జరిగిందని భావిస్తున్న వారు న్యాయం కోసం కోర్టులో గానీ కలెక్టరు, ఆర్‌డీఓని ఆశ్రయించాలని సూచించామన్నారు. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇరువర్గాలపై బైండోవరు కేసు నమోదు చేస్తామన్నారు. పోలీసు పికెట్‌ ఏర్పాటు చేశామన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

దుక్కా వర్షిణి, బీమరశెట్టి పుష్పిత

కె.కోటపాడు: చౌడవాడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దుక్కా వర్షిణి, బీమరశెట్టి పుష్పిత జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. కృష్ణా జిల్లా గన్నవరంలో నవంబరు 30 నుంచి డిసెంబరు 1 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన అనకాపల్లి జిల్లా జట్టు రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచింది. దీంతో అండర్‌-14 విభాగంలో ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక ట్రైస్‌ (గోల్స్‌) సాధించిన క్రీడాకారిణిగా దుక్కా వర్షిణి నిలిచింది. వీరిద్దరూ భవిష్యత్తు పోటీల కోసం కోచ్‌ కె.వెంకటరావు ఆధ్వర్యంలో శిక్షణ పొందనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రమణరాజు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు త్రినాథరావు, కిరణ్‌కుమార్‌ బాలికలను అభినందించారు.

కౌశల్‌ పోటీలకు ముగ్గురు ఎంపిక

ఎస్‌.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్‌.రాయవరం మండలం రేవుపోలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐశ్వర్య, భారతి, దుర్గాప్రసాద్‌ రాష్ట్ర స్థాయి కౌశల్‌ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని అరుణ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి కౌశల్‌ ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈ ముగ్గురు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రజల మనోభావాలు తెలుసుకోరా?

మునగపాకలో రహదారిపై రాస్తారోకో

మునగపాక, న్యూస్‌టుడే: ఎలమంచిలిని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని డిమాండ్‌ చేస్తూ మునగపాకలోని అనకాపల్లి-అచ్యుతాపురం రహదారిపై వైకాపా ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, ఎలమంచిలి మండలాలను 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకోకుండా మార్పు చేయడం అన్యాయమన్నారు. నక్కపల్లికి బదులు ఎలమంచిలి రెవెన్యూ డివిజన్‌ కేంద్రంగానైనా మార్పుచేయాలని డిమాండ్‌ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయానికి చేరుకొని ధర్నా చేశారు. తహసీల్దార్‌ సత్యనారాయణకు వినతిప్రతం అందజేశారు. నాయకులు బొడ్డేడ ప్రసాదు, పెంటకోట స్వామి సత్యనారాయణ, ఆడారి గణపతి అచ్చింనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలలో పారదర్శకతకు ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌ విజయకృష్ణన్‌, జేసీ జాహ్నవి

కలెక్టరేట్‌, న్యూస్‌టుడే: రెవెన్యూ సేవలలో పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్‌ విజయకృష్ణన్‌ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ విభాగంపై జేసీ జాహ్నవితో కలిసి సమీక్ష చేపట్టారు. కలెక్టర్‌ మాట్లాడుతూ ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆలస్యం లేకుండా ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలన్నారు. జిల్లాలో వివాదరహిత భూరికార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆన్‌లైన్‌ సేవలు, భూ రికార్డులు, మ్యుటేషన్‌ దరఖాస్తులు వంటి అంశాల పురోగతిపై చర్చించారు. లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దాలన్నారు. నిర్ణీత గడువులోగా నివేదికలు అందించాలన్నారు. మండల స్థాయిలో తరచూ క్షేత్ర తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, పీజీఆర్‌ఎస్‌ అర్జీలపై నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, ఆర్డీవోలు షేక్‌ ఆయిషా, రమణ, ప్రత్యేక ఉపకలెక్టర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సాగు మరింత సులభతరం

అనకాపల్లి, న్యూస్‌టుడే: వరుణ్‌ జేసీబీ సరికొత్త అగ్రీ మాక్స్‌ను బుధవారం అనకాపల్లి మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా రీజనల్‌ మేనేజర్‌ డి.శ్రీను మాట్లాడుతూ మాక్స్‌ ఇంజిన్‌ శక్తి 36 కేబీతో పనిచేస్తుందన్నారు. వ్యవసాయ సామగ్రి నిర్వహణ కోసం మరింత సులభతరంగా ఉండేలా దీన్ని రూపొందించామన్నారు. వరుణ్‌ గ్రూపు ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ టి.వినోద్‌కుమార్‌, చీఫ్‌ జనరల్‌ మేనేజర్‌ వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

కొత్త యంత్రం వద్ద కంపెనీ ప్రతినిధులు, రైతులు

సమగ్రశిక్షా అదనపు సంచాలకుడిగా అప్పారావు



నెహ్రూచౌక్‌ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లా సమగ్రశిక్షా అదనపు పథక సంచాలకునిగా పొన్నాడ అప్పారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఎలమంచిలిలో ఉప విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ స్థానంలో ఏపీసీగా పనిచేసిన డాక్టర్‌ రోణంకి జయప్రకాశ్‌ మాతృసంస్థకు బదిలీ అయ్యారు.

విద్య, వైద్యం ప్రైవేటీకరణ సరికాదు

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్య, వైద్యం ప్రైవేటీకరణ చర్యలను ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. అనకాపల్లి సీపీఐ గోవిందరావు భవనంలో బుధవారం జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని వ్యాపారం కాకుండా చూడాలన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వేలాది ఎకరాల భూములను కార్పొరేటర్లకు తక్కువ ధరకు కట్టబెడుతున్నారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేశారు. విశాఖ ఉక్కుకు గనులను కేటాయించి కాపాడాలన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, ప్రతినిధులు డి.సీహెచ్‌.క్రాంతి, బాలేపల్లి వెంకటరమణ, రావు జగ్గారావు, రెడ్డిపల్లి అప్పలరాజు, గొల్లు గురుబాబు తదితరులు పాల్గొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు, జిల్లా సహాయ కార్యదర్శిగా రెడ్డిపల్లి అప్పలరాజు ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

లోకేష్‌ గోల్డ్‌ లోన్స్‌ బ్యాంక్‌/ ప్రైవేట్‌ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్‌ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్‌ లోన్స్‌ బ్యాంకు/ ప్రైవేట్‌ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్‌ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

REAL ESTATE

GENERAL

భోగాపురంలో ఇండిపెండెంట్‌ హౌస్‌ 48లక్షలు. ఓపెన్‌ ప్లాటు గజం 9వేలు, 12వేలు, 14వేలు. ప్రతి ప్లాట్‌పై 5గ్రా గోల్డ్‌ కాయిన్‌. ✆ 9701598389.

FLAT FOR SALE

NAD

3Bhk 1800Sft flat E/F 5th flr 2Bhk 865sft S/F 3rd & 5 flr 2Bhk 820sft N/F 5th flr for sale at Vimanagar. ✆ 9446139989

TO LET

SANKARAMATHAM

1250 Sft Flat Fully Finished Car Parking Nr: Sankaramatam Rd, opp: Crown Bakery Veg only For Rent. Ph: 7382941422

JOBS

Managers/ Asst. G.M.S. M/F Age: 45 years for Corporate Company. Preferred Rtd. VRS Officials. Package: 95K/ PM Decide During Personal Interaction as per Norms. Contact: Sanjay, Dy. GM, HR. Ph: 9989245662.

Experienced with 2 Wheeler Site Engineer/ Diploma Civil Engineer for a Interior Design Firm @ Vizag. Salary: 15K+PF+ESI. Ph: 8096910470.

JOB OPPORTUNITY
A Fast Growing Org. No.1 Position in AP Shortly Open New Branches at Vizag.
★ CHIEF MANAGERS: 5 Nos. - M/F
Qlf: Working, Retd., State, Central and Private / Public Ltd., Companies
Yearly Package : 10 Lakhs (As per Company Norms)
This Packages decided at the time of Interview on 04-12-2025
Con: B. CHANDRA SEKHAR-GM Doctors Colony, VSP
Ph: 9246674326

WALK-IN-INTERVIEW
A multi crore Org. Requires the following candidates in Visakhapatnam division.
❖Sr. BRANCH MANAGERS: M/F
☛Qlf: Retired Gazetted officers and above. Excellent Package (Salary + Allowences.)
❖PROBATIONARY OFFICERS: M/F
☛Qlf: Min. 1 year Exp. in any sector.
☛Age: 30 years & above. (Decent Package)
Packages Decide After Interview
INTERVIEWS ON 4th & 5th - Dec-25
Con: T.V. RAMARAO - D.G.M. SEETHAMMADHARA, Vizag
9553021026
✆7702999763

అరకు వ్యాలీలో రిసార్ట్‌/ రెస్టారెంట్‌కి కుక్స్‌ (వంటవారు) సౌత్‌ ఇండియన్‌ బ్రేక్‌ ఫాస్ట్‌/ బిర్యానీ/ పలావ్‌ చేసేవారు, వెయిటర్స్‌, హెల్పర్స్‌ కావలెను. ఫోన్‌: 9440346269

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్‌. లెస్‌ వర్క్‌, లెస్‌ టైమ్‌. ఈజీ వర్క్‌. నో టార్గెట్‌. గుడ్‌ కమీషన్‌. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్‌. ✆ 9490972901.

ఆయా కావలెను: స్కూల్లో పని చేయుటకు 45సం॥లోపు ఆడమనిషి కావలెను: N.T. స్కూలు, అక్కయ్యపాలెం, వైజాగ్‌-16. ✆ 9398709459, 9959094720.

ఒమెగా హోంకేర్‌ నందు వృద్ధులను/ పేషెంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్‌/ నర్సులు కావలెను. స్త్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

FACULTY/ TEACHERS

Wanted Exp. Leady Teachers for 6th to 9th English, Social and 1st & 2nd Hindi. Cont: Success "N" Success School. 9492641179.

Tutors for Full Stack Python, Java Tutors for B.Tech, ECE, EEE Subjects PDC, SS, CS, EDS, Physics, ICSE, CBSE (6-10th) 9397955328.

MEDICAL

ఫార్మసిస్ట్‌ (M/F) కావలెను. 2-3 సం॥లు అనుభవం ఉండవలెను. జీతం: 18వేలు, సంప్ర॥ Medplus, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా ✆ 9959991783.

SECURITY GUARDS

Required urgently Security Guard age: 30-50 Yrs, Good Salary with weekly off vizag, Iskatotha, anakapallie, Kakinada. ✆ 9100058959

జైగణేష్‌ సెక్యూరిటీసంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్‌ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్‌ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్‌ (Ex or Rtd పోలీస్‌ ఆఫీసర్‌) జీతం:30,000/- యూనిఫామ్‌-ఫ్రీ. ✆ 63091 17776.

సెక్యూరిటీగార్డ్స్‌: ఆటోనగర్‌, పెందుర్తి, శొంఠ్యాం ఏరియాల్లో చేయుటకు గార్డ్స్‌ కావలెను. అర్హత: 10th, 8గం॥ డ్యూటీ, Age:25-45. ✆ 2721672, 9440387815

సెక్యూరిటీగార్డులు కావలెను. RTC కాంప్లెక్స్‌, జగదాంబ ఏరియాల్లో పనిచేయుటకు. జీతము: 12,000/- - 15,000/- ✆ 7780236249 / 6300725191.

గమనిక
క్లాసిఫైడ్‌ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఏలేరు కాలువలో బాలుడి గల్లంతు

గల్లంతైన బాలుడు రిత్విక్‌ (పాతచిత్రం)

కశింకోట, న్యూస్‌టుడే: ఉగ్గినపాలెంలోని ఏలేరు కాలువలో బుధవారం ఉదయం బాలుడు గల్లంతయ్యాడు. సీఐ అల్లు స్వామినాయుడు కథనం ప్రకారం.. అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన సబ్బి శ్రీను, రోహిణి కుమారుడు రిత్విక్‌ హరిపాలెంలోని పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. అయ్యప్ప మాల వేసుకున్న శ్రీను శబరిమలకు వెళ్లగా, బాలుడు తన తాతతో కలిసి ఉగ్గినపాలెంలో మేనత్త ఇంటికి వచ్చారు. ఈ గ్రామానికి చెందిన లక్షిత్‌తో కలిసి ఏలేరు కాలువలోకి ఇద్దరూ కలిసి దిగగా జారిపోయి ఇద్దరూ మునిగిపోయారు. స్థానికుడు గమనించి ఓ బాలుడిని రక్షించగా రిత్విక్‌ నీటిలో కొట్టుకుపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ స్వామినాయుడు, ఎస్సై పి.మనోజ్‌కుమార్‌, తహసీల్దారు తిరుమలరావు, సిబ్బంది గజ ఈతగాళ్లతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చేపట్టారు. రాష్ట్ర విపత్తు సహాయక బృందం, అగ్నిమాపక సిబ్బంది పడవ సాయంతో కాలువలో సాయంత్రం వరకు గాలించినా ఆచూకీ లభించలేదని సీఐ వివరించారు. గురువారం తిరిగి గాలింపు చేపడతామన్నారు.

చికిత్స పొందుతున్న ఒకరి మృతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలోని నిర్మాణ పనుల్లో ప్రమాదవశాత్తు జారి పడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌ కథనం ప్రకారం.. గవరపాలెంలో ఉంటున్న మొల్లి రామకృష్ణ (45) మంగళవారం ఆసుపత్రిలో నిర్మాణ పనుల్లో భాగంగా పరంజీ నుంచి జారిపడ్డాడు. తీవ్ర గాయాలవడంతో కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుడి భార్య ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తెలిపారు.

మావోయిస్టు సానుభూతిపరుల బైండోవర్‌

నాతవరం, న్యూస్‌టుడే: మన్యంలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే ప్రాంతానికి చెందిన పలువురు గతంలో వివిధ సంఘటనల్లో మావోయిస్టులకు సహకరించినట్లు అందిన సమాచారంతో బత్తుల కృష్ణ, ఎస్‌.కె.రజాక్‌, బండి గంగరాజుతోపాటు 9 మందిని గురువారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్‌ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉంటామని వారిచేత బైండోవర్‌ చేయించారు. గతంలో తాండవ, నాగుల కొండ దళం కార్యకలాపాల్లో వీరి పాత్ర ఉందన్న సమాచారం మేరకే విచారించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

తహసీల్దారు కార్యాలయం వద్ద మావోయిస్టు సానుభూతిపరులు

మెగా తల్లిదండ్రుల సమావేశానికి ఏర్పాట్ల పరిశీలన

పాయకరావుపేట: పేటలో శుక్రవారం నిర్వహించే తల్లిదండ్రుల కమిటీ మెగా సమావేశానికి హోంమంత్రి అనిత హాజరుకానున్నారు. దీనికోసం ఆట స్థలంలో ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని నాయకులు, అధికారులు పరిశీలించారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్‌, యాళ్ల వరహాలబాబు, కాపు కార్పొరేషన్‌ డైరెక్టర్‌ చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, జూరెడ్డి ప్రసాద్‌, ఎంఈఓలు గాంధీ, రమేష్‌బాబు, ఎస్సై పురుషోత్తం పాల్గొన్నారు.

పాఠశాల బస్సుకు తప్పిన పెను ప్రమాదం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో బుధవారం ఓ ప్రైవేటు పాఠశాల బస్సుకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. అడ్డురోడ్డుకు చెందిన బస్సు మండలంలోని పలు గ్రామాల నుంచి విద్యార్థులతో అడ్డురోడ్డు వెళుతూ ఉపమాక రోడ్డు కూడలిలో మలుపు తిరుగుతుండగా తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ బస్సు వెనుక స్వల్పంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు అద్దం పగిలిపోయింది. అదృష్టవశాత్తు విద్యార్థులందరూ క్షేమంగా బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఇక్కడకు చేరుకొని ట్రాఫిక్‌ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

దెబ్బతిన్న వెనుక అద్దం

చికెన్‌ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్‌	బ్యాగ్‌
ఫారం గేటు	120	118
లైవ్‌	147	138
డ్రెస్‌డ్‌	213	246
స్కిన్‌లెస్‌	243	256

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

పండగ వాతావరణంలో మెగా తల్లిదండ్రుల సమావేశం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థల్లో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా తల్లిదండ్రుల సమావేశం సంక్రాంతి పండగ వాతావరణం తలపించేలా నిర్వహించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల, కళాశాలలు తరగతి గదులను అందంగా సిద్ధం చేయాలన్నారు. తల్లిదండ్రులను ముందుగా ఆహ్వాన పత్రికలు అందజేసి, వారంతా వచ్చేలా చూడాలని తెలిపారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, దాతలు, సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. తల్లిదండ్రులకు పిల్లల విద్యాప్రగతి, వారిలో ఉన్న ప్రతిభను చూపించి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి సహపంక్తి భోజనాలు చేయాలన్నారు.

సత్తా చాటిన విద్యార్థులు

వాసవీ బాలవిహార్‌లో మాట్లాడుతున్న విద్యార్థి

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అనకాపల్లి పట్టణం: 'విద్యార్థుల జీవితాల్లో చరవాణి ప్రభావం' అంశంపై విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో భాగంగా అనకాపల్లిలోని వాసవీ బాలవిహార్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వీరిలో జె.వరుణ్, జె.రోహిణి, పి.తనూజలకు పాఠశాల ప్రిన్సిపల్ కె.శేషమ్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు శకుంతల, శిరీష, గుణవతి పాల్గొన్నారు.

అదరగొట్టే ప్రసంగాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని జీవీఎంసీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థినులు ప్రసంగించారు. వీరిలో ప్రతిభ చూపిన సీహెచ్ వెన్నెల, ఎం.చరిష్మా, డి.లలితలకు పాఠశాల హెచ్ఎం రుధిరరాణి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా ప్రసంగిస్తూ..

విజేతలతో జీవీఎంసీ బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపల్ రుధిరరాణి

పేటలో అదరహో..

పాయకరావుపేట: వక్తృత్వ పోటీల్లో ప్రసంగాలతో విద్యార్థులు అదరహో అనిపించారు. పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో బుధవారం 'ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. దీనిలోభాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. దీనిలో పి.చాందిని, కె.పోర్టిక, పి.సాయి హసినిలకు బహుమతులు అందజేశారు. ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.వి.దుర్గాదాస్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్.వి.రంగారావు, వైస్ ప్రెసిడెంట్ ఎ.నారాయణమూర్తి, ప్రిన్సిపల్ ఆర్.ఎస్.రావ్ తదితరులు పాల్గొన్నారు.

పేటలో మాట్లాడుతున్న విద్యార్థిని

బహుమతులు అందుకున్న విద్యార్థులు

మెప్పించిన మాటలు..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీలో విద్యార్థులు సత్తా చాటారు. ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. మంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరిలో డి.భావన, పి.చందుశ్రీ, ఎస్.సాయి క్రాంతి బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయిని ఎన్‌జీవీ లక్ష్మి, డి.యోహాన్, వి.కృష్ణప్రభ, జి.గోపాలరావు, ఎన్.శారద తదితరులు పాల్గొన్నారు.

పేటలో..

బహుమతులతో విద్యార్థులు

ప్రారంభానికి ఎదురుచూపు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చేందుకు రూ.5కు ఆహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన అన్న క్యాంటీన్ పేటలో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. పట్టణంలోని అరటికాయల మార్కెట్ ఆవరణలో సుమారు రూ.60 లక్షల నిధులతో అత్యాధునిక వసతులతో దీన్ని నిర్మించారు. అన్ని పనులు పూర్తిచేసి సిద్ధం చేశారు. దీనిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పట్టణవాసులు కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌కు అతి సమీపంలోనే ఉండటంతో ప్రయాణికులు ఎప్పుడు ప్రారంభిస్తారని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దసరాకు అందుబాటులోకి తెస్తామని అధికారులు, పాలకులు ప్రకటించారు. కానీ అప్పటికీ పూర్తికాకపోవడంతో వాయిదా వేశారు. క్యాంటీన్ ప్రారంభించి పేదలకు ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పాయకరావుపేటలో నిర్మించిన అన్న క్యాంటీన్

సాగునీటి కాలువకు మోక్షం

నాగులపల్లి సాగునీటి కాలువకు మోక్షం కలగనుంది. అచ్యుతాపురం ఎస్ఈజెడ్‌లో ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో ఈ కాలువ ఆధునికీకరణ చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. బుధవారం ఏషియన్ పెయింట్స్ అధికారులు ఈ కాలువను పరిశీలించారు. 1,246 ఎకరాల ఆయకట్టుకు శారదానది నీరు ఈ కాలువ ద్వారా అందేది. నాగులపల్లి వద్ద కిలోమీటరు మేర కాలువను గతంలో ఆధునికీకరించినా పట్టణవాసులు యథావిధిగానే కాలువలో చెత్త పోస్తున్నారు. దీంతో ఇది పూడికపోయింది. రెగ్యులేటర్లు దొంగలపాలయ్యాయి. ఈ కారణంగా ఆయకట్టు భూములకు చుక్క నీరు పారడంలేదు. భూములన్నీ బీడువారాయి. ఈ సమస్యను ఎమ్మెల్యే విజయకుమార్ దృష్టికి స్థానిక రైతులు తీసుకెళ్లడంతో ఆయన ఏషియన్ పెయింట్స్ యాజమాన్యంతో చర్చించడంతో పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ఇప్పటికైనా నాగులపల్లి ఛానల్ మెరుగుపడుతుందని అభిప్రాయాన్ని ఆయకట్టు రైతులు వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మునగపాక

శారదానదిపై శిథిలమైన గ్రోయిన్

ఏదీ రక్షిత నీరు?

పట్టణంలోని గవరపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ పనిచేయక విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ప్లాంట్ మరమ్మతులకు గురవడంతో ఇంటి నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. మోటారు నుంచి నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేయడంతో ఈ నీటిని తాగేందుకు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్లాంట్‌ను అందుబాటులోకి తెచ్చి పరిశుభ్రమైన నీటిని అందించాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

నీటిని తాగుతున్న విద్యార్థులు

రబీసాగుపై ప్రణాళిక

మాట్లాడుతున్న మోహనరావు

ఎలమంచిలి గ్రామీణం, పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి రైతుసేవా కేంద్రం నుంచి రబీలో సాగుచేసే పంటలకు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఏడీ మోహనరావు పేర్కొన్నారు. బుధవారం రైతుసేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వర్క్‌షాపు నిర్వహించారు. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. సత్యవరం గ్రామంలో ఏడీ ఆదినారాయణ, శాస్త్రవేత్త శ్రీహరి హాజరయ్యారు. సేంద్రియ వ్యవసాయ విధానం ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు వీలుటుందని రైతులకు వివరించారు. వెంకటఅప్పారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవన నిర్మాణమెప్పుడో?

తీర ప్రాంతంలో చేపట్టిన సామాజిక భవనాల నిర్మాణం ముందుకు సాగలేదు. పెంటకోట, నక్కపల్లి మండలంలోని బంగారమ్మపేట సముద్ర ఒడ్డున భవనాల నిర్మాణానికి రూ.80 లక్షలు కేటాయించారు. ఈ పనులను 2015లో శ్రీకారం చుట్టారు. పిల్లర్ దశకు చేరిన తర్వాత అటవీశాఖ నుంచి క్లియరెన్స్ పద్ధతి. దీంతో గుత్తేదారు పనులు నిలిపివేశారు. దీనివల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై శ్రీరాంపురం పీఏసీఎస్ అధ్యక్షుడు చిక్కాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భవనాల విషయాన్ని మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్తామన్నారు. - న్యూస్‌టుడే, పాయకరావుపేట

పెంటకోటలో అసంపూర్తిగా పనులు

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

కశింకోట, న్యూస్‌టుడే: గ్రామాల సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఏఎస్ పేటలో తెదేపా శ్రేణులతో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో మరుతూ స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో 82వ బూత్‌లో కూటమికి తక్కువ ఓట్లు రావడానికి గల కారణాలను తెలుసుకున్నారు. పార్టీ పరిశీలకులు అవగడ్డ అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు కాయల మురళీధర్, ఉగ్గిన రమణమూర్తి, నైనంశెట్టి రమణరావు తదితరులు పాల్గొన్నారు.

6, 7న పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 6, 7 తేదీల్లో మున్సిపల్ పెద్ద హైస్కూల్‌లో 1975 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన గోడప్రతులను బుధవారం ఇక్కడ నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఇస్మాయిల్, మళ్ల లోకేశ్వరరావు, కోశాధికారి రాపేటి నారాయణరావు మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు.

సదుపాయాలు కల్పించండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: జగనన్న కాలనీలో సదుపాయాలు కల్పించాలని తెదేపా బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి కర్రి ఆదిబాబు కోరారు. ఈ మేరకు ఇన్‌ఛార్జి మంత్రి కొల్లి రవీంద్ర, ఎమ్మెల్యే విజయకుమార్, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రగడ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్యబాబులకు బుధవారం లేఖలు రాశారు. కొండకర్ల, చోడపల్లి, వెదురువాడ, కొల్లివానిపాలెం కొండవాలు ప్రాంతంలో పేదలు ఇళ్లు నిర్మించుకుని అప్పులు పాలు అయ్యాయరన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈకాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదిబాబు ప్రకటించారు.

పనులు కల్పించరూ!

రాంబిల్లి, న్యూస్‌టుడే: తమ భూముల్లో నిర్మించే కంపెనీలో పనులు కల్పించాలని కృష్ణంపాలెం నిర్వాసితులకు బుధవారం ఆందోళన చేపట్టారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.దేముడునాయుడు, చందక రామకృష్ణతో కలిసి తహసీల్దారు శ్రీనివాసరావు, సీఐ నరసింగరావు, ఏపీఐఐసీ జోనల్‌మేనజర్ ఎస్.నరసింహారావుకు వినతిపత్రాలు అందజేశారు. తమ పంట భూములను తీసుకుని, పనులకు కూడా రానియ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులు రెడ్డి శివప్రసాద్, రాజాన అనిల్‌కుమార్, రమణ, కశిరెడ్డి రాజేష్, రాజాన రాజు పాల్గొన్నారు.

పాడిరైతు రుణ మాఫీ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎం.జగన్నాథపురానికి చెందిన పాడిరైతు పోలినాటి ఎర్రినాయుడు హెరిటేజ్ ద్వారా రూ.లక్ష రుణం తీసుకొని రెండు వాయిదాలు చెల్లించిన తరవాత మృతిచెందారు. ఈ రుణమొత్తం మాఫీ చేస్తున్నట్లు ఆ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు తెలిపారు. బుధవారం రుణమాఫీ పత్రాలను బాధిత కుటుంబసభ్యులకు అందించారు.

వినతులు సత్వరం పరిష్కరించాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జనవాణిలో ఒకసారి వచ్చిన వినతులు మళ్లీ రాకుండా సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అధికారులకు సూచించారు. బుధవారం ఎలమంచిలిలో ఆయన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. రమేష్ నాయుడు, కొఠారు శ్రీనివాసరావు, బొద్దపు శ్రీను, కరణం రవికుమార్, పిట్టా శ్రీను పాల్గొన్నారు.

వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న విజయకుమార్

రాంబిల్లి, న్యూస్‌టుడే: యాంత్రీకరణపై రైతులను ప్రోత్సహించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయకుమార్ సూచించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా బుధవారం హరిపురం బీసీటీ-కేవీకేలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం రైతులకు చేరేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఛైర్మన్ బి.శ్రీరామూర్తి, శాస్త్రవేత్త డా.కె.శైలజ, ఏడీఏ సి.సుమంత, ఏఓలు పాల్గొన్నారు.

వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం: కొణతాల

అనకాపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయంలో యాంత్రీకరణతో పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. గవరపాలెం గౌరీ పీఏసీఎస్ అధ్యక్షునిగా కర్రి మహాలక్ష్మినాయుడు, డైరెక్టర్లుగా యల్లపు శ్రీనివాసరావు, కాండ్రేగుల చిన్నాతో బుధవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ పీఏసీఎస్‌లు పంట రుణాలతో పాటు వ్యవసాయ పరికరాలకు అప్పులు ఇవ్వాలని సూచించారు. రైతులకు ఆదాయం పెరిగితేనే సహకార బ్యాంకులు బలోపేతం అవుతాయన్నారు. ప్రస్తుతం బ్యాంకు టర్నోవర్ రూ.75 కోట్లు ఉందని దీన్ని రూ.120 కోట్లకు తీసుకువెళ్లాలని సూచించారు. సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ కోన తాతారావు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులను సత్కరిస్తున్న కొణతాల, పీలా

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి): పట్టణంలోని జనసేన కార్యాలయంలో ప్రజల నుంచి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న వినోద్‌బాబు

మెరుగైన ఫలితాలే సాధించాలి

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఇంటర్ విద్యాధికారి ఎం.వినోద్‌బాబు కోరారు. లాలంకోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 56 మంది విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. విద్యాబోధన, వసతులను అడిగి తెలుసుకున్నారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ శిక్షణపై ఆరా తీశారు. ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైకల్య తీవ్రత ఆధారంగా పింఛన్లు ఇవ్వండి

అచ్యుతాపురం, మునగపాక, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: వైకల్య తీవ్రతను బట్టి వారికి పింఛను నగదు ఇవ్వాలని దివ్యాంగుల పాఠశాల నిర్వాహకులు పి.ఎస్.టి.పట్నాయక్ కోరారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన ఆయన పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. అనకాపల్లిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక భవనం నిర్మించాలని, వైకల్యం 100-80 శాతం ఉంటే రూ. 15 వేలు, 60 వరకు ఉంటే రూ.10వేలు, 40 శాతం వారికి రూ. 6 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరశురామ్, జననీ, నాగమణి, దుర్గారావు పాల్గొన్నారు. మునగపాక భవిత కేంద్రంలో విద్యార్థులకు శ్రీకాకుళానికి చెందిన పైడినాగరాజు దుప్పట్లు, ఫిజియోథెరపి వైద్యాధికారి కిరణ్‌కుమార్ రుమాళ్లు సమకూర్చగా వాటిని పిల్లలకు అందజేశారు. గోకులపాడులో దివ్యాంగ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

గోకులపాడులో ర్యాలీ

అనకాపల్లి పట్టణం, కశింకోట, కొత్తూరు, లక్ష్మీదేవిపేట, న్యూస్‌టుడే: అనకాపల్లి లక్ష్మీనారాయణనగర్‌లో దివ్యాంగులకు నిత్యాసర సరకులను తెదేపా నేత దాడి రత్నాకర్ అందజేశారు. కశింకోటంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు జిల్లా అంద ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొరుప్రోలు వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. అనకాపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో అక్షయ్, లక్ష్మి సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఉడ్‌పేట జీవీఎంసీ పాఠశాలలో ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ఎంఈఓ దివాకర్ ప్రదానం చేశారు.

నక్కపల్లి, కోటవురట్ల: నక్కపల్లిలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఎంఈఓ నరేష్, బహుమతులు అందజేశారు. కోటవురట్లలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేశారు.

అనకాపల్లిలో నిత్యావసరాలు అందిస్తున్న రత్నాకర్

బాధిత కుటుంబాలకు పరామర్శ

నక్కపల్లి, న్యూస్‌టుడే: జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు కుటుంబాన్ని మంత్రి అనిత పరామర్శించారు. కొండబాబు కుమార్తె సత్య మంగళవారం రాత్రి అకాల మరణం చెందారు. దీంతో కొండబాబు, ఆయన కుమారుడు నక్కపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ బుజ్జిలను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఎస్.రాయవరం, పాయకరావుపేట, న్యూస్‌టుడే: తెదేపా మాజీ మండల అధ్యక్షుడు దుబాసి తాతమ్మ అనే బాబ్జీ కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. బాబ్జీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

★ తెదేపా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జి.రాజబాబును అనిత పరామర్శించారు. ఇటీవల రాజబాబు మాతృమూర్తి ఇటీవల చనిపోయారు. పాయకరావుపేటలోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

జీఎస్టీ తగ్గింపుతో అందుబాటులో ధరలు

కశింకోట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో అన్ని వర్గాల ప్రజలకు ధరలు అందుబాటులోకి వచ్చాయని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనకాపల్లి దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తీడ, చరకాం గ్రామాలలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ తగ్గించడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చరకాం గ్రామాన్ని పరిశుభ్రం చేశారు. తాగునీటి కుళాయి వద్ద పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. యూనిట్ కోఆర్డినేటర్ యు.నాగేశ్వరరావు, ఎస్.మేరీ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

చరకాం గ్రామంలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురంలో ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. చెత్తాచెదారాన్ని తొలగించడంతోపాటు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో ర్యాలీ

డీసీసీబీలో అవినీతిపై చర్యలేవీ?

అనకాపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర సహకార బ్యాంకులో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ చేయాలని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు ఒక ప్రకటనలో కోరారు. 2018 వరకు జరిగిన అవినీతిపై గతంలో విచారణ చేసి 348 పేజీల నివేదికను సహకార రిజిస్ట్రార్‌కు విచారణాధికారులు సమర్పించినా ఇంతవరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మరింత అవినీతి చోటుచేసుకుందని తెలిపారు. వైకాపా పాలనలో చక్రం తిప్పిన అధికారులే ఇప్పుడూ కొనసాగుతున్నారన్నారు.

13న గౌరీపరమేశ్వరుల ఉత్సవం

మునగపాక: ఈనెల 13న గణపర్తిలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని సర్పంచి చదరం గణేష్‌నాయుడు అన్నారు. గణపర్తి రామాలయంలో బుధవారం గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. నాయకులు కర్రి రామనాగేశ్వరరావు కాళ్ల చంద్రమోహన్, ఆడారిగోపి, చదరం సత్తిబాబు, జగ్గారావు పాల్గొన్నారు.

కొత్త తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో కొనసాగుతున్న ప్రాథమిక పాఠశాలలకు కొత్త తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని ఎంఈఓ మళ్ల సూర్యారావు చెప్పారు. 'శిథిల భవనం-బోధన భారం' శీర్షికతో బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంపై ఆయన ఎంఈఓ-2 వి.సూర్యనారాయణతో కలిసి కొండవారిపాలెం, పెదయాతపాలెం, అప్పన్నపాలెం పాఠశాలలను పరిశీలించారు.

మహిళల కుంకుమ పూజలు

కొత్తూరు (అనకాపల్లి), నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి గాంధీనగరంలో బుధవారం నిర్వహించిన చండీయాగ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో మహిళలతో కుంకుమ పూజలు నిర్వహించారు. రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామాచార్యులు ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భద్రాచలం దేవస్థానం స్థానాచార్యులు అమరవాది మురళీ కృష్ణమాచార్యులు చేతుల మీదుగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, తెదేపా నాయకుడు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు పూజల్లో పాల్గొన్నారు. చినతీనార్లలో అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లిలోని గవరపాలెం సంత ప్రాంతంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. - మళ్ల రాముడు, అనకాపల్లి, ✓: పందులు తిరగకుండా చర్యలు తీసుకుంటాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి శాంతిపార్కులో పరిశుభ్రత లోపిస్తోంది. - రామచంద్రరావు, అనకాపల్లి, ✓: పార్కును శుభ్ర పరిచే చర్యలు చేపడతాం. - చక్రవర్తి, జోనల్ కమిషనర్

పాయకరావుపేట: ?: పాయకరావుపేటలో కుక్కల బెడద ఎక్కువైంది. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్నాయి. ఒంటరిగా వెళితే కరిచేస్తున్నాయి. - పి.శ్రీనివాస్, స్థానికుడు, ✓: కుక్కల సంచారం అదుపు చేసేందుకు చర్యలు చేపడతాం. - కె.డేవిడ్, ఈవో

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?:పాయకరావుపేటలోని నూకాలమ్మతోట వీధిలో పూర్తిస్థాయిలో వీధి దీపాలు వెలగడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. - ఎన్.సాయి, ✓: వీధి దీపాలు వేయిస్తాం. - కె.డేవిడ్, ఈవో

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కొండకర్ల ఆవ వద్ద మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ఆవ అందాలను చూడడానికి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. - బుజ్జి, కొండకర్ల, సమాధానం: పంచాయతీ నిధులతో మరుగుదొడ్లు నిర్మించడానికి కృషి చేస్తాం. - నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి



(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

అనర్గళం.. అభినందనీయం

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఉపన్యానం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు అనర్గళంగా ప్రసంగించి అందరి అభినందనలు అందుకున్నాయి. స్థానిక నలంద ఆంగ్ల మాధ్యమం ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోను ప్రభావం' అంశంపై విద్యార్థులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. చదువులకు ఉపకరిస్తున్నా హద్దుల్లో వినియోగిస్తేనే ప్రయోజనం ఉంటుందని వివరించారు. స్కూల్ అకడమిక్ ఇన్‌ఛార్జి కె.నాని పర్యవేక్షణలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, స్వేతబిందు, సౌమ్యలు వీటికి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. గెలుపొందిన ఎన్.భాషిణి ప్రియ, పి.ఫిర్షఖాన్. పి.తల్మ రేచల్‌లకు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఎన్.నాయుడు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ నాయుడు

ప్రసంగాలతో ఆకట్టుకున్నారు..

చోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉపన్యాసాల్లోని సందేశాలు అందరినీ ఆకట్టుకున్నారు. పట్టణంలోని విద్యార్థి జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభా పాటవ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా జరిగాయి. కృత్రిమ మేధ-భవిష్యత్‌లో వచ్చే మార్పులు అంశంపై విద్యార్థినులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ మోడల్స్‌ను వినియోగించడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ పోటీల్లో ఎ.జ్యోతి స్వరూపిణి, బి.జాహ్నవి, పి.బాలస్వర్ణ విజేతలుగా నిలిచారు. వీరికి విద్యార్థి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బండారు కాశీ బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్.అప్పలనాయుడు, గణితం ఉపాధ్యాయురాలు బి.ఉపాదేవి సహకరించారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ బండారు కాశీ

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

భాజపా ముఖ్య నాయకుల సమావేశం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : భాజపా వివిధ కమిటీల నియామకంపై ముఖ్య నాయకులతో ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి నాయుడమ్మ బుధవారం సమావేశమయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొగ్గ ఈశ్వర ప్రసాద్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పరవాడ రవి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పెద్దాడ అర్జునమ్మ తదితరులు పాల్గొన్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి నియామకంపై చర్చ జరిగింది.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** రివాల్వర్ రీటా, జనతా బార్, స్కూల్ లైఫ్, రాజు వెడ్స్ రాంబాయి, **ఆడి 2:** ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్ డ్యూయల్ **ఆడి 3:** ఆంధ్రా కింగ్ తాలుకా, **ఆడి 4:** జూటోపియా, ఆంధ్రా కింగ్ తాలుకా, **బంగార్రాజు:** ప్రీ వెడ్డింగ్‌షో, **రాజు:** జింగిరి, **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా సాయిలక్ష్మి: శివ, **పూర్ణా:** రాజు వెడ్స్ రాంబాయి

వినియోగదారులకు ఊరట.. నిరుద్యోగులకు ఉపాధి

విద్యుత్తు బిల్లుల వసూళ్లకు సేవా కేంద్రాలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

విద్యుత్తు బిల్లుల వసూళ్లకు సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. రాజీవ్ ఈపీడీసీఎల్ కాల్ సెంటర్ పేరిట వీటితో నిరుద్యోగులకు ఉపాధి లభించనుంది. మండలానికి ఒకటి చొప్పున ఇవి ఏర్పాటు చేసుకోవచ్చు. ఇప్పటి వరకు సరైన బ్యాంకు గ్యారంటీలు సమర్పించక జిల్లాలో ఎక్కడ ప్రైవేటు కేంద్రాలకు సైతం అనుమతి లభించలేదు. ఇప్పుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే కొందరికైనా ఉపాధి కలుగుతుంది. బిల్లుల చెల్లింపుల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగనున్నాయి.

★ జిల్లాలో ఎల్‌టీ విద్యుత్తు కనెక్షన్లు 2.54 లక్షలు, హెచ్‌టీలు 225 ఉన్నాయి. వీటి ద్వారా ప్రతినెల రూ.12 కోట్లు వరకు వసూలవుతోంది. చాలా మంది వినియోగదారులు బిల్లు సొమ్ములను ఆన్‌లైన్‌లోనే చెల్లిస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలు ఇంకా దీనికి అలవాటు పడడం లేదు. పట్టణాల్లోనూ 35 శాతం మంది ప్రతినెల విద్యుత్తు శాఖ కార్యాలయాల చుట్టూ తిరగడానికి అవస్థలు పడుతున్నారు. కొత్తగా ప్రతిపాదించిన సేవా కేంద్రాలు అందుబాటులోకి వస్తే ఇలాంటి వారందరికీ ఊరట లభిస్తుంది.

★ రూ.రెండు లక్షల బ్యాంకు గ్యారంటీతో సొంతస్థలం ఉన్న వారు వీటి ఏర్పాటుకు ముందుకు రావచ్చు. బిల్లు వసూళ్లకు అవసరమైన రూ.45 వేల ఖరీదైన ఎలక్ట్రానిక్ పరికరాలు సమకూర్చుకోవాల్సి ఉంది. కేంద్రం ఏర్పాటుకు అనుమతి లభించిన వారికి కమీషన్ల రూపంలో వచ్చే సొమ్ముతో ఆదాయం లభిస్తుంది. కేంద్రాల పరిధిలో ఉన్న విద్యుత్తు కనెక్షన్ల మేరకు రీఛార్జి చేయించుకోవాల్సిన మొత్తం ఆధారపడి ఉంటుంది.

★ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం ఈ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు నర్సీపట్నం విద్యుత్తు రెవెన్యూ కార్యాలయం ఏఏఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదన్నారు. ఔత్సాహికులు నేరుగా విద్యుత్తు సీఎండీకి లేదా అనకాపల్లి జిల్లా ఎస్ఈకి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

పంచసూత్రాలతో రైతులకు మేలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొంగలిపాకలో బుధవారం వ్యవసాయంలో పంచసూత్రాలపై ఆన్‌లైన్‌లో రైతులందరికి సీఎం చంద్రబాబు సందేశాన్ని చూపిస్తూ వ్యవసాయ రంగంలో ఉన్న సదుపాయాలన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పొందాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేష్, సర్పంచి నాయన సత్యనారాయణ, కింతలి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఉండూరు దేముడు పాల్గొన్నారు.

చోడవరం, నాతవరం : చోడవరం మండలంలోని 23 రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు ఎంతో కృషి చేస్తుందని తాండవ ఛైర్మన్ కరక సత్యనారాయణ పేర్కొన్నారు. వ్యవసాయాధికారి సుగణ ఆధ్వర్యంలో గొలుగొండపేటలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సిమెంటు దిమ్మె నిర్మాణంపై వివాదం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పి.పి.అగ్రహారంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం నిర్మించిన సిమెంటు దిమ్మె నిర్మాణంపై వివాదం నెలకొంది. గ్రామానికి కొత్తగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్తు లైన్ల పనుల్లో భాగంగా రోడ్డు పక్కన స్తంభం పాతి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉంచే దిమ్మె నిర్మాణానికి గుత్తేదారు పనులు చేపట్టారు. పక్కనే ఉన్న స్థలయజమాని అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు నిలిచిపోయాయి. దీనిపై స్థానిక తెదేపా నాయకుడు నైదాన నానిబాబు, గ్రామస్థులందరూ అక్కడే దిమ్మ నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. సర్వేయరు, వీఆర్వో వెళ్లి స్థలాన్ని పరిశీలించి ఆ స్థలం ప్రభుత్వానికి చెందుతుందని నిర్ధారించారు. అయితే తన భూమి చుట్టూ వేసుకున్న కంచె, సిమెంటు స్తంభాలను ధ్వంసం చేసి సిమెంటు దిమ్మ నిర్మించారని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

అ వీ ఇ వీ

ఏపీ పీఆర్ మినిస్టీరియల్ ఎన్నిక

రావికమతం, న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రావికమతం యూనిట్ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా సి.హెచ్.సింహాచలం వ్యవహరించారు. సంఘం అధ్యక్షుడిగా మండల పరిషత్ పరిపాలనాధికారి ఎన్.వి.హెచ్.ఆర్.ఎస్.స్వామి, ఉపాధ్యక్షులుగా బుచ్చెయ్యపేట మండల పరిషత్ అసిస్టెంట్ ఎస్.ఈశా ప్రియదర్శిని, సెక్రటరీగా జి.గంగాధర్, సహాయ కార్యదర్శిగా జి.ఎస్.వి.వి.శ్యామ్‌కుమార్ (ట్రెజరర్), ట్రెజరర్‌గా ఎన్.రాజు, డిస్ట్రిక్ట్ కౌన్సిలర్‌లుగా ఎ.సత్యనారాయణ, పి.ఎస్.వి.ఎస్ రామారావులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ మినిస్టీరియల్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎస్.సత్తిబాబు నూతన కమిటీతో ప్రమాణం చేయించారు.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా ఆసరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా బి.నాగరాజు ఎన్నికయ్యారు. వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎల్.సాంబమూర్తి, సహాయ కార్యదర్శిగా టి.కమలమ్మ, కోశాధికారిగా జి.గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైనవారికి తహసీల్దారు ఎస్వీ అంబేద్కర్, డిప్యూటీ తహసీల్దారు అప్పలనాయుడు అభినందనలు తెలిపారు.

వీఆర్పీల సంఘం అధ్యక్షుడిగా జగన్నాథం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి ఉపాధి పథకంలో పనిచేస్తున్న వీఆర్పీలు బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుచ్చెయ్యపేట ఉపాధి కార్యాలయంలో వీఆర్పీలందరూ సమావేశమయ్యారు. సంఘం మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి జగన్నాథం (చిట్టియ్యపాలెం), ఉపాధ్యక్షుడిగా యన్నంశెట్టి సన్యాసిరావు (కరక)తో పాటు మరి కొందరు సభ్యులుగా ఎన్నికయ్యారు.

27మంది కంటి శస్త్రచికిత్సకు ఎంపిక

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం ఖండివరంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు అరుణ, సిబ్బంది కలిసి 76 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 27 మందికి ఉచిత శస్త్రచికిత్సకు ఎంపిక చేసి ప్రత్యేక వాహనంలో తరలించారు. తెదేపా నాయకుడు అప్పలనాయుడు, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్‌కుమార్, నర్సింగ్ సిబ్బంది గిరిజ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ

నర్సీపట్నం అర్బన్: నిరాశ్రయులకు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త రాజాన సూర్యచంద్ర బుధవారం దుప్పట్లు అందజేశారు. ఆ పార్టీ నాయకుడు వెంకటరమణతో కలిసి వీధుల్లో తిరిగి వీటిని అందజేశారు. చలి పెరుగుతున్న నేపథ్యంలో తమవంతుగా సాయపడాలని ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు.

శ్మశానవాటికలో శ్రమదానం

నాతవరం: మన్యపురట్ల శ్మశాన వాటికలో గురువారం ఉపాధి శ్రామికులు శ్రమదానం చేశారు. సుమారు 150 మంది లోపల ఆవరణలోని తుప్పలు తొలగించారు. వారంలో ఒక రోజు సామాజిక బాధ్యతగా శ్రమదానం చేపడుతున్నామని తెదేపా నాయకుడు వనిమిన చిన్నారి తెలిపారు.

విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

గొలుగొండ, న్యూస్‌టుడే: విద్యుత్తు ద్వారా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఈ హేమవతి అన్నారు. ఏటిగైరంపేటలో బుధవారం రైతులతో పాటు గృహ వినియోగదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆ మేరకు మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నుంచి సరఫరా ఆగితే సొంతంగా ఎవరూ మెకానిక్ పనులు చేయరాదని చెప్పారు. సమస్య తలెత్తితే వెంటనే తమ సిబ్బందికి సమాచారం ఇస్తే మీ ఇబ్బందులు పరిష్కరిస్తామన్నారు. అవగాహన లేని పనులతో ప్రాణాలమీదకి తెచ్చుకోవద్దన్నారు.

జాగ్రత్తలు వివరిస్తున్న హేమవతి

బాధ్యతల స్వీకరణ

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలో గ్రామ-వార్డు సచివాలయాల పర్యవేక్షణాధికారి, డిప్యూటీ ఎంపీడీఓగా [illegible] బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెందుర్తి మండలంలో గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై చీడికాడ మండలానికి వచ్చారు. డిప్యూటీ ఎంపీడీఓగా కోటేశ్వరరావు విధుల్లో చేరారు. బుచ్చెయ్యపేట మండలంలో గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన చీడికాడకు వచ్చారు.

బుచ్చెయ్యపేట: మండలానికి ఇద్దరు డిప్యూటీ ఎంపీడీఓలు నియమితులయ్యారు. పంచాయతీ విభాగం డిప్యూటీ ఎంపీడీఓగా అనకాపల్లి లక్ష్మణరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పెందుర్తి మండలం ఎస్ఆర్ పురం గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. అలాగే సచివాలయాల పర్యవేక్షణ విభాగానికి డిప్యూటీ ఎండీఓగా అంబటి రాజా బాధ్యతలు స్వీకరించారు. డీపీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తూ పదోన్నతిపై వచ్చారు.

జ్యోతిర్మయిబాబా శతజయంతి వేడుకలకు సన్నాహాలు

బుచ్చెయ్యపేట: కోమళ్లపూడి శివారు అమరపురి ఆశ్రమంలో జ్యోతిర్మయిబాబా శతజయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఉదయం శాంతి పతాకావిష్కరణ, రోగులు, వృద్ధులకు పండ్లు, రొట్టెల పంపిణీ, ఐక్యారాధనలు, దివ్యగ్రంథం నుంచి ప్రవచనాలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఎంపీ సి.ఎం.రమేష్, ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్ రాజు, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి తదితరులు ఈ వేడుకలకు హాజరవుతారని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు.

ఆలయాల హుండీ ఆదాయం లెక్కింపు

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట దేవాదాయశాఖ ఆధీనంలోని రాజరాజేశ్వర స్వామి, శివ స్వామి ఆలయాల్లో హుండీల నుంచి రూ.45,170 ఆదాయం వచ్చింది. కార్తిక మాసం సందర్భంగా భక్తుల కానుకల రూపంలో ఈ మొత్తాన్ని బుధవారం లెక్కించారు. గతేడాది రూ.37,285 వచ్చిందని ఈవో ఆశ కిరణ్మయి పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మడి గోవింద, కోట నాగేశ్వరరావు, నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు కోట నీలవేణి, అర్చకులు భాస్కరరావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

చోడవరం పట్టణం : స్థానిక వేంకటేశ్వరుని దేవాలయంలో హుండీని లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వహణాధికారి కె.ఎస్.వి.తేజ, అర్చకులు శాంతారామాచార్యులు, సహాయ అర్చకులు ఆచార్యులు, శ్రీహరి సేవా సభ్యులు తదితరులు పాల్గొని హుండీలను లెక్కించారు. 69రోజులకుగాను భక్తుల ద్వారా 66,654 ఆదాయం వచ్చింది.

కళాశాలకు వసతులు సమకూర్చుతాం

మాకవరపాలెం, న్యూస్‌టుడే : మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గ్రామపెద్దల సహకారంతో నూతన భవనం తీసుకొచ్చేందుకు అందరు సహకరించాలని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలను బుధవారం సందర్శించిన క్రమంలో మాట్లాడుతూ కళాశాలకు అవసరమైన వసతులను గ్రామపెద్దలతో చర్చించి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు యర్రాపాత్రుడు, చిరంజీవులు, చిరంజీవిరావు, జీవన్‌రాయ్ రాము, నాని, కళాశాల ప్రిన్సిపల్ భరతమాత తదితరులు పాల్గొన్నారు. వర్షాలతో ఆగిన ఆ పనులు ప్రస్తుతం మొదలెట్టారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటా పెంపు, అంత్యోదయ కింద నెలకు 35కిలోల బియ్యం అందజేయడం తదితర అవసరాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు దివ్యాంగులకు హామీ ఇచ్చారు. పట్టణంలోని దివ్యాంగులతో బుధవారం తన నివాసంలో సమావేశమైన ఆయన మాట్లాడుతూ.. బ్యాటరీతో నడిచే మూడు చక్రాల స్కూటర్లను కార్పొరేట్ కంపెనీల సామాజిక బాధ్యత కింద ఇప్పించాలని కోరుతున్నారు. దివ్యాంగుల సామాజిక అవసరాల కోసం అవసరమైన భూమిని పట్టణంలో కేటాయించే అంశాన్ని పరిశీలిస్తానని పేర్కొన్నారు.

గ్రామపెద్దలతో మాట్లాడుతున్న అయ్యన్న

గుంతల రోడ్డుకు మోక్షం

గొలుగొండ, న్యూస్‌టుడే: చోద్యం కూడలి నుంచి జడ్పీ హైస్కూల్‌కు వెళ్లే రహదారి అడుగుకో గుంత ఏర్పడి ఐదేళ్లుగా విద్యార్థులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు. దీనిపై శాసన సభాపతి స్పందించి నాబార్డు నుంచి సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ. 60లక్షలు మంజూరు అయ్యేందుకు కృషి చేశారు. దీనికి నర్సీపట్నం మున్సిపల్ కౌన్సెలర్ చింతకాయల రాజేష్, తెదేపా మండల అధ్యక్షుడు అప్పలనాయుడు ఆగస్టులోనే శంకుస్థాపన చేశారు.

చోద్యంలో మొదలైన రోడ్డు పనులు

పంటకోతల వరకు ఉపాధి పనులొద్దు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కూలీల కొరత అధిగమించాలంటే వరికోతలు పూర్తయ్యేవరకు ఉపాధిహామీ పథకం పనులు నిలిపివేయాలని వేములపూడి ఎంపీటీసీ సభ్యుడు బోళెం రామప్రసాద్ సూచించారు. బుధవారం జరిగిన మండల సమావేశానికి మండలాధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. గ్రామాల్లో రోడ్ల వెంట తుప్పలు పెరిగిపోయాయని, ప్రమాదాలకు ఆస్కారం ఉన్నందున ఉపాధి హామీ పథకం కూలీల ద్వారా వాటిని తొలగించాలని జడ్పీటీసీ సభ్యురాలు ఎస్.రమణమ్మ కోరారు. సభ్యుల సూచనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని ఏపీవో సత్యవతి హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, ఎంపీడీవో ఉషశ్రీ, వైస్‌ఛైర్మన్లు రత్నం, తాత బాబు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

నర్సీపట్నం మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి

దివ్యాంగులు గౌరవప్రదంగా జీవించాలి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగులు సమాజంలో అందరిలాగే గౌరవప్రదంగా జీవించాలని సీనియర్ సివిల్‌జడ్జి శంకరరావు తెలిపారు. బుధవారం స్థానిక లక్ష్మీపురం రోడ్డులోని కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ దివ్యాంగులు ఆదరణ, తీర్చిదిద్దడం, పరిపూర్ణ జీవితం, ఉపాధి పొందేటట్టు చేయడం పూర్తిగా తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. మండల లీగల్ సర్వీస్ ద్వారా సలహాలు ఇస్తామన్నారు. ఎవరైనా ఆర్క్, దివ్యాంగుల సంఘం ద్వారా కేసు వేస్తే న్యాయవాది చీపురపల్లి సూర్యనారాయణ ఉచితంగా న్యాయ సేవలు అందిస్తారన్నారు. ఆర్క్ ప్రసాద్, న్యాయ మండలి వాలీంటరు సత్యనారాయణ, రమేష్, సంఘం అధ్యక్షుడు భూషణం, దుగ్గిరాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం, చీడికాడ: వీరనారాయణం భవిత కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి బి.దేముడమ్మ ఆదేశాలమేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీవీవీఎస్ఎస్ జగన్నాథం అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ ఉపాధ్యాయులు సత్యారావు పాల్గొన్నారు. చీడికాడ మండలం తురువోలు భవిత కేంద్రంలో ప్రత్యేక ఉపాధ్యాయులు దేముడుబాబు, సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు సర్పంచి మట్టా అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు బీశ్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచి రెడ్డి సన్యాసినాయుడు, బొడ్డు శ్రీరామ్మూర్తి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అయిషా చేతులమీదుగా అందజేశారు.

చోడవరంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి శంకరరావు

బుచ్చెయ్యపేట, రోలుగుంట: బుచ్చెయ్యపేట భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుంకర లక్ష్మి, ఎంఈఓలు గీత, కాశీవిశ్వేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు సత్యారావు, సహిత విద్య ఉపాధ్యాయులు బి.ఏ.రాజు, పోలిరాజు, దేముడునాయుడు పాల్గొన్నారు. రోలుగుంట భవిత కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓలు జాన్‌ప్రసాద్, జగ్గారావులు సంయుక్తంగా ప్రారంభించారు.

మాకవరపాలెం, నాతవరం : మాకవరపాలెంలో క్రీడా, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓలు ప్రసాదరావు, మూర్తి బహుమతులు అందజేశారు. దివ్యాంగ ఇంజినీరింగ్ అధికారి సోమశేఖర్‌ను అధికారులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు వరలక్ష్మీ, మంగ పాల్గొన్నారు. గునుపూడికి చెందిన డి.తులసి చదువుకు రూ. 10 వేలు, వి.వి.దుర్గకు రూ. 5 వేలు అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇంజినీరింగ్ యువతి చదువుకు రూ. 15 వేలు, గొలుగొండ మండలంలో బాధిత కుటుంబానికి నెలకు రూ. 2 వేలు పంపిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వరహాలబాబు, ఎస్సై తారకేశ్వరావు, ఏఓ పార్థసారథి, హెచ్.ఎం. పైల బాబు, తెదేపా నాయకుడు సీతారామ్, సహిత విద్య కోర్డినేటర్ నాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి: దేవరాపల్లి భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఎంఈఓలు ఉమ, ఉషారాణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండల పరిషత్ పాఠశాల హెచ్.ఎం. అవుగడ్డ కృష్ణస్వామినాయుడు, భవిత కేంద్ర ఉపాధ్యాయురాలు శ్రీదేవి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఒక్క రోజులోనే ధాన్యం డబ్బులు జమ

చీడికాడ, న్యూస్‌టుడే: ధాన్యం విక్రయించిన ఒక్కరోజులోనే రైతుల ఖాతాలో డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. చీడికాడలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ధాన్యం విక్రయించినా గత ప్రభుత్వం నెలల తరబడి డబ్బులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమం కోసం ముందుచూపుతో ధాన్యం విక్రయించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఖాతాలో డబ్బులు వేస్తామన్నారు. నియోజకవర్గంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకోస్తున్నామన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించేందుకు ట్రాక్టర్ ప్రారంభించారు.

చీడికాడ, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ ఏడీ రవీంద్రనాథ్, ఏఓ కృష్ణవేణి ఆధ్వర్యంలో చీడికాడలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం మండలస్థాయి వర్క్‌షాప్‌కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. రైతులకు రాయితీపై వేరుశనగ, మినుము, పెసర విత్తనాలు, భూసార పరీక్ష పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ జయమ్మ, ఎంపీడీఓ హేమసుందరరావు, తహసీల్దార్ కిశోర్‌లింకన్, కోనాం జలాశయం ఛైర్మన్ పోతల చిన్నంనాయుడు, జనసేన మండలాధ్యక్షుడు జి.వి.మూర్తి, చీడికాడ, దండిసురవరం సొసైటీల అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం, బొబ్బాది తాతారావు, పశుసంవర్ధకశాఖ ఏడీఏ చిట్టినాయుడు, మాడుగుల మార్కెట్టు కమిటీ వైస్‌ఛైర్మన్ రామగోవింద, గాలి బాలకృష్ణ, మాజీ ఎంపీపీ రమణమ్మ, మాజీ సర్పంచి గండి లక్ష్మి పాల్గొన్నారు.

కొలుగోలు వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు



మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

ఇసుక తవ్వకాల నిలుపుదల

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట వద్ద బొడ్డేరు గెడ్డలో ఇసుకను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. దీంతో స్థానికంగా ఉన్న భారీ నీటి పథకంతోపాటు చోద్యం, గుజ్జుమానుపాకల సమీపంలోని వంతెనలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యపై గత నెల 28న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి ఇసుక తవ్వకాలు అడ్డుకట్ట వేశారు.

పరారీలో నిందితుడికి రిమాండు

చీడికాడ, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పరారీలో ఉన్న మద్దాయి ఎట్టకేలకు బుధవారం పోలీసులకు చిక్కాడు. 2021లో చీడికాడ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన గంజాయి కేసులో అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలానికి చెందిన చల్లంగి సాగర్‌పై కేసు నమోదైంది. అప్పటినుంచి పరారీలో ఉండగా బుధవారం జి.మాడుగుల మండలం ఉప్పరగూడెం కూడలిలో ఉన్న సాగర్‌ను అరెస్టు చేసి, చోడవరం కోర్టులో హాజరు పరచినట్లు ఎస్సై సతీష్ చెప్పారు. నిందితుడికి న్యాయస్థానం 14 రోజులు రిమాండు విధించినట్లు పేర్కొన్నారు.

రెండు నెలల జైలు శిక్ష

చోడవరం : చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన బూరే చిలుకు అనే వ్యక్తికి రెండు నెలల సాధారణ జైలు శిక్షను స్థానిక జూనియర్ సివిల్(జూనియర్ డివిజన్)జడ్జి బి.సూర్యకళ బుధవారం విధించారు. 2018 డిసెంబరులో ఫీల్డ్ అసిస్టెంట్ రుద్రరాజు వంశీ వర్మ ఇచ్చిన ఫిర్యాదుపై చిలుకుపై ఉన్న అరెస్టు వారంట్‌ను అమలుకు వెళ్లి కోర్టుకు తీసుకొచ్చారు. ఫిర్యాదుదారుడితో రాజీ చేసుకుంటానని చెప్పడంతో జడ్జి బయటకు పంపారు. అదే అదనుగా తప్పించుకొని పారిపోవడంతో కేసు నమోదు చేశారు. దోషిగా నిర్ధారిస్తూ రెండు నెలల జైలు శిక్షతోపాటు రూ. 2వేల జరిమానా విధించినట్లు తీర్పులో పేర్కొన్నారు.

1000 కేజీల బియ్యం పట్టివేత

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెం గ్రామంలో రేషన్ బియ్యాన్ని గ్రామస్థులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. గ్రామంలో వాసవి రైస్ మిల్లుకు సుమారు టన్ను బియ్యం బస్తాలను (50కేజీలు చొప్పున 20 బస్తాలు) ఆటోలో తరలిస్తుండగా పట్టుకొని చోడవరం స్టేషన్‌కు తరలించారు. దీనిపై శిక్షణ ఎస్సై కమల భార్గవ్ కేసు నమోదుచేసి రేషన్ బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించారు.

27లీటర్ల నాటు సారా స్వాధీనం

చోడవరం, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలం కొత్తభూమి గ్రామంలో స్థానిక ఎక్సైజ్ అధికారులు దాడి చేసి 27 లీటర్ల నాటు సారా, 13.5 కిలోల బెల్లం, 15 కిలోల అమ్మోనియాను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ కె.వి.పాపనాయుడు తెలిపారు. సారా విక్రయంపై అందిన సమాచారం మేరకు ఎస్సై, సిబ్బంది దుంగ నాగరాజు ఇంట్లో తనిఖీలు చేయగా అమ్మకానికి సిద్ధం చేసిన సారా దొరికిందన్నారు. సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

కనుల పర్వం.. అంజన్న కల్యాణం

చోడవరం, న్యూస్‌టుడే: సీతారామపురంలోని సచ్చిదానంద సద్గురు రామానంద గురుపీఠంలో గురువు పరశరామ్ ధ్యాన మందిరంలో బుధవారం సువర్చల-హనుమత్‌ల కల్యాణ ఘట్టం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన ఈ ఘట్టం మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు జరిపారు. అతిథులుగా గొర్రపల్లి శ్రీ శివానంద ఆశ్రమం పీఠాధిపతులు విష్ణు దేవానంద మహారాజ్, రామకృష్ణ మఠానికి చెందిన శారదా నంద స్వామి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో పెద్దేరు ఒడ్డున కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం సామూహిక హనుమద్‌వ్రతాలు జరిగాయి. అర్చకుడు కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చోడవరంలో కల్యాణం నిర్వహిస్తున్న పీఠాధిపతులు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
ఆంధ్ర కింగ్ తాలూకా

స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపిక

గొరపల్లి (పెందుర్తి): పెందుర్తి మండలం గొరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కళ్లూరి మురళీహర్ష రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. గుంటూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అండర్-14 విభాగంలో మురళీహర్ష ప్రతిభ చాటి విశాఖ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.సుందర రామం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో అతడిని ఉపాధ్యాయులంతా అభినందించారు.

రైతులు సాగు పద్ధతులు మార్చుకోవాలి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు సాగు పద్ధతులు మార్చుకోవాలని జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, తదితర నాయకులు సూచించారు. 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని పెందుర్తి మండలం రాంపురంలోని రైతుసేవా కేంద్రంలో రైతులు, నాయకులు వీక్షించారు. మండల వ్యవసాయాధికారి చంద్రావతి, గ్రామ సచివాలయాధికారి గాయత్రి, పశు సంవర్ధక సహాయకుడు గోపాలకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సంతోష్‌నగర్‌లో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. –రామారావు, సంతోష్‌నగర్ ✓: వెలగని దీపాలను సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. –హరిబహుదూర్, వీధి దీపాల నిర్వహణాధికారి

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –డి.శేఖర్, ఎస్సీ, బీసీ కాలనీ, సబ్బవరం ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –వైరాజేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. –పి.వెంకటేశ్, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తరలిస్తాం. –డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలి నుంచి ఎన్టీపీసీకి వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. –కె.మధు, నాయుడుపాలెం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –లలిత, ఏఈ, ఆర్అండ్‌బి

ప్రతిభకు ఉపకారం.. భవితకు ప్రోత్సాహం..

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉపాధ్యాయుల సూచనలు

పరవాడ, న్యూస్‌టుడే

ప్రతిభ కలిగిన పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రోత్సహించి ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 8వతరగతి విద్యార్థులకు ఏటా జాతీయ ప్రతిభా పాటవ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) నిర్వహిస్తోంది. 2025-26 ఏడాదికి చెందిన పరీక్షకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 7వ తేదీన పరీక్ష జరగనుంది. ఇందులో ఎంపికైన వారికి 9 నుంచి ఇంటర్ పూర్తయ్యేవరకు ఏటా రూ.12వేలు చొప్పున నాలుగేళ్లపాటు అందుతుంది. ఇందుకోసం పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష 180 మార్కులకు ఉంటుంది. 90 మార్కులకు మెంటల్ ఎబిలిటీ(ఎంఏటీ), మరో 90మార్కులకు స్కాలస్టిక్ ఎబిలిటీ టెస్టు(ఎస్ఏటీ) ఉంటుంది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సూచనలు వారి మాటల్లోనే.

పరీక్షకు సన్నద్ధమవుతున్న లంకెలపాలెం విద్యార్థులు

గత ప్రశ్నపత్రాల సాధన అవసరం

ఏడు, ఎనిమిది తరగతులకు సంబంధించి గణిత శాస్త్రంలోని సంఖ్యలు, ఆల్జీబ్రా, డేటా హ్యాండ్లింగ్, రేఖాగణితం, క్షేత్ర గణితం, ఆకారాలు, నమూనాలు, బీజగణితం, వాస్తవ జీవితంలో గణిత ఉపయోగాలు వంటి అంశాలపై పూర్తి విశ్లేషణ, అవగాహన కలిగి క్షుణ్ణంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చు. సామాన్యశాస్త్రంలో 7, 8 తరగతులకు సంబంధించిన ఎన్‌సీఈఆర్టీ పుస్తకాల్లోని కణ నిర్మాణం, విద్యుత్తు, ప్రత్యుత్పత్తి, సూక్ష్మజీవులు, మానవ శరీర వ్యవస్థ, పర్యావరణం వంటి అంశాలపై క్షుణ్ణంగా చదవాలి. కోడింగ్, డీకోడింగ్‌పై దృష్టి సారించాలి. –గొరుపూటి పైడిరాజు, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు, పెదముషిడివాడ ఉన్నత పాఠశాల

పాఠ్యాంశాల రివిజన్‌తో సత్ఫలితాలు

సాంఘిక శాస్త్రంలో 7, 8 తరగతుల సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలి. ప్రతి యూనిట్‌లోని ప్రధాన అంశాలను గుర్తు ఉంచుకోవాలి. ప్రధాన తేదీలు, సంఘటనలు, రాజ్యాంగ నిబంధనలు వంటి వాటిని ప్రత్యేక దృష్టితో చదవాలి. సాధన కోసం పూర్వ ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టులు, క్విజ్‌లను ఉపయోగించుకోవాలి. పాఠ్యాంశాలను రివిజన్ చేసుకోవాలి. ఈ పరీక్ష బహుళైచ్ఛిక విధానంలో ఉంటుంది. 7, 8 తరగతుల సైన్స్, సోషల్, గణితంపై పట్టు సాధిస్తే ఈ ఉపకారవేతనాన్ని సులువుగా పొందవచ్చు.

–జి.ముత్యాలనాయుడు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, పెదముషిడివాడ

గురువులు చెప్పిన వాటిపై దృష్టి సారించాలి

విద్యార్థులు పాఠ్యాంశ జ్ఞానంతో పాటు మానసిక విశ్లేషణ నైపుణ్యాన్ని పెంపొందించే అంశాలపై సాధన చేయాలి. ఎస్ఏటీ, ఎంఏటీ రెండింటిలోనూ మంచి మార్కులు సాధిస్తే ఉపకార వేతనానికి ఎంపిక కావచ్చు. అదనపు తరగతుల్లో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలపై దృష్టి పెట్టాలి. పాఠ్యాంశాలతో పాటు ఇతర అంశాలపైనా పట్టు సాధిస్తే అత్యధిక మార్కులు సాధించడం సులభం. ఈ పరీక్ష వ్యవధి 3 గంటలు గనుక విధిగా సమయపాలన పాటించాలి. –రౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం హైస్కూలు

అ వీ ఇ వీ

'పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు'

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల విషయంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. పెందుర్తిలో బుధవారం వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. పవన్‌కల్యాణ్ ఒక ప్రాంతానికో, కులానికో, జాతికో సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి వాడని అన్నారు. కొబ్బరి చెట్ల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలను కొందరు తెలంగాణ నాయకులు వక్రీకరిస్తున్నారన్నారు. వారి దురుద్దేశాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను వారికి ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని పెందుర్తి ఎంఈవో-1 కె.సువర్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా చినముషిడివాడ శాంతినగరం మండల పరిషత్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులైన బాలలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హిందీ బోధకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పెందుర్తి, న్యూస్‌టుడే: సరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించడానికి స్కూల్ అసిస్టెంటు నియామకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పెందుర్తి ఎంఈవో-1 కె.సువర్ణ ఓ ప్రకటనలో కోరారు. తాత్కాలిక ప్రాతిపదికన చేపట్టే ఈ నియామక ప్రక్రియలో ఎంపికైన వారికి నెలకు రూ.12,500 చొప్పున ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 7వ తేదీ వరకు గౌరవ వేతనంగా చెల్లిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 5వ తేదీలోగా పెందుర్తి మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని కోరారు.

నిరాశ్రయులకు ఆశ్రయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడిలోని విస్టం ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో కొన్నాళ్లుగా సంచరిస్తున్న నిరాశ్రయులకు పోలీసులు ఆశ్రయం కల్పించారు. ఈ మేరకు స్థానికులు అనాథలుగా గుర్తించిన సుమారు 55ఏళ్లు పైబడిన ఇద్దరు వ్యక్తులను బుధవారం పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రయం కల్పించినట్లు సీఐ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు.

ఘనంగా హనుమత్ వ్రతం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి లంకెలపాలెం కూడలిలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో బుధవారం ఉదయం హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు. మార్గశిర శుద్ధ త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు పరవాడ మండలంలోని ఉపాధ్యాయులకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల మైదానంలో క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ ప్రారంభించారు. ఉపాధ్యాయినులకు త్రోబాల్, ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరిగాయి. అనకాపల్లిలో డివిజన్ స్థాయిలో త్వరలో జరగనున్న త్రోబాల్‌కు 12మందిని, క్రికెట్‌కు 17 మందిని ఎంపిక చేసినట్లు ఎంఈవోలు పేర్కొన్నారు.

శిక్షణార్థులకు పుస్తకాల వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలో బ్రిడ్జ్ ఐటీ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహికులకు ఎంఎస్ఎంఈలో వృత్తి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందుతున్న వారికి గురువారం యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.రాజేష్ పుస్తకాలు పంపిణీ చేశారు. త్వరలో మరో బ్యాచ్‌కు 20 రోజుల పాటు శిక్షణ అందిస్తామని నిర్వాహకులు విజయ్‌కుమార్ తదితరులు పేర్కొన్నారు.

నగర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ మహా నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పరిధిలో రూ.3.53 కోట్లతో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు జరిగాయి. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ వచ్చే జీవీఎంసీ ఎన్నికల నాటికి వార్డుల్లో సంపూర్ణంగా అభివృద్ధి పనులు చేపట్టి మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మేయర్ పీలా మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టాక జీవీఎంసీ పరిధిలో సుమారు రూ.300 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయించానన్నారు. అంతకుముందు పెందుర్తి ప్రధాన రహదారి వద్ద రూ.1.55 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బృందావన్ గార్డెన్స్‌లో రూ.1.98 కోట్లతో క్రీడా థీమ్‌పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శానాపతి వసంత, ఎస్ఈ కె.శ్రీనివాసరావు, జోన్-8 ఈఈ దిలీప్, డీఈ ప్రవీణ్, ఏఈ శివరామ్‌ప్రసాద్, భాజపా కన్వీనర్ గొర్లె రామునాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలం నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం కల్వరీ చర్చిలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ మండలాలకు చెందిన పాస్టర్లు, బిషప్‌లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేకు కోసి అందరికీ తినిపించారు. ఎలమంచిలి ప్రదీప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం పాస్టర్లకు, మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం చేపట్టిన సామూహిక విందులో అందరూ పాల్గొన్నారు.

క్రిస్మస్ కేకును కోస్తున్న బిషప్‌లు

శంకర్ ఫౌండేషన్‌కు చేయూత

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ యాజమాన్యం సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా రూ.18.64 లక్షలు విలువ చేసే 'రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ స్క్రీనింగ్' పరికరాన్ని బహూకరించింది. దాన్ని సంబంధిత కంపెనీ డైరెక్టర్ కమొడోర్ రాకేశ్‌ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యాజమాన్యానికి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు.

షిప్‌యార్డు యాజమాన్యం సమకూర్చిన పరికరంతో అధికారులు, ఫౌండేషన్ ట్రస్టీలు

అమ్మవారి ప్రసాదాలు సిద్ధం

తయారైన లడ్డూలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ అధికారులు ప్రసాదాలు సిద్ధం చేశారు. రెండో గురువారం 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు 45 వేల లడ్డూలు, 20 వేల పులిహోర, 15 వేల చక్కెర పొంగలి ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేశారు. తొలి గురువారం రద్దీ దృష్ట్యా పోలీసులు కొన్ని సూచనలు చేశారు. ఆ మేరకు పార్కింగ్ ప్రదేశంలో ఉన్న ప్రసాదాల విక్రయ కౌంటర్లను మరోచోటకు మార్చారు. దీంతో కాస్త అమ్మకాలు తగ్గాయి. ఈ వారం అలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టారు.

నేడు భారీ అన్నసమారాధన

వెన్నెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలో శ్రీమరిడిమాంబ అమ్మవారి నెల పండగ గురువారం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు జరుగుతాయని, మధ్యాహ్నం 12 గంటల నుంచి జరిగే భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా బుర్రకథ ప్రదర్శన ఉంటుందని, భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సబ్బవరం, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆబ్కారీ సీఐ డి.అనిల్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పరవాడ మండలం తానాంలో మంగళవారం రాత్రి ఓ దుకాణంలో 8 క్వార్టర్ సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకుని దుకాణ యజమాని రొంగలి రమణ (57)ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే కలపాకలో బొండా లక్ష్మి (43)ని అరెస్టు చేసి ఆమె నుంచి 9 క్వార్టర్ సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. నిందితులను బుధవారం కోర్టుకు తరలించామన్నారు.

ఉద్యోగమేళాలో 25మంది ఎంపిక

ఉద్యోగ మేళాకు వచ్చిన అభ్యర్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో(యూఈఐ-జీబీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. మొత్తం 65మంది హాజరు రాగా నాలుగు కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 25మంది ఎంపికైనట్లు ప్రకటించారని యూఈఐ-జీబీ డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీకి 9, టాటా ఎలక్ట్రానిక్స్‌కు 6, అపోలో ఫార్మసీకి 3, టెయో ల్యాబ్‌కు ఏడుగురిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా కాలువ నిర్మాణం'

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ గెడ్డవాగులో ప్రభుత్వ నిధులు వెచ్చించి నిబంధనలకు విరుద్ధంగా సీసీ కాలువ నిర్మాణం చేపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పరవాడ మండల తెదేపా కార్యదర్శి పైలా చినఅక్కునాయుడు తదితరులు డిమాండ్ చేశారు. గెడ్డవాగు స్థలం చాలా మేరకు ఉన్నప్పటికీ దాన్ని కొంతమేర వదిలేసి పిల్ల కాలువ మాదిరిగా నిర్మించడమేమిటని ప్రశ్నించారు. గెడ్డవాగు స్థలానికి కనీసం సర్వే హద్దులు కూడా నిర్ణయించకుండా కాలువ నిర్మాణ పనులు చేపట్టడం తగదన్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

దర్పణం

నీటి పథకం పూర్తయ్యేదెప్పుడో..

సబ్బవరం మండలం అమృతపురం శివారు సూరెడ్డిపాలెంలో పాత మంచినీటి పథకం శిథిలావస్థకు చేరింది. దాంతో ప్రభుత్వం కొత్త పథకం మంజూరు చేసింది. ఆ మేరకు పనులు చేపట్టి ఏడాది పూర్తయినా ఇంకా కొనసా..గుతూనే ఉంది. ప్రస్తుతం పాత ట్యాంకు ద్వారా క్లోరినేషన్ చేయని నీటినే తాగాల్సి వస్తున్నందున వెంటనే కొత్తది పూర్తయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, సబ్బవరం

స్తంభాలు వేసి వదిలేశారు..

95వవార్డు పరిధి పొర్లుపాలెంలో నాలుగేళ్ల క్రితం విద్యుత్ స్తంభాలు వేసి వాటికి వైర్లు బిగించకుండా వదిలేశారు. ప్రస్తుతం ఉన్న వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని సరిచేయాలని స్థానికులు పలుమార్లు మొరపెట్టుకోగా అప్పట్లో స్తంభాలు వేశారు. వేలాడుతున్న వైర్లను స్తంభాలకు బిగించకుండా వదిలేయడంతో నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వేపగుంట

నాయుడుపాలెంలో పశు వైద్య శిబిరం

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: మండలంలోని నాయుడుపాలెంలో బుధవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది మూగజీవాలకు టీకాలు వేశారు. ఈనెల 15వ తేదీ వరకు గ్రామాల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని వాడచీపురుపల్లి పశువైద్యాధికారి పి.సురేశ్‌కుమార్ కోరారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజల్లో పేదరిక నిర్మూలనకు డ్వాక్రా సంఘాల మహిళలను బలోపేతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ బి.లక్ష్మీపతి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు రానున్న అయిదేళ్లలో చేపట్టబోయే ప్రణాళికలపై వెలుగు సిబ్బంది, గ్రామ సంఘాల సభ్యులు, ఆనందపురం మండల సమాఖ్య సిబ్బందికి బుధవారం నుంచి చేపట్టిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీటీడీసీ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీపీఎం వైదేహి, ఆనందపురం, పెందుర్తి మండలాల ఏపీఎంలు ఎస్తేర్ రాణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి

ఇరుముడుల సమర్పణ

కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో బుధవారం ఇరుముడుల సమర్పణ సంప్రదాయబద్ధంగా జరిగింది. మండల దీక్షలు చేపట్టిన పలువురు భక్తులు అయ్యప్ప సన్నిధిలో దీక్షలు విరమించారు. కుటుంబాలతో సహా ఆలయానికి విచ్చేసి గురుస్వాములతో ఇరుముడులు కట్టించుకున్నారు. శరణుఘోషతో మణికంఠుడిని ఆరాధించి పడిమెట్లపై నుంచి ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఇరుముడి ద్రవ్యాలను సమర్పించి మాల విసర్జన చేశారు. అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, దర్శన ఏర్పాట్లు చేశారు.

దివ్యాంగులకు ఉపకరణాలు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో బుధవారం దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా 90మందికి రూ.9.25 లక్షల విలువ గల వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాలు తదితర ఉపకరణాలను సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్‌శర్మ అందజేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులంతా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. జీఎం పద్మప్రియ, సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందుకున్న వారితో ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ తదితరులు

యూకో బ్యాంక్

బాలచెరువు బ్రాంచ్ (1588)

సెక్టార్-3, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్, విశాఖపట్నం-530032. E-mail: balach@ucobank.co.in, Ph: 0891-2518560 / 2519121.

{(Rule 8(1)} **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారము **యూకో బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీమతి గొర్రెపాటి సత్య రామ శిరీష దేవి,** భర్త : గొర్రెపాటి శ్రీనివాసరావు, చిరునామా: డి.నెం.31-58-24/24, గ్లోరియా పబ్లిక్ స్కూల్ దగ్గర, దువ్వాడ, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. **2. శ్రీ గొర్రెపాటి శ్రీనివాసరావు,** తండ్రి : సాంబశివరావు, చిరునామా: డి.నెం.31-58-24/24, గ్లోరియా పబ్లిక్ స్కూల్ దగ్గర, దువ్వాడ, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. **3. శ్రీ కొరిపల్లి మునేశ్వరరావు,** తండ్రి : కె. గంగరాజు, చిరునామా: డి.నెం.6-81-518, ఎమ్ఐజి-26, ఫ్లాట్ నెం.ఎస్1, కళింగ బ్లాక్, వినాయక గుడి, విశ్వేశ్వరాయ నగర్, బిహెచ్‌పివి పోస్ట్, విశాఖపట్నం-530012 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.15,15,600.46 పై** (అక్షరాల పదిహేను లక్షల పదిహేను వేల ఆరు వందల రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు, 2002 నందలి రూలు 8 ప్రకారము ఈ రోజున దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.01.12.2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీత చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.15,15,600.46 పై** (అక్షరాల పదిహేను లక్షల పదిహేను వేల ఆరు వందల రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) మరియు చెల్లింపు చేయు తేదీ వరకు వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥ వాటితో కలిపి **యూకో బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

అనకాపల్లి జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రీ, పరవాడ మండలం, విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధిలో, లంకెలపాలెం గ్రామం వద్ద రామ్ నగర్ లే అవుట్ లోని ప్లాట్ నెం. 82, ఎస్.నెం. 173 లోని 300 చ॥గ॥లు / 250.83 చ॥మీ॥లు స్థల విస్తీర్ణంతో గల ఎసి షీట్ రూఫ్ భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.87, **పడమర** : ప్లాట్ నెం.83, **ఉత్తరం** : ప్లాట్ నెం.81. **కొలతలు: తూర్పు వైపు** : 45 అ॥లు / 13.72 మీ॥లు, **దక్షిణం వైపు** : 60 అ॥లు / 18.29 మీ॥లు, **పడమర వైపు:** 45 అ॥లు / 13.72 మీ॥లు, **ఉత్తరం వైపు** : 60 అ॥లు / 18.29 మీ॥లు.,

డాక్యుమెంట్స్ వివరములు : ఒరిజినల్ సేల్ డీడ్ నెం.6060/2022, తేది.20.10.2022, లంకెలపాలెం జాయింట్ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ కొరిపల్లి మునేశ్వరరావు గారి పేరున కలదు.

తేది : 01-12-2025
ప్రదేశం : విశాఖపట్నం

అధీకృత అధికారి
యూకో బ్యాంక్



ఈనాడు అనంతపురం

ఇక నుంచి 'మొబైల్ ఫోన్ మీ ఇంటికే'

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత దగ్గర సేవలు అందించడానికి జిల్లా పోలీసు శాఖ వినూత్న ప్రయోగాలు చేస్తుంటుంది. ఈ సేవలు పొడిగింపుగా 'మీ మొబైల్.. మీ ఇంటికే' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఎస్పీ జగదీష్ ప్రారంభించనున్నారు. పోగొట్టుకున్న చరవాణులను పోర్టల్, సీఈఐఆర్ ద్వారా ఫిర్యాదులను స్వీకరించి వాటిని గుర్తించి, బాధితులకు నేరుగా వారి గృహాల వద్దకు వెళ్లి అందజేయడం ఈ కార్యక్రమ ఉద్దేశం. సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ పద్ధతుల సాయంతో పోలీస్ బృందాలు గుర్తించిన మొబైల్ పరికరాలను సంబంధిత యజమానులకు పారదర్శకంగా, వేగంగా తిరిగి అందజేయనున్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్లకు పలుమార్లు రావాల్సిన అవసరం లేకుండా, సేవలను ఇంటివద్దే తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఎస్పీ బుధవారం పత్రికా ప్రకటనలో ప్రజల భద్రతతోపాటు వారి వస్తువుల రక్షణ కూడా తమ బాధ్యతని పేర్కొన్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయశంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులు జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 27.5 నుంచి 30.5 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 18.4 నుంచి 21.9 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈశాన్య దిశగా గాలులు గంటకు 10 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం గాలిలో తేమ 90 శాతం, మధ్యాహ్నం 70 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

నిలబడలేక.. ఓపిక లేక..

ఉమ్మడి జిల్లా నుంచి వైద్యసేవలకు అనంతపురం జీజీహెచ్‌కు నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. అయితే ఉదయం నుంచి గంటల తరబడి క్యూలో నిల్చుంటే గానీ ఓపీ చిట్టీ దొరకని పరిస్థితి. పిల్లలతో వచ్చిన మహిళలు, వృద్ధులు ఎక్కువ సమయం నిల్చోవాలంటే ఇబ్బందికరంగా మారింది. ప్రతిరోజూ ఇలా ఇక్కట్లపాలవుతున్నా కనీసం తాకిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టడం లేదు. - ఈనాడు అనంతపురం

నకిలీ పత్రాలతో.. ఇళ్ల పట్టాలు

➡ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు ➡ నాయకుల దందా ➡ గుత్తిలో ఇదీ పరిస్థితి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో నకిలీ ఇళ్ల పట్టాల దందా యథేచ్ఛగా సాగుతోంది. కొందరు నాయకులు అనుచరులుగా ఉంటూ అక్రమ మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ సృష్టిస్తూ.. ఒక్కో పట్టాకు రూ.10వేల నుంచి 15 వేల దండుకుంటున్నారు. ఇళ్ల పనులకే మరోప్రాంతానికి బదిలీ అయిన అధికారులతోపాటు మృతుల సంతకాలను ఫోర్జరీ చేస్తున్నారు. దీంతో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలను సొంతం చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు ఇస్తామని ప్రకటించింది. ఈనేపథ్యంలో నిజమైన పట్టాలు ఉన్నవారితోపాటు నకిలీవి ఉన్నవారు కూడా దరఖాస్తు చేసుకుంటున్నారు. గుత్తిలోనే సుమారు వెయ్యి నకిలీ పట్టాలు ఉన్నట్లు అంచనా. పట్టణానికి చెందిన నలుగురు నకిలీ పట్టాల దందాను నడిపిస్తున్నారు.

✦ పట్టణంలోని చెర్లోపల్లిలోనే ఓ వైకాపా నాయకుడు రూ.లక్షల విలువైన సుమారు 10 సెంట్ల స్థలానికి నకిలీ పట్టాలతో ఇళ్ల మంజూరుకు దరఖాస్తు చేసుకున్నాడు.

✦ సర్వే నంబరు 609లో ప్రభుత్వం పదేళ్ల కిందట పేదలకు ఇళ్ల పట్టాలను మంజూరు చేసింది. అనేక మంది స్థలాలను ఆక్రమించి నివాసాలను ఏర్పాటు చేసుకుని పట్టాల కోసం నిరీక్షిస్తుండగా... ఓ నాయకుడు వారి నుంచి డబ్బు వసూలు చేసి నకిలీ పట్టాలు అంటగట్టాడు. ✦ జెండాగేరిలో ఇద్దరు ఓ స్థలం తమదంటే తమదని పోటీపడుతున్నారు. అందులో ఒక దళారీ ద్వారా నకిలీ పట్టాను సృష్టించుకున్నాడు. దీంతో ఇరువర్గాల వారు పరస్పరం దాడులకు పాల్పడ్డారు.

నకిలీ పట్టా ఇలా..

అక్రమంగా రిజిస్ట్రేషన్లు...

నకిలీ పట్టాలతో చాలా మంది తమ ఆధీనంలో ఉన్న నివేశన స్థలాలు, ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఈ వ్యవహారంలో కొందరు వీఆర్వోలు ప్రజల నుంచి రూ.వేలల్లో లంచాలు తీసుకుంటూ స్థల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు. వాటిని ఆధారం చేసుకుంటూ అధికారులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.

✦ ఓ ప్రజాప్రతినిధి సమీప బంధువు నేమితాబాద రోడ్డులో రెండు ఎకరాల అసైన్డ్ భూమిలో ప్లాట్లు వేసి.. ప్రజలకు విక్రయించి, నకిలీ పట్టాలు ఇచ్చి సొమ్ము చేసుకున్నాడు.

✦ ఓ మాజీ ప్రజాప్రతినిధి కుమారుడు గుత్తిలోని దోబీఘాట్ స్థలంలో 80 మందికి నకిలీ పట్టాలు తయారు చేయించి ఇచ్చాడు. పాత ఇళ్లకు పట్టాలు లేకపోవడంతో అనేక మంది దళారుల ద్వారా వాటిని తీసుకున్నారు. నకిలీవని వారికి తెలియదు. ✦ ఇటీవల ఉండగా కొత్తగా ప్రభుత్వం 250 ఇళ్లను మంజూరు చేసింది. గృహ నిర్మాణానికి నకిలీ పట్టాలు పుట్టుకొస్తున్నాయి. పొజిషన్ సర్టిఫికెట్లను ఇవ్వాలని గృహనిర్మాణశాఖ అధికారులు చెబుతుండటంతో నకిలీ పట్టాలకు సొమ్ములిచ్చిన వారు లబోదిబోమంటున్నారు. కొందరు రెవెన్యూ ఉద్యోగులు దళారీల అవతారం ఎత్తి కార్యాలయానికి వచ్చే ప్రజలతో సమాచారం సేకరిస్తూ నకిలీ పట్టాలను జారీ చేస్తున్నారు.

పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకుంటున్నాం

-సూర్యనారాయణ, ఏఈఈ, గృహనిర్మాణశాఖ

తాము పట్టాలు తీసుకోవడంలేదు. స్థలాలు తమ ఆధీనంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులతో పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నాం. నకిలీ పట్టాలు ఆటకట్టించేందుకే ధ్రువీకరణ పత్రాలు కోరుతున్నాం. వాస్తవ పట్టాలను పరిశీలించి.. తీసుకుంటున్నాం.

వంద రోజుల కార్యాచరణకు మార్గదర్శకాలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ 100 రోజుల కార్యక్రమాన్ని అమలు చేయనుంది. ఈ కార్యాచరణకు సంబంధించిన మార్గదర్శకాలు బుధవారం సాయంత్రం విడుదల చేసింది. డిసెంబరు 6 నుంచి మార్చి 12 తేదీ వరకూ ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అమలు చేయాల్సి ఉంటుంది. మార్గదర్శకాలతోపాటు, మెటీరియల్, మాదిరి ప్రశ్నపత్రాలు, స్లిప్ టెస్టులను విడుదల చేశారు. ఉపాధ్యాయుల లీప్‌యాప్‌లో వాటిని పంపించారు. రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవుల్లో కూడా ఈ కార్యక్రమం అమలు చేయాల్సి ఉంటుంది. సంక్రాంతి పండగ 3 రోజులు మాత్రమే ఈ శిక్షణకు మినహాయించారు. ఉదయం 8-9 గంటల మధ్య రెమిడియల్ తరగతులు నిర్వహించాలి.

వైభవంగా హనుమద్ వ్రతం

అంజన్న నామస్మరణతో హోరెత్తిన కసాపురం

వజ్ర కవచాలంకరణలో అంజన్న మూలవిరాట్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కసాపురం నెట్టికంటి స్వామి సన్నిధిలో బుధవారం అశేష భక్తజనం మధ్య హనుమద్ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయాన్నే మూలవిరాట్ అంజన్నకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి.. వజ్ర కవచాలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని పులకించిపోయారు. ఈ సందర్భంగా విశేషాలంకరణ చేసిన వేదికపై ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి.. వేదపండితులు హనుమద్ వ్రతాన్ని చేపట్టారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో హనుమాన్ దీక్ష మాలధారులు వచ్చారు. వారు తెచ్చిన ఇరుముడిలోని ద్రవ్యాలు, ఇతర పూజా సామగ్రితో వేదపండితులు ఉత్సవమూర్తికి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం మాలధారులతో దీక్షను విరమింపజేశారు. భక్తజనం అంజన్న నామస్మరణతో కసాపురం హోరెత్తింది. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.

హనుమద్ వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

వ్రతంలో పాల్గొన్న మాలధారులు

రూ.17 లక్షలతో విద్యుత్తు రక్షక్

ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: మీరు పనిచేయకపోతే ఇంట్లో మొదలుకుని పరిశ్రమల వరకూ ఎక్కడా ఏ పని జరగదు. అంతా చీకటి మయం అవుతుంది. క్షేత్రస్థాయిలో లైన్‌మెన్ మొదలు కార్యాలయంలో కూర్చుని పనిచేసే అధికారి వరకూ 24 గంటలు పనిచేస్తేనే ప్రజలందరూ సంతోషంగా వెలుగులో ఉండగలుగుతారు. ఓ పది నిమిషాలు కరెంటు పోయినా ప్రజలు ఉండలేక తిట్ల దండకం అందుకుంటారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. విద్యుత్తు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూ.17 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్తు రక్షక్ వాహనాన్ని బుధవారం అనంతపురం జేఎన్‌టీయూ రోడ్డులో విద్యుత్తుశాఖ ప్రధాన కార్యాలయం ఆవరణలో మంత్రి ప్రారంభించారు. విద్యుత్తు పనులపై అవగాహన లేకపోయినా పనులు చేసేందుకు ప్రయత్నిస్తూ రైతులు, ప్రైవేట్ వ్యక్తులు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమన్నారు. అనంతరం ఎస్పీడీసీఎల్ విద్యుత్తు విజిలెన్స్ సీవీవో జనార్దన్‌నాయుడు మాట్లాడుతూ.. సమస్యలపై ఉద్యోగులు స్పందించకపోతే అధికారుల దృష్టికి లేదా 1912 టోల్‌ఫ్రీ నంబరుకు తెలియజేస్తే అధికారులు పరిశీలించి పరిష్కరించటంతోపాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపైనా చర్యలు తీసుకుంటారన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు తీసుకువచ్చి కళాకారులతో లఘుచిత్రాలను తీసి విడుదల చేయటంలో అప్పటి విద్యుత్తుశాఖ ఎస్ఈ సంపత్‌కుమార్, ప్రస్తుత విజిలెన్స్ సీఐ విశ్వనాథ్‌చౌదరి కృషిచేశారన్నారు. అనంతపురం విద్యుత్తు శాఖ ఎస్ఈ శేషాద్రిశేఖర్ కృషితో దాతల సాయం తీసుకుని విద్యుత్తు రక్షక్ వాహనం సమకూర్చారని వివరించారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ తదితరులు

ఆకతాయి వికృతం.. పోయింది నిండు ప్రాణం

■ ఎనిమిది రోజులుగా మృత్యువుతో పోరాడి మరణం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: చక్కగా చదువుకుని విద్యాబుద్ధులతో ఉజ్వల భవిష్యత్తు అందుకోవాల్సిన ఓ బాలిక, ఓ ఉన్మాద విద్యార్థి ఆగడాలకు బలైంది. ఉత్తమ భవితకు బాటలు వేసుకోవాల్సిన విద్యార్థి గతి తప్పిన చర్యలకు నిండు ప్రాణం అనంత వాయువుల్లో కలిసింది. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన విద్యార్థిని స్పందన (17) ధర్మవరం పట్టణం ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇదే మండలానికి చెందిన విద్యార్థి ధర్మవరం పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. రోజూ కళాశాలకు ఆర్టీసీ బస్సులో వెళ్లే క్రమంలో గత నెల 26న విద్యార్థి.. విద్యార్థినికి అసభ్యకర సంజ్ఞలు చేశాడు. విద్యార్థిని ప్రశ్నించడంతో దుర్భాషలాడుతూ బస్సులోనే విచక్షణారహితంగా దాడి చేశాడు. బాధితురాలు తీవ్ర మనస్తాపంతో మొదట ధర్మవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని వివరించింది. జరిగింది చెన్నేకొత్తపల్లిలో కనుక అక్కడికే వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తండ్రితో కలసి సీకేపల్లి ఠాణాకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపింది. సంఘటనపై తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని అదే రోజు ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతిచెందింది. విద్యార్థిని ఫిర్యాదు మేరకు ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు చెన్నేకొత్తపల్లి పోలీసులు తెలిపారు.

స్పందన

పోలీసుల నిర్లక్ష్యం ఉంది..: తల్లిదండ్రులు

కుమార్తె మరణ వార్త విన్న తల్లిదండ్రులు అమల, ఆంజనేయులు గుండెలవిసేలా రోదించారు. 8 రోజుల నుంచి ఆస్పత్రిలో అచేతనంగా పడి ఉన్న తమ కుమార్తెను చూసి నరకయాతన అనుభవించామని, ఈ రోజు కాకుంటే రేపైనా మా మధ్యకు వస్తుందని ఆశించామని బోరున విలపించారు. సంఘటన జరిగిన రోజు పోలీసుల నిర్లక్ష్యంతోనే మాకు కడుపుకోత మిగిలిందని ఆక్రోశించారు. పోలీసులు ఇప్పుడు మా అమ్మాయిని తెచ్చివ్వగలరా? అని ప్రశ్నించారు. తక్షణమే స్పందించి దాడి చేసిన విద్యార్థి పట్ల కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ దారుణం జరిగేది కాదని బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.

కొనుగోళ్లు లేక.. వేదన తీరక!

కంది రైతుల పరిస్థితి దయనీయం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం, కణేకల్లు

ఖరీఫ్‌లో రూ.వేలల్లో పెట్టుబడులు పెట్టి.. ఆరుగాలం శ్రమించి పండించిన కంది పంట దిగుబడులు తీరా చేతికొచ్చేసరికి తుపాను ప్రభావం అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తోంది. ముసురుతోపాటు చిరుజల్లులు కారణంగా పంటను రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికే చేతికొచ్చిన పంటను కొందరు కల్లాలు.. మరికొందరు రహదారులపైన ఆరబోసుకొంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 3,37,500 ఎకరాల్లో కంది సాగైంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో పంట చేతికొచ్చినా.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కర్షకుల పరిస్థితి దయనీయంగా మారింది. చేసేదేమి లేక పంటను దళారులకు అమ్ముకోవాల్సి వస్తోందని, కనీసం పెట్టుబడి వ్యయం కూడా దక్కని దుస్థితి నెలకొందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళారులకు తెగమ్ముకోవాల్సిందే...

పదకొండు ఎకరాల్లో పంట సాగుకు రూ.1.70 లక్షలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. గతంలో ఎకరాకు ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చేవి. ప్రస్తుతం రెండు క్వింటాళ్లకు పడిపోయింది. చిరుజల్లులు పడుతున్నాయి. పంటను రక్షించుకోలేకపోతున్నాం. బళ్లారి మార్కెట్‌కు తరలిస్తే దళారి కమీషన్, రవాణా ఖర్చులు పోతే మిగిలేది ఏమీ ఉండదు. - చంద్రశేఖర్‌రెడ్డి, బోరంపల్లి

రోడ్డుపైనే ఆరబోస్తున్నాం

చేతికొచ్చిన అరకొర పంటను రోజుల తరబడి రోడ్లపైనే ఆరబోస్తున్నాం. ఐదు ఎకరాలు సొంత పొలంలో, ఆరున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేశాను. మొత్తంగా 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయలేదు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయాలి. - చిన్నమారెన్న, గొళ్ల

బోరంపల్లిలో రహదారిపై ఆరబోసిన కందులు తడవకుండా కవర్లు కప్పారిలా..

ఆదేశాలు రాగానే ఏర్పాటు చేస్తాం

కంది కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పంట చేతికొస్తోంది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే క్వింటాలు ధర రూ.8 వేలకు కొనుగోలు చేస్తాం. - పెన్నేశ్వరి, మేనేజరు, జిల్లా మార్క్‌ఫెడ్

ప్రధాన ఆకర్షణగా.. అన్వయ్ ద్రవిడ్

కర్ణాటక అండర్-19 క్రికెట్ జట్టు సారథి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ చిన్న కుమారుడు అన్వయ్ ద్రవిడ్ అండర్-19 కర్ణాటక క్రికెట్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్నాడు. అనంత క్రీడాగ్రామంలో ఆంధ్ర జట్టుతో కర్ణాటక జట్టు 4 రోజుల మ్యాచ్‌లో తలపడింది. కర్ణాటక జట్టుకు సారథిగా ఉన్న అన్వయ్ ద్రవిడ్ బ్యాటింగ్ చేశాడు. అతని బ్యాటింగ్‌ను అందరూ ఆసక్తిగా తిలకించారు. దిగ్గజ క్రికెటర్ కుమారుడు అనంతపురంలో ఆడటం క్రీడాకారులకు ఆసక్తి కలిగించింది. ఈ బాలుడు ముక్కోణపు సిరీస్‌లో తలపడే భారత్ అండర్-19 బి జట్టుకు ఎంపికయ్యాడు. ఈ జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో పోటీ పడుతుంది. అనంతపురం మైదానంలో ఆడిన ఎంతోమంది క్రికెటర్లు జాతీయ సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అందులో మహమ్మద్‌కైఫ్, సురేష్ రైనా, యూసుఫ్ పఠాన్, పీయూష్ చావ్లా, రాబిన్ ఊతప్ప, సునీల్ జోషీ, ప్రవీణ్ కుమార్, సంజయ్ బంగర్ వేణుగోపాల్‌రావు లాంటి క్రికెటర్లు ఇక్కడ రంజీ మ్యాచ్‌లు ఆడి భారత్ జట్టుకు ఎంపికయ్యారు. ఇక్కడ రంజీ ఆడిన ఎమ్మెస్కే ప్రసాద్ భారత జట్టుకు ఆడటంతోపాటు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం రాహుల్ ద్రవిడ్ చిన్న కుమారుడు కూడా భారత్-బి జట్టుకు ఎంపిక కావడంతో భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ఆడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

31 మంది బీఎల్‌ఓలు, పర్యవేక్షకులకు తాఖీదులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక ఓటర్ల సవరణ(సర్)లో భాగంగా 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను మ్యాపింగ్ చేయాలని భారత ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రక్రియ కొంత కాలంగా నడుస్తోంది. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ మ్యాపింగ్ పురోగతిలో వెనుకపడింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారన్న అభియోగంపై 11 మంది పర్యవేక్షకులు (సూపర్‌వైజర్లు), 20 మంది బూత్ స్థాయి అధికారులకు(బీఎల్‌ఓ) అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈనెల 5వ తేదీలోపు సంజాయిషీ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు.

కర్మభూమిలో భక్తిస్రవంతి

శ్రీరామపట్టాభిషేకం నాటికలో ఓ సన్నివేశం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కర్మభూమి పుట్టపర్తిలో సత్యసాయి సన్నిధి భక్తి నిలయంగా విరాజిల్లుతుందనే సందేశాన్ని బాల వికాస్ చిన్నారులు నృత్య నాటికలతో చాటారు. సత్యసాయి మహాసమాధి దర్శించుకోవడానికి సింగపూర్‌లోని సత్యసాయి గ్లోబల్‌కు చెందిన వందలాది భక్తులు పుట్టపర్తి చేరుకున్నారు. బుధవారం సాయికుల్వంత్ మందిరంలో సింగపూర్‌కు చెందిన బాల వికాస్ చిన్నారులు 'సర్కిల్ ఆఫ్ లవ్' పేరిట అద్భుత ఘట్టాలతో నృత్య నాటికలను ప్రదర్శించారు. సత్య సాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. వేలాదిమంది భక్తులు బారులు తీరి మహాసమాధిని దర్శించుకున్నారు.

విజయవాడలో తీగలాగితే.. కొమరేపల్లిలో కదిలిన డొంక

■ వేలసంఖ్యలో నకిలీ జనన ధ్రువీకరణ పత్రాల జారీ ■ దీనికి బాధ్యులు ఎవరో నిగ్గు తేలేనా?

"ఈనాడు, పుట్టపర్తి: శ్రీసత్యసాయి జిల్లాలోని అగళి మండలం కొమరేపల్లి జనాభా వెయ్యికి లోపే. గ్రామ సచివాలయం నుంచి 3,982 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. అంతేకాదు.. మరో 129 పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంఖ్య చూస్తేనే అక్కడ ఏం జరుగుతోందో అందరికీ అర్థమవుతోంది. అనధికారికంగా.. అడ్డదిడ్డంగా వేలసంఖ్యలో ధ్రువపత్రాల జారీ జరిగిందన్నది వాస్తవం. దీని వెనుక పాత్ర, సూత్రధారులు ఎవరన్నదే ఇప్పుడు అందర్నీ తొలుస్తున్న ప్రశ్న."

అగళి మండలంలోని రవూడి పంచాయతీ నుంచి 2020లో కొమరేపల్లిని ప్రత్యేక పంచాయతీగా విభజించారు. అప్పటి నుంచి ఇక్కడ నలుగురు కార్యదర్శులుగా పని చేశారు. ప్రస్తుతం మధూడి పంచాయతీ కార్యదర్శి మహేశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈయన సెప్టెంబరు 9న బాధ్యతలు తీసుకున్నారు. ఐడీ, పాస్‌వర్డ్ కోసం దరఖాస్తు చేసుకోగా అదే నెల 14న ఇచ్చారు. కొత్త ఐడీతో లాగిన్ అయ్యాక ఆయన ఒక జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. ఈఏడాది జనవరి నుంచి అక్టోబరు 31 వరకు జిల్లా మొత్తం 12,507 జననాలు నమోదు కాగా.. కేవలం కొమరేపల్లి పంచాయతీ నుంచే వేల సంఖ్యలో జనన ధ్రువీకరణ పత్రాలు జారీకావడం గమనార్హం. అంతకుముందు పనిచేసిన కార్యదర్శి అసలు ఐడీ, లాగిన్‌ను వినియోగించలేదని చెప్పినట్లు సమాచారం.

అత్యధికం ఏడాదికి పైబడినవే..!

వినయ్‌కుమార్ గుప్తా అనే వ్యక్తి 1985లో పుట్టినట్లు కొమరేపల్లి సచివాలయం నుంచి జనన ధ్రువీకరణ పత్రం జారీ అయింది. అది నకిలీదంటూ అశీష్ గుప్తా విజయవాడలోని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేయాలని గతనెల 27న జిల్లా వైద్యాధికారిణి ఫిరోజ్‌బేగంను ఆదేశించారు. ఈనేపథ్యంలో వైద్యశాఖ జిల్లా గణాంక అధికారి కళాధర్ ఆధ్వర్యంలో విచారణ చేయడంతో విషయం వెలుగుచూసింది. సాధారణంగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేయాలంటే ఇంటి వద్ద ప్రసవం జరిగి.. 21 రోజుల్లోపైతే స్థానికంగా ధ్రువపత్రాలు పరిశీలించి పంచాయతీ కార్యదర్శి ఇస్తారు. ఏడాదిలోపైతే.. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే ధ్రువీకరణ పత్రాలన్నీ సక్రమంగా ఉంటే జారీ చేస్తారు. ఏడాది పైబడితే ఆర్డీఓ స్థాయి అధికారికి దరఖాస్తు చేసుకుంటే.. పూర్తిగా విచారించిన మీదటనే జారీకి అవకాశం ఉంటుంది. కొమరేపల్లిలో జారీ చేసినవి ఏడాదికి పైబడినవే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

ఘనంగా బాబయ్యస్వామి గంధం మహోత్సవం

పెనుకొండలో బాబయ్యస్వామి సమాధికి గంధం సమర్పిస్తున్న పీఠాధిపతి నజర్‌హుస్సేనీ తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే : దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధి చెందిన పెనుకొండ బాబయ్యస్వామి దర్గా 753వ గంధం మహోత్సవం మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత పీఠాధిపతి నజర్‌హుస్సేనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందల్‌మహల్ నుంచి దర్గా వరకు వేలాది మంది భక్తులతో ఊరేగింపుగా పీఠాధిపతి గంధం తీసుకువచ్చి స్వామి సమాధికి సమర్పించారు. గంధం వేడుకలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. గంధం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

10th Anniversary

క్రిష్టం డెంటల్ కేర్

A Multi Speciality Dental Hospital

రూ.నెం. 23 to 27, గాంధీ విగ్రహం దగ్గర, న్యూ మున్సిపల్ కాంప్లెక్స్, క్లాక్ టవర్ దగ్గర, అనంతపురం. సెల్: 9949495545

అనంతపురం జిల్లా వాసులకు సుపరిచితమైన క్రిష్టం డెంటల్ కేర్ హాస్పిటల్ 9 సంవత్సరములు పూర్తిచేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభవేళ జిల్లా వాసులకు మరింత మెరుగైన దంత వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ...

Dr. Shiva Raj Kristam, BDS, MDS
Conservative & Endodontist
(Root Canal Specialist)

Dr. Sindhu Thallam, BDS
Cosmotic Dental
Surgeon

NABH

ANDHRA PRADESH STATE GOVERNMENT
EMPLOYEES HEALTH SCHEME

ఏడుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కి పాల్పడుతున్న ఏడు మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. హిందూపురం బాలాజీ విద్యామందిర్‌లో నలుగురు, అనంతపురం ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థులను డిబార్ చేశామన్నారు.

పనులు చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే..

● వీఆర్వో డిమాండ్ ● సామాజిక మాధ్యమాల్లో ఆడియో వైరల్

నార్పల తహసీల్దారు కార్యాలయం వద్ద వివరాలు వెల్లడిస్తున్న రైతులు

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మండలంలో దుగుమర్రి వీఆర్వో వెంకోబరావు రైతుల పనులు చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనని చరవాణిలో ఓ రైతుతో మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో బుధవారం వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే దుగుమర్రి రెవెన్యూ గ్రామ పరిధిలో రంగాపురం గ్రామ పంచాయతీ నాగార్జున, కుళ్లాయప్పకు సంబంధించిన సర్వేనం బరు 19, 90-2లో 5.11 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి వీఆర్వో వెంకోబరావు మూడు నెలల కిందట సంప్రదించారు. సదరు వీఆర్వో ఏకంగా రూ.38 వేలు లంచం డిమాండ్ చేశారు. మూడు నెలలుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వీఆర్వో వెంకోబరావు భూములను మ్యుటేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రైతులు వీఆర్వోతో ఒప్పందం కుదుర్చుకుని రూ.10 వేలు లంచంగా ఇచ్చారు. అయినా వీఆర్వో రైతుల సమస్యను పరిష్కరించలేదు. రైతులకు నేరుగా ఫోన్‌చేసి రూ.38 వేలు నగదు ఇస్తేనే సంతకం చేస్తానని దబాయించాడు. డబ్బులు ఇవ్వకుంటే ఆర్డీవో కార్యాలయంలో పనులు జరగకుండా మీ పని పెండింగ్‌లో పెట్టిస్తానని రైతులను బెదిరింపులకు గురిచేశారు. బాధితులు వీఆర్వో చరవాణిలో మాట్లాడిన విషయమంతా రికార్డు చేసి మీడియా ప్రతినిధులకు ఇవ్వడంతో పాటు, సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. రైతులు నాగార్జున, వెంకటశివ, కుళ్లాయప్ప విలేకరులతో మాట్లాడుతూ భూముల ఆన్‌లైన్‌లో ఎక్కించాలని, లంచం అడిగే వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తహసీల్దారు అరుణకుమారిని వివరణ కోరగా రైతులను డబ్బులు డిమాండ్ చేసిన విషయంపై వీఆర్వో వెంకోబరావుపై నివేదిక తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని వివరించారు.

కాశీవిశ్వేశ్వరాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు

మహాదేవుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం (రాంనగర్, శారదానగర్), న్యూస్‌టుడే: అనంతపురం నగరం ఓటీరోడ్డులోని కాశీ విశ్వేశ్వరాలయానికి రూ.3.60 కోట్లు దేవాదాయశాఖ మంజూరు చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లేఖ పంపారని ఎమ్మెల్యే వివరించారు. నగరంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టాలని మొదటి నుంచి దేవాదాయశాఖ అధికారులకు, ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించడం జరిగింది. ఆలయానికి సంబంధించిన ఫొటోలు, ఇతరత్రా వివరాలన్నీ ఎమ్మెల్యే మంత్రికి సమర్పించారు. రూ.4.50 కోట్లు ఇవ్వాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.3.60 కోట్లు మంజూరు చేశారని, మిగిలిన రూ.90 లక్షలు (20 శాతం) నిధులు విరాళాల ద్వారా సేకరించుకోవాలని మంత్రి లేఖలో పేర్కొన్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

దానిమ్మ చెట్లకు దుప్పటి..



మంచు దట్టంగా కురిసి నేల మీద పరుచుకున్నట్లు.. ఉన్న ఈ చిత్రం హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి పక్కన అనంతపురం జిల్లాలోని హంపాపురం వద్ద కనిపించింది. ఈ రమణీయ దృశ్యం వెనక పెద్ద కథే ఉంది. ఓ రైతు దానిమ్మ తోట వేశాడు. వడగండ్లవాన, ఎండ, మంచు పడితే నాణ్యత తగ్గిపోయి.. ఏ మాత్రం ధర పలకదు. ప్రతిసారీ ఇలాగే నష్టపోతున్నా.. ఈసారి వినూత్నంగా ఆలోచించాడు. తోటలోని ప్రతి మొక్కనూ కప్పుతూ.. తెల్లని షీట్‌ను పరిచాడు. ఉదయం జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు మాత్రం ఇదేంటి ఇక్కడ మంచు ఇంతలా కురిసింది అంటూ ఆసక్తిగా గమనిస్తున్నారు. - ఈనాడు, అనంతపురం

పంటల సేకరణతో రైతులకు అండగా నిలుస్తాం

మంత్రి పయ్యావుల కేశవ్

అనంత జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు మేలు చేయడమే ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంత కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. కేశవ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో నిర్దేశిత ప్రాంతాల్లో అరటి రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా జిల్లాల అధికార యంత్రాంగాలు రంగంలోకి దిగాయి. రైతులతో నేరుగా మాట్లాడి సమస్య లేకుండా చూస్తున్నాం. ఒక్క అరటి మాత్రమే కాదు.. మొక్కజొన్న, మామిడి, పొగాకు, ప్రస్తుతం వరి, మొక్కజొన్న.. ఇలా అన్ని రకాల పంటల సేకరణకు ప్రభుత్వం ప్రాధాన్యం చూపిస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అగ్రివాచ్ అనే సంస్థ మార్కెటింగ్ వ్యవస్థను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా రైతులను అప్రమత్తం చేస్తున్నాం. ధరల స్థిరీకరణ, నిత్యావసర ధరలపై నిత్యం సమీక్షించేందుకు ముగ్గురు మంత్రులతో ప్రత్యేక కమిటీ కూడా ఉంది. ఈ కమిటీ ప్రతి రెండు వారాలకోసారి సమీక్ష చేస్తుంది. పీజీఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు దృష్టి సారించాం. ప్రతి అర్జీ పరిష్కరించేలా యంత్రాంగాన్ని ఆదేశించాం. రెవెన్యూ, పోలీసు శాఖల్లోనే 50 శాతానికిపైగా అర్జీలు వస్తున్నాయి' అని మంత్రి వివరించారు.

విభిన్నమైన ప్రతిభతో అన్ని రంగాల్లో సత్తా

ల్యాప్‌టాప్ అందజేస్తున్న న్యాయసేవ కార్యదర్శి రాజశేఖర్, డీఆర్వో మాలోల, ఏడీ అర్చన

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు విభిన్నమైన ప్రతిభతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అసిస్టెంట్ కలెక్టరు సచిన్ రహదర్, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్, డీఆర్ఓ మాలోల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం సహాయ సంచాలకులు అర్చన తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టరు ఆదేశాలతో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశామన్నారు. డిగ్రీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఇటీవల నిర్వహించిన పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన దీపికా ఆధ్వర్యంలో మొదటి అంధ మహిళల టీ-20 క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలవడం గర్వకారణం అని కొనియాడారు.

నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ప్రసంగిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: నూతన ఆవిష్కరణలు, అంకుర సంస్థలు స్థాపించాలనే యువత ఆలోచనలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో స్పార్క్ అనే అంశంపై 3 రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, ఎకోసిస్టమ్, నూతన వ్యాపారాలు నిర్వహించాలనుకొనే వారికి సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామన్నారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌గా మలచుకోవాలన్నారు. భవిష్యత్తు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి రతన్‌టాటా ఇన్నోవేషన్ తగిన సహకారం అందిస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో తగిన మార్గదర్శకాలు ఈ కేంద్రం ద్వారా పొందవచ్చన్నారు. డీఐసీ జీఎం శ్రీనివాసయాదవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఎస్కేయూ అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ప్రతినిధి చంద్రమౌళి, కేంద్రీయ విశ్వవిద్యాలయం సహాయాచార్యులు అభిషేక్‌పాల్ పాల్గొన్నారు.

సీపీఐ పోరాట నిధి సేకరణ

అనంతపురం, ఆజాద్‌నగర్, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఆ పార్టీలో పనిచేసిన నాయకుల ఆత్మీయ కలయిక ఈ నెల 11న నగరంలో సీపీఐ పార్టీ నిర్వహించనుంది. బుధవారం నగరంలో సుభాష్‌రోడ్డు, కమలానగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల వద్దకు వెళ్లి 'పోరాట నిధి' సేకరించారు. ఆ పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడి అమరులైన అమరుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మాన సభను లలిత కళాపరిషత్‌లో నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సీపీఐ కేంద్ర ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డి.జగదీశ్‌లు హాజరవుతారని తెలిపారు. కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, సంతోశ్, సహాయ కార్యదర్శి కృష్ణుడు, నాయకులు అల్లీపీరా, నారాయణ స్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కొండయ్య

పామిడి, న్యూస్‌టుడే : పాళ్యం గ్రామానికి చెందిన కొండయ్య (59) అనే వ్యక్తి అప్పుల బాధతో మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండయ్య తనకున్న మూడు ఎకరాల పొలంలో రెండేళ్ల కిందట చీనీ మొక్కలు నాటారు. చీనీ సాగుకు రూ.6లక్షలు అప్పులు కావడంతో ఎలా తీర్చాలో తెలియక బాధపడుతూ ఉండేవాడు. ఈక్రమంలో మంగళవారం పొలంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని గమనించిన బంధువులు పామిడి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హుటాహుటిన అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృత్యువాత పడ్డాడు. మృతుడి కుమారుడు గోపాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిప్రసాద్ తెలిపారు.

ఇద్దరు సోదరులకు పాముకాటు

ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

శివనారాయణ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : తల్లిదండ్రులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులను పాము కాటు వేసింది. దీంతో ఒకరు మృతిచెందగా మరొకరు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఈఘటన పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అపర్ణ, వీరనారాయణస్వామి దంపతులకు శివరామరాజు, శివనారాయణ సంతానం. వీరు సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు, ఐదో తరగతులు చదువుతున్నారు. మంగళవారం రాత్రి సోదరులిద్దరూ ఇంట్లో నిద్రించారు. అర్ధరాత్రి శివనారాయణ(8), శివరామరాజులకు పాముకాటు వేసింది. వెంటనే గుర్తించిన తల్లిదండ్రులు పిల్లల్ని చికిత్స నిమిత్తం పామిడి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఇద్దరూ పాము కాటుకు గురయ్యారని చెప్పారు. అప్పటికే శివనారాయణ మృతిచెందడంతో కన్నీరుమున్నీరయ్యారు. మిగిలిన మరో బిడ్డనైనా కాపాడుకుందామని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొనఊపిరితో ఉన్న పెద్దకుమారుడు శివరామరాజును ఎలాగైనా బతికించాలని తల్లిదండ్రులు వైద్యులను వేడుకోవడం అందర్నీ కలచివేసింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

రోడ్డుప్రమాదంలో ఒకరి దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని 35 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈఘటనపై స్థానికుల వివరాలతో కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు.

30 అక్రమ సిలిండర్లు పట్టివేత

తపోవనం (అనంతపురం), రాంనగర్, న్యూస్‌టుడే : అనంతపురం గ్రామీణం కురుగుంట పంచాయితీ కురుగుంట, వైఎస్ఆర్ కాలనీలో పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు చేశారు. అనంతపురం గ్రామీణం పౌరసరఫరాలశాఖ ఉప తహసీల్దారు బాషా, కురుగుంట వీఆర్వో రామకృష్ణ, ఇతర సిబ్బందితో కలిసి ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీలో రామేశ్వరి ఇంట్లో గృహ సిలిండర్ల కొనుగోలు చేస్తుందని, వాటిని నుంచి అక్రమంగా వాణిజ్య సిలిండర్లలో గ్యాస్ నింపడం గుర్తించారు. 14.2 కిలోలు గృహ సిలిండర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్లలోకి గ్యాస్ మార్చడమే కాకుండా 19 కిలోలు కాకుండా 17 కిలోలు వాణిజ్య సిలిండర్లలోకి తక్కువ గ్యాస్ నింపి ఎక్కువ ధరకు అమ్ముకోవడంతో పట్టుకున్నామని సీఎస్‌డీటీ బాషా వివరించారు. గృహాలకు ఉపయోగించే 20 గ్యాస్ ఉన్న సిలిండర్లు, మూడు ఖాళీవి, 8 వాణిజ్య అవసరాలకు ఉపయోగించేవి, తూకం యంత్రం సీజ్ చేశామని, రామేశ్వరిపై 6ఎ కేసు నమోదు చేసి జిల్లా అధికారులు నివేదిక అందజేసినట్లు వివరించారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ చిరునామా: గుంతకల్ బ్రాంచి, రాజ్ విహార్ హోటల్ పై అంతస్తు, మెయిన్ రోడ్డు, గుంతకల్.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టీ బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: గుంతకల్ బ్రాంచి, రాజ్ విహార్ హోటల్ పై అంతస్తు, మెయిన్ రోడ్డు, గుంతకల్ లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్నీ కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు).

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. షేక్ ఖాజా బాషు, భర్త: షేక్ నజీర్ హుసన్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801. 2. షేక్ నజీర్ హుస్సేన్, తండ్రి: జి. హుసన్ సాబ్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801. 3. షేక్ రేష్మా, భర్త: షేక్ షరీఫ్ బాషా, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801.	09.03.2025 రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	17-09-2025 ది. 16.09.2025 తేది నాటికి రూ.31,41,052/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల నలభై ఒక్క వేల యాభై రెండు రూపాయలు మాత్రమే)

4. షేక్ రబియా బీ, భర్త: షేక్ ఇబ్రహీం సాబ్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801.
5. షేక్ షరీఫ్ బాషా, తండ్రి: షేక్ ఖాజా హుస్సేన్, డి.నెం: 6/2, పోర్టర్ లైన్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801.

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. GNTKLTF2407220004

ఆస్తి వివరములు: అనంతపురం జిల్లా, గుంతకల్ సబ్-జిల్లా, గుంతకల్ మున్సిపాలిటీ, దందుమిట్ట ఏరియా, భాగ్య నగర్ నివాస ఏరియా, సర్వే నెం. 145, పాత వార్డు నెం. 3, కొత్త వార్డు నెం. 5, ప్రస్తుత వార్డు నెం. 6 లోని స్థలం తూర్పు నుండి పడమర 45 అడుగులు లేదా 13.725 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 40 అడుగులు లేదా 12.200 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం విస్తీర్ణం 200 చదరపు గజాలు లేదా 167.227 చదరపు మీటర్లు. అందులో డోర్ నెం. 6/1437-సి గల ఇల్లు. హద్దులు: తూర్పు: ఇబ్రహీం గారి ఇల్లు, పడమర: 10 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్రకాశం గారి ఆస్తి, దక్షిణం: షేక్ మహబూబ్ గారి ఆస్తి.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: గుంతకల్ అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ చిరునామా: అనంతపురము-2 బ్రాంచి, డి.నెం. 4-56, ప్లాట్ నెం. 56, రెండవ అంతస్తు, ఎస్.బి.ఐ. బ్యాంక్ పైన, విద్యుత్ నగర్, అనంతపురం.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టీ బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: అనంతపురము-2 బ్రాంచి, డి.నెం. 4-56, ప్లాట్ నెం. 56, రెండవ అంతస్తు, ఎస్.బి.ఐ. బ్యాంక్ పైన, విద్యుత్ నగర్, అనంతపురం. లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్నీ కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు).

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. ఎ. చంద్రకళ, భర్త: ఎ. రామాంజినేయులు, నివాసం డి.నెం. 18-374, నీరుగంటి వీధి, అనంతపురం టౌన్ & జిల్లా-515501. 2. ఎ. రామాంజినేయులు, తండ్రి: ఎ. వెంకట రమణ, నివాసం డి.నెం. 18-374, నీరుగంటి వీధి, అనంతపురం టౌన్ & జిల్లా-515501. 3. గొల్లపల్లి రాజ్ కుమార్, తండ్రి: జి. కేశవ, నివాసం డి.నెం. 1-4-317, గంగా నగర్, అనంతపురం టౌన్ & జిల్లా-515001.	08.12.2024 రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	26-09-2025 ది. 26.09.2025 తేది నాటికి రూ.32,80,603.05/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఎనభై వేల ఆరు వందల మూడు రూపాయల ఐదు పైసలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. ANAN2TF2311290003

ఆస్తి వివరములు: 1) డాక్యుమెంట్ నెం. 6471/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరా 15.12 సెంట్లు. ఇందులో ఎకరా 10.00 సెంట్లు, అందులో ఎకరా 2.00 సెంట్లు, అందులో ఎకరా 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.26 లోని ఎకరా 0.02.55 సెంట్లు లేదా 0.011 హెక్టార్లు విస్తీర్ణం గల త్రికోణాకార స్థలం. హద్దులు: తూర్పు: ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.27, దక్షిణం: బళ్ళారి రోడ్డు. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 28.2 అడుగులు లేదా 8.58 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర '0', తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 84 అడుగులు లేదా 25.62 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 79 అడుగులు లేదా 24.09 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.02.55 సెంట్లు లేదా 123.42 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.
2) డాక్యుమెంట్ నెం. 6469/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరా 15.12 సెంట్లు. ఇందులో ఎకరా 10.00 సెంట్లు, అందులో ఎకరా 2.00 సెంట్లు, అందులో ఎకరా 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.28 లోని ఎకరం 0.09.36 సెంట్లు లేదా 0.037 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.29, దక్షిణం: ప్లాట్ నెం.27. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 72.2 అడుగులు లేదా 22.93 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర 52.4 అడుగులు లేదా 15.98 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 68 అడుగులు లేదా 20.74 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 64 అడుగులు లేదా 19.52 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.09.36 సెంట్లు లేదా 453.02 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.
3) డాక్యుమెంట్ నెం. 6468/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరం 15.12 సెంట్లు. ఇందులో ఎకరం 10.00 సెంట్లు, అందులో ఎకరం 2.00 సెంట్లు, అందులో ఎకరం 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.27 లోని ఎకరా 0.06.28 సెంట్లు లేదా 0.026 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.28, దక్షిణం: ప్లాట్ నెం.26. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 52.4 అడుగులు లేదా 15.98 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర 28.2 అడుగులు లేదా 8.58 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 72.2 అడుగులు లేదా 22.02 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 68 అడుగులు లేదా 20.74 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.06.28 సెంట్లు లేదా 303.95 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: అనంతపురం అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1	Tender Notice No.	303 to 304/ NCAP/General Funds/2025-26/TO
2	Scope of Work	Providing of CC Roads and Paver blocks and Central Lighting and providing Tractors with Trilors on hire basis in various places in the town.
3	No. of Works	2 Nos.
4	Estimate Cost	Rs. 4.75 to 74.00 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market place available @ https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: ANANTHAPURAMU

"e-Procurement Tender Notice"

e-procurement Notice No. EE/APEWIDC/ANTP/NIT/2025-26, Dt. 03-12-2025

Tender NIT No's. 114 to 137/EE/APEWIDC/ANTP/AE/2025-26, Dt: 03-12-2025 Tenders are invited for various works (24 No's) in this Division Est. Cost Rs. 1.00 Lakh to 40.00 Lakhs. Start date of tender: 05-12-2025 at 3:00 P.M. and last date and time for receipt of tender: 11-12-2025 at 04.30 P.M. Further detail can be seen at e-procurement market place at https://tender.apeprocurement.gov.in

Sd/- Executive Engineer, APEWIDC, ANANTHAPURAMU

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, K.LAXMIKALA (Old Name) W/o B.MARUTHI NAIDU, # 7-162-1, Lakshmi Narasaiah Colony, Housing Board, Anantapuramu-515002, A.P. Changed my Name K.LAXMIKALA (Old Name) to KONANKI LAK SHMI KALA (New Name) Hence forth I am being called As KONANKI LAKSHMI KALA for all purpose.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అందుబాటు ధరతో అనంతనగర నడిబొడ్డున నిర్మిస్తున్న మీనాక్షి అపార్ట్మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. 7416560179, 9515651111

JOBS

Staff Required for Callboy/ Caretaker Post in Running Room Yeshwantpura, Bangalore. Attractive Salary. Food & Stay, EPF & ESI also there. For further Information Cont: +91 9032749977.

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం||ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, నగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

S.R.రెడ్డి అపార్ట్‌మెంట్ గుత్తి నందు పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. రూమ్ సదుపాయం కలదు. సంప్రదించు Cell No: 9000610030, 9550882407.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

Mypatta కంపెనీ నందు పనిచేయుటకు Office Boy కావలెను (9.00 Am to 07.00 Pm) Inter, బేసిక్ ఆఫీస్ వర్క్ తెలిసుండాలి. శాలరీ (9000-11000) Cell:9000088636.

ENGINEERING

అనంతపూర్ జిల్లా గుంతకల్‌లో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. 5 year's experience, Salary: 35000/-. Contact: 8688010673

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Eenadu Classifieds
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: కాలవ

మురడిలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతన్నల సంక్షేమానికి కృషి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మురడి శ్రీఆంజనేయస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 'రైతన్న.. మీకోసం'లో పాల్గొని మాట్లాడారు. బీటీ ప్రాజెక్టు నుంచి 58 చెరువులకు నీరు అందించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతపురం జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఏడీఏ పద్మజ, మండల కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ తలారి గంగాధర్ పాల్గొన్నారు.

పనులకు భూమి పూజ: ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని కాలవ మురడిలో పేర్కొన్నారు. నాబార్డ్ నిధులతో నిర్మించిన మురడి- తమ్మేపల్లి రోడ్డును ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అదేవిధంగా ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. డీఈ సుధాకర్‌నాయక్, ఎంపీడీవో దాసనాయక్, తహసీల్దారు శ్రీనివాసులు, తెదేపా మండల కన్వీనరు పాటిల్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గంగాధర్ పాల్గొన్నారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు అవసరం

ఉరవకొండ,విడపనకల్లు: మిరపలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, కళ్యాణదుర్గం కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్, డివిజన్ ఉద్యాన అధికారిణి యామిని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులపై 'ఈనాడు'లో గత 24న 'మిరపకు విల్ట్' శీర్షికన ప్రచురితమైన కథనానికి వారు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కూడేరు(ఉరవకొండ): రైతులు సమగ్ర వ్యవసాయ విధానాల అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు రమణ, నారాయణప్ప పేర్కొన్నారు. కూడేరులో వారు రైతులకు అవగాహన కల్పించారు. ఏవో అధికారి శుభకర్, సీసీడీ పీఎం నటరాజ్, సమన్వయకర్త మేనక, ఆచార్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: రైతు సేవా కేంద్రాల్లోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు శ్రీధరఘట్ట ఆర్ఎస్‌కేలో నిర్వహించిన సమావేశంలో ఏవో సాయికుమార్‌కు విన్నవించారు. మండల తెదేపా కన్వీనర్ బలరామిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఎర్రిస్వామి, తెదేపా యూత్ నాయకులు రవిచంద్ర, సొసైటీ, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దిబ్బల తొలగింపు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నవంబరు 26న 'పాఠశాలల ఎదుట అపరిశుభ్రత' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శిని అలివేలమ్మ స్పందించారు. బుధవారం పొక్లెయిన్‌తో ప్రహరీకి ఆనుకుని ఉన్న ఎరువుల దిబ్బలను తొలగింపజేశారు. దీంతో సమస్య పరిష్కారమైందని ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

కేజీబీవీ ముంపు నీటికి అడ్డుకట్ట

కణేకల్లు, న్యూస్‌టుడే: కొత్తపల్లి కేజీబీవీ ఆవరణలోకి కణేకల్లు చెరువు నీరు రావడంతో అధికారులు గుర్తించి బుధవారం అడ్డుకట్ట వేశారు. తెదేపా నాయకులు ఆనందరాజు, చంద్రశేఖరగుప్తా, రమేష్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో మట్టిని వేయించారు.

హ్యాండ్‌బాల్‌కు పుట్టినిల్లు కళ్యాణదుర్గం

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం: హ్యాండ్‌బాల్ క్రీడకు కళ్యాణదుర్గం పుట్టినిల్లుగా పేరుగాంచింది. ఈ క్రీడపై స్థానిక విద్యార్థులు వందల సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయిలో రాణిస్తూ సత్తా చాటుతున్నారు. ఈనెల 5, 6 తేదీల్లో కర్నూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో స్థానిక క్రీడాకారులు పాల్గొననున్నారు. వీరంతా నిత్యం కరణం చిక్కప్ప పాఠశాల క్రీడా మైదానంలో పలువురు పీఈటీల సాయంతో నిత్యం సాధన చేస్తుండటం గమనార్హం.

నిత్య సాధనతోనే సాధ్యం

\- కృష్ణ, వడ్డేకాలనీ

8వ తరగతి నుంచే హ్యాండ్‌బాల్ క్రీడను సాధన చేస్తున్నా. ప్రస్తుతం డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగాల వేటలో ఉన్నా. నిత్యం నాలుగు గంటలకు పైగా సాధన చేస్తా. ఇప్పటికే పది సార్లు రాష్ట్ర స్థాయి, మూడు సార్లు ఎస్‌కే యూనివర్శిటీ, ఒక సారి జాతీయ స్థాయిక్రీడల్లో సత్తా చాటా. ఎస్సై ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా.

జాతీయస్థాయిలో రాణించాలనే పట్టుదల - సాయి, ఎర్రనేల వీధి

ఆరో తరగతి నుంచి క్రీడపై ఆసక్తి కలిగింది. ఇప్పటికే ఎనిమిదిసార్లు రాష్ట్రస్థాయిలో, మూడుసార్లు ఎస్‌కే యూనివర్శిటీ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపా. బీపీడీ, హ్యాండ్‌బాల్ క్రీడకు కోచ్(ఎన్‌ఐఎస్ కోర్సు)గా స్థిరడటానికి సన్నద్ధమవుతున్నా.

ఉద్యోగానికి ప్రయత్నం

\- భరత్, కోటవీధి

చదువుతోపాటు హ్యాండ్‌బాల్ క్రీడలో రాణిస్తున్నా. ఇప్పటికే 10 సార్లు రాష్ట్రస్థాయి, మూడుసార్లు రాయలసీమ యూనివర్శిటీస్థాయి, రెండుసార్లు జాతీయస్థాయిలో ఆడా. నిత్యం ఐదు గంటలపాటు సీనియర్స్ ఇచ్చే సలహాలు, సూచలు పాటిస్తున్నా. గ్రూప్స్ పోటీపరీక్షలు రాసి ఉద్యోగం సాధించాలనేదే లక్ష్యం.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: అల్లాపురం నుంచి ఏళ్లచింతల వరకు మట్టిరోడ్డు అస్తవ్యస్తంగా మారింది. మరమ్మతులు చేయించాలి. **- ఈరన్న, ఏళ్లచింత**

సమాధానం: నిధులు మంజూరవగానే కొత్త రోడ్డు వేయిస్తాం. **-విజయకృష్ణ, ఏఈ**

సమస్య: కుందుర్పిలోని శ్రీనరసింహస్వామి ఆలయ వీధిలో ప్రజలకు నెలరోజులుగా తాగు నీరు అందడం లేదు.

-నాగేంద్ర, కాలనీవాసి, కుందుర్పి.

సమాధానం: త్వరలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. అంతవరకూ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయిస్తున్నాం. **- యల్లక్కు, కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కుందుర్పి

దుర్గం ఉన్నత పాఠశాలలో విజేతలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

కేజీబీవీలో బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఎస్‌వో వెంకటలక్ష్మి, సిబ్బంది

బహుమతులు సాధించిన శ్రీచైతన్య విద్యార్థులతో ప్రిన్సిపల్ ఫిలిప్‌కుమార్, తిప్పారెడ్డి

నైపుణ్యాలకు పదును పెడితేనే భవిష్యత్తు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల నైపుణ్యాలకు పదును పెడితే భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని ప్రత్యేకాధికారిణి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కేజీబీవీలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'విద్యార్థి జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా పలువురు పాల్గొని ప్రతిభను చాటారు. ఈ పోటీల్లో ప్రథమస్థానంలో యు.పద్మప్రియ (10వ తరగతి), ద్వితీయ స్థానంలో డి.హర్షిత(7వ తరగతి), తృతీయ స్థానంలో ఎం.దీక్షిత(9వ తరగతి) నిలవగా.. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూరు రమ్య, శ్వేత, శ్రీరేఖ, సరోజ, రాధ, పుష్ప, రంగ తదితరులు పాల్గొన్నారు.

★ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే విజయం తథ్యమని పట్టణంలోని దుర్గం ఉన్నత పాఠశాల హెచ్ఎం శంకరయ్య పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో పలువురు పాల్గొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఎం.ఎస్ సుభరాజు, యు.ఆదర్శ్, సి.వరుణ్ సందేశ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవగా విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు ఆసిఫ్, నారాయణ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: విద్యార్థులు నడవడికలో ఉన్నప్పుడే ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. బుధవారం శ్రీచైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న తనూజ ప్రథమ, ఏడో తరగతి చదువుతున్న ప్రజ్ఞ ద్వితీయ, ఎనిమిదో తరగతి చదువుతున్న యశశ్రీ తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఫిలిప్ కుమార్, ఉపాధ్యాయుడు తిప్పారెడ్డి బహుమతులు అందజేశారు.

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలం ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి తెలిపారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా రేవణ్ణ, ప్రధాన కార్యదర్శిగా తిప్పేస్వామి, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, శివకుమార్, చిరంజీవి, రామాంజినేయులు, సహాయ కార్యదర్శులుగా ఐదుగురు ఎన్నికయ్యారు. ఎస్టీయూ జిల్లా నాయకులు రాఘవేంద్ర రాజు, చన్నరాయప్ప, జయరాములు, శివలింగప్ప, శిద్దేశ్వరస్వామి, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సభ్యత్వాల నమోదు

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: పిల్లలపల్లి, గొంచిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, బైరసముద్రం తదితర పాఠశాలల్లో బుధవారం ఎన్టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగింది. గతేడాది 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రవి, జిల్లా కోశాధికారి వెంకటేశులు, అదనపు ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

కౌశల్-2025 పోటీలకు కళ్లిమఠం విద్యార్థులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని కళ్లిమఠం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఈనెల 27న తిరుపతిలో జరుగనున్న రాష్ట్రస్థాయి 2025- కౌశల్ ప్రతిభాపాటవ పరీక్షలు రాయటానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు టి.తాజున్‌బీ, గైడ్ టీచర్ బి.రాము(ఫిజికల్ సైన్స్)లు బుధవారం పేర్కొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం: అమిలినేని

ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

శెట్టూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం, ప్రాజెక్టుల నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శెట్టూరు మండలం చిన్నంపల్లిలో రూ.13 లక్షలతో నిర్మించే రోడ్డు పనులకు బుధవారం భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం రైతన్న.. మీకోసంలో పాల్గొన్నారు. రాయితీ డ్రిప్, వ్యవసాయ యంత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి చెందిన మహిళా రైతు తిమ్మక్కకు విద్యుదాఘాతంతో పరిహారం ఏర్పాటుకు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటుకు వడ్డెరకు రూ.50 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అనురాధ, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

'అయోధ్య రామమందిరం' పుస్తకావిష్కరణ

కళ్యాణదుర్గం గ్రామీణం: స్థానిక ప్రజావేదికలో అయోధ్య రామ మందిరానికి సంబంధించిన పుస్తకాన్ని బుధవారం పోస్టర్ విభాగం అధికారులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు అందించారు. పోస్టల్‌శాఖ సూపరింటెండెంట్ అమర్‌నాథ్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేకర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి, పోస్టుమాస్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రంలోకి వెళ్లేదెలా?

ఉరవకొండ మండలం షేక్షానుపల్లిలో రైతు సేవా కేంద్రం ప్రాంగణంలో కంప, పిచ్చి మొక్కలు పెరిగి తీవ్ర అపరిశుభ్రంగా మారింది. కనీసం అక్కడికి వెళ్లడానికి అవకాశం లేని విధంగా మారింది. పరిసరాలు పరిశీలిస్తే అది పాడుబడిన భవనంగా కనిపిస్తోంది. అపరిశుభ్రంగా ఉన్న భవనం వద్దకు వెళ్లడానికి రైతులు సాహసం చేయాల్సిన పరిస్థితి. దీనిని మండల వ్యవసాయ అధికారులు చూస్తున్నా తమకేదీ పట్టదన్నట్లు ఉంటున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

పక్కా దారిని నిర్మించరూ

ఉరవకొండ మండలం షేక్షానుపల్లి నుంచి షేక్షానుపల్లి తండాకు వెళ్లే ప్రధాన దారిలో కంకరతేలి, శిథిలమైంది. దీంతో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి. వర్షం కురిసినపుడు, రాత్రి పూట మరింత కష్టంగా ఉంటుంది. దీనిని అధికార యంత్రాంగం గుర్తించి, పక్కా రహదారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పీఆర్ ఏఈఈ రాఘవేంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ దారిని పీఎంజీఎస్‌వై పథకంలో ఆధునికీకరణ పనులు చేపడతామన్నారు.- **న్యూస్‌టుడే, ఉరవకొండ**

ట్యాంకులోకి నీళ్లు నింపండి

వజ్రకరూరు మండలం ధర్మపురి గ్రామంలోని ప్రధాన దారి సమీపంలోని ట్యాంకుకు కొన్నాళ్లుగా నీళ్లు నింపకపోవడంతో నిరుపయోగంగా మారింది. కొన్నాళ్ల కిందట బోరు మోటార్ మరమ్మతుకు గురైనప్పటి నుంచి ట్యాంకులో నీళ్లు నింపడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణం నీళ్లు నింపి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, వజ్రకరూరు

ఆధునికీకరణ కరవు.. తప్పని తిప్పలు

ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వృత్తి విద్యా కోర్సుకు సంబంధించిన ఆరు గదుల పైకప్పులను రెండేళ్ల కిందట ఆధునికీకరణ పేరుతో తొలగించారు. నిధులు పూర్తిస్థాయిలో మంజూరు కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. దీంతో వృత్తి విద్యకు సంబంధించిన ఐదు కోర్సులకు చెందిన 250 మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణ పనులు సైతం పూర్తికాలేదు. దీనిపై ప్రిన్సిపల్ కృష్ణమూర్తి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మధ్యలో నిలిచిన పనులు పూర్తిచేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

ఇలాగైతే.. ప్రమాదం జరగదా?

కళ్యాణదుర్గం నుంచి ముదిగల్లు వైపు వెళ్తున్న ఆటోలో డ్రైవర్ పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెని వెళ్తున్నాడు. ప్రతిరోజు నిత్యం పాఠశాలలు, కళాశాలలు వదిలిన తరువాత ఆటోల్లో ఇలాంటే రాకపోకలు ఉంటాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల తరచుగా ఆటో ప్రమాదాలు జరుగుతున్నా.. డ్రైవర్లకు మాత్రం కనువిప్పు కలగడం లేదు. **- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం**

ఉప ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

విడపనకల్లు: ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత పీఏగా కొనసాగుతున్న గుర్రం నందకుమార్ బుధవారం విడపనకల్లు ఉప ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఉరవకొండ, విడపనకల్లు ఎంపీడీఓలు రవిప్రసాద్, రాధాకృష్ణ, ఈఓఆర్‌డీ సత్యబాబు, ఏఒ భాస్కర్‌బాబు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: డి.హీరేహాళ్ మండలం నూతన డిప్యూటీ ఎంపీడీవోగా జె.హనుమేష్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కర్నూల్ జిల్లా ఆస్పిరి మండలంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

కళ్యాణదుర్గం గ్రామీణం: కూడేరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న శారద పదోన్నతిపై బుధవారం కళ్యాణదుర్గం మండల పరిషత్ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. సచివాలయ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. ఎంపీడీవో ధనుంజయనాథ్, ఉద్యోగులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

శెట్టూరు: శెట్టూరు మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ సహాయకురాలిగా పనిచేస్తున్న సరిత పదోన్నతపై అదే మండల డిప్యూటీ ఎంపీడీవోగా బుధవారం విధుల్లో చేరారు. సిబ్బంది ఆమెను అభినందించారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

మాట్లాడుతున్న ఎంఈవో-2 వెంకటరమేశ్

రాయదుర్గం, రాయదుర్గం పట్టణం, ఉరవకొండ, కళ్యాణదుర్గం గ్రామీణం, బొమ్మనహాళ్, విడపనకల్లు, వజ్రకరూరు: దివ్యాంగులు ప్రభుత్వం అందించే ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో మహమ్మద్ ఇర్షాద్, వెంకటరమేష్‌లు సూచించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆజాద్ ఉర్దూ పాఠశాలలోని భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ● బొమ్మనహాళ్‌లోని సమాఖ్య కార్యాలయంలో ఆర్‌డీటీ జీవో గోవిందనాయక్, దివ్యాంగుల మండల సమాఖ్య అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ● వజ్రకరూరు ఉన్నత పాఠశాల భవిత కేంద్రంలో ఎంఈఓ తిమ్మప్ప మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ● విడపనకల్లు విడపనకల్లు ఉన్నత పాఠశాలలో వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతరత్రాలు వక్తలు తెలియజేశారు. ఎంఈఓ మల్లికార్జున, హెచ్ఎం సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● ఉరవకొండ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ●దివ్యాంగుల్లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాయదుర్గం పట్టణ ఎంఈవో-2 వెంకటరమేశ్ తెలిపారు. ● కళ్యాణదురగం భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఈవో శ్రీనివాసరావు మాట్లాడారు. ఐఆర్‌పీ వెంకటేశులు, ఎంఈవోలు విజయకుమారి, బాబు పాల్గొన్నారు.

విద్యా సహాయకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

బొమ్మనహాళ్, డి.హీరేహాళ్, కణేకల్లు: ఉంతకల్లు ఉన్నత పాఠశాలలో ఒప్పంద పద్ధతిలో హిందీ బోధించడానికి అర్హులైన వారి నుంచి ఈనెల 5లోగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో మల్లికార్జున తెలిపారు. ● డి.హీరేహాళ్ మండలంలోని 2 ఉన్నత పాఠశాలలు, 3 ప్రైమరీ పాఠశాలలకు చెందిన మొత్తం 5 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో-1, 2 వేణుగోపాల్, సనోవర్ భాష తెలిపారు. ● కణేకల్లు ఉర్దూ పాఠశాలలో సోషల్ బోధనోపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మన్న పేర్కొన్నారు.

చిరుత దాడిలో దూడ మృతి

కంబదూరు: తిమ్మాపురానికి చెందిన రైతు జయప్ప మంగళవారం రాత్రి చేనులోనే పశువులను కట్టేసి బుధవారం ఉదయం వెళ్లి చూడగా చిరుత ఓ దూడపై దాడి చేసి కళేబరాన్ని వదిలేసి వెళ్లినట్లు గుర్తించాడు. అధికారులు చిరుతల నుంచి కాపాడాలని కోరారు.

ఎక్స్‌రే కేంద్రానికి పోటెత్తిన రోగులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రాంతీయ ఆస్పత్రిలో ఎక్స్‌రే సేవల కోసం రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఎక్స్‌రే విభాగంలో ఒక రేడియాలజిస్టుతోపాటు ముగ్గురు డార్క్ రూమ్ సహాయకులు ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే పనిచేస్తున్నారు. నిత్యం 40 నుంచి 50 మంది వస్తున్నారు. ఎక్స్‌రే తీసిన రోజు కాకుండా మరుసటి రోజు రమ్మని చెబుతుండటంతో రోగులు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఈ విషయమై మెడికల్ సూపరింటెండెంట్ మెర్సి జ్ఞానసుధను వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

ఆస్పత్రిలో రోగుల బారులు

అవీ.. ఇవీ.. అన్నీ..

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది కె.సి.ఉమేష్‌చంద్ర పేర్కొన్నారు. బుధవారం ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. యాంటీ ర్యాగింగ్, పోక్సో, మానవ అక్రమ రవాణా చట్టాల గురించి వివరించారు. ప్రిన్సిపల్ హర్షలత, రాజనీతిశాస్త్రం విభాగం అధిపతి శ్యాంప్రసాద్, అధ్యాపకులు సూర్యనాగిరెడ్డి, ప్రభావతి, రవిశంకర్, శేషయ్య, జ్యోత్స్న పాల్గొన్నారు.

'కార్మికులను మభ్యపెట్టడం సరికాదు'

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి నీటి పథకంలో కార్మికులుగా పనిచేస్తున్న వారిని మభ్యపెట్టడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.హెచ్.రాయుడు పేర్కొన్నారు. కార్మికులు చేపడుతున్న దీక్ష బుధవారంతో 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వన్నూరుస్వామి, కార్మికులు సంజప్ప, లోకేష్, రాము, ఆదిరెడ్డి, అలాబకాష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వినతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మొక్కజొన్న, పత్తి, వరి, కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించేలా కృషి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.హెచ్.రాయుడు పేర్కొన్నారు. బుధవారం తహసీల్దారు భాస్కర్‌కు వినతిపత్రాన్ని ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు చితప్ప, కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

ఇళ్ల దరఖాస్తులకు గడువు పెంపు

కుందుర్పి: ప్రభుత్వ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి డిసెంబరు 14 వరకూ గడువు పొడిగించినట్లు మండల గృహనిర్మాణ శాఖాధికారి మారుతీ ప్రసాద్ తెలిపారు. సొంత స్థలం ఉండి, ఇళ్లులేని పేదలు దరఖాస్తుకు అర్హులన్నారు.

భాజపాలో చేరికలు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలంలోని కొందరు వైకాపా నాయకులు రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి సమక్షంలో బుధవారం విజయవాడలో భాజపాలో చేరారు.

కేజీబీవీలో శతశాతం ఉత్తీర్ణతకు కృషి

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: కేజీబీవీలో పదో తరగతి, ఇంటర్‌లో శతశాతం ఉత్తీర్ణతకు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషిచేయాలని డీసీడీవో కవిత, ఏపీవీఓ నారాయణ స్వామి, ఎంఈవో మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం బొమ్మనహాళ్ కేజీబీవీని తనిఖీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. ప్రిన్సిపల్ కమలమ్మ, సీఆర్‌పీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించరూ!

గుమ్మఘట్ట: రెండు నెలలుగా పింఛన్ ఇవ్వలేదని కలుగోడుకు చెందిన గౌరమ్మ(90) బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. తాను పింఛన్ సొమ్ముపైనే ఆధారపడి జీవిస్తున్నట్లు ఆమె వాపోయారు. ఎంపీడీఓ జయరాములు మాట్లాడుతూ గౌరమ్మకు పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: శ్రీసరస్వతి శిశు విద్యామందిరంలోని నర్సరీ నుంచి 5వ తరగతి విద్యార్థులకు డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని వైద్యబృందం బుధవారం దంత పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు.. ఆదమరిస్తే అడవులు!

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం: రాయదుర్గం పట్టణంలోని పలు కాలనీల్లో ఖాళీ స్థలాలు అస్తవ్యస్తంగా మారాయి. పలుచోట్ల చిట్టడవులను తలపిస్తున్నాయి. నిత్యం ప్రజలు తిరిగే ప్రాంతాల్లో కంపచెట్లు, పొదలు ఏపుగా పెరగడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారులో రాజీవ్‌గాంధీ కాలనీ, ఆత్మకూరు వీధి తదితర ప్రాంతాల్లో ఎలుగుబంట్లు, చిరుతలు సైతం సంచరిస్తున్నాయి. దీంతో ప్రజలు అటుగా వెళ్లేందుకు జంకుతున్నారు. గతంలో కొలిమి వీధిలో ప్రభుత్వ మీసేవ కేంద్రం వద్దకు చిరుత చేరింది. నాలుగు రోజుల కిందట రాధాకృష్ణ ఉన్నత పాఠశాల సమీపంలోని పొదల్లో రెండు ఎలుగుబంట్లు చేరి భయభ్రాంతులకు గురిచేశాయి. ఖాళీ స్థలాల నుంచి ఇళ్లలోకి పాములు రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వారంకిందట టీచర్స్ కాలనీలో పందులు విద్యార్థులపై దాడికి పాల్పడ్డాయి.

ముళ్ల పొదలు ఎక్కడంటే?

రాయదుర్గం పట్టణంలోని రాధాకృష్ణ ఉన్నత పాఠశాల, కణేకల్లు రోడ్డులోని జూనియర్ కళాశాలకు ఎదురుగా, టీచర్స్ కాలనీ, పార్వతినగర్, శాంతినగర్, గాంధీనగర్, సెయింట్ పాల్ పాఠశాల, వెంకటేశ్వర కాలనీ, వాల్మీకి నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రైవేటు ఖాళీ స్థలాల్లో పెద్దఎత్తున పొదలు పెరిగాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతోపాటు కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 15 రోజుల్లోగా ఖాళీ స్థలాల్లోని పొదలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టణంలో వార్డులు: 32
జనాభా: సుమారు లక్ష
గుర్తించిన ఖాళీ స్థలాలు: 2002

మున్సిపల్ కార్యాలయ సమీపంలో రోడ్డును ఆనుకుని పెరిగిన పొదలు

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

రైల్వే కార్మికుల రక్తదానం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీనియర్ డీఎంఈ రమేష్

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో రైల్వే కార్మికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం డీజిల్ షెడ్డులోని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని 102మంది రక్తదానం చేశారు. దీంతో రక్తదాన శిబిరాన్ని సీనియర్ డీఎంఈ రమేష్ ప్రారంభించారు. రక్తదానం అన్నిదానాల కన్నా గొప్పదని పేర్కొన్నారు. రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏడీఎంఈ జానీపాల్, ఎస్సెస్ఈ జనరల్‌మోహనరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి వ్యవసాయ మార్కెట్‌యార్డులో బుధవారం నుంచి పత్తికొనుగోళ్లకు సీసీఐ అధికారులు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారం కిందట కేంద్రాన్ని ప్రారంభించగా ఇప్పుడు కొనుగోళ్లను చేపట్టారు. పెద్దవడుగూరు, యాడికి, పామిడి తదితర మండలాలకు చెందిన రైతులు పత్తిని మార్కెట్‌యార్డుకు పెద్దఎత్తున తరలించారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ ప్రతాప్ ఆధ్వర్యంలో తేమ శాతం ఆధారంగా కొంటున్నారు. ప్రభుత్వం పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సీసీఐతో కొనుగోళ్లను చేపట్టింది.

వాహనాల్లో అమ్మకానికి తెచ్చిన పత్తి

సమస్యలకు వెంటనే పరిష్కారం: ఎమ్మెల్యే

యాడికి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతామని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. యాడికిలోని కొండకింది వీధిలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించాలని, తాగునీరు కలుషితం అవుతున్నాయని తెలిపారు. మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, కన్వీనర్ ఆదినారాయణ, రుద్రమనాయుడు, శ్రీహరి, విశ్వనాథ్, చాంద్‌బాషా, చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

పంటల సాగుపై అవగాహన తప్పనిసరి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని బ్రాహ్మణపల్లిలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ రవి మాట్లాడుతూ ఎరువులు ఎలా వినియోగించాలి, పురుగుల మందుల నియంత్రణ, మట్టి ఆరోగ్య పరీక్షలు, ప్రభుత్వ పథకాలు, రైతులకు అందించే రాయితీలపై అవగాహన కల్పించారు.

రోడ్లు లేవు... నీళ్లు రావు!

☛ దుస్థితిలో ఉద్యానాలు ☛ మొదినాబాదులో సమస్యల తాండవం

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు పురపాలికలో పెద్దకాలనీల్లో ఒకటి మొదినాబాదు. ప్రస్తుతం అక్కడి ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ఇక్కడ చేపట్టిన అభివృద్ధి పనులు కొన్ని అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొన్ని వీధుల్లో రోడ్లు, మురుగు కాలువలు నిర్మించలేదు. వర్షం కురిసినప్పుడు వాన నీరు మురుగునీటితో కలిసి దారులు అధ్వానంగా మారుతున్నాయి. కాలనీ అంతా నల్లరేగడి కావడంతో వర్షానికి రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. రోడ్లలో ఉన్న గుంతలు, ఇరువైపులా పెరుగుతున్న ముళ్ల చెట్లు రాకపోకలకు అవరోధంగా మారాయి. ప్రభుత్వ కార్యాలయాలు: ఆర్ఎంఎస్ కార్యాలయం, మూడు ప్రాథమిక పాఠశాలలు, కోయాక్సిల్ కార్యాలయం

పనుల పూర్తికి చర్యలు చేపడతాం

ఆగిపోయిన పార్కుల పనులను పూర్తిచేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. మూతపడిన శుద్ధజల ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందిస్తాం. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి సంబంధించి సర్వే చేసి విషయాన్ని మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తాం. కాలనీలో సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటాం. - షబానా, మున్సిపల్ డీఈ

సమస్యల మోత

◆ కాలనీలో సగానికి పైన మట్టిరోడ్లున్నాయి. గతంలో నిర్మించిన కాంక్రీటు రోడ్లు దెబ్బతిని, నెర్రలు బారాయి. కాలువలను నిర్మించకపోవడంతో మురుగు నీటి నిల్వలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. పెరిగిన కంపచెట్ల కారణంగా ప్రజలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు బురదతో కూడిన రోడ్లలో వెళ్లలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వాన మురుగు కాలువల్లో ఒకటి

◆ శుద్ధమైన నీటిని అందించడానికి అధికారులు పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేసి నిర్మించిన శుద్ధ జల ప్లాంటు ఐదు సంవత్సరాలుగా మరుగున పడింది. ఐదులక్షల యంత్రాలు తుప్పుపట్టి పాడైపోతున్నాయి. పథకం పనిచేయక కొందరు తాగునీటిని కొంటున్నారు. మరికొందరు శుభ్రంలేని మున్సిపాలిటీ నీటినే తాగుతున్నారు. ఇక ఇక్కడ నిర్మిస్తున్న రెండు పార్కుల పనులు మధ్యలో ఆగిపోయాయి. వాటిలో అంతర్గత రోడ్లను నిర్మించలేదు. ఒక పార్కులో కూర్చోవడానికి బల్లలు సమకూర్చలేదు. రెండు పార్కుల్లో మొక్కలు నాటలేదు. ఈ రెండింటికి అమృత్ పథకం కింద ప్రభుత్వం రూ. 1.10కోట్లను కేటాయించింది. పనులను పూర్తి చేయడంలో అధికారులు జాప్యం వహిస్తున్నారు.

పురపాలిక : గుంతకల్లు కాలనీలోని నివాసగృహాలు : 3500 జనాభా : 10000

విశ్రాంత ఉపాధ్యాయుడికి సత్కారం

గుంతకల్లు, న్యూస్‌టుడే: పనిచేసిన పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలను తీర్చిదిద్దడానికి, తెలుగు భాషా పరిరక్షణకు విశ్రాంత ఉపాధ్యాయుడు కాశీనాథ్ ఎంతో కృషిచేశారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రామాంజనేయులు అన్నారు. బుధవారం ఉద్యోగ విరమణ చేసిన ఆయన్ని ఎస్టీయూ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాఠశాలల అభ్యున్నతి మార్చి, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించారన్నారు. విద్యా బోధనలో మార్పు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుధాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కాశీనాథ్‌ను సత్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

విన్సెంట్ ఫెర్రర్‌కు ఘన నివాళి

పామిడి, న్యూస్‌టుడే: పామిడి పరిధిలోని వికాస ఫెర్రర్ సమాఖ్య భవనంలో బుధవారం దివ్యాంగుల దినోత్సవాన్ని వికాస ఫెర్రర్ సమాఖ్య సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమాఖ్య అధ్యక్షుడు కేశవచారి మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో కలిసి మెలిసి ఉంటూ ఐకమత్యంగా జీవించాలన్నారు. ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వడ్ల సర్వేశ్, ఆదినారాయణ, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని భాగ్యనగర్‌లో గంటచర్చి ఎదురుగా మురుగు కాలువ నిర్మాణ పనులు చేపడుతూ ఇంటి మెట్లు తొలగించాలని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. మెట్లు తొలగించి నెలదాటినా పనులు చేయలేదు. - ఇక్బాల్ స్థానికుడు.

సమాధానం: గుత్తేదారుడితో మాట్లాడి కాలువ నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. - సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం. - న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ప్రమాదాన్ని తప్పించారు!

స్పందనకు వందనం

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో టీబీ రోడ్డులో విజ్ఞాన స్కూల్ దగ్గర మురుగు కాలువ గుంత ఉందని 'ఈనాడు'లో బుధవారం మేమున్నాం...మీకు తోడుగాలో వార్త రావడంతో మున్సిపల్ ఏఈ హరికృష్ణ స్పందించారు. ఏఈ పరిశీలించి ఇంజినీరింగ్ సిబ్బందిని పంపి కాలువపై బండలు పరిచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో తితిదే శ్రీవాణి ట్రస్ట్ నిధులతో భజన మందిరాల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయశాఖ మండల ఈవో ఈశ్వర్ రెడ్డి బుధవారం తెలిపారు. దేవాలయ నిర్మాణ స్థలం ఆధారంగా మందిరాలను టైప్ ఏ, బీ, సీ లుగా విభజించి రూ.10లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులు మంజూరు చేయనున్నట్లు వివరించారు. స్థల వివరాలు, యజమాని ఎన్‌వోసీను జతచేసి దరఖాస్తులను సంబంధిత దేవాదాయశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

డిప్యూటీ ఎంపీడీవోగా ఉషారాణి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలానికి డిప్యూటీ ఎంపీడీవోగా సి.ఉషారాణి బుధవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డీపీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై మండల పంచాయతీ విస్తరణ అధికారిణిగా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

ఏళ్లనాటి కేసులు పరిష్కరించాలి

బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించడానికి ఎక్సైజ్ పోలీసులు కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ కమిషనర్ నాగమద్దయ్య సూచించారు. బుధవారం ఆయన ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరలో రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల దృష్ట్యా గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 13న నిర్వహించే లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలన్నారు.

'వేతనం ఇవ్వలేదని చోరీకి పాల్పడ్డారు'

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: గనిలో పని చేసే కూలీలకు యజమాని కొన్ని నెలలుగా వేతనం ఇవ్వాలని కోరుతుండగా ఇవ్వలేదు. చివరకు యజమానికి చెందిన వస్తువులను చోరీ చేయాలని ప్రణాళికను రూపొందించి దొంగతనం చేశారు. ఆ వ్యక్తులు 24 గంటల్లో పట్టుబడినట్లు ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి బుధవారం పెద్దవడుగూరు పోలీసు స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కోనాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్యామ్‌కిరణ్‌కు చెందిన గని ఉంది. అక్కడ నిల్వ చేసిన పేలుడు పదార్థాలను యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నగరి రవికుమార్ తనకు వేతనం సరిగా ఇవ్వలేదని పరిచయం ఉన్న పామిడిలోని నాగిరెడ్డికాలనీలో నివాసం ఉంటున్న చిట్టావుల రాము, గార్లదిన్నె మండలం కల్లూరులో నివాసం ఉంటున్న ఉప్పర వీరేష్‌లతో కలిసి సోమవారం రాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. విలువైన పేలుడు పదార్థాలను ఎత్తుకెళ్లడంతో ఏఎస్పీ రోహిత్ రంగప్రవేశం చేసి విచారణ ప్రారంభించారు. చివరకు వారిని పట్టుకున్నారు. విధుల్లో ప్రత్యేక ప్రతిభ చాటిన సీఐ రామసుబ్బయ్య, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు ఎస్సైలు ఆంజనేయులు, నాగేంద్రప్రసాద్, శిక్షణ ఎస్సై చంద్రశేఖరరెడ్డి, పోలీసు సిబ్బందిని అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి తదితరులు

దయ్యాలకుంటపల్లిలో ఆకతాయికి దేహశుద్ధి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : దయ్యాలకుంటపల్లి గ్రామంలో మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న శ్రీనివాసరెడ్డి అనే ఆకతాయికి గ్రామస్థులు దేహశుద్ధి చేశారు. అనంతరం అతన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసరెడ్డి గ్రామంలో తరచూ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించేవాడు. యువకుడి చర్యలతో ఇప్పటికే ఐదుగురు మహిళల కుటుంబాలు నాశనమయ్యాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలోనే బుధవారం సదరు యువకుడు గ్రామంలో ఓ మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్నపుడు చొరబడ్డాడు. ఆమె కుటుంబ సభ్యులకు చెప్పడంతో వెంటనే స్థానికులు, మహిళ కుటుంబసభ్యులంతా కలిసి పట్టుకుని చితకబాది ఊళ్లో ఊరేగించారు. అనంతరం బుక్కరాయసముద్రం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గ్రామానికి చేరుకొని యువకుడి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108లో అనంతపురం వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కసాపురం ఆలయాభివృద్ధి పనులకు భూమిపూజ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కసాపురం ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు దాతలతో కలిసి ఆలయాభివృద్ధి నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయా పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈవో విజయరాజు మాట్లాడుతూ దాతల సహకారంతో రాతితో విమాన గోపురం, గర్భాలయం, వసతి గదుల నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

భూమి పూజలో ఎమ్మెల్యే జయరాం తదితరులు

కనులపండువగా ప్రాకారోత్సవం

కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం హనుమద్ వ్రతం ముగింపు సందర్భంగా ప్రాకారోత్సవాన్ని రాత్రి కనులపండువగా నిర్వహించారు. అర్చకులు స్వామివారిని పల్లకిలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శింగనమల(బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. బుధవారం శింగనమలలో ఆమె రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పీఎం కిసాన్-అన్నదాత పథకం కింద ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తోందన్నారు. రాయితీ కింద ఎరువులు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ సామగ్రి అందిస్తున్నామన్నారు. పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

● బుక్కరాయసముద్రం మండలంలో ఏవో శ్యాంసుందర్‌రెడ్డి, నార్పలలో ఏవో చన్నవీరాస్వామి ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్టు యార్డు ఛైర్మన్ శ్రీనివాసులు, శాస్త్రవేత్త మల్లీశ్వరి, ఎంపీడీవో భాస్కర్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను ప్రోత్సహించి వారిని వృద్ధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే బృందం

గుంతకల్లు: మాట్లాడుతున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

పెద్దపప్పూరు : మాట్లాడుతున్న ఎంఈవో రవికుమార్

గార్లదిన్నెలో ర్యాలీగా...

బాధితుడికి ఆర్థికసాయం

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి నూర్‌బాషా దూదేకుల సంఘానికి చెందిన సాగర్ హమాలీ పని చేసుకుంటూ జీవించేవాడు. ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. సాగర్ శస్త్రచికిత్స కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడని, అక్కడికి వెళ్లి రూ.65వేలు నగదు అందించినట్లు తెలిపారు. సమాజంలో ఉన్నవారిని ఆపదలో ఆదుకోవడం అందరి ధర్మం అన్నారు. మనకున్నంతలో ఇతరులకు సాయం చేస్తే జీవితానికి సంతృప్తి మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డీకే హుస్సేన్‌పీరా, కార్యదర్శి వి.హుస్సేన్‌పీరా, కోశాధికారి మహబూబ్ పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న దూదేకుల సేవా సంఘం నాయకులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

యాడికి, న్యూస్‌టుడే : యాడికిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఏపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు ఆ సంఘ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. నూతన ఏడాది కానుకగా ప్రభుత్వం డీఏను పెంచాలని కోరారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు నూర్ మహమ్మద్, రామాంజి, గౌరవ అధ్యక్షుడు జయప్రసాదరావు, జిల్లా కౌన్సిలర్ నబీ రసూల్, సభ్యులు రవికుమార్, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఏపీటీఎఫ్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు

అనుమానంతో చితకబాదారు

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి చిన్నపిల్లలను అపహరించేందుకు వచ్చాడనే అనుమానంతో స్థానికులు అతన్ని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించిన ఘటన తాడిపత్రి గ్రామీణ పరిధిలోని ఆర్డీటీ కాలనీలో జరిగింది. గ్రామీణ ఎస్సై ధరణిబాబు తెలిపిన వివరాల మేరకు.. ధర్మవరం మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన వెంకటరాముడు, శోభారాణిలకు ఏడేళ్ల కిందట వివాహం అయింది. ఇటీవల ఇరువురు గొడవపడ్డారు. ఈ నేపథ్యంలో శోభారాణి తన కూతుర్ని తీసుకుని ఆర్డీటీ కాలనీలో నివాసం ఉంటోంది. కూతురిని చూసేందుకు వెంకటరాముడు వచ్చాడు. చిన్నారికి బిస్కెట్లు, చాక్లెట్లు ఇస్తుండగా స్థానికులు అనుమాన పడి సదరు వ్యక్తిని కొట్టి పోలీసులకు అప్పగించారని తెలిపారు. విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై వివరించారు.

డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌కు ఘన నివాళి

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలో డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని పెన్షనర్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారత తొలి రాష్ట్రపతిగా రాజేంద్రప్రసాద్ కొనసాగారని వివరించారు. స్వాతంత్ర్యంకోసం పోరాడి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు కుళ్లాయిబాబు, షేక్షావలి, రామ్మోహన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న పెన్షనర్లు

పది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పుస్తకాలందుకున్న విద్యార్థులతో ఎంఈవో, యూటీఎఫ్ నాయకులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల కోసం యూటీఎఫ్ తయారు చేసిన టెస్ట్ పేపర్ల పుస్తకాలు ఉపయుక్తంగా ఉంటాయని ఎంఈవో-2 వెంకటరమణ నాయక్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజులు అన్నారు. బుధవారం మర్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ స్టేట్ ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య అధ్యక్షతన మోడల్ పేపర్ల పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. సబ్జెక్టు నిపుణులతో రూపొందించిన పుస్తకాలను విద్యార్థులు చదివితే మంచి మార్కులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్ ధ్వంసం

తాడిపత్రిలోని జయనగర్ కాలనీలో ప్రధాన రహదారిపై ఉన్న మ్యాన్‌హోల్ ధ్వంసం అయింది. దీంతో దారి మధ్యలో ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలు ఎక్కువగానే ఉంటాయి. ఆదమరచి వెళ్తే ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. మున్సిపల్ ఏఈ నాగేంద్రను వివరణ కోరగా వెంటనే సరి చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి

ప్రమాదకరంగా గుంతలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నెలో అనంతపురం నుంచి గుత్తికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి ఖాదర్‌వలి దృష్టికి తీసుకెళ్లగా శాశ్వత మరమ్మతుల కోసం ఆర్అండ్‌బీ అధికారులకు నివేదికలు పంపుతామన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా గుంతలు పూడ్చడానికి చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, గార్లదిన్నె

బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండు ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు నిలయంగా మారింది. కూర్చోవడానికి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి నుంచి ప్రయాణికులు నిత్యం తాడిపత్రి, నార్పల, కడప, నంద్యాల, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాలకు వెళ్తుంటారు. ప్రయాణికుల అవసరాల నిమిత్తం 20 ఏళ్ల క్రితం ఇక్కడ బస్టాండు నిర్మించారు. ఇప్పుడది ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేసేందుకు వినియోగిస్తున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

అక్షర ఆంధ్రాతో వయోజనులకు విద్య

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, తెదేపా కౌన్సిలర్లు

తాడిపత్రి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అక్షర ఆంధ్రాతో అక్షరాస్యత వృద్ధి చెందుతుందని మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో చదువుకోలేని వారికి ఇదో మంచి అవకాశమని అన్నారు. తాడిపత్రిలో సుమారు 6వేల మంది వయోజనులను గుర్తించామని, వీరికి 600 మంది ఉపాధ్యాయులతో విద్య నేర్పించనున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరం నాటికి పురపాలికలో వందశాతం అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగరాజు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

యువజన సంఘాలకు క్రీడా సామగ్రి పంపిణీ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: యువజన సంఘాలు, మహిళా మండళ్లకు కేంద్ర యువజన సర్వీసుల శాఖ మై భారత్ కేంద్రం నుంచి క్రీడాసామగ్రి అందజేశారు. ఆటలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు సహకారం అందిస్తున్న యువజన సంఘాలకు సామగ్రి అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన యువతకు ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.శ్రీనివాసులు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ ఎస్.రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్‌కుమార్, జయమారుతి, యోగా గురువు మహేష్‌బాబు, యువజన జాగృతి అధ్యక్షుడు పి.వెంకటేష్ పాల్గొన్నారు.

5న గ్రామీణ తపాలా ఉద్యోగుల చలో దిల్లీ

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలు, ఆన్‌లైన్లో జీడీఎస్ ఉద్యోగుల బదిలీలు, 8వ వేతన సంఘం పరిధిలోకి చేర్చడం, తదితర కోర్కెల పరిష్కారంలో తపాలా శాఖ యాజమాన్యం తీరును నిరసిస్తూ ఈనెల 5న దిల్లీలో జంతర్ మంతర్ సమీపాన ధర్నా చేయనున్నారు. కేంద్ర సంఘం తీర్మానం మేరకు దిల్లీ వెళ్తున్నామని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణయ్య యాదవ్ తెలిపారు. ధర్నా అనంతరం పార్లమెంటు దాకా ప్రదర్శన చేస్తామన్నారు.

ప్రమాద ఘంటిక.. నిర్లక్ష్యానికి సూచిక

హౌసింగ్‌బోర్డు వేంకటేశ్వరస్వామి ఆలయ స్వాగత తోరణం ఎదురుగా మురుగు కాలువపై సిమెంట్ పలకలు వేయకుండా వదిలేయడంతో అత్యంత ప్రమాదకరంగా మారింది. కాల్వలు శుభ్రం చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక అలాగే వదిలేశారు. నిత్యం వందలాది వాహనాలు, పాదచారులు ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్నారు. వాహనచోదకులు కొద్దిగా ఏమరుపాటుగా ఉన్నా పెనుప్రమాదం తలెత్తే ఆస్కారం ఉంది. రెప్పపాటు సమయంలో గుంతలోకి పడిపోయేలా ఉన్నా అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడలేదు. **- న్యూస్‌టుడే, శారదానగర్**

డంపర్ బిన్నులకు కుదరని బేరం!

నమూనాతోనే సరి

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: అడ్డదారులకు కాదేది అనర్హం అనేది నగరపాలక ఇంజినీరింగ్ విభాగానికి అతికినట్లు సరిపోతుంది. చేయి తడపనిదే దస్త్రం ముందుకు కదలని పరిస్థితి. ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన బిల్లులతో మొదలు తాగునీరు, వీధిలైట్లు, బ్లీచింగ్ పౌడరు, పారిశుద్ధ్య కార్మికులకు సరఫరా చేసే పనిముట్లు సహా అన్నింటా పర్సెంటేజీలు ఇస్తేనే దస్త్రం ముందుకు కదులుతుంది. తాజాగా చెత్తను వేయడానికి వాడే డంపర్ బిన్నులకు బేరం కుదరక నెల తరబడి ముందుకు సాగడం లేదు. ఇద్దరు ఇంజినీరింగ్ అధికారులు మధ్య విబేధాలు ఏర్పడి టెండర్లు పూర్తయినా సరఫరా కాక చెత్తను రోడ్డు మీద పడేసే దుస్థితి నెలకొంది.

గత కొన్ని నెలలుగా నగరపాలకలో నమూనా బిన్ను ఉంచారు. దానిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చి సరఫరా చేయాలని ఆదేశాలు ఇవ్వాల్సి ఉన్నా నెలలుగా జాప్యం అవుతోంది. నాకు తెలియకుండా ఎలా సరఫరా చేస్తావని ఒకరు, అది నా పరిధి అంటూ మరొకరు సదరు గుత్తేదారుని ప్రశ్నిస్తుండటంతో ఆయన ముఖం చాటేశారు.

ఐదు నెలలుగా మాటలతోనే..

నగరంలోని పలు ప్రాంతాల్లో బిన్నులు రంధ్రాలు పడటంతో చెత్తను రోడ్డు మీద వేస్తున్నారు. అనంతపురం నగరాన్ని బిన్ ఫ్రీ నగరంగా మారుస్తాం అన్న మాట సాధ్యం అయ్యే పరిస్థితి లేదు. ఇంటింటా చెత్త సేకరణకు అద్దె ట్రాక్టర్లు ఉపయోగిస్తున్నా అవి సక్రమంగా వెళ్లక ప్రజలు చెత్తను సమీపంలోని ఖాళీ ప్రదేశాలు, రోడ్డు మీద పడేస్తున్నారు

రంధ్రాలు పడినవే దిక్కు

సాయినగర్ రెండో క్రాస్‌లో డంపర్ బిన్ను దుస్థితి ఇది. నాలుగు వైపులా రంధ్రాలు పడటంతో ఇందులో చెత్త వేసినా నిలబడదు. కుక్కలు, పందుల సంచారంతో చెత్తంతా రోడ్డు మీద పడుతోంది.

నగర పాలకలో పారిశుద్ధ్యం సర్కిళ్లు: ఆరు | సరఫరా చేయాల్సిన డంపర్ బిన్నులు: 50 | వెచ్చించాల్సిన సొమ్ము: రూ. 16.37 లక్షలు

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: హౌసింగ్‌బోర్డు వేంకటేశ్వరస్వామి కల్యాణమండపం ఎదురు లైను (స్పందన లాబ్ లైను) లోకి చెత్త ట్రాక్టరు రాక 5 రోజులైంది. బయట పారవేస్తే జరిమానా అంటారు.. ట్రాక్టరు రాకపోతే చెత్త ఎక్కడ వేయాలి. సమస్య పరిష్కరించాలని కోరుతున్నాం. **- పార్థసారధి, లీలావతి**

సమాధానం: రెండు రోజులు కార్మికులు రాలేదు. తప్పక చెత్త ట్రాక్టరు పంపుతాం.
- వాణి, వార్డు శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ

–న్యూస్‌టుడే, శారదానగర్

ఆధ్యాత్మిక శోభితం.. హనుమద్ వ్రతం

అనంత సాంస్కృతికం: నగరంలోని శ్రీరామ, ఆంజనేయస్వామి ఆలయాలు బుధవారం హనుమద్ వ్రతాలతో శోభిల్లాయి. ఆంజనేయ స్వామి సీతమ్మవారి జాడను కనుగొనేందుకు మార్గశిర శుద్ధ త్రయోదశి నాడు సముద్రాన్ని దాటారని ఆ రోజున స్వామిని కొలిస్తే క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. అందుకు హనుమద్ వ్రతం ముక్తి మార్గమని భావిస్తూ భక్తులు వ్రతాలు, గోపూజలు, హోమాలు, అభిషేకాలు, పల్లకీ సేవలు, పారాయణం నిర్వహించారు. హౌసింగ్‌బోర్డు భక్తాంజనేయస్వామి ఆలయం, కోర్టు రోడ్డు వరదాంజనేయస్వామి దేవాలయం, చెరువుకట్ట ఆంజనేయస్వామి, రెవెన్యూ కాలనీ పంచముఖ పవనసుతుడి ఆలయాల్లో పంచామృతాభిషేకం నిర్వహించారు.

ప్రత్యేకాలంకరణలో వరదాంజనేయస్వామి

హనుమద్ వ్రతమాచరిస్తున్న భక్తులు

ఆక్రమణలు తొలగించండి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న సెంట్రల్ పార్కు స్థలంలో ఆక్రమణలు తొలగించాలని జాయింట్ కలెక్టరు శివనారాయణ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నగరానికి చెందిన పి.నాగరాజు ఫిర్యాదు చేశారు. సెంట్రల్ పార్కు స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగించి తగు చర్యలు తీసుకోవాలని నగర కమిషనరుకు ఉత్తర్వులు జారీ చేశారు.

తెరపై ఈనాడు

అనంతపురం గంగ : **ఖైదు,** గౌరి : **రివాల్వర్ రీటా,** గాయత్రి : **జనతా బార్,** త్రివేణి : **బిజినెస్ మ్యాన్,** తేజస్విని : **జూటోపియా-2,** ఎస్వీ సినిమా : **రాజు వెడ్స్ రాంబాయి,** శాంతి : **ఆంధ్రకింగ్ తాలుకా.**

కాయగూరల ధరలు

అరవిందనగరం: (అనంతపురం నగరం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 25, రెండోరకం 20, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 15, బంగాళాదుంపలు 40, మిరపకాయలు50, బెండకాయలు40, వంకాయలు20 , ముల్లంగి20, బీట్‌రూట్40, బీరకాయలు40, కాకరకాయలు40, చౌళేకాయలు40, క్యాప్సికం40

కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో

శ్రీచైతన్య పాఠశాలలో..

కృతిమమేధతో ఎన్నో మార్పులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: కృత్రిమ మేధతో రాబోయే రోజుల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకొంటాయని పలువురు ప్రిన్సిపాళ్లు పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, కోర్టు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాల, మొదటి రోడ్డులోని శారద నగరపాలక బాలికోన్నత పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇంటర్ విద్యార్థులకు 'కృతిమమేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో జరిగే మార్పులు', పాఠశాల విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశాలపై వక్తృత్వ పోటీలు జరిగాయి.

విజేతల వివరాలు..

- కేఎస్ఆర్ బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రవల్లిక ప్రథమ, ఇందు ద్వితీయ, ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఐశ్వర్య తృతీయ బహుమతులు పొందారు.
- కొత్తూరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పి.మంజునాథ్ ప్రథమ, సి.మంజునాథ్ ద్వితీయ, ఎస్.ఎం.షఫి తృతీయ బహుమతులు అందుకున్నారు.
- శ్రీచైతన్య పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు స్నేహలత ప్రథమ, నివాస్ ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని సాయిహేమశ్రీ తృతీయ బహుమతులు సాధించారు.
- శారద నగరపాలక పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు రెహానఅంజుమ్ ప్రథమ, సదఫ్ నాజ్ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థిని షరీన్‌తాజ్ తృతీయ స్థానాల్లో నిలిచారు.

శారదా నగరపాలకోన్నత పాఠశాలలో..

కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో..

నగరంలో నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: పాతూరు శృంగేరి శారదాపీఠం, దత్తాత్రేయ దేవస్థానంలో తెల్లవారుజాము నుంచి స్వామివారికి క్షీరాభిషేకం, రుద్రాభిషేకం, పుష్పాలంకరణ సేవ, సాయంత్రం 5.30కు రథోత్సవం

- శిర్డీ సాయినాథాలయంలో 8.15కు సాయిదత్త వ్రతాలు, 10కు సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తారు.
- హెచ్ఎల్సీ కెనాల్ సమీపాన కొల్హాపూర్ మహలక్ష్మీ అమ్మవారి ఆలయంలో గురువారం ఉదయం 8 గంటలకు మహాగణపతి పూజ, దత్త వ్రతం. 10.30కు పుబ్బరాజు విజయకుమార్ వారి నవనాథుల చరిత్ర సందేశం, 12కు సామూహిక సిద్ధమంగళ స్తోత్ర పారాయణం, 6.30కు పౌర్ణమి దీపోత్సవం.
- న్యూ రెవెన్యూ కాలనీ శిర్డీ సాయిబాబా ఆలయంలో 9.30కు సత్యనారాయణ వ్రతం, అశోక్‌నగర్ సత్యదేవాలయంలో 7 గంటలకు పౌర్ణమి వ్రతం.
- మొదటి రోడ్డు మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠంలో 9.30కు సత్యనారాయణస్వామి పూజ, సా 6.00కు స్వామివారి రథోత్సవం

శివకోటి ఆలయంలో నేడు సత్యనారాయణ వ్రతం

అనంత సాంస్కృతికం: బెంగళూరు రోడ్డులోని శివకోటి ఆలయంలో మార్గశిర శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని ఈనెల 4 గురువారం శ్రీసత్య నారాయణస్వామి వ్రతం జరుపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పౌర్ణమి ఘడియలు ఉన్న సమయాన్ని పరిగణలోకి తీసుకుని సాయంత్రం 6 గంటలకు వ్రతం జరుగుతుందన్నారు. వ్రతంలో పాల్గొనదలచిన వారు 85008 50016, 70366 46646 చరవాణి నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఘంటసాల జయంతి వేడుక

అనంత సాంస్కృతికం: పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతి పురస్కరించుకుని ఈనెల 4 గురువారం హౌసింగ్ బోర్డు రాజీవ్ చిల్డ్రన్స్ పార్కు ఘంటసాల మండప ఆవరణలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పద్మశ్రీ ఘంటసాల సంగీత సాంస్కృతిక సేవా ట్రస్ట్ ప్రతినిధి మాయకుంట్ల ఓబులదాసు తెలిపారు. గురువారం ఉదయం 8 గంటలకు అమర గాయకుడి విగ్రహానికి జిల్లాలోని గాయనీ గాయకులందరితో పుష్పమాలలతో స్వర నివాళి అర్పిస్తారన్నారు. మధ్యాహ్నం అనాథ ఆశ్రమం, పెద్దాసుపత్రి వద్ద అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం మండప ప్రాంగణంలో పర్ణశాల గాయకులతో స్వర నీరాజనం జరుపుతారు.

రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి

విద్యుత్తు ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రైతులు పిలిస్తే వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. మండలంలోని సనప గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. గత 5 సంవత్సరాలు రైతులు పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తోందని చెప్పారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సూచనలందించాలని కోరారు. చీనీ పంటలకు వచ్చిన తెగుళ్లతో పంటను తొలగించే పరిస్థితి వచ్చిందని ఉద్యానశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు. ఏడాదిగా కష్టపడి రైతులకు నష్టం వస్తే ఆ బాధ ఎలా ఉంటుందో అధికారులు ఊహించుకోవాలన్నారు. ఏ రైతు పంటలు సాగు చేసి నష్టపోకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

మాటల్లోనే తోపు..

మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాటల్లోనే తోపు. . చేతల్లో కాదని సునీత మండిపడ్డారు. మండలంలోని తోపుదుర్తిలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల నుంచి విద్యుత్తు సమస్యలతో తోపుదుర్తి వాసులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సునీత ప్రత్యేక చొరవతో రూ.2.75 కోట్లతో విద్యుత్తు ఉపకేంద్రాన్ని తోపుదుర్తిలో నిర్మించడంతో పార్టీలకు సంబంధం లేకుండా గ్రామస్థులు ఎమ్మెల్యేని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. తోపుదుర్తి, వేపచెర్ల, సనప గ్రామస్థులు వ్యవసాయ విద్యుత్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం గతంలో విన్నవించారన్నారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకువెళ్ళి ప్రత్యేకంగా విద్యుత్తు ఉపకేంద్రాన్ని మంజూరు చేయించుకున్నామని వివరించారు. గత ఎమ్మెల్యే కనీసం రైతుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటు చేసుకోలేక పోయారని మండిపడ్డారు. కేవలం కమీషన్ల కక్కుర్తి కోసం సీసీ రోడ్లు, తారు రోడ్డు, విద్యుత్తు సమస్యలను పరిష్కరించుకోలేక పోయాడని ఆరోపించారు.

ప్రతి అర్జీ పరిష్కారమే లక్ష్యం

మంత్రి కేశవ్ వెల్లడి

మాట్లాడుతున్న మంత్రి కేశవ్, కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రతి అర్జీ పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకెళ్లాలి. ఇపుడున్న వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. పీజీఆర్ఎస్‌పై నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్య తీసుకోవాలి.. అని రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో కలెక్టర్ ఆనంద్‌తో కలిసి పీజీఆర్ఎస్‌పై సమీక్ష నిర్వహించారు. తొలుత కొందరు అర్జీదారులకు ఫోన్ చేసి ఆరా తీశారు. మీ సమస్య పరిష్కారమైందా.. సిబ్బంది మీ వద్దకు వచ్చారా లేదా..? అంటూ మంత్రి స్వయంగా వారితో మాట్లాడారు. ప్రజా వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంపై సీఎం చంద్రబాబు నిత్యం ఆరా తీస్తున్నారు. తమ ప్రభుత్వానికి ఇది చాలా ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ తతంగంలో ఏ స్థాయి అధికారి, ఉద్యోగి అయినా సరే నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్య తప్పదన్నారు. అర్జీలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. అధికారుల ప్రవర్తన, వారి తీరు కూడా ప్రభుత్వంపై ప్రభావం చూపిస్తుందని మంత్రి అన్నారు. మొత్తం అర్జీలపై ప్రత్యేక డ్రైవ్ చేపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ 2024 జూన్ నుంచి ఇప్పటి దాకా 50 వేలకుపైగా అర్జీలు వస్తే.. 38 వేలు దాకా పరిష్కరించామన్నారు. నిత్యం ఆడిట్ చేస్తున్నామని అన్నారు. ఇక నుంచి మరింత దృష్టిసారిస్తామన్నారు. డీఆర్ఓ మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కేఆర్‌సీసీ ఉప కలెక్టర్ తిప్పేనాయక్, ఉపతహసీల్దారు జయశ్రీ, డీఎస్పీ మహబూబ్ బాషా, గృహ నిర్మాణ పీడీ శైలజ, డ్వామా పీడీ సలీమ్, బీసీ సంక్షేమాధికారి కుష్బూ, జడ్పీ ఉప సీఈఓ రామసుబ్బయ్య, డీపీఓ నాగరాజు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్తిక్‌రెడ్డి (5 వికెట్లు)

శతకంతో మెరిసిన ప్రభాకర్

తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర జట్టుకు ఆధిక్యం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్ రాష్ట్ర అండర్-19 కూచ్‌బెహర్ నాలుగు రోజుల పోటీలో ఆంధ్ర జట్టు కర్ణాటక జట్టుపై ఎట్టకేలకు తొలి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యత సాధించింది. కర్ణాటక బ్యాటర్లు మొక్కవోని విశ్వాసంతో బ్యాటింగ్ చేయడంతో ఆధిక్యత అంచుల వరకు చేరింది. మూడోరోజు బుధవారం రాయలసీమ క్రికెట్ మైదానంలో ఓవర్‌నైట్ స్కోరు 176/5తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక జట్టు 148.1 ఓవర్లలో 392 పరుగులకు ఆలౌటైంది. బ్యాటరు అక్షత్ ప్రభాకర్ (112) కీలకమైన శతకం చేయడంతో కర్ణాటక జట్టు ఆధిక్యత అంచుల వద్ద బోర్లాపడింది. బ్యాటర్లు సిద్ధార్థ్ అఖిల్ (83), ధ్యాన్ హిరేమత్ (47)లు వీరోచితంగా పోరాడటంతో మొదటి ఇన్నింగ్స్‌లో పరుగుల అంతరం చాలా తగ్గింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 18.1 ఓవర్లలో 2 వికెట్లకు 36 పరుగుల చేసింది. ఆంధ్ర జట్టును కెప్టెన్ వీరారెడ్డి (22 బ్యాటింగ్) మరోసారి ఆదుకోవాలని సంకల్పించాడు. ఆంధ్ర జట్టు మరో 200 పరుగులు చేస్తేనే ఫలితం ఉంటుంది.

అవీ.. ఇవీ..

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ఆత్మకూరు: దివ్యాంగులు తమకు ఉన్న వైకల్యం గురించి ఆలోచించకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎంఈవో నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

పోస్టాఫీసుల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు..

అరవిందనగర్: త్వరలో పోస్టాఫీసుల్లో బీఎస్ఎన్ఎల్ సిమ్‌కార్డుల విక్రయాలు, రీఛార్జ్ తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్, తపాలా శాఖ యాజమాన్యం (డీఓపీ) ఈ అంశాలను పరిశీలిస్తున్నాయి. రెండు శాఖల మధ్య ఎంఓయూ కుదిరితే త్వరలో పోస్టాఫీసుల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. తపాలాశాఖ, బీఎస్ఎన్ఎల్ సంస్థలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్న విషయంపై తపాలాశాఖ ఉద్యోగుల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది.

రమణ, జాకోబ్ కుటుంబాలను ఆదుకోవాలి..

కమలానగర్: జిల్లాలో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టుల సేవలు మరువలేనివని అనంతపురం జిల్లా జర్నలిస్టు సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు కాలవ రమణ, హిందూపురం జర్నలిస్టు జాకోబ్ చిత్రపటాలకు నివాళులర్పించారు. వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం రెండు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

బాధ్యతలు స్వీకరణ

రాప్తాడు: మండల డిప్యూటీ ఎంపీడీవో జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా అచ్యుతానంద బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో విజయలక్ష్మి, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేలా కృషి చేస్తానని అచ్యుతానంద బాబు తెలిపారు.

ఆదర్శ కాలనీలో వ్యాపారి ఆత్మహత్య

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణం ఆదర్శకాలనీకి చెందిన ధర్మానాయక్ (57) బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతడు మాంసం కొట్టు వ్యాపారం ద్వారా జీవనం సాగించేవాడు. ఇతనికి చక్కెర వ్యాధి ఉండటంతో ఎడమకాలు దెబ్బతింది. ఆ బాధను భరించలేక మనస్తాపానికి గురయ్యాడు. బుధవారం ఇంటి ఆవరణలో ఉన్న చెట్టుకు ఉరి బిగించుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాప్తాడు: రాప్తాడు మండలం మాంటిస్సోరి ఎలైట్ విద్యార్థి హ్యాండ్‌బాల్ క్రీడలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సమీరా, ఎండీ కృష్ణభరత్ తెలిపారు. 10వ తరగతి చదువుతున్న నాగనిధీష్ జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

శాంతి భద్రతలపై అప్రమత్తత అవసరం

అనంత నేరవార్తలు: ఖైదీల ఎస్కార్ట్ సిబ్బందికి, గార్డు డ్యూటీల సిబ్బందికి, పీఎస్‌వోలకు ఫైరింగ్ సాధన కార్యక్రమం బుధవారం ఏఆర్ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి మన్నీల మైదానంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శాంతిభద్రతల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అధునాతన ఆయుధాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాలను పెంపొందించడమే శిక్షణ ఉపయోగపడనుంది. శిక్షణలో భాగంగా ఆర్మ్ హ్యాండ్లింగ్, సేఫ్టీ ప్రొటోకాళ్ల అమలు, క్లోజ్ రేంజ్, లాంగ్ రేంజ్ ఫైరింగ్ టెక్నిక్‌లను నేర్పారు. ఈ శిక్షణ వారి నైపుణ్యాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

ఫైరింగ్ సాధన చేస్తున్న ఏఆర్ పోలీసులు

సీటు కోసం పాట్లు..

బుధవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో అనంతపురం బస్టాండులో హిందూపురం బస్సు వస్తూ ఉంది. అందరూ బస్టాండ్‌లో స్టేజీవద్ద ఎదురుచూస్తున్నారు. బస్సు రాగానే అందరూ ఒక్కసారిగా ఎక్కారు. నిల్చునేందుకు కూడా స్థలం లేదు. కాసేపయ్యాక ఇంకో బస్సు రావడం చూసి.. రద్దీ కారణంగా మళ్లీ సీటు దొరకదేమోనని ఓ వ్యక్తి హడావుడిగా సీట్లో కర్చీఫ్ వేయడానికి పరుగులు పెట్టాడు. బస్సు మలుపు తిరిగే క్రమంలో రెప్పపాటులో కాలుపై టైరు ఎక్కబోతుండగా మహిళ అప్రమత్తమై పక్కకు లాగడంతో ప్రమాదం తప్పింది. **- ఈనాడు అనంతపురం**

(c) eenadu

ఆంధ్రా ఊటీ.. పగలే చీకటి

బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్‌లో ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తుండడంతో పట్టపగలే చీకటి కమ్మేస్తోంది. ఈ హిల్ స్టేషన్ చేరడానికి మృత్యుమలుపులతో కూడిన పది కిలోమీటర్ల ఘాట్ రోడ్డుపై లైట్లు వేసుకుని డ్రైవర్లు రాకపోకలను సాగిస్తున్నారు. బుధవారం కొండపై నెలకొన్న వాతావరణ పరిస్థితులు ఊటీని తలపించాయి. తుపాను ప్రభావంతో ఈ ప్రాంతంలో దాదాపుగా సూర్యుడు కనుమరుగైపోయాడు. వణికించే చలిలో పర్యాటకులు ప్రకృతి అందాలను వీక్షిస్తున్నారు. - న్యూస్‌టుడే, బి.కొత్తకోట

అటవీ మార్గంలో గజ.. గజ

రాజంపేట, న్యూస్‌టుడే: బాలరాజుపల్లి అటవీ రేంజ్ పరిధిలోని అభయారణ్యంలోకి వెళ్లడానికి ఎవరికీ అనుమతుల్లేవని, ఈ ప్రాంతంలో ఏనుగులు సంచరిస్తున్నాయని, ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని జిల్లా అటవీశాఖ అధికారి ఆర్.జగన్నాథ్‌సింగ్ తెలిపారు. జిల్లా అటవీశాఖ కార్యాలయంలో బుధవారం ఎస్పీ ధీరజ్, ఏఎస్పీ రామనాథ్‌తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. శెట్టిగుంట- కుక్కలదొడ్డి మీదుగా తిరుమలకు వెళ్లే అటవీ మార్గంలో మూడు ఏనుగులున్న గుంపు సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇందులో ఏనుగు పిల్లలు రెండు, తల్లి ఏనుగు ఉండడం వల్ల వాటి దాడి తీవ్రంగా ఉంటుందని, వెళితే ప్రాణాపాయం తప్పదని హెచ్చరించారు. అతిక్రమించి ప్రవేశిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

నావంక వస్తే ముంచనా!

ఓబులవారిపల్లె మండలం మంగంపేట వద్ద ఉన్న గోవిందంపల్లె కుంట నుంచి వరద నీరు పెద్దూరు ద్వారా బొమ్మవరం చెరువులో చేరుతుంది. స్థిరాస్తి వ్యాపారులు వరద ప్రవాహానికి అడ్డుకట్టలు వేసి పంట పొలాలుగా మార్చారు. వంక జాగాలో పాగా వేయడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పొలాలను ముంచెత్తింది. కబ్జాను ఎవరూ పట్టించుకోకపోవడంతో మూసిన దారులను తెంచుకుని అక్రమాన్ని బట్టబయలు చేసింది. మంగంపేట, గోవిందంపల్లె ప్రాంతంలో పలు చెరువులు, కుంటలు, వాగులు, వంకలపై స్థిరాస్తి వ్యాపారుల కన్ను పడింది. ఆక్రమణకు కాదేదీ అనర్హం అన్న చందాన ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు. గోవిందంపల్లెలో సర్వే నంబరు 205లో వంక స్థలాన్ని ఆక్రమించి ముగ్గురాయి మిల్లులు కట్టారని స్థానికులు చెబుతున్నారు. వంకల ఆక్రమణను తహసీల్దారు యామిని దృష్టికి తీసుకెళ్లగా నీటిపారుదలశాఖ అధికారులతో కలిసి సర్వే చేయించి తొలగిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఓబులవారిపల్లె

అవే టక్కు టమాట విద్యలు

టమాట లేని వంటను ఊహించుకోలేం.. అలాంటి పంటను రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశంలోని పలు జిల్లాలకు అందిస్తున్న జిల్లా అన్నమయ్య.. వివిధ రకాల వంటలకు అవసరమైన నాణ్యమైన టమాటాలను పండించే రైతులకు మాత్రం ఏటా నష్టాలు తప్పడం లేదు. ఆసియా ఖండంలోనే పెద్దదైన మదనపల్లె మార్కెట్‌లో జాక్‌పాట్‌తో జరుగుతున్న మోసాలపై ఈనాడు వరుస కథనాలు అధికారుల్లో కదలిక తెప్పించాయి. దీంతో అటు వ్యాపారులు, దళారులు జాక్‌పాట్ వసూలుకు స్వస్తి పలుకుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మిగతా మార్కెట్లలో పరిస్థితిపై ఈటీవీ-ఈనాడు బృందం బుధవారం ప్రత్యేక పరిశీలన చేపట్టగా దళారుల టక్కు టమాట విద్యలు వెలుగు చూశాయి. ఆ వివరాలివి. - **న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ, చిన్నమండెం, ములకలచెరువు, కలికిరి గ్రామీణ**

ఏమిటీ జాక్‌పాట్

గత కొన్నేళ్లుగా జాక్‌పాట్ ప్రక్రియ మదనపల్లెతో పాటు వాల్మీకిపురం, కలికిరి వ్యవసాయ మార్కెట్లలో నడుస్తూ వచ్చింది. దీన్నిపై గతంలో ఎంతో మంది అధికారులు అడ్డుకునేందుకు యత్నించినా సఫలం కాలేదు. రైతులు పండించిన సరకులో మండీ వ్యాపారులకు ఉచితంగా ఇచ్చే వాటాను జాక్‌పాట్ అంటారు. 10 క్రేట్లకు ఒక్క క్రేట్ చొప్పున రైతులు ఉచితంగా ఇవ్వాలి.

● జాక్‌పాట్‌పై వరుస కథనాలతో మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో నూతన కమిటీ ఛైర్మన్ శివరాం, కమిటీ సభ్యులు, అధికారులు, వ్యాపారులు చర్చించారు. అనధికారికంగా ఉన్న ఈ ప్రక్రియను రద్దు చేస్తూ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. గత నెల 26వ తేదీ నుంచి జాక్‌పాట్ పెట్టకుండా కమిటీతో పాటు, అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. దీనిపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతుంది.

● టమాట సాగుకు రైతులు ఎకరాకు సగటున రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు చేస్తుంటారు. ఇందులో ఆరు నుంచి ఎనిమిది కోతలు వస్తాయి. మార్కెట్‌కు ఒక్కో రైతు 25 క్రేట్ల నుంచి 200 క్రేట్ల వరకు సరకును తీసుకొస్తుంటారు. జాక్‌పాట్ రూపంలో ఉచితంగా ప్రతి 10 క్రేట్లలో ఒక క్రేట్ మండీ వ్యాపారులకు ఇవ్వాలి.

మార్కెట్లలో కమీషన్ దందా

40 ఏళ్లుగా ఈ దందా

మదనపల్లె మార్కెట్‌కు గత 40 ఏళ్ల నుంచి టమాటాలు తెస్తున్నా. 10 బాక్సులకు ఒక బాక్సు జాక్‌పాట్‌గా ఇచ్చే వాళ్లం. ఈ రోజు 35 క్రేట్లు తీసుకొచ్చా. మూడు క్రేట్లు ఇవ్వాల్సి వచ్చేది. జాక్‌పాట్ రద్దుతో రూ.1,500 మిగిలింది. - వెంకట రమణారెడ్డి, రైతు, కురబలకోట

జిల్లాలోని మిగతా మార్కెట్లలో కమీషన్ పరిస్థితి ఇది.

మార్కెట్	కమీషన్ (శాతం)
గుర్రంకొండ	04
వాల్మీకిపురం	10
కలికిరి	10
అంగళ్లు	10
ములకలచెరువు	06

మిగతా మార్కెట్లలో పరిస్థితి ఇలా..

● కలకడ మార్కెట్‌లో జాక్‌పాట్ లేదు. గతంలో కమీషన్ కాకుండా రూ.100కు రూ.10 తగ్గించి ఇచ్చే వారు. రైతుల ఆందోళనతో నిలుపుదల చేశారు. ప్రస్తుతం రూ.100కి కమీషన్ రూ.10, బాడుగ రూ.10, హమాలీ, గేటు కలిసి రూ.13.50 వసూలు చేస్తున్నారు.

● జిల్లాలోని ఇతర మార్కెట్లలో 10 శాతం వరకు కమీషన్ వసూలు చేస్తున్నారు. అంటే టమాటాలు అమ్మిన తర్వాత రైతుకు వచ్చే సొమ్ములో రూ.100కు రూ.10 కమీషన్ వసూలు చేస్తున్నారు.

● అంగళ్లు మార్కెట్‌కు కురబలకోటకు చెందిన రైతు రమేష్ నాయుడు 25 క్రేట్లు టమాటాలు తీసుకు వచ్చారు. ఒక్కో క్రేటు రూ.500 చొప్పున రూ.12,500 రైతుకు చెల్లించాల్సి ఉండగా రూ.1,250 కమీషన్‌గా తీసుకుని రూ.11,250 చెల్లించినట్లు చెప్పారు.

లైసెన్సులు రద్దు చేస్తాం

మదనపల్లె టమాట మార్కెట్‌తో పాటు ములకలచెరువు, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మార్కెట్లలో కూడా జాక్‌పాట్ రద్దు చేశాం. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించకూడదని వ్యాపారులకు నోటీసులు జారీ చేశాం. దీనిపై ప్రత్యేకంగా పర్యవేక్షణ కూడా పెట్టాం. దీనికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేస్తాం. - త్యాగరాజు, ఏడీఏ, వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ

6న జడ్పీ సర్వసభ్య సమావేశం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, డ్వామా, డీఆర్డీఏ, పీఆర్, ఎస్సీ, ఎస్టీ ఎస్‌సీసీఎల్, పీఆర్‌ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్తు, పశుసంవర్థక శాఖ, విద్యాశాఖలతో పాటు జడ్పీ ఛైర్మన్ అనుమతితో ఇతర అంశాలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యులు, ఇతర ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు.

రెండు జిల్లాలకు 1,300 టన్నుల యూరియా

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రబీ పంట కాలానికి సంబంధించి వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు అవసరమైన యూరియా బుధవారం కడప రైల్వేస్టేషన్‌కు ర్యాక్‌లో వచ్చింది. ఈ నిల్వలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. కడపకు వచ్చిన 700 టన్నుల్లో 400 ప్రైవేట్ డీలర్లకు, 300 మార్క్‌ఫెడ్‌కు, అన్నమయ్యకు వచ్చిన 600 టన్నుల్లో 250 ప్రైవేట్ డీలర్లకు, 350 మార్క్‌ఫెడ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.

ఎక్సైజ్‌శాఖలో మందుపాతర

నకిలీ వ్యవహారంలో 33 మందికి చేరిన నిందితులు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- ములకలచెరువు : ములకలచెరువు నకిలీ మద్యం తయారీ బండారం బయటపడి సరిగ్గా రెండు నెలలు కాగా.. 'మందు' పాతరలా పేలిన ఈ ఉదంతం ఇప్పటికే ఎన్నో మలుపులు తిరగ్గా దర్యాప్తు చేసే కొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇంటి దొంగలు ఒక్కొక్కరుగా బయటపడుతుండగా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వైకాపా మూలాలు వెలుగులోకి వచ్చి మాజీ మంత్రి జోగి రమేష్ సోదరులను కటకటాల పాల్జేసింది. ములకలచెరువు సీఐ హిమబిందు పాత్ర ఉందనే కారణంతో ఆమెపై సస్పెన్షన్ వేటు పడింది. తాజాగా కానిస్టేబుల్ భాస్కర్ పాత్ర ఆధారాలతో సహా లభ్యం కాగా ఆయనా సస్పెన్షన్ గురయ్యారు. కేసులో జోగి రమేష్ సోదరులను చేర్చగా వారూ ఈ వ్యవహారంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. విచారణ కొనసాగే కొద్దీ పలువురి హస్తం ఉన్నట్లు బయటపడుతోంది. కాల్ డేటా.. ఇతరత్రా సాంకేతిక ఆధారాలతో నిందితులు, వారికి అండగా నిలిచిన అధికార యంత్రాంగం, సిబ్బందిని గుర్తిస్తున్నారు. పరారీలో ఉన్న తెదేపా నుంచి తొలగించబడిన జయచంద్రారెడ్డి, ఆయన బామ్మర్ది గిరిధర్‌రెడ్డి, వారి అనుచరులు రాజేష్, అన్బురాసుల కోసం గాలింపు వేట కొనసాగుతోంది. కీలక నిందితుడు జనార్దన్‌రావును కస్టడీకి తీసుకుని విచారించే అవకాశం ఉంది. ఈ కేసులో మొదట 25 మంది నిందితుల జాబితా ఉండగా క్రమంగా 33కు చేరుకుంది. వీరిలో 29 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ పోలీసులు నలుగురిపై బదిలీ వేటు పడింది. ఏ-1 జనార్దన్‌రావు అనుచరుడు ఏ-2 కట్టా రాజు రాసిన డైరీ పుటలు తెరిచేకొద్దీ జాతకాలు బయటకొస్తున్నాయి.

రంగూన్ కలప.. రంగినీ గడప

విజయనగర రాజుల కళాత్మకతకు చక్కటి రూపం అయిదు శతాబ్దాల చరితగన్న ఈ రంగిణీ మహల్. అపురూపమైన శిల్పకళతో, ప్రకృతి రమణీయత నడుమ గుర్రంకొండ కోట సిగలో నగలా నేటికీ మెరుస్తోంది. అప్పట్లోనే రంగూన్ నుంచి తెప్పించిన కలప నేటికీ చెక్కు చెదరకుండా ఉండడం చరిత్ర ప్రియులను ఆకర్షిస్తోంది. విజయనగర రాజులతో ప్రారంభమై కడప నవాబు అబ్దుల్ నబీ ఖాన్ చేత చిక్కి.. మీర్ రజా అలీ, టిప్పు సుల్తాన్, నిజాం నవాబులు, బ్రిటీష్ వారు ఇలా ఎందరికో ఆవాసంగా మారింది. మదనపల్లె నుంచి రాయచోటికి వచ్చే మార్గంలో కనిపించే గుర్రంకొండ కోటలో ఈ రంగినీ మహల్‌ను చూసి తీరాల్సిందే. - **న్యూస్‌టుడే, గుర్రంకొండ**

కొంగల ఇంట.. నోరూరే పంట

అన్నదాత దుక్కి దున్నితే కొంగల పంట పండింది.. ఒకటా, రెండా వందల సంఖ్యలో చేరుకుని మడి నాటక ముందే తెల్లపూలు మొలిచినట్లు ఆయకట్టు రంగు మార్చేశాయి. వందల్లో ఒక్కచోట చేరి సందడి చేశాయి. తనివితీరా తినగలిగినంత ఆహారం లభిస్తుండడంతో గుంపులుగా చేరుకున్నాయి. లక్కిరెడ్డిపల్లె మండలం దియ్యాలవాండ్లపల్లెలో బుధవారం కన్పించిన దృశ్యమిది. గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో రైతు పొలం దున్నుతుండగా కొంగలు ఆహారాన్వేషణ సాగించడానికి వాలిన దృశ్యమిది. - **న్యూస్‌టుడే, లక్కిరెడ్డిపల్లె**

కార్మికునికో కార్డు

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ పోర్టల్‌లో ఉచిత నమోదుకు అవకాశం కల్పిస్తోంది. ఉమ్మడి కడప జిల్లాలో తొమ్మిది లక్షల మంది కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇప్పటికీ సుమారు 4,87,776 మందే ఈ-శ్రమ్ కార్డులు పొందారు. - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

ఎవరు అర్హులు

● 18-59 ఏళ్ల వయసు ఉన్న కార్మికులు ఈ కార్డులకు అర్హులు. అసంఘటిత రంగ కార్మికులు వీటిని పొందడం ద్వారా సామాజిక భద్రత లభిస్తుంది. ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా

● ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో గూగుల్ ద్వారా సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు.

● కార్మిక శాఖ కార్యాలయాలు, సీఎస్‌ఈ కేంద్రాల ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చు.

కార్డు	అన్నమయ్య	వైఎస్సార్
ఈ-శ్రమ్	1,08,139	3,79,637
పీఎం ఎస్‌వైఎం	8,215	6,514

ఆర్థిక ప్రయోజనం

● ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది.

● వలస కార్మికులను ఎక్కడున్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు.

● కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ.5 లక్షలు అందజేస్తారు.

● కార్మికుడి కుమార్తె, కార్మికురాలి వివాహ సందర్భంగా రూ.20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందజేస్తారు.

మాన్‌ధనం

● పీఎం-శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్‌వైఎం) పథకానికి 18-40 ఏళ్ల వయస్సు కార్మికులు అర్హులు.

● కార్మికులు వయస్సు ప్రకారం కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వాలు చెల్లిస్తాయి.

● 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వస్తుంది.

● తక్కువగా రూ.55, ఎక్కువగా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

బంతి బుట్టలో.. పతకాలు మెడలో

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : వారంతా మారుమూల గ్రామాల నిరుపేద విద్యార్థులు... చదువుతో పాటు ఆటలపైనా ఇష్టం పెంచుకున్నారు. ఆ ఇష్టమే వారిని పల్లె నుంచి జాతీయ స్థాయికి ఎదిగేలా చేసింది. వ్యాయామోపాధ్యాయుల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారు. కోర్టులో దిగగానే చురుగ్గా కదులుతూ బంతిని అందిస్తూ, బుట్టలో వేస్తూ పతకాలు మెడలో వేసుకుంటున్నారు. మదనపల్లెకు చెందిన ఆ ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటారు.

భారత జట్టుకు ఆడాలన్నదే లక్ష్యం

భారత జట్టులో స్థానం సంపాదించడమే లక్ష్యం. నాలుగేళ్లుగా కోచ్ నటరాజ్ వద్ద శిక్షణ తీసుకుంటున్నా. ఉదయం, సాయంత్రం గంట పాటు సమయం కేటాయించి బాస్కెట్‌బాల్‌లో మెలకువలు నేర్చుకుంటున్నా. ఇప్పటి వరకు తూర్పుగోదావరి, విజయవాడ, గుంటూరు, మదనపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటా. రెండు నెలల క్రితం చిత్తూరులో జరిగిన జాతీయ స్థాయి శిబిరానికి వెళ్లి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాను. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తలపడే రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా.

- దీపేష్, 9వ తరగతి, మదనపల్లె

రెండేళ్లుగా.. అలుపెరుగక

చదువుతో పాటు ఆటలంటే ఇష్టం. రెండేళ్లుగా వ్యాయామోపాధ్యాయులు నాగరాజు, నరేష్‌ల వద్ద శిక్షణ తీసుకుంటూ చిత్తూరు, తిరుపతిలో జరిగిన జిల్లాస్థాయి, నరసారావుపేట, మదనపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటా. ఇటీవల సీటీఎంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపడం వల్ల అండర్-14 బాలికల జట్టులో స్థానం సాధించా. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటున్నా. వైద్యురాలిగా పేదలకు సేవలు చేయడమే లక్ష్యం.

- ఎస్.హరిత, 9వ తరగతి, జడ్పీ హెచ్ఎస్, సీటీఎం

పండేది ఎక్కడైనా.. పంపిణీ ఇక్కడి నుంచే

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి కరవు పీడిత ప్రాంతం.. ఇక్కడ పంటలు పండాలంటే వర్షాలపై ఆధారపడాల్సిందే. అవీ మెట్టపంటలు. కానీ చుట్టుపక్కల జిల్లాలకు, పట్టణాలకు మాత్రం పసందైన పండ్లు మాత్రం ఇక్కడి నుంచే రవాణా అవుతున్నాయి. అదేంటి పంట లేకుండా.. పండకుండా ఎలా? అనుకుంటున్నారా? రాయచోటి అన్ని రకాల పండ్ల విక్రయాలకు కేంద్ర బిందువుగా మారింది. ఇక్కడ పండించకపోయినా వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి పండ్లు దిగుమతి అయి రాయచోటిలోని శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఎగుమతి చేస్తున్నారు. హోల్‌సేల్ ధరలకే ఇక్కడ పండ్లు లభిస్తుండడంతో వ్యాపారులు ఎగబడుతూ ఆర్డర్లు పెడుతుంటారు.

రాయచోటిలో నోరూరిస్తున్న పండ్లు

● యాపిల్ ఉత్పత్తికి జమ్ము-కశ్మీర్ ప్రసిద్ధిగాంచిన రాష్ట్రం. అక్కడి శీతల వాతావరణానికి యాపిల్, ద్రాక్ష, సిమ్లా యాపిల్, గ్రీన్ యాపిల్ ఎక్కువగా పండిస్తారు. రాయచోటి వ్యాపారులు అక్కడికి వెళ్లి నెలల తరబడి అక్కడే ఉంటూ కొనుగోలు చేస్తారు. జమ్ము, దిల్లీ, హరియాణా, చండీఘర్ రాష్ట్రాల నుంచి నేరుగా ప్రత్యేక ప్యాకింగ్ చేసి లారీల్లో ఇక్కడికి తరలిస్తారు. దానిమ్మ, అవకాడో, ద్రాక్ష, మినీ ఆరెంజ్ రకాలు ముంబయి నుంచి, సిమ్లా యాపిల్ హిమాచల్ ప్రదేశ్ నుంచి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇతర రకాలు ఏసీ కంటైనర్లలో సరఫరా అవుతున్నాయి.

● రాయచోటి కేంద్రంగా పండ్ల మార్కెట్ విస్తరించింది. ప్రైవేట్ వ్యాపారులు 10కి పైగా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేసుకొన్నారు. నెలకు 100-200 టన్నుల వరకు దిగుమతి అవుతున్నాయి. ఉమ్మడి కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, రాజంపేట పట్టణాలతో పాటు నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కదిరి ప్రాంతాలకు రాయచోటి నుంచి పండ్లు ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడ విక్రయించే పండ్లు రంగు, రుచి, నాణ్యతతో కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నాయి. రాయచోటి పండ్ల మార్కెట్‌లో వ్యాపారులకు మరింత ప్రోత్సాహం అందిస్తే పూర్తిస్థాయి వ్యాపార కేంద్రంగా మారుతుందని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

వెలిగల్లు 4.64/4.23

వెలిగల్లు జలాశయానికి తుపాను వర్షం కలిసొచ్చింది. గరిష్ఠ నీటి మట్టం 4.64 టీఎంసీలు కాగా బుధవారం నాటికి 4.23 టీఎంసీలకు చేరింది. కుడి కాలువ నుంచి 110 క్యూసెక్కులు, రాయచోటి, గాలివీడు మంచినీటి పథకాలకు ఆరు క్యూసెక్కులు, ఎడమ కాలువకు రెండు క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. ఎగువ నుంచి 357 క్యూసెక్కుల మేర నీరు చేరుతుంది. పగలూ రాత్రి సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నీటి నిల్వలను అంచనా వేస్తున్నారు. పాపఘ్ని నది పరివాహక ప్రాంతాల్లో సంచారం చేసే వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. - న్యూస్‌టుడు, గాలివీడు

డ్రైవింగ్ నేర్పు.. ఉపాధి చూపు

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ యోజన కింద ఏపీఎస్ ఆర్టీసీ, కడప ఎస్సీ కార్పొరేషన్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న 21వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంవీఐ వినోద్‌కుమార్ కోరారు. బుధవారం రాజంపేటలో శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. హెవీ డ్రైవింగ్ నేర్చుకోవడం ద్వారా ఆర్టీసీ సంస్థ ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తుందని, దీంతో ఇటు ఆర్టీసీలో అటు ప్రైవేట్‌గా డ్రైవర్లుగా చేరవచ్చునని, విదేశాల్లో కూడా డ్రైవరు వృత్తికి ఉపాధి అవకాశాలున్నట్లు చెప్పారు. ఈ బ్యాచ్‌లో ఓ మహిళ కూడా శిక్షణకు రావడం సంతోషంగా ఉందన్నారు.

హెవీ డ్రైవింగ్ శిక్షణకు వచ్చిన బృందంతో ఎంవీఐ వినోద్‌కుమార్, ఇన్‌ఛార్జి డీఎం మాధవీలత తదితరులు

అంతులేని కథ.. కానగలకుంట చెరువు వ్యథ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: హంద్రీ-నీవా కాలువలో నుంచి కృష్ణా జలాలు చెరువులకు మళ్లించడం సాధారణంగా చూస్తుంటాం.. దీనికి భిన్నంగా బి.కొత్తకోట శివార్లలోని కానగలకుంట చెరువు నీళ్లు వెనక్కి మళ్లీ హంద్రీ-నీవా కాలువలో కలుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ఈ చెరువుకు నీళ్లు పుష్కలంగా చేరినప్పటికీ వాటిని నిలుపుకోలేని దైన్య పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలువగట్టు తెగడం చెరువు నీళ్లు చాలా వరకు ఖాళీ కావడం పట్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక బెంగళూరు రోడ్డు, బడికాయలపల్లె రోడ్డులకు మధ్యలో 74 ఎకరాల విస్తీర్ణంలో ఈ చెరువు ఉంది. ఇందులో నీళ్లు నిల్వ ఉన్న పక్షంలో బి.కొత్తకోట పట్టణ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు మెరుగ్గా ఉంటాయి. ఈ చెరువు ఓసారి నిండి మొరవపోతే రెండు, మూడేళ్ల పాటు ఈ నగర పంచాయతీలో నీటి కొరత ఉత్పన్నం కాదు. దాదాపు 30 వేలకు పైగా జనాభా తాగునీటి అవసరాలను తీర్చడంలో ప్రధాన జల వనరుగా ఉన్న ఈ చెరువుకు వెనుక భాగంగా 2006-08 మధ్యకాలంలో హంద్రీ-నీవా కాలువను తవ్వారు. అప్పట్లో చెరువు ఎత్తుతో కాలువ ఎత్తును పట్టించుకోకుండా గుడ్డిగా అలైన్‌మెంటును ఖరారు చేసి పనులు చేయించారు.

ఏం చేయాలంటే..

చెరువుకంటే తక్కువ ఎత్తులో హంద్రీ-నీవా కాలువ ఉండేలా పనులు జరిగాయంటే అధికారుల పనితనం ఎలా ఉందో స్పష్టమవుతోంది. పట్టణ తాగునీటి అవసరాలతో ముడిపడిన ఈ చెరువు నిండేలా జలవనరులశాఖ, హంద్రీ-నీవా అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. కాలువ అలైన్‌మెంటులో జరిగిన లోపాలను సరిదిద్దడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి. రానున్న రోజుల్లో వర్షాలు పడకపోయినా హంద్రీ-నీవా కాలువ నుంచి నీళ్లు మళ్లించుకునేలా తగు చర్యలు చేపట్టాలి. ఈ చెరువులో ఆక్రమణలు ఉన్నాయన్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని భూసర్వే చేయించాలి.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప: 99899 97626
మదనపల్లి: 80080 01768

(c) eenadu

రోడ్డుపై మడుగు.. వేసేదెలా అడుగు!

రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె నుంచి ఎర్రవనపల్లె పుంగనూరు నియోజకవర్గ సరిహద్దుకు మీదుగా ఉన్న లింక్ రోడ్డు పరిస్థితి ఇలా ఉంది. కర్ణాటక సరిహద్దులోని పైగడ్డ గ్రామం నుంచి నడింపల్లె మీదుగా చెంబకూరు రోడ్డును కలిపే లింక్ రోడ్డు ఇది. సుమారుగా పది కిలోమీటర్ల దూరాన్ని తగ్గించి రామసముద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతోంది. ఇంత ప్రాధాన్యం ఉన్న రోడ్డు దుస్థితి ఇలా ఉంటే వాహనాలు ఎలా ప్రయాణించాలని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ లింక్ రోడ్డును అభివృద్ధి చేసి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగు పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, రామసముద్రం

చేపల వేట.. మృత్యువుతో ఆట

● ఊబిలో చిక్కుకుంటున్న యువత ● వరుస ప్రమాదాలతో ఆందోళన

ప్రమాదానికి గల కారణాలు తెలుసుకుంటున్న పోలీసులు

★ నవంబర్ 4న మండలం పల్లంపాడు గ్రామానికి చెందిన గండికోట వెంకటేష్ (33) చెయ్యేరులో ప్రమాదవశాత్తు పడిపోయి మృతి చెందారు. అలాగే శుభ్రం చేసుకోవడానికి వెళ్లి లోతు తెలియక మృత్యువాత పడ్డారు.

★ రాజంపేట మండలం అన్నమాచార్య పీజీ కళాశాల ఎంబీఏ విద్యార్థులు రాజంపేట మండలం బాలరాజుపల్లి వద్దకు వెళ్లారు. సరదాగ ఈదేందుకు నదిలో దిగారు. ఇసుక తవ్వకాలు జరిగిన ప్రాంతం కావడంతో లోతును అంచనా వేయలేక ఏమిటి మంది నీటిలో దిగారు. సోంపాలెం దిలీప్ (22), ఒంటిమిట్ట మండలం, కొనరాజుపల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22), పోరుమామిళ్ల పట్టణానికి చెందిన కేశవ (22) ఇసుక ఊబిలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిరై మృతి చెందారు.

★ నవంబర్ 9న పెనగలూరు మండలం సిద్ధవరం గ్రామానికి చెందిన మల్లికార్జున (42), శింగనమల శ్రీనివాసులు (45) కోనేటి సుబ్బనరసయ్యలు స్వగ్రామం నుంచి చేపల వేటకని ఆటోలో తిరుమలపల్లి గుంజనేరు వద్దకు వెళ్లారు. మొదటగా మల్లికార్జున, శ్రీనివాసులు గుంజనేరు నీటిలో దిగారు. ఒడ్డుపై ఉన్న సుబ్బ నరసయ్యకు ఆటో ఉన్న వలలు తీసుకురావాల్సిందిగా చెప్పడంతో ఆయన ఆటో వద్దకు చేరుకున్నారు. అప్పటికే నీటిలో దిగిన వారిద్దరు సుడిగుండాల్లో చిక్కుకొని మునిగిపోయారు. - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

★ చెయ్యేరు, గుంజనేరు, రాజుపేట, పెనగలూరు, నందలూరు మండలాలకు వరదాయినిగా పేరొందాయి. ఇందులో చేపల వేటకు వెళ్లిన పలువురు ఇసుక ఊబుల్లో చిక్కుకుని మృత్యువాత పడుతున్నారు. ఇసుకాసురుల తవ్వకాలతో భారీ గుంతలు ఏర్పడిన నది పారుతుండడంతో అవన్నీ ఊబులుగా మారాయి. విషయం తెలియని యువత, మత్స్యకారులు అందులో చిక్కుకుని ప్రమాదాలకు గురవుతున్నారు. గుంజనేరు పెనగలూరు మండలంలోని తిరుమలపల్లి వద్ద చెయ్యేరులో కలుస్తుంది.

జాగ్రత్త చర్యలేవీ

★ చెయ్యేరు విశాలంగా ఉండడంతో ఇసుక అక్రమ తవ్వకాలు కారణంగా పలుచోట్ల భారీ గుంతలతో ఇసుక ఊబులుగా మారాయి. ★ గని అధికారాలతో పాటు సెలవు రోజుల్లో బాలరాజుపల్లి వంతెన వద్దకు వందల సంఖ్యలో జనం నదిలో ప్రవేశిస్తున్నారు. ★ తుపాను హెచ్చరికలు, వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉన్న విషయం తెలియక అమాయకులు ప్రమాదాల్లో చిక్కుకుంటున్నారు.

★ చెయ్యేరులోకి దిగకుండా హెచ్చరిక ఏర్పాటు చేయడం, పోలీసు, రెవెన్యూ పహరా ఏర్పాటు చేయడం నీటిలోకి ప్రవేశించకుండా అడ్డుకోవాలి. యువత రాత్రి వేళ చేపల వేటకు వెళ్లడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలపై హెచ్చరించాలి.

ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

రాయచోటి, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సాయి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రభుత్వం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వినూత్న సంస్కరణలు అమలు చేస్తూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. మెగా జాబ్ మేళాలో 15 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని డీఆర్వో మధుసూదన్ రావు తెలిపారు. ఈ మేళాకు 600 మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. మేళా ద్వారా 270 మంది అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ పి.లక్ష్మిదేవి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నాగార్జున కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అంతరాలు లేని సేవలందించడమే సహకార శాఖ లక్ష్యం

● ఘనంగా మదనపల్లె కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు శత వసంతాల వేడుకలు

మదనపల్లె కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు శత వసంతాల వేడుకలకు హాజరైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్యేలు, రాష్ట్రంలోని పలు అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుల ఛైర్మన్లు, తెదేపా నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలకు అంతరాలు లేని సేవలందించడమే సహకార శాఖ లక్ష్యమని పలువురు ఎమ్మెల్యేలు, కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్లు పేర్కొన్నారు. మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు శత వసంతాల వేడుకలు బుధవారం మదనపల్లెలో ఈ బ్యాంకు ఛైర్మన్ ఎస్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు స్థాపించిన గంగాధర పెద్దిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విద్యాసాగర్ మాట్లాడుతూ మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు రూ.100 కోట్లు డిపాజిట్లు సేకరించి రూ.120 కోట్ల టర్నోవర్‌తో ఖాతాదారులకు సేవలందిస్తున్నారన్నారు. 1924 సంవత్సరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో బ్యాంకు రూ.410 డిపాజిట్లతో ప్రారంభించి నేడు రూ.100 కోట్లకు చేరుకుందని, గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నికలు కూడా నిర్వహించలేని దుస్థితి ఏర్పడిందని, ఆ కారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక రాయితీలు కోల్పోవాలని వచ్చిందన్నారు. మదనపల్లె, చంద్రగిరి, పీలేరు, పలమనేరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, పులివర్తి నాని, కిశోర్‌కుమార్‌రెడ్డి, ఎన్.అమరనాథరెడ్డి, మురళీమోహన్, కాకినాడ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ రవీంద్ర ప్రసాద్ గించారు. మదనపల్లె బ్యాంకును ఆదరించి మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు ఒక సంవత్సరంలోపు నాలుగు జిల్లాల్లో 10 శాఖలు ఏర్పాటు చేసి మరింత మందికి ఉద్యోగావకాశాలు కల్పించాలని, జాతీయ బ్యాంకులతో సమానంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేశ్‌లు మదనపల్లెను జిల్లాగా చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. పాలకమండలి సభ్యులు, రుణాలు తీసుకున్న ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తే బ్యాంకుల మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేశ్, మిల్క్ డిస్ట్ యూనియన్ ఛైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, విశాఖ, గుత్తి, ఏలూరు, విజయవాడ, నెల్లూరు, అనంతపురం, రాజమండ్రి, కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్లు రఘురామ్ ప్రసాద్, అబ్దుల్ జలీల్, అంబికాప్రసాద్, వెంకట్రావు, నాగేంద్రసాయి, మురళి, అచ్యుతరామారావు, రాటకొండ బాబురెడ్డి, శ్రీరామ్‌చినబాబు, మార్పురి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచ సూత్రాల అమలుతో రైతులకు లాభం

వీరబల్లి, న్యూస్‌టుడే: పంచ సూత్రాల అమలుతో రైతులకు వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. వీరబల్లి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం వర్క్‌షాప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో పలు అంశాలపై చర్చించారు. రానున్న ఐదేళ్లలో రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలని రాష్ట్ర ప్రభుత్వం పంచసూత్రాల లక్ష్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. 90 శాతం రాయితీపై బిందు సేద్యం ద్వారా రైతులకు రూ.1654 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. కాలువల్లో పూడిక తీత, వాటర్ షెడ్ నీటి వినియోగ సంరక్షణ, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందేలా మెరుగైన సాగునీటి విధానాన్ని ఈ ప్రభుత్వం చేపడుతుందన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ వర్క్‌షాపు ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేస్తే రాజోలో ఖరీఫ్, రబీ సీజన్‌లో పండించే పంటలను దృష్టిలో పెట్టుకుని అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు ఎం.బాలసుబ్రహ్మణ్యం, వీరబల్లి సింగిల్‌విండో సొసైటీ అధ్యక్షుడు ఎం.రామేశ్వరరాజు, తహసీల్దార్ ఖాజీ, ఎంపీడీవో గోపాల్, ఏవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్

మాటలతో నమ్మించి.. సొమ్ముతో ఉడాయించి

● మోసపోయిన విశ్రాంత ఉద్యోగి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: పింఛను సమస్యపై మదనపల్లె ఖజానా కార్యాలయానికి వచ్చిన ఓ విశ్రాంత ఉద్యోగి వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తి రూ.లక్ష నగదు కాజేసిన ఘటన మంగళవారం జరిగింది. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంత ఉద్యోగి. గత, ప్రస్తుత నెలకు పింఛన్‌కు సంబంధించి తేడా ఉండటంతో దాని విషయమై ఆదివారం ఖజానా కార్యాలయానికి వచ్చారు. ఆయన వద్దకు వచ్చిన ఒక వ్యక్తి తాను ఖజానా కార్యాలయంలో అటెండర్‌నని చెప్పి పరిచయం చేసుకున్నాడు. అనంతరం తనకు అక్కడే ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఒకరు తనను పరిచయం చేసి ఏం జరిగిందని అడిగాడు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తి ఎందుకొచ్చారని ప్రశ్నించాడు. తాను వచ్చిన విషయం అతని చెప్పడంతో ఆ విభాగం తానే చూస్తానని చెప్పి కార్యాలయంలో అందరూ బిజీగా ఉన్నారని నమ్మించాడు. అలాగే విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం రూ.5 లక్షలు రాయితీ రుణం మంజూరు చేసిందని దాన్ని తీసుకోవాలంటే రూ.1.35 లక్షలు కడితే చెప్పి, ఇవ్వడం జరుగుతుందని సదరు వ్యక్తి విశ్రాంత ఉద్యోగితో చెప్పాడు. ఆ డబ్బుతో చిల్లర వ్యాపారానికి వినియోగించుకోవచ్చని పేర్కొన్నాడు. దీనికి ఒక్కరోజు మాత్రమే గడువు ఉందని, వెంటనే డబ్బు తెచ్చి ఇస్తే బాండు ఇస్తామని దాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇస్తే డబ్బు ఇస్తారని అతను నమ్మించాడు. అతని మాటలు నమ్మిన విశ్రాంత ఉద్యోగి తన అల్లుడు మోహన్ వద్ద నుంచి రూ.లక్ష తీసుకొచ్చి ఆ వ్యక్తికి ఇచ్చాడు. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొస్తే బాండు ఇస్తానని చెప్పడంతో విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసులు జిరాక్స్ కేంద్రానికి వెళ్లాడు. డబ్బులు తీసుకున్న గుర్తుతెలియని వ్యక్తి అక్కడి నుంచి ఉడాయించాడు. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో వచ్చిన బాధితుడు ముట్టుపక్కల వెతికినా సదరు వ్యక్తి కనిపించకపోవడంతో తాను మోసపోయినట్లు గుర్తించి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఖజానా కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో పరిశీలించి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేస్తున్నట్లు సీఐ మహమ్మద్ రఫి తెలిపారు.

బాధితుడు విశ్రాంత ఉద్యోగి శ్రీనివాసులు, అతని అల్లుడు మోహన్

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ

● రెండు నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన ప్రజలు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలంటూ రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు నిరసన ర్యాలీ చేపట్టారు. రాజంపేట పాతబస్టాండు నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలనే నినాదాలతో భారీ ర్యాలీగా వెళ్లారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొని తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావనకు ఎమ్మెల్యే శ్రీధర్‌తో పాటు జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... రాజంపేటను జిల్లా కేంద్రం చేయడానికి అన్ని అర్హతలున్నాయన్నారు. బ్రిటీష్ కాలం నుంచే రాజంపేట రెవెన్యూ డివిజన్‌గా ఉంటోందని, విశాలమైన సబ్‌కలెక్టర్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్నాయన్నారు. అందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.

★ రాజంపేట: రాజంపేటను జిల్లా చేయాలనే ప్రధాన డిమాండ్‌తో జిల్లా సాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఆశాఖ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, సంఘ నాయకుడు డాక్టర్ సి.సుధాకర్ తెలిపారు. ఈ మేరకు స్థానిక ఐఎంఏ కార్యాలయంలో బుధవారం ప్లకార్డు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ చేస్తున్న కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

గరుగుపల్లె ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

గాలివీడు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ భూముల అక్రమణలపై రెవెన్యూ అధికారులు స్పందించారు. గరుగుపల్లె గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అనుమతి లేకుండా ఎవరైనా ఈ ప్రాంతంలోకి ప్రవేశిస్తే శాఖాపమరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. బుధవారం 'ఈనాడు'లో అర్జీలు చూడరు.. కబ్జాలు కనరు అను వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే అదే రోజు గ్రామస్థులు తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని హద్దులు గుర్తించాలని తహసీల్దార్‌ను కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ భాగ్యలత గురువారం హద్దులు గుర్తిస్తామని హామీ ఇచ్చారు.

సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రమేశ్‌రెడ్డి లబ్ధిదారులను ఆదేశించారు. మండలంలో కలిచెర్ల పంచాయతీలోని వడ్డిపల్లెలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్ల నిర్మాణాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేస్తే, బిల్లు సైతం వెంటనే మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ.50 వేలు, రూ.70 వేలు మంజూరు కానుందన్నారు. అందువల్ల ఇళ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డీఈ వెంకటరెడ్డి, ఏఈ అక్రమ్‌ఆలీఖాన్ పాల్గొన్నారు.

కాలనీలో దస్త్రాలను పరిశీలిస్తున్న గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రమేశ్‌రెడ్డి

నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉన్న వనరులు, డిమాండును దృష్టిలో ఉంచుకొని నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి నాగార్జున ప్రకటనలో తెలిపారు. మూడు నెలల పాటు శిక్షణ అనంతరం స్థానికంగా ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి కలిగిన యువతీ, యువకులు ఈ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

● **వెబ్ డెవలపర్స్ :** 18-28 ఏళ్ల వయస్సు కలిగి ఇంటర్ విద్యను పూర్తి చేసిన వారు అర్హులు. 3 నెలల శిక్షణ ఉంటుంది. మరిన్ని వివరాలకు గణేష్‌నాయక్ చరవాణి 9550104260, సుజాత 9177143181 రాయచోటి సంప్రదించాలి.

● **సెక్యూరిటీ అనలిస్ట్:** ఏదైనా డిగ్రీ చదివి 18-28 ఏళ్ల లోపు వయస్సు కలిగిన అభ్యర్థులకు కంప్యూటర్ బ్యాక్ గ్రౌండ్‌పై 3 నెలల శిక్షణ ఉంటుంది. జీఎంఆర్ పాలిటెక్నిక్ మదనపల్లెలో వెబ్ డెవలపర్‌కు 3 నెలల శిక్షణ ఉంటుంది. వివరాలకు పి.నవీన్‌కుమార్ చరవాణి నంబరు 9553202509ను సంప్రదించాలి.

● అసిస్టెంట్ కన్‌స్ట్రక్షన్ ఫిట్టర్‌కు, అసిస్టెంట్ ఎలక్ట్రిషిన్‌కు 3 నెలల శిక్షణ ఉంటుంది. 18-28 ఏళ్ల మధ్య వయస్సు కలిగి పది లేదా ఇంటర్ పైబడి చదివి ఉండాలి. వివరాలకు చౌడయ్య 9618655759 తంబళ్లపల్లె వారిని సంప్రదించాలి.

● ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీలేరు నందు క్లవుడ్ కంప్యూటింగ్ విత్ ఏడబ్ల్యుఎస్ అండ్ అజూర్‌కు 3 నెలల శిక్షణకు ఏదైన డిగ్రీ చదివి 18-28 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు అర్హులు. వివరాలకు ఆర్.హరీష్ 9966086996ను సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి నాగార్జున తెలియజేశారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

రాయచోటి, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. ఎయిడ్స్ నిర్మూలన సంచార వాహనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థలు జిల్లాకు సంచార హెచ్ఐవీ కౌన్సెలింగ్, పరీక్ష కేంద్రాన్ని కేటాయించిందన్నారు. ఉమ్మడి క్లస్టర్ ప్రోగ్రాం మేనేజరు భాస్కర్ మాట్లాడుతూ.. సంచార వాహనంలో హెచ్ఐవీ కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్ డ్రైవర్ ఉంటారన్నారు. ప్రతి రోజు హెచ్ఐవీ, టీబీ, సుఖ వ్యాధులపై అవగాహన కల్పిస్తారని వివరించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, డీఎన్ఎంవో విష్ణువర్ధన్ రెడ్డి, పి.సి.ఎస్. ప్రాజెక్టు మేనేజర్ టి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం పేర్కొన్నారు. బుధవారం మార్కెట్‌లో ట్రాఫిక్ సమస్యపై లారీ డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. సీజన్‌లో మార్కెట్ నుంచి సకాలంలో సరకును తీసుకెళ్లలేకపోతున్నామని, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఇబ్బందిగా మారిందని డ్రైవర్లు పేర్కొన్నారు. సకాలంలో సరకు చేరవేయకపోతే తమకు యజమానులు ఇచ్చే వేతనాల్లో కోతపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు. ఛైర్మన్ జంగాల శివరాం మాట్లాడుతూ టమాట మార్కెట్‌ను బైపాస్ రోడ్డుకు మార్చేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామన్నారు. అలాగే మధ్యాహ్నం మార్కెట్ నిర్వహించేలా ఆలోచిస్తున్నామన్నారు. రైతులకు, వ్యాపారులకు రవాణా ఇబ్బందులు లేకుండా.. రైతులకు లాభాలు చేకూర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ చాలక్ ఏక్తా మంచ్ ట్రేడ్ యూనియన్ నేషనల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సర్దార్‌హుస్సేన్, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు ఖమర్‌బాషా, సురేశ్, చంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాలశివరాం

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

గుర్రంకొండ, న్యూస్‌టుడే : నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి బాబు తెలిపారు. బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో (తెలుగు) పోటీలు నిర్వహించారు. బాలుర జట్టులో.. జడ్పీహెచ్ఎస్ (తెలుగు) గుర్రంకొండ నుంచి ముషాహిద్ రాజ్, సుల్తాన్, ముజకీర్, ముజ్జమీర్, కాణిపాకం జడ్పీహెచ్ఎస్ నుంచి ఢిల్లీ బాబు, పునీత్, జాన్‌లుక్, నరహరి, పేట నుంచి యశ్వంత్, కార్తికేయ, ఉమాశంకర్, సంజయ్, మామండూరు జడ్పీహెచ్ఎస్ నుంచి ధర్మతేజలు ఎంపికయ్యారు. బాలికల జట్టులో గుర్రంకొండ ఏపీఆర్ఎస్ (గురుకుల బాలికలు) అర్చన, జ్యోత్స్న, జ్ఞానప్రసూన, సింధు, గుర్రంకొండ జడ్పీహెచ్ఎస్ (తెలుగు) పల్లవి, ప్రసన్న, కాణిపాకం జడ్పీహెచ్ఎస్ నుంచి నవ్యశ్రీ శ్రావ్య, నరహరిపేట జడ్పీహెచ్ఎస్ నుంచి దీపిక, తనూజ, ఆశాశ్రీ, రోస్లిన్ ఎంపికయ్యారు. వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో-2 సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయుడు తకివుల్లా, కోచ్‌లు రవీంద్రనాథ్, రాఘవ, కార్తీక్, పీడీలు శ్రావణి, పద్మలత పాల్గొన్నారు.

పక్కాగృహాలకు రూ.5 లక్షలు ఇవ్వాలి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : పేదలు పక్కా గృహాలు నిర్మించుకోవడానికి మూడు సెంట్ల స్థలంతో పాటు రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప డిమాండు చేశారు. బుధవారం బి.కొత్తకోట మండలం మరవపల్లెలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బీరంగి వద్ద పెద్దల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని వ్యవసాయ కూలీలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నారాయణస్వామి, రఘునాథ్, లక్ష్మన్న, శంకర, గంగన్న, ప్రసాద్, వెంకటరమణ, వెంకటేశ్, మంజుల పాల్గొన్నారు.

బి.కొత్తకోట మండలం మరవపల్లెలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప

ఆలోచన మార్పుతోనే వ్యవసాయం లాభసాటి

బోడుమల్లువారిపల్లెలో రైతులకు ఎరువులు అందజేస్తున్న డీఏవో శివనారాయణ

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : రైతు ఆలోచనలో మార్పులోనే వ్యవసాయం లాభసాటి అవుతుందని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ అన్నారు. బుధవారం పీలేరు మండలం బోడుమల్లువారిపల్లెలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యాంత్రికీకరణ నేపథ్యంలో ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా తుంపర సేద్య పరికరాలు, డ్రోన్లు రాయితీపై అందజేస్తోందన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా పంటను అమ్ముకుంటే నికర ఆదాయం పొందొచ్చన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం రైతులకు రాయితీపై ఎరువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఏఎంసీ ఛైర్మన్ పురం రామ్మూర్తి, ఏడీఏ వైవీ రమణరావు, ఏవో రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

కంభంవారిపల్లి : రైతులు లాభదాయకమైన పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శివ నారాయణ సూచించారు. బుధవారం మండలంలోని గ్యారంపల్లెలో రైతున్నా - మీకోసం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న 5 సంవత్సరాల్లో రైతుల అభ్యున్నతికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి మాధవి, వ్యవసాయ విస్తరణాధికారి అనిత రైతులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 22 మంది ఎస్సైల బదిలీలు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోపణలతో పాటు చాలా కాలంగా ఒకే ప్రాంతంలో పని చేస్తున్న ఎస్సైలకు స్థాన చలనం కలిగించారు. బదిలీ అయిన ఎస్సైల వివరాలు ఇలా ఉన్నాయి.

పేరు	పని చేస్తున్న స్థానం	బదిలీ
బి.బాలకృష్ణ	రాయచోటి అర్బన్-2	గుర్రంకొండ
కె.రఘురాం	గుర్రంకొండ	పెనగలూరు
మహ్మద్‌అబ్దుల్‌జాహీర్	డీఎస్‌బీ-1 అన్నమయ్య	రాయచోటి అర్బన్-2
జి.రవికుమార్	సంబేపల్లె	పెద్దమండెం
ఎం.వెంకటేశ్వర్లు	పెద్దమండెం	డీఎస్‌బీ-1 అన్నమయ్య
పి.వెంకటేష్	రాజంపేట అర్బన్-1	సంబేపల్లె
ఎస్.వినోద్‌కుమార్	వీఆర్ అన్నమయ్య	చిట్వేల్
ఎ.వెంకటేశ్వర్లు	వీఆర్ అన్నమయ్య	రాజంపేట
ఎం.శ్రీనివాసులు	సుండుపల్లి	డీసీఆర్‌బీ అన్నమయ్య
ఎస్.ఖాజామౌలుల్లా హుస్సేన్	వీఆర్ అన్నమయ్య	సుండుపల్లి
టి.వెంకటసుధాకర్‌రెడ్డి	రామాపురం	డీపీటీసీ అన్నమయ్య
కె.బి.శివకుమార్	మదనపల్లె వన్‌టౌన్	రామాపురం
బి.వెంకటశివకుమార్	వీఆర్ అన్నమయ్య	కె.వి.పల్లి
వి.చిన్నరెడ్డెప్ప	కె.వి.పల్లె	పుల్లంపేట
మధురామచంద్రుడు	డీసీఆర్‌బీ అన్నమయ్య	ముదివేడు
ఎస్.గాయత్రి	మదనపల్లె తాలూకా	ఉమెన్ యూజీ అన్నమయ్య
డి.రమేష్‌బాబు	రామసముద్రం	సైబర్‌క్రైం-1
పి.దిలీప్‌కుమార్	ముదివేడు పీఎస్	రామసముద్రం
సి.తిప్పేస్వామి	నిమ్మనపల్లె	సైబర్‌క్రైం-2
ఎం.విష్ణునారాయణ	వీఆర్ అన్నమయ్య	నిమ్మనపల్లె
సి.హరిహరప్రసాద్	పీటీఎం	డీసీఆర్‌బీ-2 అన్నమయ్య
బి. పరమేశ్వర్‌నాయక్	వీఆర్ అన్నమయ్య	పీటీఎం

EENADU e Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

MH Fruits కంపెనీ నందు పట్టణాలవారిగా TLగా పని చేయడానికి బాయ్స్ కావలెను. నెల జీతం: 15000 నుండి 20000/-. సెల్: 7075663936.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ|| 350/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

రాయితీ వేరుసెనగ విత్తనాల పంపిణీ ప్రారంభం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : రాయితీ వేరుసెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బి.కొత్తకోట సింగిల్ విండో అధ్యక్షుడు దేరంగుల నారాయణ సూచించారు. బుధవారం మండలంలోని గుమ్మసముద్రంలో రాయితీ వేరుసెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక వ్యవసాయాధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ విత్తన కాయలు అవసరమైన రైతులు తమ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులను తమ సిబ్బందికి అందజేయాలని సూచించారు. వేరుసెనగ కాయలు 30 కిలోల బస్తా ధర రూ.1,670 చొప్పున అమ్ముతున్నామని వివరించారు. అంతకు ముందు 'రైతన్నా.. నీకోసం' వర్క్‌షాప్ నిర్వహించారు. స్థానిక వ్యవసాయశాఖ సహాయకులు చంద్రశేఖర్, జ్యోతి, తెదేపా నాయకులు కిట్టన్న, పద్మనాభం, మస్తాన్, శ్రీనివాసులు, రామప్ప, రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పార్టీ పరిస్థితులపై నివేదిక అందజేత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే : మదనపల్లిలో తెదేపా పరిస్థితులపై ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చలపతినాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నివేదిక అందజేశారు. మదనపల్లి పరిశీలకులుగా పార్టీ అధిష్ఠానం చలపతినాయుడును నియమించింది. ఈ మేరకు బుధవారం అమరావతిలో సీఎంను కలిసి నివేదిక అందజేశారు.



పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పక్కన తెదేపా రాష్ట్ర కార్యదర్శి చలపతినాయుడు

ఎమ్మెల్యే పరామర్శ

కంభంవారిపల్లి : మండలంలోని తిమ్మాపురం మాజీ సర్పంచి రెడ్డెప్ప నాయుడు భార్య శంకరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సుధాకర్‌నాయుడు, రెడ్డప్ప నాయుడు, రఘురామిరెడ్డి, రమణ, చంద్రారెడ్డి, మహేంద్రరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

పెద్దమండ్యం : మండలంలోని ఆయా పంచాయతీల్లో జరిగే ఉపాధి పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీఓ శ్రీధర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్య తక్కువగా ఉన్న గ్రామాల్లో వారి శాతం పెంచాలని సూచించారు. ఏపీఓ సురేందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఈఎస్ సంస్థ సిబ్బంది సహదేవ, అమీర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వంతెనకు అనుమతి ఇప్పించాలని వినతి

పీలేరు : పట్టణంలో మదనపల్లె మార్గం శ్రీచెన్నకేశవస్వామి ఆలయం పక్క నుంచి పాత దారిలో జాతీయ రహదారి దిగువన మంజూరైన వంతెన నిర్మాణానికి అభ్యంతరాలు పరిశీలించి అనుమతులు ఇప్పించాలని కోరుతూ బుధవారం పీలేరు తహసీల్దారు శివకుమార్‌కు రైతు రామచంద్రారెడ్డి రైతులు మస్తాన్, మస్తానమ్మ వినతి పత్రం ఇచ్చారు. పీలేరు, దొడ్డిపల్లె, బోడుమల్లువారిపల్లె, ముడుపులవేముల పంచాయతీలకు చెందిన రైతుల పొలాలకు సౌకర్యంగా దిగువన వంతెన నిర్మాణానికి మంజూరుకు అనుమతి ఇప్పించాలని వారు కోరారు.

సహాయ ప్రభుత్వ ప్లీడరుగా భవానీశంకర్

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ ప్లీడరుగా (ఏజీపీ)గా భవానీశంకర్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాలశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏజీపీగా భవానీశంకర్ మూడేళ్ల పాటు కొనసాగుతారు. పీలేరు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి దొరస్వామి, న్యాయవాదులు సీవీరెడ్డి, రెడ్డెప్ప, షౌకత్‌అలి, రాజేంద్రబాబులు భవానీశంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

శీతలీకరణ కేంద్రంపై కలెక్టర్ ఆరా

స్పందనకు వందనం

గుర్రంకొండ, న్యూస్‌టుడే : వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్‌లో శీతలీకరణ కేంద్రం నిరుపయోగంగా ఉన్న వైనంపై బుధవారం 'ఈనాడు'లో 'శీతలీకరణ కేంద్రం.. నిరుపయోగం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. కలెక్టరు కమిటీ కార్యదర్శి కుమార్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత కాలం నుంచి ఈ కేంద్రం పని చేయడం లేదు..? ఎందుకు మరమ్మతు చేయించలేదు..? నిధుల కొరత ఉందా..? రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీకు లేదా..? అని ప్రశ్నించారు. రైతులు ఎవరూ శీతలీకరణ కేంద్రాన్ని ఉపయోగించుకోడానికి ముందుకు రాలేదన్నారు. దీంతో మరమ్మతులు చేయలేదన్నారు. వెంటనే మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తెస్తామని వివరణ ఇచ్చారు.

ఇళ్లకు వెళ్లేదే లేదు!

విరుద్ధంగా పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ సర్వే

పీలేరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంఏవై గ్రామీణ ఆవాస్ ప్లస్ సర్వే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది. సచివాలయాల ఉద్యోగులు దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి వారి స్థితిగతులు విచారించాలి. వారి ఆధార్డ్, రేషన్ కార్డును తీసుకుని దరఖాస్తుదారుల ఫొటో తీసుకోవాలి. అయితే సచివాలయాల కార్యదర్శులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇళ్ల వద్దకు వెళ్లి విచారించకుండా సచివాలయాల్లోనే కూర్చొని వచ్చిన దరఖాస్తుదారుల ఫొటోలు తమ చరవాణిలో తీసుకుని వివరాలు రాసుకుంటున్నారు. గృహనిర్మాణ, మండల పరిషత్ అధికారులు మాత్రం లబ్ధిదారులు ఇళ్ల వద్ద ఉంటే సచివాలయ ఉద్యోగులు వచ్చి ఫొటోలు తీసుకుంటారని చెబుతున్నారు. అయితే ఉద్యోగులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడంలేదు.

ఆవాస్ సర్వే గడువు ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించడంతో పలువురు మహిళలు సచివాలయాలకు వరుసలు కట్టారు. పీలేరు పట్టణం నాల్గో సచివాలయంలో సిబ్బంది వచ్చిన వారికి సామాజిక పింఛన్లు, గృహనిర్మాణ శాఖ లబ్ధిదారులకు ఫొటోలు తీసుకున్నారు. సచివాలయాలకు వచ్చిన లబ్ధిదారులు మాత్రం ఇళ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరిస్తామని చెప్పినా రావడం లేదని అందువలన తామే కార్యాలయాలకు వచ్చామని చెప్పి ఉద్యోగుల తాత్సారానికి అసహనం వ్యక్తం చేశారు. పీలేరు నియోజకవర్గంలో ఇప్పటిదాకా 15,694 మందిని సర్వే చేశారని గృహనిర్మాణశాఖ డీఈ రమణయ్య చెప్పారు. ఇందులో గుర్రంకొండ 2,111, కలకడ 1,743, కలికిరి 2,029, కంభంవారిపల్లె 1,541, పీలేరు 6,225, వాల్మీకిపురం 2,045 మందిని సర్వే చేశారని డీఈ అన్నారు.

పీలేరు నాలుగో సచివాలయంలో లబ్ధిదారుల ఫొటోలు తీస్తున్న ఉద్యోగిని

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

పీలేరు, న్యూస్‌టుడే : జీవిత బీమా సంస్థ పీలేరు శాఖ ఏజెంట్ల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం పీలేరులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రామకృష్ణ, కార్యదర్శిగా మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీమా సంస్థ చిత్తూరు డివిజన్ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ ఏజెంట్ల గ్రూపు బీమా పాలసీ మొత్తం రూ.20 లక్షలకు పెంచాలని, పేదలకు అనుకూలంగా పాలసీ మొత్తం విలువ రూ.లక్షకు తగ్గించాలని కోరారు. పీలేరు బీమా ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీలేరు బీమా సంస్థ మేనేజరు రాధాకృష్ణ, సీనియర్ ఏజెంట్లు సంజీవరెడ్డి, మధుసూదనరెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.

రొంపిచెర్ల, పులిచెర్లను పీలేరులో కలపరూ..

పీలేరు, న్యూస్‌టుడే : పుంగనూరు నియోజకవర్గంలోని రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలను పీలేరు డివిజన్‌లో కలపాలని భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. బుధవారం పీలేరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసిన రాజపత్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె జిల్లాలో 19 మండలాలు మాత్రమే చేర్చారన్నారు. పులిచెర్ల, రొంపిచెర్లను చిత్తూరు జిల్లాలోనే ఉంచారని, ఇది ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంటుందన్నారు.

ఎస్టీయూ తంబళ్లపల్లె మండల కమిటీ ఎన్నిక

ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, యాసనుల్లా, వెంకటనరసప్ప

తంబళ్లపల్లె, ములకలచెరువు : తంబళ్లపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఎస్టీయూ నాయకుడు సాంబశివ ఆధ్వర్యంలో బుధవారం ఎస్టీయూ తంబళ్లపల్లె మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా యాసనుల్లా, ప్రధాన కార్యదర్శిగా వెంకటనరసప్ప, గౌరవ అధ్యక్షుడిగా సుధాకర్, ఆర్థిక కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సీపీఎస్ కన్వీనర్‌గా నాగరాజు, ఉపాధ్యక్షులుగా వెంకటకుమార్, యుగంధర్‌లను ఎన్నుకున్నారు. జిల్లా సభ్యులుగా రమేశ్‌రెడ్డి, సాంబశివ, కృష్ణయ్య, వెంకటరమణ, చంద్రశేఖర్, రెడ్డెప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

కంపోస్టు యార్డులకు చెత్త చేరకుంటే చర్యలు

రామసముద్రం : గ్రామాల్లో ఇంటింటా సేకరించిన చెత్తను కంపోస్టు యార్డులకు చేర్చకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో లతీఫ్‌ఖాన్ హెచ్చరికలు చేశారు. బుధవారం మండలంలోని మినికి కంపోస్టుయార్డును ఆయన తనిఖీ చేశారు. యార్డులోని తొట్టెలు ఖాళీగా కనబడటంతో ఆయన గ్రామ కార్యదర్శి ప్రకాశ్‌పై మండిపడ్డారు. యార్డుల్లో నిర్మించిన తొట్టెలకు చెత్త నింపి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయగా వచ్చిన ఆదాయాన్ని గ్రామ పంచాయతీ సాధారణ నిధి ఖాతాకు జమ చేయాలని సూచించారు. చెత్తను రోడ్డు పక్కన, చెరువులు, కుంటల్లో పారబోస్తే కఠినంగా చర్యలు ఉంటాయని గ్రీన్ అంబాసిడర్లకు హెచ్చరికలు చేశారు.

మల్లయ్యకొండ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

మల్లయ్యకొండ హుండీ లెక్కిస్తున్న భక్తులు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లె సమీపంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి మల్లయ్య కొండ ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.13,10,890 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజా తెలిపారు. బుధవారం ఆలయంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఈవో, కూటమి నాయకులు పర్యవేక్షణలో హుండీ కానుకలు లెక్కించారు. ఈ ఏడాది జులై 15 నుంచి డిసెంబర్ 3 (4 నెలల 18 రోజులు) వరకు వచ్చిన హుండీ కానుకలు లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయం అభివృద్ధి చెందుతుండడం, కొండ పైకి పూర్తి స్థాయిలో రోడ్డు సౌకర్యం ఉండటం, కార్తిక మాసంలో భక్తుల రద్దీ పెరగడంతో మల్లయ్యకొండ హుండీ ఆదాయం పెరిగిందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉత్తమ్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తినాయుడు, నరసింహులు, బాలకృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

ఆర్వోబీ పనులు వేగవంతం చేయాలి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు పట్టణంలో ప్రజలు, వాహన చోదకులను తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న ఆర్వోబీ పనులు సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం పీలేరు సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పీలేరులో జరుగుతున్న ఆర్వోబీల ఆలస్యమవుతున్నాయని అన్నారు. పీలేరు రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చి అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాల కారణంగా నష్టాలను ఎదుర్కొంటున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండు చేశారు. నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి టీఎల్ వెంకటేశ్, నరసింహులు, రమణ, బేబి తదితరులు పాల్గొన్నారు.

విదేశీ భాషలపై పట్టు అవసరం

మాట్లాడుతున్న చెన్నైకు చెందిన జపనీస్ భాషా శిక్షకుడు నిర్మల్ ఎఫ్రియమ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు విదేశీ భాషలపై పట్టు సాధించాలని చెన్నైకు చెందిన జపనీస్ భాషా శిక్షకుడు నిర్మల్ ఎఫ్రియమ్ అన్నారు. బుధవారం స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జపనీస్, ఫ్రెంచ్ భాషలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, సాంస్కృతికపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. జపనీస్, ఫ్రెంచ్ భాషలు నేర్చుకోవడం వల్ల కలిగే లాభాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, సమన్వయకర్త రెడ్డి ముబారక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభా అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : వివిధ విభాగాల్లో ప్రతిభ కనపరుస్తున్న గురువులు, విద్యార్థులు థిల్లానా ప్రతిభా అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ప్రధాన కార్యదర్శి దిలీప్, సంయుక్త కార్యదర్శి నాగరాజు తెలిపారు. బుధవారం మదనపల్లెలో అవార్డులకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన మదనపల్లెలో డ్యాన్స్, సంగీతం, ఆర్ట్, సామాజిక సేవలకు సంబంధించి అవార్డులు అందజేస్తున్నామన్నారు. ఈ నెల 5వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు చరవాణి నం:96764 99064కు సంప్రదించాలని వారు కోరారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : సమాజంలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ప్రతి ఒక్కరికీ చట్టం, న్యాయంపై తప్పనిసరిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ రమణ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండులో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రస్తుతం ఉన్న చట్టాలు, న్యాయస్థానాల ద్వారా అందే ఉచిత సేవలు తదితర వాటిని తెలియజేశారు. అలాగే న్యాయస్థానాల సేవలపై ప్రయాణికులు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిప్రకాశ్, న్యాయవాదులు, మండల న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

పరీక్షలంటే భయం వద్దు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడాలని ధైర్యంగా రాయాలని ఎంపీడీవో ఫకృద్దీన్‌సాహెబ్, ఎంఈవో పద్మావతి విద్యార్థులకు సూచించారు. బుధవారం నిమ్మనపల్లె ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యాలను సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ నెల 5న స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పేరెంట్స్ సమావేశం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ ఫయాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులు విద్యాభివృద్ధి సాధించాలి

దివ్యాంగులు సమస్యలు అధిగమించి విద్యాభివృద్ధి సాధించాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతికి ఇస్తున్న ఆర్థిక సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని సమాజంలో రాణించాలని సూచించారు. భవిత కేంద్రాల్లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

పీలేరు : విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న న్యాయమూర్తులు మహేశ్, జియావుద్దీన్

మదనపల్లె : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం నాయకులు

పెద్దతిప్పసముద్రం : విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో నారాయణ

సంఘమిత్ర పనితీరుపై విచారణ

సంఘమిత్ర పనితీరు బాగాలేదని ఏపీఎం మురళికి వివరిస్తున్న సంఘసభ్యులు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాలకు మార్గ దర్శకురాలుగా ఉండాల్సిన సంఘమిత్ర పనితీరు బాగాలేదని స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏపీఎం మురళికి తెలిపారు. బుధవారం ముష్టూరు గ్రామం చల్లావారిపల్లెలో పనిచేస్తున్న సంఘ మిత్ర సరిత పనితీరుపై ఏపీఎం మురళి, సీసీలు శారద, శాంతమ్మలు విచారణ చేశారు. ఇటీవల చల్లావారిపల్లెకు చెందిన సంఘాల సభ్యురాళ్లు మదనపల్లె సబ్ కలెక్టర్‌కు సంఘ మిత్ర పనితీరు బాగాలేదని ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ ఎంపీడీవో ఫకృద్దీన్ సాహెబ్‌ను విచారణకు ఆదేశించారు. ఎంపీడీవో ఆదేశాల మేరకు ఏపీవో మురళి, సీసీలు విచారణకు వెళ్లారు. విచారణలో సంఘమిత్ర సభ్యులకు రుణాల మంజూరులో జాప్యం చేస్తుందని, జాప్యం ఎందుకని ప్రశ్నించిన సభ్యులపై దురుసుగా మాట్లాడుతుందని, సంఘ మిత్రను మార్చాలని సంఘాల సభ్యులు ఏపీఎంను కోరారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ఈ నెలలో సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యుల ఆమోదం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

స్క్రబ్ వ్యాధి ప్రాణాంతకం కాదు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : స్క్రబ్ వ్యాధి ప్రాణాంతం కాదని తలపుల పీహెచ్‌సీ వైద్యురాలు శిరీషా అన్నారు. తలపుల గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శరీరంపై కీటకము కుట్టిన చోట నల్లని మచ్చలు, దద్దుర్లు, తీవ్రమైన తల, ఒళ్లు నొప్పులతో కూడిన జ్వరం లక్షణాలు కనబడితే సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లి వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని ఆమె సూచించారు.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

శాంతిభద్రతకు విఘాతం కలిగించొద్దు

రామసముద్రం, న్యూస్‌టుడే : భూసమస్యల కారణంగా గ్రామాల్లో శాంతిభద్రతకు విఘాతం కలిగితే చర్యలు తప్పవని ఎస్ఐ రమేశ్‌బాబు హెచ్చరికలు చేశారు. మండలంలోని మానేవారిపల్లెలోని తాగునీటి బోరుకు ఉన్న దారి సమస్య వివాదాస్పదంగా మారింది. పురుషోత్తంరెడ్డి, మరి కొంత మంది గ్రామస్థుల మధ్య వివాదాలు తలెత్తాయి. దీంతో బుధవారం ఎస్ఐ రమేశ్‌బాబు వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో భూ సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించుకోవాలే తప్పా వివాదాలు చోటు చేసుకుంటే ఇరువర్గాలపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం సైబర్ నేరాలు, సెల్‌ఫోన్‌లో అనుమానాస్పదంగా వచ్చే ఖాతాల జోలికి వెళ్లవద్దని సూచించారు.

బీటీ కళాశాలకు యూనివర్సిటీ హోదా కల్పించాలని డిమాండ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె బీటీ కళాశాలకు యూనివర్సిటీ స్థాయి కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్ డిమాండు చేశారు. బుధవారం స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా మదనపల్లెను జిల్లాగా ప్రకటించడంతో ఇక్కడి ప్రజల చిరకాల కోరిక తీరిందన్నారు. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన బీటీ కళాశాలను విశ్వవిద్యాలయం హోదా కల్పించాలన్నారు. వైద్య కళాశాలకు త్రిపుల్ పీ పద్ధతిని రద్దు చేసి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండు చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయికిరణ్, తరుణ్, రావత్, అనిల్, భవిత, నవ్యశ్రీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్

మర్రిపాడులో తాగునీటికి కటకట

గుర్రంకొండ, న్యూస్‌టుడే : మండలంలోని మర్రిపాడులో తాగునీటికి కట కటా ఏర్పడింది. పది రోజులుగా బోరుమోటారు మరమ్మతు కావడంతో పంచాయతీ సిబ్బంది మర్రిపాడు మధ్యలో ఉన్న బోరుబావి నుంచి మోటారు పైపులు తొలిగించారు. అప్పటి నుంచి గ్రామస్థులకు తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయి. బోరు మోటారు మరమ్మతు చేయించకపోవడంతో తాగునీటిని కొనుగోలు చేస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కోసం కొందరు వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. తాగునీటి కష్టాలు తీర్చమని పలుమార్లు అధికారులకు విన్నవించినా లాభం లేకపోయిందని వారు వాపోతున్నారు. తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లాల్‌స్వామిని వివరణ కోరగా నీటి సమస్య ఉన్నది వాస్తవమేనని, త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.

మర్రిపాడులోని ఓ వీధిలో ఉన్న బోరు బావి పైపులు

బయటకు రావాలంటే మురుగు తొక్కాల్సిందే..!

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : పీలేరు మండలం జాండ్ల పంచాయతీ ఆవులయ్యగారిపల్లెలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధాన వీధిలో మినహా మురుగు వ్యవస్థ ఎక్కడా ఏర్పాటు చేయలేదు. ఫలితంగా ఇళ్ల ముందు గుంతలు తవ్వుకుని, అందులోకి ఇళ్లల్లో నుంచి వచ్చే వ్యర్థపు నీటిని మళ్లించారు. ఈ గుంతలు నిండి మురుగంతా పొంగిపొర్లి వీధిలో పారుతోంది. దీంతో పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. రోడ్డుపై మురుగు నిల్వ చేరడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ఇదే పరిస్థితి నెలకొంది. క్రమం తప్పకుండా పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నా వీధుల్లో కాలువలు నిర్మించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని వారు వాపోతున్నారు. వీధుల్లో నిలిచిన మురుగును శుభ్రం చేసి బ్లీచింగ్ కూడా వేయడం లేదు. సమస్యను ఎంపీడీవో శివకుమార్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు చేపడతామన్నారు. కాలువల నిర్మాణం లేకపోవడంతో ఉత్పన్నమవుతున్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ఆవులయ్యగారిపల్లె వీధుల్లో పారుతున్న మురుగు

పీలేరులో వ్యక్తిపై దాడి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే : తిరుపతి జిల్లా ఎర్రావారిపాళెం మండలం యల్లమంద కస్పాకు చెందిన రమేశ్‌ను పీలేరు పట్టణం సైనిక్‌నగర్‌లోకు చెందిన బాబు బుధవారం పట్టణంలో నడి రోడ్డుపై చితకబాదాడు. గాయపడిన అతన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ మేరకు విచారిస్తున్నట్లు పీలేరు పోలీసులు తెలిపారు.

వర్షం, చలితో వృద్ధుడి మృతి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం కొత్తపల్లె సమీపంలోని రహదారి పక్కన బుధవారం హనుమంతు (75) మృతి చెందారు. స్థానికులు గుర్తించి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ కళా వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వృద్ధుడు మూడు రోజులుగా కురుస్తున్న వర్షం, చలి కారణంగా చనిపోయి ఉండొచ్చని పోలీసులు తెలిపారు. సీటీఎం పంచాయతీ నల్లగుట్లపల్లెకు చెందిన హనుమంతు కొత్తపల్లెకు ఎందుకు వచ్చాడని విచారణ చేస్తున్నామన్నారు. అతనికి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో గ్రామస్థులకు సమాచారం ఇచ్చామని సీఐ తెలిపారు. వృద్ధుడి బంధువులు ఎవరైనా వస్తే మృతదేహాన్ని అప్పగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నాయునిచెరువుపల్లిలో పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థులు

ములకలచెరువు, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించాలని తంబళ్లపల్లె జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్ అన్నారు. బుధవారం మండలంలోని నాయునిచెరువుపల్లిలో జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రామంలో పిచ్చిమొక్కలు తొలగించి పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడారు. జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో శివరామయ్య, అధ్యాపకులు రాజవర్ధన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు హరినాథ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

కానగలకుంట చెరువు పరిశీలన

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బి.కొత్తకోట శివారులోని కానగలకుంట చెరువు ఆక్రమణలు తొలగింపునకు చర్యలు చేపట్టాలని మండల తెదేపా, జనసేన నాయకులు కోరారు. బుధవారం కానగలకుంట చెరువును మదనపల్లె జలవనరులశాఖ డీఈ చెన్నకేశవరెడ్డి, ఏఈ శ్రీనివాసులురెడ్డి పరిశీలించారు. ఇటీవల చెరువు వెనుక భాగంలో తెగిన మట్టికట్ట, కాలువ గట్టులను చూశారు. డీఈ, ఏఈలను నాయకులు మాట్లాడుతూ కలిసి మాట్లాడారు. చెరువు సరిహద్దులను గుర్తించడానికి సర్వే చేయించాలని, ఆధునికీకరణ పనులు చేపట్టాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

ప్రాధాన్యతా రంగాలపై దృష్టి సారించండి

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన అధికారులతో మాట్లాడారు. కొన్ని బ్యాంకులు ప్రాధాన్యత రంగాలకు ఇవ్వాల్సిన రుణాల లక్ష్యాలు చేరుకోవడం లేదన్నారు. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా బ్యాంకుల రుణాలు తక్కువగా ఉండడం గుర్తించారన్నారు. ఇళ్లు కట్టుకోడానికి చాలా మంది పేదలు బ్యాంకుల నుంచి కాకుండా ప్రైవేట్ వ్యక్తుల నుంచి రుణాలు తీసుకోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎల్డీఎం ఆంజనేయులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

జంక్‌ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు

పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నమాచార్య ఫార్మసీ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. రాజంపేట మండలం గుండ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల, గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జంక్ ఫుడ్ తినడం వల్ల చిన్నారులకు విరేచనాలు, తలనొప్పి, ఆకలి లేకపోవడం వంటి సమస్యలు వస్తాయన్నారు. అనంతరం పాఠశాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, సిబ్బంది ప్రదీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

వినతిని పరిశీలిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు విని పరిష్కార మార్గాలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మణికంఠగిరి(రాయచోటి), న్యూస్‌టుడే: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని సుద్దలోళ్లపల్లి రోడ్డులోని మణికంఠగిరి కొండపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఆధ్యాత్మిక దీక్షల్లో అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదన్నారు. నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి రూ.4.35 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి(కోడి), రంజిత్‌రాయల్, గురుస్వాములు బసిరెడ్డి, సురేష్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వరం ఎన్ఎంఎంఎస్

సంబేపల్లె, న్యూస్‌టుడే: ఒత్తిడి లేకుండా, ప్రణాళిక ప్రకారం చదివితే ఉపకార వేతనం మీది అవుతుందని సంబేపల్లె ఎంఈవో శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణలు అన్నారు. ఈ నెల 7వ తేదీన జరగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సన్నద్ధతపై ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ ఎన్ఎంఎంఎస్ పరీక్ష 8వ తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు నెలకు రూ.1000 చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు ఉపకార వేతనం ఇస్తారన్నారు. పరీక్షా సమయం తక్కువ ఉండటంతో ఇప్పటి వరకు చదివిన అంశాలను సంక్షిప్తంగా మననం చేసుకుని ఒత్తిడి లేకుండా పరీక్ష రాయాలని విద్యార్థులకు వివరించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో-2 శ్రీనివాసులు

పరీక్ష విధానం :

- ఈ పరీక్షను 180 మార్కులకు నిర్వహిస్తారు.
- మెంటల్ ఎబిలిటీ పరీక్షలో టెస్ట్ (మ్యాట్) మొత్తం 90 ప్రశ్నలకు గాను 90 మార్కులుంటాయి.
- స్కాలాస్టిక్ ఆప్టిట్యూడ్ పరీక్షలో (శాట్) మొత్తం 90 ప్రశ్నలకు గాను 90 మార్కులుంటాయి.
- ఓసీ, బీసీ విద్యార్థులకు కనీస మార్కులు మ్యాట్‌లో 36, శాట్‌లో 36 మార్కులు సాధించాల్సి ఉంటుంది.
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు మ్యాట్‌లో 29, శ్యాట్‌లో 29 మార్కులు సాధించాలి.
- 7, 8వ తరగతుల పాఠ్య పుస్తకాల నుంచే ఎక్కువగా ప్రశ్నలు వస్తాయని పరీక్ష విధానాన్ని తెలియజేశారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

గాలివీడు, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు పాఠశాలలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా తాత్కాలికంగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంఈవోలు పి.నాగరాజు, వి.శ్రీనివాసులు తెలిపారు. గాలివీడులో బుధవారం వారు మాట్లాడారు. నూలివీడు, తూముకుంట, గాండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలు, చావిడిపల్లె మోడల్ ప్రైమరీ పాఠశాలకు ఒకొక్క ఎస్జీటీ పోస్టులు మంజూరైనట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

చిట్వేలి, పుల్లంపేట, న్యూస్‌టుడే: చిట్వేలి, పుల్లంపేట మండలాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవోలు చక్రధర్‌రాజు, ఖాజా మొహిద్దీన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిట్వేలి మండలంలో 9 ఎస్జీటీ పోస్టులు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే పుల్లంపేటలో దేవసముద్రంలో ఎస్జీజీ, టి.కమ్మపల్లె ఉన్నత పాఠశాలలో సైన్సును బోధించడానికి అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

వీరబల్లి: మండలంలోని మూడు పాఠశాలలకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పని చేయుటకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు మండల ఎంఈవోలు కె.కృష్ణయ్య, కె.వీరనాగయ్యలు తెలిపారు. పేరయ్యగారిపల్లి గడికోట జడ్పీ ఉన్నత పాఠశాల, చమర్తివాండ్లపల్లి జడ్పీ పాఠశాలలకు ఒకొక్కటి ఎస్జీటీ పోస్టులు, ఎర్రంరాజుగారిపల్లి జడ్పీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీలు ఉన్నాయన్నారు.

సేద్యంలో ఆధునిక విధానాలు పాటిస్తే లాభాల పంట

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో ఆధునిక విధానాలు పాటించి లాభాలు సాధించాలని ఏడీఏ మణి, ఏవో సందీప్ అన్నారు. మండల పరిధిలోని బొజ్జావారిపల్లె, కె.బుడుగుంటపల్లె, ఉర్లగట్టుపోడు తదితర గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో బుధవారం వారి ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం అనే కార్యక్రమం నిర్వహించారు. అంతరపంటల సాగు, డిమాండ్‌కు తగిన పంటలను పండించడం, రసాయన ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం వంటి అంశాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి వెంకట భాస్కర్, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.

సంబేపల్లె, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయం లాభసాటిగా కావాలన్నదే పంచసూత్రాల లక్ష్యం అని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో రైతన్న మీకోసం అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. రైతుల ఆదాయం పెంచేందుకు బహుళ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కిశోర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలు ప్రదర్శిస్తున్న అధికారులు, కూటమి నాయకులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు తెలిపారు. మండలంలోని హస్తవరం చెర్లోపల్లి గ్రామంలో రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు పండించిన అరటి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలు, రాయితీలు వంటివి వివరించారు.

బుడుగుంటపల్లెలో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని వ్యవసాయశాఖ రాయచోటి సహాయ సంచాలకులు శ్రీలత అన్నారు. మండలంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం వర్క్‌షాపులో ఆమె మాట్లాడారు. అన్నదాత, పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి సి.మహేష్‌నాయుడు, మండల అధ్యక్షులు సి.రమేష్‌నాయుడు, భాజపా నియోజకవర్గ కన్వీనరు టి.రామజగదీష్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డులకు వృత్తి నైపుణ్యంపై శిక్షణ

మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

రాయచోటి, న్యూస్‌టుడే: హోంగార్డులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన హోంగార్డ్స్ మొబిలైజేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్క్వాడ్రిల్, ఆమ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్ వంటి క్రమ శిక్షణా అంశాలు, బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇస్తారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలిచ్చే విధంగా సామర్థ్యాలను పెంచుకోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐలు వి.జె.రామకృష్ణ, ఎం.పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

డీడీవో కార్యాలయం ప్రారంభం నేడు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం బోయనపల్లి సీఎల్ఆర్‌సీ భవనం ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి కార్యాలయం గురువారం ప్రారంభిస్తున్నట్లు రాజంపేట ఎంపీడీవో బుధవారం తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ కార్యాలయాలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొంటారన్నారు. అధికారులు, నాయకులు హాజరవ్వాలన్నారు.

అక్రమ మైనింగ్‌తో ప్రభుత్వ ఖజానాకు నష్టం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: మైనింగ్ శాఖలో జిల్లాలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు కోరారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... మైనింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ మైనింగ్ జరుగుతోందన్నారు. దీంతో కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు నష్టం కలుగుతోందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జగన్‌బాబు, ఆంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా! నా కక్షిదారులు ఆయన తోట దేవసేన, భర్త వెంకటనారాయణ, నివాసం 2/37బి, బలిజ వీధి, కోడూరు టౌన్ అండ్ మండలం నందు అన్నమయ్య జిల్లాలో నివాసం ఉండే నా కక్షిదారులు రాజంపేట 9వ అదనపు జిల్లా కోర్టు నందు ఈ క్రింద కనపరిచిన షెడ్యూల్ దాఖలా ఆస్తులకు భాగపరిష్కారం కోరుతూ ఎలిశెట్టి చలమయ్య, ఎలిశెట్టి సుబ్రహ్మణ్యం, ఎలిశెట్టి బాలాజీ, నివాసం 4/63, బలిజ వీధి, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లాలో ఉండే వారి పైన 1/3 వంతు భాగపరిష్కారం కోరుతూ దావా దాఖలు చేసి ఉన్నారు. O.S. No.20 /2025 మరియు నా కక్షిదారులు ఆయన తోట దేవసేన సదరు కోర్టు నందు ఈ క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తిని ఇతరులకు అమ్మకుండా నిరోధించుటకు పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. I.A. No.634/2025 in O.S. No.20 /2025, శ్రీ రాజంపేట 9వ అదనపు జిల్లా జడ్జి గారు నోటీసు మంజూరు చేసి ఉన్నారు. కావున ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తిని ఎవరైనా రిజిస్టర్ దస్తావేజు ద్వారా తీసుకున్న యెడల నా కక్షిదారులు దీనికి జవాబుదారి కాదు. యావత్తు కష్ట నష్టములు మీకే భరించవలెను.

SCHEDULE

The suite schedule properties are situated at Annamayya Dist., Pullampeta Sub-Dist., Rly Kodur Revenue Village fields 10th Ward. **1.** Sy. No: 29/4 an extent of Ac. 0.51 cents (24684 Sq. Yards), **2.** Sy. No: 25/1B an extent of Ac. 0.85 cents (4114 Sq. Yards), **3.** Sy. No: 23/2, 24/1, 26/2, 28/1 an extent of Ac. 0.35 cents (1694 Sq. Yards), **4.** Sy. No: 23/2, 24/1, 26/2, 28/1 an extent of Ac. 0.42 cents (2032 Sq. Yards), **5.** Sy. No: 21/2C, 22/2B, 20/3 an extent of 264.444 Sq. Yards, **6.** Sy. No: 21/2C, 22/2B, 22/4 an extent of 72.25 Sq. Yards, **7.** Sy. No: 22/4, 23/4, 24/2B an extent of 260 Sq. Yards, **8.** Sy. No: 36/2A an extent of 16.66 Sq. Yards, **9.** Sy. No:35/1 an extent of 185.15 Sq. Yards, **10.** Sy. No:34/2 an extent of 33.33 Sq. Yards, **11.** Sy. No: 24/3, 26/4, 27/3 an extent of 262.118 Sq. Yards, **12.** Sy. No: 27/5, 27/3 an extent of 365.312 Sq. Yards, **13.** Sy. No: 22/3, 27/5 an extent of 310.944 Sq. Yards, **14.** Sy. No: 22/4, 23/4, 24/2B an extent of 223.125 Sq. Yards. Near D.No:10/207, Elisetty Chalamaiah Complex. **15.** Sy. No: 35/1 an extent of 28.333 Sq. Yards. D.No: 10/201-1, R.C.C. Building Rooms.

దాసరి నరసింహులు, అడ్వకేట్, నందలూరు.

ఉరుస్తూ.. పైకప్పులు ఊడుతూ

పెద్దినేనికాలువ పంచాయతీ చెరుకువాండ్లపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో విద్యార్థులు వర్షాలు వస్తే తరగతి బయటే కూర్చోవల్సి వస్తోంది. పెచ్చులూడి ప్రమాదాలు జరగక ముందే అధికారులు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

వేగ నిరోధకం... ప్రాణ సంకటం

రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రిస్తూ ప్రయాణికుల భద్రతను కాపాడేందుక అధికారులు వేగ నిరోధకాలను ఏర్పాటు చేస్తుంటారు. నివాస ప్రాంతాలు, జన సంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో వీటిని శాస్త్రీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తారు. కాని సుండుపల్లి-రాయచోటి మార్గంలో అప్పన్న కుంట కటవ సమీపంలో కొందరు పది అడుగులకు ఓ వేగ నిరోధకాన్ని ఏర్పాటు చేయడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వీటిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

మురుగు కాలువ ఏర్పాటుకు వినతి

వీరబల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన వీరబల్లిలో మురుగు కాలువల పరిస్థితి దారుణంగా ఉందని వీరబల్లి సింగిల్‌విండో అధ్యక్షుడు అమరేశ్వర్‌రాజు, ఐటీడీపీ అధ్యక్షుడు వెంకటరమణ కలెక్టర్ నిశాంత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వీరబల్లిలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం వర్క్‌షాప్ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ఆ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పూల గుత్తపత్రాల పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రాజంపేట మండలం బోయనపల్లెలో తితిదే నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజా కైంకర్యాలు, మూలవరులు, దేవతామూర్తుల అలంకరణకు అవసరమైన పూలు సరఫరా చేయడానికి బుధవారం టెండర్లు పిలిచారు. ఇద్దరు గుత్తేదారులు పోటీపడ్డారు. రాయచోటికి చెందిన పద్మావతి కిలోకి రూ.98కు సరఫరా చేస్తామని ముందుకు రావడంతో ఆమెకు సరఫరా బాధ్యతలు అప్పగించాలని ఇక్కడి నుంచి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఏఈ కళావతి, పర్యవేక్షకుడు హనుమంతయ్య పాల్గొన్నారు.

31 నుంచి విశాఖలో సీఐటీయూ మహాసభలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 4 వరకు జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షుడు నరసయ్య పిలుపునిచ్చారు. ఒంటిమిట్టలో బుధవారం ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర విధానాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని పోరాటం చేస్తున్నామని, మోదీ సర్కారు మాత్రం స్పందించడం లేదన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచార కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ఎఫ్‌డీపీ కరపత్రాల ఆవిష్కరణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే సుస్థిర ఆవిష్కరణలో సివిల్ ఇంజినీరింగ్ అనే అంశానికి సంబంధించిన ఎఫ్‌డీపీ పోస్టర్‌లను విశ్వవిద్యాలయం ప్రో- ఛాన్స్‌లర్ అభిషేక్‌రెడ్డి, వీసీ సాయిబాబారెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలు నుంచి ప్రొఫెసర్లు, పరిశ్రమల ముఖ్య అధికారులు, నిపుణులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణ, కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ

సుండుపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మాచిరెడ్డిపల్లె గ్రామంలో ఉన్న శివాలయంలో దుండగులు బుధవారం చోరీకి పాల్పడ్డారు. గ్రామస్థులు కథనం మేరకు... ఉదయం ఆలయానికి వచ్చిన స్థానికులు హుండీని తెరిచి ఉండటాన్ని గమనించి చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించి ఈ మేరకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో సిద్దవటం వాసి దుర్మరణం

సిద్దవటం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా చెర్లోపల్లిలోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దవటం మండలం కమ్మపాలేనికి చెందిన ఒకరు దుర్మరణం చెందారు. సిద్దవటం మండలం జంగాలపల్లె పరిధిలోని కమ్మపాలేనికి చెందిన **వేలూరు శ్రీనివాసులు(45)**కు భార్య కొండమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ క్రమంలో నెల రోజుల కిందట అయ్యప్ప మాల ధరించిన ఆయన మండలంలోని తోటి భక్తులతో కలిసి నవంబరు 28వ తేదీ కారులో శబరిమల వెళ్లారు. తిరిగి అదే వాహనంలో అందరితో కలిసి ఇంటికి బయలుదేరారు. మార్గ మధ్యలో చిత్తూరు జిల్లా చెర్లోపల్లి జాతీయ రహదారి వద్ద అల్పాహారం తినేందుకు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన మరో కారు ఆయన్ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఆయన మృతిని జీర్ణించుకోలేక భార్య, కుమారులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

గురువారం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణంలో వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమి వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితులు ఓ ప్రకటనలో తెలిపారు. వేకువజాము 6 గంటలకు ఏకాదశ వారం మన్యసూక్త పారాయణ అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పెద్దకర్మ

కుటుంబ సభ్యులందరికీ ప్రేమానురాగాలు, ఆప్యాయతలు పంచుతూ, మా అభివృద్ధికి బాటలు వేసి, మా ఉన్నతికి పాటుపడిన మా మాతృమూర్తి ఆకస్మికంగా మా నుండి దూరమవ్వటం మాకు తీరనిలోటు. పవిత్రాత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తున్నాము.

కీ॥శే॥ కాకర్ల గంగమ్మ గారు
(W/o కీ॥శే॥ కాకర్ల నాగిరెడ్డి)
మరణం : 20.11.2025

కుమారులు :
కీ॥శే॥ కాకర్ల కేశవరెడ్డి
కాకర్ల రమణారెడ్డి
కాకర్ల శ్రీనివాసరెడ్డి
కాకర్ల రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : 04.12.2025వ తేదీ గురువారం ఉ॥ 10 గం॥కు ఓబులవారిపల్లి (మం), బాలిరెడ్డిపల్లె గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును. కావున అందరికీ తెలపడమైనది. Cell : 94402 89081.

విక్టరీ విద్యా సంస్థలు, రైల్వేకోడూరు.

మందపల్లె... మురుగుతో తల్లడిల్లె

❖ నాలుగేళ్లుగా రహదారులు లేక అవస్థలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో వరద ప్రభావిత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగేళ్ల కిందట పచ్చని పైర్లు, పాడి పంటలతో ఉన్న గ్రామాలు నేడు అభివృద్ధికి నోచుకోక మురిగు కుంటలా మరాయి. రాజంపేట మండలంలోని ఎగువ మందపల్లి, దిగువ మందపల్లి గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి అంటు వ్యాధులకు గురవుతున్నారు. ● ఎగువ, దిగువ మందపల్లి గ్రామాల్లో 1,210 మంది నివాసం ఉన్నారు. రెండు గ్రామాల్లో మురుగు కాలువలు, వీధి దీపాలు, రోడ్లు లేక నాలుగేళ్లుగా ఇబ్బందులు పడుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం రహదారులు లేక పారిశుద్ధ్యం పనులు జరగక గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ఎగువ మందపల్లె గ్రామంలో రోడ్డుపై నిలిచిన మురుగు

రాకపోకలు సాగించలేకున్నాం

గ్రామాల్లోని వీధులన్నీ మురుగుతో చెరువులను తలపిస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తూ, దోమలు వృద్ధి చెందుతున్నాయి. గ్రామస్థులు రహదారుల్లో రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

ఇప్పటి వరకు నాలుగు సార్లు సీఎం, ఉప ముఖ్యమంత్రికి గ్రామంలో ఉన్న సమస్యలను వివరించాం. కనీసం ఎంపీడీవో కూడా గ్రామాలకు వచ్చి పరిశీలించి పరిష్కరించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో రోడ్లు, పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వైకాపా నాయకుడిపై దాడి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణం ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న వైకాపా బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పోలీసుల కథనం మేరకు.. బుధవారం రాత్రి ఇంట్లో ఉన్న ఆయన్ను కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి బయటకి రావాలని పిలిచారు. ఒక్కసారిగా కర్రలు, రాడ్లతో అతనిపై దాడి చేశారు. కుటుంబ సభ్యులు ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తెదేపాకు చెందిన వారే దాడి పాల్పడి ఉంటారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయభాస్కర్‌పై జరిగిన దాడి హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో ఖండించారు.

27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఎలక్ట్రికల్స్ & PVC పైప్స్
కొత్త బస్టాండ్ దగ్గర, చిట్వేలి.
Cell: 6303309059, 9440386614

శ్రీ P.C. వెంకటసుబ్బయ్య పెరుగు ఫణీంద్ర చౌదరి

FinOlex PIPES
Nandi Pipes

గత 27 సం॥గా మమ్ము ఆదరిస్తున్న రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు రైతులకు మా వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మా వద్ద లభించును :
ఫినోలెక్స్ అన్నిరకముల కేబుల్స్, పైపులు & ఫిట్టింగ్స్, UPVC, CPVC పైప్స్ & ఫిట్టింగ్స్, నంది పైప్స్ & ఫిట్టింగ్స్, స్వస్తిక్ సిమెంట్ రేకులు, బిర్లా GI రేకులు, బ్లూ రేకులు, MS పైప్స్ & GI పైప్స్, TATA రేకులు, ట్రాక్టర్ స్పేర్‌పార్ట్స్, టిల్లర్ స్పేర్‌పార్ట్స్, డ్రిప్ పైప్ & ఫిట్టింగ్స్, భారతి సిమెంట్, సర్వో, వీడాల్, క్యాస్ట్రాల్ ఆయిల్స్ & గ్రీసు మరియు ట్రాన్స్‌ఫారమ్‌ల స్పేర్‌పార్ట్స్.
శుభాకాంక్షలతో...

Cell: 9440386614, 6303309059, 6301505970
SLS పెయింట్స్ & ప్లైవుడ్
asianpaints
JSW PAINTS
Link LOCKS Your Key to Intelligent Security
Berger

Cell: 9440386614, 9493352225, 6301505970
SLS నర్సరీ
ఇచ్చట అన్ని రకముల కూరగాయలు, పండ్లు మరియు పూల చెట్లు లభించును. కోకోఫీడ్‌తో పెంచి ఇవ్వబడును.
పాలకేంద్రం ఎదురుగా, రాపూరు రోడ్, చిట్వేల్, కడప జిల్లా.

Cell: 8790288289, 9701462295
SLS ఆగ్రో హబ్
మా షాపు నందు అన్ని రకముల ఎరువులు మరియు పురుగు మందులు అమ్మబడును.
1/75-3, సాయి వికాస్ హైస్కూల్ దగ్గర, చక్రంపేట, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా.

(c) eenadu

గుండె జారి పరుగైంది దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మాగుంట లేఅవుట్‌కు వెళ్లే మార్గంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోయింది. దాంతో అటువైపు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ఇక్కడ గతంలో జరిగిన దుర్ఘటనలను సైతం విస్మరించి.. కొందరు రైలు పట్టాలపై ప్రమాదకరంగా నడుస్తూ కనిపించారు. అదే సమయంలో రైలు రావడంతో బెంబేలెత్తుతూ.. ఇలా పరుగులు తీశారు. – ఈనాడు, నెల్లూరు

నేటి నుంచి డీడీవోల పాలన

నెల్లూరు (జడ్పీ): పంచాయతీ రాజ్ వ్యవస్థలో డీడీవోల పాలన గురువారం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వీటిని ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో మొదలవుతాయని జడ్పీ సీఈవో ఎల్.శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. కావలిలో మీ సేవ కేంద్రం, ఆత్మకూరులో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం, గూడూరులో మీ సేవ కేంద్రం, సూళ్లూరుపేటలో మన్నారుపోలూరులో ఏర్పాటుచేస్తున్నారు.

నగరం ఏరై.. నరకం తీరై!

దిత్వా తుపాను ప్రభావంతో దంచేసిన వర్షం

రహదారులపైకి నీరు చేరి.. జనజీవనం అస్తవ్యస్తం

పంట నష్టం	మండలాలు	గ్రామాలు	వరి పైరు :
	7	29	507 హెక్టార్లు

దెబ్బతిన్న నారుమడులు : 116 హెక్టార్లు

చెరువును తలపిస్తున్న గొలగమూడి ప్రధాన రహదారి

పెనుబల్లి-కాగులపాడు మధ్య తెగిన సదరన్ ఛానల్ కట్ట

ఈనాడు, నెల్లూరు: స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం.. మంగళవారం రాత్రి తీవ్ర రూపం దాల్చింది. కుండపోతను తలపించింది. రాత్రంతా ఉరుములు, మెరుపులతో విరుచుకుపడింది. దాంతో రాత్రంతా ఇళ్లలో బిక్కుబిక్కున గడిపిన ప్రజలు.. తెల్లవారుజామున బయటకు వచ్చినా.. మోకాళ్ల లోతు నీళ్లలో ప్రయాణించాల్సి వచ్చింది. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ అండర్‌పాస్ పూర్తిగా నిండిపోగా- పోలీసులు రాకపోకలు నిలిపివేశారు. అన్నమయ్య సర్కిల్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వైపు రోడ్డుపైకి నీరు చేరింది. అయ్యప్పగుడి సెంటర్ నుంచి జాతీయ రహదారి వైపు వెళ్లే వారు తీవ్ర అవస్థలు పడ్డారు. నడుముల్లోతు నీరు చేరడంతో వాహనాలు మధ్యలోనే ఆగిపోయాయి. చంద్రబాబునగర్, రెవెన్యూ కాలనీ, తల్పగిరి కాలనీ, ఆర్టీసీ, పోలీసు కాలనీలు జలమయమవగా.. వైఎస్‌ఆర్, శ్రామికనగర్లలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలోకి నీరు చేరింది.

నెల్లూరు నగర శివారు కాలనీల జలమయం

నీరు చేరి నెల్లూరు-చెన్నై రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

ప్రవాహానికి ధ్వంసమైన కంటేపల్లి చెరువు షట్టర్

ఆర్టీసీ శిక్షణా కళాశాలలో బస్సులను చుట్టుముట్టిన నీరు

పొంగిన వాగులు, చెరువులు

వెంకటాచలం, మనుబోలు, ముత్తుకూరు, టీపీ గూడూరు, నెల్లూరు రూరల్, సైదాపురం, కోవూరు, నెల్లూరు అర్బన్, పొదలకూరు, ఇందుకూరుపేట మండలాల్లో అత్యధిక వర్షం కురిసింది. మొంథా తుపాను సమయంలోనే జిల్లాలోని చెరువులన్నీ 80 శాతానికిపైగా నిండిపోగా- ప్రస్తుత వర్షాలతో చాలా చోట్ల పొంగి ప్రవహించాయి. కనుపూరు చెరువు నుంచి జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. పొదలకూరు మండలంలో ముదిగేడు వాగు, మనుబోలులో కండలేరు వాగు రోడ్డుపై నుంచి ప్రవహించాయి. వరద ఉద్ధృతికి కంటేపల్లి చెరువు షట్టర్ విరిగిపోయి.. కంటేపల్లి, గొలగమూడి ప్రధాన రహదారిపై నీరు ప్రవహించడంతో వాహనాలను పోలీసులు నిలిపివేశారు.

వర్షపాతం నమోదు మి.మీ.లలో)

వెంకటాచలం	219.8
మనుబోలు	158.8
ముత్తుకూరు	140.8
టీపీ గూడూరు	120.8
నెల్లూరు రూరల్	108.4
సైదాపురం	98.6
కోవూరు	79
నెల్లూరు అర్బన్	78.6
పొదలకూరు	66
ఇందుకూరుపేట	68.8

(మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు)!

మునిగిన పొలాలు

జిల్లాలోని ఏడు మండలాల్లోని 29 గ్రామాల్లో పొలాలు నీట మునిగాయి. ప్రస్తుతం బోగోలు, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, కావలి, కోవూరు, అల్లూరు, వెంకటాచలం, సర్వేపల్లి, మనుబోలు మండలాల్లో పొలం పనులు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి చేలన్నీ చెరువులుగా మారాయి. ఇప్పటి వరకు 623 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు గుర్తించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పొలాల్లోని పంట నీట మునిగి ఉండటంతో.. తర్వాత లెక్కించనున్నారు.

జొన్నవాడ : వరదరాజస్వామి ఆలయంలో విరిగిన ధ్వజస్తంభం

అయ్యప్పగుడి మార్గంలో వర్షపు నీటి ప్రవాహంలోనే వాహనాలు

తిరుమలనగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో..

శక్తి.. వెన్నంటే యుక్తి

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం): మహిళలు, బాలికలపై నేరాల నియంత్రణకు శక్తి బృందాలు కృషి చేస్తున్నాయి. చేపట్టిన అవగాహన కార్యక్రమాలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ ఏడాది మార్చి 8న వీటిని ప్రారంభించారు. జిల్లాలో మొత్తం ఏడు బృందాలు ఉన్నాయి. నెల్లూరు నగరం, గ్రామీణం, కావలి, ఆత్మకూరు, కందుకూరు సబ్‌డివిజన్‌తో పాటు మరో రెండు అదనంగా పని చేస్తున్నాయి. ఎస్సై సారథ్యంలోని ఈ బృందంలో మహిళ, పురుష కానిస్టేబుళ్లు ఉంటారు. డయల్ 112కు సమాచారమిస్తే చాలు.. మహిళలకు రక్షణ కవచంగా నిలుస్తారు. దీంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో బాలికలు, యువతులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పైన, బాల్య వివాహాలపైన అవగాహన కల్పిస్తున్నారు. ఆత్మరక్షణ విద్య ప్రాధాన్యాన్ని వివరించడం.. ఆపత్కాల సంఘటనలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, పోలీసులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. శక్తి యాప్ డౌన్‌లోడ్, హెల్ప్‌లైన్ నంబర్ వినియోగం, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు 'సేఫ్ ట్రాక్- సేఫ్ హోమ్' యాప్ ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్యం కల్పిస్తున్నారు. దీనిపై ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో శక్తి బృందాలతో సత్ఫలితాలు వస్తున్నాయి. ఆత్మరక్షణ విధానాలనూ పాఠశాలల్లో విద్యార్థినులకు నేర్పిస్తున్నాం. తద్వారా ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా.. సరైన రీతిలో సమాధానం చెప్పే ధైర్యం వస్తుంది అని అన్నారు.

కార్యక్రమాలు ఇలా..

అవగాహన సదస్సులు	3128
గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై	1670
ఆత్మరక్షణపై	1390
యాప్ రిజిస్ట్రేషన్లు	21,503

ప్రగతి మేడ.. ఉపాధికి బాట!

ఎనిమిదింటిలో.. మూడు చోట్లే ఇప్పటికి ఏర్పాట్లు

ఈనాడు, నెల్లూరు: స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యంతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్క్(ఎంఎస్‌ఎంఈ) ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్నది ఉద్దేశం. ఆ మేరకు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో ప్రక్రియ ప్రారంభమైనా.. మూడు చోట్లే ఇప్పటికి ఏర్పాట్లు కొలిక్కి వచ్చాయి. వీటిల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే బాధ్యతను జిల్లా ప్రజాప్రతినిధులకు అప్పగించిన నేపథ్యంలో మిగిలిన చోట్ల పుంజుకునే అవకాశం ఉంది.

ప్రత్యేక దృష్టి సారిస్తేనే...

నగరంలోని భగత్‌సింగ్ కాలనీలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 2.46 ఎకరాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్స్ అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ రూ. 12 కోట్లతో జీ+2 అంతస్తుల భవనం నిర్మించనున్నారు. మొత్తం 26 యూనిట్లు నెలకొల్పేలా ఏర్పాట్లు చేసి.. ప్లగ్ అండ్ ప్లే విధానంలో అందించనున్నారు. ఆమంచర్లలో 50.61 ఎకరాల్లో ఏర్పాటుకు అడుగులు పడగా- ఆత్మకూరులో ఇప్పటికే 173 ఎకరాల్లో ఉంది. కావలి మండలం దగదర్తి దగ్గర ఉలవపాళ్ల సమీపంలో భూములు గుర్తించినా.. ఇంకా ఏపీఐఐసీకి అప్పగించలేదు. సర్వేపల్లిలో అక్కంపేట దగ్గర భూసేకరణ చేయాల్సి ఉంది. ఇది ఖర్చుతో కూడుకున్నది కావడంతో.. పొదలకూరు మండలం బిరదవోలు దగ్గర ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో మేత పోరంబోకు స్థలాన్ని గుర్తించగా.. డీనోటిఫికేషన్ కోసం ప్రతిపాదనలు పంపించారు.

ఆమంచర్లలో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కు

నియోజకవర్గాల వారీగా!

నియోజకవర్గం	గ్రామం	విస్తీర్ణం (ఎకరాల్లో)
ఆత్మకూరు	నారంపేట	70.29
నెల్లూరు రూరల్	ఆమంచర్ల	59.61
కావలి	దగదర్తి	88.22
సర్వేపల్లి	అక్కంపేట	61.71
కందుకూరు	అయ్యావారిపాళెం	100
ఉదయగిరి	పెదకొండూరు	50
కోవూరు	డేవిస్‌పేట	17.27
నెల్లూరు అర్బన్	భగత్‌సింగ్ కాలనీ	2.40

- దీనిపై ఏపీఐఐసీ జెడ్‌ఎం శివకుమార్ మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల్లో భూములను గుర్తించగా.. ఇప్పటికే నెల్లూరు అర్బన్, రూరల్, ఆత్మకూరుల్లో పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన చోట్ల త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు ఆహ్వానం

ఆహ్వానపత్రం అందుకుంటున్న సుధాకర్

బిట్రగుంట, న్యూస్‌టుడే: చండీఘడ్‌లో ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు బోగోలు మండలం చెన్నారాయునిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎ.వి.సుధాకర్‌కు ఆహ్వానం అందింది. అందుకు సంబంధించిన పత్రాన్ని ఆయన జేసీ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ జేడీ మువ్వా రామలింగం నుంచి బుధవారం అందుకున్నారు. సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొనే అవకాశం రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. డీఈవో బాలాజీరావు, కావలి ఉప విద్యాశాఖ అధికారి హరిప్రసాద్, బోగోలు ఎంఈవోలు జయమ్మ, నరసింహారావు, ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాసులు ఎ.వి. సుధాకర్‌కు అభినందనలు తెలిపారు.

కోనలో హనుమంతుని వేడుకలు

పెంచలకోనలో క్షేత్రపాలకుడైన పవనసుతునికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని హనుమత్ వ్రతాన్ని ఆచరించారు. ఆకుపూజలు చేశారు. పంచామృతాభిషేకం పూలంగి సేవ, తదితరాలు జరిగాయి. తిరుచ్చి ఉత్సవం కనుల పండువగా జరిగింది.

– న్యూస్‌టుడే, రాపూరు

పనులు కదలక.. కలత మిగలగా!

న్యూస్‌టుడే, వరికుంటపాడు

నడికుడి- శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్నట్లు సాగుతుండటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా చొరవ చూపి.. సాకారం చేయాలని కోరుతున్నారు.

నడికుడి- శ్రీకాళహస్తి రైల్వేలైన్‌లో కానరాని పురోగతి

విజమూరు రైల్వే స్టేషన్ ప్రతిపాదిత స్థలం

అడుగులు

ఈ రైల్వేలైన్‌కు 1983లోనే శ్రీకారం చుట్టగా.. లైన్ కోసం 55 నుంచి 65 మీటర్ల వెడల్పుతో.. రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన చోట 130 నుంచి 150 మీటర్ల వెడల్పుతో 2019లోనే భూసేకరణ పూర్తి చేసి గ్రామసభలు నిర్వహించారు. డిక్లరేషన్ ఇచ్చి.. విచారణ కూడా పూర్తి చేశారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలో రైల్వే లైన్ పనులు పూర్తయి.. ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. జిల్లాలో మాత్రం పురోగతి లేదు.

ఆకాంక్ష ఈ లైన్ గుంటూరు జిల్లా నడికుడి నుంచి ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మీదుగా 38 స్టేషన్లు దాటుకుని 309 కి.మీ. ప్రయాణించి శ్రీకాళహస్తి రైల్వే లైనులో కలుస్తుంది. దీని వల్ల జిల్లాలోని మెట్ట ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. విపత్కర సమయాల్లోనూ ఈ మార్గం ద్వారా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు సురక్షితంగా ప్రయాణాలు సాగించవచ్చు.

ఆవేదన ఇన్నేళ్లయినా.. రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో పరిహారం అందడం లేదు. దీనిపై రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. సర్వే పూర్తయింది. భూ యజమానుల ఖాతాలకు నేరుగా నగదు వేసే ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా భూముల్లో చెట్లు, బోర్లు కట్టడాలు వంటివి ఉంటే.. వాటి విలువను కూడా అంచనా వేసి నివేదికలు తయారు చేసి పంపినట్లు తెలిపారు.

లోయర్ ఉప్పుటేరు కాలువ కట్ట ఆక్రమణ

నిర్మించిన కాంక్రీటు పిల్లర్లు

కందుకూరు, న్యూస్‌టుడే: గుడ్లూరులో ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు హద్దే లేకుండా పోతోంది. ఇటీవల విద్యుత్తు ఉప కేంద్రం పక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రైవేటు లేఅవుట్‌కు దారి ఏర్పాటు చేసుకున్న వారే.. ఇప్పుడు లోయర్ ఉప్పుటేరు సప్లయ్ ఛానల్ కట్టకు ఎసరు పెట్టారు. లేఅవుట్‌కు రక్షణ చర్యల్లో భాగంగా కాలువ కట్టపై కాంక్రీట్ స్తంభాలు ఏర్పాటు చేస్తుండగా.. వీరి చర్యల కారణంగా 20 అడుగుల మేర ఉన్న కాలువ కట్ట.. ఒక చోట పది అడుగులకు కుంచించుకుపోయింది. భవిష్యత్తులో ఆధునికీకరణ సమయంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి.. సదరు స్తంభాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై జలవనరులశాఖ జేఈ సీతారామయ్య మాట్లాడుతూ.. ఆక్రమణను గుర్తించి ఒక స్తంభం తొలగించాం. పరిశీలించి.. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. సర్వే చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

దేవరకొండ ఆగడాలు మళ్లీ వెలుగులోకి

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీధర్

గంజాయి కేసులో అరెస్టు చేసిన పోలీసులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలో పలు వ్యవస్థీకృత నేరాలు.. మోసాలకు చిరునామాగా పేరున్న దేవరకొండ సుధీర్ ఆగడాలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. దాంతో కావలి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అతడిని గంజాయి కేసులో పోలీసులు అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం డీఎస్పీ పి.శ్రీధర్ ఆ వివరాలు వెల్లడించారు. 'విశ్వసనీయ సమాచారం మేరకు.. పట్టణంలోని సుధీర్ ఇంటిపై దాడులు చేయగా.. 25 కిలోల గంజాయి దొరికింది. ఆంధ్ర- ఒడిశా సరిహద్దుల్లో కిలో రూ. అయిదు వేల చొప్పున కొనుగోలు చేసి.. దాన్ని తీసుకొచ్చి.. స్థానికంగా రూ. 25వేలకు విక్రయిస్తున్నాడు. నిందితుడిపై తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ చాలా మందిని మోసం చేసిన కేసులు ఉన్నాయి. కొన్నాళ్లుగా గంజాయి వ్యాపారం చేస్తున్నాడు. సుధీర్ ఇంట్లో సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌లు, వెండి వస్తువులు, బంగారు రంగులో ఉన్న నకిలీ ఆభరణాలు, ట్యాబ్, నాలుగు ఫోన్లు, రూ. 20వేల నగదు స్వాధీనం చేసుకున్నాం.' అని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసిన కావలి రెండో పట్టణ సీఐ గిరిబాబు, ఒకటో పట్టణ ఎస్సై సుమన్, పలువురు సిబ్బందిని ఆయన అభినందించారు. కాగా.. దేవరకొండ సుధీర్‌పై గతంలోనే రౌడీషీట్ ఉంది.

గూడ్స్‌లో సాంకేతిక లోపం.. నిలిచిన రైళ్లు

ఉలవపాడు, న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి విజయవాడకు వెళ్తున్న గూడ్సు రైలు సాంకేతిక లోపంతో ఉలవపాడు- సింగరాయకొండ మధ్య డౌన్‌లైన్‌లో నిలిచింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే పలు రైళ్లు బుధవారం ఉదయం 7.30 గంటల సమయంలో నిలిచిపోయాయి. వర్షం కూడా కురుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. గూడూరు నుంచి విజయవాడ వెళ్లే ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌తోపాటు మరో రెండు గూడ్స్ రైళ్లను నిలిపివేశారు. సుమారు గంటన్నర తర్వాత ఉలవపాడు దగ్గర ఉన్న రైలు ఇంజిన్ల సాయంతో గూడ్సును సింగరాయకొండ స్టేషనుకు తరలించడంతో మిగిలినవి పరుగులు తీశాయి.

ఉలవపాడులో నిలిచిన ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

ఇటు ఉరుస్తోంది.. అటు పెచ్చులూడుతోంది

వర్షం వస్తే చాలు కొండాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఉరుస్తోంది. సిబ్బంది తడుస్తూ విధులు నిర్వహించాల్సి వస్తుంది. గదుల మరమ్మతులకు రూ.5 లక్షలతో అంచనాలు రూపొందించినా ఇంతవరకు అడుగు ముందుకు సాగలేదు. దీంతో దస్త్రాలు తడవకుండా ఉండేందుకు పట్టాలు కప్పి పనిచేయాల్సి వస్తోంది. ఎంపీడీవో ఆదినారాయణ మాట్లాడుతూ పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు.

● నర్రవాడ సచివాలయాన్ని పాత పంచాయతీ కార్యాలయంలోనే నిర్వహిస్తున్నారు. భవనంలో తరచూ పెచ్చులూడిపడుతుండడంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కొండాపురం, దుత్తలూరు

ఆ రొచ్చులోనే కడిగేది.. నడిచేది

కలిగిరి ఉన్నత పాఠశాలలోని చేతిపంపు చుట్టూ నీరు నిలబడిపోతోంది. నిత్యం విద్యార్థులు ఇక్కడ మధ్యాహ్న భోజన సమయంలో చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకునేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. పంపు చుట్టూ ప్లాట్‌ఫాం లేనందున వ్యర్థనీరు అక్కడే నిల్వ చేరి, దుర్గంధం వెదజల్లుతోంది. అలానే విద్యార్థులు తిరుగుతూ, ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

త్రుటిలో తప్పిన ప్రమాదం

కంటైనర్ లారీ అదుపుతప్పి గోడపై వాలిన ఘటన కొండూరుసత్రం వద్ద జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. నెల్లూరు వైపు వెళుతున్న కంటైనర్ లారీ పక్కన నిలిపే క్రమంలో అదుపుతప్పి గోడపై వాలింది. అదే సమయంలో జాతీయ రహదారిపై పడితే ప్రమాదం సంభవించేది. ఎన్‌హెచ్ సిబ్బంది పక్కకు లాగేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. – న్యూస్‌టుడే, మనుబోలు

ఎన్టీఆర్ నగర్‌లో వంతెన మంజూరు చేయండి

సంతోష్‌కుమార్‌యాదవ్‌తో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు (నగరపాలకసంస్థ), బుచ్చి: నగర పరిధిలోని జాతీయ రహదారిపై ఎన్టీఆర్ నగర్ వద్ద వంతెన ఏర్పాటు చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. దీనిపై బుధవారం దిల్లీలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను కలిసి చర్చించారు. బుచ్చిరెడ్డిపాలెంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు లోడ్ బేరింగ్ పేపర్‌బ్లాక్‌లు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు.

కాకాణి ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి: సోమిరెడ్డి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: రూ.60 కోట్ల విలువైన భూములను పాఠశాలలు, ఆసుపత్రులు, కాలనీలకు ఇచ్చిన చరిత్ర మా కుటుంబానిది. దళితుల భూములు, విశ్రాంత ఉద్యోగుల స్థలాలు కబ్జాలు చేసిన ఘనత కాకాణి కుటుంబానిదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనపై చేస్తున్న ఆరోపణలు, దూషణలు తదితర అంశాలపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోలీసులను కోరారు. ఈమేరకు బుధవారం నెల్లూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి కుటుంబానికి శివాలయం మాన్యంలో కమిటీ అంగీకారంతో సిమెంటు రోడ్డు వేస్తే.. రూ.కోటి తీసుకుని గుడి భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారని కాకాణి ఆరోపించారని మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో జరిగిన అక్రమాలపై కేసులు నమోదైతే ఆయనతో పాటు మరో అయిదుగురు మరా జైలుకెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు.

నెల్లూరు గ్రామీణ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రతిభకు పట్టం..

ఈ నెల 7న ఎన్‌ఎంఎంఎస్ పోటీ పరీక్ష

సూచనలు పాటిస్తే సులభం..!

డివిజన్ల వారీగా కేంద్రాల వివరాలు..

న్యూస్‌టుడే, సంగం

జాతీయ ప్రతిభ ఉపకారవేతనం (ఎన్‌ఎంఎంఎస్) పోటీ పరీక్ష ఈ నెల ఏడో తేదీన జరగనుంది. జిల్లా వ్యాప్తంగా 3,663 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులు హాజరు కానున్నారు. నెల్లూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరులోని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో మొత్తం 18 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూడు గంటల పాటు జరుగుతుంది.

సకాలంలో వెళితేనే..

పది గంటల లోపు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లి హాల్‌టికెట్‌ను ప్రధాన ద్వారం వద్ద చూపితే అధికారులు ముందుగానే లోపలికి అనుమతిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు అక్కడే ఉండాలి. హాల్‌టికెట్ సంఖ్య, పేరు, మాధ్యమం తదితర వివరాలు ఓఎంఆర్ షీట్‌పై సక్రమంగా నమోదైందా లేదా పరిశీలించాలి. నలుపు, నీలం రంగు పెన్నులను మాత్రమే వలయాలను నింపేందుకు ఉపయోగించాలి.

సంగం: నమూనా పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఇలా చేయండి.. ఓఎంఆర్‌పై అనుబంధ విషయాలు, సంకేతాలు, మత చిహ్నాలు నమోదు చేసిన మాల్‌ప్రాక్టీస్‌గా పరిగణిస్తారు. చరవాణులు, డిజిటల్ గడియారాలు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, విడిగా కాగితాలు తీసుకెళ్లడం నిషిద్ధం. పరీక్ష సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని పరీక్ష నిర్వాహకులు జానకిరాం తెలిపారు.

హాల్‌టికెట్‌పై దారి చూపే క్యూఆర్ కోడ్.. విద్యార్థులకు ఇచ్చే హాల్‌టికెట్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం చిరునామా తెలుసుకునే వీలుండడం విశేషం. అందులో ముద్రించిన విద్యార్థి ఫొటో సక్రమంగా లేకుంటే తాజాగా తీసుకున్న పాస్‌పోర్టు సైజ్ ఫొటోపై సంబంధిత పాఠశాల హెచ్‌ఎం వద్ద నుంచి ధ్రువీకరించి తీసుకెళితే అనుమతిస్తారు.

నెల్లూరు: ఆర్ఎస్ఆర్ ఉన్నత పాఠశాల (స్టోన్‌హౌస్ పేట), ఎంఎస్ఎం ఉన్నత పాఠశాల (ఏసీ నగర్), ప్రభుత్వ మోడల్ ఉన్నత పాఠశాల, ఈఎస్ఆర్ ఉన్నత పాఠశాల (మూలాపేట), జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల (దర్గామిట్ట), జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల (దర్గామిట్ట)

కావలి: జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, పురపాలక ఉన్నత పాఠశాల (పాతూరు), విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల, విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల

ఆత్మకూరు: జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల గురుకుల పాఠశాల, సెయింట్ మేరీస్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల

కందుకూరు: జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల (ఓవీరోడ్డు), టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

పునర్విభజనపై అభ్యంతరాలకు 30 రోజులు గడువు: మంత్రి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజనపై అభ్యంతరాలు తెలిపేందుకు 30 రోజుల గడువును ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. బుధవారం నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని విషయాలను చర్చించిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తుది నిర్ణయం ప్రకటించారని వెల్లడించారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళతామన్నారు. ఈనెల 4న అన్ని నియోజకవర్గాల్లో డీడీఓ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం, 5న మెగా పేరెంట్స్ కార్యక్రమాలు పండగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో లక్ష్యంగా పార్టీని బూత్‌స్థాయిలో బలోపేతం చేసే దిశగా ఇప్పటినుంచే దృష్టి పెట్టినట్లు చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్, నాయకులు బొల్లినేని గిరినాయుడు, కేశవచౌదరి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సకాలంలో రక్త పరీక్షలు : డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుజాత

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు అవసరమైన రక్తపరీక్షలను సకాలంలో నిర్వహించి కచ్చితమైన ఫలితాలు అందజేయాలని డీఎంహెచ్‌వో వి.సుజాత ఆదేశించారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ల్యాబ్ టెక్నీషియన్లతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వేలో సేకరించిన రక్తపూతలను పరీక్షించి ఫలితాలను డీఎంవో కార్యాలయానికి నిర్ణీత సమయంలో పంపాలన్నారు. క్షయ అనుమానితులను గుర్తించి చికిత్స అందేలా చూడాలన్నారు. సమావేశంలో డీఎల్‌ఏటీవో ఖాదర్‌వలి, జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయం

నెల్లూరు (కలెక్టరేట్): ప్రతి మహిళ తన భవిష్యత్తుపై కలలు కని సాకారం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు. బుధవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో పది మోడల్ మండలాల్లోని వారికి విజన్ బిల్డింగ్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సామాజికంగా అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని విజయం సాధించాలని సూచించారు.

‘నాకు ఏ పాపం తెలియదు నన్ను వదిలేయండి సార్’

వృద్ధురాలిపై పోలీసుల అమానుషం

కావలి, న్యూస్‌టుడే: ‘నాకు ఏ పాపం తెలియదు సార్, నన్ను వదిలేయండి’ అంటూ ఓ వృద్ధ మహిళ ఏకరవు పెట్టిన వైనమిది. పోలీసులు అమానుషంగా ప్రవర్తించారంటూ బాధితురాలు, కుటుంబసభ్యులు వాపోయారు. వారు తెలిపిన వివరాల మేరకు.. కావలి మండలం కోటడవికి చెందిన గోళ్ల బుజ్జమ్మ తన భర్తతో కలిసి కుమార్తె ఉండే రాజుపాలెం గ్రామానికి వెళ్లేందుకు కావలి బస్టాండ్‌కు వచ్చారు. ఈ క్రమంలో ఓ పోలీసు కానిస్టేబుల్ ఆమె దగ్గరకు వచ్చి బంగారం దొంగతనం జరిగింది. విచారణ నిమిత్తం స్టేషన్‌కు రావాలంటూ తీసుకుని పోయారు. విచారణ పేరుతో ఆమెను కొట్టారు. ఎందుకు కొడుతున్నారు సార్ అంటూ ఆమె అడగగా.. ఏడుకొండలు అనే యువకుడికి మాయమాటలు చెప్పి వేశ్యగృహం వద్దకు తీసుకువెళ్లి రూ.అయిదువేలు తీసుకున్నావంటూ ఆరోపిస్తూ దాడిచేశారు. నాకు ఏ పాపం తెలియదు సార్ నేను ఆమెను కాను అంటూ వేడుకున్నారు. కాగా గాయాలు కావడంతో సదరు మహిళను కావలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతూ ఆమె కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయమై డీఎస్పీ పి.శ్రీధర్ స్పందిస్తూ దీనిపై విచారణ జరుపుతున్నట్లు వివరించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు	
గ్రాముధర:	రూ. 12,286
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 98,288
వెండి గ్రాము :	రూ. 188.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు	
బ్రాయిలర్	139
లేయర్	130
బ్రాయిలర్స్	250
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	274
లేయర్ మాంసం	221

కౌశల్ ప్రతిభాన్వేషణ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు (విద్య),న్యూస్‌టుడే : ఇటీవల ఆన్‌లైన్‌లో జరిగిన జిల్లా స్థాయి కౌశల్ ప్రతిభాన్వేషణ పోటీల్లో జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 12మంది విద్యార్థులు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని కౌశల్ జిల్లా కోఆర్డినేటర్ కె.భక్తవత్సలబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన వివరించారు.

తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక

నెల్లూరు (విద్య): తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంటుగా జిల్లాకు చెందిన ఎం.రమేష్ ఎన్నికయ్యారు. ఎన్‌వీవీ ప్రసాద్ రాష్ట్ర ట్రెజరర్‌గా ఎంపికయ్యారు. ఈవిషయమై తెలుగునాడు విద్యుత్తు కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశం బుధవారం విజయవాడలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. వీరిని జిల్లాలోని విద్యుత్తు శాఖ ఉద్యోగులు, సంఘం నాయకులు అభినందించారు.

హౌసింగ్ పీడీ బదిలీ

నెల్లూరు(కలెక్టరేట్) : గృహ నిర్మాణ సంస్థ జిల్లా పీడీ టి.వేణుగోపాల్‌ను బదిలీ చేస్తూ మేనేజింగ్ డైరెక్టర్ పి.అరుణ్‌బాబు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే బాధ్యతల నుంచి రిలీవై విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలన్నారు. ఇన్‌ఛార్జి పీడీగా మరో అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు.

ఆక్వాసాగులో వినూత్న పద్ధతులు పాటించండి

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: ఆక్వాసాగులో వినూత్న పద్ధతులు పాటిస్తే లాభదాయకంగా ఉంటుందని మత్స్యశాఖ జేడీ శాంతి అన్నారు. వరిగొండ రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జేడీ మాట్లాడుతూ రొయ్యలు, చేపలు మిశ్రమ పెంపకం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు, విత్తన ఎంపిక తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారిణి శిరీషారాణి, మధురిమ తదితరులు పాల్గొన్నారు.

వరిగొండలో రైతులతో మాట్లాడుతున్న మత్స్యశాఖ జేడీ శాంతి

కార్గో హ్యాండ్లింగ్‌లో అదాని కృష్ణపట్నం పోర్టు రికార్డు

ముత్తుకూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో యాంత్రిక బెర్త్‌లో ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 1,32,800 మెట్రిక్ టన్నులు దిగుమతి చేసినట్లు సీఈవో జగదీశ్ పటేల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 1,31,966 మెట్రిక్ టన్నులు నిర్వహించగా... నేడు అంతకన్నా ఎక్కువ చేయడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా.. ఈ ఏడాది నవంబరు నెలలో అత్యధికంగా 0.43 ఎంఎంటీల ఎరువులను దిగుమతి చేశామన్నారు.

దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

జొన్నవాడలో కృతికా దీపోత్సవం

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: జొన్నవాడలోని మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయంలో మార్గశిర మాసం కృతికా నక్షత్రం సందర్భంగా కృతికా దీపోత్సవం నిర్వహించారు. బుధవారం రాత్రి ఆలయ అర్చకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వెలిగించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

హుండీ కానుకల లెక్కింపు.. జొన్నవాడ ఆలయంలో బుధవారం హుండీ కానుకలు లెక్కించారు. ఆగస్టు నుంచి డిసెంబరు 2 వరకు 95 రోజులకు రూ. 48,89,218తో పాటు 123 యూఎస్, 15 కెనడా డాలర్లు, 71 గ్రాముల 500 మిల్లీ గ్రాముల బంగారం, అన్నప్రసాద హుండీ ద్వారా రూ. 3,14,050 లభించిందని ఈవో శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

మెగా పీటీఎం నిర్వహణకు రూ.51,43,500

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎం (తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం) నిర్వహణకు రూ. 51,43,500 నిధులు విడుదలైనట్లు సమగ్ర శిక్షా అభియాన్ ఏపీసీ వెంకటసుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 2,608 పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేస్తున్నామని, అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గుంతలు పూడ్చాలని నిరసన

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చి పురపాలక పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ర.భ రోడ్డు దారుణంగా ఉందని ఎస్‌డీపీఐ నియోజకవర్గ అధ్యక్షులు మహబూబ్‌బాషా తెలిపారు. బుచ్చి పురపాలక రోడ్డు దుస్థితిపై బుధవారం నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి వేయడం లేదని, ప్రభుత్వం స్పందించి రోడ్లు బాగుచేయించాలన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517501.
ఫోన్: 7901626759, 9901574353

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

కారు వివరములు	రిజర్వు ధర
TOYOTA INNOVA CRYSTA 2.4 G 8 SEATER BS IV (WHITE BOARD) BEARING REGISTRATION NO. AP 26 BR 4779, CHASIS: MBJJB8EM6015070301016 ENGINE NO: 2GDA045978	రూ. 8,97,000/- ధరావత్తు: రూ.89,700/-

సం/- అధీకృత అధికారి
తేదీ: 02.12.2025

తుపాను నేపథ్యంలో తీరంలో నిలిచిన బోట్లు

జిల్లాలో తీర ప్రాంతం : 110 కి.మీ	మొత్తం జనాభా: 1.35 లక్షలు
మండలాలు: 9	మత్స్యకారులు: 13,512
మత్స్యకార గ్రామాలు: 98	నమోదైన బోట్లు: 3016

వరుస విపత్తులు..

ప్రత్యామ్నాయంలో కడలిపుత్రులు

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

పర్యావరణ మార్పులు... వరుస ప్రకృతి విపత్తులు... వేట నిషేధ కాలం వంటి సమస్యలతో ఏడాదిలో నాలుగైదు నెలలు కూడా సముద్రంలో వేట జరగక కడలి పుత్రులకు అవస్థలు తప్పడం లేదు. మత్స్య సంపద ఎక్కువగా దొరికే అవకాశమున్న అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో తుపానులు, అల్పపీడన పరిస్థితుల కారణంగా వారి జీవనం కష్టంగా మారుతోంది.. సముద్రాన్ని నమ్ముకొనే జీవిస్తున్న వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఒకటి.. రెండే.. ఈ ఏడాది మూడు!

గతంలో ఏడాదికి ఒకటి రెండు అల్పపీడన పరిస్థితులు మాత్రమే ఉండేవి. ఈ ఏడాది మూడో సారి తుపాను ప్రభావంతో వర్షాలతో జనజీవనం స్తంభించింది. గత నెలలో మొంథాతో ఇబ్బందులు పడ్డ మత్స్యకారులకు తాజాగా దిత్వా తుపానుతో అవస్థలు పడుతున్నారు. తీరంలో 90 శాతం మంది చేపల వేట ద్వారానే జీవనోపాధి పొందుతున్నారు. వేకువజామునే సముద్రంలోకి చేపల వేటకు వెళ్లి తెచ్చిన మత్స్య సంపదను మహిళలు సమీప ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయించేవారు. ఇలా కుటుంబ సభ్యులు వేటపైనే ఆధారపడి జీవిస్తున్నారు. తరచూ ప్రకృతి వైపరీత్యాలతో వేటకు సరిగా వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.

మత్స్య సంపద తగ్గడంతో..

సముద్రంలో మత్స్య సంపద తగ్గుతుండడంతో మత్స్యకారులు ప్రత్యామ్నాయ ఉపాధి వైపు మొగ్గు చూపుతున్నారు. పెద్ద, హైస్పీడ్ బోట్లు వచ్చాక ఇతర ప్రాంతాల వారు ఇక్కడ వేట సాగిస్తున్నారు. వాటి వలల్లో గుడ్డు, చేప పిల్లలు కూడా చిక్కుతుండడంతో మత్స్య సంపద తగ్గిపోతోంది. తీరంలో కొద్ది దూరంలో వెళితే సమృద్ధిగా దొరికేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఇంజిన్ లేని మరబోటుకు ఇద్దరు వెళ్లొస్తే వారికి రోజు కూలీ గిట్టుబాటు కావడం లేదు. పరిశ్రమల ఏర్పాటుతో సముద్ర కాలుష్యంతో గణనీయంగా తగ్గుతోంది. ప్రభుత్వం వేట విరామ సమయంలో సాయం అందిస్తుందని, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మత్స్యశాఖ ఏడీ చాంద్‌బాషా మాట్లాడుతూ మత్స్యకారుల ఉపాధి అవకాశాలను ప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE
JOBS

HOUSE FOR SALE
నెల్లూరు ముత్తుకూరు రోడ్డు ... 8801313137, 9491922631

PLOT FOR SALE
ప్రముఖ పుణ్యక్షేత్రం ... 9346948665

LEASE/ RENT
నెల్లూరు ... 95157 96172

DRIVERS
ప్రముఖ ... 8309556900, 8309683533

... 79815 40612
... 9858598555
... 8977639662, 8977639663

80080 01790
B&W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

వాహనాల దొంగ అరెస్టు

నెల్లూరు (నేర విభాగం): పార్కింగ్ చేసిన వాహనాలను దొంగిలించే ఘరానా దొంగను చిన్నబజారు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.5.20 లక్షల విలువైన 12 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలను చిన్నబజారు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు బుధవారం తన స్టేషన్‌లో వెల్లడించారు. మనుబోలు మండలం కాగితాలపురం గ్రామానికి చెందిన మీర్జా జుల్ఫికర్ అలీ అక్టోబరు 22న తన ఆటోను ఓ హోటల్ ముందు పార్కింగ్ చేసి టిఫిన్ తినేందుకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి తన ఆటో కనిపించలేదు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చిన్నబజారు ఎస్సై అబ్దుల్ రజాక్ దర్యాప్తు చేశారు. సాంకేతికత ఆధారంగా నెల్లూరు గ్రామీణ మండలం యలమవారిదిన్నెకు చెందిన పనికి కల్యాణ్ కుమార్ నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారించగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో 12 వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించాడు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాటిలో రెండు ఆటోలు, పది ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని చోరీ సొత్తును రికవరీ చేసిన ఎస్సై, సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై అబ్దుల్ రజాక్, క్రైమ్‌పార్టీ హెడ్‌కానిస్టేబుల్ జె.సురేష్ బాబు, కానిస్టేబుళ్లు శ్యాం ప్రసాద్, ఎం.సుబ్బారావు, సీహెచ్ కె.వర్ధన్, రియాజుద్దీన్, దేవా నాయుడు, దయాశంకర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి కోసం గాలింపు

ఉదయగిరి, న్యూస్‌టుడే: గండిపాళెం జలాశయంలో ప్రమాదవశాత్తు జారిపడి గల్లంతైన ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం గోరఖ్‌పూర్ జిల్లా సగన్వ గ్రామానికి చెందిన సౌరభ్‌కుమార్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్సై ఆల శ్రీను అగ్నిమాపక సిబ్బంది, మత్స్యకారుల సహకారంతో బుధవారం జలాశయంలో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఆచూకీ లభ్యం కాలేదు.

ఆగి ఉన్న పాల ట్యాంకరును ఢీకొట్టిన లారీ

డ్రైవరు మృతి

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఆగి ఉన్న పాల ట్యాంకరును వెనుకగా వస్తున్న ధాన్యం లారీ ఢీకొనడంతో ట్యాంకరు డ్రైవరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జాతీయ రహదారిపై కనుపర్తిపాడు వద్ద బుధవారం చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. ఒంగోలు నుంచి చిత్తూరు వెళుతున్న పాల ట్యాంకరు కనుపర్తిపాడు వద్ద జాతీయ రహదారిపై ఆగింది. టైర్లు, బ్యాటరీని డ్రైవరు సాంబశివరావు (64) కిందకు దిగి చూస్తుండగా.. నరసరావుపేట నుంచి సూళ్లూరుపేట వెళుతున్న ధాన్యం లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో సాంబశివరావు అక్కడికక్కడే మృతి చెందారు. సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

లారీని తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

రైలు ప్రయాణంలో తమిళనాడువాసి మృతి

కావలి, న్యూస్‌టుడే: రైలులో ప్రయాణం చేస్తుండగా.. గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం కావలి వద్ద చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై వెంకట్రావ్ వివరాల మేరకు.. మధురైకు చెందిన అరసన్(43).. దిల్లీ నుంచి మధురైకు సంపర్క్‌క్రాంతి రైలులో బయల్దేరారు. బుధవారం కావలి వద్దకు రైలు వచ్చిన సందర్భంలో గుండెపోటుకు గురయ్యారు. తోటి ప్రయాణికుల సాయంతో రైల్వే సిబ్బంది ఆయనను కావలి స్టేషన్‌లో దించారు. అనంతరం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా మృతుడు తమిళనాడులో రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సచివాలయ ఉద్యోగి, భార్య అదృశ్యం

దగదర్తి, న్యూస్‌టుడే: పింఛను నగదు పంపిణీ చేసేందుకు బయల్దేరిన సచివాలయ ఉద్యోగి తన భార్యతో సహా అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు, అధికారుల కథనం మేరకు వివరాలు ఇలా.. సంగం మండలం మర్రిపాడుకు చెందిన శ్రీనివాసులు.. దగదర్తి మండలంలోని చెన్నూరు సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీన చెన్నూరులో 75 మంది పింఛనుదారులకు రూ.3.22 లక్షల నగదు పంచేందుకు గత నెల29న శనివారం అధికారులు ఆయనకు ఆ మొత్తాన్ని ఇచ్చారు. కాగా ఒకటో తేదీన భార్యను బుచ్చిరెడ్డిపాలెంలోని పుట్టింట్లో వదిలి ఆ తర్వాత చెన్నూరు వెళ్తానని తల్లిదండ్రులతో చెప్పారు. కానీ వారు రెండు గ్రామాలకు వెళ్లలేదు. చరవాణి పనిచేయడం లేదు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులతో చర్చించి పింఛను పంపిణీ చేయించారు. మరోవైపు దంపతుల ఆచూకీ కోసం అధికారులు, వారి తల్లిదండ్రులు విచారణ చేసినా తెలియలేదు. చివరకు బుధవారం దగదర్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

దుత్తలూరు, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి అప్పుల పాలై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం దుత్తలూరులో జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. సీతారామపురం మండలం రంగనాయుడుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వల్లెపు ప్రతాప్ (25) కొన్ని నెలలు క్రితం ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడ్డారు. ఈక్రమంలో రూ. 15లక్షల వరకు పోగొట్టుకున్నారు. అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి చేస్తుండడంతో కడపలో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం దుత్తలూరులో టిఫిన్ దుకాణం నడుపుతున్న తన అన్న సుబ్బారావు ఇంటికి వెళ్లారు. జరిగిన విషయం ఆయనకు తెలపగా.. ఎలాగోలా అప్పులు తీరుద్దామని ఇక్కడే ఉండి ఏదో ఒక పనిచేసుకోమని సుబ్బారావు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఇంతలోనే బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయాన్నే నిద్ర లేచిన సుబ్బారావు తమ్ముడిని చూసి నిర్ఘాంతపోయారు. చుట్టుపక్కల వారికి తెలిపి మృతదేహాన్ని కిందకు దింపి సొంత గ్రామానికి తీసుకువెళ్లారు. సమాచారం అందుకున్న ఎస్సై ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

కావలి
• కావలి • ఉదయగిరి • కందుకూరు

వైభవంగా హనుమత్ వ్రతం

కందుకూరు పట్టణం, గుడ్లూరు, కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీదేవి భూదేవి సహిత జనార్దన స్వామి ఆలయంలో హనుమద్ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మాలధారులు ఒంటె వాహనంపై సువర్చల ఆంజనేయస్వామిని కనులపండువుగా ఊరేగించారు. గుడ్లూరులోని స్థానిక వేణుగోపాల స్వామిఆలయంలో దీక్షాధారులు ఆంజనేయస్వామి వ్రతం నిర్వహించారు. ఉదయగిరి: ఉదయగిరి పట్టణంలోని అన్నపూర్ణనగర్‌లో అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని మాలధారులు వైభవంగా నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు.

నిర్మాణాలను నిలిపివేయాలంటూ డిమాండ్

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట గ్రామంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా, అనుమతుల్లేకుండా చేపడుతున్న చర్చి నిర్మాణాన్ని నిలుపుదల చేసి స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గ్రామానికి చెందిన ఎస్సీ నాయకుడు పల్నాటి చెన్నయ్య డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం సబ్‌కలెక్టర్ హిమవంశీకి వినతిపత్రం ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కలవళ్ల గ్రామంలోని రక్షిత మంచినీటి పథకానికి చెందిన వాల్వ్ లీకు కారణంగా ఆదిఆంధ్రకాలనీ వాసులకు తాగునీరు సక్రమంగా అందడం లేదు. – ఆదినారాయణ,
సమాధానం: మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.–వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

? కలిగిరిలోని లాడ్జి వీధిలో ట్రాఫిక్ సమస్య ఇబ్బందికరంగా ఉంది. రోడ్డుపైనే ఆటోలు, లారీలు నిలుపుతున్నారు. రాకపోకలు సాగించడం కష్టంగా ఉంది. – మాల్యాద్రి
✓ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. ఉమాశంకర్, ఎస్సై –న్యూస్‌టుడే, కలిగిరి

ప్రసంగించారు.. విజేతలుగా నిలిచారు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

● కందుకూరు పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో ఎ.తేజస్వి, టి.వేదవెంకటశ్రీ, ఎం.వైష్ణవి విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల హెచ్‌ఎం ద్వారకారాణి, ఉపాధ్యాయినులు మంగతాయారు, పద్మావతి, అనంతలక్ష్మి బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయినులు

బహుమతులిస్తున్న శ్రీ సంస్కృతి పాఠశాల ఉపాధ్యాయులు

● కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెంలో ఉన్న శ్రీ సంస్కృతి పాఠశాలలో నిర్వహించిన పోటీలో జి.లక్ష్మీకీర్తన, ఇ.హాసిని, కె.గౌతమ్‌రెడ్డి విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ కె.హరి, వైస్‌ప్రిన్సిపల్ శోభారాణి, అకడమిక్ డీన్ లక్ష్మీశకుంతల బహుమతులు అందజేశారు.

కాలువలు అధ్వానం.. ఎప్పటికో మోక్షం ?

న్యూస్‌టుడే, లింగసముద్రం

చివరి ఆయకట్టు వరకు సక్రమంగా నీరు అందాలంటే కాలువలు ముఖ్యం. అవికాస్త మరమ్మతులకు గురయితే రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రాళ్లపాడు జలాశయం కుడి, ఎడమ కాలువలకు సంబంధించిన లైనింగ్ గోడలు దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

● ఎడమ కాలువ పొడవు మూడు కి.మీ ఉండగా.. అధికారికంగా 1500 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం పది క్యూసెక్కుల నీటిని కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీని పరిధిలో లింగసముద్రం మండలంలో పత్తి సాగుచేస్తున్నారు. కాలువను అభివృద్ధి చేస్తామని పాలకులు హామీలు ఇచ్చి పుష్కర కాలం అవుతున్నా ఆచరణకు నోచుకోలేదు. చివరి ఆయకట్టుకు అరకొరగా నీరు అందుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు దెబ్బతిన్న లైనింగ్ గోడలను బాగుచేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

● ప్రస్తుతం రాళ్లపాడు జలాశయం 20 అడుగుల నీటి మట్టంతో నిండుకుండలా ఉంది. దీని కుడికాలువ 20 కిలోమీటర్ల పొడవునా.. కొండాపురం, లింగసముద్రం, గుడ్లూరు మండలాల గుండా వెళ్తుండగా.. 13,500 ఎకరాల ఆయకట్టు అధికారికంగా, మరికొంత అనాధికారికంగా సాగవుతోంది. అరవై ఏళ్ల క్రితం దీనిని నిర్మించగా.. రాళ్లపాడు, ఇసుకపాలెం, అన్నేబోయినపల్లి, పూరేటిపల్లి గ్రామాల్లో కాలువ లైనింగ్ గోడలు.. ఎక్కువగా దెబ్బతిన్నాయి. 2012లో ఒకసారి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. నాణ్యతాలోపం కారణంగా అనతి కాలంలోనే పరిస్థితి యథాస్థితికి వచ్చింది. వెంకంపేట, జంగాలపల్లిలో బ్రాంచి కాలువలు సైతం దెబ్బతిన్నాయి. జలాశయం నుంచి 15 క్యూసెక్కుల నీరు ఈ కాలువ ద్వారా విడుదల అవుతుండగా.. దీని పరిధిలో సాగవుతున్నా.. వరి, పత్తి పంటలకు సక్రమంగా నీరందని పరిస్థితి ఉంది.

రాళ్లపాడు వద్ద కోతకు గురైన కుడి కాలువ

మరమ్మతులకు గురైన షట్టర్లు

ప్రధాన కాలువల నుంచి బ్రాంచి కాలువలకు నీటిని విడుదల చేసేందుకు ఏర్పాటు చేసిన తూము షట్టరు ఇసుకపాలెం, అన్నేబోయినపల్లి, అంగిరేకులపాడు వద్ద మరమ్మతులకు గురయ్యాయి. దీంతో నీటి ప్రవాహంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి.

ప్రతిపాదనలు పంపాం

కాలువల లైనింగ్ గోడలు మరమ్మతుల విషయమై ప్రభుత్వానికి అంచనాలు పంపాం. నిధులు మంజురుకాగానే బాగు చేయిస్తాం.
– శేషయ్య, డీఈ, రాళ్లపాడు ప్రాజెక్టు

ఘనంగా గంధ మహోత్సవం

ఉదయగిరి: హైదరాబాద్‌కు చెందిన హజరత్ ఖాజా అబుల్ ఫైజ్‌షా మహమ్మద్ ఖాలిది వజూది షంషీ వారి గంధ మహోత్సవం బుధవారం ఉదయగిరిలో ఘనంగా జరిగింది. గంధాన్ని భక్తులకు పంచారు. ఆస్థాన అధ్యక్షుడు అహమ్మద్‌బాషా, నిర్వాహకులు అహమ్మద్, ఉస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు విజయవంతం చేయండి

వింజమూరు: ఏపీఎన్జీవో సంఘం వింజమూరు తాలూకా పరిధిలో జరిగే ఎన్నికలను విజయవంతం చేయాలని కావలి తాలూకా అధ్యక్షులు, ఎన్నికల అధికారి శివ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లు ఎన్నికల నిర్వహణ శుక్రవారం జరుగుతుందన్నారు.

ఉలవపాడు ఎస్సైగా సుబ్బారావు

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడు ఎస్సైగా పనిచేస్తున్న అంకమ్మ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బుధవారం నూతన ఎస్సైగా సుబ్బారావు బాధ్యతలు చేపట్టారు. ఈయన తిరుపతి ట్రాఫిక్ నుంచి ఉలవపాడుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సమస్యలు లేకుండా శాంతియుతంగా బాధ్యతలు నిర్వహిస్తామన్నారు.

కందుకూరు డివిజన్‌కు పూర్వవైభవం: ఎమ్మెల్యే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా కందుకూరును నెల్లూరులో కలపడం వల్ల నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరిగి ప్రకాశంలో కలపనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు డివిజన్‌కు పూర్వ వైభవం వస్తుందన్నారు. కందుకూరును ప్రకాశంలో కలపడాన్ని హర్షిస్తూ బుధవారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో పీఎం మోదీ, సీఎం చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, జేఏసీ సభ్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, మహిళలు

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

కావలి, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భాజపా రాష్ట్ర నాయకుడు, తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు, బీ చంద్రప్ప అన్నారు. బుధవారం ఆయన కావలిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆయనను సత్కరించారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలకుడిగా ఖ్యాతి గడిస్తున్నారన్నారు. టెలికం అడ్వయిజరీ సభ్యులు బ్రహ్మానందం, నాయకులు కంచర్ల మురళీకృష్ణనాయుడు, పరసు వెంకటేశ్వర్లు, పాతపాటి వెంకటరమణారెడ్డి, మందా కిరణ్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ధ్యేయం

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

జలదంకి, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబు ధ్యేయమని శాసన సభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. జలదంకి ఆర్.ఎస్.కేలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం డబ్బులు పడకపోతే వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. రైతుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు సీతామహాలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు. **బిట్రగుంట:** జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ దేవసేన ఆధ్వర్యంలో బోగోలు మండలం చెంచులక్ష్మీపురంలోని వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ సంస్థల వర్క్‌షాపు జరిగింది. 'రైతన్నా..! మీకు కోసం' లక్ష్యాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని వీక్షించారు. ఏవో శైలజ, మండల తెదేపా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. **దుత్తలూరు:** దుత్తలూరు-2 సచివాలయంలో రైతులకు సుస్థిర వ్యవసాయం, సమగ్ర వ్యవసాయంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంజీఆర్ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ గోపీకృష్ణ, వ్యవసాయాధికారి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు. **ఉదయగిరి:** పంటల సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వనరుల కేంద్రం, మండల వ్యవసాయాధికారులు రామ్మోహన్, విజయభాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని శకునాలపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. **కలిగిరి:** మండల వ్యవసాయాధికారి షేక్ జహీర్ ఆధ్వర్యంలో రైతుల అవగాహన కల్పించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చినుకుపడితే చాలు.. రోడ్డు ఛిద్రం

పట్టణంలోని కోవూరురోడ్డు దివ్యాంగుల పాఠశాల, అగపే చర్చి పక్కన వీధి బురదమయంగా ఉంది. కొద్దిపాటి వర్షం పడినా రోడ్డు ఛిద్రమై రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు, కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం,

సంపద సృష్టి.. పునాదులకే పరిమితం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలను స్వచ్ఛత దిశగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద సంపద సృష్టి కేంద్రానికి నిధులను కేటాయించారు. అయ్యవారిపల్లెలోని కేంద్రానికి సుమారు రూ.8 లక్షలు మంజూరు అయ్యాయి. గుత్తేదారుడు పునాదులు వేసి పిల్లర్లు నిర్మించి వదిలేశారు. వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

అధ్వాన దారి.. అవస్థలే మరి

లింగసముద్రంలోని కల్యాణ మండపం నుంచి అయ్యప్ప ఆలయం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు అధ్వానంగా మారింది. రెండు రోజుల నుంచి కురుస్తున్న చిరు జల్లులకు గుంతల్లో వర్షపు నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, లింగసముద్రం

ఎయిడ్స్ బాధితులకు సాయం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ నివారణపై బుధవారం కడనూతలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ముంగమూరుతోటల వద్ద ఉన్న ఆదరణ కేంద్రంలో.. తాళ్లపాలెంలోని రూరల్ హెల్త్ సెంటర్‌లో ఉన్న బాధితులకు సరకులు, పండ్లు, మిఠాయిలు పంచారు.

నేవీ 'డే' శుభాకాంక్షలు
1971 యుద్ధంలో పాకిస్తాన్‌పై చారిత్రక విజయాన్ని సాధించిన ఆపరేషన్ ట్రైడెంట్‌ను గుర్తు చేసుకుంటూ మన నౌకాదళ పరాక్రమాన్ని చాటిన ఆ వీరులకు శ్రద్ధాంజలి.
ఇండియన్ నేవీ 'డే' శుభాకాంక్షలు.
INDIAN NAVY DAY
కలిగిరి మండల ప్రజలు

కనికరంలేని మెట్టినింట.. కనలేనమ్మా

ఎన్నో ఆశలతో మెట్టినింట అడుగు పెట్టింది
కన్నవారు లేకపోయినా
అన్నీ తానేనని నమ్మి భర్త వెంట సాగింది
కన్నబిడ్డల కోసం కలలు కనింది
అనుకున్నవన్నీ జరగవు కాదా అనుకుంటూ..
వేధింపులు భరిస్తూ వచ్చింది
తల్లిని కాబోతున్నానన్న తీపి కబురు
కొత్త ఊపిరి పోయగా..
పెద్దమ్మకు చెప్పాలని ఆశ పడింది
కానీ తిరిగి వేధింపులు మొదలయ్యాయి.
కనికరించని మెట్టింట కనలేనమ్మా అంటూ
మృత్యువుకు ఆహ్వానం పలికింది.

దుత్తలూరు, న్యూస్‌టుడే: ఈ హృదయవిదారక సంఘటన దుత్తలూరు మండలంలో బుధవారం జరిగింది. మృతుని పెద్దమ్మ గౌసియా, పోలీసుల వివరాల మేరకు.. ఉదయగిరి పట్టణానికి చెందిన కుబ్రా(18)కు తల్లి దండ్రులు లేరు. పెద్దమ్మ గౌసియా అన్నీ తానై పెంచింది. మండలంలోని నందిపాడుకు చెందిన షేక్ మహమ్మద్ రఫీతో నాలుగు నెలల క్రితం వివాహం జరిపించింది. వివాహం జరిగినప్పటి నుంచి పుట్టింటికి పంపించకుండా భర్త, అత్తలు తీవ్రంగా వేధించసాగారు. ఇటీవల ఆసుపత్రికి వెళ్లడంతో గర్భం దాల్చినట్లు వైద్యులు తెలిపారు. పుట్టింటికి వెళ్లి రావాలని మరోసారి కుబ్రా కోరినా వారు ససేమిరా అన్నారు. దీంతో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అత్త రసూల్‌బీ వచ్చి చూసి కేకలు వేయగా చుట్టుపక్కల వారు వచ్చారు. సమాచారం అందుకున్న ఉదయగిరి సీఐ వెంకట్రావ్, దుత్తలూరు తహసీల్దార్ నాగరాజు, ఎస్సై ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరించారు. మృతురాలి పెద్దమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవిత కేంద్రాలతో బంగారు భవిష్యత్తు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు భవిత కేంద్రాలతో బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఎంఈవో ఎం.నాగకుమారశర్మ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ప్రేమతో అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ ఏడాది 59 మందికి వివిధరకాల అలవెన్స్‌లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి సోమవారం ఉచితంగా నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఈఆర్పీ ఉదయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. **కావలి:** పట్టణంలోని మెప్మా కార్యాలయంలో వేడుకను ఘనంగా నిర్వహించారు. కమిషనర్ జీ శ్రావణ్‌కుమార్, మేనేజర్ ఫణిభూషణ్,మెప్మా సీఎంఎం భారతి, తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు పాల్గొన్నారు. **సీతారామపురం, ఉదయగిరి:** ఉదయగిరిలోని భవిత కేంద్రంలో ఎంఈవో-1 వెంకటేశ్వర్లు, సీతారామపురం బెస్తకాలనీ పాఠశాలలో ఎంఈవోలు మస్తాన్‌వలి, ప్రవీణలు.. ఆటల పోటీల్లో ప్రతిభచాటిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. **గుడ్లూరు:** స్థానిక భవిత కేంద్రంలో చిన్నారులకు పలువురు దుస్తులు, దుప్పట్లు, మిఠాయిలు అందజేశారు. ఎంఈవో హరేరామ్, గోవర్ధన్ పాల్గొన్నారు. యశ్వంత సాయితేజ ట్రస్టు బాధ్యులు అజయ్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు అమరామాల్యాద్రి, హెచ్‌ఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

కావలిలో దివ్యాంగులకు కానుకలు అందజేస్తున్న కమిషనర్

విద్యార్థికి దుస్తులు అందజేస్తున్న అజయ్‌కుమార్.. విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో వెంకటేశ్వర్లు

మృతికి సంతాపం

గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరు మండలంలో శంకరయ్య డాక్టరుగా పరిచితమైన గుడ్లూరు శంకరరావు(84) బుధవారం మృతి చెందారు. కవిత్రయంలో ఒకరైన ఎర్రాప్రగడ వంశంలో పదకొండోతరానికి చెందినవారు కాగా మండల సత్యసాయిబాబా సేవా సంస్థ కన్వీనర్‌గా వ్యవహరిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు. ఆయన మృతి చెందడంతో పలువురు నాయకులు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.

పోలీసుల అదుపులో నిందితుడు

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని పుల్లాయపల్లి ఎస్సీ కాలనీకి సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిన మరదలిపై గొడ్డలితో దాడి చేసి పరారీలో ఉన్న బొబ్బా ఆదినారాయణను బుధవారం ఎస్సై ఇంద్రసేనారెడ్డి అదుపులోకి తీసుకున్నారు. గతనెల 29వ తేదీన అటవీ ప్రాంతానికి కట్టెల కోసం వెళ్లిన వరుసకు వదినైన లక్ష్మీనరసమ్మ, సొంత మరదలైన కవితలపై ఆదినారాయణ గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయాలు చేసి పరారైన సంఘటన విధితమే. అప్పటి నుంచి అతని కోసం ఎస్సై సిబ్బందితో కలిసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం కాలనీ సమీపంలో గాలింపు చేస్తుండగా అతడ్ని పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బస్సులకు సామర్థ్య పరీక్షలు తప్పనిసరి

మాట్లాడుతున్న వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకరన్

దుత్తలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులను తీసుకుని వెళ్లే పాఠశాల బస్సులు పూర్తిస్థాయిలో సామర్థ్యం కలిగి ఉండాలని కావలి సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకరన్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన దుత్తలూరులోని స్థానిక విశ్వతేజ పాఠశాలలో బుధవారం బస్సులను తనిఖీ చేయడంతో పాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలల బస్సులు ప్రమాదాలకు గురైనపుడు ఏవిధంగా ఏ ద్వారాల నుంచి తప్పించుకోవాలో వివరించారు. బస్సు డ్రైవర్లు రహదారి నియమనిబంధనలను తప్పక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు సామాజిక స్పృహ అవసరం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి చదువుతోపాటు క్రమశిక్షణ, సామాజిక స్పృహ అవసరమని పామూరు మానవత సంస్థ అధ్యక్షుడు వెండిదండి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని విరువూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు బుధవారం నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజం పట్ల సేవా భావం తదితర విషయాలపై తరగతులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గత ఏడాది పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, మెమెంటో, ప్రశంసా పత్రాలను అందచేశారు. సంస్థ పూర్వ అధ్యక్షులు పోలక తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

నాణ్యత లేని తినుబండరాలతో ఇబ్బందులే

వరికుంటపాడు: చిన్నారులు నాణ్యత లేని తినుబండరాలతో అనారోగ్యం పాలవుతున్నారని కన్జ్యూమర్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చల్లగాలి వెంకట మోహన్ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. జంకు ఫుడ్ తినకూడదన్నారు ప్రతి వస్తువుపై తయారీ, ముగింపు తేదీలను తప్పనిసరిగా చూసుకోవాలన్నారు. హెచ్‌ఎం సుమతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులున్నా.. అభివృద్ధి సున్నా

న్యూస్‌టుడే, అల్లూరు

అల్లూరు నగర పంచాయతీ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఆశ పడిన ప్రజలకు నిరాశ ఎదురువుతోంది. 15వ ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో ఉన్నా పనులు ఏమి జరగకపోవటమే దీనికి కారణం. కొంత మంది నాయకుల తీరుతో నగర పంచాయతీకి రావాల్సిన పన్ను బకాయిలు ఆశించిన స్థాయిలో వసూలు కావటం లేదు. దుకాణాలు, చేపల గుంతలు వేలం పాటలు నిర్వహించడంలేదు. దీంతో అభివృద్ధి కుంటుపడిపోతోంది.

పూర్తిగా మందగమనం

నగర పంచాయతీగా 2020-21లో రూపాంతరం చెందింది. 15వ ఆర్థిక సంఘం నిధులు వరుసగా మూడు సంవత్సరాలు వచ్చాయి. సుమారు రూ.5.81 కోట్లు వచ్చాయి. వివిధ పనుల నిమిత్తం రూ.2.34 కోట్లు వ్యయం అయ్యాయని అధికారులు లెక్కలు చెబుతున్నారు. మిగిలిన నగదును ఖర్చు చేయలేదు. అల్లూరు నగర పంచాయతీలో పనులు చేస్తే బిల్లులు రావని, ముందుకు వచ్చే గుత్తేదారులను కొంతమంది నాయకులు భయపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికలు జరపకపోవటంతో 2023 నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిపివేశారు. ఈ నిధులు మంజూరు ఎలా ఉన్నా, నిల్వ ఉన్న నిధులకు పనులు జరిపేందుకు టెండర్లు జరపలేదు. దీంతో అల్లూరు నగర పంచాయతీలో అభివృద్ధి పూర్తిగా మందగించింది.

ఉద్దీపగుంట కొత్తకాలనీలో రోడ్డు దుస్థితి

సౌకర్యాలు లేక..

● నగర పంచాయతీ కేంద్రంలో కనీస సౌకర్యాలు లేకుండా పోయాయి. ప్రయాణికులు బస్సుల కోసం ఉండేందుకు కనీసం షెల్టరు లేకుండా పోయింది. దాతలు ఇచ్చిన షెల్టర్ మాత్రం ఉంది. గతంలో ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేసిన షెల్టర్‌లు దుకాణాలుగా మారిపోయాయి.

● ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీల్లో కనీసం తాగునీటి సౌకర్యం లేదు. ఇతర మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. పన్నుల బకాయిల రూ. లక్షల్లో ఉన్నాయి. వసూలు కోసం వచ్చిన సిబ్బందిని కొంత మంది వ్యక్తులు భయపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు అల్లూరు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

● ఈ విషయంపై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావును వివరణ కోరగా టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు.

డా॥ శ్రీమతి కె.శర్మిష్ఠరెడ్డి గారు
MBBS, M.S (OBG)
FMF-1
Certified in Fetal Medican
డా॥ శ్రీ బొడ్డు సురేష్ గారు
D.Ortho, Dip, SICOT
ఎముకలు, నరములు వైద్య నిపుణులు
సంకల్ప హాస్పిటల్, కందుకూరు.
వైద్యరంగంలో ఎందరికో వైద్యసేవలు అందిస్తున్న మా శ్రేయోభిలాషులు
డా॥ శ్రీ బొడ్డు సురేష్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ...
వారు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...
మరియు
డా॥ బొడ్డు సురేష్ - డా॥ కె.శర్మిష్ఠరెడ్డి గార్లకు
Happy Wedding Anniversary Greeting wishes..
సంకల్ప హాస్పిటల్ సిబ్బంది
కోటారెడ్డినగర్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎదురుగా, కందుకూరు. సెల్ : 96407 69777

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

చెరువుల సంరక్షణకు చర్యలు: ఎస్ఈ

నెల్లూరు (పద్మావతి సెంటర్), కోవూరు, ముత్తుకూరు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో చెరువులు ఎక్కడా దెబ్బతినకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశనాయక్ తెలిపారు. జిల్లాలో 1008 చెరువులు ఉండగా ఈ వర్షాలకు 500 పూర్తిగా నిండాయని వివరించారు. 400 చోట్ల 80 శాతం వరకు నీరు చేరిందన్నారు. మిగిలిన వాటిలో కూడా 60 శాతం వరకు వచ్చిందన్నారు. మంగళవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నెల్లూరు రూరల్ మండలంలోని అన్నమొగ్గపాలెం చెరువు కట్ట తెగిపోయిందని తెలిపారు. దీని మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ● కోవూరు, పడుగుపాడు, ఇనమడుగు, నార్తురాజుపాళెం, ముత్తుకూరు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు ఛిద్రమయ్యాయని, ఉన్నతాధికారులకు నివేదించామని స్థానిక అధికారులు తెలిపారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

సంగం, న్యూస్‌టుడే: సంగం బస్టాండు కూడలి సమీపంలో దువ్వూరు కాలువ ఆక్రమించేసి రోడ్డుగా మార్చినా జలవనరుల శాఖ చర్యలు తీసుకోలేదంటూ తెదేపా నాయకులు శ్రీనివాసాచారి సంబంధిత శాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. వెంటనే కాలువను పునరుద్ధరించాలని, రైతుల ఇబ్బందులు తొలగించాలని అందులో పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: పొదలకూరు రూరల్ పరిధిలోని బ్రిలియంట్‌కాలనీ వద్ద రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – వెంకటేష్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. – శ్రీనివాసులు, ర.భ ఏఈ

? మర్రిపాడు మండలం ఏపిలగుంటలో రూ.లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. వినియోగంలోకి తీసుకురావాలి. – రమేష్

✓ పరిశీలించి వినియోగంలోకి తీసుకొస్తాం. – కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

? సంగం మండలం తలుపూరుపాడులో భావనరుషి ఆలయ పరిసరాలు వర్షంతో బురదమయంగా మారింది. – స్థానికుడు

✓ పరిశీలించి గ్రావెల్‌తో మెరక పనులు చేయించేందుకు ప్రతిపాదిస్తాం –షాలెట్, ఎంపీడీవో

? పొదలకూరు చెరువు వరవ కాలువకు ఇటీవల కొంత దూరం పూడిక తీసి అక్కడే పడేశారు. శ్రీనివాసగర్ మీదుగా వస్తున్న కాలువ చెత్త అడ్డుపడడంతో కాలనీలోకి వర్షపు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ బిల్లులు రాకపోవడంతో గుత్తేదారుడు నిలిపేశారు. పూర్తయ్యేలా చూస్తాం. – అనిల్‌కుమార్, ఇరిగేషన్ ఏ.ఈ

? ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెంలో ప్రధాన వీదుల్లో చెత్త కుప్పలు, పేడ దిబ్బలు అధికంగా ఉన్నాయి. – రమేశ్

✓ తొలగిస్తాం. –నాగేంద్రబాబు, ఎంపీడీవో

? ఇందుకూరుపేట మండలం డేవిస్‌పేటలో సైడు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దోమలతో సతమతమవుతున్నాం.– రామయ్య

✓ సిబ్బందికి చెప్పి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. – నాగేంద్రబాబు, ఎంపీడీవో

? అనంతసాగరం మండలం గోవిందంపల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. – నరసింహారెడ్డి, గ్రామస్థుడు

✓ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. –ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం చెన్నపల్లిపాలెం వద్ద పాఠశాల సమీపంలో వ్యర్థాలు పడేస్తున్నారు. – సుధాకర్

✓ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరులో రెండేళ్ల క్రితం చెరువు కట్ట వద్ద తెగ్గొట్టారు. మరమ్మతులు చేయలేదు. –రమణయ్య

✓ మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం. – అలీ, నీటిపారుదల శాఖ ఏఈ

? బుచ్చిలోని భగత్‌సింగ్ నగర్‌లో పారిశుద్ధ్య సమస్యలున్నాయి. – రమణ, బుచ్చి

✓ పరిష్కరిస్తాం. – బాలకృష్ణ, కమిషనర్

? కొడవలూరు దళితవాడలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. పంచాయతీ, సచివాలయ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదు. – రాజ, కొడవలూరు

✓పరిష్కరిస్తాం. –వెంకటసుబ్బారావు,ఎంపీడీవో

బాధితుడిని గట్టుకు తీసుకువస్తున్న స్థానికులు

సకాలంలో స్పందించి.. ఆసుపత్రికి తరలించి

సంగం : సంగం బస్టాండు కూడలి సమీపంలోని దువ్వూరు కాలువ ప్రధాన కాలువ వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడ్డారు. గాయాలై స్పృహ కోల్పోయారు. గమనించిన సంగం వాసులు వెంటనే ఆయన్ను గట్టు మీదకు చేర్చి 108 వాహనంలో బుచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తెలుగుగంగ బ్రాంచి కాలువకు గండి

కలిచేడు సమీపంలో బ్రాంచి కాలువ ఇలా..

సైదాపురం, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని కలిచేడు సమీపంలో తెలుగుగంగ బ్రాంచి కాలువకు గండి పడింది. కలిచేడు చెరువుకు వరదనీటిని తెచ్చే వరదనీరు తెలుగుగంగ కాలువలోకి ప్రవహించడంతో గండిపడినట్లు స్థానికులు తెలిపారు. పలు గ్రామాల్లో వర్షంతో అంతర్గతరోడ్లు చిత్తడిగా మారాయి.

నీరు.. ఊరు ఏకమై.. జలదిగ్బంధం

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వెంకటాచలం మండలాన్ని అతలాకుతలం చేశాయి. మంగళవారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి సమీప చెరువుల్లో నుంచి వెంకటాచలం, పవన్‌కాలనీ వద్ద జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంకటాచలం జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో భారీగా నీరు చేరడంతో రాకపోకలు నిలిచి పోయాయి. ● చవటపాళెం వద్ద ఎన్సీఈఆర్టీ భవన నిర్మాణం వద్ద యంత్రాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. ● వీఎస్‌యూలోని వసతిగృహాలను వీసీ అల్లం శ్రీనివాసరావు సందర్శించి... విద్యార్థినులతో మాట్లాడారు. ● ముత్తుకూరు మండలంలో అదాని ఫౌండేషన్, ఎస్ఈఐఎల్ సంస్థలు వరద బాధితులకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ● మనుబోలు మండలం వెంకన్నపాలెం సమీపంలో నీటమునిగిన వరి పొలాలను తెదేపా సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ● పొదలకూరు శివాలయం సమీపంలో చెరువు కట్ట కింద నివాసం ఉంటున్న గిరిజనులను కలిసి అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ● సంగం మండలం అన్నారెడ్డిపాళెం అనుబంధ గ్రామమైన పల్లిపాళెంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో వర్షపునీటి నిల్వ ప్రమాదకరంగా ఉంది. ● కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం చంద్రశేఖరపురంలోని ఇళ్లలోకి నీరు చేరింది.. విడవలూరులోని పశువైద్యశాల ఆవరణలో నీరు చేరడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు.

● నావూరు పెద్దవాగు పొంగి ప్రవహించడంతో నావూరు, చెన్నారెడ్డిపల్లి, బోగసముద్రం గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఆల్తుర్తి-నావూరు గ్రామాల మధ్య ఉన్న వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. సూరాయపాళెం, విరువూరు, తాటిపర్తి, ఆల్తుర్తి, తోడేరు తదితర గ్రామాల్లో వేసిన నారుమళ్లు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. తహసీల్దారు కార్యాలయ ఆవరణలో వర్షపునీరు నిలిచింది.

పొదలకూరులో గిరిజనులను రక్షించిన అగ్నిమాపక సిబ్బంది... వెంకటాచలంలో గిరిజనులకు భోజనం అందజేస్తున్న సోమిరెడ్డి

● మనుబోలులో కండలేరు వాగు, కొమ్మలపూడి వద్ద పొట్టేళ్ల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో రోడ్లపై వరదనీరు చేరి ఆయా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బద్దెవోలు, వెంకన్నపాలెం, కాగితాలపూరు, గురివిందపూడి, కొమ్మలపూడి తదితర గ్రామాల్లోని పొలాలు నీటమునిగాయి.

● వెంకటాచలం, అనికేపల్లి పంచాయతీ కాశీనగరంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నీట మునిగిన ఇళ్లు, నారుమడులను పరిశీలించారు. వెంకటాచలంలో గిరిజనులకు భోజన ప్యాకెట్లు అందజేసి మాట్లాడారు.

పవన్‌కాలనీ వద్ద జాతీయ రహదారి జలమయం..

వెంకటాచలం జగనన్న కాలనీ దుస్థితి..

వెంకటాచలం మండలం శ్రీరామపురం దళితకాలనీ వద్ద ఇలా..

కొమ్మలపూడి వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న పొట్టేళ్ల వాగు

కంటేపల్లి అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ జలమయం... పోతిరెడ్డిపాలెం : చంద్రశేఖరపురం గిరిజన కాలనీలో చేరిన నీరు.. అన్నారెడ్డిపాళెం : పల్లిపాళెంలో ప్రాథమిక పాఠశాల వద్ద ఇలా..

దివ్యాంగులను ఆదరించండి

విడవలూరు జడ్పీ హైస్కూల్‌లో దివ్యాంగులతో ఉపాధ్యాయులు

విడవలూరు, మర్రిపాడు,అనంతసాగరం, ఆత్మకూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులను చులకనగా చూడకుండా ఆదరించాలని విడవలూరు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం రమేశ్ అన్నారు. విడవలూరులోని భవిత కేంద్రంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు బుధవారం అందజేశారు. స్పెషల్ ఎడ్యుకేటర్ షేక్.జాని, పీడీ ఉదయ్‌భాస్కర్, ఐఈఆర్పీ ఎస్‌కె. అహ్మద్‌బాష, తల్లిదండ్రులు పాల్గొన్నారు. దివ్యాంగ చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించినప్పుడే వారిలోని మానసిక, శారీరక పరివర్తన కనపిస్తుందని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో తిరుపతయ్య, ఎంఈవో-2 ధనలక్ష్మి, రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు. ● అనంతసాగరం, ఆత్మకూరులోని భవిత కేంద్రాల్లో ఏర్పాటు కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను పాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలంటూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం వారు నిరసన చేపట్టారు.

సాగులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రైతులు ఆర్థిక అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పీడీ శారద అన్నారు. బుధవారం ఆత్మకూరు మార్కెట్ కమిటి ఆవరణలో రైతన్నా-మీకోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకొని పంటల సాగులో అధిక ఆదాయం పొందేలా ఆత్మ కృషి చేస్తుందన్నారు.

మాట్లాడుతున్న ఆత్మ పీడీ శారద

దమ్ము చక్రాలతో రోడ్లు గుల్ల

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గత వైకాపా పాలనలో పట్టించుకోకపోవడంతో ప్రజలు నరకయాతన పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొన్ని చోట్ల రోడ్లు వేశారు. ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో వెళుతుండడంతో అధ్వానంగా మారుతున్నాయి. విడవలూరులో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నిత్యం వాటి రాకపోకలతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

కల్వర్టు.. కూలేందుకు సిద్ధం

బుచ్చిలోని చంద్రారెడ్డి వైద్యశాల సమీపంలో జొన్నవాడ రోడ్డులో ఉన్న కోవూరు కాలువపై ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టు కూలితే ఈ మార్గంలో వివిధ గ్రామాల ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభిస్తాయి. నీటి పారుదల శాఖ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. నిధులు మంజూరైతే పనులు చేపడతామన్నారు.– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

వానొస్తే తడవాల్సిందే..!

నార్తురాజుపాళెం కూడలిలో ఒక వైపు మాత్రమే బస్సు షెల్టర్ ఉంది. మిగిలిన రెండు వైపులా లేకపోవడంతో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే వీరి బాధలు వర్ణణాతీతం. పక్కనున్న దుకాణాల వద్దకు వెళుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నిర్మించిన ఆక్రమణలు తొలగించి బస్సుషెల్టర్లు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కొడవలూరు

సిమెంటు రోడ్డు వేయించండయ్యా..

బుచ్చి మండలం రేబాల గ్రామం నెహ్రూనగర్ చివరి వీధుల్లో సిమెంట్ రోడ్డు లేకపోవడంతో వర్షమొస్తే స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా పాలనలో ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

వంతెన వద్ద గుంతలమయం

ముత్తుకూరు మండలం తాళ్లపూడి-మామిడిపూడి గ్రామాల మధ్య నిర్మించిన వంతెనపై ఏర్పడిన గుంతల వద్ద రాకపోకల సమయంలో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇరుకు వంతెన కావడంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినపుడు వేగాన్ని నియంత్రించుకోలేక అదుపు తప్పి గాయపడుతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

జూద స్థావరంపై దాడులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని నేలటూరుపాళెంలో జరుగుతున్న జూదస్థావరంపై బుధవారం కృష్ణపట్నం పోలీసులు దాడులు చేశారు. 13 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రూ.50,453 నగదు, రెండు కార్లు, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మర్రిపాడు, న్యూస్‌టుడే : మండలంలోని కృష్ణాపురం సమీపంలో మంగళవారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డారు. కడప నుంచి పామూరు వైపు వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రుడిని హైవే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు.

యువతిపై దాడి

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు ఆటో స్టాండ్ వద్ద బుధవారం రాత్రి ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. జోరేపల్లికి చెందిన బాలవేమయ్య సైదాదుపల్లికి చెందిన తిరుపతమ్మ మధ్య గొడవ జరిగింది. మహిళపై దాడి చేశారన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వెంకటరాజేశ్ పేర్కొన్నారు.

జలాశయానికి 13,464 క్యూసెక్కుల వరద

అనంతసాగరం : సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 13,464 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 70.514 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 326.460 అడుగుల మేర నీటి మట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 271 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

విడవలూరు, సంగం, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని విడవలూరు ఈస్టన్ ఛానల్ డీసీ ఛైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి అన్నారు. విడవలూరులోని వెలుగు కార్యాలయంలో 'రైతన్నా మీకోసం' కార్యశాల బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో గ్రామ స్థాయి నుంచి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి పంపాలని కోరారన్నారు. ● రైతులు సంప్రదాయ సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలపైనా దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి శశిధర్ సూచించారు. దువ్వూరులో జరిగిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ మార్కెట్ గిరాకీకి అనుగుణంగా సాగు జరిగితే ప్రయోజనం లభిస్తుందని, పలు పంటల గురించి వివరించారు. ● పొదలకూరు మండలం డేగపూడిలో ఏడీఏ శివనాయక్ మాట్లాడుతూ రైతులు సుస్థిర మరియు సమగ్ర వ్యవసాయ ప్రణాళికలపై రైతు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విడవలూరులో కరపత్రాలు చూపుతున్న రైతులు, అధికారులు

ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడి

ఇందుకూరుపేట, విడవలూరు, న్యూస్‌టుడే : డెల్టా ప్రాంత ప్రజలు ప్రత్యామ్నాయ పంటలతో అధిక దిగుబడులు సాధించవచ్చని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పంట మార్పిడితో ఇతర పంటలు సాగు చేస్తే అధిక దిగుబడితో లాభాలు పొందవచ్చన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ప్రజలను ఆదుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి గంజాయి రహిత జిల్లాగా చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు వీరేంద్ర నాయుడు, రవీందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. ● గంజాయి నియంత్రణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. కోవూరు తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న తన నివాసంలో 'గంజాయి వద్దు బ్రో' గోడపత్రికలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ● ఎన్డీఏ ప్రభుత్వంలో మత్స్యకారులకు లబ్ధి కలుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరులోని తన నివాసంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో ఊటుకూరు, పల్లిపాలెంలోని పది మంది మత్స్యకారులకు 40 శాతం రాయితీతో మంజూరైన బోట్ల ఇంజిన్లు అందించారు.

మహిళా రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

ఆంజనేయస్వామి కల్యాణ మహోత్సవం

సంగం, న్యూస్‌టుడే: సంగం మండల కేంద్రంలో ఆంజనేయస్వామి, సువర్చలా దేవి కళ్యాణమహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. అభయాంజనేయస్వామి వారి ఆలయంలో హనుమత్ వ్రతం సందర్భంగా స్వామి వారి మూలమూర్తికి సకల ద్రవ్యాలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. తిలకించిన భక్తులు స్వామి వార్లకు కానుకలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నప్రసాదవితరణ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

సంగంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు

శిథిలావస్థలో బస్సుషెల్టర్లు..!

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: అనుమసముద్రంపేట మండలంలోని గ్రామాల్లో బస్సు షెల్టర్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. అనుమసముద్రం, చిన్నబ్బీపురం, చందలూరుపాడు, పెద్దబ్బీపురం గ్రామాల వద్ద ఉన్న బస్సుషెల్టర్లలో ప్రయాణికులు వేచి ఉండాలంటే భయపడుతున్నారు. చందలూరుపాడు రోడ్డు వద్ద నిర్మించిన బస్సుషెల్టర్ శిథిలావస్థకు చేరింది. స్లాబ్ మొత్తం ఉరుస్తోంది. దీంతో కూలుతుందోనని ప్రయాణికులు నిలవడం లేదు. అనుమసముద్రం వినాయక సెంటర్ వద్ద ఉన్న బస్ షెల్టర్ పిచ్చోళ్లకు నిలయంగా మారి నిరుపయోగంగా ఉంది. పెద్దబ్బీపురం రోడ్డు వద్ద నిర్మించిన బస్సుషెల్టర్ గోడలు బీటలు వారాయి. దాంతో ప్రజలు భయపడి బయటే నిల్చొంటున్నారు. హసనాపురం కూడలిలో పాతికేళ్ల క్రితం నిర్మించింది అధ్వానంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చే ఏఎస్‌పేట దర్గా వద్ద బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు రోడ్లపైనే గంటల తరబడి నిల్చొంటున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించినవి తొలగించి కొత్తవి నిర్మించాలని కోరుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బి ఏఈ అమానుల్లా మాట్లాడుతూ శిథిలమైన వాటిని తొలగించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

చందలూరుపాడులో పెచ్చులూడడంతో ఇలా..

మహనీయుల బాటలో నడుద్దాం

విడవలూరు, న్యూస్‌టుడే: మహనీయుల బాటలో నడుద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. విడవలూరు మండలం వావిళ్లలోని జడ్పీ హైస్కూల్‌లో భారత తొలి రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ జన్మదినం సందర్భంగా హెచ్‌ఎం చెంచురామయ్య, ఉపాధ్యాయులు ఆయన చిత్ర పటానికి పూలామాల వేసి బుధవారం నివాళులర్పించారు. అనంతరం హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.

వావిళ్లలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విడవలూరు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం పార్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో నెల్లూరుకు చెందిన ప్రైవేట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ సుజాత, ఎన్ఎస్ఎస్ పీవో ఈశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. ముత్తుకూరు, తోటపల్లిగూడూరు, పొదలకూరులోని పలు పాఠశాలల వద్ద విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.

అధ్వాన దారిలో అవస్థల ప్రయాణం

మర్రిపాడు నుంచి ఏపిలగుంటకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిలిచి, బురదమయంగా మారడంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంవత్సరం క్రితం రోడ్డుకు మరమ్మతులు చేట్టినా నాసిరకం పనులతో రోడ్డు మళ్లీ అధ్వానస్థితికి చేరింది. అధికారులు స్పందించి రోడ్డు బాగుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

బహిరంగ వేలం

డిసెంబర్ నెల తేది : 04-12-2025

Vehicle No.	Description	Year
AP26CE7550	XCENT 2ND GEN 1.1 U2 CRDI S MT 5 SEATER DIESEL	2016
AP26TD8897	AL U TRUCK 2518 IL FBT-T	2017

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, దర్గా షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వాణి

వియాని హోమ్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని వియాని హోమ్‌లో బుధవారం విద్యార్థులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా క్యార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి వికలాంగులకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు తినుబండారాలు, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆ హోమ్ సిస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిస్తే ఆరోగ్యం

నెల్లూరు (విద్య) : విద్యార్థులు స్వచ్ఛత పాటించి ఆరోగ్యంగా ఉండాలని కేంద్రీయ విద్యాలయం స్కూల్ ప్రిన్సిపల్ కేవీస్ శంకరయ్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో డీకే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు కన్యాకుమారి, కేంద్రీయ విద్యాలయం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీదను కలిసిన సీఈవో

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: తెదేపా నాయకుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రను జడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.శ్రీధర్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసంలో కలిసి పలు అంశాలు ఆయనకు వివరించారు. ఈనెల 13న జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఉపన్యాసంలో మెరిసి.. పోటీల్లో గెలిచి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సనాతబుస్సుం, నాగస్వరూప్, రూపనీహారిక విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, ఉపాధ్యాయులు టి.లక్ష్మీనారాయణ, సుమన్ బహుమతులు అందజేశారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

యుద్ధప్రాతిపదికన చర్యలు

అయ్యప్పగుడి వద్ద నీటిని పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ): నగరంలో నిలిచిన వర్షపు నీటిని యుద్ధప్రాతిపదికన బయటకు పంపేందుకు చర్యలు చేపట్టాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. బుధవారం వర్షపునీరు చేరిన ప్రాంతాలను ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. అయ్యప్పగుడి సమీపంలో నీటిని తొలగించే పనులు చేపట్టారు. 30వ డివిజన్ రామకోటయ్యనగర్‌లో ప్రవాహానికి అడ్డంగా ఉన్న కాలువలో పూడికతీతను పర్యవేక్షించారు. రోడ్లపై వర్షపునీరు నిలబడకుండా అధికారులు, సచివాలయాల కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోవాలి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నగరంలోని రంగనాయకులపేటలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఎంఈవో తిరుపాలు మాట్లాడుతూ వీరికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందని, వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు సంధ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నెల్లూరు (విద్య): దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన వెట్టి రామకృష్ణను బుధవారం నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో దళిత సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు వాదనాల వెంకటరమణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎటు చూసినా నీరే!

నగరాన్ని కుదిపేసిన కుంభవృష్టి

తిరుమలనగర్ వద్ద ప్రమాదకరంగా రాకపోకలు

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన కుండపోత వర్షానికి నగరం జలమయమైంది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ఎక్కడ తలదాచుకోవాలో.. ఎలా జీవనం సాగించాలో తెలియక ప్రజలు అల్లాడిపోతున్నారు. వర్షపు నీటిలో మునిగిన కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏటా నగరవాసులు వర్షాలతో ఇబ్బందులు పడుతున్నా నగరపాలకసంస్థ పాలకులు నిర్లక్ష్యాన్ని వీడడం లేదు. చంద్రబాబునగర్, వైఎస్సార్‌నగర్, పోలీసు, తల్పగిరి, రెవెన్యూ కాలనీల్లో ఇళ్లు నీటమునిగాయి. రాకపోకలకు సాగించేందుకు కూడా వీల్లేకుండా రోడ్లపై నీరు చేరింది.

రెవెన్యూ కాలనీ వైపు తెగిన ఉడుముల వాగు కట్ట

బుజబుజనెల్లూరులో జాతీయ రహదారికి వెళ్లే రోడ్డుపై నిలిచిన నీరు

రాకపోకలు బంద్

మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టారు. రెవెన్యూ కాలనీ లోపలి వైపు ఉడుముల వాగు కట్ట తెగిపోవడంతో నీరంతా ఇళ్లను ముంచెత్తింది. పొదలకూరు రోడ్డు నుంచి చంద్రబాబునగర్‌కు వెళ్లే రోడ్డులో తిరుమలనగర్ వద్ద రోడ్డుపై ప్రవహించడంతో స్థానిక యువత దగ్గరుండి వాహనాల రాకపోకలను నియంత్రించారు.

మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీరు

అయ్యప్పగుడి నుంచి చంద్రబాబునగర్‌కు వెళ్లే రోడ్డు చెరువును తలపించడంతో ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. నిత్యం పనుల కోసం నగరంలోకి వచ్చే వారు ఇళ్లకే పరిమితమయ్యారు. రాత్రి నుంచే విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సాంకేతిక లోపాలతో విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. చీకట్లో కాలనీల వాసులు అల్లాడిపోయారు.

నీటితో నిండిన నగరం..

జలమయమైన కేవీకే ప్రాంగణం

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఫత్తేఖాన్‌పేట రైతుబజారు ఎదురుగా జీఎన్‌టీ రోడ్డుపై పశువులు గుంపులుగా చేరుతున్నాయి. ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. – భాస్కర్‌రెడ్డి, స్థానికుడు

సమాధానం: పశువులను గోశాలకు తరలించేందుకు చర్యలు చేపడతాం.
– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? మన్సూర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. వర్షాలకు మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. దుర్వాసన భరించలేకున్నాం. – అస్మా, స్థానికురాలు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

నెల్లూరు(కలెక్టరేట్): గంజాయి, మత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగాలకు వ్యతిరేకంగా నగరంలోని ఆర్డీటీ కాలనీలో ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రజానాట్య మండలి కళాకారుడు, సీపీఎం కార్యకర్త కె.పెంచలయ్యను అరాచక శక్తులు హత్య చేశాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం పెంచలయ్య కుటుంబసభ్యులతో కలిసి కలెక్టర్ హిమాన్షుశుక్లాను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెంచలయ్యపై ఆధారపడి భార్య, ఇద్దరుకుమారులు ఉన్నారన్నారు. వారికి ప్రభుత్వం ద్వారా సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, పెంచలయ్య భార్య దుర్గ, పిల్లలు పాల్గొన్నారు.

స్వర్ణాల.. నిండు కుండలా..

భారీ వర్షాలతో నగరంలోని స్వర్ణాల చెరువు నిండుకుండలా మారింది. దీంతో నగరవాసులు బారాషహీద్ దర్గా ఘాట్, నెక్లెస్ రోడ్డుకు చేరుకుని చెరువు నీటిని ఆస్వాదిస్తున్నారు. కొందరు యువకులు చేపలు పడుతున్నారు. పర్యాటకులు చెరువు ఒడ్డున సేదతీరుతున్నారు. ఈప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

గుంతలు ఇలా.. నడిచేదెలా?

కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఏర్పడి మూడు దశాబ్దాలు కావస్తున్నా కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. మట్టి రోడ్లు కావడంతో గుంతలు పడి వర్షపు నీరు చేరింది. నడిచేందుకు కూడా వీలు పడటం లేదు. రాళ్లు తేలిపోవడంతో వాహనచోదకులు గాయపడుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

ఆక్రమించి ర్యాంపుల నిర్మాణం

నగరంలోని వేదాయపాలెం నుంచి పోలీసు కాలనీకి వెళ్లే మార్గంలో భవనాల యజమానులు రోడ్డు పైకి మెట్లు, ర్యాంపులు నిర్మించారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమించడంతో వర్షపు నీరంతా రోడ్డుపై చేరుతుంది. కాలువల్లో పూడిక తీసేందుకు కార్మికులు అవస్థలు పడుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

వైభవంగా శివేలి పూజ

నగరంలోని వేదాయపాలెంలో అయ్యప్పస్వామి దేవస్థానంలో ఘనంగా మండల పూజలు కేరళ సంప్రదాయం ప్రకారం. నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం శివేలి పూజలు జరిగాయి. అయ్యప్ప స్వామి మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

దిత్వాతో దెబ్బతిన్న రోడ్లు

వర్షాలతో నెల్లూరు నగరం, గ్రామీణ ప్రాంతాల్లో పలు రోడ్లు దెబ్బతిన్నాయి. నగరంలోని మాగుంట లేఅవుట్, రామలింగాపురం, జొన్నవాడ తదితర మార్గాల్లో తారు లేచి గుంతలు పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు

విద్యార్థుల తరలింపులో నిబంధనలు తప్పనిసరి

నెల్లూరు, (పద్మావతి సెంటర్), న్యూస్‌టుడే: పాఠశాలలకు విద్యార్థులను బస్సుల్లో తీసుకెళ్లే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రవాణా శాఖ అధికారులు రఫీ, రాంబాబు సూచించారు. నగరంలోని మాగుంట లేఅవుట్లో ఉన్న ఒవెల్ కాలేజ్‌లో బుధవారం ప్రైవేటు స్కూళ్ల బస్సుల యజమానులు, వాహనాల సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. ఇందులో నిబంధనలపై అవగాహన కల్పించారు.

కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆహారం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలో భారీ వర్షాల కారణంగా శివారు కాలనీల్లో నీరు చేరింది. నిరుపేదలు పనులకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో కమిషనర్ నందన్ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం ఏర్పాటుచేయించారు. వైఎస్సార్‌నగర్, శ్రామికనగర్, బుజబుజనెల్లూరు, సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు, చంద్రబాబునగర్ తదితర ప్రాంతాల్లోని ప్రజలకు నగరపాలకసంస్థ అధికారులు, సిబ్బంది సహాయంతో ఆహారాన్ని అందజేశారు.

భోజనం వడ్డిస్తున్న నగరపాలకసంస్థ సిబ్బంది

జలాశయానికి 13,464 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి 13,464 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 70.514 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 326.460 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 271 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

తెలుగగంగ బ్రాంచి కాలువకు గండి; సైదాపురం: దిత్వా తుపాను ప్రభావంతో వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని కలిచేడు సమీపంలో తెలుగుగంగ బ్రాంచి కాలువకు గండి పడింది. కలిచేడు చెరువుకు వరదనీటిని తెచ్చే వరదనీరు తెలుగుగంగ కాలువలోకి ప్రవహించడంతో గండిపడినట్లు స్థానికులు తెలిపారు. పలు గ్రామాల్లో వర్షంతో అంతర్గతరోడ్లు చిత్తడిగా మారాయి.

చెరువుల సంరక్షణకు చర్యలు: ఎస్ఈ

న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)

దిత్వా తుపాన్ ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో చెరువులు ఎక్కడా దెబ్బతినకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశనాయక్ తెలిపారు. జిల్లాలో 1008 చెరువులు ఉండగా ఈ వర్షాలకు 500 పూర్తిగా నిండాయని వివరించారు. 400 చోట్ల 80 శాతం వరకు నీరు చేరిందన్నారు. మిగిలిన వాటిలో కూడా 60 శాతం వరకు వచ్చిందన్నారు. మంగళవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నెల్లూరు రూరల్ మండలంలోని అన్నమొగళ్లపాలెం చెరువు కట్ట తెగిపోయిందని తెలిపారు. దీని మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయమని స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ కొనియాడారు. నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. స్పాస్టిక్ సెంటర్‌ను పరిశీలించి పిల్లలతో సంభాషించారు. అనంతరం థలసీమియా చిన్నారుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ బ్యాంకు పనితీరుపై ఆరా తీశారు. రెడ్‌క్రాస్‌కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ జనార్దరాజు, కోశాధికారి సురేష్‌కుమార్‌జైన్, కమిటీ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

థలసీమియా చిన్నారులతో దీపావెంకట్

కార్యాలయాలు శిథిలం.. సిబ్బందికి భయం

న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)

నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో కాలం తీరడంతో గోడలు పగుళ్లిచ్చాయి. శ్లాబు పెచ్చులు రాలి పడుతున్నాయి. దీంతో ఎప్పుడు కూలిపోతాయోనని సిబ్బంది భయం.. భయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదీ నగరంలోని మత్స్య, నీటిపారుదల, పశుసంవర్ధక శాఖల కార్యాలయాల్లో నెలకొన్న పరిస్థితి. వర్షాలు కురిస్తే ఉరుస్తున్నాయి. దీంతో గదులన్నీ నీటితో నిండిపోతున్నాయి. దస్త్రాలు తడిసిపోకుండా కాపాడుకోవడం తలకు మించిన భారంగా మారుతోంది. ప్రాంగణాలు చెరువులను తలపిస్తున్నాయి. ఈనీటిని దాటి రావడం సిబ్బందితో పాటు ప్రజలకు కష్టంగా మారింది. దిత్వా తుపాను ప్రభావంతో మూడు రోజులుగా కురిసిన వర్షాలకు కార్యాలయాల్లోకి నీరు చేరడంతో లోపలికి వెళ్లేందుకు సిబ్బంది నానా అగచాట్లు పడ్డారు. వీటిలో ఏదైనా పనులకు వచ్చే వారు కూడా ఇలాగే ఇబ్బందులు పడుతున్నారు. అయినా పాలకులు ఈభవనాల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం లేదు.

పెచ్చులూడి పడుతున్న మత్స్యశాఖ సహాయ సంచాలకుల కార్యాలయం

ఉద్యోగం పేరుతో మోసం

నెల్లూరు (నేర విభాగం): ఉద్యోగం ఇప్పిస్తానని నగదు తీసుకుని మోసగించిన వ్యక్తిపై సంతపేట పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. సంతపేటలో కామాక్షి నివాసం ఉంటున్నారు. కడప జిల్లా వేములకు చెందిన రాజశేఖర్ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద 2021లో రూ.5 లక్షల నగదు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకపోవడంతో ఆమె నిలదీయగా రూ.లక్ష తిరిగి ఇచ్చాడు. కామాక్షి, ఆమె కుమార్తె నగదు అవసరమని రాజశేఖర్‌ను సాయం అడిగారు. ఆయన వారి వద్ద ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలను ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో పెట్టి రూ.3,29,400 రుణం ఇప్పించాడు. వారికి తెలియకుండా అదే బంగారంపై అదనంగా మరో రూ.60 వేలు రాజశేఖర్ తీసుకున్నాడని బాధితులకు ఇటీవల తెలిసింది. దీంతో వారు ప్రశ్నించగా స్పందించలేదు. ఈ మేరకు బాధితురాలు బుధవారం సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు కాలనీలో చోరీ

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ జరిగింది. వేదాయపాలెం పోలీసుల కథనం మేరకు.. బీవీ నగర్ బ్యాంకు కాలనీలో మహేంద్ర కుటుంబం నివాసం ఉంటుంది. మంగళవారం ఆయన భార్య, కుమార్తె విద్యానగర్ వెళ్లారు. బుధవారం తెల్లవారు జామున మహేంద్ర పని నిమిత్తం ఇంటికి తాళం వేసి ముదివర్తి వెళ్లారు. ఆయన మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చి చూడగా కిటికీ తొలగించి ఉంది. లోనికి వెళ్లి చూడగా పడక గదిలోని బీరువా తెరిచి ఉంది. అందులో ఉన్న రూ.2.20 లక్షల విలువైన నగదు, పూజ గదిలోని 250 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. ఈ మేరకు బాధితుడు వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నరేష్ అరెస్టు తగదు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : మూఢనమ్మకాల నిర్మూలన సంఘాన్ని స్థాపించి ప్రజలను చైతన్యం చేస్తున్న ఆ సంఘం వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు భైరి నరేష్‌ను పోలీసులు అరెస్టు చేయడం తగదని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దమ్ము పద్మశ్రీ నాస్తిక్ బుధవారం ఒక ప్రకటనలో ఆక్షేపించారు. వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఎం.1 సినిమాస్.: స్క్రీన్..1 తేరే ఇష్క్ మే (హిందీ), బిజినెస్ మాన్ (తెలుగు) స్క్రీన్. 2 ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు) స్క్రీన్ .3 రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు) స్పైస్.సినిమాస్: స్క్రీన్. 1 బిజినెస్‌మేన్ (తెలుగు) స్క్రీన్ 2. జూటో పియా 2..3డీ (తెలుగు, ఇంగ్లిష్) స్క్రీన్ 3 రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు) రివాల్వర్ రీటా (తెలుగు) స్క్రీన్ 4. తేరే ఇష్క్ మే (హిందీ) స్క్రీన్.5.. ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు) రెయిన్ సినిమా: స్క్రీన్..1 జూటో పియా 2..3డీ (తెలుగు, ఇంగ్లిష్), అఖండ 2 (తెలుగు) స్క్రీన్..2.. ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు), అఖండ 2 (తెలుగు) స్క్రీన్.3.. తేరే ఇష్క్ మె (హిందీ), రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు), అఖండ 2 (తెలుగు)

తెరపై ఈనాడు

వేగ నిరోధకాలు.. ప్రమాదాలకు ద్వారాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

నగరంలో నిబంధనలకు విరుద్ధంగా వేస్తున్న వేగ నిరోధకాలతో వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధాన రహదారులపై పలు చోట్ల వీటిని ఏర్పాటుచేశారు. ముఖ్యంగా పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల ముందు నిర్మించిన వీటి కారణంగా వాహనచోదకులు పడిపోతున్నారు. నిబంధనల ప్రకారం వేగ నిరోధకాలు స్పష్టంగా కనిపించేలా రంగులు వేయాల్సి ఉంటుంది. ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టలేదు. ప్రధాన కూడళ్లు, రహదారుల్లో కనీస ప్రమాణాలు పాటించకుండా, సూచికలు లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి.

సమస్యలెన్నో..

పొదలకూరు రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం, బారాషహీద్ దర్గా ముందు వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. మూలాపేట రామయ్యబడి, నీలగిరిసంఘం నెక్లెస్ రోడ్డు, పెద్దబజారు ఫైకస్ రోడ్డు సెంటరులో ఉన్నాయి. కోటమిట్ట ఖతీజా మసీదు, మెక్లిన్స్ రోడ్డులో అనధికారికంగా వేసినా అధికారులు పట్టించుకోలేదు. కొన్ని ప్రాంతాల్లో వీటిని ఎత్తుగా నిర్మించడంతో రాకపోకల సమయంలో ఏర్పడే కుదుపుల కారణంగా వాహదానదారులు వెన్నెముక సమస్యలకు గురవుతున్నారు. వీటి వద్ద వాహనాలు ఒకదానికొకటి ఢీకొని చోదకుల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి.

మూలాపేట రామయ్యబడి ముందు నియంత్రిక

ఇలా చేయాలి వేగ నిరోధకాలు ఏర్పాటుచేశాక.. వాటిపై తెలుపు, పసుపు రంగులు వేయాలి. రాత్రి వేళల్లో గుర్తించేలా రేడియం స్టిక్కర్లు అతికించాలి. నియంత్రికకు 40 మీటర్ల ముందే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఒకే దారిలో రెండు ఏర్పాటు చేయకూడదు. అలా చేస్తే వాటి మధ్య 100- 150 మీటర్ల దూరం కచ్చితంగా ఉండాలి. నగరంలో ఎక్కడా ఇవి అమలు కావడం లేదు. దీంతో ఇవి ప్రమాదాలకు ద్వారాలుగా మారుతున్నాయి.

ఏ సమస్య వచ్చినా.. ఫోన్ చేయండి

నెల్లూరు (టౌన్): నగరంలో నీరు నిలిచిన ప్రాంతాల్లో తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పర్యటించారు. బుధవారం నగరపాలకసంస్థ అధికారులతో కలిసి మాగుంట లేఅవుట్, గోమతినగర్, మినీబైపాస్ రోడ్డు, సప్తగిరి లేఅవుట్, అయ్యప్ప గుడి కూడలి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఏ అవసరం వచ్చినా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయానికి ఫోన్ చేయాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఈఈ శేషగిరిరావు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. 30వ డివిజన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరైన గృహ నిర్మాణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు.

కోటంరెడ్డి సోదరుల అక్రమాలపై విచారణ చేయించాలి

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని మేయర్ పొట్లూరి స్రవంతి భర్త జయవర్ధన్ డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ భవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ కమ్యూనిస్టు నాయకుడు పెంచలయ్య హత్య వెనక వారి కుట్ర లేదా అని ప్రశ్నించారు. హత్యలో నిందితులుగా ఉన్న పాలకీర్తి రవి, అరవ కామాక్షమ్మను 2024 సెప్టెంబరు 16న మీ పార్టీలో చేర్చుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వీటన్నింటిపై విచారణ చేయించాలని కోరారు.

నానో ఎరువులపై అవగాహన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం జరిగింది. భవిష్యత్ వ్యవసాయంలో నానో పాత్ర, దాని ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి అధికారులు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు సత్యవాణి, మార్క్‌ఫెడ్ డి.ఎం. పవన్, డీఆర్సీ ఏడీఏ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

HOUSE FOR RENT
నెల్లూరు అల్లీపురం దగ్గర 2 BHK Independent House for rent 1500 Sft. with parking. Rent we are saying its 10K, Two Months Advance. Finally we will close for 9K.
Cont: 97019 98866 99857 62623

బహిరంగ వేలం
డిసెంబర్ నెల తేది : 04-12-2025

Vehicle No.	Description	Year
AP39TG5033	TATA INTRA V20	2019
AP27TT0889	TATA LPT 3118 CUMMINS FBT	2010
AP26TD-1540	EICHER 380	2014
AP21TW-7998	AL 3116 IL FBT	2012

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క రుణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, దర్గా షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

బాపట్ల - మార్కాపురం రైల్వేలైన్ నిర్మించాలని వినతి



మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల - మార్కాపురం మధ్య కొత్త రైల్వేలైన్ నిర్మించాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కోరారు. ఈ మేరకు దిల్లీలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. బాపట్ల నుంచి పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు మీదుగా మార్కాపురం వరకు రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం, సర్వే చేయాలని కోరారు. రైల్వేలైన్ బాపట్ల, ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల ఆకాంక్ష అని తెలిపారు. గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్ని కలిపే రైల్వే మార్గం విద్యార్థులు, రైతులు, కార్మికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ధాన్యం, మిరప, పత్తి, పొగాకు పంటలకు ఈ ప్రాంతం ప్రధాన కేంద్రమన్నారు. గ్రానైట్ రవాణా, ఎగుమతికి ఉపయోగపడుతుందన్నారు.

పర్యాటకంపై వాతావరణం

బీచ్‌ల మూసివేతతో ఉపాధిపై దెబ్బ

న్యూస్‌టుడే, బాపట్ల

నిర్మానుష్యంగా రామాపురం బీచ్

జిల్లాలో మూడు నెలలుగా నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు పర్యాటక రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సీజన్‌లో కళకళలాడాల్సిన రిసార్టులు వెలవెలబోతున్నాయి. మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజల ఉపాధిపై దెబ్బపడింది. వరుస తుపానులు, వాయుగుండాలతో అధికారులు బీచ్‌లను మూసేస్తున్నారు.

సూర్యలంకలో సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని భారీగా నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. మూడ్రోజులు బీచ్ ఉత్సవాల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. స్వదేశీ దర్శన్ 2.0 కింద సూర్యలంకలో రూ.97.52 కోట్లతో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుకు ఆయనతో శంకుస్థాపన చేయించడానికి ఏర్పాట్లు చేశారు. అల్ప పీడన ప్రభావంతో భారీవర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో సీఎం పర్యటన, బీచ్ ఉత్సవాలను రద్దు చేశారు.

- అక్టోబరు నాలుగో వారంలో మొంథా తుపాను ముప్పు ఉందని ఆ నెల 26 నుంచి నవంబరు 8 వరకు జిల్లాలోని అన్ని బీచ్‌లు మూసివేశారు. తుపాను అనంతరం సముద్రంలో గోతులు ఏర్పడ్డాయని, కార్తిక పౌర్ణమి రోజు సముద్రంలో స్నానాలు చేయడానికి భక్తులను అనుమతించలేదు. భారీ వర్షాలకు చీరాల, వేటపాలెం మండలాల్లో వాడరేవు, రామాపురం, పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌లను కలిపే రోడ్డు ధ్వంసమైంది. కల్వర్టులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం దిత్వా తుపాను ప్రభావంతో నవంబరు 30 నుంచి ఈ నెల 5 వరకు బీచ్‌లను మరోసారి మూసేశారు.
- అక్టోబరు నుంచి జనవరి వరకు పర్యాటక సీజన్. హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులతో రిసార్టులు కిటకిటలాడతాయి. స్థానికులకు ఉపాధి లభిస్తుంది. తుపానులతో పర్యాటక రంగానికి దెబ్బపడింది. ఈసారి 20 శాతం వ్యాపారం కూడా జరగలేదని ఈ రంగంపై ఆధారపడిన వారు చెబుతున్నారు.
- బీచ్ రోడ్డు పునరుద్ధరణకు కలెక్టర్ డీఎంఎఫ్ నిధి నుంచి రూ.40 లక్షలు కేటాయించారు. ప్రస్తుతం మరమ్మతులు జరుగుతున్నాయి. డిసెంబరు చివరివారానికి వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో పాటు బీచ్ రోడ్డుపై రాకపోకలు ప్రారంభమైతే క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సీజన్‌లోనైనా వ్యాపారం జరిగి నష్టాల నుంచి గట్టెక్కుతామని ఆశలు పెట్టుకున్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకే జిల్లాలో బీచ్‌లు మూసివేశామని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రస్తుతానికి బీచ్‌లలో ప్రమాదకర పరిస్థితులు లేవని.. సంస్థ నుంచి సమాచారం అందిన తర్వాతే ప్రవేశాలను పునరుద్ధరిస్తామని వివరించారు.

వ్యాయామం.. ఆరోగ్యం

పురపాలక పార్కుల్లో ప్రత్యేక వాకింగ్‌ట్రాక్‌లు

న్యూస్‌టుడే, ఆర్ట్స్, సైన్స్ కళాశాల (బాపట్ల)

వైద్య ఆరోగ్య శాఖ జిల్లాలో 35 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారి ఆరోగ్యంపై ఇటీవల ప్రత్యేక సర్వే నిర్వహించింది. వీరిలో 62 శాతం మంది రక్తపోటు, 68 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు తేలింది. ఊబకాయ సమస్య పెరుగుతోంది. వీటి నియంత్రణకు శారీరక వ్యాయామం కోసం ఉదయం, సాయంత్రం ఏదో ఒక సమయంలో కనీసం అరగంట నడవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో రోజూ నడిచే వారి సంఖ్య పెరుగుతోంది. పట్టణాల్లో వందల మంది నడకకు వెళ్తున్నారు. ప్రత్యేకంగా వాకర్స్ క్లబ్‌లు ఏర్పాటై పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు.

బాపట్ల: కళాశాల మైదానంలో పట్టణవాసుల నడక

పురపాలక ఉద్యానవనాల్లో ప్రత్యేకంగా నడకదారులు (వాకింగ్ ట్రాక్) నిర్మిస్తున్నారు. ఇటీవల వివేకానంద కాలనీ పార్కును రూ.15 లక్షలతో అభివృద్ధి చేశారు. మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు నడవడానికి ట్రాక్ ఏర్పాటు చేశారు. యువత వ్యాయామం చేయడానికి ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించారు. పెయింటర్స్ కాలనీ పార్కులోనూ ట్రాక్ నిర్మిస్తున్నారు. సూర్యలంక రోడ్డులోని నగరవనంలో ఆహ్లాదకర వాతావరణంలో నాలుగు కి.మీ. నడక మార్గాన్ని అందుబాటులోకి తెచ్చారు. చీరాల, రేపల్లె, అద్దంకి పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న పార్కు మార్గాలతో పాటు కొత్త వాటిని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. వాడరేవు మార్గంలోని నగరవనాన్ని ప్రజలు ఎక్కువగా వినియోగించేలా అటవీ శాఖాధికారులు చర్యలు చేపడుతున్నారు. నడక దారుల అభివృద్ధికి శాప్ ముందుకు వచ్చింది. ఇటీవల ఆర్ట్స్, ఇంజినీరింగ్, ఏజీ, ఫార్మసీ కళాశాల మైదానాలను శాప్ ఎండీ, వైస్‌ఛైర్మన్ భరత్ పరిశీలించారు. పరుగు, నడక ట్రాక్ నిర్మిస్తామని ఇంజినీరింగ్ అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

పట్టణాల్లో ప్రధాన రహదారులు, కళాశాలల మైదానాల్లో నడక సాగిస్తున్నారు. ఇందులో యువత, మహిళలు, పెద్దవయసు వారు ఉంటున్నారు. జిల్లా కేంద్రం బాపట్లలో ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌లు లేవు. కలెక్టరేట్ మార్గం, సూర్యలంక రోడ్డు, పెయింటర్స్ కాలనీ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలనీ, ఫార్మసీ కళాశాల, పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలో నడకకు వెళ్తున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

చందలూరు, (జె.పంగులూరు), న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేసి విజయపథంలో ముందుకెళ్తున్న మండలానికి ఒకరు చొప్పున జిల్లాలో 25 మంది రైతులను ఎంపిక చేసి, వారు అనుసరించిన విధానాలపై పుస్తకం తయారు చేయించనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని చందలూరులో బుధవారం నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత పరిస్థితులు అనుగుణంగా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ప్రణాళికలు రచించుకొని పంటలు సాగు చేయాలని సూచించారు. అనంతరం శనగ, మిరప పంటలకు తెగుళ్లు.. నివారణ చర్యలు, సాగులో ఖర్చులు తగ్గించుకోవడం అనే అంశంపై బాపట్ల వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు కె.శ్రీనివాసులు, బిందుమాధవి రైతులకు అవగాహన కల్పించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిశోధనలకు జలగండం

బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానంలో నీటి కొరత

ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, బాపట్ల

జీడిమామిడి పరిశోధనల్లో శాస్త్రవేత్తలు జల యుద్ధం చేస్తున్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా గత కొన్నేళ్లుగా అష్టకష్టాలు పడుతూ పరిశోధన సాగిస్తున్నారు. వేసవిలో భూగర్భజలాలు అడుగంటి ఇబ్బంది పడుతుండగా.. వర్షాల వేళ తోటలు ముంపు బారినపడి చెట్లపై ప్రభావం పడుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపే క్రమంలో 'స్కిమ్మింగ్ వెల్ టెక్నాలజీ'పై దృష్టి పెట్టి ప్రతిపాదనలు పంపారు.

బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానం 60 ఎకరాల్లో విస్తరించి ఉంది. సుమారు 3,500 చెట్లు ఉండగా.. 44 వరకు 30 ఏళ్ల పైబడినవి. ఏటా రూ.16 లక్షల వరకు ఆదాయం సమకూర్చుతోంది. సాధారణ సమయాల్లో 20 అడుగుల్లోనే నీటి లభ్యత ఉంటుండగా.. వేసవిలో అడుగంటుతుండటం గమనార్హం. అలాగే ఉప్పు నీరు వస్తుండటంతో నేరుగా చెట్లకు వినియోగించలేని పరిస్థితి ఉంది. ఫలితంగా తోటలు వాడుముఖం పట్టడం పరిపాటిగా మారింది. వర్షాకాలం వచ్చిందంటే చాలు నీరంతా పరిశోధన స్థానంలోకి చేరుతోంది. రోజుల తరబడి నీరు నిలిచి చెట్లు దెబ్బతింటున్నాయి.

నాబార్డుకు ప్రతిపాదన

ఒక్కో బావి నిర్మాణానికి రూ.2.50 లక్షల అంచనాతో రెండు నెలకొల్పడానికి నాబార్డుకు ప్రతిపాదించారు. ఆ నిధులు మంజూరైతే త్వరితగతిన పట్టాలెక్కించాలనేది లక్ష్యం. వీటి ఏర్పాటుతో పరిశోధన స్థానంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కొందరు అధికారులు 'ఈనాడు'కు తెలిపారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా జీడిమామిడి రైతులకు ఈ కేంద్రం ద్వారా మెరుగైన సలహాలు, సూచనలు అందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

- స్కిమ్మింగ్ వెల్ టెక్నాలజీతో పరిశోధన కేంద్రం ప్రాంగణంలో కొన్ని బావులు ఏర్పాటు చేస్తారు. వాటిలోకి వర్షపునీరంతా వచ్చి చేరేలా ప్రత్యేకంగా పైపులైన్లు ఏర్పాటు చేస్తారు. పైపులకు రంధ్రాలు పెట్టడం ద్వారా ప్రతి నీటిబొట్టు నేరుగా బావుల్లోకి చేరుతుంది. తద్వారా వర్షాకాలంలో ముంపు సమస్య ఉండదు. వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడినా బావుల నుంచి వాడుకోవచ్చు.

జాతీయ హాకీ పోటీలకు జస్వంత్

క్రీడాకారుడు జస్వంత్‌ను సత్కరిస్తున్న డీఈవో పురుషోత్తం

బాపట్ల, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో బాపట్ల మండలం చెరువుజమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి జస్వంత్ ప్రతిభ కనబరిచి జాతీయ హాకీ జట్టుకు ఎంపికయ్యాడు. గ్వాలియర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న జస్వంత్‌ను డీఈవో పురుషోత్తం సత్కరించారు. పాఠశాల హెచ్‌ఎం వీవీ కృష్ణారావు, పీడీ బోయిన వీరచంద్ర అభినందించారు.

100 రోజులు.. కోటి మంది మహిళలు

ఈనాడు – అమరావతి

ఆర్టీసీ గుంటూరు రీజియన్ పరిధిలో స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి విపరీతమైన స్పందన వస్తోంది. గత ఆగస్టు 15న కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చినప్పట్నుంచి వంద రోజుల వ్యవధిలో 1.07 కోట్లమంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. తద్వారా రూ.34 కోట్ల రాయితీ వర్తించిందని అధికారులు తెలిపారు. సగటున ప్రతినెలా 30 లక్షలమంది మహిళలు ప్రయాణిస్తున్నట్టు లెక్క తేలింది. కార్తిక మాసంలో మాత్రం ఈ సంఖ్య ఎక్కువగా నమోదైంది. దేవాలయాల సందర్శనకు అతివలు స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో మొత్తం డిపోలు 9. బస్సులు 650కుపైగానే ఉన్నాయి. నిత్యం దాదాపుగా 2 లక్షలమంది ప్రయాణం చేస్తున్నారు.

రోజువారీ గణాంకాలిలా...

జిల్లా	డిపోలు	బస్సులు	ప్రయాణికులు	కిలోమీటర్లు
గుంటూరు	5	412	1.20లక్షలు	1.45 లక్షలు
బాపట్ల	4	272	75వేలు	90 వేలు

☛ ఆర్టీసీ గుంటూరు రీజనల్ మేనేజర్ సామ్రాజ్యం 'ఈనాడు'తో మాట్లాడుతూ.. పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని చెప్పారు. వాటి నిర్వహణపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు వివరించారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి రద్దీని దృష్టిలో పెట్టుకుని మెరుగైన సౌకర్యాల కల్పిస్తామన్నారు.

నెల	మహిళలు లక్షల్లో	రాయితీ రూ.కోట్లలో
ఆగస్టు	14	4.5
సెప్టెంబరు	30	9.5
అక్టోబరు	30	9.5
నవంబరు	33	10

మొక్కజొన్న వేస్తున్నారా... కాస్త ఆలోచించండి

- అధిక విస్తీర్ణంలో సాగు లాభదాయకం కాదు
- నల్లబర్లీ అనుభవమే నిదర్శనం

ఈనాడు – అమరావతి

పంటల ఎంపికలో రైతులు అనుసరిస్తున్న విధానాలు కొన్నిసార్లు వారికి ప్రతిబంధకంగా మారుతున్నాయి. అంచనాలకు మించి అధిక విస్తీర్ణంలో ఒకే పంట సాగు చేస్తుండడంతో అనూహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి. ఆశించిన ధరలు దక్కక నష్టాలపాలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇందుకు ఉదాహరణ.. గతేడాది నల్లబర్లీ సాగు. ఈ అనుభవమే ప్రస్తుత రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఎదురవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కారణం.. సాగు విస్తీర్ణం అనూహ్యంగా పెరుగుతుండడమే. గత నెల రోజుల నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న విత్తన కొనుగోళ్లు ఊపందుకోవడం గమనార్హం.

రబీలో మొక్కజొన్న సాగు హెక్టార్లలో..

జిల్లా	2025	2024
గుంటూరు	19,879	14,710
బాపట్ల	24,163	18,663
పల్నాడు	15,400	3,743

ఈ పంటే ఎందుకంటే...

గత మూడేళ్లుగా మొక్కజొన్నకు మంచి ధర దక్కుతోంది. క్వింటా రూ.2 వేలకు తగ్గకుండా రేటు లభిస్తోంది. ఈ పంటకు అత్యంత ప్రమాదకారి అయిన కత్తెర పురుగు బెడద కూడా కనిపించడం లేదు. మిరప, పత్తి, శనగ, కంది, మినుములకు ధరల సమస్య ఉంది. ఈ నేపథ్యంలో రబీలో మొక్కజొన్నను రైతులు ఎంచుకుంటున్నారు.

అధిక ఉత్పత్తి వల్లనే డిమాండ్ పడిపోతోంది. ప్రస్తుత రబీ పంట చేతికొచ్చే సమయానికి మరిన్ని నిల్వలు ఉంటాయి. ఈ నేపథ్యంలోనే మొక్కజొన్న విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

వ్యవసాయరంగ నిపుణులు ఏం చెబుతున్నారంటే...

ఏ పంటైనా అధికంగా సాగు చేయడం సరికాదు. దీనివల్ల సరఫరా పెరిగి.. డిమాండ్ పడిపోయి.. ధరలు పతనమయ్యే అవకాశం ఉంటుంది. బహిరంగమార్కెట్ పరిస్థితులను పరిశీలించి.. పంటలను ఎంపిక చేయాలి.

☛ 2025-26 సంవత్సరానికి మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400. ప్రస్తుతం బహిరంగమార్కెట్లో దక్కుతున్నది కేవలం రూ.1,600. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి.

☛ అందుకే సాగు విస్తీర్ణాన్ని పరిమితం చేసుకోవాలి. ఐదారు ఎకరాల్లో పంట వేయాలనుకున్నవారు రెండుమూడెకరాలకు తగ్గించుకోవడం ఉత్తమం.

☛ ఖరీఫ్‌లో మన రాష్ట్రంలో మొక్కజొన్న సేద్యం తక్కువే. తెలంగాణలో ఖరీఫ్‌లో బాగా పండింది. మన రాష్ట్రంలోనూ రబీలో విస్తీర్ణం పెరిగితే మార్కెట్ మరింత పతనమయ్యే ప్రమాదం ఉంది.

☛ మార్కెట్ పరిస్థితులు.. గోదాముల్లో నిల్వల స్థాయి తదితర అంశాలను పరిశీలించి మొక్కజొన్న సాగుపై నిర్ణయం తీసుకోవాలి.

రౌడీషీటర్ల కదలికలపై నిఘా

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రౌడీషీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే ధ్యేయంగా పోలీసు శాఖ పని చేస్తోందన్నారు. రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యా సంస్థల్లో బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీలు మోయిన్, శ్రీనివాసరావు, జగదీష్‌నాయక్ పాల్గొన్నారు.

బకాయిల విడుదలకు విజ్ఞప్తి

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌కు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రావాల్సిన సర్‌ఛార్జి బకాయిలు రూ.35.71 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేసినట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆమె మంత్రిని కలిసి మాట్లాడారు. 2022 నుంచి సర్‌ఛార్జి విడుదల చేయలేదన్నారు. గుంటూరు జిల్లాకు రూ.22.34 కోట్లు, పల్నాడు జిల్లాకు రూ.11.19 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.2.18 కోట్లు రావాల్సి ఉందన్నారు.

అప్రమత్తంగా లేకుంటే ఖాతా ఖాళీ

ఇసుకపల్లి (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: ఇంట్లో వాషింగ్ మిషన్ మరమ్మతులకు గురైంది. క్షణం ఆలోచించకుండా గూగుల్‌లో తయారీ సంస్థ కస్టమర్ కేర్ నంబరు వెతికేస్తాం. తెరపై ప్రముఖంగా కనిపించే నంబరుకు కాల్ చేస్తాం. అవతలి వ్యక్తులు నిజమైన కస్టమర్ కేర్‌కు సంబంధించిన ప్రతినిధుల్లా మాట్లాడుతూ సర్వీసు పొందాలన్నా, తమ ప్రతినిధిని పంపాలన్నా లింకు క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలని చెబుతారు. లింకుపై క్లిక్ చేసిన కొద్ది క్షణాల్లోనే మన బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుంది. ఇదేదో మన స్వీయ తప్పిదం కాదు. సైబర్ నేరగాళ్ల వ్యూహం. జనాన్ని మోసగించేందుకు నకిలీ కస్టమర్ కేర్ నంబర్లను అందుబాటులోకి తెస్తున్నారు. ప్రముఖ సంస్థల పేరుతో నకిలీ కాల్ సెంటర్ల నంబర్లు ఆన్‌లైన్‌లో పెడుతూ సంప్రదించిన వారిని మోసగిస్తుంటారు. గూగుల్ అల్గారిథమ్‌ను ఆసరాగా చేసుకుని ప్రముఖ సంస్థల కేర్ నంబర్ల స్థానంలో ఈ నకిలీ నంబర్లు ముందుగా వచ్చేలా ఏమారుస్తున్నారు. గృహోపకరణాలు మరమ్మతులకు గురైతే అప్రమత్తతతో వ్యవహరించాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

ఎలా తప్పించుకోవాలి.. కస్టమర్ కేర్‌ను సంప్రదించాలంటే నేరుగా గూగుల్, సామాజిక మాధ్యమాలను ఆశ్రయించకూడదు. ఉత్పత్తులు, వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తయారీ సంస్థలు ఇచ్చే వారంటీ కార్డు, బిల్లులపై ఉండే నంబర్లను మాత్రమే సంప్రదించాలి. బ్యాంకుకు సంబంధించిన నంబరు కావాలంటే డెబిట్, క్రెడిట్ కార్డు మీద లేదా సమీపంలోని శాఖలకు వెళ్లి సంప్రదించాలి. కస్టమర్ కేర్‌ను సంప్రదించాక వివరాల నమోదు, రిఫండ్ పేరుతో లింకు పంపించి క్లిక్ చేయాలని చెబితే నమ్మొద్దు. ఒకవేళ మోసపోతే ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ లేదా స్థానిక పోలీసులను ఆశ్రయించాలి.

SHAIDA MOULA LAW COLLEGE
Darsi (V&M), Prakasam Dist., 523 247, A.P
Ph: 98489 85128, 96039 94212
E-Mail:shaidamoulalawcollege@gmail.com

ADMISSIONS AVAILABLE UNDER SPOT VACANCY

Applications are invited to fill the following vacancies in UG Law Courses as per the guidelines issued by the APSCHE & Convener APLAWCET-2025 for the academic year 2025-26 and all the admission subjected to relevant GOs. The last date for submitting application at the college office is 05.12.2025 before 2 PM

	B.A LL.B. 3 Yrs	B.B.A. LL.B. 5 Yrs
Seats Available under Spot Admissions	19	42

Date:03.12.2025 PRINCIPAL

బొమ్మలను చూపుతున్న రవి కల్యాణచక్రవర్తి

బొమ్మలు కొలువై.. విలువలకు నెలవై..

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: *రేపల్లె మండలం నల్లూరు నార్త్‌కు చెందిన గాయత్రీ సేవా హృదయం (వృద్ధాశ్రమం) నిర్వాహకుడు ఆరేమండ రవి కల్యాణ చక్రవర్తి లక్ష బొమ్మలను నాలుగు కంటైనర్లలో ఏర్పాటు చేసి జగన్మోహనం నామకరణం చేశారు. 2016, 2017 సంవత్సరాల్లో తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, అసోం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి బొమ్మలు సేకరించారు. రామాయణం, మహాభారతం, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు సులువుగా అర్థమయ్యేలా బొమ్మల కొలువు రూపొందించారు. స్వాతంత్ర్య సమర యోధులు, పూర్వ కాలంలో ప్రజల వస్త్రధారణ, అప్పట్లో ఉపయోగించిన సంగీత వాయిద్యాలు, వస్తువుల బొమ్మల్ని చూస్తూనే ఆకళింపు చేసుకునేలా కంటైనర్లలో ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు తెనాలి, విజయవాడ, మైసూర్‌లో బొమ్మల ప్రదర్శన ఏర్పాటుచేశారు. భావితరాలకు దేశ ఔనత్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాలనే ఆకాంక్షతో బొమ్మలు సేకరించానని రవి కల్యాణచక్రవర్తి తెలిపారు.*

బీపీఎస్ ప్రక్రియ షురూ!

ప్రాథమిక సర్వేలో భవనాల గుర్తింపు

న్యూస్‌టుడే, బాపట్ల

పురపాలక సంఘాల్లో అక్రమ కట్టడాలు, అనుమతికి మించి నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలోని నాలుగు పట్టణాల్లో బీపీఎస్ పరిధిలోకి వచ్చే భవనాల్ని గుర్తించడానికి సర్వే నిర్వహించాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. బీపీఎస్ అమల్లో పాటించాల్సిన నిబంధనలపై అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వాహనాల పార్కింగ్‌కు కేటాయించిన సెల్లార్‌లో నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమబద్ధీకరించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

పట్టణాల్లో నిర్మించిన అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసింది. బాపట్ల, చీరాల, రేపల్లె, అద్దంకి పట్టణాల్లో వెయ్యికి పైగా భవనాలు అక్రమ, అనుమతులు ఉల్లంఘించి నిర్మించినవిగా ప్రాథమికంగా అంచనా వేశారు. 1985 జనవరి నుంచి ఆగస్టు 2025 లోపు నిర్మించిన భవనాలకే బీపీఎస్ వస్తుంది. ప్రభుత్వ, దేవాదాయ, సముద్ర, నది, వాగు, చెరువు పోరంబోకు భూములు, మాస్టర్ ప్లాన్లో రోడ్డు, సామాజిక అవసరాలు, పార్కులకు కేటాయించిన స్థలాలు, వివాదాస్పద స్థలాల్లో నిర్మించిన కట్టడాల క్రమబద్ధీకరణకు అవకాశం లేదు. తొలుత రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. తర్వాత నాలుగు నెలల్లోగా పాత ప్లానింగ్, స్థలాల పత్రాలు, కట్టడాల చిత్రాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే పట్టణ ప్రణాళిక అధికారులు పరిశీలించి కొలతలు సేకరించి మొత్తం చెల్లించాల్సిన ఫీజు ఖరారు చేస్తారు.

అక్రమ నిర్మాణాలు ఎన్ని? ఒక్కో పట్టణ పరిధిలో బీపీఎస్ పరిధిలోకి వచ్చే అక్రమ నిర్మాణాలు ఎన్ని ఉన్నాయన్న ప్రాథమిక సమాచారాన్ని పంపించాలని పట్టణ ప్రణాళికా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలను వారంలో డీఎంఏ కార్యాలయానికి నివేదించనున్నారు. క్రమబద్ధీకరణ ద్వారా రూ.30 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వీటిని పురపాలికల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించనున్నారు.

(c) eenadu

గుండ్లకమ్మ గేట్లపై ప్రత్యేక దృష్టి: మంత్రి

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

యర్రబాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: గుండ్లకమ్మ ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం కొరిశపాడు మండలం యర్రబాలెంలో రూ.1.20 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు. పోలేరమ్మ తల్లి దేవాలయం ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం నియోజకవర్గ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయన్నారు. వైకాపా హయాంలో టెండర్లు పిలిచినప్పటికీ గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బిల్లులు చెల్లించడంతో పాటు మిగిలిన గేట్లకు మరమ్మతులు చేయించామని మంత్రి తెలిపారు. ఇకపై గేట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా గుండ్లకమ్మ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పునరావాస కాలనీల్లో మెరుగైన వసతుల కల్పిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రూ.40 కోట్లతో అవసరమైన గ్రామాలకు బీటీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎస్‌డీసీ శివజ్యోతి, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, విద్యుత్తుశాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, పీఆర్ ఎస్ఈ అశోక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, డీఈ శ్రీనివాసరావు, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ఈఈలు శ్రీహరి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శిశు వైద్యం.. ప్రైవేటుకు పరుగే

ఎన్ఎన్‌సీయూలో నలుగురు పిల్లల వైద్యుల పోస్టులు ఖాళీ

న్యూస్‌టుడే, బాపట్ల

కొత్తగా జన్మించిన శిశువులకు అత్యవసర వైద్య సేవలు అందించటానికి జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో ఆసుపత్రిలో 20 పడకలతో 2024 మార్చిలో ఎస్ఎన్‌సీయూను ఏర్పాటు చేసి ప్రారంభించారు. చిన్నారులకు చికిత్స అందించటానికి వార్మర్లు, ఫొటోథెరపీ యూనిట్లు ఏర్పాటు చేశారు. దీనికి నలుగురు వైద్యులు, స్టాఫ్‌నర్సులు, సిబ్బందిని నియమించాల్సి ఉంది. ప్రస్తుతం నలుగురు వైద్యులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖ ఈ నియామకాలు చేపట్టాల్సి ఉంది. వైద్యులు, సిబ్బంది లేకపోవటం వల్ల యూనిట్ పని చేయటం లేదు. చిన్నారుల కోసం గతంలో ఏర్పాటు చేసిన నవజాత శిశువుల స్థిరీకరణ విభాగం సైతం సరిగా పని చేయటం లేదు.

ఎస్ఎన్‌సీయూలో నిరుపయోగంగా వార్మర్లు

బాపట్ల ప్రాంతీయ వైద్యశాలలో శిశువులకు 24 గంటలూ అత్యవసర వైద్య సేవలు అందడం లేదు. స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)ను రూ.70 లక్షలు ఖర్చు పెట్టి 20 నెలల క్రితమే ఏర్పాటు చేసినా పిల్లల వైద్యులు లేక సేవలు కొరవడ్డాయి. ఆధునిక పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. శిశువులకు కామెర్లు సోకినా, శ్వాసకోస సంబంధ సమస్యలు వచ్చినా, ఇన్ఫెక్షన్లు సోకినా, తక్కువ బరువుతో ఉన్నా వైద్యం అందని దుస్థితి నెలకొంది. ఆసుపత్రిలో ప్రసవం జరిగినా ఏదైనా సమస్య వస్తే శిశువులతో తల్లిదండ్రులు ప్రైవేటు ఆసుపత్రికి పరుగు పెట్టాల్సి వస్తోంది.

నెలలో 70 ప్రసవాలు.. ఆసుపత్రిలో ప్రసవాల కోసం జిల్లాలో దూరప్రాంతాల నుంచి గర్భిణులు వస్తున్నారు. ప్రతి నెలా సగటున 70కు పైగా ప్రసవాలు జరుగుతున్నాయి. ఆరోగ్య సమస్యలతో పుట్టిన శిశువులకు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందటం లేదు. చిన్నారులను తీసుకుని బయట ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఇది పేదలకు భారంగా మారుతోంది. వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బందిని నియమిస్తే ఆసుపత్రిలో శిశువులకు 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుతాయి.

✦ ప్రస్తుతం ఆసుపత్రిలో పిల్లల వైద్యుడు ఒక్కరే ఉండటంతో ఓపీ సేవలు, పిల్లల వార్డులో వైద్యం అందించటానికే సమయం సరిపోతోంది. రాత్రిపూట అత్యవసర వైద్య సేవలు అందించటానికి ఎవరూ ఉండటం లేదు. సెలవు పెడితే ఓపీ సేవలు సైతం నిలిచిపోతున్నాయి. వైద్యశాలలో అత్యవసరంగా రెండో వైద్యుడి పోస్టు భర్తీ చేయాల్సి ఉంది. ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థ మాట్లాడుతూ ఎస్ఎన్‌సీయూలో పిల్లల వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్న విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్యునితో చిన్నారులకు అత్యవసర వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రకృతి సేద్యంతో నాణ్యమైన ఉత్పత్తులు

మాట్లాడుతున్న ఏడీఏ ధనరాజు

బాపట్ల, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు సాధించి ఆదాయాన్ని పెంచుకోవాలని ఏడీఏ ధనరాజు అన్నారు. జమ్ములపాలెం ఆర్ఎస్‌కేలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భూసారం కాపాడుకోవటం ద్వారా పంటల దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. బాపట్ల వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులు, చీడపీడలు తట్టుకుని అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలను రైతులు సాగు చేయాలని సూచించారు. ఎరువులు, పురుగుమందులను విచ్చలవిడిగా వాడరాదన్నారు. డాట్ కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అచ్యుత రామరాజు మాట్లాడుతూ ఆధునిక సాగు సాంకేతికత అందిపుచ్చుకుని పంటల సాగును లాభసాటిగా మార్చుకోవాలన్నారు. ఉద్యానపంటల సాగు ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. ఏవో శారద, పీఏసీఎస్ అధ్యక్షుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని రైతు మృతి

పుట్టావారిపాలెం (సంతమాగులూరు): లారీ ఢీకొని రైతు మృతి చెందిన ఘటన బుధవారం పుట్టావారిపాలెం కూడలిలో చోటు చేసుకుంది. ఎస్సై ఎం.పట్టాభిరామయ్య తెలిపిన వివరాల ప్రకారం.. . పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అచ్చెయ్యపాలేనికి చెందిన రైతు నాగేశ్వరరావు (54) ద్విచక్ర వాహనంపై వినుకొండ వైపు నుంచి నరసరావుపేట వైపు బయలుదేరారు. కూడలి సమీపంలోకి రాగానే అద్దంకి వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న సిమెంట్ కంటైనర్ లారీ అదుపు తప్పి రైతు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు

నెంబర్.1289/E4/2025 **పత్రికా ప్రకటన** తేదీ: 04.12.2025

వైద్య విద్య సంచాలకులు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క పరిపాలనా నియంత్రణలో గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు నందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన "Course Coordinator for NELS SKILL CENTER" (One Post) నందు నియామకం కొరకు ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు వారి ద్వారా ప్రకటన విడుదల చేయడమైనది.

వివరాల కొసము దయచేసి http://gunturmedicalcollege.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. దరఖాస్తులు స్వీకరించబడు తేదీ: 04.12.2025 నుండి ది:10.12.2025, దరఖాస్తు రుసుము: రూ.500/-లు

సం/- డా.యన్.వి.సుందరాచారి,
ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు.

ఆర్.ఓ.సి.నెం.229/2002/ఎ1 పురపాలక సంఘ కార్యాలయం, బాపట్ల. తేది.01.12.2025.

బహిరంగ వేలం ప్రకటన

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన పాత బస్టాండు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.3 (S.C కేటగిరి),11,12, ఇందిరా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.8,9,13,15,16,20 మరియు 21, రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.4,9,13,14,15 మరియు 17, యన్.టి.ఆర్. కూరగాయల మార్కెట్ నందలి వెలుపలి స్టాల్స్ నెం. ...

క్ర. నెం.	వేలం పాట వివరములు	వేలం ధరావత్తు	సాల్వెన్సీ వివరములు
1	పాత బస్టాండు మున్సిపల్‌షాపింగ్ కాంప్లెక్సునందలి షాపు నెం.3 (S.C కేటగిరి)	రూ 15,000/-లు	రూ 3,00,000/- విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు 15 సం॥ ల ... కావలెను.
2	ఇందిరా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సునందలి షాపు నెం.8,9, 13,15 16,20 మరియు 21	రూ 15,000/-లు	రూ 3,00,000/- విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు 15 సం॥ ల ... కావలెను.
3	రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సునందలి షాపు నెం.4,9,13,14 15 మరియు 17	రూ 15,000/-లు	రూ 3,00,000/- విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు 15 సం॥ ల ... కావలెను.
4	యన్.టి.ఆర్.కూరగాయల మార్కెట్ వెలుపలి స్టాల్సు 91,92,99,101 & 103	రూ 5,000/-లు	రూ 2,00,000/- విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు 15 సం॥ ల ... కావలెను.

సం/- కమిషనరు, బాపట్ల పురపాలక సంఘము

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచ్

స్వాధీనతా ప్రకటన

[illegible]

లాభసాటి వ్యవసాయం చేపట్టాలి

మాట్లాడుతున్న జిల్లా సంయుక్త కలెక్టర్ భావన

ఉప్పుటూరు (పర్చూరు): వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైతులు లాభాలను పొందాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన చెప్పారు. బుధవారం ఉప్పుటూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న యాంత్రీకరణ పథకాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఏ పంటలు సాగు చేయాలో తెలుసుకోవాలని సూచించారు. తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, ఏడీఏ ప్రవీణ, బాపట్ల వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ మురళీధర్ నాయక్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభానికి డీఎల్‌డీవో కార్యాలయాలు సిద్ధం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో బాపట్ల, రేపల్లె, చీరాలలో డీఎల్‌డీవో కార్యాలయాలు గురువారం ప్రారంభించటానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఆంజనేయ అగ్రహారం పాఠశాల సమీపంలో ముస్తాబు చేసిన డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రారంభించనున్నారు. కార్యాలయాల ద్వారా డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యకలాపాలను డీఎల్‌డీవోలు పర్యవేక్షించనున్నారు.

జిల్లాలో రూ.3,195 కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టులు

సూచనలు చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా రూ.3,195 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులతో వేగంగా అభివృద్ధి చెందుతోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పనుల పురోగతిపై కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యాటకపరంగా జిల్లా గొప్ప పురోగతి సాధిస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. వాడరేవు - పిడుగురాళ్ల 167ఏ ఎన్‌హెచ్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. వాగులు ఉన్నచోట చప్టాలు నిర్మించాలని, చీరాల వద్ద ఆర్వోబీ వేగంగా పూర్తి చేయాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయని తెలిపారు. గుంటూరు - నిజాంపట్నం ఎన్‌హెచ్ పనులు రూ.1702 కోట్లతో చేపడుతున్నట్లు చెప్పారు. రేపల్లె-నిజాంపట్నం మధ్య రూ.9.75 కోట్లతో చేస్తున్న రహదారి నిర్మాణ పనుల్లో జాప్యం ఉండరాదన్నారు. నిదుబ్రోలు-చందోలు రహదారి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. సమీకృత ఆక్వా పార్కుకు 108.36 ఎకరాలు కేటాయించగా ప్రస్తుతం 84.4 ఎకరాల్లో నిర్మాణానికి భూమిని సిద్ధం చేస్తున్నారన్నారు. సూర్యలంకలో రూ.97.52 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. హరిత రిసార్ట్స్ వద్ద రూ.7.50 కోట్లతో ఈతకొలను, కాటేజీలు నిర్మిస్తారన్నారు. రూ.451 కోట్లతో ప్రారంభించిన నిజాంపట్నం హార్బర్ విస్తరణ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. చీరాల ప్రాంతీయ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్, రూ.4 లక్షలతో సమీకృత ప్రయోగశాల నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. మత్స్యశాఖ డీడీ గాలి దేవుడు, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఆర్అండ్‌బీ ఈఈ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు.. పొదరిల్లు

నగరం, న్యూస్‌టుడే: నగరం మండలం బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన వెలగపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు ఇంటి చుట్టూ ఉన్న అరఎకరం ఖాళీ స్థలాన్ని మొక్కలతో నింపేశారు. డిగ్రీ కళాశాలలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన మొక్కలపై మమకారంతో వెళ్లిన ప్రతిచోట నుంచి ఏదొక మొక్క తెచ్చి పెరట్లో నాటడం అలవాటు చేసుకున్నాడు. కొబ్బరి, అరటి, తమలపాకులు, రంగుల గులాబీలు, వందల సంఖ్యలో పూలు, తీగ మొక్కలు, ఆకు కూరలు, కూరగాయలు ఇలా ఇంటినే పొదరిల్లుగా మార్చుకున్నారు. మొక్కలతో మండు వేసవిలోనూ వాతావరణం చల్లగా ఉంటుదంటున్నారు. 30 ఏళ్లుగా చెట్లను పెంచుతున్నారు.

పెరటి తోట వద్ద సుబ్రహ్మణ్యేశ్వరరావు

వాలీబాల్ విజేత బాపట్ల

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: రెడ్డిపాలెం గ్రామంలో శౌరి మహోత్సవాల సందర్భంగా మూడు రోజులుగా కొనసాగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. బాపట్ల జట్టు విజేతగా నిలవగా, బేతపూడి జట్టు రెండో స్థానం, మాచవరం జట్టు మూడో స్థానంలో నిలిచాయి. క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలను తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, క్రీడా అభిమానులు తరలివచ్చారు.

బీఈసీలో 6జీ పరిశోధన కేంద్రం

పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బన్సల్

బాపట్ల, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులకు 6జీ పరిశోధనలు సరికొత్త అవకాశాలు సృష్టిస్తాయని హెచినాయిక్స్ కంపెనీ సీఈవో హెచ్‌జీ ప్రసాద్ బన్సల్ అన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో 6జీ సాంకేతిక పరిజ్ఞానం పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావుతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. బన్సల్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన 50 మంది ఇంజినీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేస్తామని, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ సంస్థలతో కలిసి 6జీ అప్లికేషన్ల అభివృద్ధికి విద్యార్థులు పరిశోధనలు చేస్తారన్నారు. నూతన ఆవిష్కరణలకు పేటెంట్ ఇస్తామని తెలిపారు. బీఈఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తొలి 6జీ పరిశోధన అభివృద్ధి కేంద్రం బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు కావటం ఆనందంగా ఉందన్నారు. ఆధునిక సాంకేతికత అందిపుచ్చుకుని ప్రపంచ స్థాయిలో తమ ప్రతిభ చాటడానికి విద్యార్థులకు గొప్ప అవకాశం లభించిందన్నారు. కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ 2030 నాటికి ఈ పరిజ్ఞానం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఐవోటీ, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో పట్టు సాధించే వారే భవిష్యత్తు విజేతలుగా నిలుస్తారన్నారు. తొలుత బీఈసీ, హెచినాయిక్స్ మధ్య అవగాహన ఒప్పందం చేసుకుని పత్రాలు మార్చుకున్నారు. సంస్థ డైరెక్టర్ రాకేష్‌కుమార్ పండిట్, దక్షిణభారత అధిపతి కొండా రామ్మోహనరావు, సొసైటీ కరస్పాండెంట్ దొడ్డపనేని వెంకయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఈసీఈ విభాగాధిపతి చంద్రమోహన్, డీన్ నిరంజన్‌బాబు, ఆచార్యులు పాల్గొన్నారు.

రబీకి మెట్ట భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో మెట్ట భూముల్లో రైతులు మూడు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయవచ్చని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫాం సహ పరిశోధన సంచాలకుడు (ఏడీఆర్) డాక్టర్ ఎన్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ అన్నారు. లాం ఫాంలో 'న్యూస్‌టుడే'తో బుధవారం ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

మొక్కజొన్న సాగుకు మొగ్గు: గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మెట్ట భూముల్లో వరి పంట కోత కోసిన తర్వాత మొక్కజొన్న, శనగ, మినుము పంటలు సాగు చేసేందుకు అనుకూలమని తెలిపారు. డిసెంబరు నెలాఖరు వరకు పంటలు విత్తుకోవచ్చన్నారు. నాగార్జునసాగర్ కాలువ కింద ఆయకట్టుతో పాటు వర్షాధార భూముల్లో మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారన్నారు. ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి రానుండడం, క్వింటాకు రూ.2 వేల వరకు ధర లభించే అవకాశం ఉండడంతో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు.

★ శనగ పంటను డిసెంబరు 15 వరకు వేయవచ్చన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఈ పంటను రైతులు వేస్తారన్నారు.

★ మినుము పంట 75 నుంచి 80 రోజులు.. 80 నుంచి 90 రోజుల పంట కాల వ్యవధి వంగడాలు విత్తుకోవచ్చన్నారు. తేలికపాటి నేలల్లో ఎల్‌బీజీ-884, టీబీజీ-104 వంగడాలు, నల్ల నేలలు, నీటి సదుపాయం ఉన్న భూముల్లో ఎల్‌బీజీ-904, ఎల్‌బీజీ-932 అనుకూలమని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో విత్తనాలు విత్తుకోవచ్చన్నారు.

అక్కడక్కడా పెసర: మెట్ట భూముల్లో మొక్కజొన్న, శనగ, మినుము పంటల సాగు తర్వాత అక్కడక్కడా పెసర పంటను రైతులు సాగు చేస్తారన్నారు. ఆయా పంటలకు సంబంధించి విత్తనశుద్ధి చేసిన తర్వాతే విత్తుకోవాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు తీసుకుని పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, రిటైల్ ధర - 159, చికెన్ విత్‌స్కిన్ - 231, చికెన్ స్కిన్‌లెస్ - 262.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 268 చికెన్ స్కిన్‌లెస్ - 278.

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు, జరిమానా విధిస్తూ ఒంగోలు రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎస్కే రోషన్... బుధవారం తీర్పు ఇచ్చారు. వివరాలు ఇలా.. చీరాలకు చెందిన బి.సత్యనారాయణ వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన కె.రాధాకృష్ణ నుంచి రూ.4.50 లక్షలు అప్పుగా తీసుకున్నారు. బాకీ చెల్లింపు నిమిత్తం రూ.6 లక్షలకు చెక్కు ఇచ్చారు. ఖాతాలో తగినంత నగదు లేక అది చెల్లలేదు. విషయం నోటీసు ద్వారా తెలియజేసినా సరైన స్పందన లేకపోవడంతో కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి... నేరం రుజువు కావడంతో నిందితుడికి ఆరు నెలల జైలు, రూ.7 లక్షల జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌క్యాష్). ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT.వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq.Yards గజాలు Site 10,000+Sq.Ft విల్లా అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్ Ph.99662 28370.

JOBS

Wanted area SalesManager. Qua:Inter/Degre. Min Exp. 2Yrs in building Material Industry. Sal: 25K. Ema Timbers, Gnt. 9989920203.

Need Supervisor for Mirchi Business - Godown - Pls contact: 9032431999.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

Wanted Office asst. (male) Qua: Any Degree with Computer knowledge. Maxmuller Publication Guntur. 9494161313.

హోటల్ కుంభకర్ణ కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ-॥6) కావలెను. ✆ 80564 30833.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

జగన్ మోహన్ రైస్ మిల్లులో రైస్ డెలివరి చేయుటకు 2&3 వీలర్ వచ్చినవారు డెలివరి బాయ్స్ కావలెను. ✆ 93464 92827 & 98851 98095.

తెనాలిలోని ప్రముఖ సంస్థకు Tallyలో అకౌంట్స్ చేయగలిగిన అకౌంటెంట్స్ (M/F) కావలెను. కొత్తవారికి కూడా అవకాశం. ✆ 98483 42241.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

బాపట్ల
•బాపట్ల •రేపల్లె •వేమూరు

వేదాలు హైందవ సంస్కృతికి వెలుగు

బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: వేదాలు హైందవ ధర్మం ప్రపంచానికి అందించిన గొప్ప జ్ఞాన వెలుగులని శంకర విద్యాలయ కార్యదర్శి చలపతిరావు అన్నారు. శంకర వేద విద్యాలయ 109వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేదాలను నేటి తరానికి అందించటానికి విద్యాలయం కృషి చేస్తోందన్నారు. వేద విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తొలుత దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేద పండితులు జి.శివరామకృష్ణశర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పారు. విద్యాలయ ఉపాధ్యక్షుడు బాబూనాగేంద్ర, ప్రధానోపాధ్యాయులు అగ్నిహోత్ర అవధాని, సహ కార్యదర్శి భుజగేంద్ర మౌళి, అనంత గోపాలకృష్ణమూర్తి పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు అందజేత

క్రీడా దుస్తులు పొందిన విద్యార్థులతో నాయకులు, ఉపాధ్యాయులు

రేపల్లె అర్బన్: రేపల్లె గిరిజన బాలుర సంక్షేమ పాఠశాలలో బుధవారం జీవీకే ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 51 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఏఎస్‌పీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెదేపా నేత అనగాని శివప్రసాద్ హెచ్‌పి విద్యుత్తు మోటారు, 10 ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు పాఠశాలకు బహూకరించారు. కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, కొపనాతి రాజశేఖర్, పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ జయకుమార్, పీఈటీ లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? భట్టిప్రోలు జెండా చెట్టు వద్ద మురుగు రహదారిపైకి చేరింది. చిన్నపాటి వర్షం కురిసినా సమస్య తలెత్తుతోంది. **-జఫ్రుల్లా, భట్టిప్రోలు.** ✔ ఆ ప్రాంతంలో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లిస్తాం. **-నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు. -న్యూస్‌టుడే, భట్టిప్రోలు.**

? రేపల్లె మండలం బేతపూడి ముస్లిం కాలనీలో రెండు చేతి పంపులు పనిచేయడం లేదు. **-కరిముల్లా, స్థానికుడు** ✔ వెంటనే చేతిపంపులు బాగు చేయిస్తాం. **-నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, బేతపూడి.** ? రేపల్లె 17, 22 వార్డు మసీదు సమీపంలోనూ చేతిపంపులు పనిచేయడం లేదు. **-అశోక్, రాంమోహనరావు.** ✔ రెండు వార్డుల్లోని చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తాం. **-శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె. -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

మోగక నీటి గంట.. విద్యార్థులకు తంట

న్యూస్‌టుడే, అంకమ్మచెట్టు (రేపల్లె అర్బన్)

మధ్యాహ్న భోజనానికి సీసాల్లో నీరు తెచ్చుకున్న విద్యార్థులు

పాఠశాలల్లో పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు నిర్దేశించిన నీటి గంట కార్యక్రమం అమలు కావడం లేదు. పర్యవేక్షణ లోపాలతో ఇది ఎక్కడా మోగడం లేదు. విద్యార్థి దశ నుంచే పిల్లలతో తగినంత నీరుతాగించి పలు రుగ్మతలను దూరం చేయాలన్నదే ముఖ్య ఉద్దేశం. అయిదేళ్ల క్రితం వరకు పక్కాగా అమలయ్యేది. కరోనా మహమ్మారితో మరుగునపడింది. మరోవైపు పాఠశాలల్లో శుద్ధి చేసిన నీరు సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వంతోపాటు దాతలు, పలు స్వచ్ఛంద సంస్థలు బడుల్లో నీటిశుద్ధి యంత్రాలు అమర్చారు. అనేకచోట్ల ఇవి పనిచేయక నిరుపయోగంగా మారాయి. దీంతో విద్యార్థులు ఇంటి నుంచే నీటి సీసాలు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది.

	జిల్లాలో పాఠశాలలు	విద్యార్థులు
ప్రాథమిక	1098	62853
ప్రాథమికోన్నత	68	3235
ఉన్నత	239	28075

జిల్లాలో 1405 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 94,163 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వాస్తవంగా తగినంత మోతాదులో నిర్ణీత సమయం ప్రకారం నీరు తాగడం అలవాటు చేయాలి. పాఠశాలలో ఉదయం, మధ్యాహ్నంతోపాటు స్వల్ప విరామ సమయంలో విద్యార్థులు నీరు తాగేలా చర్యలు చేపట్టాలి. ఉదయం 10, 11.15గంటలు, మధ్యాహ్నం 2 గంటలు, చివరగా 3 గంటలకు నీటి గంట విధానాన్ని అమలు చేయాలని విద్యారంగ నిపుణులతోపాటు వైద్యులు సూచిస్తున్నారు.

తగినంత నీరు అవసరం

విద్యార్థులకు చిన్నతనం నుంచే తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు రోజుకు కనీసం రెండు నుంచి మూడున్నర లీటర్ల వరకు నీరు తాగేలా చూడాలి. ఇలా చేస్తే రుగ్మతలు దరిచేరవు. లేకుంటే అనారోగ్యం దరిచేరే అవకాశం ఉంటుంది. **-పృథ్వీగణేష్, సూపరింటెండెంట్ రేపల్లె ప్రభుత్వ వైద్యశాల**

అభాగ్యులకు అన్నదమ్ముల అండ

భోజనం చేస్తున్న వృద్ధులు

పేరలి (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే : ఆసరాగా నిలవాల్సిన కుటుంబ సభ్యులు భారమని వదిలేశారు. అలాంటి అభాగ్యులకు పేరలికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులైన అన్నదమ్ములు అండగా నిలిచారు. భోజనానికి ఇబ్బంది పడే వారిని గుర్తించి సమయానికి రెండుపూటలా పెడుతూ క్షుద్బాధ తీరుస్తున్నారు.

★ పేరలి పంచాయతీ మేకలవారిపాలేనికి చెందిన రవికుమార్, బాబూరావు కష్టపడి చదువుకుని నవోదయ పాఠశాలల్లో కొలువులు సాధించారు. అనంతరం గ్రామ ప్రజలకు సేవ చేయాలని తలంచారు. గ్రామంలో ఎవరి ఆదరణకు నోచుకోని అభాగ్యులను గుర్తించి వారికి నిత్యం భోజనం పెట్టేందుకు సంకల్పించారు. గ్రామంలో 25 మందికి ప్రతి రోజూ రెండు పూట్ల ఉచితంగా అన్నం పెడుతున్నారు. భర్త చనిపోయిన స్త్రీలు, దివ్యాంగులు, వృద్ధులకు తమ ఆదాయంలో కొంత సొమ్ము వెచ్చిస్తున్నారు. వంట చేసేందుకు ఇద్దరిని నియమించి వారికి ప్రతినెలా వేతనం చెల్లిస్తున్నారు. పండగల సమయంలో వృద్ధులకు దుప్పట్లు, చీరలు అందజేస్తారు.

తృప్తిగా ఉంది

వృద్ధులకు ఎనిమిదేళ్ల నుంచి భోజనం పెట్టడం సంతోషంగా ఉంది. అన్నదమ్ములం వేరువేరు చోట్ల ఉంటున్నా గ్రామంలోని వృద్ధులకు, దివ్యాంగులకు మాకు ఉన్నదాంట్లో సాయం చేస్తున్నాం. గ్రామస్థులకు చేయూతగా ఇస్తూనే ఉంటాం. **-రవికుమార్, బాబూరావు**

ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాల పంపిణీ

మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భట్టిప్రోలు మండలానికి చెందిన 11 మంది అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందారు. వారు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన పత్రాలను బుధవారం క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆనందబాబు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, నాయకులు జయశీలరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు మండలంలో రెండురోజులు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పర్యటిస్తారని మండల తెదేపా నాయకులు తెలిపారు. గురువారం ఇంటూరులో ద్వారకా లబ్ధిదారులకు పాడిపశువుల అందజేత, శుక్రవారం అమృతలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశంలో పాల్గొంటారని వివరించారు.

రూ.1.8 కోట్లతో దేవాలయాల అభివృద్ధి

నగరం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం హిందూ ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. మండల కేంద్రం నగరంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. రేపల్లె, బాపట్ల నియోజకవర్గాల పరిధిలోని ఆరు దేవాలయాలను రూ.1.8 కోట్లతో అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందన్నారు. భక్తుల భాగస్వామ్యంతో దేవాలయాల అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న సీఐ రాంబాబు, ఏడీ స్మిత

బాపట్ల, న్యూస్‌టుడే: సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో జూనియర్లను వేధిస్తే కేసులు నమోదై భవిష్యత్తు అంధకారం అవుతుందని బాపట్ల సీఐ రాంబాబు అన్నారు. వ్యవసాయ ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్, డ్రగ్స్ వ్యతిరేక సదస్సు బుధవారం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కరపత్రాలు, గోడ పత్రికలు ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ ర్యాగింగ్ కేసు నమోదైతే కళాశాల నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తారన్నారు. విష సంస్కృతికి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదవాలన్నారు. మాదకద్రవ్యాలు తీసుకోకూడదన్నారు. విక్రయాలు, అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల్లో వలలో చిక్కి మోసపోవద్దన్నారు. ఏడీ ఎల్.స్మిత మాట్లాడుతూ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. వ్యవసాయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. దేశ ప్రథమ రాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆచార్యులు రవిబాబు, కృపావతి, రామిరెడ్డి, విజయ్‌కుమార్, అశోక్‌కుమార్, పద్మతులసి పాల్గొన్నారు.

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి

విజేతకు బహుమతి అందజేస్తున్న అధికారులు, అతిథులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని వక్తలు అన్నారు. రేపల్లె భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వారి అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖాధికారి సురేష్, మండల ప్రత్యేకాధికారి సూర్యప్రకాశరావు, ఎంపీడీవో రవిబాబు, ఎంఈవో రత్నశ్రీధర్, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్‌బాబు, నాగమల్లేశ్వరరావు, పుణ్యవతి, అనురాధ, సీతామహాలక్ష్మి తదితరులున్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

అమృతలూరులో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

అమృతలూరు, భట్టిప్రోలు, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అమృతలూరు భవిత కేంద్రంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మైథిలి, గంగాభవాని, రాజు తదితరులు పాల్గొన్నారు. భట్టిప్రోలు భవిత కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ఎంఈవో నీలం దేవరాజ్ ప్రోత్సాహక బహుమతులు అందించారు. చెరుకుపల్లి భవిత కేంద్రంలో దివ్యాంగ బాలలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మండల విద్యాశాఖాధికారి నవీన్‌కుమార్ బహుమతులు అందించారు. భవితకేంద్రం ఉపాధ్యాయులు మహాలక్ష్మి, హెచ్ఈ పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ, సాంబయ్యనాయక్, తదితరులున్నారు.

పార్టీని బలోపేతం చేద్దాం

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తెదేపాను బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని పార్టీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. రేపల్లె తెదేపా కార్యాలయంలో బుధవారం పట్టణ, వార్డు కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 11 నుంచి 30 వరకు నాయకులు పర్యటించి సభలు నిర్వహించాలన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని తెలిపారు. కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మత్తాని మురళీధరరావు, శ్రీరామమల్లేశ్వరస్వామి దేవస్థాన పాలకమండలి సభ్యుడు జీవీ నాగేశ్వరరావు, మేకా రామకృష్ణ, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, నాగూర్ బాషా, మల్లికార్జునరావు, హారిక, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: మండల పరిధిలో విద్యా వాలంటీర్ల నియమకానికి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ప్రసాదరావు బుధవారం తెలిపారు. మరుపోలువారిపాలెం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లిషు, బాపట్ల సరస్వతీ మెమోరియల్ బాలికల పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లిషు, ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పోస్టులు ఒకటి చొప్పున ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఈనెల 5లోపు దరఖాస్తులు ఎంఈవో కార్యాలయంలో ఇవ్వాలని చెప్పారు.

పంటను కాపాడుకోవడానికి అవస్థలు

వేమూరు మండలం బలిజేపల్లిలో తడిసిన ధాన్యం గుట్టలు

మోదుకూరు (చుండూరు), వేమూరు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంటను తడకుండా కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. చాలా మంది రహదారి అంచులు, మరికొందరు అంతర్గత రోడ్లపై, నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో ధాన్యం ఆరబోశారు. బుధవారం కురిసిన వర్షానికి వేమూరు మండలం బలిజేపల్లిలో ధాన్యం గుట్టలు తడిచాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రంగుమారిన ధాన్యం కొనాలని రైతులు కోరుతున్నారు. చుండూరు మండలం మోదుకూరు, వలివేరు, చుండూరు తదితర గ్రామాల్లో రైతులు రోడ్ల పక్కన ఆరబోసిన ధాన్యం తడుస్తుందని ఆందోళన చెందుతున్నారు.

నిరుపయోగంగా ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రం

పెనుమూడి కరకట్ట పక్కన వ్యర్థాల గుట్ట

రేపల్లె మండలం పెనుమూడి వద్ద రూ.లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఇంటింటా తిరిగి సేకరించిన వ్యర్థాలను కార్మికులు కేంద్ర సమీపంలో గుట్టగా వేస్తున్నారు. దీంతో పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పేరుకున్న వ్యర్థాల గుట్టలు తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రవిబాబు మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

-న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

తొలగించారు... నిర్మాణమెప్పుడు?

కంకరరాళ్లతో రహదారి ఇలా..

బాపట్ల మండల పరిధి మరుప్రోలువారిపాలెం నుంచి కర్లపాలెం మండలం పేరలి గ్రామం వరకు ఉన్న తారురోడ్డును ఆరు నెలల క్రితం యంత్ర సాయంతో తొలగించారు. దానిపై గులకరాళ్లు పరిచారు. రోడ్డు 7.33 కి.మీ దూరానికి ప్రభుత్వం రూ.4.75 కోట్లు కేటాయించింది. పేరలి, కప్పలవారిపాలెం, ముత్తాయపాలెం, మద్దిబోయినవారిపాలెం, మరుప్రోలువారిపాలెం గ్రామాల వారు ఈ దారిని వినియోగిస్తారు. నెలలు గడుస్తున్నా రోడ్డును నిర్మించకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈవిషయమై పీఆర్ ఏఈ (ప్రాజెక్టు) శివరామకృష్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా జనవరిలో రోడ్డు పునర్నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. **-న్యూస్‌టుడే, బాపట్లటౌన్**

నేల వాలిన వరి

నగరంలో వరి చేను ఇలా..

నగరం, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావానికి నాలుగు రోజులుగా పడుతున్న తేలికపాటి జల్లులకు వరి పైర్లు అక్కడక్కడ నేల వాలాయి. వర్షానికి గాలులు తోడైతే పంట పనికి రాకుండా పోయేదని తీరం రైతులు చెబుతున్నారు. నగరం, పెదపల్లి, పూడివాడ, చిన మట్లపూడి, పెదమట్లపూడి, ఈదుపల్లి తదితర గ్రామాల్లో వేల ఎకరాలు కోతకు సిద్ధమయ్యాయి. వానలు లేకుంటే చాలా వరకు కోతలు కోసి కుప్పలు వేసేవారు. తుపాను రాకతో రైతులు కోతలు వాయిదా వేసుకున్నారు. మరో రెండు రోజుల పాటు వానలు ఉన్నాయంటూ వాతావరణశాఖ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన ఉంది.

పేదలకు దుప్పట్లు అందజేత

బాపట్లటౌన్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో బాపట్లలో 30 మందికి పేదలకు దుప్పట్లు అందజేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు శివాజీ గణేషన్ మాట్లాడుతూ ఒకరికి ఒకరు స్నేహపూర్వక వాతావరణంలో సహాయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీనివాసరావు, కృష్ణమోహన్, కోటేశ్వరరావు, జిలానీ, రామారావు, వెంకయ్య పాల్గొన్నారు. సీఐటీయూ నేత అగస్టిన్ తదితరులున్నారు.

పీజీఆర్ఎస్ వాయిదా

కొల్లూరు: మండల పరిషత్తు కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్‌ను వాయిదా వేసినట్లు ఎంపీడీవో నరసింహారావు బుధవారం తెలిపారు. తదుపరి నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

ధాన్యం కొనుగోలులో అలసత్వం తగదు

పెరవలి(వేమూరు), న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో అధికారుల అలసత్వం తగదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణమోహన్ ఆరోపించారు. మండలంలోని కోడిపర్రు, చావలి, పెరవలి తదితర గ్రామాల్లో రోడ్ల పక్కన ఆరోబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

కావూరు (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: కావూరు నాయీబ్రాహ్మణ కాలనీలోని శ్రీఅంకమ్మ దేవర గుడి శిథిలావస్థకు చేరింది. నూతన ఆలయ నిర్మాణానికి రూ.30లక్షల అంచనాతో గ్రామస్థులు నిర్మాణం మొదలు పెట్టారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రభుత్వం నుంచి బుధవారం రూ.20 లక్షలు మంజూరు చేయించారు.

విద్యార్థి సమగ్రాభివృద్ధే లక్ష్యం

కారంచేడు, న్యూస్‌టుడే : విద్యార్థి సమగ్రాభివృద్ధే లక్ష్యమని ఎంఈవో ఎం.వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల అకడమిక్ ఫోరం సభ్యులు తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి పాఠశాల అభివృద్ధికి సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఫోరం సభ్యులు రమేష్, బాబురావు, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, హెచ్ఎంసరోజినీ పాల్గొన్నారు.

నియామకం

వేమూరు: భాజపా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా యల్లమాటి దాసు నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు కె.బంగారుబాబు నుంచి ఆయన నియామక పత్రం అందుకున్నారు.

తాగునీటి వృథా

వృథాగా పోతున్న నీరు

పేరలి (బాపట్లటౌన్), న్యూస్‌టుడే: కర్లపాలెం మండల పరిధి పేరలి పంచాయతీలో ఆయుర్వేద వైద్యశాల సమీపంలో తాగునీరు వృథాగా పోతోంది. పైపునకు ఉన్న ఎయిర్‌వాల్ విరిగిపోవటంతో నెల రోజుల నుంచి మరమ్మతులు నిర్వహించలేదు. దీంతో నీరు కలుషితం అవుతున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈవిషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా స్పందించారు. గ్రామ కార్యదర్శితో మాట్లాడి వెంటనే పైపునకు మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.

వ్యవసాయ రంగంలోనూ ఉపాధి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల ఏడీ ప్రసూనరాణి

బాపట్ల, న్యూస్‌టుడే: వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉపాధి అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని ఏజీ కళాశాల ఏడీ ప్రసూనరాణి అన్నారు. ఏజీ కళాశాలలో జాతీయ వ్యవసాయ విద్య దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఏడీ మాట్లాడుతూ ఏజీ బీఎస్సీ కోర్సుల్లో విద్యార్థినులు ఎక్కువగా చేరి నాలుగేళ్లు కష్టపడి పట్టభద్రులు అవుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ విద్య ప్రమాణాల విషయంలో ఏజీ కళాశాల ముందుందని తెలిపారు. ఆచార్యులు రమాదేవి, జయలలిత, సుశీల, సంధ్యారాణి, తుషార, పాల్, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

సనాతనమైనది హైందవ ధర్మం

నగరం, న్యూస్‌టుడే: హైందవ ధర్మం సనాతనమైనదని సమరసత సేవా ఫౌండేషన్ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, యల్లాప్రగడ సీతాపతి అన్నారు. శ్రీపద్మావతి సమేత శ్రీనివాసుని కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన హైందవ సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పని చేస్తున్న హైందవ కమిటీ సభ్యులు సనాతన ధర్మాలను ప్రచారం చేయాలన్నారు. క్రమం తప్పకుండా సామూహిక హారతులు, కీర్తనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలన్నారు. యార్లగడ్డ చింతయ్య, వెకంట్రావు, చింతల మురళీ కృష్ణ, ఇతరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రసంగిస్తున్న ఆర్డీవో గ్లోరియా

కర్లపాలెం, కొల్లూరు, అమృతలూరు, భట్టిప్రోలు, రేపల్లెఅర్బన్, నగరం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఆర్డీవో గ్లోరియా తెలిపారు. పేరలి రైతు సేవా కేంద్రం వద్ద రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ డీపీఎం హుస్సేన్ మాట్లాడుతూ రైతుల నికర ఆదాయం పెంచడానికి ప్రకృతి వ్యవసాయం ఉపకరిస్తుందన్నారు. అనంతరం వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్‌ల ద్వారా పురుగుమందుల పిచికారీ ఉపయోగాలను వివరించారు. మండల వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్, తహశీల్దారు ఫాకీర్ పాషా, ఆర్ఐ మాధవ్ కిరణ్, తదితరులున్నారు. కొల్లూరు, అమృతలూరు మండలాల్లోనూ రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి బుష్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, తెదేపా మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, బాపట్ల ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి(ఎన్ఎఫ్ఏ) చందన, ఏవో భరత్‌కుమార్, ఏఈవో మౌనిక తదితరులున్నారు. భట్టిప్రోలు మండలంలోని పల్లెకోన రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ కార్యక్రమం అజెండాను వివరించారు. తహసీల్దారు శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దారు శాంతాలక్ష్మి, ఏవో బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె: మాట్లాడుతున్న అనగాని శివప్రసాద్

రేపల్లె మండలంలో..

రేపల్లె మండలంలోని 17 రైతు సేవా కేంద్రాల్లో బుధవారం రైతన్నా మీకోసం నిర్వహించారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అరవపల్లి, కారుమూరులో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సూర్యప్రకాశరావు, ఎంపీడీవో రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్‌బాబు, ఏవో మహేష్, కార్యదర్శి బాషా తదితరులు పాల్గొన్నారు. నగరం మండలం చినమట్లపూడిలో తెదేపా నేత అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు సూత్రాలు అమలు చేస్తున్నారన్నారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభం వచ్చే పంటలవైపు రైతులు అడుగులు వేయాలన్నారు. ఆర్డీవో రామలక్ష్మి, ఏవో రమేష్, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో బొర్రా శ్రీను తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ శివారున కంకటపాలెం రైల్వేగేటు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో యువకులు హర్షవర్ధన్, మణికంఠ బుధవారం రాత్రి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్రగాయమై పరిస్థితి విషమంగా ఉన్న హర్షవర్ధన్‌ను వైద్యుడు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడి అదృశ్యంపై కేసు

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని రైలుపేటకు చెందిన సాయికుమార్ అనే యువకుడు గృహ నిర్మాణానికి వచ్చిన రుణం సొమ్ము రూ.2 లక్షలు తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. స్థానికంగా సెలూన్ నడుపుతున్న అతడు అప్పులు చేశాడు. తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు యువకుడి అదృశ్యంపై పట్టణ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు.

(c) eenadu

చీరాల

•చీరాల • అద్దంకి • పర్చూరు

రుణాలు ఇవ్వండి.. వసూలు చేయండి

అద్దంకి, న్యూస్‌టుడే : రుణాలు ఇవ్వడంతో పాటు రుణాల కంతులు వసూలు చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉంటుందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు శివకృష్ణ అన్నారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద వివిధ బ్యాంక్ అధికారులు, మెప్మా, వెలుగు, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఐదు డ్రోన్ కెమెరాలకు రుణాలు ఇవ్వగా అవన్నీ అద్దంకి మండలానికే కేటాయించినట్లు ఏవో వెంకటకృష్ణ చెప్పారు. నమ్మకం కలిగిన వారికి రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉంటాయని ఎల్‌డీఎం వెల్లడించారు.

గొడుగులు పంపిణీ

మార్టూరు, న్యూస్‌టుడే : రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో బుధవారం రోడ్లపై తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వారి సౌకర్యార్థం ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎం.సాంబశివరావు, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి జి.రవికుమార్ పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం మార్కెట్ కూడలిలో ప్రయాణికుల కష్టాలకు తెర పడనుంది. కొన్నేళ్లుగా బస్టాండ్ సదుపాయం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. గ్రామానికి చెందిన దాత చేగూడి సుబ్బయ్య (విశ్రాంత ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ) తన తల్లిదండ్రులు చేగూడి శ్రీరాములు, జయమ్మ జ్ఞాపకార్థం బస్టాండ్ నిర్మాణానికి ముందుకు రావడంతో బుధవారం శంకుస్థాపన చేశారు.

డిప్యూటీ డీఈవో ఆకస్మిక సందర్శన

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: పర్చూరు డిప్యూటీ డీఈవో గంగాధర్ ఏల్చూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఉపాధ్యాయులు బోధన పద్ధతులను ఆయన పరిశీలించి, సూచనలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

స్పందనకు వందనం

తొలగించిన చెత్త.. బందావారి వీధిలోని కాన్వెంట్ ఎదురుగా చెత్త పేరుకుపోయింది. ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి బుధవారం తీసుకొచ్చారు. దీనికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్ర పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు **- న్యూస్‌టుడే, వేటపాలెం**

చెట్ల తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

అద్దంకి: అద్దంకి భవానీ కూడలి సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఎదుట విద్యుత్తు నియంత్రిక చుట్టూ అల్లుకున్న చెట్లను అధికారులు తొలగించారు. గత నెల 14న 'అల్లుకున్న తీగ తొలగించరే' అన్న శీర్షికతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు అధికారులు తీగలను తొలగించారు.

తపాలా సేవలు పునరుద్ధరణ.. సాంకేతిక లోపం కారణంగా గత నెలాఖరులో నాలుగు రోజుల పాటు నిలిచిన తపాలా సేవలు మరమ్మతుల అనంతరం పునఃప్రారంభమయ్యాయి. గతనెల 26న ఈనాడులో ప్రచురితమైన 'అద్దంకిలో నాలుగురోజులుగా నిలిచిన తపాలా సేవలు' కథనానికి అధికారులు స్పందించారు. బీఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి సేవల్ని పునరుద్ధరించారు.

పనుల్లో జాప్యం.. ప్రజల్లో అసహనం

ఇటీ ఎన్‌హెచ్ ఆర్వోబీ నిర్మాణం తీరు

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: వాడరేవు - పిడుగురాళ్ల ఎన్‌హెచ్ 167ఏ నిర్మాణంలో అవాంతరాలు ఎదురవుతున్నాయి. పర్చూరు నుంచి వాడరేవు వరకు అన్ని చోట్ల ప్రధాన పనులు పూర్తి చేసిన అధికారులు ఈపూరుపాలెం వద్ద పనులు పూర్తి చేయడం లేదు. ఈపూరుపాలెం రైల్వే ట్రాక్‌పై ఆర్వోబీని పూర్తి చేయాల్సి ఉండగా..రైల్వే శాఖ వీటికి సంబంధించిన పనులు కొన్ని కొర్రీలు వేసినట్లు సమాచారం. ఇక్కడ పనులు జరగాలంటే రైల్వే అధికారుల అనుమతి అవసరం. దీంతో దీనికి సంబంధించిన దస్త్రాన్ని ఎన్‌హెచ్ అధికారులు పంపగా..అక్కడ నుంచి కొన్ని అనుమానాలు వ్యక్తం చేస్తూ..తిరిగి పంపారు. ముఖ్యంగా పనులు జరిగే సమయంలో రైళ్లు, ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలియజేయాలని అడిగినట్లు తెలిసింది. దీంతో ఎన్‌హెచ్ అధికారులు తగిన సమాధానాలు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఎన్‌హెచ్ నిర్మాణం పూర్తై ప్రయాణాలు ప్రారంభం కావడానికి ఎంత కాలం పడుతుందో తెలియని పరిస్థితి ఉంది. దీనిపై ఎన్‌హెచ్ 167ఏ డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ..రైల్వే అధికారుల అనుమానాలను నివృత్తి చేసే పనిలో ఉన్నామని మరో నెల రోజులలో పనుపూర్తి కావచ్చని తెలిపారు.

ఈపూరుపాలెం కాలువపై వంతెన నిర్మాణం

నిర్మాణాలు పూర్తయ్యేనా.. సేవలు అందేనా?

కడవకుదురు సచివాలయం-2 పరిధిలో సుమారు 2,300 మంది జనాభా ఉన్నారు. వీరిలో 85 శాతం మంది ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారే. దళితవాడలోని ఎస్సీ సామాజిక భవనంలో సచివాలయం-2 కార్యాలయం ఉంది. ఈ కార్యాలయానికి సుమారు 60 మీటర్ల దూరంలో తూర్పుగా రాష్ట్రీయ రహదారి పక్కన వంద శాతం ఉపాధి నిధులు రూ. 23.40 లక్షలతో ఆర్‌బీకే భవనం, ఉపాధి, వైద్యశాఖల చెరో యాభై శాతం నిధులు రూ.21.80 లక్షలతో హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించారు. వైకాపా హయాంలో ఇంకా కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలాయి. అప్పటి నుంచి ఆ రెండు భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. ఈ విషయమై పంచాయతీరాజ్‌శాఖ ఏఈ దండమూరి దాస్‌ను వివరణ కావాల్సిన నిధుల వివరాల సమాచారంతో కూడిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని, నిధులు విడుదలైతే పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కడవకుదురు (చినగంజాం)

అసంపూర్తిగా సచివాలయం ఆర్‌బీకే, హెల్త్ సెంటర్ భవనాలు

చేపల చెరువుల పరిశీలన

వేదరమెట్ల, అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి మండలం మణికేశ్వరం, కొరిశపాడు మండలం అనమనమూరు గ్రామాల్లో సాగుచేస్తున్న చేపల చెరువులను అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. చెరువుల్లో వ్యర్థాలు వేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి మణికేశ్వరం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ఎస్‌డీసీని వెంటనే చెరువులను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. చెరువులను పరిశీలించిన ఎస్‌డీసీ పూర్తి నివేదికను మంత్రికి అందజేస్తామని తెలిపారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, అద్దంకి, కొరిశపాడు తహసీల్దార్లు శ్రీచరణ్, జీవీ సుబ్బారెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

చెరువును పరిశీలిస్తున్న ఎస్‌డీసీ శివజ్యోతి, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

పోలీసు స్టేషన్‌లో ర్యాంపు ఏర్పాటు

వేటపాలెం, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌కు వచ్చే విభిన్న ప్రతిభావంతులకు సౌకర్యంగా ఉండేలా ర్యాంపును ఎస్సై జనార్దన్ ఏర్పాటు చేయించారు. దీన్ని దివ్యాంగురాలైన అవ్వమ్మతో బుధవారం ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న వారికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. వీరికి అవసరమైన బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేశారు.

ర్యాంపు ప్రారంభిస్తున్న దివ్యాంగురాలు

దివ్యాంగుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

చినగంజాం, ఇంకొల్లు, మేదరమెట్ల, పర్చూరు, అద్దంకి, మేదరమెట్ల, సంతమాగులూరు, చీరాల గ్రామీణం, వేటపాలెం, న్యూస్‌టుడే: దివ్యాంగుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. చినగంజాం వెలుగు డీఆర్డీ ఆధ్వర్యంలో పూలవారిపాలెం వెంకటేశ్వర కల్యాణ మండపంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 350 మందికి చెవిటి మిషన్లు, నడుం, మోకాలి బెల్టులు, చేతికర్రలు, వీల్ ఛైర్లు ఎమ్మెల్యే అందజేశారు. దివ్యాంగులు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. డీఆర్డీ కార్యాలయానికి ఏడాది పొడవునా వచ్చే దివ్యాంగుల భోజన ఏర్పాట్ల నిర్వహణకు విక్రం నారాయణరావు రూ.75,555 సమకూర్చగా వాటిని ఆయన తండ్రి విక్రం వెంకట్రావు, ఎమ్మెల్యే ఏలూరి ఏపీఎంకు పెద సుబ్బారావుకు అందజేశారు. రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్, సంతరావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి లవన్న, డీఎల్‌డీవో పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ✦ చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, భవిత కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగ దినోత్సవం నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ✦ ఇంకొల్లు భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఏఎస్‌వో సాగర్ పాల్గొన్నారు.

స్టాల్స్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

చీరాల, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం రైతుకు మేలు చేసే ప్రభుత్వమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమం బుధవారం పాపాయిపాలెంలోని రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా చూసేందుకు ఎత్తిపోతల పథకాలను మరమ్మతులు చేపట్టామన్నారు. దీనిపై తాను అసెంబ్లీలో మాట్లాడి అన్నదాతల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినట్లు వివరించారు. యువనేత గౌరి అమర్‌నాథ్, ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, మునిసిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు, వ్యవసాయాధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ✦ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పురపాలికలో పార్టీ జెండా రెపరెపలాడాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

పూనూరు: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి

రైతుకు లాభం రావాలి.. **శింగరకొండపాలెం (అద్దంకి), న్యూస్‌టుడే :** వ్యవసాయం చేసే రైతుకు ఆదాయం రావాలని, రాష్ట్ర వార్షిక ఆదాయం పెరగాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎఫ్రాయిం అన్నారు. శింగరకొండ సచివాలయం వద్ద జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమం ఏడీఏ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయంతో పాటు ఉద్యాన, మత్స్య, పట్టు పరిశ్రమల ద్వారా 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026 రబీ వరకు రైతులు చేపట్టాల్సిన పంటల సాగు, ఆదాయం పెంపు తదితర అంశాలపై కార్యశాల నిర్వహించారు.

పూనూరు (యద్దనపూడి): పూనూరులో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని కోరారు. ఏవో కుమారి, డిప్యూటీ ఎంపీడీవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శత్రువుల్ని జయించిన ధీశాలి 'ప్రసన్నాంజనేయుడు'

శింగరకొండ (అద్దంకి): అంతర్గత, బహిరంగ శత్రువుల్ని జయించిన అతి బలవంతుడు ఆంజనేయస్వామి అని వేదపండితులు వంగల హరిశంకరావధాని అన్నారు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద అంజన్న మాల దీక్ష చేపట్టిన భక్తులు బుధవారం విరమణ చేశారు. బాపట్ల, పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 350 మంది భక్తులు దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

దీక్ష విరమణకు వచ్చిన భక్తులు

భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతం.. **శింగరకొండ (అద్దంకి):** శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి అద్దంకి దత్తపాదుకా క్షేత్రం వద్ద బుధవారం హనుమత్ వ్రతం నిర్వహించారు. బల్లికురవ మండలం కొండాయపాలేనికి చెందిన దాత ధూళిపాళ్ల రామగోవింద దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ప్రత్యేక పూజ అనంతరం హనుమత్ వ్రతం జరిగింది. భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

అలంకరణలో ఆంజనేయస్వామి

అస్తవ్యస్తంగా ఆఖరి మజిలీ కేంద్రం

స్థానిక బాలికోన్నత పాఠశాల సమీపంలోని హిందూ శ్మశాన వాటిక అస్తవ్యస్తంగా తయారైంది. అందులోనే చెత్త చెదారం వేస్తున్నారు. ఇక లోపలికి వెళదామంటూ దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి ప్రహరీ నిర్మించాలని ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడ లేకపోవడంతో మూగజీవాలు, పందులు, కుక్కలు నిత్యం సంచరించడంతో ఆ ప్రాంతంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీనికితోడు అంత్యక్రియలు నిర్వహించేందుకు వెళ్లే వారు కూర్చోవడానికి కనీసం షెడ్డు, బెంచీలు లేవు. చేతిపంపు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి దీని చుట్టూ ప్రహరీ నిర్మించి, కనీస వసతులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఈపూరుపాలెం (చీరాల అర్బన్)**

రోడ్డుపైనే మురుగు.. తొలగించరూ

మండలంలోని మైలవరం శివాలయం సమీపంలో మురుగు రోడ్డుపైకి చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సోమవారం గ్రామంలోకి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. తక్షణం మరమ్మతులు చేయాలని మంత్రి సూచించారు. ఆమేరకు పంచాయతీరాజ్ ఏఈ ఎల్.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి సయ్యద్ బాజీ మాట్లాడుతూ రెండు రోజుల్లో రహదారిపై చేరిన మురుగును తొలగిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం (అద్దంకి)**

కూలే వరకు స్పందించరా!

కళ్లెదుటే విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి కూలేస్థితికి చేరినా ఆ శాఖ అధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. విద్యుత్తు సబ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో పర్చూరు మార్కెట్ యార్డుకు పక్కన ఉన్న ఇంకొల్లు- పర్చూరు రహదారిలో విద్యుత్తు స్తంభం ఒకవైపు ఒరిగి ప్రమాద భరింతగా మారింది. సంబంధితాధికారులు ప్రమాదం జరగకముందే విద్యుత్తు స్తంభాన్ని నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పర్చూరు**

విద్యాలయం చుట్టూ దట్టంగా చెట్లు

గుంటుపల్లి కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం వెలుపల దట్టంగా చిల్లచెట్లు పెరిగాయి. 266 మంది విద్యార్థినులు అక్కడ విద్యా, వసతి పొందుతున్నారు. చుట్టూ దట్టంగా పెరిగిన చెట్ల కారణంగా విష పురుగులు ఆవరణ లోపలకు వస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులంతా ఇదే రహదారిలో ప్రయాణిస్తున్నా విద్యార్థుల రక్షణ అంశం గురించి పట్టించుకోవటం లేదని వారు ఆందోళన చెందుతున్నారు. తక్షణం చెట్లను తొలగించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటుపల్లి (బల్లికురవ)**

ద్విచక్ర వాహనాల చోరీలపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జమ్ములపాలేనికి చెందిన ఎం.మాధవరావు ఈనెల 1న పట్టణంలో ఓ శుభ కార్యక్రమానికి ద్విచక్రవాహనంపై వచ్చారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పార్కు వద్ద బండి నిలిపి పనిమీద పక్కకు వెళ్లి వచ్చాడు. ఈలోపు వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై జి.రాజ్యలక్ష్మి కేసు నమోదు చేశారు. ✦ స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద పట్టణానికి చెందిన పొదిలి అరవిందబాబు బుధవారం తన ద్విచక్ర వాహనాన్ని నిలిపాడు. ఆ తరువాత పని ముగించుకుని వచ్చి చూడగా వాహనం కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై రాజ్యలక్ష్మి కేసు నమోదు చేశారు.

ఇద్దరు వ్యక్తుల అదృశ్యంపై..

చీరాల అర్బన్: పట్టణంలోని విఠల్ నగర్‌కు చెందిన తన భర్త జమ్ముల వెంకట్రావు గత నెల 24 ఇంటి వద్ద నుంచి పనికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల వద్ద విచారించినా ప్రయోజనం లేకపోవడంతో భార్య ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.వాణిశ్రీ తెలిపారు.

రామ్‌నగర్(అద్దంకి) : మేదరమెట్ల రహదారి నీటి శుద్ధి కేంద్రం నిర్వహిస్తున్న ఎన్.అనిల్‌కుమార్ గతనెల 28 నుంచి అదృశ్యమయ్యాడు బంధువుల ఇళ్లకు కుటుంబసభ్యుల వద్ద వాకబు చేయగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఆమేరకు భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఏడుకొండలు తెలిపారు.

చరవాణిల చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

మార్టూరు: చరవాణి చోరీ కేసులో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఉప్పతళ్ల అశోక్‌కుమార్‌ను అరెస్టు చేసినట్లు బుధవారం మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు తెలిపారు. మంగళవారం వేకువజామున రాజుపాలెం కూడలి సమీపంలోని రెస్ట్ ఏరియాలో పనులకు వచ్చిన పశ్చిమ బెంగాల్‌కు చెందిన కార్మికులు నిద్రిస్తున్నప్పుడు అశోక్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు మూడు చరవాణిలను దొంగలించారన్నారు. సైట్ ఇంజినీర్ సుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు.

మహిళపై దాడి

చిన్నకొత్తపల్లి (అద్దంకి), న్యూస్‌టుడే : చిన్నకొత్తపల్లికి చెందిన బి.నాగమ్మపై ఆమె ఇంటి పక్కన నివాసముంటున్న శివపార్వతి మంగళవారం కర్రతో దాడిచేసి గాయపరిచింది. ఇంటి పక్కన గొర్రెల దొడ్డి నుంచి దుర్వాసన వస్తుందంటూ దూషిస్తున్న శివపార్వతిని బాధితురాలు ప్రశ్నించింది. దీంతో నిందితురాలు తనపై కర్రతో దాడి చేసినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.

90 గ్రాముల గంజాయి స్వాధీనం

చినగంజాం, న్యూస్‌టుడే: అక్రమంగా గంజాయి కలిగి ఉన్న ఇద్దరి వ్యక్తులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై శీలం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... చినగంజాం పంచాయతీ పరిధిలోని రాజమాత కాలనీకి చెందిన మామిళ్ల రాజ్‌కుమార్, పల్నాడు జిల్లా చిలుకలూరిపేట మండలం బొప్పూడి పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీకి చెందిన మల్లా వెంకటేశ్వర్లు అనే ఇద్దరు యువకులు 90 గ్రాముల గంజాయితో బుధవారం చినగంజాం వై జంక్షన్ వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న ఇద్దరిని చీరాల కోర్టులో హాజరు పర్చగా వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్సై వివరించారు.

నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పర్చూరు, మార్టూరు, కారంచేడు, న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్ననాటి నుంచే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు, పర్చూరు, కారంచేడు ఎస్సైలు జీవీ చౌదరి, షేక్.ఖాదర్‌బాషాలు సూచించారు. మార్టూరులోని శ్రీహర్షిణీ, పర్చూరులోని ఆక్స్‌ఫర్డ్, కారంచేడులోని వైఎన్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వండి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి కోరారు. పంగులూరులో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు.

ఉపాధి పనులు ముమ్మరంగా జరగాలి

అద్దంకి, న్యూస్‌టుడే : ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగాలని ఎంపీడీవో బి.వరూధిని అన్నారు. బుధవారం ఉదయం ఉపాధి హామీ కార్యాలయం వద్ద క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. కొత్తగా మంజూరు అయిన 259 నీటి కుంటలను వెంటనే ఏర్పాటు చేయించాలని సూచించారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో తొలి నేత్రదానం

అద్దంకి: వాసవీ క్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో బుధవారం తొలి నేత్రదానం జరిగింది. హిందీ ఉపాధ్యాయుడిగా పని చేసిన కె.రామారావు(82) మృతి చెందారు. ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులు అంగీకరించారు. ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు చెందిన బృందం అద్దంకి వచ్చి.. మృతుని కార్నియాను సేకరించి భద్రపరిచారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ బాధ్యులు ఊటుకూరు ఉమా అన్నపూర్ణ, రాజా, ఆదినారాయణ, రమణ పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల వద్ద వివరాల పట్టిక ఉంచండి

అద్దంకి: రేషన్ దుకాణాల వద్ద వివరాల పట్టిక అందుబాటులో ఉంచాలని తహసీల్దార్ జి.శ్రీచరణ్ అన్నారు. పట్టణంలోని 7, 9, 11 రేషన్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. నాలుగు రోజుల ముందుగా వృద్ధులకు అందించే రేషన్ సరకుల విషయంలో డీలర్లు పోటీపడి యంత్రాలతో పర్యటిస్తుండటాన్ని తహసీల్దార్ హెచ్చరించారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

చీరాల, న్యూస్‌టుడే : ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేష్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు.

FIVE STAR Business Finance Limited
ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: కొత్త నెం.27, పాత నెం.4, టేలర్స్ రోడ్, కిల్పాక్, చెన్నై-600010. CIN: L65991TN1984PLC010844
బిడ్డింగ్ నోటీసు ద్వారా బహిరంగ వేలం – అనుబంధం–IV-A [రూల్ 8 (6) నిబంధనను చూడుము]
స్థిరాస్తి అమ్మకము కొరకు విక్రయ ప్రకటన
దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీత దిగువ వివరించబడిన స్థిరాస్తిని ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి తనఖా పెట్టడమైనదని మరియు SARFAESI చట్టం 2002 మరియు అందలి రూల్స్ యొక్క నియమాలకు అనుగుణంగా అధీకృత అధికారిచే సదరు స్థిరాస్తిని ('సెక్యూర్డ్ ఆస్తి/ ప్రాపర్టీ') స్వాధీనపరచుకోవడమైనదని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. దిగువ వివరించబడిన విధంగా [illegible]
[illegible]
వేలం తేదీ / సమయం: 07-01-2026 ఉ॥గం 10:30 నుండి మ॥గం 1:30 వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 22-12-2025 ఉ॥గం॥10-00 గం. నుండి సా.4.00 గం. వరకు
[illegible]
తేదీ: 04-12-2025, ప్రదేశం: చీరాల — సం/- అధీకృత అధికారి, ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

ఈనాడు చిత్తూరు

గురువారం డిసెంబరు 4, 2025

ఆకలి తీర్చి.. దప్పిక మరచి..!

• మధ్యాహ్న భోజన వేళ విద్యార్థులు ఇక్కట్లు
• ఆరుబయట వంటతో అన్నంలోకి దుమ్ము, ధూళి

ఇది గుడిపల్లెలోని జడ్పీ ఉన్నత పాఠశాల. ఇక్కడ 470 మంది విద్యార్థులు చదువుతున్నారు. బుధవారం 404 మంది హాజరయ్యారు. గతంలో ఇచ్చిన నీటిశుద్ధి యంత్రం పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులు ఇళ్ల నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా దీనికి మరమ్మతులు చేస్తే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

పాఠశాలలకు వచ్చే చిన్నారులు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని మరింత మెరుగుపరిచింది. రోజూ మెనూను సక్రమంగా అమలు చేస్తున్నారు. ఎంఈవో-2లు రోజూ పర్యవేక్షిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా అడపాదడపా అన్నం గట్టిగా ఉండటం, ముద్దగా తయారవుతోన్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. కొన్నిచోట్ల రక్షిత నీటిశుద్ధి యంత్రాలు లేకపోవడం, మరమ్మతులకు గురవ్వడం, వంట చేసే ప్రదేశాలు శుభ్రంగా లేకపోవడం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్నిచోట్ల స్థలాభావంతో ఆరుబయటే వండుతున్నారు. ఫలితంగా దుమ్ము, ధూళి చెలరేగి వంటల్లో పడుతున్నాయి.

మరమ్మతులు చేస్తేనే..

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ప్రధానంగా ఆర్వో ప్లాంట్లు లేకపోవడమే సమస్యగా మారింది. వైకాపా హయాంలో 'నాడు-నేడు' కింద తొలి, రెండో విడత పనులు చేపట్టిన పాఠశాలల్లో వీటిని అమర్చినా నిర్వహణ కరవైంది. దీంతో అవి మూలకు చేరాయి. సంబంధిత ఏజెన్సీలకు ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇచ్చినా బాగు చేయడానికి ముందుకు రావడంలేదు. పలుచోట్ల ఉపాధ్యాయులే కొంత మొత్తం వేసుకుని మరమ్మతులు చేయిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో అలాగే వదిలేయడంతో విద్యార్థులు బయట నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. పలువురు మధ్యాహ్న సమయంలో పాఠశాలల వద్దే ఇక్కట్లు పడుతున్నారు. కుప్పం, పలమనేరు, శ్రీకాళహస్తి, గూడూరు, సత్యవేడు నియోజకవర్గాల్లో ప్రధానంగా మరమ్మతులు చేయాలి.

చిత్తూరు జిల్లాలోని పాఠశాలలు: 2,436
• విద్యార్థులు: 1,33,917 మంది

వర్షమొస్తే అంతే

జిల్లాలోని దాదాపు 30 శాతం పాఠశాలలకు సరిపడా వంటగదులు లేవు. దాంతో ఆరుబయటే భోజనాలు వండుతున్నారు. ఇలాంటి చోట వర్షం వచ్చినప్పుడు అవస్థలు ఎదురవుతున్నాయి. పలమనేరు, పుంగనూరు, సత్యవేడు, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఈ దుస్థితి అధికంగా ఉంది. వరండాలు సరిగ్గా లేక చెట్ల కింద తినాల్సి వస్తోంది.

ఈనాడు- చిత్తూరు, న్యూస్‌టుడే బృందం

715 మందికి జేఎల్ఎంలుగా ఉద్యోగోన్నతి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న జేఎల్ఎం-2(ఎనర్జీ అసిస్టెంట్ల)లకు శుభవార్త. ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వీరికి జేఎల్ఎంలుగా ఉద్యోగోన్నతి కల్పించి విద్యుత్తు శాఖలో విలీనం చేస్తూ బుధవారం ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఉత్తర్వులతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 715 మంది, జిల్లాలో 352 మంది ఉద్యోగోన్నతి పొందారు. వీరికి ఎస్పీడీసీఎల్ ఉద్యోగులకు వర్తిస్తున్న సర్వీసు నిబంధనలన్నీ వర్తింపజేస్తారు. తమకు ఉద్యోగోన్నతి కల్పించి సంస్థలో విలీనం చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. వినియోగ దారులకు మెరుగైన సేవలందించి సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఒడిసిపట్టి.. ఒడిలో నింపి..

ఏర్పేడులోని తిరుపతి ఐఐటీ ఆవరణలోని చెరువులు ఇవి. వర్షాకాలంలో కొండల్లోంచి జాలువారే ఊటజలాలు వృథా కాకుండా కాలువల ద్వారా ఇక్కడి నీటి వనరుల్లోకి చేరేలా చేశారు. వీటిని ఏకంగా 8.37 కోట్ల లీటర్ల నీటి లభ్యతకు వీలయ్యేలా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఊటజలాలతో ఇక్కడి చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి, ఏర్పేడు

జిల్లాలో సీఐల బదిలీ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో సీఐలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పలమనేరులో విధులు నిర్వర్తిస్తున్న కె.మురళీమోహన్‌ను చిత్తూరు ఎస్‌బీకి, పూతలపట్టులో ఉన్న ఇ.కృష్ణమోహన్‌ను చిత్తూరు వీఆర్‌కు పంపారు. చిత్తూరు వీఆర్‌లో ఉన్న డి.గోపిని పూతలపట్టుకు బదిలీ చేశారు. బదిలీ అయిన వారందరూ వెంటనే రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు.

రేపు తితిదే డయల్ యువర్ ఈవో

ఫోన్ నం 0877-2263261

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు స్థానిక అన్నమయ్య భవనంలో జరగనుంది. భక్తులు తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫోన్‌చేసి సందేహాలు, సూచనలపై మాట్లాడవచ్చన్నారు.

నాయుడుపేట మండలం కాపులూరు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల అవస్థలు

దిత్వా దడ.. జనం గడగడ

కోట మండలం విద్యానగర్ ఉపకేంద్రంలో నీరు

దిత్వా తుపాను ధాటికి చిట్టమూరు, తడ, చిల్లకూరు, పెళ్లకూరు, కోట వంటి తీర ప్రాంతాలు చివురుటాకులా వణికాయి. గత అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఏకమయ్యాయి. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. తడ మండలంలో దాదాపు 850 ఎకరాల మేర వరి పంట నీట మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. చేనిగుంట, గ్రద్దగుంట, కొండూరు, కాదలూరు, మాంబట్టు, వెండ్లూరుపాడు, పాములమిట్ట, కారిజాత, వాటంబేడు పంచాయతీల్లోని పొలాలు ముంపులో చిక్కుకున్నాయి. పెరివయవట్టు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలోకి నీరు రావడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. గోడ కూలి రేణుకమ్మ(59) మృతి చెందిన ఘటన బుధవారం తొట్టంబేడు మండలంలోని కాసరంలో చోటుచేసుకుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రేణుకమ్మ నివాసముంటున్న పూరిగుడిసె మట్టిగోడలకు తేమచేరడంతో కుప్పకూలింది. రేణుకమ్మ శిథిలాల కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

– న్యూస్‌టుడే బృందం

పాసా.. ఫెయిలా.. చెప్పండి సారూ..!

ఎస్వీయూ డిగ్రీ ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షలు జరిగి ఎనిమిది మాసాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఫలితాలు విడుదల చేయకపోవడం గమనార్హం. మరోవైపు ఈ నెల 9 నుంచి 3, 5 సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి.

ఈ నేపథ్యంలో మొదట రాసిన పరీక్షల్లో పాసయ్యామా.. లేదా అనే సందిగ్ధత విద్యార్థుల్లో నెలకొంది.

సాధారణంగా పరీక్షలు నిర్వహించిన 45 నుంచి 60 రోజుల్లోగా ఫలితాలు వెల్లడిస్తారు. గరిష్ఠంగా 75 రోజులు. తరువాత సప్లిమెంటరీకి అవకాశం కల్పిస్తారు.

పరీక్షలు నిర్వహించిన తేదీలు (2,4 సెమిస్టర్లు): ఏప్రిల్ 23 నుంచి 30 వరకు

పరీక్షలు రాసింది: సుమారు 24 వేల మంది

అస్తవ్యస్తంగా నిర్వహణ

యూనివర్సిటీ పరీక్షల విభాగం అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలున్నాయి. సమర్థంగా పరీక్షలు నిర్వహించే అధికారులు లేకపోవడం.. అక్కడి సిబ్బందికి వీటిపై పట్టులేకపోవడంతో ఫలితాల విడుదలలో జాప్యం జరుగుతుందని సమాచారం. పరీక్షల విభాగంలో అదనపు సమయం పని చేస్తే వర్సిటీ అదనంగా డబ్బులు చెల్లిస్తోంది. కొంతమంది సిబ్బంది అదనపు సమయం పని చేసినట్లు చూపించి డబ్బులు జేబులో వేసుకుంటున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే ఫలితాల వెల్లడిలో జాప్యం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

త్వరలో వెల్లడిస్తాం: ఆచార్య నరసింగరావు, వీసీ

పరీక్షల విభాగం అధికారులతో మాట్లాడి జాప్యంపై ఆరా తీస్తా. త్వరలోనే ఫలితాలు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటా. లోపాలను సరిదిద్ది విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూస్తా.

హస్తకళ గ్రామానికి ఊపిరి

ప్రారంభం కానున్న హస్తకళ గ్రామ భవన సముదాయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హస్తకళలకు కాణాచిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కేంద్రంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్తకళ గ్రామం (క్రాఫ్ట్ విలేజ్) ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. వైకాపా హయాంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కేంద్రం నుంచి నిధులు సమకూరినా, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వని కారణంగా పనులు ప్రారంభించిన ఏడాదిన్నరకే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆగిపోయాయి.

శ్రీకాళహస్తి కలంకారీతో పాటు ఇక్కడి కొయ్య బొమ్మలకు గుర్తింపు ఉంది. ఏర్పేడులోని మాధవమాల, పాపానాయుడుపేట, కేవీబీపురంలోని కర్లపూడి, బీఎన్‌కండ్రిగలోని పల్లమాలతో పాటు తిరుపతి గ్రామీణ ప్రాంతాల్లో వెదురుతో చేసే వస్తువులకు డిమాండ్ ఉంది. చేనేత వస్త్రాలకు గుర్తింపు లభిస్తోంది. పర్యాటకుల ఆసక్తికి తగ్గట్టుగా హస్తకళల గ్రామం (క్రాఫ్ట్ విలేజ్) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

'కూటమి' నిర్ణయంతో ఆశలు: హస్తకళా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో కళాకారుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర హస్తకళాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ఇటీవల ఇక్కడి పనులు పరిశీలించారు. నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. 30 రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లు, ఉత్పత్తుల విక్రయాలకు 130 ఎంపోరియాలను అభివృద్ధి చేస్తున్నట్లు కళాకారులకు హామీ ఇచ్చారు. ఆడియో విజువల్ గది, శిక్షణ గదులతో పాటు పర్యాటకులు, హస్తకళాప్రియుల కోసం ఫుడ్‌కోర్టు తదితర వసతులు అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.

• ప్రాజెక్టు: హస్తకళ గ్రామం
• మంజూరైన నిధులు: రూ.9.25 కోట్లు
• భవన నిర్మాణాలకు: రూ.7.55 కోట్లు
• తొలి విడత కేటాయింపు: రూ.4.77 కోట్లు
• ప్రాజెక్టు పరిధిలోని కళాకారులు: 10 వేల మందికిపైనే

కాపరు వైరు స్వాహాపై విజిలెన్స్ విచారణ

ఈనాడు కథనానికి స్పందన

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: చిత్తూరు గిరింపేటలోని 220 కేవీ ఉపకేంద్రంలో కాపరు వైరు స్వాహాపై ట్రాన్స్‌కో విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టింది. 'ఈనాడు'లో ఈ నెల 2న 'కాపరు వైరు స్వాహా', ఏపీ ట్రాన్స్‌కోలో రాత్రి వేళ రహస్యంగా తరలింపు?' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విజిలెన్స్ ఎస్సై వెంకటసుబ్బమ్మ, సిబ్బంది ఉప కేంద్ర ప్రాంగణంలో ట్రంచ్ కాపరు రాడ్ లూప్‌లైన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి కాపరు రాడ్ లూప్‌లైన్ కనబడకుండా పైభాగంలో ఏర్పాటు చేసిన పలకలు పలుచోట్ల తొలగించినట్లు గుర్తించారు. ఆపై రికార్డులు పరిశీలించారు. పెద్దఎత్తున వైరు రహస్యంగా తరలించారని గుర్తించారు. దీనిపై లోతైన దర్యాప్తు జరిగితే అవినీతి, అక్రమాలు వెలుగుచూస్తాయని ఆ శాఖ అధికారులే చెబుతున్నారు. దీనిపై ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్పీ జనార్దన్‌నాయుడిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తమ అధికారుల నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఉన్నట్టా.. లేనట్టా..?

37,634 స్మార్ట్ బియ్యం కార్డులు వెనక్కి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: ప్రజాపంపిణీ వ్యవస్థలో అక్రమాల అడ్డుకట్టకు కూటమి ప్రభుత్వం నూతన స్మార్ట్ బియ్యం కార్డులు జారీ చేసింది.. దీనిలో భాగంగా సెప్టెంబరులో 5,27,680 స్మార్ట్ బియ్యం కార్డులు జిల్లాకు అందజేసింది.. రెండు నెలలకు పైగా గడిచినా నేటికీ ఇంకా 37,634 కార్డులు పంపిణీకీ నోచుకోకపోవడం గమనార్హం.. దీంతో ఆయా కార్డుల సరెండర్‌కు కసరత్తు ప్రారంభించారు.

మొత్తం స్మార్ట్ కార్డులు:	5,27,680
పంపిణీ అయినవి:	4,90,046
మిగిలినవి:	37,634

ఎక్కడున్నారో..

జిల్లాలో 37,634 కార్డులు పంపిణీ కాలేదు. ఈ లబ్ధిదారులు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. వీటి పంపిణీకి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నవంబరు 30 వరకు గడువు ఇచ్చింది. వీటి పంపిణీ ఎందుకు జరగలేదో కారణాలు పేర్కొంటూ వివరణ ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. తదనుగుణంగా జిల్లా అధికారులు నివేదించే పనిలో నిమగ్నమయ్యారు.

అక్రమ మ్యాపింగ్‌తోనే..

గత వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా మ్యాపింగ్ చేపట్టారు. వారు ఇష్టానుసారంగా తప్పిదాలకు పాల్పడ్డారు. లబ్ధిదారులను, కార్డులను నిర్దేశిత చౌక దుకాణంలో కాకుండా మరో ప్రాంతంలో ఉన్నట్లు చూపుతూ మ్యాపింగ్ చేశారు. దీంతో తమ కార్డు ఎక్కడ ఉందో లబ్ధిదారులకు తెలియని పరిస్థితి. మృతి చెందిన సభ్యుల పేర్లను కార్డుల నుంచి తొలగించలేదు. కార్డుల్లోని తప్పులు సరిదిద్దకుండానే సచివాలయ సిబ్బంది ప్రభుత్వానికి నివేదించారు. ఆపై కొత్త కార్డులు ఇచ్చేశారు. అప్పట్లో బియ్యం పంపిణీలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం కూడా అదే జాబితాను అనుసరించడంతో ప్రస్తుతం పెద్ద సంఖ్యలో కార్డులు మిగిలిపోయాయి. మిగిలిపోయిన కార్డులు నాటి వైకాపా పాలనలో జరిగిన అక్రమాలకు నిలువెత్తు సాక్ష్యమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తాళపత్ర దహనం.. దీపోత్సవ వైభవం

శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తితో పాటు దీపాల ఊరేగింపు

అగ్నికి ఆహుతి అవుతున్న తాళవృక్షం

తమిళ కార్తికం, కృత్తిక నక్షత్రం పురస్కరించుకుని బుధవారం రాత్రి శ్రీకాళహస్తిలో నిర్వహించిన చొక్కాని ఉత్సవం కనులపండువగా సాగింది. ఆలయ ఆవరణలోని నగరి కుమారుల మండపం వద్ద చొక్కాని మానును ఏర్పాటు చేసి అగ్నికి ఆహుతి చేశారు. తాటి చెట్టు బెరడుకు పత్రాలను గూడుగా అమర్చి ముక్కంటి ఆలయం నుంచి తీసుకువచ్చిన బాలాదీపాలతో వాటిని వెలిగించారు. అనంతరం రక్షను తీసుకువచ్చి అంజి వినాయక స్వామి ఆలయం వద్ద కొలువుదీరిన ఉత్సవర్లకు పెట్టి ధూపదీప, నివేదనలు సమర్పించారు.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

నిఘా ఏమైనట్టు..!

మళ్లీ మొదలైన దళారుల దందా

క్యూలైన్లల్లో గంటల తరబడి దర్శనానికి నిరీక్షిస్తున్న సామాన్య భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు అడ్డుకట్ట పడటం లేదు. అడుగడుగునా నిఘా ఉన్నా వారిని పూర్తిస్థాయిలో నియంత్రించడంలో ఎలా విఫలమవుతున్నారో ఆ ముక్కంటికే తెలియాలి. దీనికితోడు ఆలయపరంగా తీసుకువచ్చిన నిబంధనలు దళారులకు సిరులు కురిపిస్తున్నాయి.

'అంతరాలయం' కుదింపు

రద్దీ సమయాల్లో రూ.500 టికెట్‌లో అంతరాలయ దర్శనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్న కారణంగా శని, ఆది, సోమవారాల్లో అంతరాలయ దర్శనాల సమయం కుదించారు. తద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం తగ్గి దళారులు బాగుపడ్డారు తప్ప ఒరిగింది లేదు.

టికెట్లు లేకుండా దర్శనాలు

టికెట్టు లేకుండా దర్శనాలకు అనుమతించకూడదనే నిబంధన ఉంది. ప్రారంభంలో తూచా పాటించారు. ఐదుగురుంటే కనీసం రూ.200 శీఘ్ర దర్శనం మూడు టికెట్లు తీసుకుంటూ వచ్చారు. ఆ నిబంధన కాస్త అటకెక్కింది. దీంతో మళ్లీ సి'ఫార్సు' దర్శనాలు అధికమై పోయాయి.

కుదింపు సమయంలో ఎవరినీ అంతరాలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించినా యథేచ్ఛగా ఉచితంగా జరిగిపోతున్నాయి.

సి'ఫార్సు'లకే పెద్దపీట..

సిఫార్సు దర్శనాలకు తీసుకెళ్లే వారి వివరాలు ఇదివరకు నమోదు చేసేవారు. దీంతో దళారులు, ఇతరులు కొంత భయపడుతూ వచ్చారు. భక్తులను మోసాలకు గురిచేసే దళారులను గుర్తించడం, పోలీసులకు అప్పగించడం, కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ ఆలయ పరిసరాల్లో కనిపించకుండా ఉండేలా చర్యలు తీసుకుంటూ వచ్చారు. ఇప్పుడా పరిస్థితి వెతికినా కనిపించడం లేదు. దళారుల నియంత్రించలేకపోతున్నారు.

అయ్యో.. మకనా

ఏనుగు కళేబరం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ వేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో బుధవారం 25 ఏళ్ల వయసున్న మకనా ఏనుగు చికిత్స పొందుతూ మృతి చెందింది. గత నెల 30 తేదీన చిత్తూరు పశ్చిమ రేంజ్ పరిధి పరదరామి రిజర్వ్ ఫారెస్ట్‌లోని గుడ్డివాని చెరువు సమీపంలో తీవ్రంగా గాయపడి, కదల్లేని స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం జూ పార్కుకు తరలించారు. మెరుగైన వైద్యం అందించినా కోలుకోలేదని క్యూరేటర్ సెల్వం తెలిపారు. పోస్టుమార్టమ్ నివేదిక ప్రకారం.. ఏనుగు తన గుంపులో జరిగిన పోరాటం (ఇన్‌ఫైటింగ్) కారణంగా గాయపడిందని, గుంటలో పడిపోయి ఎక్కువసేపు నీటిలో ఉండటంతో అంటువ్యాధికి గురైందని తెలిపారు. తుంటి (హిప్) కాడో-వెంట్రల్ డిస్‌లొకేషన్, మూత్రాశయంలో చీము ఏర్పడటంతో రక్తం విషపూరితమై ఏనుగు మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు.

నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాక

రాష్ట్రవ్యాప్తంగా డీడీవోల ప్రారంభం

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు చిత్తూరులో పర్యటించనున్నారు. ఆయన గురువారం ఉదయం 8.50 గంటలకు గన్నవరం విమానాశ్రయంలో బయలుదేరి 9.50 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో చిత్తూరుకు చేరుకుని 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య నగరంలోని రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డిప్యూటీ డెవలప్‌మెంట్ ఆఫీస్ (డీడీవో)ను ప్రారంభిస్తారు. అదే సమయంలో రాష్ట్రంలోని కార్యాలయాలన్నింటినీ వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించనున్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన ఏర్పాట్లను పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. భద్రతపై ఎస్పీ తుషార్‌డూడి.. అధికారులకు దిశానిర్దేశం చేశారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల్లో, రూ.300 ఎస్‌ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 64,684 మంది భక్తులు దర్శించుకున్నారు.

104 FM Tirupati
ఈ FM 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

కడా పరిధిలో అత్యవసర అభివృద్ధికి రూ.15 కోట్లు విడుదల

కుప్పం పట్టణం: కడా పరిధిలో అత్యవసర అభివృద్ధికి రూ.15 కోట్లను బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రజాప్రతినిధుల పర్యటనలో భాగంగా ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులను సమస్యలను పరిష్కరించేందుకు అత్యవసర అభివృద్ధికి ప్రస్తుతం నిధులు అవసరమని కలెక్టర్ ప్రభుత్వానికి విన్నవించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రూ.15 కోట్ల నిధులు కడా ఖాతాకు జమచేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

శబరిమల యాత్ర విషాదాంతం

తండ్రీకుమారుల దుర్మరణం

వేణు, నరేష్ (పాతచిత్రాలు)

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: అయ్యప్పమాల ధరించి శబరిమలై యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారులు దుర్మరణం పాలయ్యారు. బీఎన్‌కండ్రిగ మండలం కారణికి చెందిన కుర్ల నరేష్(32) వరదయ్యపాళెం మండలం ఇందిరానగర్ పంచాయతీ పద్మావతిపురంలో నివాసం ఉంటున్నారు. రెండు లారీలు నడుపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏటా అయ్యప్పమాల వేసుకొనే తను తండ్రి వేణు(55), చిన్నకుమార్తె చాతుర్య(9)లతో కలిసి సోమవారం కారులో శబరిమలైకు బయలుదేరారు. మంగళవారం ఉదయం దర్శనం అనంతరం తిరుగుప్రయాణంలో విషాదం చోటుచేసుకుంది. కేరళలోని తేని-దిండిగల్ మార్గంలో పెరియకుళం గ్రామం వడుగపట్టి బైపాస్ రోడ్డు వద్ద కారు అదుపుతప్పింది. పక్కనున్న కాజ్‌వేను ఢీకొట్టి గుంతలో పడింది. ఈ ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాలపాలైన వేణును స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. కుమార్తె చాతుర్య ప్రమాదం నుంచి బయటపడింది. డ్రైవరు మునితేజ కాళ్లు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు భక్తులకు తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

10వ వర్ధంతి

మంచికి మారుపేరుగా నిలిచి, ప్రేమానురాగాలను పంచిన శ్రీమతి జి.స్వర్ణలత గారు మా నుండి దూరమై నేటికి 10 సం॥లు గడిచిననూ నీ మధురస్మృతులు మరువలేకున్నాము. నీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని మనసారా కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో..

ఇట్లు:
భర్త: డా॥ జి.సదాశివయ్య, M.D., Prof. of Medicine, Retd. Medical Superintendent SVRRGGH, Tirupati
Clinic: 6-1-74, వరదరాజనగర్, తిరుపతి. Cell: 85001 70074

శ్రీమతి జి.స్వర్ణలత
జననం: 24.05.1964 మరణం: 04.12.2015

కుమారుడు: జి.మురళీధర్, M.Tech
కుమార్తె: జి.భార్గవి, B.Tech (USA)
కోడలు: జి.ఇందిరాప్రీతి, MBA
అల్లుడు: ఎం.బాలపరమేశ్వరరావు, M.Tech (USA)
మనవరాలు: జి.లిషిక మీనాక్షి
మనుమడు: ఎం.నిర్వాన్

(c) eenadu

ఏనుగులకు ట్రాప్

ఏనుగుల జాడ తెలుసుకోవడానికి ట్రాప్ కెమెరాలు అమర్చుతున్నట్లు చిత్తూరు డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ట్రాప్ కెమెరాల్లో రికార్డయిన సమాచారం ప్రకారం పులులు, చిరుతలు, ఏనుగుల జాడ గుర్తిస్తారు. గ్రామాల్లో ఏనుగుల కదలికలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో చిరుతలు, ఏనుగుల సమాచారం తెలిపి వారిలో భయం పోగొట్టడానికి ఈ కెమెరాలు సహకరిస్తాయన్నారు. ప్రస్తుతం డ్రోన్లతో ఏనుగుల జాడ తెలుసుకోవడానికి యత్నిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 12 కి.మీ. దూరం వేలాడే సోలార్ కంచె నిర్మించామని, మరో 9 కి.మీ. నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. **- న్యూస్‌టుడే, పలమనేరు**

అడుగేస్తే పడిపోతావ్..

పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ శివారు పులిచెర్ల మార్గంలో ఉన్న ఓ నీటి కుంట మైదానాన్ని తలపిస్తోంది. గ్రామంలోని వృథా నీరు, వర్షపు నీరు ఆ కుంటలోకి చేరి అక్కడ నీరు కనిపించకుండా మొత్తం గుర్రపు డెక్క కప్పేసింది. రోడ్డుపై వెళ్లే వారికి ఇది పచ్చటి మైదానంలో కనిపిస్తుంది. దీనివల్ల దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-ఈనాడు, చిత్తూరు**

జల కళ.. ఆశల వల

తిరుపతి - శ్రీకాళహస్తి మార్గంలోని తొండమనాడు చెరువు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దిత్వా వర్షాలకు వరద భారీగా చేరుతుండటంతో బుధవారం సాయంత్రం కలుజు పారింది. ఇక్కడే యువకులు చేపలు పడుతూ కనిపించారు. **- ఈనాడు, తిరుపతి**

చేయలేకపోతే తప్పుకోండి

స్టేజ్-I గుత్తేదారుపై కలెక్టర్ మండిపాటు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: 'చేయలేకపోతే తప్పుకోండి.. బియ్యం సరఫరా మేం చేసుకోగలం.. మావల్ల అవుతోంది.. మీలో మార్పు రాకపోతే చర్యలు తప్పవంటూ' పౌరసరఫరాల సంస్థ స్టేజ్-1 గుత్తేదారుపై.. కలెక్టరు సుమిత్‌కుమార్ మండిపడ్డారు. నాలుగు నెలలుగా చౌక దుకాణాలు, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలకు నిత్యావసరాల సరఫరాలో తీవ్ర జాప్యం కొనసాగుతోంది. గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా ఏర్పేడు గోదాము నుంచి మండల నిల్వ కేంద్రాల(ఎంఎల్ఎస్)కు బియ్యం సకాలంలో చేరకపోవడంతో చౌకదుకాణాలకు సరఫరా ఆలస్యమవుతోంది. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆయన బుధవారం సాయంత్రం పౌరసరఫరాల సంస్థ డీఎం లక్ష్మి, ఏర్పేడు గోదాం మేనేజరు శాస్త్రి, స్టేజ్-1 గుత్తేదారుతో మాట్లాడారు. సకాలంలో బియ్యం సరఫరా చేయలేకపోతే తప్పుకోవాలని, తహసీల్దార్ ఆధ్వర్యంలో సరఫరా చేయిస్తామని స్పష్టం చేశారు. తీరు మారకుంటే సరఫరా బాధ్యతల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. నిర్ణీత రోజుల్లో సరకుల సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

గురుతర బాధ్యత.. సేవలతో సార్థకత

నారాయణవనం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడమే కాదు.. సామాజిక సేవలతో పాఠశాల ప్రగతిలో భాగస్వాములు కావడం తమ గురుతర బాధ్యతగా భావిస్తున్నారు.. వృత్తికి అదే సార్థకత అని చాటి చెబుతున్నారు నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం మనోహరి, బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దాసరి మునెయ్య.

విద్యార్థులు ప్రదర్శిస్తున్న కవులచిత్ర పటాలు

ప్రగతికి దారి.. సేవలో 'మనోహరి'

తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో మౌలిక వసతులకు తన సొంత నిధులు వెచ్చించడం, దాతల నుంచి సమీకరించడం ఆమె నైజం. నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం మనోహరి ప్రతి విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థులకు రాత పుస్తకాలు, ఆటపరికరాలు, విద్యా ఉపకరణాలు అందిస్తున్నారు. గతంలో పనిచేసిన నింద్ర పాఠశాలకు విద్యార్థుల సమావేశమందిరానికి రూ.1,12,000 వితరణగా అందించారు. పాలమంగళం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు నిర్మిస్తున్న భోజనశాలకు రూ.లక్ష వ్యయం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న నారాయణవనం పాఠశాలలో షెడ్డు నిర్మాణానికి రూ.50వేలు విరాళంగా అందించారు. లక్కీఫర్ యూ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.15 లక్షల వ్యయంతో మినీ ఆడిటోరియం నిర్మించేలా కృషి చేశారు. బాలికలకు నాప్‌కిన్లు అందించడం, చేతిరాత నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహించడం, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజులు చెల్లించడం వంటి సేవలను గుప్తంగా చేస్తున్నారు.

తెలుగుతల్లి ఒడిలో 'దాసరి'

విద్యార్థులతో మమేకమై వినూత్న విద్యాబోధనతో నైపుణ్యాన్ని ప్రోత్సహించడం, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సొంత నిధులతో తెలుగు భాషాభివృద్ధికి కృషిచేయడం బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దాసరి మునెయ్య ప్రత్యేకత. నైట్ విజన్ పేరుతో రాత్రివేళ విద్యార్థుల ఇంటికి వెళ్లి పర్యవేక్షించడం ద్వారా చదువుపై దృష్టి సారించేలా కృషిచేశారు. సాహిత్యంపై మక్కువతో శ్రామిక, కర్షక, సైనికుల గొప్పతనంపై కవితలు, బాలల కోసం 200 పద్యాలు రాసి బాలకవి మిత్ర పురస్కారం అందుకున్నారు. పాఠశాలలో మరుగునపడ్డ గ్రంథాలయాన్ని పునరుద్ధరించారు. విద్యార్థుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, కథలు, పాటలు, బుర్రకథలు చెప్పడం ద్వారా మరుగునపడిన కళలు ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది తెలుగు భాషా దినోత్సవాన పట్టాభిషేకం పేరుతో 120 మంది కవుల చిత్రపటాలు సొంతనిధులతో తయారు చేయించి ప్రదర్శించారు. దీనిపై ప్రపంచ సాహితీసంస్థ శ్రీశ్రీకళావేదిక ద్వారా తెలుగుతేజం పురస్కారాన్ని అందుకున్నారు.

ఉపాధి ఉద్యోగులకు బీమా

ఉమ్మడి జిల్లాలో 1,779 మందికి భద్రత

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించింది.. శ్రామికులతో పాటు ఉద్యోగులకూ భరోసా కల్పించేలా బీమా సదుపాయం అమలు చేయాలని నిర్ణయించింది.. ఉద్యోగులకు ప్రమాదం వాటిల్లితే కుటుంబాలకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టింది.

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీవోలు, ఈసీలు(ఇంజినీరింగ్ కన్సల్టెంట్), సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పొరుగు సేవల సాంకేతిక సహాయకులు ఈ బీమా పొందేందుకు అర్హులు. ఉమ్మడి జిల్లాలో 1,779 మందికి బీమా భద్రత ఉంటుంది. ఇది వర్తించాలంటే ఉపాధి హామీలో ఉద్యోగం చేస్తున్న వారికి ఎస్‌బీఐలో ఖాతా ఉండాలి. లేనివారు కొత్తగా తెరవాలి. అప్పుడే బీమా వర్తిస్తుంది. రూ.10-25 వేల మధ్య వేతనం పొందే వారికి రూ.3 లక్షలు వ్యక్తిగత బీమా వర్తిస్తుంది. రూ.25-రూ.50 వేల మధ్య వేతనదారులు రూ.12 లక్షల బీమాకు అర్హులు. రూ.50 వేలు-రూ.లక్ష మధ్య వేతనం పొందేవారికి రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది.

చిత్తూరు జిల్లాలో ఇలా..
సాంకేతిక సహాయకులు: 100 మంది ఈసీలు: 31
ఏపీవోలు: 29 కంప్యూటర్ ఆపరేటర్లు: 60 క్షేత్ర సహాయకులు: 667

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేసేందుకు అర్హులు ఈనెల 5లోగా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో వరలక్ష్మి బుధవారం తెలిపారు. జిల్లాలో 34 ఖాళీలు ఉన్నాయని, అందులో ఎస్జీటీలు 11, మిగిలిన స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల్లో రానున్న ఐదునెలలు బోధించాల్సి ఉంటుందన్నారు. స్కూల్ అసిస్టెంట్లకు నెలకు రూ.12,500, ఎస్జీటీలకు రూ.10వేలు వేతనంగా అందజేస్తామని, ఆసక్తిగల వారు సంబంధిత ఎంఈవో కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

దివ్యాంగులకు అండగా ఉంటాం: ఎస్పీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: దివ్యాంగులకు అండగా ఉంటామని ఎస్పీ తుషార్ డూడి అన్నారు. స్థానిక బీసీ భవన్‌లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి రంగాలతో పాటు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండటంతో పాటు, క్రీడా రంగంలో సైతం దివ్యాంగులు రాణిస్తున్నారన్నారు. దివ్యాంగుల కోసం ఉన్న పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి సమయంలోనైనా సహాయం చేయడానికి పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు. క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేసిన వారికి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం నాయకులను సత్కరించారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్, డీఆర్వో మోహన్‌కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి ఏడీ విక్రమ్ కుమార్‌రెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడి

28 మండలాల్లో వర్షం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో బుధవారం జిల్లా వ్యాప్తంగా ముసురు పట్టి వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిరుజల్లులు పడటంతో వాహనదారులు, ప్రజలు ఒకింత అవస్థలు పడ్డారు. తుపాను ప్రభావంతో మంగళవారం రాత్రి జిల్లాలోని 28 మండలాల్లో వర్షం కురిసింది. విజయపురం మండలంలో 24.2 మి.మీటర్లు, కార్వేటినగరం 18.0, వెదురుకుప్పం 12.6, సోమల 12.4 మి.మీటర్లు కురవగా.. మిగిలిన మండలాల్లో చిరుజల్లుల వర్షపాతం నమోదైంది.

పుత్తూరులో కాసం ఫ్యాషన్స్ ప్రారంభం

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం సినీనటి, ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్ కాసం ఫ్యాషన్స్‌ను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పుత్తూరులో కాసం బ్రదర్స్ 22వ స్టోర్స్ ప్రారంభానికి తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని, అధునాతన కలెక్షన్లతో కాసం ఫ్యాషన్స్ పేరుగాంచిందన్నారు. అనంతరం ఆమె లేడీస్, జెంట్స్, కిడ్స్‌వేర్ అంతా కలియతిరిగి సందడి చేశారు. షాపింగ్‌మాల్ డైరెక్టర్లు కాసం నమఃశివాయ, మల్లికార్జున, కేదారినాథ్, శివప్రసాద్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో గత ఐదేళ్లలో ప్రజల మన్ననలు పొందుతూ పుత్తూరు సహా 22 స్టోర్లు ప్రారంభించామన్నారు. స్థానికంగా 150 మందికి తమ దుకాణంలో ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అక్కడే ఉన్న అభిమానులు, పరిసర ప్రాంతాల యువతీ యువకులకు అనసూయ భరద్వాజ్ అభివాదం తెలియజేశారు. పుల్లూరు అరుణ్‌కుమార్, విశాల్, వరుణ్, అరుణ్, కార్తీక్, కాసం ఫణీత్, కాసం సాయికృష్ణ, యాంసాని ప్రవీణ్ పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కాసం ఫ్యాషన్స్‌ను ప్రారంభిస్తున్న సినీతార, ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్

'పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించకండి'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పార్టీకి నష్టం కలిగించేలా ఎవరూ వ్యవహరించొద్దని తెదేపా జోన్-4 సమన్వయకర్త, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నాయకుల నుంచి ఆయన పార్టీ పరంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికసంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయని, పార్టీ శ్రేణులు కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. నామినేటెడ్ పదవులు రానివారికి స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇస్తామని, పార్టీ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ప్రతినెలా జిల్లాకు వచ్చి పార్టీలో నెలకొన్న అంతర్గత సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు, కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేసి త్వరలో ఊరట కలిగిస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

వద్దన్నా వినలేదు.. జీడీనెల్లూరు నియోజకవర్గంలో నెలకొన్న విభేదాలపై నాయకులు నీలదీశారు. వెదురుకుప్పం, పాలసముద్రం మండలాల్లో అధిష్ఠానం వద్దన్నా అధ్యక్షుల నియామకంలో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని పలువురు నాయకులు వాపోయారు. మెజారిటీ అభిప్రాయంనియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మురళీ వర్గీయులు, కిషన్‌చంద్, చాణుక్య ప్రతాప్ వర్గీయుల మధ్య వాగ్వాదం జరిగి బాహాబాహీకి సిద్ధపడ్డారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు కలగజేసుకుని సర్దిచెప్పారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, తెలుగు రైతు అధ్యక్షుడు నాగేశ్వరరాజు, మోహన్‌రాజ్, ఇందిర పాల్గొన్నారు.

వైకల్యం ఓడింది.. సంకల్పం గెలిచింది

■ క్రీడల్లో దివ్యాంగుల సత్తా

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంకల్ప బలం ఉండాలే కానీ.. శారీరక వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దివ్యాంగులు. పట్టుదల, కృషితో తమలోని ప్రతిభను బయటకు తీసి క్రీడల్లో రాణిస్తున్నారు.

స్వర్ణ కాంచనం

యాదమరి మండలం కొటాలకు చెందిన కాంచన పదో తరగతి వరకు చదువుకుంది. పుట్టుకతోనే వైకల్యం వెంటాడింది. అందరితో ఆటలు ఆడలేకపోతున్నామనే బాధ ఆమెను కుంగదీసింది. ఆత్మవిశ్వాసం కోల్పోకుండా షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రోలో శిక్షణ తీసుకుంది. జిల్లా స్థాయి వేదికలపై మెరిసింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో స్వర్ణాలు, డిస్కస్‌త్రోలో రజతం సాధించింది. పారా ఒలింపిక్స్‌లో దేశానికి పతకం తేవడమే తన లక్ష్యమని చెబుతోంది.

కాంచన

కత్తి తిప్పితే పతకాలు..

గంగరాజు శివ

తిరుపతికి చెందిన గంగారాజు శివ చిన్నప్పటి నుంచి దివ్యాంగుడు. డిగ్రీ వరకు చదువుకున్నాడు. ప్రస్తుతం తిరుపతిలో పొరుగు సేవల సంస్థ ద్వారా లిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. చిన్ననాటి నుంచి కత్తిసాముపై ఆసక్తి ఉన్న ఈయన చిత్తూరు డీఎస్‌ఏ శిక్షకుడు రాఘవ్ కార్తీక్ నేతృత్వంలో రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ పారా ఫెన్సింగ్ క్రీడల్లో కాంస్యం గెలిచాడు.

డీఎస్‌డీవోగా ఉదయ్‌భాస్కర్

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా క్రీడాభివృద్ధి అధికారిగా ఉదయ్‌భాస్కర్ నియమితులయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉదయ్‌భాస్కర్

పింఛను సమస్యల పరిష్కారానికి చర్యలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మాజీ సైనికుల పింఛను సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని డీఆర్వో మోహన్‌కుమార్ పేర్కొన్నారు. మాజీ సైనికులు, కుటుంబ సభ్యుల పింఛను సమస్యల పరిష్కారం నిమిత్తం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో బుధవారం స్పర్శ్ అవుట్‌రీచ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ విభాగానికి చెందిన సీనియర్ ఆడిట్ అధికారి కేవీరమణ, అకౌంట్స్ అధికారి మహేష్, సైనిక సంక్షేమ శాఖ ఏడీ కెప్టెన్ సత్యప్రసాద్. విచ్చేశారు. డీఆర్వో మాట్లాడుతూ పింఛనర్లకు సంబంధించి పీపీవో విడుదల, సవరణలు, వినతుల పరిష్కారాన్ని సులభతరం చేయడానికి కొత్తగా డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చారన్నారు. అనంతరం మరణించి సైనికుల కుటుంబ సభ్యులకు నగదు చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్

జరిమానా చెల్లింపుపై ఊరట

మేయర్ దంపతుల హత్యకేసులో హైకోర్టు

ఈనాడు, అమరావతి: చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త మోహన్ హత్య కేసులో తనకు ఉరిశిక్షతో పాటు రూ.70 లక్షల జరిమానా విధిస్తూ చిత్తూరు జిల్లా ఆరో అదనపు సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రధాన దోషి శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ హైకోర్టులో అప్పీల్ వేశారు. అప్పీల్ పెండింగ్‌లో ఉన్న కారణంగా జరిమానా రూ.70 లక్షల చెల్లింపు విషయంలో స్టే ఇవ్వాలని కోరారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేశ్‌రెడ్డి, జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డితో కూడిన ధర్మాసనం బుధవారం అనుబంధ పిటిషన్‌పై విచారణ జరిపింది. అప్పీల్‌పై న్యాయస్థానం నిర్ణయం వెల్లడించేంత వరకు దిగువ కోర్టు విధించిన జరిమానాను చెల్లించాల్సిన అవసరం లేదని గుర్తుచేసింది. రిఫర్డ్ ట్రైల్(ఆర్‌టీ) పిటిషన్‌తో ప్రస్తుత అప్పీల్‌ను జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)
e-Procurement Tender Notice

NIT No.02/SPMVV/ES/ELE/A1/2025-26 Date.02.12.2025.

Tender are invited for the work of "Electrical Improvements for E -class Room at 1st floor of Computer Science Department in Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati."

Bid document down loading start date	:	05.12.2025 at 3.00 PM
Bid document down loading end date	:	19.12.2025 at 3.00 PM
Last date & time for receipt of bids	:	19.12.2025 up to 3.30 PM
Price bid (Financial bid) opening date	:	20.12.2025 at 11.30 AM

Further details can be seen at Ape-procurement plot form in and University website www.spmvv.ac.in.

REGISTRAR

విద్యారంగ పరిరక్షణకు కృషి

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్ పుస్తకాలను ఆయన సమాఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల శ్రేయస్సు కోసమే నిష్ణాతులచే ఈ మోడల్ పుస్తకాలు రూపొందించి అందజేస్తున్నామన్నారు. పబ్లిక్ పరీక్షల్లో 80 శాతం ఈ మోడల్ పేపర్లు ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజా, జీవీ రమణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు తాము కృషి చేస్తున్నామని, ఇవి కావాల్సిన వారు చరవాణి సంఖ్య 94908 25982, 97059 70098, 98852 24232, 94942 10300ను సంప్రదించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖరనాయుడు, నాయకులు రెడ్డెప్ప నాయుడు, రెహానాబేగం, సుధాకర్‌రెడ్డి, ప్రకాష్, కృష్ణమూర్తి, సరిత, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పదో తరగతి మోడల్ పేపర్ల పుస్తకాలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

జలహారతిలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ విఠల్‌ప్రసాద్

కృష్ణా జలాలతో కరవు నేల సస్యశ్యామలం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. కృష్ణా జలాలతో నిండిన బైరెడ్డిపల్లె పెద్దచెరువుకు బుధవారం జలహారతి, తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. జలహారతి పూజలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. సినిమా సెట్టింగ్‌లతో గేట్లు పెట్టి జలనాటకం ఆడిన నాటి సీఎం జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ విఠల్ ప్రసాద్, ఈఈ రాజగోపాల్, ఏఎంసీ ఛైర్మన్ రాజన్న, తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీ సభ్యుల డబ్బు స్వాహా

పుంగనూరు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను తెలపడం, రుణాలు అందుకునేందుకు సహకరించాల్సిన సంఘమిత్ర రూ.15లక్షలు స్వాహా చేసిన ఘటన బుధవారం వెలుగు చూసింది. పుంగనూరు మండలం మంగళం పంచాయతీ రెండో వీవో సంఘమిత్రగా లక్ష్మీదేవి పనిచేస్తోంది. శివశక్తి సంఘ సభ్యులైన తమకు ఉన్నతి పథకంలో మంజూరైన రుణంలో సున్నా వడ్డీతో ఒక్కొక్కరికి రూ.50 వేలు అందించారని బాధితులు తెలిపారు. ఆ రుణాన్ని ప్రతి నెలా క్రమం తప్పకుండా చెల్లించి సభ్యుల పుస్తకాల్లో సైతం రాయించుకున్నామన్నారు. ఆ సొమ్మును సంఘమిత్ర బ్యాంకు ఖాతాలో జమచేయలేదని తెలిపారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదని ఆరోపించారు. అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, సభ్యులకు చెల్లించాల్సిన పూర్తి మొత్తాన్ని వసూలు చేయాలని డిమాండ్ చేశారు.

విక్రయించిన స్థలాన్నే మళ్లీ

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తి తన ఆస్తిని ఇంటి స్థలాలుగా మార్చి కొందరికి విక్రయించాడు. మళ్లీ అదే స్థలాలను వేరొకరికి అమ్మేశాడు. మొదట కొనుగోలు చేసిన బాధితులు స్థలం వద్దకు రావడంతో విషయం తెలిసి కంగుతిని పోలీసులను ఆశ్రయించి సదరు విక్రేతపై కేసు నమోదు చేయించారు. బాధితుల సమాచారంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వారి కథనం మేరకు.. 2002లో మండల పచ్చికాపల్లం దాసరికాలనీ సమీపంలో సర్వే నంబరు 215-3ఏలో విశ్రాంత ఉపాధ్యాయుడు(ప్రస్తుతం తిరుపతి నివాసి) వెంకటరమణారెడ్డి ఇంటి స్థలాలు విక్రయించడంతో అప్పట్లో పచ్చికాపల్లం పరిధిలో అటవీ క్షేత్రాధికారిగా విధులు నిర్వర్తించిన రంగారెడ్డి ఆ స్థలాల్లో 4, 5 నంబర్లతో కొనుగోలు చేసి కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ చేయించారు. ఆపై రంగారెడ్డి మృతితో ఆయన భార్య చంద్రమ్మ మిగిలిన కుటుంబ సభ్యులతో స్థలాన్ని చూసుకుంటున్నారు. తాజాగా స్థలం వద్దకు వచ్చిన చంద్రమ్మ తమ స్థలంలో ఇతరులు ప్రవేశించి ఉండటాన్ని గమనించి వాకబు చేయడంతో ఆ స్థలాన్ని మరొకరి నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది. సంబంధిత అధికారులను ఆశ్రయించడంతో మొదట తమకు విక్రయించిన వ్యక్తే వేరొకరికి విక్రయించారని, ఆ వ్యక్తి వేరే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. నకిలీ పత్రాలతో తమ స్థలాన్ని వేరొకరికి విక్రయించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసులకు బాధితురాలు విన్నవించడంతో బాధిత వ్యక్తిపై స్థానిక పోలీసు స్టేషన్లో మూడ్రోజుల క్రితం ఫోర్జరీ కేసు నమోదైనట్లు సమాచారం.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర|| 9505502346

JOBS

TELE CALLERS Female Q: Any Degree & Basic System Knowledge. N. Sreenatha reddy Recovery Agency, Bairagipatteda, TPT. 9032801545.

అన్న క్యాంటీన్‌కు తిరుపతి నుండి చిత్తూరుకు Food Transport చేయడానికి దోస్త్ వెహికల్‌కు పర్మనెంట్ డ్రైవర్స్ కావలెను. ✆ 99661 29199.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

ఇంజినీరింగ్ కాలేజ్, యూనివర్సిటీ అడ్మిషన్లు డిపార్ట్‌మెంట్‌లో వర్క్ చేయుటకు అనుభవం కల్గి, డిగ్రీ అర్హత కల్గిన జెంట్స్ & లేడీస్ కావలెను. ✆ 6301511415

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు క్యాషియర్స్ అర్హత: ఇంటర్/డిగ్రీ & డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌కి లేడీస్ కావలెను. Age:25సం|| లోపల, అర్హత:10th క్లాస్ చదువులేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

తిరుపతిలో మా సంస్థ నందు పనిచేయుటకు గోడౌన్ బాయ్స్ కావలెను. అర్హత: 10th (P/F), జీతం: 12000, ఇంటర్వ్యూ: 4వ తేది టైం: 10am to 6pm. ✆ 99125 61341.

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ స్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

తిరుపతిలోని సూర్య హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executiveలు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ✆ 99635 75832.

ఓమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600

Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

మణినాయుడిని సత్కరిస్తున్న తెదేపా నాయకులు

కాణిపాకం ఆలయ ఛైర్మన్‌కు సత్కారం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక తెదేపా కార్యాలయంలో కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడిని తెదేపా మండల కార్యదర్శి జనార్దన్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, తెలుగుయువత మాజీ అధ్యక్షులు గిరిబాబు, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ నెల ఏడో తేదీన తమ అభినందన సభకు నాయకులు తరలిరావాలని ఆయన వారిని ఆహ్వానించారు.

బ్యాడ్మింటన్‌లో స్వర్ణ పతకం

చిత్తూరు (క్రీడలు),: దివ్యాంగుల బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. గుంటూరులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు బుధవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తాము సాధించిన పతకాలు, ప్రశంసాపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా వారు అందుకున్నారు.

కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో దివ్యాంగులు

డిప్యూటీ సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులతో చర్చిస్తున్న పీఆర్ కమిషనర్ కృష్ణతేజ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరులో గురువారం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ తుషార్‌డూడి పరిశీలించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఉన్న డీడీవో కార్యాలయ పరిసరాలు బుధవారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాల్లో ముందస్తుగా తనిఖీ చేపట్టారు. ఎక్కడా అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా కొన్ని మార్గాల్లో వాహనాలు మళ్లించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. బాంబు స్క్వాడ్, పోలీసు జాగిలాల బృందం ప్రధాన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. డీఎస్పీలు సాయినాథ్, మహబూబ్‌బాషా, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మనోహర్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. మరోవైపున పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ..ఏర్పాట్లుపై కలెక్టర్ సుమిత్ కుమార్, ఇతర అధికారులతో చర్చించారు.

ఖేల్ ఖతమ్.. దుకాణ్ బంద్..

- మహిళా మార్ట్ మూసివేత
- కొరవడిన పర్యవేక్షణ, అవకతవకలే కారణం

నగరంలోని మహిళా మార్ట్

వస్తువులు కొనుగోలు చేస్తున్న మహిళలు

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

ప్రతి పొదుపు సంఘంలోని సభ్యురాలు వాటాదారురాలిగా మారి వారి ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రారంభించిన మహిళా మార్ట్ నిర్వహణ కొరవడి చివరికి మూతబడింది.. ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఈ దుకాణంలో అవకతవకలు చోటుచేసుకున్నాయి.. ఫలితంగా దీన్ని మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడింది.. దీంతో లక్ష్యం కాస్తా నీరుగారిపోయింది.

బలవంతపు కొనుగోళ్లు..

నిత్యావసర వస్తువుల విక్రయానికి ప్రభుత్వం మహిళా మార్ట్‌లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసింది. నగరంలో స్థానిక డీఈవో కార్యాలయం ఎదుట ఉన్న నగరపాలక సీఆర్సీ భవనంలో మూడేళ్ల క్రితం ఈ మార్ట్ ఏర్పాటు చేశారు. పప్పు దినుసులు, బియ్యం, పాల పదార్థాలు, శీతల పానీయాలు తదితర నిత్యావసర వస్తువుల విక్రయాలు చేపట్టారు. వీటిలో డ్వాక్రా మహిళలకు ధర తగ్గించి ఇస్తామని తొలిగా ప్రకటించినా ఆపై అమలు చేయలేదు. ప్రైవేటు కిరాణా దుకాణాలు, మాల్స్‌లో ఉన్న ధరలతో సమానంగానే ఇక్కడ విక్రయించారు. దీంతో డ్వాక్రా మహిళలు సైతం తమకు నచ్చిన కిరాణా దుకాణాల్లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇక్కడ విక్రయాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో డ్వాక్రా మహిళలతో నిత్యావసర వస్తువుల్ని బలవంతంగా కొనుగోలు చేయించారు. మెప్మా సీవోలు, ఆర్పీలు తమ పరిధిలోని సమాఖ్యల్లోని పొదుపు సంఘాల లీడర్లపై ఒత్తిడి చేశారు. ప్రతి పొదుపు సంఘంలోని పది మంది మహిళలు కచ్చితంగా నెలలో ఒకసారి మార్ట్‌లో రూ.వెయ్యి చొప్పున కొనుగోలు చేయాల్సిందేనని అప్పట్లో సభ్యులకు ఆదేశాలు ఇవ్వడం సదరు దుకాణం మూతబడటానికి ఇదొక కారణం.

పత్తాలేని నిర్వహణ..

మహిళా మార్ట్ నిర్వహణపై మెప్మా జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడటం.. ఇదే సమయంలో కింది స్థాయి సిబ్బంది రోజువారీ లావాదేవీల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. మరోవైపు నాసిరకం వస్తువుల విక్రయాలు కొనసాగాయి. ఇక్కడ పనిచేయడానికి ఒక మేనేజర్, అయిదుగురు సిబ్బందిని నియమించారు. వీరికి నెలకు రూ.8 వేలు జీతాలు చెల్లించడం అదనపు భారమైంది. ఇదివరకు ఏడాది పాటు మెప్మా సీఎంఎంగా పనిచేసిన రమణ.. మార్ట్ నిర్వహణను గాలికొదిలేయడంతో సిబ్బంది చేతివాటానికి పాల్పడ్డారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, సక్రమంగా బాధ్యతలు నిర్వహించకపోవడంతో అతడిని నగరపాలక కమిషనర్.. మెప్మా ఉన్నతాధికారులకు సరెండర్ చేశారు. ప్రతి రోజు మార్ట్‌లో రూ.50 వేల మేర లావాదేవీలు కొనసాగగా ఇవి సిబ్బంది సొంత ఖాతాల్లోకి వెళ్లినట్లు సమాచారం.

- మొత్తం సమాఖ్యలు: 110
- రిసోర్స్ పర్సన్లు(ఆర్పీ): 110 మంది
- కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీవో): ఐదుగురు
- సిటీ మిషన్ మేనేజర్(సీఎంఎం): ఒకరు
- డ్వాక్రా కుటుంబాలు: 54 వేలు
- మహిళల సంఖ్య: 32 వేలు
- మార్ట్‌లో వారి పెట్టుబడి: రూ.300

పునఃప్రారంభానికి చర్యలు..

మహిళా మార్ట్ పునఃప్రారంభించడానికి చర్యలు చేపడతాం. ఉన్నతాధికారులతో ఈ అంశంపై చర్చిస్తాం. త్వరలోనే ప్రారంభింపజేస్తాం.

- గోపి, సీఎంఎం, మెప్మా

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, తవణంపల్లె: సమస్య: పుణ్యసముద్రం గ్రామంలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. వ్యర్థాలు, కలుపు మొక్కలను తొలగించాలి. **-స్థానికులు**

సమాధానం: పంచాయతీ అధికారులతో మాట్లాడి వ్యర్థాలు తొలగింపజేస్తాం. **- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

శివయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

గంధమనేని సేవలు ఎనలేనివి

పుత్తూరు, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు పార్టీ తొలితరం నాయకుడు కామ్రేడ్ గంధమనేని శివయ్య 47వ వర్ధంతి సీపీఐ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా 1968-73లో సీపీఐ తరపున గెలిచారన్నారు. గాజులమండ్యంలో పారిశ్రామికవాడ రావడానికి కృషిచేశారన్నారు. జిల్లా కార్యదర్శిగా పనిచేసి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అనేక ఉద్యమాలు చేశారన్నారు. చంద్రబాబు, గోపి, చంద్రశేఖర్, భాస్కర్ పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన కల్పించండి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనరు వీరపాండియన్.. జిల్లా అధికారులను ఆదేశించారు. జూమ్ సమావేశంలో బుధవారం వైద్యాధికారులతో ఆయన మాట్లాడారు. డీఎంహెచ్‌వో సుధారాణి, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్‌శెట్టి

ఉపన్యాసంతో మరిపించి.. బహుమతులు సాధించి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పరమేశ్వర మంగళం జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో రూపేష్, మేరీజ్యోతి, యోగేంద్ర, జోష్విత, దీక్షిత, కుశాల్ విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్‌ఎంలు చంద్రశేఖర్‌శెట్టి, గోపి బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు జయచంద్ర, శివప్రసాద్, మోహన్, వనిత, విజయకుమార్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల హెచ్‌ఎం గోపి

మనోధైర్యంతో వైకల్యాన్ని జయించాలి

మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఎంఎస్.భారతి

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వైకల్యం శరీరానికే కాని.. మనసుకు కాదనే విషయాన్ని ప్రత్యేక ప్రతిభావంతులు గుర్తించి మనోధైర్యంతో వైకల్యాన్ని జయించాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఎంఎస్.భారతి పిలుపునిచ్చారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలుగల పిల్లలపై దృష్టి సారించి, సాధారణ పిల్లల్లా పెంచాలన్నారు. పూర్వవిద్య నుంచే వారిలో స్ఫూర్తి కలిగించి, జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించేలా అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో కల్పిస్తున్న అవకాశాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ఆటపాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో సెల్వరాజ్, సహితవిద్య బోధకులు హేమలత, సీఆర్పీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం

బాబూజీ మునికృష్ణయ్య

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల నూతన అధ్యక్షుడిగా బాబూజీ, ప్రధాన కార్యదర్శిగా మునికృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి పార్థసారథి బుధవారం తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా గోవిందరాజుల నాయుడు, అసోసియేట్ అధ్యక్షులుగా శాంతి, విజయనాయుడు ఎన్నికయ్యారన్నారు. కోశాధికారిగా భానుప్రకాష్, ఉప కార్యదర్శులుగా శైలజ, సుహాసిని, రంజిత్‌కుమార్, శ్రీధర్, కుమార్, టెన్నీసన్, పూజాలిని ఎన్నుకున్నామన్నారు. ఉప కన్వీనర్లుగా ఉమాపతి, డైరెక్టర్లుగా నటరాజన్, సరిత, జ్యోతి, సుమన్, జిల్లా కౌన్సిలర్లుగా సోహన్, బాలాజీ, జయకుమార్, గుణశేఖర్‌నాయుడు, గణేశ్‌కుమార్, మహిళా కమిటీ సభ్యులుగా వసంత, స్వర్ణలత, రాణి, జయప్రద, అమరావతి, గాయత్రిని ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ ఆదాయం రూ.1.07 కోట్లు

బంగారుపాళ్యం: మార్కెట్ కమిటీ రాబడి పెరిగిందని కమిటీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు తెలిపారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం మార్కెట్ కమిటీ సెస్సు ద్వారా రూ.85 లక్షల ఆదాయం రాబట్టాలని నిర్దేశించిందని, అయితే అంచనాలకు మించి రూ.1,07,52,000 వచ్చిందన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు హేమచంద్ర నాయుడు, మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ అందజేత

వెదురుకుప్పం: చిన్నపోడజేను ప్రాథమిక పాఠశాలకు పచ్చికాపల్లంలోని శ్రీలక్ష్మీ గ్రూప్స్ అధినేత ప్రసాద్ బుధవారం టీవీ అందజేశారు. దీన్ని ఉపాధ్యాయుల చేతుల మీదుగా వితరణ చేశారు.

చినుకు పడితే చిత్తడే..

ఈ చిత్రంలో ఉన్నది పుత్తూరు నుంచి పిళ్లారిపట్టు పంచాయతీ పాళ్యం కొత్తూరు, పాళ్యం పంచాయతీకాలనీ గ్రామాలకు వెళ్లే రోడ్డు. ఇది రెండు కిమీ దూరం ఉండి పూర్తిగా గుంతలతో నిండిపోయింది. తేలికపాటి జల్లులు పడితే చాలు పూర్తిగా బురదతో నిండి చిత్తడిగా మారుతోంది. దీంతో ఇటుగా నడవాలంటేనే ఇబ్బందిగా ఉంది. గత, ప్రస్తుత పాలకులు, జిల్లా స్థాయి అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని గొప్పలు చెప్పారే తప్ప నేటికీ కార్యరూపం దాల్చలేదు.

- న్యూస్‌టుడే, పెనుమూరు

సంతపేట: దొడ్డిపల్లెలో అలంకరణలో సప్త కన్నికలమ్మ అమ్మవారు

సంతపేట: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

బంగారుపాళ్యం: దేవరకొండ బురుజుపై కార్తిక దీపం చుట్టూ భక్తుల ప్రదక్షిణ

దేదీప్యం.. దీపోత్సవం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే బృందం: చిత్తూరు నగరం దొడ్డిపల్లె శ్రీ సప్తకన్నికలమ్మ దేవస్థానంలో కార్తిక దీపోత్సవాన్ని బుధవారం వేడుకగా నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను వివిధ పండ్లు, పువ్వులతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులు దీపాల్ని వెలిగించి అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులతో కిక్కిరిసింది. కార్వేటినగరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో, కుమారగిరిపై కార్తిక దీపాన్ని వెలిగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, ఈవో కృష్ణనాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పుత్తూరు శ్రీ కామాక్షీ సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో మహిళలు దీపాలు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. బజారువీధిలోని సెల్వావినాయక ఆలయం వద్ద మాజీ ఎంపీపీ ఏలుమలై అన్నదానం చేశారు. ఆలయ ఛైర్మన్ దిలీప్, సభ్యులు పాల్గొన్నారు. పాలసముద్రం మండలం శ్రీబొమ్మరాజుపురం గ్రామం రాచపాళ్యంలో శ్రీబాలగురునాధీశ్వర స్వామి ఆలయంలో తమిళ కార్తిక దీపోత్సవాన్ని నిర్వహించారు. 60 కిలోల నెయ్యితో అఖండ దీపం వెలిగించారు. అన్నదానం చేశారు. జీడీనెల్లూరు కొత్రకోన మల్లేశ్వరస్వామి ఆలయంలో, పెనుమూరు రామలింగేశ్వరాలయంలో అర్చకులు ఆలయ శిఖరంపై కార్తిక దీపాన్ని వెలిగించారు. ● తెదేపా మండల గౌరవాధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, మండల అధ్యక్షులు ధరణీప్రసాద్ ఆధ్వర్యంలో దీపోత్సవం సందర్భంగా బంగారుపాళ్యంలోని మొగిలి స్వయంభు కామాక్షీ సమేత మొగిలీశ్వరస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న దేవరకొండ భక్తులతో కిక్కిరిసింది. శివపార్వతుల కల్యాణం నిర్వహించి అన్నదానం చేశారు. ఆలయ వంశపారం పర్య ధర్మకర్త విజయకుమార్, ఆలయ సిబ్బంది వసతులు కల్పించి పర్యవేక్షించారు.

పాలసముద్రం: అఖండ దీపం వెలిగిస్తున్న భక్తులు

పుత్తూరు.. శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరాలయంలో స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకుడు

పాలసముద్రం: మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న నరేష్ దంపతులు

పుత్తూరు.. భవిత కేంద్రంలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి

దివ్యాంగులపై ప్రేమ చూపాలి

పుత్తూరు, నగరి: మానసిక దివ్యాంగులపై ప్రేమ, వాత్సల్యం చూపాలని తిరుపతి జిల్లా సహిత విద్య సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పుత్తూరు భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. నగరిలో మెప్మా ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పుత్తూరు మదర్ థెరిస్సా బధిర పాఠశాలలో సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ఆదేశాల మేరకు పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఎంఈవోలు తిరుమలరాజు, బాలసుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం మురళీకృష్ణ, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు సూర్యకుమారి, రాజేష్, నగరి కమిషనర్ కృష్ణారెడ్డి, శివయ్య పాల్గొన్నారు. **నింద్ర:** మండల పరిధిలోని పలు గ్రామాల దివ్యాంగ విద్యార్థులకు ఎమ్మార్సీ కార్యాలయం వద్ద పోటీలు నిర్వహించి ఎంఈవో-2 శ్రీధర్‌రాజు బహుమతులు అందజేశారు. **జీడీనెల్లూరు:** దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించాలని ఎస్‌ఎస్ ఏపీసీ వెంకటరమణ పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఎంఈవో ఆంజనేయులురెడ్డి అధ్యక్షతన భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా సమన్వయకర్త మధు, హెచ్‌ఎం సుబ్రమణ్యం, సమన్వయకర్త పుష్పవతి, సీఆర్పీ కుమారితో కలిసి దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. **పాలసముద్రం:** అంధ ఉత్తమ ఉద్యోగిగా ఉపాధ్యాయుడు నరేష్‌కు చిత్తూరులోని మహాత్మా జ్యోతిబాపులే భవనంలో ప్రశంసాపత్రం అందజేశారు. క్రీడ్ పాలసముద్రం పంచాయతీ బలిజకండ్రిగ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరేష్, ఏపీ అంధ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చేసిన సేవలు గుర్తించి శిక్షణ కలెక్టర్, ఎస్పీ ఈ పత్రం అందజేశారు. **బంగారుపాళ్యం:** ఎంపీడీవో మహేష్. . భవిత కేంద్రంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

రోడ్డు సమస్య పరిష్కరించాలి

నగరి, న్యూస్‌టుడే: స్థానిక ఇందిరమ్మ వార్డులో రోడ్డు సమస్య పరిష్కరించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. నగరి-నాగలాపురం రోడ్డులో మహిళలతో కలిసి నిరసన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆవిర్భావ సమయంలో ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేసి 450 మందికి పట్టాలు ఇచ్చారని, ప్రస్తుతం అక్కడ 300 కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించలేదన్నారు. సీఐ మల్లికార్జునరావు వచ్చి వారితో చర్చించారు. కమిషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా నిరసన విరమించారు.

న్యాయం చేయండి

నింద్ర: నేటమ్స్ షుగర్స్ జోన్ పరిధిలోని చెరకు రైతు, కార్మిక సంఘ నాయకులు బీసీవై జాతీయ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌ను బుధవారం పుంగనూరులో కలిశారు. స్థానిక యాజమాన్యం ఐదేళ్లుగా బకాయిలు చెల్లించకుండా రైతులను, కార్మికులను ఇబ్బందులు పెడుతోందని, చెరకు రైతులకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. చెరకు రైతు సంఘ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, సుదర్శన నాయుడు, భాస్కర్‌రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

నైపుణ్యం.. పతకం సాకారం

రాష్ట్ర స్థాయి పోటీల్లో భళా | రాణిస్తున్న బాలలు

న్యూస్‌టుడే, చిత్తూరు కలెక్టరేట్

సృజనాత్మక పోటీల్లో విద్యార్థులు భళా అనిపిస్తున్నారు.. సిప్ అబాకస్ శిక్షణతో గణిత మేధ పోటీల్లో సత్తా చాటారు.. ఇటీవల చెన్నైలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి అందరినీ మెప్పించారు.

శెభాష్ వాసవి..

వాసవి పర్ణిక్.. చిత్తూరు నగరంలోని ఓ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. గణిత మేధ పోటీల్లో మూడు లెవల్స్‌లో ఉత్తీర్ణత సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడం తన లక్ష్యమని చెబుతోంది ఈ చిన్నారి.

పూర్వాన్ష్ ప్రావీణ్యం..

పూర్వాన్ష్ రెండో తరగతి విద్యార్థి. సహ పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం కనబరుస్తున్నాడు. సిప్ అబాకస్ గణిత పోటీల్లో జూనియర్స్ లెవల్‌లో ఐదు నిమిషాల్లో వంద ప్రశ్నల్లో 90 సమస్యలు అవలీలగా పూర్తిచేసి స్వర్ణ పతకం సాధించాడు. ఇంజినీర్ కావడం తన ఆశయమని అంటున్నాడు.

జాక్సన్ ప్రతిభ..

హెన్రిక్ జాక్సన్ స్వస్థలం బంగారుపాళ్యం. మూడో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణలో చేరిన ఈ బాలుడు అద్భుత ప్రతిభతో జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకం సాధించాడు. ఆంగ్లభాష ప్రోగ్రాంలోనూ శిక్షణ పొంది భవిష్యత్ పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

నైపుణ్య లవణ్..

లవణ్ ఆరో తరగతి విద్యార్థి. గణితంలో పట్టు సాధించాలనే సంకల్పంతో గణిత శిక్షణలో చేరాడు. ఐదు నిమిషాల్లో 80కి పైగా ప్రశ్నలు పూర్తి చేసి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పోలీసు అధికారి కావడమే తన ఆశయమని పేర్కొన్నాడు.

వార్షికోత్సవంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా చిత్తూరు శాఖ సిబ్బంది

ఘనంగా బ్యాంక్ వార్షికోత్సవం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: బ్యాంక్ ఆఫ్ ఇండియా చిత్తూరు శాఖ 50వ వార్షికోత్సవాన్ని ఆ శాఖలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మేనేజర్ విష్ణుశ్రీ యాదవ్ మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా మహిళా సంఘాలు, గృహ, వ్యాపారాలకు రుణాలు మంజూరు చేస్తూ వివిధ వర్గాల ఆర్థికాభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. జడ్ఎం సోమశేఖర్, డీజడ్ఎం నవదీప్, ఫణిప్రసాద్, పెరియతంబి, ఆదిత్య విశ్వనాథ్, ఖాతాదారులు పాల్గొన్నారు.

కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలి

పుత్తూరు: ప్రజలను కుక్కల, కోతుల బెడద నుంచి కాపాడాలని మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్ జయప్రకాష్ కమిషనర్ నాగేశ్వరరావుకు బుధవారం వినతి అందజేశారు. మాజీ మంత్రి రోజా సూచనల మేరకు తాము వినతి అందజేస్తున్నామన్నారు. కౌన్సిలర్ ఏకాంబరం, వైకాపా నాయకుడు చక్రపాణి పాల్గొన్నారు.

పీవీకేఎన్ కళాశాలలో ప్రొస్టెటిక్ అసెస్‌మెంట్ శిబిరం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో ప్రొస్టెటిక్ అసెస్‌మెంట్ శిబిరాన్ని బుధవారం నుంచి ఈ నెల 6వ రకు నిర్వహించనున్నారు. పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్, జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్, ఎస్ఎస్ఎన్సీ ట్రస్ట్, రైజ్ బయోనిక్స్ సంస్థలు సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తున్నాయి. ఈ శిబిరంలో శారీరక వైకల్యం కలిగిన 131 మందికి నిపుణుల బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉపకరణాలు త్వరలో అందజేయనుంది. ఎస్పీ తుషార్ డూడి, శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్, డీఆర్వో మోహన్‌కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి ఏడీ విక్రమ్‌కుమార్‌రెడ్డి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఏపీ మాల సంక్షేమ సహకార కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, ప్రత్యేక ప్రతిభావంతులు పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రిక చోరీ

వెదురుకుప్పం: సీఆర్‌కండ్రిగ కాలనీ సమీప రైతు రమేష్ పొలం వద్ద అమర్చిన 16 కేవీ విద్యుత్తు నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి పగలగొట్టి రాగితీగలు దోచుకెళ్లారని స్థానికులు బుధవారం తెలిపారు. నియంత్రిక చోరీపై సంబంధిత అధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు.

అడవి జంతువుల దాడిలో దూడ మృతి

యాదమరి: దళవాయిపల్లిలో రైతు సుబ్రహ్మణ్యానికి చెందిన అటవీ సమీప పొలంలో దూడ ఉంది. మంగళవారం రాత్రి గుర్తుతెలియని జంతువులు దాడి చేసి దాని మెడ భాగాన్ని ఛిద్రం చేయడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది. హైనా లేదా రేసు కుక్కలు ఇలా దాడి చేసి ఉంటాయని భావిస్తున్నారు.

వేధింపులపై కేసు

విజయపురం: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహితను అదే గ్రామానికి చెందిన కార్తీక్ వేధిస్తున్నాడు. బాధితురాలి ఫిర్యాదుతో అతడిపై కేసు నమోదు చేశామని ఎస్సై మహేష్‌బాబు బుధవారం తెలిపారు.

IN THE COURT OF THE Prl. SENIOR CIVIL JUDGE, CHITTOOR
(In the matter of deceased, Late A.Asha W/o K.Gunasekhar)
S.O.P.No. 13 of 2025
Between:
Tanvi Kandra (Minor) D/o K.Gunasekhar, Rep.By her next friend Maternal Grand Mother A.Prabhavathi W/o A.Harinadha Naidu, Hindu, House wife, aged about 50 years, Residing at Door No:25-510/47, Sujeevana Nagar, G K Nagar, Anupalli, Reddigunta, Chittoor Town and District. A.P-517002 ...Petitioner
And:
K.Gunasekhar, s/o K.Jayantha Naidu, Hindu, Software, aged about 30 years, Residing at Door No:6-6, Obaiah Gari palli Village, Kaligiri Post, Penumuru Mandal, Chittoor District, A.P ... Respondent
NOTICE TO GENERAL
To
General /Public
Sir/Madam,
Whereas the Petitioner filed the above said S.O.P.No. 13 of 2025 against the Respondent Rep.By her next friend Maternal Grand Mother A.Prabhavathi . The above SOP stands posted to 08-01-2026 for any body having Objections in the said SOP, they can appearance before the Prl. Senior Civil Judge Court, Chittoor please be present at about 10.30 AM on the above said date either in person, or through an Advocate failing which, the matter will be decided on merits.
Sri D.Janardhana Naidu
Advocate, Chittoor
cell : 9440958395

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

వైభవంగా కార్తిక దీపోత్సవం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కంగుంది కోటలో బుధవారం రాత్రి కార్తిక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదికపై చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. **వెల్లి పూజలు.. పుంగనూరు, న్యూస్‌టుడే:** స్థానిక దండుపాళ్యం రోడ్డులోని ఒంకళ్ళి ఆలయంలో బుధవారం వెల్లి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు.

పలమనేరు

• పలమనేరు • కుప్పం • పుంగనూరు

రహదారికి మరమ్మతులు

శాంతిపురం ప్రభుత్వాస్పత్రి ఎదుట జాతీయ రహదారి గుంతలమయంగా కావడంతో 'ఆదమరిస్తే.. అంతే సంగతి' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి గుంజార్లపల్లె సర్పంచి ఇ.జనార్దన్‌రెడ్డి స్పందించారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. దీనిపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

క్రీడాకారులకు కలెక్టర్ ప్రశంస

చిత్తూరు (క్రీడలు): దివ్యాంగుల బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు [illegible] స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

అక్రమం.. సక్రమం చేసుకుందాం..!

పుంగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అనధికారిక లేఅవుట్లు, నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించింది. గత తెదేపా ప్రభుత్వంలో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్)లను తీసుకువచ్చింది. వాటిని మళ్లీ నేడు అమలు చేస్తోంది.

ఉల్లంఘనలు ఎన్నో..

పుంగనూరు, కుప్పం, పలమనేరు పురపాలికల్లో అనేక అనధికార లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భవన నిర్మాణాలు అనుమతి లేనివి, అనుమతికి మించి నిర్మాణాలు వందల సంఖ్యలో ఉన్నాయని ప్రాథమికంగా గుర్తించారు. వీటి ద్వారా పురపాలికల ఆదాయానికి గండి పడింది.

నాటి నిర్లక్ష్యం..

గత వైకాపా ప్రభుత్వం వీటిపై దృష్టి సారించకపోవడంతో ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్లు, కట్టడాలు వెలిశాయి. ఈ తాజా అవకాశాన్ని వినియోగించుకుంటే భవన నిర్మాణంలో సమస్యలు ఉండవని, అవసరమైన చర్యలు ఉండవని పేర్కొన్నారు.

ఎలాంటి చర్యలు

✦ బీపీఎస్ స్కీం ప్రకారం 2025 ఆగస్టు 31లోపు అనధికారికంగా, అనుమతికి మించిన నిర్మాణాలు చేసినవారు.. 2026 మార్చి 11 లోపు రూ.10వేలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. బీపీఎస్ పరిధిలోకి వచ్చే భవన యజమానులకు అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు. స్పందించకపోతే అపరాధరుసుం, కొత్త నిర్మాణాలకు అనుమతించకపోవడం, కట్టడాలను తొలగించడం వంటి చర్యలు చేపడతారు.

✦ ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకారం 2025 జూన్ 30 లోగా కొనుగోలు చేసిన స్థలాలను క్రమబద్ధీకరించుకోవడానికి 2026 జనవరి 23లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే మౌలిక వసతులు కల్పించకపోగా బ్యాంకు, న్యాయబద్ధ లావాదేవీలు, రిజిస్ట్రేషన్లకు సమస్యలు ఎదురవుతాయి.

తడిసింది ఆరదు.. కోయనిది చేతికందదు

✦ వర్షాలతో అన్నదాతల ఆక్రందన

మల్లోలపల్లె వద్ద కప్పిన వరి ధాన్యం, గాలికి నేలకొరిగిన పంట

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలో వరిపంట సాగు చేసిన రైతులను అక్టోబరులో మొంథా, నవంబరు ఆఖరు నుంచి దిత్వా తుపాన్ వెంటాడింది. వారి గోడు వినే నాథుడే కరవయ్యారు. టమాట సాగు చేసిన రైతులు ధరలేక నష్టపోయారు. పంట మార్పు చేస్తే అదైనా చేతికి అందుతుందని ఆశపడ్డారు. తీరా నోటి వద్దకు వచ్చాక ధాన్యం నేలపాలవుతోంది.

చేతికొచ్చింది ఇలా..

కోసిన పంటను ఆరబెట్టడానికి టార్పాలిన్ పట్టాల్లో కుప్పగా పోశారు. వర్షం కారణంగా నాలుగు రోజులుగా వాటికి పట్టలు కప్పి ఉంచడంతో మొలకలు వస్తున్నాయి. కొన్ని చోట్ల బూజు పడుతున్నాయి.

కోయాలని చూస్తే కడుపు కోత

కోయని వరి పైరు నేలకొరిగి పొలాల్లోనే గింజలు రాలిపోతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించింది చేతికందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడ్డంవారిపల్లె, చారాల, ఎ.కొత్తకోట, పరికిదొన, పందిళ్లపల్లె పంచాయతీల్లో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. 700 హెక్టార్ల విస్తీర్ణంలో వరి కోతల దశలో ఉన్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

బిందు సేద్యం.. పొదుపు సాధ్యం

రైతులకు పరికరాలు అందజేస్తున్న ఆగ్రోస్ ఉపాధ్యక్షుడు పి.ఎస్.మునిరత్నం తదితరులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: సూక్ష్మ సేద్యంతోనే నీటి పొదుపు సాధ్యమని ఆగ్రోస్ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం పేర్కొన్నారు. చందం పంచాయతీలో బుధవారం నిర్వహించిన రైతన్నా-మీకోసం కార్యక్రమంలో మాట్లాడారు. రైతులకు రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు పంపిణీ చేశారు. ✦ **కల్లూరు, న్యూస్‌టుడే:** కల్లూరు రైతుసేవా కేంద్రంలో నవధాన్యాల కిట్లను జిల్లా ప్రకృతి వ్యవసాయ పీడీ వాసు పంపిణీ చేశారు. ✦ **సోమల, న్యూస్‌టుడే:** పీఎండీఎస్‌తో పెయ్యదూడలను పుట్టించే పద్ధతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ఉమా, ఏడీ శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ✦ **రామకుప్పం, న్యూస్‌టుడే:** రైతులు పంటల సాగు ద్వారా అధిక ఆదాయం గడించాలని కుప్పం ఏఎంసీ ఛైర్మన్ రాజు తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో వెలుగు, ఉపాధి సిబ్బందితో సమీక్షించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కల్లూరు, సదుం, న్యూస్‌టుడే: దివ్యాంగులను ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని వక్తలు తెలిపారు. బుధవారం మంగళంపేట సచివాయలం, పులిచెర్ల ప్రాథమిక పాఠశాల, సదుం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

పలమనేరు, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వనిధి సంకల్ప అభియాన్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. పలువురు బ్యాంకు అధికారులను ఆయన సన్మానించారు. నియోజకవర్గంలోని 966 మంది వీధి విక్రయదారులకు రూ.2.28 కోట్ల చెక్కు, గుర్తింపుకార్డులు పంపిణీ చేశారు. తొమ్మిది మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.66 వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రవిచంద్రబాబు, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజరు హరీష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, బాలాజీ కోఆపరేటివ్ సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ, తెదేపా నాయకులు గిరి, నాగరాజు, ఖాజా పాల్గొన్నారు.

విద్యాభ్యాసంలో క్రమశిక్షణ ముఖ్యం

కుప్పం, న్యూస్‌టుడే: వైద్య విద్యలో క్రమశిక్షణ, అంకితభావం ముఖ్యమని పీఈఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ హెచ్.ఆర్.కృష్ణారావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ అభిరామి పేర్కొన్నారు. బుధవారం పీఈఎస్ ఆడిటోరియంలో బీఎస్సీ నర్సింగ్ మొదటి ఏడాది తరగతులను ప్రారంభించారు. రోగులకు అందించే వైద్య సేవల్లో నైతికతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎన్‌కే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విజేతలైన చైతన్య చిల్డ్రన్స్ అకాడమి విద్యార్థులు

బహుమతులతో వివేకానంద కళాశాల విద్యార్థులు

వక్తృత్వ పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక సాయిచైతన్య చిల్డ్రన్స్ అకాడమి ఉన్నత పాఠశాల, వివేకానంద జూనియర్ కళాశాలల్లో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు సాంకేతిక విద్య అనే అంశంపై, ఉన్నత పాఠశాల విద్యార్థులకు చరవాణి వల్ల విద్యార్థులపై ప్రభావం' అనే అంశంలో వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేశారు. చైతన్య చిల్డ్రన్స్ అకాడమికి చెందిన 9వ తరగతి విద్యార్థులు నాగభానుశ్రీ, కాశియంజుమ్, 7వ తరగతి విద్యార్థిని హిమశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు స్వామిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. వివేకానంద కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులు తబుసుమ్, సుష్మ ప్రథమ, తృతీయ స్థానాలు, ద్వితీయ సంవత్సర విద్యార్థి నూర్‌షావలి ద్వితీయ స్థానంలో నిలవగా.. వీరికి కళాశాల ప్రిన్సిపల్ నీరజ్‌ప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు.

మానస్ సరోవర్ గ్లోబల్ వర్సిటీకి స్థల పరిశీలన

రామకుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండలం బందార్లపల్లి రెవెన్యూ పరిధిలోని మానస్ సరోవర్ గ్లోబల్ వర్సిటీకి కడా ఆధ్వర్యంలో స్థలం పరిశీలించారు. భగళనత్తం, కృష్ణానగర్ పరిసర ప్రాంతాల్లో మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌కు చెందిన మానస్ సరోవర్ గ్లోబల్ వర్సిటీ ఏర్పాటుకు ప్రతినిధులు బుధవారం స్థల పరిశీలన చేపట్టారు. వర్సిటీ ఏర్పాటుకు 200 ఎకరాలకు పైగా స్థలం అవసరమని కడా అధికారులు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఈ కాంతమ్మ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రాణాంతక స్క్రబ్ టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్ఈ కాంతమ్మ అన్నారు. తీర్థం గ్రామంలో బుధవారం స్క్రబ్ టైఫస్ కారణమైన పురుగు కాటు, లక్షణాలను ప్రజలకు వివరించారు. పొలాలు, గడ్డిపొదలు, పశువుల పాకల్లోని పురుగు కాటు వల్ల స్క్రబ్ టైఫస్ వస్తుందని తెలిపారు. పొలం పనులకు వెళ్లే రైతులు, కూలీలు కాళ్లకు పాదరక్షలు, బూట్లు, ఫుల్‌హ్యాండ్ షర్టు ధరించాలన్నారు.

చెట్టు కాదండోయ్.. విద్యుత్తు స్తంభం

గుడుపల్లె, న్యూస్‌టుడే: ఈ చిత్రం పచ్చని చెట్టును తలపించేలా అందరినీ ఆకట్టుకుంటోంది.. దగ్గరికి వెళ్లి చూస్తే విద్యుత్ స్తంభం అని తెలుస్తోంది. గుడుపల్లె రైల్వే క్వార్టర్స్ కోసం ఏర్పాటైన విద్యుత్ స్తంభం ఇది. ఎంతో కాలంగా కలుపు తీగలు పైకి ఎగబాకి ఇలా పెరిగిపోయింది. అధికారుల పర్యవేక్షణ లోపానికి ఇది నిదర్శనమని ప్రయాణికులు అంటున్నారు.

పైన చూడాలా.. భోజనం చేయాలా?

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: బైరెడ్డిపల్లె బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరాయి. భవనం పైకప్పు పెచ్చులూడుతూ వర్షానికి కారుతోంది. నాలుగేళ్ల కిందట రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ ద్వారా ఐదు అదనపు గదులు, నాడు-నేడు పథకంలో భాగంగా తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ పనులు అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థినులకు అవస్థలు తప్పడం లేదు. మధ్యాహ్న భోజన సమయంలో పెచ్చులూడుతున్న వరండాలోనే భోజనం చేయాల్సి వస్తోంది.

మేలుమాయిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పట్టణంలోని మదర్ థెరిసా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రావు తెలిపారు. బుధవారం మేలుమాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ ప్రత్యేక శిబిరం ఏడు రోజులు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి దేవేంద్రరెడ్డి, అధ్యాపకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించండి

సోమల: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమరేంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి గౌతమ్‌లు పేర్కొన్నారు. మండలంలోని ఎస్.నడింపల్లెలో బుధవారం ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

సైకిల్ తొక్కండి.. ఆరోగ్యం కాపాడుకోండి

శాంతిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై అందించనున్న ఈ-సైకిల్ ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎంపీడీవో కుమార్ కోరారు. బుధవారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైకిల్ వినియోగం ద్వారా ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఒక్కో సైకిల్‌కు రూ.23,999 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. అవసరమైన వారు గ్రామ సచివాలయాల్లో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ-సైకిల్ ప్రయోజనాలు వివరిస్తున్న ఎంపీడీవో కుమార్

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు, న్యూస్‌టుడే: ? స్థానిక నగరివీధిలో పలు చోట్ల వీధిదీపాలు వెలగడం లేదు. విషపురుగుల బెడద అధికంగా ఉంది. **- రామాంజులు, బజారువీధి**

✓ వీధి దీపాలకు మరమ్మతు చేయిస్తాం. **- మహేష్, డీఈఈ**

పలమనేరు, న్యూస్‌టుడే: ? పట్టణంలోని కిట్టన్నమిషన్ వీధి కాలువల్లో మురుగు పేరుకుపోయింది. పూడిక తీసి శుభ్రం చేయాలి. **- రమేష్, పలమనేరు**

✓ సిబ్బందితో కాలువలను శుభ్రం చేస్తాం. **- ఎన్వీ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? మార్లపల్లె ఎస్సీ కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయాలి. **- రాజా, మార్లపల్లె**

✓ ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- సుధారాణి, పంచాయతీ కార్యదర్శి**

తొలగిన మురుగు

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక ముత్తాచ్చారిపాళ్యంలో రోడ్డుపై వేసిన మురుగు వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ సమస్యపై 'మేమున్నాం మీకు తోడుగా'లో బుధవారం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు.

స్పందనకు వందనం

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో నటరాజరెడ్డి తెలిపారు. స్థానిక ఎన్ఎస్‌పేట మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఉర్దూ, ఎస్ఏ తెలుగు; ఎన్ఎస్‌పేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల (తెలుగు)లో ఎస్ఏ హిందీ, మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ పోస్టు, బత్తలాపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ నెల 5వ తేదీలోగా ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రేపు మెగా పేరెంట్స్ మీట్

పుంగనూరు గ్రామీణ: మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ఈ నెల 5న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు ఎంఈవో నటరాజరెడ్డి తెలిపారు. విద్యార్థుల ప్రగతి కార్డులను తల్లిదండ్రులు పరిశీలించాలని కోరారు.

విద్యార్థినులతో ప్రిన్సిపల్ సత్యసుప్రజ, ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పరీక్షకు గురుకుల విద్యార్థినులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కమ్మనపల్లె గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి కౌశల్ ప్రతిభ పరీక్షకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సత్యసుప్రజ తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఉష, యావతి జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

బహుమతులు అందజేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు

విభిన్న ప్రతిభావంతులపై ప్రత్యేక శ్రద్ధ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమాజంలో విభిన్న ప్రతిభావంతుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ, ఆదరణ చూపాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎంఈవోలు జనార్దన్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, తెదేపా మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ఉపాధ్యాయిని నిర్మల పాల్గొన్నారు.

అభ్యసన సామగ్రి పంపిణీ

వి.కోట, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు స్వామికన్నన్ రూ.50వేలు విలువచేసే అభ్యసన సామగ్రిని విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. సీఐ సోమశేఖర్‌రెడ్డి, ఎంఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

కుప్పం పట్టణం: కుప్పం పట్టణానికి చెందిన దాతలు డా.శిల్పా, డా.చైతన్యకృష్ణ స్థానిక గ్రంథాలయానికి రూ.15 వేలు విలువైన 200 పుస్తకాలను వితరణ చేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ మహేశ్ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి పరామర్శ

సోమల, న్యూస్‌టుడే: చింతలవారిపల్లెకు చెందిన వైకాపా నాయకుడు వెంకట్రమణ కుమారుడు రోషన్(35) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

మందలించారని ఆత్మహత్యాయత్నం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు మందలించారని బాలిక ఆత్మహత్యకు యత్నించిన ఘటన పెద్దపంజాణి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రామాపురం గ్రామానికి చెందిన నరేష్ కుమార్తె అక్షయ పురుగుల మందు తాగింది. పరిస్థితి విషమంగా ఉండటంతో మదనపల్లె ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బైరెడ్డిపల్లె: లక్కనపల్లె-దాసార్లపల్లె రహదారిలో ఏటిగడ్డిండ్లు క్రాస్ వద్ద మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నాచుకుప్పం గ్రామానికి చెందిన గంగులప్ప ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఏటిగడ్డిండ్లు క్రాస్ వద్ద బొలెరో వాహనం ఢీకొంది. స్థానికులు బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ప్రకటన

మా కక్షికర్తలు అయిన (1) అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, మదనపల్లె టవున్ శివాజీనగర్లో కాపురము ఉండు శ్రీ కొమ్మేపల్లి లక్ష్మీరెడ్డి గారి కుమారుడు శ్రీ కొమ్మేపల్లి భరత్ కుమార్ (2) చిత్తూరు జిల్లా, గంగవరం మండలం, గంగవరం గ్రామంలో కాపురము ఉండు శ్రీ కసిరెడ్డి సిద్దారెడ్డి గారి కుమారుడు శ్రీ కసిరెడ్డి గౌరీశంకర్‌రెడ్డి గార్ల పరము యావన్మందికీ తెలియజేయడమేమనగా!

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులకు హక్కుదారులైన బెంగళూరు నగరములో కాపురముండు (1) శ్రీ వి.మల్లికార్జునప్ప (2) శ్రీ వి.శివరుద్రప్ప (3) పలమనేరు టౌన్లో కాపురముండు శ్రీ వి.సోమశేఖరప్పగారి కుమరుడు శ్రీ వి.సతీష్ బాబు (4) బైరెడ్డిగారిపల్లెలో కాపురముండు శ్రీ చంద్రశేఖరప్పగారి కుమారుడు శ్రీ వి.వీరభద్రప్ప (5) శ్రీ వి.చంద్రశేఖరప్ప గారి కుమారుడు శ్రీ కుమార రాజా గార్ల నుండి ఈ క్రింది నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తులను కొనుగోలు చేయదలచి మా కక్షికర్తలు పై తెలిపిన వారి నుండి 11-03-2024 తేదీన ఒక విక్రయ అగ్రిమెంటును పొందియున్నారు. సదరు ఆస్తిపై కొన్ని వివాదాలున్నందున వాటిని పరిష్కరించి, పై తెలిపిన వారి పేర రెవెన్యూ రికార్డులలో వారి పేరు నమోదు చేయించుకొని మా కక్షికర్తలకు తెలిపిన 5 మాసములలోగా మా కక్షికర్తల నుండి నిల్వ పైకము తీసుకొని మా కక్షికర్తల స్వంత ఖర్చులతో నోటీసు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా కక్షికర్తల పేర గానీ, వారు కోరిన వారి పేర గానీ రిజిష్టరు చేయించి ఇచ్చులాగున మా కక్షికర్తల పేర విక్రయ అగ్రిమెంటును వ్రాసి ఇచ్చియున్నారు. సదరు శ్రీ వి.మల్లికార్జునప్ప గారి మరణానంతరము వారి కుమార్తెలైన (1) శ్రీమతి వి.లత (2) శ్రీమతి వి.బిందు (3) శ్రీమతి వి.గీత గార్లకి వారసత్వరీత్యా హక్కు కలదు. మరియు శ్రీ వి.శివ రుద్రప్ప గారి మరణానంతరము వారి కుమారుడైన శ్రీ వి.దీపు గారికి వారసత్వరీత్యా హక్కు కలదు. మా కక్షికర్తలు సదరు విషయమై వారిని విచారించగా ఈ తేదీ సరికి రెవెన్యూ రికార్డులలో వారి పేరు నమోదు అయినదీ, లేనిదీ పై వారి నుండి మా కక్షికర్తలకు ఎటువంటి సమాచారములేదు. ఇటీవల భూముల విలువలు విపరీతముగా పెరిగినందున పై తెలిపిన వారు మా కక్షికర్తల యొక్క హక్కు భుక్తములను భంగపరచవలెననే ఉద్దేశ్యముతో ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను వారు ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నములు చేయుచున్నారని మా కక్షికర్తలకు తెలియ వచ్చినది. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను పై తెలిపిన వారినుండి ఎవరైనా ఎటువంటి విక్రయ అగ్రిమెంట్లు గానీ, ఎటువంటి రిజిష్టరు పత్రములు గానీ పొందిన ఎడల మా కక్షికర్తలు తీసుకొనబోవు చట్టరీత్యా చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

SCHEDULE

Chittoor District, Palamaner Sub district, Palamaner mandal, Kurmai panchayath - Kurmai village landed properties situated in

1 Sircar-Dry-	Sy No: 383/2	Ext Ac: 0-73 cents	or 0.296 Hcts full
2 Sircar-Dry-	Sy No: 384	Ext Ac: 0-99 cents	or 0.401 Hcts full
3 Sircar-Dry-	Sy No: 385	Ext Ac: 0-20 cents	or 0.081 Hcts full
4 Sircar-Dry-	Sy No: 389	Ext Ac: 3-01 cents	or 0.121 Hcts full
5 Sircar-Dry-	Sy No: 404/1	Ext Ac: 6-60 cents	or 2.670 Hcts full
6 Sircar-Wet-	Sy No: 383/1A	Ext Ac: 2-22 cents	or 0.898 Hcts full
7 Sircar-Wet-	Sy No: 386	Ext Ac: 2-92 cents	or 1.181 Hcts full
8 Sircar-Wet-	Sy No: 387	Ext Ac: 0-99 cents	or 0.401 Hcts full
9 Sircar-Wet-	Sy No: 388	Ext Ac: 0-99 cents	or 0.401 Hcts full
10 Sircar-Wet-	Sy No: 405	Ext Ac: 0-63 cents	or 0.255 Hcts full

The total extent of the above 10 Sy No's are Ac: 19-25 cents or 7.796 Hects full.

Sd/- Sri M.Chaithanya Kumar, B.A., B.L.,
Sri P.V.Prasad, B.Com., B.L.,
Advocates, Madanapalle, Ph: 9440046533, 9247253096.

జాతీయ సేవా పథకం.. యువోత్సాహం

భగత్‌సింగ్ కాలనీలో శుభ్రం చేస్తున్న బాలికలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి సమాజ సేవపై ఆసక్తిని పెంచేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఎంతో ఉపయోగపడుతోంది. ఇది విద్యార్థుల్లో సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంచుతోంది. ఎన్ఎస్ఎస్‌లో చేరిన విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ ప్రాంత పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం, మొక్కలు నాటడం, రక్తదానం చేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారి శరవణ కుమార్ వీటిని పర్యవేక్షిస్తున్నారు.

గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం..

గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యంపైన, మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనం, విద్య నేర్చుకునేందుకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరూ చదువుకుంటే ఆ కుటుంబం ఉన్నత స్థితికి ఎదిగేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయి. **- బి.చందన, ద్వితీయ హెచ్ఈసీ**

ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ..

ఎన్ఎస్ఎస్ ద్వారా గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించేందుకు అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యంగా ఎయిడ్స్, ఇతర వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి ధూమపానం, మద్యపానం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నాం. **- ఎన్.జ్యోతి, ద్వితీయ సీఈసీ**

సామాజిక సేవలో భాగస్వామ్యం..

విద్యార్థి దశ నుంచి సమాజ సేవ చేయడానికి ఎన్ఎస్ఎస్ ఎంతో ఉపయోగపడుతోంది. బాల్య వివాహాల నిరోధం, మహిళా సాధికారిత, గ్రామాల్లో అక్షరాస్యతను పెంపొందించడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. **- కె.శిల్ప, ద్వితీయ సీఎస్ఈ**

(c) eenadu

ఫ్రెంచ్ టోపీ ఆకారంలో పుదుచ్చేరి బీచ్ వద్ద నిర్మించిన పోలీస్ బూత్

ఫ్రెంచ్ పాలన ముద్రలు

ప్రత్యేకం

ఫ్రెంచ్ సామ్రాజ్యవాద పాలన నాటి ముద్రలు కొన్ని ఇప్పటికీ పుదుచ్చేరి, యానాంలో ఉన్నాయి. 1954లో పుదుచ్చేరి, యానాం ప్రాంతాలు భారతదేశంలో విలీనం కాకముందు ఫ్రెంచ్ పాలకులు తమ వద్ద పని చేసే సిపాయిలకు రెండు రంగుల టోపీలు ఉపయోగించేవారు. సాయుధ పోలీసులు నీలం రంగు, శాంతిభద్రతల పరిరక్షణ చూసే పోలీసులు ఎరుపు టోపీలను ధరించేవారు. దీనికి గుర్తుగా పుదుచ్చేరి బీచ్ ప్రవేశమార్గంలో ఏర్పాటు చేసిన పోలీస్ బూత్‌ను ఫ్రెంచ్ టోపీ ఆకారంలో ఎరుపు రంగులో నిర్మించారు. యానాం పోలీసులు ఇప్పటికీ ఎరుపు టోపీలనే ఉపయోగిస్తున్నారు.

● ఫ్రెంచ్ అధికారిక చిహ్నాలలో ఒకటైన మరియాన్నే విగ్రహం యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 1789 నుంచి 1799 వరకు జరిగిన ఫ్రెంచ్ విప్లవంలో ప్రధాన నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ఈ విగ్రహాన్ని స్మృతిగా ఫ్రాన్స్ పరిగణిస్తుంది. 200 ఏళ్ల ఫ్రెంచ్ పాలనలో ఉన్న పుదుచ్చేరి, కారైకాల్, మాహే, యానాం పరిపాలనాధికారులు, కోర్టు భవనాలలో ఈ విగ్రహాలు ఇప్పటికీ ఉన్నాయి. యానాం స్థానికులు ఈ విగ్రహాన్ని గొల్లభామ అని పిలుస్తారు. ఫ్రాన్స్‌లోని ఓ గ్రామీణ మహిళ రూపాన్ని ఇలా విగ్రహంగా తయారు చేశారనే కథనం స్థానికంగా ప్రచారంలో ఉంది.

-న్యూస్‌టుడే, యానాం

మరియాన్నే విగ్రహం

అతిథుల రాకకు వేళాయే..!

గుడ్లు పెట్టేందుకు తీరానికి రానున్న ఆలివ్‌రిడ్లే తాబేళ్లు

న్యూస్‌టుడే, కాట్రేనికోన

సంతానోత్పత్తి కోసం జిల్లాలోని సముద్రతీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్ల రాకకు సమయం ఆసన్నమైంది. ఇవి జీవితకాలంతా సముద్రంలోనే గడిపినప్పటికీ గుడ్లు పెట్టడానికి మాత్రం ఒడ్డుకు వస్తాయి. సుదూర ప్రాంతాల నుంచి వేల మైళ్ల దూరం ప్రయాణించి డిసెంబరు- మే నెలల మధ్య గుడ్లు పెట్టడానికి తీరానికి చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో వీటి గుడ్ల సంరక్షణకు అధికారులు ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. 25-30 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటే మగ తాబేళ్ల, 30-32 డిగ్రీల మధ్య ఆడ తాబేళ్ల పిల్లలు గుడ్ల నుంచి బయటకు వస్తాయి.

గత రెండేళ్లలో జిల్లాలో ఇలా..

విషయం	2024	2025
తీరానికి వచ్చిన తాబేళ్లు	984	----
పెట్టిన గుడ్లు	1,02,740	69,120
సముద్రంలో వదిలిన పిల్లలు	71,388	48,086

సముద్ర హితకారిణిలు

వివిధ రకాల వ్యర్థాలను ఇవి ఆహారంగా తీసుకొని సముద్ర జలాలను శుభ్రం చేస్తుంటాయి. అడ్డదిడ్డంగా పెరిగే సీగ్రాస్‌ను తినడంతో సీగ్రాస్ బెడ్ ఏర్పడుతుంది. చేపలు దీనిపై గుడ్లు పెట్టేందుకు వీలు ఏర్పడుతోంది. సముద్రంలో ఆక్సిజన్ పెంచేందుకు ఉపయోగపడతాయి. అందుకే వీటిని సీ క్లీనర్లు అని పిలుస్తారు.

ఇవీ ప్రత్యేకతలు
- తాబేళ్ల పరిమాణం: సుమారు 2 అడుగులు
- బరువు: 50 కిలోల వరకు
- పెట్టే గుడ్లు: 50 నుంచి 150 వరకు
- పొదిగే సమయం: 45 నుంచి 60 రోజులు

ఆలివ్‌రిడ్లే పిల్లలు

గచ్చకాయలపోరలో ఇనుప వలల లోపల తాబేళ్ల గుడ్ల సంరక్షణ

సంరక్షణ కేంద్రాలు ఇవే..

● గచ్చకాయలపోర ● శాక్రమెంటో తీరం, నీలరేవు ● ఎస్.యానాం, వాసాలతిప్ప

సిబ్బంది: ప్రతి కేంద్రంలో నలుగురు చొప్పున వాలంటీర్లను నియమిస్తారు. గుడ్ల సంరక్షణకు ఇనుప నెట్లను ఏర్పాటు చేస్తారు. తాబేళ్లు పెట్టిన గుడ్లను జాగ్రత్తగా సేకరించి నెట్లలో గుంతలు తీసి ఇసుకతో కప్పివేస్తారు. గుడ్ల నుంచి బయటకు వచ్చిన పిల్లలను ఎప్పటికప్పుడు సముద్రంలోకి వదులుతారు.

ఇలా రక్షించవచ్చు..

నిషేధిత సముద్రతీరాల్లో చేపలబోట్లు తిరగడంతో వలల్లో చిక్కుకుని తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. వలలకు టెడ్(టర్టిల్ ఎక్స్‌క్లూడింగ్ డివైస్) ఏర్పాటుచేస్తే వలల్లో చిక్కుకున్నప్పటికీ బయటకు రాగలుగుతాయి. డీఎఫ్‌వో ఎంవీ ప్రసాదరావు మాట్లాడుతూ అటవీశాఖ వన్యప్రాణి సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో ఆలివ్‌రిడ్లే సంరక్షణకు త్వరలో అయిదు చోట్ల ప్రత్యేక బేస్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. మే నెలాఖరు వరకు ఇవి కొనసాగుతాయన్నారు. వలలు, బోట్ల ప్రొపెల్లర్లలో ఇవి చిక్కుకుని మృతి చెందకుండా మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిద్దాం

- పంట మార్పిడి, మేలైన పరిశోధనలతో ఫలితాలు

-'రైతన్నా మీ కోసం'లో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఈనాడు, రాజమహేంద్రవరం, నల్లజర్ల, దేవరపల్లి, కొవ్వూరు పట్టణం, గోపాలపురం: "కాఫీ నుంచి కోకో వరకు.. బత్తాయి నుంచి బొప్పాయి వరకు.. పట్టు నుంచి పసుపు వరకు.. అగ్రికల్చర్ మొదలు హార్టికల్చర్, ఆక్వా సాగు చేస్తున్నాం. సాగులో వినూత్న ఆలోచనలకు ఈ కార్యక్రమం వేదిక కావాలి" అని 'రైతన్నా మీ కోసం' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పంట మార్పిడి జరగాలన్నారు. రాయలసీమలో ఉద్యానం, కోస్తాలో ఆక్వాకల్చర్, ఇప్పుడు మిరియాలు, వక్క సాగు వైపు వెళ్తున్నారన్నారు. కోకో పరిశ్రమలు రావాల్సి ఉందన్నారు. త్వరలోనే ప్రణాళికలు చేసి రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేస్తామన్నారు.

స్టాల్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే మద్దిపాటి

నులక మంచాలపైనే కూర్చొని..

రైతులతో ముఖాముఖిలో ఓ చెట్టు కింద నులక మంచాలపైనే సీఎంతో పాటు మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ కీర్తి చేకూరి, అధికారులు ఆసీనులయ్యారు. అల్లిక పీటలు, సాధారణ కుర్చీల్లో రైతులు కూర్చొని అభిప్రాయాలు వెల్లడించారు.

ఆ నాలుగు పంటలతో రూ.2.75 లక్షల ఆదాయం

సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఉపయుక్తంగా ఉండే పరిశోధనలు చేయాలని శాస్త్రవేత్తలు, అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాటిలైట్ ఆధారంగా భూసార పరీక్షలను ప్రయోగాత్మకంగా చేసి ఫలితాలు అంచనా వేయాలన్నారు. ఆయిల్‌పామ్‌లో మిరియాలు, కోకో, వక్క తదితర అంతరపంటలు కలిపి సాగు చేస్తే ఎకరానికి రూ.2.75 లక్షలు వస్తుందన్నారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు.

ఉపన్యాసాలు వద్దు.. వాస్తవాలు చెప్పండి

వ్యవసాయ సహాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ స్థానికంగా బోర్ల కింద 500 ఎకరాల వరి ఉందని, ఆయిల్‌పామ్ వేస్తే బాగుంటుందని, ప్రభుత్వం రాయితీ ఇస్తుందని సూచిస్తే రైతులు అంగీకరించారన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.1.26 లక్షలు వస్తుందనగా..నిజమేనా అని సీఎం రైతులను అడిగారు. కాదని చెప్పగా ఉపన్యాసాలొద్దని, వాస్తవాలు చెప్పాలని అతనికి సూచించారు.

కార్యక్రమానికి హాజరైన వివిధ ప్రాంతాల రైతులు

నీటి కుంటలతో మేలు

ప్రతి రైతు తన క్షేత్రంలో నీటి కుంటలు ఏర్పాటుచేసి వృథా జలాలను మళ్లిస్తే భూమిలోకి ఇంకుతుందని, ఆ పంటలో మళ్లీ పంటకు ఉపయోగమని సూర్యనారాయణపురం రైతు సుబ్బరాజు వివరించారు. చెట్ల వ్యర్థాలను పొలాల్లో చల్లి మొక్కలు వేస్తే ఫలితాలొస్తున్నాయన్నారు.

రైతు చైతన్యంతో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల, అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే మద్దిపాటి, కలెక్టర్ కీర్తి చేకూరి, మంత్రి దుర్గేశ్

అందుబాటులోకి డీఎల్‌డీవో కార్యాలయం

నేడు ప్రారంభం

అమలాపురం గ్రామీణం: పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన అధ్యాయానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. డివిజినల్ అభివృద్ధి అధికారులకు కార్యాలయాలను ఏర్పాటు చేసింది. అమలాపురం మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని భీమనపల్లిపాలెంలో నిర్మించిన భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. గతంలో సచివాలయానికి కేటాయించిన ఈ భవనాన్ని ప్రస్తుతం డీఎల్‌డీవో కార్యాలయంగా మార్చారు. గురువారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఈ భవన నిర్మాణ పనులు మాత్రం పూర్తి కాలేదు. అరకొర సౌకర్యాలతోనే ప్రారంభోత్సవం చేసేందుకు అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు.

పేరూరులో డీఎల్‌డీవో కార్యాలయానికి కేటాయించిన సచివాలయ భవనం

తాత్కాలిక రహదారి సిద్ధం

బూరుగులంక గోదావరి రేవులో తాత్కాలిక బాట నిర్మాణం పూర్తయింది. గోదావరి వరదల సీజన్ ప్రారంభం జూన్ మూడో వారంలో ఇక్కడ బాట కొట్టుకుపోయింది. అప్పటి నుంచి బూరుగులంక, అరిగెలవారిపేట, ఊడుమూడిలంక, జి.పెదపూడిలంక గ్రామాల ప్రజలు మరపడవలు, నాటుపడవలు ఆశ్రయించి రాకపోకలు సాగించారు. ప్రస్తుతం వరదలు తగ్గి గోదావరి నీరు తేటపడటంతో తాత్కాలికంగా రోడ్డు నిర్మించారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. రైతులు వ్యవసాయోత్పత్తులను వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు. వచ్చే వరదల సీజన్ వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

- న్యూస్‌టుడే, పి.గన్నవరం

11 నెలల్లో 17 కేసులు

'స్క్రబ్ టైఫస్'పై డీఎంహెచ్‌వో

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి.. అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌వో) ఎం.దుర్గారావు దొర సూచించారు. వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య సిబ్బందితో బుధవారం డీఎంహెచ్‌వో ఛాంబర్‌లో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో గడచిన 11 నెలల్లో ఈ వ్యాధి అనుమానితులు 177 మందికి పరీక్షలు నిర్వహించగా.. 17 కేసులు నమోదయ్యాయన్నారు. వీరికి సకాలంలో వైద్యం అందించడంతో పూర్తిగా కోలుకున్నారని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కేసులు లేవన్నారు. ఈ వ్యాధి నల్లి పోలిన చిన్న కీటకం వల్ల సంక్రమిస్తుందన్నారు. శరీరంపై తెల్లని మచ్చ ఏర్పడి జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులు, జీర్ణ సమస్యలు, శ్వాస కోశ ఇన్‌ఫెక్షన్లు వస్తాయన్నారు. వ్యాధి బారిన పడిన వారికి సాధారణ యాంటీ బయాటిక్ మందులతో నయం అవుతుందన్నారు. సకాలంలో చికిత్స అందకపోతే కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంటుందన్నారు. గ్రామాల్లో అనుమానిత కేసులు ఉంటే తక్షణమే పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశా కార్యకర్తలను అప్రమత్తం చేయాలని జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర సూచించారు.

సార్వత్రిక విద్యాపీఠం ప్రవేశాలకు మరో అవకాశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఏపీ సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) ద్వారా 2025-26లో పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు తత్కాల్‌లో ప్రవేశం పొందడానికి ఈ నెల 6వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా తెలిపారు. దీనికి రూ.600 అపరాధ రుసుం చెల్లించాలన్నారు. గతంలో రెగ్యులర్ పదో తరగతి ఓల్డ్ సిలబస్‌తో పరీక్ష రాసి అనుత్తీర్ణులైన వారికి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం పొందడానికి ప్రత్యేక అవకాశం కల్పించారు.

పది.. ప్రణాళిక ఇదీ..!

రాష్ట్రస్థాయి నుంచే పరీక్షల నిర్వహణ సిబ్బంది కేటాయింపు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రణాళిక రూపొందించింది. మరోవైపు పరీక్షల నిర్వహణలో పలు మార్పులు చేసింది. ఇన్విజిలేటర్లు, చీఫ్, డిపార్ట్‌మెంట్ అధికారుల నియామకాల నుంచి మూల్యాంకన విధుల నిర్వహణ సిబ్బంది కేటాయింపు వరకు కమిషనర్ కార్యాలయం నుంచే జరగనున్నాయి. ఈసారి గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోనున్నారు. మొత్తం సిబ్బందిలో 30 శాతం వీరు ఉండనున్నారు. ఈ మేరకు సీనియారిటీ, విద్యార్హతల ఆధారంగా జాబితాలను జిల్లా విద్యాశాఖ సిద్ధం చేస్తోంది.

జిల్లా వివరాలు...
- పదోతరగతి పరీక్ష కేంద్రాలు: 110
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు: 12,716
- ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు: 6888

పక్కాగా వంద రోజులతో..

వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక రూపొందించింది. డిసెంబరు ఆరో తేదీ నుంచి మార్చి 15 వరకు ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని కమిషనరేట్ నుంచి ఆదేశాలు ఇచ్చారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధత, వంద రోజుల ప్రణాళికను జిల్లాలో ఇప్పటికే ప్రారంభించామని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా తెలిపారు.

పదో తరగతి విద్యార్థులు

ఇలా చేయాలి..
- ఒక్కో సబ్జెక్టులో 10 రివిజన్ టెస్టులు
- ఉదయం గంట, సాయంత్రం గంట అదనపు తరగతులు
- వంద శాతం మార్కులు సాధించడానికి నిష్ణాతులతో తరగతులు, మోడల్ పరీక్షలు
- వీడియో, ఆడియో పాఠాలు, సబ్జెక్టులపై సందేశాల నివృత్తి
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

డొల్లతనం బయటపడుతోంది..!

విద్యాసంస్థల బస్సుల్లో లోపాల గుర్తింపు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అమలాపురంలోని ఓ విద్యా సంస్థకు చెందిన బస్సులో అత్యవసర ద్వారం వద్ద సీటు వేశారు. అనుకోని ప్రమాదం జరిగితే బయటపడటం కష్టమే. నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాసంస్థ యాజమాన్యాన్ని రవాణా శాఖ అధికారులు హెచ్చరించారు. తనిఖీలు పూర్తయ్యాక.. అక్కడికక్కడే అత్యవసర ద్వారం వద్ద ఉన్న సీట్లను తొలగించారు. ఇలాంటి తప్పిదాలతోపాటు విద్యా సంస్థలకు చెందిన బస్సుల్లో అనేక లోపాలు బయటపడుతున్నాయి. గతనెల 28 నుంచి జిల్లాలోని అన్ని విద్యా సంస్థలకు చెందిన బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఇవి మరో నాలుగు రోజులు కొనసాగనున్నాయి.

ఇప్పటి వరకు గుర్తించిన లోపాలు.. బస్సుల సంఖ్య
- అగ్ని నిరోధక పరికరాలు పనిచేయనివి: 38
- అత్యవసర ద్వారాలు లేనివి, సరిగా పనిచేయనివి: 09
- హారన్, లోపల, బయట లైట్లు పనిచేయనివి: 30
- స్పీడ్ మీటర్లు పనిచేయని, సక్రమంగాలేనివి: 11
- సీట్లు సరిగాలేనివి: 10

జిల్లాలో ఇలా..

జిల్లాలో 881 విద్యా సంస్థల బస్సులున్నాయి. ఇందులో ఇప్పటికే 196 బస్సులను తనిఖీ చేశారు. 98 వాహనాల్లో లోపాలు గుర్తించి నోటీసులు జారీ చేశారు. కొన్నింటిని అప్పటికప్పుడే సరిదిద్దగా మరికొన్నింటికి వారం రోజుల సమయం ఇచ్చారు.

నాలుగు బృందాలుగా ఏర్పడి..

జిల్లాలోని అమలాపురం, రావులపాలెం, రామచంద్రపురం, మండపేట రవాణాశాఖ కార్యాలయాల పరిధిలోని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపడుతున్నారు. ఏటా మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యాసంస్థల బస్సుల తనిఖీలు చేస్తారు. ఈ సారి ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారు.

తనిఖీలు చేపడుతున్నాం

గత నెల 28 నుంచి బడి బస్సులను తనిఖీ చేస్తున్నాం. ఇప్పటి వరకు 98 బస్సుల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించాం. వారికి నోటీసులు ఇచ్చాం.

బడి బస్సులో అత్యవసర ద్వారాన్ని పరిశీలిస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్

రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించాం.

-దేవిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి

విద్యా బోధకులు వస్తున్నారు..

ఈనెల 8 నుంచే విధుల్లో చేరిక

పామర్రు: ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో విద్యా బోధకులను (అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల) నియమించాలని చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో మొత్తం 1,146 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 136 పోస్టుల్లో వీరిని నియమిస్తారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 52 మందికి అవకాశం కల్పిస్తున్నారు. మెగా డీఎస్సీలో ఎంపికవనివారికి ఇదొక సదావకాశమని అధికారులు చెబుతున్నారు.

ఇవీ వివరాలు..

● విద్యా బోధకులు ఆయా పాఠశాలల్లో ఈనెల ఎనిమిదో తేదీ నుంచే విధుల్లో చేరుతారు. వచ్చే సంవత్సరం మే నెల ఏడో తేదీ వరకు మొత్తం అయిదు నెలలు వీరు సేవలందిస్తారు. ● నియామకాలను ఆయా జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారి, ఎంఈవోలు పర్యవేక్షిస్తారు. ● ఈనెల 5వ తేదీ లోగా దరఖాస్తులను సంబంధిత ఎంఈవో కార్యాలయాల్లో సమర్పించాలి. ● ఆరో తేదీకి ప్రక్రియను పూర్తిచేసి ఏడో తేదీన ఉత్తర్వులు అందిస్తారు. ఎనిమిదో తేదీ నుంచి విధుల్లో చేరాలి. ● సాధ్యమైనంత వరకు ఆసక్తి, అర్హత లున్న స్థానికులనే నియమిస్తారు. అనంతరం మండల పరిధిలోని వారిని ఎంపిక చేస్తారు. ● స్కూల్ అసిస్టెంట్లకు రూ.12,500, సెకండరీ గ్రేడు అభ్యర్థులకు రూ.10 వేల చొప్పున నెలకు గౌరవ వేతనంగా చెల్లిస్తారు. ● అకడమిక్ ప్రమాణాలకు 75 శాతం, వృత్తి పరమైన ప్రమాణాలకు 25 శాతం మార్కుల ప్రతిభను గణించి మెరిట్ జాబితా ప్రకారం అభ్యర్థులను ఎంపికచేస్తారు. ● పాఠశాలల వారీగా ఖాళీల జాబితాలను రాష్ట్ర విద్యా శాఖ ఉన్నతాధికారులు ఎంఈవోలకు పంపారు. ఆసక్తిగల అభ్యర్థులు వారి నుంచి వివరాలు తెలుసుకోవచ్చు.

చక్కని పథకం.. పట్టించుకుంటే ఫలితం

ఎవరికీ పట్టని కేశనపల్లి స్కీమ్

న్యూస్‌టుడే, పి.గన్నవరం, మలికిపురం

కోనసీమ ప్రాంతంలో ఉప్పునీటి ప్రభావంతో వేలాది ఎకరాల్లో కొబ్బరి చెట్లు నాశనమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపేందుకు గత నెల 26న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్వయంగా విచ్చేశారు. పదిహేనేళ్ల క్రితం ప్రతిపాదన చేసిన కేశనపల్లి ఇరిగేషన్ స్కీమ్‌ను పలువురు ప్రస్తావిస్తున్నారు.

కార్యాచరణ ఇలా..

కాలువ పేరు	పొడవు (కిలో మీటర్లు)	సాగునీరు అందే ఆయకట్టు (ఎకరాలు)
పడమటిపాలెం	4.700	1010.95
గూడపల్లి నం.2	7.700	1000.49
కేశనపల్లి నం.1	1.450	458.76
కేశనపల్లి నం.2	0.960	215.80

పదిహేనేళ్ల క్రితమే..

పదిహేనేళ్ల క్రితం గోదావరి డెల్టా ఆధునికీకరణలో భాగంగా కేశనపల్లి ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మలికిపురం మండలంలోని గూడపల్లి, గూడపల్లిపాలెం, కేశనపల్లి, పడమటిపాలెం, తూర్పుపాలెం, గొల్లపాలెం గ్రామాలకు గన్నవరం ప్రధాన పంటకాలువ నుంచి కొత్తగా కాలువలు ఏర్పాటు చేసి సాగుజలాలు మళ్లించాలని ప్రతిపాదించారు. భూసేకరణ, నిధుల సమస్య వంటి కారణాలతో ఇది మూలనపడింది.

కేశనపల్లిలో ఉప్పునీటి ప్రభావంతో దెబ్బతింటున్న కొబ్బరి మొక్కలు

ప్రస్తుతం పూర్తిచేయాలంటే..

నాలుగు కాలువలు తవ్వేందుకు 29.86 ఎకరాల భూమిని కొనుగోలు చేయాలి. దీనికోసం రూ.19 కోట్లు చెల్లించాలి. మట్టి తవ్వకానికి రూ.2.50 కోట్లు, రెండు సైఫన్ల నిర్మాణానికి రూ.కోటి, అయిదు హెడ్‌స్లూయిస్‌ల నిర్మాణానికి రూ.80 లక్షలు, నాలుగు టెయిల్‌డ్యామ్‌లకు రూ.20 లక్షలు, రహదారులపై 5 క్రాస్ కల్వర్టులకు రూ.1.50 కోట్లు, ఆరు రెగ్యులేటర్ల ఏర్పాటుకు రూ.90 లక్షలు, ఎనిమిది కిలోమీటర్ల మేర రక్షణగోడలకు రూ.13 కోట్లు, 139 డైరెక్ట్ పైపులకు రూ.1.10 కోట్లు వెరసి రూ.40 కోట్ల అవసరం ఉంటుందని ఎ.ఇ.ఇ. బి.రమేష్‌బాబు తెలిపారు.

ఈసారైనా వెతలుతీరేనా స్వామీ?

అంతర్వేది కల్యాణోత్సవాలపై నేడు సమీక్షా సమావేశం

న్యూస్‌టుడే, అంతర్వేది

నవ నారసింహ క్షేత్రాల్లో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఒకటి. వచ్చే ఏడాది జనవరి 25 నుంచి ఫిబ్రవరి 2 వరకు స్వామివారి దివ్య కల్యాణోత్సవాలకు ముహూర్తం నిర్ణయించారు. భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఏటా విఫలమవుతున్నారనే విమర్శ ఉంది. ఈ నేపథ్యంలో నేడు(గురువారం) ఉన్నతాధికారులతో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్లు, పారిశుద్ధ్యమే ప్రధానమైనవి

స్వామివారి కల్యాణోత్సవాలకు విచ్చేసే భక్తులకు రహదారి సమస్య ప్రధానమైనది. దండుపుంత రోడ్డు, సముద్ర స్నానానికి, వసంత మండపానికి వెళ్లే రహదారులు ఛిద్రంగా మారాయి. రథం వెళ్లే మార్గంలో దుకాణాలు తొలగించాలి. ట్రాఫిక్ వెతలు తీర్చాల్సి ఉంది.

ఛిద్రంగా సముద్ర స్నానానికి వెళ్లే రహదారి

● వీఐపీలు, రాజకీయ నాయకులకు ప్రత్యేక గ్యాలరీలు ఎక్కువగా ఏర్పాటు చేయడంతో సామాన్యులకు కల్యాణం చూసే భాగ్యం కలగడం లేదని విమర్శ ఉంది.

● కల్యాణ టికెట్ల విక్రయాల్లో జాప్యం తొలగించాలి. గ్యాలరీలో 4 వేల మంది కూర్చునేందుకు అవకాశం ఉన్నా టికెట్లు వెయ్యి కూడా ఉండటం లేదు. వీటిని ఆన్‌లైన్‌లో పెట్టాలి.

● ఉత్సవాలు రథసప్తమి నాటి నుంచి ప్రారంభమవుతాయి. ఆ రోజు వేలాది మంది సముద్ర స్నానం చేస్తారు. దుస్తులు మార్చుకోవడానికి తాత్కాలిక వసతి, మరుగుదొడ్లు అరకొరగానే ఏర్పాటు చేస్తున్నారు. ● పరిసర ప్రాంతాల్లో గొలుసు దుకాణాల ద్వారా మద్యం ఏరులై పారుతోంది. ● తాగునీటి సమస్య నివారణకు ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టును ప్రారంభించాలి.

● కల్యాణం అనంతరం అక్షితల పంపిణీలో తొక్కిసలాట జరుగుతుంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669



జిప్‌మెర్‌లో ఓటీ సేవలు ప్రారంభం

ప్రారంభోత్సవంలో వైద్యనిపుణులు, ఉద్యోగులు

యానాం: అత్యాధునిక వైద్య సేవలు అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించిన జవహర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోస్టు (గ్రాడ్యుయేషన్ మెడిక్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మెర్) మల్టీ స్పెషాలిటీ కన్సల్టింగ్ యూనిట్ బుధవారం నుంచి పూర్తిస్థాయిలో రోగులకు అందుబాటులోకి వచ్చింది. ఔట్‌పేషెంట్ విభాగం, డయాలిసిస్, ఇన్‌పేషెంట్ సేవలు ప్రారంభమయ్యాయి. బుధవారం పూజలు నిర్వహించి ఆపరేషన్ థియేటరులో శస్త్రచికిత్సలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య వైద్యాధికారి ఆనందరాజు మాట్లాడుతూ జిప్‌మెర్ డైరెక్టర్ వీరసింగ్‌నేగీ అక్టోబరు 15న పర్యటించి దశలవారీగా అన్ని సేవలు త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ఆదేశించారన్నారు. అనస్థీషియా, గ్యాస్ ప్లాంట్, సర్జరీ విభాగాల్ని సిద్ధం చేశామన్నారు. అనస్థీషియా వైద్యులు డాక్టర్ శిరీష, డాక్టర్ హరిహరన్, జనరల్ సర్జరీ నిపుణులు డాక్టర్ తిరుపతయ్య, డాక్టర్ గాయత్రి, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ నితీష్‌సింగ్, డాక్టర్ కేపీఎస్ విహారి, గైనకాలజిస్ట్ డాక్టర్ నవేష దుర్గ, డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్లు వెన్నెల, ఇంద్రాణి, భువనేశ్వరి పాల్గొన్నారు.

భక్తులే వాడపల్లంతా.. శ్రీహరే మనసంతా

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో తిరుమంగైయాళ్వారు తిరునక్షత్ర ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ద్రవిడ వేదపారాయణం, పల్లకి సేవ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను పండితులు రమణీయంగా జరిపించారు. శ్రీవారికి అష్టోత్తర శతనామావళి పూజ, నిత్యకల్యాణం జరిగాయి. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

అష్టోత్తర పూజల్లో భక్తజనం, (అంతర చిత్రం) పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వామి

అంతర్వేదిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ సూపరింటెండెంట్ విజయసారథి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న సూపరింటెండెంట్

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెనుతురుమల్లి గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. వేదపండితులు శేషవస్త్రం కప్పి వేదాశీర్వచనం, స్వామివారి జ్ఞాపిక అందజేశారు. తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు కూటమి ప్రభుత్వం అండ

మాట్లాడుతున్న బోసుబాబు, కలెక్టర్

అయినవిల్లి, న్యూస్‌టుడే: రైతులే దేశానికి వెన్నెముకని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు అన్నారు. బుధవారం పోతుకుర్రు రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో వారు మాట్లాడారు. 2025-26, 2026-27 పంటల ప్రణాళికలపై చర్చించారు. గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమను సందర్శించారు. తహసీల్దార్ విద్యాపతి, సర్పంచి సయ్యపురాజు సుబ్బలక్ష్మి, ఏవో శోభ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో ర.భ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ర.భ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 23 రహదారుల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ర.భ శాఖ ఎస్ఈ రాము, అధికారులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచండి: ఎంపీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ హరీష్ మాథుర్ బాలయోగి లోక్‌సభలో కోరారు. యువత డిజిటల్ సేవలు, ఆధునాతన తయారీ, కొత్త సాంకేతిక రంగాలలో ప్రస్తుత పరిశ్రమల అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారన్నారు. జిల్లాలో తగిన శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో వారు సుదూర ప్రాంతాలకు వెళ్లాలిన పరిస్థితి నెలకొందని అన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోన్నతి


రాజేశ్వరరావు

ఆత్రేయపురం: ఆత్రేయపురం తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు భూసేకరణ విభాగానికి ఈయన్ను కేటాయించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

మీ ఇంటి వరకు విద్యుత్తు తీగలు..

న్యూస్‌టుడే, మండపేట

ఏపీఈపీడీసీఎల్ కొత్త పథకంతో వినియోగదారులకు ఊరట

చిరువ్యాపారి సురేష్ తన ఇంటికి 50 మీటర్ల దూరంలోని ఓ పొలం కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. ఆయనతో పాటు మరికొంత మంది ఐదుగురు పక్కనే ఉన్న ప్లాట్లలో ఇళ్లు నిర్మించుకోవాలని ఆశపడ్డారు. విద్యుత్ కనెక్షన్ కోసం సురేష్ దరఖాస్తు చేసుకోగా సమీపంలోని స్తంభం నుంచి 30 మీటర్లకు పైగా దూరంలో ఉండటం వల్ల ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు స్తంభాలు వేసుకోవాలని అధికారులు చెప్పారు. కనెక్షన్, సర్వీసు ఛార్జీలతో కలిపి సుమారు రూ.1.60 లక్షల వరకు చెల్లించాలని లెక్కలు వేశారు. దీంతో ఆయన అప్పుచేసి ఆ మొత్తం చెల్లించాల్సి వచ్చింది.

కొత్త స్తంభం ఏర్పాటుచేసే పనిలో సిబ్బంది

కొత్త పథకంతో..: వినియోగదారుల కష్టాలకు ఊరట కలిగించేలా కొత్త విద్యుత్ కనెక్షన్ పథకాన్ని ఏపీఈపీడీసీఎల్ అమల్లోకి తెచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన ఈజ్ ఆఫ్ లివింగ్ కార్యక్రమం ద్వారా విద్యుత్తు వినియోగదారులపై అదనపు భారాన్ని తగ్గించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీచేసిన రైట్స్ ఆఫ్ విద్యుత్ కన్స్యూమర్స్ రూల్స్ 2020కి అనుగుణంగా ఏపీఈఆర్సీ కొన్ని మార్పులు చేసింది. స్థిరమైన ఛార్జీలతో పాటు పారదర్శకంగా కొత్త కనెక్షన్లు జారీచేస్తారు.

వినియోగదారులకు మేలు..

పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడైనా కొత్తగా కనెక్షన్ కోరే వినియోగదారులకు కిలోమీటరు దూరంలో ఉన్నా స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగానే ఏర్పాటుచేస్తారు. కేటగిరీ వారీగా వినియోగదారులు చెల్లించాల్సిన ఛార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

కేటగిరి	వినియోగదారులు	లోడు (వాట్లలో)	రుసుము (రూ.లలో)
1	(ఎల్‌టీ) గృహాలు	0-500	800
		501-1000	1500
2	వాణిజ్యం	0-250	600
		251-500	1000
3	చిన్న పరిశ్రమలు	0-208	2,000
		209కి పైగా	12,600
4	సర్వీసులు	0-20 కేవీ	2,000
		20-150 కేవీ	12,600

11కేవీ హెచ్‌టీ సర్వీస్: పెద్ద పరిశ్రమలు 75 కేవీ నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4,400 (ట్రాన్స్‌ఫార్మర్ వినియోగదారుడే ఏర్పాటు చేసుకోవాలి)

ఇది నిరంతర ప్రక్రియ..

నెల రోజుల క్రితం కొత్త విధానం అమల్లోకి వచ్చింది. జిల్లాలో మొత్తం 5.60 లక్షల గృహ వినియోగదారులు ఉండగా రోజుకు 300 వరకు కొత్త విధానంలో కనెక్షన్లు ఇస్తున్నాం. పట్టణాలు, గ్రామాల్లో ఎవరు దరఖాస్తు చేసుకున్నా సర్వీస్ ఛార్జీలు, స్తంభాల ఛార్జీలు లేకుండా పారదర్శకంగా కనెక్షన్ ఇచ్చేలా కేవలం లోడు ఆధారంగా రుసుములు చెల్లిస్తే సరిపోతుంది. - బొల్లినేని రాజేశ్వరి, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

మెగా పీటీఎంకు ఏర్పాట్లు

అమలాపురం కలెక్టరేట్: ఈ నెల 5న నిర్వహించే మెగా పీటీఎం సమావేశానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సమగ్ర శిక్షా అదనపు సంచాలకురాలు జి.మమ్మి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె కొమరగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా అధికారి సుబ్రహ్మణ్యం, ఎంఈవో కిరణ్‌బాబు, ఏడుకొండలు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చుండ్రు శ్రీవరప్రకాష్‌కు ప్రముఖుల నివాళి

మున్సిపల్ కార్యాలయం వద్ద నివాళి అర్పిస్తున్న కమిషనర్, సిబ్బంది

మండపేట, న్యూస్‌టుడే: మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మృతికి రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, పారిశ్రామికవేత్త మాధవిబాబు, రెడ్డి రాధాకృష్ణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లిపూడి గణేష్, వివిధ వార్డు కౌన్సిలర్లు, కమ్మ సంఘం ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శ్రీవరప్రకాష్ చిత్రపటానికి కమిషనర్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

బయోచార్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని వినతి

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ముత్యాల జమ్మీలు

అంబాజీపేట: దేశంలోని వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్న తరుణంలో అతిచౌకగా లభించే బయోచార్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ సభ్యుడు ముత్యాల శ్రీరామనాగేంద్రప్రసాద్(జమ్మీలు) కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దినేష్ చతుర్వేదిని దిల్లీలో బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి రాయితీలు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నప్పటికీ ఆశించిన మేర దిగుబడులు సాధించలేకపోతున్నారని వివరించారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి తగిన దిగుబడులు సాధించేందుకు బయోచార్ ఎరువుల వాడకం తప్పనిసరి అని జమ్మీలు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వివరాలను ఆయన దిల్లీ నుంచి స్థానిక విలేకరులకు తెలియజేశారు.

డీఐఈవోగా చంద్రశేఖర్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖాధికారి(డీఐవో)గా కె.చంద్రశేఖర్‌బాబు బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. అమలాపురంలోని కార్యాలయంలో విశ్రాంత డీఐఈవో వనుము సోమశేఖర్‌రావు, పలు కళాశాలల ప్రినిపల్స్, అధ్యాపకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రశేఖర్ ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు.

చంద్రశేఖర్‌కు అభినందనలు తెలుపుతున్న మాజీ డీఐఈవో సోమశేఖర్‌రావు

ఈహెచ్‌పీ వ్యాధి నమూనాల సేకరణ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండలం చెయ్యేరులోని రొయ్యల చెరువుల్లో ఈహెచ్‌పీ వ్యాధి సోకినట్లు అందిన సమాచారం మేరకు రాష్ట్ర మత్స్య పరిశోధన సంస్థ ప్రిన్సిపల్, అదనపు డైరెక్టర్ డా.ఎస్ అంజలి ఆదేశాల మేరకు ఎన్ఎస్‌పీఏడీ, సిఫ్ట్ సిబ్బంది బుధవారం చెరువులను సందర్శించి నమూనాలు సేకరించారు. గ్రామ పరిసరాల్లో సుమారు 300 ఎకరాల్లో ఈహెచ్‌పీ వ్యాప్తి అవకాశం ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 8 అనుమానిత చెరువుల నుంచి ఈహెచ్‌పీ నమూనాలు సేకరించి పరీక్షల కోసం సిఫ్ట్ రిఫరల్ ప్రయోగశాలకు పంపించారు. రైతులు ఉపయోగించిన సీడ్ నాణ్యత తగిన స్థాయిలో లేనట్లుగా ప్రాథమికంగా తెలిసింది. ల్యాబ్ విశ్లేషణ ఫలితాలు వచ్చిన తర్వాత వ్యాధి నిర్ధారణ స్పష్టమవుతుంది. ఈహెచ్‌పీ నిర్ధారణ జరిగితే సంబంధిత చెరువులను తక్షణమే హార్వెస్ట్ చేయాలని, తదుపరి కల్చర్ సమయంలో తగిన బయోసెక్యూరిటీ చర్యలు తీసుకోవాలని సిఫ్ట్ బృందం సూచించింది.

ప్రైవేటు విద్యా సంస్థల బస్సుల తనిఖీ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రహదారి భద్రత, ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రామచంద్రపురంలో పలు ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన 11 బస్సులను జిల్లా రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 5 బస్సుల్లో సాంకేతికపరమైన లోపాలున్నట్లు గుర్తించి వారం రోజుల్లో సరిచేయించాలని సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. బస్సులను పూర్తి భద్రతా ప్రమాణాలతో నడిపి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తనిఖీల్లో మోటారు వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బడి బస్సులో అత్యవసర మార్గాన్ని పరిశీలిస్తున్న రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : శ్రీ మట్టా రాఘవేంద్ర కిరణ్ కుమార్ (మట్టా సతీష్ కుమార్ గారి లీగల్ వారసుడు), తండ్రి : సత్యనారాయణ, డి.నెం.6-4-140, శ్రీరామ పురం, అమలాపురం, డా॥ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా-533201. వేరొక చిరునామా: తండ్రి : సత్యనారాయణ, డి.నెం.6-4-140, శ్రీరామపురం బైపాస్ రోడ్డు, ప్రెస్ క్లబ్ ఎదురుగా, అమలాపురం, డా॥బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా - 533201. శ్రీమతి మట్టా వైజయంతి (మట్టా సతీష్ కుమార్ గారి లీగల్ వారసురాలు), భర్త: సత్యనారాయణ, డి.నెం.6-4-140, శ్రీరామ పురం, విటిసి, అమలాపురం, డా॥ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా-533201. వేరొక చిరునామా: భర్త : సత్యనారాయణ, డి.నెం.6-4-140, శ్రీరామపురం బైపాస్ రోడ్డు, ప్రెస్ క్లబ్ ఎదురుగా, అమలాపురం, డా॥బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా - 533201. డిమాండ్ నోటీసు తేది: 04-04-2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.03.04.2024 నాటికి రూ.27,77,548/- + తేది.04.04.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.29-11-2025 నాటికి రూ.34,88,232/- + తేది.30.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

శ్రీ మట్టా సతీష్ కుమార్ (మరణించినారు), తండ్రి : సత్య నారాయణ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: ఆస్తి-1: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం పంచాయితీ మరియు గ్రామం, అల్లవరం ఎస్ఆర్ఓ వద్ద ఆర్.ఎస్.నెం.438-14 లోని ఎ.1.36 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని ఎ.0.35 సెంట్ల ఉత్తరం వైపు మొత్తంలోని 300 చ॥గ॥ల మొత్తంలో 150 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి అందు గల అసంపూరిత క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.779/2019, తేది.31.08.2019, అల్లవరం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ మట్టా సతీష్ కుమార్, తండ్రి : సత్యనారాయణ గారి పేరున కలదు. డాక్యుమెంట్స్ ప్రకారం హద్దులు : తూర్పు : అమ్మకందారుల స్థలం (మట్టా సతీష్ కుమార్), దక్షిణం : అమ్మకందారుని స్థలం (రాజులపాటి సోమ సుందరరావు), పడమర : అమ్మకందారుల స్థలం, ఉత్తరం : సిమెంట్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.20,17,000/- ధరావత్తు : రూ.2,01,700/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: తూర్పు గోదావరి జిల్లా, అల్లవరం పంచాయితీ మరియు గ్రామం, అల్లవరం ఎస్ఆర్ఓ వద్ద ఆర్.ఎస్.నెం.438-14 లోని ఎ.1.36 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని ఎ.0.35 సెంట్ల ఉత్తరం వైపు మొత్తంలోని 300 చ॥గ॥ల మొత్తంలో 150 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి అందు గల అసంపూరిత క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.778/2019, తేది.31.08.2019, అల్లవరం ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ మట్టా సతీష్ కుమార్, తండ్రి : సత్యనారాయణ గారి పేరున కలదు. డాక్యుమెంట్స్ ప్రకారం హద్దులు : తూర్పు : అమ్మకందారుల స్థలం, దక్షిణం : అమ్మకందారుని స్థలం (రాజులపాటి సోమ సుందరరావు), పడమర : మేకా వెంకట రమణ గారి స్థలం, ఉత్తరం : సిమెంట్ రోడ్డు.

రిజర్వు ధర : రూ.13,66,000/- ధరావత్తు : రూ.1,36,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 23-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:04-12-2025 నుండి 22-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:29-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

జేసీ నిశాంతికి మట్టి పాత్రలు అందిస్తున్న కుమ్మరి చేతి వృత్తుల సంఘం ప్రతినిధులు

అమలాపురం కలెక్టరేట్: ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ నిశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కుమ్మరి చేతి వృత్తుల వారితో సమావేశం నిర్వహించారు. పర్యావరణ హితమైన మట్టి పాత్రలు తయారీని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మట్టి పాత్రల తయారీకి అనువుగా ఉన్న లంక ప్రాంతాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా ప్రధాన మంత్రి ఉపాధి కల్పనల ద్వారా రుణాలు కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లోని ఖాళీ స్థలాలను గుర్తించి కుమ్మరి కులస్థులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతు బజారుల్లో ఒక దుకాణం మట్టి పాత్రల విక్రయానికి కేటాయిస్తామన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జ్యోతిలక్ష్మీ దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

రాష్ట్ర పండగగా జగ్గన్నతోట ప్రభల ఉత్సవం

● సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి వెల్లడి

అంబాజీపేట: ఏటా కనుమ పండగ రోజున కోనసీమలో జరిగే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, దీనికి సంబంధించి జీవోతో పాటు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉందని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక శాఖ కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి పేర్కొన్నారు. అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ కమిటీ ప్రతినిధులు ఆమెను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవంపై చర్చించారు. అనంతరం ఆమె ఓ వీడియో సందేశం విడుదల చేశారు. 'కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకాదశరుద్రులు కొలువైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా ప్రకటించాలనే కోరిక త్వరలోనే తీరుతుంది. ఈ ఏడాది ఉత్సవంపై సమగ్ర నివేదిక తయారుచేసి సీఎం చంద్రబాబు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లకు ఇచ్చానని చెప్పారు. మంతెన సీతారామరాజు, బొడ్డు రమేష్, శివకేశవ యూత్ సభ్యులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జేసీ నిశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అమ్ముకుని పూర్తి మద్దతు ధర పొందాలన్నారు. కనీస గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి ఉదయ్ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

3 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

రాజోలు: రాజోలు మండలం తాటిపాకలో మంగళవారం రాత్రి 3 టన్నుల చౌక బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ సమయంలో వాహన డ్రైవర్ పరారయ్యాడని చెబుతున్నారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన డీలరు ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ, పోలీసుల వద్ద ఏవిధమైన సమాచారం లేకపోవడం గమనార్హం.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

చి॥ గెడ్డం శ్రేయాన్

మా ముద్దుల బాబు చి॥ గెడ్డం శ్రేయాన్‌కి మొదటి జన్మదిన శుభాకాంక్షలు. నీవు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, దేవుని ఆశీర్వాదంతో వర్ధిల్లాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ...

తాతయ్య: గెడ్డం శంకరరావు Rtd. A.S.W.O.
నానమ్మ: సువర్ణ
నాన్న: డా॥ గెడ్డం శేఖర్‌బాబు IFS
అమ్మ: డా॥ హర్షిత M.S (Ophthalmology)
అన్నయ్య: గెడ్డం ఇషాన్
పెదనాన్న: గెడ్డం సురేష్‌బాబు B.Tech., P.G.D.M. మేనేజర్ : పవర్‌గ్రిడ్ కార్పొరేషన్
పెద్దమ్మ: శిరీష B.Tech.,
గెడ్డం సుశాంత్‌బాబు (మిట్టు)
గెడ్డం శ్రితిక సాక్షి (జెస్సి),
మేనత్త: డా॥ గెడ్డం స్వరూప M.S. (OBGY)
మామయ్య : డా॥ బండెల మనోరంజన్ M.S. (Ortho)
బండెల సాత్విక్ (ఖుషి)
తాతయ్య: యలమంచి బాబూరావు
అమ్మమ్మ: జాయిస్ నిర్మల
మేనమామ: యలమంచి హర్షవర్ధన్

బంధుమిత్రుల అభినందనలతో..

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 98491 38626.

TO LET

COMMERCIAL

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్వర్టర్, బాల్కనీ, జెనరేటర్ అనుమతులున్న పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

JOBS

Wanted Junior Engineers with 3 to 4 years Experience (2 Nos.) to work at Rajahmundry. Send your Resume Mail id: gsrccho@gmail.com

Paytmలో చేయుటకు స్టాఫ్ కావలెను. జీతం, ఇన్సెంటివ్ కలిపి 30,000/- సంపాదించొచ్చు. రాజమండ్రి, మండపేట, రావులపాలెం పట్టణాలకు కావలెను. ✆ 98660 11262.

రాజమండ్రి J.N.రోడ్, ఐరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడీమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

రాజమండ్రి హుకుంపేట నందు "యాక్షన్" స్వచ్ఛంద సేవాసంస్థకు కంప్యూటర్ ఆపరేటర్/ అకౌంటెంట్ మరియు డ్రైవర్ కావలెను. అర్హత: కంప్యూటర్ నందు 3 సం||లు, డ్రైవర్‌కు 5 సం||లు అనుభవం, క్రమశిక్షణ ఉండాలి. అర్హతగలవారు actionap@gmail.comకు దరఖాస్తు చేసుకోవచ్చును.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

జీతం: రూ.15,000/- నుండి రూ.25,000/-, సర్వీస్ అడ్వైజర్ & ఇన్‌ఛార్జ్ కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. జీతం: రూ.12,000/- నుండి రూ.15,000/- వరకు. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- + డైలీ రూ.100/-, (వివాహమైన స్థానిక అభ్యర్థులు మాత్రమే). శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

★ టెలికాలర్స్ (Female) ★ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 12,000 to 25,000/-. రాజమండ్రి, Contact: 85006 44978, 73964 39645.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

శ్రీసాయి గోల్డ్, తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

తల్లిదండ్రుల సమావేశం రేపు

ఆత్రేయపురం: ఈ నెల 5న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో పీవీ ప్రసాదరావు తెలిపారు. తల్లిదండ్రులు నూరుశాతం హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడుల్లో ఉండే సౌకర్యాలు, నాణ్యమైన బోధన గురించి వారికి వివరించాలన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు

రాజోలు: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోంపల్లిలో బుధవారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు దివ్యదర్శిని 60 మందికి వివిధ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆరోగ్యం పరిరక్షణపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సర్పంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపేట: కొత్తపేట మండలం గోగివారిపేట, నారాయణలంక, పితానివారిపాలెం, తొత్తుపాడు, కుంచేవారిపేట, నెల్లివారిపేట, డేగలవారిపాలెం, గొలకోటివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంఈవోలు హరిప్రసాద్, లీలావతి తెలిపారు. ఈ నెల 5 లోగా మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నెలకు రూ.10 వేలు గౌరవవేతనం ఇస్తామన్నారు.

అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట

అంబాజీపేట: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. చిరుతపూడిలో బుధవారం నిర్వహించిన రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు రంపం సత్యనారాయణ, కూటమి నేతలు మోకా ఆనందసాగర్, దాసరి వీరవెంకటసత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

స్పందనకు వందనం

డ్రెయినేజీ శుభ్రం

రావులపాలెం పట్టణం: రావులపాలెం ఇందిరాకాలనీలో డ్రెయిన్ పూడిపోయి మురుగునీరు పారక దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బంది పంపి శుభ్రం చేయించారు.

కాలువలో పూడికతీత

రావులపాలెం గ్రామీణం: ఈతకోటలో పంటచేలకు సాగునీరు ప్రవహించే బోదెల్లో పూడిక పేరుకుపోయి నారుమడులకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకుని వెళ్లగా ఉపాధి కూలీలతో పూడిక తీయించారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్వ్రతం

అయినవిల్లి, ఆలమూరు, న్యూస్‌టుడే: హనుమద్వ్రతం సందర్భంగా బుధవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలోని కేశవస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, అరటి పండ్లతో సహస్రనామార్చన జరిగియి. చింతలూరులో భక్తాంజనేయస్వామికి పూజలు చేశారు.

చింతలూరులో..

ముక్తేశ్వరంలో..

ఆకట్టుకున్న ఆకృతి

ఈ నెల 5న నిర్వహించనున్న మెగా పీటీఎం-3.0 సందర్భంగా బుధవారం మేడిచర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు పీటీఎం(పేరెంట్స్, టీచర్స్ మీటింగు) ఆంగ్ల అక్షరాల్లో ఒదిగి అలరించారు. ప్రధానోపాధ్యాయులు ఆరేటి త్రిమూర్తులు, కంకటాల చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

వెండి మాల సమర్పణ

రాజోలు: రాజోలు మండలం కడలిలోని చెన్నకేశవస్వామికి గ్రామానికి చెందిన కాశీభట్ల లక్ష్మీకన్యాకుమారి, రామశాస్త్రి దంపతులు బుధవారం వెండిమాల సమర్పించారు. రూ.38 వేలు వెచ్చించి 200 గ్రాముల వెండితో తయారు చేయించినట్లు దాత తెలిపారు. ఈవో టి.నాగవిష్ణు, అర్చకుల సమక్షంలో స్వామికి అలంకరించారు.

'కౌశల్' రాష్ట్రస్థాయి పరీక్షకు ఎంపిక

మామిడికుదురు, అంబాజీపేట, న్యూస్‌టుడే: కౌశల్ ప్రతిభాన్వేషణ రాష్ట్రస్థాయి పరీక్షకు ఈదరాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. క్విజ్‌లో 10వ తరగతికి చెందిన జేమ్స్‌విక్కీ రూ.4,500, 9వ తరగతికి చెందిన వై.పాలముఖేష్ రూ.3 వేలు గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయుడు జి.సాయిబాబా బుధవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పరీక్ష ఈ నెల 27న తిరుపతిలో జరగనుందన్నారు. ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

జేమ్స్‌విక్కీ, ముఖేష్

● కౌశల్ రాష్ట్రస్థాయి రిల్స్ విభాగానికి అంబాజీపేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థిని ఆకుల లక్ష్మీప్రసన్న ఎంపికైనట్లు హెచ్ఎం కడలి సాయిరామ్, ఇన్‌ఛార్జి హెచ్ఎం బీఎస్ఎన్ మూర్తి తెలిపారు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

ఆకుల లక్ష్మీప్రసన్న

ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలో ఈ నెల 13న జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కొత్తపేట నియోజకవర్గ నేతలు పిలుపునిచ్చారు. రావులపాలెం ఇందిరాకాలనీ కమ్యూనిటీ భవనంలో డివిజన్ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు పాలంగి రవిచంద్ర అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వానపల్లి సర్పంచి పల్లి భీమారావు, జిల్లా అధికార ప్రతినిధి మాసాబత్తుల ఆనందరావు, పల్లి ఏసు, భాస్కరరావు, వెంకటరమణ, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి జాతర

చెముడులంకలో కనకమహాలక్ష్మి

ఆలమూరు, న్యూస్‌టుడే: ఆలమూరు మండలం చెముడులంక గ్రామదేవత కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భూముల లెక్క.. ఇక పక్కా

– న్యూస్‌టుడే, అయినవిల్లి

పల్లెల్లో దీర్ఘకాలికంగా వేధిస్తోన్న భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామంటూ గత ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన రీసర్వేలో పలు లోపాలు చోటుచేసుకున్నాయి. అనేక చోట్ల వివాదాలు సైతం నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వందల సంఖ్యలో అర్జీలు వచ్చాయి. వీటిని పరిష్కరించేందుకు తాజాగా సమగ్ర సర్వే చేపడుతోంది. తొలి విడతలో మండలానికి ఒక గ్రామం, రెండో విడతలో కొన్ని గ్రామాలను ఎంపిక చేశారు. గత రెండు నెలలుగా మూడో విడత రీసర్వే ముమ్మరంగా సాగుతోంది.

నలుగురు సభ్యుల బృందం

గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో నలుగురైదుగురు రైతులకు కలిపి సంయుక్తంగా ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) నంబరు కేటాయించడం, భూ విస్తీర్ణం, సరిహద్దుల్లో వ్యత్యాసాలు రావడంతో అనేక సమస్యలు తలెత్తాయి. అటువంటి పొరపాట్లు మరోసారి తలెత్తకుండా పక్కాగా కూటమి ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తోంది. ఒక్కో బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏ ఉంటారు. వీరు అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలిస్తారు.

మూడు గ్రామాల చొప్పున

పి.గన్నవరం నియోజకవర్గంలో అయినవిల్లి, పి.గన్నవరం, అంబాజీపేట, మామిడికుదురు మండలాలు ఉన్నాయి. మూడో విడత రీసర్వేలో భాగంగా ఒక్కో మండలంలో మూడేసి గ్రామాలను ఎంపిక చేశారు. అయినవిల్లిలో చింతనలంక, కొండుకుదురు, క్రాప, కె.జగన్నాథపురం గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. 17 రెవెన్యూ గ్రామాల పరిధిలో 23,029 మంది వివరాలు సేకరిస్తారు. భూమి ఉన్న రైతు పేరు, గ్రామం, మండలం, జిల్లా, సర్వే నంబరు, విస్తీర్ణం, ఖాతా సమాచారం నమోదు తప్పనిసరి. రైతులను పొలాల వద్దకు పిలిచి గ్రౌండ్‌ట్రూథింగ్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక రికార్డులు తయారు చేయాలి. రోజుకు 15 నుంచి 20 ఎకరాల్లో చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

అయినవిల్లిలో రీసర్వే వివరాలు పరిశీలిస్తున్న అధికారులు

శాశ్వత పరిష్కారం

పూర్వకాలం నుంచి వారసత్వంగా వస్తున్న భూములు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. సరిహద్దుల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. కొన్నిచోట్ల భూమి ఒకరి అధీనంలో ఉంటే దస్త్రాల్లో మరొకరి పేరు ఉంది. కూటమి ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో ఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

- విద్యాపతి, తహసీల్దార్, అయినవిల్లి

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

రాజోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మెరకపాలెంలో బుధవారం ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.28.50 లక్షలతో మూడు సీసీ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో వెయ్యి గ్రామీణ రోడ్లు అవసరం కాగా ఇప్పటివరకు 50 శాతం పూర్తి చేశామన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, స్థానిక సర్పంచి గిడుగు వెంకటప్రసాద్, రోటరీక్లబ్ అధ్యక్షుడు సోమిశెట్టి ఆంజనేయులు, నాయకులు దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి, సూరిశెట్టి శ్రీనివాస్, చాగంటి స్వామి పాల్గొన్నారు.

మెరకపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వరప్రసాద్

సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: సభ్యుల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కార్యాచరణ చేస్తానని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఎంపీపీ కుసుమ వనజకుమారి అధ్యక్షతన బుధవారం జరిగిన మండల పరిషత్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరం పీహెచ్‌సీలో విధుల నిర్వహణ సక్రమంగా లేదంటూ తరచూ ఫిర్యాదులొస్తున్నాయని, అన్ని రకాల మందులు వచ్చేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. బాడిలంక వద్ద మీడియం డ్రెయిన్‌లో అడ్డుకట్ట వేసేందుకు కార్యాచరణ చేయాలని జడ్పీటీసీ సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు కోరారు. లూటుకుర్రులో డ్రెయిన్ పక్కన విద్యుత్తు ఉపకేంద్రం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు విన్నవించారు. నగరం పీహెచ్‌సీని 30 పడకలుగా అభివృద్ధి చేయాలని నగరం సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ కోరారు. మొంథా తుపాను సమయంలో శిబిరాల్లో ఉన్న కొంతమంది బాధితులకు సాయం అందలేదని పెదపట్నం సర్పంచి గుబ్బల దుర్గ, కరవాక ఎంపీటీసీ సభ్యుడు మల్లాడి వడ్డికాసులు కోరారు. ఎంపీడీవో జి.భవాని, తహసీల్దార్ పి.సునీల్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో జీవో విడుదల

జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండగగా గుర్తించిన నేపథ్యంలో రెండు రోజుల్లో జీవో విడుదల కానుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. 450 ఏళ్ల ఘన చరిత ఉన్న ఈ తీర్థస్థలి మరింత శోభాయమానంగా ఆకట్టుకోనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి దుర్గేష్, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పీహెచ్‌సీ వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

శిథిల వంతెనతో ఇక్కట్లు

గన్నవరం ప్రధాన పంటకాలువపై యర్రంశెట్టివారిపాలెం వద్ద కాలిబాట వంతెన శిథిలావస్థకు చేరింది. ఏటిగట్టు వైపున గతంలో పునాది కుంగిపోయింది. ర.భ.శాఖ రహదారి వైపున గోడ కూలిపోయింది. ఇటువైపు అప్రోచ్ దెబ్బతింది. కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ డీఈఈ వి.చంద్రశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

గుంతలు నిండి.. మడుగుల్లా మారి

నగరం ముస్లింవీధి నుంచి తాడివారిమెరక వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. కొంతమేర గుంతలు ఏర్పడి వర్షంనీరు నిలిచి మడుగుల్లా తయారవ్వడంతో రాకపోకలకు స్థానికులు యాతన పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి జాలెం రమణకు మారి దృష్టికి తీసుకువెళ్లగా రూ.20 లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

వీధుల్లోని చెత్తంతా.. ఊరిబయటే

వెలిచేరు పంచాయతీకి డంపింగ్‌యార్డు లేకపోవడంతో గ్రామంలో సేకరించిన చెత్తంతా ర.భ. రహదారి పక్కన వేయడంతో అటుగా వెళ్లేవారు నానా ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణానికి స్థలం సేకరించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి వేముల శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం



ప్రభుత్వం మారినా.. మారని బోర్డు

గత ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న బోర్డులు నేటికీ అలాగే దర్శనమిస్తున్నాయి. బోడపాటివారిపాలెంలో వెల్‌నెస్ సెంటర్ అద్దె భవనంలో కొనసాగుతోంది. ఇక్కడ గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం పేరుతో బోర్డు మార్చకుండా ఉంచేశారు. అధికారులు ఇలాంటి వాటి విషయంలో పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. – న్యూస్‌టుడే, పి.గన్నవరం

వారపుసంత.. సమస్యలతో చింత

అంబాజీపేట వారపు సంతలో సమస్యలు తిష్ఠవేశాయి. వసతులు, సౌకర్యాలు కల్పించకపోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరుబయటే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. వీటిపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి

ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలి: ఎమ్మెల్సీ

రాజోలు: పనిభారం ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించలేకపోతున్నారని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. రాజోలు జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద బుధవారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రపంచ బ్యాంకుకు అనుగుణంగా రాష్ట్రంలో విద్యావిధానం కొనసాగుతోందన్నారు. డీఏ, పీఆర్‌సీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజోలు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా రేకపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా కె.రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కె.రవికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటీవీ సుబ్బారావు, పి.మురుగేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్, నల్లి మనోహరం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం రాజుగూడేనికి చెందిన గంగోలు ఫణి(41) కుటుంబంతో సహా పదేళ్లుగా పి.గన్నవరం మండలం బెల్లంపూడిలో నివాసం ఉంటున్నాడు. నవంబరు 26న డాబా మెట్లపై నుంచి దిగుతూ పడిపోయాడు. తలకు గాయం కావడంతో స్థానిక వైద్యుడితో వైద్యం చేయించుకున్నాడు. అనంతరం పి.గన్నవరం సామాజిక ఆసుపత్రి, అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఫణి భార్య మరియమ్మ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

90 శాతం రహదారుల పనులు పూర్తి చేశాం: ఎమ్మెల్యే

పి.గన్నవరం: స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు. గ్రామాల్లో 90 శాతం రహదారుల పనులు పూర్తి చేశామన్నారు. ఎక్కడైనా పూర్తికాలేదంటే అది మీ వైఫల్యం అవుతుందన్నారు. పి.గన్నవరం ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మండల పరిషత్ బడ్జెట్ సమావేశానికి ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాడ్రేవుపల్లిలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించినప్పటికీ ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని ఆర్.డబ్ల్యు.ఎస్. ఎ.ఇ.ఇ. చక్రవర్తిని ప్రశ్నించారు. విద్యుత్తు సమస్యలపై ఎంపీటీసీ సభ్యులు కొక్కిరి దామోదరం, అవనిగడ్డ సత్యనారాయణ తదితరులు ప్రస్తావించారు. పప్పులవారిపాలెం ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో ఫర్నీచర్‌ను వేరేచోటుకు తరలిస్తుంటే ఎందుకు అభ్యంతరం పెడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పప్పుల సాయిబాబును ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎంపీడీవో గుబ్బల మల్లికార్జునరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సవరణ, 2026-27 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ ఆమోదం కోసం ఏర్పాటు చేసిన కీలకమైన సమావేశంలో అసలు ఆ ప్రస్తావనే తీసుకురాకపోవడం గమనార్హం.

దివ్యాంగులు అన్నింటా పురోగమించాలి

మామిడికుదురు, రావులపాలెం పట్టణం, రావులపాలెం గ్రామీణం, కొత్తపేట: విభిన్న ప్రతిభావంతులు తమ వైకల్యాలను అధిగమించి అన్నింటా రెట్టించిన ఉత్సాహంతో దూసుకువెళ్లాలని డీఆర్‌డీఏ పీడీ జయచంద్రగాంధీ అన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మామిడికుదురులోని అంబేడ్కర్ సామాజిక భవనంలో మదర్‌థెరెసా దివ్యాంగుల సామాజిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ పి.సునీల్‌కుమార్, తాడి సత్యనారాయణమూర్తి, గెడ్డం సూర్యచంద్రరావు, కాంగ్రెగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ జయచంద్రగాంధీ

✦ ప్రతిఒక్కరూ దివ్యాంగుల పట్ల సేవాభావం కలిగి ఉండాలని ఎంఈవోలు శ్రీనివాసరాజు, నాగకుమార్ అన్నారు. రావులపాలెం భవితా కేంద్రంలో జరిగిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. శ్రీకాశీ అన్నపూర్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో పడాల సోమిరెడ్డి 65 మంది దివ్యాంగులకు దుప్పట్లు అందించారు.

✦ రావులపాలెం మండలం ఊబలంకలోని మదర్‌థెరెసా మనోవికాస కేంద్రంలో మాజీ సర్పంచి, సీఆర్సీ రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేకు కోశారు. సర్పంచి కొక్కిరిగడ్డ లక్ష్మీనరసింహమూర్తి, కన్వీనర్ నడింపల్లి సుబ్బరాజు, ఆర్గనైజర్ నల్లమిల్లి వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు.

✦ కొత్తపేట గౌతమీనగర్ భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా పాల్గొని రాయితీలు రాకపోయినా, సదరం ధ్రువపత్రాలు లేకపోయినా, పింఛను అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంఈవోలు హరిప్రసాద్, లీలావతి, ఎంవీవీ సత్యనారాయణ, సుభాష్, కేతా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు భరోసా

అంబాజీపేట, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా లభిస్తోందని, పార్టీ పునర్ వైభవానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఏఐసీసీ కిసాన్ విభాగం వైస్ ఛైర్మన్, జిల్లా పరిశీలకుడు అఖిలేష్ శుక్లా అన్నారు. మాచవరంలోని కుమ్మరిశాలివాహన సంఘ భవనంలో పి.గన్నవరం నియోజకవర్గ స్థాయి సమావేశం ఎస్సీ విభాగం కన్వీనర్ జంగా గౌతమ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అఖిలేష్ మాట్లాడుతూ బ్లాక్ స్థాయి నుంచి అత్యున్నత వర్కింగ్ కమిటీ వరకు బలహీనవర్గాలకు సముచిత స్థానం కల్పించాలనే పార్టీ నిర్ణయానికి అనుకూలంగా మార్పు మొదలైందన్నారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించామన్నారు. ఈ సమావేశంలో పీసీసీ పరిశీలకులు అరిగెల అరుణకుమారి, మల్లిపూడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఛైర్మన్ కామన ప్రభాకరరావు, పీసీసీ ఉపాధ్యక్షుడు కొత్తూరి శ్రీనివాస్, ముషిని రామకృష్ణారావు, నెల్లి వెంకటరమణ, ఆదుర్తి నారాయణమూర్తి, ములపర్తి మోహనరావు, ఎండీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అఖిలేష్ శుక్లా, చిత్రంలో గౌతమ్ తదితరులు

ఆరోగ్య భవనాలకు ఆర్థిక భరోసా

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాలు చాలావరకు అసంపూర్తిగా నిలిచిపోయాయి. తగినన్ని నిధులు విడుదల చేయకపోవడంతో వివిధ దశల్లో ఉండిపోయాయి. దీంతో కొన్నింటిని అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. ఎం.ఎల్.హెచ్.పి., ఇతర సిబ్బంది అరకొర వసతుల నడుమ విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అసంపూర్తి భవనాలను పూర్తి చేసేందుకు చొరవ తీసుకుంది. తాజాగా నిధులు మంజూరు చేయడంతో పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ శాఖ అధికారులు తదుపరి చర్యలకు కార్యాచరణ సిద్ధం చేశారు. పి.గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 50 భవన నిర్మాణాలు పూర్తి చేయనున్నారు.

పి.గన్నవరం నియోజకవర్గంలో..

మండలం	భవనాలు
పి.గన్నవరం	14
అంబాజీపేట	12
అయినవిల్లి	8
మామిడికుదురు	16

నిధుల కేటాయింపు

అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. ఎన్.హెచ్.ఎం.(నేషనల్ హెల్త్‌మిషన్), 15వ ఆర్థిక సంఘం, పీఎం అభిమ్(ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్) నుంచి నిధుల కేటాయింపు జరిగింది.

బోడపాటివారిపాలెంలో అసంపూర్తి నిర్మాణం

కార్యాచరణ సిద్ధం చేశాం

ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మొత్తం భవన నిర్మాణాలు మార్చి 31 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేశాం.

- వి.చంద్రశేఖర్, డీఈఈ, పంచాయతీరాజ్ శాఖ

అవార్డు గ్రహీతకు సత్కారం

మామిడికుదురు, న్యూస్‌టుడే: దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ జయంత్యుత్సవం సందర్భంగా ఇటీవల విజయవాడలో రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ సుభానీకి స్థానిక హైస్కూల్‌లో బుధవారం సత్కారం జరిగింది. ఉపాధ్యాయులంతా పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. జ్ఞాపిక అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రైవేటు బస్సులకు నోటీసులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పలు పరికరాలు లేకపోవడంతో నాలుగు ప్రైవేటు బస్సులకు నోటీసులు అందించినట్లు జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రావులపాలెంలో బుధవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖశ్రీనివాస్, సిబ్బంది 24 బస్సులను తనిఖీ చేశారన్నారు. నాలుగు బస్సులకు నోటీసులు ఇచ్చామని, వారం రోజుల్లోగా సరిచేయాలని ఆదేశించామన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

శ్రీకామాక్షిపీఠంలో పూజలు

హనుమాన్ ఆలయాల్లో పూజలు

అమలాపురం పట్టణం: అమలాపురం యర్రమిల్లివారివీధిలో శ్రీసకలకార్యసిద్ధి మరకత హనుమాన్ స్వామి, కొంకాపల్లి శ్రీహనుమాన్ మందిరం, కె.అగ్రహారం ఆంజనేయం ఆలయం, శ్రీకామాక్షిపీఠంలో హనుమాన్ నిలయంలో బుధవారం హనుమత్‌వ్రతం నిర్వహించారు.

వరద రక్షణగోడ నిర్మాణంపై సమావేశం

యానాం, న్యూస్‌టుడే: ఫ్రాన్సుతిప్ప - దరియాలతిప్ప గోదావరి నదీ పరివాహక ప్రాంత భూముల రక్షణకు రూ.199 కోట్ల వ్యయంతో వరద రక్షణ గోడ నిర్మాణం పని నిమిత్తం కేంద్ర జలశక్తి అధికారులతో బుధవారం సమావేశం జరిగినట్లు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. దిల్లీ నుంచి బుధవారం వివరాలు తెలిపారు. దరియాలతిప్ప ఐలాండ్- 3 చుట్టూ వరద రక్షణ గట్టు తదితర అంశాల గురించి జలశక్తి కార్యదర్శి వీఎల్ కాంతారావు, చీఫ్ ఇంజినీర్ గుల్షన్‌రాజ్, సాంకేతిక బృందంతో అంశాలవారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి వివరించామన్నారు.

వీరేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.9,96,203

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్లలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. రూ.9.96 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఛైర్మన్‌దాట్ల రాకృష్ణంరాజు, ఈవో వి.సత్యనారాయణ తెలిపారు. అంతర్వేది ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎంకేటీఎన్‌వీ ప్రసాద్, తనిఖీదారు రామలింగేశ్వరరావు సమక్షంలో లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. 45 రోజులకు ప్రధాన ఆలయ హుండీ ద్వారా రూ.9,87,354, అన్నదాన హుండీ ద్వారా రూ.8,849 కలిసి రూ.9,96,203 ఆదాయం వచ్చింది. 5 విదేశీ రియాన్స్ వచ్చాయని ఈఓ సత్యనారాయణ తెలిపారు. అర్చకులు బ్రహ్మశ్రీ యనమంద్ర సుబ్బారావు, సత్య సీతారామశర్మ, పేటేటి శ్యామలకుమార్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

హుండీల్లో లభించిన నగదుకు పూజలు

ఘనంగా సప్తశక్తి కార్యక్రమం

అల్లవరం, న్యూస్‌టుడే: మహిళా శక్తిని జాగృతం చేయాలని సంస్కార భారతి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ సాయిలక్ష్మి కోరారు. బుధవారం కొమరగిరి పట్నం ఆర్షవిజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఏదైనా సాధించగలరన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: భీమనపల్లి, గొల్లవిల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 2 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అయిదు నెలల కాలానికి పని చేసేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి ఉత్తర్వులు అందినట్లు ఎంఈవో-2 సత్తి సత్యకృష్ణ బుధవారం తెలిపారు. అర్హులు ఉప్పలగుప్తం విద్యావనరుల కార్యాలయంలో సంప్రదించి ఈ నెల 5లోగా దరఖాస్తు చేయాలన్నారు.

వీధివీధినా అంధకారం

న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

పట్టణంలో వెలగని వీధి దీపాలు

జిల్లా కేంద్రం అమలాపురంలో వీధివీధినా అంధకారం నెలకొంటోంది. 30 వార్డుల పరిధిలో ప్రధాన రహదారులు, పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. పట్టణం నడిబొడ్డున సైతం మారుమూల ప్రాంతాలకు వెళ్లినట్లు కటిక చీకట్లో ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఈడీ, హైమాక్స్ విద్యుత్తు దీపాలు మూలకు చేరాయి.

నల్లవంతెన నుంచి ఎర్రవంతెనకు వెళ్లేదారిలో ఇలా..

అక్కడ నిత్యం చీకటే..

నల్లవంతెన నుంచి ఎర్రవంతెనకు వెళ్లే దారిలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయం ఉన్నాయి. ఆ ప్రాంతంలో వీధిదీపాలు వెలగక పెద్దలు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. నల్లవంతెన బైపాస్‌రోడ్డు రాత్రయితే ఆకతాయిలకు అడ్డాగా మారుతోంది. ఆటోలు, వాహనాలు రోడ్డు పక్కనే పార్కింగ్ చేసి కొందరు మద్యం తాగుతున్నారు. ఆ సమయంలో అటువైపు వెళ్లాలంటే మహిళలు, వృద్ధులు, పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా చెత్త పేరుకుపోవడంతో చీకట్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కుక్కలు వెంటపడుతున్నాయి.

గదిలో పాత దీపాల గుట్టలు ఇలా...

నిధులు అడిగాం..

పట్టణంలో 4,634 వీధిదీపాలు ఉన్నాయి. తుపాను కారణంగా చాలా వరకు పాడయ్యాయి. పట్టణంలో వీధిదీపాలు, రహదారుల మరమ్మతులకు రూ.కోటి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. – సత్యనారాయణ, డీఈ, అమలాపురం మున్సిపల్ కార్యాలయం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935 గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

సమస్య: అమలాపురం భూపయ్యఅగ్రహారంలో వర్షపు నీరు నిలిచి అపరిశుభ్రంగా మారింది. – శ్రీనివాస్, స్థానికుడు

సమస్య: మార్కెట్ దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది. – చైతన్య, వ్యాపారి

సమస్య: సూర్యనగర్‌లో మురుగుకాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో మురుగు ముందుకు కదలడంలేదు. – రాజేష్, స్థానికుడు

సమస్య: మద్దాలవారిపేట రోడ్డు మీద వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. – సతీష్, వ్యాపారి

సమస్య: మార్కెట్‌కాలనీలో చెత్త తొలగించకపోవడంతో దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. – యాదమ్మ, స్థానికురాలు

స్పందనకు వందనం

పరిష్కారం: భూపయ్యఅగ్రహారం, శ్రీరామపురంలో దుమ్ము, సూర్యనగర్ మురుగుకాలువ, మద్దాలవారిపేట రోడ్డు మీద వ్యర్థాలు, మార్కెట్‌కాలనీలో సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. వాటిని దగ్గరుండి సిబ్బందితో తొలగింపజేయడమే కాకుండా దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. – న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

విద్యార్థినికి ఎస్పీ అభినందన

యశస్విని ప్రశంసిస్తున్న ఎస్పీ

యానాం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కాలుష్యం ప్రభావం, మానవాళికి చేస్తున్న చేటు గురించి ఓ బాలిక చెప్పిన వివరాలు.. యానాం ఎస్పీ వరదరాజన్‌ను అబ్బురపరిచాయి. పీఎంశ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను బుధవారం ఎస్పీ సందర్శించారు. భీంనగర్‌లోని బాబూ జగ్జీవన్‌రాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న అల్లూరి యశస్వి తయారుచేసిన ప్లాస్టిక్ కాలుష్యం గురించి ఆంగ్లంలో వివరించింది. బాలిక ప్రతిభను చూసి ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష అధికారి కమిడి ప్రభాకరరావు, ప్రధానోపాధ్యాయురాలు సూర్యసుందరి, ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీత

మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్: క్విజ్‌లు, ఇతర పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహదం చేస్తాయని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవనంలో విద్యార్థులకు ధీరూబాయ్ అంబానీ క్విజ్ పోటీలు నిర్వహించారు. రిలయన్స్ సంస్థ సీనియర్ ప్రతినిధి హెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ధీరూబాయ్ అంబానీ పుట్టిన రోజును పురస్కరించుకుని 14 ఏళ్లుగా విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 120 పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విభాగంలో వీరవల్లిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ.సత్యవరప్రసాద్, పాలగుమ్మికి చెందిన కె.ప్రసన్న కుమార్, ఎంవీ నాగశ్రీ విజేతలుగా నిలిచారన్నారు.

పూర్తయింది.. ప్రారంభం ఎప్పుడో..?

ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి పీహెచ్‌సీ ఆవరణలో రూ.40 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం నిర్మాణం నెలల క్రితం పూర్తయింది. ఈ భవనం అందుబాటులోకి వస్తే మరిన్ని సౌకర్యాలు సమకూరుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అధికారులు చొరవచూపి త్వరగతిన ప్రారంభించి భవనాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

గుంతల దారి.. అవస్థలే మరి..

రహదారి అధ్వానంగా మారడంతో కిత్తన చెరువు ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారి మడుగులను తలపిస్తోంది. ఆరేళ్లుగా కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో గ్రామస్థులకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. భీమనపల్లి చేరుకోవడానికి దగ్గర దారి కావడంతో చల్లపల్లి, సరిపల్లి, గోపవరం గ్రామస్థులు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

తడిసి ముద్దయిన వరి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: వర్షాల ప్రభావంతో పంటచేలో వరి పనలు తడిచి, చేలు ముంపునకు గురవ్వడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కాట్రేనికోన మండలంలో 5,200 ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేపట్టగా 2వేల ఎకరాల్లో మాసూళ్లు పూర్తిచేశారు. వరికోత కోసిన చేలల్లో పనలు తడిచాయి. వాటిలో నీరు నిలిచిపోవడంతో మొలకలు వచ్చే అవకాశం ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెయ్యేరు అగ్రహారం, చెయ్యేరు, వేట్లపాలెం, టి.సావరం, వెంకమ్మచెరువు, పెనుమల్ల, బంటుమిల్లి, చెయ్యేరు, ఉప్పూడి, గెద్దనపల్లి తదితరచోట్ల వరిపనలు వర్షానికి తడిచిపోయాయి. మొండిపోర, వేట్లపాలెం, కాట్రేనికోన సహ పలుచోట్ల చేలల్లో ముంపునీరు దిగక వరి నేలవాలింది.

నాణ్యత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఎరువులు, విత్తనాల నాణ్యత విషయంలో అగ్రి ల్యాబ్‌లలో పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి రైతులకు సహకరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. ముమ్మిడివరంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్, భూసార పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో నిర్వహించే పరీక్ష గురించి తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టడంలో ఇలాంటి ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతులు నానో యూరియాను వాడాలని, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని ఖర్చులను తగ్గించుకోవాలని మహేష్‌కుమార్ సూచించారు.

యానాం సీఐగా షణ్ముగ సుందరం

యానాం, న్యూస్‌టుడే: యానాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి.షణ్ముగసుందరంను నియమిస్తూ పుదుచ్చేరి భద్రతా విభాగం ఎస్పీ చింతా కోదండరామ్ ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటి వరకు ఆయన సిగ్మా సెక్యూరిటీ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. * యానాం స్థానికుడు, పుదుచ్చేరి సాయుధ పోలీస్ విభాగం(పీఏపీ) ఎస్పీ చింతా కోదండరామ్‌కు పుదుచ్చేరి దక్షిణ విభాగం ఎస్పీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం

యానాం, న్యూస్‌టుడే: నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు తావు లేకుండా ప్రయాణాలు సాఫీగా సాగుతాయని యానాం రవాణా శాఖ అసిస్టెంట్ మోటారు వెహికిల్(ఏఎంవీ) ఇన్‌స్పెక్టర్ అరుళలగన్, ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజు అన్నారు. యానాం ఎస్పీ వరదరాజన్ ఆధ్వర్యంలో స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లు తమ విధి నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వారికి వివరించారు. ప్రతినెలా మొదటివారంలో చైతన్య సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ఏఎంవీ అరుళలగన్, చిత్రంలో ఎస్పీ వరదరాజన్, ట్రాఫిక్ ఎస్సై నూకరాజు

సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

అమలాపురం పట్టణం: అమలాపురం సబ్‌డివిజన్ పరిధిలో ఈ నెలలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి చేయకూడదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చెయ్యేరు బ్రాంచ్, 2-16, దాసులమ్మ గుడి వద్ద, మెయిన్‌రోడ్, చెయ్యేరు, కాట్రేనికోన మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

శ్రీ నారాయణ స్వామి కుమారుడు శ్రీ అడబాల శ్రీరామ శేషావతారం (మరణించిన రుణగ్రహీత) మరియు శ్రీ అడబాల ఉదయ్ భాస్కర్ (మరణించిన రుణగ్రహీత యొక్క సహ-రుణగ్రహీత మరియు చట్టపరమైన వారసుడు) బ్యాంకు నుండి వారు పొందిన రుణాల సౌకర్యం యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించలేకపోయారు. మరియు రుణాలను నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. వారి చివరి చిరునామాలపై సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం 2002లోని సెక్షన్ 13(2) కింద చట్టపరమైన వారసులకు నోటీసులు జారీ చేయబడ్డాయి, కానీ వారు సేవ చేయకుండా తిరిగి ఇవ్వబడ్డారు మరియు అందువల్ల వారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.

వ నెం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు చట్టపరమైన వారసుడు	నోటీస్ తేది	తేది NPA	నోటీసు తేది నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం
1	శ్రీ అడబాల ఉదయ్ భాస్కర్ తండ్రి శ్రీ అడబాల శ్రీరామ శేషావతారం (మరణించిన రుణగ్రహీత యొక్క సహ-రుణగ్రహీత & చట్టపరమైన వారసుడు)	18-11-2025	02-05-2022	రూ.11,26,940/-
2	శ్రీమతి అడబాల స్వర్ణలత భర్త (లేటు) ఎ. శ్రీరామ శేషావతారం (మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుడు)			
3.	శ్రీమతి భీమనాథుని శ్రీవాణి భర్త : బి. సత్యనారాయణ (మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుడు			
4.	శ్రీమతి చుట్ట రామ సుశ్మిత, భర్త : ప్రమోద్ (మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసుడు			

ఆస్తి వివరములు

శ్రీ అడబాల శ్రీరామశేషావతారం, తండ్రి: నారాయణస్వామి,

తూర్పుగోదావరి జిల్లా, కాట్రేనికోన మండలం, చెయ్యేరు గ్రామం, ముమ్మిడివరం ఎస్.ఆర్.వో.వద్ద ఆర్.ఎస్. నెం. 542/7బి/2సందు జిరాయితీ మాగాణి ఎ.0.05 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 542/7ఇ/2 సందు జిరాయితీ మాగాణి ఎ.0-04 సెంట్లు వెరశి ఎ.0.09 సెంట్లు విస్తీర్ణం గల భూమి తోపాటు ఆర్.సి.సి. భవనం, డోర్ నెం. 9-66 గల ఆస్తి యావత్తు వాటికీ హద్దులు. **తూర్పు:** ఆర్.ఎస్.నెం 568/4 నందు అడబాల నారాయణస్వామి ఆస్తి, అడబాల భద్రవేణి నుండి అభివృద్ధి చెందినది; **దక్షిణం :** ఈ ఆస్తి నందు ప్రహరీగోడ & తదుపరి ఆస్తి సూదా సూర్యనారాయణ మూర్తి క్లయింటారు వగైరాలు; **పడమర:** ఈ ఆస్తి యందు ప్రహరీ గోడ & తదుపరి ఆస్తి సూదా సూర్యనారాయణమూర్తి, సూదా సరస్వతి వగైరాలు; **ఉత్తరం:** 10 అడుగుల వెడల్పు గల దారి (అనుమతి పొందిన బ్లూ ప్రింట్ ప్రకారం) ఈ ఆస్తినందు ప్రహరీగోడ మరియు తదుపరి ఆస్తి సూదా సరస్వతి నిర్వహణదారు భూమి.

నోటీసుకు ప్రత్యామ్నాయంగా అందించడానికి చర్యలు తీసుకుంటున్నాము. పైన పేర్కొన్న రుణగ్రహీత లేదా సహ రుణగ్రహీత(లు) లేదా మరణించిన రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు లేదా వారి హామీదారు(లు) (వర్తించేటప్పుడల్లా) ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు బకాయి మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరబడుతున్నాము, లేకుంటే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ అమలు చట్టం, 2002లోని సెక్షన్ 13లోని ఉప-విభాగం (4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : 03-12-2025
ప్రదేశం : చెయ్యేరు

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వెతలు తీరేదెన్నడో..?

న్యూస్‌టుడే, కాట్రేనికోన

కాట్రేనికోన మండలంలో పలుచోట్ల ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పాఠాలు చెప్పేందుకు వీలుపడని పరిస్థితి ఉంది. వరండాల్లో, ఆరుబయట తరగతులు నిర్వహించడంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

● తనేలుపేట ప్రాథమిక పాఠశాలకు సుమారు ఆరేళ్లుగా భవనం లేదు. దాతలు నిర్మించిన రేకులషెడ్డే ప్రస్తుతం తరగతి గది. దీనికి చుట్టూ గోడలు లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు లోపలికి నీరు వస్తోంది. పాఠశాల భవనం లేకపోవడంతో గతంలో సుమారు 30 మంది వరకు ఉండే పిల్లలు పదిమందికి తగ్గిపోయారు. ఇక్కడ పాఠశాల భవనం నిర్మించాలని గ్రామస్థులు ఎన్నోసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదు.

● కందికుప్పలోని బొజ్జావారిపేటలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడ 40 మంది విద్యార్థులు ఉన్నారు. శిథిలపాఠశాలను తొలగించి నాడు-నేడులో భాగంగా పునాది నిర్మించి సుమారు మూడేళ్లు గడిచినా పూర్తి కాలేదు. సమీపంలోని తుపాను రక్షిత భవనంలో పాఠశాల నిర్వహిస్తున్నారు.

● పల్లంకుర్రు ఐ.చెరువులో పాఠశాల భవనం శిథిలస్థితికి చేరింది. ఇక్కడ 38 మంది పిల్లలు చదువుతున్నారు. సుమారు నాలుగేళ్లుగా స్థానిక తుపాను రక్షిత భవనంలో తరగతులను నిర్వహిస్తున్నారు.

బొజ్జావారిపేటలో పునాదిలో నిలిచిన నిర్మాణం

వర్షం వస్తే తనేలుపేటలో పరిస్థితి ఇలా

● లక్ష్మివాడలో శిథిలస్థితికి చేరిన పాఠశాల భవనాన్ని నాలుగేళ్ల క్రితం తొలగించారు. తర్వాత అప్పటి ఎమ్మెల్యే పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి. ఇక్కడ పాఠశాల భవనం కొన్నాళ్లపాటు పక్కనే ఉన్న పెంకుటింటిలో నిర్వహించేవారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణలో సర్పంచి నిర్మించిన చిన్న రేకులషెడ్డులో ఏడుగురు పిల్లలకు తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు పడుతున్నారు.

కాలనీదారులకు కలగని మోక్షం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు మండలాల్లో 80 వరకు కాలనీలు ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసినా.. చాలా మంది ముందుకు రాకపోవడంతో చాలా వరకు అసంపూర్తిగా మిగిలిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చాక గృహనిర్మాణం వేగవంతం చేయడంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను లబ్ధిదారులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేశారు. కాలనీల్లో మౌలిక వసతులు కానరాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కర్రివానిరేవు కాలనీలో అంతర్గత రహదార్లు, డ్రెయినేజీ వ్యవస్థ లేని వైనం..

రహదారులు, డ్రెయిన్లు లేక..

గత పాలకులు గ్రామాల్లోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై ఇసుమంతైనా దృష్టి సారించ లేదు. దీంతో ఈ కాలనీల్లో ఇళ్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీల్లో అంతర్గత రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ లేవు. మట్టి, కంకర రోడ్లపై ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని కాలనీలకు తాగునీటి సౌకర్యం లేదు.

ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించాలి: ఎమ్మెల్సీ

రాజోలు: పనిభారం ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించలేకపోతున్నారని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. రాజోలు జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద బుధవారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రపంచ బ్యాంకుకు అనుగుణంగా రాష్ట్రంలో విద్యావిధానం కొనసాగుతోందన్నారు. డీఏ, పీఆర్‌సీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజోలు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా రేకపల్లి నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా కె.రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కె.రవికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటీవీ సుబ్బారావు, పి.మురుగేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్, నల్లి మనోహరం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: శరీరంలో లోపాలను చూసి జాలి పడటం కాదని.. వారిలో ఆత్మ విశ్వాసం నింపి ముందుకు సాగేలా కృషి చేయాలని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహంతుల్లా అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రం వద్ద బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు రహంతుల్లా అధ్యక్షత వహించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఏజీపీ కాశి సిద్ధార్థ కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్, ఆర్.రమాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రహంతుల్లా

● ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన నిర్వహించారు.

అమలాపురం గ్రామీణం: ఈదరపల్లిలోని హరి మనోవికాస కేంద్రంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కేంద్రం డైరెక్టర్ ఎస్.రాజశేఖర్ కేకు కోసి అందరికీ పంచారు.

యానాం: సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని యానాంలో ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు, ఛైల్డ్‌లైన్ సిబ్బంది, వ్యాయామోపాధ్యాయుడు చింతా వెంకన్న సహకారంతో ఆటల పోటీలు నిర్వహించారు. సంక్షేమశాఖాధికారి సూరంపూడి రాజేంద్ర, ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి డాక్టర్ టి.రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ అద్దంకి మల్లికార్జునరావు, విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్ పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: వడ్డిగూడెంలోని శ్రేయ పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ శ్రీమన్నారాయణరావు పిల్లలు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.

INVITING APPLICATIONS FROM ENTHUSIASTIC PERSONS FOR

SPARC

SPIRITUAL ACTIVITIES AND RESOURCE COORDINATOR

Interested Candidates having faith in Sanathana Dharma may apply

An Internship linked employment program to learn and propagate spiritual texts and practices.

Learning ability, positive attitude coordination expected.

Graduation degree from any recognised university

Intermediate passed cadidates may also be considered.

Stipend 15000/- per month.
Earning Potential: 1.8 to 3.0 LPA

Last date to apply is 20th Dec, 2025

Scan here

SECRETARY
SRI JEEYAR SWAMI VARI ASHRAMAM
G.VEMAVARAM
KAKINADA DIST.

(c) eenadu

మండపేట

•మండపేట • రామచంద్రపురం

విజయదుర్గాపీఠంలో పౌర్ణమి పూజలు నేడు

రాయవరం, న్యూస్‌టుడే: వెదురుపాక విజయదుర్గాపీఠంలో గురువారం పౌర్ణమి పూజలు నిర్వహించనున్నట్లు పీఠం పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు తెలిపారు. మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని విజయదుర్గాదేవికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, భవానీ శంకర అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకాలు, శ్రీదేవి భూదేవి సమేత విజయ వెంకటేశ్వర స్వామికి తులసీ దళార్చనలు జరుగుతాయన్నారు. ప్రత్యేక అర్చనల అనంతరం మహిళా భక్తులతో విజయదుర్గాదేవికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. దత్తజయంతిని పురస్కరించుకుని పీఠంలోని దత్తాత్రేయునికి అభిషేకాలు, అర్చనలు చేస్తామన్నారు. విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

కపిలేశ్వరపురంలో క్షీరాభిషేకం చేసిన క్షేత్ర సహాయకులు

అంగర: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడం శుభపరిణామమని పలువురు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయం వద్ద వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని పలు గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

దశావతారాలకు అర్చన

మండపేట, న్యూస్‌టుడే: గీతాజయంతి సందర్భంగా స్థానిక జనార్దన స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు గీతాపారాయణం నిర్వహించారు. ముగింపు సందర్భంగా బుధవారం అర్చకులు ఐండవల్లి గోపాలకృష్ణమాచార్యులు, భార్గవాచార్యులు ఆధ్వర్యంలో దశావతారాలకు పూజలు చేశారు.

జనార్దనస్వామి ఆలయంలో దశావతారాల విగ్రహానికి పూజలు

పూర్వ విద్యార్థుల వితరణ

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం సత్యవాడ ఉన్నత పాఠశాల పైఅంతస్తుకు పూర్వ విద్యార్థులు రూ. 60 వేలు వెచ్చించి ఇనుప చట్రాలు పెట్టించారు. 2001-02లో పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా ఇటీవల సమావేశమై పాఠశాలకు తమ వంతు సాయం చేయాలని నిర్ణయించుకుని విద్యార్థుల రక్షణకు చట్రం ఏర్పాటు చేయించారు. వీరిని ప్రధానోపాధ్యాయుడు ఎసికేరేతి సత్యారావు, గణితోపాధ్యాయుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, గ్రామస్థులు పలువురు అభినందించారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో శిక్షణ

ద్రాక్షారామ: రాజర్షి హెల్త్‌కేర్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు సౌజన్యంతో రూరల్ ఎంప్లాయిమెంట్ హబ్ ద్వారా గోదావరి జిల్లా యువతకు సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో 15 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మేనేజింగ్ పార్టనర్ ఎస్‌.సాయికాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం మండలం ఎ.అగ్రహారం కిట్స్ క్యాంపస్‌లో ఆఫ్‌లైన్ విధానంలో వారంలో రెండు రోజులు చొప్పున శిక్షణ ఉంటుందన్నారు. పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఇంజినీరింగు చదివిన వారు అర్హులన్నారు. శిక్షణ పొందిన వారికి ఎంఎన్‌సీ కంపెనీల్లో ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. బ్యాచ్‌కు 30 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఆసక్తిగల వారు 15లోగా ఈ మెయిల్ ఐడీ ruralemploymenthub@gmail.com కి దరఖాస్తులు పంపాలని సూచించారు. వివరాలకు 9908 511257 చరవాణి నంబరులో సంప్రదించాలని తెలిపారు.

పిల్లల భవిష్యత్తు.. పీటీఎం కసరత్తు

▲రేపు మెగా సమావేశం ▲తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో విశ్లేషణ

రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు

రాయవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలతో పాటు కళాశాలల్లో చదివే విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చదువుతో పాటు క్రమశిక్షణలో మెరుగైనదిగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సమన్వయం ఉండేలా సమావేశాలు నిర్వహిస్తోంది. చిన్నారులు ఎలా చదువుతున్నారు? వారి ప్రవర్తన ఎలా ఉంటోంది? భవిష్యత్తు కోసం ఇంకేం చేయాలనే అంశాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఈ నెల 5న హృద్య వాతావరణంలో సమావేశం నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమైంది. తొలిసారిగా 2024 డిసెంబరు 7న, ఈ ఏడాది జూన్‌లో రెండో పీటీఎం నిర్వహించారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో సుమారు 656 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 35,393 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఉదయం 9 గంటల నుంచి..

● 5న ఉదయం 9 నుంచి 9.30 గంటల మధ్య విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, దాతలు, అధికారులను పాఠశాల ప్రాంగణంలోకి ఆహ్వానిస్తారు. ● విద్యార్థులతోపాటు తల్లిదండ్రులను తరగతి గదిలో కూర్చోబెట్టి వారి పిల్లల అభ్యసన సామర్థ్యాలపై చర్చిస్తారు. కెరీర్, మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు, మంచి స్పర్శ-చెడు స్పర్శ, నైపుణ్యాభివృద్ధి తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారు. పాఠశాలలో చెబుతున్న బోధనా పద్ధతులను వీడియో ద్వారా ప్రదర్శిస్తారు. ● 11 నుంచి స్పోర్ట్స్ కిట్లు, గ్రంథాలయ పుస్తకాలు, ఏఐఎల్ ల్యాబ్, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వస్తువులు, పోటీ పరీక్షల పుస్తకాలు, టీఎల్‌ఎం ప్రదర్శిస్తారు. ● పదో తరగతి 100 రోజుల ప్రణాళికను హెచ్‌ఎంలు వివరిస్తారు. ● 12.45 గంటలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులంతా కలిసి భోజనం చేస్తారు. ● దాతల విద్యా సామగ్రిని విద్యార్థులకు అందిస్తారు.

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో..			
ప్రభుత్వ పాఠశాలలు	464	విద్యార్థులు	19,237
ప్రభుత్వ జూనియర్ కళాశాలలు	5	విద్యార్థులు	980
ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు	187	విద్యార్థులు	15,176

విజయవంతం చేసేలా ఏర్పాట్లు..

పాఠశాల ప్రాంగణంలో గురువులు, తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యార్థుల ప్రవర్తన, చదువు, క్రమశిక్షణ తదితర అంశాలపై చర్చించనున్నాం. పీటీఎంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం పెరుగుతుంది.

- ప్రత్తి రామలక్ష్మణమూర్తి, రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

మండపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

మండపేట: రానున్న అయిదేళ్లలో రైతును రాజును చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు కుక్కల రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాగుకు సాంకేతికత తోడైతే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఆలమూరు ఏడీ సీహెచ్‌కేవీ చౌదరి, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: ఏడిద రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్, సర్పంచి బూరిగ ఆశీర్వాదం, తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు, సొసైటీ అధ్యక్షుడు గొడవర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

పామర్రు: మండలంలో 22 రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో రైతన్నా మీ కోసం గ్రామ సభలు జరిగాయి. మండల వ్యవసాయాధికారి ఎ.సద్గురుమూర్తి, కుందూరు సొసైటీ ఛైర్మన్ జగతా వెంకటరమణ, పశుసంవర్ధక శాఖ సహాయకురాలు కల్యాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ భర్తీకి దరఖాస్తులు

అంగర: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బోధనకు ఆటంకం కలగకుండా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను తాత్కాలికంగా నియమిస్తున్నట్లు ఎంఈవోలు కె.తాతారావు, కె.విజయ్‌కుమార్ తెలిపారు. కపిలేశ్వరపురం మండలంలోని కాలేరు, వల్లూరు ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అర్హత గల అభ్యర్థులు 4వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

రాయవరం: మండలంలోని మాచవరం ఉన్నత పాఠశాలలో సోషల్ అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో-2 యరమాటి సూర్యనారాయణ తెలిపారు. బీఏ బీఈడీ, బీకాంబీఈడీ పూర్తి చేసిన యువత అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థి ఈ నెల 8 నుంచి వచ్చే ఏడాది జూన్ 7 వరకు నెలకు రూ.12,500 గౌరవ వేతనంతో పాఠశాలలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలని, 5లోగా దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

కోటిపల్లి హుండీ ఆదాయం రూ.3.29 లక్షలు

పామర్రు, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లిలోని ఛాయాసోమేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. శివరాత్రి నుంచి ఇప్పటివరకు తొమ్మిది నెలలకుగాను రూ.3,29,089 సమకూరింది. గత ఏడాదికన్నా కేవలం రూ.253 మాత్రమే అధికంగా లభించిందని ఈవో జె.భీమశంకరం తెలిపారు. పలువురు గ్రామ ప్రముఖులు, కూటమి నాయకులు, దేవాదాయ శాఖ ఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా నాగశ్రీనివాస్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల పూర్తి అదనపు బాధ్యతలతో కూడిన ప్రిన్సిపల్‌గా పి.నాగశ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.రామకృష్ణ ఆయనను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 | మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు | మండపేట: 80085 74183 | రామచంద్రపురం: 80085 74191

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

రాయవరం: మాచవరంలోని చెల్లూరు రహదారిలో కాలనీ చెంతనే చెత్త కుప్పలు పేరుకుపోయి. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి మోకా శ్యామ్‌సుందరంగా దృష్టికి తీసుకెళ్లగా కార్మికులతో చెత్తకుప్పలను తీయించారు.

ద్వారపూడి: తాపేశ్వరం జంగాలవారి వీధిలోని డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారక దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థుడు నాయుడు బాబి తెలిపిన సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి పి.రమేష్‌కు తెలియజేయగా సిబ్బందిని పంపి మురుగు పారుదలకు చర్యలు తీసుకున్నారు.

అంజనీపుత్ర.. అభయప్రదాత

అంగరలో భక్తాంజనేయస్వామి

ప్రత్యేక అలంకరణలో భక్తాంజనేయస్వామి

కోటిపల్లిలో సువర్చలాంజనేయ స్వామి

చెల్లూరు వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తులు

మండపేట, రామచంద్రపురం, అంగర, పామర్రు, రాయవరం, న్యూస్‌టుడే: మార్గశిర మాస శుక్ల త్రయోదశిని పురస్కరించుకుని బుధవారం మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని హనుమంతుడి ఆలయాల్లో బుధవారం భక్తులు హనుమత్ వ్రతాలు నిర్వహించారు. సువర్చలాసమేత ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, తమలపాకులు, సిందూరం, నాగవల్లీ దళాలతో అర్చనలు చేశారు. మండపేట, రామచంద్రపురం పట్టణాలు, మండలాలు, రాయవరం, కపిలేశ్వరపురం, కె.గంగవరం మండలాల్లో ఆంజేయస్వామికి భక్తులు పూజలు, వ్రతాలు నిర్వహించారు.

అధ్వాన రహదారిపై అవస్థల ప్రయాణం

కేశవరంలో భక్తాంజనేయ స్వామి గుడి పక్కన గ్రావెల్ రహదారి అధ్వానంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనుసంధాన రహదారి కావడంతో పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని, వర్షం వస్తే బురదగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎన్.సుబ్బారావును వివరణ కోరగా రహదారి నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

నాణ్యత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఎరువులు, విత్తనాల నాణ్యత విషయంలో అగ్రి ల్యాబ్‌లలో పరీక్షలను పారదర్శకంగా నిర్వహించి రైతులకు సహకరించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సూచించారు. ముమ్మిడివరంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్, భూసార పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో నిర్వహించే పరీక్షల గురించి తెలుసుకున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టడానికి ఇలాంటి ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. రైతులు నానో యూరియాను వాడాలని, డ్రోన్ సాంకేతికతను వినియోగించుకుని ఖర్చులను తగ్గించుకోవాలని మహేష్‌కుమార్ సూచించారు.

నేడు డివిజనల్ కార్యాలయాలు ప్రారంభం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: నూతనంగా ఏర్పాటు చేయనున్న డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ద్రాక్షారామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అన్ని వసతులతో సిద్ధం చేశారు. ఇందులో డివిజనల్ పంచాయతీ అధికారి, డ్వామా ఏపీడీ కార్యాలయాలను గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదీరాంబోస్‌కు నివాళి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధులలో తొలితరానికి చెందిన ఖుదీరాంబోస్ పిన్నవయసులోనే బ్రిటీషు వారిని ఎదిరించి ఉరి కంభం ఎక్కిన యోధుడని మైనార్టీ బీసీ నాయకుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఖుదీరాంబోస్ జయంతి సందర్భంగా బుధవారం ద్రాక్షారామలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉరి తీసేనాటికి ఆయన వయసు కేవలం 18 సంవత్సరాల ఏడు నెలలు మాత్రమేనన్నారు. మేడిశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కారు ఢీకొని యువకుడి మృతి

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం కారు ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సీ పేటకు చెందిన రాడ్ వెల్డింగ్ పనులు చేసే చాపల లోవరాజు (27) గొల్లపుంత కాలనీ వెళ్లి తిరిగి వస్తుండగా కారు ఢీకొంది. అతడికి తల్లిదండ్రులతోపాటు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. చేతికి అందివచ్చిన కుమారుడిని పోగొట్టుకుని తల్లిదండ్రులు విలపిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై ఎన్.రాము తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రైవేటు బస్సులకు నోటీసులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పలు పరికరాలు లేకపోవడంతో నాలుగు ప్రైవేటు బస్సులకు నోటీసులు అందించినట్లు జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రావులపాలెంలో బుధవారం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖశ్రీనివాస్, సిబ్బంది 24 బస్సులను తనిఖీ చేశారన్నారు. నాలుగు బస్సులకు నోటీసులు ఇచ్చామని, వారం రోజుల్లోగా సరిచేయాలని ఆదేశించామన్నారు.

పదేళ్ల తరువాత సమస్యకు పరిష్కారం

ద్రాక్షారామలో 2015 పుష్కరాల సమయంలో ద్రాక్షారామ-రామచంద్రపురం ప్రధాన రహదారిని సీసీ రోడ్డుగా మార్చారు. అప్పట్లో ప్రధాన రహదారి నుంచి చంద్రావీధికి వెళ్లే మార్గంలో సక్రమంగా ర్యాంపు ఏర్పాటు చేయకపోవడంతో రెండు రహదారులకు మధ్య అంతరం ఏర్పడి వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. చిన్నపాటి వర్షం వచ్చినా ఈ ఖాళీలో నీరు నిలిచిపోయి వాహన చోదకులు ప్రమాదాలకు గురయ్యేవారు. దీనిపై అనేకసార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు సర్పంచి, అధికారులు స్పందించి బుధవారం రెండు రహదారులను కలుపుతూ ర్యాంపు ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, ద్రాక్షారామ

అక్రమ నిర్మాణదారులకు నోటీసులు

నోటీసులు జారీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పురపాలక సంఘం పరిధిలో అనుమతి లేని లేఔట్లు, అక్రమ భవన నిర్మాణదారులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. వారంతా తప్పనిసరిగా దరఖాస్తు చేయించుకోవాలని, లేనిపక్షంలో కఠినచర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ పురపాలక శాఖ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసుకోని భవన యజమానులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రోత్సాహం అందిస్తే సత్తా చాటుతారు

మండపేటలో దివ్యాంగులకు మిఠాయి తినిపిస్తున్న కమిషనర్ రంగారావు

మండపేట, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందిస్తే వివిధ రంగాల్లో సత్తా చూపుతారని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు అన్నారు. బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలోని శ్రీజ్యోతి వీవీఎస్ సంఘానికి మంజూరైన రూ.10 లక్షల బ్యాంకు రుణ పత్రాన్ని అందజేశారు. మెప్మా సీఎంఎం సుజాత, సీవోలు రాంజీ, లలిత, వీరలక్ష్మి, ఈశ్వర్‌సంతోష్, ఆర్పీలు పాల్గొన్నారు.

రామచంద్రపురం: విభిన్న ప్రతిభావంతుల కోసం కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరిస్తానని సత్యం వాసంశెట్టి ఫౌండేషన ఛైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. పట్టణంలో ప్రముఖ న్యాయవాది దొమ్మలపాటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బాపూజీ, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఉండవల్లి శివ, ప్రజాసేన అధ్యక్షుడు కాటే సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రాయవరం: సోమేశ్వరంలోని భవిత కేంద్రంలో ఎంఈవో యరమాటి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో జిల్లా వలంటరీ బ్లడ్ అండ్ నేత్ర డోనర్స్ అధ్యక్షుడు వెలగల ఫణికృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, గ్రామ జనసేన అధ్యక్షుడు శాకా నాగేంద్ర, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం దయామణి, ప్రధాన పాఠశాల హెచ్‌ఎం శేషమణి పాల్గొన్నారు.

రూ.1.04 కోట్లతో 56 పశువుల షెడ్ల నిర్మాణం

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 56 పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.1.04 కోట్లు మంజూరైనట్టు ఎంపీపీ అంబటి భవాని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులపై మండల పరిషత్తు సమావేశ హాలులో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆమె అధ్యక్షత నిర్వహించారు. తెదేపా నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఈ పథకానికి ఎంపికైన పాడి రైతులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు పెట్టుకొంటే చెల్లింపులు చేస్తారని తెలిపారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో శివప్రసాద్, ఏపీవో ఈశ్వరరావు, జేఈ, సిబ్బంది హాజరయ్యారు.

సాంకేతిక సమస్యలు.. రైతుల పడిగాపులు

● ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు

మండపేట రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం లోడుతో వచ్చిన ట్రాక్టర్లు

మండపేట, న్యూస్‌టుడే: ఖరీఫ్ పంట చివరి దశలో ఉండగా ధాన్యం కొనుగోలులో సాంకేతిక సమస్యలు ఏర్పడడంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. ఒక పక్క ఖరీఫ్ ధాన్యం కొనుగోలు లక్ష్యానికి చేరువ అవుతున్న నేపథ్యంలో మిగిలిన ధాన్యం కొనుగోలుపై రైతుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆలమూరు డివిజన్ పరిధిలోని మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం, ఆలమూరు మండలాల్లో మొత్తం 22,097 హెక్టార్లలో ఖరీఫ్ పంట వేయగా 1,35,492 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. 1,21,444 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంకాగా ఇప్పటి వరకు 91,974 మె.టన్నులు కొనుగోలు చేశారు. లక్ష్యం పూర్తయితే మరో 14,048 మె.టన్నుల ధాన్యం రైతుల వద్ద మిగిలిపోయే అవకాశం ఉంది. మొన్న మొంథా, నిన్న దిత్వా తుపాను కారణంగా వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు ఒకేసారి రైతులు కోతలు ముమ్మరం చేయడంతో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడుతోంది.

సాయంత్రం వరకూ వేచి ఉన్నా..

కొనుగోలు కేంద్రానికి ఉదయమే వస్తే త్వరగా పని అవుతుందని ట్రాక్టర్లలో ధాన్యం తీసుకువచ్చాను. సాంకేతిక సమస్య కారణంగా సాయంత్రం వరకు వేచి ఉన్నా పరిష్కారం అవ్వలేదు. తక్కువకైనా నేరుగా రైస్‌మిల్లుకి ఇద్దామనుకున్నా సీఎంఆర్ తప్ప నేరుగా కొనుగోలు చేయబోమని మిల్లర్లు నిరాకరిస్తున్నారు. లక్ష్యం పూర్తయిందని కేంద్రాల్లో కొనుగోలు చేయకపోతే రైతుకు నష్టమే.

- కిశోర్, రైతు, మండపేట

త్వరలో పరిష్కారం..

ధాన్యం దిగుబడి ఒకే సారి రావడం వల్ల అందరూ కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి తరలిస్తున్నారు. దీని వల్ల సైట్ కలవటం ఆలస్యమవుతోంది. త్వరలో పరిష్కారం అయితే ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది ఉండదు.

- సీహెచ్‌కేవీ చౌదరి, ఏడీఏ, ఆలమూరు

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India

దానవాయిపేట బ్రాంచి
46-7-17, జెట్టి చాంబర్స్, దానవాయిపేట మెయిన్ రోడ్, రాజమండ్రి-533103. ఫోన్: 0883-2441942.
E-Mail : ubin0801003@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002 రూల్స్ 8(1) (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ, డి.నెం.46-7-17, జెట్టి చాంబర్స్, మెయిన్ రోడ్, దానవాయిపేట, రాజమండ్రి యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత : 1. శ్రీ కోలా నరసింహారావు, తండ్రి: కె.పుల్లయ్య, 4-37, పెనుగొండ నగర్, వేమగిరి, కోకకోలా ఫ్యాక్టరీ దగ్గర, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533125, హామీదారులు : 1. శ్రీ కోలా పుల్లయ్య, తండ్రి : నరసింహారావు, 4-37, పెనుగొండ నగర్, వేమగిరి, కోకకోలా ఫ్యాక్టరీ దగ్గర, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533125, 2. శ్రీ గుండుబోగుల సదాశివ వెంకట సూర్యనారాయణ,తండ్రి: సత్యనారాయణ 1-317, మెయిన్ వీధి, ద్రాక్షారామం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్., గార్లను బకాయి సొమ్ము రూ.1,52,50,922.10 పై॥ (అక్షరాల ఒక కోటి యాభైరెండు లక్షల యాభై వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మరియు పైసలు పది మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.10-09-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది. బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.28-11-2025న స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.1,52,50,922.10 పై॥ (అక్షరాల ఒక కోటి యాభైరెండు లక్షల యాభై వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మరియు పైసలు పది మాత్రమే) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: షెడ్యూల్ 1: తూర్పుగోదావరి జిల్లా,రాజమండ్రి సబ్ రిజిస్ట్రీ, ప్రస్తుతం కడియం ఎస్‌ఆర్‌ఓ పరిధిలోని, కడియం మండలం, వేమగిరి పంచాయతి, వేమగిరి గ్రామం, జరాయత్ డ్రై ఆర్.ఎస్ నెం. 340/2సి, 339/2సి లు "పెనుగొండ నగర్" పేరుతో ఏర్పాటు చేసిన లేఅవుట్ నందు ఇంటి స్థలములుగా మార్చబడినవి. ఆ లేఅవుట్‌లోని 262.4/9 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.7 మరియు లేఅవుట్ యొక్క పడమరవైపు భాగంలోని 58.7/9 చ॥గ॥ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.8, రెండు కలిపి ఆర్.ఎస్ నెం.340/2సి నందు శ్రీ కె.పుల్లయ్య, తండ్రి: నరసింహారావుకు చెందిన 321.22 చ॥గ॥లు లేదా 268.57 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. (దస్తావేజు నెం.1654/1994) ఐటం నెం.1 ప్లాట్ నెం.7 నందలి 242.4/9 చ॥గ॥ల స్థలమునకు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.8 స్థలం-59-7అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.8లోని సి.హెచ్. వెంకటరావుకు చెందిన స్థలం-40-2అ॥లు, పడమర: ప్లాట్ నెం.6లోని జి.వి.రత్నాయమ్మకు చెందిన స్థలం-57-9అ॥లు, ఉత్తరం: 40అ॥ల వెడల్పు గల రోడ్డు.

(దస్తావేజు నెం.167/1995) ఐటం నెం.2 ప్లాట్ నెం.8 పడమరవైపు 58.7/9 చ॥గ॥ల స్థలమునకు హద్దులు: తూర్పు: ఈ నెంబర్‌లోని సి.హెచ్. వెంకటరావుకు చెందిన స్థలం-60-3అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం.9లోని కె.సోమరాజుకు చెందిన స్థలం-8-5అ॥లు, పడమర: ఐటం నెం.1-57-9అ॥లు, ఉత్తరం: 40అ॥ల వెడల్పు గల రోడ్డు-9-3అ॥లు. ఈ హద్దుల మధ్య 58.7/8 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం.

పైన తెలిపిన రెండు ఐటంలు కలిపి మొత్తం 321.22 చ॥గ॥లు లేదా 268.57 చ॥మీ॥ల స్థలము.

షెడ్యూలు 2 : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్‌రిజిస్ట్రీ, ప్రస్తుతం కడియం యస్ఆర్ఓ, కడియం మండలం, వేమగిరి పంచాయతీ, వేమగిరి గ్రామము, 4వ బ్లాక్ రిజాయితీ డ్రై, ఆర్.యస్.నెం.340/2సి లేఅవుట్ లోని తూర్పువైపు భాగములోని లేఅవుట్‌లో ప్లాట్ నెం.8 కి చెందిన 202 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : కొనాడ కాలువ 60-9 అ॥, దక్షిణం : లేఅవుట్ లో ప్లాట్ నెం.9 లోని స్థలము 8-5 అ॥, పడమర : ఈ నెంబరులోని అభ్యర్థి మిగిలిన స్థలము 60-3 అ॥, ఉత్తర్రం : 40-0 అ॥ల వెడల్పుగల రోడ్డు 30-0 అ॥. పై హద్దుల మధ్యగల 202 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము.

పైన తెలిపిన ఆస్తుల మొత్తం 523.22 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము (షెడ్యూలు-1 ప్లస్ షెడ్యూలు 2) ఒకే బిట్ అందులో నిర్మించిన డోరు నెం.4-37/1 కు చెందిన జి ప్లస్ 2 ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు సంబంధించిన అన్ని అనుభుక్తపు హక్కులు మొ॥ వాటితో సహా ఆస్తి.

ఆస్తి నెం.2 : దస్తావేజు నెం.12763/2015 మరియు 12766/2015 ప్రకారం తూర్పు గోదావరి జిల్లా, ద్రాక్షారామం సబ్‌రిజిస్ట్రార్, రామచంద్రాపురం మండలం, వెంకటాయపాలెం గ్రామము, సర్వే నెం.329/9బి నందు మొత్తం ఎ.0.85 సెంట్ల విస్తీర్ణములో శ్రీ కోలా నరసింహారావు, తండ్రి : పుల్లయ్యకు చెందిన తూర్పు వైపున మధ్యలో గల ఎ.0.22 1/2 సెంట్లు (1089 చ॥గ॥లు) విస్తీర్ణముగల జిరాయితీ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. విక్రయ దస్తావేజు నెం.12763/2015 ప్రకారం హద్దులు : తూర్పు : కొనుగోలుదారుకు చెందిన సర్వే నెం. లోని భూమి, దక్షిణం : సూరపురెడ్డి లక్ష్మణరావుకు చెందిన భూమి, పడమర: జి. సదా శివ వెంకట నారాయణకు చెందిన సర్వే నెం. లోని భూమి, ఉత్తరం: పెద్దిరెడ్డి సూకరత్నంకు చెందిన భూమి. విక్రయ దస్తావేజు నెం.12766/2015 ప్రకారం హద్దులు : తూర్పు : కొండెపూడి భూషణంకు చెందిన భూమి, దక్షిణం : సూరపురెడ్డి లక్ష్మణరావుకు చెందిన భూమి, పడమర: కొనుగోలుదారుకు చెందిన భూమి, ఉత్తరం: పెద్దిరెడ్డి సూకరత్నంకు చెందిన భూమి. మొత్తం విస్తీర్ణము ఎ.0.22 1/2 సెంట్లు (1089 చ॥గ॥లు) విస్తీర్ణముగల భూమి అందులోని అన్ని నీటి పారుదల సౌకర్యాలు, వాటర్ సౌకర్యాలు, నడకమార్గములు మరియు అన్ని అనుభుక్తపు హక్కులు మొ॥ వాటితో సహా ఆస్తి.

ఆస్తి నెం.3 : దస్తావేజు నెం.12764/2015 ప్రకారం తూర్పు గోదావరి జిల్లా, ద్రాక్షారామం సబ్‌రిజిస్ట్రార్, రామచంద్రాపురం మండలం, వెంకటాయపాలెం గ్రామము, సర్వే నెం.329/9బి నందు మొత్తం ఎ.0.90 సెంట్ల విస్తీర్ణములో శ్రీ జి.యస్.యస్.వి. సూర్యనారాయణ, తండ్రి : సత్యనారాయణకు చెందిన పడమర వైపున గల ఎ.0.14 4/5 సెంట్లు (715 చ॥గ॥లు) విస్తీర్ణముగల జిరాయితీ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. విక్రయ దస్తావేజు నెం.12764/2015 ప్రకారం హద్దులు : తూర్పు : అమ్మకముదారుని నుండి కొనుగోలుదారుడు ఈ రోజు కొనుగోలు చేసిన సర్వే నెం.329/9బి లోని ఎ.0.22 1/2 సెంట్ల విస్తీర్ణముగల భూమి, దక్షిణం : యస్. లక్ష్మణరావుకు చెందిన మిగిలిన భూమి, పడమర: బోసం సత్యనారాయణకు చెందిన భూమి నుండి కొంత విస్తీర్ణము, శ్రీమతి గుండుబోగుల ఉమాదేవికి చెందిన భూమి నుండి కొంత విస్తీర్ణము, అరిగెల భాస్కర లక్ష్మికి చెందిన భూమి నుండి కొంత విస్తీర్ణము, ఉత్తరం: పెద్దిరెడ్డి సూకరత్నంకు చెందిన భూమి. మొత్తం విస్తీర్ణము ఎ.0.14 4/5 సెంట్లు (715 చ॥గ॥లు) విస్తీర్ణముగల భూమి అందులోని అన్ని నీటి పారుదల సౌకర్యాలు, వాటర్ సౌకర్యాలు, నడకమార్గములు మరియు అన్ని అనుభుక్తపు హక్కులు మొ॥ వాటితో సహా ఆస్తి.

తేది : 28-11-2025, సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలం : రాజమండ్రి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ, రాజమండ్రి.

(c) eenadu

వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిద్దాం

- పంట మార్పిడితో మంచి ఫలితాలు
- మేలు చేసే పరిశోధనలూ అవసరం
- 'రైతన్నా మీ కోసం'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

అన్నదాతలను ఉద్దేశించి మాట్లాడుతూ..

ఈనాడు, రాజమహేంద్రవరం, నల్లజర్ల, దేవరపల్లి, కొవ్వూరు పట్టణం, గోపాలపురం: "కాఫీ నుంచి కోకో వరకు.. బత్తాయి నుంచి బొప్పాయి వరకు.. పట్టు నుంచి పసుపు వరకు.. అగ్రికల్చర్ మొదలు హార్టికల్చర్, ఆక్వా సాగు చేస్తున్నాం. సాగులో వినూత్న ఆలోచనలకు ఈ కార్యక్రమం వేదిక కావాలి" అని 'రైతన్నా మీ కోసం' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులతో మమేకమయ్యారు. పంట మార్పిడి జరగాలన్నారు. రాయలసీమలో ఉద్యానం, కోస్తాలో ఆక్వాకల్చర్, ఇప్పుడు మిరియాలు, వక్క సాగు వైపు వెళ్తున్నారన్నారు. కోకో పరిశ్రమలు రావాల్సి ఉందన్నారు. త్వరలోనే ప్రణాళికలు చేసి రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేస్తామన్నారు.

నల్లజర్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

ఆ నాలుగు పంటలతో రూ.2.75 లక్షల ఆదాయం

సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఉపయుక్తంగా ఉండే పరిశోధనలు చేయాలని శాస్త్రవేత్తలు, అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. శాటిలైట్ ఆధారంగా భూసార పరీక్షలను ప్రయోగాత్మకంగా చేసి ఫలితాలు అంచనా వేయాలన్నారు. ఆయిల్‌పామ్‌లో మిరియాలు, కోకో, వక్క తదితర అంతరపంటలు కలిపి సాగుచేస్తే ఎకరానికి రూ.2.75 లక్షలు వస్తుందన్నారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు. కొబ్బరి 'నీరా', బెల్లంతో తయారైన పదార్థాలను రుచి చూశారు.

నులక మంచాలపైనే కూర్చొని..

రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో ఓ చెట్టు కింద నులక మంచాల పైనే సీఎంతో పాటు మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ కీర్తి చేకూరి, అధికారులు ఆసీనులయ్యారు. అల్లిక పీటలు, సాధారణ కుర్చీల్లో రైతులు కూర్చొని అభిప్రాయాలు వెల్లడించారు.

ఉపన్యాసాలు వద్దు.. వాస్తవాలు చెప్పండి

ముఖాముఖిలో వ్యవసాయ సహాయకుడు బాలకృష్ణ స్థానికంగా బోర్ల కింద 500 ఎకరాల వరి సాగు ఉందని, అక్కడ ఆయిల్‌పామ్ వేస్తే బాగుంటుందని, ప్రభుత్వం రాయితీ ఇస్తుందని సూచిస్తే రైతులు అంగీకరించారన్నారు. దీంతో ఏడాదికి ఎకరాకు రూ.1.26 లక్షలు వస్తుందనగా.. నిజమేనా అని సీఎం రైతులను ప్రశ్నించారు. కాదని వారు చెప్పడంతో ఉపన్యాసాలు ఇవ్వకుండా, వాస్తవాలు చెప్పాలని అతనికి సూచించారు.

నీటి కుంటలతో మేలు: వ్యవసాయ క్షేత్రంలో నీటి కుంటల ఏర్పాటుతో వృథా జలాలను మళ్లిస్తే భూమిలోకి ఇంకుతుందని, పంటకు ఉపయోగపడుతుందని దేవరపల్లి మండలం సూర్యనారాయణపురానికి చెందిన రైతు సుబ్బరాజు వివరించారు. రాబడి ఎలా ఉందని సీఎం ప్రశ్నించగా.. చెట్ల వ్యర్థాలను ఎరువుగా చేసి మొక్కలకు వేయడంతో మంచి ఫలితాలొస్తున్నాయన్నారు.

సౌకర్యాలు కల్పించండి: రైతులు జి.కృష్ణ, పి.రమేష్, వేణు మాట్లాడుతూ పంట మార్పిడి చేసి ఆయిల్‌పామ్ వేశామని, బాగుందన్నారు. గెలలు కోయడానికి ప్రత్యేక పరికరాలు అందజేయాలని కోరారు. గెలలు కోసే యంత్రం మలేషియాలో ఉందని, విలువ రూ.20 వేలని, యాభై శాతం రాయితీతో రైతులకు ఇస్తామని ఉద్యానశాఖ కమిషనర్ తెలిపారు. మన వద్దే తయారీకి చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

1200 మందితో చిత్రాలు

పార్టీ కార్యకర్తల సమావేశంలోనూ చంద్రబాబు పాల్గొన్నారు. గోపాలపురం నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన సుమారు 1200 మంది తెదేపా శ్రేణులతో ఆయన ఫొటోలు దిగారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

రైతు చైతన్యంతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో మంత్రులు రామానాయుడు, అచ్చెన్నాయుడు, గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు, కలెక్టర్ కీర్తి చేకూరి, మంత్రి దుర్గేష్

విమాన సర్వీసులకు అంతరాయం!

కోరుకొండ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి బుధవారం పలు విమాన సర్వీసుల రాకపోకలు ఆలస్యంగా జరిగాయి. చలి తీవ్రతతో ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గంటల తరబడి ప్రయాణికులు నిరీక్షించాల్సి వచ్చింది. దిల్లీ విమాన సర్వీసు రెండున్నర గంటలు, ముంబయి, హైదరాబాద్ సర్వీసులు సుమారు రెండు గంటలు చొప్పున ఆలస్యంగా నడిచాయని సమాచారం.

తిరునాళ్లను పురస్కరించుకుని నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ ఆలయం, ఆవరణను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయం, రాజగోపురం, ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రకరకాల దీపాలతో కాంతులీనుతూ ఆకట్టుకుంటోంది. - న్యూస్‌టుడే, నిడదవోలు

అధిగమిస్తేనే సత్ఫలితాలు..!

పీటీఎంకు సన్నాహాలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి (పీటీఎం) పాఠశాలలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 5న జరిగే కార్యక్రమంలో గత సమావేశంలో ఎదురైన సమస్యలు అధిగమించాల్సిన అవసరం ఉంది.

వీటిపై దృష్టి సారించాలి..

● జిల్లాలో 973 పాఠశాలల్లో 89,085 విద్యార్థులు చదువుతున్నారు. 70 శాతం పాఠశాలల్లో తల్లిదండ్రులు ఆలస్యంగా రావడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. ● ఒక్కొక్క విద్యార్థి ప్రోగ్రెస్ వివరం చదవడానికి కనీసం 20 నుంచి 30 నిమిషాలు సమయం పట్టింది. ● మెగా పీటీఎం కేవలం ఒక రోజు కాకుండా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఒకరోజు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రెండురోజు నిర్వహించాలనే వాదన తల్లిదండ్రుల్లో ఉంది. ● తల్లిదండ్రులకు భోజనాలు, క్రీడల నిర్వహణలో సమస్యలు తలెత్తాయి. కొన్ని పాఠశాలల్లో సరిపడా మైదానం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.

స్ఫూర్తిదాయకంగా ఎక్కడెక్కడ నిర్వహించారంటే

రాజమహేంద్రవరంలోని కంటిపూడి మున్సిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూనగర్, లాలాచెరువు మున్సిపల్ హైస్కూలు, సిటీ మున్సిపల్ పాఠశాలల్లో గత సమావేశం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల ముందు నుంచే విద్యార్థులు స్వయంగా గ్రీటింగ్ కార్డులు తయారుచేసి అతిథులను ఆహ్వానించారు. లాలాచెరువు మున్సిపల్ స్కూల్లో సెల్ఫీస్టాండ్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసుకోవటం వల్ల పీటీఎం విజయవంతమైంది.

ఇక.. చకచకా సేవలు

నేడు డీడీవో కార్యాలయాల ప్రారంభం

కొవ్వూరు పట్టణం, రాజానగరం, న్యూస్‌టుడే: రెవెన్యూ డివిజన్ స్థాయిలో పౌర సేవలను పర్యవేక్షించే డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు (డీడీవో) కొత్తరూపు సంతరించుకుంటున్నాయి. డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్పీవో), ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ (ఏపీడీ) కార్యాలయాలు అభివృద్ధి అధికారి కార్యాలయం పరిధిలోకి చేరాయి. డివిజన్‌కు సంబంధించి ఆ రెండు కార్యాలయాలు ఒకేచోట కొలువుతీరనున్నాయి. వైకాపా హయాంలో డీడీవో కార్యాలయం స్థానిక ఎంపీడీవో కార్యాలయాల్లో, ఆ తర్వాత జిల్లా కేంద్రాల్లో నడిచింది. దీంతో సేవలు అంతంత మాత్రంగా అందేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవో 57 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను డివిజన్ కేంద్రాల్లో భవనాలను నోటిఫై చేశారు. భవనాలను గుర్తించి నిర్వహణకు అనువుగా కార్యాలయాలను తీర్చిదిద్దుతున్నారు. తాజాగా జీవో 58 ప్రకారం డీఎల్పీవో, ఏపీడీ కార్యాలయాలు రెండింటినీ డీడీవో కార్యాలయంలో అనుసంధానం చేస్తూ మార్గదర్శకాలిచ్చారు.

మినీ కలెక్టరేట్లుగా సేవలు..

డివిజన్ స్థాయిలో నూతనంగా ఏర్పాటైన ఈ మినీ కలెక్టరేట్లు ప్రజలకు సేవలందించనున్నాయి. ఆ మేరకు వీటికి విశేష అధికారాలను కూటమి సర్కారు కల్పించింది. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేసేందుకు, సమగ్ర పర్యవేక్షణకు ఈ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు డీఎల్‌డీవో వీణాదేవి తెలిపారు.

లాలాచెరువులో సిద్ధంగా..

జిల్లాలో రెండుచోట్ల..

● లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని కార్యాలయాన్ని నేటి(గురువారం) ఉదయం 11 గంటలకు చిత్తూరు నుంచి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇక్కడ భవనం ప్రారంభానికి మంత్రి దుర్గేష్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రామానాయుడు, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలను ఆహ్వానించినట్లు డీఎల్‌డీవో వీణాదేవి తెలిపారు. ● కొవ్వూరు పట్టణంలోని గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీరు (ఈఈ) కార్యాలయం ఇక్కడి నుంచి తరలిపోవడంతో ఆ భవనంలో డివిజన్ అభివృద్ధి అధికారి కార్యాలయం సిద్ధమవుతోంది. దానిని సైతం ప్రారంభించనున్నారు.

ఏటిగట్టు.. నానాటికీ తీసికట్టు

కాటన్ ఆనకట్ట ప్రారంభం విజ్జేశ్వరం నుంచి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం బియ్యపుతిప్ప వరకు గోదావరి ఏటిగట్టు 92 కి.మీ ఉంది. 2003, 2015 గోదావరి పుష్కరాల సమయంలో విజ్జేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకు 3 కి.మీ పొడవునా సుమారు రూ.30 లక్షలతో నాలుగు ఉద్యానాలను తీర్చిదిద్దారు. తర్వాత నిర్వహణ లోపంతో రూపురేఖలు కోల్పోయాయి. ఆపై వీటి అభివృద్ధికి కొంతవరకు పనులు జరిగి ఆగిపోయాయి. ప్రజాప్రతినిధులు, యంత్రాంగం దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

ఫ్రెంచ్ పాలన ముద్రలు

ఫ్రెంచ్ సామ్రాజ్యవాద పాలన నాటి ముద్రలు కొన్ని ఇప్పటికీ పుదుచ్చేరి, యానాంలో ఉన్నాయి. 1954లో పుదుచ్చేరి, యానాం ప్రాంతాలు భారతదేశంలో విలీనం కాకముందు ఫ్రెంచ్ పాలకులు తమ వద్ద పనిచేసే సిపాయిలకు రెండు రంగుల టోపీలు ఉపయోగించేవారు. సాయుధ పోలీసులు నీలం రంగు, శాంతి భద్రతల పరిరక్షణ చూసే పోలీసులు ఎరుపు టోపీలను ధరించేవారు. దీనికి గుర్తుగా పుదుచ్చేరి బీచ్ ప్రవేశమార్గంలో ఏర్పాటు చేసిన పోలీస్ బూత్‌ను ఫ్రెంచ్ టోపీ ఆకారంలో ఎరుపు రంగులో నిర్మించారు. యానాం పోలీసులు ఇప్పటికీ ఎరుపు టోపీలనే ఉపయోగిస్తున్నారు.

● ఫ్రెంచ్ అధికారిక చిహ్నాలలో ఒకటైన మరియాన్నే విగ్రహం యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. 1789 నుంచి 1799 వరకు జరిగిన ఫ్రెంచ్ విప్లవంలో ప్రధాన నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ఈ విగ్రహాన్ని స్మృతిగా ఫ్రాన్స్ పరిగణిస్తుంది. 200 ఏళ్ల ఫ్రెంచ్ పాలనలో ఉన్న పుదుచ్చేరి, కారైకాల్, మాహే, యానాం పరిపాలనాధికారులు, కోర్టు భవనాలలో ఈ విగ్రహాలు ఇప్పటికీ ఉన్నాయి. యానాం స్థానికులు ఈ విగ్రహాన్ని గొల్లభామ అని పిలుస్తారు. ఫ్రాన్స్‌లోని ఓ గ్రామీణ మహిళ రూపాన్ని ఇలా విగ్రహంగా తయారు చేశారనే కథనం స్థానికంగా ప్రచారంలో ఉంది. -న్యూస్‌టుడే, యానాం

ఫ్రెంచ్ టోపీ ఆకారంలో పుదుచ్చేరి బీచ్ వద్ద నిర్మించిన పోలీస్ బూత్

మరియాన్నే విగ్రహం

గృహ నిర్మాణాలకు 22,277 దరఖాస్తులు

ఈనెల 14వరకు పొడిగింపు..

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2.0(గ్రామీణ్) పథకం కింద గృహ నిర్మాణాలకు జిల్లాలో మొత్తం 22,277 దరఖాస్తులు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఖాళీ జాగా, లేదా ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలం ఉండి గృహాలు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న పేదలకు పీఎంఏవై-2.0(గ్రామీణ్) పథకం ద్వారా గృహనిర్మాణాలు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనుంది.

దీనికి సచివాలయాలు, హౌసింగ్ ఏఈ కార్యాలయాల్లో ఆవాస్‌ప్లస్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సహాయక ఇంజినీర్ల ద్వారా గత నెల 5 నుంచి జిల్లాలో సర్వే చేపట్టారు. గత నెల 30 నాటికే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఆ గడువును పొడిగించింది. దరఖాస్తుల పరిశీలనకు ఈనెల 14 వరకు గడువు ఇచ్చినట్లు జిల్లా హౌసింగ్ అధికారిణి నాతి బుజ్జి తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ప్రభుత్వానికి జాబితాను పంపించనున్నారు.

క్షేత్రస్థాయిలో అర్హుల గుర్తిస్తున్న సిబ్బంది

అయిదు దశల్లో తనిఖీ..

క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వద్ద సిబ్బంది వెళ్లి లబ్ధిదారులు, స్థలం ఫొటోలు తీసి జియోట్యాగ్ చేయడంతో పాటు అర్హుల అన్ని వివరాలు యాప్‌లో నమోదు చేశారు. చట్టబద్ధమైన సొంత ఖాళీ స్థలం ఉండి పక్కా ఇళ్లు లేని కుటుంబాల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. చేపట్టే గృహనిర్మాణాలకు అయిదు దశల్లో సాంకేతిక తనిఖీ జరుగుతుందని, అనంతరం సీఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లులు నేరుగా లబ్ధిదారునికి ప్రభుత్వం చెల్లిస్తుందని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు.

పీఎంఏవై-2.0(గ్రామీణ్) కింద వచ్చిన దరఖాస్తులు

నియోజకవర్గం	లక్ష్యం	వచ్చినవి
కొవ్వూరు	1,076	1,905
నిడదవోలు	1,666	2,310
గోపాలపురం	5,652	7,694
అనపర్తి	1,583	2,832
రాజానగరం	3,969	4,469
రాజమహేంద్రవరం(గ్రామీణం)	1,409	1,943
గోకవరం (మండలం)	798	1,124

ప్రాణాలతో చెలగాటం..!

- అనుమతుల్లేకుండానే నాడి పడుతున్న వైనం
- పుట్టగొడుగుల్లా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు

జిల్లాలో ప్రైవేటు ఆస్పత్రులు : 353
ల్యాబ్‌లు : 147 స్కానింగ్ కేంద్రాలు: 136

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే:

ఆసుపత్రులకు అనుమతులు ఉండవు.. రోగులకు వైద్యం అందించే అనుభవం ఉండదు.. అయినా నాడి పట్టేస్తున్నారు. ఆపరేషన్లు చేసేస్తున్నారు. చికిత్స కోసం వచ్చేవారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు. లింగనిర్ధారణ నేరమని తెలిసినా కొన్ని స్కానింగ్ సెంటర్లు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. జిల్లాలో ఈ ఏడాది వైద్యారోగ్యశాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో చాలా లోపాలు వెలుగుచూశాయి.

జిల్లాలో ఈ ఏడాది నోటీసులు జారీ చేసిన వాటి వివరాలు

ఆసుపత్రులు 09
ల్యాబ్ 02

● ఇటీవల రోగుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేసిన మూడు ఆస్పత్రుల నుంచి బాధితులకు రూ.2.50లక్షలు అందేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ● నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఇద్దరి వైద్యులపై మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు.

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

● ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు జిల్లా వైద్యారోగ్యశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఏటా రెన్యువల్ చేయించుకోవాలి.
● ల్యాబ్‌ల్లో పరీక్షల వారీగా రేట్ల పట్టిక ప్రదర్శన చేయాలి.
● అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది ద్వారానే సేవలందించాలి.
● తాము స్కానింగ్ చేసే మహిళల వివరాలను 'ఫాం-ఎఫ్'లో భర్తీ చేసి డీఎంహెచ్‌వో కార్యాలయానికి పంపించాలి.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో డా.వెంకటేశ్వర్రావు తెలిపారు. ఇప్పటికే నిఘా పెట్టామని, బృందాల వారీగా తనిఖీలు చేస్తున్నామన్నారు.

మదిమదినా గోవింద నామం


అష్టోత్తర పూజల్లో భక్తజనం, (అంతర చిత్రం) స్వామివారు

వాడపల్లి(ఆత్రేయపురం): వాడపల్లిలో తిరుమంగై యాళ్వారు తిరునక్షత్ర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ద్రవిడ వేదపారాయణం, పల్లకి సేవ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు రమణీయంగా జరిగాయి. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు: డీఎంహెచ్‌వో

ధవళేశ్వరం: జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నప్పటికీ తగిన చికిత్స అందుబాటులో ఉన్నందున ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ వ్యాధి సుత్సుగాముషి అనే కీటకం కుడితే సోకుతుందన్నారు. అది కుట్టిన ప్రదేశంలో ఎర్రటి మచ్చ కనిపిస్తుందన్నారు. పొలాలు, తోటలు, గుబురు చెట్లు ఉన్న ప్రదేశాలకు వెళ్లే వారు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేలా దుస్తులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ వైద్యశాలలను సంప్రదించాలన్నారు.

MANAGEMENT SEATS AVAILABLE
LLB 3 years | BA . LLB 5 years | LLM 2 years
Cont : 8332041479, 9491606933

7 నియోజకవర్గాలు.. 750 ఉపకరణాలు

శ్యామలాసెంటర్: విభిన్న ప్రతిభావంతుల పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని నింపి వారి శారీరక అవసరాల ఆధారంగా సహాయం చేసే పాఠశాలలు భవిత కేంద్రాలని డీఐ బి.దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని తాడితోట భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏడు నియోజకవర్గాల్లో సదరం శిబిరాలు నిర్వహించి 750మందికి ఉపకరణాలు అందించారన్నారు. పిల్లల సమక్షంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంఈవో రమారజని, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సింహాద్రి, ప్రసాద్, నాగవల్లి, ఎం.సుజాత, పరస జగనానధరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అతిథుల రాకకు వేళాయే..!

గుడ్లు పెట్టేందుకు తీరానికి రానున్న ఆలివ్‌రిడ్లే తాబేళ్లు

ఆలివ్‌రిడ్లే పిల్లలు

న్యూస్‌టుడే, కాట్రేనికోన: సంతానోత్పత్తికి సముద్రతీరానికి ఆలివ్‌రిడ్లే తాబేళ్ల రాకకు సమయం ఆసన్నమైంది. జీవితకాలంతా సముద్రంలోనే గడిపినప్పటికీ గుడ్లు పెట్టడానికి మాత్రం ఒడ్డుకు వస్తాయి. సుదూర ప్రాంతాల నుంచి వేల మైళ్ల దూరం ప్రయాణించి డిసెంబరు- మే మధ్య గుడ్లు పెట్టడానికి తీరానికి చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో వీటి గుడ్ల సంరక్షణకు అధికారులు ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇసుకలో లోతుగా గోతులు తవ్వుకుని గుడ్లు పెడతాయి. 25-30 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటే మగ తాబేళ్ల, 30-32 డిగ్రీల మధ్య ఆడ తాబేళ్ల పిల్లలు గుడ్ల నుంచి బయటకు వస్తాయి.

ఇవీ ప్రత్యేకతలు
- తాబేళ్ల పరిమాణం: సుమారు 2 అడుగులు
- బరువు: 50 కిలోల వరకు
- పెట్టే గుడ్లు: 50 నుంచి 150 వరకు
- పొదిగే సమయం: 45 నుంచి 60 రోజులు

సముద్ర హితకారిణిలు

సముద్రంలోని వివిధ రకాల వ్యర్థాలను ఇవి ఆహారంగా తీసుకొని సముద్ర జలాలను శుభ్రం చేస్తుంటాయి. జెల్లీఫిష్‌లను ఇవి ఆహారంగా తీసుకోవడంతో చిన్న చేపల సంఖ్య వృద్ధి చెందుతోంది. అడ్డదిడ్డంగా పెరిగే సీగ్రాస్‌ను తినడంతో సీగ్రాస్ బెడ్ ఏర్పడుతుంది. చేపలు దీనిపై గుడ్లు పెట్టేందుకు వీలు ఉంటుంది. సముద్రంలో ఆక్సిజన్ పెంచేందుకు ఉపయోగపడతాయి. అందుకే వీటిని సీ క్లీనర్లు అని పిలుస్తారు.

సంరక్షణ కేంద్రాలు..: కాట్రేనికోన మండలం: గచ్చకాయలపోర, శాక్రమెంటో తీరం, నీలరేవు
ఉప్పలగుప్తం మండలం: ఎస్.యానాం, వాసాలతిప్ప

గచ్చకాయలపోరలో ఇనుప వలల లోపల తాబేళ్ల గుడ్ల సంరక్షణ

దరఖాస్తుల ఆహ్వానం

శ్యామలాసెంటర్: 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలోని 11 మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్నటువంటి 25 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు. 5 నెలలు తాత్కాలిక పద్ధతిపై పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఎస్ఈఓ కె.వాసుదేవరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 5లోగా దరఖాస్తులను డీఈఓ కార్యాలయంలో అందజేయాలని మరిన్ని వివరాలకు మండల విద్యాశాఖాధికారులను సంప్రదించాలన్నారు.

మెరిట్ జాబితా విడుదల

శ్యామలాసెంటర్: ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు జోన్-2 పరిధిలోని స్టాఫ్ నర్సుల ఉద్యోగాల మెరిట్ జాబితాను బుధవారం వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ప్రాంతీయ వైద్యఆరోగ్య సంచాలకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో ఈనెల 6న ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల కార్యాలయానికి హాజరుకావాలని సూచించారు.

SSI MANTRA
50+ రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతం
కేవలం నాలుగు నెలల్లో
మీ నమ్మకానికి మా కృతజ్ఞతలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

(c) eenadu

పింఛను పెంచి ఆదుకోరూ..

చిత్రంలో కన్పిస్తున్న ఇతని పేరు లంక వెంకటేశ్వరరావు. దేవరపల్లి మండలం కొత్తగూడెం వాసి. ఐదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుబడి పోయి మంచానికే పరిమితమయ్యారు. ఆయన సంపాదనపై ఆధారపడిన భార్య, ఇద్దరు బిడ్డల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుతం ఇతనికి దివ్యాంగుల కోటాలో రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నారు. రూ.15 వేలు ఇప్పించాలని నల్లజర్ల పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి కోరేందుకు ఇలా కుటుంబ సమేతంగా వచ్చారు. ప్రభుత్వం తన గోడును పట్టించుకోవాలంటూ వేడుకొన్నారు.

– ఈనాడు, రాజమహేంద్రవరం

రాష్ట్ర పండగగా జగ్గన్నతోట ప్రభల ఉత్సవం

● సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి వెల్లడి

అంబాజీపేట: ఏటా కనుమ పండగ రోజున కోనసీమలో జరిగే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, దీనికి సంబంధించి జీవోతో పాటు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉందని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక శాఖ కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి పేర్కొన్నారు. అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ కమిటీ ప్రతినిధులు ఆమెను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవంపై చర్చించారు. అనంతరం ఆమె ఓ వీడియో సందేశం విడుదల చేశారు. 'కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకాదశరుద్రులు కొలువైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా ప్రకటించాలనే కోరిక త్వరలోనే తీరుతుంది. ఈ ఏడాది ఉత్సవంపై సమగ్ర నివేదిక తయారుచేసి సీఎం చంద్రబాబు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌లకు ఇచ్చానని చెప్పారు. మంతెన సీతారామరాజు, బోడ్డు రమేష్, శివకేశవ యూత్ సభ్యులు ఉన్నారు.

అంతర్వేదిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న సూపరింటెండెంట్

ఆలయ సూపరింటెండెంట్ విజయసారథి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు.

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెనుతురుమల్లి గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. వేదపండితులు శేషవస్త్రం కప్పి వేదాశీర్వచనం, స్వామివారి జ్ఞాపిక అందజేశారు. తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వర్సిటీ అభివృద్ధిపై విశ్వాసం : యార్లగడ్డ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఎన్టీఆర్ కుమార్తె, ఎంపీ పురందేశ్వరి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్‌లు.. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తారనే విశ్వాసం ఉందని తెలుగు సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని దామెర్ల ఆర్ట్ గ్యాలరీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శీలా వీర్రాజు సేకరించిన జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా పుస్తకాలను యార్లగడ్డ చేతుల మీదుగా తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడుకు అందజేశారు. ఈ పుస్తకాలతో తెలుగు విశ్వ విద్యాలయానికి ఒక అపూర్వ నిధి అందుతుందన్నారు. తెలంగాణ నుంచి చేరాల్సిన చర, స్థిరాస్తుల విషయంలో రెండు వర్సిటీల కులపతులు ఓ నిర్ణయానికి రావాలన్నారు. మాదేటి రవిప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీలోని ఆంధ్రాకు చెందిన చిత్రకారుల అపురూప చిత్రాలను ఇక్కడ విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. తెలుగు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు మాట్లాడుతూ శీలా వీర్రాజును గతంలో తాను కలిశానని, ఆయన పుస్తకాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. సి.పి.బ్రౌన్ మందిరం, మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సన్నిధానం నరసింహశర్మ, సౌజన్య దాసాజి, చిత్రకారిణి లక్ష్మి, సన్నిధానం శాస్త్రి, మల్లాది శ్రీరామ్, మేడిశెట్టి తిరుమల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శీలా వీర్రాజు సేకరించిన పుస్తకాలను వీసీ మునిరత్నం నాయుడుకు అందిస్తున్న యార్లగడ్డ

నిత్యం ప్రజల్లో ఉండండి.. అందరితో కలిసి సాగండి

● అప్పుడే మళ్లీ అధికారంలోకి వస్తాం ● పార్టీ కోసం కష్టపడినందుకే మద్దిపాటికి ఎమ్మెల్యే సీటు
● కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

సమావేశంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, కొవ్వూరు పట్టణం : అన్ని సామాజిక వర్గాలకు కలుపుకొని ముందుకు సాగితేనే పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమానికి విచ్చేసిన ఆయన రైతులతో ముఖాముఖి అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశమై దిశా నిర్దేశం చేశారు. గోపాలపురం నియోజకవర్గం తెదేపా కంచుకోటని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెదేపా జెండానే ఎగరాలని సూచించారు. సాధారణ కార్యకర్త బిడ్డ అయిన మద్దిపాటి వెంకటరాజు పార్టీ కోసం కష్టపడ్డాడు కాబట్టే ఎమ్మెల్యే సీటు ఇచ్చామన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామన్నారు. వారంలో రెండు రోజులు.. శని, ఆదివారాలు కార్యకర్తల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు కార్యకర్తల అభీష్టంపై ముప్పిడి వెంకటేశ్వరరావును కొవ్వూరు పంపించాం కాబట్టే రెండు నియోజకవర్గాల్లో విజయం సాధించగలిగామన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి కష్టపడితేనే మళ్లీ అధికారంలోకి వస్తామన్నారు. గోపాలపురం నియోజకవర్గంలో ఎంతో మార్పు వచ్చిందని, అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని, కార్యకర్తలు మంచి హుషారుగా ఉన్నారని అన్నారు. రోజూ ఎమ్మెల్యేల నివేదికలు చూస్తున్నానని, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పనితీరు బాగుందని ఆయన ప్రశంసించారు.

పింఛన్ రూ.15 వేలు పెంపు....

పూర్తి నడవలేని స్థితిలో ఉన్న నిడదవోలు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగురాలికి ఇప్పటి వరకు ఇస్తున్న రూ.6000 పింఛన్‌కు బదులు రూ.15 వేలు ఇవ్వాలని కలెక్టర్ కీర్తి చేకూరిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

హాజరైన పార్టీ శ్రేణులు

బయోచార్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని వినతి

అంబాజీపేట: దేశంలోని వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బనం తక్కువగా ఉన్న తరుణంలో అతిచౌకగా లభించే బయోచార్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ సభ్యుడు ముత్యాల శ్రీరామనాగేంద్రప్రసాద్(జమ్మీలు) కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దినేష్ చతుర్వేదిని దిల్లీలో బుధవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు.

భలే అక్కాతమ్ముళ్లు

● ఒకేసారి ఇద్దరికీ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్

బొమ్మూరు: రాజమహేంద్రవరం శివారు బొమ్మూరుకు చెందిన అక్కా, తమ్ముళ్లు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఈ మేరకు విద్యారంబ్ గురుకుల్ గురూజీ మంజునాథ్ పూజార్ బుధవారం స్థానికంగా వివరాలు వెల్లడించారు. పుల్లా సాయి అమృత (7వ తరగతి), పుల్లా సాయి దీపక్ (6వ తరగతి) సుమారు ఎనిమిది నెలలుగా కళ్లు మూసుకుని రంగులు గుర్తించడం, పుస్తకాలు చదవడం, పేరు చెప్పిన వ్యక్తులను గుర్తించడం, గంతలు కట్టుకుని స్కేటింగ్ చేయడం వంటివి సాధన చేస్తున్నారు. అందులో భాగంగా సాయి కళ్లకు గంతలు కట్టుకుని జెంగా బ్లాక్స్‌తో 8 అడుగుల 10 అంగుళాల టవర్‌ను నిర్మించారు. అమృత కళ్లకు గంతలు కట్టుకుని 378 ఖాళీ టీ కప్పులతో 27 లేయర్స్‌లో పిరమిడ్ నిర్మించింది. వీటిని ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపారు. వాళ్లకు స్థానం కల్పిస్తూ ఆగస్టు 27న గుర్తింపు పత్రం, మెడల్ పంపించారు. మంజునాథ్ పూజార్ యూపీలో గురుకులం నిర్వహిస్తున్నారు. ఆయన దగ్గర వీరిద్దరూ ఆన్‌లైన్‌లో నేర్చుకున్నారు. బుధవారం ఆయన పిల్లలను అభినందించారు.

సాయి, అమృతలతో గురుకుల్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు

సహకార ఉద్యోగుల ఆందోళన బాట

● 6 నుంచి దశలవారీ నిరసన

నిడదవోలు, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సహకార సంఘ ఉద్యోగులు ఈనెల 6 నుంచి ఆందోళన బాట పట్టనున్నారు. ఏళ్లుగా తమ సమస్యల పరిష్కారంలో అధికారులు కావాలనే తాత్సారం చేస్తున్నారని వారు ఆవేదన చెందుతున్నారు.

ఇవీ డిమాండ్లు...

● జీవో నంబరు 36ను అమలు చేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటు చేసి జీతభత్యాలు చెల్లించాలి. ● ప్రతి ఐదేళ్లకు వేతన సవరణ చేయాల్సి ఉండగా, 2019, 2024 వేతన సవరణలు పెండింగ్‌లో ఉన్న కారణంగా వాటిని సవరించి మధ్యంతర భృతి ఇవ్వాలి. ● గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి చట్ట ప్రకారం చెల్లింపులు చేయాలి ● ఉద్యోగులందరికీ 62 ఏళ్ల పదవీ విరమణ అమలు చేయాలి. రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి ఎవరైనా ఉద్యోగి సర్వీసులో ఉండగా మృతి చెందితే రూ.20 లక్షలు టర్మ్ బీమా విధానం కల్పించి కుటుంబానికి భరోసా కల్పించాలి. ● ఉద్యోగుల డ్యూటు పద్దులను రద్దు చేయాలి.

ఆందోళన కార్యక్రమాలు ఇలా...

● ఈనెల 6న నల్ల బ్యాడ్జీలు ధరించి సహకార సంఘాల ఎదుట ధర్నా ● 8న బ్యాంకు బ్రాంచిల వద్ద ధర్నా ● 15న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వద్ద ధర్నా ● 29న చలో విజయవాడ(ధర్నా చౌక్) ● జనవరి 3 నుంచి 26 జిల్లాలు పూర్తయ్యేవరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరాహారదీక్షలు ● జిల్లాల రిలే నిరాహార దీక్షలు పూర్తయిన అనంతరం ఆమరణ నిరాహార దీక్షలు

కోటసత్తెమ్మ తిరునాళ్లకు సర్వం సిద్ధం

● 'న్యూస్‌టుడే'తో ఆలయ సహాయ కమిషనర్ హరిసూర్యప్రకాష్

ముఖాముఖి

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో గురువారం నుంచి 8వ తేదీ వరకు జరిగే కోటసత్తెమ్మ తిరునాళ్లకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు. అమ్మవారి దర్శనం ఏర్పాట్లు, గరగోత్సవ నిర్వహణ, వసతుల కల్పనపై ఆయన బుధవారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఏమన్నారంటే..

● అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లతోపాటు తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశాం. ఆలయ ఆవరణలో సుమారు 80 ప్రత్యేక వసతి గదులు అందుబాటులో ఉన్నాయి. ● అన్ని దేవాలయాల మాదిరిగా భక్తులకు లడ్డూ, పులిహోర ప్రసాదం, నిత్యాన్నదాన పథకంలో భాగంగా నాణ్యతతో ఉచితంగా భోజనం అందిస్తున్నాం. ● ఆలయ ఆవరణలో పారిశుద్ధ్యం మెరుగుపరిచి, ప్రత్యేకంగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేశాం. ● వసతుల పర్యవేక్షణ, అమ్మవారి బంగారు అభరణాల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను కోరాం. ● 8వ తేదీ రాత్రి నిర్వహించే గరగోత్సవానికి 30 వేల మంది భక్తులు రావచ్చని, మిగిలిన రోజుల్లో 20 వేల వరకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నాం. ● ఏటా అమ్మవారిని దర్శించుకునేందుకు సుమారు 70 లక్షల మంది వరకు భక్తులు వస్తారు. రూ. 2.50 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అమ్మవారికి బంగారు, అభరణాలు ఉన్నాయి. వీటిని దసరా, తిరునాళ్ల సమయాల్లో ప్రత్యేకంగా అలంకరిస్తాం. తిరునాళ్ల సందర్భంగా ఈ నెల 5, 6, 7 తేదీల్లో అమ్మవారికి చీర, సారె సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 7న అఖిల భారత తెలుగు సేన ఏపీ మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నుంచి 101 మంది మహిళలతో చీర, సారె, కలశాలు, బోనాలతో అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించనున్నారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచండి: ఎంపీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ బాలయోగి లోక్ సభలో కోరారు. యువత డిజిటల్ సేవలు, అధునాతన తయారీ, కొత్త సాంకేతిక రంగాలలో ప్రస్తుత పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారన్నారు. జిల్లాలో తగిన శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో చాలామంది సుదూర ప్రాంతాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు.

గాయపడిన పాముకు ప్రథమ చికిత్స

పామును పట్టుకుని చికిత్స చేస్తున్న విక్రమ్‌జైన్

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: పామును చూస్తే కాదు.. పేరు వింటేనే హడలిపోతాం. అక్కడి నుంచి పారిపోతాం. లేదా దానిని చంపేందుకు ప్రయత్నిస్తాం. . అలాంటిది ఓ వ్యక్తి దానికి ఉన్న గాయాన్ని చూసి జాలిపడ్డారు. చాకచక్యంగా పట్టుకుని, ప్రథమ చికిత్స చేసి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలోని వేంకటేశ్వర జనరల్ మార్కెట్‌లోని మూడో లైన్‌లో దుకాణ సముదాయాల వద్ద పది అడుగుల పొడవున్న పాము(జెర్రిగొడ్డు)ను బుధవారం ఉదయం స్థానికులు గమనించారు. ఇక్కడ ఒక దుకాణం మెట్ల మార్గంలో ఇనుప మెస్‌కు చుట్టుకుని ఉండటంతో అందరూ కంగారు పడ్డారు. పశువులు, పక్షులు వంటివాటిని సంరక్షించే జైన్‌సేవా సమితి అధ్యక్షుడు విక్రమ్‌జైన్ అక్కడికి వచ్చారు. దానిని చాకచక్యంగా పట్టుకున్నారు. దాని తలభాగానికి సమీపంలో చిన్న గాయమై ఉండటాన్ని గమనించి స్థానికుల సహాయంతో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం రాజమహేంద్రవరం శివారు శ్రీరామపురంలోని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

నన్నయకు 5 స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్

రాజానగరం: నన్నయ విశ్వవిద్యాలయానికి త్వరలో 5 స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ లభించనున్నదని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. బుధవారం సక్సెస్‌మీట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నతంగా, నాణ్యతగా పనిచేయాలన్నారు. విశ్వవిద్యాలయ అధికారుల నుంచి దిగువస్థాయి సిబ్బంది వరకు అందరి కృషి ఫలితంగా విజయాలు సొంతమయ్యాయన్నారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ఐక్యూఏసీ డైరెక్టర్ వి.పెర్సిస్, ఫ్యాకల్టీ అసోసియేట్ ఎస్.మురళీమోహన్, ప్రిన్సిపల్స్ జ్యోతిర్మయి, విజయనిర్మల, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్ఓ సర్టిఫికెట్లతో విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది

హత్య కేసులో నిందితుడికి రిమాండు

కోరుకొండ: దోసకాయలపల్లిలో ఆదివారం జరిగిన యువకుడి దారుణ హత్య కేసులోని నిందితుడికి రిమాండు విధించారు. పిల్లి ఆనంద్‌ను గాడి రాజ్‌కమల్ కత్తితో నరికి చంపిన సంఘటన తెలిసిందే. సీఐ వై.సత్యకిషోర్, ఎస్ఐ కేవీ నాగార్జున సంబంధిత వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. హత్యకు ఉపయోగించిన కత్తి, ద్విచక్ర వాహనం, దుస్తులు స్వాధీనం చేసుకుని నిందితుడు రాజ్‌కమల్‌తో సహా కోర్టుకు హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. మృతుడు అతని భార్య విషయంలో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, తనపై చేతబడి చేయిస్తున్నాడని, హత్య చేశానని నిందితుడు ఒప్పుకున్నాడు. హత్య వెనుక మృతుని భార్య త్రివేణి ప్రమేయం కూడా ఉందని అతడి తల్లి, కుటుంబ సభ్యులు అనుమానిస్తున్న నేపథ్యంలో ఆ దిశగానూ దర్యాప్తు చేస్తున్నామని, రుజువైతే ఆమెపై చట్టపరంగా చర్యలు తీసుకుంటా

హత్యకేసు నిందితుడితో సీఐ, ఎస్ఐ, పోలీసులు

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచ్
డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు -522007. ఫోన్: 0863-2272003, Mail:lakshm@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన (స్థిరాస్తిపై))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, [illegible]

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మొదటి జన్మదిన శుభాకాంక్షలు
చి॥ గెడ్డం శ్రేయాన్

మా ముద్దుల బాబు చి॥ గెడ్డం శ్రేయాన్‌కి మొదటి జన్మదిన శుభాకాంక్షలు. నీవు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, దేవుని ఆశీర్వాదంతో వర్ధిల్లాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ...

తాతయ్య గెడ్డం శంకరరావు Rtd. A.S.W.O.
నానమ్మ: సువర్ణ
నాన్న డా॥ గెడ్డం శేఖర్‌బాబు IFS
అమ్మ: డా॥ హర్షిత M.S (Ophthalmology)
అన్నయ్య: గెడ్డం ఇషాన్
పెదనాన్న: గెడ్డం సురేష్‌బాబు B.Tech., P.G.D.M. మేనేజర్ : పవర్‌గ్రిడ్ కార్పొరేషన్
పెద్దమ్మ: శిరీష B.Tech.,
గెడ్డం సుశాంత్‌బాబు (మిట్టు)
గెడ్డం శ్రితిక సాక్షి (జెస్సి),
మేనత్త: డా॥ గెడ్డం స్వరూప M.S. (OBGY)
మామయ్య : డా॥ బండెల మనోరంజన్ M.S. (Ortho)
బండెల సాత్విక్ (ఖుషి)
తాతయ్య: యలమంచి బాబూరావు
అమ్మమ్మ: జాయిస్ నిర్మల
మేనమామ: యలమంచి హర్షవర్ధన్
బంధుమిత్రుల అభినందనలతో..

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును.స్పాట్ క్యాష్. ✆ 98491 38626.

TO LET

COMMERCIAL

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్‌కి అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

JOBS

Wanted Junior Engineers with 3 to 4 years Experience (2 Nos.) to work at Rajahmundry. Send your Resume Mail id: gsrccho@gmail.com

Paytmలో చేయుటకు స్టాఫ్ కావలెను. జీతం, ఇన్సెంటివ్‌తో కలిపి 30,000/- సంపాదించొచ్చు. రాజమండ్రి, మండపేట, రావులపాలెం పట్టణాలకు కావలెను. ✆ 98660 11262.

రాజమండ్రి, J.N.రోడ్, ఐరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడీమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

రాజమండ్రి, హుకుంపేట నందు "యాక్షన్" స్వచ్ఛంద సేవాసంస్థకు కంప్యూటర్ ఆపరేటర్/ అకౌంటెంట్ మరియు డ్రైవర్ కావలెను. అర్హత: కంప్యూటర్ నందు 3 సం॥లు, డిగ్రీ, డ్రైవర్‌కు 5 సం॥లు అనుభవం, క్రమశిక్షణ ఉండాలి. అర్హతగలవారు actionap@gmail.comకు దరఖాస్తు చేసుకోవచ్చును.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

జీతం: రూ.15,000/- నుండి రూ.25,000/-, సర్వీస్ అడ్వైజర్ & ఇన్‌ఛార్జ్ కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. జీతం: రూ.12,000/- నుండి రూ.15,000/- వరకు. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- – డైలీ రూ.100/-, (వివాహమైన స్థానిక అభ్యర్థులు మాత్రమే). శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

★ **టెలికాలర్స్ (Female)** ★ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 12,000 to 25,000/-. రాజమండ్రి, Contact: 85006 44978, 73964 39645.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

శ్రీసాయి గోల్డ్, తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

(c) eenadu

రాజమహేంద్రవరం

రూ.10 లక్షలతో పనులకు శ్రీకారం

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రణాళికా ప్రకారం అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం సాయంత్రం 40వ డివిజన్‌లో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు, కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్యదిబ్బ ప్రాంతంలో రోడ్డు, కాలువల నిర్మాణం లేకపోవడంతో అనేక సంవత్సరాలుగా నివాసిత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో అవసరాలను గుర్తించి, అందుకు అనుగుణంగా పనులు చేపడుతున్నామన్నారు. గత పాలకులు ప్రచారం కోసం పని చేశారన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిటీ మున్సిపల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: దీరూ భాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు శ్యామ్యూల్ ప్రవీణ్, రష్మిక జిల్లాలో తృతీయస్థానంలో నిలిచారు. ఈ మేరకు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్.గౌరిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలక్ష్మి

7న కోటసత్తెమ్మ తల్లికి బోనాల సమర్పణ

ఏవీఏ రోడ్డు: నిడదవోలులో కొలువైన శ్రీకోటసత్తెమ్మ తల్లికి ఈనెల 7న బోనాలు సమర్పించనున్నట్లు న్యాయవాది జి.ఆదిలక్ష్మి తెలిపారు. రెండేళ్లుగా మార్గశిర మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మార్గశిర పౌర్ణమి నుంచి చవితి వరకు అత్యంత వైభవంగా శ్రీకోటసత్తెమ్మ తల్లికి తిరునాళ్ల మహోత్సవం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరం శ్రీనగర్‌లోని తమ నివాసం నుంచి దాదాపు 800 మంది మహిళలతో బోనాల సమర్పణకు వెళ్తామన్నారు. పసుపు, ఎరుపు రంగు చీరలు ధరించి పెద్దఎత్తున తరలివెళ్లనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాజపా నాయకులు మద్దిపాటి రజని, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్: టమాటా-28, వంకాయలు నలుపు-26/గులాబీ-34/తెలుపు-30/ దొమ్మేరు-38, బెండ-54, కాకర-34, బీర పందిరి-48, దొండ-24, క్యారెట్-52, బీట్‌రూట్-44, గోరు చిక్కుళ్లు-36, దోస-24, ఆనబకాయ-20/22,చిక్కుళ్లు-70.

దివ్యాంగులకు వైద్య శిబిరం

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ధవళేశ్వరంలోని పలుకు స్కూలు ఫర్ డెఫ్‌లో సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి పర్యవేక్షణలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కంటి, దంత, రక్త, ఫిజికల్ పరీక్షలు నిర్వహించారు. కోటిపల్లి బస్టాండ్ వద్ద గల జియోన్ అంధుల పాఠశాలకు అంధుల స్టిక్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల పట్ల వివక్షత చూపకూడదన్నారు.

సరకుల తేడాపై సాంకేతిక అస్త్రం

ప్రత్యేక యాప్‌తో చౌకదుకాణాల్లో తనిఖీలు

ఇటీవల నగరంలోని 39వ నంబరు చౌక దుకాణంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆన్‌లైన్ రికార్డుల్లో చూపుతున్న దాని కంటే అక్కడి పీడీఎస్ బియ్యం నిల్వ 360 కిలోలు అదనంగా ఉండటంతో సంబంధిత డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు.

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: ఆన్‌లైన్ రికార్డుల్లో చూపుతున్న దానికి, చౌకదుకాణాల్లో ఉన్న సరకు నిల్వలకు వ్యత్యాసం ఉంటే సంబంధిత డీలర్‌పై చర్యలు తప్పవు. కొన్ని చౌకదుకాణాల్లో విక్రయించిన సరకులకు అక్కడి వాస్తవ నిల్వలకు మధ్య తేడాలు ఉంటుండటం.. కొందరు డీలర్లు లబ్ధిదారులకు బియ్యంకు బదులు నగదు ఇచ్చి ఆ తర్వాత పీడీఎస్ బియ్యాన్ని అధిక ధరకు నల్లబజార్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు రావడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రేషన్ దుకాణాల్లో సరకుల తనిఖీకి ప్రత్యేక ఈ-పౌరసరఫరాల యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిద్వారా మండల సప్లయి అధికారులు తమ పరిధిలోని చౌక దుకాణాలను తనిఖీ చేస్తున్నారు.

నగరంలోని రేషన్ దుకాణంలో సరకు వివరాలు పరిశీలిస్తున్న సివిల్ సప్లయి అధికారిణి నాగలక్ష్మి

తేడాలు గుర్తించేదిలా..

- చౌకదుకాణ తనిఖీకి వెళ్లే మండల సప్లయి అధికారి అధికారి ఈ-పౌరసరఫరాల యాప్‌లో తన సీఎఫ్‌ఎంఎస్ ఐడీతో లాగిన్ అవుతారు.
- సదరు దుకాణం నంబరు నమోదు చేస్తారు.
- ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి రేషన్ దుకాణానికి ఎంత సరఫరా అయ్యింది? ఎంత పంపిణీ చేశారు? ఎంత నిల్వలు ఉండాలి వివరాలు యాప్ ద్వారా తెలుసుకుంటున్నారు.
- డీలరు ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలించి, యాప్ వివరాలకు సరిపోల్చుతున్నారు.
- వ్యత్యాసాలు ఉంటే డీలరుపై చర్యలు తీసుకుంటారు.
- ఎక్కడైనా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా బయటకు తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.

స్కాన్ చేసి అభిప్రాయం..

రేషన్ దుకాణాల వద్ద డీలర్ వివరాలతో ఉండే ఫ్లెక్సీలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని లబ్ధిదారులు తమ ఫోన్‌లో స్కాన్ చేసి సరకుల నాణ్యత ఎలా ఉంది, డీలరు సక్రమంగా సరకులు అందిస్తున్నాడా లేదా అనేది తెలియజేయవచ్చని సీఎస్‌డీటీ నాగలక్ష్మి చెబుతున్నారు.

నగరంలో ఇలా.. ☛ మొత్తం రైస్‌కార్డులు - 83,473 ☛ చౌకధరల దుకాణాలు- 105 ☛ బియ్యం సరఫరా(టన్నుల్లో)- 1200 ☛ పంచదార సరఫరా(టన్నుల్లో)- 40

అవార్డు ప్రదర్శిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి, అధికారులు

అవార్డు.. సీఎం అభినందన

టి.నగర్: కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జల్‌సంచయ్-జన్ భాగీదారీ జాతీయ స్థాయి అవార్డును రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం నల్లజర్ల పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు అవార్డును ప్రదర్శించారు. అధికారులు, సిబ్బందిని అభినందించారు. అవార్డు కింద రూ.2 కోట్లు అందుకొన్నట్లు కమిషనర్ రాహుల్ మీనా వివరించారు. అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు దార్శనికత, పర్యవేక్షణ, అధికారుల నిబద్ధత ఫలితమే ఈ విజయమన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు రుణాల మంజూరు

వి.ఎల్.పురం: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల స్వయం సహాయక సంఘాలు, టౌన్ వికలాంగుల సమాఖ్యల్లోని అర్హులైన దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు చేశారు. నగరంలోని దివ్యాంగుల స్వయం సహాయక సంఘానికి ఇండియన్ బ్యాంకు ద్వారా రూ.20 లక్షలు, మరో ఇద్దరు సభ్యులకు పీఎం స్వానిధి పథకంలో యూనియన్ బ్యాంకు ద్వారా రూ.65 వేలు చొప్పున రుణాలు అందజేసినట్లు మెప్మా పీడీ టి.కనకరాజు తెలిపారు. నిడదవోలు పట్టణంలోని రెండు దివ్యాంగుల సంఘాలకు రూ.6.50 లక్షల రుణాన్ని యూనియన్ బ్యాంకు ద్వారా అందించామన్నారు. జిల్లాలోని ప్రతి పట్టణంలో దివ్యాంగులు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటై ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. దివ్యాంగులు సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని ప్రయోజనాలు అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం సీనియర్ సంఘంలోని అయిదుగురు విభిన్న ప్రతిభావంతులను శాలువాలతో సత్కరించారు. నగరంలోని మెప్మా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం రామలక్ష్మి, బ్యాంకు సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మంజూరు పత్రం అందజేస్తున్న మెప్మా పీడీ, బ్యాంకు సిబ్బంది

గెలుపొందిన వారితో అక్షర శ్రీవిద్యానికేతన్ యాజమాన్యం

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ఆత్మవిశ్వాసం.. విజేతల లక్షణం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తిలక్‌రోడ్డులోని అక్షర శ్రీవిద్యానికేతన్ స్కూల్లో ఉపన్యాస పోటీలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ టి.నాగరత్నం మాట్లాడుతూ ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుందన్నారు. నిరంతర విషయ పరిజ్ఞానంతోనే ఉపన్యాస పోటీల్లో విజయం సాధించవచ్చన్నారు. ఈ పోటీల్లో ఎం.జాహ్నవి (9వ తరగతి), కె.జీవన్ హృతిక్ (8వ తరగతి), ఎ.ఆదిత్య (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను డైరెక్టర్ టి.నాగరత్నం, ప్రిన్సిపల్ ఎస్.లావణ్య అందించారు. ఈ పోటీలకు టి.భారతి, ఎం.రజని న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉత్తమ భవిష్యత్తు సాధించాలి

దేవీచౌక్, న్యూస్‌టుడే: దివ్యాంగుల కోసం ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. బుధవారం కళాశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానసికంగా బలంగా ఉంటూ ఉత్తమ భవిష్యత్తును సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలలోని దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర అంధ ఎంప్లాయీస్ అసోసియేషన్ మహిళా కార్యదర్శి సీతాబాయ్, ఐడీబీఐ తణుకు శాఖ మేనేజర్ కె.నాగేంద్ర, సహాయ మేనేజర్ కోలా శివశేఖర్, కళాశాల దివ్యాంగ కమిటీ కన్వీనర్ శ్రీరామ్మూర్తి, రాణి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రామచంద్రమూర్తి

యువతకు వ్యవసాయంపై అవగాహన

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా వాలంటీర్లు పిడింగొయ్యి గ్రామంలో బుధవారం సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్కడి ఉన్నత పాఠశాలలో దివ్యాంగులు సమస్యలు అధిగమించి పురోగతి సాధించడంపై కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డీవీఎస్ఎన్ మూర్తి ఉపన్యాసం ఇచ్చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి హెచ్.శ్రీరామ్‌పవన్, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.నానాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

19న ఏపీఎన్జీవో సంఘ కోరుకొండ యూనిట్ ఎన్నికలు

వి.ఎల్.పురం: ఏపీఎన్జీవో జిల్లా సంఘ కోరుకొండ తాలూకా యూనిట్ ఎన్నికల ప్రక్రియను అడహాక్ కమిటీ జిల్లా ఛైర్మన్ మీసాల మాధవరావు ప్రకటించారు. ఎన్నికల అధికారిగా రాజమహేంద్రవరం యూనిట్ ఉపాధ్యక్షుడు ఆర్.రాజేష్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా సంయుక్త కార్యదర్శి పి.ఆనందరావు, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా జిల్లా అడహాక్ కమిటీ సభ్యుడు ఎస్.వెంకటరమణను నియమించినట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల ఎన్జీవో సంఘ సభ్యులు ఓటర్లుగా నమోదయ్యేందుకు ఈనెల 5వ తేదీ సాయంత్రం 4.30 గంటల వరకు గడువుందని తెలిపారు. 12 ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. 19వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మూడు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పూర్తి వివరాలు కోరుకొండ ఉపఖజానా కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు.

నిలిచిన మురుగు

కొంతమూరు కల్యాణ్‌నగర్ ప్రాంతంలోని వీధి మలుపుల్లో మురుగు నిలిచిపోయింది. ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఉండటంతో ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు పెద్దఎత్తున ఒకచోటే ఆగిపోతోంది. పాదచారులు, వాహనదారులకు అవస్థలు తప్పట్లేదు. రోజుల తరబడి నిలిచిపోతోందని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమస్య పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

విరిగిన ఇనుప గ్రిల్

కొంతమూరు వల్లభ గణపతి ఆలయం ఆర్చ్ వద్ద రహదారి మధ్యలోని మ్యాన్‌హోల్ గ్రిల్ పూర్తిగా దెబ్బతింది. పాదచారులు, వాహనచోదకులు తప్పించుకుని వెళ్లాల్సి వస్తోంది. ఆదమరుపుగా ఉంటే ప్రమాదాలకు అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

దెబ్బతిన్న కాలిబాట

నగరంలోని కందుకూరి వీరేశలింగం పంతులు వంతెన (జాంపేట వంతెన)పై రోడ్డు గుంతలు పడింది. కాలిబాట స్లాబుకు రంధ్రాలు పడ్డాయి. ప్రధాన మాంసాహార మార్కెట్, సినిమా థియేటర్లు ఈ మార్గంలోనే ఉండటంతో రోజూ కొన్ని వందలమంది రాకపోకలు సాగిస్తారు. ద్విచక్రవాహనదారులు, కార్లు ఎక్కువగా ప్రయాణిస్తాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ఆదమరిస్తే ఆపదే..

నగరంలోని గోదావరి రైల్వేస్టేషన్ ఎదురుగా రోడ్డులో ఫీజ్‌బాక్స్‌కు మూతలేకుండా ప్రమాదకరంగా ఉంది. రైల్వేస్టేషన్, ఆనం కళాకేంద్రాలకు వెళ్లేవారు ఈ మార్గంలోనే వెళ్తారు. చేతికి అందే ఎత్తులో ఉండటంతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉంటుంది. ఫీజు బాక్స్‌కు మూత ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోటగుమ్మం

రాకపోకలకు ఇబ్బందులు

జాంపేట వంతెనపై రోడ్డు దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వంతెనపై గుంతలు ఏర్పడటంతో జాంపేట నుంచి శ్యామలా సెంటర్, కోటగుమ్మం వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, దేవీచౌక్

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వారం రోజులుగా రత్నంపేటలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల కార్యదర్శి టి.కె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఇంటింటా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. రత్నంపేట వీధుల్లో వాలంటీర్లు మొక్కలు నాటారు. దంటు వీరవెంకట్రావు, లక్ష్మీప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

తేది: 05-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39U9792	TATA ULTRA 1518 FBT	2019
AP39TT5349	MARUTI DZIRE TOUR PETROL-P	2020
AP21TY8774	AL 3118 IL FBT	2015
AP39UK9017	AL 3525 BS6 FBT-T	2022
AP35AD1166	SWIFT DZIRE VDI DIESEL 5 SEATER	2014
AP39SJ4247	NISSAN-MAGNITE XV ACENTA MT BS6	2022

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, రాజమండ్రి, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 54-9-8, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి,

0883-2465088, 98499 81384

భవనంపై నుంచి పడి మహిళ దుర్మరణం

కంబాలచెరువు, న్యూస్‌టుడే: భవనంపై దుస్తులు ఆరవేస్తూ ప్రమాదవశాత్తూ కింద పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలో కొత్తపేటకు చెందిన లీలావతి (42) మధ్యాహ్నం రెండవ అంతస్తులో బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తూ కింద పడిపోయారు. స్థానికులు హుటాహుటిన 108 అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమెకు భర్త, కుమార్తె ఉన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ క్యాబిన్‌పై నుంచి పడి డ్రైవర్

కంబాలచెరువు, న్యూస్‌టుడే: లారీ క్యాబిన్‌పై నుంచి పడిపోయి డ్రైవర్ మృతిచెందిన ఘటన రాజమహేంద్రవరంలోని పేపర్ మిల్లు వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగింది. నందిగామకు చెందిన టి.భాస్కరరావు(52) లారీపై ముడిసరకు తీసుకుని పేపర్ మిల్లుకు వచ్చారు. లోడుకు సంబంధించి క్యాబిన్‌పై నుంచి తాడు విప్పుతుండగా ప్రమాదవశాత్తూ పడిపోయాడు. మిల్లు అంబులెన్స్‌లో జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

నగరంలో పుష్కరఘాట్ వద్ద గోదావరి నదిలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. గోదావరిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఒంటిపై నీలం రంగు చీర ఉందని, ఆమె వయసు 65 సంవత్సరాలు దాటి ఉంటుందన్నారు. ఆచూకీ తెలిసిన వాళ్లు మూడో పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు.

అధ్యక్షా అన్నారు.. ఆకట్టుకున్నారు..

రాజమహేంద్రవరం సాంస్కృతికం: విద్యార్థులకు పార్లమెంట్ వ్యవస్థ, రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం నిర్వహణలో బుధవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. రాజ్యసభ, లోక్‌సభ రెండు బృందాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి, స్పీకర్, కేంద్రమంత్రులు, ప్రతిపక్ష నేతలు, ఎంపీలుగా విద్యార్థులు చక్కటి వాదోపవాదాలతో ఆకట్టుకున్నారు. ప్రశ్నోత్తరాల సమయం గంటన్నరపాటు సాగింది. దీనిలో ప్రతిపక్ష పార్టీ, దేశ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ సంబంధాలు తదితర అంశాలను చర్చించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎ.నూకరాజు, జి.హరికృష్ణ, పి.వి.బి.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు

అగ్ని ప్రమాద బాధితులకు రగ్గుల పంపిణీ

దేవీచౌక్: స్థానిక క్వారీ ప్రాంతంలోని సుబ్బారావునగర్‌లో అగ్ని ప్రమాద బాధితులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి బుధవారం రగ్గులు పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదంలో రెండు పోర్షన్ల ఇల్లు కాలిపోయింది. బాధితులు తమకు దుప్పట్లు కావాలని కోరడంతో విశ్వేశ్వరరెడ్డి రెండు కుటుంబాలకు ఆరు రగ్గులు అందజేశారు. బర్రే సుబ్రహ్మణ్యం, దొంతుపల్లి రామ్‌కుమార్, దయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి దాతల చేయూత

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: గౌతమఘాట్ వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవల్లో భాగంగా దివాన్‌చెరువు పాఠశాలకు అవసరమైన రూ.80వేల విలువైన వస్తువులను అందజేశారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావుకు మూడు బీరువాలు, 10కుర్చీలు, 5బల్లలు, 5 ఐరన్ ర్యాకులు అందించారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు యియ్యపు మురళీధర్, మద్దుల మురళీకృష్ణ, యలమర్తి వెంకటేశ్వరరావు, బాలనాగు బలేష్ గుప్తా, లక్కోజు వీరభద్రరావు, సత్యవరపు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

కుర్చీలు, బల్లలు తదితర సామగ్రి అందిస్తున్న దాతలు

బహిరంగ వేలంపాట ప్రకటన

తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం మండలం, రాజమహేంద్రవరం నగరం నందు వేంచేసియున్న శ్రీ సారంగధరేశ్వర స్వామివారి దేవస్థానం తాలూకు 5.3 x 8 చ. అడుగులు గల షాపు నెం.1 టి ని నెలసరి అద్దె చెల్లింపుపై అద్దెకు ఇచ్చుటకుగాను 3 సం॥ లు కాలపరిమితికి అనగా ది.1-1-2026 నుండి ది.31-12-2028 వరకు మాత్రం శ్రీ తనిఖీదారు, దేం॥శాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున ది.17-12-2025 బుధవారం మధ్యాహ్నం గం॥ 2-30 ని॥లకు ఆలయ నిర్వహణాధికారి వారిచే బహిరంగ వేలంపాట నిర్వహించబడును. ఆసక్తి గలవారు పాల్గొనుటకు వీలుగా ఈ ప్రకటన జారీచేయడమైనది.

ది.3-12-2025, రాజమహేంద్రవరం. **నిర్వహణాధికారి**

షరా: మిగిలిన పాట తాలూకు వివరములు ఆయా రెవెన్యూ కార్యాలయముల నోటీసు బోర్డు నందు ప్రకటన కొరకు ఉంచిన కరపత్రముల ద్వారా తెలుసుకొనవలెను.

భవన నిర్మాణ కార్మికుడి మృతి

కంబాలచెరువు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం పేపర్ మిల్లులో వివిధ భవన నిర్మాణ పనుల నిమిత్తం గుత్తేదారు సంస్థ ద్వారా వచ్చిన వ్యక్తి గుండెపోటుతో బుధవారం అర్ధరాత్రి మృతిచెందారు. రాత్రి పనులు ముగించుకుని పేపర్ మిల్లు సమీపంలో వారి షెడ్ల వద్దకు రాగా గుండెపోటుతో విలవిల్లాడాడు. తోటి సిబ్బంది అతణ్ని జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సమాచారం.

నూతన కార్యవర్గం ఎన్నిక

టి.నగర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం రియల్ ఎస్టేటు కన్సల్టెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వన సమారాధన బుధవారం చెరుకూరి తోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మొత్తం 1,500 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఇమ్మంది కన్నారావు, కార్యదర్శిగా కె.శివరాం ప్రసాద్, కోశాధికారిగా వీవీవీఎస్ శ్రీనివాస్‌ను ఎన్నుకొన్నారు. రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ రంగంలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలుదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మీసాల సత్తిరాజు, పిల్లి శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, ఎస్‌వీఎస్ బాలు తదితరులు పాల్గొన్నారు.



పీటీఎంకు పద పద..

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం)కు పాఠశాలలు ముస్తాబవుతున్నాయి. నగరంలోని 54 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 21 ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 5న జరిగే సమావేశానికి పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారు. సమావేశాలకు తల్లిదండ్రులను ఆహ్వానించేందుకు విద్యార్థులు స్వయంగా ఆహ్వాన పత్రికలు తయారు చేస్తున్నారు. రంగురంగుల పేపర్లను ఆహ్వాన పత్రికలుగా మలిచి వాటిపై బొమ్మలు, పేర్లు రాసి తల్లిదండ్రులకు, ముఖ్య అతిథులకు స్వయంగా వెళ్లి ఆహ్వానిస్తున్నారు. శుక్రవారం జరిగే మూడో సమావేశాన్ని నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వినూత్నరీతిలో శ్రమిస్తున్నారు.

విద్యార్థిని తల్లికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత పల్మనాలజీ వైద్య నిపుణులచే ఇప్పుడు రాజమండ్రిలో

Apollo HOSPITALS

పల్మనాలజీ క్లినిక్



డా గోగినేని రత్నాకర రావు

MD - General Medicine (AIIMS-New Delhi), DM - Pulmonary & Critical Care Medicine (PGIMER-Chandigarh)

సీనియర్ కన్సల్టెంట్ - పల్మనాలజిస్ట్

ప్రతి ఆదివారము (డిసెంబర్ 2025) | 11 am - 5 pm

గౌతమ్ యూరాలజీ & కిడ్నీ సెంటర్, టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు, రాజమండ్రి.

- ఆయాసం
- దగ్గు
- కఫం పడుట (కఫం నందు రక్తం)
- పిల్లి కూతలు
- శ్వాసతీసుకొనుటలో శబ్దం రావుట
- ఉబ్బసం • COPD
- ఎంఫిసెమా
- ఊపిరితిత్తులలో నీరు చేరుట
- ఊపిరితిత్తుల క్యాన్సర్
- ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్
- క్షయ వ్యాధి
- బ్రోంకియెక్టాసిస్
- ఐ ఎల్ డి
- శ్వాసకోశ వ్యాధులు
- నిద్రలో గురక
- నిద్ర సంబంధిత వ్యాధులు
- ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కోపీ
- రిజిడ్ బ్రాంకోస్కోపీ • థొరాకోస్కోపీ
- లీనియార్ & రేడియల్ EBUS
- శ్వాస మార్గములో ఏవైనా పదార్థములు తీసివేయుట

అపాయింట్మెంట్ కొరకు: 7416443331 / 8074936811

రాజమహేంద్రవరం గ్రామీణం
• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

7న కనకదుర్గమ్మ తీర్థ మహోత్సవం

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

రాజానగరం: చక్రద్వారబంధం-సూర్యారావుపేట గ్రామాల మధ్య వెలసిన కనకదుర్గమ్మ వారి 45వ తీర్థ మహోత్సవం ఈ నెల 7న నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ తెలిపింది. బుధవారం గోడ పత్రికను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవిష్కరించారు.

సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యేలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతన్నా మీకోసం.. కార్యక్రమంలో భాగంగా నల్లజర్లలో బుధవారం పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు.

చంద్రబాబుతో ఎమ్మెల్యేలు నల్లమిల్లి, గోరంట్ల

22న నన్నయలో జాతీయ సదస్సు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22న 'భారతీయ జ్ఞానవ్యవస్థలను తిరిగి పొందడం - ముందుకు సాగే మార్గం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికను బుధవారం ఆమె ఆవిష్కరించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విద్యాభారతి ఉచ్చా శిక్షా సంస్థాన్(వీబీయూఎస్ఎస్), నోయిడా సహకారంతో రిక్లైమింగ్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్- ది వే ఫార్వర్డ్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారని వివరించారు. నన్నయ, అనుబంధ కళాశాలల్లో యూజీ, పీజీ స్థాయిలో పాఠ్యాంశాలను సవరించడం ద్వారా ప్రాథమిక జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, అనుగుణంగా కోర్సులను ప్రవేశపెట్టడం లక్ష్యమన్నారు. నన్నయతోపాటు ఇతర విశ్వవిద్యాలయాల బీఓఎస్ ఛైర్‌పర్సన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయ సదస్సు కన్వీనర్లుగా కె.ఎస్.రమేష్, డి.జ్యోతిర్మయి, ఎన్.సజనారాజ్ వ్యవహరిస్తారన్నారు. కీలక ఉపన్యాసకులుగా భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వశాఖ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ విభాగం జాతీయ సమన్వయకర్త గంటి ఎస్ మూర్తి, వీబీయూఎస్ఎస్ ఉపాధ్యక్షుడు పి.మురళీమోహన్ ఉపన్యసిస్తారన్నారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

అర్హులకు గృహయోగం

రాజమహేంద్రవరం డివిజన్‌లో చురుగ్గా సర్వే

బిక్కవోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరవాత పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోంది. సొంత స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేనివారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గృహాల మంజూరుకు కసరత్తు జరుగుతోంది. అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని గతంలోనే సూచించారు. గత నెల 5వ తేదీతో గడువు ముగిసినా నవంబరు 30 వరకు పొడిగించారు. పలువురు తమకు స్థలాలు ఉన్నాయని, గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వారి దరఖాస్తులు పరిశీలించి సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సర్వేలో కొత్తవారు ఎవరైనా అర్హులుంటే వారిని కూడా చేర్పించి లబ్ధిదారులు ఎందరున్నారో తెలియజేయాలని ఆదేశించింది. దీంతో రాజమహేంద్రవరం డివిజన్‌లో 414 మంది సిబ్బందిని నియమించి సర్వే చేయించారు. ముందుగా నిర్ణయించిన గడువు ప్రకారం సర్వే గత నెల 30వ తేదీతో ముగిసినా.. డిసెంబరు రెండో తేదీ వరకు అధికారులు కొనసాగించారు. ఈనెల రెండో తేదీతో దరఖాస్తుల స్వీకరణ, సర్వే రెండూ పూర్తయ్యాయి. దరఖాస్తుదారుల వివరాలను అధికారులు పీఎం ఆవాస్ యోజన యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.


సర్వే చేస్తున్న సిబ్బంది

మండలం	లక్ష్యం	నమోదు
అనపర్తి	291	377
బిక్కవోలు	695	963
రంగంపేట	597	1460
కోరుకొండ	1408	1449
రాజానగరం	1799	1830
సీతానగరం	762	1007
గోకవరం	798	1119
కడియం	819	1023
రా.గ్రామీణం	590	892

వీరందరికి త్వరలోనే గృహయోగం కలగనుంది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ.1.59 లక్షలు కేటాయిస్తోంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మరికొంత జతచేసి కనీసం రూ.1.8 లక్షలకు తగ్గకుండా ఇస్తుందని లబ్ధిదారులు ఆశిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు చాలక మధ్యలో వదిలేసిన గృహాలకే రూ.50,000 నుంచి రూ.లక్ష వరకు అదనంగా మంజూరు చేసి ఆయా గృహాలను పూర్తిచేయిస్తోంది. ఈ పరిస్థితిలో కొత్త గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత సాయం చేస్తుందని లబ్ధిదారులు భావిస్తున్నారు.

దరఖాస్తుల స్వీకరణ పూర్తి..

డిసెంబరు రెండో తేదీతో దరఖాస్తుల స్వీకరణ పూర్తయింది. కొత్తగా తేదీ పొడిగింపునకు ఉత్తర్వులు రాలేదు. కొందరు ఇంకా గడువు ఉందని చెబుతున్నా అది వాస్తవం కాదు. సర్వేలో కొత్తవారు వస్తే వారి దరఖాస్తులు కూడా తీసుకున్నాం. లక్ష్యాన్ని మించి సర్వే పూర్తిచేశాం.

\- వి.వనమయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, బిక్కవోలు

పంచాయతీ ఎన్నికలకు నజరానాలు

సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్

రంగంపేట, న్యూస్‌టుడే: పంచాయతీ ఎన్నికల నగారా మోగక ముందే గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవకుండానే పలువురు ఆశావాహులు గ్రామాలపై వరాల జల్లు కురిపిస్తున్నారు. వడిశలేరుకి చెందిన ఓ నాయకుడు తనను సర్పంచిగా గెలిపిస్తే రూ.కోటి గ్రామాభివృద్ధికి ఇస్తానని చెప్పగా, మరో నేత ఏకగ్రీవంగా గెలిపిస్తే రూ.2 కోట్లిస్తానంటూ హామీ ఇస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది. గ్రామ కోనేరుని అభివృద్ధి చేస్తాననడం చర్చనీయాంశంగా మారింది.

CHANGE OF NAME

I, **BUSI VANA MAHAVISHNU VEERA VENKATA SATYANARAYANA** Son of **NAGURU MEERA SHAHEB**, Resident of D.No.6-83/1, SC Peta, Jegurupadu, Kadiyam Mandal, East Godavari District-533126. I have changed my name from **BUSI VEERA VENKATA SATYANARAYANA** (Old Name) to **BUSI VANA MAHAVISHNU VEERA VENKATA SATYANARAYANA** (New Name) Hence I am being called **BUSI VANA MAHAVISHNU VEERA VENKATA SATYANARAYANA** As per Affidavit dated 03.12.2025 for all Purposes **R. RAMA MURTHY** Advocate - Notary, Rajamahendravaram.

పీటీఎం సదస్సుకు హాజరుకావాలి

రాజానగరం: మెగా పేరెంట్స్ టీచర్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓలు రామన్నదొర, జ్యోతిప్రసాద్ అన్నారు. శుక్రవారం నిర్వహించే ఈ సమావేశంలో విద్యార్థులకు, పాఠశాలలకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, విద్యా ప్రగతి అవసరమైన పుస్తకాలను సమావేశంలో వివరిస్తారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సమావేశం జరుగుతుందన్నారు.

CHANGE OF NAME

I **MEKALA PADMAVATHI DEVI**, D/o KAPISETTY SAIBABA, D.No: 4-390/1, Nava Bharath Nagar, Bommuru, Rajahmundry (Rural), E.G. District, A.P.-533124, I have changed my Name from **KAPISETTY PADMAVATHI DEVI** (Old Name) to **MEKALA PADMAVATHI DEVI** (New Name). Henceforth I am being called **MEKALA PADMAVATHI DEVI** W/o Mekala Peda Venkateswara Rao, for all purposes.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉపన్యాసపోటీలతో ఆత్మవిశ్వాసం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

శ్యామలాసెంటర్: 'ఈనాడు' ఆధ్వర్యంలో బొమ్మూరు జీపీఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుందన్నారు. పోటీల్లో ఎం.వెంకట రేణుక (9వ తరగతి), కేదీవీ ధనుష్ (8వ తరగతి), కె.దీపిక (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' సమర్పించిన బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నరసింహారెడ్డి విజేతలకు అందించారు. ఈ పోటీలకు జి.స్వామి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

విజేతలతో బొమ్మూరు జీపీఆర్ జడ్పీ పాఠశాల యాజమాన్యం

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

బిక్కవోలు, కోరుకొండ, ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: వైకల్యం అనేది శరీరానికే తప్పా మనసుకు కాదని బిక్కవోలు ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో సత్యనారాయణ, భవిత కేంద్రం ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● కోరుకొండ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల- 4లో ప్రధానోపాధ్యాయుడు పి.రాజారావు, ఎంఈవో టి.కుశలవదార్, ఐఈఆర్టీ జిల్లా కో-ఆర్డినేటరు కనకబాబు, ఎస్.ఐ కేవీ నాగార్జున, ఎంఈవో-2 సుజాత మాట్లాడారు. దివ్యాంగులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ● ధవళేశ్వరం భవిత సెంటర్ మండల ప్రాథమిక పాఠశాలలో 50 మంది దివ్యాంగులు హాజరై సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైన కాతేరు ఉన్నత పాఠశాల విద్యార్థి తనిష్కను సత్కరించారు.

ధవళేశ్వరం భవిత కేంద్రం వద్ద..

ఆత్మస్థైర్యంతో సాగాలి..

కడియం, రాజానగరం, రంగంపేట: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఇతరుల్లో స్ఫూర్తి నింపాలని కడియం సర్పంచి మోసిగంటి సత్యవతి, ఎంఈవో మణికుమార్ అన్నారు. కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ● రాజానగరం ఎంఈఓలు రామన్నదొర, జ్యోతిప్రసాద్ ఎంపీపీఎస్ నంబరు-1 పాఠశాలలో మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందించారు. ● దివ్యాంగ చిన్నారులను దైవ సమానులుగా భావించాలని రంగంపేట ఎంఈవో కె.శ్రీనివాసరావు అన్నారు.

కోరుకొండ: దివ్యాంగులకు బహుమతులు అందిస్తూ..

కడియం: బహుమతి తీసుకుంటున్న విద్యార్థి

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్
ప్రఖ్యాత పల్మనాలజీ వైద్య నిపుణులచే ఇప్పుడు రాజమండ్రిలో
Apollo HOSPITALS
పల్మనాలజీ క్లినిక్
డా గోగినేని రత్నాకర రావు
MD - General Medicine (AIIMS-New Delhi), DM - Pulmonary & Critical Care Medicine (PGIMER-Chandigarh)
సీనియర్ కన్సల్టెంట్ - పల్మనాలజిస్ట్
ప్రతి ఆదివారము (డిసెంబర్ 2025) | 11 am - 5 pm
గౌతమ్ యూరాలజీ & కిడ్నీ సెంటర్, టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు, రాజమండ్రి.
అపాయింట్మెంట్ కొరకు: 7416443331 / 8074936811

క్రీస్తు బోధనలు అనుసరణీయం

బిక్కవోలు, న్యూస్‌టుడే: మానవాళి జీవనం ఎలా ఉండాలో బోధించడమే కాకుండా ఆచరించి చూపిన క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. బిక్కవోలు ముప్పిడి శామ్యూల్ మెమోరియల్ ఆడిటోరియంలో మండల పాస్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రేమ, సహనం ప్రపంచానికి క్రీస్తు అందించారని, వాటిని ఆచరించడమే మానవాళి ధర్మమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలో బాలికల ప్రతిభ

అందుకున్న సైకిళ్లతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఆనం కళాకేంద్రంలో నిర్వహించిన రిలయన్స్ ధీరూబాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో అనపర్తి కేఏర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు సుజాత బుధవారం తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని తమలంపూడి సిరిదేవి, 8వ తరగతి విద్యార్థి తమలంపూడి శ్రీనివాసరెడ్డి పోటీల్లో పాల్గొని సైకిళ్లు గెలుచుకున్నారని వివరించారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

బొమ్మూరు(హుకుంపేట), న్యూస్‌టుడే: హుకుంపేటలోని బొప్పన సావిత్రమ్మ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు రిలయన్స్ సంస్థ నిర్వహించిన క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మూర్తి బుధవారం తెలిపారు. మంగళవారం రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో హరీష్ ఆనంద్, దీక్షితలకు డీఈవో ట్యాబ్‌లు అందజేశారన్నారు.

విద్య, వైద్య రంగాల్లో సేవలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: విద్య, వైద్యం, వ్యవసాయ తదితర రంగాల్లో అత్యున్నత సేవలందించేందుకు విశ్వ మానవతా సంస్థ కృషిచేస్తోందని ఆ సంస్థ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ అల్లూరి శ్రీనివాస్ చౌదరి చెప్పారు. బుధవారం ఆ కేంద్రంలో యోగాపై అవగాహన, ఆరోగ్యం అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సంస్కారవంతమైన విద్యను అందించేందుకు రాయవరం మండలం లొల్ల గ్రామంలో మానవత విద్యాలయాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు పంపిణీచేశారు. కేంద్రం శాఖ అధ్యక్షుడు వల్లూరి రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన సభలో సంస్థ ప్రతినిధులు రాజేందర్, భువనేశ్వరి, పావని, అరుణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీవో సంఘ యూనిట్ ఎన్నికల ప్రక్రియ మొదలు

వి.ఎల్.పురం: ఏపీఎన్జీవో జిల్లా సంఘ కోరుకొండ తాలూకా యూనిట్ ఎన్నికల అధికారిగా రాజమహేంద్రవరం యూనిట్ ఉపాధ్యక్షుడు ఆర్.రాజేష్, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా సంయుక్త కార్యదర్శి పి.ఆనందరావు, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యుడు ఎస్.వెంకటరమణను నియమించినట్లు అడ్‌హక్ కమిటీ జిల్లా ఛైర్మన్ మీసాల మాధవరావు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల ఎన్జీవో సంఘ సభ్యులు ఓటర్లుగా నమోదయ్యేందుకు 5వ తేదీ సాయంత్రం 4.30 గంటల వరకు గడువుందన్నారు. 12 ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. 19న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

ఆంజనేయస్వామి ఆలయ మహోత్సవం

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీర్థ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

రంగంపేటలో ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

అనపర్తి గ్రామీణం: అనపర్తి పాతవూరు బ్రాహ్మణరేవులోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు.

సుబ్రహ్మణ్యస్వామి మాలధారుల గ్రామోత్సవం

బిక్కవోలు : సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి ఉత్సవాన్ని పురస్కరించుకుని మాలధరించిన బిక్కవోలు భక్తులు బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వామివారి రథాన్ని లాగుతూ ముందుకు కదిలారు. గురుస్వామి కొడమంచిలి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు ప్రారంభించారు. దారిపొడవునా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రసన్నాంజనేయ స్వామివారు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

చెత్త తొలగించారు

స్పందనకు వందనం

రాజవోలు అరుంధతిపేటలో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. కుక్కలు, పందులు చేరి ఆ ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నాయి. దుర్వాసన వల్ల కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను కార్యదర్శి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

\- న్యూస్‌టుడే, బొమ్మూరు

గుంత.. ప్రమాదాలతో చింత

మోరంపూడి నుంచి బుచ్చయ్యనగర్‌ను కలిపే రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. రాత్రి సమయంలో లైట్లు లేక గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, మోరంపూడి

వ్యర్థాలు చేరి.. మురుగు నిలిచి

బొమ్మూరు రాఘవేంద్రనగర్‌కు వెళ్లే మార్గంలో మురుగు పారక ఇళ్ల వద్ద నిలిచిపోతోంది. వ్యర్థాలతో నిండి కాలువ పూర్తిగా మూసుకుపోయిందని, పందులు, కుక్కలు చేరి ఆ ప్రాంతాన్ని కలుషితం చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యపై కార్యదర్శి కాశీ స్పందిస్తూ కాలువలు శుభ్రం చేయిస్తామని తెలిపారు.

\- బొమ్మూరు, న్యూస్‌టుడే

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: మోరంపూడి పైవంతెన కింద గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందారు. బొమ్మూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం ఉదయం పైవంతెన కింద గుర్తుతెలియని మృతదేహం ఉందని స్థానికులు సమాచారం అందించారు. మృదేహాన్ని పరిశీలించగా సుమారు 35 సంవత్సరాల వయసు కలిగి నీలంరంగు టీషర్టు ధరించి ఉన్నాడని అతని వద్ద చిరునామా తెలిపే ఆధారాలు ఏమీ లభించలేదని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు బొమ్మూరు సీఐ 9440796533 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు.

సరకుల తేడాపై సాంకేతిక అస్త్రం..

ప్రత్యేక యాప్‌తో చౌకదుకాణాల్లో తనిఖీలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: ఆన్‌లైన్ రికార్డుల్లో చూపుతున్న దానికి, చౌకదుకాణాల్లో ఉన్న సరకు నిల్వలకు వ్యత్యాసం ఉంటే సంబంధిత డీలర్‌పై చర్యలు తప్పవు. కొన్ని చౌకదుకాణాల్లో విక్రయించిన సరకులకు అక్కడి వాస్తవ నిల్వలకు మధ్యతేడాలు ఉంటుండటం. కొందరు డీలర్లు లబ్ధిదారులకు బియ్యంకు బదులు నగదు ఇచ్చి ఆ తర్వాత పీడీఎస్ బియ్యాన్ని అధిక ధరకు నల్లబజార్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు రావడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రేషన్ దుకాణాల్లో సరకుల తనిఖీకి ప్రత్యేక ఈ-పౌరసరఫరాల యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మండల సప్లయి అధికారులు తమ పరిధిలోని చౌక దుకాణాలను తనిఖీ చేస్తున్నారు.

తేడాలు గుర్తించేదిలా..

● చౌకదుకాణ తనిఖీకి వెళ్లే మండల సప్లయి అధికారి అధికారి ఈ-పౌరసరఫరాల యాప్‌లో తన సీఎఫ్‌ఎంఎస్ ఐడీతో లాగిన్ అవుతారు. ● సదరు దుకాణం నంబరు నమోదు చేస్తారు. ● ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ దుకాణానికి ఎంత సరఫరా అయ్యింది? ఎంత పంపిణీ చేశారు? ఎంత నిల్వలు ఉండాలి వివరాలు యాప్ ద్వారా తెలుసుకుంటున్నారు. ● డీలరు ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలించి, యాప్ వివరాలకు సరిపోల్చుతున్నారు. ● వ్యత్యాసాలు ఉంటే డీలరుపై చర్యలు తీసుకుంటారు. ● ఎక్కడైనా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా బయటకు తరలిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత డీలర్లపై చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.

స్కాన్ చేసి అభిప్రాయం..

రేషన్ దుకాణాల వద్ద డీలర్ వివరాలతో ఉండే ఫ్లెక్సీలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని లబ్ధిదారులు తమ ఫోన్‌లో స్కాన్ చేసి సరకుల నాణ్యత ఎలా ఉంది, డీలరు సక్రమంగా సరకులు అందిస్తున్నాడా లేదా అనేది తెలియజేయవచ్చని సీఎస్‌డీటీ నాగలక్ష్మి చెబుతున్నారు.

నగరంలో ఇలా.. ☛ మొత్తం రైస్‌కార్డులు - 83,473 ☛ చౌకధరల దుకాణాలు- 105 ☛ బియ్యం సరఫరా(టన్నుల్లో)- 1200 ☛ పంచదార సరఫరా(టన్నుల్లో)- 40

దానవాయిపేట బ్రాంచి
Union Bank of India
46-7-17, దానవాయిపేట, రాజమండ్రి
E-Mail: ubin0801003@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002 రూల్స్ 8(1) (స్థిరాస్తి)

[illegible]

తేది : 28-11-2025, స్థలం : రాజమండ్రి.
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దానవాయిపేట శాఖ, రాజమండ్రి.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శమిశ్రగురుదేవలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఎం సహాయ నిధి నుంచి 54 మందికి మంజూరైన రూ.25,66,914 విలువైన చెక్కులు, నలుగురికి రూ.6.25 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను ఆయన అందించారు. ఇంత వరకు నియోజకవర్గంలో సీఎం సహాయనిధి కింద 495 మంది లబ్ధిదారులకు రూ.3,64,37,367 లబ్ధి చేకూరిందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, మరోవైపు నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వాహన సామర్థ్య కేంద్రాన్ని కొవ్వూరుకు మార్చాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: వాహన సామర్థ్య కేంద్రాన్ని తిరిగి కొవ్వూరుకు మార్చేయాలని నిడదవోలు నియోజకవర్గ ఆటో కార్మికులు చేసిన అభ్యర్థనను మంత్రి కందుల దుర్గేష్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు నల్లజర్ల పర్యటనలో ఆయనకు వినతి పత్రం అందించారు. నిడదవోలు నియోజకవర్గంలో సుమారు 1700 వరకు ఆటోలు ఉన్నాయన్నారు. గతంలో సామర్థ్య కేంద్రం కొవ్వూరులో ఉండడం వల్ల నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాల ఆటో డ్రైవర్లకు చాలా సౌకర్యంగా ఉండేది. ఇటీవల రాజానగరం మండలంలోని కలవచర్లకు మార్చడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.

సేంద్రియ రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ

చాగల్లు, న్యూస్‌టుడే: సేంద్రియ విధానంలో పంటలు సాగు చేసే రైతులను ఆదుకునేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. చాగల్లు రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా...మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తక్కువ ఎరువులు, పురుగు మందులు వినియోగించి పంటలను పండించాలని ఆయన రైతులను కోరారు. అనంతరం వ్యవసాయ విద్యార్థులతో కలిసి సేంద్రియ సాగుపై రైతులకు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ రావిళ్ల శ్రీరామ్, మాజీ ఛైర్మన్ ఆళ్ల హరిబాబు, పలువురు నాయకులు, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

● కొవ్వూరు మండలం పంగిడి, ధర్మవరం, ఆరికిరేవులకు చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.25 లక్షలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం అందజేశారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, తెదేపా కొవ్వూరు మండల అధ్యక్షుడు బేతిన నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఉండ్రాజవరం: అభివృద్ధి పనుల్లో భాగంగా మండలంలోని వెలగదుర్రు, తాడిపర్రు, చిలకపాడు, సత్యవాడ, ఉండ్రాజవరం గ్రామాలకు గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు బుధవారం తెలిపారు.

రాజేంద్రప్రసాద్‌కు నివాళి

తాళ్లపూడి: భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి పురస్కరించుకొని పైడిమెట్ట ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆయన చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలను ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు విద్యార్థులకు వివరించారు.

విభిన్న ప్రతిభావంతులకు రుణాలు అందజేత

నిడదవోలు, న్యూస్‌టుడే : నిడదవోలులో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం పలువురు విభిన్న ప్రతిభావంతులకు స్వయం ఉపాధి నిమిత్తం ఎస్‌బీఐ ద్వారా రూ.4.50 లక్షలు, యూనియన్ బ్యాంకు ద్వారా రూ.2 లక్షల రుణాలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎ.జ్యోతి, బ్యాంకు మేనేజర్లు ఇస్లావత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కర్షకులకు దిశానిర్దేశం.. కార్యకర్తలకు అభయం

ఉత్సాహం నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

దేవరపల్లి, నల్లజర్ల, గోపాలపురం, కొవ్వూరు పట్టణం: వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ సాగు ఆవశ్యకతతో అన్నదాతలకు దిశానిర్దేశం చేస్తూ.. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపునిస్తాం, వారానికి రెండు రోజులు మీ అభివృద్ధి కోసం కృషి చేస్తానంటూ కార్యకర్తలకు అభయమిస్తూ తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజవర్గం నల్లజర్లలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉత్సాహంగా సాగింది. ఏఎంసీ ఛైర్మన్ బ్రహ్మారాజు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ఉదయం 9 గంటల నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. 11.30 గంటలకు చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాస్, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, జనసేన గోపాలపురం నియోజవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, ఐజీ అశోక్‌కుమార్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిషోర్ తదితరులు స్వాగతం పలికారు. సాయంత్రం 4.45 గంటలకు ఉండవల్లి నివాసానికి హెలికాప్టర్‌లో బయలుదేరారు.

సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే మద్దిపాటి, గోపాలపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తులసి, జడ్పీటీసీ మాజీ సభ్యులు సుధారాణి, మోహిణి పద్మజ, అనంతలక్ష్మి. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

స్టాల్స్ వద్ద ఏర్పాటు చేసిన వరి కంకులు, అరటి గెల, మొక్కజొన్న పొత్తులు

నల్లజర్ల పసుపుమయం..

గోపాలపురం నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా శ్రేణులు, రైతుల సందడి కనిపించింది. దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాలతోపాటు పరిసర ప్రాంతాల నుంచి ద్విచక్ర, కార్లు, ఆటోలపై ప్రదర్శనగా నల్లజర్ల చేరుకున్నారు. హెలిప్యాడ్ నుంచి రైతుల కార్యశాల వెళ్లే దారి పొడవునా చంద్రబాబును చూసేందుకు జనం ఉత్సాహంగా ఎదురుచూశారు. సేంద్రియ వ్యవసాయం చేసే మహిళా రైతులు పెద్దఎత్తున సమావేశం వద్దకు రావడం కనిపించింది. రహదారుల్లో చంద్రబాబు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ మాజీ ఛైర్మన్ కొక్కిరిపాటి జయరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, వ్యవసాయ, ఉద్యాన శాఖల కమిషనర్లు మంజీర్ జిలానీ, కె.శ్రీనివాసులు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, డీఎస్పీ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్ఞాపిక అందిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి. చిత్రంలో మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు

త్వరలో అందుబాటులోకి చింతలపూడి ఎత్తిపోతలు..

గోపాలపురం నియోజకవర్గం చాలా వరకు బోర్లపై ఆధారపడి వ్యవసాయ చేస్తున్నామని, భూగర్భజలాలు ఏటా అడుగంటుతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం స్పందిస్తూ నియోజకవర్గం మీదుగా పోలవరం కుడి కాలువ, తాడిపూడి, ఎర్రకాలువ ద్వారా నీరు ఇస్తున్నామని, చింతలపూడి ఎత్తిపోతల పథకం తొందరలో పూర్తవుతుందన్నారు.

ఏడుగురు ఆదర్శ రైతులకు సత్కారం..

సేంద్రియ విధానంలో పలు రకాల పంటలు పండిస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఆదాయంతో పొందుతున్న నియోజకవర్గానికి చెందిన గెడా జోగేంద్రప్రసాద్(వాదాలకుంట), గద్దే మునేశ్వర రావు (యర్నగూడెం), గద్దే హరిచంద్రప్రసాద్ (చిట్యాల), కాకర్ల హరినాథ్(దుద్దుకూరు), దొండపాటి లక్ష్మీనారాయణ (సింగరాజుపాలెం), బి.గోపాలకృష్ణ (గుండుగొలను గుంట), యాలమాటి భాస్కరరావు (కురుకూరు)లను ఆదర్శ రైతులుగా ఎంపిక చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్కారించారు.

రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన వృద్ధురాలు

ప్రణాళికాబద్ధంగా ముందుకు..

రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని వారం రోజుల నుంచి ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా 1.14 లక్షల మంది రైతుల ఇళ్లకు వెళ్లి పంచ సూత్రాల గురించి వివరించాం. ఇవి రానున్న రోజుల్లో రైతుల ముందుకు తీసుకెళతాయి. వచ్చే మూడు సీజన్‌లో సంబంధించి ప్రత్యేక ప్రణాళిక ద్వారా వరి నుంచి రైతులను ఆయిల్‌పామ్ సాగు దిశగా మళ్లించే ప్రయత్నం చేస్తాం. -జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు కలిగిన వ్యక్తి. ఆయన వల్లే వ్యవసాయానికి ఆధునిక యంత్రాలు వచ్చాయి. నదులు అనుసంధానం చేయడంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కాలువలను ఆధునికీకరిస్తే రానున్న రోజుల్లో సాగు లాభసాటిగా మారుతుంది. అందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. ప్రస్తుతం భూమి విషతుల్యం అవుతుంది కాబట్టి రైతులు సేంద్రియ వ్యవసాయ వైపు అడుగులు వేయాలి. రైతన్నా...మీకోసం కార్యక్రమంలో భాగంగా పంచసూత్రాలు అమలు చేసి మెడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

- మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం ఎమ్మెల్యే

సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

దేవరపల్లి, నల్లజర్ల, గోపాలపురం : గోపాలపురం నియోజకవర్గంలో ప్రధానమైన మూడు సమస్యలపై జనసేన ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో తీసుకొచ్చిన రైతు భూహక్కు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసినప్పటికీ భూముల రీసర్వే సమస్యలపై రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఇప్పటికీ చాలా గ్రామాల్లో దళితులు, వెనుక బడిన తరగతుల వారికి సరైన శ్మశానవాటికలు లేవని, హిందూ దేవాలయాల్లో వరుస చోరీలు జరుగుతున్నాయని పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా పెట్టి చోరీ సొత్తును రికవరీ చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న జనసేన గోపాలపురం నియోజవర్గం ఇన్‌ఛార్జి సువర్ణరాజు

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ కుసులూరి వెంకటసతీష్ గారు
ఉపసర్పంచ్: త్యాజంపూడి, దేవరపల్లి మండలం

త్యాజంపూడి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించే మా ఆత్మీయులు
శ్రీ కుసులూరి వెంకటసతీష్ గారికి
ఇవే మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

కుసులూరి స్వరూపరాణి, సర్పంచ్
మరియు వార్డు సభ్యులు
R.గంగాధరరావు, పంచాయతీ కార్యదర్శి,
సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది
గ్రామ పంచాయతీ త్యాజంపూడి

పొగబెట్టేస్తున్నారు..!

నిడదవోలు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన చెత్త డంపింగ్ యార్డుకు తరలించకుండా ఇక్కడి సంతమార్కెట్ ప్రాంతం శివారులోని చెరువులో వేసి నిప్పు పెడుతున్నారు. దీంతో స్థానికులు, అటుగా రహదారిపై వెళ్లే ప్రయాణికులు పొగ, కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని చెత్తా, చెదారానికి సంతమార్కెట్ వద్ద నిప్పు పెట్టకుండా డంపింగ్ యార్డుకు తరలించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

ఆర్వోబీపై భయం భయం

నిడదవోలు ఆర్వోబీ మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాజమహేంద్రవరం, పశ్చిమగోదావరి జిల్లా తణుకు, నరసాపురం, పాలకొల్లు వంటి ప్రాంతాలకు వెళుతుంటాయి. స్థానికులు వివిధ పనులపై కాలినకన రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రధానమైన ఆర్వోబీపై పలు చోట్ల రెయిలింగ్ దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడదవోలు

సిబ్బందిని పంపేసి.. ఇలా వదిలేసి

తాళ్లపూడిలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్‌ఎస్‌కే భవనం నిరుపయోగంగా మారింది. గత వైకాపా హయాంలో రెండు వేల మందికి ఒక సచివాలయంతోపాటు రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించారు. ఇటీవల హేతుబద్ధీకరణలో భాగంగా దీని పరిధిలోని సుమారు 50 ఎకరాలు ఉండడంతో మరొక ఆర్‌ఎస్‌కే పరిధిలో కలిపారు. ఇక్కడ సిబ్బందిని ఎక్కువ విస్తీర్ణం ఉన్న పోచవరానికి పంపారు. అప్పటి నుంచి ఈ భవనం ఖాళీగా ఉంది. చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. చీకటి పడిన తర్వాత అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఆయా శాఖల అధికారులు దృష్టిసారించి అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తాళ్లపూడి

వాకర్స్‌క్లబ్‌కు పురస్కారాలు

నిడదవోలు: నిడదవోలు వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక సేవా కార్యక్రమాలకు ఉత్తమ వాకర్స్, వనితా క్లబ్, ఉత్తమ అధ్యక్ష, కార్యదర్శి పురస్కారాలు దక్కాయి. భీమవరం వాకర్స్ కన్వెన్షన్‌లో వాకర్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 201 ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డ్సు నైట్ కార్యక్రమంలో వీటిని అందించారు. గాంధీనగర్, డి.ముప్పవరం, తిమ్మరాజుపాలెం, బసివిరెడ్డిపేట క్లబ్‌లకూ పురస్కారాలు దక్కాయి. క్లబ్ అధ్యక్షుడు భాస్కర్ల రాజా రామ్మోహన్‌రాయ్, దారపురెడ్డి ప్రతాప్, శనగన కృష్ణ మూర్తి, కె.రంగారావు, ఎం.నరసింహమూర్తి పాల్గొన్నారు.

సాధించిన అవార్డులతో వాకర్స్ క్లబ్ సభ్యులు

7న కోటసత్తెమ్మకు బోనాల సమర్పణ

ఏవీఏ రోడ్డు, న్యూస్‌టుడే: నిడదవోలులో కొలువైన కోటసత్తెమ్మ తల్లికి ఈనెల 7న బోనాలు సమర్పించనున్నట్లు న్యాయవాది జి.ఆదిలక్ష్మి తెలిపారు. రెండేళ్లుగా మార్గశిర మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజమహేంద్రవరం శ్రీనగర్‌లోని తమ నివాసం నుంచి దాదాపు 800 మంది మహిళలతో బోనాల సమర్పణకు వెళ్తామన్నారు. పసుపు, ఎరుపు రంగు చీరలు ధరించి పెద్దఎత్తున తరలివెళ్లనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాజపా నాయకులు మద్దిపాటి రజని, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్ వ్రత మహోత్సవాలు

కొవ్వూరులో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

న్యూస్‌టుడే బృందం: కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో హనుమత్ వ్రత మహోత్సవాలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు. స్వామికి లక్ష తమలపాకుల అర్చన, సింధూరార్చన, సహస్ర పుష్పార్చన, గణపతి హోమం, హనుమాన్ చాలీసా పారాయణం, తదతర కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

ప్రక్కిలంకలో..

పెరవలిలో..

ఫుట్‌బాల్ పోటీల్లో విరాట్‌నందన్ ప్రతిభ

నిడదవోలు: చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ జట్టులో ప్రతిభ ప్రదర్శించిన నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం ఏకేఆర్‌జీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి గరగ విరాట్ నందన్‌ను విద్యాసంస్థల ఛైర్మన్ చావా గోకుల్, ప్రిన్సిపల్ జి.పద్మజ, వ్యాయామోపాధ్యాయుడు పి.కృష్ణారావు, తదితరులు అభినందించారు.

ఉపన్యసించి.. ప్రశంసలు సాధించి

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. కె.నవీన్‌బాబు (8వ తరగతి), వి.ధనలక్ష్మి (9వ తరగతి), జి.గాయత్రి (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయిని ఎస్‌కే బెహరజియా చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఉపాధ్యాయుడు రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బెహరజియా

బాలుర కళాశాలలో..

విజేతలతో అధ్యాపకులు రమణ, మోహన్

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని చక్కగా ఉపన్యసించి సత్తా చాటారు. ఎస్.ఆరాధన (ప్రథమ ఎంపీసీ), వై.శృతి (ద్వితీయ బైపీసీ), ఎస్.వై.గాయత్రి (ద్వితీయ ఎంపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కళాశాల అధ్యాపకులు ఎస్.రమణ, డి.మోహన్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.



ఉపన్యసిస్తున్న విద్యార్థిని

ఆరబెట్టుకుంటూ.. అవస్థలు పడుతూ..

తుపాను కారణంగా రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆకాశం మేఘావృతమై ఉండడంతో ఎప్పుడు చినుకులు పడతాయోననే భయంతో ఆరబెట్టిన ధాన్యాన్ని అనుక్షణం కాపాడుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. పెరవలి మండలం అన్నవరప్పాడు, ఖండవల్లి, ముక్కామల, నల్లాకులవారిపాలెం, కానూరు, కాకరపర్రులో ఈ పరిస్థితి కనిపిస్తోంది. – న్యూస్‌టుడే, పెరవలి

ఆత్మస్థైర్యంతో అన్నిరంగాల్లో రాణించాలి

న్యూస్‌టుడే బృందం: ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా చేసుకుని విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలని వక్తలు కోరారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలోని భవిత కేంద్రాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు, బహుమతులు అందించారు. ● కొవ్వూరు దృష్టి ప్రదాత అంధుల ఆశ్రమంలో పండితులు పాలకోడేటి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకరశర్మ, పురపాలక మాజీ వైస్ ఛైర్మన్ దుద్దుపూడి రాజారమేష్ అంధులకు చేతికర్రలు అందించారు. ● చాగల్లు భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మానవత సేవా సంస్థ సభ్యులు రూ.5 వేల చెక్కు అందించారు. ● ఐ లవ్ నిడదవోలు పార్కు కేకు కోశారు. దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ర్యాలి సత్యనారాయణ(శివ)ను సత్కరించారు.

కొవ్వూరులో అంధులకు చేతి కర్రలు అందిస్తున్న ప్రభాకరశర్మ

మోర్తలో క్రీడా విజేతలకు బహుమతి ప్రదానం

జనరల్ నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

Debtor I. P.No. 20/2025

PETITIONER:-

1. Sri Bellamkonda Veera Venkata Satyanarayana, S/o Late Padda Rama Murthy, Resident of D.No.8-86/2, School Street, Tirugudumetta village, Tallapudi Mandal, E.G.Dt. KSCJCJ

RESPONDENTS:-

1. Eluri Srinu, S/o Kanthamma, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
2. Devaguptha Mangatayaru, D/o Pallavarapu Surya Rao, R/o Tirugudumetta, Tallapudi (M), KSCJCJ,
3. Pujari Chiranjeevi, S/o Ammayamma, R/oTirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
4. Alluri Somaraju, W/o Rama Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
5. Alluri Ammiraju, S/o Rama Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
6. Surapana Venkata Rao, S/o Ranga Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
7. Talari Dhanalakshmi, D/o Raja Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
8. Pulibindi Madhu, S/o Pulibindi Sujatha, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
9. Pulibindi Posamma, D/o Barthi Raja Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
10. Saidu Mathangamma, W/o Not known, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
11. Saidu Sathemma, W/o Venkanna, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
12. Kotari Peda Satyanarayana, H/o Brahmamma, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
13. Kotari Krishna, S/o Geratayya, Resident of R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
14. Jalluri Venkata Swamy, S/o Brahmayya, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
15. Ganasala Madhu, S/o Ganga Raju, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
16. Annamareddi Jawahar, S/o Ganganna, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
17. Pappala Santhosham, W/o Late Kasavayya, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
18. Vommaravelli Ramana, W/o Dhramayya, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
19. Seepani Mohana Rao, S/o Lingayya, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
20. Moyyeti Venamma, Sister of M. George (Pastor), R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
21. Rayapati Parvathi, W/o Krishna, Resident of Meraka Veedhi, Kovvur, Kovvur Mandal, KSCJCJ
22. Pujari Taitamma, W/o Adinarayana, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
23. Ayinaparthi Sasirekha, Sister of Ayinaparthi Venkata Rao, Mother of Shyam, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
24. Shaik Shahed, S/o Shaik Masthan, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
25. Yedru Nagamani, W/o Yesu, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
26. Yedru Komali, W/o Srinu @ Srinivasa Rao, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
27. Hanumanthu Suramma, W/o Nagayya, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ.
28. Pappala Ranga, W/o Raja Rao, Resident of D.No.1-23, Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ,
29. Jalluri Venkata Lakshmi, W/o Rathnaji, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ,
30. Jalluri Sarojini, W/o Pedda Abbulu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
31. Gotham Kalpana, W/o Srinu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
32. Gajula Srinivasa Rao @ Srinu, S/o Somaraju, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
33. Gajula Nagendra, S/o Peda Durga Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
34. Rayapati Krishna, S/o Surya Rao, R/o Meraka Veedhi, Resident of Kovvur, Kovvur Mandal, KSCJCJ
35. Barthi Ashok, S/o Venkatarao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
36. Polisetti Giri, W/o Veerraju, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
37. Pothula Dorababu, S/o Veerraju, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJC]
38. Gajula Dorababu, S/o Appa Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
39. Gajula Satyanarayana, S/o Appa Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
40. Gotham Langalamma, W/o Santhosham, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
41. Gajula Peda Durga Rao, S/o Somaraju, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
42. Pappala Rathnam, W/o Rattaiah, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
43. Ilapandi Ramu, W/o Krishna, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJ
44. Nanipothuna Lokeswara Rao, S/o Not Known, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
45. Velugula Suneetha, W/o Ramesh, R/o Meraka Veedhi, Kovvur, Kovvur Mandal, KSCJCJ
46. Khandavalli Jayamma, W/o Veerraju, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
47. Modalavalasa Rambabu, S/o Appa Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
48. Duddupudi Ramu, S/o Ramanamma, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
49. Duddupudi Nageswara Rao @ Nagu, S/o Ramanamma, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
50. Gudapati Srinivas, S/o Satyanarayana, Resident of Dondapudi Village, Gopalapuram Mandal, KSCJCJ
51. Alluri Babu Rao, S/o Satyanarayana, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
52. Gajjarapu Rani, D/o Neerukonda Jyothi Sireesha, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
53. Vallabhasetti Nageswara Rao, S/o Somaraju, Resident of Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
54. Tirumalasetti Nagamani, W/o Satyanarayana, Near Mekala Cheruvu, Chagallu, Chagallu (M), KSCJCJ
55. Ayinala Nagendra, S/o Venkata Rao, R/o Venkatayapalem Village, Gopalapuram Mandal, KSCJCJ
56. Inti Thrimurthulu, S/o Subba Rao, Resident of Main Road, Chagallu Village, Chagallu Mandal, KSCJCJ
57. Pubba Posiyya, S/o Surya Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
58. Kommireddi Durga Rao, S/o Rama Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
59. Pubba Ramakrishna, S/o Posiyya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
60. Karri Nageswara Rao, S/o Sriramulu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
61. Panthula Ramu, S/o Ganga Raju, Resident of Bhimole Village, Gopalapuram Mandal, KSCJCJ
62. Gajula Satish, S/o Satyanarayana, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
63. Gajula Vamsi, S/o Muralikrishna, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
64. Annamareddi Mallika, W/o Somasekhar, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
65. Surapani Kesavakumari, W/o Krishna, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
66. Mogalavalasa Rambabu, S/o Appa Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
67. Seepani Hari, S/o Sriramulu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
68. Singavarapu Jagga Rao, S/o Ramulu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
69. Jalluri Nagamani, W/o Not Known, Resident of Thyajampudi Village, Devarapalli Mandal, KSCJCJ
70. Pedada Rambabu, S/o Ramana, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
71. Ganasala Papamma, D/o Bangaru Papa, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
72. Saidu Krupanidhi, S/o Late Chintalu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
73. Pappala Veeraju, S/o Krishnayya, Sweet Shop Business, R/o Peddevam, Tallapudi Mandal, KSCJCJ
74. Seepani Jagan, S/o Narayana Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
75. Pathuri Kumari, W/o Srihari, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
76. Pappala Lakshmayya, S/o Kasavayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
77. Nunna Rama Rao, S/o Rajahmundry, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
78. Pakala Jayamma, W/o Talayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
79. Uppada Rambabu, S/o Durgamma, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
80. Naralasetti Ranga Rao, S/o Venkata Krishna, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
81. Naralasetti Venkata Krishna, S/o Venkata Rao, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
82. Saidu Venkatalakshmi, W/o Jyothiyya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
83. Saidu Chintalu, S/o Krupanidhi, Resident of Tirugudumetta village, Tallapudi Mandal, KSCJCJ
84. Pujari Satyanarayana, S/o Chiranjeevi, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
85. Pujari Posiyya, S/o Chiranjeevi, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
86. Yellina Phanikumar @ Phani, S/o Krishna Rao, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
87. Gajula Peda Durgayya @ Durga Rao, S/o Somaraju, R/o Tirugudumetta, Tallapudi Mandal, KSCJCJ
88. Midde Nagendra, S/o Pentayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
89. Pujari Chinna Rao, S/o Adinarayana, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
90. Gotham Kalpana, W/o Srinu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
91. Ganasala Venkata Lakshmi, W/o Rampandu, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
92. Saidu Nageswara Rao, S/o Rajayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
93. Bontha Sai, S/o Brahmayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
94. Jalluri Venkataswamy, S/o Danayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
95. Midde Srinu, S/o Papayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
96. Ilapandi Ammanna, S/o Srinu, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
97. Balliveddi Rajeswari, W/o Durga Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
98. Kuna Annavaram, W/o Subba Rao, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
99. Pujari China Ramayya, S/o Adiramayya, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
100. Tammineni Posiyya, S/o Narasayya, Resident of Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
101. Saidu Venkata Lakshmi, W/o Posiyya, R/o Tirugudumetta Village, Tallapudi Mandal, KSCJCJ
102. Tata Capital Housing Finance Limited, I-think Techno Campus A Wing, 4th Floor, Off Pokhran Road No.2, Thane West -400607
103. The Official Receiver, District Court Complex, W.G.Dt. Eluru, ELR JCJ.

పిటీషనరు రెస్పాండెంట్లు 1 టు 102 వద్ద చేసిన బాకీలు చెల్లించలేని స్థితిలో వుండుటవల్ల తనని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని, వగైరా రిలీఫ్లు కోరుతూ రెస్పాండెంట్లుపై పై నెంబరు ఐపి దాఖలు చేసినారు. కావున, ఐపిలో ఎవరికైన అభ్యంతరములు వున్న యెడల సదరు ఐ.పి. వాయిదా తేది 09-12-2025న గం. 10-30 ని॥ల లగాయితు పైకోర్టు వారి సమక్షమున హాజరై తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వాయిదా తేది 09-12-2025

స్థలం: కొవ్వూరు,
తేది: 27-11-2025.

కె.యస్.యస్.వి.జి.వి.ఆర్.మూర్తి
పిటీషనర్ తరఫు అడ్వకేట్, కొవ్వూరు, తూ॥గో॥జిల్లా.

(c) eenadu

మాదక ద్రవ్యాలను పరిశీలిస్తున్న కొత్వాల్ సీమంత్ కుమార్ సింగ్ తదితరులు

మాదకద్రవ్యాల ముఠా కటకటాలపాలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నూతన సంవత్సర వేడుకల్లో విచ్చలవిడిగా విక్రయించడానికి తీసుకువస్తున్న మాదకద్రవ్యాలపై బెంగళూరు నేరనియంత్రణ దళం (సీసీబీ) వరుస దాడులు కొనసాగిస్తోంది. అందులో భాగంగానే మంగళవారం రాత్రి సంపిగెహళ్లి పోలీసుఠాణా పరిధి రాజేనహళ్లిలో ఓ ఇంటిపై దాడి చేసి మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న టాంజానియా దేశ మహిళ నాన్సి ఒమెరై లావ(29), నైజీరియన్ ఇమ్మాన్యుయేల్ ఆరెంజ్ (28) అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ బుధవారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. వారి నుంచి రూ.28.75 కోట్ల విలువ చేసే పది కిలోల 369 గ్రాముల ఎండీఎంఏ బిళ్లలు, ఎనిమిది కిలోల హైడ్రో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. డిజైనర్‌గా పనిచేసే నాన్సి.. డబ్బు సంపాదనే లక్ష్యంగా మాదకద్రవ్యాల విక్రయ ముఠాలతో చేతులు కలిపినట్లు గుర్తించామన్నారు. నూతన సంవత్సర వేడుకల కోసం భారీగా సరకు తెప్పించినట్లు చెప్పారు. 2023లో పర్యాటక వీసా పేరుతో దిల్లీకి వచ్చిన తరువాత బెంగళూరు నగరానికి చేరుకుని ఈ విక్రయాల్లో మునిగి తేలుతున్నట్లు తెలిపారు. నైజీరియన్ ఇమ్మాన్యుయేల్ వ్యాపార వీసాపై దేశంలోకివచ్చి బెంగళూరులో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించామన్నారు. దిల్లీ గోవా ప్రాంతాల్లోని ముఠాల నుంచి సరకు సేకరిస్తున్నారని తేలింది. ● బెంగళూరు చామరాజపేటలో ఉన్న ఓ విదేశీ తపాలా కార్యాలయాన్ని సీసీబీ పోలీసులు తనిఖీ చేయగా రూ.8 కోట్ల విలువ చేసే ఎనిమిది కిలోల హైడ్రో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. భారీ స్థాయిలో మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్న పోలీసు బృందానికి రూ.50 వేల నగదు బహుమతిని నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ ప్రకటించారు.

రేవు నగరిలో రాజకీయ లంగరు

- మంగళూరులో సిద్ధు
- దిల్లీలో డీకే పోరాటం

దిల్లీ చుట్టూ మొన్నటి వరకు ప్రదక్షిణలు చేసిన ఏలికలు.. . నిన్నటికి అల్పాహార విందులతో సందడి చేశారు. ఒకరినొకరు సోదర భావంతో పొగడ్తలతో ముంచెత్తారు. అంతలోనే రాజకీయం రంగులు మార్చుకుంది. ఒకరి కుర్చీ కింద మరొకరు ముప్పు సృష్టించే పనిలో పడ్డారు. మళ్లీ దిల్లీ రాజకీయాలు బలపడిన సంకేతాలు వెలువడుతున్నాయి.

ఈనాడు, బెంగళూరు : అంతా సమసిపోయిందని అనుకునేలోగా మరో రాజకీయ దుమారం. అధికార కాంగ్రెస్‌లో నాయకత్వ పోరుకు ఇప్పట్లో 'బ్రేక్' పడేలా లేదు. మొన్న ముఖ్యమంత్రి నివాసం, నిన్న డీకే ఇంట అల్పాహార విందులు కొనసాగినా.. వీరిమధ్య కుర్చీల కుమ్ములాటకు విరామం పలికినట్లు ఎవరూ భావించడం లేదు. ఈ అగ్రనేతలు మా మధ్య ఏమీ లేదని చేతులు కలిపి మరీ ప్రకటించారు. అదంతా ఒట్టిమాటలకే పరిమితమని తేలిపోయింది. డీకే ఇంట సీఎం ఆరగించిన నాటుకోడి అల్పాహారం ఇంకా అరిగిపోక ముందే అసలైన రాజకీయ నాటకం మొదలైంది. రేవునగరి మంగళూరులో ఓ కార్యక్రమం కోసం పార్టీ జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరైన వేళ సిద్ధు- డీకేల మధ్య అగాధం లోతెంతో తేలిపోయింది. రాష్ట్ర రాజకీయ సంక్షోభాన్ని నివారించటం అధిష్ఠానానికి అంత సులువు కాదన్న సంకేతాలిచ్చింది.

మంగళూరులో ఏమైంది?

మంగళూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నారాయణ గురు- మహాత్మాగాంధీ చారిత్రాత్మక చర్చకు వందేళ్లు నిండిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కేసీ వేణుగోపాల్ హాజరవుతారని మంగళవారమే పార్టీ వర్గాలకు సమాచారం అందింది. విద్యా, సామాజిక కార్యక్రమం కాస్త కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాకతో రాజకీయ వర్గాల్లో ఎక్కడలేని ప్రాధాన్యతకు వేదికైంది. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఆహ్వానం లేకపోవటం ఆసక్తి రెట్టింపైంది. అధికార పంపిణీ ఒప్పంద సమావేశానికి సాక్షిగా ఉన్నవారిలో కీలక నేత కేసీ వేణుగోపాల్ కావటం, 2023 ఎన్నికల తర్వాత సీఎం ఎంపికలో కీలక నిర్ణయాలు, అధికారిక ప్రకటనలు చేసిందీ ఈయనే. ఆ తర్వాత పార్టీ బాధ్యులుగా కూడా వ్యవహరించిన కేసీ.. ప్రస్తుత కుర్చీలాటకు రెఫరీగా ఉండాలని అధిష్ఠానం సూచించింది. మంగళూరుకు వేణుగోపాల్ వస్తారని తెలియగానే నేతల దండు కదలి వెళ్లింది.

శక్తి ప్రదర్శన

డీకే శివకుమార్ మంగళూరుకు రాకున్నా ఆయన తరఫున మూడబిదరి విధానసభ క్షేత్ర నాయకుడు మిథున్‌రై నేతృత్వంలో మద్దతుదారులు తరలి వచ్చారు. వీరింతా వేణుగోపాల్ ముందే డీకే..డీకే అంటూ నినాదాలు చేశారు. అంతలోనే విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఆయన మద్దతుదారులు అండగా నిలిచారు. ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా నేతృత్వంలో సిద్ధు..సిద్ధు.. ఐదేళ్ల సీఎం సిద్ధు అంటూ నినదిస్తూ డీకే శిబిరానికి గట్టి పోటీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందుండి నడిపిన బీకే హరిప్రసాద్, ఇదే సమయంలో హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్, మంత్రులు దినేశ్ గుండూరావు, జమీర్ అహ్మద్, లక్ష్మీ హెబ్బాళ్కర్ తదితరులు హాజరవటం, వీరిలో అత్యధికులు సిద్ధరామయ్య మద్దతుదారులే కావటం గమనార్హం. ఈ కార్యక్రమం తర్వాత విందు, ఆపై కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి, ఇతర నేతలు వేర్వేరుగా చర్చించటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది.

మంగళూరులో నాయకులు, వారి కుటుంబ సభ్యులతో సమావేశమైన సిద్ధరామయ్య

స్వార్థ రాజకీయాలతోనే ముప్పు

ముఖ్యమంత్రి సిద్ధు ఆందోళన

మఠాధిపతితో మాట్లాడుతున్న సిద్ధరామయ్య. చిత్రంలో బీకే హరిప్రసాద్, దినేశ్ గుండూరావు, కేసీ వేణుగోపాల్ తదితరులు

మంగళూరు, న్యూస్‌టుడే : మనుషులందరికీ ఉన్నది ఒకే ధర్మమని, దేవుడు ఒక్కడేనని ఆధ్యాత్మికవేత్త నారాయణ గురు ప్రతిపాదించారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గుర్తు చేశారు. మంగళ గంగోత్రిలోని శివగిరి మఠంలో నారాయణ గురువును మహాత్ముడు వందేళ్ల కిందట కలిసి చర్చించిన ఘట్టం అద్భుత చరిత్రకు తార్కాణమని వివరించారు. నారాయణ గురు మహా సమాధి వద్ద ఆయన బుధవారం పూజలు చేశారు. సర్వమత సమ్మేళన శతమానోత్సవాలను, యతి పూజను పూర్తి చేశారు. కోణాజె వద్ద క్లాక్ టవర్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహాత్ముడు, నారాయణ సందేశాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. దేశంలో విభిన్న కులాలు, మతాలు ఉన్నప్పటికీ.. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడం అపూర్వమన్నారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. 'ఒక కుక్క మరో కుక్కకు ఎదురైతే తమ జాతి జంతువు వచ్చిందని గుర్తిస్తుందని.. మనిషికి మరో మనిషి ఎదురైతే కులం, మతం, ప్రాంతం తదితరాలను యోచిస్తాడు' అని నారాయణ గురు చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కులంతో ఎవరూ పెద్దవాళ్లు కారని, ఎవరూ తక్కువ కాదని పేర్కొన్నారు. మంత్రి దినేశ్ గుండూరావు, ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్, ఏఐసీసీ నాయకుడు కేసీ వేణుగోపాల్, నారాయణగురు అధ్యయన పీఠం ప్రతినిధులు, మఠాధిపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అగ్రనేతలు.. ఆటుపోట్లు

సిద్ధరామయ్యతో శివకుమార్

ఈనాడు, బెంగళూరు : ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా చర్చించటం, మధ్యలో నినాదాల వ్యవహారం వైరల్‌గా మారటంతో బెంగళూరులో డీకే శిబిరం వేడెక్కింది. ఉన్నపళంగా డీకే శివకుమార్ దిల్లీకి తరలి వెళ్లారు. తన చిరకాల మిత్రుడి కుటుంబంలో వివాహానికి హాజరవటంతో పాటు ఈనెల 14న దిల్లీలో నిర్వహించే 'ఓట్ చోరీ' జాతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తాను దిల్లీకి వెళ్తున్నట్లు డీకే ప్రకటించారు. దిల్లీకి వెళ్లిన తర్వాత పార్టీ అగ్రనేతలతో చర్చించబోను. వారంతా పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న కారణంగా నా పని పూర్తయ్యాక తిరుగు ప్రయాణమేనని డీకే ప్రకటించారు.

● డీకే శివకుమార్ దిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాస్త గట్టిగానే బదులిచ్చారు. 'ఆయన పాపం వెళ్తే వెళ్లని.. ఎవరు వద్దన్నారు? నేను మాత్రం అధిష్ఠానం పిలిస్తేనే దిల్లీకి వెళ్తా'నని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఒకవేళ ఏదైనా ముఖ్య విషయం ఉంటే కేసీ వేణుగోపాల్ ఇక్కడే చెప్పేవారు కదా? అంటూ వ్యాఖ్యానించారు. మంగళూరులో చోటు చేసుకున్న ఈ నాటకీయ పరిణామంతో మరోసారి పార్టీలో అలజడి మొదలైంది. అల్పాహార సమావేశాలేవీ సిద్ధు, డీకేల మధ్య అంతరాన్ని తగ్గించలేవని అధిష్ఠానం వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సీనియర్ నేతల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి.

మానవుడే మహా జ్ఞాని

మంగళూరు, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థీ సైన్సు ద్వారా వాస్తవాలు తెలుసుకుని జ్ఞానాన్ని పొందాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. మూఢనమ్మకాలను ఆచరించే సమాజం, సముదాయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. 'ఫేస్ అండ్ ఏఐ' ఉన్నత అధ్యయన కేంద్రానికి బుధవారం ఆయన మంగళూరులో భూమిపూజ చేసి, విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడారు. సంస్థ నిర్వహిస్తున్న ఇప్పటి వరకు 36 వేల మంది విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పీఏ ఇబ్రహీంను అభినందించారు. కృత్రిమ మేధస్సుపై ఆధారపడి, అదే తమ తలరాత అనిభావిస్తే అది విద్య కాదని హితవు పలికారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. మానవుడు చేసే పని మిగిలి ఉంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు, రాజ్యాంగం జారీలోకి వచ్చి 75 ఏళ్లయినా, ఇప్పటికీ పలు ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు, కులమత ద్వేషాలు కొనసాగడం దురదృష్టకరమని అన్నారు. ఏ ధర్మమూ ఇతరులను ద్వేషించమని చెప్పదని గుర్తు చేశారు. యువత తలచుకుంటే తమ ప్రాంతంలో గూడుకట్టుకున్న మూఢ నమ్మకాలు, విద్వేషాలను తొలగించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

వేదికపై 'హజనబ్బ'కు ప్రమాణ పత్రాన్ని అందిస్తున్న సిద్ధరామయ్య, దినేశ్ గుండూరావు

ఊరేగింపుగా వెళ్లి.. ఊపిరి వదిలిన వరుడు

శివమొగ్గ, న్యూస్‌టుడే : మరణం.. ఎవరినైనా వెంటాడే ఓ తరుణం. ఆ నవ వరుడికి దారుణ రుచి చూపింది. శివమొగ్గలోని కల్యాణ మండపంలో నవంబరు 30న వివాహం చేసుకున్న రమేశ్ (30) అనే యువకుడు డిసెంబరు ఒకటిన మరణించారు. మంగళవారం అతని భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. విజయనగర జిల్లా పరపనహళ్లి తాలూకాలోని ఒక గ్రామానికి చెందిన యువతితో రమేశ్‌కు వివాహమైంది. మరుసటి రోజు అత్తవారి ఊరికి వెళ్లాడు. వారి గ్రామంలో ఆలయం నుంచి అత్తవారింటి వరకు ఊరేగింపుగా వెళ్లాడు. వధువు ఇంట్లో దేవుని గదిలో పూజ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా గుండెపోటుతో మరణించాడు. శివమొగ్గ తాలూకా హొసకుప్పలో అంత్యక్రియలు నిర్వహించారు.

భారతావనికే వస్త్రాభరణం!

మైసూరు 'పట్టు'కు ఓ ప్రదర్శనాలయం

మైసూరు పట్టు వస్త్రాలు, చీరలు విక్రయించే అధికారిక షోరూమ్

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు పట్టు, పట్టుచీరలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. మైసూరు పట్టు సంస్థ ఏర్పాటై 75 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో పట్టు ప్రదర్శనాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. నగర శివార్లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో రెండేళ్లలో దీని ఏర్పాటుకు టెండరు ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర పట్టు మండలి సంయుక్త కార్యదర్శి డాక్టర్ నరేశ్‌బాబు తెలిపారు. పట్టు మండలికి ఒడిశాలో ఒక చిన్న మ్యూజియం ఉంది. మైసూరులో పట్టు మండలి తరఫున ప్రారంభించే మ్యూజియంలో దేశంలోని వివిధ ప్రాంతాల పట్టు, పట్టు గూళ్లు, నూలు తీయడం, యంత్రాలు, చేతి మగ్గాలపై చీరల తయారీ, అధ్యయన కేంద్రం తదితరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన బుధవారం మైసూరులో వివరించారు. మైసూరు పట్టు వస్త్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే పట్టు, వస్త్రాలను విక్రయించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు, వ్యాపార వృద్ధికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కర్ణాటకలో టిప్పు సుల్తాన్ పాలనా కాలం నుంచి ఇప్పటి వరకు పట్టు, పట్టు గూళ్ల మార్కెట్, నూలు తీయడం, తయారు చేసే వస్త్రాలు తదితరాలను మ్యూజియంలో ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఈ కేంద్రం ఏర్పాటులో భాగంగా చైనా, ఇటలీల్లో అధ్యయనం చేసి వచ్చామని కేంద్ర పట్టు పురుగుల సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ్మూర్తి తెలిపారు. కర్ణాటకలో మైసూరు, మండ్య, చామరాజనగర, బెంగళూరు గ్రామీణం, రామనగర, చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో పట్టు ఉత్పత్తి చేస్తారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న పట్టులో 32 శాతం కర్ణాటకదే వాటా. కర్ణాటకలో 11,526 గ్రామాలకు చెందిన 1,48,704 మంది రైతులు, 6,749 మంది రిటెయిలర్లు పట్టు సాగుపై ఆధారపడి ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి.

పట్టు దారాలు తీసే యంత్రాల వద్ద ఉద్యోగిని

మైసూరు పట్టు చీరల రంగుల హరివిల్లు

రాజ్‌భవన్.. ఇక లోక్‌భవన్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాజ్‌భవన్‌ను ఇకపై లోక్‌భవన్‌గా వ్యవహరిస్తామని గవర్నరు కార్యాలయం కార్యదర్శి బుధవారం ప్రకటించారు. గవర్నరు థావర్‌చంద్ గహ్లోత్ ఆమోద ముద్ర పడిన వెంటనే ఈ మార్పు అమలులోకి వచ్చింది. కేంద్ర హోం శాఖ నుంచి గత నెల 25న వచ్చిన ఆదేశాలతో లోక్‌భవన్, కర్ణాటక పేరును మార్చారు. ఇకపై అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలను లోక్‌భవన్- కర్ణాటక అని చేయాలని అధికారులు సూచించారు.

నలుగురు పోలీసులపై వేటు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : వివేకనగర నివాసి పీజీ దర్శన్ (23) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతికి సంబంధించిన వివేకనగర ఠాణా ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్, ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని హోంశాఖ ఉన్నతాధికారులు బుధవారం ధ్రువీకరించారు. మద్యం తాగి, స్థానికులతో గొడవపడిన ఆరోపణలపై వివేకనగర ఠాణా పోలీసులు ఆ యువకుడిని నవంబరు 12న అదుపులోకి తీసుకున్నారు. ఠాణాలో తీవ్రంగా కొట్టడంతో గాయపడిన బాధితుడ్ని నగరశివార్లలోని పునరావాస కేంద్రానికి నవంబరు 16న పంపించారు. అక్కడే అతను 26న మరణించాడు. పోలీసులు తీవ్రంగా కొట్టడం, ఇతర ఆరోగ్య సమస్యలతో మరణించాడని అతని తల్లి చేసిన ఫిర్యాదుతో దర్యాప్తును సీఐడీకి అప్పగించారు. పోలీసులు, అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించి, వారిని సస్పెండ్ చేశారు.

దర్శన్ డబ్బు ఐటీ పాలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసు దర్యాప్తు సందర్భంలో కీలక నిందితుడు నటుడు దర్శన్ నివాసంలో పోలీసులు రూ.82 లక్షల నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ నగదును తమకు ఇప్పించాలని దర్శన్ భార్య విజయలక్ష్మి న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. నగదు వివరాలను ఇప్పటికీ చెప్పకపోవడంతో, దాన్ని తమకు అప్పగించాలని ఐటీ శాఖ అధికారులు 57వ సీసీహెచ్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ పూర్తి చేసి ఆ నగదును ఐటీ అధికారులకు అప్పగించాలని సిట్ అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు.

అగ్నివీరుల ప్రదర్శన భళా!

గౌరవ పతాకాన్ని అందుకుంటున్న అగ్నివీరుడు

బెళగావి, న్యూస్‌టుడే : మరాఠా లైట్ ఇన్‌ఫ్యాంట్రీ రెజిమెంటల్ సెంటర్‌లో 31 వారాల పాటు బెళగావి శిబిరంలో శిక్షణ ముగించుకున్న 484 మంది అగ్నివీరులు బుధవారం నిర్వహించిన ప్రదర్శన, ప్రత్యేక కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. మేజర్ జనరల్ హరి భాస్కరన్ పిళ్లై వారి నుంచి గౌరవ వందనాన్ని అందుకున్నారు. దేశ సేవకు శ్రమిస్తామని అగ్నివీరులకు ఆయన ప్రమాణ వచనాన్ని బోధించారు. శిక్షణ సమయంలో ప్రతిభ, కౌశల్యాలను ప్రదర్శించిన అగ్నివీరుడు పవన్ యల్లకూరికి కవాతుకు నేతృత్వం వహించాడు. నాయక్ యశ్వంత్ ఘాడ్గే వీసీ పతకాన్ని అందుకున్నారు. భారత సైన్యంలో సేవలకు ముందడుగు వేయడం జీవితంలో మహా విజయానికి సంకేతమని యువతకు సందేశమిచ్చారు.

ప్రత్యేక ప్రదర్శనతో విశేషంగా ఆకట్టుకున్న అగ్నివీరులు

దేశసేవకు ముందడుగు

బెంగళూరులో కవాతు చేస్తున్న అగ్నివీరులు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : మద్రాసు ఇంజినీరింగ్ గ్రూపులో ఆరో బ్యాచ్‌లో 788 మంది అగ్నివీరులు బెంగళూరు కేంద్రంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు రెండున్నర శతాబ్దాలకు పైగా దేశ సేవలో ఉన్న మద్రాస్ స్యాపర్స్ స్ఫూర్తిని అలవర్చుకుని దేశ సేవకు సిద్ధం అయ్యారని బ్రిగేడియర్ అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. తమ కుటుంబంలోని యువతను దేశ సేవకు పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గౌరవ పతకాలు, అగ్నివీరులకు తంబి స్యాపర్ ప్రమాణ పత్రాలను ఆయన వితరణ చేశారు.

ఆ నలుగురి పయనం.. చీకటిలోనే చితికిపోయింది

బాగలకోటె, న్యూస్‌టుడే : చిమ్మచీకటి. ఆపై మంచు. ఎంత పెద్ద రహదారైనా ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లే కనిపించే వాతావరణంలో ఆ నలుగురి పయనం సిద్ధాపురలో ప్రారంభమైంది. గమ్యస్థానం.. బాగల్‌కోటెకు చేరేలోగా మధ్యలోనే ఆగిపోయింది. జమఖండి తాలూకా సిద్ధాపుర సమీపాన బుధవారం వేకువజామున సంభవించిన రోడ్డుప్రమాదంలో నలుగురు యువకులు దుర్మరణం చెందారు. మృతులను సిద్ధాపుర గ్రామానికి చెందిన విశ్వనాథ్ (17), ప్రవీణ్ (22), గణేశ్ (20), ప్రజ్వల్ (17)గా గుర్తించారు. చక్కెర పరిశ్రమకు చెరకు తరలిస్తున్న ట్రాక్టర్లను వరుసగా నిలబెట్టి ఉండగా, వెనుక నుంచి వెళ్లి ఢీకొనడంతో ఒక ట్రాక్టర్ ట్రాలీ కిందకు కారు చిక్కుకుపోయింది. ప్రమాద తీవ్రతకు కారులో ఉన్న నలుగురూ అక్కడికక్కడే మరణించారు. జమఖండి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ట్రాక్టరు ట్రాలీ కిందకు వెళ్లిన కారు

నకిలీ ఈడీ అధికారుల ఆటకట్టు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : తాము ఈడీ అధికారులమని బెదిరిస్తూ ఓ నగల వ్యాపారిని అపహరించి ఆభరణాలు, నగదు దోచుకుని పరారైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన అంకుశ కదం, చంద్రశేఖర్, జిగ్నేశ్ కుమార్, విలాస్ అనే నిందితులను సీసీబీ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి 56.26 గ్రాముల ఆభరణాలు, రూ.60 వేల నగదు, ఏడు చరవాణులు జప్తు చేసుకున్నారు. పాత బస్టాండ్ సమీపంలో నగల వ్యాపారి ఉన్నప్పుడు అతణ్ని అపహరించి రూ.2 లక్షల నగదు, 2.942 కిలోల ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు తీవ్రం చేశారు.

సూరజ్ కేసు.. పునఃవిచారణ

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఒక యువకుడిపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ సూరజ్ రేవణ్ణ కేసులో ప్రత్యేక దర్యాప్తు దళం దాఖలు చేసిన బి.రిపోర్టును 42వ ఏసీజేఎం న్యాయస్థానం బుధవారం తోసిపుచ్చింది. మరోసారి సమగ్రంగా దర్యాప్తు చేసి డిసెంబరు 29లోగా మరోసారి నివేదికను అందించాలని న్యాయమూర్తి ఆదేశించారు.
● తనకు బెయిలు ఇవ్వాలని, జీవిత ఖైదు శిక్షపై స్టే ఇవ్వాలని కోరుతూ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ప్రజ్వల్‌కు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదును విధించింది. మరికొన్ని కేసులు ప్రజ్వల్‌పై ఉన్నాయని, బెయిలు ఇవ్వకూడదని ప్రత్యేక దర్యాప్తు దళం తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని జస్టిస్ కేఎస్ ముదగల్, జస్టిస్ టి వెంకటేశ్ నాయక్‌ల పీఠం ప్రజ్వల్ వేసుకున్న అర్జీలను తోసిపుచ్చింది.

విమానాశ్రయంలో గంజాయి

బెంగళూరు (గ్రామీణం): మలేసియా నుంచి అక్రమంగా 4.9 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి తీసుకువస్తున్న ఒక ప్రయాణికుడిని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. జప్తు చేసుకున్న హైడ్రోపోనిక్ గంజాయి విలువను రూ.1.71 కోట్లుగా అంచనా వేశారు. రెండో టెర్మినల్ వద్ద గత సోమవారం అతణ్ని అరెస్టు చేసి, విచారణ చేపట్టామని బుధవారం ఇక్కడ ధ్రువీకరించారు.

సర్కారు ఆదేశాలను ప్రశ్నిస్తూ అర్జీ

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : అన్ని సంస్థల్లో పని చేస్తున్న మహిళలకు రుతుచక్రంలో ఉన్నప్పుడు ఒక రోజు సెలవు ఇస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ప్రశ్నిస్తూ బెంగళూరు హోటళ్ల సంఘం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కార్మిక శాఖ 2025 నవంబరు 20న వెలువరించిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సంఘం అర్జీ వేసుకుంది. ఇప్పటికే కార్మికులకు ఆరోగ్యం, పని వేళల్లో సురక్షత, వారంలో ఒక రోజు సెలవు, పండగల సమయంలో సెలవులు తదితరాలను ఇస్తుండగా, ఇప్పుడు అదనంగా ఏడాదిలో 12 రోజులు వేతనంతో కూడిన సెలవు ఇవ్వడం తమకు భారంగా ఉంటుందని సంఘం ప్రతినిధులు తమ అర్జీలో పేర్కొన్నారు. ఇదే వారంలో అర్జీ విచారణకు వస్తుందని సంఘం తరపు న్యాయవాదులు బుధవారం ఇక్కడ వెల్లడించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

అభివృద్ధే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం

వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ

గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో నేతలు

బళ్లారి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్ పేర్కొన్నారు. సండూరు, తాలూకా పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో విఠలాపురం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సంకల్ప సమర్పణ సమావేశం-2025ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. నా రాజకీయ జీవితం విఠలాపురం గ్రామం నుంచి ప్రారంభమైంది. అనంతరం 2004లో సండూరు ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి విధానసభకు పంపారు. ఈ గ్రామం ప్రజలు లోవోల్టేజ్‌తో ఇబ్బందులు పడే వారు విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి గ్రామంలో వెలుగులు నింపినట్లు వివరించారు. విడతల వారీగా నిధులు విడుదల చేసి, జిల్లాలోనే సండూరు తాలూకాను ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. తుంగభద్ర జలాశయం నుంచి 80 గ్రామాల్లో 80 వేల ఇళ్లకు తాగునీటి పథకాన్ని మా ప్రభుత్వం అమలు చేసింది. ఈ పథకం అమలు చేయడం ద్వారా తాలూకా మరింత అభివృద్ధి చెందుతోందని మంత్రి వివరించారు. ఏటా అభివృద్ధి కోసం రూ.60వేల కోట్లను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్ మాట్లాడుతూ 2004లో సండూరు తాలూకా అభివృద్ధి కోసం రూ.4,700 కోట్లు విడుదల అయ్యాయి. నంజుండప్ప నివేదిక ప్రకారం సండూరు తాలూకా అత్యంత వెనుకబడిన ప్రాంతమన్నారు. తాలూకాలో 132 గ్రామాలు, రూ.425 కోట్లతో తాగునీటి సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో క్లినిక్ ఆన్ వీల్ పథకం ద్వారా ఇంటింటికి మెరుగైన చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు. లోక్‌సభ నిధులతో క్షేత్రంలో ఎనిమిది తాలూకాల అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ మాట్లాడుతూ తాలూకాలో మౌలిక సౌకర్యాలైన తాగునీరు, రహదారులు, ఆరోగ్య, శిక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతంలో 82 మంది బాలికలు పదోతరగతి అనంతరం ఉన్నత శిక్షణకు దూరమయ్యారని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బాలికలకు ఇబ్బంది లేకుండా విఠలాపురం గ్రామంలో పదవీ పూర్వ కళాశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముఖ్యమంత్రి సండూరులో బీఎస్సీ నర్సింగ్ కళాశాలకు అనుమతి ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అనంతరం రాష్ట్ర ఖనిజ మండలి ఉపాధ్యక్షుడు హెచ్.లక్ష్మణ ఈ ప్రాంతం అభివృద్ధి గురించి మాట్లాడారు. అనంతరం సండూరు తాలూకాలో పాఠశాల, కళాశాల నిర్మాణానికి భూమిని దానం చేసిన వారిని సన్మానం చేశారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ ఎస్.లాడ్

లబ్ధిదారులకు వితరణ

తాలూకాలో రూ.89.64 కోట్లతో 36 గ్రామాలకు బహుగ్రామ తాగునీటి పథకం, రూ.39 కోట్లతో అంతపురంలో 110/11కె.వి. విద్యుత్తు సరఫరా కేంద్రం, రూ.2 కోట్లతో విఠలాపురంలో 33/11కె.వి. విద్యుత్తు సరఫరా కేంద్రం, నాలుగు గ్రామపంచాయతీల్లో రూ.6.60 కోట్లతో విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులకు సంతోష్ లాడ్ భూమిపూజ చేశారు. వివిధ మహిళ సంఘాలకు ప్రభుత్వ పథకాలు నుంచి చెక్కుల వితరణ, గర్భిణులకు ఒడినింపే కార్యక్రమం, వ్యవసాయ పరికరాలు, కార్మికశాఖ నుంచి అసంఘటిత కార్మికులకు స్మార్ట్ కార్డులు, డా.బి.ఆర్.అంబేడ్కర్, దేవరాజ అరసు మండలి నుంచి ఎంపికైన లబ్ధిదారులకు పథకాలు, రెవెన్యూ శాఖ నుంచి ఎంపికైన లబ్ధిదారులకు పింఛను అందజేశారు. ముండరగి నాగరాజు, చిదానందప్ప, నూరుద్దీన్, కె.ఎస్.ఎల్.స్వామి, అక్షయ్ అశోక్ లాడ్, హొన్నూరస్వామి, రమేష్, వరలక్ష్మి, రుద్రేశ్, నాగేశ్, ఏసీ రాజేష్ పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకోవాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ

బళ్లారి, న్యూస్‌టుడే: పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలను ఉలకరాక చేసి మాట్లాడటం సరికాదు. ప్రతిపక్షాలు నాటకాలు వేయడం లేదు. 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నాటకాలు వేస్తూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. బళ్లారి నగర పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ప్రధాని వైఖరి సరిగ్గా లేదు. పార్లమెంట్‌లో ప్రజల సమస్యలు చర్చించడం కాదు. 2014 ఎన్నికల ముందు డాలర్ విలువ రూ.62 ఉంటే ప్రధాని లప్తె విమర్శలు చేశారు. నేడు డాలర్ మారకపు రేటు రూ.87.5 ఉంది. రూపాయి విలువ మరింత పడిపోయింది. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటీ నెరవేర్చలేదు. ప్రతిపక్షాలపై పరోక్షంగా స్వతంత్ర సంస్థలతో దాడి చేయిస్తున్నారని ఆరోపించారు. వాజ్‌పేయీ ఆరేళ్ల ప్రధానిగా ఉన్నారు. ఏనాడు ఇలాంటి వాటికి పాల్పడలేదని, కక్షసాధింపులకు పాల్పడలేదన్నారు. నేడు ప్రధాని కార్యాలయానికి సేవా తీర్థ్ తదితర పేర్లు మార్చి పార్లమెంట్‌పై తన ముద్ర ఉండటానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌షా ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో రిమోట్‌గా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు.

కర్ణాటకలో భాజపాకు అవకాశం ఇవ్వొద్దు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయిలో మెజార్టీ ఉంది. ముఖ్యమంత్రి సీటు కోసం సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్ పార్టీలో చీలికలు తేవడం సరికాదు. సిద్ధరామయ్య అహింద నేత, డి.కె.శివకుమార్ ట్రబుల్ షూటర్‌గా పేరు ఉంది. మీ ఇద్దరి కీచులాటలో మతతత్వ పార్టీ భాజపా లబ్ధిపొందడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. దేశంలో రాజకీయ పరిస్థితులు సరిగ్గా లేవు. ఇలాంటి అవకాశాలు భాజపాకు ఇవ్వకుండా పార్టీ అధిష్ఠానం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని రామకృష్ణ సలహా ఇచ్చారు.

గేట్లు ఏర్పాటు చేయాలి

తుంగభద్ర జలాశయానికి చెందిన 19వ గేటు 2024 అక్టోబరు 10న కొట్టుకుపోయింది. నేటి వరకు గేట్లను ఏర్పాటు చేయక పోవడంతో ఈ ఏడాది రైతులు రెండో పంట కోల్పోయే పరిస్థితి నెలకొందని రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాశయం గేట్లను మార్చాలని ఇంజినీరింగ్ నిపుణుడు కన్నయ్యనాయుడు పరిశీలించి నివేదిక అందజేశారు. తుంగభద్ర మండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గేట్లు అమరికలో ఆలస్యమైందని ఆయన విమర్శించారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం: మంత్రి తంగడగి

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి శివరాజ్ తంగడగి

కంప్లి, న్యూస్‌టుడే: కనకగిరి విధానసభ క్షేత్రంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి తెలిపారు. బసవణ్ణ క్యాంపు - సన్నాపుర రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మైలాపుర - బసాపుర రోడ్డుకు రూ.5 కోట్లు, ఈశిగనూరు - సిద్ధాపుర రోడ్డుకు రూ.13 కోట్లు మంజూరయ్యాయి. రెండున్నర ఏళ్లలో క్షేత్రంలో రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరయ్యాయన్నారు. కారటగిలో బస్ డిపో నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో భూమి పూజ చేపడతామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శరణేగౌడ మాలిపాటిల్, కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ ఆరళి, దేవప్ప బావికట్టి, శివారెడ్డి నాయక్, బసవేశ్వర రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

న్యాయవాదుల సహకారంతోనే వేగంగా తీర్పులు

న్యాయవాదులను సన్మానిస్తున్న న్యాయమూర్తులు, తదితరులు

బళ్లారి కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కక్షిదారులు తమ కేసుల్లో త్వరగా తీర్పులు రావాలని కోరుకుంటున్నారు. త్వరితగతిన తీర్పులు రావటానికి న్యాయవాదుల సహకారం చాలా అవసరమని బళ్లారి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి.శాంతి పేర్కొన్నారు. బళ్లారి జిల్లా న్యాయవాదుల భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన న్యాయవాదుల దినోత్సవాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. 40 ఏళ్లపాటు న్యాయవాదులుగా పనిచేసిన 15 మందిని సన్మానించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రామబ్రహ్మం మాట్లాడుతూ యువ న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు ఏ విధంగా కక్షిదారులను ప్రశ్నిస్తున్నారో చూసి నేర్చుకోవాలన్నారు. లా పుస్తక పరిజ్ఞానం ఒక్కటే సరిపోదన్నారు. సీనియర్ న్యాయవాది, కర్ణాటక పరిషత్ సభ్యులు కోటేశ్వరరావ్, న్యాయవాదుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఖైదీల నిరసన ఉపసంహరణ

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : సిగరెట్, బీడీల విక్రయాలకు అనుమతించాలని నాలుగు రోజులుగా పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఖైదీలు తమ నిరసనకు స్వస్తి పలికారు. నిరసన వ్యక్తం చేస్తే చట్టప్రకారం చర్య తీసుకోవాల్సి వస్తుందని జైలు అధికారులు హెచ్చరించడంతో ఖైదీలు వెనకంజ వేశారు. జైలు అధికారులు బ్యారక్‌లో తనిఖీలు చేసి ఖైదీలు వద్ద ఉన్న సిగరెట్, బీడీ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అందుకు నిరసనగా ఖైదీలు భోజనం మానేసి నిరసన ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులతో జైలు అధికారులు చర్చించారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధుడి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : జ్ఞానభారతి పోలీసుఠాణా పరిధిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగనహళ్లి నివాసి మధు(74) అనే వృద్ధుడు మృతి చెందారు. రహదారి దాటే సమయంలో వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఆయనను ఢీకొనటంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ప్రమాదానికి కారకుడైన ద్విచక్రవాహనదారుడిని పోలీసులు అరెస్టు చేసి కేసు విచారణ చేపట్టారు.

EENADU Classifieds

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రూ.1.16 కోట్ల నగదు స్వాధీనం

బెంగళూరు (యలహంక): పారిశ్రామికవేత్త ఇంట్లో రూ.1.16 కోట్ల నగదు దొంగిలించి పరారైన ఇద్దరు నిందితులను హెబ్బగూడ పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. చిక్కపేటలో దుస్తుల వ్యాపారి శ్రీనివాసమూర్తి(36) అతడి స్నేహితుడు చిక్కగొల్లరహట్టి నివాసి అరుణ్‌కుమార్(39)లను అరెస్టు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ బుధవారం ఇక్కడ విలేకర్లకు తెలిపారు. జిగణి హులిమంగలలో నివశిస్తున్న సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులు గత నెల 8న కోలారు వెళ్లిన సమయంలో నిందితులు తాళాలు పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించి నగదు దొంగతనానికి పాల్పడ్డారన్నారు. దొంగిలించిన నగదును నిందితులు వివిధ ప్రాంతాల్లో దాచారని, ఆయా ప్రాంతాల్లో పోలీసులు సోదా చేసి మొత్తం నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అప్పులు తీర్చేందుకు దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో నిందితులు అంగీకరించారని డీసీపీ ఎం.నారాయణ వెల్లడించారు.

రూ.70 లక్షల సొత్తు జప్తు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు కేజీహళ్లి నివాసి ఇశ్రార్ అహ్మద్ (35)ను కేఆర్‌పురం పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.35 వేల నగదుతో పాటు రూ.70 లక్షల విలువైన 504 గ్రాములు బంగారు నగలు, 1460 గ్రాములు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శివాజీనగర, కేజీహళ్లి, హెచ్‌బీఆర్ లేఅవుట్, డీజీహళ్లి తదితర ప్రాంతాల్లో 17కు పైగా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

120 చరవాణుల సీజ్

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ఒంటరిగా సంచరిస్తున్న పాదచారులను బెదిరించి వారి వద్ద ఉన్న చరవాణులను దొంగిలించి పరారవుతున్న నిందితులు పర్వేజ్‌ఖాన్(29), జుబేరుద్దీన్(28), సద్దాం హుసేన్(30), అమ్జద్ పాషా(40)లను గోవిందరాజనగర పోలీసులు అరెస్టు చేశారు. వారు దొంగిలించిన రూ.18 లక్షల విలువైన 120 చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు ద్విచక్రవాహనాల్లో సంచరిస్తూ బెదిరించి చరవాణులను దొంగిలించి పరారవుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పురావస్తుశాఖ ఆదాయానికి కొత్త మార్గం

హంపీ పరిధిలోని వృక్షాల టెండర్

హొసపేటె, న్యూస్‌టుడే: హంపీలో ఆదాయానికి కేంద్ర పురావస్తుశాఖ కొత్త మార్గాన్ని అన్వేషించింది. ఈ శాఖ పరిధిలో స్మారకాలు, గుడులు, గోపురాల వద్ద పెరిగిన చెట్లు, వృక్షాలను టెండర్ వేయడంతో ఆదాయాన్ని సమకూర్చుకునే ప్రక్రియ జరిపేలా ప్రారంభించింది. సుమారు 42 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించిన పర్యాటకనగరి హంపీలో కేంద్ర, రాష్ట్ర పురావస్తుశాఖకు చెందిన పలు స్మారకాలు ఉన్నాయి. ప్రముఖ స్మారకాలన్నీ కేంద్ర పురావస్తు పరిధిలో ఉన్నాయి. వాటి వద్ద, చుట్టూ పెరిగిన పండ్ల చెట్లను వేలం వేయాలన్న కొత్త ఆలోచన ఈ శాఖ అధికారులకు వచ్చింది. ఇన్నేళ్ల వాటివల్ల ఎవరు ఆదాయం పొందేవారో ఎవరికీ తెలియదు. ఇటీవల వాటిపైన ఈ శాఖ అధికారుల దృష్టి సారించి, మొట్టమొదటిసారిగా వాటిని వేలం వేశారు. పలు పండ్ల చెట్లతో ఈ శాఖకు ఈ ఏడాది రూ.3.77 లక్షల ఆదాయం సమకూరింది. కమలాపురకు చెందిన ఓ వ్యక్తి వాటిని వేలంలో దక్కించుకున్నారు. కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో మొత్తం 894 కొబ్బరి చెట్లు, 43 సపోటా, 56 మామిడి, 39 చింతచెట్లు ఉన్నాయి. ఇంతకు ముందు టెండర్ పిలవకుండానే వాటి ఆదాయాన్ని కొల్లగొట్టారని అధికారులు గుర్తించి ప్రస్తుతం టెండర్ ప్రక్రియ పూర్తిచేశారు.

హంపీ పరిసరాల్లో ఏపుగా పెరిగిన వృక్షాలు

మార్మోగిన హనుమనామ స్మరణ

అంజనాద్రి హనుమంతునికి అలంకరణ

గంగావతి, న్యూస్‌టుడే: హనుమనామ స్మరణతో బుధవారం అంజనాద్రి మార్మోగింది. హనుమదీక్ష విరమించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తారు. కొండకు ఇరువైపులా మెట్లదారులు భక్తులతో కిక్కిరిసి పోయాయి. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలు చేస్తూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. దీక్ష విరమించి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. కొండపై హనుమత్ యాగాన్ని నెరవేర్చారు. భక్తుల కోసం జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. దీక్ష చేపట్టిన సుమారు రెండు లక్షల మంది ఆలయాన్ని దర్శించుకున్నారు. గంగావతి పట్టణంలో ఆంజనేయుడి శోభాయాత్రను నిర్వహించారు. స్వామీజీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమమాల దీక్షధారులతో కిక్కిరిసిన అంజనాద్రి

హనుమదీక్ష విరమిస్తున్న భక్తులు

సహ కార్యకర్తల ఆర్థిక మూలాలేంటి?

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ధర్మస్థల, చుట్టుపక్కల ప్రాంతాల్లో యువతులు, మహిళలు అనుమానస్పదంగా మరణించారని, సమగ్ర దర్యాప్తు చేయాలని పోరాటం చేస్తున్న సహ కార్యకర్తల ఆర్థిక మూలాలు, అతని నెట్‌వర్క్‌ను ప్రశ్నిస్తూ వచ్చిన అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ విచారణ చేపట్టారు. సహ కార్యకర్తలు మహేశ్ శెట్టి తిమరోడి, గిరీశ్ మట్టణ్ణనవర్, టి.జయంత్, ఎండీ సమీర్ తదితరుల ఆర్థిక మూలాలపై దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ బెంగళూరు నివాసి, మంజునాథుని భక్తుడు తేజస్ గౌడ అర్జీ వేసుకున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టి తమకు నివేదిక ఇవ్వాలని దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీకి న్యాయమూర్తి తాఖీదులు జారీ చేశారు. తేజస్‌తో పాటు, వివిధ ప్రాంతాలకు చెందిన భాస్కర్ బడెకొట్టు, సురేంద్ర ప్రభు, ధనకీర్తి అరిగలు వేసుకున్న అర్జీలన్నింటినీ ఒకటిగా చేసి న్యాయమూర్తి విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేశారు.

నేత్రపర్వం ..పవమాన హోమం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: సిరుగుప్ప రోడ్డులోని యంత్రోద్ధారక రాఘవేంద్ర మఠంలో బుధవారం పవమాన హోమం, రథోత్సవం తదితర పూజలు వైభవంగా జరిపారు. హనుమద్ వ్రతం నిర్వహించారు. రాఘవేంద్రస్వామి బృందావనానికి, యంత్రోద్ధారక ఆంజనేయస్వామికి విశేష అభిషేకాలు చేశారు. పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉత్సవ విగ్రహన్ని రథంలో ఉంచి ఊరేగించారు. మఠం వ్యవస్థాపకులు బలరామ ఆచార్, పవన్ ఆచార్, తదితరులు పాల్గొన్నారు. రామనామక్షేత్రం బాలాంజనేయస్వామి ఆలయంలో అభయ ఆంజనేయుడికి అలంకరించి పూజించారు.

బాలాంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయుడికి విశేష అలంకరణ

యంత్రోద్ధారకుడికి పుష్పాలంకరణ

కృష్ణుడి చుట్టూ ఎవరా రాధలు?

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : హొసకోటె సమీపంలోని బండెపురకు చెందిన ఎస్.కృష్ణన్ 1986లో కన్నుమూశారు. ఆయన పేరిట 12 ఎకరాల భూమి ఉండేది. ఆ సమయంలో ఆ భూమి విలువ రూ.60 వేలు.. ఇప్పుడు రూ.20 కోట్లకు చేరుకుంది. కృష్ణన్ మరణానంతరం ఆ ఆస్తి తమదేనంటూ నలుగురు మహిళలు ముందుకు వచ్చారు. కృష్ణన్ భార్య రాధను తామేనంటూ వారు నలుగురూ పత్రాలు, ఫొటోలు, కొన్ని ఆధారాలను ప్రదర్శించారు. తాలూకా, బెంగళూరు గ్రామీణ జిల్లా న్యాయస్థానాల్లో సుమారు 38 ఏళ్ల పాటు కేసు విచారణ కొనసాగింది. కృష్ణన్ తమను రహస్యంగా వివాహం చేసుకున్నాడని, తామే ఆ రాధ అంటూ న్యాయస్థానాల్లో వాదనలు కొనసాగించారు. నలుగురికీ ఆస్తిలో హక్కు వస్తుందని ఆయా కోర్టుల్లో తీర్పులు వచ్చాయి. తప్పుడు దాఖలాలతో ఆస్తిపై వాటా కోసం ఇతరులు వస్తున్నారంటూ ఒకరిపై మరొకరు ఠాణాల్లో కేసులు పెట్టుకున్నారు. దిగువ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ప్రశ్నిస్తూ ఆ నలుగురు రాధలు కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే కోర్టు ముందు హాజరు కాగా, మరో మహిళ తరఫున న్యాయవాది హాజరయ్యారు. ఆ మహిళలను కృష్ణన్ నిజంగా వివాహం చేసుకున్నాడా? కేవలం వారితో సంబంధాలు మాత్రమే ఉన్నాయా? అనే అంశం గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు. మృతుని నిజమైన భార్య, అతని వారసులకు మాత్రమే ఆ భూమిపై హక్కులు ఉంటాయని సంబంధిత న్యాయమూర్తి పేర్కొన్నారు. హైకోర్టులో వివాదం కొనసాగుతున్న సమయంలోనే దావా వేసుకున్న మహిళల్లో ఒక రాధ, ఆ భూమిలో అపార్ట్‌మెంట్లను నిర్మించేందుకు ఓ నిర్మాణ సంస్థతో 2023 ఆగస్టు 14 ఒప్పందాలను కుదుర్చుకుంది. తానే భార్యను అంటూ ముందుకు వచ్చిన మరో రాధ.. ఆ భూమికి సంబంధించి 1978 నుంచి పత్రాలు ఉండగా, రెండో రాధ వద్ద గిఫ్ట్ డీడ్ ఉంది. దానిపై అనుమానాలు ఉన్నాయి. అసలు భార్యను తానేనని, ఆ భూమిపై హక్కులు తనకే రావాలని కొన్నేళ్ల కిందట మూడో రాధ దావా వేయగా.. నాలుగో రాధ కూడా తానే అసలైన భార్యను అని ఇటీవల తన న్యాయవాదితో కేసు వేసింది. న్యాయస్థానం ఆదేశాలతో హొసకోటె పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మతతత్వ పార్టీ భాజపాను ఇంటికి పంపుదాం

సీపీఐ శతమానోత్సవంలో నేతల ఉద్ఘాటన

బళ్లారి, న్యూస్‌టుడే: ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో కీలుబొమ్మగా పనిచేస్తున్న మతతత్వ పార్టీ అయినా.. భాజపాను ఇంటికి పంపించాలని కార్యక్రమంలో తీర్మానం చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాథి సుందరేశ్ వెల్లడించారు. పార్టీ శతమానోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతా బుధవారం ఉదయం బళ్లారికి చేరుకుంది. ఈ సందర్భంగా గాంధీభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వందేళ్ల క్రితం సీపీఐ పేదలు, కూలీలు, కార్మికులు, మహిళలు హక్కులు, అంటరానివారి హక్కుల కోసం పోరాటం చేయడానికి ఆవిర్భవించిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల ముందు భూస్వాములు, హిందువులు, బ్రాహ్మణ సంరక్షణ కోసం పుట్టుకొచ్చిందన్నారు. నేడు సీపీఐ రాష్ట్రంలో ఇళ్లు లేని 27 లక్షల మందికి స్థలాలు, పక్కా గృహాలు, వ్యవసాయ భూమి పంపిణీ కోసం, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధమైందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా కార్మికులకు హక్కులకు భంగం కలిగించడానికి కొత్త చట్టాలు తెచ్చిందన్నారు. వాటి కోసం పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. భాజపా ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం లేదు. పేదలకు వ్యవసాయ భూమి ఇవ్వడం లేదు. రైతులకు అప్పులు తీర్చడం లేదు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడం లేదు. తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కాల్సి వచ్చిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాల భూమి కట్టపెడుతోంది. బ్యాంకు రుణాలను మాఫీ చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం లూటీ చేస్తోందన్నారు. నవంబరు 30న కేజీఎఫ్ నుంచి శతమానోత్సవ జాతా ప్రారంభమైందని, ఈ నెల 23న బెంగళూరులో ముగుస్తున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ భాజపాకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తోంది. రైతులు పండించిన ధాన్యాలకు మద్దతు ధర కోసం ఆందోళన చేయక తప్పదన్నారు. సీపీఐ చేస్తున్న ఆందోళనకు తమ మద్దతు ఉంటుందన్నారు. సీపీఐ నాయకురాలు చంద్రకుమారి మాట్లాడుతూ మహిళలు, కార్మికులు, విద్యార్థులు హక్కుల కోసం పోరాటం చేయడానికి ఏకతాటిపైకి రావాలన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.నాగభూషణరావ్, జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నేతలు తాడిపత్రి గోవింద విఠల్, సత్యబాబు, దేవదాస్, సంతోష్, చెన్నప్ప, కట్టె బసప్ప, తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన కార్మికులు, కార్యకర్తలు, మహిళలు

ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాథి సుందరేశ్

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్

(c) eenadu

తుంగభద్ర స్వచ్ఛత అందరి బాధ్యత

అభియాన కరపత్రాలు ప్రదర్శిస్తున్న వ్యవసాయ కూలీలు

కంప్లి, న్యూస్‌టుడే: తుంగభద్ర నది రోజురోజుకూ కలుషితమవుతోంది. నది స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తుంగభద్ర అభియాన సంచాలకుడు వై.మాదవ రెడ్డి పేర్కొన్నారు. కంప్లికోట అరటి తోట వద్ద బుధవారం ఆయన వ్యవసాయ కూలీలకు తుంగభద్ర స్వచ్ఛత గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. జల జాగృతి - జన జాగృతి నినాదంతో మూడో భద్ర అభియాన మూడో విడత పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. కూలీలు అభియానకు మద్దతు పలికారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

రాష్ట్రస్థాయి పోటీలకు 'బెస్ట్' కళాశాల విద్యార్థుల ఎంపిక

బళ్లారి: బీదర్ జిల్లా బసవ కల్యాణలో జరిగిన విభాగ స్థాయి సాంస్కృతిక పోటీల్లో బళ్లారి బెస్ట్ పదవీ పూర్వ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి తుమకూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీల్లో జానపద నృత్యంలో కుసుమ(ప్రథమ), సద్భావనకర్ సుష్మిత (ద్వితీయ), క్విజ్ పోటీలో ఐశ్వర్య, కావ్య (తృతీయ), ఆంగ్లవ్యాసరచనలో మహాలక్ష్మి(తృతీయ) స్థానంలో నిలిచారు. విజేతలను బుధవారం కళాశాల అధ్యక్షుడు రామప్ప, ఉపాధ్యాయుడు తిలక్‌కుమార్, కార్యదర్శి మస్తాన్ శ్రీనివాసులు, ప్రధానాచార్యుడు వెంకటేశ్వరరావు, ఉపాచార్యుడు శ్రీనివాసరెడ్డి అభినందించారు.

విజయపత్రాలు చూపిస్తున్న పోటీలకు ఎంపికైన విజేతలు, ప్రధానాచార్యుడు, తదితరులు

శరణ సంస్కృతి ఉత్సవానికి తరలిరండి

కారటగి, న్యూస్‌టుడే: జనవరి 14, 15 తేదీల్లో హావేరి జిల్లా కందగల్ లోని గురుమఠం ఆవరణలో జరగనున్న అంబిగర చౌడయ్య 10వ శరణ సంస్కృతి ఉత్సవం, వచన గ్రంథ రథోత్సవానికి గంగామత సముదాయ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని జగద్గురు శాంత భీష్మ చౌడయ్య స్వామీజీ పిలుపునిచ్చారు. కారటగి అంబిగర చౌడయ్య భవనంలో మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఆయన సాన్నిధ్యం వహించి మాట్లాడారు. ఆ రెండు రోజులు శిలా మంటపం, క్యాంస్య విగ్రహ ఆవిష్కరణ, వేదవ్యాస మహర్షి కల్యాణ మంటపం ప్రారంభం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవ గోడ పత్రికలను విడుదల చేశారు. గంగామత మాజీ అధ్యక్షుడు ఎస్. బసవరాజ్, గంగామత సముదాయ తాలూకా అధ్యక్షుడు ధిక్కియప్ప సంగటి, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శరణ సంస్కృతి ఉత్సవ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీ, గంగామత సముదాయ నాయకులు

కళాశాలలో ఎయిడ్స్ జాగృతి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం ఎయిడ్స్ జాగృతి కార్యక్రమం జరిగింది. కళాశాల అంతరిక గుణమట్ట భరవసా కోశ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సుప్రీత భారతి ఎయిడ్స్ నివారణ చర్యలపై మాట్లాడారు. రక్షణ లేని లైంగిక సంపర్కం, హెచ్ఐవీ రక్త వినియోగంతో ఎయిడ్స్ వస్తుందని, హెచ్ఐవీ సోకిన వ్యక్తికి క్రమేణా రోగ నిరోధక శక్తి తగ్గుతుందన్నారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రెడ్డి, కరి బసవ, ఎం.పి. బాలాజీ, చంద్రశేఖర్, అన్నపూర్ణ గుడదూరు, వీరభద్రప్ప పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న డాక్టర్ సుప్రీత భారతి

లక్ష్యం ఉన్నతం.. ఖాళీలు పూరించరేం

● అతిథి ఉపాధ్యాయులే ఆధారం
● కుంటుపడుతున్న విద్యాబోధన

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరిలో మార్పు రావడం, సమాజం అభివృద్ధి చెందే అవకాశం విద్యతోనే సాధ్యపడుతుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రతి ఒక్కరూ పాఠశాల వైపు అడుగులు వేయాలని ప్రభుత్వాలు చెబుతున్నా.. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వెంటాడుతోంది. ఎక్కువ పాఠశాలలు అతిథి ఉపాధ్యాయులపై ఆధారపడ్డాయి. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యాశాఖాధికారులు ప్రయత్నాలు చేస్తున్నా ఉపాధ్యాయ ఖాళీలు వారికి చుక్కలు చూపుతున్నాయి.

విద్యాశాఖ కార్యాలయం

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలే కాకుండా ప్రధానంగా ఉపాధ్యాయుల కొరత ఉంది. 1 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 720 పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు 74, ప్రైవేట్ పాఠశాలలు 439, ఇతర వసతి గృహాలు 72 ఉన్నాయి. విద్యార్థులకు సరిపడే విధంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో బోధన జరగక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మొత్తం 4,200 మంది ఉపాధ్యాయులకుగాను 2,319 మంది మాత్రమే ఉన్నారు. ఉన్నత పాఠశాలల్లో మొత్తం 1,198 మందికి 711 మందే పనిచేస్తున్నారు. 487 మంది అతిథి ఉపాధ్యాయులుగా తీసుకున్నారు.

పాఠశాలల వారీగా ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు

తాలూకా	ప్రభుత్వ పాఠశాలలు	ప్రభుత్వ గుర్తింపు పాఠశాలలు	ప్రైవేట్ పాఠశాలలు	ఇతర పాఠశాలలు	మొత్తం
బళ్లారి పూర్వ	174	19	117	12	336
బళ్లారి పశ్చిమ	191	30	174	26	408
సండూరు	169	15	54	18	247
సిరుగుప్ప	186	10	74	16	278
మొత్తం	720	74	439	72	1269

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 1,269 ఉన్నాయి. వీటిలో మొత్తం 1,21,076 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

బోధనకు ఆటంకం లేకుండా చర్యలు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అతిథి ఉపాధ్యాయులను తీసుకున్నాం. నిబంధనల ప్రకారం అర్హులైన అభ్యర్థులకు పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి తీసుకున్నాం. ఎక్కువ పాఠశాలలు అతిథి ఉపాధ్యాయులపైనే ఆధారపడ్డాయి.

- ఉమాదేవి, విద్యాశాఖాధికారి బళ్లారి

భక్తిశ్రద్ధలతో పుణ్యస్మరణ

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: కురుగోడు సమీపంలోని సిద్ధరాంపురం గ్రామంలో వెలసిన శ్రీశైలం సద్గురు సిద్ధేశ్వర తాతన వర 21వ పుణ్యస్మరణ కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం తాతకు ప్రత్యేక పూజలు చేశారు. తరలి వచ్చిన భక్తులు దర్శనం చేసుకున్నారు. గురువారం ఉదయం తాతకు రుద్రాభిషేకం, వివిధ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రస్టీ సభ్యులు తెలిపారు. ఎమ్మిగనూరు వామదేవ మహంత రాజదేశీకేంద్ర శివాచార్య, ఉటకనూరు మరిబసవ రాజ రాజదేశీకేంద్ర శివాచార్య హాజరవుతారని పేర్కొన్నారు.

తాతకు విశేష అలంకరణ

విద్యతోనే జీవితానికి వెలుగు

బళ్లారి గ్రామీణ,బళ్లారి: ఎన్ని కష్టాలు వచ్చినా..ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా చదువుకుంటేనే జీవితంలో మార్పు వస్తుందని, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని ఉడుపి పెజావర మఠాధిపతి విశ్వప్రసన్న తీర్థస్వామీజీ పేర్కొన్నారు. బళ్లారి శారద విద్యాపీఠం 32వ వార్షికోత్సవం మంగళవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ విద్య, సంస్కృతి, సంప్రదాయాలు ముఖ్యమన్నారు. గురువులు, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. పాఠశాల ఉపాధ్యక్షురాలు డా. నాగరత్న పాఠశాల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు కవిత వాదిరాజ్ పదో తరగతిలో ఉత్తీర్ణత, బోధన వంటి విషయాలను వివరించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన , వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బ్రాహ్మిన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు డా. నాగరత్నజోషి సభ్యులు హరికుమార్, డా. సుయజ్ఞజోషి, నాగరాజ్, కార్పొరేటర్ అశోక్, ఉపాధ్యాయులు రేఖ, కీర్తన, సహన, కల్పన, లక్ష్మీసుధ, సీమాదేశ్‌ముఖ్, వారుణి, మాధవి, భావన, విజయలక్ష్మీ, నేత్ర, గీతాలక్ష్మీ, రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న విశ్వప్రసన్న తీర్థస్వామీజీ, తదితరులు

దేశభక్తి పాటలకు బాలికల నృత్యం

జై హనుమాన్ పాటకు నృత్యం

ఉద్యోగాలివ్వమంటే..లాఠీ రుచి చూపిస్తారా?

హొసపేటె, న్యూస్‌టుడే: ఉద్యోగావకాశాలు కల్పించమని నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులకు లాఠీ రుచి చూపిస్తారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యమని నిరుద్యోగ నిర్మూలనా పోరాట సమితి ప్రముఖులు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బుధవారం సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆందోళనకు నేతృత్వం వహించిన సమితి జిల్లా సంచాలకుడు శ్రీనివాస్ మరబ్బిహాళ్ మాట్లాడుతూ ఖాళీ ఉన్న ప్రభుత్వ ఉద్యోగ స్థానాలను కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల నుంచి, రాష్ట్ర ప్రభుత్వం 6 ఏళ్ల నుంచి భర్తీ చేయలేదని వాపోయారు. ఏటా వందలాది మంది యువకులు డిగ్రీ, ఇంజినీరింగ్, వైద్య, డిప్లొమా కోర్సులు పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారు, వారి చదువులకు సరిపడే ఉద్యోగాలు దొరక్క కుదేలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉద్యోగాలివ్వాలని మొన్న ధార్వాడలో నిరసన చేస్తున్న యువకులపై లాఠీఛార్జ్ చేసి, అరెస్టు చేయడం దారుణమన్నారు. ప్రముఖులు అరుణ్‌భగత్, ప్రకాశ్ బసవనదుర్గ, హడగలి పాలాక్ష, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నిరుద్యోగ నిర్మూలనా పోరాట సమితి సభ్యులు

పవిత్రమైంది ఉపాధ్యాయ వృత్తి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: అన్ని ఉద్యోగాల్లో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని విద్యాశాఖాధికారి గుర్రప్ప పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నీలకంఠేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుడు హెచ్.జె.శ్రీధర్ పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. ఈ వృత్తి జీవితంలో తృప్తినిస్తుందని పేర్కొన్నారు. శ్రీధర్ ఉత్తమ బోధనతో పాటు పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్ది, ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా, తాలూకా అధ్యక్షుడిగా ఉపాధ్యాయుల సమస్యల సాధనకు శ్రమించారన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ దంపతులను అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు లింగప్ప, కార్యదర్శి హనుమన్‌గౌడ, నోడల్ అధికారి తమ్మనగౌడ, సంఘం మాజీ అధ్యక్షులు అరుణ్‌ప్రతాప్‌రెడ్డి, సూర్యకాంత రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యాశాఖాధికారి గుర్రప్ప

దివ్యాంగుల అభివృద్ధికి కృషి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని, మేయర్ పూజారి గాదెప్ప తదితరులు.. హాజరైన దివ్యాంగులు

బళ్లారి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతి ఒక్కరూ వారి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని పిలుపునిచ్చారు.. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, న్యాయసేవా ప్రాధికార సంస్థ, దివ్యాంగుల, వృద్ధుల సాధికారత విభాగం, మహిళ-శిశు అభివృద్ధిశాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రంగమందిరంలో ఏర్పాటు చేసిన విశ్వ దివ్యాంగుల దినోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్న వ్యక్తులు అలసిపోయి కష్టతరమైన జీవితాన్ని గడుపుతున్నారు. దివ్యాంగులకు ఎన్ని కష్టాలు, బాధలు వచ్చినా పట్టుదలతో ముందుకు వెళ్తున్నారని అభినందించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు వారు ఏరంగంలో రాణించాలనుకుంటున్నారో తెలుసుకొని మద్దతు ఇవ్వాలన్నారు. మేయర్ పూజారి గాదెప్ప మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో స్వతంత్రంగా జీవించాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. నగర పాలికె బడ్జెట్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. జిల్లా పంచాయతీ ఉప కార్యదర్శి శశికాంత్ శివపురే 15వ ఆర్థిక సంఘం నుంచి దివ్యాంగులకు విడుదల చేసిన నిధులు, ఉపాధి హామీ పథకం వంటి అంశాలను వివరించారు. ఎస్.ఐ.మహంతేష్, మహమ్మద్ రఫీ, అధికారి రామకృష్ణనాయక్, డా.వీరేంద్రకుమార్, లక్ష్మీదేవి, సవిత, కార్తీక్ పాల్గొన్నారు.

అద్భుతమైన శక్తులు ఉన్నాయి

హొసపేటె, న్యూస్‌టుడే: ప్రతి దివ్యాంగుడిలోనూ తెలియని అద్భుతమైన అదృశ్యశక్తి ఉంటుంది. దాన్ని వెలికితీసి ఆ దిశలో వారిని ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. దివ్యాంగులు దేనికీ అధైర్య పడాల్సిన అవసరం లేదు. మీ సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమల్లోకి తీసుకొచ్చింది, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నగరసభ అధ్యక్షుడు ఎన్.రూపేశ్ కుమార్, జడ్పీ ఉపకార్యదర్శి కె.తిమ్మప్ప, అధికారి రామాంజినేయ పాల్గొన్నారు.

హొసపేటె: జ్యోతి వెలిగించి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న డీసీ కవితా మన్నికేరి

హొసపేటె: పట్టణంలో దివ్యాంగుల త్రిచక్ర వాహన ర్యాలీ

రెట్టింపు ధరకు ఇసుక విక్రయమా?

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణంలో ఇసుక, ఇతర నిర్మాణ పరికరాలు రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారని, వాటిని వెంటనే నియంత్రణలోకి తీసుకురావాలని సీఐటీయూ, నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఇదే అంశంపై వారు హొసపేటె సహాయక కమిషనర్ వివేకానందకు వినతిపత్రం సమర్పించారు. ఆందోళనకు నేతృత్వం వహించిన ఆర్.భాస్కర్ రెడ్డి, యల్లాలింగ మాట్లాడుతూ..పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రభుత్వం, ప్రైవేటు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇసుక విక్రయదారులు ధరను అమాంతం పెంచారు. సిమెంట్, ఇనుప చువ్వలు, మొరం ధరలు కూడా విపరీతంగా పెరిగాయని వాపోయారు. దీంతో నిరుపేద, మధ్య తరగతివారు చిన్న ఇల్లు నిర్మించుకోవాలన్న జంకే పరిస్థితి దాపురించిందన్నారు. ట్రాక్టర్ ఇసుక రూ.4వేలు, లారీకి రూ.20వేలదాకా ధర విధిస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. దీనిపై యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మరడి జంబయ్యనాయక, గోపాల్ పాల్గొన్నారు.

సహాయక కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సీఐటీయూ సభ్యులు

6న విద్యుత్తు సరఫరాలో అంతరాయం

బళ్లారి, న్యూస్‌టుడే: కంప్లి జెస్కాం వ్యాప్తిలోని 110/33/11కె.వి. ఉప కేంద్ర వ్యాప్తిలోని వివిధ మరమ్మతులు జరుగుతుండటంతో ఈ నెల 6న ఉదయం 6 నుంచి 11గంటలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎదురవుతుందని జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం పరిధిలోకి వచ్చే దేవసముద్ర, జానూరు, సణాపుర, తిమ్మలాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

3-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1622.43	1629.66
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	542	3,173
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,374	5,580
నీటి నిల్వ (టి.ఎం.సి)	68.412	92.795

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ప్రభుత్వ పదోన్నతి పొందడం బహుకష్టం

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగాల్లో సేవలు అందిస్తూ ఎలాంటి మచ్చ లేకుండా పదోన్నతులు పొందాలంటే కత్తి మీద సాములాంటిదని తహసీల్దార్ గౌసియాబేగం పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఖజానా శాఖ ఉప అధికారిగా విధులు నిర్వహించి, పదోన్నతి పొంది బదిలీపై కురుగోడు సహాయక అధికారిగా వెళ్తున్న పి. అల్లాభక్షి దంపతులను ఉద్యోగుల సంఘం, ఖజానా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సన్మానించారు. ఖజానా శాఖ అధికారి శంకర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి. హుచ్చీరప్ప, ప్రధాన కార్యదర్శి డా. చంద్రకాంత్, రాష్ట్ర పరిషత్ సభ్యుడు హనుమంతప్ప, ఉపాధ్యక్షురాలు అనితా, గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్, ఇతర సభ్యులు, తాలూకా స్థాయి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖజానా సహాయక అధికారి పి.అల్లాభక్షి దంపతులను సన్మానిస్తున్న అధికారులు, సంఘం ప్రతినిధులు

నీటి సంరక్షణ అత్యావశ్యకం

బళ్లారి: చెక్‌డ్యాంలు, కల్వర్టులు, మట్టి కట్టలు, నీటి కుంటలు, ఇతర పనులతో నీటిని భూగర్భంలో ఇంకే విధంగా చేయొచ్చు. ఇది కేవలం అధికారుల బాధ్యత కాదు రైతులు కూడా పూర్తిగా అధికారులతో సహకరించాలని జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ రైతులకు సూచించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం రూపనగుడి గ్రామ పంచాయతీ వ్యాప్తిలోని యళ్ళి, కగ్గల్లు గ్రామాల్లో వాటర్‌షెడ్ మహోత్సవ అభియాన్‌ను జడ్పీ సీఈవో ప్రారంభించి మాట్లాడారు. కొత్త రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రారంభించాలి. పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని మహిళా రైతులు, స్వయం సహాయక బృందాలు ఉపయోగించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ జేడీ సోమసుందర్ మాట్లాడుతూ వాటర్‌షెడ్ అభివృద్ధి కింద పలు పనులు చేసినట్లు వివరించారు. హగరి వ్యవసాయ పరిశోధన కేంద్రం బాధ్యుడు డా. పాలయ్య, శాస్త్రవేత్త డా.రవి, డా.కృష్ణమూర్తి , అధికారులు మంజునాథ్, సముద్రరాజు, గోపాలరెడ్డి, గ్రామపంచాయతీ ఉపాధ్యక్షురాలు లింగమ్మపూజారి, మాజీ అధ్యక్షుడు సోమలింగప్ప, సభ్యులు శంకర్‌గౌడ, పద్మావతి, కరిబసవనగౌడ, బసవనగౌడ, మహాలింగ, లక్ష్మి, ఆదర్శ రైతులు లోకనగౌడ, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, పాలయ్య, రవి, సోమసుందర్

వ్యాపారంలో మెలకువలు కీలకం

బళ్లారి, న్యూస్‌టుడే: దేశంలో చిన్న, మధ్య తరహాతో ప్రారంభించిన వ్యాపారాలు నేడు దేశంలో బృహత్ స్థాయిలో వృద్ధి చెందాయని బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరాజు తెలిపారు. బళ్లారి వీఎస్కేయూలో బుధవారం నిర్వహించిన ఆర్ఏఎంపీ పథకం కింద ఎగుమతి ప్రమోషన్ వర్క్‌షాపును ఉపకులపతి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి, ఆర్థిక వృద్ధిని సాధించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బళ్లారి వాణిజ్య, పరిశ్రమల మండలి మాజీ అధ్యక్షుడు డా.రమేష్‌గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎగుమతులు ప్రారంభించాలి. వేర్వేరు దేశాల్లో డిమాండ్ వస్తువులు, ఎగుమతులు ఏ విధంగా చేయాలో వివరించారు. పరిశ్రమలశాఖాధికారి సోమశేఖర్, అధికారులు మంజునాథ్, సునీల్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపకులపతి మునిరాజు

జేజేఎం పనుల తనిఖీ

కంప్లి, న్యూస్‌టుడే: బళ్లారి జడ్పీ సీఈవో మహ్మద్ హ్యారిస్ సుమైర్ కంప్లి తాలూకాలోని హొస నెల్లుడి, 10. ముద్దాపుర, దేవసముద్ర, చిన్నాపుర, హంపాదేవన హళ్లి గ్రామాల్లో బుధవారం జేజేఎం పనులను పరిశీలించారు. 10. ముద్దాపుర దళిత కాలనీలో తాగునీరు సక్రమంగా రావడం లేదన్న ప్రజల ఫిర్యాదు మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించారు. అక్కడ మురుగు కాలువలు, మురుగు నీరు నిల్వ ఉన్న చోటును గమనించి విధులు సక్రమంగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హొసనెల్లుడి ప్రాథమిక పాఠశాలలోని 6, 7 తరగతుల విద్యార్థులకు గుణకారం రావడం లేదు. లెక్కల్లో వెనుకబడిన విద్యార్థులకు 10 రోజుల్లో లెక్కలు అర్థమయ్యేలా తెలియజేయాలి. లేకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఉపాధ్యాయుడ్ని హెచ్చరించారు. ఎమ్మిగనూరు - ఇటిగి సీసీ రోడ్డు, 2.ముద్దాపుర - కొండయ్య క్యాంపు సీసీ రోడ్లను పరిశీలించానని తెలిపారు. తాలూకా పంచాయతీ అధికారి శ్రీకుమార్, ఇంజినీర్లు రామచంద్ర, కె.బి.రవీంద్ర, పీడీవో శిల్పా రాణి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచిస్తున్న జడ్పీ సీఈవో హ్యారిస్ సుమైర్

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి

బళ్లారి, న్యూస్‌టుడే: గ్రంథాలయాల్లో విజ్ఞాన వికాసానికి దోహదం చేస్తాయని, పుస్తక పఠనంతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని మేయర్ పూజారి గాదెప్ప పేర్కొన్నారు. నగర కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రంథాలయం వారోత్సవం-2025, అవార్డుల ప్రదానోత్సవాన్ని గ్రంథాలయం పోషకుడు డా. ఎస్.ఆర్.రంగనాథన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు, గృహిణులు, ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి నగర పాలికె సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర గ్రంథాలయ అధికారి నరసన్న మాట్లాడుతూ డిసెంబరు 14న బళ్లారి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయం సభ్యుడు బసవరాజ్ పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జానకి, అధ్యాపకురాలు సుమత గ్రంథాలయం అధికారి లక్ష్మీకిరణ్, అధ్యాపకులు శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాన్ని ప్రారంభిస్తున్న మేయర్ పూజారి గాదెప్ప, అధికారులు తదితరులు

9న నగర పాలికె బడ్జెట్‌పై సమీక్ష

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 2026-27 ఏడాదికి బడ్జెట్‌పై సమీక్ష ఈ నెల 9న ఉదయం 10.30 గంటలకు పాలికె శ్రీకృష్ణదేవరాయ సభాభవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మంజునాథ ఒక ప్రకటనలో తెలిపారు. నగర అభివృద్ధి, నిధుల కేటాయింపు, ఇతర అంశాలపై సంఘ సంస్థలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు హాజరై సలహాలు ఇవ్వాలని కోరారు.

మత్తు ముఠాలకు ముకుతాడు

☛ కొత్త సంవత్సరవేళ సరకు కుమ్మరింత

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కర్ణాటకలోకి వివిధ ప్రాంతాల నుంచి వివిధ రకాల మాదక ద్రవ్యాలు వచ్చి చేరుతున్న వేళ.. పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే రూ.కోట్ల విలువైన సరకు స్వాధీనం చేసుకుని సత్తాచాటింది. విద్య, వ్యాపారం పేరిట వచ్చి, వీసా కాలపరిమితి పూర్తయినా కర్ణాటకలో అక్రమంగా తిష్ట వేసిన ఆఫ్రికా దేశానికి చెందిన వారు కొకైన్, ఎండీఎంఏ గుళికలు, ఎక్స్టసీ మాత్రలను విక్రయిస్తున్నారు. ఒడిశా, విశాఖ సరిహద్దుల్లోని అటవీ ప్రాంతాల్లో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి, హైడ్రో గంజాయిని రైలు మార్గంలో తీసుకువస్తున్నారు. రాజస్థాన్ నుంచి నల్లమందు, కేరళ నుంచి కృత్రిమంగా తయారు చేస్తున్న మాదక ద్రవ్యాలను రాష్ట్ర పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకుంటున్నారు. మంగళూరు, ఉడుపిల్లోని వైద్య, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు కొందరు పెడ్లర్లు మాదక ద్రవ్యాలను అందిస్తున్నారు. మరికొందరు కృత్రిమ వెలుగుల్లో గంజాయి మొక్కల పెంపకం, కృత్రిమ డ్రగ్స్ తయారీ చేస్తూ పట్టుబడుతున్నారు. బెంగళూరులో ఏటా సుమారు రూ.200 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు నాశనం చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరంలోకి పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు వస్తాయన్న అంచనాతో పోలీసులు సరిహద్దుల్లో సోదాలు ముమ్మరం చేశారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారి వివరాలు చెప్పాలని కోరుతూ రిసార్టులు, బార్లు, పబ్బులు, హోటళ్ల యజమానులను కోరుతున్నారు. మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు విమానాశ్రయాల్లో జాగిలాలకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వినియోగించుకుంటున్నారు. అదే తరహా సేవలను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లకు విస్తరించేందుకు హోం శాఖ చర్యలు చేపట్టింది. శ్రీమంతుల పిల్లలను, యువ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని కొందరు మాదక ద్రవ్యాలను అలవాటు చేసి, ఆ ఊబిలోకి దించుతున్నారని పలు ఘటనల్లో దొరికిపోయిన వారిని విచారించిన సందర్భాల్లో తేటతెల్లమైంది. రేవ్ పార్టీల పేరిట మాదక ద్రవ్యాలను విచ్చలవిడిగా వినియోగించే సంస్కృతికి ఆదిలోనే అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర పోలీసులు సమరశంఖాన్ని పూరించారు.

బెంగళూరులో ఇటీవల జప్తు చేసుకున్న మాదక ద్రవ్యాలతో నార్కోటిక్ దళం

నేరగాళ్లు కాదు.. బాధితులు

బెళగావి, న్యూస్‌టుడే : మాదక ద్రవ్యాలు లేని నగరంగా బెళగావిని తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నామని కుందా నగరి కొత్వాలు భూషణ్ బోర్సే స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానించే యువత, విద్యార్థులకు రక్త పరీక్షలు చేయించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరీక్షలో వారు మాదక ద్రవ్యాన్ని తీసుకుంటున్నట్లు గుర్తిస్తే, నేరగాళ్లలా కాకుండా, వారిని బాధితులుగా పరిగణిస్తామన్నారు. నగర పరిధిలోని అన్ని విద్యా సంస్థల్లో 16 ఏళ్లకు పైబడిన విద్యార్థులకు దశల వారీగా రక్త పరీక్షలు చేయించేందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి, అనుమతులు తీసుకున్నామని చెప్పారు. జిల్లాధికారి, ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో అనుమతి లభించిన అనంతరం వైద్య పరీక్షలు మొదలుపెడతామని ప్రకటించారు. గత ఆరు నెలల్లో మాదక ద్రవ్యాలు విక్రయిస్తూ వంద మంది పట్టుబడగా, వారిపై 50 కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. వారి వద్ద క్రమం తప్పకుండా మాదక ద్రవ్యాలు కొనుగోలు చేసుకునే వారి జాబితా ఆధారంగా విచారణ కొనసాగించామని తెలిపారు. వారిలో 9, 10 తరగతులు చదివే విద్యార్థులు కూడా ఉండడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రాథమిక దశలోనే మాదక ద్రవ్యాలను తీసుకునే వారికి గుర్తించి కౌన్సెలింగ్ చేయిస్తే వారి భవిష్యత్తును కాపాడేందుకు అవకాశం కలుగుతుందన్నారు. బిమ్స్‌లో వైద్యుల సహకారంతో ఇప్పటికే ఒక విడుత కార్యశాలను నిర్వహించారు. తమ పిల్లలు మాదక ద్రవ్యాలను తీసుకుంటున్నట్లు అనుమానం వస్తే ఇంట్లోనే పరీక్ష చేసుకునేందుకు ప్రస్తుతం నార్కోటిక్ చెకింగ్ కిట్లు ఆన్‌లైన్ మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయని తల్లిదండ్రులకు సూచించామన్నారు. విద్యా సంస్థలలోని మరుగుదొడ్లు, నోటీసు బోర్డుల్లో క్యూఆర్ కోడ్లు అంటించామని, మాదక ద్రవ్యాలు ఎక్కడ విక్రయిస్తున్నారు, ఎవరు వాటిని వినియోగిస్తున్నారో చరవాణిలో స్కాన్ చేసి వివరాలు భర్తీ చేసి పంపించే సదుపాయాన్ని కూడా తాము అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. వివరాలు నమోదు చేసిన వారి గోప్యతకు ఎటువంటి భంగం కలుగదని ఆయన వివరించారు.

ఆర్టీసీ సేవలపై జర్మన్ల అధ్యయనం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని కె.ఎస్.ఆర్టీసీ ప్రజలకు చేస్తున్న సేవలపై అధ్యయనం చేసేందుకు జర్మనీ ఫెడరల్ మినిస్ట్రీ ప్రతినిధులు బుధవారం ఇక్కడికి చేరుకున్నారు. ఆర్టీసీ ఎండీ అక్రంపాషా వారికి స్వాగతం పలికి.. ఓ బస్సులో వారితో పాటు నగర పర్యటన సాగించారు. ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీ పాత్రను వివరించారు. కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వివిధ వాహనాల్లో సౌకర్యాలు, దూర ప్రదేశాలకు పరుగులు తీసే ఆధునిక బస్సుల పనితీరును విదేశీ ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఆరోగ్య, మానసిక పరిస్థితులు, ప్రమాదాల నియంత్రణ చర్యలను అక్రంపాషా వివరించారు. ప్రమాదాల కట్టడి, వేగనియంత్రణ ప్రత్యేకతలూ విడమర్చి చెప్పారు.

విద్యుత్తు ఆధారిత బస్సుల పనితీరు తెలుసుకుంటున్న ఓ ప్రతినిధి

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న జర్మన్ ప్రతినిధులు

కృష్ణుడి చుట్టూ ఎవరా రాధలు?

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : హొసకోటె సమీపంలోని బండెపురకు చెందిన ఎస్.కృష్ణన్ 1986లో కన్నుమూశారు. ఆయన పేరిట 12 ఎకరాల భూమి ఉండేది. ఆ సమయంలో ఆ భూమి విలువ రూ.60 వేలు.. ఇప్పుడు రూ.20 కోట్లకు చేరుకుంది. కృష్ణన్ మరణానంతరం ఆ ఆస్తి తమదేనంటూ నలుగురు మహిళలు ముందుకు వచ్చారు. కృష్ణన్ భార్య రాధను తామేనంటూ వారు నలుగురూ పత్రాలు, ఫొటోలు, కొన్ని ఆధారాలను ప్రదర్శించారు. తాలూకా, బెంగళూరు గ్రామీణ జిల్లా న్యాయస్థానాల్లో సుమారు 38 ఏళ్ల పాటు కేసు విచారణ కొనసాగింది. కృష్ణన్ తమను రహస్యంగా వివాహం చేసుకున్నాడని, తామే ఆ రాధ అంటూ న్యాయస్థానాల్లో వాదనలు కొనసాగించారు. నలుగురికీ ఆస్తిలో హక్కు వస్తుందని ఆయా కోర్టుల్లో తీర్పులు వచ్చాయి. తప్పుడు దాఖలాలతో ఆస్తిపై వాటా కోసం ఇతరులు వస్తున్నారంటూ ఒకరిపై మరొకరు ఠాణాల్లో కేసులు పెట్టుకున్నారు. దిగువ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ప్రశ్నిస్తూ ఆ నలుగురు రాధలు కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే కోర్టు ముందు హాజరు కాగా, మరో మహిళ తరఫున న్యాయవాది హాజరయ్యారు. ఆ మహిళలను కృష్ణన్ నిజంగా వివాహం చేసుకున్నాడా? కేవలం వారితో సంబంధాలు మాత్రమే ఉన్నాయా? అనే అంశం గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు. మృతుని నిజమైన భార్య, అతని వారసులకు మాత్రమే ఆ భూమిపై హక్కులు ఉంటాయని సంబంధిత న్యాయమూర్తి పేర్కొన్నారు. హైకోర్టులో వివాదం కొనసాగుతున్న సమయంలోనే దావా వేసుకున్న మహిళల్లో ఒక రాధ, ఆ భూమిలో అపార్ట్‌మెంట్లను నిర్మించేందుకు ఓ నిర్మాణ సంస్థతో 2023 ఆగస్టు 14 ఒప్పందాలను కుదుర్చుకుంది. తానే భార్యను అంటూ ముందుకు వచ్చిన మరో రాధ.. ఆ భూమికి సంబంధించి 1978 నుంచి పత్రాలు ఉండగా, రెండో రాధ వద్ద గిఫ్ట్ డీడ్ ఉంది. దానిపై అనుమానాలు ఉన్నాయి. అసలు భార్యను తానేనని, ఆ భూమిపై హక్కులు తనకే రావాలని కొన్నేళ్ల కిందట మూడో రాధ దావా వేయగా.. నాలుగో రాధ కూడా తానే అసలైన భార్యను అని ఇటీవల తన న్యాయవాదితో కేసు వేసింది. న్యాయస్థానం ఆదేశాలతో హొసకోటె పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	70
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	105
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	80
టమాటా(సాధారణ)-	55
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	60
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	165
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	95
బత్తాయి-	60

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

జిజ్ఞాసే అపురూప ప్రదర్శనశాలైంది!

పాత వస్తువుల గురించి విద్యార్థులకు వివరిస్తున్న గుజిరి యజమాని ఇబ్రహీం ఖలీల్

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: బయట పాత వస్తువుల దుకాణం. లోపలకు ప్రవేశిస్తే విజ్ఞాన లోకం. అద్భుతమైన విజ్ఞానభాండాగారం. విద్యార్థులను ఆకట్టుకునే ప్రదేశం. మంగళూరులోని కూట్పార మలేమార ప్రాంతంలో ఉన్న గుజిరి (పాత వస్తువుల దుకాణం) అద్భుతమైన విజ్ఞాన ప్రదర్శనశాలగా ఖ్యాతి పొందింది. గుజిరి వస్తు సంగ్రహాలయంలో నూరేళ్ల కిందటి వస్తువులు ఉన్నాయి. భారత, పాశ్చాత్య దేశాల నోట్లు అక్కడ దర్శనమిస్తాయి. భారత్, సౌదీ అరేబియా, అమెరికా, ఒమన్, బుడాపెస్ట్, హాంగ్‌కాంగ్, డచ్, కెనడా తదితర దేశాలకు చెందిన పాత నోట్లు, నాణేలు, స్టాంపులు ఉన్నాయి. వివిధ కంపెనీల చేతి గడియారాలు, టేప్ రికార్డులు, గ్రామ్‌ఫోన్‌లు, టెలిఫోన్లు, టైప్‌రైటర్లు, గోడ గడియారాలు, రీల్ కెమెరాలు, లాంతర్లు, పాతవస్తువులు, పింగాణీ వస్తువులు, ఆటవస్తువులు, కొయ్య వస్తువులు, బొమ్మలు, రేడియోలు, ఇస్త్రీ పెట్టెలు, బైనాక్యులర్లు, సైకిళ్లు తదితర వస్తువులు అక్కడ ఉన్నాయి.

విజ్ఞానం పంచేందుకు..

విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచారు. దుకాణం యజమాని ఇబ్రహీం ఖలీల్ ఎనిమిదో తరగతి వరకు చదువుకున్నారు. బాల్యం నుంచి చందమామ కథలు చదివారు. చదువు పట్ల ఆసక్తి ఉన్నా చదువుకునే అవకాశం లేకపోయింది. దీంతో దుకాణానికి వచ్చే పుస్తకాలు, పెన్నులు, రబ్బర్ తదితర వస్తువులను సేకరించి గ్రంథాలయంగా మార్చారు. వాటిని విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నారు. దుకాణంలో ఉన్న పాత వస్తువులతో ప్రత్యేక ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. పాత వస్తువులను నేటి తరానికి పరిచయం చేసేందుకు వాటిని సంరక్షించడం మొదలుపెట్టారు. ప్రదర్శనగా మార్చి విద్యార్థులు ఆహ్వానించడం మొదలుపెట్టారు. ప్రస్తుతం ప్రదర్శనశాల నిత్యం విద్యార్థులతో నిండిపోతుంది. ఆయా వస్తువులు గురించి ఆయన విద్యార్థులకు వివరిస్తున్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం పెంచేందుకు తన వంతుగా శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బైనాక్యులర్ ద్వారా లోకాన్ని తిలకిస్తున్న విద్యార్థి

సహ కార్యకర్తల ఆర్థిక మూలాలేంటి?

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : ధర్మస్థల, చుట్టుపక్కల ప్రాంతాల్లో యువతులు, మహిళలు అనుమానాస్పదంగా మరణించారని, సమగ్ర దర్యాప్తు చేయాలని పోరాటం చేస్తున్న సహ కార్యకర్తల ఆర్థిక మూలాలు, వారి నెట్‌వర్కును ప్రశ్నిస్తూ వచ్చిన అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ విచారణ చేపట్టారు. సహ కార్యకర్తలు మహేశ్ శెట్టి తిమరోడి, గిరీశ్ మట్టణ్ణనవర్, టి.జయంత్, ఎండీ సమీర్ తదితరుల ఆర్థిక మూలాలపై దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ బెంగళూరు నివాసి, మంజునాథుని భక్తుడు తేజస్ గౌడ అర్జీ వేసుకున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టి తమకు నివేదిక ఇవ్వాలని దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీకి న్యాయమూర్తి తాఖీదులు జారీ చేశారు. తేజస్‌తో పాటు, వివిధ ప్రాంతాలకు చెందిన భాస్కర్ బడెకొట్టు, సురేంద్ర ప్రభు, ధనకీర్తి అరిగలు వేసుకున్న అర్జీలన్నింటినీ ఒకటిగా చేసి న్యాయమూర్తి విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేశారు.

రూ.1.16 కోట్ల నగదు స్వాధీనం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : పారిశ్రామికవేత్త ఇంట్లో రూ.1.16 కోట్ల నగదు దొంగిలించి పరారైన ఇద్దరు నిందితులను హెబ్బగూడ పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. చిక్కపేటలో దుస్తులు వ్యాపారి శ్రీనివాసమూర్తి(36) అతడి స్నేహితుడు చిక్కగొల్లరహట్టి నివాసి అరుణ్‌కుమార్ (39)లను అరెస్టు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ బుధవారం ఇక్కడ విలేకర్లకు తెలిపారు. జిగణి హులిమంగలలో నివసిస్తున్న సునీల్‌కుమార్ కుటుంబ సభ్యులు గత నెల 8న కోలారు వెళ్లిన సమయంలో నిందితులు తాళాలు పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించి నగదు దొంగతనానికి పాల్పడ్డారన్నారు. దొంగిలించిన నగదును నిందితులు వివిధ ప్రాంతాల్లో దాచారని, ఆయా ప్రాంతాల్లో పోలీసులు సోదా చేసి మొత్తం నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అప్పులు తీర్చేందుకు దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో నిందితులు అంగీకరించారని డీసీపీ ఎం.నారాయణ వెల్లడించారు.

రూ.70 లక్షల సొత్తు జప్తు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు కేజీ హళ్లి నివాసి ఇశ్రార్ అహ్మద్ (35)ను కేఆర్‌పురం పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.35 వేల నగదుతో పాటు రూ.70 లక్షల విలువైన 504 గ్రాములు బంగారు నగలు, 1460 గ్రాములు వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శివాజీనగర, కేజీహళ్లి, హెచ్‌బీఆర్ లేఅవుట్, డీజీహళ్లి తదితర ప్రాంతాల్లో 17కు పైగా దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

120 చరవాణులు సీజ్

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ఒంటరిగా సంచరిస్తున్న పాదచారులను బెదిరించి వారి వద్ద ఉన్న చరవాణులను దొంగిలించి పరారవుతున్న నిందితులు పర్వేజ్‌ఖాన్(29), జుబేరుద్దీన్(28), సద్దాం హుసేన్(30), అమ్జద్ పాషా(40)లను గోవిందరాజనగర పోలీసులు అరెస్టు చేశారు. వారు దొంగిలించిన రూ.18 లక్షల విలువైన 120 చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు ద్విచక్రవాహనాలపై సంచరిస్తూ బెదిరించి చరవాణులను దొంగిలించి పరారవుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఖైదీల నిరసన ఉపసంహరణ

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : సిగరెట్, బీడీల విక్రయాలకు అనుమతించాలని నాలుగు రోజులుగా పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఖైదీలు తమ నిరసనకు స్వస్తి పలికారు. నిరసన వ్యక్తం చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జైలు అధికారులు హెచ్చరించడంతో ఖైదీలు వెనుకంజ వేశారు. జైలు అధికారులు బ్యారక్‌లో తనిఖీలు చేసి ఖైదీలు వద్ద ఉన్న సిగరెట్, బీడీ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అందుకు నిరసనగా ఖైదీలు భోజనం మానేసి నిరసన ఆందోళన చేపట్టారు. ఆందోళనకారులతో జైలు అధికారులు చర్చించారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధుడి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : జ్ఞానభారతి పోలీసుఠాణా పరిధిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగనహళ్లి నివాసి మధు(74) అనే వృద్ధుడు మృతి చెందారు. రహదారి దాటే సమయంలో వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఆయనను ఢీకొనటంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ప్రమాదానికి కారకుడైన ద్విచక్రవాహనదారుడిని పోలీసులు అరెస్టు చేసి కేసు విచారణ చేపట్టారు.

EENADU eClassifieds

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

మాస్టారు.. మాకే సొంతం

ధర్నాకు దిగిన విద్యార్థులు

దావణగెరె, న్యూస్‌టుడే : చెన్నగిరి తాలూకా కెరెబిళచి గ్రామంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో గణితం బోధిస్తున్న శోహెబ్ బేగ్‌ను మరో జిల్లాలోని పాఠశాలకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆయన బదిలీ ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థులు ధర్నాకు దిగారు. శోహెబ్ తీసుకున్న శ్రద్ధతో 30 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఇప్పుడు 350 మంది చదువుకుంటున్నారు. పదో తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు ధర్నాకు దిగారు.

పక్కింటి మహిళ సతాయింపుతో ఆత్మహత్య?

బెంగళూరు (మారతహళ్లి): పొరుగింట్లో ఉంటున్న ఉషా నాయక్ అనే మహిళ తనను విపరీతంగా వేధిస్తోందని లేఖ రాసిపెట్టి మురళి అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బెంగళూరు వైట్‌ఫీల్డ్ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవంతి పైనుంచి అతను బుధవారం కిందకు దూకి మరణించాడు. తనకు గ్రేటర్ బెంగళూరు అథారిటీ నోటీసులు జారీ చేసేందుకు పొరుగింటి మహిళ ఉషా నాయక్ కారణమని ఆ లేఖలో పేర్కొన్నాడు. గతంలోనూ ఆమె తనను వేధించిందని ఆరోపించాడు. వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సినీనటుడిపై ఫిర్యాదు

యశ్వంతపుర, న్యూస్‌టుడే : గోవాలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవ కార్యక్రమ వేదికపై బాలివుడ్ సినీనటుడు రణబీర్‌సింగ్ కన్నడిగులను అవమానించాడంటూ బెంగళూరు న్యాయవాది ప్రశాంత్ మెథల్ స్థానిక హైగ్రౌండ్ పోలీసుఠాణాలో ఫిర్యాదు చేశారు. 'కాంతార' సినిమా నటులను అనుకరించేలా మాట్లాడుతూ ఆయన హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు.

మార్మోగిన హనుమనామ స్మరణ

గంగావతి,న్యూస్‌టుడే: హనుమనామ స్మరణతో బుధవారం అంజనాద్రి మార్మోగింది. హనుమదీక్ష విరమించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి పోటెత్తారు. కొండకు ఇరువైపులా మెట్లదారులు భక్తులతో కిక్కిరిసి పోయాయి. జైశ్రీరామ్, జైహనుమాన్ నినాదాలు చేస్తూ భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. దీక్ష విరమించి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. కొండపై హనుమత్ యాగాన్ని నెరవేర్చారు. భక్తుల కోసం జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. దీక్ష చేపట్టిన సుమారు రెండు లక్షల మంది ఆలయాన్ని దర్శించుకున్నారు. గంగావతి పట్టణంలో ఆంజనేయుడి శోభాయాత్రను నిర్వహించారు. స్వామీజీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హనుమమాల దీక్షధారులతో కిక్కిరిసిన అంజనాద్రి

భాజపాను ఇంటికి పంపుదాం | సీపీఐ వేదికపై నేతల పిలుపు

బళ్లారి, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ చేతిలో కీలుబొమ్మగా పనిచేస్తున్న మతతత్వ పార్టీ అయినా.. భాజపాను ఇంటికి పంపించాలని కార్యక్రమంలో తీర్మానం చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాథి సుందరేశ్ వెల్లడించారు. పార్టీ శతమానోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతా బుధవారం ఉదయం బళ్లారికి చేరుకుంది. ఈ సందర్భంగా గాంధీభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వందేళ్ల క్రితం సీపీఐ పేదలు, కూలీలు, కార్మికులు, మహిళలు హక్కులు, అంటరాని వారి హక్కుల కోసం పోరాటం చేయడానికి ఆవిర్భవించిందన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల ముందు భూస్వాములు, హిందువులు, బ్రాహ్మణ సంరక్షణ కోసం పుట్టుకొచ్చిందన్నారు. నేడు సీపీఐ రాష్ట్రంలో ఇళ్లు లేని 27 లక్షల మందికి స్థలాలు, పక్కా గృహాలు, వ్యవసాయ భూమి పంపిణీ కోసం, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి సిద్ధమైందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా కార్మికులకు హక్కులకు భంగం కలిగించడానికి కొత్త చట్టాలు తెచ్చిందన్నారు. వాటి కోసం పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. భాజపా ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం లేదన్నారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్ మాట్లాడుతూ మతతత్వ పార్టీ భాజపాకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి వస్తోంది. రైతులు పండించిన ధాన్యాలకు మద్దతు ధర కోసం ఆందోళన చేయక తప్పదన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, నాయకురాలు చంద్రకుమారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.నాగభూషణరావ్, జిల్లా కార్యదర్శి ఆదిమూర్తి, నేతలు తాడిపత్రి గోవింద విఠల్, సత్యబాబు, దేవదాస్, సంతోష్, చెన్నప్ప, కట్టే బసప్ప, తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాథి సుందరేశ్. చిత్రంలో రామకృష్ణ తదితరులు..

జీబీఏ చట్టబద్ధతపై విచారణ

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు అథారిటీకి రాజ్యాంగ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ నటుడు, సామాజిక కార్యకర్త, విలేకరి ప్రకాశ్ బెళవాడి, మరికొందరు వేసుకున్న అర్జీపై జస్టిస్ విభు బఖ్రు, సీఎం పుణచ్చల పీఠం విచారణ చేపట్టింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించిన ధర్మాసనం, ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. స్పష్టమైన ఆదేశాలు ఇచ్చేంత వరకు జీబీఏ కోసం చెట్లు కొట్టడం, రహదారుల విస్తరణ, భూస్వాధీన ప్రక్రియ తదితర, ఇతర చర్యలు తీసుకోకూడదని అర్జీదారులు కోరారు. తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 7కు వాయిదా పడింది.

కిచన్ బుహారికి చుక్కెదురు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మల్లేశ్వరంలోని భాజపా ప్రధాన కార్యాలయం సమీపంలో 2013 ఏప్రిల్ 17న బాంబు పేలుడుకు పాల్పడిన ఘటనలో మూడో నిందితుడు కిచన్ బుహారి వేసుకున్న బెయిలు అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. తమిళనాడులోని తిరునల్వేలికి చెందిన నిందితునితో కలిపి మొత్తం 23 మందిని వయ్యాలికావల్ ఠాణా పోలీసులు అరెస్టు చేసి కారాగారానికి పంపించారు. కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు దళం కొనసాగించింది. నిందితులపై ప్రత్యేక న్యాయస్థానంలో అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. కిచన్ బుహారి ఉగ్రవాద సంస్థ 'అల్ ఉమ్మా' సంఘటనలో క్రియాశీలక సభ్యుడు. మూలభూత ధార్మిక సిద్ధాంతాలతో ప్రేరణ పొంది జిహాది కార్యకలాపాల్లో పాల్గొంటూ వచ్చాడు. అతనికి బెయిలు ఇవ్వవద్దని జాతీయ దర్యాప్తు దళం తరపు న్యాయవాది వాదనలను పరిగణనలోకి తీసుకుని అర్జీని న్యాయస్థానం తోసిపుచ్చింది.

అత్యాచారం కేసులో నిందితులకు కటకటాలు

బెళగావి, న్యూస్‌టుడే : బెళగావి జిల్లాలో ప్రజలను హడలెత్తించిన ఓ కేసులో నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. చెరకుతోటలోకి బాలికను లాక్కొని వెళ్లి అత్యాచారానికి పాల్పడి పరారైన మణికంఠ దిన్నిమని, ఈరణ్ణ సంకమ్మనవర అనే నిందితులను మురగోడ ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గ్రామంలోని పిండి మర వద్దకు వెళుతున్న ఆమెను లాక్కొని వెళ్లి నవంబరు 23న పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. కేసు నమోదైన వెంటనే నిందితులు పరారయ్యారు. గాలింపు చేపట్టి నిందితులను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

'సైబర్' భద్రతకు ఒప్పందాలు

☛ 'వికసిత్ భారత్' సాధనకు ముందడుగు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి మహిళా పారిశ్రామికవేత్తలకు 1 బిలియన్ డాలర్ల నిధులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 'ఉమెన్ ఇన్ క్లౌడ్' సంస్థ ముందుకు వచ్చింది. దీనికోసం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో 'విఎక్స్ సాక్షం' కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని ఉమెన్ ఇన్ క్లౌడ్ వ్యవస్థాపకురాలు వి.చైత్ర తెలిపారు. వీయం సంస్థ ఉపాధ్యక్షుడు సందీప్ భంబురే, ఆర్‌వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేఎన్ సుబ్రహ్మణ్య, మైక్రోసాఫ్ట్ సంస్థ మాజీ అధికారి మేఖేల్ ప్రుట్‌తో కలిసి మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సైబర్ భద్రత కల్పిస్తూ, ప్రపంచ ఆర్థికాభివృద్ధికి అనుగుణమైన సేవలు, కృత్రిమ మేధస్సు, క్లౌడ్ సేవలను అందించేందుకు వీయం, గ్రేస్ హోపర్ సెలబ్రేషన్ ఇండియా సంస్థలతో తాము ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని చెప్పారు. తమ ఒప్పందాల్లో భాగంగా 25 వేల ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడం 100 సైబర్ రెసిలెన్స్ ఎక్సలెన్స్ కేంద్రాల ఏర్పాటు, ఒక లక్ష సర్టిఫికేషన్లకు ప్రారంభంలో చర్యలు తీసుకుని, అనంతరం ఈ సేవలను విస్తరిస్తూ వెళతామని వివరించారు.


లాంఛనాన్ని విడుదల చేసి ప్రదర్శిస్తున్న సమితి ప్రతినిధులు

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

అధికారులు, నేతలతో ముఖ్యమంత్రి

రహదారి విస్తరణకు చర్యలు

బెంగళూరు (రాజాజీనగర): మండ్య జిల్లా మద్దూరులో రహదారి విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. పట్టణంలోని టీబీకాలనీ నుంచి కొల్లి కూడలి వరకు రహదారిని 100 అడుగుల మార్గంగా మార్చేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపొందించేందుకు గత బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. 80 అడుగులకు విస్తరించవచ్చని రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రి అందుకున్నారు. ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, ఉదయ్, అదనపు ముఖ్య కార్యదర్శి అంజుం పర్వేజలు ఉన్నారు.

ప్రాంతీయ భాషల్లో కన్నడ సుసంపన్నం

జ్యోతి వెలిగిస్తున్న శోభాకరంద్లాజె, మునిరాజు, తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : ప్రాంతీయ భాషల్లో కన్నడం సుసంపన్న భాషగా గుర్తింపు పొందిందని, ప్రతి కన్నడిగుడూ కన్నడ భాషాభివృద్ధికి కృషిచేయాలని కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె పేర్కొన్నారు. కమ్మగుండనహళ్లి మారెమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కన్నడ రాజ్యోత్సవాలను ఎమ్మెల్యే మునిరాజుతో కలిసి ఆమె ప్రారంభించారు. కన్నడ జెండా ఎగరవేసి భువనేశ్వరి మాతకు పూజలు చేశారు. భాజపా నాయకులు రమేష్, అబ్దుల్ జబ్బార్, సోమశేఖర్, ఎస్.సుబ్బారెడ్డి, మంజునాథ్, అభిమానులు పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

ఘనంగా విద్యార్థుల సమ్మేళనం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు శివారు పెద్దబెళగండపల్లిలోని బృందావన విద్యా సంస్థ ఆవరణలో బుధవారం విద్యార్థుల మహా సమ్మేళనం జరిగింది. హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాష్, మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య, వేపనపల్లి మాజీ ఎమ్మెల్యే మురుగన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యాసంస్థల చైర్మన్ బి.ఎల్.శేఖర్, పుష్పలత శేఖర్ దంపతులు అతిథులను ఘనంగా స్వాగతించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతిని వివరించారు. ఈ పాఠశాలకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులకు నాణ్యత కలిగిన విద్యను బోధిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రముఖులు హెచ్.ఎన్.రెడ్డి, డాక్టర్ లోకేశ్‌రెడ్డి, పి.శ్రీధర్, ఎస్.జయప్రకాష్, పి.శ్రీనివాస్ తదితరులను విద్యాసంస్థల చైర్మన్ సత్కరించారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే, మేయర్ తదితరులు

వైభవంగా దీపోత్సవాలు

హోసూరు, న్యూస్‌టుడే : టి.వి.ఎస్.నగర్ కైలాసనాథేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేసి భక్తుల సమక్షంలో దీపాన్ని వెలిగించారు. ఆలయ ధర్మకర్తల కమిటీ అధ్యక్షుడు చెన్నీరప్ప, ధర్మకర్తలు సరోజ, నాగరాజు తదితరులు పూజల్లో పాల్గొన్నారు. చంద్రచూడేశ్వరస్వామి ఆలయం కొండమీద హోసూరు ఎమ్మెల్యే ప్రకాష్, మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య, దేవాదాయ శాఖ అధికారులు దీపాన్ని వెలిగించారు.

దీపం వెలిగిస్తున్న చెన్నీరప్ప, సరోజమ్మ

శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

డెంకణీకోట, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా శివాలయాల్లో దీపోత్సవం ఘనంగా జరిగింది. డెంకణీకోట, కెలమంగలం, తళి, అంచెట్టి, రాయకోట తదితర ప్రాంతాల్లో ఆలయాల్లో దీపాలు వెలిగించారు. డెంకణీకోట శివారు మల్లికార్జున దుర్గం కొండ, బ్రహ్మరాంబ సమేత మల్లికార్జునస్వామి కొండమీద కార్తిక దీపాన్ని వెలిగించారు.

కొండపై పూజలు చేస్తున్న భక్తులు

బడి గోడ నిర్మాణానికి శంకుస్థాపన

బేరికె, (న్యూస్‌టుడే): నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత ఉర్దూ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఉదయం హోసూరు ఎమ్మెల్యే వై. ప్రకాష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.చంద్రశేఖర్ విద్యార్థులకు నాలుగు అదనపు గదులు కావాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలో నిర్మాణాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రముఖులు నరేష్, ప్రవీణ్, బి.బి.బాష, రంగనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఎ.అజిముల్లా, ఉషేనార్, శకుంతల, జిలాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్

హోసూరు శివారులో దారుణ హత్య

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు సమీపంలోని మారసంద్రం గ్రామానికి చెందిన హరీష్ (34) అనే వ్యక్తి బుధవారం దారుణ హత్యకు గురయ్యాడు హోసూరు నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు అటకాయించి వేట కొడవళ్లతో దారుణంగా హత్య చేసి పరారైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కృష్ణగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతన్ని ఎవరు ఎందుకు హత్య చేశారనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

మెట్రో పనుల ఆలస్యంపై మంత్రి ఆగ్రహం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : హెబ్బాళ్, నాగవార, వీరణ్ణపాళ్య తదితర ప్రాంతాల్లో సాగుతున్న మెట్రో మార్గం ఇతర అభివృద్ధి పనులు నత్తతో పోటీ పడుతుండడంపై రెవెన్యూశాఖ మంత్రి కృష్ణబైరేగౌడ అధికారులపై మండిపడ్డారు. ఆయన అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం ఇవ్వక పోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిదానంగా సాగుతున్న మార్గం మెట్రో పనులను గురించి బీఎంఆర్‌సీఎల్ అధికారులను విచారించారు. అధికారులు చెప్పే సమాధానం ఆయనను తృప్తి పరచలేదు. ఎన్ని రోజులు నిర్మాణ పనులు చేస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తారని నిలదీశారు. త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా మట్టి దిబ్బలు, చెత్త, పాడైన రహదారులను గమనించిన ఆయన గ్రేటర్ బెంగళూరు ప్రాధికార అధికారులపై మండిపడ్డారు. తక్షణం మట్టి దిబ్బలు తొలగించాలని ఆదేశించారు. హెబ్బాళ్ ఉపరితల వంతెన పనులు నెలాఖరుకల్లా ముగించాలని సూచించారు. అవుటర్‌రింగ్ రోడ్డు వాహన సంచార రద్దీకి ఖ్యాతి పొందిందని, అపకీర్తి నుంచి బయట పడేందుకు అధికారులు నిరంతరం శ్రమించాలని, వాహనాలు సాఫీగా సంచరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మెట్రో ఉపరితల వంతెన పనులకు ఎలాంటి అడ్డంకులు లేకున్నా.. ఎందుకు అలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మంత్రి వెంట గ్రేటర్ బెంగళూరు ప్రాధికార, బీడీఏ, జల మండలి, బీఎంఆర్‌సీఎల్ అధికారులు పాల్గొన్నారు.

వీరణ్ణపాళ్యవద్ద పనులను పరిశీలిస్తున్న మంత్రి కృష్ణబైరేగౌడ

రక్షితరాజుకు జాతీయ పురస్కారం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : అంతర్జాతీయ పారా అథ్లెట్, కర్ణాటకకు చెందిన రక్షిత రాజు తన ప్రతిభ సామర్థ్యానికి గుర్తింపు పొందారు. కేంద్ర ప్రభుత్వం తరఫున క్రీడారంగం నుంచి జాతీయ పురస్కారాన్ని అందుకుంది. కర్ణాటక తరఫున ఎంపికైన రక్షిత రాజు మంగళవారం దిల్లీలో జరిగిన ప్రతిష్ఠ ప్రదానోత్సవ వేదికపై రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. కోచ్ మంజునాథ్, గైడ్ రాహుల్ బుధవారం తెలిపారు. రెండు రోజుల క్రితం యువజన సేవా క్రీడాశాఖ నుంచి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో ఏకలవ్య పురస్కారాన్ని రక్షిత రాజు అందుకుంది. చిక్కమగళూరు జిల్లా మూడిగెరె తాలూకా బాళూరు గుడ్డట్టికి చెందిన రక్షిత అంధురాలు. తనలో ఉన్న ప్రతిభతో కోచ్ రాహుల్ ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది. అవ్వ పాలనలో పెరిగిన రక్షిత పన్నెండేళ్ల వయస్సులో చిక్కమగళూరులోని ఆశాకిరణ అంధుల పాఠశాలలో చేర్పించారు. అవ్వకు కూడా చెవిటి. అమ్మానాన్న లేని రక్షిత కష్టాన్ని చూసిన శిక్షకులు అంధుల పాఠశాలలో చేర్పించి దివ్యాంగులకు క్రీడల్లో అవకాశాలున్నాయని తెలిపింది. పాఠశాల పరుగు పోటీల్లో పాల్గొంటూ... జిల్లా స్థాయి నుంచి అంచెలంచెలుగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రారంభదశలో మార్గదర్శకులతో పరుగులో ఆమెను తరువాత శిక్షణ ఇచ్చారు. గైడ్ రాహుల్ నేతృత్వంలో అనేక పోటీల్లో పాల్గొంది. 2017 ఏషియన్ గేమ్స్‌కు ఎంపికైన రక్షిత పాస్‌పోర్ట్ లేక ఈ పోటీలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయింది. 2018 ఏషియన్ పారా గేమ్స్ 1500 మీటర్ల రేసులో స్వర్ణపతకాన్ని సాధించిన ఈమె 2023 అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్‌లో రజత, ప్రపంచ పోటీల్లో ఐదోస్థానంలో నిలిచింది. కళ్లు లేకున్నా పట్టుదల ఆత్మవిశ్వాసంతో క్రీడారంగంలో రాణిస్తున్న రక్షిత ఇక్కడి భారత క్రీడా ప్రాధికారంలో రాహుల్‌తో శిక్షణ పొందుతోంది.

అవార్డు అందుకుంటున్న రక్షిత రాజు

వీర్లగొందిలో వైభవంగా గీత గాయనోత్సవం

పావగడ, న్యూస్‌టుడే : కన్నడ రాజ్యోత్సవాల సందర్భంగా తాలూకాలోని వీర్లగొంది గ్రామంలో కరడిబుళ్లప్ప సాంస్కృతిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గీత గాయనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి జానపద కార్యక్రమాలు నిర్వహించడం వల్ల కళలు సజీవంగా నిలిచిపోతాయని, గ్రామీణ కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తారని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. జానపద కళాకారులు డి.నాగరాజు, మల్లేస్వామి బృందం, ద్వారప్ప బృందం, నారాయణప్ప బృందం, మారిగెరె నాగప్ప బృందం జానపద గీతాలతో పాటు పలు రకాల కళలను ప్రదర్శించారు. రాష్ట్ర లోకసేవ అవార్డు గ్రహీత చిక్కణ్ణ, ముఖ్య అతిథి పటేల్ నాగరాజు, ట్రస్టు అధ్యక్షురాలు తనూజ నాగరాజులు, ప్రముఖులు టి.కృష్ణప్ప, చిత్తప్ప, సత్యనారాయణ, బానద రంగప్ప, ప్రకాశ్, ప్రసన్నకుమార్, బలరామ్, నారాయణప్ప, ఉపాధ్యాయులు మల్లికార్జున, శివగంగప్ప, సతీష్, సిద్ధరాజు, శివణ్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రారంభిస్తున్న ప్రముఖులు, కళాకారులు

బృహదాకార ఆంజనేయుడికి పూజలు

చిక్కబ్బసంద్ర వార్డులోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద ఉన్న 31 అడుగుల బృహదాకార ఆంజనేయస్వామికి మంగళవారం పూజలు జరిగాయి. మాజీ కార్పొరేటర్ వెంకటస్వామినాయుడు పూజల్లో పాల్గొన్నారు. తమలపాకులు, తులసి మాలలు, వివిధ పుష్పమాలలతో అలంకరించారు. అభిషేకాలు, హోమాలు, వేద మంత్ర ఘోషలతో ఆరాధనలు జరిగాయి. - న్యూస్‌టుడే, బెంగళూరు (సాంస్కృతికం)

సహస్ర బిల్వార్చన పూజలు

పావగడ, న్యూస్‌టుడే : పట్టణంలోని ఎస్.ఎస్.కె. బయలురంగ మందిరంలో ధర్మస్థల గ్రామాభివృద్ధి సంస్థ రోప్స్, కుటుంబ టీవీ ట్రస్టు, ప్రగతి బంధు స్వసహాయ సంఘాల కూటమి సంయుక్తంగా బుధవారం సహస్ర బిల్వార్చన పూజలు, ధార్మిక సభ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ... వీరేంద్ర హెగ్గడే, హేమావతి వి.హెగ్గడే ఆధ్వర్యంలో సంస్థ సేవా కార్యక్రమాలు ప్రజలు, ముఖ్యంగా మహిళలకు ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బిల్వార్చన పూజలో పాల్గొన్నారు. జపానంద స్వామీజీ సాన్నిధ్యం వహించారు. కార్యక్రమంలో పురసభ మాజీ అధ్యక్షుడు సుదేశ్‌బాబు, ఎస్.ఎస్.కె.సంఘం అధ్యక్షుడు ఎన్.అనిల్‌కుమార్, సమాజ సేవకుడు బత్తినేని నాని, ధర్మస్థల యోజనాధికారి హెచ్.మహేశ్, రైతు సంఘం అధ్యక్షుడు జి.నరసింహారెడ్డి, పూజార్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్, తదితరులు

వికలాంగులకు త్రిచక్ర వాహనాలు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సమర్థనం ట్రస్టు, అస్టమ్ ఇండియా సహకారంతో వికలాంగులకు 150 అత్యాధునిక సహాయక పరికరాలు, 50 మోటారు త్రిచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అస్టమ్ ఇండియా వ్యవస్థాపక డైరెక్టర్ ఉమారత్నం కృష్ణన్ మాట్లాడుతూ నగరంలో వికలాంగుల సంచారానికి అనువుగా, స్వతంత్రులుగా జీవించడానికి తమ వంతు సహకారం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగరాజ్, సమర్థనం ట్రస్టు సంస్థాపకుడు మహంతేశ్, కార్మికశాఖ కమిషనర్ హెచ్.ఎన్.గోపాలకృష్ణ, దివ్యాంగ హక్కుల రాష్ట్ర కమిషనర్ దాస్‌సూర్యవంశి, రెండు సంస్థల పదాధికారులు పాల్గొన్నారు.

వాహనాల పంపిణీలో ఉమారత్నం కృష్ణన్, మహంతేశ్ తదితరులు

ఈ.ఖాతా దరఖాస్తులను పరిష్కరించాలి

బెంగళూరు (యశ్వంతపుర): నగరంలో ఈ.ఖాతా కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు అధికారులకు సూచించారు. ఇక్కడి ప్రాధికార కార్యాలయంలో ఆయన ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. బీ.ఖాతా నుంచి ఏ.ఖాతా మార్చాలని నగరవాసులు దరఖాస్తులు చేసుకుంటారని, వాటిని త్వరగా పరిష్కరిస్తే పాలికెల ఆదాయం పెరుగుతుందన్నారు. వివిధ కారణాలు చెప్పి దరఖాస్తులను తిరస్కరించకూడదని, అన్నింటినీ పరిశీలించి ఈ.ఖాతాలు మంజూరు చేయాలని తెలిపారు. ఆస్తిపన్ను బకాయిల వసూలుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ.ఖాతా ఫిర్యాదుల కోసం ప్రత్యేక సహాయవాణి సంఖ్య : 9480683035ను ప్రజలు సంప్రదించాలని సూచించారు.

ఉన్నతాధికారులతో సమావేశమైన చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తదితరులు

భారత్ గౌరవ్ పురస్కారం ప్రదానం

నగరంలోని నందన ప్యాలెస్ హోటల్లో యజమాని డాక్టర్ ఆర్.రవిచందర్‌కు భారత్ గౌరవ్-జీవన సాఫల్య పురస్కారాన్ని చిన్నజీయర్ స్వామి ప్రదానం చేశారు. వికసిత్ భారత్-2047లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవిచందర్ సామాజిక సేవలను గుర్తించి పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, బెంగళూరు (బాణసవాడి)

రహదారుల్లో ఆక్రమణలు తొలగించాలి

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : ప్రధాన రహదారుల పక్కన ఆక్రమణలు తొలగించి వాహనాల సంచారానికి అంతరాయం లేకుండా చూడాలని జిల్లా పాలనాధికారి వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో జిల్లా రహదారి సురక్షతా సమితి సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. బెస్కాం అధికారులు నియమాలను పాటించకుండా అడిగిన వారందరికీ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడంతో పాదచారి మార్గాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించారు. వాటిని విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, డీవైఎస్పీలు దినకర్, శివకుమార్, సత్యనారాయణరావు, నగరసభ కమిషనర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి వెంకటేశ్

ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

తుమకూరు, న్యూస్‌టుడే: న్యాయవాదులు అనేక ఒత్తిళ్లతో విధులు నిర్వహించాల్సి ఉన్నందున నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా న్యాయమూర్తి జయంత్‌కుమార్ సూచించారు. పట్టణంలో జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన న్యాయవాదుల దినోత్సవాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి సందర్భంగా ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయవాదులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు హెచ్.కెంపరాజు, ప్రధానకార్యదర్శి హిరేహళ్లి మహేశ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా తుమకూరు సిద్ధగంగా వైద్య కళాశాల ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో న్యాయవాదులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రవిగౌడ, ధనంజయ బి.ఎం.సింధు తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా న్యాయమూర్తి జయంత్‌కుమార్ తదితరులు

అనుమానాస్పద స్థితిలో నవవధువు మృతి

ముళబాగిలు, న్యూస్‌టుడే : నవవధువు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆమె తల్లిదండ్రులు, బంధువులు బుధవారం ధర్నా చేశారు. వీరభద్రనగర ప్రాంతానికి చెందిన పల్లవి (26) మంగళవారం మృతి చెందింది. ఆమె భర్త చరణ్, అత్తమామలు ఎవరూ ఆసుపత్రికి రాకపోవడం అనుమానాలను రేకెత్తిస్తోంది. పల్లవికి న్యాయం చేయాలని ఆమె మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలని తల్లిదండ్రులు, బంధువులు డిమాండ్ చేశారు. ముళబాగిలు పోలీసు స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. స్థానిక వైద్యుల సలహా మేరకు మృతదేహాన్ని కోలారు ఎస్ఎన్ఆర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆవిష్కరణలపై విద్యార్థుల ఆసక్తి పెరగాలి

బెంగళూరు, (కెంగేరి), న్యూస్‌టుడే : విద్యా సంస్థలు కేవలం పాఠ్యాంశాలు పూర్తి చేయటమే కాకుండా విద్యార్థుల్లో ఆవిష్కరణల ప్రమాణాలు పెంచాలని అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఇన్నోవేషన్ సెల్ అధికారి అభిషేక్‌రంజన్ పేర్కొన్నారు. రామయ్య అప్లైడ్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంతీయ సమావేశంలో మాట్లాడారు. కర్ణాటకలో అత్యధికంగా 1,800 సంస్థలు ఐఐసీలో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయన్నారు. కులపతి ఆచార్య కులదీప్ కుమార్, రిజిస్ట్రార్ ఎస్.అశోక్‌రావు మాట్లాడుతూ యువ ఇన్నోవేటర్లకు రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

శేషాద్రిపురంలో ఆధునిక వైద్య సేవలు

మాట్లాడుతున్న ఐఏఎస్ అధికారి రవిశంకర్

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో అవయవ మార్పిడి వ్యవస్థను బలోపేతం చేసుకునే దిశలో శేషాద్రిపురం అపోలో ఆసుపత్రిలో నూతన విభాగాన్ని ప్రారంభించారు. హృదయం, ఊపిరితిత్తుల మార్పిడి, మెకానికల్ సర్క్యులటరీ సపోర్టు విభాగాన్ని బీఎంఆర్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్ బుధవారం ప్రారంభించారు. మరణానంతరం, జీవన్మృతులుగా మారుతున్న వారి కుటుంబ సభ్యులు అవయదానం చేయించడానికి కల్పిస్తున్న జాగృతికి చక్కని స్పందన లభిస్తోందని శేషాద్రిపురం ఆసుపత్రి ఉపాధ్యక్షుడు ఉదయ్ దావ్‌డా తెలిపారు. కార్యక్రమంలో సీఈవో అక్షయ్ ఓలేటి, వైద్యులు కుముద్ కుమార్ ధితల్, శ్రీనివాస్ రాజగోపాల, రవికుమార్, అవయవ దానం చేసిన దాతలు పాల్గొన్నారు.

కరాటే పోటీలో సత్తాచాటిన చైత్రశ్రీ, వెంకటేశ్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కరాటే ఇండియా ఆధ్వర్యంలో బుధవారం దిల్లీలో ముగిసిన అలిండియా అంతర జోనల్ కరాటే పోటీల్లో కర్ణాటక తరఫున ప్రాతినిధ్యం వహించిన ఎన్.చైత్రశ్రీ అండర్-21 విభాగం కటాలో బంగారు పతకం, సీనియర్ కటాలో రజత పతకం, కుముటేలో కాంస్య పతకాన్ని సాధించింది. సీనియర్స్ పురుషుల విభాగం కుముటేలో వెంకటేశ్ రజత పతకాన్ని సాధించారు. ఈ క్రీడాకారులు సెన్సీ భార్గవరెడ్డి, సైన్సీ శ్రీజా, సెన్సీ రుత్విక్ మార్గదర్శకంలో సాధన చేశారు.

భార్గవరెడ్డి తదితరులతో చైత్రశ్రీ, వెంకటేశ్

ప్రతి వీధికీ నూతన ఎల్‌ఈడీ దీపాలు

బెంగళూరు (జాలహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గంలోని ప్రతి వార్డులో ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు తెలిపారు. నెలగరదనహళ్లి మారెమ్మ దేవాలయం వీధిలో ఎల్‌ఈడీ లైట్లను ప్రారంభించారు. వీధిదీపాలు అవసరమైన ప్రతిచోటా ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో భాజపా నాయకుడు కెంపరాజు, విద్యుత్తుశాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

దీపాలను ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, అధికారులు

సీనియరు సభ్యులకు సత్కారం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : నగరంలోని భువనేశ్వరి కూడలిలో ఆటో డ్రైవర్ల సంఘం నిర్వహించిన 70వ కన్నడ రాజ్యోత్సవాల్లో సీనియరు సభ్యులు సూర్యనారాయణ శెట్టి, సి.ఆనందమూర్తిలను ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా తెలుగు ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ తాము కన్నడలో మాట్లాడేందుకు ప్రోత్సహిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భువనేశ్వరి కన్నడ సమితి అధ్యక్షుడు కేపీ నవమోహన్ తెలిపారు. రాజ్యోత్సవాల్లో సంఘం, వివిధ సమితుల ప్రతినిధులు నాగేంద్రబాబు, రాజేంద్రబాబు, శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్, మొబైల్ బాబా, బీవీ ఆనంద్, రవికుమార్, అశ్వత్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకుంటున్న సూర్యనారాయణ శెట్టి, ఆనందమూర్తి

ఖేలో ఇండియా హాకీ పోటీలో కాంస్య పతకం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాజస్థాన్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా హాకీ పోటీల్లో బెంగళూరు నగర విశ్వవిద్యాలయం హాకీ జట్టు కాంస్యపతకాన్ని సాధించింది. జైపూర్‌లో బుధవారం జరిగిన పోటీల్లో పూర్వాంచలకు చెందిన వీరబహద్దూర్‌సింగ్ విశ్వవిద్యాలయం జట్టుపై 3-0 గోల్స్ తేడాతో విజయం సాధించి మూడో స్థానంతో కాంస్యపతకాన్ని సొంతం చేసుకున్నారు. విశ్వవిద్యాలయం క్రీడాకారులు ఖేలో ఇండియా ఈత పోటీల్లో నాలుగు రజత పతకాలు, కత్తివరుస పోటీలో కాంస్య పతకాన్ని సాధించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి రమేశ్, రిజిస్ట్రార్ నవీన్‌జోసెఫ్, క్రీడా డైరెక్టర్ శివశంకర్ విజేతలను అభినందించారు.

ఆనందంలో విశ్వవిద్యాలయం క్రీడాకారులు

సదుపాయాల కోసం సంఘటిత పోరాటం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : దినపత్రికల హాకర్లు తమ హక్కులు, సదుపాయాలను పొందేందుకు సంఘటితంగా పోరాడాలని ఐఎఫ్‌డబ్ల్యూజే అధ్యక్షుడు బీవీఎం మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్ర దినపత్రికల హాకర్ల సమాఖ్య, బసవేశ్వరనగర దినపత్రికల హాకర్ల సంఘం కొత్తగా ఏర్పాటు చేసుకున్న సంఘం కార్యాలయాన్ని భాజపా నాయకుడు హరీశ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రమాదాల్లో హాకరు మరణిస్తే ప్రభుత్వం వారికి రూ.5 లక్షల పరిహారం ఇచ్చేలా వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. రాజ్యోత్సవ పురస్కారాన్ని పొందిన నాగరాజ్, నాదూరు వాసుదేవలను ఇదే సందర్భంలో సత్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు శంభులింగ, ప్రతినిధులు ప్రశాంత్‌కుమార్, సంగమ సురేశ్, జగదీశ్, ఎన్.సురేశ్, చెలువరాజు, గోపాల్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న హరీశ్, మల్లికార్జున్ తదితరులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

పరిశుద్ధమైన తాగునీటి సరఫరాకు ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో పరిశుద్ధమైన తాగునీటిని సరఫరా చేయాలని నగరాభివృద్ధి శాఖ మంత్రి బి.ఎస్. సురేష్ రాయచూరు నగరపాలక సంస్థ అధికారులకు నిర్దేశించారు. ఆయన బుధవారం జిల్లా పాలనాధికారి సభా భవనంలో శాఖ ప్రగతిని సమీక్షిస్తూ మాట్లాడారు. తాగునీటి పైపులకు ఏర్పడిన రంధ్రాలను పూడ్చటానికి, కొత్తవి వేయటానికి రూ.40 లక్షలను సమకూర్చాలని, వాటితో వేగంగా పూర్తి చేయించాలని సూచించారు. ప్రతి రోజూ నీటి నమూనాను పరీక్షించిన తర్వాతే సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రిజర్వాయర్లలో రోజుకు మూడుసార్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రయోగశాలలో ఒకసారి పరీక్షిస్తున్నట్లు అధికారులు వివరించారు. రాయచూరు ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రస్తుతం అందిస్తున్న 52 ఎంఎల్‌డీ నీరు సరిపోవడం లేదని, అదనంగా 20 ఎల్ఎల్‌డీ నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలించాలని మంత్రి పాలక సంస్థకు సూచించారు. పేదల బస్తీల్లోని గృహాలకు ఈ-ఆస్తి ఖాతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వివిధ పన్నుల వసూళ్లకు చేపట్టిన ప్రత్యేక అభియాన్ వల్ల ఆర్థిక పురోగతి సాధిస్తున్నట్లు కమిషనర్ జుబిన్ మహోపాత్ర తెలిపారు. 75 మంది కార్మికుల నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు పంపామని జిల్లా పాలనాధికారి నీతీష్ తెలియజేయగా.. మంత్రి బెంగళూరులోని అధికారులతో ఫోన్లో మాట్లాడి నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నగర పరిధిలో సర్కారు, చెరువులు, శ్మశాన స్థలాలను ఆక్రమించుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా పాలనాధికారికి సూచించారు. మస్కి ఎమ్మెల్యే బసనగౌడ తుర్విహాళ్, ఆర్‌డీఏ అధ్యక్షుడు రాజశేఖర్, ఎస్పీ పుట్టమాదయ్య, పాలక సంస్థ ఉపకమిషనర్ సంతోష రాణి తదితరులు పాల్గొన్నారు.

వేళకు బస్సులు నడపాలని ఆందోళన

మేనేజర్‌కు సమస్యలను వివరిస్తున్న రమేశ్

రాయచూరు, న్యూస్‌టుడే: సమయానికి బస్సులు నడపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం లింగసూగూరు తాలూకా హట్టి బస్టాండ్‌లో ధర్నాకు దిగారు. జిల్లా అధ్యక్షుడు రమేశ్ వీరాపూరు మాట్లాడుతూ యలగట్టా, రోడలబండా, పామనకల్లూరు, గెజ్జలగట్టా, నీలోగల్ గ్రామాలకు సకాలంలో బస్సులు రాక తరగతులను కోల్పోతున్నారని, సాయంత్రం ఇళ్లకు చేరుకోవడమూ ఆలస్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన విరమించాలని పోలీసులు విజ్ఞప్తి చేయగా.. డిపో మేనేజర్ స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదలబోమని విద్యార్థులు స్పష్టం చేశారు. మేనేజర్ ప్రకాశ్ దొడ్డమని ఇకపై సకాలంలో తిప్పుతామని, నియంత్రణాధికారిపై చర్యలు చేపడతామని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. జనవాది మహిళా సంఘటన ప్రతినిధులు వనజాక్షి, శాంతా, సాహిరాఖాన్, రజియా బేగం, డీవైఎఫ్ఐ ముఖ్యులు చెన్నబసవ వంద్లి కేపీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పెంచలయ్య హాజరయ్యారు.

కృష్ణుడి చుట్టూ ఎవరా రాధలు?

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: హొసకోటె సమీపంలోని బండెపురకు చెందిన ఎస్.కృష్ణన్ 1986లో కన్నుమూశారు. ఆయన పేరిట 12 ఎకరాల భూమి ఉండేది. ఆ సమయంలో ఆ భూమి విలువ రూ.60 వేలు. . ఇప్పుడు రూ.20 కోట్లకు చేరుకుంది. కృష్ణన్ మరణానంతరం ఆ ఆస్తి తమదేనంటూ నలుగురు మహిళలు ముందుకు వచ్చారు. కృష్ణన్ భార్య రాధను తామేనంటూ వారు నలుగురూ పత్రాలు, ఫొటోలు, కొన్ని ఆధారాలను ప్రదర్శించారు. తాలూకా, బెంగళూరు గ్రామీణ జిల్లా న్యాయస్థానాల్లో సుమారు 38 ఏళ్ల పాటు కేసు విచారణ కొనసాగింది. కృష్ణన్ తమను రహస్యంగా వివాహం చేసుకున్నాడని, తామే ఆ రాధ అంటూ న్యాయస్థానాల్లో వాదనలు కొనసాగించారు. నలుగురికీ ఆస్తిలో హక్కు వస్తుందని ఆయా కోర్టుల్లో తీర్పులు వచ్చాయి. తప్పుడు దాఖలాలతో ఆస్తిపై వాటా కోసం ఇతరులు వస్తున్నారంటూ ఒకరిపై మరొకరు ఠాణాల్లో కేసులు పెట్టుకున్నారు. దిగువ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను ప్రశ్నిస్తూ ఆ నలుగురు రాధలు కర్ణాటక ఉన్నత న్యాయస్థానంలో దావా వేసుకున్నారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే కోర్టు ముందు హాజరు కాగా, మరో మహిళ తరఫున న్యాయవాది హాజరయ్యారు. ఆ మహిళలను కృష్ణన్ నిజంగా వివాహం చేసుకున్నాడా? కేవలం వారితో సంబంధాలు మాత్రమే ఉన్నాయా? అనే అంశం గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు. మృతుని నిజమైన భార్య, అతని వారసులకు మాత్రమే ఆ భూమిపై హక్కులు ఉంటాయని సంబంధిత న్యాయమూర్తి పేర్కొన్నారు. హైకోర్టులో వివాదం కొనసాగుతున్న సమయంలోనే దావా వేసుకున్న మహిళల్లో ఒక రాధ, ఆ భూమిలో అపార్ట్‌మెంట్లను నిర్మించేందుకు ఓ నిర్మాణ సంస్థతో 2023 ఆగస్టు 14 ఒప్పందాలను కుదుర్చుకుంది. తానే భార్యను అంటూ ముందుకు వచ్చిన మరో రాధ.. ఆ భూమికి సంబంధించి 1978 నుంచి పత్రాలు ఉండగా, రెండో రాధ వద్ద గిఫ్ట్ డీడ్ ఉంది. దానిపై అనుమానాలు ఉన్నాయి. అసలు భార్యను తానేనని, ఆ భూమిపై హక్కులు తనకే రావాలని కొన్నేళ్ల కిందట మూడో రాధ దావా వేయగా.. నాలుగో రాధ కూడా తానే అసలైన భార్యనంటూ ఇటీవల తన న్యాయవాదితో కేసు వేసింది. న్యాయస్థానం ఆదేశాలతో హొసకోటె పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

వ్యాను, శీతల పెట్టెల అందజేత

ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ

రాయచూరు: నగర పరిధిలోని బందే నవాజ్ కాలనీ పరిసరాల్లో భౌతికకాయాలను శ్మశానవాటికకు తరలించేందుకు ఒక వ్యాన్, రెండు శీతలపెట్టెలను ఎమ్మెల్సీ వసంతకుమార్ బుధవారం అందజేశారు. కాలనీలో ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ మూడు కిలోమీటర్ల దూరంలో శ్మశానం ఉన్నందున వాహనం, శీతలపెట్టెలు కావాలన్న స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్సీ నిధి నుంచి రూ.20 లక్షలతో వాటిని కొనుగోలు చేసినట్లు వివరించారు. రాయచూరులోని అన్ని వార్డుల్లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఖరీం, రజాక్ ఉస్తాద్, బాబర్, ముస్లిం సమాజం పెద్దలు పాల్గొన్నారు.

అగ్రనేతలు.. ఆటుపోట్లు

సిద్ధూతో శివకుమార్ చర్చలు

ఈనాడు, బెంగళూరు : ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా చర్చించటం, మధ్యలో నినాదాల వ్యవహారం వైరల్‌గా మారటంతో బెంగళూరులో డీకే శిబిరం వేడెక్కింది. ఉన్నపళంగా డీకే శివకుమార్ దిల్లీకి తరలి వెళ్లారు. తన చిరకాల మిత్రుడి కుటుంబంలో వివాహానికి హాజరవటంతో పాటు ఈనెల 14న దిల్లీలో నిర్వహించే 'ఓట్ చోరీ' జాతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తాను దిల్లీకి వెళ్తున్నట్లు డీకే ప్రకటించారు. దిల్లీకి వెళ్లిన తర్వాత పార్టీ అగ్రనేతలతో చర్చించబోను. వారంతా పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న కారణంగా నా పని పూర్తయ్యాక తిరుగు ప్రయాణమేనని డీకే ప్రకటించారు.

✦ డీకే శివకుమార్ దిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాస్త గట్టిగానే బదులిచ్చారు. 'ఆయన పాపం వెళ్తే వెళ్లని.. ఎవరు వద్దన్నారు? నేను మాత్రం అధిష్ఠానం పిలిస్తేనే దిల్లీకి వెళ్తా'నని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఒకవేళ ఏదైనా ముఖ్య విషయం ఉంటే కేసీ వేణుగోపాల్ ఇక్కడే చెప్పేవారు కదా? అంటూ వ్యాఖ్యానించారు. మంగళూరులో చోటు చేసుకున్న ఈ నాటకీయ పరిణామంతో మరోసారి పార్టీలో అలజడి మొదలైంది. అల్పాహార సమావేశాలేవీ సిద్ధు, డీకేల మధ్య అంతరాన్ని తగ్గించలేవని అధిష్ఠానం వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని సీనియర్ నేతల నుంచి డిమాండ్లు వెల్లువెత్తాయి.

మౌలిక వసతులకు చేయూత

పనుల ప్రగతిని మంత్రికి వివరిస్తున్న నీతీష్

రాయచూరు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ పథకం కింద నిర్మిస్తున్న వసతి సముదాయం పనులను త్వరగా పూర్తి చేయించాలని నగరాభివృద్ధి శాఖ మంత్రి సురేష్ అధికారులకు సూచించారు. మౌలిక వసతుల కల్పనకు అదనంగా నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి బుధవారం నగర పరిధిలోని యరమరాస్‌కు సమీపంలో నిర్మాణ దశలో ఉన్న వసతి సముదాయ నిర్మాణాలను పరిశీలించి ప్రగతిని తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సముదాయ ఇళ్లను కడుతున్నారని వివరించారు. దళితులు, గిరిజనులు, సామాన్యులు, బీసీలకు ఒకేసారి 2,419 గృహాలను నిర్మించడం హర్షణీయమని పేర్కొన్నారు. జిల్లా పాలనాధికారి నీతీష్, నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహోపాత్ర మాట్లాడుతూ మొత్తం 44 ఎకరాల్లో నిర్మిస్తున్నారని, ఒక్కో నిర్మాణానికి రూ.9 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేశారని వివరించారు. గిరిజనులకు 1053, దళితులకు 951, సామాన్యులకు 228, బీసీలకు 187 గృహాలను కేటాయించినట్లు విశదీకరించారు. దళితులు, గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షల రాయితీ ఇస్తుందని, కేంద్రం రూ.1.5 లక్షల ఆర్థిక సాయం చేస్తుందని, మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుంచి రుణం తీసుకుని చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మంత్రి వెంట మస్కి ఎమ్మెల్యే బసనగౌడ తుర్విహాళ్, ఎస్పీ పుట్టమాదయ్య, ఆర్‌డీఏ అధ్యక్షుడు రాజశేఖర్, ఏగనూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిర్మాణ దశలో ఉన్న వసతి సముదాయం

అగ్నివీరుల ప్రదర్శన భళా!

బెంగళూరులో కవాతు చేస్తున్న అగ్నివీరులు

బెళగావి, న్యూస్‌టుడే: మరాఠా లైట్ ఇన్‌ఫ్యాంట్రీ రెజిమెంటల్ సెంటర్‌లో 31 వారాల పాటు బెళగావి శిబిరంలో శిక్షణ ముగించుకున్న 484 మంది అగ్నివీరులు బుధవారం నిర్వహించిన ప్రదర్శన, ప్రత్యేక కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. మేజర్ జనరల్ హరి భాస్కరన్ పిళ్లై వారి నుంచి గౌరవ వందనాన్ని అందుకున్నారు. దేశ సేవకు శ్రమిస్తామని అగ్నివీరులకు ఆయన ప్రమాణ వచనాన్ని బోధించారు. శిక్షణ సమయంలో ప్రతిభ, కౌశల్యాలను ప్రదర్శించిన అగ్నివీరుడు పవన్ యల్లకూరికి కవాతుకు నేతృత్వం వహించాడు. నాయక్ యశ్వంత్ ఘాడ్గే వీసీ పతకాన్ని అందుకున్నారు.

గౌరవ పతాకాన్ని అందుకుంటున్న అగ్నివీరుడు, అగ్నివీరుల ప్రత్యేక ప్రదర్శన

దేశసేవకు ముందడుగు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే: మద్రాసు ఇంజినీరింగ్ గ్రూపులో ఆరో బ్యాచ్‌లో 788 మంది అగ్నివీరులు బెంగళూరు కేంద్రంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు రెండున్నర శతాబ్దాలకు పైగా దేశ సేవలో ఉన్న మద్రాస్ స్యాపర్స్ స్ఫూర్తిని అలవర్చుకుని దేశ సేవకు సిద్ధం అయ్యారని బ్రిగేడియర్ అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. తమ కుటుంబంలోని యువతను దేశ సేవకు పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు ఆయన గౌరవ పతకాలను, అగ్నివీరులకు తంబి స్యాపర్ ప్రమాణ పత్రాలను ఆయన వితరణ చేశారు.

ఈవో ఛాంబర్‌లో తనిఖీ చేస్తున్న సీఈవో

సీఈవో ఆకస్మిక పర్యటన

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ బుధవారం మధ్యాహ్నం తాలూకా పంచాయతీ కార్యాలయంలో ఆకస్మికంగా పర్యటించారు. తొలుత పరిపాలన శాఖ, నరేగా విభాగాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ఈవో చంద్రశేఖర్ పవార్ ఛాంబర్‌కు వెళ్లారు. ఆయనతో మాట్లాడి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. తర్వాత అక్షర దాసోహ విభాగాన్ని సందర్శించారు. అధికారులు, సిబ్బంది పని తీరును మెరుగు పరచుకోవాలని, ప్రజల సమస్యల పట్ల సత్వరం స్పందించాలని, కార్యాలయం లోపల, వెలుపుల ప్రాంతాలను స్వచ్ఛతగా ఉంచుకోవాలని సూచించారు.

రాజ్‌భవన్.. ఇక లోక్‌భవన్

బెంగళూరు (శివాజీనగర): రాజ్‌భవన్‌ను ఇకపై లోక్‌భవన్‌గా వ్యవహరిస్తామని గవర్నరు కార్యాలయం కార్యదర్శి బుధవారం ప్రకటించారు. గవర్నరు థావర్‌చంద్ గహ్లోత్ ఆమోద ముద్ర పడిన వెంటనే ఈ మార్పు అమలులోకి వచ్చింది. కేంద్ర హోం శాఖ నుంచి గత నెల 25న వచ్చిన ఆదేశాలతో లోక్‌భవన్, కర్ణాటక పేరును మార్చారు. ఇకపై అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలను లోక్‌భవన్- కర్ణాటక అని చేయాలని అధికారులు సూచించారు.

విమానాశ్రయంలో గంజాయి

బెంగళూరు (గ్రామీణం): మలేషియా నుంచి అక్రమంగా 4.9 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి తీసుకువస్తున్న ఒక ప్రయాణికుడిని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. జప్తు చేసుకున్న హైడ్రోపోనిక్ గంజాయి విలువను రూ.1.71 కోట్లుగా అంచనా వేశారు. రెండో టెర్మినల్ వద్ద గత సోమవారం అతన్ని అరెస్టు చేసి, విచారణ చేపట్టామని బుధవారం ఇక్కడ ధ్రువీకరించారు.

మానవుడే మహా జ్ఞాని

వేదికపై 'హజనబ్బ'కు ప్రమాణ పత్రాన్ని అందిస్తున్న సిద్ధరామయ్య, దినేశ్ గుండూరావు

మంగళూరు, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థీ సైన్సు ద్వారా వాస్తవాలు తెలుసుకుని జ్ఞానాన్ని పొందాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పిలుపునిచ్చారు. మూఢనమ్మకాలను ఆచరించే సమాజం, సముదాయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. 'ఫేస్ అండ్ ఏఐ' ఉన్నత అధ్యయన కేంద్రానికి బుధవారం ఆయన మంగళూరులో భూమిపూజ చేసి, విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడారు. సంస్థ నిర్వహిస్తున్న ఇప్పటి వరకు 36 వేల మంది విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారని సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ పీఏ ఇబ్రహీంను అభినందించారు. కృత్రిమ మేధస్సుపై ఆధారపడి, అదే తమ తలరాత అనిభావిస్తే అది విద్య కాదని హితవుపలికారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా.. మానవుడు చేసే పని మిగిలి ఉంటుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు, రాజ్యాంగం జారీలోకి వచ్చి 75 ఏళ్లయినా, ఇప్పటికీ పలు ప్రాంతాల్లో మూఢ నమ్మకాలు, కులమత ద్వేషాలు కొనసాగడం దురదృష్టకరమని అన్నారు. ఏ ధర్మమూ ఇతరులను ద్వేషించమని చెప్పదని గుర్తు చేశారు. యువత తలుచుకుంటే తమ ప్రాంతంలో గూడుకట్టుకున్న మూఢ నమ్మకాలు, విద్వేషాలను తొలగించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

వెంకన్న భక్తులకు రైళ్లతో తిప్పలు

రాయలసీమ ఎక్స్‌ప్రెస్

రాయచూరు, న్యూస్‌టుడే: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకోవాలని తపించే భక్తులకు తగినన్ని రైళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని ఏ డిపో నుంచి కూడా తిరుపతికి బస్సులు నడపనందున రైళ్లే దిక్కు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్(12794) ఒక్కటే రాయచూరు-తిరుపతి మధ్య ప్రతి రోజూ ఉంది. నిజామాబాద్-తిరుపతి మధ్య నడిచే ఈ రైలు రాత్రి 10.25 గంటలకు రాయచూరులో బయలుదేరి.. మరుసటి రోజు ఉదయం 6.15 గంటలకు తిరుపతికి చేరుతుంది. అనువైన వేళలో ఉండడం, నేరుగా తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఆగుతున్నందున వందశాతం భక్తులు రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణానికే మొగ్గు చూపుతారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు తక్కువ చార్జీలు ఉండే స్లీపర్ బోగీల్లో వెళ్లటానికి ఆసక్తి చూపుతారు. కేవలం తొమ్మిది స్లీపర్ కోచ్‌లు ఉన్నందున రిజర్వేషన్ బెర్తు దొరకడం అంత సులభం కాదు. కనీసం నెల రోజుల ముందు రిజర్వు చేసుకోవాలి. ఒక రోజు ముందు తత్కాల్ టిక్కెట్ లభిస్తుందన్న గ్యారంటీ లేదు. శ్రీవారి దర్శనానికి కుటుంబ సమేతంగానే వెళ్తారు. సామాన్యులు ఎ.సి. చార్జీలు భరించ లేరు. స్లీపర్ బెర్తు దొరకకపోవడంతో, దర్శనం టికెట్ తీసుకున్న వారు అష్టకష్టాలు పడి జనరల్ బోగీల్లో ప్రయాణిస్తున్నారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ బుధ, శనివారం రాత్రి 8.40 గంటలకు రాయచూరులో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 6.25 గంటలకు తిరుపతిలో చేరుతుంది. ఇందులో కొంత మంది వెళ్తున్నారు.

రేణిగుంట వరకు పది రైళ్లు ఉన్నా..

ముంబాయి- చెన్నై మధ్య తిరిగే రోజు వారి రైళ్లు, వారం రైళ్లు రాయచూరు మీదుగా రేణిగుంట వరకు వెళతాయి. ఇవన్నీ అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారుజామున, ఉదయం వేళల్లో ఉండడంతో, రేణిగుంట నుంచి తిరుపతి స్టేషన్‌కు పోవటానికి తిరిగి రైళ్లు, లేక బస్సులపై ఆధారపడాల్సి వస్తోంది. దాంతో ముంబయి-చెన్నై రైల్లో ప్రయాణించేందుకు ఇష్టపడరు. తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తిని దర్శించుకునే వారు రేణిగుంటలో రిజర్వు చేసుకుంటారు.

షోలాపూరు-తిరుపతి మధ్య రైలు నడపాలి



షోలాపూరు- తిరుపతి వారికి మధ్య కొత్త రైలు నడిపితే భక్తుల కష్టాలు తీరుతాయి. రైల్వేకు ఆదాయం సమకూరుతుంది. కలబురగి, వాడి, షాబాద్, యాదగిరి, కృష్ణా నుంచి వెళ్లే భక్తులకు ఉపయోగపడుతుంది. రాయలసీమలో ఏసీ బోగీలు తగ్గించి స్లీపర్‌ల సంఖ్యను పెంచాలి. . గతంలో 14 స్లీపర్లు ఉన్నందున రిజర్వేషన్ దొరికేది. పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను రోజు రైలుగా మార్చాలి. **- సూర్యదేవర నాగేశ్వరరావు(ప్రవాసాంధ్రుడు, రాయచూరు)**

ఊరేగింపుగా వెళ్లి.. ఊపిరి వదిలిన వరుడు

శివమొగ్గ, న్యూస్‌టుడే: మరణం.. ఎవరినైనా వెంటాడే ఓ తరుణం. ఆ నవ వరుడికి దారుణాన్ని రుచి చూపింది. శివమొగ్గలోని కల్యాణ మండపంలో నవంబరు 30న వివాహం చేసుకున్న రమేశ్ (30) అనే యువకుడు డిసెంబరు1న మరణించారు. మంగళవారం అతని భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. విజయనగర జిల్లా పరపనహళ్లి తాలూకాలోని ఒక గ్రామానికి చెందిన యువతితో రమేశ్‌కు వివాహమైంది. మరుసటి రోజు అత్తవారి ఊరికి వెళ్లాడు. వారి గ్రామంలో ఆలయం నుంచి అత్తవారింటి వరకు ఊరేగింపుగా వెళ్లాడు. వధువు ఇంట్లో దేవుని గదిలో పూజ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తీసుకువెళ్లేలోగా గుండెపోటుతో మరణించాడు. శివమొగ్గ తాలూకా హొసకుప్పలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆ నలుగురి పయనం..చీకట్లోనే ముగిసిపోయింది

ట్రాక్టరు ట్రాలీ కిందకు వెళ్లిన కారు

బాగలకోటె, న్యూస్‌టుడే: చిమ్మ చీకటి. ఆపై మంచు. ఎంత పెద్ద రహదారైనా ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నట్లే కనిపించే వాతావరణంలో ఆ నలుగురి పయనం సిద్ధాపురలో ప్రారంభమైంది. గమ్యస్థానం.. బాగల్‌కోటెకు చేరేలోగా మధ్యలోనే ఆగిపోయింది. జమఖండి తాలూకా సిద్ధాపుర సమీపాన బుధవారం వేకువజామున సంభవించిన రోడ్డుప్రమాదంలో నలుగురు యువకులు దుర్మరణం చెందారు. మృతులను సిద్ధాపుర గ్రామానికి చెందిన విశ్వనాథ్ (17), ప్రవీణ్ (22), గణేశ్ (20), ప్రజ్వల్ (17)గా గుర్తించారు. చక్కెర పరిశ్రమకు చెరకు తరలిస్తున్న ట్రాక్టర్లను వరుసగా నిలబెట్టి ఉండగా, వెనుక నుంచి వెళ్లి ఢీకొనడంతో ఒక ట్రాక్టర్ ట్రాలీ కిందకు కారు చిక్కుకుపోయింది. ప్రమాద తీవ్రతకు కారులో ఉన్న నలుగురూ అక్కడికక్కడే మరణించారు. జమఖండి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భారతావనికే వస్త్రాభరణం!

మైసూరు 'పట్టు'కు ఓ ప్రదర్శనాలయం

పట్టు దారాలు తీసే యంత్రాల వద్ద ఉద్యోగిని

మైసూరు, న్యూస్‌టుడే: మైసూరు పట్టు, పట్టుచీరలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. మైసూరు పట్టు సంస్థ ఏర్పాటై 75 ఏళ్లయింది. ఈ నేపథ్యంలో పట్టు ప్రదర్శనాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. నగర శివార్లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో రెండేళ్లలో దీని ఏర్పాటుకు టెండరు ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర పట్టు మండలి సంయుక్త కార్యదర్శి డాక్టర్ నరేశ్‌బాబు తెలిపారు. పట్టు మండలికి ఒడిశాలో ఒక చిన్న మ్యూజియం ఉంది. మైసూరులో పట్టుమండలి తరఫున ప్రారంభించే మ్యూజియంలో దేశంలోని వివిధ ప్రాంతాల పట్టు, పట్టు గూళ్లు, నూలు తీయడం, యంత్రాలు, చేతి మగ్గాలపై చీరల తయారీ, అధ్యయన కేంద్రం తదితరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన బుధవారం మైసూరులో వివరించారు. మైసూరు పట్టు వస్త్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభించే పట్టు వస్త్రాలను విక్రయించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు, వ్యాపార వృద్ధికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కర్ణాటకలో టిప్పు సుల్తాన్ పాలనా కాలం నుంచి ఇప్పటి వరకు పట్టు, పట్టు గూళ్ల మార్కెట్, నూలు తీయడం, తయారు చేసే వస్త్రాలు తదితరాలను మ్యూజియంలో ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని చెప్పారు. ఈ కేంద్రం ఏర్పాటులో భాగంగా చైనా, ఇటలీల్లో అధ్యయనం చేసి వచ్చామని కేంద్ర పట్టు పురుగుల సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ్మూర్తి తెలిపారు. కర్ణాటకలో మైసూరు, మండ్య, చామరాజనగర, బెంగళూరు గ్రామీణం, రామనగర, చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో పట్టు ఉత్పత్తి చేస్తారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న పట్టులో 32 శాతం కర్ణాటకదే వాటా. కర్ణాటకలో 11,526 గ్రామాలకు చెందిన 1,48,704 మంది రైతులు, 6,749 మంది రిటేయిలర్లు పట్టు సాగుపై ఆధారపడి ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి.

మైసూరు పట్టు చీరలు.. రంగుల హరివిల్లు

మైసూరు పట్టు వస్త్రాలు, చీరలు విక్రయించే అధికారిక దుకాణం

నలుగురు పోలీసులపై వేటు

బెంగళూరు (శివాజీనగర): వివేకనగర నివాసి పీజీ దర్శన్ (23) అనే యువకుడు అనుమానాస్పద మృతికి సంబంధించిన వివేకనగర ఠాణా ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్, ఇద్దరు అధికారులను సస్పెండ్ చేశామని హోంశాఖ ఉన్నతాధికారులు బుధవారం ధ్రువీకరించారు. మద్యం తాగి, స్థానికులతో గొడవపడిన ఆరోపణలపై వివేకనగర ఠాణా పోలీసులు ఆ యువకుడిని నవంబరు 12న అదుపులోకి తీసుకున్నారు. ఠాణాలో తీవ్రంగా కొట్టడంతో గాయపడిన బాధితుడ్ని నగర శివార్లలోని పునరావాస కేంద్రానికి నవంబరు 16న పంపించారు. అక్కడే అతను 26న మరణించాడు. పోలీసులు తీవ్రంగా కొట్టడంతో ఆరోగ్యం దెబ్బతిని మరణించాడని అతని తల్లి చేసిన ఫిర్యాదుతో దర్యాప్తును సీఐడీకి అప్పగించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న పోలీసులు,అధికారులను సస్పెండ్ చేసి దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు.

ట్యూషన్ ఫీజులపై జీఎస్టీ వద్దు

రాయచూరు, న్యూస్‌టుడే: డిగ్రీ, పీజీ విద్యార్థుల ట్యూషన్ ఫీజుపై 18 శాతం జీఎస్టీ విధించాలన్న ఆదేశాన్ని ఉప సంహరించుకోవాలని తారానాథ్ విద్యా సంస్థల అధ్యక్షుడు పార్శమల్ సుఖాని ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆయన బుధవారం ఈ మేరకు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కల్యాణ కర్ణాటక ప్రాంతంలోని పేద విద్యార్థులు ఫీజులు కట్టేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ అధిక పన్ను విధించడం సరికాదని పేర్కొన్నారు. అన్ని రకాలు ఫీజులు చెల్లిస్తున్నప్పుడు జీఎస్టీ ఎందుకని ప్రశ్నించారు. రాయచూరు, యాదగిరిని కేంద్రం ప్రాధాన్య జిల్లాలుగా గుర్తించడం, 371 జే అధికరణ పరిధిలో ఉన్నందున జీఎస్టీని మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.

27 వేల మంది పేర్ల నమోదు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా సీసీఐ తెరిచిన పత్తి సేకరణ కేంద్రాల్లో ఇంతవరకూ 27,929 మంది రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లను నమోదు చేసుకున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. రిజిస్ట్రేషన్, కొనుగోళ్ల ప్రక్రియ డిసెంబరు 31 వరకు కొనసాగుతుందన్నారు. కనీస నాణ్యత ప్రమాణాలను పరిశీలించి పంటను ఖరీదు చేస్తారని, అన్నదాతల ఖాతాల్లో సొమ్మును నేరుగా జమ చేస్తారని తెలిపారు. తెల్ల బంగారం రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

03-12-2025 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1622.43	1629.66
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	542	3,173
ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	7,374	5,580
నీటి నిల్వ (టీ.ఎం.సి)	68.412	92.795

నిల్వ సామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవ సామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ సద్వినియోగం చేయండి

● సీఎం మోహన్ చరణ్

అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖనిజ సంపదలకు నిలయమైన 11 జిల్లాల్లో అభివృద్ధి పనులు, మౌలిక సౌకర్యాలపై శ్రద్ధ చూపాలని, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డీఎంఎఫ్) సకాలంలో ఖర్చయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో డీఎంఎఫ్ నిధుల వినియోగానికి సంబంధించి ఉన్నత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాదిలో ఇంతవరకు 11 జిల్లాల నుంచి రూ.34,052 కోట్లు ఆదాయం రాగా, నిధులు సద్వినియోగమయ్యేలా నివేదికలు సిద్ధం చేసి అమలుపర్చాలన్నారు. ప్రతి రూపాయి సద్వినియోగం చేసుకొని వినియోగ ధ్రువపత్రాలు (యూసీలు) సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్, ఇతర శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ దేశం మనకన్నీ ఇచ్చింది

గవర్నర్ కంభంపాటి హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఈ దేశం మనకన్నీ ఇచ్చిందని, ఉత్తమ కర్మల ఆచరించాలని గవర్నర్ కంభంపాటి హరిబాబు చెప్పారు. మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో అసోం, నాగాలాండ్ రాష్ట్రాల ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ బ్రహ్మపుత్ర నదీ జలాలతో సస్యశ్యామలం, సమృద్ధిగా ఉన్న అసోం టీతోట, వన్యప్రాణులు, బిహు నృత్యాలతో సుందరమైన అలరిస్తోందన్నారు. ఆదివాసీ సంస్కృతికి అద్దంపట్టే నాగాలాండ్ కళలు, జానపద నృత్యాలు, మనోహర ప్రకృతి సోయగాలకు నిలయమని, వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. 'ఏక్‌భారత్, శ్రేష్ఠ భారత్' ధ్యేయం కావాలని ప్రధాని నరేంద్రమోదీ దేశం కోసం శ్రమిస్తున్న నేపథ్యంలో మనవంతు మంది పనులు చేద్దామన్నారు. ఈ వేడుకల్లో అసోం గవర్నరు లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్య వీడియో సందేశం వినిపించారు. గవర్నరు భార్య జయశ్రీ, అసోంకి చెందిన రాష్ట్ర ఆర్జురీశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి భాస్కర్‌జ్యోతిశర్మ, నాగాలాండ్ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి టాంజెన్ మసంగ్, గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శి రూపాశోషన్ సాహు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసోం, నాగాలాండ్ ప్రతినిధులతో మాట్లాడుతున్న గవర్నరు హరిబాబు

సముద్ర జీవనంపై సైకత శిల్పం

కోణార్క్ చంద్రభాగ తీరంలో జరుగుతున్న అంతర్జాతీయ సైకత మహోత్సవంలో బుధవారం 'సీ లైఫ్' (సముద్ర జీవనం)పై కళాకారులు సైకత శిల్పాలు తీర్చిదిద్దారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న బ్రహ్మపురకు చెందిన సత్యనారాయణ మహరణా తీర్చిదిద్దిన శిల్పంలో ఆలివ్ రిడ్లీ తాబేళ్లు, డాల్ఫిన్లు, సీ హార్స్, ఆక్టోపస్, జలకన్య తదితర జీవరాశుల ఆకృతుల్ని పొందుపరిచారు.

– న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

ఫిబ్రవరి 18 నుంచి ప్లస్‌టు పరీక్షలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది(2026) ఫిబ్రవరి 18 నుంచి ప్లస్‌టు సైన్స్, ఆర్ట్స్, కామర్స్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 21 వరకు కొనసాగుతాయని కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీహెచ్‌ఎస్‌ఈ) భువనేశ్వర్ కార్యాలయం అధ్యక్షుడు మృణాల్ కాంతి నందా చెప్పారు. బుధవారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడుతూ 1,350 కేంద్రాల్లో 4,07,037 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని చెప్పారు. డిసెంబరు 15 నాటికి అడ్మిట్ కార్డులు కేటాయిస్తామని, జనవరి 1 నుంచి 15 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు పూర్తయిన 40 రోజుల తర్వాత ఫలితాలు ప్రకటిస్తామని, పరీక్షల్లో ఎలాంటి అపశ్రుతులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఏఐ కెమెరాలు అమర్చుతామని, అన్నిచోట్లా గట్టి బందోబస్తు చేస్తామని తెలిపారు.

రమాదేవి సేవలు చిరస్మరణీయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒడియా మహిళలు ముసుగు తీసి ఇంటి గుమ్మాలు దాటిన సమయంలో స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్న ధీర నారి రమాదేవి చౌదరి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని అసెంబ్లీ ఆవరణలోని ఆమె విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించిన సీఎం నారీ జాగృతం, మూఢాచారాల నిర్మూలన, సామాజిక సేవా రంగాల్లో రమాదేవి చూపిన తెగువ, సాహసాల గురించి చెప్పారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, సభాపతి సురమాపాడి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

రమాదేవికి మోహన్ శ్రద్ధాంజలి. పక్కన సురమాపాఢి తదితరులు

అమ్మ మనసుకు వందనం!

● మానవత్వం చాటుకున్న డాక్టర్ లక్ష్మీబాయి

● భువనేశ్వర్ 'ఎయిమ్స్'కు రూ.3.40 కోట్ల విరాళం

డాక్టర్ కె.లక్ష్మీ బాయి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: వైద్యుల్ని ప్రత్యక్ష దైవంగా భావిస్తారు. రోగుల సేవకు జీవితాన్ని అంకితం చేసిన బ్రహ్మపురకు చెందిన ప్రముఖ స్త్రీ రోగ, ప్రసూతి నిపుణురాలు ఆచార్యిణి డాక్టర్ కె.లక్ష్మీ బాయి మరో ముందడుగు వేశారు. ఈనెల 5న వందో సంవత్సరంలోకి అడుగు పెట్టనున్న ఆమె శత జన్మదినాన్ని స్మారకంగా మలచుకునేందుకు తాను ఉంటున్న ఇంటిని విక్రయించి, వచ్చిన రూ.3.40 కోట్లను క్యాన్సర్ బారిన పడిన మహిళలకు చికిత్సలు అందించేందుకు భువనేశ్వర్‌లోని 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో గైనకాలజీ సేవలు ప్రారంభించేందుకు ఇటీవల విరాళంగా ఇచ్చారు. స్థానిక బాబానగర్‌కు చెందిన ఆచార్యిణి లక్ష్మీ బాయి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

'ఒడిశా నా కార్యక్షేత్రం'!

బ్రహ్మపురలో 1926 డిసెంబరు 5న జన్మించిన లక్ష్మీ బాయి ఇక్కడే మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నారు. కాకినాడలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఆమె కటక్ ఎస్సీబీ వైద్య కళాశాల ఆసుపత్రిలో 1945లో ప్రారంభమైన మొదటి బ్యాచ్ ఎంబీబీఎస్‌లో చేరారు. 1950లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన లక్ష్మీ బాయి స్త్రీ రోగం, ప్రసూతి విభాగంలో మద్రాసు వైద్య కళాశాలలో 1958లో ఎండీ పూర్తి చేశారు. అనంతరం యూఎస్ఏలో ఏడాదిపాటు పనిచేసిన ఆమె ఒడిశాలోని మూడు ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రుల్లో 36 ఏళ్ల పాటు సేవలందించారు. వైద్య రంగానికి విశేష సేవలందించిన ఆమెకు ప్రతిష్ఠాత్మక అవార్డులెన్నో వరించాయి. 1986లో బ్రహ్మపురలోని ఎమ్కేసీజీ వైద్య కళాశాల ఆసుపత్రి స్త్రీ రోగం, ప్రసూతి విభాగం ఆచార్యిణిగా ఉద్యోగ విరమణ చేశారు. తాను జన్మించిన, వైద్యురాలిగా సేవలందించిన ఒడిశాకు ఏదైనా చేయాలన్నది తన లక్ష్యమన్నారు. వైద్యురాలిగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న సమయంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డ మహిళల సమస్యలు గమనించానని, అటువంటి వారి కోసం ఏదైనా చేయాలన్న కాంక్షతో భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌లో గైనకాలజీ విభాగం ప్రారంభించేందుకు తన వంతు సాయం అందించానని ఆమె పేర్కొన్నారు. బాలికలకు సెర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణ నిరోధక టీకాలు ఇచ్చేందుకు బ్రహ్మపురలోని ఓ సంస్థకు రూ.3 లక్షలు విరాళంగా ఇచ్చానని ఆమె తెలిపారు. ఎంతోమంది వైద్యుల్ని తీర్చిదిద్దిన లక్ష్మీ బాయి తన 100వ జన్మదినం నేపథ్యంలో సమాజ సేవకు తన వంతుగా ఈ భారీ విరాళం అందించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు.

డాక్టర్ లక్ష్మీ బాయికు ప్రశంసల వెల్లువ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురకు చెందిన ప్రముఖ స్త్రీ రోగ, ప్రసూతి నిపుణురాలు డాక్టర్ కె.లక్ష్మీ బాయి తన శత వార్షిక జన్మదినం నేపథ్యంలో ఎయిమ్స్‌కు రూ.3.40 కోట్ల విరాళం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భాజపా గంజాం జిల్లా అధ్యక్షుడు సరోజ్ సాబత్ బుధవారం స్థానిక బాబానగర్‌లోని ఆమె నివాసానికి వెళ్లి లక్ష్మీ బాయిని సత్కరించి ఆమె ఆశీస్సులు అందుకున్నారు. డాక్టర్ లక్ష్మీ బాయి దాతృత్వంపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా తదితర ప్రముఖులు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశంసించారు. ఇది మరింతమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు కొనియాడుతున్నారు.

డాక్టర్ లక్ష్మీబాయిని సత్కరిస్తున్న సరోజ్ సాబత్

పార్లమెంటులో మన ప్రజావాణి

● రాయగడ సమస్యలను ప్రస్తావించిన ఎంపీ సప్తగిరి

పార్లమెంటులో మాట్లాడుతున్న ఎంపీ సప్తగిరి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పార్లమెంటు సమావేశాల్లో కొరాపుట్ ఎంపీ సప్తగిరి ఉలక బుధవారం మన ప్రజావాణి వినిపించారు. రాయగడ సమస్యలపై పెదవి విప్పిన ఉలక వైద్య కళాశాల, రైల్వే డివిజన్ ఏర్పాటు అంశాలను ప్రస్తావించారు. దీనికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మీడియా ప్రకటన విడుదల చేశాయి. దక్షిణాది ఒడిశాలో వెనకబడిన, ఆదివాసీ జిల్లాగా పేరొందిన రాయగడలో వైద్య కళాశాల ఏర్పాటు అంశం స్థానికంగా దీర్ఘకాలిక డిమాండ్‌గా ఉంది. ఉత్కళ అల్యూమినా, జేకే కాగితపు, ఇంఫా, హిండాల్కో తదితర పరిశ్రమలతో పారిశ్రామిక జిల్లాగా ఉన్న ఇక్కడ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్యసేవలు అందుబాటులో ఉండాలని ఎంపీ కోరారు. జిల్లా వాసులకు దిక్కుగా ఉన్న కొరాపుట్ వైద్య కళాశాలపై రోగుల తాకిడి ఎక్కువవుతున్న నేపథ్యంలో రాయగడలో దీని ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి బదిలీ అయిన జేఎస్‌కో పరిశ్రమ భూములు వినియోగించవచ్చని ఎంపీ సూచించారు. జిల్లాకు మంజూరైన వైద్యులు, నిపుణుల పోస్టుల్లో దాదాపు ఖాళీగా ఉన్న 50 శాతం పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

డివిజన్ సమస్యలు తెరపైకి

రాయగడ రైల్వే డివిజన్ అంశాన్ని ఎంపీ ఉలక శూన్యగంట(జీరో అవర్)లో ప్రస్తావిస్తూ దాదాపు ఎనిమిదేళ్ల కిందట దీనిని ప్రకటించారని గుర్తుచేశారు. ఏడాది కిందట డివిజన్ ఏర్పాటుకు ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేసినప్పటికీ దీనికి సంబంధించి ఇంతవరకు ఎలాంటి కార్యరూపం దాల్చలేదని ఉలక సభకు తెలిపారు. డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశాలు అన్నీ వాల్తేరులో నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. డివిజన్‌కు సంబంధించి రాయగడలో ఎలాంటి కంట్రోల్‌రూం, స్థానికంగా ఆపరేట్ చేసే ఇంజినీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, బోగీల పరిశీలన సదుపాయం వంటివి ఏర్పాటు కాలేదన్నారు. ఈ కారణంగా కొత్త రైళ్లకు అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వందేభారత్ రైలును కొరాపుట్ వరకు పొడిగించాలని, భువనేశ్వర్‌కు పగటిపూట రైలు నడపాలని ఎంపీ ఉలక డిమాండ్ చేశారు.

వివాదాస్పదంగా మారిన కార్నివాల్ ఏర్పాటు


కార్నివాల్ కోసం ప్రత్యేక అలంకరణ

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దేవ్‌మాలి పర్వతం తర్వాత తొలోమాలి పర్వతానికి చాలా ఆదరణ పెరిగింది. సిమిలిగుడ-కొరాపుట్ సమితుల మధ్యలో ఉన్న ఈ పర్వతంపై ఇటీవల కొన్ని తెలుగు చలన చిత్రాలు షూటింగ్‌లూ జరిగాయి. ఈ పర్వతం ప్రకృతి అందాలు చూసేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. పర్యాటకశాఖ తొలోమాలి అభివృద్ధికి పెద్దగా దృష్టి సారించలేదు. ఒక ప్రైవేట్ సంస్థ (గో కొరాపుట్) కొద్దిరోజుల కిందట హిల్‌టాప్ పేరుమీద ఒక కార్నివాల్‌ను ఏర్పాటు చేసింది. పర్యాటకులు బస చేసేందుకు ఏర్పాట్లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రవేశ రుసుం వసూలు చేస్తున్నారు. ఈ కార్నివాల్ ఏర్పాటు వివాదాస్పదంగా మారింది. రెండు సమితులకు చెందిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు దీనిపై సమాచారం లేదు. అనధికారికంగా దీన్ని ఏర్పాటు చేసి సంబంధిత సంస్థ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నివేదిక అందించాలని కోరాం..

కార్నివాల్ ఏర్పాటుపై జిల్లా పర్యాటక విభాగం అధికారిని తాలిమ ప్రధాని వద్ద ప్రస్తావించగా తన వద్ద ఎటువంటి సమాచారం లేదన్నారు. సబ్ కలెక్టర్ ప్రేమ్ లాల్ హియాల్‌ను ప్రశ్నించగా దీనిపై దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని సమితి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

అంధకారంలో మా తరాతరిణి గర్భగుడి

గంజాం జిల్లా ప్రజల ఆరాధ్య దైవం మా తరాతరిణి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా వాసుల ఆరాధ్య దైవం మా తరాతరిణి శక్తిపీఠం గర్భగుడిలో మూడు రోజులుగా అంధకారం నెలకొందన్న ఆరోపణలు వచ్చాయి. సాయంత్రం, రాత్రుళ్లు దర్శనానికి వస్తున్న భక్తులు చరవాణి లైట్ వెలుతురులో తల్లిని దర్శించుకుంటున్నారు. శక్తిపీఠంలో కొంతకాలంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆయా పనుల్ని నిర్వహిస్తున్న ప్రజాపనుల శాఖ నిర్లక్ష్యం వల్ల ఇటువంటి పరిస్థితి నెలకొందని శక్తిపీఠం కార్యనిర్వహణాధికారి తిరుమల కుమార్ రెడ్డి చెప్పారు. బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ శక్తిపీఠం గర్భగుడి, పరిసరాలకు ప్రత్యామ్నాయ విద్యుత్తు సరఫరా కోసం జనరేటర్ ఉందన్నారు. పనులు చేస్తున్న ప్రజాపనుల శాఖ ఆ కనెక్షన్‌ను తొలగించి, మందిరానికి సౌర, విద్యుత్తు శక్తితో పనిచేసేలా విద్యుద్దీపాలు ఏర్పాటు చేసిందన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా ఆ రెండు (సౌర, విద్యుత్తు) వ్యవస్థలు మొరాయించాయని తెలిపారు. సోమవారం కొంతసేపు ఈ సమస్య నెలకొందని, తర్వాత పరిస్థితి మెరుగైందని, మంగళవారం సాయంత్రం మళ్లీ ఈ రెండు వ్యవస్థలూ పనిచేయకపోవడంతో అంధకారం నెలకొందని తెలిపారు. ప్రస్తుతానికి గర్భగుడి పరిసరాలకు తాత్కాలికంగా విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించామని, బుధవారం నిరవధిక విద్యుత్తు సేవలకు ప్రత్యామ్నాయంగా జనరేటర్‌కు కనెక్షన్ పనులు చేపట్టామని రెడ్డి పేర్కొన్నారు.

చరవాణి లైట్ వెలుతురులో తల్లిని దర్శించుకుంటున్న భక్తులు

అధికారులకు తెలుసా.. పిల్లలే కదా అని అలుసా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అనేక రకాల ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. సర్వ శిక్ష అభియాన్ ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు విద్యను మెరుగుపరిచేందుకు అనేక రకాల ప్రణాళికలు చేపడుతున్నాయి. కానీ దానికి భిన్నంగా ఈ పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. జిల్లాలోని పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. చాలాచోట్ల గదులు సరిపోక విద్యార్థులు వరండాలో కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. ఒకే గదిలో రెండు మూడు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రహరీ లేక రక్షణ కొరవడుతోంది.

వరండాలో చదువుకుంటున్న విద్యార్థులు

ఒక పాఠశాలలో 8 తరగతులు రెండే గదులు

ఇదీ పరిస్థితి..

గుసాని సమితిలోని బోడో గుసాని పంచాయతీ అంకుడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలబటికా నుంచి పదో తరగతి వరకు అవకాశం ఉంది. ఇక్కడ అన్ని సౌకర్యాలూ ఉన్నా 19 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. వారికి 8 మంది ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడం గమనార్హం. 2015 నాటికి పాఠశాలలో 40 మంది విద్యార్థులు చేరారు. తరువాత, విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఇప్పుడు 19 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. ఇందులో చాలా తరగతుల్లో విద్యార్థులు కరవయ్యారు. ఇక్కడ వసతి గృహం ఏర్పాటు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని గ్రామస్థులు అంటున్నారు.

● సమితి రంప పంచాయతీలో ఎస్.ఉరుడా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిది తరగతులకు గాను రెండు తరగతి గదులే ఉన్నాయి. దీంతో ఆరుబయట, వరండాలో చదవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రెండు గదుల్లో ఎనిమిది తరగతులకు చెందిన 133 మంది విద్యార్థులకు 9 మంది ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు. ఏ తరగతికి ఎవరు బోధిస్తున్నారో విద్యార్థులు తెలుసుకోలేక అవస్థలు పడుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్లా..

ఎస్.ఉరుడా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల సంఖ్య తక్కువగా ఉండటంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతాం. అంకుడులో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారిని అవసరమైన చోటుకు బదిలీ చేస్తాం.

–సీతారాం పాత్ర, సమితి విద్యాధికారి

మిషన్‌శక్తి.. మహిళల ప్రగతి

కేఫ్ నడుపుతున్న మహిళలు

గుణుపురం, న్యూస్‌టుడే: దేశంలో అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన వారు ఇప్పుడు పురుషులతో సమానంగా ప్రగతి సాధిస్తున్నారు. స్వయం సహాయక సంఘాలు ఏర్పడిన తరువాత వ్యవసాయం నుంచి వ్యాపారం వరకు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చెందుతున్నారు. రామన్నగూడ సమితిలో మహిళలు ఐక్యతతో కేఫ్(హోటల్) నడిపి తాము ఉన్నతి కావడంతో పాటు పది మందికి ఉపాధి ఇస్తున్నారు. రామన్నగూడ సమితిలో మిషన్‌శక్తి సహాయంతో సంఘాల మహిళలు ప్రగతి సాధిస్తున్నారు. సమితిలో ఉన్న 13 పంచాయతీలకు గాను ఒక్కో పంచాయతీ నుంచి ఒక మహిళను ఎంపిక చేసి సంఘం ఏర్పాటు చేశారు. మిషన్ శక్తి కేఫ్ ప్రారంభించాలని నిర్ణయించారు. బ్యాంకు నుంచి రూ.3 లక్షలు రుణం తీసుకొని సమితి కార్యాలయం సమీపంలో ప్రారంభించారు. బాగా వ్యాపారం అవుతోందని మహిళలు తెలిపారు. బీడీఓ ప్రద్యుమ్న మండల్ మాట్లాడుతూ సమితిలో మహిళా సంఘాలు ప్రగతి సాధిస్తున్నాయన్నారు.

96 వేల లీటర్లకు పెరిగిన పాల ఉత్పత్తి

గోకులానంద మల్లిక్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పాల ఉత్పత్తి రోజుకు 96 వేల లీటర్ల మేర పెరిగిందని మత్స్య, జంతు వనరుల శాఖల మంత్రి గోకులానంద మల్లిక్ అన్నారు. శాసనసభలో బుధవారం ఎమ్మెల్యే అరుణ్‌కుమార్ సాహు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి కామధేను పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5,354 మంది ఆవుల పెంపకందారులకు రూ.64.83 కోట్లు, 967 మంది గేదెల పెంపకందారులకు రూ.12.84 కోట్లు, ఓంఫెడ్ సభ్యులకు రూ.42.20 కోట్ల ఆర్థిక సాయం దక్కింది. వీటిలో ఆవులు, గేదెల పెంపకందారులు 1,173 మందికి గ్రాసము అభివృద్ధి పథకం కింద రూ.2.04 కోట్ల లబ్ధి సమకూర్చారు. పాడి రైతులకు 9,601 ఆవులు కొనుగోలు చేసినట్లు మంత్రి మల్లిక్ స్పష్టం చేశారు.

త్వరలో తీరనున్న శీతల గిడ్డంగుల కొరత

● శాసనసభలో మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: త్వరలో రాష్ట్రంలో శీతల గిడ్డంగుల కొరత తీరుతుందని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకుంటోందని, నిర్మాణాలు చేపట్టేవారికి ఆకర్షణీయమైన రాయితీ ఇస్తున్నట్లు ప్రజాపనులు, న్యాయ శాఖ మంత్రి **పృథ్వీరాజ్ హరిచందన్** చెప్పారు. బుధవారం శాసనసభలో కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయి. సభాపతి సురమాపాఢి ప్రశ్నోత్తరాలు చేపట్టారు. సభ్యుల ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ సమాధానాలు చెప్పాల్సి ఉండగా, ఆయన రాక ఆలస్యం కావడంతో హరిచందన్ సమాధానాలిచ్చారు. బిజద, కాంగ్రెస్ సభ్యులడిగిన దానిపై స్పందించిన మంత్రి 25 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన బిజద పాలకులు గిడ్డంగుల నిర్మాణాల్లో ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. 133 గిడ్డంగులు జీర్ణావస్థకు చేరుకోగా, ఎందుకు పునర్నిర్మాణాలు చేపట్టలేదని ప్రశ్నించారు.

ఇబ్బందులు పరిశీలించాం

గిడ్డంగులు లేక రైతులు పంటలు నిల్వ చేసుకునే వెసులుబాటు లేక దళారులకు చౌకగా విక్రయిస్తున్న వైనం పరిశీలించి గిడ్డంగుల నిర్మాణాలకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ప్రైవేటు వ్యక్తులకు నిర్మాణాల బాధ్యతలు అప్పగించామని, ఎస్సీ, ఎస్టీ, హిజ్రాల (థర్డ్ జెండర్)కు 60 శాతం రాయితీ ఇస్తున్నామని, 6 శాతం వడ్డీకి బ్యాంకులు రుణాలు ఇచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. 50 శాతం రాయితీ విద్యుత్తు ఛార్జీలపైనా ఇస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం ఇటీవల కాలంలో పంచాయతీల్లో తక్కువ సామర్థ్యంతో కూడిన 239 సౌరశక్తి చాలిత గిడ్డంగులు ప్రారంభించిందని తెలిపారు. 2027 రబీ పంటల నాటికి అన్ని జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణాలు పూర్తవుతాయన్న ఆశాభావంతో ఉన్నామని మంత్రి చెప్పారు.

రూ.7 వేల కోట్ల బకాయి

విద్యుత్తు వినియోగదారులు రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఆ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సింగ్‌దేవ్ తెలిపారు.

ఆమెను నిర్లక్ష్యం చేస్తున్నారు

శాసనసభ శూన్యగంటలో బిజద సభ్యుడు అరుణ్‌కుమార్ సాహు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్య్ర సమర యోధురాలు రమాదేవి చౌధరిని ప్రభుత్వం ఉపేక్షిస్తోందన్నారు. ఈ వీరనారి పేరిట స్మృతిపీఠం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

కేసు రీఓపెన్ చేయించాలి

శూన్యగంటలో భాజపా సభ్యులు పద్మలోచన్ పండా మాట్లాడుతూ ఏసీఎఫ్ సౌమ్యరంజన్ మహాపాత్ర్ హత్యకేసు మిస్టరీ వీడలేదని, బిజద ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దర్యాప్తును ఆపివేసిందన్నారు. కేసు రీఓపెన్ చేయించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ నెలాఖరు వరకు వ్యవధి

రేషన్ పంపిణీలో అవినీతి, అక్రమాలు అరికట్టడానికే ఈకేవైసీ చేపట్టామని మంత్రి పాత్ర్ చెప్పారు. 6,83,995 మంది మృతుల పేరున కార్డులు ఉన్నాయని, 33,128 నకిలీ కార్డులు గుర్తించామన్నారు. డిసెంబరు 31 వరకు ఈకేవైసీ వ్యవధి పొడిగించామని, వివరాలు నమోదు చేసుకోని వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతి గింజా కొంటాం

ధాన్యం విక్రయాలపై జరిగిన చర్చలో సభ్యులడిగిన ప్రశ్నలకు ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి **కృష్ణచంద్ర పాత్ర్** సమాధానాలిచ్చారు. రైతుల నుంచి ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్నారు. గతేడాది 73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కాగా, రూ.22,771 కోట్లు చెల్లింపులు జరిగాయన్నారు. రైతులకు పెట్టుబడి రాయితీగా రూ.16,395 కోట్లు కేటాయించామన్నారు. ఈ ఏడాదిలో ఇంతవరకు 19.67 లక్షల మంది పంట విక్రయించడానికి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. మంత్రులకు మండీల పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని మంత్రి చెప్పారు. పంట విక్రయించిన 48 గంటల్లోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమవుతుందని మంత్రి తెలిపారు.

మాధురికి రూ.1.60 కోట్లు చెల్లింపులు

చేనేత వస్త్రాల ప్రదర్శన ఇటీవల భువనేశ్వర్‌లో ఏర్పాటు కాగా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించిన బాలీవుడ్ తార మాధురిదీక్షిత్‌కు రూ.1.60 కోట్లు నగదు రూపంలో ప్రభుత్వం చెల్లించినట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ప్రదీప్ బలసామంత్ చెప్పారు. ముంబయి నుంచి విమానంలో రాకపోకలు, హోటల్‌లో వసతి తదితరాల వ్యయం అదనంగా భరించాల్సి వచ్చిందన్నారు.

రూ.3.11 కోట్లు జరిమానా వసూలు

రాష్ట్రంలో తూనికలు, కొలతల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పాత్ర్ చెప్పారు. గడిచిన రెండేళ్ల కాలంలో ఆహార, పౌరసరఫరాల శాఖ స్క్వాడ్ 3,12,326 దుకాణాలపై దాడులు చేసిందన్నారు. రూ.3.11 కోట్లు జరిమానా వసూలు చేసిందని, 153 మందిపై కేసులు నమోదయ్యాయన్నారు.

(c) eenadu

క్రీడల్లోనూ సత్తా చాటితే భవిష్యత్తు బంగారం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బాలబాలికలు, యువతీయువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటితే భవిష్యత్తు బాగుంటుందని బ్రహ్మపుర మేయరు సంఘమిత్ర దొలాయి అన్నారు. బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) ఆధ్వర్యంలో వివిధ క్రీడామైదానాలు, స్పోర్ట్స్ ఎరీనా ప్రాంగణంలో పలురోజులుగా నిర్వహించిన ఎంపీ క్రీడోత్సవాలు బుధవారం ముగిశాయి. స్థానిక స్పోర్ట్స్ ఎరీనాలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మేయరు దొలాయి మాట్లాడుతూ సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన వివిధ క్రీడాంశాల పోటీల్లో బాలబాలికలు, యువత క్రీడోత్సాహంతో పోటీపడటం అభినందనీయమన్నారు. క్రీడల్లో పతకాలు సాధిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మరింత గుర్తింపుతోపాటు ఆర్థిక ప్రోత్సాహం కూడా అందజేస్తాయని మేయరు చెప్పారు. అనంతరం పోటీల్లో విన్నర్, రన్నర్లుగా నిలిచిన జట్లు క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీఈఎంసీ ఉపకమిషనర్ ఆశీర్వాద్ పరిడా, కల్యాణి సంఘమిత్ర, ఈఈ నాగేశ్వర సుబుద్ధి తదితరులు పాల్గొన్నారు. చివరిగా బాలురు, బాలికలకు టగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించారు.

ప్రశంసాపత్రాలతో బ్రహ్మపుర ఫిజికల్ అకాడమీ సీనియర్ క్రీడాకారులు. చిత్రంలో మేయరు దొలాయి తదితరులు

విజయం సాధించిన గంజాం జూనియర్ బాలికలు. చిత్రంలో మేయరు దొలాయి, ఉపకమిషనరు పరిడా, కల్యాణి తదితరులు

సైక్లింగ్‌లో స్వస్తిసింగ్‌కు రజతం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) సహకారంతో ఒడిశా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 30వ జాతీయ రోడ్ సైక్లింగ్ పోటీల్లో మొదటిరోజు స్వస్తి సింగ్ రజత పతకం గెలుచుకుంది. సంబల్‌పూర్‌లో మంగళవారం నిర్వహించిన 30 కిలోమీటర్ల వ్యక్తిగత ట్రయల్ అంశంలో ఆమె ద్వితీయ స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్నట్లు రాష్ట్ర క్రీడాశాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. రాజస్థాన్‌కు చెందిన హర్షిత జాఖడ్ మొదటిస్థానంలో నిలిచి స్వర్ణ పతకం సాధించింది.

రజత పతకంతో స్వస్తిసింగ్

డెంటల్ విద్యార్థులకు స్వాగత వేడుక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని హైటెక్ మెడికల్ కళాశాల పరిధిలోని డెంటల్ కళాశాలలో బుధవారం నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కటక్ ఎస్సీబీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రభాస్ కుమార్ మహంతి ప్రత్యేక అతిథిగా హాజరై, హైటెక్ సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. కార్యక్రమంలో హైటెక్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సంగ్రామ్ పాత్ర, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

వేదికపై దీపం వెలిగిస్తున్న సురేష్, పక్కన తిరుపతి, ప్రభాస్

దివ్యాంగులకు ప్రోత్సాహకాలు అందజేత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ప్రోత్సాహకాలను జిల్లా యంత్రాంగం బుధవారం అందజేసింది. బిజూ పట్నాయక్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నవీన్ చంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏడుగురు లబ్ధిదారులకు రూ.2.50 లక్షల వివాహ ప్రోత్సాహకం, మరో 120 మందికి ప్రత్యేక భత్యం తదితరాలను అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. పురపాలక సంఘం అధ్యక్షుడు మహేష్ పట్నాయక్, జిల్లా సామాజిక సంక్షేమ అధికారి శ్రీకాంత్ పాణిగ్రాహి, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి అమరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్ ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగులతో నవీన్ తదితరులు

పరస్పర ఫిర్యాదులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బిజద నేత మన్మధరౌత్రాయ్ ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని ఒక సమావేశంలో దూషించారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని భాజపా అధికార ప్రతినిధి బాబూసింగ్ బుధవారం భువనేశ్వర్‌లోని సైబర్ ఠాణాలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఇంతలో మంగళవారం బిజద నేత మన్మధ రౌత్ గిరిజన మహిళల దేహం రంగు ఆధార, వ్యవహారాలపై 'హేళన' చేశారని, ఐపీఎస్ మాజీ అధికారి వి.కార్తికేయ పాండ్యన్‌ను విమర్శించారని, ఈ రెండింటిపై చర్యలు తీసుకోవాలని భువనేశ్వర్‌లోని క్యాపిటల్ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

సమ్మోహనం చేస్తున్న సైకత శిల్పాలు

గోపాలపూర్, న్యూస్‌టుడే: చంద్రభాగ (కోణార్క్) తీరంలో జరుగుతున్న సైకత శిల్ప ప్రదర్శన పర్యాటకులను సమ్మోహితులను చేస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి శిల్పులు పర్యావరణం, వన్యప్రాణుల రక్షణ, ఖగోళంలో వింతలు, అఖండ భారత్ వైభవం, విశ్వశాంతి అద్భుతమైన సందేశాత్మక శిల్పాలు తీర్చిదిద్దుతున్నారు.

విదేశీ శిల్పి తీర్చిదిద్దిన రూపం

భారత్‌మాలపై గ్రామస్థుల ఆందోళన

నవరంగపూర్, న్యూస్‌టుడే: తమ గ్రామంలో బైపాస్ రహదారి నిర్మించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నవరంగపూర్ జిల్లా పపడాహండి సమితి మాహిగాం పంచాయతీ నువాగుడ, డెంగాగూడ మహారాజ్ శివ్‌పురగాం గ్రామస్థులు భారత్‌మాల రహదారిపై ఆందోళన చేశారు. కొడింగ ఐఐసీ జగన్ నాయక్‌తో వివిధ శాఖల అధికారులు ఆందోళనకారులతో చర్చలు జరిపి శాంతింపజేశారు. భారత్‌మాల రహదారి నిర్మాణం కోసం రెండు గ్రామాలకు వెళ్లే రహదారి మార్గం మూతపడింది. బైపాస్ రహదారి నిర్మిస్తామని చెప్పి మర్చిపోయారన్నారు. దాంతో తమ గ్రామాలకు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

రహదారిపై కర్రలు, చెట్టుకొమ్మలు వేసి ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

రాయగడ సమితిలో బంధుమిలాన్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి డంబాపూర్ ప్రాంతంలో సమితికి చెందిన ఓయూజే (ఒడిశా యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్) సంఘం సభ్యుల బుధవారం బంధుమిలన్ కార్యక్రమం నిర్వహించారు. సంఘం రాష్ట్ర సభ్యుడు రూపేష్ సాహు మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమాలు సంఘం తరఫున ప్రతి సమితిలో ఏర్పాటు చేస్తే అధికారులు, పాత్రికేయుల మధ్య సన్నిహిత సంబంధాలు ఉంటాయని కాక, సమస్యల పరిష్కారించేందుకు వీలు ఉంటుందన్నారు. పలువురికి సన్మానం చేశారు. సమితి అధ్యక్షురాలు పూర్ణ బాసి నాయక్, ఉపాధ్యక్షుడు జ్యోతి ప్రసాద్ పాణి, సీనియర్ నాయకులు అంతర్యామి గమాంగ్‌తో పాటు సమితికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూపేష్, చిత్రంలో సమితి అధ్యక్షురాలు పూర్ణ బాసి నాయక్

నల్లనయ్యకు నృత్య నీరాజనం

గోపాలపూర్, న్యూస్‌టుడే: కోణార్క్ నృత్యోత్సవంలో మంగళవారం రాత్రి నృత్యాలతో నల్లనయ్యకు నీరాజనాలర్పించారు. ఒడిస్సీ, కూచిపూడి నృత్యాలు సందర్శకులను సమ్మోహనం చేశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంస్కృతిక శాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్, పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడతో కలిసి వేదికపై జగన్నాథుని సన్నిధిలో దీపం వెలిగించారు.

పురుషోత్తముని అందుకోవయ్యా మా నీరాజనాలు (ఒడిస్సీ నృత్యం)

భాజపా మాత్రమే అభివృద్ధి చేస్తోంది: దాస్

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్‌లోని స్థానిక భాజపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంజబిహారి దాస్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. నేతలు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్, బిజద అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, భాజపా మాత్రమే అనేక అభివృద్ధి పనులు చేపడుతోందని, అనంతరం వసతిగృహాలను ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు. భాజపా ఈ పటనను దాని పెట్టేలా కోలేదని, నిర్లక్ష్యం వ్యవహరించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయటం సరైనది అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నేతలు

న్యాయవాది నరసింహకు నివాళులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది నరసింహ మహంతి ఇటీవల తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. బుధవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సరోజ్‌కుమార్ దాస్ అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. న్యాయవాదులు సదానంద్ మిశ్ర, పి.రమేష్‌పాత్, మదన్‌మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నరసింహకు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

చెట్లు నరికివేతపై వివాదం

నవరంగపూర్, న్యూస్‌టుడే: అడవిలో చెట్లు నరికివేతపై కాంగ్రెస్ నేత, గ్రామస్థుల మధ్య వివాదం ఘటన నవరంగపూర్ జిల్లా ఉమ్మర్‌కోట్ సమితిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సదరు సమితి సునాబెడ, సిమ్లా పంచాయతీల్లో ఉన్న 117 ఎకరాల అటవీభూమి గ్రామస్థులు, పుటుగూడ అటవీ సంరక్షణ కమిటీ ఆధీనంలో ఉంది. మంగళవారం కొందరు పుటుగూడ అటవీ పరిధిలో ఉన్న నీలగిరి చెట్లను నరకడంతో గ్రామస్థులు అడ్డగించారు. సమాచారం అందుకున్న నేత హరాబతిగండ్ భూ పట్టాలతో ఘటనా స్థలానికి చేరుకొని, ఆ స్థలం తనదని, దానికి సంబంధించిన పట్టాలను చూపించారు. గ్రామస్థులు, కాంగ్రెస్ నేత సభ్యుల మధ్య కొట్లాట జరగ్గా, పలువురు గాయపడ్డారు. ఈమేరకు ఇరువైపులా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బుధవారం గ్రామస్థులు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. హరాబతి రాకపోవడంతో గురువారం మళ్లీ రావాలని చెప్పటంతో గ్రామస్థులు నిరాశతో వెనుదిరిగారు.

పోలీసుస్టేషన్ వద్దకు చేరుకున్న గ్రామస్థులు

నేను జగన్నాథుడి భక్తుడ్ని: శుభంకర్

గోపాలపూర్, న్యూస్‌టుడే: తాను జగన్నాథుని భక్తుడిని, ఆ స్వామిని నిత్యం ఆరాధిస్తానని ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయన్సర్ శుభంకర్ మిశ్ర చెప్పారు. ఇటీవల ఆయన పురుషోత్తమునికి సంబంధించి తాను చేసిన వ్యాఖ్యల్లో తప్పులుంటే మన్నించాలని స్వామి భక్తులు, పండితులందరినీ కోరుతున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి బుధవారం ఒడియా శుభంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

కొనసాగుతున్న లోకో పైలట్ల సమ్మె

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్ బుగ్గా ప్రాంతంలో ఏఐఎల్ఆర్ఎస్ఏ బ్యానర్‌పై లోకో పైలట్‌లు మంగళవారం నుంచి 48 గంటల పలు డిమాండ్లపై సమ్మె ప్రారంభించారు. వక్తలు కేంద్ర ప్రభుత్వం విధానాలపై దుమ్మెత్తిపోశారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను వినిపించారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

పర్లాఖెముండి: పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగులు, అధికారులు

బ్రహ్మపుర నగరం: ఛత్రపురంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న దివ్యాంగులు

బ్రహ్మపుర నగరం, పర్లాఖెముండి, కొరాపుట్, న్యూస్‌టుడే: గంజాం జిల్లా శారీరక దివ్యాంగుల సంక్షేమ మహాసంఘం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం' సందర్భంగా బుధవారం ఛత్రపురంలో చైతన్య ర్యాలీ, సమావేశం జరిగింది. ★ కొరాపుట్ జిల్లా కేంద్రంలో స్థానిక సద్భావన సభాగృహంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ★ పర్లాఖెముండి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జిల్లా సామాజిక భద్రత శాఖ అధ్యక్షతన బిజు కల్యాణ మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.

కొరాపుట్: సమావేశంలో పాల్గొన్న పురపాలక ఛైర్మన్ లలాట రంజన్‌సెఠి, సస్మితా మెలక

ఎస్‌డీఐపీఆర్ఓగా దేవరాజ్

దేవరాజ్‌(కుర్చీలో)కు స్వాగతం పలుకుతున్న డీపీఆర్ఓ కార్యాలయ సిబ్బంది

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా సబ్ డివిజనల్ సమాచార, ప్రజాసంబంధాల అధికారి (ఎస్‌డీఐపీఆర్ఓ)గా దేవరాజ్ టకిరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ బసంత్‌కుమార్ ప్రధాన్, కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

క్రీడాకారులకు సత్కారం

సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి స్వర్ణపతకాలతో తిరిగొచ్చిన రామన్నగుడ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఇటీవల హరియాణాలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మున్నాసబర్, దిలీప్‌సబర్‌లు స్వర్ణ పతకాలు సాధించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో సభలో మాజీ ఎమ్మెల్యే త్రినాథ్ గొమాంగో, ఉదయ్‌నాథ్ పాడి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చరిత్ర ఆనవాళ్లలో సబర సంస్కృతి

వేదికపై రాంప్రసాద్, చక్రపాణి

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: సబర దేవత ముత్తారబనం 25వ వార్షిక మహోత్సవం రామన్నగుడ సమితి లౌగుడలో మంగళవారం జరిగింది. దక్షిణ ఒడిశా సబర సంస్కృతి సంఘం అధ్యక్షుడు చక్రపాణి సబర్ ముఖ్య అతిథిగా పాల్గొని రామాయణ కాలం నుంచి సబరి సంస్కృతి ఉందన్నారు. మన సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ, ఐక్యత బలపరచుకోవాలన్నారు. మర్చిగుడ విజ్ఞాన ప్రచార ఆశ్రమం అధ్యక్షుడు రాంప్రసాద్ గొమాంగో మాట్లాడుతూ త్వరలో విద్యార్థుల కోసం సబర పాఠశాల ప్రారంభించనున్నట్లు తెలిపారు.

విద్యాశాఖ కార్యాలయం ముట్టడి

జయపురం, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ బుధవారం ప్రాథమిక ఉపాధ్యాయ సంఘ సభ్యులు జయపురం విద్యాశాఖ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. సంఘ అధ్యక్షుడు దేవిప్రసాద్ దాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని ఉద్దేశిస్తూ బీఈఓ చందన్‌కుమార్ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తమ డిమాండ్లు ఈ నెల 5వ తేదీలోపు పరిష్కరించకుంటే భువనేశ్వర్‌లో భారీ ర్యాలీ చేస్తామని హెచ్చరించారు.

బొరిగుమ్మలో పరబ్ ఉత్సవాలు ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా సంస్కృతి, కళలు పరిరక్షించేందుకు ప్రతి ఏడాది పరబ్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది లక్ష్మీపూర్ సమితి కుటుణిపొదర ప్రారంభమై వివిధ సమితి స్థాయిలో జరుగుతున్నాయి. బుధవారం బొరిగుమ్మ సమితిలో భైరవ్ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభజ్యోతి ఊరేగించారు. బీడీఓ సుకాంత్ కుమార్ పట్నాయక్ అధ్యక్షతన జ్యోతిని ఊరేగించి పరబ్ మైదానం వద్దకు తీసుకెళ్లారు.

ప్రారంభ జ్యోతి ఊరేగిస్తున్న అధికారులు, నేతలు

సుదీప్ సాహుకు 'ఏకామ్ర ప్రతిభా సమ్మాన్' అవార్డు

సుదీప్ సాహుకు అవార్డును అందజేసి సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'హ్యాపీ మూమెంట్ ఇండియా' ఆధ్వర్యంలో మంగళవారం భువనేశ్వర్‌లోని జయదేవ్ భవన్‌లో జాతీయ స్థాయి 'ఏకామ్ర ప్రతిభా సమ్మాన్ సమారోహ్' ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు నిర్వాహక సంస్థ అవార్డులు అందజేసి సత్కరించింది. బ్రహ్మపురకు చెందిన సీనియరు జర్నలిస్టు, గాయకుడు సుదీప్ కుమార్ సాహుకు వేడుకల్లో అవార్డును అందజేసి సత్కరించారు.

ముఖ్యమంత్రి బస్సు సేవలపై సమీక్ష

సమావేశంలో పాల్గొన్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి బస్సు సర్వీసు విస్తరణపై జయపురంలో సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేసి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని పాలనాధికారి మనోజ్ సత్యవాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులకు, కార్మికులకు రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమితి, పంచాయతీ నుంచి జిల్లా ప్రధాన కార్యాలయానికి బస్సు సేవలను విస్తరించాలన్నారు. సీడీఓ వేణుధర్ సబర్, ఆర్టీఓ రాజేష్ మరాండి, బీడీఓ శక్తిమహాపాత్ర, ఓఎస్ఆర్‌టీసీ డీఎం ఈశ్వర్ మహాపాత్ర పాల్గొన్నారు.

కీడాకారులకు అభినందనలు

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభించిన కలెక్టర్ మనోజ్ సత్యవాన్

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లోకోత్సవం పరబ్ క్రీడల్లో భాగంగా జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు మంగళవారం కొరాపుట్ వ్యాయామశాలలో కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ ప్రారంభించారు. జిల్లా స్థాయి పోటీల్లో మహిళా లిఫ్టర్లు అందరినీ ఆకట్టుకున్నారు. ● లోకోత్సవం పరబ్ ముఖ్య ఉత్సవ వేదిక నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. దీనికోసం చాపర్ గ్రామం వద్ద భూమి పూజ నిర్వహించి వేదిక నిర్మాణానికి పనులు ప్రారంభించారు. డిసెంబర్ 18 నుంచి 22 వరకు జరగనున్న ముఖ్య ఉత్సవ వేదిక ముస్తాబు ప్రారంభించినట్లు పరబ్ ఉత్సవాల ఛైర్మన్ కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహజన్ తెలిపారు.

ముగిసిన జిల్లాస్థాయి నాటక పోటీలు

జయపురం, న్యూస్‌టుడే: జిల్లాలో కళాకారులకు కొరత లేదు కాని నాటకాలు ప్రదర్శించడానికి వేదికల కొరతుంది. అలాంటివారికి పరబ్ ఉత్సవం గొప్ప అవకాశం. కొరాపుట్ జిల్లా స్థాయి నాటక పోటీలు జయపురం పట్టణం పవర్‌హౌస్ కాలనీలోని మండపంలో బుధవారం నిర్వహించారు. జిల్లా సంస్కృతి మాజీ అధికారి కృష్ణచంద్ర నిషక్, సీనియర్ కళాకారుడు మనోజ్ ఆచార్య, శివప్రసాద్ రథ్ న్యాయనిర్ణేతులుగా వ్యవహరించారు.

మాట్లాడుతున్న కళాకారుడు మనోజ్ ఆచార్య

ఉభయ మిడ్నాపూర్ జిల్లాల్లో క్రికెట్ పోటీలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఉభయ మిడ్నాపూర్ జిల్లాల్లో క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. కాంతి పట్టణంలో రూ. లక్ష బహుమతితో పోటీలు జరిగాయి. ఇందులో ఖరగ్‌పూర్ క్రికెటర్ డి.కిరణ్ తన ప్రతిభను ప్రసాదించాడు. రూ. లక్ష నగదు, జ్ఞాపిక వీరి జట్టు కైవసం చేసుకుంది.

జగన్నాథునికి 'బౌనొకొలగి' సేవలు

పురుషోత్తముని దివ్య మంగళ రూపం

గోపాలపూర్, న్యూస్‌టుడే: మార్గశిర మాసం శుక్ల పక్షమి చతుర్దశి తిథిని పురస్కరించుకొని బుధవారం పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథునికి 'బౌనొకొలగి' గోప్య సేవలు జరిగాయి. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తుల దర్శనాలు నిలిపివేశారు. పుష్పాలక్, మేకప్, పూజా పండా సేవాయత్‌లు ఆనవాయితీ ప్రకారం ఆకులు, లతలు, మూలికలు, సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన రంగులు పురుషోత్తమ, బలభద్ర, సుభద్రల దారు విగ్రహాలకు పూతపూసి తేజోమయం చేశారు.

చెరువులో మునిగి వృద్ధుడి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా బెల్లుగుంఠ ఠాణా పరిధిలోని తనరడ గ్రామంలో మంగళవారం రాత్రి రాజేంద్ర సాహు (62) అనే వృద్ధుడు గ్రామంలోని చెరువు ఒడ్డుకు బహిర్భూమికి వెళ్లి జారి పడిపోయారు. సమాచారం అందుకున్న భంజనగర్ అగ్నిమాపక కేంద్రం సిబ్బంది చెరువులో గాలించి సాహును బయటకు తీసి భంజనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన వైద్యులు అప్పటికే సాహు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకుని యువకుడి మృత్యువాత

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కె.సింగుపూర్ సమితి కోరప పంచాయతీ సులిపొదర్ గ్రామంలో భవానీ శంకరరావు (27) ఉరేసుకుని మృతి చెందాడు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి కె.సింగుపూర్ ఐఐసీ నీలకంఠ బెహర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో జరుగుతున్న ఓ కార్యక్రమానికి వెళ్లిన శంకరరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనక వేప చెట్టుకు వేలాడుతూ కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. తమ కుమారుడిని ఎవరో హత్య చేసి ఉంటారని శంకరరావు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

లారీ బోల్తా: సహాయకుడి దుర్మరణం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఏఓబీలో గల సుంకీ ఠాణా పరిధిలో లావిడి ఘాట్ రోడ్డులో లారీ బోల్తా పడి సహాయకుడు దుర్మరణం చెందాడు. సుంకీ ఠాణా అధికారి చతుర్భుజ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌మాల రహదారి నిర్మాణం కోసం విజయవాడ నుంచి పైపుల లోడుతో అంపావల్లికి వస్తున్న లారీ లావిడి ఘాట్ రోడ్డుపై బుధవారం మధ్యాహ్నం అదుపు తప్పి బోల్తా పడింది. అందులో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. హెల్పర్ ఇనుప పైపుల కింద ఇరుక్కుపోయాడు. స్థానికులు, వాహనదారులు, పోలీసులు చేరుకొని ఎంతో శ్రమించి బయటకు తీసినప్పటికే సహాయకుడు మృతి చెందాడు. గాయపడిన చోదకుడిని సుంకీ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

ఏనుగుదాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కె.సింగుపూర్ పరిసలి పంచాయతీ బుడిని గ్రామంలో గుంపులుగా వచ్చిన ఏనుగుల దాడిలో బుధవారం బాలసికాక తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికంగా ఓ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం బ్రహ్మపుర ఎంకేసీజీ ఆసుపత్రికి తరలించారు. కల్యాణ సింగుపూర్ అటవీ రేంజర్ చందన గొమాంగ్‌తో పాటు పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు.

తప్పిన ప్రమాదం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి గారబంద ఠాణా పరిధిలోని అర్సిలింగ్ ఘాట్ మలుపు వద్ద యాత్రికుల బస్సు బుధవారం ప్రమాదానికి గురైంది. బస్సు డ్రైవరు చాకచక్యంగా అదుపు చేశాడు. దీంతో పెద్ద ప్రమాదం నుంచి యాత్రికులు తప్పించుకున్నారు. ఘటనా స్థలానికి ఠాణా అధికారి ప్రశాంత్ నిషిక చేరుకొని యాత్రికులను సురక్షితంగా తరలించారు. ఎలాంటి ప్రాణాపాయం జరగలేదని తెలిపారు.

బ్రౌన్‌షుగర్ స్వాధీనం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖుర్దాలోని సుందరసాహిలో బుధవారం ఉదయం ఒక నివాస గృహంపై దాడులు చేసిన పోలీసులు 650 గ్రాముల బ్రౌన్‌షుగర్ స్వాధీనం చేసుకుని, ముగ్గుర్ని అరెస్టు చేశారు. నిందితులలో ఒక మహిళ ఉందని, స్వాధీనమైన మత్తు పదార్థం వెల రూ.65 లక్షలు అని డీఐజీ సత్యజిత్ నాయక్ విలేకర్లకు చెప్పారు.

EENADU Classifieds
JOBS
ఒమేగా హోంకేర్ సంధు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K
✆ 8977639662, 8977639663
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ఐఐటీ ఖరగ్‌పూర్‌తో ఒప్పందం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్, ఎస్ఎన్ఎఫ్ ఫ్లో ఫామ్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నాయని ప్రకటించాయి. చమురు, గ్యాస్ ఇంజినీరింగ్ రంగంలో సహకార పరిశోధన, ఆవిష్కరణ సాంకేతిక పురోగతిని పెంపొందించుకుందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి.

జీఎస్ఎన్ మూర్తికి ఘన సన్మానం

సన్మాన గ్రహీత జీఎస్ఎన్ మూర్తి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే; మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య స్థాపించిన జగద్గురు పీఠం ఖరగ్‌పూర్ కేంద్రానికి అధ్యక్షులు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్యం సనాతన ధార్మిక కార్యక్రమాలు చేశారు. 75 ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా పిల్లలకు విద్యాబోధన అందించే జీఎస్ఎన్ మూర్తికి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. తిరుపతి వేంకటేశ్వర పెరుమాళ్ల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముగింపులో భాగంగా ఆలయం కమిటీ పండితు వేదమంత్రాల నడుమ ఈ సన్మానం జరిగింది.

సమితి స్థాయి విజ్ఞాన ప్రదర్శన

విజ్ఞాన ప్రదర్శన తిలకిస్తున్న గవర తిరుపతిరావు తదితరులు

కాశీనగర్, న్యూస్‌టుడే: స్థానిక వారణాసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ప్రదర్శన బుధవారంతో ముగిసింది. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్తు అధ్యక్షుడు గవర తిరుపతిరావు, సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ, ఎంఎసీ అధ్యక్షురాలు ఎం.సుధారాణి పాల్గొని ప్రదర్శనలు తిలకించారు. బీడీఓ డంబురుధర్ మల్లిక్ మాట్లాడుతూ ఖగోళశాస్త్రం నేర్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దక్షిణ ఒడిశా సాహితి అధ్యక్షుడు ప్రశాంత్ మిశ్ర, ఎస్ఏసీ ఉపాధ్యక్షుడు రఘురాం సాహు పాల్గొన్నారు.

సామాజిక సేవలపై దృష్టి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సామాజిక సేవలపై దృష్టిసారించాలని కళింగ వైశ్య మహాసంఘం అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ పాత్ర పిలుపునిచ్చారు. మిగ్ ప్రాంత కళింగ వైశ్య సంఘం 7వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 55 మంది రక్తదానం చేశారు.

వేదికపై రాజేంద్ర, సృష్టి, పాత్ర్ తదితరులు

(c) eenadu

వైకల్యం ఓడింది.. విజయం తోడైంది..!

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

ఆ యువకుడి కుడి కాలు చిన్నగా ఉంటుంది.. నడిచేందుకూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి.. అయితేనేం అనుకున్నది సాధించేందుకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నాడు. అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతూ అంతర్జాతీయ స్థాయిలో మెరుస్తున్నాడు మంత్రా లోకేశు. 'ఈనాడు' సీఎస్ఆర్ 'లక్ష్య' తోడ్పాటుతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకునేందుకు సన్నద్ధమవుతున్న ఈ యువకుడి విజయప్రస్థానంపై **నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం** సందర్భంగా కథనం...



పలాస మండలం రెంటికోటకు చెందిన లోకేశు తండ్రి కామన్న తాపీమేస్త్రి. తల్లి జయలక్ష్మి గృహిణి. చిన్నతనం నుంచి దివ్యాంగుడైనా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆటల్లో రాణించేవాడు. అతని ప్రతిభకు 'లక్ష్య-ఈనాడు' 2022 నుంచి తోడుగా నిలుస్తోంది. పలాసలో శిక్షకుడు కొణతల రామారావు వద్ద ప్రాథమిక తర్ఫీదు పొందాడు. జాతీయ, రాష్ట్రస్థాయిలో పతకాలు కొల్లగొట్టాడు. హైదరాబాద్‌లోని గోపీచంద్ అకాడమీలో 'లక్ష్య' ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ.. కోచ్ రమేష్ వద్ద మెలకువలు నేర్చుకుంటున్నాడు.

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారుడు

విశ్వవేదికలపై విజయ బావుటా..

★ 2022లో రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్‌లో హైజంప్‌లో స్వర్ణం, లాంగ్ జంప్‌లో రజత పతకాలు పొందాడు. 2023లో జాతీయస్థాయిలో సత్తాచాటాడు.

★ 2024 డిసెంబరులో థాయిలాండ్ వేదికగా జరిగిన ప్రపంచ ఎబిలిటీ స్పోర్ట్ యూత్ గేమ్స్‌లో హైజంప్‌లో 157 సెం.మీ. దూకి స్వర్ణపతకం పొందాడు. 3.75 మీటర్లు లాంగ్‌జంప్ చేసి రజతం కైవసం చేసుకున్నాడు.

★ ఈ ఏడాది ఫిబ్రవరిలో దుబాయ్‌లో జరిగిన పారా వరల్డ్ గ్రాండ్‌ప్రిక్స్ పోటీల్లో రజతం, జులైలో బెంగళూరులో జరిగిన ఓపెన్ పారా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, ఆగస్టులో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయ పారా పోటీల్లో రజత పతకాలు సొంతం చేసుకున్నాడు.

★ ఈ నెలలో జరగనున్న పారా యూత్ ఏషియన్ గేమ్స్‌లో ప్రతిభ చూపేందుకు సాధన చేస్తున్నాడు. 2028లో పారా ఒలింపిక్స్‌లో స్థానం దక్కించుకోవడమే తన లక్ష్యమని చెబుతున్నాడు లోకేశు.

తీరంలో ఆలివ్‌రిడ్లేల మరణ మృదంగం!

జిల్లాలోని పలు సముద్ర తీరాలకు కొన్ని రోజులుగా అరుదైన ఆలివ్‌రిడ్లేల కళేబరాలు కొట్టుకొస్తున్నాయి. భావనపాడు, దేవునల్తాడ, మంచినీళ్లపేట, కొత్తపేట, అక్కుపల్లి, నువ్వలరేవు, డోకులపాడు, తోటూరు, రట్టి, ఇస్కలపాలెం, బారువ, గొలగండి తదితర తీరాల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆయా తీరాలకు ఏటా డిసెంబరు మొదలు మార్చి ఆఖరి వరకు వేల కి.మీ. ప్రయాణం చేసి గుడ్లు పెట్టేందుకు చేరుకుంటాయి. ఈ క్రమంలో చేపల వేట సాగించే పెద్ద ఇంజిన్ బోట్లు, నిషేధిత వలలకు తగిలి మృత్యువాత పడుతున్నాయి. ఒడ్డున పడి ఉన్న కళేబరాలను కుక్కలు, కాకులు పీక్కుతింటుండటంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. చేపల ఉత్పత్తితోపాటు పర్యావరణానికి మేలు కలిగించే సముద్ర తాబేళ్ల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ప్రమాదం చెప్పి వస్తుందా..?

నౌపడ- మెళియాపుట్టి రహదారిలో మెళియాపుట్టి సమీపంలో కల్వర్టు శిథిలమై ప్రమాదకరంగా ఉంది. ఆంధ్ర- ఒడిశా రాష్ట్రాలను కలిపే ఈ మార్గంలో నిత్యం వందల మంది ప్రయాణిస్తుంటారు. భారీ వాహనాల రాకపోకలతో ఇప్పటికే రక్షణ గోడ కూలిపోయిందని, కింద భాగంలో పెచ్చులూడి ఊచలు కనిపిస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. సమస్యను ర.భ.శాఖ ఏఈ హరనాథ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

కుక్క కాట్లు.. యంత్రాంగం కునుకుపాట్లు

కొత్తూరులోని బత్తిలి రహదారిపై శునకాల సంచారంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తున్నాయని, వాహనాల వెంబడి పరుగు తీస్తుండటంతో ప్రయాణికులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. దీనిపై పశు వైద్యాధికారి హరికృష్ణ మాట్లాడుతూ.. కుక్కల సంఖ్యను అరికడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విద్యార్థి దశలో క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని గ్రామీణ ఎస్సై జనార్దనరావు సూచించారు. లొద్దపుట్టి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు జె.ప్రకాష్ సమక్షంలో బుధవారం విద్యార్థులకు సామాజిక అంశాలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. చదువుల్లో రాణించడంతోపాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సుబ్బారావు పాణిగ్రాహి సంస్మరణ సభ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా కళామండలి, ప్రజా సంఘాల నాయకులు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: సాంస్కృతిక యోధుడు, ప్రజా కళాకారుడు సుబ్బారావు పాణిగ్రాహి సంస్మరణ సభ బొడ్డపాడులో ఈ నెల 22న నిర్వహించనున్నట్లు ప్రజా కళామండలి సభ్యులు తెలిపారు. ఈ మేరకు బొడ్డపాడులో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవులు, సాలిన కుమార్, శ్రీరాములు, శ్రీకాంత్, కె.నీలకంఠం, బాలకృష్ణ, కుసుమ, రామకృష్ణ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వద్దు.. సంతోషకరమైన జీవితం ముద్దు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల జోలికి యువత పోకుండా సన్మార్గంలో ముందుకు సాగాలని కళాశాల ప్రిన్సిపల్ రమేష్ హితవు పలికారు. గోవిందపురం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మూడోరోజు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై శక్తి టీం సిబ్బంది బైరాగి, ధనలక్ష్మి, వాసుదేవ్ యువత, విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. క్యాంప్ పీవో రూప్‌సుందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు

సదుపాయాలు అడగకండి

– న్యూస్‌టుడే, పలాస

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో కిటకిటలాడే కాశీబుగ్గ బస్టాండ్‌లో మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. తెల్లవారుజాము 4 నుంచి రాత్రి 9 గంటల వరకు ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు ఈ బస్టాండ్ మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. బస్సుల కోసం వేచి ఉండే సమయాల్లో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.

❖ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు వేచి ఉండేందుకు బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా కేవలం రెండు కుర్చీలు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రజలు బస్సుల కోసం నిలబడే వేచి ఉంటున్నారు. భవనం పిల్లర్లు చుట్టూ వేసిన దిమ్మలు, ప్లాట్‌ఫాం పూర్తిగా శిథిలమవ్వడంతో ఇబ్బందుల నడుమే రాకపోకలు సాగిస్తున్నారు. దీనికితోడు ప్లాట్‌ఫాం చిరువ్యాపారులతో నిండిపోవడంతో ప్రయాణికులు నిలబడేందుకూ అవకాశం లేకుండా పోతోంది.

బస్టాండ్‌లో బస్సుల కోసం నిల్చుని ఎదురు చూస్తున్న ప్రయాణికులు

ప్రమాదకరంగా మెట్లు

బస్టాండ్ ఆవరణలో మెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. 2002లో బస్టాండ్ నిర్మాణం చేపట్టడంతో మెట్లు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. పశువులు ప్లాట్‌ఫాంపైకి చేరి పేడ, మూత్రం వేస్తుండటంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి. గతంలో రోజూ బస్టాండ్ ప్రాంతం నీటితో కడిగేవారు.. ప్రస్తుతం తూతుమంత్రంగా తుడుస్తూ వదిలేస్తున్నారు. బస్సులు నిలిచే స్థలం కూడా అధ్వానంగా ఉండటంతో అవస్థలు తప్పడం లేదు.

❖ ప్రయాణికుల అవసరాల కోసం బోరు వేసి కుళాయిలు అమర్చితే పరిసర ప్రాంతాల వ్యాపారులు వినియోగిస్తున్నారు. దీంతో అధికారులు బోరును తొలగించారు. దీంతో తాగేందుకు నీరు లేక దుకాణాల వద్ద నీటి సీసాలు కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళ ఒకే దీపం వెలుగుతుండటంతో చీకటిగా మారి అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మారుతోంది.

చర్యలు చేపడతాం

'కాశీబుగ్గ బస్టాండ్‌లో సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడతాం. మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. కౌన్సిల్ దృష్టిలో పెట్టి బస్టాండ్ ఆధునికీకరణ జరిగేలా చూస్తామ'ని ఇన్‌చార్జి కమిషనర్ డి.కనకరాజు తెలిపారు.

అంగవైకల్యమని కుంగిపోలేదు.. అవకాశాన్ని వదులుకోలేదు

నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

న్యూస్‌టుడే – గరివిడి

వైకల్యాన్ని అడ్డంకిగా భావించలేదు.. నా వల్ల కాదు, చేయలేను అని సాకులు చెబుతూ కూర్చోలేదు. అంగవైకల్యాన్నే అవకాశంగా మార్చుకున్నారు. సాధించలేనిది లేదని నిరూపించారు.. తమకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకుని సాగిపోతున్నారు ఈ యువకులు. నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆ స్ఫూర్తి ప్రయాణం తెలుసుకుందాం రండి.

బౌలింగ్ సాధనలో నాయుడు

ఆట.. చదువు.. అదుర్స్

గరివిడి మండలం కోనూరు గ్రామానికి చెందిన **రమేష్ సుబ్రహ్మణ్యం నాయుడు**కు పుట్టుకతోనే రెండు చేతులు, కాళ్లకు వేళ్ల నిర్మాణం సరిగా లేదు. కుడికాలి పాదానికి ఒక బొటన వేలు మాత్రమే ఉంది. చిన్నప్పటి నుంచి క్రికెట్‌పై మక్కువతో ఉత్సాహంగా వెళ్లినా ఎవరూ ఆడించేవారు కాదు. ఆసక్తిని గమనించిన తండ్రి స్వయంగా మైదానానికి తీసుకెళ్లి ఆడించేవారు. క్రమం తప్పకుండా సాధన చేస్తూ నైపుణ్యం పెంచుకున్నాడు.

మద్రాస్ ఐఐటీలో ఇంజినీరింగ్

మద్రాసు ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి, ప్రస్తుతం అక్కడే ఎంటెక్ చదువుతున్నాడు రమేష్ సుబ్రహ్మణ్యం. కోచ్‌ల సారథ్యంలో క్రికెట్‌లో రాటుదేలాడు. ప్రతిభను గుర్తించిన తమిళనాడు రాష్ట్ర క్రికెట్ సంఘం దివ్యాంగుల క్రికెట్‌కు సిఫారసు చేసింది. ప్రతిభ చూపి, ఆ రాష్ట్ర దివ్యాంగుల జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

ఇవీ విజయాలు..

- 2024లో వారణాసిలో జరిగిన జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో సౌత్‌జోన్ టీమ్‌కు వైస్ కెప్టెన్‌గా సారథ్యం వహించి జట్టును విజేతగా నిలిపాడు.
- ఈ ఏడాది సెప్టెంబరులో కోయంబత్తూరులో జరిగిన ఇండియన్ పారా క్రికెట్ లీగ్‌లో రాణించి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు.
- 2026 ఏప్రిల్‌లో నిర్వహించనున్న ప్రపంచ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్‌కు భారత క్రీడాకారుల ఎంపికకు ఈనెల 5 నుంచి నిర్వహించే ప్రాబబుల్స్ శిబిరానికి వైస్ కెప్టెన్‌గా ఈ వ్యవహరించనున్నాడు.

న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

పాలకొండ పట్టణంలోని సనారివిశ్వేశర ఆలయ వీధికి చెందిన **బెహరా శివదుర్గాప్రసాద్** ఆటలపై ఆసక్తితో పలు క్రీడల్లో రాణిస్తున్నాడు. ఈ యువకుడికి పుట్టుక నుంచే ఎడమ చేయి సహకరించడం లేదు. అయినా పట్టుదలతో సాధన చేస్తూ సాగుతున్నాడు. దాతల సహకారంతో పోటీలకు వెళ్తున్నాడు. ఈ నెల శ్రీలంకలో జరగనున్న దక్షిణాసియా పారా త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యాడు.

క్రీడ ఏదైనా సవ్యసాచి..

- ఈ ఏడాది ఫిబ్రవరిలో గుంటూరులో జరిగిన దివ్యాంగుల పారా క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. జట్టును ప్రథమ స్థానంలో నిలిచేలా చేసి కప్ కైవసం చేసుకున్నాడు.
- ఈ ఏడాది జనవరిలో విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించాడు. జట్టు తృతీయ స్థానంలో నిలిచింది.
- గత ఏడాది చెన్నైలో జరిగిన జాతీయస్థాయి పారా కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడాడు. జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.
- నాలుగేళ్ల కిందట భువనేశ్వర్‌లో జరిగిన జాతీయస్థాయి పారా అథ్లెటిక్ పోటీల్లో 100 మీటర్లు విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం సాధించాడు.

వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రేరణతో.. పేదరికం కారణంగా ఐటీఐతో చదువుకు స్వస్తి పలికినా ఆటలపై పూర్తి దృష్టిసారించాడు. వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్.రాములు ప్రేరణతో వివిధ క్రీడల్లో ప్రావీణ్యం సాధించినట్లు ఈ యువకుడు చెబుతున్నాడు.

క్రికెట్ ట్రోఫీతో దుర్గాప్రసాద్

దళారులకే ధాన్యం.. ఇదేం విధానం..?

ఏకపక్షంగా సాగుతున్న కొనుగోలు ప్రక్రియ

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఏకపక్షంగా సాగుతోంది. జిల్లాలో దళారులు, మిల్లర్లు ఏకమై అన్నదాతను ముఞ్చ పెట్టి దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు సేకరించిన దానికి, మిల్లుల్లో ఉన్న ధాన్యానికి మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తోంది ప్రతి మిల్లులు వేల బస్తాలతో దర్శనమిస్తున్నాయి. అవి కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చినవి కావు. సగానికిపైగా దళారుల ద్వారా మిల్లుకు చేరినవే కావడం గమనార్హం.

వీరికి పట్టదు..

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి. అదే కృడా జరగట్లేదు. అధికారులు పర్యవేక్షిస్తూ.. పర్యటనలు చేస్తున్నా సిబ్బంది తీరులో మార్పు రావట్లేదు.

సరుబుజ్జిలి మండలం సూర్యనారాయణపురంలో ఓ రైతు నుంచి దళారులు కొనుగోలు చేసిన ధాన్యం

దోపిడీ జరుగుతోందిలా..

కొనుగోలు కేంద్రాల సిబ్బంది కంటే ముందుగానే దళారులు రైతును సంప్రదిస్తున్నారు. బస్తాకు రూ.1,500 నుంచి రూ.1,700 ఇచ్చేసి అదనంగా మూడు నుంచి నాలుగు కిలోల వరకు తూకం వేస్తున్నారు. దగ్గరుండి రైతు ద్వారానే మిల్లుకు తరలిస్తున్నారు. ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత దళారి తెలిపిన కొనుగోలు కేంద్రానికి వెళ్లి సంతకం చేసి.. ట్రక్ షీట్ జనరేట్ చేస్తున్నారు.

జిల్లాలో వివరాలిలా...			
★ మొత్తం కొనుగోలు కేంద్రాలు: 406	★ ప్రారంభించినవి: 219	★ షెడ్యూల్ చేసిన ధాన్యం: 49,108 మెట్రిక్ టన్నులు	★ సేకరించింది: 34,379 మెట్రిక్ టన్నులు
	★ మిల్లులు: 264		

దళారుల ద్వారా మిల్లులకు చేరింది ఎక్కువగా ఇక్కడి నుంచే..

- **నరసన్నపేట(మండలం):** కంబకాయ, కరగాం, సత్యవరం
- **జలుమూరు:** చల్లవానిపేట, దూగాం, తిమడాం
- **పోలాకి:** ఈదులవలస, జడూరు, మాకివలస
- **సారవకోట:** బుడితి, బద్రి, చీడిపూడి, అవలింగి
- **ఎల్ఎన్‌పేట:** దబ్బపాడు, చిట్టి మండలం, కోవిలాం, తురకపేట, కృష్ణాపురం
- **సరుబుజ్జిలి:** కొత్తకోట, షళంత్రి, సరుబుజ్జిలి, గోనెపాడు, కొండవలస, రొట్టవలస, పురుషోత్తపురం.

వారికి చుక్కలు..

ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ద్వారా వెళ్లిన రైతుకు మిల్లర్లు చుక్కలు చూపిస్తున్నారు. పలు సాకులు చూపి ఏకంగా ఆరు కిలోలు తూకం వేస్తున్నారు. కట్టడి చేయాల్సిన అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు. కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయిస్తే అధిక లబ్ధి చేకూరుతుంది. లేదంటే నష్టపోతారు. నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం సేకరణ జరిగితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం.

– ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

ఈ నగరానికి ఏమైంది..?

వాయు కాలుష్య కోరల్లో జిల్లా కేంద్రం

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

ఒకప్పుడు పేదల ఊటీగా పిలుచుకునే శ్రీకాకుళం కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతోంది. రోజురోజుకీ గాలి నాణ్యత తగ్గిపోతోంది. తాజాగా హిందుపురం ఎంపీ బీకే పార్థసారథి లోక్‌సభలో కాలుష్యంపై అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ ఇచ్చిన సమాధానంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 2017 నుంచి 2025 మధ్య కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 10 నగరాల్లో కాలుష్యం తగ్గితే.. శ్రీకాకుళం నగరంలో మాత్రం పెరుగుతున్నట్లు ప్రకటించారు.

సంవత్సరం	నిధులు (రూ.లలో..)
2020–21	3 కోట్లు
2024–25	2.57 కోట్లు
2025–26	96 లక్షలు

నిధుల్లో కోత

కాలుష్య నియంత్రణకు జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం కింద శ్రీకాకుళం నగరపాలక సంస్థకు 2019 నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులిస్తోంది. రోడ్ల అభివృద్ధితో పాటు వాయు కాలుష్య నియంత్రణకు మాత్రమే వాటిని వినియోగించాలి. నిబంధనల ప్రకారం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకుని.. కాలుష్యం తగ్గినట్లయితే అదనపు నిధులు మంజూరు చేస్తారు. నగరంలో పెరగడంతో నిధుల శాతం తగ్గిపోతుండటం గమనార్హం.

వాహనాల రాకపోకలతో రద్దీగా డే అండ్ నైట్ కూడలి

ఇవే ప్రధాన కారణాలు..

- ట్రాఫిక్ కూడళ్ల వద్ద వాహనాల నుంచి పెద్ద ఎత్తున పొగ విడుదల కావడం
- రహదారుల పక్కన బెర్ములు విడిచి పెట్టడంతో దుమ్ముధూళి ఎగిరి గాలిలో కలవడం
- ఇష్టానుసారం చెట్లను నరికేయడం
- జిల్లా కేంద్రానికి సమీపంలోని ఎచ్చెర్ల, పైడి భీమవరంలోని పరిశ్రమల నుంచి గాలి కాలుష్యం

★ ఆంధ్ర విశ్వవిద్యాలయం(ఏయూ) ఆచార్యులు గతంలో ఓ నివేదిక ఇచ్చారు. వారు నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ ఐదు హాట్ స్పాట్లుగా గుర్తించారు. ఎక్కువగా వాహనాలు తిరగడం, ప్లాస్టిక్, కుళ్లిన కూరగాయలు, ఇతర వ్యర్థాలతో నగరంలో వాయు కాలుష్యం పెరుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

నగరంలో వాయు కాలుష్యం ఇలా..(ప్రతి ఘనపు మీటర్‌లో మైక్రోగ్రాం ధూళికణాలు)..

2017–18: 76
2024–25: 101

★ అయినప్పటికీ అధికారులు కాలుష్య నియంత్రణలో విఫలమవుతూనే ఉన్నారు. ఎయిర్ ఇండెక్స్ ఏర్పాటుకు గతంలో తీసుకొచ్చిన పరికరాలు ఇంత వరకు అమర్చలేదు. పెట్రో వాహనాల స్థానంలో విద్యుత్తు వాహనాలను ప్రోత్సహించాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడట్లేదు.

పలు రైళ్లు రద్దు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వాల్తేర్ రైల్వే డివిజన్ పరిధిలోని గరివిడి, సిగడాం, చీపురుపల్లి రైల్వేస్టేషన్ల మధ్య ఆటో సిగ్నల్ సిస్టమ్ పనుల కారణంగా మూడు రైళ్లను పనుల కాలంలో రద్దు చేస్తున్నట్లు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు ప్రకటించారని డీఆర్‌యూసీసీ సభ్యుడు కట్టా సూర్యప్రకాశరావు తెలిపారు. 6, 7 తేదీల్లో విశాఖ-పలాస మెము (67289, 67290), 5, 7 తేదీల్లో విశాఖ-బ్రహ్మపుర పాసింజర్ (58532), విశాఖ-బ్రహ్మపుర ఎక్స్‌ప్రెస్ (18526), 6, 8 తేదీల్లో బ్రహ్మపుర-విశాఖ పాసింజర్ (58531), బ్రహ్మపుర-విశాఖ ఎక్స్‌ప్రెస్ (18525) రైళ్ల రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, MUTTURU LAXMI (Old Name) W/o Mutturu Srinivasa Rao, R/o. Engg Colony, Ward No-21, Rayagada-765001, Odisha, Changing my Name from MUTTURU LAXMI (Old Name) to MUTTURU LAKSHMI NARASAMMA (New Name) shall henceforth I am being called as MUTTURU LAKSHMI NARASAMMA (New Name) W/o. Mutturu Srinivasa Rao for all Purposes.

ఇరుకు.. వెళ్దామంటే బెరుకు

రత్తకన్న శివారులోని భీమసముద్రం గెడ్డ వంతెనకు ఇరువైపులా రక్షణ గట్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అసలే ఇరుకురోడ్డు.. అంచుల్లోనే గెడ్డ ఉంది. ఎదురుగా వస్తున్న ఆటోలను తప్పించే క్రమంలో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. భారీ వాహనం వస్తే, దాని పక్కనుంచి నడిచి వెళ్లేందుకూ ఇబ్బందే. సమస్యను పరిశీలించి, ప్రతిపాదనలు పంపిస్తామని ర.భ.శాఖ ఏఈ డి.విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువ లేక పాట్లు

రెంటికోటలోని పొందర వీధిలో ఒక పక్క కాలువ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాడుకనీరు రోడ్డు మీదే ప్రవహిస్తోందని, చిన్నపాటి వర్షం పడినా నీరంతా నిల్వ ఉండి బురదమయంగా తయారవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి సద్గుణ దృష్టికి తీసుకెళ్లగా కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ఆగాయి నీళ్లు... పెరిగాయి పొదలు

పత్రిపుట్టుగ కాలనీ వద్ద గత తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల పథకం కొన్నేళ్లుగా నిరుపయోగంగా మారింది. దీంతో చుట్టూ పచ్చని పొదలు ఏపుగా పెరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి శుద్ధ జలం తెచ్చుకుంటున్నామని, పథకాన్ని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీన్ని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

చెత్త నిండింది.. మురుగు పారనంది

పలాస అన్నపూర్ణ థియేటర్ నుంచి విద్యావాహిని కళాశాలకు వెళ్లే రహదారిలోని కాలువల్లో చెత్త పడేస్తున్నారు. దీంతో మురుగు ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. సమీప ఇళ్ల నుంచి చెత్త వేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోందని, వ్యర్థాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. సిబ్బందిని పంపించి పారిశుద్ధ్య పనులు చేపడతామని పారిశుద్ధ్య విభాగ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తెలిపారు.

– న్యూస్‌టుడే, పలాస

ఈనాడు తమిళనాడు

గురువారం డిసెంబరు 4, 2025 5

కనులపండువగా కార్తిక దీపోత్సవం

☛ తిరువణ్ణామలై కొండపై వెలిగిన మహాదీపం



కొండపై వెలుగులీనుతున్న మహాదీపం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వర ఆలయంలో కార్తిక దీపోత్సవం కనులపండువగా జరిగింది. మహాదీపోత్సవం సందర్భంగా బుధవారం ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేకువజామున 2.30కు ఆలయంలోని సంబంధ వినాయకర్, అరుణాచలేశ్వరస్వామి, ఉన్నాములై అమ్మవార్లకు అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. ఆ తర్వాత అరుణాచలేశ్వర మూలస్థానం ముందు ఉన్న మండపంలో శివాచార్యులు 4 గంటలకు భరణి దీపాన్ని వెలిగించారు. దీపాన్ని ఆలయంలోపల ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి సన్నిధి ముందు పంచముఖాల దీపాన్ని వెలిగించారు. అనంతరం బంగారు ధ్వజస్తంభం వద్ద భక్తులకు భరణి దీపాన్ని చూపించారు. చలి, వర్షాన్ని లెక్కచేయక భరణి దీపాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

11 రోజుల పాటు..

అర్ధనారీశ్వరస్వామి ఊరేగింపు

ఆలయంలోని బ్రహ్మతీర్థంలో అరుణాచలేశ్వరస్వామి తీర్థవారి కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. సాయంత్రం 5.58 కు ఆలయ బంగారు ధ్వజస్తంభం ముందు ఏడాది కోసారి కనిపించే అర్ధనారీశ్వరస్వామి ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తర్వాత 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో బాణసంచా వేడుకలు నిర్వహించి మహాగిరిపై మహాదీపం వెలిగించాలన్న సంకేతాన్ని వెల్లడించారు. అనంతరం గిరిపై ఏర్పాటు చేసిన లోహపాత్రలో మహాదీపాన్ని వెలిగించారు. ఈ దీపం 11 రోజులపాటు వెలుగుతుంది. దీపాన్ని తిరువణ్ణామలై పరిసర ప్రాంతాల్లోని సుమారు 10 కి.మీ. దూరంలో ఉన్న గ్రామాల ప్రజలు కూడా తిలకించవచ్చు. పట్టణంలో ఉన్న వీధులు భక్తులతో కిటకిటలాడాయి. 15వేల మందికిపైగా పోలీసులు భద్రతా విధుల్లో నిమగ్నమయ్యారు. గిరి ప్రదక్షిణ బాటలో పలు చోట్ల భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

భరణి దీపంతో శివాచార్యులు

● భక్తులతో కిటకిటలాడిన ప్రదక్షిణ బాట

● ఆలయంలో పుష్పాలంకరణ

'సర్'కు వ్యతిరేకంగా నిరవధిక దీక్ష

మాట్లాడుతున్న మన్సూర్ అలీఖాన్

చెన్నై, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్)కు వ్యతిరేకంగా తమిళ నటుడు, ఇండియా జననాయక పులిగళ్ పార్టీ అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్ బుధవారం చెన్నై ఎగ్మూర్‌లోని రాజరత్నం స్టేడియం వద్ద నిరవధిక నిరాహారదీక్ష చేపట్టారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమిళనాడుకు పెను ముప్పు పొంచి ఉందని, రాష్ట్రాన్ని హస్తగతం చేసుకోవడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాలవారు వలసకూలీలుగా తమిళనాడుకు రావడంపై అభ్యంతరం లేదని, వారికి ఓటు హక్కు కల్పించడం మాత్రం దారుణమని తెలిపారు. ఇక్కడ ఓటు వేసేందుకు బిహార్ తదితర ఉత్తరాది రాష్ట్రాల ప్రజలకు ఎలాంటి అధికారం లేదన్నారు. తమిళనాడులో బిహార్ ప్రజలూ ఓటు వేయొచ్చని కొన్నిరోజుల కిందట ఈరోడు కలెక్టరు ప్రకటించారని, అందుకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విధానంలో పోరాడుతామని తెలిపారు. బిహార్ ప్రజల ఓట్లు చొప్పిస్తే కల్లోలం జరుగుతుందన్నారు. ఈ వ్యవహారంలో తమిళనాడు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చేవారికి వర్క్ పర్మిట్ తరహాలో అనుమతివ్వాలని కోరారు.

దిల్లీ వెళ్లిన ఓపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కళగం సమన్వయకర్త ఒ.పన్నీర్‌సెల్వం మంగళవారం దిల్లీకి బయలుదేరి వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. నవంబర్ 24న ఓపీఎస్ తన మద్దతుదారుల సమావేశంలో మాట్లాడుతూ అన్నాడీఎంకే నుంచి విడిపోయిన వారిని కలుపుకెళ్లడానికి ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామికి డిసెంబరు 15 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే. ఆ లోపు ఈపీఎస్ మారలేదంటే ముఖ్య నిర్ణయం తీసుకోనున్నట్లు ఓపీఎస్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దిల్లీ వెళ్లిన ఓపీఎస్ అక్కడ భాజపా ముఖ్య నేతలను కలవనున్నట్లు సమాచారం. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఓపీఎస్‌ను కూటమిలోకి తెచ్చేందుకు భాజపా యత్నిస్తున్నట్లు తెలిసింది. తుగ్లక్ పత్రిక సంపాదకులు గురుమూర్తి కూడా హస్తినకు వెళ్లటం గమనార్హం.

చెన్నైను వీడని వాన

వ్యాసర్పాడి ప్రధాన రహదారిలో ఇలా..

ఓటేరిలో విరిగిపడిన ఇల్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను బలహీనపడినా ప్రభావం తగ్గకుండా బాధించిన చెన్నైలో భారీవర్షాలు నాలుగో రోజు కూడా కొనసాగాయి. ప్రజా సాధారణ జీవనం ప్రభావితమైంది. బుధవారం పాఠశాల, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అత్యధికంగా ఎన్నూర్‌లో 15 సెం.మీ.ల వర్షపాతం నమోదైంది. చెన్నైలో లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయిన వాననీటిని మోటార్ల పంపుల సాయంతో తొలగిస్తున్నారు. శివార్ల ప్రాంతాల్లో భారీవర్షానికి నివాస ప్రాంతాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను అగ్నిమాపక సిబ్బంది కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గత 24 గంటల్లో ఎన్నూరు(చెన్నై), హిందుస్థాన్ యూనివర్సిటీ(చెంగల్పట్టు) తలా 15 సెం.మీ, సేత్తుపట్టు(తిరువణ్ణామలై) 13, తిరుమయం(పుదుక్కోట్టై), తామరైపాక్కం(తిరువళ్లూరు) 12 సెం.మీల వర్షపాతం నమోదైంది. వాయుగుండం బుధవారం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి సముద్రతీరంలో తీవ్ర అల్పపీడనంగా బలహీనపడినట్లు వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం కారణంగా గురువారం రాష్ట్రంలో కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుందని, కృష్ణగిరి, ధర్మపురి, తూత్తుకుడి, రామనాథపురం, తిరునెల్వేలి, కన్నియాకుమరి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని తెలిపింది. చెన్నైలో గురువారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, కొన్నిచోట్ల తేలిక పాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

వడ పెరుంబాక్కం ప్రజలను వాహనంలో ఎక్కిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

◗ సామగ్రితో ఇతర ప్రాంతాలకు వెళుతున్న పళవంగోడుబాక్కం వాసులు

పుదుచ్చేరిలో కుండపోత..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో మంగళవారం రాత్రి 9గంటల నుంచి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం గంటకుపైగా ఏకధాటిగా కురిసింది. లోతట్టుప్రాంతాలు జలమయమయ్యాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి వర్షం మళ్లీ మొదలవడంతో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

దివ్యాంగుల గళం పురపాలక సంస్థల్లో ప్రతిధ్వనించాలి

చెన్నై, న్యూస్‌టుడే: సమాజంలోని దివ్యాంగుల గళం పురపాలక సంస్థల్లోనూ ప్రతిధ్వనించాలని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల విభాగం తరఫున నుంగంబాక్కంలోని వళ్లువర్‌కోట్టంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. 400 మంది దివ్యాంగులకు రూ.4.12 కోట్ల విలువైన అదనపు చక్రాలు అమర్చిన పెట్రోల్ స్కూటర్లు, బ్యాటరీ కుర్చీలు, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల వాహనాలు, ఇతర ఉపకరణాలను అందించారు. దివ్యాంగుల కోసం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలకు పురస్కారాలు అందించారు. క్రీడలు, చిత్రలేఖన పోటీల్లోని విజేతలైన విభిన్న ప్రతిభావంతులకు షీల్డు, బహుమతులు అందించారు. అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ పురపాలక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా 3,631 మంది దివ్యాంగులను నియమించగా మరో 9వేల మందికిపైగా నియమితులు కానున్నారని తెలిపారు. దివ్యాంగులకు దయ అవసరంలేదని, వారికి హక్కు అవసరమనే విషయాన్ని గుర్తించి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. కరుణానిధి చక్రాల కుర్చీలో కూర్చుని శ్రమించారని, రాజకీయాలకు ఆ విల్ పవర్ అవసరమని తెలిపారు. దానిని దివ్యాంగులు కూడా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న సీఎం స్టాలిన్

భిక్షాటనతో నిరసన

నిరసన చేస్తున్న అంధులు, దివ్యాంగులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధనకు దివ్యాంగులు జోరు వర్షంలో బుధవారం తంజావూర్ పనగల్ భవనం ఎదుట భిక్షాటనతో నిరసన తెలిపారు. అంధ కళాశాల విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, బ్లైండ్ టీచర్స్ అసోసియేషన్, తమిళనాడు బ్లైండ్ వాలీబాల్ అసోసియేషన్, తమిళనాడు బ్లైండ్ మూవ్‌మెంట్ సంయుక్తంగా నిర్వహించిన నిరసనకు సమన్వయకర్త మోసెస్ నాయకత్వం వహించారు. దివ్యాంగుల ప్రాథమిక హక్కులు, ఉద్యోగావకాశాలను లాక్కొనేలా ఉన్న జీవో.24ని రద్దు చేసి జీవో.20ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక నియమకాలు నిర్వహించి అంధులు, దివ్యాంగుల జీవనోపాధిని కాపాడాలని నినాదాలు చేశారు.

భాజపా మాయాజాలం రాష్ట్రంలో పనిచేయదు: మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భాజపా మాయాజాలం తమిళనాడులో పనిచేయదని గనులశాఖ మంత్రి రఘుపతి అన్నారు. ఆయన బుధవారం పుదుకోట్టైలో విలేకరులతో మాట్లాడారు. భాజపా, మోదీకి రాష్ట్రంలో ఆదరణ పెరగదన్నారు. తాను డీఎంకేలోకి వచ్చి 25 ఏళ్లు అవుతోందని, ఇంకా పాత పల్లవినే మాజీమంత్రి జయకుమార్ ఆలపిస్తున్నారన్నారు. ఆయనకు కొత్త రాగం దొరకలేదన్నారు. ఎడప్పాడి అప్పట్లో సాధారణ సభ్యులే, జిల్లా కార్యదర్శి మాత్రమేనని చెప్పారు. కానీ తాము మంచి పదవిలో ఉన్నవారమని తెలిపారు. అందుకే ఎడప్పాడి మాటలను తాము పట్టించుకోబోమన్నారు.

వాననీటి పారుదలకు చర్యలు చేపట్టండి: విజయ్

చెన్నై: వాననీటి పారుదలకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీవీకే అధ్యక్షుడు విజయ్ డిమాండ్ చేశారు. ఆయన తన ప్రకటనలో.. చెన్నై సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రజల సహజ జీవనం ఘోరంగా దెబ్బతిందని తెలిపారు. వాననీటి పారుదల కాలువల వసతిని సక్రమంగా, పూర్తిగా చేపట్టకపోవడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధితులకు పార్టీ శ్రేణులు తగిన సహాయాలు అందించాలని పిలుపునిచ్చారు.

అధికారులతో మంత్రి పన్నీర్‌సెల్వం సమీక్ష

టీనగర్, న్యూస్‌టుడే: ఈశాన్య రుతుపవనాలు, దిత్వా తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతు సంక్షేమ శాఖ మంత్రి ఎంఆర్‌కె పన్నీర్‌సెల్వం బుధవారం సచివాలయంలో అత్యవసర సమీక్ష నిర్వహించారు. వరి పొలాల్లో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని, పరిహారాన్ని డిసెంబరు నెలాఖరులోగా రైతులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. సమావేశంలో చెన్నైతో పాటు వివిధ జిల్లాల నుంచి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పరికరాలు అందజేత

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై రాజీవ్‌గాంధీ ఆస్పత్రిలో ముఖ్యమంత్రి సమగ్ర ఆరోగ్య బీమా పథకం కింద వెన్నెముక లోపాలను శస్త్ర చికిత్స ద్వారా సరిచేయించుకున్న వంద మందికి పైగా లబ్ధిదారుల ద్వారా చికిత్స గురించి అవగాహన ప్రచారాన్ని బుధవారం ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ ప్రారంభించారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పునరావాస కేంద్రం తరఫున రూ.4.56 లక్షల ఖర్చుతో అధునాతన కృత్రిమ కాళ్లు, చక్రాల కుర్చీలు వంటి పరికరాలను అందించారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి సెందిల్‌కుమార్, రాష్ట్ర ఆరోగ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ పునర్వ్యవస్థీకరణ

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర బీసీ కమిషన్‌ను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ మూడేళ్ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా నూతన సభ్యుల జాబితాను ప్రకటించింది. కమిషన్ అధ్యక్షుడిగా మద్రాసు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భారతీదాసన్‌ను నియమించారు. సభ్యులుగా ఐఏఎస్ అధికారి ఎస్.నటరాజన్, విశ్రాంత ఐఏఎస్ అధికారులు డీఎస్ రాజశేఖర్, ఏపీ మహాభారతి, కె.మేఘ్‌రాజ్, తమిళనాడు వెటర్నరీ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ మదియళగన్, నాడార్ మహాజన సంఘం ఎస్.వెల్లైసామి నాడార్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్పీ శరవణన్‌లను నియమించారు. ఆ పదవిలో మూడేళ్లు కొనసాగుతారని ప్రభుత్వం తెలిపింది.

కరూర్ తొక్కిసలాట ఘటనాస్థలి పరిశీలన

జస్టిస్ అజయ్ రస్తోగికి ఘటననాటి పరిస్థితులు వివరిస్తున్న డీఐజీ రాగూర్ తదితరులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్‌లో టీవీకే ప్రచార సభ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకున్న వేలుసామిపురాన్ని బుధవారం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి పరిశీలించారు. టీవీకే అనుమతి కోరిన రైతుబజార్, లైట్‌హౌస్ పాయింట్, బస్టాండ్ రౌండ్‌ఠాణా ప్రాంతాలను 20 నిమిషాల పాటు పరిశీలించారు. డీఐజీ అతుల్ కుమార్ ఠాగూర్, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, కరూర్ ఎస్పీ కె.జోష్ తంగయ్య ఘటన జరిగినరోజు పరిస్థితులను ఆయనకు వివరించారు. అనంతరం కరూర్ పర్యాటక భవనానికి చేరుకున్నారు. మృతులకు శవపరీక్ష నిర్వహించిన నలుగురు వైద్యులతో జస్టిస్ అజయ్ రస్తోగి సమావేశమయ్యారు.

పెంపుడు ప్రాణులకు లైసెన్సు పొందే గడువు పొడిగింపు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) పరిధిలో పెంపుడు ప్రాణులకు లైసెన్సు పొందే గడువును మళ్లీ పొడిగించారు. పిల్లులు, కుక్కలు వంటి పెంపుడు ప్రాణులకు లైసెన్సును తప్పనిసరి చేయడం పాటు వాటికి మైక్రో చిప్ అమర్చడం, రేబిస్ టీకాలు వేయడం వంటి పనుల కోసం ఆన్‌లైన్ సేవలను జీసీసీ యంత్రాంగం అక్టోబరు 3న ప్రారంభించింది. ఆన్‌లైన్‌లో ఇప్పటివరకు 91,711 పెంపుడు ప్రాణుల వివరాలను నమోదు చేయగా వాటిలో 45,916 పెంపుడు ప్రాణులకు లైసెన్సులు అందించారు. గడువు నవంబరు 23తో ముగియగా దానిని ప్రజల విజ్ఞప్తి మేరకు ఈనెల 7వరకు పొడిగించారు. మళ్లీ దానిని 14 వరకు పొడిగిస్తున్నట్లు యంత్రాంగం ప్రకటించింది.

అన్నాడీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి డీఎంకేలో చేరిక



ముఖ్యమంత్రికి పూలబుట్ట అందిస్తున్న చిన్నసామి

చెన్నై, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే వ్యవస్థాపక కార్యదర్శి, సింగానల్లూర్ మాజీ ఎమ్మెల్యే, అన్నా కార్మిక సంఘం మాజీ కార్యదర్శి ఆర్.చిన్నసామి డీఎంకేలో చేరారు. తేనాంపేటలోని అన్నా అరివాలయంలో బుధవారం డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో ఆయన ఆ పార్టీలో చేరారు. అనంతరం విలేకర్లతో చిన్నసామి మాట్లాడుతూ.. అన్నా కార్మిక సంఘం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినప్పుడు 50 వేల మంది సభ్యులు మాత్రమే ఉన్నారని, 4ఏళ్లలో దానిని 11 లక్షలకు పెంచానని తెలిపారు. ఎడప్పాడి పళనిసామి నాయకత్వంలోని అన్నాడీఎంకేలో కష్టపడే వారికి విలువ లేదన్నారు. తనకు అనుకూలమైనవారితో ఆయన పార్టీని నడిపిస్తున్నారని విమర్శించారు. డీఎంకేను కొందరు రాజకీయపరంగా విమర్శిస్తున్నా ప్రజల మధ్య పార్టీపాలనకు మంచి గుర్తింపు ఉందని, అందుకే ఈ పార్టీలో చేరానని వివరణ ఇచ్చారు. స్టాలిన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేందుకు సాధ్యమైనంత వరకు శ్రమిస్తానని తెలిపారు.

● **పార్టీ ఫిరాయింపులు..** అన్నా కార్మిక సంఘం డబ్బును స్వాహా చేసిన ఆరోపణలపై 2018లో చిన్నసామిని చెన్నై నగర నేరవిభాగం పోలీసులు 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో ఆయన జైలుకు కూడా వెళ్లారు. అప్పట్లో ఆయన్ను అన్నా కార్మిక సంఘం కార్యదర్శి పదవి నుంచి అన్నాడీఎంకే నాటి సమన్వయకర్తలు ఎడప్పాడి పళనిసామి, ఓ.పన్నీర్‌సెల్వం తొలగించారు. దీనిని సవాల్ చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టునూ ఆశ్రయించారు. తర్వాత టీటీవీ దినకరన్ నాయకత్వంలోని ఏఎంఎంకేలో చేరి కార్మిక సంఘం కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 2024వ ఏడాది ఫిబ్రవరిలో భాజపాలో చేరిన ఆయన కొన్ని నెలల తర్వాత మళ్లీ అన్నాడీఎంకేలో చేరారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం డీఎంకేలో చేరడం గమనార్హం.

పుదువైలో రోడ్‌షోకు టీవీకే నేతల యత్నాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదువైలో విజయ్ రోడ్‌షోకు టీవీకే నేతలు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. కరూర్ ఘటన నేపథ్యంలో రోడ్‌షోకు పోలీసుశాఖ అనుమతివ్వలేదు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ పుదుచ్చేరి పోలీసుశాఖ అధికారులను నాలుగోసారి వెళ్లి కలిసి అనుమతి కోరారు. బుధవారం ఉదయం శాసనసభలో ముఖ్యమంత్రి రంగసామి కార్యాలయానికి డీజీపీ షాలినిసింగ్, ఐజీ అజిస్‌కుమార్ సింగ్లా, డీఐజీ సత్యసుందరం వెళ్లారు. వారితోపాటు మంత్రి లక్ష్మీనారాయణన్ సీఎంతో సమావేశం నిర్వహించారు. విజయ్ రోడ్‌షోకు అనుమతి ఎందుకు ఇవ్వడంలేదు, హైకోర్టు ఆదేశాల గురించి రంగసామికి వివరంగా తెలియజేశారు. అనంతరం బుస్సి ఆనంద్ రంగసామిని కలిసి రోడ్‌షో గురించి మాట్లాడి వెళ్లారు. కార్యాలయం నుంచి బయటికొచ్చిన బుస్సి ఆనంద్ విలేకరుల ప్రశ్నలకు బదులివ్వకుండా వెళ్లిపోయారు.

గుణపాఠానికి పదేళ్లు

◗ 2015లో చెన్నైను ముంచెత్తిన వరద ◗ అప్పటి నుంచే సరైన ప్రణాళికలకు నాంది

ఈనాడు-చెన్నై

చెన్నైలో 2015లో వరద నగరాన్ని ముంచెత్తింది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అప్పటి వరదలకు ప్రధాన కారణం వరదనీటి నిర్వహణ కాలువల వ్యవస్థ సరిగా లేకపోవడం. 2002, 2004, 2005, 2006, 2007, 2008లోనూ వరసగా లోతట్టు ప్రాంతాలు మునిగాయి. వాటి నుంచి నగరం పాఠాలు నేర్వకపోవడంతో శాపంగా మారింది.

● సహజంగా నీరు ప్రవహించే మార్గాలు అప్పట్లో మూతపడ్డాయి. కొత్తగా పరిశ్రమలు, విద్యాసంస్థలు రావడం, ఇతరత్రా అభివృద్ధి జరగడం ఉపరితల ప్రవాహానికి అడ్డుకట్ట పడింది. పైగా చెరువుల్లో పూడిక పెరగడం అప్పట్లో పెద్ద సమస్యగా మారింది. ఐటీ పార్కు, పలు కార్పొరేట్ కంపెనీలు సైతం అడయారు వరద ప్రాంతంలోనే ఉన్నాయి.

● దశాబ్దాలుగా నగరంలో ప్రణాళికల్లేకుండా నిర్మాణాలకు అనుమతులిచ్చారు. దీంతో అడయారు నది పొంగి పరిసర కాలనీల్లోకి పెద్దఎత్తున వరద వెళ్లింది. ఘనవ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం ఇంకో శాపం.

ఇళ్ల చుట్టూ చేరిన నీరు(పాతచిత్రం)

నిర్ణయాల్లో మార్పు

2015లో నేర్చుకున్న గుణపాఠాలతో ప్రభుత్వం నగరంలో వరద కాలువల్ని ఏర్పాటుచేయడం, ముందుజాగ్రత్త చర్యగా చెరువుల్లో, కాలువల్లో పూడిక తీయడం, వరదలకు కారణంగా ఉంటున్న పరిస్థితుల్ని అడ్డుతొలగించడంలాంటి చర్యలు చేపడుతూ వెళ్తోంది. గతంతో పోల్చితే ఇప్పుడు కాస్త నయంగా అనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. పదేళ్ల క్రితం పాఠం తర్వాత నగరంలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లూ పుట్టుకొచ్చాయి. వరదను రియల్‌టైమ్‌లో అంచనా వేసే సాంకేతికత వచ్చింది. వర్షం హెచ్చరికల్ని టీఎన్‌అలర్ట్ యాప్‌లోనూ అప్‌లోడ్ చేస్తున్నారు. ప్రపంచబ్యాంకు నిధులతో కలిసి వరద నివారణ చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక విపత్తు నిర్వహణ చర్యలు ఎలా ఉండాలనే విషయమై ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం వివిధ దేశాల వరద నిర్వహణ పనుల్ని పరిశీలించారు. 2015 తర్వాత 2023 వరదలు సైతం నగరాన్ని పెద్ద దెబ్బతీశాయి. వరసగా కొన్నాళ్లపాటూ పడే వానలే ఈ తరహా వరదలకు కారణమవుతున్నాయి. ఇప్పటికీ కొన్ని లోపాలు అలాగే ఉన్నాయి.

2015 వరదల్లో..

బాధితులు - **40** లక్షల మంది

మృతులు - **422** మంది

రక్షణ కేంద్రాల్లో ఉన్నవారు - **18** లక్షల మంది

నష్టం - 30శాతం ఇళ్లు రూ.2లక్షల నుంచి రూ.20లక్షల ఆస్తినష్టాన్ని చవిచూశాయి.

సహాయక చర్యలు- 20రోజులకుపైగా

నీటమునిగిన ప్రాంతాలు- 306(ఈ ప్రాంతాల్లో 2 నుంచి 5 అడుగులకు మించి వరదనీరు వచ్చింది)

ఏకధాటిగా కుండపోత..

చెన్నైలో 2015 నవంబరులో ఏకంగా 111.38 సెం.మీ వర్షపాతం నమోదైంది. అంతకుముందు 100ఏళ్లలో ఇంత భారీ వర్షం కురవలేదు. ఆ నెల 28, 29 తేదీల్లో వాయుగుండం ప్రభావానికి భారీవర్షాలు నమోదయ్యాయి. 911 చెట్లు నేలకూలాయి. ఆ వెంటనే డిసెంబరు 2న ఒకరోజులో అత్యధికంగా 31.96 సెం.మీ వర్షపాతం నమోదైంది. దాని ధాటికి నగరం చెరువులా మారింది. వరసగా పడిన వర్షాలకు వరద ప్రభావం అంతకంతకూ పెరిగింది.

చెరువులు పొంగి..

కాంచీపురం జిల్లాలోని 908 చెరువులు పొంగడంతో చెంబరంబాక్కం చెరువు ద్వారా వరద ఉద్ధృతమై అడయార్, కూవం మీదుగా చెన్నైమీదికొచ్చింది. మరోదెబ్బగా పూండి రిజర్వాయర్‌లో వరద పెరిగి కుశస్థలి పరివాహక ప్రాంతంలోకి పొంగింది. నగరంలో బకింగ్‌హామ్ కాలువ సామర్థ్యం సరిపోక 31 కెనాల్స్ ద్వారా వివిధ ప్రాంతాలకు వరద విపరీతంగా వ్యాపించింది. వాటన్నింటికీ చెన్నై నగరవాసులు బలయ్యారు. ముడిచూర్, పశ్చిమ తాంబరం, మనపాక్కం, సైదాపేట్, జాఫర్‌ఖాన్‌పేట్, కొట్టూరుపురం తదితర ప్రాంతాల్లో ఏకంగా 2మీటర్లకు మించిన నీరొచ్చేసింది. జనజీవనం, రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించగా డిసెంబరు 7 తర్వాత వరకూ ప్రభావం కొనసాగింది.

(c) eenadu

6న కంచికి చేరుకోనున్న పీఠాధిపతులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కంచి కామకోటి పీఠాధిపతులు 6న కంచికి చేరుకోనున్నట్లు శంకరమఠం మేనేజర్ సుందరేశ అయ్యర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి హైదరాబాద్, ముంబై, పుణే, తమిళనాడులోని కుంభకోణం తదితర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన ఆలయాల కుంభాభిషేకాల్లో పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం తిరుపతి అలిపిరి ప్రాంతంలో బస చేసిన పీఠాధిపతులు 6న ఉదయం కంచికి చేరుకొంటారని, ధవళేశ్వరాలయం వద్ద ఘనంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆ రోజు సాయంత్రం ఏకాంబరనాథర్ ఆలయానికి కొత్తగా తయారు చేసిన స్వర్ణరథం ఊరేగింపును ఓరిగైలో ఉన్న మణి మంటపంలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

సైబర్ మోసాల్లో రూ.24.92 కోట్లు రికవరీ

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నైలో గత 11 నెలల్లో సైబర్ మోసంలో కోల్పోయిన రూ.24.92 కోట్లను రికవరీ చేసుకున్నట్లు సైబర్ క్రైం పోలీసులు తెలిపారు. నవంబరులో 61 ఫిర్యాదులపై దర్యాప్తు చేసి రూ.1.18 కోట్లను రికవరీ చేశారు. నార్త్ జోన్ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో అందిన 20 ఫిర్యాదుల్లో రూ.19 లక్షలు, వెస్ట్ జోన్‌లో రూ.27 లక్షలు, సౌత్ జోన్‌లో రూ.41 లక్షలు, ఈస్ట్ జోన్‌లో రూ.16 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు మొత్తం రూ.24.92 కోట్లు రికవరీ చేసి, బాధితులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

పార్కులో వినోదం, విజ్ఞానం

❖ పలు ప్రత్యేకతలతో తిరువళ్లూరులో నిర్మాణం

ఆటస్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాజర్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా యంత్రాంగం కలెక్టరేట్ కాంప్లెక్స్ లోపల రూ.3.30 కోట్లతో నిర్మించిన రోడ్డు భద్రతా పార్కు అందుబాటులోకి వచ్చింది. 3.5 ఎకరాలలో విస్తరించిన స్థలాన్ని అభ్యాస, వినోద కేంద్రంగా మార్చారు. ఇక్కడ ట్రాఫిక్ క్రమశిక్షణ, ఆచరణాత్మక అవగాహన కల్పిస్తున్నారు. సందర్శకులు నమూనా రైల్వే జంక్షన్‌లు, ట్రాఫిక్ సిగ్నల్స్, భద్రతా నియమాల గురించి ఇక్కడ తెలుసుకోవచ్చు. పార్కులో చిన్నారుల కోసం అన్నిరకాల ఆట పరికరాలు ఉన్నాయి. పిల్లలు, సందర్శకులు ఆడుకుంటూ రోడ్డు భద్రత గురించి తెలుసుకునేలా ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు ప్రకృతి పాఠాలు

రెండు ఆన్-సైట్ చెరువులను పునరుద్ధరించారు. వాటి చుట్టుపక్కల నడక మార్గాలు ఏర్పాటు చేశారు. ఈ స్థలాలు ప్రశాంత వాతావరణంతో వ్యాయామానికి అనుకూలంగా ఉన్నాయి. ప్రకృతిని విద్యతో అనుసంధానిస్తూ వినోదభరితంగా మార్చారు. ఇక్కడ విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. తరగతి గది పాఠాలను పిల్లలు ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకోగలుగుతారు. పార్కులో సర్కస్ ఆఫ్ ఎనర్జీ, రివాల్వింగ్ పెరిస్కోప్, సన్‌డయల్, వరల్డ్ టైమ్ గ్లోబ్, ఓర్రెక్స్ మోడల్, కోణీయ మొమెంటం సెటప్ లాంటి పరికరాలు కొలువుదీరాయి. 13 ఇంటరాక్టివ్ సైన్స్ మోడల్స్ ఏర్పాటు చేశారు. ఇవి చిన్నారులు భౌతికశాస్త్ర భావనలను ఆచరణాత్మకంగా అన్వేషించడానికి వీలు కల్పిస్తాయి. ఆచరణాత్మక కార్యకలాపాల ద్వారా చలనం, గురుత్వాకర్షణ శక్తి, కాంతితో ప్రయోగాలు చేయవచ్చు. ఈ వినోద పార్కుని గత వారం మంత్రి నాజర్ ప్రారంభించి సందర్శించారు.

నడకబాట

చెత్తలో పడేసిన 25 సవర్ల నగలు

గుర్తించి అప్పగించిన పారిశుద్ధ్య కార్మికులు

మీనాక్షికి శాలువా కప్పి అభినందిస్తున్న డిప్యూటీ మేయర్ నాగరాజన్

ప్యారిస్, న్యూస్‌టుడే: చెత్తలో పడేసిన బంగారు ఆభరణాలను పారిశుద్ధ్య కార్మికులు యజమానికి అప్పగించారు. మదురై కార్పొరేషన్ 75వ వార్డు సుందరరాజపురానికి చెందిన తంగం రైతు. కుమార్తె వివాహం కోసం 25 సవర్ల నగలు కొని తలదిండులో భద్రపరిచారు. పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండటంతో ఇంటిని శుభ్రం చేశారు. పాత వస్తువులతో పాటు దిండుని కూడా మంగళవారం చెత్తలో పడేశారు. నగలను చెత్తలో పడేసినట్లు తెలుసుకున్న తంగం వెంటనే శుభ్రతా కార్మికులకు తెలియజేయడంతో మీనాక్షి అనే కార్మికురాలు వాటిని గుర్తించింది. వాటిని పారిశుద్ధ్య పనుల సూపర్‌వైజర్ మరుదుపాండియన్ తంగానికి అప్పగించారు. మీనాక్షి, మరుదుపాండియన్‌లను డిప్యూటీ మేయర్ నాగరాజన్ శాలువా కప్పి అభినందించారు.

జల దిగ్బంధంలో 2 వేల గృహాలు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను బలహీనపడినా చెన్నై శివారుతో పాటు తిరువళ్లూరు జిల్లాలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. లోతట్టు ప్రాంతాలైన రెడ్‌హిల్స్ సమీప పుళల్, పాడియనల్లూరు, బాలాజీనగర్, కుమరనగర్, సన్‌సిటీనగర్, విళాంగాడుపాక్కం, మల్లికానగర్, న్యూస్టార్‌సిటీ, బాలాజీగార్డెన్, తనిగనగర్, వడరై, బాబానగర్‌లో 2 వేల గృహాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆ ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. అగ్నిమాపక శాఖ సిబ్బంది రబ్బరు పడవల సాయంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సిబ్బంది

వేళచ్చేరి పైవంతెన నిర్మాణ పనులు వాయిదా

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్(సీఎంఆర్ఎల్) కోరిక మేరకు వేళచ్చేరి మెయిన్ రోడ్డులో నిర్మాణం జరుపుతున్న పైవంతెన పనులను చెన్నై మహానగర కార్పొరేషన్ ప్రస్తుతం రెండు నెలలు వాయిదా వేసుకుంది. తాంబరం నుంచి వేళచ్చేరి వరకు పల్లికరణై, కామాక్షి హాస్పిటల్, గురునానక్ కాలేజ్, ఫైవ్ ఫర్లాంగ్ రోడ్డు మీదుగా 650 మీటర్ల పొడవుతో పైవంతెన నిర్మాణం జరిగే ప్రాంతంలో చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని కార్పొరేషన్ వంతెనల విభాగ చీఫ్ ఇంజినీర్ శి.శంకరవేలన్ పేర్కొన్నారు. ఫౌండేషన్, పైవంతెన నిర్మాణ పనులు చేపట్టడానికి ముందుగా మెట్రో అలైన్‌మెంట్ దాని పైన ఉండేలా డిజైన్ సమర్పించాలని చెన్నై మహానగర కార్పొరేషన్ సీఎంఆర్ఎల్‌ను కోరింది. సంబంధిత అధికారులతో చర్చించిన తర్వాత డిసెంబరులో సీఎంఆర్ఎల్ నుంచి సమాధానం వస్తుందని శంకరవేలన్ పేర్కొన్నారు. ఎవరూ కాంట్రాక్టు కోల్పోకుండా పనులు ప్రారంభించినా అదనపు నిధుల అవసరం కూడా ఉండదని, పనులు జనవరిలో ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. రూ.310 కోట్లతో ఫోనిక్స్ మాల్ సమీపంలోని వేళచ్చేరి బైపాస్ రోడ్డు కూడలి, ఫైవ్ ఫర్లాంగ్ రోడ్ జంక్షన్‌లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్నందున, ఫైవ్ ఫర్లాంగ్ రోడ్డు కూడలి నుంచి గురునానక్ కాలేజ్ జంక్షన్ వరకు రూ.310 కోట్లతో పైవంతెన నిర్మాణానికి కార్పొరేషన్ ప్రతిపాదించింది. పనుల కోసం టెండర్లను కూడా ఆహ్వానించారు. మెట్రో పనుల కారణంగా పైవంతెన నిర్మాణం వాయిదా వేయాలని కమిషనర్‌కు సీఎంఆర్ఎల్ విజ్ఞప్తి చేసింది, ఇతర పనులు కూడా తుది దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

పైవంతెన నిర్మించనున్న గురునానక్ కాలేజ్ కూడలి

చెన్నై నుంచి పవన విద్యుదుత్పత్తి పరికరాల తరలింపు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై కామరాజర్ పోర్టు నుంచి పవన విద్యుదుత్పత్తికి ఉపయోగించే బ్లేడ్‌లు, టవర్లలాంటి పరికరాల తరలింపునకు చర్యలు చేపట్టారు. ఇది చెన్నైలోని తయారీదారులకు ప్రయోజనం చేకూర్చనుంది. ప్రస్తుతం తూత్తుక్కుడిలోని వీఓ చిదంబరనార్ పోర్ట్ ఈ పరికరాల ఎగుమతి, దిగుమతికి కేంద్రంగా ఉంది. అక్కడి నుంచి సరకులు పంపడానికి సుమారు 5 రోజులు పడుతుంది. కామరాజర్ పోర్ట్ ద్వారా ఖర్చుతోపాటు సమయం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు. విండ్ టర్బైన్లు తయారు చేస్తున్న నార్డెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో అక్టోబరులో రూ.7 వేల కోట్ల విలువైన అవగాన ఒప్పందం కుదుర్చుకున్నారు. విండ్‌మిల్ భాగాల కోసం నిల్వ యార్డులను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అంతర్గత రోడ్లను తీర్చిదిద్దుతున్నారు.

కామరాజర్ ఓడరేవు

ఐడీఎఫ్ గ్లోబల్ ప్రతినిధిగా డాక్టర్ అంజన

వడపళని, న్యూస్‌టుడే: డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, మద్రాస్ డయాబెటీస్ రీసెర్చ్ ఫౌండేషన్(ఎండీఆర్ఎఫ్) అధ్యక్షురాలు డాక్టర్ ఆర్ఎం అంజనాను 'ఇంటర్నేషనల్ వర్కింగ్ గ్రూప్ ఆన్ ఫిజికల్ యాక్టివిటీ' చైర్‌గా, ఐడీఎఫ్ గ్లోబల్ యాక్టివ్ ఇనిషియేటివ్‌కు నాయకత్వం వహించడానికి నియమించినట్టు ఐడీఎఫ్ బుధవారం ప్రకటన విడుదల చేసింది. ఆమె నాయకత్వంలో ఐడీఎఫ్ ప్రాంతాల ప్రతినిధులతో అంతర్జాతీయ కన్సార్టియం ఏర్పాటు చేసి మార్గనిర్దేశకం చేయడంతో పాటు ప్రపంచ సహకారం, ప్రాంతీయ సమతుల్యత, లింగ వైవిధ్యాన్ని నిర్ధారించగలరని ప్రకటన తెలిపింది.

డాక్టర్ అంజన

దిండుక్కల్‌లో కార్తికదీపం విషయమై ఘర్షణ

144 సెక్షన్ విధించిన అధికారులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కార్తికదీపం వెలిగించే విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకోవడంతో పోలీసులు మోహరించారు. దిండుక్కల్ జిల్లా చిన్నాళపట్టి సమీపంలోని పెరుమాళ్ కోవిల్‌పట్టిలో చాలా ఏళ్లుగా ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకోవడంతో ఆలయ వేడుకలకు నిషేధం విధించారు. క్రమంగా సడలింపులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఒక వర్గానికి చెందినవారు ఇక్కడున్న కాళియమ్మన్ ఆలయం ఎదుట కార్తికదీపం వెలిగించాలని మదురై ధర్మాసనంలో అనుమతి కోరారు. బుధవారం అనుమతి లభించగా ఆ ప్రాంతాన్ని పూజకు సిద్ధం చేసేందుకు కొందరు వచ్చారు. మరో వర్గానికి చెందినవారు కార్తికదీపం వెలిగించకూడదని వ్యతిరేకత తెలిపారు. ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఏడీఎస్పీ దైవం, రూరల్ డీఎస్పీ శంకర్ నేతృత్వంలో పోలీసులు అక్కడి వెళ్లి చర్చలు జరిపినా శాంతించలేదు. కార్తిక దీపం వెలిగించకూడదని, 144 సెక్షన్ విధిస్తున్నట్లు తహసీల్దార్ ముత్తు మురుగన్ ప్రకటించారు. 250 మందికి పైగా పోలీసులు ఆ ప్రాంతంలో మోహరించారు.

వర్ష బాధితులకు నిత్యావసరాలు అందజేత

చాపలు అందిస్తున్న మంత్రి నాజర్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప మీంజూరు, అరియన్‌వాయల్, తీర్థకరియంపట్టు తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో షికారీలు, ఇటుక బట్టీ కార్మికులు, రైతు కూలీలు నివసిస్తున్నారు. భారీ వర్షాలతో ఈ ప్రాంతాలకు వందలాది మందికి అరియన్‌వాయల్‌లోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో బస వసతి కల్పించారు. రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి నాజర్ బుధవారం బాధితులను కలిసి పరామర్శించి చాప, దుప్పట్లు, నిత్యావసర సరకులను అందజేశారు. కలెక్టర్ ప్రతాప్, ఎమ్మెల్యే సుదర్శన వెంట ఉన్నారు.

ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: భారీ వర్షాల కారణంగా తిరువళ్లూరు జిల్లాలో పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ప్రధానంగా పొన్నేరి సమీప కుమరన్‌నగర్, పుళల్ ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీరు చేరింది. మంత్రి నాజర్ బుధవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. వర్షపు నీటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఆర్ఓఐ చిప్‌ను అభివృద్ధి చేసిన వీఐటీ చెన్నై

వడపళని, న్యూస్‌టుడే: వీఐటీ చెన్నై సెంటర్ ఫర్ నానో ఎలక్ట్రానిక్స్ అండ్ వీఎల్ఎస్ఐ డిజైన్(సీఎన్‌వీడీ).. స్వీయ రోగ నిర్ధారణ అప్లికేషన్ కోసం పోర్టబుల్ వైద్య పరికరాలలో అనుసంధానించేందుకు వీలుగా ప్రత్యేకమైన మిక్స్‌డ్ సిగ్నల్ రీడౌట్ ఇంటర్‌ఫేస్(ఆర్ఓఐ) చిప్‌ను రూపొందించింది. ఇది అనలాగ్, డిజిటల్ సర్క్యూట్లను అనుసంధానించి, రెండు డిజైన్ల ప్రయోజనాలను ఉపయోగించుకోగలదని వీఐటీ బుధవారం ప్రకటనలో పేర్కొంది. మొహాలీలోని సెమి కండక్టర్ లేబరేటరీలో డ్యూయల్ స్టైల్ విధానంతో ఈ చిప్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసినట్లు వీఐటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ జీవీ సెల్వం, వీఐటీ చెన్నై ప్రొ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.త్యాగరాజన్ తెలిపారు. ఇటీవల మొహాలీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ చిప్‌ను వీఐటీ చెన్నై బృందానికి అధికారికంగా అందజేశారు

కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నుంచి చిప్‌ను అందుకుంటున్న వీఐటీ చెన్నై బృందం

చెస్‌లో రాణిస్తున్న యక్షిణి

వేలూరు, న్యూస్‌టుడే: చెస్ పోటీల్లో తిరుపత్తూరుకు చెందిన యక్షిణి అనే బాలిక పలు పతకాలు సాధిస్తోంది. గత నెల 20 నుంచి 29 వరకు బ్యాంకాక్‌లో యూత్ ఏషియన్ చెస్ సిరీస్ ఛాంపియన్‌షిప్ జరిగింది. మొత్తం 32 రెండు దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. భారత్ తరపున యక్షిణి పాల్గొని రెండో స్థానం దక్కించుకుంది. బాలికను పలువురు అభినందిస్తున్నారు. మరిన్ని పతకాలు తీసుకురావడమే లక్ష్యమని యక్షిణి తెలిపింది.

సాధించిన బహుమతులతో యక్షిణి

శాశ్వత ఉపాధి చూపండి

దివ్యాంగురాలు కీర్తిక

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: బస్సు ప్రమాదంలో తల్లిని కోల్పోయిన మహిళ దివ్యాంగ కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించిన తాత్కాలిక కొలువు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తెన్కాశి జిల్లా కడయనల్లూరులో రెండు ప్రైవేటు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో పుళియంగుడికి చెందిన మల్లిక(55) మృతిచెందింది. ఈమె కుమార్తె కీర్తిక అంధురాలు, దివ్యాంగురాలు. ఐదేళ్ల కిందట తండ్రిని కోల్పోయింది. తనకు ఎవరూ లేరని, ఉపాధి చూపాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అభ్యర్థించగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు తెన్కాశి కలెక్టర్ కమల్ కిషోర్ కీర్తికకు పుళియంగుడి మున్సిపాలిటీలో డేటా ఎంట్రీ విభాగంలో నియామక ఉత్తర్వులు ఇచ్చారు. ఎం.ఎ, బీ.ఎడ్. చదివానని శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కీర్తిక విన్నవించింది. మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ మాట్లాడుతూ శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం నేరుగా ఇవ్వడంలేదన్నారు. శాశ్వత పోస్టు ఖాళీ అయితే ఆమెను నియమించే అవకాశం ఉందని తెలిపారు.

చెరువుల నుంచి నీటి విడుదల

చెరువులను పరిశీలిస్తున్న అధికారులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పూండి, పుళల్, చెంబారంబాక్కం, చోళవరం, కన్నన్‌కోట్టై చెరువుల్లో నిల్వజేసే నీటితో చెన్నై వాసుల తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. దిత్వా తుపాను ప్రభావంతో నాలుగైదు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెరువులకు నీటి రాక అధికమైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు నీటిని దిగువకు బుధవారం విడుదల చేశారు. పూండి చెరువు నుంచి 200 క్యూసెక్‌ల నీటిని కుశస్థలి నదిలోకి తెరచి వదిలారు. చోళవరం నుంచి 250 క్యూసెక్‌లు, పుళల్ నుంచి 500 క్యూసెక్‌లు, చెంబరంబాక్కం నుంచి 200 క్యూసెక్‌ల నీటిని విడుదల చేయడంతో కుశస్థలి, అడయారు నదీ తీర గ్రామాలకు జిల్లా యంత్రాంగం వరద హెచ్చరిక జారీ చేసింది. పైన పేర్కొన్న 5 చెరువుల్లో ప్రస్తుతం 10.129 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ప్యారిస్: చెన్నైలో కురుస్తున్న భారీవర్షాలకు చెరువుల్లోకి నీరు చేరుతోంది. గిండిలో 118 ఎకరాల్లో అతిపెద్ద పార్కు నిర్మాణ పనుల్లో భాగంగా వాననీటి సేకరణకు చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) తరపున నాలుగు చెరువులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండి భూగర్భ నీటిమట్టం పెరిగింది.

కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్ యూనియన్ చెంబరంబాక్కం చెరువు నీటిమట్టాన్ని బుధవారం అధికారులతో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కలైసెల్వి -శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే

సముద్రపు ఒడ్డుకు చేరిన పరికరం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం పళవేర్కాడులో పులికాట్ సరస్సు సముద్రంలో కలిసే ముఖద్వారం వద్ద పసుపు రంగుతో కూడిన పరికరం తేలుతుండడాన్ని జాలర్లు బుధవారం గమనించి తిరుప్పాళైవనం పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని పరికరాన్ని స్వాధీనం చేసుకుని పేలని బాంబుగా నిర్ధారించారు. పరికరాన్ని చెంగల్పట్టు సమీపం మురుగమంగళంలోని బాంబులు భద్రపరిచే గోదాముకు తరలించారు.

14 రోజుల తర్వాత చేపల వేటకు వెళ్లిన జాలర్లు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంక సమీపంలో ఏర్పడిన దిత్వా తుపాను కారణంగా రాష్ట్రమంతటా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. పుదుకోట్టై, రామనాథపురం, నాగపట్నం, కడలూర్, కారైక్కాల్ తదితర ప్రాంతాలలో చేపలవేట పూర్తిగా స్తంభించింది. సముద్రంలో భారీ అలల కల్లోలం కారణంగా జాలర్లు వెళ్లడానికి మత్స్యశాఖ నిషేధించింది. రెండువారాలుగా జాలర్లు ఇంటివద్దే ఉండిపోయారు. నాటుపడవలున్నవారు మాత్రమే కొద్దిదూరం వెళ్లి చేపలు పట్టి తిరిగొచ్చారు. ఈ నేపథ్యంలో తుపాను తాకిడి, ఈదురుగాలుల వేగం తగ్గడంతో నిషేధాన్ని తొలగించారు. బుధవారం నుంచి జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతి టోకన్లు ఇచ్చారు. అక్కడి కోట్టైపట్టిణం, జగదాపట్టిణం ప్రాంతాల నుంచి 500మందికిపైగా పడవల్లోనూ, కాట్టుమావడి నుంచి అరసంగరై వరకు 32 మత్స్యకారుల గ్రామాల నుంచి 2 వేలమందికిపైగా బుధవారం చేపలవేటకు వెళ్లారు. రెండువారాలుగా జాలర్లు చేపలవేటకు వెళ్లని కారణంగా పుదుకోట్టై జిల్లాలో సుమారు రూ.10కోట్ల వరకు నష్టపోయినట్లు అధికారులు తెలిపారు.

మున్సిపల్ సమావేశం నుంచి డీఎంకే కౌన్సిలర్లు వాకౌట్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా తిరునిండ్రవూరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఛైర్‌పర్సన్ ఉషారాణి అధ్యక్షత వహించారు. డీఎంకే కౌన్సిలర్ దేవి మాట్లాడుతూ తన భర్త యోగానందం 27వ వార్డులో 78 సెంట్ల ఖాళీ స్థలం కొనుగోలు చేశారని, సీఎండీఏ అప్రూవల్ కోసం ట్రెజరీలో రూ.1.68 లక్షలు చెల్లించారని, సంతకం చేసేందుకు ఛైర్‌పర్సన్ ఉషారాణి రూ.10 లక్షలు లంచం అడుగుతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు తప్పని సరిగా లంచం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొంటూ ఇతర డీఎంకే కౌన్సిలర్లు గళం విప్పి సభ నుంచి బయటకు వెళ్లి పోయారు.

8న కరూర్‌లో శిక్షణ శిబిరం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ వెన్నైమలైలో 8న ప్రధానమంత్రి వృత్తి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.తంగవేల్ ప్రకటన విడుదల చేశారు. వివిధ రకాల వృత్తుల్లో శిక్షణ అందిస్తారని, మరిన్ని వివరాలకు 04324-299422, 94430 15914 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సోలార్ బస్టాండ్ నుంచి కరూర్‌కు బస్సులు

సోలార్ బస్టాండ్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సోలార్ ప్రాంతంలో నిర్మించిన కొత్త బస్టాండ్‌ను గత నెల 26న ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఈ బస్టాండ్ నుంచి కరూర్, మదురై, వెళ్ళక్కోవిల్ వెళ్తున్న బస్సులను గురువారం ఉదయం 11 గంటల నుంచి నడపనున్నారు. మదురై, తిరుచ్చి నుంచి కరూర్, వెళ్ళక్కోవిల్ మార్గంలో వస్తున్న వాహనాలు సోలార్ బస్టాండ్‌కు వచ్చి వెళతాయి. ఇక్కడి నుంచి ఈరోడ్ నగరానికి చేరుకోవడానికి ఆటో, ట్యాక్సీ సౌకర్యం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కందసామి తెలిపారు.

టాస్మాక్ అనుబంధ బార్‌లలో తనిఖీలు చేపట్టాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: టాస్మాక్ దుకాణాలకు అనుబంధంగా ఉన్న బార్‌లలో చట్ట విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నారా అనే విషయమై తనిఖీలు జరపాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై ఒట్టేరిలోని టాస్మాక్ మద్యం దుకాణం వద్ద ఉన్న బార్‌లో చట్టవిరుద్ధంగా మద్యం విక్రయిస్తున్నట్లు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం తనిఖీలు చేపట్టాలని టాస్మాక్ యాజమాన్యానికి ఉత్తర్వులు ఇచ్చారు.

చెన్నై ఎళిగంలోని అత్యవసర నిర్వహణ కేంద్రాన్ని ఉప ముఖ్య మంత్రి ఉదయనిధి స్టాలిన్ బుధవారం సందర్శించారు. తుపాను కదలిక, వర్షాల గురించి అదనపు కార్యదర్శి ఎం.సాయికుమార్ వివరించారు -వేళచ్చేరి, న్యూస్‌టుడే

డీఎంకే ఎమ్మెల్యేపై కేసు రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఓటర్లకు నగదు పంపిణీ చేశారని డీఎంకే ఎమ్మెల్యే మురుగేశన్‌పై నమోదైన కేసును మద్రాసు హైకోర్టు రద్దు చేసింది. రామనాథపురం జిల్లా పరమకుడి నియోజకవర్గంలో 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో డీఎంకే తరపున పోటీ చేసిన మురుగేశన్ విజయం సాధించారు. ఆయన ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలిపి ప్రవీణ్‌కుమార్, కుమార్, అరసకుమార్‌లను అరెస్టు చేసి, రూ.9 వేలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మురుగేశన్ తదితర నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణ రామనాథపురం కోర్టులో ఉంది. కేసు రద్దు చేయాలని తెలిపి మద్రాసు హైకోర్టులో మురుగేశన్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు పిటిషనర్‌కు, అరెస్టైన ముగ్గురికి, వారి నుంచి స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధం ఉందని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాల్లేవని, కేసు రద్దు చేస్తున్నట్లు మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో 23 మందికి గ్రామ, కార్యాలయం సహాయకుల పోస్టుల ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం తిరువళ్లూరు కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించారు. కలెక్టర్ ప్రతాప్ అధ్యక్షత వహించగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి నాజర్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే రాజేంద్రన్, డీఆర్వో సురేష్, జిల్లా ప్రాజెక్టు అధికారి జయకుమార్ పాల్గొన్నారు.

ఆవిష్కరించిన పుస్తకాలతో వైరముత్తు, టీఆర్బీ రాజా తదితరులు

కోలాహలంగా వీరమణి పుట్టినరోజు వేడుకలు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై వేపేరిలో ద్రావిడ కళగం అధ్యక్షుడు కె.వీరమణి పుట్టినరోజు వేడుకలు మంగళవారం కోలాహలంగా జరుపుకొన్నారు. కె.వీరమణి రచించిన రెండు పుస్తకాలను సినీ గేయ రచయిత వైరముత్తు విడుదల చేయగా మొదటి ప్రతిని మంత్రి టీఆర్బీరాజా అందుకున్నారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సరిహద్దులో ఏనుగుల సంచారం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తమిళనాడు-కర్ణాటక సరిహద్దులోని జీరహళ్ళి, అరుళ్‌వాడి గ్రామాల్లో అడవి ఏనుగులు గుంపుగా సంచరిస్తూ పంటలను ధ్వంసం చేస్తున్నాయి. అటవీ శాఖవా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

EENADU eClassifieds
JOBS
ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

వర్షాలకు కూలిన ఇంటి గోడ

తప్పిన ప్రమాదం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చి జూబ్లీ కిణరు రోడ్డుకు చెందిన చిత్ర పొల్లాచ్చిలోని వస్త్ర దుకాణంలో పనిచేస్తుంది. ఈమె తన తల్లి, కుమార్తె, అల్లుడు, ఇద్దరు పిల్లలు సహా ఐదుగురితో పూర్వీకుల ఇంట్లో ఉంటోంది. పొల్లాచ్చిలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో చిత్ర ఇంటి గోడ కూలిపోయింది. అదృష్టవశాత్తు ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం మేరకు వెస్ట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని రక్షించారు

నూతన వసతిగృహం ప్రారంభం

ప్రారంభిస్తున్న మంత్రి అన్బరసన్

సైదాపేట, న్యూస్‌టుడే: రూ.2.34 కోట్లతో నిర్మించిన హాస్టల్‌ను చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి అన్బరసన్ బుధవారం ప్రారంభించారు. ఎంఎస్ఎంఈ శాఖ యొక్క ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ సంస్థలో ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ సర్టిఫికేట్ కోర్సు చదివే వారి కోసం రూ.2.34 కోట్లతో హాస్టల్‌ను నిర్మించారు. దీన్ని మంత్రి ప్రారంభించారు. ఇందులో ఎంఎస్ఎంఈ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్ ఆనంద్, సిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్, వాణిజ్య కమిషనర్ నిర్మల్‌రాజ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ సంస్థ డైరెక్టర్ అంబలైవాణన్, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైల్వే లోకో పైలట్ల దీక్ష

టీనగర్, న్యూస్‌టుడే: రైల్వే లోకో పైలట్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా 48 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం నుంచి దీక్ష మొదలుపెట్టిన విషయం తెలిసిందే. సంఘం తరపున చెన్నైలోని సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో సంఘ ప్రతినిధులు కొందరు దీక్షలో పాల్గొన్నారు. ఈ నిరసన కారణంగా రైలు సర్వీసులకు ఎలాంటి అంతరాయం కలగకుండా విధులు లేని సిబ్బంది మాత్రమే దీక్షలో పాల్గొంటున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. రైల్వే ఉద్యోగులకు తగిన విశ్రాంతి కల్పించని కారణంగా అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దీంతో విధుల సమయం తగ్గించాలన్న పలు డిమాండ్లతో దీక్షను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

క్లాప్ కొడుతున్న విజయ్ సేతుపతి

రియో రాజ్ చిత్రం.. రామ్ ఇన్ లీలా

చెన్నై, న్యూస్‌టుడే: రామచంద్రన్ కన్నన్ దర్శకత్వంలో రియో రాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రానికి 'రామ్ ఇన్ లీలా'గా టైటిల్ ఖరారు చేస్తూ ఫస్ట్‌లుక్, టైటిల్ లుక్‌ను మూడు రోజుల కిందట విడుదల చేశారు. ఈ చిత్రం ద్వారా వర్తిక నాయికగా తమిళ చిత్రపరిశ్రమకు పరిచయమవుతున్నారు. ఈ నేపథ్యంలో సినిమా చిత్రీకరణ పనులను బుధవారం ప్రారంభించారు. నటుడు విజయ్ సేతుపతి ముఖ్య అతిథిగా పాల్గొని తొలి క్లాప్ కొట్టి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రం ఫస్ట్ లుక్, టైటిల్ లుక్‌ను ఆయనే విడుదల చేయడం గమనార్హం.

వా వాత్తియార్ లిరికల్ వీడియో విడుదల

చిత్రంలోని ఓ సన్నివేశదృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: నలన్ కుమారసామి దర్శకత్వంలో కార్తి, కృతిశెట్టి జంటగా నటించిన చిత్రం 'వా వాత్తియార్'. సత్యరాజ్, రాజ్‌కిరణ్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. చిత్రాన్ని ఈనెల 5న విడుదల చేయనున్నట్లు మొదట ప్రకటించినా తుదిదశ పనులు ఇంకా పూర్తికాలేదు. విడుదల తేదీని చిత్రబృందం 12కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో మూడో సింగిల్ లిరికల్ వీడియోను విడుదల చేసింది. 'ముదలాళి' టైటిల్‌తో విడుదలైన ఈ పాట సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది.

కొంబుసీవి నుంచి రెండో సింగిల్..

పాటలోని ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: పొన్‌రామ్ దర్శకత్వంలో షణ్ముగ పాండియన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కొంబుసీవి'. శరత్‌కుమార్, కాళి వెంకట్, కల్కి రాజా తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమా క్రిస్మస్‌కు విడుదల కానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలో చిత్రం రెండో సింగిల్ 'వస్తారా..' పాటను చిత్రబృందం విడుదల చేసింది. సూపర్ కరుప్పు రాసిన ఈ పాటను విష్ణు ప్రియతో కలిసి యువన్ శంకర్‌రాజా ఆలపించారు. పాటకు సంగీతం కూడా యువన్ శంకర్ రాజా అందించారు.

డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు చేపట్టండి

విలేకరులతో మాట్లాడుతున్న తిలకభామ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆక్రమణలు తొలగింపు కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై దాడి ఘటనకు సంబంధించి దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని పీఎంకే కోశాధికారి తిలకభామ తెలిపారు. దిండుక్కల్ జిల్లా రెడ్డియార్‌సత్రం సమీపంలో హిందు దేవాదాయ శాఖకు చెందిన స్థలంలో ఆక్రమణలు తొలగిస్తున్నట్లు శాఖ డిప్యూటీ కమిషనర్ లక్ష్మి నేతృత్వంలో 50 మందికిపైగా వెళ్లారు. స్థలం ఆక్రమణపై డిప్యూటీ కమిషనర్, పిటిషనర్ మధ్య జరిగిన వాదనలో కొంతమంది జర్నలిస్టులపై దాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరు జర్నలిస్టులు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పీఎంకే కోశాధికారి తిలకభామ బుధవారం ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వార్తా సేకరణకు వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేశారన్నారు. హత్యాబెదిరింపులకు పాల్పడిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మిపై కేసు నమోదు చేసి బాధిత జర్నలిస్టులకు న్యాయం చేయాలన్నారు.

ప్రభుత్వ న్యాయవాది హత్య

లాయర్ల ధర్నా

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తెన్కాశిలో ప్రభుత్వ న్యాయవాదిని కొడవలితో నరికి చంపిన ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసుల కథనం మేరకు... తెన్కాశి జిల్లా ఊర్ మేలళగియాన్‌కు చెందిన ముత్తుకుమారసామి(42) సెంగోట్టై కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేస్తూ దక్షిణ జిల్లా డీఎంకే న్యాయవాదుల బృందానికి ఆర్గనైజర్‌గా వ్యవహరిస్తున్నారు. కూలక్కడై బజార్‌లో న్యాయవాది కార్యాలయాన్ని నడుపుతున్నాడు. బుధవారం ఆయన కార్యాలయంలో ఉండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆయనను కొడవలితో నరికి పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు తెన్కాశి పోలీసులు అక్కడికి చేరుకుని ముత్తుకుమారసామిని కాపాడి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అరవింద్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు, హంతకుడి కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాది ముత్తుకుమారసామి హత్యను ఖండిస్తూ న్యాయవాదులు తెన్కాశి బస్టాండు, బజార్ ప్రాంతాల్లో ధర్నా చేపట్టారు. దీంతో ఆ ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కామధేను వాహనంపై పరాశక్తి అమ్మవారు ✦ కైలాస వాహనంపై ఊరేగుతున్న చంద్రశేఖరస్వామి ✦ పాదయాత్రగా వెళుతున్న సాధువులు

కైలాస వాహనంపై చంద్రశేఖరస్వామి

తిరువణ్ణామలై: అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మహా దీపోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామిని కైలాస వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. పరాశక్తి అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తిరువణ్ణామలై కార్తిక దీపోత్సవం సందర్భంగా బుధవారం 108 మంది సాధువులు గిరి ప్రదక్షిణ బాటలో పాదయాత్రగా వెళ్లారు.

తిరువణ్ణామలైకు కాంచీపురం పూలదండలు

పూల దండలకు పూజలు చేస్తున్న భక్తులు

కాంచీపురం, న్యూస్‌టుడే: తిరువణ్ణామలైలో ఏటా నిర్వహించే కార్తిక దీపోత్సవానికి కాంచీపురం నుంచి అరుణాచలేశ్వరుడికి, ఉన్నామలై అమ్మవారికి, పరివార దేవతలకు కాంచీపురం నుంచి పూలమాలలను కానుకగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది 163వ వార్షికోత్సవం సందర్భంగా కాంచీపురం గాంధీరోడ్డు జౌళీ వ్యాపారుల సంఘం తరఫున అమ్మవారిని, స్వామి వారిని అలంకరించడానికి సిద్ధం చేసిన 12 అడుగుల పొడవైన పూల మాలలను తిరువణ్ణామలైకు పంపే పూజా కార్యక్రమాలు మంగళవారం సాయంత్రం జౌళీ కడైసత్రంలో నిర్వహించారు. మూల విరాట్టుకు, ఉత్సవరులకు, అర్ధనారీశ్వరుడు, వినాయకుడు, మురుగన్, చండికేశ్వరుడు తదితర దేవతలకు సమర్పించేందుకు పూల మాలలను సుమారు 50 మంది పురుషులు, 50 మంది మహిళలు దాదాపు 12 గంటల్లో సిద్ధం చేశారు. వాటిని మంగళవారం రాత్రి ప్రత్యేక వాహనంలో తిరువణ్ణామలైకు పంపారు.

చెన్నై నుంచి వల్లకోటకు వేల్ యాత్ర

వేలాయుధాన్ని ఆలయంలో అందిస్తున్న భక్తులు

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: చెన్నై అమైందకరైలో ఉన్న వల్లకోటై పాదయాత్ర సంఘం తరఫున కార్తిక దీపోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా శ్రీపెరుంబుదూర్ సమీపంలోని వల్లకోట మురుగన్ ఆలయానికి వెండి వేలాయుధంతో పాదయాత్రగా వెళ్లి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది పాదయాత్ర సోమవారం చెన్నై అమైందకరైలో ఉన్న రాజరాజేశ్వరి నవశక్తి కన్నియమ్మన్ ఆలయం నుంచి ప్రారంభమైంది. యాత్రలో సుమారు వెయ్యి మంది మురుగన్ భక్తులు పాల్గొన్నారు. ఈ యాత్ర మురుగన్ ఆలయానికి మంగళవారం సాయంత్రం చేరుకొంది. భక్తులు ఆలయంలో భరణి దీపాన్ని వెలిగించి మురుగన్‌ను దర్శించుకొని వేల్‌ను ఆలయ ఈవో, నిర్వాహకులకు అందజేశారు.

డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్‌ను బుధవారం అన్నా అరివాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు గిరీశ్ చోడంకర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు సెల్వ పెరుంతగై, సూరజ్ ఎం.ఎన్.హెగ్డే, నివేదిత్ ఆల్వా, రాజేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. వెంట డీఎంకే ముఖ్యకార్యదర్శి కేఎన్ నెహ్రూ, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి తదితరులు ఉన్నారు.

-న్యూస్‌టుడే, చెన్నై

కార్తిక మహాదీపం సందర్భంగా మైలాపూర్‌లోని కపాలీశ్వర ఆలయంలో బుధవారం భక్తులతో కలిసి స్వామి దర్శనం చేసుకుంటున్న గవర్నర్ ఆర్.ఎన్. రవి, లక్ష్మీ దంపతులు

-న్యూస్‌టుడే, చెన్నై

దివ్యాంగులకు సంక్షేమసాయం పంపిణీ

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా కాట్పాడి వద్దనున్న వీఐటీ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో బుధవారం జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మి దివ్యాంగులకు సంక్షేమ సహాయాలు అందించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో గత ఐదేళ్లలో 34,712 మంది దివ్యాంగులకు గుర్తించి జాతీయ గుర్తింపు కార్డులు అందించామన్నారు. వేలూరు ఎమ్మెల్యే కార్తికేయన్, మేయర్ అములు విజయన్, డిప్యూటీ మేయర్ సునీల్‌కుమార్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి బాబు పాల్గొన్నారు.

'కోల్డ్‌రిఫ్' యజమాని ఆస్తుల జప్తు

ప్యారిస్: మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తాగి పిల్లలు మృతిచెందిన వ్యవహారంలో పరిశ్రమ యజమాని ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసింది. కోల్డ్‌రిఫ్ తయారు చేసిన శ్రేసన్ ఫార్మా యజమాని రంగనాథన్ అరెస్టయ్యాడు. చెన్నైలోని ఆయన ఇల్లు, కార్యాలయం తదితర చోట్ల ఈడీ సోదాలు చేపట్టి పలు పత్రాలు స్వాధీనం చేసుకుంది. రూ.2.04 కోట్ల ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ బుధవారం ప్రకటించింది.

తిరుత్తణి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ ప్రాంగణంలో వెలిగించిన దీపం, తిలకిస్తున్న భక్తులు

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బుధవారం మహా దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం మూలవిరాట్టును బంగారు కవచం, వజ్ర కిరీటంతో అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తిని వెండి నెమలి వాహనంపై ఊరేగించారు. రథ వీధి ఎదురుగా ఉన్న పచ్చరిసి పర్వతంపై భారీ దీపం వెలిగించారు. భక్తులు హరోంహర నినాదాలు చేస్తూ దీపాన్ని దర్శించుకున్నారు.

ఏడాదికి ఒకసారి ఆలయ దర్శనం

తాడగై నాచ్చియమ్మన్ ఆలయానికి వెళుతున్న భక్తులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు పొల్లాచ్చిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో సముద్రమట్టానికి దాదాపు 5 వేల అడుగుల ఎత్తులో అంగల కురిచ్చి అనే కొండపై తాడగై నాచ్చియమ్మన్ ఆలయం ఉంది. ఇక్కడ ఏడాదికోసారి మాత్రమే భక్తులను కార్తిక దీపం నాడు అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం కోయంబత్తూరు, ఈరోడు, సేలం, చెన్నై సహా వివిధ ప్రాంతాల నుంచి 2 వేల మందికి పైగా భక్తులు బుధవారం ఆలయంలో మహాదీపం వెలిగించడానికి వచ్చారు. వైద్య పరీక్షలు చేయించుకుని ముందస్తు అనుమతి ఉన్నవారిని మాత్రమే అటవీశాఖ అనుమతించింది. భక్తులు సురక్షితంగా ప్రయాణించాలని, ప్లాస్టిక్, మండే వస్తువులను తీసుకెళ్లొద్దని, అడవి జంతువులను చూస్తే వాటిని వేధించొద్దని, వాటితో ఫొటోలు తీసుకోవద్దని సూచించింది. ఆలయంలో సాయంత్రం మహాదీపం వెలిగించి భక్తులు దర్శనం చేసుకున్నారు.

గొంతులో అరటిపండు అడ్డుపడి బాలుడి మృతి

సాయిచరణ్(పాతచిత్రం)

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ అన్నై సత్యానగర్ ప్రాంతానికి చెందిన మాణిక్-మహాలక్ష్మి దంపతుల కుమారుడు సాయిచరణ్(5) మంగళవారం రాత్రి అరటిపండు తింటున్నాడు. హఠాత్తుగా శ్వాస పీల్చుకోలేక పోవడంతో తల్లిదండ్రులు ఈరోడ్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సాయిచరణ్‌ను పరీక్షించిన వైద్యులు గొంతులోని శ్వాసనాళంలో అరటి పండు ఇరుక్కుందని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లమని సలహా ఇచ్చారు. తల్లిదండ్రులు అక్కడికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కరుంగల్‌పాళయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు...

రంజిత్, బాలగురు

ప్యారిస్, న్యూస్‌టుడే: టీ దుకాణంలో విద్యుదాఘాతంతో ఇద్దరు మృతిచెందిన ఘటన మదురైలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మదురై జిల్లా వాడిప్పటి వద్ద రంజిత్ అనే వ్యక్తి టీ దుకాణం నడుపుతున్నాడు. దుకాణంలో బాలగురు టీ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. దుకాణంలో వినియోగదారులను ఆకర్షించేలా సీరియల్ బల్బులను ఏర్పాటు చేశారు. బుధవారం విద్యుత్తు తీగలు దుకాణంలో ఉన్న ఇనుక కమ్మీలపై పడడంతో విద్యుత్తు సరఫరా అయింది. విషయం తెలియని బాలగురు దానిపై చేయి పెట్టడడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. కాపాడటానికి యత్నించిన రంజిత్ కూడా మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో వంట మాస్టర్..

విజయకుమార్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం ఏడూరుకు చెందిన విజయకుమార్(19) వంట మాస్టర్. స్నేహితులు ముగ్గురితో కలిసి ద్విచక్ర వాహనంపై బుధవారం సిప్కాట్ పారిశ్రామికవాడకు బయలుదేరాడు. పెద్దికుప్పంలో అదుపు తప్పిన వాహనం రోడ్డు పక్కన గోతిలో బోల్తా పడింది. తీవ్రంగా గాయపడ్డ విజయకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.

విద్యుత్తు తీగ తగిలి మహిళ...

రెడహిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీప కసువనల్లాత్తూరుకు చెందిన విజయ(55) ఒంటరిగా నివసిస్తున్నారు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రి ఇంటికి చేరుకోలేదు. బంధువులు పలు చోట్ల వెతికినా కనిపించకపోవడంతో కడంబత్తూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని రైతు జయవేలుకు చెందిన పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్తు తీగపై విజయ విగతజీవిగా పడి ఉండడాన్ని పశువుల కాపరులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడు...

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం పోందవాక్కంలో ఇటుకల బట్టీ ఉంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జగదీశ్‌పూర్‌కు చెందిన విదేశీ(49) కార్మికుడిగా పని చేస్తున్నాడు. అక్కడి గదిలో మృతదేహంగా పడి ఉండడాన్ని తోటి కార్మికులు గుర్తించి ఆరణి పోలీసులకు సమాచారం అందించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఆంధ్ర అయ్యప్ప భక్తులు..

వేణు, నరేశ్‌కుర్ల మృతదేహాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప భక్తులు ఇద్దరు శబరిమలకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు... తిరుపతి జిల్లా వరదయ్యపాళెంకుచెందిన తండ్రీకొడుకులు వేణు(55), నరేశ్‌కుర్ల(32), చాతుర్య వరదయ్యపాళెంలో ఉంటున్నారు. వారితో పాటు అదే ప్రాంతానికి చెందిన మునితేజ రెండు రోజుల క్రితం శబరిమల అయ్యప్ప ఆలయానికి కారులో బయలుదేరారు. సామి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు. కారు మునితేజ నడుపుతున్నాడు. మంగళవారం సాయంత్రం తేని జిల్లా పెరియకుళం వద్ద వడుగపట్టి బైపాస్‌లో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రిటైనింగ్ వాల్‌ను ఢీకొని గుంతలో పడిపోయింది. నరేశ్‌కుర్ల అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మిగిలిన ముగ్గురు తీవ్రగాయాలకు గురయ్యారు. స్థానికులు వారిని కాపాడి అంబులెన్స్‌లో తేని ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలిస్తుండగా వేణు మృతి చెందాడు. తీవ్రగాయాలకు గురైన చాతుర్య, మునితేజ చికిత్స పొందుతున్నారు. పెరియకుళం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో మాజీ కౌన్సిలర్ సహా ఇద్దరి లొంగుబాటు

అరెస్టయిన మణి, వైరముత్తు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లా రాశిపురం సమీపంలోని బియ్యపు వ్యాపారిని కారులో కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సహా ఇద్దరిని మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. రాశిపురం సమీపంలోని కోనేరిపట్టి మేట్టువీధికి చెందిన బియ్యం వ్యాపారి లోగనాథన్(52) గతనెల 30న బయటి వెళ్లి తిరిగి ఇల్లు చేరుకోకపోవడంతో ఆయన భార్య మణిమేగలై రాశిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నామక్కల్ సమీపం జాతీయ రహదారిలో గాయాలతో వ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని లోగనాథన్‌గా గుర్తించారు. మృతుని చరవాణికి వచ్చిన కాల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో రాశిపురం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మణి, ఎల్ఐసీ కాలనీకి చెందిన వైరముత్తు రాశిపురం వీఏవో శరవణన్ సమక్షంలో మంగళవారం లొంగిపోయారు. వారిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.

ముగ్గురి మృతి కేసులో వ్యక్తి అరెస్టు

శంకర్

వేలూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ముగ్గురి మరణానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వేలూరు జిల్లా ఒడుకత్తూరు సమీపంలోని రామనాయుని కుప్పం వద్ద వ్యవసాయ బావిచుట్టూ శంకర్ అనే వ్యక్తి అక్రమంగా విద్యుత్తు కంచె ఏర్పాటు చేశాడు. ఇతని పొలం పక్కనే నర్సరీ నడుపుతున్న జానకిరామన్ సోమవారం రాత్రి విద్యుత్తు కంచెలో చిక్కుకోగా అతనితోపాటు వచ్చిన ముగ్గురు కుమారులు కాపాడే ప్రయత్నం చేశారు. జానకిరామన్, ఇద్దరు కొడుకులు మృతి చెందగా మరో కుమారుడు గాయాలతో వేలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ముగ్గురు మరణానికి కారణమైన శంకర్ పరారీలో ఉండగా మంగళవారం రాత్రి అరిమలై వద్ద అరెస్టు చేసినట్లు వేప్పనగుప్పం పోలీసులు తెలిపారు.

ఉద్యోగం పేరిట మోసం: నకిలీ అధికారి..

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలిలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన ఓ నకిలీ అధికారిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు... నిందితుడు ప్రభుత్వ ఆస్పత్రిలో పరిపాలనాధికారినని తెలిపి బాధితుడికి ఆస్పత్రిలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. దశలవారీగా రూ.26.25 లక్షలు వసూలు చేశాడు. చాలాకాలం గడిచినా ఉద్యోగం రాకపోవడంతో మోసపోయానని తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టగా నిందితుడు నకిలీ అధికారి అని తేలింది. అతన్ని అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

హత్య, హత్యాయత్నం కేసుల్లో 14 మందికి రెండు జీవిత ఖైదులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: హత్య కేసులో 14 మందికి రెండు జీవిత ఖైదులు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. తిరునెల్వేలి జిల్లా పాప్పాకుడి పోలీసుస్టేషన్ పరిధిలోని కాశీనాథపురంలో శీవలప్పేరి సుడలై ఆలయంలో పూజలు చేయడంలో పన్ను వసూలుపై ఏర్పడిన పాతకక్షల కారణంగా మణివేల్ అనే వ్యక్తి 2015లో హత్యకు గురయ్యాడు. 17 మందిని అరెస్టు చేయగా, కేసు దర్యాప్తులో ఉండగానే ముగ్గురు మృతిచెందారు. కేసు విచారణ తెన్కాశి జిల్లా అదనపు సెషన్స్ కోర్టులో జరుగుతున్నది. న్యాయమూర్తి ఎస్.మనోజ్‌కుమార్ బుధవారం తీర్పునిచ్చారు. నిందితులైన వినాయగం, ఉలగనాథన్, శివ సుబ్రహ్మణ్యం, సంతానం, శివన్‌సెట్, మారిరాజ్, పిచ్చయ్య, వేల్‌దురై, కరుప్పయ్య, రమేశ్, బండారం, మణివేల్, కలైవాణన్, ముత్తురాజ్‌లకు హత్యకు ఒక జీవిత ఖైదు, హత్యాయత్నానికి మరో జీవిత ఖైదు విడివిడిగా ప్రకటించారు. రూ.41 వేలు చొప్పున జరిమానా విధించారు.

బాలికపై లైంగిక దాడి: 20 ఏళ్ల జైలు శిక్ష

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో ఓ వ్యక్తికి జిల్లా న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. జిల్లాలోని వల్లియూర్ ప్రాంతానికి చెందిన రామకృష్ణన్ 2022లో మూడేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు అప్పట్లో మహిళా పోలీసులు కేసు నమోదు చేసి రామకృష్ణన్‌ను అరెస్టు చేశారు. కేసు విచారణ తిరునెల్వేలి జిల్లా కోర్టులో జరిగింది. నేరం రుజువు కావడంతో మంగళవారం తీర్పు వెలువడింది. నిందితుడికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద మరో మూడేళ్ల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధించింది. ఈ శిక్షలు ఏకకాలంలో అమలులోకి వస్తాయని న్యాయస్థానం స్పష్టీకరించింది. లైంగిక దాడికి గురైన బాధిత చిన్నారికి రూ.3 లక్షల పరిహారం అందించాలని న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు.

రెండిళ్లలో చోరీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లా కుళిత్తలైలోని రెండిళ్లలో చోరీ జరిగింది. అన్నానగర్‌కు చెందిన నారాయణన్ ప్రేమేంద్రన్ సోమవారం రాత్రి ఇంటికి తాళం వేసి తిరుచ్చిలో బంధువుల వివాహానికి కుటుంబ సమేతంగా వెళ్లారు. మంగళవారం ఉదయం తిరిగి రాగా తాళం పగులగొట్టి కనిపించింది. బీరువాలోని 5 సవర్ల నగలు, రూ.12 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. అదే ప్రాంతంలో పక్కవీధికి చెందిన రంజిత్‌కుమార్ భార్య ప్రసవానికి తిరుచ్చికి వెళ్లి మంగళవారం సాయంత్రం తిరిగొచ్చారు. తలుపులు పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలోని 500 గ్రాముల వెండి, నాలుగున్నర సవర్ల ఉంగరం, ముక్కుపుడక ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

దుకాణాల్లో..

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం కవరప్పేటలో సహకార సంఘానికి చెందిన మందుల దుకాణం ఉంది. సేల్స్‌మ్యాన్ బుధవారం దుకాణానికి చేరుకోగా తాళం పగులగొట్టి ఉంది. లోపల కెళ్లి చూడగా రూ.3 వేల నగదు కనిపించలేదు. అలాగే పళని అనే వ్యక్తికి చెందిన దుకాణంలో రూ.22 వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కవరప్పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్తు నియంత్రికలో రాగి తీగలు..

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా కడంబత్తూరు సమీప వెళ్లేరితాంగల్‌లో సుమారు 200 మంది నివసిస్తున్నారు. గ్రామ పొలిమేరలోని నియంత్రిక ద్వారా విద్యుత్తు సరఫరా అవుతుంది. బుధవారం విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. దిత్వా తుపాను కారణంగా ఈదురు గాలులు వీస్తుండంతో సరఫరా నిలిపివేసినట్లు గ్రామస్థులు భావించారు. గాలులు ఆగినా చాలాసేపటి వరకు సరఫరా రాకపోవడంతో సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్తు సరఫరా ఆపేసి నియంత్రికలోని 25 కిలోల ఇత్తడి తీగలు చోరీ చేసినట్లు గుర్తించారు. దీంతో సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్తు సరఫరా చేశారు. ఈ విషయమై టీఎన్‌ఈబీ జేఈ లక్ష్మినాథన్ మనవాళనగర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బస్సులు ఢీ

11 మందికి గాయాలు

ఢీకొన్న ప్రభుత్వ బస్సులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ప్రభుత్వ బస్సులు ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. తిరువణ్ణామలై నుంచి బెంగళూరుకు, హోసూర్ నుంచి తిరువణ్ణామలై వైపు బుధవారం రెండు ప్రభుత్వ బస్సులు బయల్దేరాయి. సాయంత్రం సామల్పట్టి రైల్వే సబ్‌వే దాటుతున్న సమయంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. తిరువణ్ణామలై నుంచి వస్తున్న బస్సు డ్రైవర్ శ్రీనివాసన్ సహా రెండు బస్సుల్లోని 11 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు రక్షించి ఊత్తంగరై ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. సామల్పట్టి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మరో ఘటనలో 10 మందికి...

ఢీకొన్న ప్రభుత్వబస్సులు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొదటూరుపేట బస్టాండు నుంచి టౌన్ బస్ 45ఏ బస్సు బుధవారం ప్రయాణికులను దించి డిపోకు బయలుదేరింది. ఆ సమయంలో తిరువణ్ణామలై నుంచి ప్రభుత్వ బస్సు రూట్ నెంబరు 212ఏ పొదటూరుపేట వైపు వచ్చింది. ఈ రెండు బస్సులు డిపో ఎదురుగా ఢీకొన్నాయి. ముందు భాగాలు నుజ్జునుజ్జయ్యాయి. తిరువణ్ణామలై నుంచి వచ్చిన బస్సులో ప్రయాణించిన కోనసముద్రం గ్రామానికి చెందిన రామచంద్రన్, హేమవతి, జయరామన్, పళని, మంజుల, కుమారి, పొదటూరుపేటకు చెందిన బస్సు డ్రైవర్ సతీష్, సొరకాయపేటకు చెందిన బస్సు కండక్టరు శివ, టౌన్ బస్సు డ్రైవర్ పొదటూరుపేటకు చెందిన చంద్రశేఖర్, కండక్టరు గోవిందస్వామి తీవ్రంగా గాయపడ్డారు.

భవనం కూలి ముగ్గురికి...

కూలిపోయిన భవనం

ప్యారిస్, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు భవనం కూలి ముగ్గురు గాయపడ్డారు. చెన్నై వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో చెన్నై పురసైవాక్కంలో ఉన్న మూడు అంతస్తుల భవనంలోని ఓ భాగం అకస్మాత్తుగా మంగళవారం రాత్రి కూలిపోయింది. సమాచారం అందిన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురిని కాపాడి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

ఈనాడు
ఏలూరు
గురువారం డిసెంబరు 4, 2025

రయ్‌మన్నారో పట్టేస్తాయ్!

ఈనాడు-ఏలూరు అతివేగం.. మద్యం తాగి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడంతోనే అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు రాత్రిపూట అతి వేగంతో దూసుకెళుతున్నాయి. ఇటీవల లింగపాలెం వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి.. డ్రైవర్ మద్యం తాగి వేగంగా నడపడమే కారణమని దర్యాప్తులో తేలింది. ఇలాంటి ఉల్లంఘనలను 'డాష్ కెమెరా'లతో గుర్తించేలా ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఈ విధానం విజయవంతం కావడంతో జిల్లా నుంచి బయలుదేరి వెళ్లే 32 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో అమలు చేయాలని నిర్ణయించారు.

పనిచేస్తుందిలా..

డ్రైవర్ సీటు వద్ద అతను కనిపించేలా ఎదురుగా డాష్ కెమెరా బిగిస్తారు. వీటిని పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు. అతివేగంగా బస్సు నడుపుతున్నా, సెల్ ఫోన్ మాట్లాడినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నా వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు నోటిఫికేషన్, అలర్ట్ మెస్సేజ్‌లు వస్తాయి.

ఇక అన్ని ట్రావెల్స్ బస్సులకు

డాష్‌కెమెరాను ఇప్పటికే పోలీసు రోడ్డు సేఫ్టీ వాహనంలో అమర్చి పరిశీలించారు. 80 కి.మీ. మించకూడదని వేగ పరిమితి నిర్దేశించారు. పోలీసులు స్పీడు మీటరును అందుకు అనుగుణంగా లాక్ చేయలేదు. వాహనం ఒకరోజు అంతకు మించి వేగంతో వెళ్లినట్లు సందేశం వచ్చింది. దానికి స్పీడ్ మీటరు లాక్ చేసి పరిశీలించగా నిర్దేశిత పరిమిత వేగంతోనే ప్రయాణించినట్లు గుర్తించారు. తొలి దశలో జిల్లా నుంచి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులకు ఏర్పాటు చేసుకోవాలని డీటీ ఆర్‌బీ అధికారి మధు కోరారు.

దాటారో వేటే

80 కి.మీ మించి వేగం వెళ్లకుండా బస్సులకు పరిమితి విధిస్తారు. ఉల్లంఘిస్తే కమాండ్ కంట్రోల్ రూంకు అలర్ట్ మెస్సేజ్ వచ్చేలా ఆప్షన్ ఉందన్నారు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్. ఈ కెమెరా సౌకర్యమున్న వాహనం ప్రమాదానికి గురైతే అదెలా జరిగిందో ఫుటేజీ ద్వారా తెలుస్తాయి. జాతీయ రహదారి పక్కన ఆపితే రోడ్ సేఫ్టీ వాహనాలకు ఉండే కెమెరాల ద్వారా గుర్తించి అపరాధ రుసుము విధిస్తారు.

భావరూపమై భరత నాట్యమై

ప్రశంసాపత్రాలు చూపుతున్న బాలికలు

ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనే ముదినేపల్లి మండలం సింగరాయపాలెం-చేవూరుపాలెం కూడలిలోని వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కల్యాణోత్సవాలకు ఎనలేని ప్రాముఖ్యత ఉంది. ఉత్సవాల్లో భాగంగా బుధవారం బాలికల కూచిపూడి, భారతనాట్యం ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాళం, మేళానికి అనుగుణంగా.. చిన్నారులు పాదం కదుపుతూ.. ముఖాభినయంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. వారికి నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. – న్యూస్‌టుడే, ముదినేపల్లి

కదలాలా దస్త్రం.. అధనమే అస్త్రం

- అడిగినంత ఇస్తేనే రిజిస్ట్రేషన్లు
- పెచ్చుమీరుతోన్న మధ్యవర్తుల దందా

ఏలూరు వన్‌టౌన్, చింతలపూడి- న్యూస్‌టుడే: జిల్లాలో 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. జిల్లా కేంద్రం ఏలూరుతోపాటు పట్టణ ప్రాంతాల్లో ఒక్కో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రోజూ 350పైగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. దాదాపు అన్నిచోట్ల మధ్యవర్తుల హవా నడుస్తోంది. కార్యాలయాల చుట్టూ తిష్ట వేసి.. అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. వీరి ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు చేయించడం అసాధ్యంగా మారింది. మధ్యవర్తులను కాదని వెళితే.. అడ్డగోలు నిబంధనలతో క్రయవిక్రయదారులను తిప్పించుకుంటున్నారు. స్థలంలో భవనాలు, ఇతర నిర్మాణాలున్నా లేనట్లు చలానా తీసి కథ నడిపిస్తున్నారు.

- ఏలూరు ఒకటో పట్టణానికి చెందిన ఓ మెకానిక్ కష్టపడిన డబ్బులతో కెనాల్ రోడ్డు కమర్షియల్ ప్రాంతంలో 12 గజాల స్థలాన్ని రూ.8 లక్షలకు కొన్నారు. స్థానిక కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు మధ్యవర్తిని ఆశ్రయించారు. చలానా, స్టాంప్ డ్యూటీ రుసుం రూ.65 వేలు కాగా, అదనంగా రూ.15 వేలవుతుందని మధ్యవర్తి తేల్చారు. అదనపు సొమ్ము ఇవ్వలేనని మెకానిక్ స్పష్టం చేయగా.. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్ చేయలేదు. చివరికి మధ్యవర్తి అడిగిన డబ్బులిచ్చాక.. ప్రక్రియ పూర్తి చేయడం గమనార్హం.

- చింతలపూడి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేటు బ్యాంకులో ఇంటి రుణానికి దరఖాస్తు చేసుకున్నారు. రుణం మంజూరు కావాలంటే ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని.. రూ.20 వేలు అదనంగా చెల్లిస్తే ఆ ప్రక్రియ తామే చేయిస్తామని చెప్పారు. ఆ సొమ్ము ఇచ్చాక రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.

- కొత్తూరుకు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి నగర శివారు పోణంగి రోడ్డులో మూడు సెంట్ల స్థలాన్ని రూ.17.28 లక్షలకు కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ చలానా, స్టాంప్ డ్యూటీ రూపంలో రూ.1,27,500 చెల్లించాల్సి ఉండగా.. మధ్యవర్తి రూ.1,42,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదేమిటని అడిగితే.. దస్తావేజు తయారీ, సిబ్బంది ఖర్చులకు తప్పకుండా ఇవ్వాల్సిందేనని చెప్పడంతో.. విధిలేని పరిస్థితుల్లో అదనంగా రూ.14,500 చెల్లించాల్సి వచ్చిందని బాధితుడు తెలిపారు.

లోపాలను ఆసరాగా తీసుకొని..

వ్యవస్థలోని చిన్న లోపాలను ఆసరాగా తీసుకొని మధ్యవర్తులు దండుకుంటున్నారు. దస్త్రాలన్నీ సక్రమంగా ఉంటే రూ.10-20 వేలు, లేకపోతే రూ.20-50 వేలు చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ దందాలో అధికారులు, సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది ఎక్కడా కనిపించకుండా వీరే చక్కబెడుతుండటం గమనార్హం. 'స్టాంప్ డ్యూటీ, ఫీజులు ఎంత చెల్లించాలన్న విషయాలు ఆన్‌లైన్‌లో ఉంటాయి. క్రయవిక్రయదారులు ఆ మొత్తమే చెల్లించాలి. దస్తావేజుల్లో ఏవైనా సందేహాలుంటే హెల్ప్‌లైన్ నంబరును సంప్రదించాలి. దళారీలను నమ్మొద్దు. ఎవరికీ లంచాలు, డబ్బులు ఇవ్వనవసరం లేదు' అని జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

విహరిద్దాం.. విజ్ఞానంతో తిరిగొద్దాం!

- యాత్రలకు పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థులు
- జిల్లాలో 2,312 మందికి ఉపయుక్తం

నా పేరు దీప్తిశ్రీ. నేను బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. ఇటీవల జీలకర్రగూడెంలోని గుంటుపల్లి గుహలు, బౌద్ధారామాలు, స్తూపాలు సందర్శించాం. ప్రాచీన బౌద్ధ మత సంస్కృతి గురించి తెలుసుకున్నా. కనువిందు చేసే ప్రకృతి సోయగంలో కొండలు, గుహలు తిలకించి మధురానుభూతి పొందా.'

'ఎక్స్‌పోజర్ విజిట్‌కు ఏలూరులోని బాలయ్య సైన్సు పార్క్, ఆటపాకలోని కొల్లేరు పక్షుల కేంద్రం ఎంపిక చేశారు. ఇక్కడ ఆధునికీకరణ పనులు చేస్తుండటంతో.. రాజమహేంద్రవరం లేదా విజయవాడలోని సైన్సు పార్కు లేదా సైన్సు మ్యూజియంతోపాటు సమీప దర్శనీయ ప్రదేశాలు చూసేందుకు తీర్మానం చేసుకోవాలి.'

గుంటుపల్లిలో బౌద్ధారామాల విశిష్టతను వివరిస్తున్న ఉపాధ్యాయుడు

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: నాలుగు గోడల మధ్య పాఠాలు వింటూ.. రోజంతా గదిలో గడిపే విద్యార్థులకు సాంత్వన చేర్చేలా.. విజ్ఞానం పెంపొందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. పీఎంశ్రీ(ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా)కు ఎంపికైన సర్కారు పాఠశాలల విద్యార్థులు వివిధ ప్రాంతాలను తిలకించేందుకు వైజ్ఞానిక, వినోద యాత్ర(ఎక్స్‌పోజర్ విజిట్) పేరిట ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి.

జిల్లా సమాచారమిలా..	
పీఎంశ్రీ పాఠశాలలు:	33
ఎంపిక చేసినవి:	32
విద్యార్థులు:	2,312
నిధుల కేటాయింపు:	రూ.11.56 లక్షలు

ఒక్కొక్కరికి రూ.500 చొప్పున

జిల్లాలో సమగ్ర శిక్షా ద్వారా కార్యక్రమం అమలవుతోంది. ఒకరోజు విద్యార్థులకు నచ్చిన దర్శనీయ ప్రదేశాలు సందర్శించేందుకు వెసులుబాటు కల్పించాయి. ఒక్కో విద్యార్థికి రవాణా, భోజనం, మంచినీరు, అల్పాహారం తదితర ఖర్చులకు రూ.500 చొప్పున కేటాయించారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలు దీన్ని సద్వినియోగం చేసుకున్నాయి. మిగిలిన బడులు ఆయా పనుల్లో నిమగ్నమయ్యాయి.

సమైక్య పెంపు.. సమాఖ్య గెలుపు

చేపల సాగులో మహిళల వినూత్న ఒరవడి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆ మహిళలు ఇంటికే పరిమితం కాలేదు. తమ కాళ్లపై తాము నిలబడ్డాలనుకున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో.. సెర్ప్ సహకారంతో నూతన అధ్యాయానికి నాంది పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రశంసలందుకున్నారు.. జిల్లా సమాఖ్యకు చెందిన అయిదుగురు సభ్యురాళ్లు. స్థానిక టీటీడీసీ ఆవరణలో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం విధానంలో తొమ్మిది నెలల కిందట చేపల సాగును ప్రారంభించారు.

ట్యాంకులో కొరమీను పిల్లలను వదులుతున్న సెర్ప్ సీఈవో కరుణ

చేపలు పట్టి తీసుకొస్తున్న సిబ్బంది

అయిదు సెంట్లలో.. సమాఖ్య సభ్యురాళ్లు గంగారత్నం, కృపామణి, శాంతకుమారి, సయ్యద్ సుల్తానా, స్వర్ణకుమారి బృందం చేపల సాగు చేపట్టారు. షెడ్డు కింద 15 వేల లీటర్ల సామర్థ్యమున్న ట్యాంకు నిర్మించారు. మరో చిన్నపాటి చెరువు ఏర్పాటు చేసుకున్నారు. పది గ్రాముల పరిమాణమున్న వెయ్యి కొరమీను చేప పిల్లలు వదిలి, మేత వేశారు. నాలుగు నెలల్లో ఒక్కో చేప సుమారు 400 గ్రాముల బరువు వరకు పెరిగింది.

రూ.2 లక్షల ఆదాయం ట్యాంకులో పెంచిన చేపలను మొదట పట్టి రూ.2,49,536కు విక్రయించారు. సీడ్, మేత తదితర ఖర్చులు రూ.1,27,000 పోగా.. రూ.1,22,336 మేర ఆదాయం మిగిలిందని జిల్లా సమాఖ్య ప్రతినిధి సయ్యద్ సుల్తానా తెలిపారు. మూడ్రోజుల కిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉంగుటూరు మండలం నల్లమాడులో పర్యటించగా.. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో చేపడుతున్న చేపల సాగు స్టాల్‌ను సందర్శించారు. ఈ నూతన విధానం భేషుగ్గా ఉందని.. రాష్ట్రమంతటా అమలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించడం విశేషం.

ఇంటి నుంచే.. పాస్‌పోర్టు!

నూజివీడు, న్యూస్‌టుడే: ఉన్నత చదువులు, ఉపాధి, పర్యాటక ప్రాంతాల సందర్శన ఇలా అనేక అవసరాలకు పాస్‌పోర్ట్ అవసరమవుతుంది. అది కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాలని చాలా మంది అనుకుంటారు. అవసరం లేదండీ.. ఇంటి నుంచే సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం రండి..

ఇదీ ప్రక్రియ..

- ముందుగా https:///www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌తో రిజిస్టర్ అయ్యాక దరఖాస్తు నింపాలి.
- వ్యక్తిగత వివరాల, చిరునామా, ఇతర వివరాలు నమోదు చేయాలి.
- దరఖాస్తును సబ్‌మిట్ చేయగానే రిఫరెన్స్ నంబర్ (ఏఆర్‌ఎన్)వస్తుంది.
- పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.1,000 చొప్పున రుసుము చెల్లించాలి.
- ఆ తర్వాత ఏ రోజు, ఎన్ని గంటలకు ఎక్కడికి రావాలో సూచిస్తారు.

ఇవి మర్చిపోవద్దు..

- ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డుతో పాటు జనన ధ్రువపత్రం ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏ ఒక్కటి తీసుకెళ్లినా చిరునామా గుర్తింపుగా పరిగణిస్తారు.
- దరఖాస్తు ఫీజు చెల్లించిన రసీదుతో పాటు అన్ని ధ్రువపత్రాలు అసలు, నకళ్లతో కేటాయించిన సమయానికి అరగంట ముందే పాస్‌పోర్ట్ సేవా కేంద్రానికి చేరుకోవాలి.
- పత్రాలు పరిశీలించాక ఫొటో, వేలి ముద్రలు తీసుకుని నంబరు కేటాయిస్తారు. అనంతరం పోలీసు విచారణ పూర్తయ్యాక.. అన్నీ సక్రమంగా ఉంటే ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్ట్ ఇంటికే వస్తుంది.

వైద్యుల్లేరు.. ఉన్నా రారు!

ఉంగుటూరు, పోలవరం, భీమడోలు, ఏలూరు టూటౌన్- న్యూస్‌టుడే:

భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యానికి రోగులు వేచివున్న దృశ్యమిది. ఇక్కడికి ఉంగుటూరు, చింతలపూడి నియోజకవర్గాల నుంచి ఆరేడు మండలాల రోగులు వస్తుంటారు. రోజూ 250కు పైగా ఓపీ నమోదవుతోంది. ఆరుగురు వైద్యులున్నా.. రోగులు చికిత్స చేయించుకోవడానికి పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఇద్దరికి గాను ఒకరు మాత్రమే ఫార్మసిస్టు మాత్రమే సేవలందిస్తున్నారు.

ఓ వైపు వరుస తుపాన్లతో వర్షాలు కురుస్తున్నాయి. మరోవైపు రాత్రివేళ చలి చంపేస్తోంది. వాతావరణ మార్పులతో జ్వరాలు, జలుబు, దగ్గు తదితరాలు కుంగదీస్తున్నాయి. ఆ బాధ తాళలేక సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకెళ్లే పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. తగినంత మంది వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో.. పూర్తిస్థాయి సేవలందడం లేదు. విధిలేని పరిస్థితుల్లో రోగులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి.. ఆ ఫీజులు చెల్లించలేక అప్పుల పాలవుతున్నారు.

పరిశీలన

కాగితాలకే పరిమితం.. జిల్లాలో మొత్తం 62 పీహెచ్‌సీలుండగా.. 14 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ రోగులకు 24 గంటలపాటు వైద్యం అందించాల్సి ఉంది. ఈ విధానం ఒకట్రెండు చోట్ల మినహా.. ఎక్కడా అమలవడం లేదు. రాత్రివేళ పీహెచ్‌సీలకొచ్చే రోగులకు స్టాఫ్ నర్సులు సూది, మందులిచ్చి పంపుతున్నారు. అత్యవసరమైతే దూరం, ఆర్థిక పరిస్థితుల మేరకు ప్రాంతీయ, జిల్లా, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి. జిల్లాలోని 8 సీహెచ్‌సీల్లో అయిదు వైద్యుల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది.

- ఉంగుటూరు మండలం చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ కుర్చీ ఖాళీగా దర్శనమిస్తున్న చిత్రమిది. ఈయన బుధవారం నెలవారీ సమావేశానికి హాజరయ్యేందుకు ఏలూరు వెళ్లడంతో.. ఒక్క రోగికీ పరీక్షలు చేయలేదు. ఇక్కడ సీహెచ్‌వో, ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉండటంతో.. స్టాఫ్ నర్సు రోగులే మందులిస్తున్నారు.

60కి 14 మాత్రమే..

పీహెచ్‌సీల్లో ల్యాబ్ టెక్నీషియన్ల కొరత తీవ్రంగా వేధిస్తోంది. 62 మందికి గాను 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 60 పరీక్షలు చేయాల్సి ఉండగా.. ఎల్‌టీల్లేని చోట కేవలం 14 మాత్రమే సహాయక సిబ్బందితో చేయిస్తున్నారు. మిగతా 46 పరీక్షలు చేయించుకోవాలంటే ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించి.. చేతి చమురు వదులుకోవాల్సిందే. సీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీసీహెచ్‌ఎస్ పాల్ సతీశ్ తెలిపారు.

కలగా విరిసి.. కర్నటి మెరిసి!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కలలు కంటే సరిపోదు. ఆ కలల సాకారానికి శ్రమించాలి. నిత్య సాధన చేయాలి. అలవోకగా బరువులెత్తాలి. ప్రత్యర్థులను చిత్తు చేయాలి. అప్పుడే విజయం వరిస్తుంది. పతకాలు మణిహారాలై.. మెడలో మాణిక్యాలవుతాయి. ఇలాగే కష్టపడుతున్నారు.. ఏలూరు ఫిరంగుల దిబ్బకు చెందిన కర్నటి నాగరామలక్ష్మి. నాన్న వెంకట కృష్ణ దినసరి కూలీ, అమ్మ గృహిణి. నాగరామలక్ష్మి భీమవరం డీఎన్‌ఆర్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తూ.. తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

పతకం చూపుతున్న నాగరామలక్ష్మి

వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న యువతి / అంతర్జాతీయ పతకమే లక్ష్యంగా ముందుకు..

అలా.. మొదలై..

ఏలూరు ఇండోర్ స్టేడియంలో నాలుగేళ్ల కిందట వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతున్నాయి. వాటిని చూసేందుకు నాగరామలక్ష్మి స్నేహితులతో సరదాగా వెళ్లారు. ఆ పోటీలు చూసి.. తాను వెయిట్ లిఫ్టర్ కావాలనుకున్నారు. వెనువెంటనే సీనియర్ శిక్షకుడు ఎం.రమేశ్ బాబు వద్ద చేరిపోయారు. రోజూ ఇండోర్ స్టేడియంలో ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ పొందుతున్నారు.

రజతాలు.. కావాలి స్వర్ణాలు

ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో అనేక పథకాలు సొంతం చేసుకున్నారు. 2024-25, 2025-26లో వరుసగా రెండేళ్లపాటు హిమాచల్‌ప్రదేశ్ వేదికగా నిర్వహించిన వివిధ పోటీల్లో రజత పతకాలు సొంతం చేసుకున్నారు. ఇటీవల బిహార్‌లో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లోనూ రజతం సాధించారు. 'నాకు కరణం మల్లీశ్వరి స్ఫూర్తి. అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలన్నదే లక్ష్యం' అని నాగరామలక్ష్మి తెలిపారు.

ఆస్తులు.. అంతస్తులు.. పెంచుతున్నాయ్ అంతరాలు!

ఏలూరు నేరవార్తలు, కలిదిండి- న్యూస్‌టుడే: అనుబంధాలు.. ఆప్యాయతలు కనుమరుగవుతున్నాయి. ఆస్తులు.. అంతస్తులు.. అంతరాలు పెంచుతున్నాయి. కుటుంబాల్లోనే చిచ్చు రేపుతున్నాయి. కని పెంచిన తల్లిదండ్రులు, తోడబుట్టువులన్న తేడా లేకుండా.. విచక్షణ కోల్పోయి దాడులకు తెగబడుతున్నారు. ఈ తరహా ఘటనలు ఇటీవల ఉభయ జిల్లాల్లో అధికమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. 'తల్లిదండ్రులపై దాడులు చేసే పిల్లలపై చర్యలు తీసుకుంటాం. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే టోల్‌ఫ్రీ నంబరు 112కు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయండి' అని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ తెలిపారు.

- కలిదిండి మండలం పోతుమర్రు గొల్లగూడేనికి చెందిన సత్యనారాయణ ఓ హత్య కేసులో 16 నెలలు జైలులో ఉన్నాడు. ఇటీవల బెయిల్‌పై ఇంటికి రాగా.. ఆస్తి రాసివ్వాలని పక్షవాతంతో మంచాన పడిఉన్న తండ్రితో గొడవ పడ్డాడు. ఆయన అంగీకరించకపోవడంతో.. ఇంటికి నిప్పంటించాడు. కొడుకు వేధింపులు తాళలేక.. ఆయన ఉరేసుకున్నారు.

- దెందులూరు మండలం దోసపాడులో గత నెల 23న మద్యానికి డబ్బులివ్వలేదని తండ్రిని కడతేర్చాడో తనయుడు. వ్యసనాలకు బానిసైన అతడు.. భార్య, పిల్లలను వదిలేశాడు. తండ్రి తల, ముఖంపై విచక్షణారహితంగా కొట్టి చంపాడు.

- **చిన్నపాటి కారణాలకే..** ఇటీవల కాలంలో చిన్నపాటి కారణాలకే తల్లిదండ్రులపై దాడులకు దిగుతున్నారు. జూదం, మద్యానికి అలవాటు పడిన పిల్లలు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. రెండున్నరేళ్ల క్రితం ఏలూరు ఒకటో పట్టణానికి చెందిన ఓ యువకుడు మద్యానికి డబ్బులివ్వలేదని కన్నతల్లినే కొట్టి చంపాడు. అతడికి ఇటీవలే న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. వంగూరులో వృద్ధ దంపతులను ఓ తనయుడు కొట్టి.. భార్య తరపు బంధువులతో కలిసి వారిని ఇంటి నుంచి గెంటేశాడు.

కూర్చుంటే రాళ్లపైన.. లేకుంటే నేలపైన!

ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు అవస్థలు పడుతున్నారు. పిల్లలు హాయిగా కూర్చొని తినేందుకు పూర్వ విద్యార్థులు షెడ్డు నిర్మించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నాలుగు నెలల క్రితం షెడ్డు, ప్రహరీ కూల్చేశారు. అప్పట్నుంచి విద్యార్థులు కూల్చిన ప్రహరీ రాళ్లపైన.. లేదంటే నేలపైన కూర్చొని భోజనం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, ముదినేపల్లి

రొయ్యకు బీమా.. రైతుకు ధీమా!

అనుమతి ఉన్న చెరువులకు వర్తింపు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నప్పుడు బీమా పరిహారం ద్వారా అన్నదాతలకు కొంత మేర ఊరట లభిస్తుంది. రొయ్యల సాగుకు మాత్రం ఇలాంటి సదుపాయం లేకపోవడంతో పంట దెబ్బతిన్నప్పుడు సాగుదారులు కుదేలవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన జాతీయ బీమారంగ సంస్థ ఆక్వా సాగుకూ ఈ సదుపాయం కల్పించాలని భావించింది. అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా(ఏఐసీ) ఆధ్వర్యంలో ఆక్వా రైతుల బీమా-2025 పాలసీని తీసుకొచ్చింది.

ఎకరాకు రూ.12 వేలు

జాతీయ ఆక్వాకల్చర్ ఆథారిటీ ద్వారా అనుమతులు పొందిన చెరువుల్లో వెనామీ, టైగర్, స్కాంపీ రొయ్యల సాగుకు బీమా వర్తించనుంది. తుపానులు, వరదల సమయంలో నష్టం వాటిల్లినప్పుడు, వేసవిలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురైనప్పుడు, విష ప్రయోగం జరిగినపుడు, వ్యాధులు చుట్టిముట్టినప్పుడు బీమా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..	ఆక్వా సాగు విస్తీర్ణం	వార్షిక ఉత్పత్తి	వార్షిక టర్నోవర్
	2.90 లక్షల ఎకరాలు	4 లక్షల టన్నులు	రూ. 18వేల కోట్లు

- తగిన దస్త్రాలు, అనుమతులున్న చెరువులకు ఎకరాకు రూ. 12 వేల చొప్పున ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఏదైనా నష్టం వాటిల్లితే తీవ్రతను బట్టి రూ. 3 లక్షల వరకు పరిహారం వస్తుందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. సాగు ప్రారంభమైన 15 రోజుల నుంచి 130 రోజుల వరకు బీమా వర్తిస్తుందని యలమంచిలి మత్స్యశాఖ అధికారి ఏడుకొండలు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సమీప ఏఐసీ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శతమానం.. హేలాపురికి బహుమానం

కింది భాగంలోని సొరంగ మార్గం

చరిత్రలో కొన్ని కట్టడాలు శాశ్వతంగా నిలిచిపోతాయి. మరికొన్ని నిర్మాణాలు ప్రజల సేవల్లో నిరంతరం తరిస్తాయి. ఈ కోవకే చెందుతోంది.. 1919లో ఏలూరు కోటదిబ్బపై ఆంగ్లేయులు నిర్మించిన సర్వీసు రిజర్వాయర్. సుమారు 106 ఏళ్లుగా ఒకటో పట్టణంలో పలు ప్రాంతాలకు రెండుపూటలా నీరందిస్తోంది. వందేళ్లు దాటినా.. ఈ జలాశయం చెక్కు చెదరలేదు. పైన నీటి నిల్వ ట్యాంకు, కింద సొరంగం తరహాలు గదులుండటం విశేషం. ఇక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది ఎండ, వాన నుంచి సొరంగంలో రక్షణ పొందుతుంటారు. 6.82 లక్షల లీటర్ల సామర్థ్యమున్న జలాశయం నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తాగునీరు తీసుకెళ్తుంటారు. – న్యూస్‌టుడే, ఏలూరు నగరం

చిన్నా.. తొలి ప్రసవంలోనే వారసుడివి జన్మించావు..
అమ్మ వద్ద నడత..
నాన్నతో నడక నేర్చావు..
కన్నా.. ముద్దుముద్దు మాటలతో మురిపించావు.
.అల్లరి పనులు చేస్తూ ఆకట్టుకున్నావు..
నాన్న.. బడికెళ్తానన్నావు..
అఆలు నేర్చుకుంటానన్నావు..
ఇంటికొచ్చాక మిఠాయిలు కొనివ్వాలన్నావు..
కానీ.. విధి ఆటాడింది..
మృత్యువు కాటేసింది..
నిన్ను దూరం చేసింది..
మమ్మల్ని నరకంలోకి నెట్టింది.
- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ

మధ్యాహ్న భోజనానికి ఇంటికొచ్చి.. తిరిగి అంగన్‌వాడీ కేంద్రానికెళ్తున్న అయిదేళ్ల బాలుడిని పాము కాటేసింది. ఈ ఘటన వేలేరుపాడు మండలం రామవరంలో బుధవారం చోటుచేసుకుంది.

విధి ఆటాడింది.. మృత్యువు కాటేసింది..!



హన్సిక్

కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన దివాకర్, దీపిక దంపతులకు కుమారుడు హన్సిక్(5), కుమార్తె ఉన్నారు. భార్యాభర్తలిద్దరూ కూలి పనులు చేస్తుంటూ పిల్లలను పోషిస్తున్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇంటికొచ్చిన బాలుడు.. అమ్మ చేతి గోరుముద్దలు తిని తిరిగి కేంద్రానికి బయల్దేరారు. మార్గం మధ్యలోని పాడుపడిన ఇంటి వద్ద కాలకృత్యాలు తీర్చుకుంటుండగా.. పాము కరిచింది. విషయాన్ని బాలుడు అంగన్‌వాడీ కార్యకర్తకు చెప్పగా.. ఆమె కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. వారు జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా బాలుడు మృతి చెందాడు. ఒక్కగానొక కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలోనూ విషాదం అలుముకుంది.

(c) eenadu

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి చర్యలు

ఏలూరు విద్యా విభాగం, కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించేందుకు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఏడు ఉపాధ్యాయ స్థానాల భర్తీకి చర్యలు చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 1,146 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులు, ఎస్‌జీటీలను తీసుకోవడానికి సర్కారు అనుమతినివ్వగా అందులో మన జిల్లాకు సంబంధించిని 7 మాత్రమే ఉన్నాయి. ఎంపికయ్యే వారు ఈనెల 8 నుంచి మే 7 వరకు (ఐదు నెలలు) విధుల్లో ఉంటారు. సబ్జెక్టు ఉపాధ్యాయునికి నెలకు రూ.12,500, ఎస్జీటీకి రూ.10 వేల చొప్పున గౌరవ వేతనాన్ని చెల్లిస్తారు. ఈనెల 7లోగా నియామక ప్రక్రియను పూర్తి చేస్తారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 5లోగా సంబంధిత మండల విద్యాశాఖాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ఇందులో ఏలూరు ఏడీ డివిజన్‌లోని నగరపాలక ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో 1(ఎస్ఏ ఉర్దూ), ఎంపీపీ నగరపాలకోన్నత పాఠశాలలో 1(ఎస్ఏ గణితం, ఎస్ఏ భౌతికశాస్త్రం, ఎస్ఏ జీవశాస్త్రం)ఉన్నాయి. కైకలూరు మండలం ఆటపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1(ఎస్ఏ సంస్కృతం), కలిదిండి మండలం మట్టగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో 1(ఎస్ఏ హిందీ), నూజివీడు మండలం ముక్కొల్లుపాడు ఎంపీయూపీ పాఠశాలలో 1(ఎస్ఏ జీవశాస్త్రం) ఖాళీగా ఉన్నాయి.

ధాన్యం రవాణాలో గందరగోళం!

ముఖం చాటేసిన లారీల సంఘం

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఆ ధాన్యం మిల్లులకు రవాణా చేయడంలో గందరగోళం నెలకొంది. గత రబీ సీజన్‌లో తరలించిన రవాణా ఖర్చులకు సంబంధించిన బకాయిలు ఇప్పటి వరకు చెల్లించలేదని లారీల సంఘం చెబుతోంది. దీంతో లారీలు రాక సన్న, చిన్నకారు రైతులు సందిగ్ధంలో పడ్డారు. ఇదిలా ఉండగా లారీలను తమనే తెప్పుకోవాలని చెబుతున్నారని కొయ్యలగూడెం మండలం చొప్పరామన్నగూడెంనకు చెందిన రైతు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు.

వాతావరణ మార్పులతో ఆందోళన

దిత్వా తుపానుకు ముందు కోసి బస్తాలకెత్తిన ధాన్యం నాలుగు రోజులుగా కల్లాలపై ఉంది. రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై చినుకులు, చిరుజల్లులు పడుతుండటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పోలవరం మండలం ఐటుకకోట వద్ద డెలివరీ సిస్టమ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సుమారు 200 క్వింటాళ్ల ధాన్యం బస్తాలుపట్టి రవాణాకు సిద్ధంగా ఉంది. లారీ ఎప్పుడు వస్తుందోనన్న ఆశతో సంబంధిత రైతులు ఎదురు చూస్తున్నారు. బస్తాల కెత్తిన ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటంతో ఆవేదన చెందుతున్నారు. ఏ మాత్రం చినుకు పడినా తేమశాతం పెరుగుతుందని, తిరిగి ఆరబెట్టాల్సి వస్తోందన్న భయంతో ఉన్నారు. టార్పాలిన్‌లు అద్దెకు తెచ్చి ఆ బస్తాలపై కప్పుతున్నారు. రోజుకు టార్పాలిన్‌కు అద్దె రూ.150 చొప్పున చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇక ఆరబెట్టిన ధాన్యం రాసులు పోసి పైన బరకాలు కప్పే పనిలో మునిగిపోయారు రైతులు.

చొప్పరామన్నగూడెంలో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

★ జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెంలోని సంఘాలకు సంబంధించిన లారీలు గడిచిన రబీ సీజన్‌కు రవాణా బిల్లుల బకాయిలు రావాల్సి ఉందని లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పల్లి ప్రసాద్ చెప్పారు. కొయ్యలగూడెంలోనే సుమారు 20 లారీలకు బకాయిలు రావాల్సి ఉందని, ఒక్కో లారీకి రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పైబడి బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. తమకు రావాల్సిన బకాయిలపై అడుగుతుంటే స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వంతో సంబంధం లేకుండా రవాణా చార్జీలను రైతులనే చెల్లించమంటున్నామని చెప్పారు.

★ ఉంగుటూరు మండలం నారాయణపురం - చేబ్రోలు పూంత రహదారి పక్కన ఆరబెట్టిన ధాన్యం రాశులను పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ సమయంలో పలువురు రైతులు ధాన్యం రవాణాకు లారీలు రావడం ఆలస్యమవుతోందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి అధికారులను ప్రశ్నించగా లారీ యూనియన్లకు గతేడాది రూ.2 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఇదే విషయమై పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివరామమూర్తి మాట్లాడుతూ ధాన్యం రవాణాలో ఇబ్బంది లేదన్నారు. కర్షకులు కూడా సొంతంగా పెట్టుకుంటే రవాణా ఖర్చులను చెల్లించడం జరుగుతుందన్నారు. లారీల సంఘం ప్రతినిధులతో మాట్లాడుతున్నామని చెప్పారు.

అంధుడికి కేకు తినిపిస్తున్న అభిషేక్ గౌడ

దివ్యాంగుల అభ్యున్నతికి కృషి: జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలని జేసీ అభిషేక్ గౌడ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులకు అన్ని అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లోనూ రాణించగలరన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ రామ్‌కుమార్, డీఈవో వెంకటలక్ష్మమ్మ, సెట్‌వెల్ సీఈవో ప్రభాకర్, డీఎస్‌డీవో అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో ఇబ్బందులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆక్వా ఉత్పత్తుల అంతర్జాతీయ ఎగుమతుల్లో ఇబ్బందులు ఉన్నాయని ఎంపీ పాక వెంకట సత్యనారాయణ రాజ్యసభలో ప్రస్తావించారు. బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రొయ్యలను ఎక్కువగా వినియోగించే దేశీయంగా ప్రోత్సహించాలని, దీని వల్ల ఆక్వా రైతుల ఎగుమతుల సంక్షోభాన్ని అధిగమించవచ్చని పేర్కొన్నారు. ★ దిల్లీలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను ఆయన నివాసంలో ఎంపీ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, డబుల్ ఇంజిన్ సర్కారులో జరుగుతున్న అభివృద్ధి, పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణం తదితర విషయాలపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో ఎంపీ సత్యనారాయణ

రైల్వే లైను త్వరగా పూర్తి చేయాలని వినతి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భద్రాచలం-కొవ్వూరు మధ్య రైల్వే లైను, ఆర్వోబీలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీ మహేశ్‌కుమార్ కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను బుధవారం దిల్లీలో కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ లైను హైదరాబాద్-విశాఖ మధ్య దూరాన్ని దాదాపు 150 కిలోమీటర్లు తగ్గిస్తుందని, నాలుగు ఎస్సీ మూడు ఎస్టీ నియోజకవర్గాలను అనుసంధానిస్తుందని వెల్లడించారు. ఆయా పనులను త్వరగా చేపట్టాలని ఎంపీ కోరినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీ మహేశ్‌కుమార్

ఆర్టీవో కార్యాలయాల్లోనే వాహన పరీక్షలు చేయండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలోని మూడు ప్రాంతీయ ఆర్టీవో కార్యాలయాల పరిధిలోనే వాహనాలకు సామర్థ్య పరీక్షలు చేయాలని జిల్లా ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అమర్‌కుమార్, గోపి, చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఏలూరు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఆర్టీవో శేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీల ఆదాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో శ్రీవారి హుండీల ఆదాయం రికార్డు స్థాయిలో లభించింది. బుధవారం దేవస్థానం ప్రమోద కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు హుండీలు తెరిచి వచ్చిన సొమ్ము లెక్కించారు. గడిచిన 29 రోజులకు గాను రూ.3.12 కోట్లు నగదు, 392 గ్రాముల బంగారం, 5.659 గ్రాముల వెండి లభించినట్లు ఈవో ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశుసంవర్ధక శాఖ, ఉమ్మడి కృష్ణా జిల్లా
ల్యాబ్ అటెండెంట్ (LAB ATTENDANT) పోస్టుల నియామక ప్రకటన సవరణ:- తేది 03-12-2025
ఈనాడు పత్రికా ప్రకటన ప్రచురించిన మొత్తము ఖాళీలు: 6 (పొరుగు సేవల క్రింద మెరిట్ ప్రాతిపదికన)

OC		BC-B		BC-E		SC		ST	
G	W	G	W	G	W	G	W	G	W
0	1	1	0	0	1	1	1	1	0

సంయుక్త సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, ఉమ్మడి కృష్ణా
సం/- శ్రీ D.K.బాలాజీ I.A.S. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేటు, ఉమ్మడి కృష్ణా జిల్లా

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'రైతన్నా.. మీ కోసం' కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో బుధవారం మంత్రి పర్యటించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని విధాల సీఎం అభివృద్ధి చేస్తున్నారని, ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని, సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయిందని తెలిపారు. రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలనేదే 'పంచ సూత్రాల' లక్ష్యమని తెలిపారు. నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని పలువురు మంత్రి వద్ద ప్రస్తావించారు..దానిపై తుది నిర్ణయం సీఎం చంద్రబాబు తీసుకుంటారని స్పష్టం చేశారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన పంటలను పరిశీలిస్తున్న పార్థసారథి

40 ఎకరాల్లో కూరగాయలు సాగు చేస్తా.. నూజివీడు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో 40 ఎకరాల సొంత భూమిలో ప్రకృతి వ్యవసాయం చేసి రైతులకు ఉదాహరణగా పంట పండిస్తానని, లాభదాయకంగా ఉండే పంటలు వేయాలని, యాంత్రీకరణ వ్యవసాయంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయశాఖ జేడీ హబీబ్ బాషా, తహసీల్దారు పీఎస్‌వీ ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రహిత జిల్లాగా చేయాలి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏలూరును నాటుసారా రహిత జిల్లాగా చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. నాటుసారా తయారీని విడిచిపెట్టిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమాలపై బుధవారం అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాటు సారా తయారీని విడిచిన కుటుంబాలను ఆదుకునేందుకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా సర్వే నిర్వహించి పింఛన్లు, గృహాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ ఉప కమిషనరు బి.శ్రీలత, సహాయ కమిషనరు ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించండి: డీఎంహెచ్‌వో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలందించాలని డీఎంహెచ్‌వో పీజే అమృతం అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో బుధవారం ల్యాబ్ టెక్నీషియన్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్లు రోగులతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా దురద, దద్దుర్లు, జ్వరం తదితర సమస్యలతో బాధపడుతుంటే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. డీఎంవో ప్రసాద్ మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్లు కచ్చితమైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో కార్యాలయ ఏవో గంగాభవాని, సహాయ మలేరియా నివారణ అధికారి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

చందన బ్రదర్స్ రజతోత్సవం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు వన్ టౌన్‌లోని చందన బ్రదర్స్ 25వ వార్షిక వేడుకలను బుధవారం నిర్వహించారు. ఏలూరు, పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన కొనుగోలు దారులతో షోరూం కళకళలాడింది. షోరూం మేనేజర్లు ఎ.జగదీశ్, ఎం.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రజతోత్సవం సందర్భంగా రూ.2,500 విలువైన వస్త్రాల కొనుగోలుపై ఒక వెండి నాణెం ఇస్తున్నామన్నారు. లేడీస్, జంట్స్, పిల్లల వస్త్రాలపై కూడా అనేక ఆఫర్లు అందిస్తున్నామన్నారు.

వైద్య విద్యార్థుల వాలీబాల్ రాష్ట్ర జట్టు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విద్యా శాఖల పురుషుల వైద్య విద్యార్థుల వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలు స్థానిక ఆశ్రం వైద్య కళాశాలలో నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టులో సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ జట్టు ఈ నెల 10 నుంచి 14 వరకు కాకినాడలో నిర్వహించే అంతర్ రాష్ట్రాల వాలీబాల్ పోటీల్లో తలపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ఈ.తిరుమూర్తి, డాక్టర్ కె.వెంకటరావు, పీవీ ఎస్‌ఎం శ్రీనివాసరావు ఎంపిక కమిటీగా వ్యవహరించారు.

జాతీయ స్థాయి రగ్బీ, క్రికెట్ పోటీలకు..

టి.నరసాపురం, న్యూస్‌టుడే: గత నెల 29, 30, ఈ నెల 1వ తేదీల్లో నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 క్రికెట్, రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీల్లో టి.నరసాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దీంతో త్వరలో జమ్మూకశ్మీర్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.లింగస్వామి తెలిపారు. క్రికెట్ అండర్14లో కాగాని సాయిదుర్గ, రగ్బీ అండర్ 17లో బి.దయాకర్, అండర్14లో బి.పవన్‌కుమార్ జిల్లా నుంచి రాష్ట్ర తరఫున విజయం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయుడు అడపా రామకృష్ణను తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సై జయబాబు, ప్రధానోపాధ్యాయుడు లింగస్వామి ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ జట్టుకు శ్రీసూర్య తేజ్..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్-14 బాలుర క్రికెట్ జట్టు రాష్ట్ర స్థాయిలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. విజేత జట్టులో ఏలూరు అశోక్ నగర్‌కు చెందిన సుంకర శ్రీసూర్యతేజ్ అద్భుత ప్రదర్శన కనబరిచి.. జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వెస్ట్ జడ్ఈవో శ్రీమన్నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాజశేఖర్, ప్రిన్సిపల్ జె.దీపిక పలువురు ఉపాధ్యాయులు శ్రీసూర్య తేజ్‌ను అభినందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ విష్ణు ప్రియ ఫిష్ ఫీడ్స్, డి.నెం.5-121/3, 4వ అంతస్తు, ఎం.పి. వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534204. 2. శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు, ఫ్లాట్ నెం.జి-1, బి-బ్లాక్, జిఎస్‌ఆర్ రాయల్, ఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534204. 3. శ్రీమతి నడింపల్లి జగన్నాత, ఫ్లాట్ నెం.జి-1, బి-బ్లాక్, జిఎస్‌ఆర్ రాయల్, ఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534204. డిమాండ్ నోటీసు తేదీ: 30-09-2024
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30-09-2024 నాటికి రూ.1,48,85,543/- + తేది.01.10.2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
ప్రస్తుత బకాయి మొత్తం: తేది.28-11-2025 నాటికి రూ.1,91,41,992/- + తేది.29.11.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు:
ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా, భీమవరం, శివరావుపేట వద్ద వార్డు నెం.36, ఆర్.ఎస్.నెం.121/1, 122/3 లోని 500 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.2-12-4 మరియు 2-12-8 లతో ఎసిసి షీట్ షెడ్స్‌తో గల భూమి యావత్తు అస్తి భీమవరం జాయింట్ రిజిస్ట్రార్ వద్ద తేది.23.04.2012న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2556/2012 ప్రకారం శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు, తండ్రి : శ్రీ నడింపల్లి సూరపరాజు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు** : పెనుమత్స సూర్యనారాయణ రాజు గారి స్థలం - 99".5' అ॥లు, **పడమర** : వేమానంద మరియు సీతా రత్నం మరియు కూనపరాజు ఝాన్సీ లక్ష్మి గార్ల స్థలం - 99".4' అ॥లు, **ఉత్తరం:** దరఖాస్తుదారుని వేరొక స్థలం - 45".1' అ॥లు, **దక్షిణం** : రోడ్డు - 45".6' అ॥లు.,

రిజర్వు ధర : రూ.2,93,00,000/- ధరావత్తు : రూ.29,30,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 05-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:04-12-2025 నుండి 04-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎం.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎం.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎం.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:29-11-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ వేలం
తేది: 05-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39V9852	AL DOST	2019
AP05CD4099	ERTIGA VDI BSIV	2012
AP39TM8747	TATA YODHA PICK UP BS6	2020
AP31TP4199	TATA LPT 3118 CUMMINS FBT	2018
AP39C4104	JOHN DEERE 5310 BUILT HARVESTER	2018
AP16TC9117	AL 3116 IL FBT (VJY YARD)	2012
AP16TC9519	TATA LPT 3118 CUMMINS FBT	2012
AP16TK0657	MAHINDRA IMPERIO SC 2WD	2017
AP39TJ-2751	BAJAJ RE MAX DSL-P (VJY YARD)	2020
AP05ED3326	VITARA BREZZA 1.2L ZDI+MT DSL 5 STR	2017
AP16TG1123	TATA LPK 2518 FBT	2014
AP39TM6953	AL DOST PLUS	2020
AP16CV0023	ALTO 800 LXI BS IV	2014
AP31CS9123	MARUTI ERTIGA ZDI BSIV	2014
AP39V6333	SWARAJ MAZDA SAMRAT FBT	2018
AP05TN1455	TATA LPK 2518 FBT	2018
AP39UB1492	AL BADA DOST i4 BS6	2022
AP39UC7099	XYLO D4 MDI CRDE 2WD BS3	2017
AP37TK5227	AL U TRUCK 2518 FBT-T	2018
AP05TG4865	AL 2518 FBT	2018
AP37TK2959	TATA SE 1613 CUMMINS FBT-T	2018
AP37BP2233	SWIFT VDI DIESEL 5 SEATER	2012
AP07TH5369	AL E COMET 1212 FBT	2017
AP05TE2227	MAHINDRA BOLERO MAXITRUCK +	2017
AP39CA0456	SWIFT DZIRE VDI DIESEL 5 STR	2014
AP03BE4329	BOLERO ZLX BS4 DIESEL 7 STR	2013
AP39TF5601	EICHER PRO 1114 XP FBT	2019
AP39Y0298	TATA SFC 407-6 WHEEL FBT	2019
AP37DQ0174	MAHINDRA 475 DI	2015
AP39UC7677	TATA INTRA V30 BS6	2022
AP39TH6489	TATA LPK 2518 FBT	2019
AP39TR7542	TATA ACE GOLD BS6 DIESEL	2020
AP37TJ1088	BHARAT BENZ 1617R FBT	2018
AP05TC6987	AL DOST	2014
AP07TD1899	TATA SE 1613 TURBO FBT-T	2012
AP39TA1052	MAHINDRA ALFA PLUS	2019
AP37TD7119	TATA ACE MEGA	2016
AP37TJ1016	MAHINDRA TUV300	2018
AP37TJ0427	APE PASSENGER-P	2018
AP37TD7178	TATA SK 1613 TURBO FBT	2016
AP16TS0901	TATA ACE MEGA XL	2017
AP37X9988	AL TUSKER SUPER 2214 FBT	2009
AP39TN5639	TATA LPT 3518 FBT	2020

వేలం జరుగు ప్రదేశం
శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, E.G.Dt.
శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., D.No. 22C-7-2, పాతబస్టాండ్ దగ్గర, బడేటివారి వీధి, పవర్‌పేట, ఏలూరు - 534002
08812-223388, 98499 81384

ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఐక్యంగా పోరాడితేనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకోగలుగుతామని ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. భీమవరం త్యాగరాజు భవనంలో ఏపీ ఎన్జీవోల సమావేశాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. జిల్లాల విభజన తర్వాత 26 జిల్లాల్లో సంఘాల పునఃనిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పింఛన్‌దారులకు సంబంధించి రూ.14,200 కోట్ల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేసేలా కృషి చేశామన్నారు. 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ కమిటీ నియమిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు.

కారు ఢీకొని ఒకరి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉదయం నడకకు వెళ్లిన వారిపై కారు దూసుకెళ్లడంతో.. ఒకరు మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. ఏలూరు గ్రామీణ మండలం శ్రీపర్రుకు చెందిన ఘంటసాల రంగరాజు (55), ఇందుకూరి సుబ్బరాజు ప్రతిరోజు ఉదయం నడకకు వెళ్తారు. ఎప్పటిలానే బుధవారం వారు ఇంటి నుంచి బయలుదేరి గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి వెళ్తుండగా.. కైకలూరు నుంచి ఏలూరు వస్తున్న ఓ కారు వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో రంగరాజు మృతి చెందగా.. సుబ్బరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఏలూరు గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థులపై దాడి ఘటనపై కేసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులపై చేసిన దాడి ఘటనపై టూటౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న గాది రాకేశ్‌రెడ్డి, మూడో సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ రాయుడు, మనీష్ జోషి మరికొందరు కలిసి ఈ నెల ఒకటో తేదీన రాత్రి వైద్య కళాశాల వసతిగృహంలో జూనియర్ విద్యార్థులపై దాడి చేశారని బాధితులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెనకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 144, 153, 164 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మహిళను భవనంపై నుంచి తోసి హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. యలమంచిలి మండలానికి చెందిన తాడి రాధ (29), సుధాకర్ ఆరేళ్లుగా సహ జీవనం చేస్తున్నారు. వీరు ఏడాది నుంచి పాలకొల్లు టిడ్కో సముదాయంలో ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న సుధాకర్ మంగళవారం తెల్లవారుజామున ఆమెతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో ఆమెను భవనం నాలుగో అంతస్తుపైకి లాక్కెళ్లి కిందికి తోశాడు. ఈ ఘటనలో రాధ అక్కడికక్కడే మృతి చెందగా సుధాకర్ పరారయ్యాడు. అతడు బుధవారం ఆ ప్రాంతంలో ఉన్న మద్యం దుకాణం వద్ద సంచరిస్తుండగా గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్, పట్టణ ఎస్సై జి.పృథ్వీ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. నిందితుడిని పాలకొల్లు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

నకిలీ నోట్ల జమకు యత్నించిన వారికి రిమాండ్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నకిలీ కరెన్సీ నోట్లను ఏటీఎంలో డిపాజిట్ చేసేందుకు యత్నించిన ఐదుగురికి కోర్టు రిమాండ్ విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. గుడివాకలంకకు చెందిన సైదు సతీశ్ (ప్రస్తుతం తూర్పు వీధిలో ఉంటున్నాడు), చాటపర్రుకు చెందిన కొలుసు జయంత్, ఏలూరు తూర్పు వీధికి చెందిన వేమాల శివ, వైఎస్సార్ కాలనీకి చెందిన గోరిపర్తి నాగబాబు, పాలకోడేరు మండలం గరగపర్రుకు చెందిన చెన్నా వెంకట సూర్యనారాయణ ఈ ఏడాది మే నెలలో చాటపర్రు కెనరా బ్యాంకు ఏటీఎంలో నకిలీ నోట్లను డిపాజిట్ చేసేందుకు యత్నించారు. బ్యాంకు అధికారులు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. దీనిపై ఏలూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదు అవ్వగా.. పోలీసులు వారిని పట్టుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారికి న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
ఏలూరు బ్రాంచ్, డి.నెం.25-5-116, ఫైర్ స్టేషన్ దగ్గర, ఎన్.ఆర్.పేట, ఏలూరు - 534002. పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. Email: eluru@bankofbaroda.com, Ph : 08812-253970
స్కాన్ చేయగలరు — నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6)])
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయనది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (శ్రీమతి వేమూరి లక్ష్మి గారిచే తనఖా పెట్టిన ఆస్తి)	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత: శ్రీ వేమూరి రవీంద్ర (అప్లికెంట్) మరియు తండ్రి: శ్రీ వేమూరి కోటేశ్వరరావు, నివాసం: డోర్ నెం.27-20-50, 17వ లైన్, శాంతినగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002. శ్రీమతి వేమూరి లక్ష్మి (కో-అప్లికెంట్), నివాసం: డోర్ నెం.27-20-50, 17వ లైన్, శాంతినగర్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002.	ఆంధ్రప్రదేశ్, ఏలూరు శాంతినగర్, 13వ రోడ్డు, అసెస్‌మెంట్ నెం.1075027064, డోర్ నెం.28-1-38, ఆర్.ఎస్.నెం.98/10, 98/11లోని 130 చ॥గ॥లు అందు క్రింద మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి వేమూరి లక్ష్మి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: డోర్ నెం.28-4-36తో గల నిమ్మన సరోజిని గారి గోడ-23.6 అ॥లు, పడమర: 40 అ॥ల వెడల్పు రోడ్డు-22.0 అ॥లు, ఉత్తరం: పి.వి.ఆర్.వి. ప్రసాద్ గారి స్థలం-51.3 అ॥లు, దక్షిణం: ఉప్పు ఉళ్ళక్కి గారి స్థలం-51.9 అ॥లు.	తేది.01.12.2025 నాటికి 09700600005806: రూ.60,42,380.57 పై + తేది.01-12-2025 నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా.,	08-01-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం: లాంఛనాత్మక. ఆస్తులను తేది.03-01-2026 న ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.66,69,000/- ధరావతు : రూ.6,66,940/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ : https://www.bankofbaroda.in/e-auction.htm సందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం. 9066374907ను సంప్రదించగలరు.
తేది : 01-12-2025, ప్రదేశం : ఏలూరు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

92.7FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
కొవ్వూరు మరియు జంగారెడ్డిగూడెం బ్రాంచిలలో పనిచేయుటకు బిజినెస్ మరియు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont Cell: 85006 44978, 88863 33600.
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

TO LET
COMMERCIAL
భీమవరం బ్యాంక్ కాలని రోడ్డు చినపేట ఆంజనేయస్వామి వారి గుడి దగ్గర 2 షాపులు (పొడవు 14X8 వెడల్పు) అద్దెకు కలవు. సంప్ర: 63015 79709.

JOBS
ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663
అక్షర ఓవర్సెస్ ఎడ్యుకేషన్ నందు లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ. జీతం: 12 to 15 వేలు. భీమవరం. 86887 42447, 77026 90999.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పైసలు తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

భూసేకరణ ప్రక్రియ వేగవంతం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు ఆర్‌అండ్‌ఆర్ కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణం, సెల్ టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ.. ఆయా ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ఇతర గ్రామాల్లో ప్రీసెస్ కమిటీ సమావేశాలు నిర్వహించి ఆమోదం తీసుకోవాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి ఎన్‌హెచ్ 165, గ్రీన్ ఫీల్డ్ హైవే, జీలుగుమిల్లి-పట్టిసీమ, పెదన-లక్ష్మీపురం తదితర రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణను త్వరగా పూర్తిచేయాలన్నారు.

అధిక దిగుబడి సాధనే లక్ష్యం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది రైతుల ఇళ్లకెళ్లి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధనపై అవగాహన కల్పించడమే రైతన్నా మీకోసం కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. అప్పనవీడులో బుధవారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని, సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తోందన్నారు. ఎరువులు, విత్తనాలు రాయితీపై అందిస్తోందన్నారు. వ్యవసాయంలో పంచ సూత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు.

గణనాథుడికి అర్చనలు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు సత్రంపాడులోని లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం స్వామిని వివిధ పుష్పాలు, ఫలాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం అర్చకులు స్వామికి అర్చనలు, పూజలు నిర్వహించారు.

శోభాయమానంగా తెప్పోత్సవం

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి(నాగమ్మ తల్లి) షష్ఠి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కనున్న చెరువులో బుధవారం రాత్రి శోభాయమానంగా తెప్పోత్సవం నిర్వహించారు. విద్యుద్దీపాలతో అలంకరించిన హంస వాహనంపై నాగమ్మ ఆసీనులై జలవిహారం చేశారు. ఉదయం ఉత్సవ రథంపై అమ్మవారిని ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నాగమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

నేత్రపర్వంగా హనుమద్ వ్రతం

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: గుండుగొలనులోని సీతారామస్వామి ఆలయంలో బుధవారం హనుమద్ వ్రతాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం ఉపాలయంలోని కార్యసిద్ధి ఆంజనేయస్వామి పంచామృతాభిషేకం, సిందూరం, తమలపాకుల పూజలు చేశారు. భక్తులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన నిర్వహించారు.

నీటి సరఫరా పునరుద్ధరణ

నిడమర్రు, న్యూస్‌టుడే: కొల్లేరు తాగునీటి ప్రాజెక్టు ద్వారా మండలంలో ఆరు గ్రామాలకు నీటి సరఫరాను బుధవారం పునరుద్ధరించారు. మోటారు, పైపులైను, సంపుల మరమ్మతులతో రెండ్రోజులు సరఫరా నిలిచిపోయింది. దాంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు పునరుద్ధరించడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు.

ఉద్యానం.. పరిసరాలు అధ్వానం

పర్యవేక్షణ లేక.. తుప్పు పడుతున్న పరికరాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రూ.లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన ఉద్యాన వనాలపై పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా నగరవాసులకు ఆహ్లాదం దూరమవుతోంది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యంగా జీవించేందుకు నగర ప్రజలు రోజూ కొంత సమయాన్ని కేటాయిస్తున్నారు. ఉదయం వేళల్లో నడకతో పాటు జాగింగ్, ఇతరత్రా వ్యాయామాలు చేస్తున్నారు. దానికి అనుగుణంగా నగరంలో పార్కులు లేక వారు ఇబ్బంది పడుతున్నారు.

నిర్వహణ గాలికి.. ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధానంగా ఆర్‌ఆర్‌పేట, పోస్టల్ కాలనీ, రాజీవ్ గాంధీ పార్కు, అశోక్‌నగర్‌లోని పార్కు, గులాబీ తోట తదితర ప్రాంతాల్లో ఉద్యాన వనాలు ఉన్నాయి. వీటిలో ఆహ్లాదం కోసం పచ్చదనంతో పాటు పిల్లలు ఆడుకునేందుకు ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు చేశారు. వాటిలో కొన్ని పార్కుల నిర్వహణ అంతంతమాత్రంగానే ఉన్నా.. మరికొన్నిటిని పూర్తిగా గాలికి వదిలేశారు. దీంతో ఆ పార్కులకు వెళ్లే సందర్శకులు పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. రాజీవ్‌గాంధీ పార్కులో అయితే పశువులు సంచరిస్తున్నాయి. రాత్రుళ్లు మందుబాబులకు అడ్డాగా మారుతోంది.

పోస్టల్ కాలనీలో తుప్పు పట్టిన ఆట వస్తువు

రాజీవ్‌గాంధీ పార్కులో పశువుల సంచారంతో అపరిశుభ్రం

మూలకు చేరి.. నిరుపయోగంగా.. పలు పార్కుల్లోని వ్యాయామ పరికరాలు తుప్పు పడుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఉద్యోగులు, యువత, వృద్ధులు, చిన్నారులు పోస్టల్ కాలనీలోని పార్కుకు వచ్చి వ్యాయామం చేస్తుంటారు. అక్కడ కొన్ని పరికరాలకు తుప్పు పట్టడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. రాజీవ్ గాంధీ పార్కులోనూ ఇదే పరిస్థితి. పార్కుల్లోని సమస్యలను పరిష్కరించి, ఆహ్లాదం పంచాలని నగర వాసులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

యాప్‌ల పని తీరుపై ఆరా తీస్తున్న బృంద సభ్యులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని లంకపేట-2 అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ బృంద సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో అమలు చేస్తున్న పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్, మిషన్ వాత్సల్య పథకం గురించి ఆరా తీశారు. వీటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శాఖ డైరెక్టరేట్ నుంచి పూర్ణ, సభ్యులు యామిని, నాగరాజు, సెక్టార్ సూపర్‌వైజర్ బి.మంగ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

భీమడోలు, న్యూస్‌టుడే: ? పూళ్లలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రహదారి అంచుల ఆక్రమించేయడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. రెడ్డీనాయుడుపేటలోనూ కాలువల్లో మురుగు నిలిచిపోతోంది. **- గిరి, స్థానికుడు**

✔ పూళ్లలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తాం. రెడ్డీనాయుడుపేటలోని డ్రెయినేజీలో పూడిక తీయిస్తాం. **- సుబ్బారావు, ఉప ఎంపీడీవో**

ఎట్టకేలకు గుంతలు పూడ్చారు..

ఈనాడు కథనానికి స్పందన

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నారాయణపురం- గణపవరం ప్రధాన రహదారిలోని గుంతలను ఎట్టకేలకు పూడ్చారు. 'గుంతల దారి... ప్రమాదకరంగా మారి' శీర్షికన గత నెల 30న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ర.భ.శా. అధికారులు స్పందించారు. నారాయణపురం నుంచి మందలపర్రు వరకున్న గుంతలు పూడ్చి, రోలరుతో చదును చేయించారు.

ఉత్సాహంగా వచ్చి.. ఉపన్యాసం ఇచ్చి..

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో చైతన్య టెక్నో పాఠశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక చైతన్య టెక్నో పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వి.త్రివ్యశ్రీ, ఎస్.డి.సమీర, ఎం.సాహిత్ ఆజిలకు ప్రధానోపాధ్యాయిని బి.శివ కుమారి చేతులమీదుగా బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు ఎస్.హరిత, ఎం.పార్వతి, ఏ.కల్యాణి పోటీని పర్యవేక్షించారు.

✦ స్థానిక ఎల్‌బీపీ పాఠశాలలో నిర్వహించిన పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఈ.వరలక్ష్మి, పి.నీరజ్, టి.నాగధైర్యకు డైరెక్టర్లు ఎం.కుమార్, జి.సత్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు, వై.ఆర్.కిశోర్ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీదేవి, జి.లక్ష్మి పోటీని పర్యవేక్షించారు.

మాదిరి ప్రశ్నపత్రాల అందజేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ముద్రించిన పదో తరగతి మాదిరి ప్రశ్నపత్రాలను గుడివాకలంక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నంబూరి రాంబాబు మాట్లాడుతూ.. ఈ ప్రశ్నపత్రాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయన్నారు.

రూ.3 కోట్లతో రహదారి నిర్మాణం

పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వంగాయగూడెం-పెదపాడు రహదారి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంగాయగూడెం కూడలి నుంచి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ సరిహద్దు వరకు దాదాపు 2.3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించాల్సి ఉందన్నారు. అందులో 1.6 కిలోమీటర్లు బీటీ రోడ్డు, మిగిలిన 700 మీటర్లు సీసీ రోడ్డు నిర్మించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రూ.3 కోట్లతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. నాయకులు పార్థసారథి, ఉమామహేశ్వరరావు, పెదబాబు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత.. ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఆరో డివిజన్ బగ్గయ్యపేటకు చెందిన సీహెచ్ నూకరాజు గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. నాయకులు ఆ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించి.. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.4.50 లక్షలను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌వోసీని బుధవారం అందజేశారు. తెదేపా ఆరో డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తలసీమియా బాధితులకు రక్తమార్పిడి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఉన్న రెడ్‌క్రాస్ భవనంలో 9 మంది తలసీమియా బాధితులకు బుధవారం రక్త మార్పిడి చికిత్స చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా ఛైర్మన్ డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ.. తలసీమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి బారిన పడిన చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు భావి తరాలకు ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త వహించేలా హెచ్‌పీఎల్‌సీ పరీక్షలు చేస్తున్నామన్నారు. సంస్థ వైస్ ఛైర్మన్ జె.సత్యనారాయణరాజు, వైద్యులు శ్రీనివాస్, యూవీఎన్ శాస్త్రి, ఎం.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కూటమి ప్రభుత్వ అండ: చింతమనేని

కరపత్రాలు చూపుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: ఆయిల్‌పాం విస్తీర్ణం మరింత పెంచేందుకు.. రైతులకు అవగాహన కల్పిస్తూ.. ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం విజయరాయి ఆర్‌ఎస్‌కేలో ఆయన రైతులతో కలిసి రైతన్నా.. మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం

డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గుండుగొలను ఆర్‌ఎస్‌కే ఆవరణలో బుధవారం 'రైతన్నా.. మీ కోసం' నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

విద్యార్థికి అభినందన.. నిడమర్రు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా.. అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో క్రీడా శాఖ మంత్రిగా వ్యవహరించిన పెదనిండ్రకొలను విద్యార్థి గంధం గురుప్రసాద్‌ను ఎమ్మెల్యే ధర్మరాజు అభినందించారు. ఉంగుటూరు ఎమ్మెల్యేగా, క్రీడా శాఖ మంత్రిగా బాగా ప్రసంగించావని కితాబిచ్చారు.

వ్యాయామ కళాశాలకు వితరణ

సామగ్రి అందజేస్తున్న నారాయణస్వామి తదితరులు

దెందులూరు, న్యూస్‌టుడే: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల పూర్వ విద్యార్థి, ప్రొఫెసర్ ఆర్.పి.నారాయణస్వామి వ్యాయామ కళాశాలకు రూ.లక్ష వితరణగా ఇచ్చారు. మరో ఇద్దరు పూర్వ విద్యార్థులు జి.కుసుమ కుమారి (విశ్రాంత పీడీ), రూ.25 వేలు, మరికొంత మంది పూర్వ విద్యార్థులు రూ.20 వేలు అందించారు. సదరు సొమ్ముతో కళాశాలకు కావాల్సిన సామగ్రి కొనుగోలు చేసి బుధవారం కళాశాల ప్రిన్సిపల్ నతానియేలుకు అందించినట్లు నారాయణస్వామి తెలిపారు. దాతలను ప్రిన్సిపల్ అభినందించారు.

ఆగాలి.. ఆపైనే కదలాలి

★ భీమడోలులో ట్రాఫిక్ ఇబ్బందులు
★ రహదారి ఆక్రమణలతో సమస్య తీవ్రం

భీమడోలు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన భీమడోలులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. పరిష్కరించేందుకు అధికారులు నామమాత్రపు చర్యలకే పరిమితమవుతున్నారు. 16, 216ఏ జాతీయ రహదారులను అనుసంధానిస్తూ గ్రామం మధ్య నుంచి ద్వారకాతిరుమల వైపు వెళ్తున్న ప్రధాన రహదారి వెంబడి ఆక్రమణలు పెరగడంతో కుచించుకుపోతోంది.

తాత్కాలిక దుకాణాలతో.. మలుపులతో కూడిన ఇరుకైన రోడ్లు, ఈ మార్గంలోనే సంత మార్కెట్ ఉండటం, వారపు సంత జరిగే బుధవారం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఉన్న కాస్త దారి వెంబడి తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు తాత్కాలిక దుకాణాలతో ఆక్రమిస్తున్నారు.

సంత మార్కెట్ ప్రాంతంలో వాహన రద్దీ

సంత మార్కెట్‌లోకి వందల సంఖ్యలో వాహనాలు, ప్రజలు వస్తుంటారు. వ్యాపారులు రహదారులకు ఇరుపక్కల ఇష్టారీతిన దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. కూరగాయల టోకు వ్యాపారం సైతం ద్వారకాతిరుమల వైపు వెళ్లే రహదారి మీదే జరుగుతోంది. వ్యాపారులకు చెందిన వాహనాలు గంటల కొద్దీ రహదారిపైనే నిలిపి ఎగుమతి, దిగుమతులు చేస్తున్నారు. వారపు సంత నిర్వహించేందుకు ఖాళీ ప్రదేశం ఉన్నా.. వ్యాపారులు మాత్రం రోడ్లపైనే వ్యాపారం సాగిస్తున్నారు.

పరిష్కారానికి కృషి.. 'సంత మార్కెట్‌లో ట్రాఫిక్ ఇబ్బందులపై దృష్టి పెట్టాం. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.' అని పంచాయతీ కార్యదర్శి కె.వి.ఎల్.తనూజ తెలిపారు. 'రహదారి వెంబడి ఆక్రమణలకు పాల్పడుతూ దుకాణాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం. వారపు సంత రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని నియమిస్తాం.' అని భీమడోలు ఎస్సై మదీనా బాషా తెలిపారు.

బంగారు కుటుంబానికి నిత్యావసరాల అందజేత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నల్లమాడుకు చెందిన శాఖమూరి మణికి ఆర్నవ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత, మార్గదర్శి మనోజ్ కుమార్ సోంకార్ నెలకు సరిపడా నిత్యావసర సరకులు బుధవారం అందజేశారు. పీ4లో భాగంగా ఈ నెల 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మణి కుటుంబాన్ని ఆయన దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మనోజ్ కుమార్ సోంకార్ దంపతులు నల్లమాడులోని మణి ఇంటికెళ్లి పిల్లలను చదివిస్తామని, దంపతులిద్దరికీ తన పరిశ్రమలో ఉద్యోగం ఇస్తానని భరోసా ఇచ్చారు. రామచంద్రపురంలో ఒంటరి మహిళ శ్రీరాముల వెంకటలక్ష్మికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. నాయకులు సుధీర్, రామకృష్ణ, నాని, సత్యనారాయణ, ఆనంద్ పాల్గొన్నారు.

'పీటీఎంలను ప్రచార కేంద్రాలుగా మార్చొద్దు'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే తల్లిదండ్రుల సమావేశాలను(పీటీఎం) తెదేపా ప్రచార కేంద్రాలుగా మార్చొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రుల సమావేశాలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలల్లోకి ప్రవేశించవద్దని ఉత్తర్వులు ఇచ్చిన కూటమి ప్రభుత్వం తల్లిదండ్రుల సమావేశాలకు రాజకీయ పార్టీ కార్యకర్తలు హాజరు కావాలనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షుడు బి.మనోజ్ పాల్గొన్నారు.

కొనసాగిన దీక్ష

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహిస్తున్న పెట్రోలు బంకులో నిధుల దుర్వినియోగానికి సంబంధించి నలుగురు ఉద్యోగులపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ స్థానిక డిపో వద్ద ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష పదో రోజుకు చేరింది. బుధవారం దీక్షను ఐకాస నాయకుడు వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. కుమార్, ఎం.వై.దాసు, బీ.ఆర్.ప్రసాద్, ఎస్.కె.సుభానీ, పి.నాగమణి, వై.జె.కుమార్, జె.భాస్కర్, ఏ.గాయత్రి దీక్షలో పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

డీఎస్‌డీవో నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న హర్షిల్

ఏలూరు గ్రామీణ, విద్యా విభాగం, దెందులూరు, నిడమర్రు గ్రామీణ, ఉంగుటూరు, పెదవేగి న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ● విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ విభిన్న ప్రతిభావంతులకు సూచించారు. దొండపాడులోని పరివర్తన్ బధిరుల పాఠశాలలో కేకు కోసి పంచారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంచాలకుడు బి.రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ● ఏలూరు అశోకవర్ధన నగర పాలక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ● ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ విడిది కార్యాలయంలో పలువురు దివ్యాంగులను సన్మానించి, కేకు కోసి పంచారు. ● ఉంగుటూరు, నిడమర్రులోని భవిత కేంద్రాల్లో కార్యక్రమాన్ని నిర్వహించి, కేకులు కోసి, చిన్నారులకు విద్యా సామగ్రి అందజేశారు. ● విజయరాయి గ్రామ పరిధి ప్రకాష్ నగర్‌లోని డి.సాలెస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ● దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో స్థానిక అగ్రహారంలోని కేంబ్రిడ్జి పాఠశాల విద్యార్థి హర్షిల్ ప్రతిభ కనబరిచాడని పాఠశాల ఛైర్మన్ ఐ.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో కార్యక్రమంలో డీఎస్‌డీవో అజీజ్ చేతుల మీదుగా ధ్రువపత్రాన్ని అందుకున్నాడన్నారు.

దొండపాడు: కేకు కోస్తున్న డీఈవో వెంకటలక్ష్మమ్మ

సీఆర్ఆర్ విద్యార్థుల సత్తా

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. భీమవరంలో నిర్వహించిన శరీర సౌష్ఠవ పోటీలో కె.రాజు ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానాచార్యుడు రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో ఎం.ధనగణేశ్ బృందం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విజేతలను కరస్పాండెంట్ విష్ణుమోహన్ అభినందించారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని సాయికుమారి

చదరంగంలో ప్రతిభ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఏపీ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో స్థానిక సీఆర్ఆర్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆ పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ప్రధానోపాధ్యాయిని సాయికుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీప్రణవ్, నితీక్ష, అగస్త్య, జీఆర్‌వీ సాత్విక, జెస్సి నందిని, తనీశ్, దీక్షిత 8 ట్రోఫీలు సాధించారన్నారు. ఈ సందర్భంగా విజేతలను కరస్పాండెంట్ రఘుకుమార్ తదితరులు అభినందించారు.

ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు

మైలవరం, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ పరిధిలోని అంతర కళాశాలల సెంట్రల్‌జోన్ ఫుట్‌బాల్ పోటీలు ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహంగా జరిగాయి. బుధవారం తుది పోటీలు నిర్వహించగా, కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు ఇంజినీరింగ్ కళాశాల జట్లు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కళాశాల గౌరవ ఛైర్మన్ లకిరెడ్డి జయప్రకాశరెడ్డి, అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ కె.అప్పారావు తదితరులు బహుమతులు అందజేశారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

భీమడోలు, న్యూస్‌టుడే: కోడూరుపాడుకు చెందిన అంబటి యాకోబు(35) ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 6న ఇంటి వద్ద పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన తాడేపల్లిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తీసుకెళ్లగా.. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి దాటాక మృతి చెందారు. మృతుడి భార్య రాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు.

జూదరుల అరెస్టు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పెదపాడు మండలం కొణికిలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పెదవేగి సీఐ రాజశేఖర్ సిబ్బందితో దాడి చేసి 15 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 8 కోడి పుంజులు, 20 కోడి కత్తులు, మూడు కార్లు, రూ.65,200 నగదు స్వాధీనం చేసుకున్నారు.

కోడి కత్తుల తయారీ స్థావరంపై దాడి

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి మండలం కొప్పులవారిగూడెంలో కోడి కత్తులను తయారు చేస్తున్నారన్న సమాచారంతో పెదవేగి సీఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి దాడి చేశారు. ముగ్గుర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 500 కోడి కత్తులు, రెండు యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఏళ్లుగా.. అసంపూర్తిగా..

చానమిల్లిలో చేపట్టిన గ్రామ సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. సుమారు మూడేళ్ల కిందట పనులు ప్రారంభించినా.. నిధుల లేమితో సగంలోనే నిలిచింది. శిథిలావస్థకు చేరిన భవనంలో సచివాలయ సిబ్బంది ఇబ్బంది పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. పాత సచివాలయ భవనం పై కప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. ఆగిపోయిన పనులు పునఃప్రారంభమై.. పూర్తయి భవనం వినియోగంలోకి వస్తే.. వారి బాధలు తీరతాయి. కానీ అధికారులు ఆ విధంగా తీసుకుంటున్న చర్యలు శూన్యం. ఇప్పటికైనా నిర్మాణం పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

'ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు'

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు నిర్వీర్యం చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ విమర్శించింది. ఏలూరు అన్నే భవన్‌లో టి.ముత్యాలమ్మ అధ్యక్షతన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ.. కొత్త విధానాలు పెట్టి కూలీల కడుపు కొట్టొద్దని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కొత్త విధానాలను విరమించుకోకపోతే ఆందోళనలు, పోరాటాలు చేపడతామన్నారు. సమావేశంలో నాయకులు కోటేశ్వరరావు, వెంకటేశ్, వెంకట్రావు, దుర్గ, మాధవ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన కర్షకులను ఆదుకోండి

పెదవేగి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. బుధవారం పెదవేగి మండలం ముండూరు, వేగివాడ గ్రామాల్లో ఆయన పర్యటించి కల్లాలోని ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. తుపానుతో ధాన్యం దిగుబడులు తగ్గి, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వేగుంట రామకృష్ణ, తిప్పాపట్ల పురుషోత్తం, చొదిమెళ్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కొదమసింహం
అంబిక మినీ	రాజు వెడ్స్ రాంబాయి
సాయిబాలాజీ	12ఏ రైల్వేకాలనీ
బాలాజీ	జుటోపియా
సత్యనారాయణ స్క్రీన్ 1	కాంత
సత్యనారాయణ స్క్రీన్ 2	రివాల్వార్ రీటా
సత్యనారాయణ స్క్రీన్ 3	స్కూల్ లైఫ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మఫ్టీ పోలీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అమరకావ్యం
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రేమంటే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	12ఏ రైల్వేకాలనీ
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కాంత

In the Court of the Hon'ble Principal Civil Judge (Senior Division), Eluru
E.A.No. 1/2024 in E.P.No: /2024
E.P.S.R.No. 484/2024 in O.S.No. 170/2008

Between:
M/s Sri Venkata Ramana Financiers,
Rep. by Sri Maganti Nagabhushnam ... Petitioner/DHR
And
1. Chaganti Rama Koti Vara Prasad (Died)
2. Smt. Ch.P.E.L.S.Kumari and 2 others ... Respondents/JDRs
To,
R-2 : Smt. Ch.P.E.L.S. Kumari, W/o (Late) Chaganti Rama Koti Vara Prasad
R-3 : Chaganti Suresh Naidu, S/o (Late) Chaganti Rama Koti Vara Prasad
R-4 : Chaganti Satyanarayana, S/o (Late) Chaganti Rama Koti Vara Prasad
All are R/o near Venkateswara Swamy Temple, Western Street, Eluru, Eluru District.

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్లు 2 నుండి 4 వారల హాజరు నిమిత్తం పలుమార్లు నోటీసులు ఆర్డరు వేసినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేసినందున మీ యొక్క హాజరు నిమిత్తం ది. 22-12-2025వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకు వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కాని యెడల మీ పరోక్షమున పై నెంబరు పిటీషను పరిష్కరింపబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

Sd/- **G.V.ANAND KUMAR** B.Sc., B.L.,
Advocate, Eluru
Cell: 98484 27001, 79891 19214

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

రహదారి నిర్మాణం ప్రారంభం

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారి నిర్మాణ పనులు బుధవారం తడికలపూడి వద్ద ప్రారంభించారు. రహదారులు, మరియు భవనాల శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ వెంటనే పనులు చేపట్టాలని ఆదేశాలు జారీచేయటంతో తడికలపూడి నుండి రోడ్డు విస్తరణ, నిర్మాణం పనులు ప్రారంభించినట్లు ర.భ.శాఖ ఏఇ సుందరరావు తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెం నల్ల జర్ల రహదారిలో మేదర్ల నివాసం ఉండే ప్రాంతంలో తాగునీరు సక్రమంగా రావడం లేదు. కొన్ని రోజులుగా నీటికి ఇబ్బంది పడుతున్నాం. - **రామకృష్ణ, స్థానికుడు**
✔ సమస్యను పరిష్కరిస్తాం. - **జగదీశ్, పంచాయతీ కార్యదర్శి**

ఇరుముడులతో ప్రదక్షిణలు చేస్తున్న స్వాములు

నేత్రపర్వంగా హనుమద్ వ్రతం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమద్ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. హనుమద్ దీక్షస్వాములు అధిక సంఖ్యలో ఇరుముడులు ధరించారు. 4 వ తేదీన ఆలయ ఆవరణలో హనుమద్ దీక్షాధారుల మహాపూర్ణాహుతి నిర్వహించడం జరుగుతుందని ఈవో ఆర్వీ చందన తెలిపారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమద్ వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కలగర వీర్రాజు ఆధ్వర్యంలో స్వామికి తెలుగు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం హనుమంతునికి లక్ష తమలపాకుల పూజ చేశారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: తడికలపూడి కేసరీ సెంటర్ అభయాంజనేయస్వామి ఆలయంలో హనుమద్ వ్రతం నేత్రపర్వంగా సాగింది.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఉపాలయమైన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమద్వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పుష్పాలంకరణ చేశారు. స్వామివారికి అభిషేకాలు, స్నపన, సహస్ర నాగావళి పూజలు నిర్వహించారు.

మూగ వేదన.. వినేదెవరు.. కనేదెవరు..!

వేసిన మేత బాగోకపోతే మేము తినలేమని చెప్పడానికి వాటికి నోరులేదు.. అలా అని ఆకలిని తట్టుకోలేవు... వేసిన వేసిన బూజుపట్టిన గడ్డినే నెమరు వేయాలి.. ఇది ద్వారకా తిరుమల దేవస్థానం శ్రీవారి గోసంరక్షణశాలలో గోవుల దుస్థితి. ఏళ్ల తరబడి నిల్వ ఉన్న బూజు పట్టిన వట్టి గడ్డిని, ముదిరి, పూత దశకు వచ్చిన పచ్చగడ్డిని మేతగా వేస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు.

శ్రీవారి గోసంరక్షణశాలలో 305 ఆవులు ఉన్నాయి. వీటి సంరక్షణ కోసం 35 మంది కాపరులు ఉన్నారు. ఓ వెటర్నరీ అసిస్టెంట్ కూడా సేవలు అందిస్తున్నారు. మండల పశువైద్యాధికారి పర్యవేక్షణ ఉంటుంది. ఒక గుమస్తా, సూపరింటెండెంట్, ఏఈవో కూడా గోశాల నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. ఆవుల మేత కోసం దేవస్థానానికి చెందిన 30 ఎకరాల్లో పచ్చగడ్డి పెంచుతున్నారు.

దేవస్థానం తోటలో నిల్వ ఉంచిన మాగిపోయి బూజు పట్టిన వట్టిగడ్డి

గోవులకు మేతగా నాణ్యత లేని గడ్డి
ద్వారకాతిరుమలలో పట్టించుకోని అధికారులు

- న్యూస్‌టుడే, ద్వారకా తిరుమల

దాతలు ఇచ్చిన వట్టి గడ్డిని పలు ప్రదేశాల్లో వాములు వేసి నిల్వ ఉంచారు. ఏళ్ల తరబడి నిల్వ ఉండటంతో గడ్డి కుళ్లిపోయి బూజు పట్టింది. దీనినే గోవులకు మేతగా వేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాశి రకం మేత తినిపిస్తే.. పశువులు పాల జ్వరం, హైపో మెగ్నాసిక్ టెటనీ, పైకా వంటి జీవక్రియ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని పశువైద్యులు చెబుతున్నారు.

దేవస్థానం పొలంలో గోవుల కోసం పెంచే పచ్చగడ్డిని ఇటీవల పరిశీలించా. ముదిరిపోయిన గడ్డిని దున్నేసి లేత గడ్డినే గోవులకు మేతగా వేయాలని ఆదేశించా. నాసిరకం మేత వేయకుండా చర్యలు తీసుకుంటా.
- **ఎన్.వి.ఎస్.ఎస్.మూర్తి, ఈవో, ద్వారకాతిరుమల దేవస్థానం**

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం, గూటాల గ్రామంలో గోదావరి చెంత ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం తెల్లవారుజామున గోదారి నుంచి తీర్థం బిందె తీసుకొచ్చి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పంచామృతాభిషేకం, సహస్ర పుష్పార్చన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గూటాల ఆంజనేయస్వామి ఆలయం వద్ద పట్టిసీమ, గూటాల గ్రామాలకు చెందిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

సత్యసాయిబాబా సినిమా పాటల స్కానర్ ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు నిర్మిస్తున్న సత్యసాయిబాబా సినిమాలోని పాటల స్కానర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఇందిరానగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగింది. హనుమద్ వ్రతం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ చిత్రంలోని కొన్ని పాటలను కొండ్రెడ్డి కిశోర్, పోల్నాటి బాబ్జీ, పెనుమర్తి రామ్‌కుమార్, కరాటం సాయి, కరాటం ఉమామహేశ్వరరావు, పరిమి సత్యనారాయణ, 4వ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ, 5వ వార్డు కౌన్సిలర్ కడుపూరి రమాదేవి, పీపీ రామలక్ష్మి, అల్లూరి రామకృష్ణ తదితరులు ఆవిష్కరించారు. సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలకు ఎంపిక

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వాలీబాల్‌లో సౌత్‌జోన్, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్లకు సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. సౌత్‌జోన్‌కు కె.పావనలక్ష్మీప్రసన్న, మాడే నాగతులసి, జిల్లా జట్టుకు కరిపోతుల అరవింద్, కణితి వరకుమార్, సత్రం ప్రభాకర్, నారం ప్రశాంత్‌బాబు ఎంపికయ్యారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్, పీడీ

నిబద్ధతతో పనిచేయాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న రోషన్ కుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: వైద్యులు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో నూతనంగా విధుల్లో చేరిన వైద్యులతో ఆసుపత్రి సమావేశ మందిరంలో ఎమ్మెల్యే బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గైనకాలజీ, ఆర్థో, చిన్న పిల్లల వైద్యుడు లాంటి ముఖ్యమైన విభాగాల వైద్యులు అందుబాటులో ఉండటం వల్ల ఓపీ సంఖ్య కూడా బాగా పెరిగిందన్నారు. వైద్యులు విధులు సక్రమంగా నిర్వర్తిస్తే తాను పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్యుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్, సూపరింటెండెంట్ నారాయణరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు కొండ్రు దేవా, గుమ్మిశెట్టి భారతి పాల్గొన్నారు.

'నిర్వాసితులను దగా చేస్తున్న సర్కారు'

మాట్లాడుతున్న రంగారావు

కుక్కునూరు, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ప్రాజెక్టు పోలవరం ..ఆ ప్రాజెక్టు నిర్వాసితులకే అన్యాయం జరుగుతోందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా(మాస్‌లైన్) జాతీయ కార్యదర్శి పోటు రంగారావు ఆరోపించారు. బుధవారం కుక్కునూరు వచ్చిన ఆయన ఇక్కడ ఆపార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడారు. జాతీయ ప్రాజెక్టులోనే నిర్వాసితులు దగాకు గురవుతుంటే.. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏమి చేస్తున్నాయో తెలియటం లేదన్నారు. సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీవో రాములు నాయక్

గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పీవో రాములు నాయక్ తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న 'ఆరోగ్య పనితీరు ట్రాకింగ్ సిస్టం' యాప్ నిర్వహణపై ఐటీడీఏలో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమాధికారులకు బుధవారం నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి ఐ.కొండలరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యస్థితి, ఆశ్రమ పాఠశాలల నిర్వహణ, పారిశుద్ధ్యం తదితర అంశాలను ఈ యాప్‌లో తప్పనిసరిగా, ఖచ్చితంగా నిత్యం నమోదు చేయాలన్నారు. దీనిపై అవగాహన పెంచుకోవాలని వివరించారు. కేఆర్‌పురం ఉప సంచాలకుడు జగన్నాథం, డిప్యూటీ డీఎంహెచ్‌వో సురేశ్‌కుమార్, ఈఈ లత తదితరులు పాల్గొన్నారు.

నేడు నిమ్మల పోలవరం ప్రాజెక్టు సందర్శన

పోలవరం, న్యూస్‌టుడే: జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారని ఆ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కుడి వైపు జరుగుతున్న అనుబంధ పనులతో పాటు గ్యాప్-1, 2, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణ ప్రాంతాలను సందర్శిస్తారని వెల్లడించారు.

జువాల్ ఓరామ్‌తో కాకి లక్ష్మి

కేంద్ర మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జువాల్ ఓరామ్ దృష్టికి జిల్లాలోని గిరిజన సమస్యలు తీసుకెళ్లినట్లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి తెలిపారు. మంగళగిరిలోని కేఎల్ యూనివర్శిటీ వద్ద మంత్రిని మంగళవారం కలిసినట్లు ఆమె చెప్పారు.

కట్టకు గండ్లు.. ఆయకట్టులో కడగండ్లు..

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: మన్యంలోని గిరిజన రైతుల పాలిట వరప్రదాయినిగా ఉన్న పెద్దవాగు ప్రాజెక్టును గత వైకాపా ప్రభుత్వం పాలనలో పట్టించుకోలేదు. 16 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో 1102 ఎకరాల శిఖం, 19.3 అడుగుల ఎత్తు, 0.6 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మించారు. ఐదేళ్ల పాలనతో నిర్వహణ గాలికి వదిలేయడంతో ప్రాజెక్టు కట్టకు పలు చోట్ల గండ్లు పడ్డాయి. రైతుల గోడు ఆలకించిన కూటమి ప్రభుత్వం పెద్దవాగు కుడి, ఎడమ కాలువల మరమ్మతులకు మార్చి నెలలో రూ.44.36 లక్షలు మంజూరు చేసింది. అయితే గండ్లు పూడ్చివేత, పూడిక తీతలో గుత్తేదారు నిబంధనలు పాటించకుండా పైపైన మెరుగులు దిద్దారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొలతల మేరకు లోతు, వెడల్పు చేయకుండానే మమ అనిపించారు.

తుప్పలతో నిండిన ప్రాజెక్టు కాలువ

ఓ వైపు తుప్పలు తొలగించి మరోవైపు వదిలేశారు. దీంతో కాలువల్లోని నీరు పంట పొలాలకు చేరట్లేదు. తుప్పలు విపరీతంగా పెరిగి పెద్దకాలువ కాస్తా... పిల్ల కాలువగా తయారైంది. దీంతో కాలువకు అడ్డు కట్ట వేసుకుని, ఇంజిన్లు పెట్టి నీటిని మళ్లించుకుంటున్నామని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. పరిశీలించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. 'ఈ సమస్య మా దృష్టిలో ఉంది. కాలువల్లో నీరు ఆగిన వెంటనే పరిశీలించి గుత్తేదారుతో పనులు చేయిస్తాం' అని జలవనరుల శాఖ ఏఈ టి.సురేశ్ అన్నారు.

రూ.7 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు

గవరవరం, తిమ్మనకుంట రహదారి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గవరవరం-తిమ్మనకుంట రహదారి అభివృద్ధికి రూ.7కోట్ల అంచనాలతో ప్రతిపాదించినట్లు ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ వెల్లడించారు. మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల ఐఎస్ జగన్నాథపురం పర్యటన సందర్భంలో ఆ దారిని బాగుచేయమని స్థానికులు ఆయనకు వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో కలెక్టరు వెట్రిసెల్వి అధికారులకు దిశానిర్దేశం చేశారని ఎంపీడీవో వివరించారు. దీంతోపాటు రాజవరం పంచాయతీ మూడు రోడ్ల కూడలి నుంచి గంగవరం వరకు గల రహదారి అభివృద్ధికి ప్రతిపాదించినట్లు చెప్పారు. ఈ మేరకు మండల పరిషత్తు ఏకగ్రీవ తీర్మానాన్ని కలెక్టరుకు పంపాల్సి ఉందని ఎంపీడీవో చెప్పారు.

కొత్తపట్టిసీమ గ్రామంలో..

గుమ్మాల ముందు ధాన్యం రాశులు

పోలవరం, న్యూస్‌టుడే: వరి కోత యంత్రాలతో చేలు నూర్పిడి కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతోంది. అన్నదాతలు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ ధాన్యం ఆరబెడుతున్నారు. కొత్తపట్టిసీమ, గూటాల గ్రామాలకు చెందిన రైతులు మాత్రం ఇళ్ల ముందు సీసీ రోడ్డుపై ఆరబెడుతున్నారు. ఇంటి ముందు అయితే చినుకులు పడినా.. వెంటనే ఎవరో ఒకరూ బరకాలు వేస్తారని.. అదే ఎక్కడో వేస్తే ఉరుకులు పరుగులు పెట్టాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. కొత్తపట్టిసీమ గ్రామంలో ఒక వీధి పొడవునా కనిపించిన ధాన్యం రాశుల గుట్టలను బుధవారం 'న్యూస్‌టుడే' క్లిక్ మనిపించింది.

బోదపై అవగాహన అవసరం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: బోదపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చింతలపూడి మలేరియా సబ్‌యూనిటు అధికారి ఎన్.ఎ.ప్రసాదు అన్నారు. టి.నరసాపురం, బొర్రంపాలెం పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో సేకరించిన వ్యాధి నిర్ధరణ రక్త పరీక్షల నమూనాలు బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త నమూనాల సేకరణ టి.నరసాపురం, బొర్రంపాలెం, కామవరపుకోట, చింతలపూడి, ఆడమిల్లి, ప్రగడవరం, ఎర్రంపల్లి, ధర్మాజీగూడెం పీహెచ్‌సీల పరిధిలో పూర్తయ్యిందని వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

సభ్యులకు సమాచారం ఇవ్వడం లేదు: ఎంపీపీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించి స్థానిక ఎంపీటీసీ సభ్యులకు అధికారులు కనీసం సమాచారం ఇవ్వడం లేదని కొయ్యలగూడెం ఎంపీపీ గంజిమాల రామారావు ఆరోపించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కుంతలగూడెం పంచాయతీ భవన నిర్మాణానికి రూ.32లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమర్పించారు.

సదుపాయాలు కల్పించాలని వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మెరకగూడెంలో నిర్మించిన గిరిజనుల ఆరాధ్యదైవం అరమరాజు గద్దె గుడికి విద్యుత్తు, షెడ్డు, మంచినీటి బోరు సదుపాయాలు మంజూరు చేయాలని కోరుతూ నిర్వాహక సోడెం సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు కోరారు. ఈ మేరకు కేఆర్‌పురంలో ఐటీడీఏ వద్ద బుధవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పీవో రాములు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు పీవోకు అర్జీలు అందజేశారు.

ఎంపీయూపీ పాఠశాలలో తనిఖీ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం మంగిశెట్టిగూడెం గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి బుద్దుల రాముడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు తదితరాలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి.. వారితో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే

చింతలపూడి, లింగపాలెం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. 'అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం' చింతలపూడి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులను ఎమ్మెల్యే సత్కరించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం 'భవిత' కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడారు. జంగారెడ్డిగూడెం భవిత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తాతాజీ, జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ, పలువురు నాయకులు పాల్గొన్నారు. కామవరపుకోటలో ఎంఈవో సుబ్బారావు ప్రసంగించారు.

బుట్టాయగూడెం: విజేతకు బహుమతి అందజేస్తున్న ఫిజియోథెరపిస్ట్ నీలిమ

బుట్టాయగూడెం, కుక్కునూరు, టి.నరసాపురం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం భవిత కేంద్రంలో సహిత విద్యా బోధకులు జె.శ్రీను, ఎస్.శిరీషా ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కుక్కునూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో కృష్ణప్రసాదు మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో-2 గిరిభగవాన్‌దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. టి.నరసాపురం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో టి.రామమూర్తి, ఎంఈవో- 2 కల్యాణి మాట్లాడారు.

రైతులకు వ్యవసాయ విధానాలపై అవగాహన

పోలవరం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం-1 రైతు సేవ కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతన్నా-మీకోసం కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షించారు.

కామయ్యపాలెంలో డ్రోన్ పనిచేసే విధానాన్ని వివరిస్తున్న సిబ్బంది

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రైతన్నా - మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పదకొండు రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు వ్యవసాయ విధానాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. వ్యవసాయంలో నీటి భద్రత, సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, డ్రోన్ల వినియోగం తదితర అంశాలపై వివరించారు.

జంగారెడ్డిగూడెం గ్రామీణ, చింతలపూడి, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో 'రైతన్న-మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సి.పవన్‌కుమార్ మాట్లాడారు. చింతలపూడిలోని ఆయా ఆర్ఎస్‌కేలలో ప్రత్యేక తెరలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని రైతులు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు.

ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం శివారు శివాలయం సమీపాన బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక లారీని ఎస్సై దుర్గామహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఎటువంటి రసీదులు లేకుండా తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. లారీని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చోరీపై కేసు నమోదు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలం కంఠమనేనివారిగూడెంనకు చెందిన గరిమెళ్ల గంగాభవాని రాజుపోతేపల్లి అడ్డ రోడ్డు వద్ద ఇల్లు నిర్మించుకుంటున్నారు. అందుకోసం గత నెల 24న నీటి ట్యాంకు తెచ్చి నీటిని వాడుకున్న తర్వాత ఆ రాత్రి ట్యాంకరును అక్కడే ఉంచారు. 25వ తేదీ ఉదయం చూస్తే ఆ ట్యాంకు రెండు చక్రాలతోపాటు డిస్కులను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. పలు చోట్ల వాటి ఆచూకీ కోసం గాలించిన అనంతరం బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయబాబు తెలిపారు.

ట్రాక్టర్ దొంగతనం

కామవరపుకోట, న్యూస్‌టుడే: వీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన నెక్కలపూడి పవన్‌కు చెందిన ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఆదివారం రాత్రి ఆడమిల్లి పెట్రోలు బంకు సమీపంలో ఉంచిన ట్రాక్టర్ అపహరణకు గురైందని బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై చెన్నారావు తెలిపారు.

మౌలిక వసతుల సమస్య

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వెనుకబాటులో ఉన్న ప్రాంతాల్లో 27వ వార్డు ఒకటి. ఇక్కడ రహదారుల నిర్మాణం జరిగినా డ్రెయిన్లు, వీధి దీపాలు ఇతర మౌలిక సదుపాయాలు సమకూరాల్సి ఉంది. కీలకమైన ప్రాంతీయ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఈ వార్డు పరిధిలోనే ఉన్నాయి. ప్రధానంగా పాత ఆర్టీవో కార్యాలయం రోడ్డు అభివృద్ధి చెందాల్సి ఉంది. శ్రీనివాసపురం రోడ్డు నుంచి ఆఫీసర్స్ క్లబ్ మీదుగా బైపాస్ వరకు ప్రధాన రహదారి, డ్రెయిన్ నిర్మిస్తే ప్రధాన సమస్య కొంత తీరుతుంది. సీతానగరం రోడ్డు ప్రారంభంలో ఉన్న కల్వర్టు ఇరుకుగా ఉంది. ● డిగ్రీ కళాశాల వద్ద మంచి నీటి ట్యాంక్ పెచ్చులూడుతోంది. ఈ ట్యాంక్ నుంచే నిత్యం వేలాది మంది నీరు పట్టుకెళ్తున్నారు. ● పలు అంతర్గత రహదారుల మధ్య ఉన్న డ్రెయిన్లపై అప్రోచ్‌లు సరిగా లేక రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.● పందుల బెడద ఎక్కువైంది. కుక్కలు, దోమల సమస్య ఎక్కువగా ఉంది.

27 వార్డు నివేదన
జనాభా : 2,500
ప్రాంతాలు : డిగ్రీ కళాశాల, ప్రాంతీయ ఆసుపత్రి, డాంగేనగర్, శ్రీనివాసపురం రోడ్డు, సీతానగరం, మొడియం లక్ష్మణరావు నగర్, యూపీహెచ్‌సీ.

రూ.కోటితో ప్రతిపాదన... వార్డు పరిధిలో పాత ఆర్టీవో కార్యాలయం నుంచి ఎస్ఎస్‌నగర్ వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ.కోటితో ప్రతిపాదనలు చేశాం.
- **కె.వి.రమణ, పురపాలక కమిషనర్, జంగారెడ్డిగూడెం**

సమస్యలు పరిష్కరించాలని వినతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొమరం మారమ్మ కోరారు. ఈ మేరకు ఇఫ్టు, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతికి బుధవారం వినతిపత్రం అందజేశారు.

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

సేంద్రియ వ్యవసాయంతో ఆదా

తుమ్మగూడెం: కూరగాయల ప్రదర్శనలో రైతులు

చాట్రాయి, న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువులను వినియోగిస్తూ పంటలను సాగు చేస్తే రైతులకు పెట్టుబడులు ఆదా అవుతాయని తెదేపా నాయకుడు మందలపు రాజారావు తెలిపారు. తుమ్మగూడెం, చనుబండల్లో రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా సేంద్రియ విధానంలో సాగు చేసిన కూరగాయలను ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడి విధానాలు పాటిస్తూ సాంకేతిక పద్ధతులను పాటించాలని కోరారు. నాయకులు బాల రఘుబాబు, చళ్లగుళ్ల సుబ్బారావు, వ్యవసాయ సిబ్బంది సుజాత, మల్లికార్జునరావు, రైతులు పాల్గొన్నారు.

సంపదంతా దారిలోనే..

ఇంగిలిపాకలంక సంపద కేంద్రం తోవలో చెత్త

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం ఇంగిలిపాకలంకలో సంపద కేంద్రానికి వెళ్లే దారి చెత్తతో నిండిపోయింది. కానీ సంపద కేంద్రం మాత్రం ఖాళీగా కనిపిస్తోంది. 2000పైబడిన జనాభా కలిగిన గ్రామంలో 2017లో రూ.5 లక్షలు ఖర్చు చేసి సంపద కేంద్రం నిర్మించారు. వైకాపా అయిదేళ్ల పాలనలో వీటిని పట్టించుకోవడం మానేశారు. దీనిపై కార్యదర్శి ప్రదీప్‌ను వివరణ కోరగా.. చెత్తను డంప్ చేయకుండా, సంపద కేంద్రాన్ని వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సహజ వనరులను పొదుపుగా వాడాలి

అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రకృతిలోని సహజ వనరులను పొదుపుగా వినియోగించుకుని అభివృద్ధి చెందుతూ, ఆ వనరులను తర్వాతి తరాలకు అందించడమే సుస్థిరాభివృద్ధి అని, ఈ విధానంలో పర్యావరణాన్ని కాపాడుకుంటూనే ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని ఎన్ఆర్ఐ కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో కనసానపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రకృతిలోని సహజ వనరుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సి.నాగ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోపం బిడ్డకు.. పేగు బంధానికి కాదు!

కలిదిండి, న్యూస్‌టుడే: కడుపులో నలుసు పడిందని తెలిసిన క్షణం ఆ అమ్మ మనసు సంతోషంతో ఉప్పొంగుతుంది. ఆ నాన్న గుండె ఆనందంతో తడిసి ముద్దవుతుంది. ఆ పసికందు ఏదో ఒక లోపంతో ఈ లోకంలోకి వచ్చిన క్షణం ఆ కన్నవాళ్ల హృదయాలు తల్లడిల్లిపోతాయి. తమ రక్త మాంసాలు పంచుకుని పుట్టిన బిడ్డ ఎలా ఉన్నా.. వాళ్ల పట్ల ప్రేమ ఒకేలా ఉంటుందని నిరూపిస్తున్నారా తల్లిదండ్రులు. పిల్లల లోపాలను వీలైనంత సరి చేయడానికి రూ.లక్షలు వెచ్చించి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లే స్తోమత లేకపోయినా.. నిరుత్సాహ పడటం లేదు. అనువుగా ఉన్న భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. బిడ్డ ఎదిగే కొద్దీ..లోపాలు సరిదిద్ది.. ఆరోగ్యంగా తీర్చిదిద్దడానికి శ్రమిస్తున్నారు.

భవిత కేంద్రాల ద్వారా మెరుగుపడుతున్న చిన్నారుల ఆరోగ్యం

అమ్మా, నాన్నా అని పిలుస్తున్నాడు

నా బిడ్డ హరి కార్తికేయకు ఇప్పుడు 12 ఏళ్లు. పుట్టినప్పుటి నుంచి మాటలు రావు. ఏడాది నుంచి భవిత కేంద్రానికి తీసుకెళ్తున్నా. ఇప్పుడు అమ్మా, నాన్నా అని పిలుస్తున్నాడు. మా బిడ్డ నోట ఆ మాటలు వింటుంటే వాడి భవితపై ఆశలు రేకెత్తుతున్నాయి. - పి.నాగసులోచన, కోరుకొల్లు

చదువు అర్థమవుతోంది

నా బిడ్డ పరమేశ్వర్‌కు మాటలు రావు. నడక సరిగా ఉండదు. రెండేళ్ల నుంచి కలిదిండిలోని భవిత కేంద్రానికి తీసుకెళ్తున్నా. ఇప్పుడు నడకలో కొంత మార్పు కనిపిస్తుంది. చదువు అర్థమవుతుంది. దానిని మాటల్లో చెప్పలేకపోయినా.. రాసి చూపిస్తున్నాడు. మున్ముందు మరింత మెరుగు పడతాడన్న నమ్మకం కుదిరింది. - మేకా దుర్గ, కలిదిండి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

వీధి దీపాలు వెలిగాయి..

స్పందనకు వందనం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం రమణక్కపేటలో గత కొన్ని రోజుల నుంచి వీధి దీపాలు వెలగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుడు గరికె అఖిల్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి సుజాత దృష్టికి తీసుకువచ్చారు. ఆమె స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు వెలమపేట కాలనీలో ఎంపీపీ పాఠశాల సమీపంలో డ్రెయినేజీ మురుగు నీరు ముందుకు కదలక దుర్వాసన వస్తుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారని గ్రామస్థుడు హేమంత్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరిచారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక సర్వదేవ పరంజ్యోతి కల్కి వరసిద్ధి ఆలయ తృతీయ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరుడికి, జ్ఞాన సరస్వతి అమ్మవారు, పరంజ్యోతి భగవతి భగవాన్‌కు పూజలు చేశారు. అనంతరం మహిళలు అక్ష కుంకుమార్చన, అక్ష తులసి దళార్చన నిర్వహించారు. సాయంత్రం పుర వీధుల్లో పరంజ్యోతికి పల్లకి సేవ నిర్వహించారు.

వడాలిలో కరపత్రాలు ఆవిష్కరించిన వీరమల్లు, ఏడీఏ వెంకటమణి

సాగు లాభసాటికి సహకారం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయం లాభసాటి కావాలని, రైతన్న ఇంట సిరులు పండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం చేపట్టిందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరమల్లు నరసింహారావు అన్నారు. వడాలి ఆర్ఎస్‌కేలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత వారంరోజులుగా వ్యవసాయశాఖ అధికారులు ఇంటింటికి తిరిగి సేకరించిన వివరాలతో ప్రత్యేక కార్యచరణ రూపొందించిందన్నారు. సాగులో ప్రయోజనాలు చేకూరేందుకు అధికారులు సూచించిన పంచ సూత్రాలను రైతులు పాటించాలని సూచించారు. అనంతరం రైతులకు మినుము విత్తనాలు పంపిణీ చేశారు. మండలపి ఏడీఏ జి.వెంకటమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు-కలిదిండి రోడ్డులోని సువర్చలా సహిత దాసాంజనేయ స్వామివారి దేవస్థానం 57వ వార్షిక కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం వేద పండితుల మంత్రాలతో ధర్మకర్త తటవర్తి నాగవెంకట శివరామచంద్ర దంపతుల ఆధ్వర్యంలో స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కల్యాణ తంతును తిలకించేందుకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. అంతకు ముందు అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, అష్టోత్తర శతనామావళి వంటి విశేష పూజలు నిర్వహించారు.

కలశాభిషేకప్రియునే.. సుబ్రహ్మణ్యా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న షష్ఠి కల్యాణమహోత్సవాలు గురువారం కొనసాగాయి. శుద్ధ ద్వాదశిని పురస్కరించుకుని స్వామివారికి అష్టోత్తర శత కలశార్చన, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన వేద సభ అందరిని ఆకట్టుకుంది. కైకలూరు న్యాయమూర్తి ఎం.శివ కిరణ్ దంపతులు పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు.

మొబైల్ ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ప్రయోజనాలు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ కృష్ణారావు, ఉపాధ్యాయులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో మొబైల్ ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు చేకూరుతాయని నూజివీడు మండలం తుక్కులూరు బాల భారతి పాఠశాల ప్రిన్సిపల్ కేవీ కృష్ణారావు తెలిపారు. సకల శాస్త్రాలకు సంబంధించిన అన్ని విషయాలను వేగంగా అందిస్తుందని వివరించారు. బహుముఖ ప్రయోజనాలు ఉన్నాయని, దుర్వినియోగం చేయవద్దని తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం 'విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ బహుమతిని వల్లెపు రూప, ద్వితీయ బహుమతిని దేరం గుల ఈశ్వర్ బాబు, తృతీయ బహుమతిని వీకే రమదాం దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.

ముమ్మరంగా వరి కోతలు

చాట్రాయి, న్యూస్‌టుడే: దిత్వా తుపాను నేపథ్యంలో వాతావరణంలో మార్పులున్నా వరి కోతలను పూర్తి చేయాలనే తాపత్రయంతో రైతులు ఉన్నారు. చాట్రాయి మండలంలో 12,500 ఎకరాల్లో వరి సాగు చేయగా 50 శాతం కోతలు పూర్తి చేశారు. వాతావరణ మార్పులతో కోతలను వాయిదా వేసినా.. వరి జబ్బులకు కోసం కోతలు చేపట్టారు. ఏదో ఒక రకంగా కోసిన ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రాలకు తరలించాలనే హడావుడిలో రైతులున్నారు. భారీ వర్షమొస్తే మరింత ఆలస్యమవుతుందనే భయంతో కోతలకే మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలిస్తే వారం రోజుల్లో ఖరీఫ్ కోతలు పూర్తయ్యే అవకాశముంది.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

నియామక పత్రాలను చూపుతున్న విద్యార్థులు, చిత్రంలో ప్రిన్సిపల్, పలు కంపెనీల ప్రతినిధులు

కైకలూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయి ఎదగాలని వైవీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో ఫ్రాంక్లిన్ టెక్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహించారు. పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరు కాగా 156 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఆయా సంస్థలు నిర్వహించిన రాత పరీక్ష, ఇంటర్వ్యూల్లో 35 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఫ్రాంక్లిన్ సంస్థ సీఈవో శివ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అడపా కేదారి, అధ్యాపకులు జగన్‌మోహన్‌రావు, జలబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకం: డీవైఈవో

ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న సుధాకర్

ముసునూరు, న్యూస్‌టుడే: ఒత్తిడి, ఆందోళనకు గురికావద్దని ఆత్మవిశ్వాసంతో పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని నూజివీడు డిప్యూటీ ఈవో సుధాకర్ సూచించారు. బుధవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. దస్త్రాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమన్నారు. శత శాతం ఉత్తీర్ణత ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సబ్జెక్టుల్లో మార్పులు ఎలా సాధించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రాంగణం పరిసరాలు పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లతో అధ్వానంగా ఉండటంతో ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రాంగణాన్ని శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఎంఈవో సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని నూజివీడు ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్ తెలిపారు. బుధవారం నూజివీడు ఎస్ఆర్ఆర్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల చదువులు ఏ విధంగా సాగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల కష్టాలు గేటు బయట వదిలి, పాఠశాల నుంచి చదువును ఇంటికి తీసుకువెళ్లాలని ఉద్బోధించారు. ప్రధానోపాధ్యాయిని డీవీఎల్ పుష్పలతను సత్కరించారు.

అధ్యయన పుస్తకాలతో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయులు

స్టడీ మెటీరియల్ వితరణ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని అన్నవరంలో సీనియర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎంఎస్ నాగరాజు 25 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయిని విజయకుమారి తెలిపారు. బుధవారం మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు. దీనికి ముందు మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్టడీ మెటీరియల్‌ను, క్రీడాకారులకు దుస్తులను అందించారు. ఈ సందర్భంగా నాగరాజును పాఠశాలలో ఘనంగా సత్కరించారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో.. మండవల్లి, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యూటీఎఫ్ అందిస్తున్న మోడల్ పత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సురేశ్ తెలిపారు. అయ్యవారి రుద్రవరం హెచ్ఎం పిచ్చోడు మాస్టారు ఆర్థిక సహాయంతో మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే పుస్తకాలను అందించారు. ఇందులో ఎంఈవో-2 రత్నసునాధం, ఇన్‌ఛార్జి హెచ్.ఎం. సుశాంతి, యూటీఎఫ్ నాయకులు ఆనంద్, రాజేశ్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి.. ముసునూరు, న్యూస్‌టుడే: పది విద్యార్థులు పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు అల్లాభక్షు అన్నారు. ముసునూరు మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ నాయకుడు అమ్ముల సుధాకర్, రాజేశ్వరి జ్ఞాపకార్థంతో 80 మంది విద్యార్థులకు అందించారు. దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. యూటీఎఫ్ గుడిమెళ్ల నాయకులు, పద్మ కిశోర్, పుల్లయ్య, జ్యోతి ప్రకాశ్ పాల్గొన్నారు.

మద్దాయికుంట పాఠశాలలో బాబూరాజేంద్రప్రసాద్ జయంతి వేడుకల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు

దేశం గర్వించదగిన నేత.. తొలి రాష్ట్రపతి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: దేశం గర్వించదగ్గ నేత భారత తొలి రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ అని ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు తెలిపారు. బుధవారం మర్రిబంధంలోని మద్దాయికుంట పాఠశాలలో బాబూ రాజేంద్ర ప్రసాద్ జయంతి నిర్వహించారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడి మృతికి సంతాపం

బసవ శంకరరావు (పాత చిత్రం)

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని తెదేపా పల్లెవాడ గ్రామ అధ్యక్షుడు మత్తి బసవశంకరరావు(67) బుధవారం మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో వైద్యుడు గుండె సంబంధిత శస్త్రచికిత్స చేశారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని తన కుమార్తె నివాసం వద్ద ఉన్న తరుణంలో అకస్మాత్తుగా కుప్ప కూలిపోయారు. ఆయనను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందగా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకువచ్చారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు సంతాపం ప్రకటించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు నివాళులర్పించారు.

మత్తు అనర్థం.. మాటలకే పరిమితం

గతంలో పోలీసుల దాడిలో పట్టుకున్న గుట్కా, ఖైనీ ప్యాకెట్లు

కైకలూరు, న్యూస్‌టుడే: పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైనీ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.. వీటికి బానిసలైతే ఆరోగ్యాన్ని హరించే స్థాయి.. కొన్నిశాఖల అధికారులు పలు అవగాహన సదస్సుల్లో తరచూ చెప్పే మాటలివి. క్షేత్రస్థాయిలో మత్తు పదార్థాల కట్టడి చర్యలు అంతమాత్రమే. ప్రభుత్వ నిషేధిత గుట్కా, ఖైనీ ప్యాకెట్ల విక్రయం జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. గత వైకాపా పాలనలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖను వీటి అమ్మకాలపై దాడులు చేయొద్దని చెప్పడంతో

యథేచ్ఛగా గుట్కాల విక్రయం

రెండున్నరేళ్లుగా వీటి నియంత్రణపై పర్యవేక్షణ కొరవడింది. పలు నియోజకవర్గాల్లో అడపాదడపా దాడులు చేస్తున్నా ఏడాదిలో పట్టుమని పది కేసులు నమోదైన దాఖలాలు లేవు. వీటి రవాణా, అమ్మకాలు ఆగకపోగా బహిరంగంగానే విక్రయాలు సాగిస్తున్నారు.

ఏజెంట్ల వ్యవస్థ..

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్న నిల్వలు అధికంగా ఉండటంతో గ్రామాలకు వీరి సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఏజెంట్లను నియమించి బడ్డీ దుకాణ యజమానులను ఆకర్షిస్తున్నారు. గుత్త బేరానికి సరకును నేరుగా దుకాణాల చెంతకే చేరవేసేలా ఒప్పందం చేసుకుంటున్నారు. ఎలాంటి బెదురు లేకుండా ద్విచక్ర వాహనాలపై దర్జాగా గుట్కా, ఖైనీలు సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం వీరికి నెలకు కమీషన్‌తో పాటుగా జీతం చెల్లిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో భారీగా ఆదాయం రావటంతో ఇబ్బందులను పక్కనపెట్టి ఈ వ్యాపారాన్నే ఎంచుకుని అక్రమ మార్గంలో రూ.లక్షలు సంపాదిస్తున్నారు.

యువత పెడదారి

గుట్కా, ఖైనీ అమ్మకాలపై ప్రభుత్వం నిషేధమున్నా.. న్యాయ స్థానాలు ఈ నిషేధాన్ని ఎత్తేశాయని వ్యాపారులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. దీంతో కిరణా దుకాణాల్లోనూ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తూ రూ.10 ఉన్న ఒక ప్యాకెట్‌ని రూ.30 నుంచి రూ.50 వరకు అమ్ముతున్నారు. సరదా కోసం కొందరు.. మత్తుకు అలవాటు పడి మరికొందరు యువత వీటికి బానిసలై పెడదారి పడుతున్నారు. సాయంత్రం వేళల్లో కైకలూరు మాగంటి కూడలి నుంచి సంత మార్కెట్ కూడలి వరకు పలు బడ్డీ దుకాణాల వద్ద పదుల సంఖ్యలో 20 ఏళ్లలోపు యువత గుట్కాలు నములుతూ కనిపిస్తుండటం విస్మయానికి గురి చేస్తుంది.

పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశాం..

గంజాయితో పాటు గుట్కా, ఖైనీ వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశాం. నిషేధిత పదార్థాలు విక్రయిస్తే పీడీ చట్టాలు నమోదు చేస్తాం. పాత వ్యాపారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. - రవికుమార్, సీఐ. కైకలూరు

ఇద్దరు బిడ్డలతో కలిసి వివాహిత అదృశ్యం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అత్తవారి ఇంటికి వెళ్తున్నానని పుట్టింటి వద్ద చెప్పి వెళ్లిన ఒక వివాహిత కుమారుడు, కుమార్తెతో కలిసి అదృశ్యమయ్యారు. రూరల్ ఏఎస్ఐ శ్రీనివాసరావు కథనం ప్రకారం.. మీర్జాపురానికి చెందిన దిమ్మిట ప్రసన్న కుమారికి గుడివాడ సమీపంలో తమిరిశకు చెందిన మురళీకృష్ణతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత నెల 14న పుట్టింటికి వచ్చి, 17న అత్తవారింటికి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లారు. ఇప్పటి వరకు అక్కడికి చేరలేదు. చాలాచోట్ల వెతికినా ప్రయోజనం లభించలేదని తండ్రి గోళ్ల రాజారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కుమారుడు కన్పించడం లేదని ఫిర్యాదు.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తన కుమారుడు రెడ్డి యువరాజు(21) మంగళవారం ఉదయం నుంచి కనిపించడం లేదని తల్లి రెడ్డి రంగమ్మ నూజివీడు రూరల్ పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. రూరల్ స్టేషన్ రైటర్ అజయ్‌బాబు కథనం ప్రకారం.. మండలంలోని మర్రికుంటకు చెందిన రెడ్డి యువరాజు సోమవారం తెల్లవారుజాము మూడు గంటల సమయంలో ఇంటి నుంచి పనికి అని చెప్పి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినప్పటికి ప్రయోజనం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటా: ఎమ్మెల్యే

కామినేనికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు, న్యూస్‌టుడే: తనపై ఎల్లలు లేని అభిమానాన్ని చూపే కైకలూరు నియోజకవర్గ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ భావోద్వేగ ప్రసంగం చేశారు. బుధవారం ఆయన జన్మదిన వేడుకలను నియోజకవర్గం వ్యాప్తంగా అభిమానులు, కూటమి నేతలు వైభవంగా నిర్వహించారు. స్థానిక ట్రావెలర్స్ బంగ్లాలో కామినేనికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాలుగు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ యంత్రాంగం, కొల్లేరు ప్రజానీకం భారీగా తరలివచ్చారు. అభిమానులు తెచ్చిన భారీ కేకులను కోసి కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ప్రజల ఎటువంటి కష్టం వచ్చిన పెద్ద కొడుకులా వెన్నంటే ఉంటానన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కామినేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడా దుస్తుల పంపిణీ.. మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం లింగాల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని సర్పంచి బోయిడి ధనలక్ష్మి, భాజపా మండలాధ్యక్షుడు సురేశ్‌లు విద్యార్థులకు క్రీడా దుస్తులు, వృద్ధులకు రగ్గులు అందజేశారు.

కలిదిండి, న్యూస్‌టుడే : కామినేని జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ఇందిరా కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసీ కమిటీ ఛైర్ పర్సన్ కురెళ్ల శిరీష, భోగేశ్వరరావు దంపతులు, కూటమి నాయకుడు జక్కుల విజయ్‌కుమార్ సహకారంతో 50 మంది చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు.

క్రీడలపై పట్టు సాధించాలి.. కైకలూరు, న్యూస్‌టుడే: యువత క్రీడలపై పట్టు సాధించాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని స్థానిక రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో మూడు రోజులుగా వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ ఆధ్వర్యంలో కామినేని రాజేశ్వరమ్మ మెమోరియల్ వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇందులో 32 జట్లు పాల్గొనగా బుధవారం నిర్వహించిన ఫైనల్స్‌లో కలిదిండి మండలం తాడినాడ, కైకలూరు, పెంచికలమర్రు, భుజబలపట్నం జట్లు తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

పథకాల గురించి వివరిస్తున్న వైద్యురాలు శాంతిశ్రీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం సాయంత్రం సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు దృష్టిసారించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగాలని, రైతులు ఎవరూ ఇబ్బంది పడకుండా చూడాలని వ్యవసాయశాఖకు సూచించారు. వైద్యురాలు శాంతిశ్రీ.. తమ శాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, ఏవో రమణారావు, డిప్యూటీ ఎంపీడీవోలు అశోక్, విజయ్‌భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు అల్లా భక్షు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం : మంత్రి



మాట్లాడుతున్న పార్థసారథి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు అన్ని విధాల అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి భరోసా కల్పించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో విభిన్న ప్రతిభావంతులను మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నిర్లక్ష్యం సహించేది లేదు.. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మంత్రి పార్థసారథి హెచ్చరించారు. ప్రజలకు సత్వర పారదర్శక సేవలను అందించాలని, ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం పర్యటనలో మంత్రి పలువురు అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసునూరు మండల ఈవోపీఆర్డీపై వచ్చిన ఫిర్యాదులపై మెమో జారీ చేయాలని, ముసునూరు నుంచి రిలీవ్ చేయవద్దని ఎంపీడీవోను మంత్రి ఆదేశించారు.

ప్రత్యేక శ్రద్ధ చూపాలి: న్యాయమూర్తి.. కైకలూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారిస్తే.. అన్ని రంగాల్లో పట్టు సాధించగల సత్తా వారికి ఉందని కైకలూరు సివిల్ కోర్టు సీనియర్ న్యాయమూర్తి వీవీఎన్‌వీ లక్ష్మి అన్నారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దివ్యాంగ చిన్నారులపై అనుచితంగా ప్రవర్తించినా, ఏదైనా న్యాయ సహాయం కావాలన్నా మండల న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించొచ్చని సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఎంఈవో శ్రీనివాసరావు, న్యాయవాదులు పిచ్చుకల పవన్ కాంత్, దేవరపల్లి శివప్రసాద్, హెచ్.ఎం. రామారావు, ఐసీఆర్పీ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థితో ముచ్చటిస్తున్న న్యాయమూర్తి లక్ష్మి

మహారాజశ్రీ కైకలూరు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.18/2022 ఇన్ ఓ.ఎస్. 120/2011
[illegible]
వేలం తేది: 09-01-2026
[illegible]
అధికారిక విలువ: 20,00,000/-
[illegible]
వద్దాది శ్రీరామచంద్రమూర్తి
94407 21746
కైకలూరు, ది 03-12-2025

(c) eenadu

ఒడ్డుకు వచ్చి.. గుడ్లు పెట్టి..

సంతానోత్పత్తికి తీరానికి ఆలివ్‌రిడ్లే తాబేళ్లు

గచ్చకాయలపోరలో గుడ్ల సంరక్షణకు ఏర్పాటుచేసిన ఇనుప వలలు

తాబేలు పిల్లలు

సంతానోత్పత్తి కోసం కోనసీమ జిల్లాలోని సముద్రతీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్ల రాకకు సమయం ఆసన్నమైంది. ఇవి జీవితకాలంతా సముద్రంలోనే గడిపినప్పటికీ గుడ్లుపెట్టడానికి మాత్రం ఒడ్డుకు వస్తాయి. సుదూర ప్రాంతాల నుంచి వేల మైళ్ల దూరం ప్రయాణించి డిసెంబరు-మే నెలల మధ్య తీరానికి చేరుకుంటాయి. ఇసుకలో లోతుగా గోతులు తవ్వుకుని గుడ్లు పెడతాయి. ఈ నేపథ్యంలో వీటి సంరక్షణకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటుచేసి నలుగురు చొప్పున వాలంటీర్లను నియమిస్తారు. ఇనుప నెట్లను ఏర్పాటు చేస్తారు. గుడ్లను జాగ్రత్తగా సేకరించి నెట్లలో గుంతలు తీసి ఇసుకతో కప్పివేస్తారు. గుడ్లు నుంచి బయటకు వచ్చిన పిల్లలను ఎప్పటికప్పుడు సముద్రంలోకి వదులుతారు.
–న్యూస్‌టుడే, కాట్రేనికోన

సంరక్షణ కేంద్రాలు ఇవే.. కాట్రేనికోన మండలం: గచ్చకాయలపోర, శాక్రమెంటో తీరం, నీలరేవు
ఉప్పలగుప్తం మండలం: ఎస్.యానాం, వాసాలతిప్ప

సముద్ర హితకారిణిలు

సముద్రంలోని వివిధ రకాల వ్యర్థాలను ఇవి ఆహారంగా తీసుకొని సముద్ర జలాలను శుభ్రం చేస్తుంటాయి. జెల్లీఫిష్‌లను ఇవి ఆహారంగా తీసుకోవడంతో చిన్నచిన్న చేపల సంఖ్య వృద్ధి చెందుతోంది. అడ్డదిడ్డంగా పెరిగే సీగ్రాస్‌ను తినడంతో సీగ్రాస్ బెడ్ ఏర్పడుతుంది. చేపలు దీనిపై గుడ్లు పెట్టేందుకు వీలు ఏర్పడుతోంది. సముద్రంలో ఆక్సిజన్ పెంచేందుకు ఉపయోగపడతాయి. అందుకే వీటిని సీ క్లీనర్లు అని పిలుస్తారు.

ప్రాణాలతో చెలగాటం..!

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, మసీదు సెంటర్, తుని పట్టణం, న్యూస్‌టుడే

ఆసుపత్రులకు అనుమతులుండవు.. రోగులకు వైద్యం అందించే అనుభవం ఉండదు.. అయినా నాడి పట్టేస్తున్నారు. ఆపరేషన్లు చేసేస్తున్నారు. చికిత్స కోసం వచ్చేవారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు. లింగనిర్ధారణ నేరమని తెలిసినా కొన్ని స్కానింగ్ సెంటర్లు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. జిల్లాలో ఈ ఏడాది వైద్యారోగ్యశాఖ అధికారులు చేపట్టిన తనిఖీల్లో చాలా లోపాలు వెలుగుచూశాయి. జిల్లాలోని 230 పైగా స్కానింగ్ కేంద్రాల్లో పదిశాతం నిబంధనలు పాటిస్తున్న దాఖలాలు లేవు. అయిదు నెలల కిందట హైదరాబాద్‌లో సృష్టి ఐవీఎఫ్ సెంటర్‌పై కేసు నమోదైన తర్వాత మన రాష్ట్రంలోనూ చేపట్టిన తనిఖీల్లో ప్రైవేటు ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ల మాయాజాలం గుర్తించారు.

అనుమతుల్లేకుండానే నాడి పడుతున్న వైనం

నిబంధనలు ఏం చెబుతున్నాయంటే

● ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు జిల్లా వైద్యారోగ్యశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ఏటా రెన్యువల్ చేయించుకోవాలి. ● ల్యాబ్‌ల్లో పరీక్షల వారీగా రేట్ల పట్టిక ప్రదర్శన చేయాలి.. ● అర్హత కలిగిన వైద్యులు, సిబ్బంది ద్వారానే సేవలందించాలి. ● తాము స్కానింగ్ చేసే మహిళల వివరాలను 'ఫాం-ఎఫ్'లో భర్తీ చేసి డీఎంహెచ్‌వో కార్యాలయానికి పంపించాలి.

తునిలో ఇటీవల ప్రైవేటు ల్యాబ్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

జిల్లాలో ఈ ఏడాది సీజ్ చేసిన వాటి వివరాలు

ఆసుపత్రులు 06
ల్యాబ్ 01
స్కాన్ సెంటర్లు 02
దంత వైద్యశాలలు 02

తునిలో నాలుగు ప్రైవేటు ఆసుపత్రులు, ఒక దంత వైద్యశాల, ప్రైవేటు ల్యాబ్, కాకినాడలో ప్రైవేటు ఆసుపత్రి, డెంటల్ హాస్పటల్, ఐవీఎఫ్ సెంటర్, స్కానింగ్ సెంటర్, తొండంగి మండలం పెరుమాళ్లపురంలో ఒక ఆసుపత్రి సీజ్ చేశారు.

రిజిస్ట్రేషన్లు లేకుండానే..

● కాకినాడలో రెండు నెలల కిందట ఓ ప్రైవేటు దంత వైద్యశాలలో పన్ను తీయించుకున్న మహిళ మృతి చెందడంపై విచారణ చేయగా ఈ ఆసుపత్రికి రిజిస్ట్రేషన్ గడువు ముగిసిందని తేలింది. ● తునిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిని గత నెల 17న తనిఖీ చేశారు. రిజిస్ట్రేషన్లు లేకపోవడం, రెన్యువల్ చేయించుకోకపోవడంతో తాళం వేశారు.

'ఆసుపత్రులు, ల్యాబ్‌ల నిర్వహణపై డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నాం. అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచాం. టోల్‌ఫ్రీ నంబరు 18004253365, వాట్సాప్ నంబరు 9494113365కు ఫోన్ ద్వారా లేదా లిఖిత పూర్వకంగా తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం.' అని డీఎంహెచ్‌వో నరసింహానాయక్ తెలిపారు.

వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిద్దాం

● పంట మార్పిడి, మేలైన పరిశోధనలతో ఫలితాలు
-'రైతన్నా మీ కోసం'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు, రాజమహేంద్రవరం, నల్లజర్ల, దేవరపల్లి, కొవ్వూరు పట్టణం, గోపాలపురం: "కాఫీ నుంచి కోకో వరకు.. బత్తాయి నుంచి బొప్పాయి వరకు.. పట్టు నుంచి పసుపు వరకు.. అగ్రికల్చర్ మొదలు హార్టికల్చర్, ఆక్వా వరకు.. సాగులో వినూత్న ఆలోచనలకు ఈ కార్యక్రమం వేదిక కావాలి" అని 'రైతన్నా మీ కోసం' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులతో మమేకమయ్యారు. పంట మార్పిడి జరగాలన్నారు. రాయలసీమలో ఉద్యాన, కోస్తాలో ఆక్వాకల్చర్, పప్పుధాన్యాలు, మిరియాలు, వక్క, సాగు వైపు వెళ్లాలన్నారు. కోకో పరిశ్రమలు రావాల్సి ఉందన్నారు. త్వరలోనే ప్రణాళికలు చేసి రైతు సేవా కేంద్రాలను అనుసంధానం చేస్తామన్నారు.

స్టాళ్లను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే మద్దిపాటి

ఆ నాలుగు పంటలతో రూ.2.75 లక్షల ఆదాయం

సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఉపయుక్తంగా ఉండే పరికరాలను చేయాలని శాస్త్రవేత్తలు, అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. కొబ్బరి ఆధారంగా బహుళ పంటల ప్రయోగాత్మకంగా చేసి ఫలితాలు అందుకున్నారు. ఆయిల్‌పామ్‌లో మిరియాలు, కోకో, వక్క, తదితర అంతరపంటలు కలిపి సాగుచేస్తే ఎకరానికి రూ.2.75 లక్షలు వస్తున్నాయన్నారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు. కొబ్బరి 'నీరా', బెల్లంతో తయారైన పదార్థాలను రుచి చూశారు.

ఉపన్యాసాలు వద్దు.. వాస్తవాలు చెప్పండి

ముఖాముఖిలో తొలుత వ్యవసాయ సహాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ స్థానికంగా బోర్ల కింద 500 ఎకరాల వరి సాగు ఉందని, అక్కడ ఆయిల్‌పామ్ వేస్తే బాగుంటుందని, ప్రభుత్వం రాయితీ ఇస్తుందని సూచిస్తే రైతులు అంగీకరించారన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.1.26 లక్షలు వస్తుందనగా.. నిజమేనా అని సీఎం రైతులను ప్రశ్నించారు. కాదని వారు చెప్పడంతో ఉపన్యాసాలొద్దని, వాస్తవాలు చెప్పాలని అతనికి సూచించారు.

కార్యక్రమానికి హాజరైన వివిధ ప్రాంతాల రైతులు

వైభవంగా హనుమద్ వ్రత పూజలు

హనుమద్ వ్రతం సందర్భంగా కాకినాడలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులు, గంగసింధూరంతో అర్చనలు చేశారు. పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. వ్రత పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నగరంలోని మెయిన్‌రోడ్డు రామాలయంలో అభయాంజనేయస్వామి విశేష అలంకారంలో దర్శనమిచ్చారు. – న్యూస్‌టుడే, గాంధీనగర్

ఆక్రమణలపై కొరడా..!

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఆక్రమార్కుల చెరలో చిక్కుకున్న ప్రభుత్వ స్థలాల లెక్కలను అధికారులు తేల్చుతున్నారు. వైకాపా హయాంలో కాకినాడ నగరంలో ఆక్రమణలకు గురైన వాటికి విముక్తి కల్పిస్తున్నారు. నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఇప్పటికే రెండు సార్లు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సాంబమూర్తినగర్‌లో ఆక్రమణకు గురైన బాల వెంకటేశ్వరస్వామి దేవాలయ భూమిని గతనెలలో స్వాధీనం చేసుకున్నారు. తాజాగా బుధవారం పళ్లంరాజు నగర్‌లో గ్రీన్ బెల్ట్ స్థలం ఆక్రమణలను తొలగించారు. నగరంలో మరి కొందరు కబ్జాదారులపైనా దృష్టిసారించారు.

కబ్జా కోరల నుంచి రూ.కోట్ల ప్రభుత్వ స్థలానికి విముక్తి

పళ్లంరాజు నగర్‌లో పొక్లెయిన్‌తో ఆక్రమ కట్టడం తొలగింపు

గత ప్రభుత్వంలో అధికారం అడ్డుపెట్టుకుని నగరంలో రూ.కోట్ల విలువైన పురపాలక, సర్కారీ స్థలాలను కబ్జా చేశారు. నకిలీ పట్టాలతో పాగా వేసి దర్జాగా అమ్మకాలు చేశారు. వైకాపాకు చెందిన ఓ మహిళా ప్రజాప్రతినిధి పళ్లంరాజు నగర్‌లోని గ్రీన్‌బెల్ట్ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించారు.

కంచె వేసి.. షెడ్డు నిర్మించేశారు..

ఆర్వీ నంబరు 134/90లో రూ.4 కోట్ల విలువ చేసే వెయ్యి గజాల స్థలం చుట్టూ కంచె వేసి లోపల షెడ్డును నిర్మించారు. అప్పట్లో దీనిపై ఫిర్యాదులు వచ్చినా సంబంధిత యంత్రాంగం చోద్యం చూసిందే తప్ప, చర్యలు చేపట్టలేదు. ఇటీవల ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారిగా ఉన్న కలెక్టర్ షాన్‌మోహన్ చర్యలకు ఉపక్రమించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ ఆదేశాల మేరకు డీసీపీ కృష్ణారావు, ఏసీపీ రామ్మోహన్ సిబ్బందితో వెళ్లి గ్రీన్‌బెల్టులో ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణ కట్టడాన్ని కూల్చివేశారు. ఆక్రమణలకు గురైన పార్కు, రోడ్డు స్థలాలను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టారు. గతంలో ఓ మాజీ ప్రజాప్రతినిధి అనుచరుడు సాంబమూర్తినగర్, రెవెన్యూ కాలనీల్లో 80 అడుగులరోడ్డు, సామాజిక స్థలాలను ఆక్రమించి భవనాలను నిర్మించారు. వాటిపై ప్రస్తుతం కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. అటువంటి వాటిపైనా చర్యలు తీసుకునే దిశగా యంత్రాంగం సమాయత్తమవుతోంది.

పతాక నిధి.. సాయుధ దళాలకు పెన్నిధి

విరాళాన్ని అందజేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సాయుధ దళాల పతాక నిధికి ఉద్యోగులు, వివిధ సంస్థలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అసిస్టెంట్ కలెక్టర్ మనీషా పిలుపునిచ్చారు. ఈనెల 7న నిర్వహించనున్న పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్‌లో అసిస్టెంట్ కలెక్టర్ ప్రారంభించారు. ఆమె మొదటి విరాళాన్ని అందజేశారు. ఈ నిధిని యుద్ధంలో గాయపడిన వారికి పునరావాసం కల్పన, సర్వీసులో ఉన్న సిబ్బంది కుటుంబసభ్యుల సంక్షేమం, మాజీ సైనికుల పునరావాసం, సంక్షేమం, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ఉపయోగిస్తారని, ప్రజలు స్పందించాలని కోరారు. జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్‌కే నవాబ్‌జాన్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు అడపా శంకర్, కెనడీ, విక్టర్, త్రినాథ్, ఈశ్వరుడు, జీవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బడికి రండి.. బాలల భవితపై చర్చిద్దాం

5న పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

విద్యావ్యవస్థలో లోపాలను చక్కదిద్దుతూ, చిన్నారుల భవిష్యత్తును మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయిస్తోంది. ఈ నెల 5న అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం(పేరెంట్స్, టీచర్స్ మీటింగ్స్)లను నిర్వహిస్తోంది.
– న్యూస్‌టుడే, గండేపల్లి

పీటీఎంకు తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లాలో ఇలా..

స్థాయి	పాఠశాలలు	విద్యార్థులు
ప్రాథమిక	1,259	51,256
ప్రాథమికోన్నత	104	14,319
ఉన్నత	256	97,387

మార్కులు, పురోగతిపై చర్చ..

ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ సమావేశం జరుగుతుంది. పాఠశాలల్లో ఇప్పటి వరకు జరిగిన పరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులపై చర్చిస్తారు. ఇంకా మంచి మార్కులు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద ఏం చేయాలనే విషయాలు తెలియజేస్తారు. పాఠశాలలో అమలు చేస్తున్న భోజనం, అందజేసిన విద్యాకిట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటారు.

పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

సమావేశం అనంతరం పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై చర్చిస్తారు. విద్యార్థులకు ఇప్పటి వరకు వచ్చిన మార్కుల ఆధారంగా వారిని ఏ, బీ, సీ గ్రేడ్‌లుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. నూతనంగా ప్రవేశపెట్టిన లీప్ యాప్‌ను విద్యార్థుల తల్లిదండ్రుల చరవాణుల్లో డౌన్‌లోడ్ చేయిస్తారు. పిల్లలకు అందించాల్సిన ప్రోత్సాహం, కల్పించాల్సిన సౌకర్యాలు తదితర వాటిపై తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో చర్చిస్తామని కాకినాడ డీవైఈవో సత్యనారాయణ పేర్కొన్నారు.

ఏఐ.. అర్హులెవరో చెప్పేయ్!

గృహ లబ్ధిదారుల నిర్ధారణలో వినియోగం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి నిజమైన అర్హులకే చేకూరాలని అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నారు. అందులో భాగంగా గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపికలో ఏఐ విధానాన్ని తీసుకువస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-2.0(గ్రామీణ్) కింద 2025-26కు సంబంధించి సొంత స్థలాలున్న పేదలకు పెద్ద సంఖ్యలో ఇళ్లను మంజూరు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి యూనిట్ విలువ రూ.2.50 లక్షలు ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో గతంలో నిర్వహించిన డిమాండ్ సర్వే ఆధారంగా ఆవాస్+ యాప్‌తో సరిపోల్చింది. గుర్తించిన లబ్ధిదారులను దాదాపుగా అర్హులుగా తేల్చారు. దీనిలో ఇంకా లోపాలను వెలికితీసేందుకు తాజాగా ఏఐ విధానాన్ని అమల్లోకి తెచ్చారు.

సమీక్షకు హాజరైన హౌసింగ్ ఇంజినీర్లు

జిల్లాలో 23,323 మంది లబ్ధిదారులను గుర్తించగా, వీరిలో కొంత మంది ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేదు. కొన్ని పునాదులు, లింటల్‌స్థాయి వరకు పూర్తి చేశారు. కొందరు శ్లాబులు వేశారు. వీరంతా అర్హులా.. కాదా.. అనర్హులు ఉన్నారా.? అనే కోణంలో ఏఐ ఆధారిత టెక్నాలజీతో ఆవాస్+ యాప్‌లో వివరాలను సరిపోల్చనున్నారు. దీనిపై బుధవారం హౌసింగ్ పీడీ ఎన్‌వీవీ సత్యనారాయణ ఇంజినీర్లతో సమీక్షించారు.

మొత్తం 23,323 మంది

రెండు స్థాయిల్లో పరిశీలన

లబ్ధిదారుల వివరాలను ఏఐతో సరిపోల్చిన తర్వాత అనర్హులను గుర్తించినా, మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. మండల, జిల్లా స్థాయిలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేశారు. జాబితాపై వీరు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, అర్హత గుర్తిస్తే.. వారికి కూడా మంజూరు చేసే అవకాశముంది.

రక్షణ కల్పించండి సారూ!

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలోని సముద్రకోత బారిన పడే గ్రామాల్లో కోనపాపపేట ఒకటి. ఇప్పటికే రహదారి వెంట ఉన్న గ్రామం చాలా వరకు కరిగిపోయింది. ఇటీవల మూడు రోజులుగా ఎగసిపడుతున్న కెరటాల ప్రభావంతో మరికొన్ని గృహాలు కోతకు గురై నేలకూలాయి. గ్రామ భూభాగం కూడా పది అడుగుల పైబడి లోతుకు కోతబారిన పడడంతో గృహాలు పునాదులతో సహా నేలకూలుతున్నాయి. గతకొన్నేళ్లుగా సమస్య నానాటికీ పెరిగిపోయి గ్రామం కరిగిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

రాఘవమ్మ చెరువుకు కాలుష్య కాటు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పరిశ్రమలు రావడం ఎంతో మంచిదే. చుట్టు పక్కల యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. దీంతోపాటు కాలుష్య నిబంధనలను పాటించాలి. పరిశ్రమల్లో వినియోగించిన నీటిని బయటకు విడిచిపెట్టకుండా ప్రత్యేకంగా చెరువులు ఏర్పాటు చేసుకొని అందులో నిల్వ ఉంచుకోవాలి. వాటిని పెద్దాపురం మండలంలోని చుట్టు పక్కలకు చెందిన పరిశ్రమల యజమానులు పట్టించుకోకపోవడంతో జలాలు కలుషితమై జీవరాసులు మృత్యువాత పడుతున్నాయంటూ రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

174 ఎకరాల విస్తీర్ణంలో..

పెద్దాపురం మండలం ఆర్బీపట్నం గ్రామానికి ప్రారంభంలో సుమారు 174 ఎకరాల విస్తీర్ణంలో రాఘవమ్మ చెరువు ఉంది. ఇది మండలంలోనే అతి పెద్దది. ఆర్బీపట్నం నుంచి ఆర్బీకొత్తూరు, వాలుతిమ్మాపురం సరిహద్దు వరకు ఉంటుంది. దీని కింద ఆర్బీకొత్తూరు, ఆర్బీపట్నం రెండు గ్రామాలకు చెందిన సుమారు 500 ఎకరాల పంటలు సాగవుతాయి. ఈ చెరువులో గ్రామానికి చెందిన దళితులు చేపలు పెంచుకుని ఆదాయం పొందుతారు. చేప రుచిగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేస్తుంటారు.

కాలువల ద్వారా చెరువులోకి వెళ్తున్న పరిశ్రమల కాలుష్య జలాలు

చేపల మృత్యువాత..

పెద్దాపురం పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల నిర్వాహకులు కాలుష్య జలాలను విడిచిపెట్టడంతో చెరువులోని నీరు కలుషితమై చేపలు మృత్యువాతపడి దీనిపై ఆధారపడిన దళితులు ఉపాధిని కోల్పోవడంతో పాటు నష్టాలను చవిచూస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు గత మే నెలలో ఫిర్యాదు చేస్తే వచ్చి నీటి శ్యాంపిల్స్ తీసుకొని వెళ్లారే తప్పా పట్టించుకోలేదన్నారు.

ఇటీవల పరిశీలించాం..

చుట్టు పక్కల పరిశ్రమల వారు పరిశ్రమల్లో వినియోగించిన జలాలను శుద్ధిచేసుకొనే ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నాయి. పరిశ్రమల నుంచి కాలుష్య జలాలు చెరువులోకి రానేరావు. కేవలం పై భాగం నుంచి మురుగునీరు వస్తుంది. ఇటీవల ఫిర్యాదులు రావడంతో స్వయంగా వెళ్లి పరిశీలించాం.
- శంకరరావు, కాలుష్య నియంత్రణ మండలి అధికారి, కాకినాడ

యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సీడాప్, డీడీయూజీకేవై సౌజన్యంతో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు డీఆర్‌డీఏ-సెర్ప్ పీడీ జి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. సామర్లకోట, రాజమహేంద్రవరం, కాకినాడ గ్రామీణంలోని వాకలపూడి, మధురానగర్, ముమ్మిడివరంలోని ఎయిమ్స్‌లో వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. పదో తరగతి చదివి 19 నుంచి 30 ఏళ్లలోపు యువతీ, యువకులు అర్హులని, ఈ నెల 5 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. వివరాలకు 7891349691, 9030924569, 9493102417 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

విమాన సర్వీసులకు అవాంతరం!

కోరుకొండ, న్యూస్‌టుడే: చలి తీవ్రతతో ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి బుధవారం పలు విమాన సర్వీసుల రాకపోకలు ఆలస్యంగా జరిగాయి. దిల్లీ విమాన సర్వీసు రెండున్నర గంటలు, ముంబయి, హైదరాబాద్ సర్వీసులు సుమారు రెండు గంటలు చొప్పున ఆలస్యంగా నడిచాయని సమాచారం.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అలవాటు.. అక్రమానికి రూటు

గంజాయి రవాణా నిందితుల్లో యువకులే ఎక్కువ

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

● ఇటీవల లారీలో రవాణా చేస్తున్న 213 కిలోల గంజాయిని జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకుని, గూడ్స్ వాహనాన్ని సీజ్ చేశారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, వారిలో 21 ఏళ్ల యువకుడు ఉన్నాడు.

● గతనెలలో కొత్తకాకినాడలో గంజాయి పంచుకుంటున్న అయిదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో కాకినాడకి చెందిన 21 నుంచి 25 ఏళ్ల వయస్సు గల నలుగురు యువకులున్నారు. వీరంతా గంజాయికి బానిసయ్యారు.

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. వినియోగం కూడా పెరుగుతుంది. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నా ఎక్కడా ఆగడం లేదు. నిందితుల్లో ఎక్కువమంది యువకులే ఉంటున్నారు. తొలుత దీనికి బానిసలై.. తర్వాత సులువుగా డబ్బులు సంపాదించాలని అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.

గత రెండేళ్లలో జిల్లాలో ఇలా..

ఏడాది	కేసులు	నిందితులు	సీజ్‌చేసిన గంజాయి కిలోల్లో	సీజ్‌చేసిన వాహనాలు
2024	35	101	1342.183	26
2025 (ఇప్పటివరకూ)	38	127	2076.488	33

ఏజెన్సీల నుంచి...

ఒడిశా, విశాఖ ఏజెన్సీ ప్రాంతాల్లో కిలో రూ.2 వేల నుంచి రూ.3 వేలకు వీరు కొనుగోలు చేస్తున్నారు. ఒకసారి తెచ్చుకుని కొన్ని రోజుల పాటు వినియోగిస్తూ మత్తులో ఉంటున్నారు. తర్వాత తెలిసిన వారికి, స్నేహితులకు ప్యాకెట్లు, కాగితపు పొట్లాల్లో పెట్టి రూ.100 నుంచి రూ.1000 ధరకు అమ్ముతున్నారు. మత్తుకు బానిసవడమే కాకుండా వ్యాపారంగా మలుచుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

నిఘా పెడుతున్నాం..

యువత మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి వినియోగించినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలుంటాయి. ఇప్పటికే వందల మందిని అదుపులోకి తీసుకున్నాం. పోలీసులతో పాటు ఈగల్ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నాం.
- బిందుమాధవ్, ఎస్పీ

(c) eenadu

కార్యశాలలో మాట్లాడుతున్న డాక్టర్ సత్యాజీరావు

వరద నీటి నివారణకు అధునాతన సాధనాలు అవసరం

కాకినాడ కలెక్టరేట్: దేశంలో అత్యంత ప్రమాదకరంగా ఉన్న పట్టణ వరద నీటి నివారణకు అధునాతన సాధనాలు అవసరమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ డైరెక్టర్ డాక్టర్ వైఆర్ సత్యాజీరావు పేర్కొన్నారు. కాకినాడలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ కార్యాలయంలో పట్టణ వరదలు-నీటి నిర్వహణ, పట్టణ వరదలపై వాతావరణ మార్పులు అనే అంశాలపై మూడు రోజులు శిక్షణ కార్యశాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో గతంలో నదీ వరదలను ఎదుర్కొనేవారని, ప్రస్తుతం వేగవంతమైన, ప్రణాళిక లేని పట్టణీకరణతో పట్టణ వరదలు ప్రధాన ఆందోళనగా మారాయన్నారు. దీనివల్ల సవాళ్లను ఆయన వివరించారు. జేఎన్‌టీయూకే ఆచార్యులు డాక్టర్ పి.ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ దేశంలో విస్తృత వరద పరిస్థితిని తెలియజేశారు. కాకినాడ నగరం ముంపు సమస్య, ఇందుకు కారణాలు, నివారణ చర్యలను వెల్లడించారు. ఆర్.వెంకటరమణ, డాక్టర్ వీఎస్ జయకాంతన్, డాక్టర్ వై.శివప్రసాద్, కాకినాడ నగరపాలక సంస్థ పర్యవేక్షక ఇంజినీరు పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తులే వాడపల్లంతా.. శ్రీహరే మనసంతా

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో తిరుమంగైయాళ్వారు తిరునక్షత్ర ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ద్రవిడ వేదపారాయణం, పల్లకి సేవ, నీరాజన మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను పండితులు రమణీయంగా జరిపించారు. శ్రీవారికి అష్టోత్తర శతనామావళి పూజ, నిత్యకల్యాణం జరిగాయి. భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

అష్టోత్తర పూజల్లో భక్తజనం, (అంతర చిత్రం) పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వామి

అంతర్వేదిలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ సూపరింటెండెంట్ విజయసారథి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు.

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెనుతురుమల్లి గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి దేవస్థానం అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. వేదపండితులు శేషవస్త్రం కప్పి వేదాశీర్వచనం, స్వామివారి జ్ఞాపిక అందజేశారు. తహసీల్దార్ టీఆర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న సూపరింటెండెంట్

నేడు భీమేశ్వరాలయంలో దత్తజయంతి పూజలు

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వరాలయంలో గురువారం దత్తజయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో నీలకంఠం తెలిపారు. ఉదయం 8 గంటలకు దేవస్థాన అర్చకులు, వేదపండితులు స్వామివారికి అభిషేకాలు, భక్తులకు ప్రసాదవితరణ కార్యక్రమం ఉంటుందని, భక్తులు విచ్చేసి దత్తాత్రేయస్వామిని దర్శించుకోవాలన్నారు.

చేబ్రోలు పీహెచ్‌సీకి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలం చేబ్రోలు పీహెచ్‌సీకి పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని బుధవారం నియమించారు. చేబ్రోలు పీహెచ్‌సీలో మంగళవారం తెల్లవారుజామున సిబ్బంది లేక వైద్యం కోసం వచ్చిన ఇమంది మాణిక్యం మృతిచెందిన ఘటన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నరసింహనాయక్ ఆదేశాల మేరకు వైద్యుడు, సిబ్బంది విధుల్లో చేరారు. చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యుడు సాయి రతన్‌ను సస్పెండ్ చేయగా, ఆస్థానంలో తాళ్లరేవు పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్‌కుమార్ డిప్యుటేషన్‌పై వచ్చి బాధ్యతలు చేపట్టారు. గాడిమొగ పీహెచ్‌సీలో ఫార్మసిస్ట్‌గా పనిచేస్తున్న కె.పుష్పను డిప్యుటేషన్‌పై నియమించగా విధుల్లో చేరారు. శంఖవరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి డిప్యుటేషన్‌పై వెళ్లిన కె.కుమార్ బాబును చేబ్రోలు పీహెచ్‌సీకి రప్పించారు. విరవ పీహెచ్‌సీలో ఎఫ్ఎన్‌వోగా పనిచేస్తున్న మహాలక్ష్మి డిప్యుటేషన్‌పై చేబ్రోలు పీహెచ్‌సీకి వచ్చారు.

మీ ఇంటి వరకు విద్యుత్తు తీగలు..

ఏపీఈపీడీసీఎల్ కొత్త పథకంతో వినియోగదారులకు ఊరట

న్యూస్‌టుడే, మండపేట

చిరువ్యాపారి సురేష్ తన ఇంటికి 50 మీటర్ల దూరంలోని ఓ స్థలం కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. ఆయనతో పాటు మరికొంత మంది భవిష్యత్‌లో ఇళ్లు నిర్మించుకోవాలని అక్కడే స్థలాలు తీసుకున్నారు. విద్యుత్ కనెక్షన్ కోసం సురేశ్ దరఖాస్తు చేసుకోగా సమీపంలోని స్తంభం నుంచి 30 మీటర్లకు పైగా దూరంలో ఉందని అదనంగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు స్తంభాలు వేసుకోవాలని అధికారులు చెప్పారు. కనెక్షన్, సర్వీసు ఛార్జీలతో కలిపి సుమారు రూ.1.60 లక్షల వరకు చెల్లించాలని లెక్కలు వేశారు. దీంతో ఆయన అప్పుచేసి ఆ మొత్తం చెల్లించాల్సి వచ్చింది.

కొత్త పథకంలో..: వినియోగదారులకు ఊరట కలిగించేలా కొత్త విద్యుత్ కనెక్షన్ పథకాన్ని ఏపీఈపీడీసీఎల్ అమల్లోకి తెచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాజాగా ప్రవేశపెట్టిన ‘ఈజ్ ఆఫ్ లివింగ్’ కార్యక్రమం ద్వారా విద్యుత్తు వినియోగదారులపై అదనపు భారాన్ని తగ్గించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ జారీచేసిన రైట్స్ ఆఫ్ విద్యుత్ కన్స్యూమర్స్ రూల్స్ 2020కి అనుగుణంగా ఏపీఈఆర్సీ కొన్ని మార్పులు చేసింది. స్థిరమైన ఛార్జీలతో పాటు పారదర్శకంగా కొత్త కనెక్షన్లు జారీచేస్తారు.

కొత్త స్తంభం ఏర్పాటుచేసే పనిలో సిబ్బంది

వినియోగదారులకు మేలు..

పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడైనా కొత్తగా కనెక్షన్ కోరే వినియోగదారులకు కిలోమీటరు దూరంలో ఉన్నా స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగానే ఏర్పాటుచేస్తారు. కేటగిరీ వారీగా వినియోగదారులు చెల్లించాల్సిన ఛార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

కేటగిరి	వినియోగదారులు	లోడు (వాట్లలో)	రుసుము (రూ.లలో)
1	(ఎల్‌టీ) గృహాలు	0-500	800
		501-1000	1500
2	వాణిజ్యం	0-250	600
		251-500	1000
3	చిన్న పరిశ్రమలు	0-208	2,000
		209కి పైగా	12,600
4	సర్వీసులు	0-20 కేవీ	2,000
		20-150 కేవీ	12,600

11కేవీ హెచ్‌టీ సర్వీస్: పెద్ద పరిశ్రమలు 75 కేవీ నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4,400 (ట్రాన్స్‌ఫార్మర్ వినియోదారుడే ఏర్పాటు చేసుకోవాలి)

ఇది నిరంతర ప్రక్రియ..

నెల రోజుల క్రితం కొత్త విధానం అమల్లోకి వచ్చింది. జిల్లాలో మొత్తం 5.60 లక్షల గృహ వినియోగదారులు ఉండగా రోజుకు 300 వరకు కొత్త విధానంలో కనెక్షన్లు ఇస్తున్నాం. పట్టణాలు, గ్రామాల్లో ఎవరు దరఖాస్తు చేసుకున్నా సర్వీస్ ఛార్జీలు, స్తంభాల ఛార్జీలు లేకుండా పారదర్శకంగా కనెక్షన్ ఇచ్చేలా కేవలం లోడు ఆధారంగా రుసుములు చెల్లిస్తే సరిపోతుంది.

- బొల్లినేని రాజేశ్వరి, ఎస్ఈ, ఏపీఈపీడీసీఎల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

గురుకులాల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో బోధనకు గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి.రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర గురుకులాల్లో జేఎల్-కెమిస్ట్రీ(1), పీజీటీ-మ్యాథ్స్(2), పీజీటీ-ఇంగ్లిష్(1) పోస్టులకు పురుషులు, బాలికల గురుకులాల్లో జేఎల్-ఇంగ్లిష్(1), జేఎల్-జువాలజీ(1), జేఎల్-ఫిజిక్స్(1), జేఎల్-మ్యాథ్స్(1), పీజీటీ-సోషల్(1), టీజీటీ-ఫిజికల్ సైన్స్(2) పోస్టులకు మహిళా అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఈ నెల 6వ తేదీలోగా కాకినాడ కలెక్టరేట్‌లోని జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

పీఎంవీబీఆర్‌వై ప్రయోజనాలు పొందండి

గాంధీనగర్: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌ఓ) కాకినాడ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని రామారావుపేట గ్రాండ్ హోటల్‌లో ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన(పీఎంవీబీఆర్‌వై) పథకంపై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా పీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రాజేష్‌కుమార్ జే టాంక్ మాట్లాడుతూ పథకంలోని ప్రయోజనాలను తెలియజేశారు. యాజమాన్యాలు తమ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పిఎఫ్ పథకంలో నమోదు చేయించాలన్నారు. కోనసీమ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈ.వసంతలక్ష్మి, కాకినాడ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.వెంకటేష్ మాట్లాడుతూ హోటళ్ల యజమానులు విధిగా నమోదు చేయించుకోవాలన్నారు. సూపర్‌వైజర్ ఎన్.రమేష్, కె.హనుమంతరావు, ఎన్.సుజాత, కె.రవితేజ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పీఎఫ్ అధికారులు

తప్పు చేయకుండా శిక్షించడం తగదు

కాకినాడ కలెక్టరేట్, మసీదుసెంటర్: తుని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సర్జరీ కేసులో తన తప్పు లేకపోయినా.. ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించారని, పేద కుటుంబానికి చెందిన తనకు న్యాయం చేసి ఉద్యోగం ఇప్పించాలని స్టాఫ్‌నర్సు పి.పద్మావతి వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్వో జె.వెంకటరావుకు వినతి పత్రం అందజేశారు. ఆపరేషన్ థియేటర్‌లో స్టాఫ్‌నర్సు సహాయకురాలిగా మాత్రమే సేవలందిస్తుందని, ఇక్కడ జరిగే శస్త్రచికిత్సల్లో పూర్తి బాధ్యత వైద్యులకు ఉంటుందని పేర్కొన్నారు. తుని ఘటనలో నా తప్పు లేకపోయినా ఏకపక్షంగా విధుల నుంచి శాశ్వతంగా తొలగించడం అన్యాయమని విలపించారు. అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయంలోని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి(డీసీహెచ్) కె.మహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.స్వామి బాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.పద్మావతి, ఎస్ఎం వల్లీ, కోశాధికారి టి.రాణి పాల్గొన్నారు.

డీఆర్వోకు వినతి ఇస్తున్న స్టాఫ్‌నర్సు పద్మావతి, ప్రతినిధులు

నేడు డీడీవో కార్యాలయాలు ప్రారంభం

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలోని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీవో) కార్యాలయాలను గురువారం ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. కాకినాడ డివిజన్‌కు సంబంధించి కాకినాడ గ్రామీణం మండల పరిషత్తు కార్యాలయం, పెద్దాపురం డివిజన్‌కు సంబంధించి పాత ఎంపీడీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన డీఎల్‌డీవో కార్యాలయాలను ఆయన 11 గంటలకు ప్రారంభిస్తారు. డివిజన్ల పరిధిలోని ప్రజాప్రతినిధులు, జిల్లా, డివిజనల్‌స్థాయి అధికారులు హాజరుకావాలని కలెక్టర్ షాన్‌మోహన్ కోరారు.

భావనారాయణస్వామి ఇనాం భూముల సర్వే

సర్పవరం, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో కాకినాడ గ్రామీణం సర్పవరం గ్రామంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయం ఇనాం సర్వీస్ భూముల సర్వే ఈవో శ్రీనివాస్, ల్యాండ్ ప్రొటక్షన్ సెల్, రెవెన్యూశాఖ అధికారుల సమక్షంలో సర్వే నిర్వహించారు. గ్రామంలోని 18, 27, 33, 40, 44, 45 సర్వే నంబర్లలో 21.23 ఎకరాల భూములు, వాటిలో గత కొన్ని ఏళ్లుగా ఉన్న ఆక్రమణ, భవనాలు, ఖాళీ స్థలాలను గుర్తించి రికార్డుల్లో నమోదు చేశారు. భూములన్ని సర్వే చేసి నివేదిక జిల్లా దేవాదాయశాఖ అధికారి ద్వారా కమిషనర్‌కు పంపిస్తామని ఈవో శ్రీనివాస్ తెలిపారు.

సర్పవరంలో భావనారాయణస్వామి ఇనాం భూములు సర్వే చేస్తున్న ఈవో శ్రీనివాస్, ఇతర అధికారులు

రాష్ట్ర పండగగా జగ్గన్నతోట ప్రభల ఉత్సవం

- సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి వెల్లడి

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఏటా కనుమ పండగ రోజున కోనసీమలో జరిగే జగ్గన్నతోట ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండగగా గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, దీనికి సంబంధించి జీవోతో పాటు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉందని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక శాఖ కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి పేర్కొన్నారు. అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ కమిటీ ప్రతినిధులు ఆమెను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవంపై చర్చించారు. అనంతరం ఆమె ఓ వీడియో సందేశం విడుదల చేశారు. ‘కోనసీమలో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకాదశరుద్రులు కొలువైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండగగా ప్రకటించాలనే కోరిక త్వరలోనే తీరుతుంది. ఈ ఏడాది ఉత్సవంపై సమగ్ర నివేదిక తయారుచేసి సీఎం చంద్రబాబు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌లకు ఇచ్చానని చెప్పారు. మంతెన సీతారామరాజు, బోడ్డు రమేష్, శివకేశవ యూత్ సభ్యులు ఉన్నారు.

చిరుధాన్యాల స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

రైతుల మేలుకోరే ప్రభుత్వం మాది: ఎమ్మెల్యే నెహ్రూ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తమది రైతుల మేలు కోరే ప్రభుత్వమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీతానగరంలో ఏడీఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. ఏ పంట వేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందో తెలియచెప్పే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గానికి రూ.200 కోట్లు సాగునీటి పథకాల కోసం తీసుకువచ్చామన్నారు.

ఈటీవీలో ‘అన్నదాత’ కార్యక్రమాలు వీక్షించండి..

అనుక్షణం రైతుల సంక్షేమం కోరిన మహనీయుడు రామోజీరావు అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈనాడు-ఈటీవీలో అన్నదాత, రైతేరాజు కార్యక్రమాల ద్వారా రైతులకు విలువైన సమాచారాన్ని అందిస్తున్నారన్నారు. రోజూ అన్నదాత వీక్షించడం ద్వారా అధిక దిగుబడులు, నూతన వంగడాలు, సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణపై ఎప్పటికప్పుడు అవగాహన పొందవచ్చన్నారు. నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు, కె.కొండబాబు, పి.సూరిబాబు, ఎం.సత్యనారాయణ(బుజ్జి), పి.రెడ్డమ్మ పాల్గొన్నారు.

12న భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు

గాంధీనగర్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల పథకాల అమలు, ప్రమాదాలపై ఈనెల 12న సాంబమూర్తినగర్ దుర్గమ్మగుడి పక్కన గల పిఆర్ భవన్‌లో ది కాకినాడ బిల్డింగ్ వర్కర్స్(ఏఐటీయూసీ) సంఘం ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పిఆర్ భవన్‌లో సదస్సు కరపత్రాలను సంఘ జిల్లా అధ్యక్షుడు తాటిపాక మధు, ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నాయకులు బోడకొండ, అన్నవరం, రామకృష్ణ, శ్రీనివాసు, అర్జునరావు, భాను తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,500
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	125-00
రిటైల్ లైవ్	152-00
డ్రెస్డ్	220-00
స్కిన్‌లెస్	251-00

మత్స్యరంగం ద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

- పార్లమెంట్‌లో ఎంపీ సానా ప్రశ్నకు కేంద్రం సమాధానం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మత్స్య, ఆక్వా రంగాల ద్వారా రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు సమకూరాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో బుధవారం ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చింది. వివరాలను ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో ఆక్వా రంగం పూర్తిగా ప్రైవేటు రంగం ఆధారంగా అభివృద్ధి చెందుతోందని, కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నట్లు వివరించిందన్నారు. ఏపీలో ఆక్వా, మత్స్య రంగాలకు సంబంధించి పెద్దఎత్తున ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఐస్ ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీలు, హేచరీలు, ఆక్వా ల్యాబ్‌లు, ఫీడ్ పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథక కింద రూ.2405.52 కోట్లు, మత్స్య మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (ఎఫ్ఐడీఎఫ్) కింద రూ.1396.83 కోట్లు మంజూరయ్యాయని ఎంపీ సతీష్‌బాబు వివరించారు.

30 వరకూ హిందూ సమ్మేళనాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) వందేళ్ల వార్షిక వేడుకల సందర్భంగా నగరంలోని ఉన్న 50 డివిజన్లతో పాటు, రూరల్ నియోజకవర్గంలోనూ మొత్తం 56 హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ నాయకులు తెలియజేశారు. బుధవారం నరసన్ననగర్‌లోని వ్యాస భవన్ ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో కాకినాడ నగర హిందూ సమ్మేళనం నిర్వహణ సమితి అధ్యక్షుడు నారాయణం మురళి మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 30వతేది వరకు అన్ని వార్డుల్లోనూ, గ్రామీణం, పెదపూడి మండలంలో స్థానిక సమితుల ఆధ్వర్యంలో రాజకీయాలు, కులాలకు అతీతంగా సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హిందువుల ఐక్యతను ఈ సమ్మేళనం ద్వారా తీసుకొస్తామన్నారు. నగరాధ్యక్షుడు టీఎస్‌వి.ఆదిత్య శర్మ, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్ చాలక్ సిహెచ్.విజయప్రకాష్, నగర కార్యవాహ వి.బాలాజీ, ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ సహ సంపర్క్ కె.అప్పాజీ, రాష్ట్ర సంఘ్‌చాలక్ వివి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో బోధన ప్రయోగశాలల ఏర్పాటుకు కేంద్రం పరిశీలన

సర్పవరం: కేంద్ర ప్రభుతం నేషనల్ క్వాంటమ్ మిషన్ ద్వారా ఏపీలోని వివిధ విద్యాకేంద్రాల్లో 134 బోధన ప్రయోగశాలలు ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి డా.జితేంద్రసింగ్ పార్లమెంట్ సమావేశాల్లో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో టెక్నాలజీ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు నేషనల్ క్వాంటమ్ మిషన్ 8 ఏళ్ల వ్యవధికి సుమారు రూ.6 వేల కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలోని తిరుపతి ఐఐటీకి ఇప్పటికే రూ.25.28 కోట్లు కేటాయించారు. ప్రయోగశాలలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రతిపాదనలు కేంద్రం పరిశీలిస్తుందన్నారు.

బాలికపై మేనమామ అత్యాచారం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం మండలంలోని ఓ గ్రామంలో పదోతరగతి బాలికపై వరుసకు మేనమామ అయ్యే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. తండ్రి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై గ్రామీణ ఎస్సై జాన్‌భాషా కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గ్రామానికి చెందిన పదోతరగతి చదువుతున్న బాలిక(16) నవంబర్ ఏడో తేదీన రాత్రి 8గంటల సమయంలో మేనమామ సీహెచ్.వీరబాబు ఇంటికి పాలు తెచ్చేందుకు వెళ్లింది. ఆ సమయంలో వీరబాబు బాలికను బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. కుమార్తె ఇంకా రాలేదని తండ్రి కొండబాబు ఆ ఇంటికి వెళ్లడంతో వీరబాబు పరారయ్యాడు. దీంతో విషయాన్ని గ్రామపెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. న్యాయం జరగకపోవడంతో బాలిక తండ్రి మంగళవారం పిఠాపురం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. బుధవారం పోక్సో కేసు నమోదుచేసి, అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రామ సంఘాలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సామర్లకోట, న్యూస్‌టుడే: గ్రామ సంఘాల బలోపేతానికి సంఘాల ప్రతినిధులు, వెలుగు సిబ్బందికి ఇస్తున్న విజన్ బిల్డింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు అన్నారు. సామర్లకోట టీటీడీసీలో కరప, కాజులూరు, జగ్గంపేట, సామర్లకోట, గొల్లప్రోలు అయిదు మండలాల ప్రతినిధులకు ఆయా సంఘాల బలోపేతానికి నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. పీడీ మాట్లాడుతూ గ్రామ సంఘాల పనితీరు మెరుగుకు, సంఘాల అధ్యక్షులు ఏమేమి చేయాలి, రాబోయే అయిదేళ్లలో ఏవిధంగా సంఘాలు నిర్వహించాలి, మహిళల ఆర్థికాభివృద్ధి అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీపీఎం అశోక్‌భరత్, ఐబీ ఏపీఎం ఇందిర, అయిదు మండలాల ప్రతినిధులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసరావు

ముగిసిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రాజాట్యాంక్‌లోని స్కేటింగ్ రింక్‌లో ఈనెల 1న ప్రారంభమైన అంతర జిల్లాల స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు బుధవారంతో ముగిశాయని ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు పి.సుధారాణి, కె.శ్రీనివాసరావు, టోర్నమెంట్ సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శి లంకా జార్జి తెలిపారు. అండర్-11, 14, 17, 19 తదితర కేటగిరీల్లో క్వాడ్, రింక్, రోడ్డు విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించామన్నారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా డీవైఈవో సత్యనారాయణ, ఎంఈవో రవి, బచ్చు ఫౌండేషన్ సాయిరామకృష్ణ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలాటం హరీష్ హాజరై విజేతలకు పతకాలు అందజేశారు. టెక్నికల్ అఫిషియల్‌గా గంగాధర్, అబ్జర్వర్‌గా దిలీప్‌కుమార్ వ్యవహరించారు. డిసెంబరులో గ్వాలియర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు జట్లను ఎంపిక చేశారు. పీడీలు ఎల్.జాన్, పరశురామ్, సూరిబాబు, సురేష్, రాజు, కె.మౌని, దీప్తి ఎస్తేరు, రవి కౌర్, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ముఖ్యఅతిథులు

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మొదటి జన్మదిన శుభాకాంక్షలు

చి॥ గెడ్డం శ్రేయాన్

మా ముద్దుల బాబు చి॥ గెడ్డం శ్రేయాన్‌కి మొదటి జన్మదిన శుభాకాంక్షలు. నీవు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, దేవుని ఆశీర్వాదంతో వర్ధిల్లాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ...

తాతయ్య: గెడ్డం శంకరరావు Rtd. A.S.W.O.
నానమ్మ: సువర్ణ
నాన్న: డా॥ గెడ్డం శేఖర్‌బాబు IFS
అమ్మ: డా॥ హర్షిత M.S (Ophthalmology)
అన్నయ్య: గెడ్డం ఇషాన్
పెదనాన్న: గెడ్డం సురేష్‌బాబు B.Tech., P.G.D.M.
మేనేజర్ : పవర్‌గ్రిడ్ కార్పొరేషన్
పెద్దమ్మ: శిరీష B.Tech.,
గెడ్డం సుశాంత్‌బాబు (మిట్టు)
గెడ్డం శ్రితిక సాక్షి (జెస్సి),
మేనత్త: డా॥ గెడ్డం స్వరూప M.S. (OBGY)
మామయ్య : డా॥ బండెల మనోరంజన్ M.S. (Ortho)
బండెల సాత్విక్ (ఖుషి)
తాతయ్య: యలమంచి బాబూరావు
అమ్మమ్మ: జాయిస్ నిర్మల
మేనమామ: యలమంచి హర్షవర్ధన్
బంధుమిత్రుల అభినందనలతో..

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును.స్పాట్ క్యాష్, ✆ 98491 38626.

TO LET

COMMERCIAL

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్‌కి అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

JOBS

Wanted Junior Engineers with 3 to 4 years Experience (2 Nos.) to work at Rajahmundry. Send your Resume Mail id: gsrecho@gmail.com

Paytmలో వేయుటకు [illegible] జీతం, ఇన్సెంటివ్ కలిపి 30,000/- సంపాదించొచ్చు. రాజమండ్రి, మండపేట, రావులపాలెం పట్టణాలకు కావలెను. ✆ 98660 11262.

రాజమండ్రి, J.N.రోడ్, ఐరన్ హిల్ పక్కన ఉన్న మా నూతన రెడీమేడ్ బట్టలషాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ కావలెను. సంప్ర: 98664 11308, 70206 93543.

రాజమండ్రి, హుకుంపేట నందు “యాక్షన్” స్వచ్ఛంద సేవాసంస్థకు కంప్యూటర్ ఆపరేటర్/ అకౌంటెంట్ మరియు డ్రైవర్ కావలెను. అర్హత: కంప్యూటర్ నందు 3 సం||లు, డ్రైవర్‌కు 5 సం||లు అనుభవం, క్రమశిక్షణ ఉండాలి. అర్హతగలవారు actionap@gmail.comకు దరఖాస్తు చేసుకోవచ్చును.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

జీతం: రూ.15,000/- నుండి రూ.25,000/-, సర్వీస్ అడ్వైజర్ & ఇన్‌ఛార్జ్ కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. జీతం: రూ.12,000/- నుండి రూ.15,000/- వరకు. Contact: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

వ్యాన్ డ్రైవర్స్ కావలెను. జీతం: రూ.15,000/- + డైలీ రూ.100/-, (వివాహమైన స్థానిక అభ్యర్థులు మాత్రమే). శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూటౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ, సెల్: 94909 98888.

★ **టెలికాలర్స్ (Female)** ★ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 12,000 to 25,000/-. రాజమండ్రి, Contact: 85006 44978, 73964 39645.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

శ్రీసాయి గోల్డ్, తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాటా- 27, వంకాయలు- 36, 43, 48, బెండకాయలు- 46, పచ్చిమిర్చి- 35, 40, కాకరకాయ- 46, బీర- 50, 56, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 50, దొండకాయలు- 30, బంగాళాదుంపలు- 23, 26, ఉల్లి- 22, 27, గోరుచిక్కుళ్లు- 60, దోసకాయలు- 24, చిక్కుళ్లు- 60, చేమదుంపలు- 32, 36, బీట్‌రూట్- 40, కీరదోస- 34, బీన్స్ కాయలు- 70, అల్లం- 74, క్యాప్సికం- 80, బొబ్బర్లు- 48, చిలకడదుంపలు- 34, ఒకటి చొప్పున ఆనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ-5, 6, మునగకాడ- 13, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినీమాస్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, మరువతరమా, జుటోపియా 2, ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్, అఖండ 2(రాత్రి), దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- రివాల్వర్ రీటా, ప్రేమంటే, అఖండ 2(రాత్రి), లక్ష్మీ- జనతాబార్, అఖండ 2(రాత్రి), సత్యగౌరి - ఆంధ్ర కింగ్ తాలూకా, అఖండ 2(రాత్రి), తిరుమల - ఆంధ్ర కింగ్ తాలూకా, సీఅండ్‌సీ 1- సీఅండ్‌సీ 2- బిజినెస్‌మేన్, అఖండ 2(రాత్రి), శ్రీప్రియ - ఆంధ్ర కింగ్ తాలూకా, అఖండ 2(రాత్రి), పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి, అఖండ 2(రాత్రి), సూర్య1(వాకలపూడి) - రాజు వెడ్స్ రాంబాయి, సూర్య 2 - ఆంధ్ర కింగ్ తాలూకా, అఖండ 2(రాత్రి).

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

కాకినాడ నగరం: 80085 74157

సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210

గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వ్యర్థాలు తొలగించారు..

కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని గొడారిగుంట నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న ప్రధాన మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోందని 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. కాలువలో వ్యర్థాలు తొలగింపజేసి సమస్యను పరిష్కరించారు.

చెట్టుకొమ్మలు తరలించారు

మసీదుసెంటర్: కాకినాడ గొడారిగుంట ప్రధాన రహదారి పక్కన చెట్టుకొమ్మలను నరికి తరలించకుండా అక్కడే వదిలేశారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో చిత్ర వార్త ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

ప్రమాదాన్ని నివారించారు

మసీదుసెంటర్: కాకినాడ, వెంకట్‌నగర్‌లోని ఓ వీధిలో రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి పక్కనే ఉన్న వైర్లకు పిచ్చి మొక్కలు, తీగలు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. మొక్కలు తొలగించి ప్రమాదాన్ని నివారించారు.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగ

గొడారిగుంట మూడుగుళ్ల సమీపంలోని బైపాస్ రహదారిలో విద్యుత్తు స్తంభం వద్ద తీగ ప్రమాదకరంగా బయటకు వేలాడుతోంది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

రోడ్డుపై పడిగాపులు

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల వెతలు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఆకర్షణీయ నగరంగా పేరొందిన కాకినాడలో సరైన బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా రోజూ వేల సంఖ్యలో జనం రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ పాఠశాలలు కళాశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా ఉంటారు. వీరిలో చాలా మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. నగరంలోని జీజీహెచ్‌కు, ప్రైవేటు ఆసుపత్రులకు ఇతర జిల్లా నుంచి సైతం రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. వీరు ఎండనకా, వాననకా రోడ్లపైనే నిలబడాల్సి వస్తోంది. కాకినాడ నగరంలో 10కిపైగా బస్‌షెల్టర్లు ఉన్నా అందులో ఒకటి, రెండు మాత్రమే ప్రయాణికులకు అనువుగా ఉన్నాయి. కొన్నిచోట్ల రూ.లక్షలు వెచ్చించి నిర్మించినా నిరుపయోగంగా మారాయి.

జడ్పీ కూడలి వద్ద నిలబడిన ప్రయాణికులు

ఇదీ పరిస్థితి..

● వివేకానంద పార్కు వద్ద స్మార్ట్ సిటీ ఏసీ బస్ షెల్టర్ నిరుపయోగంగా మారింది. రెండేళ్ల కిందట ఆధునిక హంగులతో ఏర్పాటు చేసి వసతులు కల్పించారు. తర్వాత నిర్వహణ గాలికొదిలేశారు. పై భాగాన కప్పు ఊడిపోయింది. ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. దీంతో ప్రయాణికులు ఆరు బయట దిమ్మెలపై కూర్చుని బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది.

● జడ్పీ కూడలి సమీపంలోని పాత బస్ షెల్టర్ యాచకులకు అడ్డాగా మారింది. దానికి ఆనుకుని నిర్మించిన బస్ షెల్టర్‌లో సౌకర్యాలు లేక ప్రయాణికులు రోడ్లపై నిరీక్షిస్తున్నారు.

● జగన్నాథపురం బ్రిడ్జి దిగువన సైతం నిరుపయోగంగా మారింది. శిథిలావస్థకు చేరుకోవడం, ప్రయాణికులు కూర్చునేందుకు అనువుగా లేదు. అమలాపురం, యానాం వైపు వెళ్లే ప్రయాణికులకు ఈ చిన్నపాటి షెల్టరే దిక్కు. ● భానుగుడి పద్మప్రియ థియేటర్ ముందు వైపు గత రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ట్రాఫిక్ నిబంధనల పేరుతో ఆ మార్గంలో బస్సుల రాకపోకలు నిలిపివేశారు. దీంతో థియేటర్ పక్కన రోడ్డులో ఆర్టీసీ అధికారులు చిన్నపాటి 'బస్ స్టాప్' బోర్డు పెట్టి వదిలేశారు.

ప్రతిపాదనలు పంపాం..

నగరంలో ఐదారు చోట్ల బస్‌షెల్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. దీనిపై నగరపాలక అధికారులతో కూడా చర్చించాం. జడ్పీ కూడలి, ఘాటీ సెంటర్, జగన్నాథపురం, ఎంఎస్ఎన్ ఛారిటీస్, ఇంద్రపాలెం తదితర ప్రాంతాల్లో అవసరం. కొన్నిచోట్ల స్థలం సేకరణ సమస్యగా మారింది. త్వరలోనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **-ఎంయూవీ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్, కాకినాడ డిపో**

డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ ఐటీఐలోని స్కిల్ హబ్‌లో ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణ కోర్సుకు అర్హత గల యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపీకృష్ణ తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివి, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులుగా పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఐటీఐలో స్కిల్ హబ్ కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని సూచించారు.

చేనేత సంఘాల ఎన్నికల నిర్వహణకు డిమాండ్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా గల చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చేనేత కులాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ పంపన రామకృష్ణ డిమాండ్ చేశారు. కాకినాడలో బుధవారం ఆయన మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా సంఘాలకు ఎన్నికలు జరగపోవడంతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ఆప్కో బకాయిలు, పావలా వడ్డీ, రాయితీలు అందించాలని కోరారు. సూర్యచంద్రరావు, కె.రామారావు, పి.వెంకటరమణ, కె.సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని భవిత కేంద్రం వద్ద బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఎంఈవో-1 టి.సుబ్బారావు, ఎంఈవో-2 సిహెచ్.రవి హాజరై మాట్లాడారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, రాయితీలపై వివరించారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులతో కేక్ కోయించి వారికి బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. లోక్ అదాలత్ ప్యానెల్ కమిటీ అడ్వొకేట్లు కె.లక్ష్మీనారాయణ, ఎస్.రాజశేఖర్, కె.రంజిత్‌కుమార్, ఎం.హేమపద్మజ, ఎం.ప్రవల్లిక, వై.కుటుంబరావు, ఐఈఆర్పీ ప్రసన్న, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పిల్లలతో కేక్ కట్ చేయిస్తున్న ప్యానెల్ కమిటీ సభ్యులు

బాలిక ఆత్మహత్యాయత్నం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఉరేసుకుని ఓ బాలిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం కాకినాడ గ్రామీణంలో చోటుచేసుకుంది. స్థానిక తూరంగికి చెందిన బాలిక(17) డిగ్రీ మొదటి ఏడాది చదువుతోంది. ఆమె సరిగా చదవడం లేదని కుటుంబసభ్యులు మందలించడంతో మనస్తాపం చెంది ఇంటి వద్ద ఉరేసుకుంది. అపస్మారకస్థితిలో ఉన్న ఆమెను చికిత్సనిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు.

నిరసన తెలియజేస్తున్న వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

పార్కులు ప్రైవేటుపరం చేస్తే ఊరుకోం

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని పార్కులు, ఉద్యానాలను కార్పొరేషన్‌కు ఆదాయం కల్పించాలన్న పేరుతో ప్రైవేటుకు అప్పగించాలని కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని గాంధీనగర్ పార్కు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పార్కు గేటు వద్ద నిరసన తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు వి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి ప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఆనందభారతి, మెక్లారిన్ వంటి మైదానాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చి ఆదాయం సమకూర్చుకోవాలని సూచించారు. కార్యదర్శి ఆంజనేయులు, తోకల ప్రసాద్, గాంధీ, శాస్త్రి, కృష్ణ, నాయుడు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కర్నూలులో ఈ నెల 4 నుంచి జరిగే 11వ అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలు బుధవారం స్థానిక పనసపాడులోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలకు 40 మంది క్రీడాకారులు హాజయ్యారు. పోటీలను పాఠశాల ప్రిన్సిపల్ ప్రియాంక శర్మ ప్రారంభించారు. ప్రతిభ చూపిన 16 మందిని జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు తూర్పుగోదావరి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ అధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు. సంఘ సభ్యులు ప్రభాకర్, రవికుమార్, సాగర్, చంద్రశేఖర్, శివ, వెంకట్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు

పన్ను బకాయిలు చెల్లించండి

కాకినాడ నగరం: నగర పరిధిలో గల ప్రజలు ఈ నెల 10లోగా తమ ఆస్తి, కుళాయి పన్ను బకాయిలను చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. గడువులోగా కట్టకుంటే కుళాయి కనెక్షన్లను తొలగిస్తామని హెచ్చరించారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ఏజీఎం రాంబాబు, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి..

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల(సరస్వతి సౌధం క్యాంపస్)లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ విద్యార్థులకు కళాశాల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో ఎం.కీర్తన ప్రథమ, వి.సౌమ్య భార్గవి ద్వితీయ, కె.సంజన తృతీయ బహుమతులు సాధించారు. ఏజీఎం ఎ.రాంబాబు, ప్రిన్సిపల్ ఎం.నాగేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీపాద వల్లభుడికి సహస్ర సంపెంగ, గులాబీ పూజ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు ఆరు రోజులుగా జరుగుతున్నాయి. బుధవారం శ్రీపాద వల్లభుడికి సహస్ర సంపెంగ గులాబీ పూజలు, ఇతర అర్చనలు నిర్వహించారు. గురువారంతో ఉత్సవాలు ముగుస్తున్న నేపథ్యంలో అన్నదానం, రథోత్సవం కార్యక్రాలు నిర్వహిస్తున్నట్లు ఈవో సౌజన్య తెలిపారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. నెల్లూరులో గంజాయి మూక దాడిలో మృతి చెందిన పెంచలయ్యకు నివాళులర్పిస్తూ ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జేఎన్‌టీయూకే వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.లోవరాజు, ఎం.గంగాసూరిబాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి.సత్యం, జస్వంత్, రామ్‌చరణ్, దుర్గాప్రసాద్, ప్రవీణ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నడకదారి.. సరి చేయరూ..

కాకినాడ జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ వద్ద ఫుట్‌పాత్‌పై అక్కడకక్కడ స్లాబురాళ్లు శిథిలమై ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులతోపాటు విద్యార్థులు వాపోయారు. అధికారులు స్పందించి స్లాబురాళ్లను సరి చేయించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

శునకాల బారి నుంచి కాపాడండి

స్థానిక 48వ డివిజన్, ఎస్.అచ్యుతాపురంలో విచ్చలవిడిగా శునకాలు సంచరిస్తున్నాయి. పాదచారులు, చిన్న పిల్లలు, వాహనాలపై వెళ్లేవారి వెంటపడుతున్నాయి. ఒక్కో వీధిలో పదుల సంఖ్యలో తిష్ఠ వేశాయి. అధికారులు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోనాల కృష్ణ తదితరులు కోరుతున్నారు. – బాలాజీచెరువు, న్యూస్‌టుడే

పూడిక ఇలా... మురుగు పారేదెలా

సూర్యారావుపేట నూకాలమ్మ ఆలయం ఎదురుగా గల రోడ్డులోని మురుగు కాలువ ఇలా చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో మూసుకుపోయింది. దీంతో దుర్గంధంతో పాటు, దోమలు ఎక్కువయ్యాయని స్థానికులు, వాహన చోదకులు వాపోతున్నారు. నగరపాలక అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పూడికలు తొలగించి, మురుగు సక్రమంగా పారేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గాంధీనగర్

లారీల నిలుపుదలతో ఇక్కట్లు

గాంధీనగర్: నగరంలోని పర్లోవపేట టిడ్కో గృహసముదాయం ఆవరణలో లారీల రాకపోకలు పెరగడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు ప్రవేశించడంతో రోడ్లు, మురుగు కాలువలు పాడవుతున్నాయని వాపోతున్నారు. రాత్రి వేళల్లో లారీల మాటున కొందరు మద్యం, గంజాయి తాగడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్నారని చెబుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ పెంచి అసాంఘిక చర్యలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

టిడ్కో గృహ సముదాయాల వద్ద లారీలు

'మహాప్రస్థానం వాహనం పేరుతో డబ్బుల వసూలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న కోనసీమ జిల్లా అంబాజీపేట మండలానికి చెందిన ఓ వృద్ధుడిని బుధవారం జీజీహెచ్‌లో చేర్చారు. ఆయన చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతిచెందారు. ఆ సమయంలో కొందరు సిబ్బంది మహాప్రస్థానం వాహనానికి తెలియజేస్తామని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లారు. ఈ లోగా అక్కడే ఉన్న ఓ గుర్తుతెలియని వ్యక్తి వారి వద్దకు వచ్చి డబ్బులిస్తే తప్ప వాహనం రాదని, రూ.వెయ్యి ఇవ్వాలని అడిగాడు. అతని మాటలు నమ్మిన కుటుంబసభ్యులు ఆ డబ్బులు ఇచ్చారు. ఈ లోగా వాహనం వచ్చింది. డబ్బులు విషయం వాహన సిబ్బంది తెలుసుకుని, ఎవరో మోసం చేశారని పేర్కొన్నారు. దీంతో వారు లబోదిబోమన్నారు. గతంలో ఇలానే ఆసుపత్రిలో ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యాధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు.

నిబంధనల ప్రకారమే చర్యలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు ఇచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆర్టీసీ యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కాకినాడ డిపో కార్యదర్శి పీఎల్ రాజు చేసిన ఆరోపణలు అవాస్తమని కాకినాడ డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ తెలిపారు. 2022 జూన్‌లో జరిగిన ప్రమాదంలో డ్రైవర్ పి.యజమాని కుడి కాలును మోకాలి వరకు తొలగించడంతో 2024 జనవరిలో మెడికల్ గ్రౌండ్స్ మీద సర్వీస్ నుంచి రిటైర్ చేశామన్నారు. వారసులకు కారుణ్య నియాకానికి దరఖాస్తు కోరగా ఆయన తనకే ప్రత్యామ్నాయ ఉద్యోగం కల్పించమని దరఖాస్తు చేశారని, దీనిపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఇక ఎం.శ్రీనివాసరావు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో చర్యలు తీసుకున్నామన్నారు. డిపో అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని పీఎల్ రాజు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని తెలిపారు.

యువసేన సహాయనిధికి రూ.లక్ష విరాళం

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెంకు చెందిన గీసాల ఆనంద్, అస్మిక దంపతులు బుధవారం శ్రీయువసేన సహాయ నిధికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. అందులో రూ.50 వేలను బీఫార్మసీ చదువుతున్న వై.గాయత్రి, ఎంబీబీఎస్ చదువుతున్న రాపాక హరి వెంకట శివలకు సంస్థ అధ్యక్షుడు బొల్లం సతీష్ స్కాలర్‌షిప్‌లుగా అందించారు. గీసాల వీరబాబు, సోము రాజ్‌కుమార్, స్వాతి, దీపిక, హరీష్ సతీష్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేసిన ఆనంద్, అస్మిక, సతీష్

తూరంగి రైతుబజారులో దుకాణాల కేటాయింపు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం తూరంగి గ్రామంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రైతుబజార్‌లో బుధవారం ఎమ్మెల్యే పంతం నానాజీ చేతులమీదుగా 20 మంది రైతులకు దుకాణాలు కేటాయించారు. ఏడీ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గోవిందరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

సర్పవరం: కాకినాడ గ్రామీణం సర్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు కుమార్‌కు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్, ఎంపీ కార్యాలయం ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి చేతులమీదుగా విద్యార్థుల కోసం కంప్యూటర్ అందించారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ అన్నారు. స్థానిక జేఎన్‌టీయూ అలుమ్ని స్టేడియంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ వై.శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాలు, ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు. వివిధ రంగాలలో రాణిస్తున్న దివ్యాంగులను సత్కరించారు. పోటీలలో ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అందించారు. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఎస్పీ దేవరాజ్ పాటిల్, రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వైడీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

నాడి పడతారు.. నాణేలు సేకరిస్తారు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

కాకినాడ సిద్ధార్థనగర్‌కు చెందిన డాక్టర్ వాడపల్లి సత్యదేవ్ కాకినాడ జీజీహెచ్, రంగరాయ వైద్య కళాశాలలో ఆర్థోపెడిక్ సర్జన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం కూడా ఆయన వైద్య సేవలు కొనసాగిస్తూనే ఉన్నారు. మరోవైపు ఈయనకు నాణేలు, స్టాంపుల సేకరణపై ఆసక్తి ఎక్కువ. సుమారు 195 దేశాలకు చెందిన 1917 నాణేలను సత్యదేవ్ వద్ద ఉన్నాయి. వీటిలో బంగారు, వెండితో పాటు ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటిష్ ఇండియా, నిజాం కాలం నాటివి ఉన్నాయి. ఇవే కాకుండా 50 సంవత్సరాల నుంచి స్టాంపులు సేకరిస్తూనే ఉన్నారు. వీటిని చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

వివిధ దేశాలకు చెందిన నాణేలు



చిన్నప్పటి నుంచి హాబీ..

నాకు చిన్నతనం నుంచి నాణేల సేకరించడం హాబీ. మా అమ్మమ్మ వెండి, రాగి నాణేలపై పసుపు, కుంకుమ రాసి దేవుడి పటాల వద్ద పూజ చేయడానికి ఉంచేవారు. ఆ సంచి నాకు దొరికింది. అందులో ఉన్న వాటిపై పరిశోధించాను. అప్పటి నుంచి నాణేల సేకరణపై మరింత ఆసక్తి పెరిగింది. గత 50 సంవత్సరాలుగా వాటిని ఆల్బమ్‌గా తయారు చేసి భద్ర పరుస్తున్నాను. ఇందులో నా కుమారుల సహకారం ఎంతో ఉంది. – డాక్టర్ సత్యదేవ్

INVITING APPLICATIONS FROM ENTHUSIASTIC PERSONS FOR

SPARC

SPIRITUAL ACTIVITIES AND RESOURCE COORDINATOR

Interested Candidates having faith in Sanathana Dharma may apply

An Internship linked employment program to learn and propagate spiritual texts and practices.

Learning ability, positive attitude coordination expected.

Graduation degree from any recognised university

Intermediate passed cadidates may also be considered.

Stipend 15000/- per month.

Earning Potential: 1.8 to 3.0 LPA

Last date to apply is 20th Dec, 2025

Scan here

SECRETARY
SRI JEEYAR SWAMI VARI ASHRAMAM
G.VEMAVARAM
KAKINADA DIST.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

నేడు వర్చువల్‌గా డీడీవో కార్యాలయం ప్రారంభం

ప్రారంభానికి సిద్ధం చేసిన పెద్దాపురం డీడీవో కార్యాలయం

పెద్దాపురం: పంచాయతీరాజ్‌లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు సంస్కరణల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన వివిధ డివిజనల్ అభివృద్ధి అధికారుల(డీడీవో) కార్యాలయాలు గురువారం ఉదయం 11 గంటలకు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభిస్తారని డీడీవో ఎం.శ్యామలాదేవి తెలిపారు. ఈసందర్భంగా పెద్దాపురంలో నిర్మించిన డీడీవో కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేశామన్నారు.

శ్రీపాద వల్లభుడికి సహస్ర సంపెంగ, గులాబీ పూజ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు ఆరు రోజులుగా జరుగుతున్నాయి. బుధవారం శ్రీపాద వల్లభుడికి సహస్ర సంపెంగ గులాబీ పూజలు, ఇతర అర్చనలు నిర్వహించారు. గురువారంతో ఉత్సవాలు ముగుస్తున్న నేపథ్యంలో అన్నదానం, రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో సౌజన్య తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

వాకలపూడిలో యువతకు శిక్షణ

సర్పవరం: కాకినాడ గ్రామీణం వాకలపూడిలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో యువతకు 20 రోజుల పాటు 60 మందికి శిక్షణ అందిస్తున్నామని ఎంఎస్ఎంఈ సీఎటీడీ డైరెక్టర్ విజయకృష్ణకాంత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 10 రోజులు ఎంట్రప్రెన్యూర్‌షిప్, మరో 10 రోజులు వెబ్ అభివృద్ధి, పైథాన్ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామన్నారు. స్థానికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు సయ్యద్ హంజాల్ హుస్సేన్, వీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యక్రమం

గొల్లప్రోలు: గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలుకు రోజువారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గొల్లప్రోలు ఎంపీడీవో సలాట్ రాజు తెలిపారు. ఎ.కె.మల్లవరంలో బుధవారం అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటా పర్యటించి పన్నులు ద్వారా వచ్చే ఆదాయంతోనే సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనుల నిర్వహణకు అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన వీజేవీ రమణ డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఆయనను బుధవారం తెదేపా నాయకులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సత్కరించారు. సర్పంచి పెయ్యల మంగేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, పి.రామలక్ష్మి పాల్గొన్నారు.

ఉచిత నేత్రవైద్య పరీక్షలు

తాళ్లరేవు: రంగనాయకపురంలో అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు 120 మందికి కంటి పరీక్షలు చేశారని నిర్వాహకుడు వి.నాని తెలిపారు. లయన్స్ క్లబ్ కోశాధికారి కట్టా ఆదినారాయణ, సత్తిబాబు, నాని బాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

పిఠాపురం: పిఠాపురంలో భాజపా నాయకులు బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. 253 కేంద్రంలో చిన్నారులు ఎంత మంది ఉన్నారు, ఆహారం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. మెనూ ప్రకారం అందిస్తున్నారో లేదా పిల్లల్ని అడిగారు. పట్టణ అధ్యక్షుడు ఓలేటి వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ కన్వీనర్ కర్నీడి తాతీలు తదితరులు పాల్గొన్నారు.

పంచ్‌లు విసురుతూ.. పతకాలు సాధిస్తూ..

పిఠాపురానికి చెందిన కాకడ హరిణి ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీఎస్సీ చదువుతోంది. హరిణి ఇంటర్మీడియట్ నుంచి ఆటలపై దృష్టి సారించింది. తండ్రి చిన్నబాబు ప్రోత్సాహంతో స్థానిక కళాశాల మైదానంలో

అంతర్జాతీయ స్థాయిలో..

బాక్సింగ్, రగ్బీ ఆటల్లో సాధన చేస్తుంది. బాక్సింగ్ జిల్లా స్థాయిలో పిఠాపురం, కాకినాడ, రాజమహేంద్రవరంలో బంగారు పతకాలు సాధించింది. వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. గత నెలలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ అంతర్ కళాశాల పరిధిలో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి మహిళా ఛాంపియన్‌షిప్ 54 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించింది. అదే విధంగా రగ్బీలో జిల్లా, వైజాగ్‌లోని జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడి సిల్వర్ మెడల్, పాట్నాలో జరిగిన జాతీయ స్థాయిలో కాంస్య పతకం పొందింది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, భవిష్యత్తులో ఉపాధ్యాయురాలిగా స్థిరపడాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ కోటాను సద్వినియోగం చేసుకుంటానని చెబుతోంది.

కాంస్య పతకం తీసుకుంటున్న హరిణి

చదువుతోపాటు ఆటల్లోనూ ఆ బాలికలు రాణిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి బాక్సింగ్, రగ్బీ క్రీడల్లో పట్టు సాధిస్తూ.. పోటీల్లో తలపడుతూ.. పతకాలు కైవసం చేసుకున్నారు. ఉదయం, సాయంత్రం ఇద్దరూ వారి తండ్రుల సహకారంతో సాధన చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే దిశగా పోటీపడుతున్నారు. ఇద్దరూ కూడా ఉపాధ్యాయులుగా భవిష్యత్తులో తల పడాలనే తపనతో ఆటల్లో ప్రత్యేకత చాటుతున్నారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం

తండ్రే శిక్షకుడు..

బాక్సింగ్ పోటీల్లో విజేతగా నిలిచిన మహాలక్ష్మి

పిఠాపురానికి చెందిన పి.మహాలక్ష్మి తండ్రి లక్ష్మణరావు బాక్సింగ్, రగ్బీలో కోచ్‌గా, పోటీల నిర్వాహకుడిగా వ్యవహరిస్తుంటారు. మహాలక్ష్మి ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం స్థానిక ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతోంది. 8వ తరగతి నుంచి బాక్సింగ్, రగ్బీ క్రీడల్లో తండ్రి ప్రోత్సాహంతో సాధన మొదలు పెట్టింది. పిఠాపురం, కాకినాడలలో బాక్సింగ్ జిల్లా స్థాయిలో బంగారు పతకాలు, రాజమహేంద్రవరంలో జిల్లాస్థాయిలో సెలక్షన్స్‌లో పాల్గొంది. వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ పోటీల్లో సిల్వర్, రాజమహేంద్రవరంలో జరిగిన పోటీల్లో కాంస్య పతకం సాధించింది. కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి, వ్యాయామోపాధ్యాయురాలిగా స్థిరపడాలని మహాలక్ష్మి చెబుతోంది.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలోని జేఎన్‌ఎం, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో 5 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో రామకృష్ణ చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌ఎంలో 02, బాలికోన్నత పాఠశాలలో 03 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. ఇందులో తెలుగు 01, హిందీ 02, గణితం01, బయాలజీ 01 పోస్టులు ఉన్నాయన్నారు. కాల పరిమితి డిసెంబరు 08, 2025 నుంచి మే 07, 2026 వరకు ఉంటుందన్నారు. నెలకు రూ.12,500 వేతనం చెల్లిస్తామన్నారు. దరఖాస్తులు ఈనెల 5లోగా సమర్పించాలన్నారు.

12న కలెక్టరేట్ వద్ద ధర్నా

పెద్దాపురం: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల యూనియన్ పెద్దాపురం ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు టీఎల్ పద్మ, ఎస్తేరు రాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం పెద్దాపురం ఐసీడీఎస్ సీడీపీవో ఉషాకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీల సమస్యల సాధనకై ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

ప్రతి ఒక్కరికి మేలు చేయాలన్నదే పవన్‌కల్యాణ్ సంకల్పం

స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ మిషన్లు అందజేస్తున్న తుమ్మల రామస్వామి, మొండి రవి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి మేలు చేయాలన్నదే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సంకల్పమని డీసీసీబీ ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి అన్నారు. గొల్లప్రోలులో డాక్టర్ ఎంబీఆర్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రామస్వామి, ఓదూరి కిషోర్, స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు మొండి రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భవిత కేంద్రంలో దివ్యాంగులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ నిర్వహించేందుకు రూ.50 వేలతో కొనుగోలుచేసిన యంత్రాలను రామస్వామి చేతులమీదుగా రవికుమార్ అందజేశారు. 20 భవిత కేంద్రాలకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ యంత్రాలను అందజేశామన్నారు. కేకును కోసి చిన్నారులకు పంచారు. ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు దంపతులు భవిత కేంద్రానికి రెండు ఫ్యాన్లు అందజేశారు. ఎంఈవో శ్రీనివాసరావు, ఎంఈవో 2 శివప్రసాద్, జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ గిరిప్రసాద్, హెచ్‌ఎం రహీంబీ, కుర్రా నారాయణరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ కృష్ణవేణి పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

వలసపాకల భవిత కేంద్రంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంతం నానాజీ

సర్పవరం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. వలసపాకల భవిత కేంద్రంలో ఉపాధ్యాయురాలు వైవీ లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. లయన్స్‌క్లబ్ జెమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లంచ్ బాక్సులు అందించారు. డీఎల్‌డీవో వాసుదేవరావు, ఎంపీడీవో సతీష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామంజనేయులు, ఎంఈవోలు రంగారావు, శ్రీనివాసకుమార్ పాల్గొన్నారు. ✦ వలసపాకల గ్రామానికి చెందిన తడాల మల్లిక్‌కు సీఎం సహాయనిధి రూ.6 లక్షల చెక్కును అందించారు. ✦ కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కాకినాడ అర్బన్ 42, 47, 48, 49 డివిజన్లలో బుధవారం ఎమ్మెల్యే పంతం నానాజీ, ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణతో కలిసి సుమారు రూ.28 లక్షలతో 5 అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. ✦ పిఠాపురం, కాజులూరు: పిఠాపురం భవిత కేంద్రంలో జడ్జి అపర్ణ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. జడ్జి వారికి పండ్లు అందజేశారు. ✦ కాజులూరు భవిత కేంద్రంలో ఎంఈవో పి.జాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం

అలంకరణలో సంపర ఆంజనేయస్వామి

దుర్గాడ శివాలయంలో ఆంజనేయస్వామి

పిఠాపురం: పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో ఆంజనేయ స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం జరిగాయి. మాజీ ఎమ్మెల్యే, జనసేన పైవ్‌మేన్ కమిటీ సభ్యుడు పెండెం దొరబాబు స్వామివారిని దర్శించుకున్నారు.

పిఠాపురం, పెదపూడి: పిఠాపురంలో దత్తస్వాముల నగరోత్సవం వైభవంగా జరిగింది. పాదగయ క్షేత్రంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ రథోత్సవాన్ని ప్రారంభించారు. ✦ సంపర కోదండరామాలయంలోని ఆంజనేయస్వామి సన్నిధిలో వ్రతాలు నిర్వహించారు.

స్వామి విగ్రహాన్ని దర్శించుకుంటున్న పెండెం దొరబాబు, తదితరులు

గొల్లప్రోలు: గాంధీనగర్‌లో అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు వైభవంగా నిర్వహించారు. దుర్గాడ శివాలయంలో పంచలోహ దాసాంజనేయస్వామివారికి తమలపాకులు, పుష్పాలతో విశేష అలంకరణ చేశారు.

నేటి నుంచి దత్తాత్రేయస్వామి ఉత్సవాలు

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో దత్తాత్రేయస్వామి జయంతి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని ధర్మకర్తలు మొయిళ్ల వీరరాఘవరావు, కందా సత్యంబాబు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, సర్వదర్శనాలు జరుగుతాయన్నారు. వందమంది దత్తస్వాములు లక్ష తులసి పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పూర్ణాహుతి, హోమం, సాయంత్రం 6 గంటల నుంచి దేవాలయ ప్రాంగణంలో 1125 ప్రమిదలలో జ్యోతులను దత్తస్వాములు వెలిగించి దీపాలంకరణ చేస్తారన్నారు.

పేపరు ప్రకటన ద్వారా సమన్లు అమలు కొరకు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : పిఠాపురం
ఐపీ నెం.1/2025

పిటీషన్ :
ఊటా సతీష్ ... పిటీషనర్
మరియు
ఆర్1 చేదులూరి దేవి
ఆర్2 గంగిరెడ్డి నాగేశ్వరరావు ... రెస్పాండెంట్స్

ఆర్1. చేదులూరి దేవి, భర్త లోవరాజు (లేటు), హౌస్ వైఫ్, రథంబాట వీధి, రైస్ మిల్లు ఎదురుగా, డోర్ నెం.12-186, చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా.
ఆర్2. గంగిరెడ్డి నాగేశ్వరరావు, తండ్రి రాంబాబు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, రథంబాట వీధి, డోర్ నెంబర్ 14-65, చేబ్రోలు గ్రామం, గొల్లప్రోలు మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో మొదటి మరియు రెండవ రెస్పాండెంట్స్/ ప్రతివాదులు అయిన మీ ఇరువురకు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్డ్ పోస్టు ద్వారాను ఎన్నిమార్లు సమన్లు మరియు నోటీసులు అమలు జరుపుటకు మీకు పంపినప్పటికీ మీరు ఇరువురు ఉద్దేశపూర్వకముగా సమన్లు మరియు నోటీసులు తీసుకొనుటకు నిరాకరించుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు, నోటీసులు అమలు జరుపుటకు ఆదేశించి వున్నారు. కాబట్టి పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు అయిన మీరు స్వయంగా గాని, మీ తరపున ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టువారి యెదుట ది.04-12-2025 ఉదయం 10.30 నిమిషాలకు హాజరై మీ తరపున ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది. లేనిచో మీ ఇరువురి యెడల పరోక్షముందు తీర్మానించి నిరభ్యంతరంగా భావించి శ్రీ కోర్టువారు పై పిటీషన్ (దావా) తీర్మానించెదరు.

వాయిదా తేది: 04-12-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
పిఠాపురం, బంగారు రామకృష్ణ
03-12-2025. పిటిషనర్, వాది తరపు న్యాయవాది
పిఠాపురం - 95534 54911

సేంద్రియ సాగుపై దృష్టిపెట్టాలి

పెదపూడి: పంటల సాగులో రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టిపెట్టాలని జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ్‌కుమార్ కోరారు. బుధవారం పెదపూడిలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. వ్యవసాయాధికారుల సూచన మేరకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయాధికారి ఎన్.సత్యప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు పుట్టా గంగాధర చౌదరి పాల్గొన్నారు. **పెద్దాపురం:** కొండపల్లి గ్రామ రైతుసేవా కేంద్రంలో రైతన్న గోడప్రతులను ఆర్డీవో కె.శ్రీరమణి ఆవిష్కరించారు. ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

తాళ్లరేవు: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్ ఓగూరి భాగ్యలక్ష్మి అన్నారు. పాతకోరంగిలో వ్యవసాయ శాఖ ఏవో ఎన్.ప్రశాంతి ఆధ్వర్యంలో తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ అధ్యక్షతన రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మణరావు, రామలక్ష్మి పాల్గొని మాట్లాడారు.

వ్యవసాయశాఖ అధికారులతో గ్రామసభలు

గొల్లప్రోలు: పంటలసాగుకు అమలుచేయాల్సిన కార్యక్రమాలపై ప్రణాళికలు తయారుచేసేందుకు రైతు సేవా కేంద్రాలవారీగా వ్యవసాయ, అనుబంధశాఖల గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఏవో సత్యనారాయణ తెలిపారు. దుర్గాడలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్‌పై రైతులకు మాస్టర్ ట్రైనర్ గుండ్ర శివచక్రం వివరించారు. కరప: పంచ సూత్రాల అమలుకు రైతులు కృషి చేయాలని ఏఓ ఐ.సత్య సూచించారు. వేములవాడలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం ఆమె కార్యశాల నిర్వహించి రాబోయే మూడు సీజన్లకు సంబంధించిన కార్యాచరణ వివరించారు. సర్పంచి కె.మంగాదేవి, ఏఈవోలు బి.శ్రీరాములు పాల్గొన్నారు.

శాంతికి చిహ్నం క్రిస్మస్

పెదపూడి, న్యూస్‌టుడే: శాంతి, సంతోషాలకు చిహ్నం క్రిస్మస్ వేడుకలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పెదపూడి మండలం సంపర ముక్తేశ్వరంలో బేరక బ్లెస్సింగ్ చర్చిలో పెదపూడి మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా గ్రాండ్ ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఏసు పుట్టుకను సంతోషంగా చేసుకునేందుకే క్రిస్మస్ వేడుకలన్నారు. అనంతరం క్రీస్తు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

రామరాజుకు అభినందన

సామర్లకోట: జిల్లా పురపాలికల ఇంజినీరింగ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికైన రామరాజును బుధవారం సామర్లకోట యూనియన్ నాయకులు సత్కరించారు. ఈయన సామర్లకోట యూనియన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. జిల్లా యూనియన్ ఎన్నికలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో యూనియన్ నాయకులు అభినందించారు. నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, బీపెల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా హ్యాండ్‌బాల్ జట్టుకు కరప విద్యార్థులు

కరప: జిల్లా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని కరప జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పనసపాడులో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు బి.వీరేంద్ర, డి.దుర్గ విశేష ప్రతిభ కనబరిచి 16మందితో కూడిన జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. త్వరలో కర్నూల్‌లో జరిగే అంతర్‌జిల్లాల హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పీడీ తెలిపారు.

పీడీతో ఎంపికైన విద్యార్థులు

గొల్లప్రోలులో ప్రత్యేక పారిశుద్ధ్యం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలులో వార్డులవారీగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. గొల్లప్రోలులోని మార్కెట్ వెనుక వీధిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు బుధవారం సిబ్బంది నిర్వహించారు. ఈ పనులను కమిషనర్ శ్రీనివాసులు తనిఖీచేశారు.

ఫేక్ ఇన్‌స్టా ఖాతా.. కేసు నమోదు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిచి అసభ్య చిత్రాలు పోస్టు చేయడంపై కోరింగ పోలీసులు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. ఎస్సై పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పాతకోరింగకు చెందిన మహిళ కాకినాడలో నర్సింగ్ చదువుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తి ఆమె పేరిట ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తెరిచి అసభ్య ఫొటోలు పోస్ట్ చేశాడు. ఆమె దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఆరు ఆరోగ్య భవనాలకు నిధులు

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలంలోని ఆరు గ్రామ ఆరోగ్య కేంద్రాల(విలేజ్ హెల్త్ క్లినిక్) భవనాలు నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు రూ.2.15 కోట్లు మంజూరుచేశారు. వైకాపా ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తిచేసేందుకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఎ.కె.మల్లవరం, తాటిపర్తి 1, తాటిపర్తి 2, దుర్గాడ 3లో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు రూ.36 లక్షలు చొప్పున 15వ ఆర్థికసంఘం నిధులు మంజూరు చేసినట్లు గొల్లప్రోలు మండల ఇంజినీర్ కృష్ణమోహన్ తెలిపారు. చేబ్రోలు 2లోని భవన నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణానికి కలిపి రూ.55 లక్షలు పీఎం- ఏబీహెచ్ఐఎమ్ నిధుల నుంచి కేటాయించారన్నారు. వన్నెపూడిలో భవన నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ఎన్‌హెచ్ఎమ్ నిధుల నుంచి రూ.16 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖల ద్వారా నిధులు మంజూరు చేసినట్లు, టెండరు పూర్తికాగానే పనులు చేపడతామని మండల ఇంజినీరు వివరించారు.

IN THE COURT OF THE 1st ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA
I.P. No.26 / 2025

Between:
1) M/s. Sri Lakshmi Venkateswara Agencies, Rep. by Proprietor, Narala Eswara Rao
2) Narala Eswara Rao ...Petitioners
And
IKF Home Finance Limited, Rep. by Branch Manager, Raidurg, Hyderabad and 2 others ...Respondents

To Respondents:
1) IKF Home Finance Limited, Rep. by Authorized Signatory, Diamond Hills, Beside 400/220/132KV GIS Substation, APIIC, HYD, Knowledge City, Raidurg, Hyderabad - 500 081, Telangana State.
2) AYE Finance, Rep. by Authorized Signatory, 7th Floor, Unitech Commercial Tower-2, Sector-45, Gurugram - 122 003, Haryana State.
3) Cred Right, Rep. by Authorized Signatory, 8th Floor, Krishe Sapphiere Metrol Station, Durgamma Cheruvu, Survey No.88, Hitech City Road, Sri Sai Nagar, Madhapur, Hyderabad - 500 081, Telangana State.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్స్ తమను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.08-12-2025 తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
పంపన పద్మాకర్
కంబాల శ్రీధర్, అడ్వకేట్స్
సాంబమూర్తి నగర్, కాకినాడ, సెల్: 9848236363

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
మెయిన్ బ్రాంచ్
సత్యనారాయణ స్వామి గుడి దగ్గర, బాలాజీ చెరువు, కాకినాడ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/8(6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ ఋణగ్రహీతలకు ప్రకటన (30 రోజుల అమ్మకపు ప్రకటన)

దిగువ వారి నుండి: చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
దిగువ వారికి : ఋణగ్రహీత :శ్రీ యం. నాగేశ్వరరావు (మరణించినందున వారి చట్టపరమైన వారసులకు) డి.నెం. 2-83, స్వామి నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, కాకినాడ రూరల్ – 533 006,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** బ్యాంకు వారికి బకాయివున్న మొత్తాన్ని రాబట్టుకొనుట కొరకు క్రింది తెలిపిన ఆస్తుల అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము అందులో నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్షన్ 13(2) క్రింద **22.08.2024** తేదీ గల డిమాండ్ నోటీసులు ద్వారా మిమ్మల్ని కోరినారు. నిర్ణీత వ్యవధిలోగా మీరు నోటీసులో పేర్కొన్న బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 6(2)/8(6)తో చదవబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అధీకృత అధికారి సెక్యూర్డ్ ఆస్తులను **22.05.2025** తేదీన స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తులను స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించుట తప్పనిసరి అవుతుంది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు రిజర్వుధర మరియు ఇ-వేలం నిర్వహించవలసిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

ఆస్తి బ్యాంక్‌కు అంగీకారయోగ్యమైన నియమ నిబంధనలకు లోబడి ప్రైవేట్ అమ్మకం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా ఎవరికైనా ఆస్తిని విక్రయించు ప్రతిపాదన ఏదైనా మీకు ఉంటే ఈ నోటీసు/ లెటర్ స్వీకరణ తేది నుండి మాకు తెలియజేయవలెను. విఫలమైనచో ఎటువంటి ప్రతిపాదన మీకు ఏదీ లేనట్లుగా భావించబడును మరియు మేము ఇ-వేలం ద్వారా ఆస్తుల విక్రయంతో ముందుకు సాగుతాము.

కాబట్టి, మీరు బ్యాంక్‌కు డిమాండ్ నోటీసులు 22.08.2024 నాటికి చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చేసిన ఖర్చులతో కలిపి చెల్లిస్తే ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

ఆస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా (ప్రస్తుతము కాకినాడ జిల్లా), కాకినాడ యస్ఆర్ఓ, యస్ అచ్యుతాపురం గ్రామ పంచాయితీ, యస్.నెం.121, 123/2, 126, ప్లాట్ నెం.63, డి.నెం.1-52/1 లో 89.57 చ॥గ॥ **మరణించిన యం. నాగేశ్వరరావు తండ్రి. రామస్వామి** గారికి చెందిన రెసిడెన్షియల్ భవనమునకు సంబందించిన యావదాస్తి. **ఈ దిగువ హద్దులలో: తూర్పు :** ప్లాట్ నెం 62 లో స్థలము, **పడమర :** ప్లాట్ నెం 63 లో స్థలము కొంతమేర మరియు ప్లాట్ నెం 64 లో స్థలము కొంతమేర, **ఉత్తరం :** ప్లాట్ నెం 57 లో స్థలము, **దక్షిణం :**18అ॥ వెడల్పు గల రోడ్డు

తేది : 01.12.2025
ప్రదేశం : కాకినాడ
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

గొల్లప్రోలు: బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి 19 మద్యం సీసాలను స్వాధీనపరుచుకున్నట్లు పిఠాపురం ఎక్సైజ్ సీఐ వెంకటలక్ష్మి తెలిపారు. గొల్లప్రోలు మండల పరిషత్ పాలకవర్గ సమావేశంలో బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేయడం, పత్రికల్లో కథనాలు రావడంతో ఎక్సైజ్ అధికారులు గొల్లప్రోలు, చేబ్రోలులో బుధవారం దాడులుచేసి తనిఖీలు నిర్వహించారు. రెండు బెల్టుషాపులను గుర్తించి వాటి నిర్వాహకులు పి.కృష్ణ, ఆర్.చంటిలపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

తూరంగి రైతుబజార్ దుకాణాలు కేటాయింపు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం తూరంగి గ్రామంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రైతుబజార్‌లో బుధవారం ఎమ్మెల్యే పంతం నానాజీ చేతులమీదుగా 20 మంది రైతులకు దుకాణాలు కేటాయించారు. ఏడీ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గోవిందరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

సర్పవరం: కాకినాడ గ్రామీణం సర్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు కుమార్‌కు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్, ఎంపీ కార్యాలయం ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి చేతులమీదుగా విద్యార్థుల కోసం కంప్యూటర్ అందించారు. ముమ్మడి వెంకటేశ్వరరావు, వీరభద్రరాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక తరగతులు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెద్దాపురం	15	951
సామర్లకోట	16	1,098

పెద్దాపురం, సామర్లకోట, న్యూస్‌టుడే: పదిలో చక్కటి ఫలితాలు రాబట్టేందుకు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు సైన్స్, సోషల్, గణితంతోపాటు అన్ని సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. పెద్దాపురం నియోజకవర్గంలోని పెద్దాపురం, సామర్లకోట రెండు పట్టణాలు, మండలాల్లోని ప్రభుత్వ, జడ్పీ, పురపాలక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల కోసం పాఠశాలలు ప్రారంభానికి ముందు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, తిరిగి పాఠశాల విడిచిపెట్టిన తర్వాత సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారిని చక్కగా తీర్చిదిద్దుతున్నారు. వీరిలో చదువులో బాగా వెనుకబడిన విద్యార్థులపై మరింత దృష్టిసారిస్తున్నారు.

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

వెనుకబడిన వారిపై శ్రద్ధ చూపుతాం..

పదిలో ఈ సంవత్సరం చక్కటి ఫలితాలు సాధించడం కోసం సాధారణ విద్యార్థులతోపాటు చదువులో బాగా వెనుకబడిన వారిపై మరింతగా శ్రద్ధ తీసుకుంటాం. అలాంటి వారిని ముందుగానే ఉపాధ్యాయులు గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. పది పరీక్షలపై విద్యార్థులకు ఎటువంటి భయం లేకుండా అవసరమైన అన్ని మెళకువలు నేర్పిస్తాం.

- ఈరంకి ప్రభాకర శర్మ, ఉప విద్యాశాఖాధికారి, పెద్దాపురం

INVITING APPLICATIONS FROM ENTHUSIASTIC PERSONS FOR
SPARC
SPIRITUAL ACTIVITIES AND RESOURCE COORDINATOR
Interested Candidates having faith in Sanathana Dharma may apply

An Internship linked employment program to learn and propagate spiritual texts and practices.
Learning ability, positive attitude coordination expected.
Graduation degree from any recognised university
Intermediate passed cadidates may also be considered.
Stipend 15000/- per month.
Earning Potential: 1.8 to 3.0 LPA
Last date to apply is 20th Dec, 2025
Scan here
SECRETARY
SRI JEEYAR SWAMI VARI ASHRAMAM
G.VEMAVARAM
KAKINADA DIST.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

విద్యుత్తు సరఫరాకు నేడు, రేపు అంతరాయం

ఏలేశ్వరం, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సిరిపురం, చిన్నంపేట గ్రామాలకు గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ వీరభద్రరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. ● జగ్గంపేట, నరేంద్రపట్నం విద్యుత్తు ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మాధవ్ తెలిపారు. గోకవరం రోడ్, బాలాజీనగర్, శ్రీరామ్‌నగర్, పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. గొల్లలగుంట, గుర్రంపాలెం, కాండ్రేగుల, నరేంద్రపట్నం బోరుకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

అరుణాచలేశ్వరుని సన్నిధిలో కృత్తికా దీపం

ప్రత్తిపాడు: మండలంలోని రాచపల్లిలో శ్రీ అభీత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలో కృత్తికా దీపోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. కాకినాడ ఆదిగురు యోగ పీఠం స్వామీజీ సద్గురు సచ్చిదానంద యోగి వేదమంత్రాల మధ్య దీపాన్ని వెలిగించారు. ఆలయ వ్యవస్థాపకులు స్వామి రామానంద కృత్తిక దీపం విశేషాలను భక్తులకు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్వామి రామానంద, చిత్రంలో సద్గురు సచ్చిదానంద యోగి

ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రతి ధాన్యపు గింజను రైతు నుంచి నేరుగా కొనుగోలు చేయాలని డీసీసీ ఉపాధ్యక్షుడు ధరణాలకోట శ్రీను డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని ధాన్యం కొనుగోళ్లను, తడిసిన వరి పనలను బుధవారం ఆయన పరిశీలించారు. రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోకపోయినా రైతుల నుంచి కూడా కొనుగోళ్లు చేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరబోసిన ధాన్యం పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పంటల ప్రణాళికలో భాగం కావాలి

శంఖవరం, గండేపల్లి, ప్రత్తిపాడు, కిర్లంపూడి, న్యూస్‌టుడే: పంటల ప్రణాళికలో అనుబంధశాఖలు భాగం కావాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు మనోజ్ అన్నారు. శంఖవరం మండలంలోని కె.కొత్తూరు రైతుసేవా కేంద్రం వద్ద వ్యవసాయాధికారి గాంధీతో కలిసి రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయ రంగాల ప్రగతిలో పంచసూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు వంటి వాటి ఆధారంగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అన్ని రైతుసేవాకేంద్రాల్లో పంట ప్రణాళికలపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నామన్నారు. సహాయకులు మణికంఠ, రాజు, సూరిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ● గండేపల్లి రైతు సేవా కేంద్రంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. మండల వ్యవసాయ అధికారి లక్ష్మి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఏవిధంగా సాధించాలో వర్క్‌షాప్‌లో వివరిస్తున్నామన్నారు. ఎంపీడీవో హరికృష్ణసత్యారెడ్డి, ఏవో చంద్రరావు, తెదేపా నాయకులు బొల్లారెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు. ● రాచపల్లిలో ఆత్మ పీడీ పాల్, వ్యవసాయాధికారిణి జోకా అమృత, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు రైతులకు సూచనలిచ్చారు. ● కిర్లంపూడి మండలంలోని వీరవరం, జగపతినగరం, చిల్లంగి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారిణి సుధామాధురి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ తోట రవి, వీరవరం, కిర్లంపూడి సహకార సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఆదాయంపై దృష్టేదీ?

పురపాలక ఖజానాకు ఏటా రూ.లక్షల్లో గండి

తుని, న్యూస్‌టుడే: పురపాలక అధికారులు, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ కారణంగా ఖజానాకు ఏటా రూ.లక్షల్లో గండిపడుతోంది. తుని పట్టణంలోని ఆయా ప్రధాన రహదారులు, వీధుల్లో వ్యాపార సంస్థలు గతంతో పోలిస్తే ప్రస్తుతం బాగా పెరిగాయి. వీటి నుంచి ప్రకటనలు, ఆక్రమణ పన్నులు వసూలులో మాత్రం పట్టణ ప్రణాళికాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారు. దశాబ్దం క్రితం అమల్లోకి తీసుకువచ్చిన గెజిట్ ప్రకారం ఏటా సుమారు రూ.3.22 లక్షలు డిమాండ్‌గా చూపుతున్నారు. దీని ఆధారంగా తూతూ మంత్రంగా రూ.4 లక్షల వరకూ వసూలు చేసి లక్ష్యం చేరుకున్నామని చేతులు దులుపుకొంటున్నారు.

ఇంకా పాత గెజిట్ ప్రకారమే..

పురపాలక సంఘం పాత గెజిట్‌లోని రేట్ల ప్రకారం పన్ను వసూలు చేస్తుండగా ఏటా రూ.లక్షల్లో అదనపు ఆదాయం కోల్పోతోంది. పురపాలక సంఘ దుకాణాలే 615 వరకూ ఉండగా ప్రైవేటు వ్యక్తులకు సంబంధించినవి మరో 1,000కు పైగా ఉన్నాయి. ఆయా షాపులు, కాంప్లెక్సులు, సంస్థల నుంచి పన్ను వసూలు చేయకుండా కొందరు సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తరచూ క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పరిశీలించి ఎక్కడ ఆక్రమణ జరిగినా, కొత్తగా ఫ్లెక్సీలు, బోర్డులు వంటివి ఏర్పాటు చేసినా పన్ను విధించాల్సి ఉంది. కాని అంతా గప్‌చుప్ చందాన మిన్నకుండిపోవడంతో పురపాలక ఖజానా వెలవెలబోతోంది. అదనపు ఆదాయం సమీకరణ లేక ఆయా ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

రద్దీగా మారిన తుని మెయిన్‌రోడ్డు ప్రాంతం

చర్యలు తీసుకుంటాం..

కొత్త గెజిట్ తయారు చేసే విషయం కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇంకా ఎక్కడైనా పన్ను వేయాల్సి ఉంటే చర్యలు తీసుకుంటాం.

- ఉమామహేశ్వరరావు, టీపీవో, తుని

ఘనంగా దత్త జయంతి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని సుబ్బరాయపురంలో దత్త జయంతిని పురస్కరించుకుని దత్తాత్రేయుని ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. సత్య దత్త వైదిక సమాఖ్య ధార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహేంద్రవాడ సత్య సాయి జగదీష్‌శర్మ, వారణాశి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో హనుమద్ వ్రతం

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: హనుమద్ వ్రతాన్ని పురస్కరించుకుని బుధవారం ఏలేశ్వరంలోని ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, అభిషేకం జరిగాయి. మార్కెట్ సెంటర్‌లో స్వామివారికి సహస్ర నాగవల్లి పూజ, సిందూరంతో అర్చనలు చేశారు. సిరిపురంలో మహిళలు హనుమాన్ చాలీసా పఠించారు. ● ధర్మవరంలోని జువ్వలవారి రామాలయం వద్ద ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున అన్నదానం జరిపారు. గ్రామానికి చెందిన దాత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నదానానికి రూ.15వేలు విరాళంగా అందజేశారు.

ఏలేశ్వరం హనుమ ఆలయం వద్ద భక్తులు

ఎస్.పైడిపాలలో అన్నదానం

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్.పైడిపాల గ్రామంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. గౌరీ దేవి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి చర్యలు

తుని పట్టణం, తొండంగి, రైతులపూడి, న్యూస్‌టుడే: తుని మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు తాత్కాలిక భర్తీకి చర్యలు తీసుకున్నామని ఎంఈవో పి.గీతాదేవి తెలిపారు. సీతారాంపురం పురపాలక ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంటు హిందీ, తెలుగు దొండవాక జడ్పీ హైస్కూల్లో స్కూలు అసిస్టెంటు సైన్సు పోస్టులకు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ● తొండంగి మండలంలో నాలుగు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈవో షేక్ బాబ్జి తెలిపారు. ఏవీనగరం, కేపీపురం, బెండపూడి, దానవాయిపేట జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఒక్కొక్కటి చొప్పున హిందీ సబ్జెక్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ● రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ విద్యా బోధకుడు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంఈవోలు సతీష్‌బాబు, కొండబాబు తెలిపారు.

ప్రాథమిక విద్య బలోపేతానికి కృషిచేయాలి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి పరచేవిధంగా ఉపాధ్యాయులంతా కృషిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ కోరారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాలల పనిదినం ముగిసాక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని డీఈవో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రభాకరశర్మ, డీసీఈబీ కార్యదర్శి వెంకట్రావు, మండల విద్యాశాఖాధికారులు టి.జోసఫ్, ఎమ్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రమేష్

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

సీసీ రహదారులు నిర్మించాలి

సమస్య: సీతంపేట గ్రామంలో రామాలయం సమీపంలో సీసీ రహదారులు ఇబ్బందులు పడుతున్నాం.

- రమణ, స్థానికుడు

సమాధానం: సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తాం.

- చాందిని, కార్యదర్శి, సీతంపేట

– న్యూస్‌టుడే, శంఖవరం

శుభ్రం చేయాలి

సమస్య: లింగంపర్తిలో తాగు నీటి కొళాయిల చెంత అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

- కోటేశ్వరరావు, స్థానికుడు

సమాధానం: కొళాయి వద్ద నీరు నిల్వ లేకుండా, కాలువలు శుభ్రం చేయిస్తాం. **- ఏఎస్ఎన్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి, లింగంపర్తి**

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

విద్యార్థులకు ఏకరూప దుస్తుల బహూకరణ

తొండంగి, న్యూస్‌టుడే: కేపీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 35 మంది స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులకు ఉపాధ్యాయులంతా కలిసి రూ.45 వేలు విలువ చేసే ఏకరూప దుస్తులను కొనుగోలు చేసి బుధవారం ప్రధానోపాధ్యాయుడు చక్రాతి సత్యన్నారాయణ చేతులమీదుగా అందించారు. గైడ్ ఉపాధ్యాయురాలు మరువాడ శ్రీదేవి విద్యార్థులకు రూ.5 వేలు విలువ చేసే క్రీడా సామగ్రి అందించారు. ఉత్తమ క్రమశిక్షణ, శ్రమ, దేశభక్తి, సేవాభావం, యోగా, ధ్యానం తదితర అంశాలు విద్యార్థులు అలవర్చుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు.

స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

సీఆర్‌ఎంటీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: విద్యాశాఖలో 14 ఏళ్లుగా పనిచేస్తున్న సీఆర్‌ఎంటీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీసీఆర్పీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంజీ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మీరాసాహెబ్, సీఆర్‌ఎంటీ గంగాధర్‌లు డీఈవో రమేష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత అయిదేళ్లుగా తమకు జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే క్లస్టర్‌లో తమను కొనసాగించాలని, ఒక అధికారి కింద పనిచేసేలా జాబ్‌ఛార్ట్ ఇవ్వాలని, తమకు డీఎస్సీలో ప్రాధాన్యం కల్పించాలని తదితర డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తే గుర్తింపు లభిస్తుందని అఖిల భారత లాయర్స్ అసోసియేషన్ (ఐలాజ్) రాష్ట్ర కార్యదర్శి బుగత శివ అన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియమితులైన అవసరాల దేవిని బుధవారం ఆయన ఆధ్వర్యంలో పలువురు సన్మానించారు. లింగంపర్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో శివ మాట్లాడుతూ న్యాయవాదిగా, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్‌గా దేవి చేస్తున్న సేవలకు గౌరవం దక్కిందన్నారు. పలువురు న్యాయవాదులు, వీఆర్వో కిషోర్ పాల్గొన్నారు.

న్యాయవాది దేవిని సత్కరించిన ఐలాజ్ కమిటీ సభ్యులు

అల్లుకున్న నిర్లక్ష్యం

కత్తిపూడిలోని 3వ వార్డులో విద్యుత్తు స్తంభాల తీగలకు పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. దీంతో గాలులు వీచినప్పుడు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా తీగలు తెగిపడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు చొరవ చూపి వీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, శంఖవరం

పందుల సంచారంతో ఇబ్బందులు

ఏలేశ్వరంలో పందుల బెడద రోజురోజుకి అధికమవుతోంది. జనావాసాల మీదుగా రోజూ సంచరిస్తున్నాయి. యజమానులు వాటిని పట్టించుకోవడం లేదు. నగర పంచాయతీ అధికారులు వాటి యజమానులకు నోటీసులిచ్చి సరిపెడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏలేశ్వరం

మురుగు తొలగదా..?

జగ్గంపేట శ్రీరామ్‌నగర్ రామాలయం వీధిలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. కాలనీలో సిమెంటు రోడ్డును ఆనుకుని ఉన్న కాలువలో మురుగు కదలడం లేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. పందుల సంచారం, దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. పంచాయతీ అధికారులు దృష్టిసారించి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

వీడని తుపాను బెడద

దిత్వా తుపాను ప్రభావం బుధవారం కూడా తగ్గకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులుగా చల్లటి గాలులతో పాటు మోస్తరు వర్షం కురుస్తోంది. దీంతో తొండంగి మండల వ్యాప్తంగా 30 శాతం వరి పంటను ఇప్పటి వరకు ఒబ్బిడి చేయగా 20 శాతం పంట పనలపై ఉంది. తొండంగి గ్రామానికి చెందిన కొంత మంది రైతులు పొలాల్లో ఉన్న ధాన్యాన్ని రోడ్డుపైకి తెచ్చుకుని ఇలా రాశులుగా పోసి వాటిపై బరకాలు కప్పి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, తొండంగి

ఉచిత వైద్యశిబిరం

తుని, న్యూస్‌టుడే: కాకినాడకు చెందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన, ఉచిత వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. జనని యాత్ర పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వాహనంలో వైద్యురాలు దీప్తి ప్రియదర్శిని, సిబ్బంది సంతాన సాఫల్యం కోసం వచ్చిన దంపతులకు వివిధ పరీక్షలు చేసి, సూచనలు అందించారు.

100 బస్తాల పీడీఎస్ బియ్యం స్వాధీనం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న 100 బస్తాల పీడీఎస్ బియ్యం వాహనాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ సీఐ గోపాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఏలేశ్వరం నుంచి ఇర్రిపాక మీదుగా జగ్గంపేట వైపు వ్యాన్‌లో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. వాహనాన్ని అదుపులోకి తీసుకుని పౌరసరఫరాల గొడౌన్‌కి తరలించి ఎంఎస్‌వో కృష్ణ ఆధ్వర్యంలో బియ్యం తూకం వేశారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న మన్యం తేజ, వ్యాన్ డ్రైవర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. దాడుల్లో స్వాధీనం చేసుకున్న బియ్యం, వ్యాన్ విలువ రూ.9.30 లక్షలు ఉంటుందన్నారు. శ్రీరామ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో, ట్రాక్టర్ ఢీకొని ముగ్గురికి గాయాలు

శంఖవరం, న్యూస్‌టుడే: శంఖవరం-జి.కొత్తపల్లి రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. శంఖవరం-కొత్తపల్లి రహదారిలో వెంకటాపురం వద్ద ఎదురెదురుగా వస్తున్న ఆటో, ట్రాక్టర్ ఢీకొన్నాయి. ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడే ఉన్న వెంకటాపురం గ్రామానికి చెందిన అర్జున్‌ను ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఆయనకు గాయాలయ్యాయి. వీరిని ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. ఘటనపై తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నవరం పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో ఇద్దరికి..

ప్రత్తిపాడు: ధర్మవరం సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం ఆటో, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. హైవే నుంచి గ్రామంలోకి వెళ్తున్న ఆటో, ధర్మవరం గ్రామానికి చెందిన కొల్లు లోవరాజు, నూలు జీవరత్నం ప్రయాణిస్తున్న ద్విక్రవాహనం ఢీకొన్నాయి. వీరికి గాయాలవ్వగా 108లో ప్రత్తిపాడు సీహెచ్‌సీకి తరలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా హైవే పెట్రోలింగ్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

నిర్లక్ష్యంగా లారీ నడిపిన డ్రైవర్‌పై కేసు

తుని: పట్టణంలోని డీమార్ట్ సమీపంలో టిప్పర్ లారీ నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై విజయబాబు తెలిపారు. అనకాపల్లికి చెందిన టిప్పర్‌తో రాజమహేంద్రవరంనకు క్రషర్‌బూడిదలోడు వేసి తిరిగి వస్తుండగా వాహనం వేగంగా నడపడటంతో పట్టుకున్నామన్నారు.

మనోధైర్యంతో ముందడుగు వేయాలి

ఏలేశ్వరం, తొండంగి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెప్మా సమన్వయకర్త ప్రసాద్ ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కౌన్సిలర్, పట్టణ తెదేపా అధ్యక్షుడు మూది నారాయణస్వామి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు మనోధైర్యంతో ముందడుగు వేయాలన్నారు. కేకు కోసి పంచిపెట్టారు. కమిషనర్ సూర్యప్రకాశ్‌రావు, కౌన్సిలర్లు యండగొండి నాగబాబు, రాయుడు చిన్న, సీహెచ్‌సీ కమిటీ సభ్యుడు జొన్నాడ వీరబాబు పాల్గొన్నారు. ● తొండంగి భవిత కేంద్రంలో ఐఈఆర్టీ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, జగన్నాథం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డి హాజరై దివ్యాంగ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వైకల్యం శరీరానికే గాని ఆలోచనకు కాదన్నారు. విద్యార్థులందరికీ బహుమతులు అందించారు. తెదేపా నాయకులు నాగం పరమేష్, పక్కుర్తి వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొండంగి: బహుమతులు ఇస్తున్న ఎంఈవో

ఏలేశ్వరంలో దివ్యాంగుని సన్మానిస్తున్న కౌన్సిలర్లు

అన్ని రంగాల్లోనూ ప్రోత్సహించాలి..

కిర్లంపూడి, రౌతులపూడి: విభిన్న ప్రతిభావంతులను అన్నిరంగాల్లోనూ ప్రోత్సహించాలని కిర్లంపూడి ఎంఈవోలు టి.జోసఫ్, ఎం.చిన్నారావు పేర్కొన్నారు. కిర్లంపూడిలో ప్రతిభా కేంద్రంలో అధికారులు, కేంద్రం నిర్వాహకులు కేక్ కోసి చిన్నారులకు తినిపించారు. ఐఈఆర్టీ వై.సూర్యకళ, వరలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● రౌతులపూడి భవిత కేంద్రంలో ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఎంఈవో గాడి కొండబాబు, మాజీ ఎంపీపీ ఇటంశెట్టి భాస్కరబాబు, ఉపసర్పంచి వాసిరెడ్డి భాస్కరబాబు తదితరులు పాల్గొని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు తలుపులురాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లిబరేషన్ మహాసభల విజయవంతానికి పిలుపు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కడపలో ఈనెల 6, 7 తేదీల్లో నిర్వహించే సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బుగత బంగార్రావు పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు లిబరేషన్ కార్యాలయంలో ఆయన బుధవారం మాట్లాడుతూ కడప పట్టణంలో ఆరో తేదీన భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. 7న జరిగే మహాసభకు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, పార్టీ నేతలు స్వదేశ్ భట్టాచార్య, శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు ఎన్.మూర్తి, చంద్రమోహన్, రమేష్ రాజా తదితరులు హాజరవుతారన్నారు.

ఉత్సాహంగా హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలు

మసీదుసెంటర్: కర్నూలులో ఈ నెల 4 నుంచి జరిగే 11వ అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపికలు బుధవారం పనసపాడులోని దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగాయి. 40 మంది క్రీడాకారులు హాజయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రియాంక శర్మ పోటీలను ప్రారంభించారు. ప్రతిభ చూపిన 16 మందిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తూర్పుగోదావరి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ అధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు.

ఎంపికైన జట్టుతో అతిథులు

నీటి గంట మోగక.. దాహం తీరక

విద్యార్థులకు అందని రక్షిత నీరు

గండేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం నిర్దేశించిన నీటిగంట ప్రభుత్వ పాఠశాలల్లో అమలు జరగడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ, ఆర్వోప్లాంట్ నిర్వహణ సక్రమంగా ఉండటం లేదు. దీంతో విద్యార్థులకు తగినంత నీరు అందక అనారోగ్యం, తలనొప్పులు వంటి సమస్యలకు గురవుతున్నారు.

మండలం	ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	విద్యార్థులు
గండేపల్లి	31	2	8	3359
కిర్లంపూడి	30	0	11	4747
జగ్గంపేట	34	2	40	6780
తొండంగి	44	4	13	5857
రౌతులపూడి	34	5	7	3480

తాళ్లూరులో మూలకు చేరిన ఆర్వో ప్లాంట్లు

నీళ్ల సీసానే దిక్కు..

జగ్గంపేట నియోజకవర్గంలో మూడు మండలాల్లోనూ, రౌతులపూడి, తొండంగి మండలాల్లో 276 పాఠశాలలుండగా, వీటిలో మొత్తం 24,223 మంది విద్యార్థులున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడులో ప్రతి పాఠశాలకు ఆర్వోప్లాంట్లను అందజేసింది. వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవి మూలకు చేరాయి.

గతంలో సమయాలిలా..

గతంలో ప్రతి పాఠశాలలో ఉదయం 10, 11:15, మధ్యాహ్నం 2, చివరగా 3 గంటలకు విద్యార్థులకు నీటిగంటను అమలు చేసేవారు. ప్రస్తుతం ఏ పాఠశాలలోనూ ఈ పరిస్థితి కనిపించడం లేదు.

కళ్లు తిరిగి పడిపోతారు..

ప్రతి విద్యార్థి రోజుకు రెండు నుంచి నాలుగు లీటర్ల నీటిని తాగాలి. లేకుంటే డీహైడ్రేట్ అయ్యి, చదువుమీద శ్రద్ధ తగ్గుతుంది. ఆటలు ఆడే సమయంలో తలతిరగడం, పడిపోవడం జరుగుతుంది. నీరసం రావడం, శరీర ఎదుగుదలలో సమస్యలు ఏర్పడి, వ్యాధినిరోధక శక్తి తగ్గుతుంది.

- ప్రణీత్, వైద్యాధికారి, జడ్.రాగంపేట సీహెచ్‌సీ

ఘనంగా గౌరీదేవి ఊరేగింపు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడిలోని యల్లపువారి వీధిలోని గౌరీదేవి ఆలయంలో నెలరోజుల క్రితం నెలకొల్పిన గౌరీదేవి అమ్మవారిని బుధవారం రాత్రి శెట్టి భజనలు, కోలాట నృత్యాలతో గ్రామమంతా ఊరేగించారు. జిల్లా గౌరీసంఘం పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనోత్సవానికి తరలించారు.

ప్రమాదాన్ని పట్టించుకోరా?

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని వద్ద జాతీయ రహదారిపై వాహనదారులు నిత్యం అపసవ్య దిశలో ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. పోలీసులు, హైవే అథారిటీ అధికారులు హెచ్చరిక, సూచిక బోర్డులు, డ్రమ్ములు, ఇనుప బారికేడ్లు పెట్టినా వాటిని ఏమాత్రం లెక్కచేయడం లేదు. పలువురు భారీ వాహనదార్లు వీటిని ఢీకొని సైతం దూసుకుపోతున్నారు. డీమార్ట్, డ్రైవర్స్‌కాలనీ ఇతర పలు కూడళ్లలో పెట్టిన అనేక వేగ నియంత్రికలు పక్కకు నెట్టి ఉన్నాయి. సమస్య పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు.

పక్కకు ఒరిగిపోయిన సూచిక బోర్డు

(c) eenadu

అలసత్వానికి ఆరు నెలలు

- ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినా అధికారుల బేఖాతర్
- సమస్యల పరిష్కారం కోసం బాధితుల ఎదురుచూపులు

ఈనాడు, కర్నూలు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాలకు వచ్చినపుడు స్వీకరించిన వినతులు.. వేగంగా పరిష్కరించాలన్న ఆదేశాలను జిల్లా అధికారులు బేఖాతరు చేస్తున్నారు. మే నెల 17వ తేదీన కర్నూలుకు వచ్చినపుడు ఉమ్మడి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి పలువురు బాధితులు తరలొచ్చారు. ప్రజావేదికలో ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 341 అందాయి. అందులో రేషను కూడా ఇచ్చారు. కలెక్టరేట్ అధికారులు ఫిర్యాదులను విభాగాల వారీగా విభజించి పంపించారు. ఆరు నెలలైనా కనీసం 41 ఫిర్యాదులు పరిష్కరించిన దాఖలాలు లేవు. కొన్ని ఫిర్యాదులు పరిష్కరించేందుకు కొంత ఆలస్యం అవుతుంది. ఆ సమాచారాన్నైనా ఫిర్యాదుదారులకు ఇవ్వాలి. ఏ విషయం చెప్పకుండా అధికారులు అదిగోఇదిగో అంటూ ఫిర్యాదుదారులను ముప్పుతిప్పలు పెడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● అధిక శాతం రెవెన్యూశాఖకు చెందినవే ఉన్నాయి. రీసర్వే సమస్యలు, భూకబ్జాలు, భూరికార్డుల్లో సంబంధంలేని వారి పేర్లు నమోదు చేయడం, ఆన్‌లైన్లో పేరు నమోదు చేయకపోవడం, చుక్కల భూములు, రేషన్‌షాపు డీలర్ల అక్రమాలు తదితర అంశాలపై ఫిర్యాదులున్నాయి.

కబ్జా చేసినా పట్టించుకోక..

నగరంలోని నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలోని నాలుగు ప్లాట్లను కొందరు కబ్జా చేసిన ఉదంతంపై ఆ కాలనీవాసులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు అధికారులు రసీదు ఇచ్చారు. ఆ కాలనీలో ఉంటున్న 1400 కుటుంబాల్లో అధికంగా వివిధ ప్రభుత్వశాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులే. కొందరు రూ.140కోట్ల విలువైన 7.50 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారు. సామాజిక అవసరాల కోసం కేటాయించిన భూములను కబ్జా చేసినా అధికారులు చోద్యం చూస్తున్నారు. కబ్జాలు వాస్తవమని నిర్ధారణ అయినా చర్యలు తీసుకోలేదు.

తప్పుడు పత్రాలతో కొట్టేసి

–ఎం.కృష్ణయ్య, విశ్రాంత ఉద్యోగి

నన్నూరులో 2018లో ఎకరం భూమిని, 2020లో 92 సెంట్ల భూమిని కొనుగోలు చేశా. ఆ భూమిని నేనే సాగు చేసుకుంటున్నా. దాని విలువ సుమారు రూ.2కోట్లకు పైనే ఉంటుంది. 2024లో కొందరు వచ్చి ఆ భూమి మాది అని అంటున్నారు. వారి దగ్గర ఎలాంటి దస్త్రాలు లేవు. దీనిపై ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఫిర్యాదు చేశా. ఆ ఫిర్యాదును ఓర్వకల్లు తహసీల్దారు కార్యాలయ అధికారులకు పంపించినా వారు ఏమీ పట్టించుకోలేదు. దీంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది.

తమ్ముడే రాయించుకున్నాడు

–శ్రీనివాసులు, మద్దికెర అగ్రహారం

మద్దికెర అగ్రహారంలోని సర్వే నంబరు 272/1లో 2.16 ఎకరాలు వారసత్వంగా వచ్చింది. దానికి పాస్‌పుస్తకం, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పంద పత్రం ఉంది. 1991 నుంచి ఆ భూమి నా ఆధీనంలోనే ఉంది. నా సొంత సోదరుడు ఆ భూమిని రికార్డుల్లో ఆయన భార్యపై రాయించారు. సవరించాలని, భూమి నాకు ఇప్పించాలని ఫిర్యాదు చేశా. అధికారులు వచ్చి విచారణ చేశారు. వాస్తవం ఏమిటన్నది నిర్ధారించుకున్నారు. నేటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.

బండరాత మారేనా

సి.బెళగల్ మండలం ఈర్లదిన్నె ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 157మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 4 గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో ఒకే గదిలో రెండు బోర్డులు పెట్టి.. 2, 3 తరగతి విద్యార్థులకు బోధిస్తున్నారు. బల్లలు లేక రెండో తరగతి విద్యార్థులు కింద కూర్చుంటున్నారు. ఒకటో తరగతిని ఆరు బయట చెట్టు కింద నిర్వహిస్తున్నారు. ప్రహరీకి పాతిన బండనే బోర్డుగా చేసుకొని పాఠాలు చెబుతున్నారు. టీవీకి నెట్ సౌకర్యం లేకపోవడంతో ఉపాధ్యాయులే సొంత డబ్బులతో రీఛార్జి చేసి బోధిస్తున్నారు. –న్యూస్‌టుడే, సి.బెళగల్

వృద్ధులంటే చౌక.. బియ్యం ఇవ్వకుండా ధోకా

● ఇంటి వద్దే సరకుల పంపిణీ ఒట్టిమాటే

65 ఏళ్ల వయో వృద్ధులు.. దివ్యాంగులు.. నడవలేని వారికి రేషన్ సరకులు ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని ప్రభుత్వం చెబుతోంది. నెల నెలా డీలర్లు తమ పరిధిలోని వృద్ధుల ఇంటి వద్దకే వెళ్లి వేలి ముద్రలు వేయించుకొని బియ్యం ఇవ్వాల్సి ఉంది. డీలర్ల నిర్లక్ష్యం.. అధికారుల ఉదాసీనత కారణంగా ఇది ఎక్కడా అమలు కావడం లేదు. పండుటాకులకు కష్టాలు తప్పడం లేదు. నవంబరు ముగిసినా వీరిలో సగం మందికే రేషన్ పంపిణీ చేశారు. డిసెంబరు 1 నుంచి సాధారణ రేషన్ పంపిణీ మొదలైనా తమను మాత్రం పట్టించుకోవడం లేదని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,437 చౌకదుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 65 ఏళ్లు దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులైన కార్డుదారులు 1,02,015 మంది ఉన్నారు.

● వీరికి ప్రతినెలా 25 నుంచి నెలాఖరు వరకు ఇంటి వద్దే సరకులు పంపిణీ చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో ఇది సవ్యంగా అమలు కావడం లేదు.

● డిసెంబరు 2వ తేదీ నాటికి ఉమ్మడి జిల్లాలో 58,278 మందికి మాత్రమే రేషన్ పంపిణీ చేశారు. 43,737 మందికి ఇప్పటికీ ఇవ్వలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీంతో గత్యంతరం లేక వృద్ధులే చౌకదుకాణాలకు వెళ్లి సరకులు తెచ్చుకుంటున్నారు.

జిల్లా వృద్ధులు, దివ్యాంగులు / తీసుకున్న వారు	
కర్నూలు	46,543
	28,680
నంద్యాల	55,472
	29,598

నగదు అంటగడుతున్నారు

పరిశీలన

● అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడంతో డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నెల గడిచిపోయినా వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ ఇవ్వకుండా.. బియ్యానికి బదులు నగదు చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ● చాలామంది వృద్ధుల ఇళ్లకు వెళ్లి బయోమెట్రిక్ తీసుకొని కిలోకు రూ.10 చొప్పున డబ్బులు ఇస్తున్నారు. మాకు డబ్బు వద్దు బియ్యమే కావాలంటే మాత్రం చౌకదుకాణాల వద్దకు రావాలని చెబుతున్నట్లు వృద్ధులు వాపోతున్నారు. ● కొందరు డీలర్లు ఒకటో తేదీ తర్వాతనే చౌకదుకాణాల వద్ద సరకులు పంపిణీ చేస్తున్నారు. అదీ రెండ్రోజులే. తర్వాత వెళ్తే బియ్యం అయిపోయాయని తిప్పి పంపుతున్నారు. వారికి రాజకీయ నేపథ్యం ఉండటంతో అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు.

సాయిబాబా సంజీవయ్య నగర్‌కు చెందిన ఈ వృద్ధురాలి పేరు లక్ష్మీదేవమ్మ. రేషన్ కార్డులో ఈమె ఒక్కరే ఉన్నారు. ఒక్కనెల కూడా డీలరు తమ ఇంటి వద్దకు వచ్చి సరకులు ఇచ్చింది లేదని ఈమె చెబుతున్నారు. బుధవారం బియ్యం తెచ్చుకునేందుకు ఈమె అష్టకష్టాలు పడుతూ.. పాత సాయిబాబా థియేటర్ సమీపంలోని 87వ చౌకదుకాణానికి వెళ్లారు. ఈ-పోస్ యంత్రంలో వేలిముద్రలు వేశారు. ఈమెకు 5 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉంది. డీలరు మాత్రం బియ్యం లేవని చెప్పారని.. బియ్యానికి బదులుగా రూ.50 చేతికిచ్చారని ఈమె చెబుతున్నారు. దీంతో అంతదూరం నుంచి ఉసూరుమంటూ తిరుగుముఖం పట్టారు.

అమ్మా.. నాన్నా.. బడికి రారండోయ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్- టీచర్ మీట్ (పీటీఎం) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు విడతలు విజయవంతంగా జరిగాయి. సత్ఫలితాలు ఇవ్వడంతో మూడో విడత ఈనెల 5న నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం ఆహ్వాన పత్రాలు, అతిథులకు ఇచ్చే పుష్పగుచ్ఛాలు, బ్యాడ్జీలను రంగు పేపర్లతో విద్యార్థులే స్వయంగా తయారు చేస్తున్నారు. అమ్మా.. నాన్నా.. మా బడికి రండి.. మమ్మల్ని ఆశీర్వదించండంటూ స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అందజేస్తారు. – న్యూస్‌టుడే, కర్నూలు విద్య

- 9.30 : సమావేశ ప్రారంభం
- 10 - 11.30 : విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, విద్యా ప్రగతి, ఇతర అంశాలపై చర్చ.
- 11.30-11.50 : తల్లిదండ్రులకు రంగోలి, తాడు లాగే పోటీలు
- 11.50-12.15: సాధారణ సమావేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- 12.15 - 12.45 : ప్రతిజ్ఞ, కార్యక్రమం ముగింపు. మధ్యాహ్న భోజనం

యాజమాన్యం	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	113	34,231
ఎంపీపీ	1218	2,19,774
పురపాలక	103	20,453
ఎయిడెడ్	23	2,513

● శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుంది. పిల్లల విద్యా ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలపై మాత్రమే చర్చ జరగాలని, రాజకీయాలకు తావులేకుండా చూడాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. నిర్వహణకు కర్నూలు జిల్లాకు రూ.54 లక్షలు, నంద్యాల జిల్లాకు రూ.37 లక్షలు కేటాయించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా పాఠశాలలకు రూ.900 నుంచి రూ.9 వేల వరకు ఇవ్వాలని నిర్ణయించారు.

పోతిరెడ్డిపాడు లీకులు

జూపాడుబంగ్లా మండలం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ గేట్ల నుంచి పెద్దఎత్తున నీరు వృథాగాపోతోంది. ఇక్కడ పది గేట్లు ఉండగా ఆరింటి నుంచి నీళ్లు లీకవుతున్నాయి. లీకేజీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

– ఈనాడు, నంద్యాల



ఆనవాళ్లు మిగలకొండ మింగేస్తారు

కల్లూరు మండలం తడకనపల్లి గ్రామ సమీపంలోని కొండను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అనుమతుల్లేకుండానే.. భారీ యంత్రాలతో పగలూ రాత్రి మట్టి తవ్వి.. టిప్పర్లతో వందల ట్రిప్పులు తరలిస్తున్నారు. మండలంలో చాలాచోట్ల ఇలా కొండలను తవ్వేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తయినా చూడటం లేదు. దీంతో క్రమంగా గుట్టలు కరిగిపోతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇలాగే వదిలేస్తే కొండల ఆనవాళ్లు కూడా మిగలకుండా తవ్వేస్తారని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, కర్నూలు

యువకులకు ఉచిత శిక్షణ

మీ కోసం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులకు హౌస్ వైరింగ్, సెల్‌ఫోన్ మరమ్మతు, బైక్ మెకానిక్ సర్వీసింగ్‌లలో ఈ నెల 29 నుంచి 30 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ కె.పుష్పక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు ఉండి పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 08518-273710, 90007 10508, 63044 91236 నంబర్లలో సంప్రదించాలన్నారు.

మెదడుకు రక్షణ.. రోగికి సాంత్వన

- బ్రెయిన్‌స్ట్రోక్ బాధితులకు జీజీహెచ్‌లో చికిత్స
- రూ.40 వేల సూదిమందు ఉచితం

మారిన జీవనశైలి ప్రభావంతో చాలామంది అధిక రక్తపోటు బారిన పడుతున్నారు. వీరిలో కొందరికి బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి మృతి చెందుతున్నారు. మరికొందరు పక్షవాతంతో మంచాన పడుతున్నారు. సకాలంలో వైద్యం అందించగలిగితే వీరిని ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. స్ట్రోక్ వచ్చిన వెంటనే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ ఇస్తే ముప్పు తప్పే అవకాశం ఉంది. రూ.40 వేల విలువైన ఈ సూదిమందును కర్నూలు సర్వజన వైద్యశాలలో ఉచితంగా వేస్తున్నారు. బ్రెయిన్‌స్ట్రోక్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. జీజీహెచ్‌లో ప్రత్యేకంగా పది పడకలతో న్యూరో ఐసీయూ స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు చేశారు. బ్రెయిన్‌స్ట్రోక్‌తో పక్షవాతం బారినపడిన వారు, మెదడులో కణితులు ఉన్నవారికి ఇక్కడ మెరుగైన చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

4.30 గంటల్లోపు తీసుకొస్తే..

● బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిన వారిని వెంటనే సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగం లేదా న్యూరో ఫిజీషియన్ విభాగంలో చేర్చాలి. వైద్యులు సీటీ స్కాన్ తీస్తారు.

● మెదడులో రక్తం గడ్డ కట్టి ఉంటే కుటుంబ సభ్యుల అనుమతితో టెనెక్టెప్లేస్ సూదిమందు వేస్తారు. బయట దీని ఖరీదు రూ.40 వేల వరకు ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన తర్వాత 4.30 గంటల్లోపు దీన్ని వేయాలి.

● చాలామంది బాధితులను మొదట ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్తున్నారు. అక్కడ రూ.20- 30 వేలు ఖర్చయ్యాక.. ఆపై ఖర్చు భరించలేని పేదలు సర్వజన ఆసుపత్రికి తీసుకొస్తున్నారు. ఆలస్యం కావడం వల్ల టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ వేయలేని పరిస్థితని వైద్యులు చెబుతున్నారు.

సకాలంలో వస్తేనే

– డాక్టర్ శ్రీనివాసులు, న్యూరో విభాగాధిపతి

ఉమ్మడి జిల్లా నుంచి జీజీహెచ్‌కు ప్రతినెలా 50 వరకు బ్రెయిన్ స్ట్రోక్స్ కేసులు వస్తున్నాయి. చాలామంది స్ట్రోక్ వచ్చిన చాలా గంటలు గడిచాక.. లేదా మరుసటి రోజు తీసుకొస్తున్నారు. దీంతో ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నా వేయలేని పరిస్థితి. టెనెక్టెప్లేస్ సూదిమందును అందరికీ వేయరు. వైద్య పరీక్షలు చేసి.. రోగి దృఢంగా ఉండి.. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంటేనే వేయాల్సి ఉంటుంది.

అధర్వ.. వారెవ్వా

క్రీడలపై మక్కువతో లాన్ టెన్నిస్ నేర్చుకున్న అధర్వ.. బరిలో సత్తా చాటుతున్నాడు. ప్రత్యేకంగా శిక్షణ పొందుతూ.. నిత్య సాధనతో పోటీలకు సిద్ధమయ్యాడు. సీనియర్లతో పోటీ పడి నైపుణ్యాలు మెరుగుపర్చుకుని.. రాకెట్ చేతపట్టి పతకాలు ఒడిసిపడుతున్నాడు. చిన్న వయసులోనే రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విజయాలు సాధిస్తూ అబ్బురపరుస్తున్నాడు జొహరాపురానికి చెందిన అధర్వ వేదు. రెండో తరగతి చదువుతున్న ఈ బాలుడు ఈనెల 25న అనంతపురంలో జరగబోయే పోటీల్లో స్వర్ణ పతకం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

- 2025 జనవరి 7 నుంచి 8వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన రాయలసీమ స్థాయి లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్-8 విభాగంలో బంగారు పతకం గెలుపొందాడు.
- 2025 మార్చి 17 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాద్ బోయిన్‌పల్లిలో జరిగిన పోటీల్లో అండర్-8 విభాగంలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకున్నాడు.
- 2025 ఆగస్టు 15న హైదరాబాద్ లింగంపల్లిలో లియో టెన్నిస్ అకాడమీ వారు నిర్వహించిన పోటీల్లో అండర్-8 విభాగంలో బంగారు పతకం సాధించాడు.
- 2025 నవంబరు 29 నుంచి 30వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో స్వర్ణం గెలుచుకున్నాడు.

విధి వెక్కిరింత.. నిధి కలవరింత

పట్టణాల్లో ఏఈల కొరత ● అభివృద్ధి పనులపై ప్రభావం

“ఆదోని పురపాలక సంఘం ఏడాది బడ్జెట్ రూ.50-60 కోట్లు.. ఇందులో రూ.20 కోట్లు వివిధ రకాల అభివృద్ధి పనులకు వెచ్చిస్తుంటారు.. సహాయ ఇంజినీర్ల(ఏఈ) ఆరుగురికి ఇద్దరే ఉన్నారు. వారిలో ఒకరు అనారోగ్యంపై సెలవు పెట్టారు. దీంతో పనుల్లో వేగం మందగించింది.” ఇది ఆదోనిలోనే కాదు.. అన్ని పురపాలికల్లోనూ ఇదే పరిస్థితి.!!

ఏటా స్థానిక నిధులతో పాటు కేంద్రం ఇటీవల 15వ ఆర్థిక సంఘం ద్వారా టైడ్, అన్‌టైడ్ గ్రాంట్లు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాకు రూ.43 కోట్లు విడుదలయ్యాయి. వీటితో చేపట్టాల్సిన పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పూర్తి చేయడంలో కీలకమైన ఏఈలు లేకపోవడంతో పనుల్లో పురోగతి కనిపించడం లేదు.

– న్యూస్‌టుడే, ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు పురపాలికలు, డోన్ పట్టణం

● ఆదోనిలో వార్డులు 42.. జనాభా రెండు లక్షలు. ఎంఈ ఒకరు, డీఈలు నలుగురున్నారు. ఏఈలు ఐదుగురికి ఇద్దరే ఉన్నారు. ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘం కావడంతో ఏఈలు లేక అభివృద్ధి పనుల కేటాయింపుల్లో వార్డుల విభజన లేక పనులు మందకొడిగా సాగుతున్నాయి.

● ఎమ్మిగనూరులో 32 వార్డులు, లక్షకు పైగా జనాభా ఉంది. ఏడాదికి రూ.30 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో పాటు ఏడాదికి రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి పనులు సాగుతాయి. ముగ్గురు ఏఈలకు ఒక్కరే ఉన్నారు. డీఈ ఒకరు, సహాయ ఎంఈలు ఇద్దరికి ఒక్కరే ఉన్నారు.

● డోన్‌లో 34 వార్డులు.. లక్ష జనాభా ఉంది. ఏడాది బడ్జెట్ రూ.44 కోట్లు. ఇందులో సగం నిధులు అభివృద్ధి పనులకు వెచ్చిస్తుంటారు. ఏఈల పోస్టులు మూడుకు మూడు ఖాళీగా ఉండటంతో.. ఇన్‌ఛార్జీలతో నెట్టుకొస్తున్నారు. డీఈ, ఎంఈ లేరు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఒప్పంద ప్రాతిపదికనే కొనసాగుతున్నారు.

● కర్నూలులో 52 వార్డులు.. 8 లక్షల జనాభా ఉంది. కీలకమైన ఎస్ఈ, ఇన్‌ఛార్జి ఈఈ ఇద్దరు, డీఈలు ఏడుగురున్నారు. సహాయ ఇంజినీర్ల కొరత వేధిస్తోంది. ఏడాదికి రూ.250 కోట్ల బడ్జెట్ కేటాయింపులో, రూ.150 కోట్లు వివిధ రకాల అభివృద్ధి పనులకు వెచ్చిస్తారు.

నిధులు(రూ.ల్లో)	టైడ్	అన్ టైడ్
కర్నూలు	10,05,55,725	6,70,37,131
ఆదోని	3,48,57,857	2,32,38,553
ఎమ్మిగనూరు	1,96,71,425	1,31,14,265
గూడూరు	69,52,570	46,35,029

గుత్తేదారులే ఇంజినీర్లు

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక నగరపాలక, తొమ్మిది మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా పట్టణాల్లోని 325 వార్డుల్లో 18 లక్షల జనాభా నివాసం ఉంటోంది.

● వార్డుల్లో ఏ పని జరగాలన్నా ఏఈల పాత్ర కీలకం. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనికి సంబంధించి.. ప్రణాళిక చేయడం, అంచనాలు రూపొందించడం, నిధుల వ్యయం, అనుమతులు, డీపీఆర్ తయారీ తదితరాలు రూపొందించి టెండరు ప్రక్రియకు సహకరించడం వంటివి చేపడుతుంటారు.

● వీరిపై డీఈ, ఆపై ఎంఈ పనులు పర్యవేక్షించడం, ఆమోదించడం, తనిఖీలు వంటివి ఉంటాయి. ఇంజినీరింగ్ అధికారులు చేయాల్సిన సేవలను గుత్తేదారులు చేపడుతున్నారు.

● ప్రజలు సమస్యలపై ఇచ్చిన వినతులను వారే పరిశీలించి, డీపీఆర్ తయారీ, అంచనాలు తదితర వ్యవహారాలన్నీ వారే చూస్తుండటం గమనార్హం.

● ప్రైవేటు సివిల్ ఇంజినీరింగ్ నిపుణులతో ప్రతిపాదనలు తయారు చేయించి తెస్తున్నారు. దీంతో వారు చెప్పిందే వేదం.. రాసిందే శాసనంలా మారింది.

బాధలు తీరక.. బారులు తప్పక

కమ్ముకుంటున్న మేఘాలు.. వెంటాడుతున్న తుపాను సంకేతాలు.. పత్తి రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆదోని పట్టణ శివారులోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలకు పత్తి దిగుబడులు విక్రయించేందుకు తెచ్చిన వాహనాలు బుధవారం బారులు తీరాయి. రెండో ముంబయిగా పేరున్న ఆదోని పట్టణంలో పది సీసీఐ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రం వద్ద సుమారు 300 వరకు వాహనాలు బారులు తీరుతున్నాయి. నిబంధనల మేరకు ఒక్కో రైతు నుంచి కేవలం 99 కింటాళ్లు కొనుగోలు చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రోజుకు 12 నుంచి 14 వేల కింటాళ్ల పత్తి విక్రయానికి వస్తున్నట్లు సీసీఐ అధికారులు చెబుతున్నారు. పత్తి పరిశ్రమల నిల్వ సామర్థ్యాన్ని బట్టి కొనుగోలు చేపడుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

జ్యోతి మహోత్సవం.. దాతల దాతృత్వం

వందల క్వింటాళ్ల బియ్యం.. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, నూనె, బెల్లం ఇవేవో పెళ్లి సామగ్రి కాదండోయ్. అన్నదాన ప్రభువుగా పేరొందిన కాశినాయన 30వ ఆరాధనోత్సవానికి దాతలు సమకూర్చిన సామగ్రి. కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో గురువారం నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి జరగనున్న జ్యోతి వేడుకను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు రానున్నారు. భక్తులకు 20 రకాలకు పైగా తీపి పదార్థాలు, ప్రత్యేకమైన వంటకాలు సిద్ధం చేస్తున్నారు. హోమాలు, పల్లకి సేవ, పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో కోలాటం, చెక్కభజన, పౌరాణిక నాటకాల వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఆశ్రమ పరిసరాల్లో ఉత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. –న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

ఆదోని విభజనాందోళన

ఆదోని మండలాన్ని అశాస్త్రీయంగా విభజన చేశారంటూ గ్రామస్థులు ఆందోళన బాట పట్టారు. ఆదోని మండల పరిధిలో 46 గ్రామాలు ఉన్నాయి. విస్తీర్ణం పెద్దగా ఉండటంతో 29 గ్రామాలు ఆదోని మండలంలో ఉంచి 17 పల్లెలతో కలిపి పెద్దహరివాణం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఒక్క పెద్దహరివాణం గ్రామస్థులు తప్ప మిగిలిన వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మంత్రుల బృందం ప్రజల అభిప్రాయం తీసుకోకుండా విభజన చేయడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణ

ఆదోనిలో జిల్లా కలెక్టర్ సిరికి సమస్య విన్నవిస్తున్న గ్రామస్థులు

46 గ్రామాలు 1.30 లక్షల జనాభా

● ఆదోని మండల పరిధిలో ప్రస్తుతం 46 రెవెన్యూ గ్రామాలున్నాయి. రాష్ట్రంలో ఏ మండలంలోనూ లేని విధంగా సుమారు 1.30 లక్షల మంది జనాభా ఇక్కడుంది.

● ఆదోని పట్టణం, ఆదోని మండలంలోని గ్రామాలకు చెందిన 3.50 లక్షల మంది జనాభాకు ఒకరే తహసీల్దారు ఉన్నారు. ఈ నేపథ్యంలో మండలాన్ని నాలుగు మండలాలుగా విభజించాలని.. పెద్దహరివాణం, పెద్దతుంబళం, ఆదోని రూరల్, ఆదోని అర్బన్‌లుగా ఉంటే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి ప్రభుత్వానికి ప్రతిపాదించారు. “ ఈనెల 27 వరకు అభ్యంతరాలు తెలపవచ్చు.. వాటిని ప్రభుత్వానికి పంపిస్తామని” కలెక్టర్ ఎ.సిరి తెలిపారు.

ఏం చేస్తే బాగుంటుంది

● వాస్తవానికి పెద్దతుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే 12 గ్రామాల వారికి అనుకూలంగా ఉంటుంది.. పెద్దకడబూరు మండలానికి చెందిన నాలుగు గ్రామాల వారూ ఇందులో కలపాలని అభిప్రాయపడుతున్నారు.

● హొళగుంద మండలానికి చెందిన ఇంగళదహాళ్, ఎండీహళ్లి, పెద్దగోనేహాళ్, గజ్జహళ్లి, వందవాగిలి గ్రామాలు పెద్దహరివాణంలో కలపాలని విన్నవిస్తున్నారు.

ఎక్కువ దూరం ప్రయాణించాల్సిందే..

● చాగి, నారాయణపురం, గణేకల్, కడితోట, బసాపురం, నాగనాథనహళ్లి, మదిరె తదితర గ్రామాల వాసులు పెద్దహరివాణం మండల కేంద్రానికి వెళ్లాలంటే 25 కి.మీ. నుంచి 35 కి.మీ. ప్రయాణించాలి. ఆయా గ్రామాల వాసులకు ప్రస్తుత మండల కేంద్రం ఆదోని 5 నుంచి 10 కి.మీ. దూరమే ఉంది.

● కొన్ని గ్రామాల వారు ఆదోని మీదుగా మరికొన్ని గ్రామాల వాసులు కర్ణాటక పరిధిలోని ఇటికాళ్ గ్రామాన్ని దాటి పెద్దహరివాణం చేరుకోవాల్సి ఉంటుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు 99899 97628

(c) eenadu

బంతి పూల ధరహాసం

నందికొట్కూరు: పగిడ్యాల రహదారిలో చాలా మంది రైతులు బంతి పూల సాగు చేస్తున్నారు. శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో బంతి పూలకు మంచి గిరాకీ వచ్చింది. బహిరంగ మార్కెట్లో కిలో రూ.100 నుంచి రూ.150 వరకు ధర పలుకుతోంది. ఈ సీజన్‌ దృష్టిలో పెట్టుకుని అన్నదాతలు పూల సాగు చేపట్టారు. అమ్మిన వెంటనే డబ్బులు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, నంద్యాల.

ఇటొస్తే సర్కస్ ఫీట్లే..

నాపరాతి బండల లోడు తరలించేందుకు ఇక్కడి ప్రాంత డ్రైవర్లకు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. జీవనోపాధి కోసం ట్రాక్టరు డ్రైవర్లు ప్రమాదకర పరిస్థితుల్లో వాహనాలను నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. ఏమాత్రం ట్రాక్టరు ఇంజిన్ అదుపుతప్పినా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. కనుమకిందికొట్టాల ఘాట్ రోడ్డులో ట్రాక్టరు డ్రైవర్లు సాహసాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

భక్తులకు ఇబ్బందిగా గేటు

శ్రీశైల మహాక్షేత్రంలోని పాతాళగంగ రహదారిని గేటుతో మూసివేశారు. దీంతో భక్తులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కల్యాణకట్ట సమీపంలో గేటు మూసివేయడంతో ఎటువంటి ఉపయోగం లేకపోవడంతోపాటు వాహనాలన్నీ ఇక్కడికి వచ్చి ఆగిపోతున్నాయి. భక్తులకు తెలియక వాహనాలను ఆపుతుండటంతో పాతాళగంగలోని పుణ్యస్నానాలకు వెళ్లి వచ్చే భక్తులతోపాటు తలనీలాలు సమర్పించే భక్తులకు ఇబ్బందిగా మారింది. అధికారులు తొలగించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

నిర్వహణలో తుప్పుపట్టడుగులు

స్వచ్ఛ సంకల్పానికి తుప్పు పట్టింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలకు కేటాయించిన రిక్షాల నిర్వహణ సరిగా లేక తుప్పుపట్టి మూలకు చేరాయి. వాటికి చిన్నపాటి మరమ్మతులు చేపట్టక, మద్దికెర చెత్త సంపద కేంద్రం ఆవరణలో ఓ మూలన పడేశారు. పూర్తిగా తుప్పు పట్టి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. మద్దికెర పంచాయతీలో చెత్త సేకరణ నిమిత్తం గతంలో 26 రిక్షాలు అందజేశారు. వాటిలో సగానికి పైగా ఇలా నిరుపయోగంగా మారాయి. – న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

విలీన గ్రామాల కన్నెర్ర

◆ కలెక్టర్ దృష్టికి పల్లెల సమస్యలు

ఢణాపురం బస్టాండు వద్ద రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పెద్దహరివాణం మండలంలో 17 గ్రామాలను విలీనం చేయడాన్ని నిరసిస్తూ సుమారు 16 గ్రామాల ప్రజలు కన్నెర్రజేశారు. ఆదోని పర్యటన నిమిత్తం ఆర్ అండ్ బీ అతిథి గృహానికి వచ్చిన కలెక్టర్ ఎ.సిరి ఎదుట గ్రామస్థులు బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామాల ప్రజలను కనీసం సంప్రదించకుండా.. వినతులు స్వీకరించకుండా ఎలా విలీనం చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పార్టీల నాయకులు, పెద్దలు గోనేహాలు వేణుగోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బసాపురం రామస్వామి, మదిరె వీరేశ్, మల్లికార్జున, పురుషోత్తం తదితరులు మాట్లాడారు. తమ గ్రామాలను పెద్దహరివాణం మండలంలో కలిపితే ప్రాణత్యాగాలకైనా వెనుకాడమని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని మండలం ఢణాపురం, నారాయణపురం గ్రామాల్లోని రహదారిలో గ్రామస్థులు బైఠాయించి రాస్తారోకో చేశారు. పాలకులు స్పందించి రెండు గ్రామాలను ఆదోని మండలంలోనే ఉండేలా చూడాలని కోరారు.

ప్రకృతిని ప్రేమిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

● పాఠశాలల్లో ఎకో క్లబ్‌ల ఏర్పాటు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ప్రతిభా సామర్థ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ హితంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఎకో క్లబ్‌లు(హరిత దళం) ఏర్పాటు చేసే దిశగా సమగ్ర శిక్షా దృష్టి సారించింది. పర్యావరణ స్పృహను పెంచేందుకు, సహజవనరులను సంరక్షించేందుకు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడమే ఎకో క్లబ్‌లు ప్రధాన ఉద్దేశం.

కార్యాచరణ అమలు

విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు క్లబ్‌లు ఎకో క్లబ్‌లు నిర్వహిస్తాయి. నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తాయి. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన జాతీయ హరిత దళం స్థానంలో పూర్తిస్థాయిలో వాటిని నెలకొల్పుతున్నారు. వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా సమగ్ర శిక్షా అధికారులు కార్యాచరణ చేపట్టారు.

పథకం లక్ష్యాలివే..

సహజ వనరులు, సహజ వాతావరణాన్ని పరిరక్షించడం. పర్యావరణ అనుకూల వాతావరణాన్ని సృష్టించడం. జీవవైవిధ్య పరిరక్షణ, స్థానిక పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించడం. వివిధ వినూత్న పద్ధతుల ద్వారా విద్యార్థులలో పరిశుభ్రత, హరిత చైతన్యాన్ని సృష్టించడం ఎకో క్లబ్ స్థాపన ప్రధాన లక్ష్యం. భవిష్యత్ తరానికి పర్యావరణ అవగాహన కల్పించడంలో ఎకో క్లబ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది.

12 మంది విద్యార్థులతో..

- ఎకో క్లబ్ స్థాపనకు సంబంధించి ప్రతి పాఠశాల లేదా కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 12 మంది విద్యార్థులతో పాటు ఒక ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపల్, ఒక ఉపాధ్యాయుడు ఎకో క్లబ్‌లను ఏర్పాటు చేస్తారు. ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులకు గాను ఒక బాలుడు, ఒక బాలిక చొప్పున క్లబ్‌లో ఉంటారు.
- నంద్యాల జిల్లాలో 2,038 పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటి వరకు 1,942 పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. 95 శాతం ప్రక్రియ పూర్తయింది. కర్నూలు జిల్లాలో 2,254 పాఠశాలలు, కళాశాలలకు గాను 2,110 పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. 94 శాతం ప్రక్రియ పూర్తయింది.

చేపట్టే కార్యక్రమాలు ఇలా..

- స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం.
- పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం.
- వ్యర్థాలు సంపద కేంద్రాలకు తరలించడం.
- మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం.
- పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు ర్యాలీలతో చైతన్యం తీసుకురావడం.
- ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత జీవనశైలిని అలవరుచుకునేలా చేయడం.

చిన్నారులతో 'సిరి' ముచ్చట్లు

అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో జిల్లా కలెక్టర్ డా. సిరి ముచ్చటించారు. గోరంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు. చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు అందించే సరుకులను పరిశీలించారు. గుడ్లు, పాలు, సరుకుల నాణ్యతను, నిల్వలు, కాల పరిమితిని పరిశీలించారు. చిన్నారుల ఆట వస్తువులు, వారికి బోధించే పుస్తకాలపై ఐసీడీఎస్ సిబ్బందితో ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పాతిమాను అభినందించారు. –కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే

7న జూడో ఎంపిక పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 7న తేదీన ఉదయం 8 గంటలకు గడియారం ఆసుపత్రి సమీపంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి క్యాడెట్, జూనియర్ జూడో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాశ్ బుధవారం తెలిపారు. వివరాలకు 98666 21891, 90591 93725 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వసతి గృహాల్లోని పిల్లలతో ప్రేమతో మెలగాలి

మాట్లాడుతున్న సాంఘిక, సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి రాధిక

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉండే పిల్లలను తమ సొంత వారిగా భావించి ప్రేమగా, బాధ్యతతో వ్యవహరించాలని సాంఘిక, సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి రాధిక ఆదేశించారు. బుధవారం ఆ శాఖ కార్యాలయంలో వసతిగృహాల్లో పనిచేసే వంటమనుషులు, కమాటిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. వంటి గది, వంటపాత్రలు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

పంచ పాఠాలు.. లాభాల పంటలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయడం.. పంట ఉత్పత్తులతో ఉప ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం.. వ్యవసాయంపైనే కాకుండా అనుబంధ రంగాలపై దృష్టి సారించడం ద్వారానే రైతులు లాభాల బాట పట్టొచ్చు. ఈ దిశగా అన్నదాతలను చైతన్యపరిచేందుకు కూటమి ప్రభుత్వం నవంబరు 24 నుంచి 29 వరకు 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించింది. ఈ వారోత్సవాల్లో శాస్త్రీయ విధానం, ప్రకృతి సాగు, పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, విలువ జోడింపు, మార్కెటింగ్ అన్న పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు.

5,18,769 కుటుంబాల చెంతకు..

కర్నూలు జిల్లాలో 3,02,895, నంద్యాల జిల్లాలో 2,15,874 అన్నదాతల కుటుంబాలను కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఏపీఏఐఎంఎస్- ఫార్మర్ యాప్‌ను కర్నూలు 3,902, నంద్యాల జిల్లాలో 1,086 మంది రైతుల చరవాణుల్లో వ్యవసాయాధికారులు డౌన్‌లోడ్ చేయించారు.

◆ 717 ఆర్ఎస్‌కేలలో కార్యశాలల నిర్వహణ

అనుబంధ రంగాలపై అవగాహన

రైతుల ఆదాయం పెంపు, పెట్టుబడి ఖర్చుల తగ్గింపు, ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, బిందు, తుంపర్ల సేద్యం, పంట మార్పిడి, పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం, పండ్ల తోటలు, ఉద్యాన పంటల సాగు, వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు.. వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, రాయితీ పరికరాలు, విత్తనాలు, పంటల బీమా, పంటలకు మార్కెట్ లింకేజీ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతుల స్పందన

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బుధవారం రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు కార్యశాల నిర్వహించారు. కర్నూలు జిల్లాలోని 408 ఆర్ఎస్‌కేల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యశాలలకు 29,114 మంది హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 309 ఆర్ఎస్‌కేల్లో నిర్వహించిన కార్యశాలలకు 22,320 మంది రైతులు హాజరైనట్లు వ్యవసాయశాఖ అధికారులు వివరించారు.

పల్లె బాలలు.. మైదానంలో విజయాలు

ఆలూరు, న్యూస్‌టుడే: వారంతా పల్లె విద్యార్థులు.. చదువుతున్నది ప్రభుత్వ పాఠశాల.. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతున్నారు. ఇప్పటికే పలు మార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 విద్యార్థుల ప్రత్యేకత ఏంటో తెలుసుకుందామా.

క్రమం తప్పకుండా సాధన

ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 విద్యార్థులు బాస్కెట్‌బాల్‌లో సత్తా చాటుతున్నారు. ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి సహకారంతో, పీడీ రజియాబాను శిక్షణలో ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల విరామ సమయంలోనే కాకుండా సాయంత్రం గంట పాటు బాస్కెట్‌బాల్‌లో సాధన చేస్తున్నారు. ఇలా డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటూ ఉన్నతంగా రాణిస్తున్నారు. మరి కొంత మంది విద్యార్థులు సైతం శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు.

సత్తా చాటారు

పాఠశాల విద్యార్థులు తరుణ్ తేజ, వెంకటేష్, చిరంజీవి, లక్ష్మీపతి, మహిధర్ ఈ పాటికే పలు మార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. తాజాగా గత నెలలో ఎన్టీఆర్, అన్నమయ్య జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు తరుణ్ తేజ, వెంకటేష్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే తమ లక్ష్యమని విద్యార్థులు పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో ఆడాలని

- వెంకటేష్, తొమ్మిదో తరగతి, ఆలూరు

మా నాన్న రవి తాపీమేస్త్రీగా పనిచేస్తూ.. నన్ను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని బాస్కెట్‌బాల్ క్రీడలో మెలకువలు నేర్పుతున్నారు. శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆరో తరగతి నుంచి బాస్కెట్‌బాల్ నేర్చుకుంటున్నా. గతంలో ఒక సారి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. తాజాగా గత నెలలో అన్నమయ్య జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఎప్పటికైనా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటడమే లక్ష్యంగా పెట్టుకున్నా.

రోజూ ప్రత్యేక శిక్షణ - రజియాబాను, వ్యాయామ అధ్యాపకురాలు, ఆలూరు

విద్యార్థులు ఏ క్రీడలో అయినా ప్రతిభ చూపాలంటే శిక్షణ ఎంతో అవసరం. మా పాఠశాల విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నారు. రోజూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పిల్లల శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణిస్తున్నారు. అలాంటి వారి ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉంది. ప్రిన్సిపల్ సహకారంతో ఆ దిశగా ముందుకు సాగుతున్నాం.

వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి

ఎక్స్‌రే గదిని ప్రారంభిస్తున్న జేసీ నూరుల్ ఖమర్, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం స్థాయిని 30 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా విస్తరించేందుకు కృషి చేస్తామని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు అన్నారు. వెల్దుర్తి సీహెచ్‌సీలోని ఎక్స్‌రే యంత్రాన్ని జేసీ నూరుల్ ఖమర్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దంత పరీక్షలకు సంబంధించిన స్కానింగ్ యంత్రాన్ని తమ నిధులతో కొనుగోలు చేస్తామని అన్నారు. సిబ్బంది కొరత, రహదారి, జనరేటర్ సమస్యలు ఉన్నాయని డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వెల్దుర్తి రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అధికారులు, నాయకులకు సూచించారు. కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్‌గౌడ్, వెల్దుర్తి సహకార సొసైటీ అధ్యక్షుడు రమాకాంత్‌రెడ్డి, ఏవో అక్బర్ బాషా, ఆసుపత్రి కమిటీ సభ్యులు లక్ష్మిరెడ్డి, తిరుమలేష్ గౌడ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

రైతును గుల్ల చేస్తున్న.. తెగుళ్లు

మండలంలోని కె.నాగలాపురం, పార్లపల్లి, కలుగొట్ల గ్రామాల్లో తెగుళ్లతో మిరప మొక్కలు చనిపోతుండటంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఎకరానికి రూ.30వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కాపు దశలో మిరప తెగుళ్ల సోకి మొక్కలు చనిపోతున్నాయి. తెగుళ్ల నివారణకు పలు రకాల మందులు చల్లినా ప్రయోజనం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మండలంలో 2వేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. తెగుళ్లతో పంట దెబ్బతిని పెట్టుబడులు రావని రైతులు దిగాలు చెందుతున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

ఆదోని జిల్లా సాధనకు కలిసిరావాలి

జనసేన నాయకుల ప్రదర్శన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు అందరూ కలిసికట్టుగా రావాలని, ఈ అంశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చింత సురేశ్‌బాబు, ఆదోని ఇన్‌ఛార్జి మల్లప్ప అన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని జిల్లా సాధన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని కోట్ల కూడలిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రేణువర్మ, తాహెర్‌వలి, రాజశేఖర్, పులిరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణ చర్యలు

దస్త్రాలు తనిఖీ చేస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఆలూరు గ్రామీణం, హాలహర్వి, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం హాలహర్వి పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక సూచికలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి, ఆలూరు ఎస్సైలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అలిపిరి, తిరుపతి-517501. ఫోన్ : 7901626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.01.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 09.01.2026, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 08.01.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీతలు: 1) శ్రీమతి గుర్రెడ్డి భారతి, భర్త: జి. నారాయణ రెడ్డి, హెచ్ నెం.43/032-C3, ఎస్ ఆర్ పేట, టి జి వెంకటేష్ ఇంటి దగ్గర, కర్నూలు-518001. 2) శ్రీ జి. సాయి చరణ్ రెడ్డి, తండ్రి : జి నారాయణ రెడ్డి, హెచ్ నెం. 43/265-C3, ఎస్ ఆర్ పేట, కర్నూలు-518001.

బకాయి మొత్తం: రూ.1,56,50,498.32/- తేది.30.11.2025 నాటికి + తేది.01.12.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఛార్జీలు.

బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
కర్నూలు రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, 43వ వార్డు, సర్వే నెం.151/1A వద్ద రెసిడెన్షియల్ ఇంటి నెం.43/265-C3 తో గల ఆస్తి యావత్తు. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : టి. నారాయణ రెడ్డి గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : అదే ఇంటి లోని జి. వెంకటేశ్వర్ రెడ్డి గారి పోర్షన్. కొలతలు : తూర్పు-పడమర : 40 అ॥లు, ఉత్తరం-దక్షిణం : 58 అ॥లు. మొత్తం విస్తీర్ణం 2320 చ॥అ॥లు లేదా 257.77 చ॥గ॥లు.

రిజర్వు ధర: రూ. 2,49,97,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 24,99,700/-

గమనిక: బ్యాంకుకు తెలిసి/తెలియని బకాయిలు/ట్యాక్సులు ఏవైనా ఉన్నచో వేలం కొనుగోలుదారు మాత్రమే వాటిని భరించవలసి ఉంటుంది మరియు చివరి మొత్తం బిడ్డు సొమ్ముకు అది అదనం.

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, తిరుపతి స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759, 9901574353.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com/ ఫోన్ నెం: 7046612345 / 6354910172 / 8291220220 / 9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.BAANKNET@psballiance.com

తేది: 03.12.2025, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

అవమానంతో వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అవమానంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలులోని ఎస్.నాగప్పవీధిలో జరిగింది. స్థానికంగా నివాసముండే పి.ప్రసాద్‌రావు(36) గతంలో వాచ్‌మెన్‌గా పనిచేసేవాడు. అవివాహితుడైన ఇతనికి ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉండేది. ఇటీవల సదరు మహిళతో డబ్బు విషయంలో విభేదాలు తలెత్తాయి. దీంతో ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి ప్రసాద్‌రావుపై దాడి చేయించింది. అవమానంగా భావించిన ఆయన మంగళవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించిన వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బుధవారం మృతుడి తల్లి డెలీలమ్మ కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎస్ఎస్‌పీ కార్యాలయం మార్చేందుకు చర్యలు

ఎస్ఎస్‌పీ కార్యాలయంలోని అధికారులతో మాట్లాడుతున్న జేసీ నూరుల్ ఖమర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీశైలం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దశాబ్దాల కాలం నాటి ఈ భవనం ఇటీవల కురిసిన వర్షాలకు పైకప్పు పెచ్చులూడి పడిపోతోంది. అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్‌గా ఇటీవల జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో బుధవారం ఆయన శిథిలావస్థకు చేరిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అక్కడి అధికారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందిని కలెక్టరేట్‌లో కార్యాలయ సముదాయంలోకి మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

మద్దికెర, న్యూస్‌టుడే: తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన అటక రాజేంద్రపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బుధవారం అనంతపురం జిల్లా కసాపురం సమీపంలోని హంద్రీనీవా కాలువ వద్ద నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు వారు చెప్పారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదోని-ఇస్వీ రైల్వేస్టేషన్ మధ్యలో గుర్తుతెలియని వ్యక్తి (45) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శివరామయ్య తెలిపారు. మృతుడు బూడిద రంగు చొక్కా, ఖాకీ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పదవీకాలం పొడిగింపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకుడు డా. కె. రాజశేఖర్ పదవి కాలాన్ని ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ మరో ఏడాది పాటు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్ స్పెషల్ సెక్రటరీ బి. రాజశేఖర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

TO LET

For Rent to Hospital, Polyclinics, Diagnostic Centers, 5200 Sft. G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: 89851 32552.

JOBS

G.N.R హాస్పిటల్, గాయత్రి ఎస్టేట్ కర్నూలులో పనిచేయుటకు అనుభవం కల్గిన రిసెప్షనిస్ట్ (F) కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర॥ 96405 13249.

కర్నూలు చిన్నటేకూరు దగ్గర వ్యవసాయ పొలంలో నిమ్మతోటలో ఉంటు ఆవులను చూచుకుంటూ పనిచేయుటకు పనిమనిషి కావలెను. సంప్ర॥ 94412 63989.

THE EENADU CLASSIFIEDS WAY
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

దేవరగట్టు హుండీల లెక్కింపు

కానుకలు లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధిలోని దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి హుండీల లెక్కింపును బుధవారం చేపట్టినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వీరనాగప్ప, వైస్ ఛైర్మన్ లోక్యా నాయక్ తెలిపారు. కమిటీ సభ్యులు, ఎస్సై దిలీప్ కుమార్ పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. నాలుగు నెలలకు గాను హుండీ ఆదాయం రూ.7.20 లక్షలు, 20 గ్రాముల వెండి కానుకలు, యూఏఈ కరెన్సీ రూ.5, 10 నోట్లతో పాటు, పాత రూ.1000 నోటు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బిల్లుల బకాయిలు చెల్లించండి

కృష్ణగిరి, న్యూస్‌టుడే: గత తెదేపా హయాంలో 2014 నుంచి 2019 సంవత్సరాల మధ్యన చేపట్టిన ప్రభుత్వ పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వైకాపా అధికారంలోకి వచ్చాక నిలిపివేసిందని, వాటిని చెల్లించేలా చూడాలని తెదేపా కృష్ణగిరి మండల ప్రధాన కార్యదర్శి మాదాపురం గురుస్వామి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను విన్నవించారు. అమరావతిలో బుధవారం కలిసినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73622

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో దోమల బెడద అధికంగా ఉంది. ఫాగింగ్, స్ప్రేయింగ్ చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలి. - నసీరుద్దీన్, ఆదోని

✔: ప్రజారోగ్య విభాగం ద్వారా దోమల నివారణ చర్యలు చేపడతాం. - నాసిర్‌పాషా, ఇన్‌ఛార్జి కమిషనర్, ఆదోని పురపాలక సంఘం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆలూరు పట్టణంలో దోమలు పెరిగిపోయాయి. పంచాయతీ అధికారులు ఫాగింగ్ కూడా చేయడంలేదు. - సుధాకర్, ఉపాధ్యాయనగర్ కాలనీ

✔: ఫాగింగ్ యంత్రం మరమ్మతులు చేసి, సాయంత్రం ఫాగింగ్ చేపడతాం. - జిలాని పంచాయతీ కార్యదర్శి, ఆలూరు

దేవనకొండ, న్యూస్‌టుడే: ?: దేవనకొండ ప్రధాన రహదారిలో మూడు నెలలుగా వీధిదీపాలు వెలగడం లేదు. - వీరేశ్, స్థానికుడు

✔: పంచాయతీ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. - రాముడు, పంచాయతీ కార్యదర్శి, దేవనకొండ

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: దొల్లాపురం బీసీ కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - రామచంద్ర, దొల్లాపురం

✔: గ్రామ పంచాయతీ సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - లక్ష్మీదేవి, సర్పంచి, దొల్లాపురం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నకలదొడ్డి గ్రామంలోని జనవాసాల మధ్య విద్యుత్తు నియంత్రిక ఉంది. మరో చోటుకు మార్చాలి. - సమీవ కాలనీవాసులు, నకలదొడ్డి

✔: నియంత్రికను పరిశీలించి, అవసరమైతే మార్చేందుకు చర్యలు తీసుకుంటాం. - మహేశ్వరరెడ్డి, విద్యుత్తుశాఖ ఏఈ

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని లేఅవుట్ కాలనీలో మురుగు పారే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాం. - షేక్షావలి, మద్దికెర

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

ఇతర పంటల సాగుపైనా దృష్టిసారించాలి

పత్తిలో తేమ శాతం పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సిరి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: రైతులు పత్తి పంటపైనే ఆధారపడకుండా.. ఇతర ప్రత్యామ్నాయ పంటలపైనా దృష్టి సారించి, లాభాలు గడించాలని కలెక్టర్ ఎ.సిరి అన్నారు. ఆదోని పట్టణ శివారులోని సీసీఐ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. తేమ శాతం, రంగు మారిందని సీసీఐ నిర్వాహకులు పత్తిని తిరస్కరిస్తున్నారని, స్లాట్ బుకింగ్ సమస్యలుంటున్నాయని రైతులు వాపోయారు. కలెక్టర్ స్పందిస్తూ.. తేమ శాతం యంత్రాల పనితీరును పరిశీలించారు. ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, వ్యవసాయ శాఖాధికారి బాలవర్ధిరాజు, తహసీల్దారు రమేశ్, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి, యార్డు కార్యదర్శి గోవింద తదితరులు పాల్గొన్నారు.

ముని రంగస్వామి రథోత్సవం నేడు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండలం లింగనేనిదొడ్డి గ్రామ సమీపంలో గద్దవాలిన కొండపై వెలసిన మునిరంగస్వామి రథోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొండపై వివిధ పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి కల్యాణోత్సవం అనంతరం మధ్యాహ్నం 11.30గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు.

యంత్రాలు నిరుపయోగం.. సేవలు దూరం

ఆరోగ్య కేంద్రంలో విలువైన సామగ్రి అటకెక్కింది. సామగ్రి ఉన్నా.. వినియోగించలేని పరిస్థితి నెలకొంది. బాధితులు ఆసుపత్రుల్లో సేవలందక ప్రైవేటుకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. రూ.లక్షలు విలువచేసే పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి. అన్నీ ఉన్నా.. ఆసుపత్రుల్లో సేవలు మాత్రం అందటం లేదని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హొళగుంద, పత్తికొండ మండలాల్లో ఆరోగ్య కేంద్రాలను 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

ఆసుపత్రి: పుచ్చకాయలమడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
రోజువారీ ఓపీ: 45-50
పరిధిలోని గ్రామాలు: 10 సచివాలయాలు
పీహెచ్‌సీ పరిధిలోని జనాభా: 35 వేలు
వైద్యులు: 2 సిబ్బంది: సుమారు 30 మంది

గజ్జహళ్లి గ్రామంలో నిరుపయోగంగా సామగ్రి

పట్టించుకుంటే ఒట్టు

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించారు. చుట్టుపక్కల గ్రామాలు వందవాగిలి, ఇంగళదహాళ్, లింగంపల్లి, ఎండీ హళ్లి, పెద్దగోనేహాళ్, నాగనాథన హళ్లి నుంచి ప్రజలు నిత్యం పరీక్షల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఇద్దరు స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. రోజూ 40 మందికి పైగా రోగులు చికిత్స నిమిత్తం వస్తుంటారు. నెలకు సమారుగా 10 నుంచి 20 ప్రసవాలు చేస్తుంటారు.

ఇవీ సమస్యలు

ఆసుపత్రిలోని నల్లపరుపు బండలు కుంగిపోయాయి. చికిత్స నిమిత్తం వచ్చే రోగులు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారు. గదులు కొరత ఉండటంతో ఆసుపత్రిలో విలువైన మందులు, సామగ్రి మూలన పడ్డాయి. నవజాత శిశువుల ఆరోగ్య జాగ్రత్తల కోసం రెండు బేబీ వార్మర్లు ఏర్పాటు చేసే గదిలేక నిరుపయోగంగా మారాయి. విలువైన మందులు సైతం ఆసుపత్రి వరండాలోనే ఉన్నాయి. కుంగిన బండలు సరిచేసి, ఆదనపు గదుల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడితేనే..

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పీహెచ్‌సీలో సుమారు రూ.లక్షకు పైగా విలువ చేసే ఐస్‌ప్యాక్ నిల్వచేసే యంత్రం కొన్ని రోజులుగా మరమ్మతులకు గురైంది. ప్రత్యామ్నాయంగా మరొకటి ఉన్నా.. మరమ్మతులకు గురైన యంత్రానికి మరమ్మతులు చేయించకపోవడంతో అది పూర్తిగా పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. యంత్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

పరిశీలన

మరమ్మతులకు గురైన ఐస్‌ప్యాక్ నిల్వ యంత్రం

నెల రోజులుగా నీరందడం లేదు

బొజ్జనాయునిపేట గ్రామంలో నెల రోజులుగా నీరందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన శాంతిరెడ్డి, రవి తదితరులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. రోజుల తరబడి నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలోని ట్యాంకుల్లోకి నీరు చేరడం లేదని, దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. - న్యూస్‌టుడే, మద్దికెర

బడి ఎదుటే.. గండం

దేవనబండ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఎదుట రహదారి ప్రమాదకరంగా మారింది. పత్తికొండ-ఆదోని ప్రధాన రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. బడి గేటు ఎదుటే రహదారి ఉండటంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వేగంగా వెళ్లే సమయంలో పిల్లలకు ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. పాఠశాల సమీపంలో రహదారిపై వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

అసంపూర్తిగా వదిలేశారు

గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలకు గత వైకాపా ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడంతో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. హాలహర్వి మండలం కొక్కరచేడు గ్రామంలో రెండు అంతస్తులతో నిర్మాణం చేపట్టారు. పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకున్నారు. కొందరులో అందులో మద్యం తాగడం, చెత్తాచెదారం అక్కడే వేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు ఇలా నిరుపయోగంగా మారడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామీణులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, హాలహర్వి

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

ఆలూరు గ్రామీణ, హాలహర్వి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతోందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేశ్‌బాబు, ఆలూరు నియోజవర్గ బాధ్యుడు వెంకప్ప, ఆదోని బాధ్యుడు మల్లప్ప, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. హాలహర్వి మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చంద్ర, శ్రీధర్, బసవ రాజు, మల్లికార్జున, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకుంఠం శివప్రసాద్

విభిన్న ప్రతిభావంతులను అవమానించడం నేరం

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి యజ్ఞ నారాయణ

అరేకలు(ఆదోని నేరవార్తలు), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను అవమానించడం నేరమని.. సమాజంలో వారిని ప్రోత్సహిస్తే అభివృద్ధి సాధిస్తారని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఆదోని మండలం అరేకలు గ్రామంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు, సామాన్యులకు లభించే సేవలను న్యాయవాదులు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఈరన్న, స్టీఫెన్‌రాజు, లోకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి బ్రహ్మగుండం రహదారిలో సుమారు 17 ఎకరాలకు సంబంధించిన భూమికి కుడా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా సంయుక్త కలెక్టర్ నూరుల్ ఖమర్ బుధవారం విచారణ చేపట్టారు. తహసీల్దారు చంద్రశేఖర్‌వర్మను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

కుంకనూరు (దేవనకొండ) న్యూస్‌టుడే: కుంకనూరులోని ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న నీటి సంపును ఎంఈవోలు తిమ్మారెడ్డి, విజయనిర్మలా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీ బుధవారం పరిశీలించారు.

చెర్లకొత్తూరు(వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని చెర్లకొత్తూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని పాఠశాల కమిటీ ఛైర్మన్ సుబ్బరాయుడు, ఎమ్మార్పీఎస్, తెదేపా నాయకులు ఎల్లకృష్ణ, సురేశ్‌లు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబుకు వినతి పత్రం అందించారు. ప్రహరీ లేకపోవడంతో విషసర్పాలు పాఠశాల తరగతి గదిలోకి వస్తున్నాయని వారు తెలిపారు.

పెద్దతుంబళం(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదోని ఎంపీడీవో నాగరాజు స్వామి అన్నారు. పెద్దతుంబళం పీహెచ్‌సీని బుధవారం ఎంపీడీవో నాగరాజుస్వామి తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.

కస్తూర్బా ప్రిన్సిపల్‌పై దాడికి యత్నం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తనను కులం పేరుతో దూషించి, దాడికి యత్నించారని హాలహర్వి కస్తూర్బా ప్రిన్సిపల్ పద్మావతి బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హాలహర్వికి చెందిన బండారు మారుతి పాఠశాలలోకి వచ్చి దుర్భాషలాడుతూ.. తనపై దాడికి పాల్పడ్డారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై హాలహర్వి ఎస్సై మారుతితో ప్రస్తావించగా.. విచారించి కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్‌తో పీహెచ్‌డీ విద్యార్థి మృతి


జయప్రకాశ్‌నాయక్ (పాత చిత్రం)

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండలం మిద్దె తండాకు చెందిన జయప్రకాశ్‌నాయక్ బ్రెయిన్ ట్యూమర్‌తో బుధవారం మృతి చెందినట్లు బంధువులు, గ్రామస్థులు తెలిపారు. ఇతడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేస్తున్నట్లు సమాచారం. తండ్రి హేమ్లానాయక్ ఆర్టీసీలో కండక్టరుగా పనిచేస్తుండగా ఉద్యోగ రీత్యా 30 ఏళ్ల కిందటే కుటుంబంతో సహా గ్రామం నుంచి వెళ్లి ఎమ్మిగనూరులో నివాసం ఉంటున్నారు.

విద్యార్థుల మాటలు.. భవితకు బాటలు

★ ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ఉపన్యాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు అన్నారు. ఆదోని పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో బుధవారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఉపన్యాస పోటీల్లో అనర్గళంగా మాట్లాడారు. ప్రథమ స్థానంలో టి.గంగాసాగర్, రెండో స్థానంలో కె.ఉమేర తాజ్, మూడో స్థానంలో ఎన్.ఉదయ్‌కిరణ్ నిలిచారు. అనంతరం విజేతలకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భార్గవ్‌పవన్, ప్రధానోపాధ్యాయిని శిరీష, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు తదితరులు

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ సుబ్బారెడ్డి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు అన్నారు. దొడ్డనగేరి గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ ప్రణాళికపై రైతులతో చర్చించారు. కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ దేవేంద్రప్ప, ఆదోని ఏడీఏ బాలవర్ధిరాజు, వ్యవసాయ అధికారి సుధాకర్, సర్పంచి పార్వతమ్మ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రంగస్వామి, నాయుడు, రామకృష్ణ, రామస్వామి, రంగన్న, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా ఆలూరు నియోజకవర్గ బాధ్యురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. అన్నదాత సుఖీభవ.. రైతన్న కోసం కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. భాజాపా నియోజకవర్గ బాధ్యుడు దుమ్మ వెంకటరాముడు, కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉదయ్‌కుమార్, సహకార సంఘం అధ్యక్షులు రత్నమ్మ, ఎంపీడీవో గీతావాణి, ఏడీఏ చెంగళరాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ అరవింద్, సర్పంచి అంజనయ్య, ఎంపీటీసీ సభ్యుడు నరసప్ప, నాయకులు కృష్ణయాదవ్, శేషాద్రినాయుడు, తిమ్మన్న, శ్రీనివాస గౌడ్, నౌనేపాటిచౌదరి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి

హోసూరు(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: హోసూరులో బుధవారం నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నబీసాహెబ్ మాట్లాడారు. మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాంబశివారెడ్డి, వ్యవసాయ అనుబంధశాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: గజ్జహళ్లి గ్రామంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని ఏవో అనంద్ లోకదళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి నాయకులు నబిరసూల్, పూజారి రామలింగ, గిరిమల్ల, ఏఈవో విరుపాక్షి, వీఏఏ రాజునాయక్, రైతులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించకపోతే జరిమానా తప్పదు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణే ధ్యేయంగా గురువారం నుంచి ఆదోని పట్టణంలో ద్విచక్రవాహన చోదకులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత అన్నారు. ఆదోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలన్నారు. లేదంటే రూ.2వేలు జరిమానా తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ అబ్దుల్‌గౌస్ పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత

హొళగుంద, న్యూస్‌టుడే: హెల్మెట్ వాడకం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. హొళగుంద ఠాణాను బుధవారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి హొళగుంద ఎస్సై దిలిప్ కుమార్, హాలహర్వి ఎస్సై మారుతీ, పోలీసులు పాల్గొన్నారు.

తుగ్గలి, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందొచ్చని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలో హెల్మెట్ల వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తుగ్గలి ఎస్సై బాలనరసింహులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల-1 ఎనిమిదో తరగతి విద్యార్థి శంకర్ ఇటీవల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. గత నెల 29 నుంచి ఈ నెల 1వ తేదీ వరకు గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాఠశాల విద్యార్థి పాల్గొన్నాడని ప్రధానోపాధ్యాయిని సుధారాణి, పీడీ రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆల్‌రౌండర్ ప్రదర్శన చూపి ఆకట్టుకున్నాడని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి శంకర్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని సుధారాణి, ఉపాధ్యాయులు

సొంతింటి కల.. నెరవేరే వేళ

★ పల్లెల్లో ఇంటింటి సర్వే
★ ఆసక్తి చూపుతున్న లబ్ధిదారులు

సర్వే చేస్తున్న గృహనిర్మాణ, సచివాలయ ఇంజినీరింగ్ అధికారులు

ఆలూరు గ్రామీణం, చిప్పగిరి, న్యూస్‌టుడే: సొంతింటి కల నిజం చేసుకోవాలని పేదలు ఆసక్తి చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నారు. సొంత స్థలం ఉన్నవారు, ఇల్లు కావాల్సిన వారు, స్థలం, ఇల్లు కావాల్సిన వారు.. ఇలా ప్రజావసరాలు తెలుసుకునేందుకు సర్వే చేపట్టారు. ప్రతి గ్రామంలో ఇళ్ల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు అందుతున్నాయి. వైకాపా హయాంలో గ్రామాలు నిర్మిస్తామని చెప్పి.. కనీసం నివాసం ఉండలేని చోట స్థలాలు చూపారు. దీంతో ఎవరూ ఆ కాలనీల్లో నివాసం ఉండేందుకు ఆసక్తి చూపలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు గూడు నిర్మించి ఇవ్వాలని సంకల్పించింది. నిబంధనలు సైతం సడలించింది. ప్రస్తుతం గ్రామాల్లో సర్వేతో పేదోడి సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టింది. ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి ఇంటి నిర్మాణం కోసం 8,070 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

నియోజకవర్గం: ఆలూరు
మండలాలు: 6 (ఆలూరు, ఆస్పరి, హాలహర్వి, హొళగుంద, చిప్పగిరి, దేవనకొండ)
పంచాయతీలు: 108
జనాభా: 3.50లక్షలు
ఇళ్ల నిర్మాణ దరఖాస్తులు: 8070
చివరి తేదీ: డిసెంబరు 14
◆ గ్రామ సచివాలయాల్లో దరఖాస్తుల గడువు ముగిసింది.

నేరుగా యాప్‌లో నమోదు

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ప్రత్యేకంగా ఆవాస్ యాప్‌ను ప్రవేశపెట్టారు. నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎవరికి ఇల్లు అవసరమో వారి వివరాలు ముఖ ఆధారిత, వేలిముద్రల ద్వారా యాప్‌లో నమోదు చేయాలి. ఈ ప్రక్రియను గృహనిర్మాణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. ఆయా గ్రామాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు సచివాలయాలకు వెళ్లిన వారికి మాత్రమే ముఖ ఆధారిత వివరాలు నమోదు చేస్తున్నారు. సొంత స్థలం ఉన్న వారిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి అక్కడి నుంచే నమోదు చేయాలి. నవంబర్ 30 నాటికి గడువు ముగిసినా.. అత్యధిక మందికి ప్రయోజనం చేకూరాలనే ఉద్దేశంతో ఈ నెల 14వ తేదీ వరకు గడువు పొడిగించారు.

మండలం	వచ్చిన దరఖాస్తులు
ఆలూరు	1035
ఆస్పరి	1595
చిప్పగిరి	983
దేవనకొండ	1519
హాలహర్వి	1644
హొళగుంద	1294

సద్వినియోగం చేసుకోవాలి

- ఆదినారాయణ, డీఈ, గృహనిర్మాణ శాఖ

సచివాలయ సిబ్బంది కచ్చితంగా ఇంటింటి సర్వే చేసి వివరాలు అనుసంధానం చేయాలి. సచివాలయంలో ఇంజినీరింగ్ సహాయకుల నుంచి దరఖాస్తులు చేసుకొనేందుకు గడువు ముగిసింది. ప్రస్తుతం ఏఈ లాగిన్ ద్వారా ఈ నెల 14 వరకు ఎవరికైనా.. ఇల్లు అవసరమో వారు దరఖాస్తు చేసుకొనేందుకు వీలుంటుంది. ఇల్లు కావాల్సిన వారు సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా సాధన దీక్షలకు పెరుగుతున్న మద్దతు

దీక్షలో కూర్చున్న ఆదోని అగ్రి డీలర్స్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం 18వ రోజు కొనసాగాయి. దీక్షలో ఆదోని అగ్రి డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రిస్వామి, లక్ష్మన్న, కురుమయ్య, ఈరన్న, ఉదయ్, వీరభద్ర, క్రితిక్, రఘు, వీరేశ్, బద్రి, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, యల్లప్ప, వెంకటేశు, ప్రకాశ్, ఉచ్చీరప్ప, మల్లికార్జున, హుసేనీ, మంగన్న, శ్రీను, నరసింహులు కూర్చొని మద్దతు తెలిపారు. ఆదోని ఎల్ఐసీ ఏజెంట్ల ఫెరేషన్ ఆఫ్ ఇండియా యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సిద్దలింగ, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు బీఎస్ఎఫ్(బహుజన సమైఖ్య సమితి) రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ మద్దతు పలికారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు దస్తగిరినాయుడు, రామలింగప్ప, సమితి నాయకులు దేవపుత్ర, బోయ విజయుడు, ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పట్టణ ప్రజలు.. సందేహాలు నివృత్తి చేసుకోండి

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు నగర పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా. ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నారా? 'ఈనాడు' ఆధ్వర్యంలో కమిషనర్‌తో నిర్వహించే 'ఫోన్‌-ఇన్‌' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి. సెల్ నంబరుకు ఫోన్ చేసి మీ ఎదుర్కొంటున్న సమస్యను వివరిస్తే మేము కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

తేదీ: 04.12.2025, గురువారం
సమయం: ఉదయం 10 నుంచి 12 గంటల వరకు
ఫోన్ నంబరు: 8008902879

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

28వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉప విభాగంలోని నాలుగు జిన్నింగ్ మిల్లుల్లో బుధవారానికి 28వేల క్వింటాళ్ల పత్తి కొన్నట్లు సీసీఐ ప్రతినిధులు శివరామ్, మంగేష్ తెలిపారు. మొత్తం 2,756మంది రైతుల నుంచి రూ.43కోట్ల పత్తి కొన్నట్లు వెల్లడించారు. రైతులు స్లాట్ బుక్ చేసుకున్న ప్రకారం సంబంధిత జిన్నింగ్ మిల్లుకు అమ్మకానికి తేవాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

కోడుమూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కోట వీధి వైపు కాలువలో నుంచి మురుగు నీరు రెండు రోజులైంది. కాలువ మురుగు కుప్పలు తొలగించక పోవడంతో అపరిశుభ్రంగా మారి దుర్వాసనలు వస్తోంది. -శేఖర్, కోడుమూరు
✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి మురుగు కుప్పలను తొలగిస్తాం. -వెంకటేశ్వర్లు, పారిశుద్ధ్య అధికారి

కౌతాళం, న్యూస్‌టుడే: ?: కౌతాళం మండలం హాల్వి గ్రామంలో వీధుల్లో మురుగు కాలువలు నిండిపోయాయి. దీంతో గ్రామంలో దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. - రమేష్, హాల్వి
✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - అబ్దుల్ కరీం, గ్రామ పంచాయతీ కార్యదర్శి, హాల్వి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: రచ్చుమర్రి గ్రామంలో మురుగు కాలువలు చెత్తాచెదారంతో నిండుకున్నాయి. శుభ్రం చేయించండి. -వీరేశ్, కాలనీవాసి, రచ్చుమర్రి గ్రామం
✔: రెండు రోజుల్లో కాలువలు శుభ్రం చేయిస్తాం. -వేణుగోపాల్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: ఎన్టీఆర్ కాలనీలో ఐదో లైన్‌లో కంకర పరచి రోడ్డు వేయలేదు. -రంగన్న కాలనీవాసి
✔: పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

సాగులో నికరాదాయం పెరగాలి

■ కలెక్టర్ డాక్టర్ సిరి

పేకేరిలో పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

ఎమ్మిగనూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: పంటల సాగులో నికరాదాయం పెంపునకు ప్రాంగణ, క్షేత్ర సందర్శనలతో సాంకేతిక పరిజ్ఞానం, కొత్త వంగడాల అందజేతను మరింత విస్తరించాలని కలెక్టర్ డాక్టర్ సిరి అన్నారు. బుధవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి [illegible] పత్తితో పాటు సేంద్రియ ఎరువుల యూనిట్‌ను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల్లో పంట నిర్వహణ, నీటి సంరక్షణ, పోషక నిర్వహణ, సమగ్ర పురుగుల నివారణ వంటి ముఖ్య అంశాలపై జిల్లాకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలను రూపొందించాలని శాస్త్రవేత్తలకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రి, కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి, ఏవో శివశంకర్, ఉద్యానశాఖ అధికారిణి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రసంగాన్ని వీక్షించి

మండలంలోని కడిమెట్ల రైతు సేవా కేంద్రంలో అన్నదాతలతో కలెక్టర్ డాక్టర్ సిరి సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రసంగాన్ని కలెక్టర్ రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం, జీవ వైవిధ్యం కాపాడుతుందన్నారు. బొప్పాయి, చీని, ఖర్జూర వంటి ఉద్యాన పంటలు వేసే రైతులు సూక్ష్మసేద్య పద్ధతితో తక్కువ నీటితో [illegible] ఆదాయం పొందవచ్చునన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంతో పండించిన ఆకుకూరలు, కూరగాయల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు సుబ్రహ్మణ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

సుజలం.. అందక

◆ మూతపడిన శుద్ధజల పంపిణీ కేంద్రాలు

కోడుమూరులో వృథాగా ఉన్న జల నిధి సరఫరా కేంద్రం

కోడుమూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు శుద్ధజలం అందించడమే లక్ష్యంగా 2014 అక్టోబరు 2న ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించారు. లీటరు రూ.2 ప్రకారం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడం పథకం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లోరైడ్ బారినపడకుండా ప్రజలను కాపాడంతో పాటు తాగునీటి కుంటలు ఆశ్రయించి రోగాల బారినపడకుండా ఉండేందుకు ఈ పథకం ఉపయుక్తంగా ఉంటుంది. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని గత వైకాపా ప్రభుత్వం నీరుగార్చింది. రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన పథకం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. అధికారులు నిర్లక్ష్యం, గుత్తేదారులు చేతులెత్తేయడంతో పట్టించుకునే నాథుడే కరవయ్యారు. దీంతో ప్రజలు ప్రైవేటు కేంద్రాల్లో శుద్ధజలాన్ని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

రూ.5కు బిందె నీరు

కోడుమూరు పట్టణంతో పాటు మండల పరిధిలోని మరో 7 గ్రామాలకు శుద్ధజలం అందించే లక్ష్యంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని పట్టణంలో ఏర్పాటు చేశారు. మదర్ ప్లాంట్ నుంచి ప్రతి రోజూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శుద్ధజల నీటి సరఫరా కేంద్రం(ఆర్‌డీయూ)లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసి నిల్వ ఉంచాలి. ఆర్‌డీయూ కేంద్రంలో బిందె రూ.5 చొప్పున కొనుగోలు చేసేలా ఏర్పాటు చేశారు. కానీ నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. గ్రామాలకు శుద్ధజలం సక్రమంగా సరఫరా చేయడం లేదు. కోడుమూరులో ఏర్పాటు చేసిన ఐదు ఆర్‌డీయూ కేంద్రాలు గత కొన్నేళ్లుగా మూతపడ్డాయి. దీంతో పట్టణవాసులు ప్రైవేటు వ్యక్తుల వద్ద నీటిని కొనుగోలు చేస్తున్నారు. గ్రామపంచాయతీ కుళాయిలకు సరఫరా చేసే నీరు పరిశుభ్రంగా లేకపోవడం మరొక కారణంగా చెప్పవచ్చు. కోడుమూరు, గూడూరులోనూ మూలనపడింది.

పథకం వివరాలు

- కోడుమూరులో మదర్ ప్లాంట్: 10వేల లీటర్ల శుద్ధజలం (గంటకు పంపింగ్ సామర్థ్యం)
- మదర్ ప్లాంట్ దగ్గర బోరు నీటికై 40వేల లీటర్ల సామర్థ్యంతో భూగర్భ సంపు
- శుద్ధజల నిల్వ ట్యాంకులు: 3 (ఒక్కోటి 5వేల లీటర్ల సామర్థ్యం)
- నీటి సరఫరా వినియోగానికి ఏర్పాటు చేసిన ట్యాంకర్లు: 5 (ఒక్కో ట్యాంకరు 5వేల లీటర్ల సామర్థ్యం) ఇందులో రెండే వినియోగంలో ఉన్నాయి.
- కోడుమూరుతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్‌డీయూ శుద్ధజలం నిల్వ కేంద్రాల సంఖ్య: 24 (ఒక్కోటి 5వేల లీటర్ల సామర్థ్యం)

ఎంపికైన గ్రామాలు

- కోడుమూరు, ప్యాలకుర్తి, కొత్తూరు, పులకుర్తి, కల్లపరి, అనుగొండ, గోరంట్ల, కృష్ణాపురం, గూడూరు మండల పరిధిలోని గుడిపాడు.
- నేటికీ కోడుమూరు మండలం కొత్తూరు, గూడూరు మండలం గుడిపాడు గ్రామాల ప్రజలు తాగడానికి కుంట నీరే ఆధారం.

సక్రమంగానే సరఫరా చేస్తున్నాం
ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కోడుమూరు

ప్రజా అవసరాల దృష్ట్యా శుద్ధజలం సక్రమంగానే గ్రామాలకు సరఫరా చేస్తున్నాం. మదర్ ప్లాంట్ వద్ద గంటకు 10వేల లీటర్ల నీటి శుద్ధి జరుగుతోంది. ప్రజలు ఆశించిన రీతిలో కొనుగోలు చేయడం లేదు. దీనికితోడు నిర్వహణ గుత్తేదారు చేతులెత్తేయడంతో కోడుమూరు పంచాయతీకి అప్పగించాం. నీటి అవసరాన్ని బట్టి గ్రామాలకు ట్యాంకర్లు పంపుతున్నాం. పథకం ద్వారా అందరికీ శుద్ధజలం అందించడమే లక్ష్యం.

నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

నందవరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం నందవరం తహసీల్దారు కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. నందవరం మండలానికి సంబంధించిన 58 కేసుల్లో 39 కేసులు అర్జీలను ఆడిట్ చేయడంతో పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ముగతిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు ఉన్నారు.

ఉపన్యాస పోటీలు.. విజ్ఞానానికి వెలుగులు

బహుమతులు ప్రదానం చేసిన ప్రిన్సిపల్ సురేష్‌కుమార్

హాజరైన విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీలు విద్యార్థుల విజ్ఞానానికి వెలుగులని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ అన్నారు. పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పోటీ పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పోటీల్లో రాణిస్తే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు లక్షణికా, సాయి తేజేశ్వరి, ఆఫ్రిన్ ఖురేషిలకు బహుమతులు సాధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహ్నావి, రమ్యకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే రైతులకు ఆనందం

కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు పాలనలోనే రాష్ట్రంలో రైతులు ఆనందంగా ఉన్నారని మంత్రాలయం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు. చెట్నిహళ్లి గ్రామ రైతు భరోసా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం కార్యక్రమాన్ని అధికారులు, రైతులు, నాయకులతో కలసి వీక్షించారు. మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేశ్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి జీరా గణేశ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నూర్జహాన్ హాజరయ్యారు.

వాతావరణ కాలుష్యాన్ని నివారిద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని మహాయోగి లక్ష్మమ్మ అవ్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. వాతావరణ కాలుష్య నివారణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మహబూబ్‌బాషా మాట్లాడుతూ కాలుష్యం ప్రపంచాన్ని వేధిస్తోందన్నారు. కార్యక్రమంలో శ్రీనుబాబు, షాజన్, బేగం, న్యూటన్‌రాజు, బాబు, వేగం, బలరాం అధ్యాపకులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు వైద్య శిబిరం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు ఉచిత ఉపకరణాలు అందించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ఎస్.సురేంద్ర బాపూజీ అన్నారు. బుధవారం కోడుమూరు పట్టణంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. సి.బెళగల్, గూడూరు, కోడుమూరు మండలాల నుంచి దాదాపు 100 మంది పిల్లలు హాజరయ్యారు. త్వరలో పరికరాలు అందిస్తామని తెలిపారు. కోడుమూరు ఏంఈఓ2 అజరప్ప, రాజేశ్వరి, జీవీఆర్ పాఠశాల హెచ్ఎం జె.రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

టైర్లు పేలి పత్తి లారీ బోల్తా

చెట్నిహళ్లి (మంత్రాలయం), న్యూస్‌టుడే: టైర్లు పేలి పత్తి లారీ బోల్తాపడిన ఘటన బుధవారం చెట్నిహళ్లి గ్రామం వద్ద జరిగింది. అనంతపురం జిల్లా గుత్తి తాలూకా పెద్దవడగూరుకు చెందిన రైతులు ఓబులపతి, మల్లిలు 100 క్వింటాళ్ల పత్తిని మంత్రాలయం మీదుగా రాయచూరులో విక్రయించడానికి వెళ్తున్నారు. చెట్నిహళ్లి, మాధవరం గ్రామాల మధ్యలో 167 జాతీయ రహదారిపై వాహనం రెండు టైర్లు పేలడంతో అదుపుతప్పి బోల్తాపడింది. డ్రైవర్ బాలరాజు, క్లీనర్ శివరాజులు సురక్షితంగా బయటపడ్డారు. హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు, వెంకటేశులు ఘటనా స్థలానికి చేరుకుని విచారించారు.

ప్రహరీ లేక పాట్లు

కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలోని ప్రహరీ పలు చోట్ల ధ్వంసమైంది. దీంతో ప్రైవేటు వాహనాలు, పశువులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. ఈ రెండు పాఠశాలలు 9 ఎకరాల 56 సెంట్ల విస్తీర్ణంలో ఉన్నాయి. రెండింటిలో కలిపి 1679 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రహరీ పలు చోట్ల ధ్వంసం కావడంతో కొందరు ఆకతాయిలు వచ్చే అవకాశం ఉందని విద్యార్థినుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రహరీకి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

అలంకారప్రాయంగా నీటి ట్యాంకు

మండలంలోని మాసుమాన్‌దొడ్డిలో నీటి ట్యాంకు అలంకారప్రాయంగా మారింది. గ్రామంలో పాఠశాల వద్ద నిర్మించిన ట్యాంకు చుట్టూ చెత్తాచెదారం వేసి దిబ్బను తలపిస్తోంది. నీటి కుళాయిలు విరిగిపోయాయి. తాగునీరు అందించేందుకు రూ.వేలు ఖర్చు చేసి నిర్మించిన నీటి ట్యాంకు వృథాగా మారింది. ట్యాంకు మరమ్మతు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

శిథిల భవనంతో చిక్కులు

కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరింది. భవనం నిర్మించి 50 ఏళ్లు అవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పైకప్పు నుంచి నీరు కారడంతో చెక్కతో ఉన్న భాగం చెదలు పట్టింది. దీంతో ఈ స్టేషన్‌లో పనిచేసే అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ స్టేషన్ పరిధిలో కోడుమూరు, గూడూరు, సీ.బెళగల్, వెల్దుర్తి, కృష్ణగిరితో కలిపి మొత్తం 5 మండలాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపడితే ప్రమాదం జరగకుండా నివారించవచ్చు. –న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

మురుగు కాల్వ లేక అపరిశుభ్రత

మండల కేంద్రంలోని షాదీఖానా ముందు మురుగు కాల్వ లేక అపరిశుభ్రత నెలకొంది. ఇటువైపు నుంచి అంగన్‌వాడీ, గ్రామ సచివాలయం, ఉపాధి, ఎంపీడీవో కార్యాలయాలకు నిత్యం అధికారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కానీ అపరిశుభ్రతను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నారు. అపరిశుభ్రత వల్ల దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. మురుగు కాల్వ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెద్దకడబూరు

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రణాళిక ప్రకారం బోధిస్తే పదో తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తారని ఎంఈఓ-2 మధుసూదన్ రాజు అన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: గ్రామంలో వీధుల్లో రాజకీయ నాయకులు బెల్ట్ షాపులు నిర్వహించి యువత, రైతులు, ప్రయాణికులు మద్యానికి బానిసై ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని గుడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసప్ప పేర్కొన్నారు. క్రీడాకారులను సన్మానించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలో పాఠశాల బస్సులను బుధవారం వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర కుమార్ తనిఖీలు చేపట్టారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సొంతూరులోనే ఉపాధి పనులు కల్పిస్తామని, వలసలు వెళ్లవద్దని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన జేఎస్ నందీశ్ కుమార్ అనే భక్తుడు శ్రీమఠం అన్నదాన సేవకు రూ.లక్ష విరాళంగా అందజేసినట్లు మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గాజులదిన్నె జలాశయం పరిధిలోని ఎడమ పంట కాల్వకు నీటి విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఏఈ చిన్నఅలీ చెప్పారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: అనాథ పేదలకు వసతులు కల్పిస్తామని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రవీంద్ర అన్నారు.

గూడూరు గ్రామీణం: దివ్యాంగులను ఆదరించి వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలని ఉపాధ్యాయులు మెర్సీ కోరారు.

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పదిలో శత శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి -2 రామ్మూర్తి పేర్కొన్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని శిక్షణ ఎస్సై మణికంఠ అన్నారు. కోడుమూరులోని ద్విచక్ర వాహనదారులకు అవగాహన నిర్వహించారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అన్ని మండలాల్లో రైతులకు యూరియా కొరత లేకుండా రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచినట్లు ఎమ్మిగనూరు ఏడీఏ మహ్మద్‌ఖాద్రి అన్నారు. కైరవాడి సొసైటీలో అధ్యక్షుడు తిమ్మారెడ్డి చేతులమీదుగా యూరియా బస్తాలు పంపిణీ చేశారు.

కుటుంబాలకు అండగా ఉంటాం

పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, కేడీసీసీబీ ఛైర్మన్

గూడూరు, న్యూస్‌టుడే: కర్నూలు పట్టణంలోని సంతోష్ నగర్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గూడూరు నగర పంచాయతీకి చెందిన చంద్రబాబు, సుమన్ కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. గాయపడిన నవీన్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం

మంత్రాలయం, న్యూస్‌టుడే: గ్రామ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తామని మంత్రాలయం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జీ లక్ష్మన్న అన్నారు. బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్ రావును కలిసి శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి సారించాలి

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: రైతులు డిమాండ్ ఆధారిత పంటలపై దృష్టి సారించాలని తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం ముగింపు సభలో ఆయన మాట్లాడారు. రసాయన మందులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లికార్జున అంజినయ్య, రాఘవేంద్ర, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమాకాంతరెడ్డి

జాతీయ స్థాయి ఘట్కా పోటీలకు ఎంపిక

మంత్రాలయం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఘట్కా పోటీలకు మంత్రాలయం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఖిల ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు, రవీంద్ర, నరసింహ రాజు తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ తెలిపారు. అఖిలను బుధవారం అధ్యాపక బృందం అభినందించారు.

సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని డీవీఎంసీ(జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ) సభ్యురాలు మాలతి పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రహరీ, భోజనశాల, మురుగు సమస్యలను గుర్తించామని తెలిపారు. మానవ హక్కుల ఛైర్‌పర్సన్ కే.వెంకట సుజాత, జిల్లా తెలుగు మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు ఎన్.లక్ష్మీదేవమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ఇంద్రదేవి పాల్గొన్నారు.

కేసులు పెండింగ్‌లో ఉండొద్దు

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు పోలీసు స్టేషన్‌ను కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ బుధవారం తనిఖీలు చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ప్రత్యేకంగా రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. కేసులు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సీఐ తబ్రెజ్, ఎస్సై డీవై స్వామి, శిక్షణ ఎస్సై మణికంఠ ఉన్నారు.

బాగా చదివితే ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు బాగా చదివి, ఆటల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ ఆంజనేయులు అన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయులు మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులకు చేయూత అందించాలన్నారు. కార్యక్రమంలో గోవిందు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు

ఎస్ఏ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో 5 తాత్కాలిక స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో బాలయ్య తెలిపారు. ఎంఈవో మాట్లాడుతూ., జంపాపురం జడ్పీ పాఠశాలలో హిందీ, కోసిగి బాలికల, బాలిక పాఠశాలలో హిందీ, పీఎస్, కందుకూరు పాఠశాలలో తెలుగు పోస్టులకు ఈనెల 5వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకుని స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.

నందవరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు తాత్కాలికంగా భర్తీ చేయనున్నట్లు మండల విద్యాధికారి రఘునాథ్ పేర్కొన్నారు. నందవరం, నాగలదిన్నె, పూలచింత జడ్పీ పాఠశాలల్లో 3 హిందీ, నందవరంలో ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

తహసీల్దారుపై కలెక్టర్ ఆగ్రహం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విధుల పట్ల అలక్ష్యం వహిస్తూ కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల చిన్న సమస్యలు పరిష్కరించడంలో నిర్లిప్తత వహిస్తున్న తహసీల్దారు శేషఫణిపై కలెక్టర్ డాక్టర్ సిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దారు పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యలను కూడా నాన్చుతుండటంతో చాలా మంది ప్రజాదర్బారులో కలెక్టర్‌కు విన్నవిస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా విధుల నిర్వహణలో తాత్సారం చేయడంపై కడిమెట్ల రైతుసేవా కేంద్రంలో మంగళవారం కలెక్టర్ మండిపడ్డారు.

చేయి తడిపితేనే కార్యాలయంలో పని

తహసీల్దారు కార్యాలయంలో ముఖ్యంగా పాసు పుస్తకాలు, భూముల సర్వే, భూ సమస్యలు పరిష్కరించాలంటే అధికారులు, సిబ్బంది చేయి తడిపితేనే కానీ పనులు జరగడంలేదని రైతులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను విన్నవించేందుకు వ్యయప్రయాసలతో కార్యాలయానికి వస్తే మీటింగ్ ఉందని, కాన్ఫరెన్స్ పేరిట, బిజీగా ఉన్నారని చెప్పి తిప్పుకుంటున్నారు. దీంతో సమస్యల పరిష్కారానికి దళారులు, కింది స్థాయి సిబ్బందిని ఆశ్రయించి అడిగిన మొత్తం ఇస్తేనే పనులు చేస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. పాసు పుస్తకం చేయాలంటే రూ.30వేల నుంచి రూ.50వేల వరకు ఇవ్వాల్సిందే. లేదంటే అన్ని సక్రమంగా ఉన్నా కొర్రీలు వేసి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిప్పుకుంటున్నారు. పాసు పుస్తకం చేసేందుకు డబ్బులు ఇవ్వాలని తనపై కిందిస్థాయి సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వందల ఎకరాల్లో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని గ్రామాల్లో కింది స్థాయి సిబ్బంది అధికారుల పేరు చెప్పి భూ సమస్యలు, పాసు పుస్తకాలు పరిష్కరించేందుకు రూ.వేలు దండుకుంటున్నారు.

అరకొర వైద్యంతో అవస్థలు

■ శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనాలు

పరిశీలన

కౌతాళం, సి.బెళగల్ గ్రామీణం, గోనెగండ్ల, న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గంలో పశుసంవర్ధకశాఖ భవనాలు శిథిలావస్థకు చేరాయి. దానికి తోడు సిబ్బంది కొరతతో వైద్య సేవలు సకాలంలో అందడం లేదు. కౌతాళం మండలంలో హాల్వి, కౌతాళం, బదినేహాల్, ఉరుకుంద, బాపురం, కామవరం గ్రామాల్లో పశువైద్యశాలలున్నాయి. ఇందులో కామవరం మినహా మిగిలిన 5 గ్రామాల్లోని భవనాలు శిథిలావస్థకు చేరాయి. అంతేకాకుండా కౌతాళం మండలం మొత్తం మీదుగా ఒక వైద్యురాలు మాత్రమే బదినేహాల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన చోట సిబ్బంది మాత్రమే ఉన్నారు. అది కూడా అరకొరగా ఉండటంతో గ్రామాల్లోని పశువులకు వైద్యం సరిగా అందడం లేదు. వర్షాకాలంలో ఈ భవనాల్లో ఉన్న మందులు మొత్తం నీటికి తడిసి ముద్దవుతున్నాయి. వైద్యశాలల వద్ద సబార్డినేటర్‌గా ఉండే సిబ్బందే వైద్యులుగా పశువులకు చికిత్స అందిస్తున్నారు.


హాల్విలో పురాతన భవనం

★ మంత్రాలయం మండలంలో మంత్రాలయం, మాధవరం, మాలపల్లి, కల్లుదేవకుంట, సూగూరు, కాచాపురం గ్రామాల్లో గ్రామీణ పశువైద్య కేంద్రాలున్నాయి. మంత్రాలయంలో సొంత భవనం లేదు. మాధవరం, కల్లుదేవకుంట, కాచాపురం గ్రామాల్లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. సూగూరులో భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది.

★ పెద్దకడబూరు మండలంలో పెద్దకడబూరు, కంబళదిన్నె, ఓంనగర్ గ్రామాల్లో పశువైద్య కేంద్రాలున్నాయి. ఈ మూడు భవనాలు పాతబడి శిథిలావస్థకు చేరుకున్నాయి.

పాత భవనాల్లోనే వైద్యం

పశు వైద్యశాలలు పాత భవనాల్లో కొనసాగుతున్నాయి. సి.బెళగల్ మండలంలో సి.బెళగల్, పోలకల్లు, ముడుమాల, కొత్తకోట గ్రామాల్లో ఉన్నాయి. పోలకల్లులో మినహా మూడు గ్రామాల్లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. పైకప్పు పెచ్చులూడి వర్షాలకు కారుతున్నాయి. అరకొర సౌకర్యాలతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం సచివాలయాల వద్దనే పశువులకు వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలనే ఆలోచనతో పశువైద్యశాలలను పట్టించుకోలేదు. పశు అంబులెన్స్ ఏర్పాటు చేసినా ఫలితం లేకపోవడంతో రైతులు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. సరైన మందులు లేకపోవడంతో బయటకు రాస్తున్నారు. దీంతో యజమానులు కొంత ఖర్చు చేయక తప్పడం లేదు.

మందులు తడిసి

గోనెగండ్లలోని పశువైద్యశాల శిథిలావస్థలో ఉంది. దీని పరిధిలో గోనెగండ్ల, దేవనకొండ మండలాలున్నాయి. ఏడీ హెచ్ స్థాయి ఉంది. ఆయా మండలాలకు ఈ వైద్యశాలే ఆధారం. చిన్నపాటి వర్షాలకు చిత్తడిగా మారుతోంది. విలువైన మందులు తడిసి నాశనమైపోతున్నాయి. వర్షాల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు అవగాహన కల్పించడానికి అవస్థలు పడుతున్నారు. పశువుల వైద్యానికి అసౌకర్యంగా ఉంది. వైద్యశాల భవన నిర్మాణాలకు నిధులు విడుదల చేసి నూతన నిర్మాణాలు చేపట్టాలని పశువుల రైతులు కోరుతున్నారు.

కోసిగిలో డెంగీ కేసు

కోసిగి, న్యూస్‌టుడే: పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో కోసిగి మేజర్ పంచాయతీలో డెంగీ, మలేరియా బాధితులు పెరిగారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. 8నెలల చిన్నారి డెంగీ బారిన పడటంతో ఫాగింగ్ నిర్వహించారు. బుధవారం మండల వైద్యాధికారి రాజ్ కిరిటీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించారు. కాలనీ కాలువల్లో మురుగు శుభ్రం చేయకపోవడంతో వ్యాధులు వ్యాపిస్తున్నాయని వైద్యుడు అన్నారు. దాదాపు 100 మందికి పైగా చిన్నారుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లపై వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు.

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రాజ్ కిరిటీ

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

డా.జ్యోత్స్నను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలు వైద్య కళాశాలకు చెందిన పీజీ విద్యార్థిని డాక్టర్ జ్యోత్స్న కోయంబత్తూరులో జరిగిన జాతీయ సదస్సులో పేపర్ ప్రజెంటేషన్‌లో మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఆ విభాగపు హెచ్‌వోడీ డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఆమె వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టినరసమ్మను కలిశారు. ప్రిన్సిపల్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆ విభాగం అధ్యాపకులు డా. రాజేశ్వరమ్మ, డా.రవిరాజ్, డా.హరిత, డా.భానుప్రకాష్, డా.అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే:

?: మద్దూరు నగర్, శ్రీరామనగర్ ప్రాంతాల్లో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు పారడం లేదు. దీంతో దోమలు పెరిగిపోయి వ్యాధులు వ్యాపి చెందడమే గాక రాత్రుళ్లు నిద్ర కరవవుతోంది. - శేఖర్, స్థానికుడు

?: శరీన్‌నగర్, కల్లూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాహనాల వెంట పడుతూ, పాదచారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. - స్థానికులు

✔: దోమల నివారణకు పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. బ్లీచింగ్ చల్లించి ఫాగింగ్ చేయిస్తాం. కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - నగరపాలక అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

ఆడిట్ తనిఖీలకు సహకరించాలి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో నిర్వహించే ఆడిట్ తనిఖీలకు సహకరించాలని జిల్లా ఆడిట్ అధికారి (డీఏవో) రమేష్ కోరారు. కలెక్టరేట్‌లోని డీపీవో కార్యాలయంలో ఏవో గీతా ప్రతిమతో బుధవారం చర్చించారు. జిల్లాలోని కొన్ని పంచాయతీల కార్యదర్శులు తనిఖీలకు సహకరించడం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కార్యదర్శులు దస్త్రాలు, రసీదులు ఇచ్చి సహకరించే విధంగా సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. హాలహర్వి మండలంలోని హాలహర్వి, కామిదహాల్, మేదహాల్ పంచాయతీల్లో దస్త్రాలు అందుబాటులో లేక ఆడిట్ నిలిపివేశామన్నారు. సంబంధిత కార్యదర్శి పదవి విరమణ చేయడంతో దస్త్రాలు అందచేసేందుకు కొంత ఆలస్యమవుతోందని, త్వరలోనే అందించే ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు. ఆయన వెంట ఆడిటర్లు నాగరాజు, మల్లికార్జునరెడ్డి ఉన్నారు.

డీపీవో కార్యాలయ ఏవో గీతా ప్రతిమతో చర్చిస్తున్న జిల్లా ఆడిట్ అధికారి రమేష్, ఆడిటర్లు

ఆ కార్డులు వెనక్కిచ్చేయండి..

- మిగిలిపోయిన స్మార్ట్ కార్డులను సరెండర్ చేయాలని ఆదేశం
- చర్యలకు ఉపక్రమించిన అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: గత రెండు మాసాలకు పైగా జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సాగుతోంది. అయితే వందలు, వేలాది మంది లబ్ధిదారులకు కార్డులు అందడం లేదు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 1.10 లక్షల కార్డుదారులకు కార్డులు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 97,097 మందికి మాత్రమే అందజేశారు. నగరపాలక పరిధిలో 170కి పైగా చౌక ధరల దుకాణాలు, 136 వార్డు సచివాయాలు ఉన్నాయి. కాగా సచివాలయాల కంటే రేషన్ దుకాణాల ద్వారానే ఎక్కువ మంది లబ్ధిదారులకు కార్డుల పంపిణీ చేపట్టారు. సచివాలయ సిబ్బంది తక్కువగా పంపిణీ చేశారు. సచివాలయాలకు వచ్చి అడిగితే.. తమకు కార్డులు రాలేదంటూ సిబ్బంది చెబుతున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు.

మండలాల వారీగా చూస్తే కల్లూరులో 283, కోడుమూరులో 1,487, కర్నూలు రూరల్‌లో 1,229, సి.బెళగల్‌లో 1,142, గూడూరు 847, ఓర్వకల్లులో 801 మంది కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయలేదు. వారు స్థానికంగా ఉన్నారా? మరణించిన కార్డుదారులు ఎవరైనా ఉన్నారా? లేక దీర్ఘకాలికంగా వలస వెళ్లారా? అనేది స్పష్టత లేకుండా ఉంది.

మండలం	మొత్తం కార్డులు	డీలర్ల ద్వారా	సచివాలయాల ద్వారా	మొత్తం పంపిణీ చేసింది	పంపిణీకి నోచుకోని కార్డులు
కర్నూలు అర్బన్	1,10,859	59,122	37,975	97,097	13,762
కల్లూరు	20,660	3,694	16,683	20,377	283
కోడుమూరు	22,865	6,039	15,339	21,378	1,487
కర్నూలు రూరల్	26,004	8,011	16,764	24,775	1,229
సి.బెళగల్	18,160	5,864	11,154	17,018	1,142
గూడూరు	14,577	3,714	10,016	13,730	847
ఓర్వకల్లు	18,680	8,900	8,979	17,879	801

ఓ డీలరు వద్ద మిగిలిపోయిన కార్డులు

మనుషులొకచోట.. కార్డులు మరోచోట

గత వైకాపా పాలనలో వలంటీర్లు తమ ఇష్టానుసారంగా కుటుంబాల మ్యాపింగ్ చేయడంతో పాతబస్తీలో ఉన్న కుటుంబాల కార్డులు పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్‌లోని సచివాలయాలకు చేరాయి. మరణించిన వారికి సైతం స్మార్ట్ కార్డులు మంజూరవడం గమనార్హం. సచివాలయ ఉద్యోగులు అలాంటి వారి పేర్లను తొలగించకుండా జాబితాలను పంపడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

అవి సరెండర్ చేయాల్సిందే..

గత రెండు మాసాలకు పైగా పంపిణీ చేయని స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఆదేశించారు. దీంతో కర్నూలు అర్బన్‌తోపాటు గ్రామీణ మండలాలు, పురపాలక సంఘాల్లో మిగిలిపోయిన కార్డులను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

పన్నులు చెల్లించకపోతే శాఖాపరమైన చర్యలు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఏళ్ల తరబడి కాలయాపన చేసే వ్యాపార, వాణిజ్య సముదాయాల ఆస్తులను జప్తు చేస్తామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ హెచ్చరించారు. ముజఫర్‌నగర్ సమీపంలోని న్యూడిల్స్ తయారీ పరిశ్రమ యజమాని గోవర్ధన్‌నగర్ ఎస్.రాధాకృష్ణ

మాట్లాడుతున్న అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ

మూర్తికి చెందిన రూ. 8,33,761, ఆటోనగర్‌లో స్టార్ మోటార్స్‌కు చెందిన రూ. 4,96,566 ఆస్తి పన్ను బకాయిలను ఏళ్లుగా చెల్లించకపోవడంతో సదరు రెండు వ్యాపార సముదాయాలను బుధవారం సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పన్నులు చెల్లిస్తేనే నగరాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బకాయిల వసూళ్లపై సమీక్ష

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ట్రేడ్ లైసెన్సు బకాయి వసూళ్లపై ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బుధవారం నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ సమీక్షించారు. మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో ఆస్తిపన్ను వసూళ్ల పురోగతిపై చర్చించారు.

కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు దారి చూపారు

ఈనాడు కథనానికి స్పందన

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు వీలుగా అధికారులు దారి చూపారు. సమస్యపై ఈ నెల 2న 'ఈనాడు'లో 'కలెక్టరేట్‌లో.. కాలు పెట్టాలన్నా కష్టమే' శీర్షికతో కథనం ప్రచురితమయ్యింది. దీనికి జిల్లా కలెక్టర్ స్పందించి కార్యాలయంలోకి వచ్చే అధికారులు, సిబ్బంది, సందర్శకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డీఆర్వో, కలెక్టరేట్ ఏవోను ఆదేశించినట్లు సమాచారం. దీంతో కలెక్టరేట్ ముఖ ద్వారం వద్ద ఇనుప రాడ్లు, బ్యారికేడ్లను తొలగించారు.

ప్రజారోగ్యానికి పొగ పెడుతున్నారు

నగరంలో ప్రతి రోజు పలు చోట్ల చెత్త, వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. బళ్లారిచౌరస్తా మీదుగా కల్లూరు వక్కెరవాగు వైపు వెళ్లే దారిలోని ఖాళీ స్థలంలో కంప చెట్లు, పిచ్చిమొక్కలకు ఇటీవల నిప్పు పెట్టడంతో పెద్దఎత్తున పొగ వ్యాపించి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన మార్గాల్లో జనానికి ఇబ్బంది కలిగించే ఇలాంటి చర్యలను అధికారులు నియంత్రించాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

దారిపై ప్రవహిస్తున్న నిర్లక్ష్యం

కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలోని ఓ వీధిలో పైపులైన్ లీకై నీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తోంది. రోజులు గడిచినా ఇలానే ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదముంది. అధికారులు దీనిపై స్పందించి లీకేజీ నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

చేతిపంపు అలంకారప్రాయమాయె..

నగరంలోని కొత్తపేటలో చేతి పంపు పనిచేయడం లేదు. నెలల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. చేతిపంపుల మరమ్మతుల పేరుతో రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో చాలా చోట్ల పనిచేయని చేతిపంపులే దర్శనమిస్తున్నాయి. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

రూ.లక్షలు పోసి.. పక్కకు తోసి

కర్నూలు నగరపాలక కార్యాలయానికి కూతవేటు దూరంలోని ఆదాయపన్నుల శాఖ కార్యాలయం సమీపంలోని కూడలి వద్ద ఆధునిక మరుగుదొడ్లను నిర్మించారు. 2021లో రూ. 23 లక్షలతో వీటిని ఏర్పాటు చేశారు. అయితే నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు చొరవచూపి వినియోగంలోకి తేవాలని పురప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

ఉపన్యసించారు.. విజేతలుగా నిలిచారు

పోటీల్లో ప్రసంగిస్తున్న విద్యార్థి

బహుమతులు అందుకున్న విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విఠల్ నగర్‌లోని గుడ్‌షెపర్డ్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కె.ప్రణీత (ఎనిమిదో తరగతి), ఎస్.రిషిత (ఎనిమిదో తరగతి), కె.వినోద్ (ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ డి.మిన్నెల్లా తదితరులు బహుమతులు అందజేశారు.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాతనగరం కేవీఆర్ గార్డెన్‌లోని కేవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. హకీం మహమ్మద్ సబా మోహ్విన్ (తొమ్మిదో తరగతి), పొలిదాసరి అనన్య (ఏడో తరగతి), షేక్ అయిషా మిజ్బా (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టర్ ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు బహుమతులు అందజేశారు.

ఉపన్యసిస్తున్న కేవీఆర్ పాఠశాల విద్యార్థిని

విజేతలతో పాఠశాల యాజమాన్యం

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దటేకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే చరితారెడ్డి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అన్నదాతలకు అండగా నిలుస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలో నిర్వహించిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీని ద్వారా సాగులో లాభాలు పెంచే విధానాలు, ఆధునిక సేద్య పద్ధతులు, రాయితీల వివరాలు, భవిష్యత్తు వ్యవసాయ విధానాలు వంటి అనేక అంశాలను వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

పెద్దటేకూరు (కల్లూరు గ్రామీణ): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సాంకేతికత వాడుకతో వ్యవసాయంలో పెట్టుబడి తగ్గుతోందన్నారు. ఏవో విష్ణువర్ధన్ రెడ్డి, ఉలిందకొండ సింగిల్ విండో అధ్యక్షుడు ఈవీ రమణ, సర్పంచి పద్మావతమ్మ పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఓర్వకల్లు న్యూస్‌టుడే: రైతులు శనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏవో మధుమతి సూచించారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమం ముగింపు సందర్భంగా ఉప్పలపాడులోని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా నా క్లయింట్ అగు E.మాధవి, గణేష్‌నగర్-2, 4th Class Employee's Colony, కొనడానికి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్లాటును నిశ్చయించుకొని, శ్రీ K.మహబూబ్ బాష గారి నుండి విక్రయ ఖరారు నామా వ్రాయించుకున్నారు. క్రింది షెడ్యూలు దాఖలా ప్లాటు పై ఎవరికైనను, ఎలాంటి హక్కు, అధికారములు వున్నను ఈ ప్రకటన తేదీ నుండి వారములోపు సరి అయిన ఆధారములతో నన్ను సంప్రదించగలరు. తర్వాత వచ్చిన ఏలాంటి అభ్యంతరములు చెల్లనేరవని తెలియజేడమైనది.

షెడ్యూలు: కర్నూలు డి కర్నూలు సబ్ డి. కర్నూలు సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా 87వ వీధి, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ కాలనీ యందలి కల్లూరు గ్రామ సర్వే నెం. 692/1, 693 పైకి L.P.No. 116/89 యందలి ప్లాటు నెం.659A కు ప్లాటునకు చెక్కుబంది: తూర్పు: ప్లాట్ నెంబర్ 659B, పడమర: ప్లాట్ నెంబర్ 658B, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెంబర్ 670B. ఈ దిశలకులోనైన ప్లాటు కొలతలు తూర్పు-పడమర: 22 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 60 అడుగులు. దీని మొత్తం వైశాల్యం 1320 చ.అ.లు లేక 146.66 చ.గ.లు.

V.ఉరుకుందు, అడ్వకేట్
H.No: 1-2411-5, తిరుమల నగర్, ఎమ్మిగనూరు
కర్నూలు మరియు ఎమ్మిగనూరు
సెల్: 81062 19115.

విధుల్లో ప్రభుత్వాధికారి మద్యపానం

కర్నూలు నేరవిభాగం, వైద్యాలయం, న్యూస్‌టుడే: కర్నూలులో ఇద్దరు వేర్వేరు ప్రభుత్వ శాఖ అధికారుల నిర్వాకం వివాదాస్పదంగా మారింది. స్థానిక సి.క్యాంపు కూడలి సమీపంలోని ఆర్‌అండ్‌బీ సర్కిల్ కార్యాలయం ఆవరణలోని ఏపీఆర్‌డీసీ కార్యాలయంలో పనిచేసే ఓ అధికారి తన సీటులోనే దర్జాగా కూర్చొని మద్యం తాగుతుండగా.. పక్కన మరో కుర్చీలో కర్నూలులోని ఓ పోలీసుస్టేషన్‌లో పనిచేసే ఏఎస్సై కూర్చున్నారు. ఇద్దరూ మాట్లాడుతుండగా అప్పుడే అక్కడకు వెళ్లిన ఓ వ్యక్తి ఆ దృశ్యాలను తన సెల్‌ఫోన్‌తో చిత్రీకరించి పలువురికి పంపాడు. ఆ వీడియో కాస్తా సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి చర్చనీయాంశమైంది. పట్టపగలు ప్రభుత్వ కార్యాలయంలో విధులకు హాజరైన అధికారి బాధ్యతారహితంగా మద్యం తాగడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

స్క్రబ్ టైఫస్‌పై అప్రమత్తంగా ఉండండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అవుతున్నాయి. వీటి నమోదుపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వోను వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో స్క్రబ్ టైఫస్ కేసులపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జిల్లాలో పరిస్థితులపై ఆరా తీశారు. దీనిపై డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సేకరించిన 508 నమూనాల్లో 49 కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాది 40 కేసులు నమోదయ్యాయని.. ఆందోళనకర పరిస్థితి లేదని వివరించారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో డీపీఎంయూ శైలేష్‌కుమార్, ఎస్‌వో హేమసుందరం, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డెమో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో ప్రతిరోజు అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు స్పెషల్ డ్రైవ్‌గా 'స్టాప్.. వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐలు, ఎస్సైలు వారి స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారుల్లో వాహనాలు నిలిపి వాహనచోదకులతో ముఖం కడిగించి పలు సూచనలు ఇచ్చి పంపుతున్నారన్నారు. వాహనచోదకుల లైసెన్స్ పత్రాలు, భద్రత ప్రమాణాలు తనిఖీ చేస్తున్నారన్నారు.

గర్భస్థ శిశువుల ఆరోగ్య సమస్యలు గుర్తించాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: తల్లి గర్భంలోనే బిడ్డ ఆరోగ్య సమస్యలు గుర్తించి చికిత్స అందిస్తే ఆ శిశువులో వైకల్య లోపాలను అధిగమించవచ్చని చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి డా.విజయానంద్‌బాబు తెలిపారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డైస్‌కేంద్రంలో బుధవారం తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లల మానసిక, శారీరక పెరుగుదలలో లోపాలను త్వరగా గుర్తించడం వల్ల వారికి తగిన చికిత్స అందించి వ్యాధి తీవ్రతను తగ్గించగలుగుతామని తెలిపారు. ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త డా.మహేశ్వరప్రసాద్ మాట్లాడుతూ.. చిన్నారుల్లో పుట్టుకతో లోపాలు ఉన్నవారు డైస్ కేంద్రంలో అందిస్తున్న చికిత్సలను వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో డా.శారద, డా.శ్రీలత, డా.సుహాసిని, డా.ఆనంద్‌ప్రకాష్, డా.కృష్ణ, డా.సృజన, డైస్ మేనేజర్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

లోపాలు ఉన్న చిన్నారులను పరిశీలిస్తున్న పీడియాట్రిక్ హెచ్‌వోడీ డాక్టర్ విజయానంద్‌బాబు

కోర్టు ముందు వాహనాల నిలుపుదలపై నోటీసులు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: కర్నూలుకు చెందిన న్యాయవాది అమర్నాథ్ స్థానిక జిల్లా కోర్టు వద్ద రహదారిపై వాహనాల నిలుపుదలకు సంబంధించి కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్, కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సీఐకి లీగల్ నోటీసు పంపారు. జిల్లా కోర్టు ప్రహరీని అనుకొని రహదారిపైన వాహనాలు నిలుపుతున్నారని, ఈ సంఖ్య నిత్యం పెరిగిపోతోందన్నారు. కోర్టు ఎదురుగా ఉండే యునైటెడ్ క్లబ్‌కు సంబంధించి వాహనాలు అదే మార్గంలో పార్కింగ్ చేస్తున్నారన్నారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే న్యాయమూర్తులు, న్యాయవాదులకు ఇబ్బందిగా మారిందన్నారు. నోటీసు అందిన మూడురోజుల్లో వాహనాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

సిలంబమ్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: డిసెంబర్ 6, 7 తేదీల్లో గుంటూరులో జరిగే 2వ దక్షిణ మండలం సిలంబమ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన కర్నూలు జిల్లా క్రీడాకారులు విజేతగా నిలవాలని వికాస్ బిల్డర్స్ డెవలపర్స్ అధినేత వికాస్ కోరారు. వీఆర్ కాలనీలోని సహస్ర పాఠశాల ఆవరణలో సిలంబమ్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.అన్నపూర్ణతో కలిసి క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి మహవీర్, బహదూర్లు పాల్గొన్నారు.


ఎంపికైన క్రీడాకారులతో ప్రధానోపాధ్యాయిని, తదితరులు

IN THE COURT OF THE ADDL. Sr. CIVIL JUDGE KURNOOL.
E.P.NO. 32/2023, IN O.S.No-20/2011
P.CHINNARAMI REDDY ...D.Hr
V/s
T.GANGANNA and Anothers ...J.Drs
వేలం ప్రకటన

[illegible] 23-12-2025 [illegible]

షెడ్యూలు: H.No: 40/808-H6 (Plot No-3) Constructed in Southern Side of plot No-3 in Sy.No -126 situated of Kurnool Division (Dist), Kurnool Sub-Division (Dist) Kurnool City, 40th Ward, Srinivasa Nagar.
Measurments: East-West-79 feet, North-South 22.3/4th feet.
Total extent-199.69 Sq. Yrds.
Constructed Building 1700 Sq. feet.
Boundaries: East: 30 feet Road, West: Co-Operative Society Kurnool Plots, North: D.Balaiah Setty House No.40/808-47, South: Plot No. 4.
Market Value: 4,00,000/-
కోర్టు విలువ: 60,00,000/-
V.నాగలక్ష్మిదేవి, D.Hr తరఫు అడ్వకేట్, కర్నూలు. Cell: 95506 41131.

పరుగు పెట్టి.. కొలువు పట్టి

- పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన యువత
- మెలకువలు చెప్పి ప్రోత్సహిస్తున్న వ్యాయామోపాధ్యాయులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం పోలీసు ఉద్యోగాలు సాధించాలనే నిరుద్యోగ యువతకు కేంద్ర బిందువైంది. ఇక్కడ అనుభవం ఉన్న ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉండటంతో.. వారే దగ్గరుండి శిక్షణ ఇస్తున్నారు. అసోసియేషన్ నుంచి సీనియర్లు సైతం ఉద్యోగార్థులకు సూచనలు ఇస్తూ.. వారు కొలువులు సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి అథ్లెటిక్స్ ఈవెంట్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు.. పోలీసు ఉద్యోగ నియామకాల్లో సత్తా చాటి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. 2025 పోలీసు ఎంపికల్లో ఇక్కడ శిక్షణ పొందిన దాదాపు 30 మంది యువకులు ఎంపిక కావడం విశేషం.

స్వర్ణ పతకాల వీరుడు వెంకటశివ

నగరంలోని డాక్టర్స్ కాలనీకి చెందిన వెంకట శివ 2025లో ఎంపీడీ కోర్సు పూర్తి చేశారు. స్వస్థలం నంద్యాల. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, శ్రీనివాసులు. వీరిది వ్యవసాయ కుటుంబం. ఈయన కూడా పాఠశాల స్థాయి నుంచే పరుగు పందెంలో రాణించారు. ఈయన 2017 నుంచి 2023 వరకు 35 రాష్ట్ర స్థాయి, 8 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో 400, 200 మీటర్ల పరుగులో 15 స్వర్ణ పతకాలు, 10 వెండి, 10 కాంస్య పతకాలు సాధించారు. 2023 జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీ తరఫున ప్రాతినిధ్యం వహించారు. 2025 ఆగస్టులో జరిగిన పోలీసు ఎంపికల్లో గ్రౌండ్ ఈవెంట్‌లో 85 గ్రేడ్ పాయింట్లతో సత్తా చాటి.. ఏపీఎస్పీ బెటాలియన్ కానిస్టేబుల్‌గా కొలువుపట్టారు.

చిరుతలా దూసుకొచ్చిన అంజి

కర్నూలు నగరంలోని మద్దూర్‌నగర్‌కు చెందిన అంజి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో 2018లో డిగ్రీ పూర్తి చేశారు. స్వస్థలం డోన్ వద్ద పందిర్లపల్లె గ్రామం. తల్లిదండ్రులు కొౌలుట్లమ్మ, వెంకటేష్. వ్యవసాయ కుటుంబం. ఇతను పాఠశాల స్థాయి నుంచి అథ్లెటిక్స్ పోటీల్లో పరుగుకు ప్రాధాన్యమిచ్చి సాధన చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో పలు ఈవెంట్లలో పాల్గొన్నారు. 2014 నుంచి 2017 వరకు 15 రాష్ట్ర, జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 800 మీటర్ల పరుగులో సత్తా చాటారు. ఇప్పటివరకు 6 బంగారు, 4 వెండి, 5 కాంస్య పతకాలు అందుకున్నారు. ఈ ఏడాది ఆగస్టులో చేపట్టిన పోలీసు ఎంపికల్లో గ్రౌండ్ ఈవెంట్‌లో 70 గ్రేడ్ పాయింట్లతో ఏపీఎస్పీ బెటాలియన్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

ఈవోలకు పదోన్నతులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ పరిధిలో గ్రేడ్-2 ఈవోలుగా కర్నూలు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హనుమంతరావు, చంద్రశేఖర్‌రెడ్డి, మద్దిలేటి, రాధాకృష్ణలకు గ్రేడ్-1 ఈవోలుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు దేవాదాయశాఖ కమిషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: గంజాయి ముఠా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు జె.దివాకర్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులో ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెన్షనర్స్ అసోసియేషన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం సంయుక్తంగా బుధవారం కలెక్టరేట్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు.

7వ వర్ధంతి

కీ॥శే॥ గాడిపాటి శేషిరెడ్డి గారు
మరణం: 04-12-2018
మనుమళ్లు - మనుమరాళ్లు మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

అలసత్వానికి ఆరు నెలలు

■ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినా అధికారులు బేఖాతర్
■ సమస్యల పరిష్కారం కోసం బాధితుల ఎదురుచూపులు

ఈనాడు, కర్నూలు: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చినప్పుడు స్వీకరించిన వినతులు.. వేగంగా పరిష్కరించాలన్న ఆదేశాలను జిల్లా అధికారులు బేఖాతరు చేస్తున్నారు. మే నెల 17న తేదీన కర్నూలుకు వచ్చినప్పుడు ఉమ్మడి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి పలువురు బాధితులు తరలొచ్చారు. ప్రజావేదికలో ఫిర్యాదులు స్వీకరించగా.. మొత్తం 341 అందాయి. అందరికీ రసీదులు కూడా ఇచ్చారు. కలెక్టరేట్ అధికారులు ఫిర్యాదులను విభాగాల వారీగా విభజించి పంపించారు. ఆరు నెలైనా కనీసం 41 ఫిర్యాదులు పరిష్కరించిన దాఖలాలు లేవు. కొన్ని ఫిర్యాదులు పరిష్కరించడానికి కొంత ఆలస్యం అవుతుంది. ఆ సమాచారాన్ని అయినా ఫిర్యాదుదారులకు ఇవ్వాలి. ఏ విషయం చెప్పకుండా అధికారులు అడిగేవారికి అంటూ ఫిర్యాదుదారులను మభ్యపెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రెవెన్యూవే అత్యధికం

వచ్చిన అధిక శాతం రెవెన్యూశాఖకు చెందినవే ఉన్నాయి. భూసర్వే సమస్యలు, భూఆక్రమణలు, భూరికార్డుల్లో సంబంధంలేని వారి పేర్లు నమోదు చేయడం, ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేయకపోవడం, పట్టాదారుపాసు పుస్తకాలు రిజిస్ట్రేషన్, రేషన్‌కార్డు, పింఛన్ల అక్రమాలు తదితర అంశాలపై ఫిర్యాదులున్నాయి.

ఉద్యోగుల ఫిర్యాదులను పట్టించుకోక..

నగరంలోని నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలోని నాలుగు ప్లాట్లను కొందరు కబ్జా చేసిన ఉదంతంపై ఆ కాలనీవాసులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ మేరకు అధికారులు రసీదు ఇచ్చారు. ఆ కాలనీలో ఉంటున్న 1400 కుటుంబాల్లో అత్యధికులు వివిధ ప్రభుత్వశాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులే. కొందరు రూ.140కోట్ల విలువైన 7.50 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారు. సామాజిక అవసరాల కోసం కేటాయించిన భూములను కబ్జా చేసినా అధికారులు చోద్యం చూస్తున్నారు. కబ్జాలు జరుగుతుండగా నిర్లక్ష్యం అయినా చర్యలు తీసుకోలేదు.

తప్పుడు పత్రాలతో కొట్టేసి

–ఎం.కృష్ణయ్య, విశ్రాంత సహాయ వీసీ సంక్షేమాధికారి, కర్నూలు

నన్నూరులో 2018లో ఎకరం భూమిని, 2020లో 92 సెంట్ల భూమిని కొనుగోలు చేశా. ఆ భూమిని నేనే సాగు చేసుకుంటున్నా. దాని విలువ సుమారు రూ.2కోట్లకు పైనే ఉంటుంది. 2024లో కొందరు వచ్చి ఆ భూమి మాది అని అంటున్నారు. వారి దగ్గర ఎలాంటి దస్త్రాలు లేవు. దీనిపై ముఖ్యమంత్రి వచ్చినప్పుడు ఫిర్యాదు చేశా. ఆ ఫిర్యాదును ఓర్వకల్లు తహసీల్దారు కార్యాలయ అధికారులకు పంపించినా వారు ఏమీ పట్టించుకోలేదు.

తమ్ముడే రాయించుకున్నాడు

– శ్రీనివాసులు, మద్దికెర అగ్రహారం

మద్దికెర అగ్రహారంలోని సర్వే నంబరు 272/1లో 2.16 భూమి వారసత్వంగా వచ్చింది. దానికి పాస్‌బుక్, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒప్పంద పత్రం ఉంది. 1991లో నుంచి ఆ భూమి నా ఆధీనంలోనే ఉంది. నా సొంత సోదరుడు ఆ భూమిని రికార్డుల్లో ఆయన భార్యపై రాయించారు. సవరించాలని, భూమి నాకు ఇప్పించాలని ఫిర్యాదు చేశా. అధికారులు వచ్చి విచారణ చేశారు. వాస్తవం ఏమిటన్నది నిర్ధారించుకున్నారు. నేటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.

బేతంచెర్ల మండల పరిధిలోని కనుమకిందికొట్కూరు గ్రామ సమీపంలో బిల్లు స్వర్గం గుహలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన రైతులు ధాన్యం ఆరబెట్టారు. మొక్కజొన్న దిగుబడులు ఆరబెట్టడంతో ఒకే వరస దారిపై రాకపోకలకు వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళ పోదలకు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు చొరవ తీసుకొని రహదారులపై ధాన్యం ఆరబోయకుండా రైతులకు అవగాహన కల్పించాలని వాహనదారులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, బేతంచెర్ల

మంగలేటీ.. భూతాల లూటీ

200 ఎకరాల ఆక్రమణ

నంద్యాల పట్టణం, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: రెండు కార్ల పంటలకు సాగునీటిని అందించే కాల్వ ఆక్రమణకు గురైంది. ఏళ్లుగా కబ్జాకోరులు ఆక్రమణలను గురుతుగా రావడంతో చివరకు కాల్వ రూపు కోల్పోయే దుస్థితి నెలకొంది. భారీ వర్షం వస్తే కాల్వ పొంగిపొర్లి పొలాలను ముంచడంతోపాటు ఏకంగా గ్రామమే మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది.

ఆక్రమణలతో రూపు కోల్పోయిన మంగలేటి కాల్వ

నారాయణపురం పరిధిలో 605, 606, 608, 612, 614, 615 తదితర సర్వే నంబర్లలో 17 మీటర్ల వెడల్పుతో మంగలేటి కాల్వ ఉంది. 1996 నుంచి వెలుగోడు రిజర్వాయర్ ద్వారా తెలుగుగంగ కాల్వలకు నీటి విడుదల ప్రారంభమైంది. దీంతో పంట పొలాలకు 'కళ' వచ్చింది. మంగలేటి కాల్వకు కూడా అప్పటి నుంచే సాగునీటి విడుదల జరగ్గా.. కాల్వ ఆక్రమణకు గురవుతూ వచ్చింది. ప్రస్తుతం కాల్వ వెడల్పు మూడు మీటర్లు మాత్రమే ఉంది. దీంతో నిర్దేశిత పరిమాణంలో నీటిని తీసుకెళ్లలేకపోతోంది. 5 కి.మీ.ల పొడవునా కాల్వ వెంట ఆక్రమిత భూమి విస్తీర్ణం 200 ఎకరాల వరకు ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు.

9 కి.మీ. పొడవునా..

తెలుగుగంగ ప్రధాన కాల్వ నుంచి బండి ఆత్మకూరు మండలం నారాయణపురం, సంతజూటూరు, పరమటూరు తదితర గ్రామాలకు 'కృష్ణా' వెనక జలాలను అందించేందుకు 'మంగలేటి కాల్వ' ఉంది. టీజీపీ ప్రధాన కాల్వ నుంచి సంతజూటూరు వరకు 9 కి.మీ. పొడవునా ఈ కాల్వ ఉంది. ప్రధాన కాల్వ నుంచి నారాయణపురం గ్రామం వరకు 5 కి.మీ.ల పొడవునా కాల్వ ఆక్రమణకు గురైంది.

నారాయణపురం జల దిగ్బంధం

మంగలేటి కాల్వ ఆక్రమణలతో సాగునీరు విడుదల సమయంలో కాల్వ పొంగి పొర్లుతుంది. ఇదే సమయంలో భారీ వర్షం పడినా.. తుపాను సమయంలో కాల్వ పోటెత్తి సమీపంలోని పొలాలను ముంచెత్తుతోంది. సమీపంలోని నారాయణపురం గ్రామాన్ని దిగ్బంధం చేస్తుంది. చుట్టుపక్కల ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతున్నాయి. తాగునీరు కలుషితం అవుతుంది. ఇళ్లకి ప్రజలు ఇలా ఇబ్బందులు పడటం రెండు దశాబ్దాలుగా సాధారణంగా మారిపోయింది.

పొలాలకూ దెబ్బ

తెలుగుగంగ ప్రధాన కాల్వ నుంచి నారాయణపురం మీదుగా సంతజూటూరు వరకు 9 కి.మీ.ల పొడవునా మంగలేటి కాల్వ ప్రవాహం ఉంది. నారాయణపురం తోపాటు సమీప గ్రామ పొలాలు దెబ్బతింటున్నాయి. గ్రామానికి చెందిన 300 ఎకరాల పంట పొలాలకు భారీ వర్షాల సమయంలో మునిగి రైతులు నష్టపోతున్నారు. గతనెల మొంథా తుపానుతో గ్రామంతో పాటు పొలాలు మునిగాయి.

పోతిరెడ్డిపాడు లీకులు

జూపాడుబంగ్లా మండలం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ గేట్ల నుంచి పెద్దఎత్తున నీరు వృథాగాపోతోంది. ఇక్కడ పది గేట్లు ఉండగా ఆరింటి నుంచి నీళ్లు లీకవుతున్నాయి. లీకేజీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.
– ఈనాడు, నంద్యాల

అమ్మానాన్నా..

బడికి రారండోయ్

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్- టీచర్ మీట్ (పీటీఎం) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు విడతలు విజయవంతంగా జరిగాయి. సత్ఫలితాలు ఇవ్వడంతో మూడో విడత ఈనెల 5న నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం ఆహ్వాన పత్రాలు, అతిథులకు ఇచ్చే పుష్పగుచ్ఛాలు, బ్యాడ్జీలను రంగు పేపర్లతో విద్యార్థులే స్వయంగా తయారు చేస్తున్నారు. అమ్మా.. నాన్నా.. మా బడికి రండి.. మమ్మల్ని ఆశీర్వదించండంటూ స్వయంగా తయారు చేసిన ఆహ్వాన పత్రాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అందజేస్తారు. - న్యూస్‌టుడే, కర్నూలు విద్య

సమయం	కార్యక్రమం
9.30	సమావేశ ప్రారంభం
10 - 11.30	విద్యార్థుల హాజరు, క్రమశిక్షణ, విద్యా ప్రగతి, ఇతర అంశాలపై చర్చ
11.30-11.50	తల్లిదండ్రులకు రంగోలి, తాడు లాగే పోటీలు
11.50-12.15	సాధారణ సమావేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
12.15 - 12.45	ప్రతిజ్ఞ, కార్యక్రమం ముగింపు, మధ్యాహ్న భోజనం

యాజమాన్య పాఠశాలలు/విద్యార్థులు	పాఠశాలలు	విద్యార్థులు
ప్రభుత్వ	113	34,231
ఎంపీపీ	1218	2,19,774
పురపాలక	103	20,453
ఎయిడెడ్	23	2,513

● శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుంది. పిల్లల విద్యా ప్రగతి, ఈసుకో వాల్సిన చర్యలపై మాత్రమే చర్చ జరగాలని, రాజకీయాలకు తావులేకుండా చూడాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. నిర్వహణకు కర్నూలు జిల్లాకు రూ.54 లక్షలు, నంద్యాల జిల్లాకు రూ.37 లక్షలు కేటాయించారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా పాఠశాలలకు రూ.900 నుంచి రూ.9 వేల వరకు ఇవ్వాలని నిర్ణయించారు.

ఓపీక ఉంటేనే వైద్యం

నంద్యాల సర్వజన ఆసుపత్రిలో రోజు రోజుకు ఓపీ పెరుగుతోంది. గతంలో 1000 ఓపీ ఉండేది, ప్రస్తుతం 1400లకు చేరింది. దీంతో రోగులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. కొన్నిసార్లు కంప్యూటర్లు పనిచేయక, సర్వర్ లేక రోగులు మరింత అవస్థలు పడుతున్నారు. అత్యవసరంగా వచ్చే రోగులకు ప్రత్యేకంగా ఓపీ సేవలు క్యాజువాల్టీలోనే ఇవ్వాలని రోగులు డిమాండు చేస్తున్నారు. మందులూ వృద్ధుల కౌంటర్‌లో ఇవ్వాలన్నారు. రోగుల సమస్యను వృద్ధుడు జేమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. - న్యూస్‌టుడే, నంద్యాల పాతపట్టణం

అభయ ప్రదాత

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా జ్వాలా వీరభద్రస్వామికి దేవస్థానం అర్చకులు పంచామృతాభిషేకం, పుష్పార్చన నిర్వహించారు. సాక్షిగణపతి స్వామికి విశేష పూజలు జరిగాయి. లోక కల్యాణార్థం దేవస్థానం ఈ విశేష పూజలు జరిపిస్తోంది.

మెదడుకు రక్షణ.. రోగికి సాంత్వన

● బ్రెయిన్‌స్ట్రోక్ బాధితులకు జీజీహెచ్‌లో చికిత్స
● రూ.40 వేల సూదిమందు ఉచితం

మారిన జీవనశైలి ప్రభావంతో చాలామంది అధిక రక్తపోటు బారిన పడుతున్నారు. వీరిలో కొందరికి బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి మృతి చెందుతున్నారు. మరికొందరు పక్షవాతంతో మంచాన పడుతున్నారు. సకాలంలో వైద్యం అందించగలిగితే వీరిని ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. స్ట్రోక్ వచ్చిన వెంటనే టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ ఇస్తే ముప్పు తప్పే అవకాశం ఉంది. రూ.40 వేల విలువైన ఈ సూదిమందును కర్నూలు సర్వజన వైద్యశాలలో ఉచితంగా వేస్తున్నారు. బ్రెయిన్‌స్ట్రోక్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. జీజీహెచ్‌లో ప్రత్యేకంగా పది పడకలతో న్యూరో ఐసీయూ స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు చేశారు. బ్రెయిన్‌స్ట్రోక్‌తో పక్షవాతం బారినపడిన వారు, మెదడులో కణితులు ఉన్నవారికి ఇక్కడ మెరుగైన చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం



4.30 గంటల్లోపు తీసుకొస్తే..

● బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చిన వారిని వెంటనే సర్వజన వైద్యశాలలోని అత్యవసర విభాగం లేదా న్యూరో ఫిజీషియన్ విభాగంలో చేర్చాలి. వైద్యులు సీటీ స్కాన్ తీస్తారు.
● మెదడులో రక్తం గడ్డ కట్టి ఉంటే కుటుంబ సభ్యుల అనుమతితో టెనెక్టెప్లేస్ సూదిమందు వేస్తారు. బయట దీని ఖరీదు రూ.40 వేల వరకు ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన తర్వాత 4.30 గంటల్లోపు దీన్ని వేయాలి.
● చాలామంది బాధితులను మొదట ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్తున్నారు. అక్కడ రూ.20- 30 వేలు ఖర్చయ్యాక.. ఆపై ఖర్చు భరించలేని పేదలు సర్వజన ఆసుపత్రికి తీసుకొస్తున్నారు. ఆలస్యం కావడం వల్ల టెనెక్టెప్లేస్ ఇంజెక్షన్ వేయలేని పరిస్థితని వైద్యులు చెబుతున్నారు.

సకాలంలో వస్తేనే

– డాక్టర్ శ్రీనివాసులు, న్యూరో విభాగాధిపతి

ఉమ్మడి జిల్లా నుంచి జీజీహెచ్‌కు ప్రతినెలా 50 వరకు బ్రెయిన్ స్ట్రోక్స్ కేసులు వస్తున్నాయి. చాలామంది స్ట్రోక్ వచ్చిన చాలా గంటలు గడిచాక.. లేదా మరుసటి రోజు తీసుకొస్తున్నారు. దీంతో ఇంజెక్షన్ అందుబాటులో ఉన్నా వేయలేని పరిస్థితి. టెనెక్టెప్లేస్ సూదిమందును అందరికీ వేయరు. వైద్య పరీక్షలు చేసి.. రోగి దృఢంగా ఉండి.. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉంటేనే వేయాల్సి ఉంటుంది.



అధర్వ.. వారెవ్వా

క్రీడలపై మక్కువతో లాన్ టెన్నిస్ నేర్చుకున్న అధర్వ.. బరిలో సత్తా చాటుతున్నాడు. ప్రత్యేకంగా శిక్షణ పొందుతూ.. నిత్య సాధనతో పోటీలకు సిద్ధమయ్యాడు. సీనియర్లతో పోటీ పడి నైపుణ్యాలు మెరుగుపర్చుకుని.. రాకెట్ చేతపట్టి పతకాలు ఒడిసిపడుతున్నాడు. చిన్న వయసులోనే రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విజయాలు సాధిస్తూ అబ్బురపరుస్తున్నాడు జొహరాపురానికి చెందిన అధర్వ వేదు. రెండో తరగతి చదువుతున్న ఈ బాలుడు ఈనెల 25న అనంతపురంలో జరగబోయే పోటీల్లో స్వర్ణ పతకం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.
– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

- 2025 జనవరి 7 నుంచి 8వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన రాయలసీమ స్థాయి లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్-8 విభాగంలో బంగారు పతకం గెలుపొందాడు.
- 2025 మార్చి 17 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాద్ బోయిన్‌పల్లిలో జరిగిన పోటీల్లో అండర్-8 విభాగంలో విజేతగా నిలిచి ట్రోఫీ అందుకున్నాడు.
- 2025 ఆగస్టు 15న హైదరాబాద్ లింగంపల్లిలో లియో టెన్నిస్ అకాడమీ వారు నిర్వహించిన పోటీల్లో అండర్-8 విభాగంలో బంగారు పతకం సాధించాడు.
- 2025 నవంబరు 29 నుంచి 30వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో స్వర్ణం గెలుచుకున్నాడు.

విధి వెక్కిరింత.. నిధి కలవరింత

పట్టణాల్లో ఏఈల కొరత ● అభివృద్ధి పనులపై ప్రభావం

"ఆదోని పురపాలక సంఘం ఏడాది బడ్జెట్ రూ.50-60 కోట్లు.. ఇందులో రూ.20 కోట్లు వివిధ రకాల అభివృద్ధి పనులకు వెచ్చిస్తుంటారు.. సహాయ ఇంజినీర్లు(ఏఈ) ఆరుగురికి ఇద్దరే ఉన్నారు. వారిలో ఒకరు అనారోగ్యంపై సెలవు పెట్టారు. దీంతో పనుల్లో వేగం మందగించింది." ఇది ఆదోనిలోనే కాదు.. అన్ని పురపాలికల్లోనూ ఇదే పరిస్థితి.!!

ఏటా స్థానిక నిధులతో పాటు కేంద్రం ఇటీవల 15వ ఆర్థిక సంఘం ద్వారా టైడ్, అన్‌టైడ్ గ్రాంట్లు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాకు రూ.43 కోట్లు విడుదలయ్యాయి. వీటితో చేపట్టాల్సిన పనులు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పూర్తి చేయడంలో కీలకమైన ఏఈలు లేకపోవడంతో పనుల్లో పురోగతి కనిపించడం లేదు.
– న్యూస్‌టుడే, ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు పురపాలికలు, డోన్ పట్టణం

● ఆదోనిలో వార్డులు 42.. జనాభా రెండు లక్షలు. ఎంఈ ఒకరు, డీఈలు నలుగురున్నారు. ఏఈలు ఐదుగురికి ఇద్దరే ఉన్నారు. ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘం కావడంతో ఏఈలు లేక అభివృద్ధి పనుల కేటాయింపుల్లో వార్డుల విభజన లేక పనులు మందకొడిగా సాగుతున్నాయి.
● ఎమ్మిగనూరులో 32 వార్డులు, లక్షకు పైగా జనాభా ఉంది. ఏడాదికి రూ.30 కోట్ల బడ్జెట్ కేటాయింపులతో పాటు ఏడాదికి రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి పనులు సాగుతాయి. ముగ్గురు ఏఈలకు ఒక్కరే ఉన్నారు. డీఈ ఒకరు, సహాయ ఎంఈలు ఇద్దరికి ఒక్కరే ఉన్నారు.
● డోన్‌లో 34 వార్డులు.. లక్ష జనాభా ఉంది. ఏడాది బడ్జెట్ రూ.44 కోట్లు. ఇందులో సగం నిధులు అభివృద్ధి పనులకు వెచ్చిస్తుంటారు. ఏఈల పోస్టులు మూడుకు మూడు ఖాళీగా ఉండటంతో.. ఇన్‌ఛార్జీలతో నెట్టుకొస్తున్నారు. డీఈ, ఎంఈ లేరు. వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఒప్పంద ప్రాతిపదికనే కొనసాగుతున్నారు.
● కర్నూలులో 52 వార్డులు.. 8 లక్షల జనాభా ఉంది. నగరంలో కీలకమైన ఎస్ఈ, ఇన్‌ఛార్జి ఈఈ ఇద్దరు, డీఈ ఏడుగురున్నారు. సహాయ ఇంజినీర్ల కొరత వేధిస్తోంది. ఏడాదికి రూ.250 కోట్ల బడ్జెట్ కేటాయింపులో, రూ.150 కోట్లు వివిధ రకాల అభివృద్ధి పనులకు వెచ్చిస్తారు.

నిధులు(రూ.ల్లో)	టైడ్	అన్ టైడ్
కర్నూలు	10,05,55,725	6,70,37,131
ఆదోని	3,48,57,857	2,32,38,553
ఎమ్మిగనూరు	1,96,71,425	1,31,14,265
గూడూరు	69,52,570	46,35,029

గుత్తేదారులే ఇంజినీర్లు

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఒక నగరపాలక, తొమ్మిది మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా పట్టణాల్లోని 325 వార్డుల్లో 18 లక్షల జనాభా నివాసం ఉంటోంది.
● వార్డుల్లో ఏ పని జరగాలన్నా ఏఈల పాత్ర కీలకం. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనికి సంబంధించి.. ప్రణాళిక చేయడం, అంచనాలు రూపొందించడం, నిధుల వ్యయం, అనుమతులు, డీపీఆర్ తయారీ తదితరాలు రూపొందించి టెండరు ప్రక్రియకు సహకరించడం వంటివి చేపడుతుంటారు.
● వీరిపై డీఈ, ఆపై ఎంఈ పనులు పర్యవేక్షించడం, ఆమోదించడం, తనిఖీలు వంటివి ఉంటాయి. ఇంజినీరింగ్ అధికారులు చేయాల్సిన సేవలను గుత్తేదారులు చేపడుతున్నారు.
● ప్రజలు సమస్యలపై ఇచ్చిన వినతులను వారే పరిశీలించి, డీపీఆర్ తయారీ, అంచనాలు తదితర వ్యవహారాలన్నీ వారే చూస్తుండటం గమనార్హం.
● ప్రైవేటు సివిల్ ఇంజినీరింగ్ నిపుణులతో ప్రతిపాదనలు తయారు చేయించి తెస్తున్నారు. దీంతో వారు చెప్పిందే వేదం.. రాసిందే శాసనంలా మారింది.

క్లౌడ్ కంప్యూటింగ్ మెలకువలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లౌడ్ కంప్యూటింగ్ విత్ ఏడబ్ల్యూఎస్ అండ్ అజ్యూర్ కోర్సుకు ఉచిత శిక్షణ నిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.ఎన్. శశికళ తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన సంయుక్త ఆధ్వర్యంలో ఇచ్చే శిక్షణకు డిగ్రీ, బీటెక్‌లో కంప్యూటర్స్ చేసిన వారితోపాటు ఎంసీఏ చేసిన వారు అర్హులన్నారు. మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. ఈనెల 15వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 82978 12530 నంబరును సంప్రదించాలని వివరించారు.

మీ కోసం

ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంత యువకులకు హౌస్ వైరింగ్, చరవాణి రిపేరి, బైక్ మెకానిక్ సర్వీసింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్పక్ బుధవారం తెలిపారు. 18 నుంచి 45లోపు వయసు కలిగి పదోతరగతి పాసైన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు 4 ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతా, విద్యార్హత పత్రాలు తీసుకొని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, బి.తాండ్రపాడు, కర్నూలులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 08518-273710, 6304491236 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జ్యోతి మహోత్సవం.. దాతల దాతృత్వం

వందల క్వింటాళ్ల బియ్యం.. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, నూనె, బెల్లం ఇవేవో పెళ్లి సామగ్రి కాదండోయ్. అన్నదాన ప్రభువుగా పేరొందిన కాశినాయన 30వ ఆరాధనోత్సవానికి దాతలు సమకూర్చిన సామగ్రి. కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో గురువారం నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి జరుగనున్న జ్యోతిని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు రానున్నారు. భక్తులకు 20 రకాలకు పైగా తీపి పదార్థాలు, ప్రత్యేకమైన వంటకాలు సిద్ధం చేస్తున్నారు. హోమాలు, పల్లకి సేవ, పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల్లో కోలాటం, చెక్కభజన, పౌరాణిక నాటకాల వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఆశ్రమ పరిసరాల్లో ఉత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.
–న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

పసివాళ్లు.. శుద్ధనీరందక వెక్కిళ్లు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల్లో చిన్నారులకు, గర్భిణులు, బాలింతలకు సురక్షిత జలం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం శుద్ధజల యంత్రాలను(వాటర్ ప్యూరిఫయర్) అందించింది. వీటిలో కొన్ని పనిచేయక పోగా, మరికొన్ని నీటి వనరులు, పైప్‌లైన్ నిర్మాణం, నీటి ట్యాంకులు లేకపోవడంతో వృథాగా మారాయి. 'సక్షం' పథకంలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో సొంత భవనాలున్న 246 అంగన్‌వాడీ కేంద్రాలకు శుద్ధజల యంత్రాలను నాలుగు నెలల క్రితం మంజూరయ్యాయి. మరమ్మతులు, నిర్వహణ లోపించడంతో యంత్రాలు అలంకారప్రాయంగా మారాయి.

అంగన్‌వాడీ కేంద్రాలు: 3,558
బాలింతలు, గర్భిణుల సంఖ్య: 70,766
చిన్నారులు: 2,33,921
సక్షం కేంద్రాలు: 246

శాంతినగరంలో పనిచేయని శుద్ధజల యంత్రం

అనారోగ్యం పాలవకుండా..

కలుషిత తాగునీటితో టైఫాయిడ్, గ్యాస్ట్రోఎంటరైటిస్, కామెర్లు తదితర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. నీటిలో ప్రమాదకరమైన క్రిములను, అపరిశుభ్రతను దూరం చేసేందుకు శుద్ధజల యంత్రాలను వినియోగించాల్సి ఉంటుంది. అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు బాలింతలు, గర్భిణులు శుద్ధజలం అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కేంద్రాలపై ఉంది. సక్షం పథకంలో భాగంగా నాణ్యమైన యంత్రాలు ఇచ్చినా నిరుపయోగంగా మారాయి.

ముగింపు దశకు వచ్చినా..

● కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సక్షం పథకాన్ని 2021లో అమల్లోకి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం గడువు వచ్చే ఏడాదితో ముగియనుంది. గడువు ముగింపు దశకు వచ్చినా ఇప్పటికీ కనీసం 80 శాతం కేంద్రాల్లో యంత్రాలు పనిచేయక పోవడం గమనార్హం. దీతో లబ్ధిదారులకు సురక్షిత జలం అందని స్థితి నెలకొంది. సక్షం పరిధిలోని రాని కేంద్రాల్లో శుద్ధజలం ఎండమావిగానే మిగిలింది.
● ఆళ్లగడ్డ మండలం జి.జంబులదిన్నెలో కేవలం ఒకటిన్నర సెంటు విస్తీర్ణం ఉన్న శిథిల భవనంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. శుద్ధజల యంత్రం, ఆండ్రాయిడ్ టీవీ, ఆట వస్తువులు మంజూరైనా వసతి సరిగా లేకపోవడతో పక్కన పెట్టేశారు.
● ఆళ్లగడ్డ మండలం శాంతినగరం, ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె, సర్వాయిపల్లె, అల్లూరు, మాయలూరు కేంద్రాలకు యంత్రాలు మంజూరైనా ట్యాంకులు లేకపోవడం, నీటి గొట్టాల కనెక్షన్ పూర్తి లేకపోవడంతో వీటి సేవలు అందడం లేదు. దొర్నిపాడులో మూడు కేంద్రాలు ఉన్నా తాగు నీటి సేవలు అందడం లేదు.

(c) eenadu

బంతి పూల ధరహాసం

నందికొట్కూరు: పగిద్యాల రూరల్‌లో చాలా మంది రైతులు బంతి పూల సాగు చేస్తున్నారు. శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో బంతి పూలకు మంచి గిరాకీ వచ్చింది. బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.150 వరకు ధర పలుకుతోంది. ఈ సీజన్‌ని దృష్టిలో పెట్టుకుని అన్నదాతలు పూల సాగు చేపట్టారు. అమ్మిన వెంటనే డబ్బులు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. - ఈనాడు, నంద్యాల.

ఇటొస్తే సర్కస్ ఫీట్లే..

నాపరాతి బండల లోడు తరలించేందుకు ఇక్కడి ప్రాంత డ్రైవర్లు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. జీవనోపాధి కోసం ట్రాక్టర్ డ్రైవర్లు ప్రమాదకర పరిస్థితుల్లో వాహనాలు నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. ఏమాత్రం ట్రాక్టర్ ఇంజిన్ అదుపుతప్పినా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. కనుమకింది కొట్టాల మాట్ రోడ్డులో ట్రాక్టర్ డ్రైవర్లు సాహసాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, బేతంచెర్ల

భక్తులకు ఇబ్బందిగా గేటు

శ్రీశైల మహాక్షేత్రంలోని పాతాళగంగ రహదారిని గేటుతో మూసివేశారు. దీంతో భక్తులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కల్యాణకట్ట సమీపంలో ఈ గేటు మూసివేయడంతో వాహనాలన్నీ ఇక్కడే వచ్చి ఆగిపోతున్నాయి. మళ్లీ రహదారులన్నీ.. భక్తులు తెలియక వాహనాలను ఆపుతుండటంతో పాతాళగంగలోని పుణ్యస్నానాలకు వెళ్లి వచ్చే భక్తులతోపాటు తలనీలాలు సమర్పించే భక్తులు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి గేటును తొలగించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

నిర్వహణలో తుప్పుటడుగులు

స్వచ్ఛ సంకల్పానికి తుప్పు పట్టింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలకు కేటాయించిన రిక్షాల నిర్వహణ సరిగా లేక తుప్పుపట్టి మూలకు చేరాయి. వాటికి చిప్పపోటి మరమ్మతులు చేపట్టక, మద్దికెర చెత్త సంపద కేంద్రం ఆవరణలో ఓ మూలన పడేశారు. పూర్తిగా తుప్పు పట్టి ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. మద్దికెర పంచాయతీలో చెత్త సేకరణ నిమిత్తం గతంలో 26 రిక్షాలు అందజేశారు. వాటిలో సగానికి పైగా ఇలా నిరుపయోగంగా మారాయి. - న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

పనుల్లో నాణ్యత లేకుంటే చర్యలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉదయం ఆరు గంటల నుంచే పట్టణంలోని పాత బస్టాండు ప్రాంతం, పెట్రోలు బంకు కూడలి, ప్రధాన రహదారుల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో సర్కిళ్లు ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారుల దగ్గరే ఉండి మార్కింగ్ ఇప్పించారు. మంత్రి మాట్లాడుతూ.. పనులు వేగవంతంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. లేదంటే చర్యలు తప్పవన్నారు. ప్రజలు సహకరిస్తే వచ్చే మూడేళ్లలో బనగానపల్లెని రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా మారుస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న అన్న క్యాంటీన్ పునరుద్ధరణ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

ప్రకృతిని ప్రేమిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

● పాఠశాలల్లో ఎకో క్లబ్‌ల ఏర్పాటు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ప్రతిభా సామర్థ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ హితంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఎకో క్లబ్‌లు(హరిత దళం) ఏర్పాటు చేసే దిశగా సమగ్ర శిక్షా దృష్టి సారించింది. పర్యావరణ స్పృహను పెంపొందించి, సహజవనరులను సంరక్షించేందుకు పచ్చని, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడమే ఎకో క్లబ్‌ల ప్రధాన ఉద్దేశం.

కార్యాచరణ అమలు

విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా అవగాహన సదస్సులు, ర్యాలీలు క్లబ్‌లు ఎకో క్లబ్‌లు నిర్వహిస్తాయి. నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తాయి. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైన జాతీయ హరిత దళం స్థానంలో పూర్తిస్థాయిలో వాటిని నెలకొల్పుతున్నారు. వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా సమగ్ర శిక్షా అధికారులు కార్యాచరణ చేపట్టారు.

పథకం లక్ష్యాలివే..

సహజ వనరులు, సహజ వాతావరణాన్ని పరిరక్షించడం. పర్యావరణ అనుకూల వాతావరణాన్ని సృష్టించడం. జీవవైవిధ్య పరిరక్షణ, స్థానిక పర్యావరణ సమస్యలపై అవగాహన కల్పించడం. వివిధ వినూత్న పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో పరిశుభ్రత, హరిత చైతన్యాన్ని సృష్టించడం ఎకో క్లబ్ స్థాపన ప్రధాన లక్ష్యం. భవిష్యత్ తరానికి పర్యావరణ అవగాహన కల్పించడంలో ఎకో క్లబ్ ప్రధాన పాత్ర పోషిస్తుంది.

12 మంది విద్యార్థులతో..

✪ ఎకో క్లబ్ స్థాపనకు సంబంధించి ప్రతి పాఠశాల లేదా కళాశాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 12 మంది విద్యార్థులతో పాటు ఒక ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపల్, ఒక ఉపాధ్యాయుడు ఎకో క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులకు గాను ఒక బాలుడు, ఒక బాలిక చొప్పున క్లబ్‌లో ఉంటారు.

✪ నంద్యాల జిల్లాలో 2,038 పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటి వరకు 1,942 పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. 95 శాతం ప్రక్రియ పూర్తయింది. కర్నూలు జిల్లాలో 2,254 పాఠశాలలు, కళాశాలలకు గాను 2,110 పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా.. 94 శాతం ప్రక్రియ పూర్తయింది.

చేపట్టే కార్యక్రమాలు ఇలా..

✪ స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం.
✪ పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం.
✪ వ్యర్థాలు సంపద కేంద్రాలకు తరలించడం.
✪ మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం.
✪ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు ర్యాలీలతో చైతన్యం తీసుకురావడం.
✪ ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత జీవనశైలిని అలవరుచుకునేలా చేయడం.

కొత్త పంచాయతీలకు మార్గం

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల విభజనకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ఉమ్మడి జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఆస్కారం వచ్చింది. 2026 ఏప్రిల్ 3వ తేదీకి ప్రస్తుత పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. ఆ తర్వాత కొత్తగా ఏర్పడే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. నూతన పంచాయతీల ఏర్పాటు, సరిహద్దులు, మార్పులపై నివేదిక సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎంపీడీవోలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలంటే జనాభా, ఆదాయ వనరులు, కొత్తగా ప్రతిపాదించే గ్రామానికి పంచాయతీ కేంద్రానికి మధ్య దూరం, రెవెన్యూ సర్వే నంబర్లను పరిగణనలోకి తీసుకుంటారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం ఇప్పటి వరకు 16 గ్రామాల ప్రజల నుంచి ప్రతిపాదనలు అందాయి.

ప్రస్తుతం పంచాయతీలు : 973
మేజర్ పంచాయతీలు : 36
2011 గణన ప్రకారం జనాభా : 36.50 లక్షల మంది
ప్రత్యేకాధికారుల పాలనలోని పంచాయతీలు : నంద్యాల జిల్లాలో సున్నిపెంట, కర్నూలు జిల్లాలో ఆదోని మండలం సాధాపురం, మండగిరి

మల్లన్నసేవలో భారత యువ క్రికెటర్లు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను బుధవారం భారత యువ క్రికెటర్లు జితేశ్ శర్మ, రవి బిష్ణోయ్ దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ మహాద్వారం వద్ద దేవస్థానం అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం క్రికెటర్లు శ్రీమల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం చేసుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వారికి స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి, అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అమ్మవారి సన్నిధిలో జితేశ్ శర్మ, రవి బిష్ణోయ్

వార్షిక ఆదాయ లక్ష్యాలు అధిగమించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా విభాగాలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆదాయ వనరుల పెంపుపై ఆమె సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్వో రామునాయక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ..ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో వనరుల వినియోగం, పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్సైజ్ శాఖలో ఏప్రిల్ నుంచి నవంబరు వరకు 7.14 శాతం వృద్ధిరేటు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ వేగాన్ని కొనసాగించాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌కు సూచించారు. మైనింగ్ నిలిచిపోయిన 102 యూనిట్లను పున:ప్రారంభిస్తే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు.

సమావేశంలో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కార్తీక్

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సేవలు రైతు సేవా కేంద్రాల ద్వారా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మీకోసం రైతన్న కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె మండల పరిధిలోని పెద్దకొట్టాల గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులతో కలిసి నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన వర్క్‌షాపులో పాల్గొని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సందేశాన్ని వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ..రబీ సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్ నమోదు విధానం, ఎరువుల లభ్యత, సరఫరా నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. పీఏసీ ఛైర్మన్ పగిడాల ప్రేమనాథ్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై వివక్ష చూపొద్దు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగులపై వివక్ష చూపరాదని, వారు అన్ని రంగాల్లో రాణిస్తారని డీఈవో జనార్దన్‌రెడ్డి తెలిపారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం భవితా కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. సమగ్ర శిక్షా సహిత విద్యా సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రోజూ పిల్లలను భవిత కేంద్రాలకు పంపాలన్నారు. ఎంఈవోలు బ్రహ్మం, శివరాంప్రసాద్‌లు మాట్లాడుతూ.. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దివ్యాంగులకు దాతలు పంపిన మంచాలను పంపిణీ చేశారు. సమన్వయకర్త శ్రీనివాసులు, ఏఎంవో మాధవి, అలస్కో ప్రసన్నకుమార్, ప్రధానోపాధ్యాయులు అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పంపిణీ చేసిన మంచాలతో డీఈవో జనార్దన్‌రెడ్డి

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్‌హాల్‌లో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్, సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి మరిన్ని నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రూ.5లక్షల విలువ చేసే వస్తువులు పంపిణీ చేశారు. 1000 మందికి నూతన వస్తువులు, ఆరు కుట్టుమిషన్లు, 5 చక్రాల కుర్చీలు, ఐదు వినికిడి యంత్రాలు, 10 మందికి చంక కర్రలు, 11 మంది విద్యార్థులకు రూ.1500 చొప్పున ఉపకార వేతనాలు, 20 మందికి రూ.20 వేలు విలువ చేసే నెలవారి మందులు, ఆరు ప్రత్యేక పాఠశాలల బాలలకు 330 నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు.

దివ్యాంగులతో మంత్రి ఎన్ఎండీ ఫరూక్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పులిమద్ది గ్రామంలో సోమవారం 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ..వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ హరిబాబు, తహసీల్దారు శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, వ్యవసాయ అధికారి ప్రసాద్, విశ్వనాథరెడ్డి, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో వసతులు కల్పిస్తాం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మార్కెట్‌యార్డు ప్రహరీ నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. మార్కెట్‌యార్డులో అన్ని వసతులు కల్పించి అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ హరిబాబు తదతరులు పాల్గొన్నారు.

పల్లె బాలలు.. మైదానంలో విజయాలు

ఆలూరు, న్యూస్‌టుడే: వారంతా పల్లె విద్యార్థులు.. చదువుతున్నది ప్రభుత్వ పాఠశాల.. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతున్నారు. ఇప్పటికే పలు మార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 విద్యార్థుల ప్రత్యేకత ఏంటో తెలుసుకుందామా.

క్రమం తప్పకుండా సాధన

ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2 విద్యార్థులు బాస్కెట్‌బాల్‌లో సత్తా చాటుతున్నారు. ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి సహకారంతో, పీడీ రజియాబాను శిక్షణలో ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల విరామ సమయంలోనే కాకుండా సాయంత్రం గంట పాటు బాస్కెట్‌బాల్‌లో సాధన చేస్తున్నారు. ఇలా డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటూ ఉన్నతంగా రాణిస్తున్నారు. మరి కొంత మంది విద్యార్థులు సైతం శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు.

సత్తా చాటారు

పాఠశాల విద్యార్థులు తరుణ్ తేజ, వెంకటేష్, చిరంజీవి, లక్ష్మీపతి, మహిధర్ ఈ పాటికే పలు మార్లు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. తాజాగా గత నెలలో ఎన్టీఆర్, అన్నమయ్య జిల్లాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు తరుణ్ తేజ, వెంకటేష్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే తమ లక్ష్యమని విద్యార్థులు పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో ఆడాలని..

- వెంకటేష్, తొమ్మిదో తరగతి, ఆలూరు

మా నాన్న రవి తాపీమేస్త్రీగా పనిచేస్తూ.. నన్ను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయిని బాస్కెట్‌బాల్ క్రీడలో మెలకువలు నేర్పుతున్నారు. శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆరో తరగతి నుంచి బాస్కెట్‌బాల్ నేర్చుకుంటున్నా. గతంలో ఒక సారి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. తాజాగా గత నెలలో అన్నమయ్య జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఎప్పటికైనా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై సత్తా చాటడమే లక్ష్యంగా పెట్టుకున్నా.

రోజూ ప్రత్యేక శిక్షణ - రజియాబాను, వ్యాయామ అధ్యాపకురాలు, ఆలూరు

విద్యార్థులు ఏ క్రీడలో అయినా ప్రతిభ చూపాలంటే శిక్షణ ఎంతో అవసరం. మా పాఠశాల విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నారు. రోజూ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పిల్లల శిక్షణ పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణిస్తున్నారు. అలాంటి వారి ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉంది. ప్రిన్సిపల్ సహకారంతో ఆ దిశగా ముందుకు సాగుతున్నాం.

పంచ పాఠాలు.. లాభాల పంటలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయడం.. పంట ఉత్పత్తులతో ఉప ఉత్పత్తులు తయారు చేసి విక్రయించడం.. వ్యవసాయంపైనే కాకుండా అనుబంధ రంగాలపై దృష్టి సారించడం ద్వారానే రైతులు లాభాల బాట పట్టొచ్చు. ఈ దిశగా అన్నదాతలను చైతన్యపరిచేందుకు కూటమి ప్రభుత్వం నవంబరు 24 నుంచి 29 వరకు 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించింది. ఈ వారోత్సవాల్లో శాస్త్రీయ విధానం, ప్రకృతి సాగు, పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, విలువ జోడింపు, మార్కెటింగ్ అన్న పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు.

5,18,769 కుటుంబాల చెంతకు..

కర్నూలు జిల్లాలో 3,02,895, నంద్యాల జిల్లాలో 2,15,874 అన్నదాతల కుటుంబాలను కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన ఏపీఏఐఎంఎస్- ఫార్మర్ యాప్‌ను కర్నూలు 3,902, నంద్యాల జిల్లాలో 1,086 మంది రైతుల చరవాణుల్లో వ్యవసాయాధికారులు డౌన్‌లోడ్ చేయించారు.

◆ 717 ఆర్ఎస్‌కేలలో కార్యశాలల నిర్వహణ

అనుబంధ రంగాలపై అవగాహన

రైతుల ఆదాయం పెంపు, పెట్టుబడి ఖర్చుల తగ్గింపు, ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, బిందు, తుంపర్ల సేద్యం, పంట మార్పిడి, పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం, పండ్ల తోటలు, ఉద్యాన పంటల సాగు, వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు.. వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, రాయితీ పరికరాలు, విత్తనాలు, పంటల బీమా, పంటలకు మార్కెట్ లింకేజీ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

రైతుల స్పందన

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బుధవారం రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు కార్యశాల నిర్వహించారు. కర్నూలు జిల్లాలోని 408 ఆర్ఎస్‌కేల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యశాలలకు 29,114 మంది హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 309 ఆర్ఎస్‌కేల్లో నిర్వహించిన కార్యశాలలకు 22,320 మంది రైతులు హాజరైనట్లు వ్యవసాయశాఖ అధికారులు వివరించారు.

ఎంపీటీసీ సభ్యుడిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు హరినాథ్‌రెడ్డిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు హరినాథ్‌రెడ్డి బుధవారం ఉదయం కొత్తపల్లె నుంచి భీమవరం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న పొలం వద్ద పనిచేసుకొని తిరిగి వస్తుండగా.. ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు తమ ముఖాలకు మాస్కులు వేసుకొని వచ్చి కట్టెలు, మరణాయుధాలతో దాడి చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి తప్పించుకున్నప్పటికీ ఆయనకు గాయాలు కావడంతో స్థానికులు పట్టణంలోని సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పులిగోళ్ల విక్రయంలో అటవీ సిబ్బంది హస్తం!

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలంలో పులిగోళ్ల విక్రయం సంఘటన అనేక మలుపులు తిరుగుతోంది. మంగళవారం రాత్రి అటవీశాఖలోని ప్రత్యేక అధికారుల బృందం నంద్యాలలో పులిగోళ్ల విక్రయాల్లో వెలుగుచూసిన విషయంపై వేగంగా ముమ్మర విచారణ జరుగుతోంది. ఇందులో మహానంది, మహానందిఫారంతోపాటు గోపవరం తదితర గ్రామాల్లోని వ్యక్తులతోపాటు అటవీశాఖలో పనిచేసే సిబ్బందిలోనూ ఇద్దరు వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులున్నట్లుగా తెలుస్తోంది. మూడేళ్ల క్రితం మహానందిఫారం సమీపంలో చనిపోయిన పులి నుంచి గోళ్లను సేకరించి అమ్ముకున్నట్లుగా సమాచారం. ఇందులో ఇంటి దొంగల పనిపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నారని తెలుస్తోంది.

హత్యంత దారుణం

◆ జిల్లాలో కొత్త తరహా హత్యల ధోరణి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: ఇటీవల హత్యలు పెరుగుతున్న ధోరణి సమాజాన్ని తీవ్రంగా కలవరపరుస్తోంది. మొన్న జిల్లా కేంద్రంలోనే ఓ విశ్రాంత ఉద్యోగిని డబ్బుల కోసం హత్య చేసిన ఘటన మరువక ముందే.. కుటుంబ కలహాలతో జంట హత్యలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఫ్యాక్షన్, రౌడీయిజం కాకుండా కొత్త తరహా హత్యా సంస్కృతి జిల్లాలో పెరుగుతోంది. గతంలో తమను ఏదో అన్నాడని, ఇతరులతో గొడవలో మధ్యలో వచ్చారని, కుటుంబ, ఆస్తి వివాదాలు, అక్రమ కార్యకలాపాలు వంటి కారణాలు ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తున్నాయి. పలు చోట్ల జరిగిన కొన్ని హత్యలు క్షణికావేశంలో జరిగినప్పటికీ, కొన్ని హత్యలు పథకం ప్రకారం జరుగుతున్నాయి.

◆ నంద్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల వరుస హత్యలు చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది జూన్ నాటికే జిల్లాలో 14 హత్యలు జరగగా.. గత రెండు నెలలో జిల్లా కేంద్రంలోనే మూడు హత్యలు చోటుచేసుకోవడం గమనార్హం. హత్యలు, హత్యాయత్నాలు పెరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

చిన్న విషయాలకే..

గత ఏడాదిన్నర కాలంలో చోటుచేసుకున్న హత్యలపై విచారణ జరిపి ప్రధాన కారణాలను పోలీసులు విశ్లేషించారు. వివాహేతర సంబంధాలు, ఆర్థిక వివాదాలు, భార్యాభర్తల మధ్య కలతలు, కుటుంబ వైరాలు, ఆస్తి గొడవలు, పొలం తగాదాలు, సొమ్ముపై దురాశ, దోపిడి, స్నేహంలో గొడవలు, పాత కక్షలు వంటివే ఎక్కువగా ఉన్నాయి.

ఇటీవల జరిగినవి కొన్ని..

◆ బుధవారం నంద్యాల మండలం కొత్తపల్లెలో పొలానికి వెళ్లి వస్తున్న హరినాథ్‌రెడ్డిపై గుర్తుతెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడటంతో ఆయన తప్పించుకున్నారు.
◆ మంగళవారం అర్ధరాత్రి కుటుంబ కలహాలతో బావ తమ్ముడిని, అతని మిత్రుడిని బావమరిది కత్తితో పొడిచి హత్యచేశాడు.
◆ ఓ విశ్రాంత ఉద్యోగిని డబ్బులు, ఆస్తి కోసం నలుగురు వ్యక్తులు నవంబరులో హత్య చేసి మృతదేహాన్ని కుందూనదిలో పడేశారు.
◆ నవంబరులో నంద్యాల పట్టణంలో దేవనగర్‌కు చెందిన రౌడీషీటర్ ఆర్థిక లావాదేవీల విషయంలో కొందరిపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు.
◆ అక్టోబరులో నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలో భార్యను భర్త హత్య చేశాడు.

అవమానంతో వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అవమానంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్నూలులోని ఎస్.నాగప్పవీధిలో జరిగింది. స్థానికంగా నివాసముండే పి.ప్రసాద్‌రావు(36) గతంలో వాచ్‌మెన్‌గా పని చేసేవాడు. అవివాహితుడైన ఇతనికి ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉండేది. ఇటీవల సదరు మహిళతో డబ్బు విషయంలో విభేదాలు తలెత్తాయి. దీంతో ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి ప్రసాద్‌రావుపై దాడి చేయించింది. అవమానంగా భావించిన ఆయన మంగళవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గుర్తించిన వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బుధవారం మృతుడి తల్లి డేలీలమ్మ కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

THE EENADU Ec WAY CLASSIFIEDS
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

TO LET

For Rent to Hospital, Polyclinics, Diagnostic Centers, 5200 Sft. G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: 89851 32552.

JOBS

G.N.R హాస్పిటల్, గాయత్రి ఎస్టేట్ కర్నూలులో పనిచేయుటకు అనుభవం కల్గిన రిసెప్షనిస్ట్ (F) కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర: 96405 13249.

కర్నూలు చిన్నటేకూరు దగ్గర వ్యవసాయ పొలంలో నిమ్మతోటలో ఉంటు ఆవులను చూచుకుంటూ పనిచేయుటకు పనిమనిషి కావలెను. సంప్ర॥ 94412 63989.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

విద్యార్థుల సేవలు గర్వించేలా ఉండాలి

మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

నంద్యాల పట్టణం: విద్యార్థులు దేశం గర్వించే విధంగా సేవలు అందించాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల దారుల్ ఉలూమ్ సబీలుల్ హుదా ఆధ్వర్యంలో బుధవారం భీమవరం రస్తాలో ఉన్న మస్జిదే ఆలు ఫర్ఖాన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దారుల్ ఉలూమ్ సంస్థ కేవలం ధార్మిక విద్యకే పరిమితం కాకుండా విద్యార్థులకు ఉత్తమ సామాజిక బాధ్యతలు, విలువలు నేర్పిస్తుందన్నారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, నాయకులు ఫయాజ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మాణానికి భక్తులు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు. అనంతపురం జిల్లా కమ్మవారిపల్లెకు చెందిన మద్దిపాటి రంగయ్య, రోశమ్మ కుటుంబసభ్యులు బుధవారం సిబ్బందికి నగదు అందజేశారు. వారికి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఈవో పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: నౌమన్ నగర్‌లో వీధి దీపం వెలగడం లేదు. - **బాషా, స్థానికుడు**

✔: నూతన దీపాన్ని ఏర్పాటు చేస్తాం. - **పవన్‌కుమార్ పురపాలక డీఈ.**

?: పట్టణంలో ఎంహెచ్ స్కూల్ రోడ్డు, ఎన్జీవోస్‌కాలనీలో దోమల బెడద అధికమైంది. - **నాగరాజు, రవి స్థానికులు.**

?:పట్టణంలోని హనీఫ్‌నగర్‌లో కోతుల బెడద అధికమైంది. - **అలీ, స్థానికుడు**

✔: దోమలకు ఫాగింగ్ చేయిస్తాం. కోతులు పట్టిస్తాం. - **లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: వెంగళరెడ్డినగర్‌లో ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న వీధి దీపం వెలగడం లేదు. - **రమణ, స్థానికుడు.**

✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - **షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.**

?:ఇస్లాంపేటలోని మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. - **షాకీర్, స్థానికుడు.**

✔: కాల్వల్లో పూడిక తొలగిస్తాం. - **జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

మిడుతూరు: ?:మిడుతూరులోని తొగట పేటలో మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. - **శ్రీనివాసులు, కాలనీవాసి.**

✔:తొగట వీధిలో రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు తొలగించి కాలనీవాసుల ఇబ్బందులు తొలగిస్తాం. - **కళ్యాణ్‌సింగ్, తాత్కాలిక కార్యదర్శి.**

?:మండలంలోని తలముడిపి గ్రామంలో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదు. - **సంజీవుడు, మిడుతూరు.**

✔:సమస్యను సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం. - **కరీం, గ్రామ కార్యదర్శి.**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే:?:పాణ్యం బస్టాండు నుంచి గ్రామానికి వెళ్లే రహదారిలో జుర్రాగు వద్ద చెత్తను పడేస్తున్నారు. - **రసూల్, స్థానికుడు**

✔:ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి, పాణ్యం**

పాణ్యం, న్యూస్‌టుడే: ?: మద్దూరు గ్రామంలో దోమల బెడద అధికమైంది. - **రామసుబ్బయ్య**

✔: దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం. - **వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ, పాణ్యం**

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

పగిడ్యాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని మూర్వకొండ ఘాట్ సమీపంలోని బుధవారం మత్స్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో కృష్ణా నదిలో 90 వేల చేప పిల్లలను వదిలేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం మత్స్యకారులకు పుట్టీలు, వలలు రాయితీతో అందజేస్తుందన్నారు. మత్స్యకార సహకార సంఘ నాయకులు, మండల స్థాయి అధికారులు, సర్పంచి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: ప్రభుత్వం ఏటా రూ.కోట్లు ఖర్చు చేసి కృష్ణానదిలో చేపలు వదిలినప్పటికీ గుత్తేదారులు, దళారులు అలవి వలలు ఉపయోగించడంతో చేప పిల్లల సంపద అంతరించిపోతుందని సీపీఎం మండల కన్వీనర్ పక్కీర్ సాహెబ్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. నాయకులు రామచంద్రుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

కూటమితోనే సంక్షేమం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే రహదారుల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆత్మకూరు పట్టణం నుంచి కొక్కెరంచ గ్రామానికి రూ.2కోట్లతో మంజూరైన బీటీ రహదారికి బుధవారం భూమి పూజ చేశారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించానన్నారు. నందికొట్కూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రసాదరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ లింగస్వామి గౌడు నాయకులు పాల్గొన్నారు.

కాలం చెల్లినా.. వెళ్లదీస్తున్నారు

★ ఆర్టీసీ బస్సుల్లో లోపాలతో ప్రయాణికుల ఇబ్బందులు

● ఆగస్టు 25వ తేదీన సాయంత్రం విద్యార్థి బస్సు బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాల వద్ద నిలిచిపోయింది. ఇంటికి చేరుకోవడానికి విద్యార్థులకు ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు.

● అక్టోబరు 3వ తేదీన గడివేముల బస్టాండులో పల్లె వెలుగు బస్సు మొరాయించింది. గేరులో లోపం తలెత్తడంతో ముందుకు కదల్లేదు. ప్రయాణికులు వెనక్కునెట్టి బస్టాండులో నిలిపారు.

● నంద్యాల ఆర్టీసీ డిపోలో చాలావరకు కాలం చెల్లిన బస్సులతో నెట్టుకొస్తున్నారు. ఇవి తరచూ మార్గ మధ్యంలో మొరాయిస్తుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పల్లెమార్గాల్లో ఈ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. కండీషన్‌లో ఉన్న బస్సులు తిప్పి తమ కష్టాలు తీర్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

తరచూ సాంకేతిక సమస్యలు

నంద్యాల ఆర్టీసీ డిపోలో 108 బస్సులున్నాయి. కోవెలకుంట్ల, ఆత్మకూరు, గడివేముల, బనగానపల్లె, రుద్రవరం, బేతంచెర్ల, నందికొట్కూరు, నారాయణపురం, వెలుగోడు మార్గాల్లో తిరిగే బస్సులన్నీ కాలం చెల్లినవే. 15 లక్షల కి.మీ., వాటి కంటే ఎక్కువగా తిరిగిన బస్సులు 21 ఉన్నాయి. ఒక్కో బస్సును 15ఏళ్లు లేదా 15 లక్షల కి.మీ. వరకు తిప్పాలి. తర్వాత తుక్కుకు పంపాలి. కొన్నిసార్లు 10 లక్షల కి.మీ. దాటిన తర్వాత ఎక్స్‌ప్రెస్ బస్సులను పల్లెవెలుగు బస్సుల కింద ఆల్ట్రేషన్ చేసి తిప్పుతుంటారు. ఈ బస్సులు పాతవి కావడంతో తరచూ సాంకేతిక సమస్యలతో మొరాయిస్తున్నాయి. నంద్యాలలో ఉన్న బడి బస్సులన్నీ పాతవే. మొరాయిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటిలో ప్రథమ చికిత్స కిట్లు లేవు. అరిగిపోయిన టైర్లతోనే పల్లె వెలుగు బస్సులు తిరుగుతున్నాయి. చలికాలంలో కిటికీలు బాగాలేవని ప్రయాణికులు చెబుతున్నారు.

గడివేముల బస్టాండులో బస్సు మొరాయించడంతో వెనక్కి నెట్టుతున్న విద్యార్థులు

పరిశీలన

ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం
- మాధవీలత, ఆర్టీసీ డీఎం, నంద్యాల

నంద్యాల డిపోలో బస్సులు కండిషన్‌లో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ఎప్పటికప్పుడు బస్సులకు మరమ్మతులు చేపిస్తున్నాం. రెండు బస్సులను స్క్రాబ్‌కు పంపించాం. వచ్చేనెలలో మరో రెండు బస్సులు పంపనున్నాం. ప్రయాణికులకు ఇబ్బందిలేకుండా చూస్తాం.

ఘాట్ రోడ్డులో గట్టెక్కిస్తున్నారు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు ఆర్టీసీ డిపోకు చెందిన బస్సుల్లో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థి బస్సులతోపాటు నంద్యాల, కర్నూలు మార్గంలో తిరిగే సర్వీసుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పాత బస్సులు కావడంతో సకాలంలో గమ్యస్థానం చేరుకోకపోవటం, మధ్యలో మరమ్మతులకు గురై నిలిచిపోతున్నాయి. దాదాపు ఆరు బస్సులకు చిన్నపాటి మరమ్మతులు చేసి విద్యార్థి బస్సులుగా నడుపుతున్నారు. ఇవి పాతవి కావడంతో కిటికీలు లేకపోవటం, బస్సు బాడీ పటిష్ఠంగా లేకపోవడంతో నిదానంగా నడుస్తున్నాయి. పూర్తిస్థాయిలో సీట్లు లేకపోవటం, అరకొరగా ఉన్న సీట్లు చిరిగిపోయి ఉన్నాయి. ఆరు సూపర్ లగ్జరీ బస్సు సర్వీసుల జీవిత కాలం ముగిసింది. కాలం చెల్లిన బస్సులను ప్రమాదాలకు గురికాకుండా నడపటం తమకు సాహసంగా మారిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘాట్ రోడ్డులో ప్రయాణం చేసే సామర్థ్యం లేకపోయినా శ్రీశైలం ఘాట్ రోడ్డులో బస్సులు నడుపుతుండటంతో ప్రయాణికులు భయందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూరులో రహదారిపై ప్రయాణిస్తున్న కాలం చెల్లిన బస్సు

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలి

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న మాధవీలత

తిమ్మాపురం(మహానంది), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాల్సిన అవసరం ఉందని నంద్యాల జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాధవీలత పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం ఎం. తిమ్మాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పలు తరగతుల్లోని విద్యార్థుల అభ్యసనలు, కృత్యాలు, ఉపాధ్యాయుల బోధన తీరు వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం ఆమె ప్రభుత్వం విద్యార్థుల్లో పెంపొందాల్సిన సామర్థ్యాలపై రూపొందించిన విషయాలను ఉపాధ్యాయులకు విపులీకరించారు.

ఆద మరవకు... అదుపు తప్పకు

శ్రీశైల మహాక్షేత్రంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం ఉట్టి పడేలా దేవస్థానం పార్కులు ఏర్పాటు చేసింది. గంగా భవానీ స్నానఘాట్‌కు ఎదురుగా ఉన్న పార్కులో పిల్లలకు పలు రకాల ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. పక్కనే వర్షపు నీటికి ఓ పెద్ద కాల్వ ఉంది. అది సుమారు 5 నుంచి 10 అడుగుల లోతు ఉంది. దానికి ఎలాంటి రక్షణ లేదు. దాంతో ప్రమాదం పొంచి ఉంది. ఆటల సమయంలో పిల్లలు, పెద్దలు ఆదమరిచి కాల్వలో పడే అవకాశం ఉంది. కాల్వకు రక్షణ ఏర్పాటు చేయాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

శిథిల వంతెన.. ప్రమాదం అంచున

అల్లూరు నుంచి వడ్డెమాను వెళ్లే దారిలోని వంతెన శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో వంతెనపై నీరు పారడంతో పై భాగం కుంగిపోయింది. దాంతో వాహనదారులు వంతెనపై ప్రయాణించాలంటే భయాందోళన చెందుతున్నారు. వడ్డెమాను, కోళ్లబావాపురం గ్రామాల ప్రజలు నిత్యం అదే వంతెనపై రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి హైలెవెల్ వంతెన నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

ఆధునిక సాగుతో అధిక లాభాలు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఆధునిక పద్ధతులతో సాగు చేస్తే అధిక లాభాలు సాధించవచ్చని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. దుద్యాలలో బుధవారం రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన పెంచి, లాభదాయకంగా మార్చేందుకు ప్రభుత్వం వర్క్‌షాప్ ప్రారంభించిందన్నారు.

బండిఆత్మకూరు: ఈర్నపాడులో ఏవో పవన్‌కుమార్ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ స్టాల్, ప్రకృతి వ్యవసాయ చక్రం సందర్శించారు. జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో గాయత్రి, పశువైద్యాధికారి జ్యోత్స్న, ప్రకృతి వ్యవసాయ

బండిఆత్మకూరు: స్టాల్‌ను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

ఆత్మకూరు: విత్తనాల పంపిణీ చేస్తున్న హేమలత, నాయకులు

విభాగ అధికారి అబ్దుల్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బుక్కాపురం(మహానంది): బుక్కాపురంలోని రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు, ఆత్మ ఏపీడీ ఎలిజెరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.జయలక్ష్మి, సీనియర్ సైంటిస్టు డాక్టర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఆత్మకూరు: కరివేనలో నీటి భద్రత, డిమాండ్ పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అంశాలను సహాయ వ్యవసాయాధికారి హేమలత వివరించారు.

గడివేముల: బిలకలగూడూరులో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి పవన్‌కుమార్, పశుసంవర్ధక సిబ్బంది ఇస్మాయిల్, సేంద్రియ సాగు సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆత్మకూరు: ధనుంజయ సమావేశ భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాలుగో విడత మండల మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంఆర్ నాయక్ తెలిపారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐటీఐ, పీజీ, బీఎడ్, మహిళా డిగ్రీ కళాశాలలు, కస్తూర్బా పాఠశాలలకు సీసీ రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

నంద్యాల రైతునగరం: పోలీసులు గంజాయి విక్రయాలపై నిఘా ఉంచాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు పేర్కొన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యువతను నిర్వీర్యం చేసే నేరాలను ప్రేరేపిస్తున్న గంజాయి, మత్తు పదార్థాలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించాలన్నారు. మత్తు పదార్థాల విక్రయదారులపై చర్యలు చేపట్టాలన్నారు.

నంద్యాల రైతునగరం: ఏప్రిల్ చివరి వరకు జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల నుంచి పంటలకు సాగునీరు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీఫ్‌లో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం వాటిల్లిందన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. శ్రీశైలం, వెలుగోడు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లలో నీరు సమృద్ధిగా ఉండటంతో రబీ సీజన్‌లో సాగునీరు అందుతుందని ఆశపడిన రైతులకు అధికారులు మార్చి వరకు మాత్రమే నీరు అందిస్తామని చెప్పడంతో రైతుల నిరాశ చెందుతున్నట్లు తెలిపారు.

నంద్యాల పట్టణం: నంద్యాల-రేణిగుంట రైలులో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వైకాపా నాయకులు సాయిరాంరెడ్డి కోరారు. రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రైలులో మరుగుదొడ్లు లేక దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

నంద్యాల పట్టణం: ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పీఈటీ పోస్టుల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని ఆర్‌జేయూపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం.షరీఫ్ పేర్కొన్నారు. డైరెక్టర్ మంజూరు చేసిన వాటిలో ఒక్క పీఈటీని నియమించలేదని తెలిపారు.

ఆత్మకూరు పట్టణం: ఆత్మకూరు మేజర్ పంచాయతీ సర్పంచి మోమిన్ హుసేన్‌సాహెబ్ జయంతిని పురస్కరించుకొని పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక కోఆప్షన్ సభ్యుడు ఎం.ఎ.రషీదు తదితరులు చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. కరివేన గ్రామంలోని మానవతా నిలయంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు.

నారాయనాపురం(బండిఆత్మకూరు): నారాయణాపురంలోని హిందూశ్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కోరారు. ఆయన స్పందించడంతో టీజీపీ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు.

ప్రసంగించారు.. బహుమతి గెలిచారు

మాట్లాడుతున్న కేశవరెడ్డి పాఠశాల విద్యార్థి

బహుమతులు అందుకున్న విద్యార్థులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత ఎన్.కేశవరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లోని కేశవరెడ్డి పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన గురుసాయిచర్విత్, ఉమా, జీతేష్‌కీర్తన్‌రెడ్డిలకు పాఠశాల ఏవో ఎంఆర్టీ ప్రసాద్ బహుమతులు అందజేశారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివారెడ్డి అన్నారు. పట్టణంలోని మల్లేశ్వరరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. పోటీల్లో చేతనవర్షిత, ఐశ్వర, నిత్య మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థి

విజేతలతో ఉపాధ్యాయులు

ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని సంతజూటూరు గ్రామంలోని చెన్నకేశవ, ఆంజనేయ స్వామి ఆలయాల ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఆలయ నూతన ఛైర్మన్‌గా నాగ శ్రీనివాస రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా బాలరంగన్న, చిన్న శేషన్న, శారద, భూపని రాములమ్మ, జయలక్ష్మీ, రఘునాథ రెడ్డి, సుబ్రమణ్య గౌతమ కుమారశర్మలు ఎంపికైనట్లు దేవాదాయ శాఖ నంద్యాల డివిజనల్ తనిఖీ అధికారి హరిచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచి యలగల రామచంద్రుడు, తెదేపా మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి తదితరులు వారిని సన్మానించారు.

ఎన్నికైన నూతన సభ్యులు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జేఎన్టీయూఏ స్పోర్ట్స్ సెక్రటరీ నారాయణరెడ్డి, శాంతిరాం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌శెట్టి అన్నారు. సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపికైన ఫార్మసీ విద్యార్థిని వాసవిలతను బుధవారం కళాశాలలో అభినందించారు. 2026 మార్చి 2వ తేదీ విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ మునిశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాసవిలతను అభినందిస్తున్న నారాయణరెడ్డి, మధుసూదన్‌శెట్టి

ఏసీబీ అభియోగాలపై వివరణ ఇవ్వండి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు సహాయ బీసీ సంక్షేమశాఖ అధికారిగా పనిచేస్తున్న కుళ్లాయప్పపై 2017లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. కుళ్లాయప్ప నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ ఏసీబీ అభియోగాలు నమోదు చేసింది. ప్రస్తుతం కుళ్లాయప్ప పదవీ విరమణ పొందారు. ఏసీబీ సూచించిన అభియోగాల్లోని ఆరోపణలకు పది రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వ ఎక్స్ అఫీషియో కార్యదర్శి సత్యనారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జేఎన్‌టీయూఏ బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జేఎన్టీయూఏ బాస్కెట్‌బాల్ జట్లను ఎంపిక చేసినట్లు జేఎన్టీయూఏ స్పోర్ట్స్ సెక్రటరీ నారాయణరెడ్డి అన్నారు. ఆర్జీఎం కళాశాలలో బుధవారం జట్టు ఎంపిక పోటీలు ప్రారంభించారు. జేఎన్టీయూఏ పరిధిలోని వివిధ కళాశాలల నుంచి 80 మంది విద్యార్థులకు పైగా పాల్గొన్నారన్నారు. ఎంపికైన అమ్మాయిల జట్టు ఈనెలలో బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో నిర్వహించే జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో, పురుషుల జట్టు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జనవరిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రిన్సిపల్ జయచంద్రప్రసాద్, డీన్ అశోక్‌కుమార్, ఎంపిక కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ సభ్యులు, బాస్కెట్‌బాల్ కోచ్ జగన్నాథరెడ్డి, బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఇండియన్ రిఫరీ నరసింహారావు, ఆల్ ఇండియా బాస్కెట్‌బాల్ ఏపీ పోలీస్ స్పోర్ట్స్ కోచ్ శ్రీనివాసనాయుడు, పీడీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం బాలాజీ కాంప్లెక్స్ వద్ద జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న రూ.21వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బాలాజీ కాంప్లెక్స్‌లో జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు బుధవారం దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. జూదానికి సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

కొనుగోలు లేక.. ధర గిట్టక

★ మొక్కజొన్న రైతుల ఇక్కట్లు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు. గతనెల 25వ తేదీ నుంచి ఏర్పాటు చేస్తారంటూ ఊరిస్తూ ఉన్నారు. సుమారు 40శాతం మంది అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల కోసం పడిగాపులు కాస్తున్నారు.

ఐదు నెలలకు నూర్పిడి

ఉమ్మడి జిల్లాలోనే నందికొట్కూరు నియోజకవర్గంలో మొక్కజొన్న పంట అత్యధికంగా సాగైంది. సుమారు 36వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ ఏడాది పంట సాగు చేశారు. అధిక వర్షాల కారణంగా పెట్టుబడులు పెరిగి దిగుబడులు తగ్గాయి. ఎకరాకు 10 నుంచి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. రూ.25వేల నుంచి రూ.40వేలు పెట్టుబడి పెట్టారు. నాలుగు నెలల పంట కాలం ఉండగా వర్షాల కారణంగా ఐదు నెలలకు నూర్పిడి చేయించారు.

కల్లాలు, ఖాళీ స్థలాల్లో ఆరబోత

ఈ ఏడాది అధిక పంట కారణంగా కల్లాలు, ఖాళీ స్థలాలు మొక్కజొన్నలు ఆరబెట్టేందుకు సరిపోయాయి. కొందరు అన్నదాతలు పెట్టుబడులకు అప్పులు చేసుకోవడంతో విక్రయించారు. కొందరు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారు. ప్రారంభంలో రూ.1980కి ప్రైవేటు ఫర్మ్‌లు కొనుగోలు చేశాయి. ప్రస్తుతం రూ.1800 కొంటున్నాయి. దళారులు రూ.1750లకు కొనగా ప్రస్తుతం రూ.1650కి కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2400 ఉండటంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే విక్రయించేందుకు గోనె సంచుల్లో నింపి నెట్టు వేసి పడిగాపులు కాస్తున్నారు.

మొక్కజొన్నలను ఆరబోస్తున్న రైతులు

చలిలో పడిగాపులు

నందికొట్కూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారని కనుక్కునేందుకు అన్నదాతలు వ్యవసాయశాఖ, మార్కెట్‌యార్డు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రైతులు మొక్కజొన్నల వద్ద చలిలో 10 నుంచి 20 రోజుల వరకు కాపలా ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆదేశాలు రాగానే చర్యలు తీసుకుంటాం
- హరినాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారుల నుంచి ఇంకా ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. పైనుంచి ఆదేశాలు రాగానే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు ఉంటాయని ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం పాణ్యంలోని భవిత కేంద్రం నుంచి పిల్లలతో ర్యాలీ నిర్వహించారు.

మహానంది: గాజులపల్లె డిపెప్ పాఠశాల, గోపవరం సమీపంలోని సెయింటాన్స్ మనోవికాస కేంద్రంలో ఆనందోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

వెలుగోడు: వెలుగోడులో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి, ర్యాలీ నిర్వహించారు.

గడివేముల: గని జడ్పీఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.

ఆత్మకూరు: ఆత్మకూరులో ర్యాలీ నిర్వహించారు.

నందికొట్కూరు గ్రామీణం: పాములపాడు భవిత కేంద్రంలో విజేతలకు బహుమతులు అందజేశారు.

పాణ్యం గ్రామీణం: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వెలుగోడు: వెలుగోడులో ర్యాలీలో.. విద్యార్థులు

నందికొట్కూరు గ్రామీణం: ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎంఈవో బాలాజీ నాయక్

గడివేముల: గని జడ్పీ ఉన్నత పాఠశాలలో బహుమతులు అందుకున్న చిన్నారులతో ఉపాధ్యాయులు

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

కులగణనతోనే ఓబీసీల అభివృద్ధి

గోడపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: కులగణనతోనే ఓబీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని ఓబీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నిరంజన్ పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన కర్నూలులో నిర్వహించే ఓబీసీల సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో అత్యధికంగా ఉన్న ఓబీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వెంకటరమణగౌడు, శివకృష్ణ, శ్రీనివాసులు, మద్దయ్యయాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ప్రజల నుంచి వచ్చే వినతులను పరిశీలించి పరిష్కారం చూపుతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం చేస్తారని అర్జీదారులకు మంత్రి హామీనిచ్చారు.

వినతిని పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కోర్టు భవనం పరిశీలన

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును బుధవారం అధికారులతో కలిసి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. కొత్త భవనం నిర్మాణానికి సహకరించాలని మంత్రిని న్యాయవాదులు కోరడంతో ఆయన భవనాన్ని పరిశీలించారు. కొత్త భవనం నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణం పూర్తయ్యేవరకు ఓ భవనంలో తాత్కాలిక కోర్టును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఈవోలు అనురాధ, నయామతుల్లా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్, త్రోబాల్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులు ఈనెల 13 నుంచి 17 వరకు నంద్యాలలో జరిగే డివిజన్‌స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: జలదుర్గం సబ్‌స్టేషన్‌లో కొత్త బ్రేకర్ నిర్మాణం కారణంగా గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినోద్‌కుమార్ తెలిపారు. జలదుర్గం, గార్లదిన్నె, రామకృష్ణాపురం, మాధవరం, ఊటకొండ, గోపాలనగరం, రామరత్నగిరి, సిగురుమాను, బుగ్గన, బుజ్జిబాయిచెరువు కట్ట తదితర గ్రామాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బండ్లగడ్డ చెంచుగూడెంలో మురుగు కాల్వలు పూడికతో నిండాయి. **- పాములేటి, అహోబిలం.**

✔: కాల్వలు పూడిక తొలగించి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. **- అశ్విన్, ఈవోపీఆర్డీ.**

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: చాగలమర్రి - డి.వనిపెంట రహదారి పూర్తిగా అధ్వానస్థితికి చేరుకుంది. **- రాజు, డి.వనిపెంట.**

✔: నిధులు మంజూరవ్వగానే మరమ్మతు పనులు చేపడతాం. **- కొండారెడ్డి, పీఆర్ ఏఈ.**

అవుకు, న్యూస్‌టుడే: ?: శింగనపల్లె ఎస్సీ కాలనీలో ఇళ్ల వద్ద వేలాడే విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. **- రాజు, శింగనపల్లె.**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.**-పక్కీరయ్య, ఏఈ.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: రామతీర్థం గ్రామంలోని బీసీ కాలనీలో మురుగు రహదారిపై పారుతోంది. **- రాజు, రామతీర్థం.**

✔: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: శంకలాపురం నుంచి ఎంబాయి గ్రామం వరకు రహదారి సౌకర్యం కల్పించాలి. **- శంకలాపురం గ్రామస్థులు.**

✔: రోడ్డు నిర్మాణ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. **- మల్లికార్జున, డీఈ.**

?: రుద్రవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించాలి. **- సురేష్, రుద్రవరం.**

✔: నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. **- మహేష్, ఏఈ.**

నిధులొచ్చే వరకు నిలుస్తాయా!

● ప్రమాదకరంగా వంతెనలు

పరిశీలన

కోవెలకుంట్ల, బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల మధ్య వాగులపై నిర్మించిన వంతెనలు శిథిలావస్థకు చేరి వాహనదారులను భయపెడుతున్నాయి. రక్షణ గోడలు దెబ్బతిని, స్లాబులు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తూ ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా వాహనాలు అదుపు తప్పి నదులు, వాగులు, వంకల్లోకి దూసుకెళ్లే ప్రమాదముంది.

కోవెలకుంట్ల- ఆళ్లగడ్డ దారిలో దెబ్బతిన్న కుందరవాగు వంతెన

ప్రాణాలు పోతున్నా చర్యలు శూన్యం

★ లింగాల- గుండుపాపల గ్రామాల మధ్య పాలేరు వాగుపై ఏళ్ల కిందట నిర్మించిన వంతెన వరద ఉద్ధృతికి కోతకు గురవుతూ దెబ్బతింటోంది. ఎప్పుడు కూలుతుందో తెలియని వంతెనపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు భయపడుతున్నారు.

★ కోవెలకుంట్ల- నంద్యాల మార్గంలో పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల గ్రామాల మధ్య కైపవాగుపై ఉన్న లోలెవెల్ వంతెన శిథిలావస్థకు చేరింది. వరద దాటికి వంతెన కుంగి పెద్ద రంధ్రం ఏర్పడింది. దీనికి రక్షణ గోడలు లేవు.

★ కోవెలకుంట్ల- ఆళ్లగడ్డకు మార్గంలో భీమునిపాడు, కంపమల్ల మెట్ట గ్రామాల మధ్య కుందరవాగు బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెనపై వెళ్లాలంటేనే వాహనచోదకులు భయపడుతున్నారు. పిల్లర్ల గోడలు దెబ్బతిని, రక్షణ గోడలు కరవై, ఇరుకుగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. వాహనాలు అదుపు తప్పి వాగులోకి దూసుకెళ్లి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

★ కోవెలకుంట్ల నుంచి గుల్లదుర్తి మీదుగా హరివరం, ఉయ్యాలవాడ గ్రామాలకు వెళ్లేందుకు కుందూనదిపై నిర్మించిన వంతెనకు కాలం చెల్లింది. దీనికి రక్షణ గోడలు లేవు. వంతెన ఎత్తు తక్కువగా ఉండటంతో నదిలో వరద ప్రవాహం పెరిగి నీరు వంతెనపై కెక్కి ప్రవహిస్తోంది.

★ ఉయ్యాలవాడ మండలంలో ఇంజేడు- కొండపల్లి మధ్య వంతెనకు రక్షణ గోడ కూలిపోయింది. రూపనగుడి చెరువు దగ్గర ఎర్రవాగుపై కాజ్‌వేకు రక్షణ గోడలు లేవు. మాయలూరు- అల్లూరు మధ్య మన్నెవాగుకు రక్షణ గోడ కరవై, వాగు పొంగి రాకపోకలు స్తంభిస్తున్నాయి.

★ పేరుసోముల నుంచి తాడిపత్రికి వెళ్లే దారిలో ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. రక్షణ గోడలు లేక ప్రమాదాలకు నిలయంగా మారింది.

★ బనగానపల్లి నుంచి నంద్యాలకు వెళ్లేదారిలో నందవరం దగ్గర వంతెన రక్షణ గోడ పడిపోయింది.

నివేదికలు పంపాం – రెడ్డి గోవిందు, ఆర్‌అండ్‌బీ డీఈ

శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్న వంతెనలను ఇటీవల పరిశీలించాం. నూతన వంతెనల నిర్మాణానికి, మరమ్మతులకు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపాం. నిధులు కేటాయించి పనులు మంజూరు చేస్తే వెంటనే నిర్మాణాలు ప్రారంభిస్తాం.

స్పందించారు.. పరిష్కరించారు

స్పందనకు వందనం

డోన్, న్యూస్‌టుడే: డోన్ తహసీల్దారు కార్యాలయంలో నిఘా కెమెరాలు ఓ వైపు వాలిపోయి కిందకు వేలాడుతున్న పరిస్థితిపై నవంబరు 23వ తేదీన 'కార్యాలయంలో నిఘా కరవు' శీర్షికన వచ్చిన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. కార్యాలయంలో దెబ్బతిన్న నిఘా కెమెరాను మార్చి, సరిచేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్త ఇందిరానగర్‌లో పలు చోట్ల రెండు వారాల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను తెలియజేస్తూ 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా'లో బుధవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు మరమ్మతులు చేయించారు.

నిధుల్లేక నిలిచిన నిర్మాణం

ఉయ్యాలవాడ మండలం హరివరంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఐదేళ్ల క్రితం గుత్తేదారుడు రూ.12 లక్షలు ఖర్చుతో పనులు ప్రారంభించారు. నిధులు మంజూరు కాకపోవడంతో మొండి గోడలతో భవనం కన్పిస్తోంది. కూటమి ప్రభుత్వంలోనైనా సచివాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హరివరం(ఉయ్యాలవాడ)

కుక్కల బెడద.. నిత్యం వ్యధ

చాగలమర్రి పట్టణంలో కుక్కల బెడద అధికమైంది. పట్టణంలోని పలు కాలనీల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో రోజూ ఏదోక చోట కుక్కలు ప్రజలపై దాడి చేస్తున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చాగలమర్రి

యథేచ్ఛగా చెట్ల నరికివేత

సామాజిక వనవిభాగం అధికారులు అవుకు జలాశయం పరిసరాల్లో గత పదేళ్లుగా రావి చెట్లను పెంచుతున్నారు. ప్రస్తుతం అవి పెద్ద వృక్షాలుగా పెరిగిపోవడంతో అక్రమార్కుల దృష్టి వాటిపై పడింది. ఏపుగా పెరిగిన చెట్లను అక్రమంగా నరికేసి తరలిస్తున్నారు. చెర్లోపల్లె, కునుకుంట్ల, కనుమపెద్దమ్మ పరిసరాల్లోని కొండల్లో నెలరోజుల్లోనే పదుల సంఖ్యలో చెట్లు కనుమరుగయ్యాయి. చెట్లను కాపాడాలని సూచిస్తున్నారు.–న్యూస్‌టుడే, అవుకు

ట్యాంకు పరిసరాలు అపరిశుభ్రం

ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లెలో నీళ్ల ట్యాంకు పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ ట్యాంకుపై పరిశుభ్రం చేసింది, చేయాల్సిన తేదీలు లేవు. దీంతో ట్యాంకు శుభ్రం చేస్తున్నారా లేదా అన్నది ప్రజలకు అర్థం కాని స్థితి నెలకొంది. ట్యాంకు శుభ్రతలో పారదర్శకత లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ట్యాంకుపై శుభ్రం చేసిన, చేయాల్సిన తేదీలను రాయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

పేదల పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయనిధి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో 48 మంది లబ్ధిదారులకు రూ.22,62,837 విలువైన చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు అందుకోలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందన్నారు.

బాధితులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

తెదేపాలో పలువురి చేరిక

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరారు. గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు, చికిరి చిన్న వెంకటసుబ్బన్న, సుబ్బనరసింహులుతో పాటు మరికొన్ని కుటుంబాలు ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో తెదేపాలో చేరారు.

ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలో రెండు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో శోభావిజయలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ, కొలకుంట్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో హిందీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె అన్నారు. ఆసక్తి కలవారు ఈ నెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని డబ్ల్యు కొత్తపల్లె, క్రిష్టిపాడు గ్రామాల్లోని జడ్పీ పాఠశాలల్లో హిందీ సబ్జెక్టు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఖాళీ భర్తీకి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో మనోహర్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తులను స్థానిక ఎమ్మార్సీలో అందజేయాలన్నారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని ఉన్నత పాఠశాలల్లో హిందీ సబ్జెక్టు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఖాళీల భర్తీ చేయనున్నట్లు, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో వెంకటేశ్వర్లునాయక్ తెలిపారు. డిసెంబరు 4వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ మండలం గుమ్మకొండ, ఎద్దుపెంట, చనుగొండ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో హిందీ అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఖాళీలు ఉన్నాయని, దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ప్రభాకర్ తెలిపారు. అర్హత ఉన్నవారు మండల విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైభవంగా దత్త జయంతి వేడుకలు

ఉడుములపాడు(డోన్), న్యూస్‌టుడే: మండలంలోని ఉడుములపాడు గ్రామ సమీపంలోని దత్తాత్రేయస్వామి ఆలయంలో దత్త జయంతి ఉత్సవాలను రెండో రోజు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. మూడో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సంజామల, న్యూస్‌టుడే: రెడ్డిపల్లెలో కాశీనాయన ఆశ్రమంలో బుధవారం ఆలయ నిర్వాహకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆరాధన వేడుకలు ప్రారంభమయ్యాయి. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. వేడుకల్లో భాగంగా గురువారం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

హరివరం(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పుట్టపర్తికి చెందిన ప్రవచకులు అన్నాజీరావు అన్నారు. బుధవారం ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ఆధ్యాత్మిక అంశాలను ప్రసంగించారు.

డోన్: అలంకరణలో దత్తాత్రేయస్వామి

ఆలయాల్లో ఉత్సవాలకు ఏర్పాట్లు

డోన్, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఎస్.లింగందిన్నె (ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: ఎస్.లింగందిన్నె గ్రామంలో ధరణి సీతారామ స్వామి ఆశ్రమంలో నేడు దత్త జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాత్యాయనమ్మ తెలిపారు. దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి సమీపంలోని ఎస్సార్బీసీ కాలనీలో సాయిబాబా ఆలయంలో గురువారం దత్త జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరుకావాలని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డికి కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు శ్రీరామ సుబ్రహ్మణ్యం, నాయకులు టంగుటూరి శీనయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

సంజామల: పూజల్లో పాల్గొన్న భక్తులు

బనగానపల్లి: బీసీ రాజారెడ్డికి ఆహ్వానపత్రిక ఇస్తున్న కమిటీ సభ్యులు

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అపార్ సంఖ్య నమోదు పూర్తి చేయడంలో అలసత్వం వీడాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని డీఎల్‌డీవో నరసింహారెడ్డి సూచించారు. స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వెల్ఫేర్ అసిస్టెంట్లు, ప్రైవేటు విద్యాలయాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పథకాలకు సంబంధించిన సర్వేలు వేగవంతం చేయాలన్నారు. ఎంపీడీవో నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహారెడ్డి

ఆధార్ కేంద్రం తనిఖీ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని 4వ సచివాలయంలోని ఆధార్ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో తాహీర్‌హుసేన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆధార్ కేంద్రం పనితీరును పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత, వెల్ఫేర్ అసిస్టెంట్ వసుంధర పాల్గొన్నారు.

సంద్రపల్లి(ప్యాపిలి),న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు విధులకు సమయానికి హాజరు కావాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్సేనాపురం, సంద్రపల్లి సచివాలయాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలను పరిశీలించి ఉద్యోగులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

చాగలమర్రి, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మద్దూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్‌బాషా తెలియజేశారు. మద్దూరు గ్రామంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

మొలకెత్తని విత్తనం.. రైతుల ఆందోళన

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అమడాల గ్రామంలో రబీ పంటగా మొక్కజొన్న సాగు చేశారు. గ్రామంలోని రైతులు ఇటీవల ఓ కంపెనీకి సంబంధించిన మొక్కజొన్న విత్తనాలు నాలుగు కేజీలు తెచ్చి నాటారు. నాటిన తర్వాత మొలకలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

కలుగొట్ల మీదుగా రాకపోకల నిలిపివేత

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల నుంచి కలుగొట్ల మీదుగా నంద్యాలకు వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపివేస్తున్నట్లు సీఐ హనుమంతనాయక్ తెలిపారు. ప్రత్యామ్నాయంగా బనగానపల్లి, ఆళ్లగడ్డ మీదుగా వెళ్లాలని ప్రయాణికులకు సూచించారు. కలుగొట్లలో గురువారం కాశినాయన ఆరాధనోత్సవాల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చిరస్మరణీయుడు.. డా.బాబూ రాజేంద్ర ప్రసాద్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: దేశ ప్రథమ రాష్ట్రపతి డా.బాబూ రాజేంద్ర ప్రసాద్ జయంతి పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళి అర్పించారు. మానవతా సేవా సంస్థ కార్యదర్శి టి.అమీర్‌బాషా ఆధ్వర్యంలో ఐజీఎస్ పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ దస్తగిరిబాషా, ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ఆటల్లో దీటుగా.. ప్రతిభలో మేటిగా

ప్యాపిలి, న్యూస్‌టుడే: వ్యవసాయ కుటుంబంలో పుట్టిన విద్యార్థులు అటు చదువుల్లోనూ ఇటు క్రీడల్లోనూ ప్రతిభ చాటుకున్నారు. బేస్‌బాల్ క్రీడపై ఆసక్తితో పాఠశాల స్థాయి నుంచే పీడీ జ్యోతి వద్ద ప్రత్యేక శిక్షణ తీసుకుంటూ ఆటల్లో రాణిస్తున్నారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి ప్రియాంక సహకారంతో బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు కస్తూర్బా విద్యాలయం బాలికలు.

జాతీయ స్థాయి పతకమే లక్ష్యం – విజయలక్ష్మి

ప్యాపిలి మండలంలోని పెద్దపూదెళ్ల గ్రామానికి చెందిన చిన్నరంగస్వామి, సంజమ్మ దంపతుల కుమార్తె విజయలక్ష్మి ప్యాపిలి పట్టణంలోని కేజీబీవీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. బేస్‌బాల్‌పై ఆసక్తితో అక్టోబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయిలో బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని పతకం అందుకుంది. నవంబరులో రైల్వేకోడూరులో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ క్రీడల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచింది. భవిష్యత్తులో జాతీయ స్థాయి పతకమే లక్ష్యంగా సాధన చేస్తున్నానని విజయలక్ష్మి చెబుతోంది.

ఖాకీ కొలువు సాధిస్తా – శైలజ

మండలంలోని పోదొడ్డి గ్రామానికి చెందిన బండెప్ప, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె శైలజ స్థానిక కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బేస్‌బాల్‌పై ఆసక్తితో అక్టోబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసాపత్రం అందుకుంది. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడి క్రీడా కోటాలో పోలీసు ఉద్యోగం సాధించాలన్నదే తన లక్ష్యం అని చెబుతోంది శైలజ.

సంక్షిప్త సమాచారం

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 9న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణవేణి బుధవారం తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చ ఉంటుందన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణ శివారులో గత నెల 28న టీఎంసీ మిల్లు సమీపంలో టీ దుకాణం నిర్వహించే వ్యక్తిని మీడియా ప్రతినిధి పేరుతో బెదిరించిన ఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై నగీనా తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: మందలూరు రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించినట్లు ఏవో సుమతి తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: తెలుగు గంగ కాల్వ చివరి ఆయకట్టుకు వరకు సాగునీటిని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: భారతీయ జీవిత బీమా సంస్థ డెవలప్‌మెంట్ ఆఫీసర్ల సంఘం వ్యవస్థాపకుడు ఎస్‌డబ్ల్యూ కల్విట్ ఆశయ సాధనకు కృషి చేయాలని డోన్ ఎల్‌ఐసీ బ్రాంచి అభివృద్ధి అధికారులు పేర్కొన్నారు. ఎల్‌ఐసీ బ్రాంచి కార్యాలయంలో కల్విట్ జయంతిని నిర్వహించారు.

ప్యాపిలి,న్యూస్‌టుడే: జలదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న నాటుసారా, మద్యం సీసాలను ధ్వంసం చేసినట్లు సీఐ వెంకటరామిరెడ్డి తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పసుపల గ్రామ సచివాలయంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేస్తున్నట్లు ఏవో సుబ్బారెడ్డి తెలిపారు.

అవుకు, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్ పేర్కొన్నారు. చెన్నంపల్లెలో బుధవారం ఆయన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నకొప్పెర్ల గ్రామంలో ఏవో సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు పరమేశ్వరరెడ్డి సూచించారు. కేజీబీవీలో బుధవారం ఆయన వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మాజీ ఉపప్రధాని డా.బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ ఏర్పాటుకు కొలిమిగుండ్లలో బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాగేంద్ర, కంబగిరి స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటనాయినిపల్లి గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఎల్లరాముడు (28) గత నెల 15న పురుగుల మందు తాగాడు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

సంజామల, న్యూస్‌టుడే: చిరుధాన్యాల వాడకంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని బనగానపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.ధనలక్ష్మి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రైతులకు అవగాహన కల్పించారు.

ఉయ్యాలవాడ: విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

డోన్ పట్టణంలో దివ్యాంగ విదార్థుల ర్యాలీ

దివ్యాంగులు.. అద్భుత సృష్టికర్తలు

దివ్యాంగులలో అద్భుత ప్రతిభావంతులు ఉన్నారని, వారిని ప్రోత్సహిస్తే అద్భుత విజయాలు సాధిస్తారని ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, అధికారులు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. దివ్యాంగులైనా వారిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందన్నారు. దాన్ని బయటకు తీసి ముందుకు సాగితే జీవితంలో వెనుకంజ వేయరని పలువురు అధికారులు పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

బేతంచెర్ల: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ఆళ్లగడ్డ: సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా సీఎంఎం సుజాత

చాగలమర్రి పట్టణం భవిత కేంద్రంలో..

పంట మార్పిడి సాగుతో ప్రయోజనం

డోన్: సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

డోన్, న్యూస్‌టుడే: పంట మార్పిడి సాగుతో అధిక దిగుబడిని సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, రమణయ్య, డోన్ ఏడీఏ సునీతలు అన్నారు. బుధవారం కొచ్చెర్వు గ్రామంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా కార్యశాల నిర్వహించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, చాగలమర్రి, బేతంచెర్ల, సంజామల, న్యూస్‌టుడే: రైతులు సాగు చేస్తున్న పంటలకు ఎప్పటికప్పుడు సస్యరక్షణా చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు.

(c) eenadu

ఆలోచనలు విరియాలి... ఆవిష్కరణలు మెరవాలి..! ఈనాడు



ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల, లక్ష్మీపురం, గుంటూరులో డిసెంబరు 11వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం ● **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : డిసెంబరు 7**

నమోదు కొరకు: 91549 91113 సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

పంట మార్పిడితో లాభాలు



రుణ చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికా, ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి, న్యూస్‌టుడే: అందరూ ఒకే పంట పండించడంతో ఉత్పత్తి పెరిగి ధరలు తగ్గిపోతున్నాయని, పంట మార్పిడి విధానంతో లాభాలు గడించవచ్చని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. అమరావతి మండలం దిడుగులో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత వ్యవసాయాధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నీటి వనరులు ఎక్కువగా ఉండే గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లా రైతులు వ్యవసాయంలో అధికాదాయం గడిస్తున్నారని, ఉద్యాన పంటల సాగుకు ముందుకురావడమే ఇందుకు కారణమన్నారు. పత్తి, మిరప, మొక్కజొన్న పంటలే కాకుండా పండ్లతోటలు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. ప్రతి నెలా అధికారులు కిసాన్‌మేళా నిర్వహించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అందరూ ఆరోగ్యంపై శ్రద్ధవహిస్తూ చిరుధాన్యాలు తింటున్నారని, రైతులు వాటిని పండిస్తే ఆదాయం పెరుగుతుందన్నారు. డీపీవో జగ్గారావు, ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి, డీపీఎం అమలకుమారి, ఏవో అహ్మద్, తెదేపా నాయకుడు జానీ, పీఏసీఎస్ అధ్యక్షుడు జగదీష్, నాగార్జున, ఎంపీపీ హనుమంతరావు పాల్గొన్నారు.

భూహక్కు.. ఉమ్మడి చిక్కు!

పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో రీసర్వే జరిగిన గ్రామాలు : 135
జాయింట్ ఎల్‌పీఎం సమస్యలపై దాఖలైన దరఖాస్తులు : 7,546
ఇప్పటికే పరిష్కరించినవి: 2,367
వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేయాల్సినవి : 2,340
రైతులు చలానా కట్టినవి : 2,918

అర్హత ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం వర్తించదు.. సంక్షేమ పథకాలు అందవు.. బ్యాంకు రుణం రాదు.. చివరకు భూమి అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ జరగదు.. అన్నదాతల పాట్లు అన్నీ ఇన్నీ కావు. వైకాపా పాలనలో చేసిన రీసర్వేలో ఒకే ఎల్‌పీ నంబరులో ఎక్కువ మంది భూములను చూపించడం రైతులకు శాపంగా మారింది. జాయింట్ ఎల్‌పీఎంలో నమోదైన భూముల్ని విడగొట్టాలని వారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఉమ్మడి భూ హక్కులతో పాట్లపై రైతుల నుంచి అందిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోంది.

పాకాలపాడులో జాయింట్ ఎల్‌పీఎం సమస్యను పరిష్కరిస్తున్న సర్వే, రెవెన్యూ శాఖల ఉద్యోగులు

ఎల్‌పీఎం నంబర్లు విడగొట్టేందుకు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఉమ్మడి భూహక్కుల్లో నమోదైన వేలాది ఎకరాల్ని వేరుచేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. రైతులు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రూ.550 రుసుం చెల్లించి ఎల్‌పీఎం సమస్య పరిష్కారానికి అర్జీలు దాఖలు చేశారు. రైతులపై భారం లేకుండా చేసేందుకు ప్రభుత్వం రూ.500 ఫీజు రద్దు చేసింది. దరఖాస్తు అందిన 15 రోజుల్లోగా సర్వేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించేలా ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది.

❖ ఒక సర్వే నంబరులో ఉన్న రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకుంటే ప్రయోజనం ఉంటుందని సర్వే, రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 31 వరకు అర్జీలు దాఖలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అందిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు సర్వే శాఖ అధికారులు తెలిపారు.

ఇష్టానికి సాధన తోడై..

'సాఫ్ట్'గా జాతీయ జట్టుకు ఎంపిక

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే

క్యాచర్‌గా శిక్షణ పొందుతున్న సాయిహన్విత

శరీరానికి వ్యాయామం, ఆరోగ్యం సమకూరుతాయని బాల్యం నుంచే ఆటలను ఎంచుకుంది. కాలక్రమేణా సాఫ్ట్‌బాల్ ఆటపై ఇష్టం పెంచుకుంది. ఇష్టానికి సాధన తోడైతే ఉన్నతంగా రాణించవచ్చని నిరూపిస్తోంది టి.సాయిహన్విత. ఇప్పటివరకు ఏడుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడంతో పాటు ఈ నెల 15 నుంచి 19 వరకు కోల్‌కతాలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సీనియర్ బాలికల జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున పాల్గొననుంది. రొంపిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరానికి హాజరైంది.

విజయవాడ నగరానికి చెందిన సిటీ కేబుల్ ఆపరేటర్ దంపతుల కుమార్తె అయిన టి. సాయిహన్విత చిన్నతనంలో తన ఆరోగ్య సమస్యను అధిగమించడానికి ఆటలపై దృష్టిసారించింది. సాఫ్ట్‌బాల్‌పై ఇష్టం పెంచుకుని క్యాచర్‌గా నైపుణ్యం పెంచుకోవడానికి ఎక్కడ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినా పాల్గొనేది. పదేళ్లుగా వరుసగా జాతీయ జట్టుకు ఎంపికవుతూ వస్తోంది. 2023లో ఇండియా జట్టుకు ఎంపికై దక్షిణ కొరియాలో ఆడింది. పలుసార్లు క్యాచర్‌గా జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఇప్పటికే పీజీ పూర్తి చేసిన సాయిహన్విత ఆటలాడుతూనే మరోవైపు సివిల్స్ రాయడానికి హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుంటోంది. ఐఏఎస్ సాధించడమే లక్ష్యమని ఆ దిశగా కచ్చితంగా విజయం సాధిస్తానని విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

30 పాఠశాలలకు నోటీసులు

జిల్లాలో 71 బస్సుల తనిఖీ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా వారం రోజులుగా 71 ప్రైవేటు పాఠశాలల బస్సుల్ని తనిఖీ చేశామని, అందులో నిబంధనలు పాటించని 30 పాఠశాలలకు నోటీసులు జారీ చేశామని జిల్లా రవాణా శాఖాధికారి సంజీవకుమార్ తెలిపారు. చిలకలూరిపేట బైపాస్ రహదారి వద్ద ఎంవీఐ గోపాల్‌తో కలిసి బుధవారం 17 పాఠశాలల బస్సుల్ని తనిఖీ చేశామని, అందులో 8 బస్సుల్లో నిబంధనలు పాటించలేదన్నారు. ప్రతి పాఠశాల బస్సులో రవాణా శాఖ సూచించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెండోసారి పట్టుబడితే బస్సులను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

అవకతవకలకు తావుండదిక!

పది పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

నరసరావుపేట, న్యూస్‌టుడే

> జిల్లాలో పరీక్ష కేంద్రాల సంఖ్య: 130
> హాజరయ్యే విద్యార్థులు : 26 వేల మంది (ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి)

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విధానంలో విద్యాశాఖ ఈ ఏడాది మార్పులు, చేర్పులు చేయబోతోంది. అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా పరీక్ష కేంద్రాల్లో పనిచేసే అన్ని స్థాయిల అధికారులు, ఉద్యోగుల నియామకాన్ని రాష్ట్రస్థాయి నుంచి చేపట్టే ఆలోచన చేస్తోంది. తొలిసారి ప్రైవేటు ఉపాధ్యాయుల సేవలు తీసుకోనుంది. ఇన్విజిలేటర్లు, చీఫ్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల నియామకాలు, మూల్యాంకనం విధుల కేటాయింపు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచే జరగనుంది. దీనిపై మంగళవారం రాష్ట్రస్థాయి సమావేశంలో చర్చించారు. ఈ నెల 5న జరిగే మెగా పీటీఎం 3.0లో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధతపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించనున్నారు.

పరీక్ష రాస్తున్న పదోతరగతి విద్యార్థులు

6 నుంచి వంద రోజుల ప్రణాళిక..

పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనకు ఈ నెల 6 నుంచి మార్చి 15 వరకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తారు. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలకు అనుగుణంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడ్లుగా విభజించారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు రోజూ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు స్టడీ అవర్స్, స్లిప్ టెస్టులు నిర్వహించనున్నారు.

నిఘా కళ్లు చూస్తాయ్

చౌకబియ్యం అక్రమాలకు కళ్లెం

గోదాము లోపల సీసీ కెమెరా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల సంస్థ గోదాములు అక్రమాలకు కేంద్రాలుగా మారాయి. ఉన్నతాధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఎన్నో లోపాలు బహిర్గతమయ్యాయి. గోదాముల నుంచి చౌకధరల దుకాణాలకు సరకులు చేరక ముందే బియ్యం, పంచదార, ఇతర రాయితీ సరకులు పక్కదారి పడుతున్నట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది. చౌకబియ్యం అక్రమాలకు కళ్లెం వేసేలా గోదాముల వద్ద నిఘా కళ్ల(సీసీ కెమెరాలు) ఏర్పాటుచేసింది. ఇక నుంచి గోదాముకు వచ్చే.. పోయే సరకుకు సంబంధించిన వాహనాల కదలికలు సీసీ కెమెరాల్లో రికార్డు కానున్నాయి. వాటిని జిల్లా, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కార్యాలయాలతో అనుసంధానం చేశారు. సీసీ కెమెరాలతో గోదాముల్లోని కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

జిల్లాలో గోదాములు : 10 (అచ్చంపేట, రాజుపాలెం, సత్తెనపల్లి, వినుకొండ, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, పెదకూరపాడు, మాచర్ల, గురజాల, నరసరావుపేట)

చౌకధరల దుకాణాలు : 1,289	ప్రతినెలా చౌకధరల దుకాణాల సరఫరా చేసే బియ్యం : 8,800 మెట్రిక్ టన్నులు
బియ్యం కార్డులు : 6,43,453	
పంచదార : 308 మెట్రిక్ టన్నులు	

రాగులు, జొన్నలు, పామాయిల్, మధ్యాహ్న భోజన పథకం సన్న బియ్యం ప్యాకెట్లు గోదాముల నుంచి దుకాణాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు చేరవేస్తారు.

బకాయిల విడుదలకు విజ్ఞప్తి

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌కు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రావాల్సిన సర్‌ఛార్జి బకాయిలు రూ.35.71 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేసినట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆమె మంత్రిని కలిసి మాట్లాడారు. 2022 నుంచి సర్‌ఛార్జి విడుదల చేయలేదన్నారు. గుంటూరు జిల్లాకు రూ.22.34 కోట్లు, పల్నాడు జిల్లాకు రూ.11.19 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.2.18 కోట్లు రావాల్సి ఉందన్నారు. నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటానని మంత్రి సత్యప్రసాద్ హామీ ఇచ్చారని క్రిస్టినా పేర్కొన్నారు.

ఛాంబర్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఉద్యోగులు

డీఎల్‌డీవో కార్యాలయం ప్రారంభానికి సిద్ధం

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఏడు డీఎల్‌డీవో కార్యాలయాలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం ఉదయం 11 గంటలకు చిత్తూరులో డీఎల్‌డీవో కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం వర్చువల్ విధానంలో గుంటూరు జిల్లాపరిషత్తు ప్రాంగణంలోని కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. జడ్పీ సీఈవో జ్యోతిబసు, 'సి' విభాగం పర్యవేక్షణ అధికారి నిర్మల భారతి, సిబ్బంది.. డీఎల్‌డీవో కార్యాలయాన్ని బుధవారం సందర్శించి ఛాంబర్లను పరిశీలించారు.

కాలుష్య కోరల్లో కృష్ణమ్మ

జలాలు కలుషితం

తాగునీటి పథకం వద్ద వ్యర్థాల తెట్టు

మాచవరం, న్యూస్‌టుడే: మండలంలోని రేగులగడ్డ, వేమవరం, గోవిందాపురం నదీతీరంలో రసాయనాల తెట్టు, వ్యర్థాలు కనిపిస్తున్నాయి. నీటి కాలుష్యంతో జీవరాశులకు ముప్పు ఏర్పడింది. గోవిందాపురం వద్ద రెండు పథకాల నుంచి మాచవరం మండలం, పిడుగురాళ్ల పట్టణానికి తాగునీరు సరఫరా అవుతోంది. నీటి కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. దాచేపల్లి, తెలంగాణ రాష్ట్రంలోని వాడపల్లి, దామర్లచర్ల ప్రాంతాల్లోని పరిశ్రమల నుంచి రసాయన వ్యర్థాలు నదిలో చేరినట్లు తెలుస్తోంది.

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, దాచేపల్లి, అమరావతి

అమరావతి వద్ద..

కృష్ణా జలాలు కలుషితం అవుతున్నాయి. దాచేపల్లి పరిసరాల్లో రసాయనాలు కలుస్తుండగా.. అమరావతి వద్ద మురుగు చేరుతోంది. అధికారులు దృష్టి సారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. మును పెన్నడూ లేనిరీతిలో రసాయనాలు నదిలో కలుస్తున్నాయి. ఎవరు? ఎక్కడ? నుంచి తీసుకొస్తున్నారో కూడా అంతుచిక్కడం లేదు. రెండు రాష్ట్రాలను కలిపే వంతెన.. అక్కడే పోలీసు చెక్‌పోస్టు ఉన్నా రాత్రివేళలో ఈ తంతు కానిస్తున్నట్లు తెలుస్తోంది. మొన్నటివరకు సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో భారీగా ప్రవాహం ఉండేది. ప్రస్తుతం గేట్లు మూసేయడంతో ఎగువ నుంచి నీటి ప్రవాహం ఆగిపోయింది. నదిలో పారబోసిన పారిశ్రామిక వ్యర్థాలు దిగువకు వెళ్లకుండా నిల్వ ఉండి కనిపిస్తున్నాయి.

మురుగుతో ముప్పు.. అమరావతి అమరేశ్వరాలయం వద్ద నదీ తీరం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. ఆలయానికి ఎగువ, దిగువన గ్రామం నుంచి వచ్చే మురుగు నదిలో కలుస్తోంది. ధరణికోట, అమరావతి గ్రామాల నుంచి నిత్యం లక్షల లీటర్ల మురుగు చేరుతోంది. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పంప్‌హౌస్‌లు ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. నది కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

నీటి శుద్ధి ప్లాంటులోనూ వ్యర్థాలు.. నది నీటిని తాగునీటికి వాడుకునేలా తంగెడ వంతెన పక్కన శుద్ధి ప్లాంటు ఏర్పాటుచేశారు. నదిలోని రసాయన వ్యర్థాలు ప్లాంటులోకి చేరిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఫిల్టర్ ట్యాంకులో నీరు రంగు మారింది. దీంతో ప్రస్తుతం సరఫరా నిలిపివేశారు.

❖ తంగెడ వద్ద రసాయన తెట్టును పూర్తిగా తొలగించడానికి వైజాగ్ నుంచి నిపుణులను రప్పిస్తున్నాం. సమీప గ్రామాలకు నీటి సరఫరా నిలిపివేశాం. కృష్ణానది బోర్డు అధికారులకు సమాచారం అందించాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

పల్నాడులోనూ పంజా

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

> స్క్రబ్ టైఫస్ కేసులు 11
> ఇద్దరి మృతి

పల్నాడులోనూ చాపకింద నీరులా స్క్రబ్ టైఫస్ కేసులు వెలుగు చూసినట్లు రాష్ట్ర వైద్య ఉన్నతాధికారుల నివేదిక చెబుతోంది. ఇది అంటు వ్యాధి కాకున్నా జిల్లాలో 11 నెలల్లో 11 కేసులంటే అంత తేలిగ్గా తీసుకోకూడదు. ప్రజల్లో వ్యాధిపై అవగాహన లేకపోవడం కేసుల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.

చిన్న పురుగే కదా అని తేలిగ్గా తీసుకుంటే ప్రాణాల మీదకే వస్తుందని రెండు మరణాలను బట్టి తెలుస్తోంది. పురుగు కుట్టిందన్న విషయం.. ఆ వ్యాధి ఏమిటో తెలియక పోవడంతో సరైన చికిత్స అందక మరణించినట్లు వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

నిర్ధారణ పరీక్షలు లేవు

జిల్లాలో 11 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు ఉన్నాయనే విషయం జిల్లా అధికారులకు ఇంత వరకు తెలియకపోవడం గమనార్హం. కారణం ఏమంటే.. వీరంతా గుంటూరులోని సర్వజన ఆసుపత్రి, మంగళగిరి ఎయిమ్స్‌కు చికిత్స నిమిత్తం వెళ్లినప్పుడు అక్కడ చేసిన పరీక్షల్లో ఈ వ్యాధి బయటపడింది. ఇప్పటికీ జిల్లాలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు లేవని.. గుంటూరు జీజీహెచ్‌లో పరీక్షలు చేస్తారని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి తెలిపారు.

☛ వ్యాధికి గురై చనిపోయిన వారిలో యువతి మేకలు మేపుతుంటారని, వృద్ధురాలు పొలం పనులు చేస్తుంటారని వైద్యులు చెబుతున్నారు. అడవులు, పొలాల్లో స్క్రబ్ టైఫస్ పురుగు ఉంటుందని, ఆయా ప్రాంతాల్లోని వారు ఏమైనా కుట్టినట్లు అనిపిస్తే అప్రమత్తం అవ్వాలని సూచిస్తున్నారు.

'జిల్లాలో ప్రస్తుతం యాక్టివ్ స్క్రబ్ టైఫస్ కేసులేమీ లేవు. చనిపోయిన ఇద్దరిలో ఇతర సమస్యలు కూడా ఉన్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తాం' అని డీఎంహెచ్‌వో రవి తెలిపారు.

పక్కాగృహ నిర్మాణాలకు అర్హులెవరో?

14లోపు నిర్ధారణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

దరఖాస్తుదారులను విచారిస్తున్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు

పక్కాగృహ నిర్మాణాలకు ప్రభుత్వ సాయం కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాల్లో అర్హులెవరో తేల్చే కార్యక్రమాన్ని గృహనిర్మాణ సంస్థ అధికారులు బుధవారం నుంచి జిల్లావ్యాప్తంగా ప్రారంభించారు. గత నెలలో చేపట్టిన ఆవాస్ ప్లస్ సర్వేలో ఇంటి నిర్మాణానికి సాయం కోరుకుంటున్న కుటుంబాల ఫొటోలు, వివరాలు నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా 42,007 కుటుంబాలు మంగళవారం నాటికి నమోదయ్యాయి. మిగిలిన వంద, రెండు వందల కుటుంబాల వివరాలనూ ఆన్‌లైన్ చేస్తున్నారు. అన్నింటిని ఈ నెల 14వ తేదీలోపు పరిశీలన చేయాలని గృహనిర్మాణ సంస్థ ఎండీ అరుణ్‌బాబు క్షేత్రస్థాయి అధికారుల్ని ఆదేశించారు. దీంతో అర్హత నిర్ధారణకు గృహనిర్మాణ సంస్థ ఏఈలు ప్రతి ఇంటికి వెళ్తున్నారు.

☛ వివిధ గృహ నిర్మాణాల పథకాల కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొన్ని పక్కాగృహాలకు రూ.2.50 లక్షలు, మరికొన్నింటికి రూ.1.80 లక్షల చొప్పున అందజేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ కుటుంబాలకు మేలు చేసేలా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వేలో నమోదు చేయించారు.

☛ జిల్లాలో అత్యధికంగా నకరికల్లు మండలంలో 6,517, బొల్లాపల్లిలో 2,381, ఈపూరులో 2,227, వినుకొండలో 2,192, నూజెండ్లలో 2,151, రొంపిచర్ల మండలంలో 2,027 కుటుంబాలు ఇంటి నిర్మాణానికి సాయం కావాలని వివరాలు నమోదు చేయించుకున్నాయి.

☛ ప్రతి ఇంటికి ఏఈ వెళ్లి అర్హతను నిర్ధారించనున్నారు. అర్హులకు సాయమందేలా గ్రామసభల్లో తీర్మానాలు చేయనున్నారు. అందుకు అనుగుణంగా మండలాల వారీగా జాబితాలు, డీపీఆర్‌లు రూపకల్పన చేసి నిధుల మంజూరుకు వివరాలు పంపించనున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

బొమ్మలు కొలువై.. విలువలకు నెలవై..

రేపల్లె మండలం నల్లూరు నార్త్‌కు చెందిన గాయత్రీ సేవా హృదయం (వృద్ధాశ్రమం) నిర్వాహకుడు ఆరేమండ రవి కల్యాణ చక్రవర్తి లక్ష బొమ్మలను నాలుగు కంటైనర్లలో ఏర్పాటు చేసి జగన్మోహనం నామకరణం చేశారు. 2016, 2017 సంవత్సరాల్లో తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, అసోం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి బొమ్మలు సేకరించారు. రామాయణం, మహాభారతం, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాలకు సులువుగా అర్థమయ్యేలా బొమ్మల కొలువు రూపొందించారు. స్వాతంత్ర్య సమర యోధులు, పూర్వ కాలంలో ప్రజల వస్త్రధారణ, అప్పట్లో ఉపయోగించిన సంగీత వాయిద్యాలు, వస్తువుల బొమ్మల్ని చూస్తూనే ఆకళింపు చేసుకునేలా కంటైనర్లలో ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు తెనాలి, విజయవాడ, మైసూర్‌లో బొమ్మల ప్రదర్శన ఏర్పాటుచేశారు. భావితరాలకు దేశ ఔనత్యాన్ని, సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలియజేయాలనే ఆకాంక్షతో బొమ్మలు సేకరించానని రవి కల్యాణచక్రవర్తి తెలిపారు. **- న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

కనువిందుగా దివ్య బలిపూజ

ప్రత్యేక ప్రార్థనల్లో చర్చి ఫాదర్లు, బాలబాలికలు

మండలంలోని రెడ్డిపాలెంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చిలో పునీత ఫ్రాన్సిస్ శౌరి మహోత్సవాలు బుధవారం ముగిశాయి. ప్రత్యేక ప్రార్థనల అనంతరం చర్చి ప్రాంగణంలో నల్గొండ పీఠాధిపతి దమన్‌కుమార్ ఆధ్వర్యంలో దివ్య బలిపూజ నిర్వహించారు. సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన, రాత్రి శౌరి విగ్రహాన్ని ఊరేగించారు. **- న్యూస్‌టుడే, బొల్లాపల్లి**

మొక్కజొన్న వేస్తున్నారా... కాస్త ఆలోచించండి

ఈనాడు, అమరావతి

పంటల ఎంపికలో రైతులు అనుసరిస్తున్న విధానాలు కొన్నిసార్లు వారికి ప్రతిబంధకంగా మారుతున్నాయి. అంచనాలకు మించి అధిక విస్తీర్ణంలో ఒకే పంట సాగు చేస్తుండటంతో అనూహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి. ఆశించిన ధరలు దక్కక నష్టాల పాలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇందుకు ఉదాహరణ.. గతేడాది నల్లబర్లీ సాగు. ఈ అనుభవమే ప్రస్తుత రబీలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు ఎదురవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కారణం.. సాగు విస్తీర్ణం అనూహ్యంగా పెరుగుతుండటమే. గత నెల రోజుల నుంచి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొక్కజొన్న విత్తన కొనుగోళ్లు ఊపందుకోవడం గమనార్హం.

వ్యవసాయరంగ నిపుణులు ఏం చెబుతున్నారంటే...

❖ ఏ పంటైనా అధికంగా సాగు చేయడం సరికాదు. దీని వల్ల సరఫరా పెరిగి.. డిమాండ్ పడిపోయి.. ధరలు పతనమయ్యే అవకాశం ఉంటుంది. బహిరంగ మార్కెట్ పరిస్థితుల్ని పరిశీలించి పంటలను ఎంపిక చేయాలి.

❖ 2025-26 సంవత్సరానికి మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400. ప్రస్తుతం మార్కెట్లో దక్కుతున్నది కేవలం రూ.1,600. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి.

❖ అందుకే సాగు విస్తీర్ణాన్ని పరిమితం చేసుకోవాలి. ఐదారు ఎకరాల్లో పంట వేయాలనుకున్నవారు రెండు మూడెకరాలకు తగ్గించుకోవడం ఉత్తమం.

❖ ఖరీఫ్‌లో మన రాష్ట్రంలో మొక్కజొన్న సేద్యం తక్కువే. తెలంగాణలో ఖరీఫ్‌లో బాగా పండింది. మన రాష్ట్రంలోనూ రబీలో విస్తీర్ణం పెరిగితే మార్కెట్ మరింత పతనమయ్యే ప్రమాదం ఉంది.

అధిక విస్తీర్ణంలో సాగు లాభదాయకం కాదు

రబీలో మొక్కజొన్న సాగు హెక్టార్లలో..

జిల్లా	2025	2024
గుంటూరు	19,879	14,710
బాపట్ల	24,163	18,663
పల్నాడు	15,400	3,743

ఈ పంటే ఎందుకంటే...

గత మూడేళ్లుగా మొక్కజొన్నకు మంచి ధర దక్కుతోంది. క్వింటా రూ.2 వేలకు తగ్గకుండా రేటు లభిస్తోంది. ఈ పంటకు అత్యంత ప్రమాదకారి అయిన కత్తెర పురుగు బెడద కూడా కనిపించడం లేదు. మిరప, పత్తి, శనగ, కంది, మినుములకు ధరల సమస్య ఉంది. ఈ నేపథ్యంలో రబీలో మొక్కజొన్నను రైతులు ఎంచుకుంటున్నారు. అధిక ఉత్పత్తి వల్లనే డిమాండ్ పడిపోతోంది. ప్రస్తుత రబీ పంట చేతికొచ్చే సమయానికి మరిన్ని నిల్వలు ఉంటాయి. ఈ నేపథ్యంలోనే మొక్కజొన్న విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

(c) eenadu

గుడి ప్రాకారం నిర్మాణానికి రూ.2.66 కోట్లు

వినుకొండ: వినుకొండలో రామలింగేశ్వరస్వామి గుడి ప్రాకారం నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.66 కోట్లు మంజూరు చేసింది. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులుకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంపిన లేఖలో వివరాలు పేర్కొన్నారు. భక్తుల వారాళాలు రూ.1.34 కోట్లు కలిపి మొత్తం రూ.4కోట్లతో ఆలయ ప్రాకారం నిర్మాణం పూర్తి చేయనున్నారు.

గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు

నెంబర్.1289/E4/2025 **పత్రికా ప్రకటన** తేదీ: 04.12.2025

వైద్య విద్య సంచాలకులు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క పరిపాలనా నియంత్రణలో గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు నందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన "Course Coordinator for NELS SKILL CENTER" (One Post) నందు నియామకం కొరకు ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు వారి ద్వారా ప్రకటన విడుదల చేయడమైనది.

వివరాల కోసము దయచేసి http://gunturmedicalcollege.edu.in వెబ్‌సైట్‌ను సందర్శించండి. దరఖాస్తులు స్వీకరించబడు తేదీ: 04.12.2025 నుండి ది:10.12.2025, దరఖాస్తు రుసుము: రూ.500/-లు

సం/- డా.యన్.వి.సుందరాచారి,
ప్రిన్సిపల్, గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా** లక్ష్మీపురం బ్రాంచ్

డోర్ నెం.5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు -522007. ఫోన్ : 0863-2272003. Mail:lakshm@bankofbaroda.com

స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 8(1)వ నిబంధన క్రింద స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12) లోని రూలు 3 ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ [illegible]

దస్తావేజు నెం.11841/2015 (ప్రకారం) తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి మునిసిపాలిటీ, రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్, గాంధీపురం-3 గ్రామము ఏరియా, ఆర్.యస్. నెం.266/బి, మునిసిపల్ పాత వార్డు నెం.31, కొత్త వార్డు నెం.12, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.61585, డోరు నెం.77-2-27 లోని 249 చ॥గ॥ల విస్తీర్ణము అందులో నిర్మించిన రెసిడెన్షియల్ పూరి ఇంటికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : రోడ్డు – 42 అ॥; దక్షిణం : బొక్కా శ్రీనివాసరావు యొక్క ఇల్లు – 54 అ॥, పడమర : బొక్కా శ్రీనివాసరావు యొక్క ఇల్లు – 41 అ॥, ఉత్తరం : తాటి భాస్కరమ్మ యొక్క ఇల్లు – 54 అ॥.

స్థలం : గుంటూరు, తేదీ : 28-11-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరు.

పగలు రెక్కీ.. రాత్రి చోరీ!

రెండేళ్లలో 261 నియంత్రికల ధ్వంసం

● మండాది గ్రామానికి చెందిన రైతు రాజశేఖర్‌రెడ్డి ఏడాది కిందట ఏడెకరాల్లో మిర్చి సాగు చేశారు. పంట కాపు దశలో ఉండగా.. నియంత్రిక చోరీకి గురైంది. మోటారు పనిచేయక, పంటకు నీరందక ఎండిపోయింది. సుమారు రూ.4 లక్షల వరకు నష్టపోయినట్లు రైతులు తెలిపారు. ఇప్పటివరకు కొత్త నియంత్రికను అమర్చలేదని వాపోయారు.

● రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన మల్లయ్య పొలంలోని మోటారు కేబుల్ వైరు నెలకోసారి చొప్పున పంట కాలంలో పదిసార్లు చోరీకి గురైంది. చోరీ జరిగిన ప్రతి సారి రూ.3 వేల చొప్పున నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, రెంటచింతల, న్యూస్‌టుడే: మాచర్ల నియోజకవర్గంలో నియంత్రికల చోరీలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. నిత్యం ఏదోఒక గ్రామంలో చోరీలు జరుగుతూనే ఉన్నాయి. వెల్దుర్తి, దుర్గి, మాచర్ల మండలాల్లో ఎక్కువ మంది రైతులు బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. బోర్ల వద్ద ఏర్పాటు చేసిన నియంత్రికలను ధ్వంసం చేసి, దానిలోని విలువైన రాగి తీగ, ఆయిల్‌ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరిస్తున్నారు. రెండేళ్లలో 261 నియంత్రికలు చోరీకి గురయ్యాయి. పోలీసులు 180 కేసులు నమోదు చేశారు. 80 నియంత్రికలు మాత్రమే తిరిగి అధికారులు సరఫరా చేశారు. మిగతా రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

ధ్వంసమైన నియంత్రిక

దిమ్మెపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లే లక్ష్యం

గుర్తుతెలియని వ్యక్తులు పగటి పూట రెక్కీ నిర్వహిస్తూ నియంత్రికలను ఎంపిక చేసుకుంటున్నారని, రాత్రిపూట మాటువేసి వాటిని ధ్వంసం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు చోరీ ఘటనలు పరిశీలిస్తే దిమ్మెపైన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లనే దొంగలు ఎంపిక చేసుకున్నారు. నియంత్రికలను కర్రల సహాయంతో కిందకు దొర్లించేస్తున్నారు. అనంతరం మోటార్ల కేబుల్ వైర్లు, నియంత్రికలోని రాగి తీగ, ఆయిల్‌ను ఎత్తుకెళ్లి అమ్ముకుంటున్నారు. నియంత్రికలను విద్యుత్తు స్తంభాలకు అమర్చుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. దొంగలను గుర్తించేందుకు ఎలాంటి ఆధారాలు దొరక్కపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది.

● చోరీలపై మాచర్ల ఏడీ రామయ్య మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. దొంగలు రూ.10 వేలకు ఆశపడి రూ.1.45 లక్షల విలువచేసే నియంత్రికను ధ్వంసం చేస్తున్నారన్నారు. పంటలకు నీరందకుండా రైతును నష్టపరుస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో, పొలాల్లో అపరిచితులు తిరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన రైతులకు సూచించారు.

పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయం

నేడు శిడిమాను ఊరేగింపు

గురజాల, న్యూస్‌టుడే: పల్నాటి ప్రజల ఆరాధ్యదైవంగా భాసిల్లుతున్న పాతపాటేశ్వరి తిరునాళ్ల వైభవంగా జరుగుతోంది. వేడుకల్లో ముఖ్యమైన శిడిమాను ఊరేగింపు గురువారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి తిరునాళ్ల బియ్యం కొలతతో గత ఆదివారం ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం గ్రామోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఆలయ పూజారి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ ఈవో పూర్ణచంద్రరావు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లడ్డూ ప్రసాదాలు అందిస్తున్నారు. శుక్రవారం నుంచి తెలుగు రాష్ట్రాల పరిధిలో ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు రైతు కమిటీ సభ్యులు తెలిపారు.

అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి

వినుకొండ, న్యూస్‌టుడే: పాఠశాలల బస్సుల భద్రతపై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు నరసరావుపేట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శివనాగేశ్వరరావు తెలిపారు. వినుకొండ ఎన్నెస్పీ గ్రౌండ్‌లో బుధవారం సహాయ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, వంశీకృష్ణతో కలిసి పాఠశాల బస్సులను తనిఖీ చేశారు. డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకోసం తిరిగే బస్సులు 470 ఉన్నాయని, అందులో ఇప్పటి వరకు 350 బస్సులను తనిఖీ చేసి లోపాలున్న వాటి యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారం రోజులలో వాటిని పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. గురువారం నాటికి అన్ని బస్సుల తనిఖీ పూర్తి చేస్తామని, ప్రతి బస్సులో అగ్ని ప్రమాదక పరికరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అత్యవసర ద్వారంతో పాటు ప్రమాదం జరిగినప్పుడు బస్సు అద్దాలు పగలగొట్టడానికి వినియోగించే సుత్తి అందుబాటులో ఉండాలన్నారు. వేగం 60కి మించకూడదని, వాహనం నడుపుతున్నప్పుడు డ్రైవర్ సెల్‌ఫోన్ వాడకూడదని, ప్రథమ చికిత్స కిట్ బస్సులో ఉండాలని ఆయన సూచించారు.

అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శివనాగేశ్వరరావు తదితరులు

చంద్రబాబు రైతు బిడ్డ.. జగన్ ఫ్యాక్షన్ బిడ్డ

ఈపూరు, న్యూస్‌టుడే: రైతును రాజును చేసేలా, వారి తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా పని చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుబిడ్డగా పేరు తెచ్చుకున్నారని, జగన్ వైకాపా పాలనలో అవినీతి అక్రమాలు, అరాచకాలతో జగన్ ఫ్యాక్షన్ బిడ్డగా ప్రజల మనసులో నిలిచారని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం గోపువారిపాలెం గ్రామంలో బుధవారం జరిగిన చేరికల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతోందని, డ్రోన్లు, బిందుసేద్యం, ఇతర ఆధునిక సాంకేతిక పరికరాలు రాయితీపై అందజేస్తోందన్నారు. అక్రమాస్తుల కేసుల విచారణ ముందుకు సాగకుండా, విచారణకు హాజరుకాకుండా జగన్ తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో జేడీసీసీబీ బ్యాంకు వైస్‌చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన జిల్లా నాయకులు శ్రీనివాసరావు, రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ రాపర్ల జగ్గారావు, తెదేపా మండల అధ్యక్షుడు పాపర్ల మురళి, గోవిందునాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వైద్యులకు సంబంధం లేదని రాసిస్తే ఆపరేషన్ చేస్తా

గర్భిణి కుటుంబ సభ్యులతో ప్రభుత్వ వైద్యురాలు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: 'బిడ్డ ఏమైనా అయితే వైద్యులకు సంబంధం లేదని రాసిస్తే.. వచ్చి ఆపరేషన్ చేస్తా' అంటూ గర్భిణి కుటుంబ సభ్యులతో పల్నాడు జిల్లా సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఆడిన ఫోన్ సంభాషణ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బెల్లంకొండకు చెందిన గర్భిణి షేక్ అస్మా(24)కు ఉమ్మనీరు పోవడంతో మంగళవారం రాత్రి 8.30 గంటలకు సత్తెనపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఓపీ రాయించుకుని వార్డులోకి తీసుకెళ్లి స్టాఫ్ నర్సు వైద్యురాలికి ఫోన్లో సమాచారం ఇచ్చారు. 'ఉమ్మనీరు లీకయితే పుట్టిన శిశువు ఎండిపోతాడు. బాక్సులో పెట్టాలి. అది ఆసుపత్రిలో లేదు' అని ఫోన్లోనే సమాధానం ఇచ్చారు. వైద్యులకు సంబంధం లేదని రాసివ్వాలని చెప్పడంతో చేసేది లేక వారు ఆమెను పిడుగురాళ్లలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆపరేషన్ చేయగా తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

స్త్రీనిధి అక్రమాలపై ఆరా

ఈనాడు కథనానికి స్పందన

అమరావతి, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో స్త్రీనిధి రుణాలను కొందరు వెలుగు సిబ్బంది, వీవోఏలు పక్కదారి పట్టించారు. మహిళల ఖాతాల్లో జమ చేయకుండా సొమ్మును సొంతానికి వాడుకున్నారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన వరుస కథనాలకు అధికారులు స్పందించారు. బుధవారం అమరావతి మండలం దిడుగు పర్యటనకు వచ్చిన కలెక్టర్ కృతికాశుక్లా దీనిపై వెలుగు అధికారులతో మాట్లాడారు. అక్రమాలకు పాల్పడిన ఇద్దరు సిబ్బందిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మిగతా వారిపైనా చర్యలు తీసుకుంటామన్నారు. నగదు రికవరీ చేసి, మహిళల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీఎం ఉషశ్రీకి సూచించారు. రికవరీ తర్వాత మహిళలకు స్త్రీనిధి రుణాలు అందుతాయని కలెక్టర్ హామీ ఇచ్చారు.

100 రోజుల ప్రణాళిక అమలు చేయాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా 100 రోజుల ప్రణాళిక కచ్చితంగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ తెలిపారు. బుధవారం శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయాన్ని సందర్శించారు. విద్యార్థులకు ఒనగూరే ప్రయోజనాలు గురించి వివరించారు అదే విధంగా పీఎంశ్రీ నిధులతో పాఠశాల్లో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను చూశారు. మధ్యాహ్న భోజనానికి అవసరం అయ్యే ఆకు కూరలు, ఇతర కూరగాయలను సాగు చేయాలని సూచించారు. పాఠశాల్లోని పాల్ ల్యాబ్‌ను కూడా పరిశీలించారు. అనంతరం జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు పాఠశాల నుంచి సిద్ధం అవుతున్న 36 మంది విద్యార్థులకు హాల్ టికెట్లను డీఈవో అందజేశారు. కార్యక్రమంలో ఏఎంవో పూర్ణచంద్రరావు, ఎంఈవో-2 పి. లలితకుమారి, ప్రధానోపాధ్యాయిని బొడ్డపాటి విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయుడు బీవీ నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, కొడాలి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి హాల్‌టికెట్ అందజేస్తున్న డీఈవో చంద్రకళ

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నూజండ్ల, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సీతారాంపురం అమ్మాయి దూపాటి శ్రావణి ఎంపికైంది. బుధవారం పాఠశాల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఎంఈవో రవిచంద్ర మాట్లాడుతూ సీతారాంపురం ఉన్నత పాఠశాల్లో చదివిన క్రీడాకారిణి జాతీయ స్థాయికి వెళ్లడం అభినందనీయమన్నారు. గత ఏడాది ఈ పాఠశాల్లోనే పదో తరగతిలో 546 మార్కులు సాధించి మంచి పేరు తీసుకొచ్చిందని, ఎస్‌జీఎఫ్ఐ ఎంపికలో అండర్ 19 విభాగంలో కబడ్డీలో ఆంధ్రా జట్టు తరపున జాతీయ స్థాయిలో ఆడనుండటం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఎంఈవో రూ.2 వేలు, హెచ్ఎం కామేశ్వరశర్మ, ప్రసాద్, భారతీరాణిలు కలిసి రూ.5 వేలు బహుమతిగా అందజేశారు. పీఈటీ విజయ సురేఖర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారిణి శ్రావణిని సన్మానిస్తున్న ఎంఈవో

విదేశీ దంపతులకు బాలిక దత్తత

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న రెండేళ్ల బాలికను అమెరికాకు చెందిన దంపతులు దత్తత తీసుకున్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలిక అమరప్రగతిని కలెక్టర్ కృతికా శుక్లా అప్పగించి ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 21 ఏళ్లు వచ్చేవరకు బాలిక సంరక్షణ బాధ్యత దత్తత తీసుకున్న వారిపై ఉంటుందన్నారు. మూడేళ్ల పాటు నెలకోసారి, తర్వాత ఏడాదికోసారి సంరక్షణపై సమీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా, శిశుసంక్షేమ శాఖ అధికారిణి ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం.కుమారి, డీసీపీవో శౌరిరాజు తదితరులు పాల్గొన్నారు.

దత్తత తీసుకున్న వారితో కలెక్టర్ కృతికా శుక్లా, అధికారులు

లోకకల్యాణానికే హనుమత్ వ్రతాలు

హనుమత్ వ్రతంలో దంపతులు

వినుకొండ: మార్గశిర మాసం శుద్ధ త్రయోదశిని పురస్కరించుకుని బుధవారం గుంటి ఆంజనేయస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతాలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపైన కూర్చోగా జయచంద్రాచార్యులు వేద మంత్రోచ్ఛరణ నిర్వహించారు. ఏటా ఇదే రోజు ఆలయ వార్షికోత్సవం సందర్భంగా లోకకల్యాణార్థం గుడిలో వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన పూజారి ఆనందాచార్యులు తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కృష్ణానదిలో వ్యర్థాల తొలగింపు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం తంగెడ వంతెన వద్ద కృష్ణానదిలో కాలుష్యం తెట్టుపై గత నెల 30న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ కృతికా శుక్లా, ఆర్డీవో మురళీకృష్ణ ఆదేశాల మేరకు కాలుష్య నివారణ చర్యలు చేపట్టారు. కాలుష్య నియంత్రణ బోర్డు, భూగర్భ గనుల శాఖ అధికారులు నదిలోని నీటి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. బుధవారం నుంచి స్థానిక సిబ్బంది పడవల సహాయంతో నదిలోని వ్యర్థాలను తొలగించే పనులు చేపట్టారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షించారు.

లారీలు అడ్డుకున్నారని దత్తస్వాముల నిరసన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఆలయ నిర్మాణానికి గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న రెండు లారీలను మద్దిరాల ఏఎంఆర్ చెక్‌పోస్టు సిబ్బంది అడ్డుకోవడంతో బుధవారం దత్తస్వాములు నిరసన తెలిపారు. బుధవారం రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విగ్రహాలు, ఆలయాలకు తరలించే రాళ్లకు ఏఎంఆర్ చెక్‌పోస్టు వద్ద బిల్లులతో పని లేకుండా మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలో ఉన్న ప్రసిద్ధి చెందిన షిరిడీసాయి ఆలయం వద్ద దత్తసాయి ఏకశిలా విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. పటిష్ఠంగా నిర్మించేందుకు గ్రానైట్ రాళ్లను వినియోగిస్తున్నారు. ఏఎంఆర్ చెక్‌పోస్టు సంస్థ సిబ్బంది అడ్డుకోవడంతో వివాదం నెలకొంది. రహదారిపై స్వాములు బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి లారీలు పంపించేలా చర్యలు చేపట్టారు.

మద్దిరాల చెక్‌పోస్టు వద్ద నిరసన తెలుపుతున్న దత్తస్వాములు

ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

వినుకొండ రూరల్: ఈనెల 5, 6 తేదీల్లో జరిగే క్యాస్ ప్రోగ్రాంపై ముందస్తుగా డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. అన్ని విభాగాలను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. వైద్య సిబ్బంది, కార్మికులు విధులు బాధ్యతగా నిర్వహించాలని చెప్పారు.

వాలీబాల్ విజేత బాపట్ల

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: రెడ్డిపాలెం గ్రామంలో శౌరి మహోత్సవాల సందర్భంగా మూడు రోజులుగా కొనసాగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. బాపట్ల జట్టు విజేతగా నిలవగా, బేతపూడి జట్టు రెండో స్థానం, మాచవరం జట్టు మూడో స్థానంలో నిలిచాయి. క్రీడల నిర్వహణ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, ప్రకాష్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలను తిలకించేందుకు సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, క్రీడా అభిమానులు తరలివచ్చారు.

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, రిటైల్ ధర - 159, చికెన్ విత్‌స్కిన్ - 231, చికెన్ స్కిన్‌లెస్ - 262.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 140, 149, 160 చికెన్ విత్ స్కిన్ - 268 చికెన్ స్కిన్‌లెస్ - 278.

బావమరిదిపై కత్తితో దాడి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పూటుగా మద్యం తాగిన బావ బావమరుదులు కుటుంబ కలహాలను గుర్తుచేసుకుని ఘర్షణకు దిగారు. బావ కత్తితో బావమరిదిపై దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటన బుధవారం రాత్రి మాచర్లలోని రింగురోడ్డు సెంటర్లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. పట్టణంలోని కోడెల శివప్రసాద్ కాలనీలో నివాసముండే రాజానాయక్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం తన బావ దినేష్‌తో కలిసి పూటుగా మద్యం తాగాడు. అనంతరం ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగారు. పాత కక్షలను మనసులో పెట్టుకుని, ఆగ్రహానికి గురైన దినేష్ కత్తితో రాజానాయక్‌పై దాడి చేశాడు. దీంతో ముఖం, చేతులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పత్తి కొనుగోలు కేంద్రాల పరిశీలన

సత్తెనపల్లి: పట్టణంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను సీసీఐ విజిలెన్స్ విభాగం అధికారి సంతోష్‌కుమార్, మార్కెటింగ్ శాఖ ఏడీ ఉపేంద్రకుమార్ బుధవారం తనిఖీ చేశారు. స్లాట్ల బుకింగ్, పత్తి కొనుగోలు తీరును పరిశీలించారు. నిర్దేశించిన మేరకు పత్తి కొనుగోళ్లు ఎందుకు చేయడం లేదంటూ బయర్లను ప్రశ్నించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT.వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

కొలనుకొండ, జయభేరి క్యాపిటల్ సమీపంలో 1000 Sq.Yards గజాలు Site 10,000+Sq.Ft విల్లా అమ్మకమునకు కలదు. నోబ్రోకర్స్ Ph.99662 28370.

JOBS

Wanted area SalesManager. Qua:Inter/Degre. Min Exp. 2Yrs in building Material Industry. Sal: 25K. Ema Timbers, Gnt. 9989920203.

Need Supervisor for Mirchi Business - Godown - Pls contact: 9032431999.

Wanted Qualified Primary Teachers, Helpers & Receptionist. English fluency is must. Montessori EM School, GNT. 8121400100.

Wanted Office asst. (male) Qua: Any Degree with Computer knowledge. Maxmuller Publication Guntur. 9494161313.

హోటల్ కుంభకర్ణ, కొరిటిపాడు, గుంటూరు రూమ్ సర్వీస్ బాయ్స్ (ఉ॥8-సా॥6) హౌస్ కీపింగ్ స్టాఫ్ (M) (ఉ॥8-సా॥5) సెక్యూరిటీ గార్డ్స్ (సా॥6-ఉ-॥6) కావలెను. ✆ 80564 30833.

R.K. ఇంజనీరింగ్ కాలేజీ వారికి బస్ డ్రైవర్స్ కావలెను. కంకిపాడు, ఎనికేపాడు, నందిగామ, మంగళగిరి ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర కేతనకొండ, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. 97014 73399.

మహానాడు మీడియా, గుంటూరులో పనిచేయుటకు "వీడియో ఎడిటర్" కావలెను. Ph: 73372 22004.

గుంటూరు సిటీలోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్, రూమ్‌బాయ్స్ కావలెను. 81858 26270, 83097 92186.

గుంటూరు, కొత్తపేట ఇంటి వద్ద పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలకు ప్రాధాన్యత. వసతి సౌకర్యం కలదు. 98661 32826, 94411 21025.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ గుంటూరు, మంగళగిరి నందు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 15K-16K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూవీలర్ తప్పనిసరి. అనుభవమున్న వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

జగన్ మోహన్ రైస్ మిల్లులో రైస్ డెలివరి చేయుటకు 2&3 వీలర్ వచ్చినవారు డెలివరి బాయ్స్ కావలెను. ✆ 93464 92827 & 98851 98095.

తెనాలిలోని ప్రముఖ సంస్థకు Tallyలో అకౌంట్స్ చేయగలిగిన అకౌంటెంట్స్ (M/F) కావలెను. కొత్తవారికి కూడా అవకాశం. ✆ 98483 42241.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K. ✆ 8977639662, 8977639663.

చీరాల పట్టణంలో నూతనంగా ప్రారంభంకానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను. ఆసక్తిగల వారు ✆ 98668 99390.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

మత్తుతో జీవితం నాశనం

గోడపత్రిక ఆవిష్కరణలో డీఆర్వో మురళి తదితరులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం నాశనం అవుతుందని, దానికి దూరంగా ఉండాలని డీఆర్వో మురళి అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ కృషిని అభినందించారు సంఘం జిల్లా కార్యదర్శి సుభాని, మల్లికార్జున్, రాంబాబు, రవి, నవీన్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్వ్రతం

నూజండ్ల, న్యూస్‌టుడే: హనుమద్వ్రతాన్ని బుధవారం మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూజండ్ల, ఐనవోలు, రవ్వారం, అప్పాపురం ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి మాలధారులు పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. నిమ్మకాయలతో అలంకరణ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. నూజండ్ల గ్రూపు దేవాలయాల ప్రధాన అర్చకులు క్రోసూరి రామ్మోహనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అలంకరణలో ఆంజనేయస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008146652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం జాలయ్య కాలనీలో మురుగు కాలువ సరిగా శుభ్రం చేయడం లేదు. దోమలు అధికంగా ఉన్నాయి. - **రాము** ✔ కాలువలో పూడిక తీసి దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటాం. - **రమణారావు, పారిశుద్ధ్య అధికారి.** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

మాట్లాడుతున్న అధికారులు వరదా సుబ్బారావు, సిద్దలింగమూర్తి

మౌలిక వసతులు, ఉపాధి కల్పిస్తాం

నూజండ్ల: కమ్మవారిపాలెం యానాది కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు అందరికీ ఉపాధి కల్పిస్తామని ఓఎస్‌డీ వరదా సుబ్బారావు, డ్వామా పీడీ సిద్దలింగమూర్తి అన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు దత్తత తీసుకున్న కాలనీలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు, ఇంకా చేయాల్సిన పనులపై బుధవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాలనీలో ఉన్న వారందరికీ ఆధార్, రేషన్ కార్డులు వెంటనే అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇళ్ల పట్టాలు, పక్కా వసతి గృహాలపై సమీక్ష నిర్వహించారు. డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి పొదుపు, రుణాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి పథకాన్ని నూరుశాతం ఉపయోగపడే విధంగా చూడాలన్నారు. పనులు వేగవంతం కాకపోతే ఆయా శాఖల వారు బాధ్యులు అవుతారన్నారు. ఎంపీడీవో ఉమాదేవి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు, కంచుమాటి నరేష్, ఏపీవో ఆంజనేయరాజు, ఏఈ యలమంద, ఆర్ఐ సైదా, ప్రభుదాసు పాల్గొన్నారు.

కరెంటు తీగలు కాటేస్తున్నాయ్..!

న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్, చిలకలూరిపేట గ్రామీణ

వెలుగునిస్తున్న విద్యుత్తు కొన్ని కుటుంబాల్లో చీకటి నింపుతోంది. జిల్లాలో పలువురు అజాగ్రత్త, నిర్లక్ష్యం, అవగాహనలేమితో ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇటీవల త్రిపురాంతకం మండలంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు చనిపోయారు. నెలక్రితం జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు వాటర్ హీటర్ షాక్ కొట్టి ఒకరు మృతి చెందారు. మరో ఘటనలో భవనం పక్కన చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్తు తీగలు తగిలి ఒకరికి గాయాలయ్యాయి. రెండేళ్ల క్రితం నరసరావుపేట మండలంలో ఓ సినీనటుడు పుట్టిన రోజు సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్తు తీగలకు తగిలి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇలాంటి ఘటనలు డిసెంబరు, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగల నేపథ్యంలో జిల్లా వాసులను కలవరపెడుతున్నాయి.

కారణాలు అనేకం..

విద్యుత్తు ప్రమాదాలకు అనేక కారణాలు ఉంటున్నాయి. పొలాల వద్ద విద్యుత్తు కంచెల ద్వారా తరచూ జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కొన్నిసార్లు పశువులు సైతం మృతి చెందుతున్నాయి. శుభకార్యాలకు విద్యుత్తు లైట్లు, ఇతర ఏర్పాట్లు చేసే క్రమంలో కొన్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. విద్యుత్తు అధికారుల ప్రమేయం లేకుండా కొందరు స్తంభాలు ఎక్కడం, మరమ్మతులు చేయడం లాంటివి చేస్తున్నారు. మరికొందరు అజాగ్రత్తగా ఫ్లెక్సీలు కట్టడం, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఏటా డిసెంబరు, జనవరి మాసాల్లో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగ సందర్భంగా కటౌట్లు, ఫ్లెక్సీలు కట్టే సమయంలో ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి.

కలవరపెడుతున్న విద్యుత్తు ప్రమాదాలు
గాల్లో కలుస్తున్న ప్రాణాలు

ఈ జాగ్రత్తలతో మేలు

పట్టణాలు, గ్రామాల్లో 11కేవీ, 33కేవీ విద్యుత్తు లైన్ల కింద ఫ్లెక్సీలు, స్టార్లు ఏర్పాటు చేయకూడదు. ఇనుప కడ్డీలతో చేసిన పరికరాలతో స్టార్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్త వహించాలి. విద్యుత్తుకు సంబంధించి పనులు చేసేటప్పుడు తమ పరిధిలోని ఆ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. వారి పర్యవేక్షణలోనే పనులు చేసుకోవాలి. మరమ్మతులు, తదితర పనులు చేసేటప్పుడు ఎల్‌సీ తీసుకోవాలి. పండగల సమయంలో తాత్కాలిక విద్యుత్తు సరఫరాకు అనుమతి పొందాలి. ప్రైవేటు వ్యక్తులు స్తంభాలు ఎక్కి విద్యుత్తు కనెక్షన్ ఇవ్వడం, నియంత్రికల వద్ద మరమ్మతులు చేయడం, విద్యుత్తు తీగల సరఫరా నిలిపేయడం వంటివి చేయకూడదు.

అప్రమత్తంగా ఉండాలి: ప్రత్తిపాటి విజయ్‌కుమార్, ఎస్ఈ

విద్యుత్తు విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సొంత ప్రయత్నాలు చేయకూడదు. ఫ్లెక్సీలు, స్టార్లు విద్యుత్తు అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేసుకోవాలి. ప్రైవేటు వ్యక్తులతో మరమ్మతులు, సరఫరా లాంటి పనులు చేయకూడదు. ప్రమాదాలకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతి లేనివి ఏర్పాటు చేస్తే పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ యాక్ట్ కింద జరిమానా విధిస్తాం.

బాబూ రాజేంద్రప్రసాద్ ఆదర్శప్రాయుడు

రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న హెచ్‌ఎం, విద్యార్థులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: రాష్ట్రపతిగా సేవలందించిన బాబూ రాజేంద్రప్రసాద్ ఆదర్శప్రాయుడని ఉపాధ్యాయుడు గురులింగం ఉన్నారు. ఆయన జయంతి పురస్కరించుకుని బుధవారం కేసనపల్లి మెయిన్ పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

✦ నూజండ్ల, న్యూస్‌టుడే: పెద్దవరం పాఠశాల్లో రాజేంద్రప్రసాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని నివాళులర్పించారు.

ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న మురళీకృష్ణ

నూజండ్ల: ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవడం ద్వారానే అభివృద్ధి సాధ్యం అవుతుందని వినుకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ మురళీకృష్ణ అన్నారు. మారెళ్లవారిపాలెంలో బుధవారం అవగాహనా సదస్సులో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా వస్తున్న రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఎంపీడీవో ఉమాదేవి, సొసైటీ ఛైర్మన్ బచ్చు అంజిరెడ్డి, మండల తెదేపా అధ్యక్షుడు గంగినేని బాబు తదితరులు పాల్గొన్నారు.

17న పింఛనుదారులకు సత్కారం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పింఛను పొందుతున్న 75 ఏళ్లు దాటిన వారిని సత్కరించారు. 1949-50 సంవత్సరాల్లో జన్మించిన 67 మంది పింఛనుదారులను సంఘం నేతలు గుర్తించారు. వారికి ఈనెల 17న పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా సత్కరించనున్నారు. ఈమేరకు పింఛనుదారుల కుటుంబసభ్యులు, బంధువులకు ఆహ్వానం పలికారు. తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎం.సుబ్బారావు, కార్యదర్శి ఆదెయ్య, కోశాధికారి ఎమ్ఎస్ఆర్కే ప్రసాద్‌లు తెలిపారు.

విద్యార్థి సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: భారత విద్యార్థి సమాఖ్య పట్టణ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోటప్పకొండ రోడ్డులోని సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షుడిగా ఆనంద్, కార్యదర్శిగా శ్రావణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ సాయికుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎంవీఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులో బుధవారం పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రూ.కోటి ఖర్చు చేసి.. నిర్మాణం ఆపేసి..!

చిలకలూరిపేట బీఆర్‌ఐజీ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి గత ప్రభుత్వంలో రూ.1.50 కోట్ల నిధులతో భవన నిర్మాణం చేపట్టారు. రూ.కోటి వరకు ఖర్చు చేశారు. గదుల నిర్మాణం, పూత పనులు చేపట్టాల్సి ఉండగా పనులు ఆపేశారు. ఆ భవనంలో కొంత మంది ఆకతాయిలు మద్యం తాగి ఖాళీ సీసాలు అక్కడే పడేస్తున్నారు. పిచ్చి మొక్కలు పెరిగి అల్లుకుపోయాయి. పశువులు, గొర్రెలు వెళ్లడంతో భవనం లోపల దెబ్బతింది. ఈ పాఠశాలలో 6 నుంచి 10 తరగతి వరకు 365 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి గదులు సరిపోవడం లేదు. పాఠశాల అదనపు గదులు నిర్మాణం పూర్తిచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. అందుబాటులోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నిధులు మంజూరైతే భవనం పనులు పూర్తిచేస్తామని పురపాలకసంఘ డీఈ రహీం చెప్పారు. - న్యూస్‌టుడే, పండరీపురం(చిలకలూరిపేట పట్టణం)

ఆహ్లాదం.. అందనంత దూరం

ఉద్యానవనాల్లో ప్రజలకు ఆహ్లాదం కరవైంది. 2018లో అప్పటి శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు ప్రత్యేక చొరవతో పట్టణంలో రూ.43 లక్షలతో పార్కును ఏర్పాటు చేశారు. బరంపేటలోని ఈ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ పార్కులో నిర్వహణ లేక అధ్వానంగా తయారైంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉద్యానవనంలో కొన్ని పరికరాలు మూలకు చేరాయి. జారుడు బల్లలు రంధ్రాలు పడి, వ్యాయామ పరికరాలు విరిగి దర్శనమిస్తున్నాయి. మరమ్మతులు చేసుకోవడానికి ప్రయత్నించినా, పార్కు కమిటీ సభ్యులు అనుమతి ఇవ్వడంలేదని వ్యాయామానికి వచ్చిన నడకదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి బాగు చేయించాలని కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ డీఈ రఫీ మాట్లాడుతూ ఉద్యానవన పరికరాల మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు చేయడానికి రూ.5 లక్షలు నిధులు అంచనా వేశామని, కౌన్సిల్ ఆమోదం తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

అధ్వాన దారి.. ప్రమాదకరంగా మారి

మండలంలోని వినుకొండ బైపాస్ నుంచి సత్తెనపల్లి ప్రధానరహదారి వరకు రింగ్ రోడ్డు మార్గం గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ఓవర్ లోడుతో వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డుపై గుంతలు పడుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. గుంతల కారణంగా ద్విచక్ర వాహనాలు, కార్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందని, రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవటంలేదంటున్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్‌డీ నాగానంద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మరమ్మతులు చేయిస్తామని, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

పదిలో ర్యాంకు కొట్టు.. బహుమతి పట్టు

వినుకొండ, న్యూస్‌టుడే: పదోతరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు నగదు బహుమతులను ప్రకటించారు. తన కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది నిర్వహించే పరీక్షల్లో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన వారికి వరుసగా రూ.3లక్షలు, 2లక్షలు, లక్ష నగదు ఇస్తానని చెప్పారు. శతశాతం మార్కులు సాధిస్తే బోధించిన ఉపాధ్యాయులకు రూ.లక్ష వంతున అందజేస్తానని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, శివశక్తిలీలా అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ జి.లీలావతి, ఎంఈవో జప్రల్లా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చిగురుపాటి సేవలు మరువలేనివి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు జీవీ, చదలవాడ

రొంపిచర్ల,న్యూస్‌టుడే: పరగటిచర్ల గ్రామానికి, రొంపిచర్ల మండలానికి చిగురుపాటి ఆదినారాయణ చేసిన సేవలు మరువలేనివని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదినారాయణ దశదిన కర్మ కార్యక్రమాన్ని బుధవారం పరగటిచర్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త శ్రీనివాస్, పార్టీనేతలు పులిమిరామిరెడ్డి, రాపర్ల జగ్గారావు, వడ్లమూడికిషోర్, శాఖమూరి రామ్మూర్తి తదితరులు చిగురుపాటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు.

అత్యవసర వైద్యానికి సాయం

వినుకొండ, న్యూస్‌టుడే: అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రిలో చేరి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నవారికి సీఎం సహాయ నిధి ద్వారా ఎల్‌వోసీ(లెటర్ ఆఫ్ క్రెడిట్) సదుపాయం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం 67 మందికి రూ.38.94లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేశారు. వినుకొండ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1254 మందికి రూ.8.56కోట్లు సాయం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కృపా మందిరంలో సెమీక్రిస్మస్

యడ్లపాడు, న్యూస్‌టుడే: ఉన్నవ హైస్కూల్ రోడ్డులోని దేవుని కృపా మందిరంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రీస్తు సువార్త గీతాలను ఆలపించి బైబిల్‌లోని వాక్య సందేశాన్ని వినిపించారు. అనంతరం కేకు కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు కొండెపోగు ప్రభాకరరావు, బూసి ప్రసాదబాబు, పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు ప్రత్తిపాటి ఎలీషా, యోహాను, కొమ్ము ఇమ్మానియేలు, పరిశుద్ధరావు, కరుణానిధి, దైవ సేవకులు, జనసేన నేత తోట రాజారమేష్, తెదేపా నేతలు కుర్రా రత్తయ్య, కామినేని సాయిబాబు పాల్గొన్నారు.

రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఉప్పలపాడు రైతు సేవా కేంద్రంలో...

యడ్లపాడు: కరపత్రాలు ప్రదర్శిస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, బృందం: రైతులు వరి తదితర సంప్రదాయ పంటలతోపాటు లాభదాయకమైన ఇతర పంటలను సాగుచేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈపూరు మండలం గోపువారిపాలెం గ్రామంలో బుధవారం జరిగిన రైతన్నా మీకోసం గ్రామసభ, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మొదట పంచాయతీ కార్యాలయం నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మక్కెన మల్లికార్జునరావు, రాపర్ల జగ్గారావు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, వినుకొండ ఏడీఏ రవికుమార్ పాల్గొన్నారు.

✦ పట్టు పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కల్పించిన రాయితీలను సద్వినియోగం చేసుకున్న గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు స్థిరమైన ఆదాయం, ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా పట్టుపరిశ్రమ శాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని ఉన్నవలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు నాగేశ్వరరావు, ఏవో హరిప్రసాద్, ఎంపీడీవో హేమలతాదేవి, వీఏఏ సౌజన్య, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు ✦ రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ అన్నారు. నూజండ్ల రైతు సేవా కేంద్రంలో జరిగిన రైతన్నా మీకోసం గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో ఉమాదేవి, సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, గంగినేని ఆంజనేయులు, రొడ్డా వీరాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✦ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని సంతగుడిపాడులో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి రైతులకు కరపత్రాలు అందజేశారు.

✦ పంచసూత్రాల అమలుతో రాష్ట్రంలో వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ విధానాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పంచ సూత్రాలను తెచ్చారన్నారు. ✦ పంచసూత్రాలతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని యార్డు ఛైర్మన్ ఎస్‌కే కరీముల్లా పేర్కొన్నారు. ✦ నాదెండ్లలో ఏవో శ్రీలత, నాదెండ్ల సొసైటీ ఛైర్మన్ నల్లమోతు హరిబాబు, ఉప తహసీల్దార్ సల్మాన్, వీఆర్వో అబ్దుల్‌బాషా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జీరో ఎఫ్ఐఆర్ నమోదు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ఓ మహిళకు ఫేస్‌బుక్ ద్వారా పరిచయమై ఆమెతో సన్నిహితంగా మెలిగి వివాహం చేసుకుంటానని మోసగించిన వ్యక్తిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన జగదీష్ నరసరావుపేట పట్టణం రామిరెడ్డిపేటకు చెందిన ఓ మహిళకు ఫేస్‌బుక్ ద్వారా పరిచయమయ్యాడు. వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెతో కొన్ని నెలలు సహజీవనం చేశాడు. ఆ క్రమంలో ఆమె వద్ద కొంత నగదు తీసుకున్నాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మించి తిరుపతి తీసుకెళ్లి ఓ గదిలో తాళి కట్టి నరసరావుపేట తీసుకొచ్చి ఆమె పుట్టింట్లో వదిలేశాడు. ఫోన్‌కు స్పందించడంలేదని బాధితురాలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఘటనపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని రైతు మృతి

పుట్టావారిపాలెం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: లారీ ఢీకొని రైతు మృతి చెందిన ఘటన బుధవారం పుట్టావారిపాలెం కూడలిలో చోటు చేసుకుంది. ఎస్సై ఎం.పట్టాభిరామయ్య తెలిపిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అచ్చెయ్యపాలేనికి చెందిన రైతు నాగేశ్వరరావు (54) ద్విచక్ర వాహనంపై వినుకొండ వైపు నుంచి నరసరావుపేట వైపు బయలుదేరారు. కూడలి సమీపంలోకి రాగానే అద్దంకి వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న సిమెంట్ కంటైనర్ లారీ అదుపు తప్పి రైతు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న నాగేశ్వరరావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దొంగల ముఠా అరెస్టు

పుల్లలచెరువు (యర్రగొండపాలెం): ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న దొంగల ముఠాను ప్రకాశం జిల్లా పుల్లలచెరువు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఈ వివరాలు వెల్లడించారు. పాతచెరువు తండాకు చెందిన ఎం.లక్మానాయక్ గత నెల 29న పుల్లలచెరువు బస్టాండ్ ఆవరణలో తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి వేరే గ్రామానికి వెళ్లగా, చోరీకి గురైంది. ఫిర్యాదు అందుకున్న ఎస్సై సంపత్‌కుమార్ పాత చోరీ కేసుల్లో నిందితులపై నిఘా పెట్టి విచారించగా.. పల్నాడు జిల్లా వినుకొండ మండలం గణేష్‌పాలేనికి చెందిన చొప్పరపు వేణు, సన్నీ నిందితులుగా తేలడంతో వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.పది లక్షల విలువైన పదకొండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటికే పది చోరీ కేసులున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసును సకాలంలో ఛేదించిన పోలీసులు రమేష్, అరుణ్‌కుమార్, వీరాంజనేయులు, వేణు, కాశీబాబు, సత్యనారాయణను డీఎస్పీ, సీఐ అజయ్‌కుమార్ అభినందించారు.

90 గ్రాముల గంజాయి స్వాధీనం

చినగంజాం: అక్రమంగా గంజాయి కలిగి ఉన్న ఇద్దరి వ్యక్తులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై శీలం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... చినగంజాం పంచాయతీ పరిధిలోని రాజమాత కాలనీకి చెందిన మామిళ్ల రాజ్‌కుమార్, పల్నాడు జిల్లా చిలుకలూరిపేట మండలం బొప్పూడి పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీకి చెందిన మల్లా వెంకటేశ్వర్లు అనే ఇద్దరు యువకులు 90 గ్రాముల గంజాయితో బుధవారం చినగంజాం వై జంక్షన్ వద్ద పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న ఇద్దరిని చీరాల కోర్టులో హాజరు పర్చగా వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్సై వివరించారు.

స్టేషన్‌లో చేతివాటం.. కంప చెట్లే కవచం

వినుకొండ రైల్వేస్టేషన్‌లో ఏపుగా పెరిగిన కంప చెట్లు దొంగలకు రక్షణ కవచంగా మారాయి. ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు, ఇతర వస్తువులు లాక్కొని కంపచెట్ల నుంచి దొంగలు పరారవుతున్నారు. రోజూ ఒకరిద్దరు ప్రయాణికులు తమ వస్తువులు పోగొట్టుకుని లబోదిబోమంటున్నారు. గుంటూరు నుంచి నంద్యాల వైపు వెళ్లే రైళ్లు రెండో ప్లాట్‌ఫారంలో ఆగుతాయి. ప్రయాణికులు హడావుడిగా రైలు ఎక్కే సమయంలో దొంగలు చేతివాటం చూపుతున్నారు. కొందరు దొంగలను వెంబడించే ప్రయత్నం చేసినా కంపచెట్లు ఉండటంతో అక్కడే ఆగిపోతున్నారు. వస్తువులు పోగొట్టుకున్న వారు ఏమీచేయలేక ఆందోళన చెందడం పరిపాటిగా మారింది. ఈ విషయంపై రైల్వేస్టేషన్ పర్యవేక్షణాధికారి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తెలియజేసి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, వినుకొండ

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

సమస్యల పరిష్కారమే లక్ష్యం

వృద్ధుడి సమస్య వింటున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అమరావతి, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని దిడుగులో బుధవారం ప్రజల వద్దకే ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వాటి పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. తెదేపా మండలాధ్యక్షుడు రాజ, నరేష్, జానీ, జగదీష్, శౌరయ్య, నవీన్ పాల్గొన్నారు.

హోం స్టే విధానంతో పర్యాటకులకు వసతి

సూచనలిస్తున్న పర్యాటకశాఖ ఈడీ ప్రసన్నలక్ష్మి

అమరావతి, న్యూస్‌టుటే: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హోం స్టే విధానంతో పర్యాటకులకు నాణ్యమైన వసతి సౌకర్యాలు కల్పించవచ్చని పర్యాటకశాఖ ఈడీ ప్రసన్నలక్ష్మి అన్నారు. బుధవారం హోంస్టే విధానంపై అమరావతిలో మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడికి నిత్యం పర్యాటకులు వస్తుంటారని, వారికి హోం స్టే విధానం అందుబాటులోకి తెచ్చేందుకు స్థానికులు ముందుకు రావాలన్నారు. జిల్లా పర్యాటకాధికారి నాయుడమ్మ, మేనేజర్ రాజ్యలక్ష్మి, మణికుమార్, ఏపీఎం ఉషశ్రీ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? చీమలమర్రి ఎస్సీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- స్థానికులు, చీమలమర్రి** ✔ నియంత్రిక ఒరిగిపోయిన విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **- ఏఈ, నకరికల్లు - న్యూస్‌టుడే, నకరికల్లు** ? పట్టణంలోని ఎన్టీఆర్ ఆడిటోరియం ఎదురుగా చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. దీనికితోడు రోడ్డుపై మురుగు పారడంతో అపరిశుభ్రత నెలకొంది. **- స్థానికులు, ఏడో వార్డు** ✔ ఎన్టీఆర్ ఆడిటోరియం పరిసరాలు శుభ్రంగా మార్చేలా చర్యలు చేపడతాం. **- విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
– న్యూస్‌టుడే, సత్తెనపల్లి

ఐటీ పాఠం.. భవితకు సోపానం

సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, న్యూస్‌టుడే

ప్రాజెక్టు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

'పక్షి పాఠం చెబుతూ తరగతి గది నుంచి ఆరుబయటకు తీసుకొచ్చి నేరుగా పక్షి ఎలా ఎగురుతుందో ఉపాధ్యాయుడు చూపించడం తన మదిలో గుర్తుండిపోవడమే కాకుండా అంతరిక్ష పరిశోధనల వైపు ఆసక్తిని పెంచిందని' భారతరత్న అబ్దుల్ కలాం పలు సందర్భాల్లో చెప్పారు. మూసపద్ధతి అభ్యసనం వీడి, సృజనతో చదువుతోపాటు అనుసంధానమైన విషయాల్ని నేర్చుకునేందుకు ఉన్నత పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలోకి తెచ్చాయి. 9, 10 తరగతుల్లోనే ఐటీపై అవగాహన పెంచుకోవడం విద్యార్థుల భవితకు ఎంతో మేలు చేస్తుంది.

వృత్తి విద్యలో భాగంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ), ఐటీఈఎస్, స్వయం ఉపాధి కోర్సుల్లో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ముప్పాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పిల్లలకు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందిస్తున్నారు. ఐటీ, డేటా స్టోరేజ్, కంప్యూటర్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, మైక్రోసాఫ్ట్, ఏఐపై పాఠాలు చెబుతున్నారు. క్షేత్ర అనుభవానికి నరసరావుపేట, సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలలకు తీసుకెళ్తున్నారు. గ్రామ సచివాలయాలు సందర్శిస్తున్నారు. క్షేత్ర అనుభవంతో వివిధ ప్రాజెక్టులను విద్యార్థులే రూపకల్పన చేసి అబ్బురపరుస్తున్నారు.

క్షేత్ర పర్యటన.. అధ్యయనం

కంప్యూటర్‌పై అవగాహన వచ్చింది

నా పేరు **కీర్తన.** ముప్పాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. లెర్నెట్ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్నా. కంప్యూటర్‌ను ఎలా ఆపరేట్ చేయాలి. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అంటే ఏంటి, డాక్యుమెంట్ల రూపకల్పన వాటి భద్రత ఎలాగో నేర్చుకున్నా. కంప్యూటర్‌తో పని చేయడం నేర్చుకోవడం భవిష్యత్తులో ఎంతో మేలు చేస్తోంది. క్షేత్ర అనుభవంతో నూతన ప్రాజెక్టులు తయారు చేస్తా.

రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నా

నా పేరు **మాచర్ల పోలు.** మాది గోళ్లపాడు. పదో తరగతి చదువుతున్నా. వృత్తివిద్య కోర్సుల శిక్షణలో భాగంగా ఐటీ, ఐటీఈఎస్‌లో రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నా. ఐటీకి సంబంధించి కీలక అంశాలపై అవగాహన పెంపొందించుకున్నా. రాబోయే రోజుల్లో ఐటీ మరింత కీలక భూమిక పోషించనుంది. నూతన ప్రాజెక్టులు రూపకల్పన చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో బహుమతులు అందుకోవాలన్నదే లక్ష్యం.

స్క్రబ్ టైఫస్‌పై ఎమ్మెల్యే ఆరా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజుపాలెంలోని ఆర్ ఆర్ కేంద్రం, ముప్పాళ్ల మండలం రుద్రవరంలో స్క్రబ్ టైఫస్ ఉనికి ఉన్న నేపథ్యంలో ప్రజల్లో విస్తృతస్థాయిలో అవగాహన పెంపొందించడం, బాధితులకు మెరుగైన వైద్య సేవలపై డీఎంహెచ్‌వో డాక్టర్ రవితో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం మాట్లాడారు. స్క్రబ్ టైఫస్ వ్యాప్తికి అవకాశం ఉన్న గ్రామాల్లో చైతన్య కార్యక్రమాల్ని వెంటనే చేపట్టాలని కోరారు.

'అంటువ్యాధి కాదు'

కొత్తూరు(రాజుపాలెం): స్క్రబ్ టైఫస్ లక్షణాలతో అనారోగ్యానికి గురైన కొత్తూరుకు చెందిన సాలమ్మను రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నెల 13న కాళ్లు, చేతులు నొప్పులుగా ఉండటంతో గుంటూరు జీజీహెచ్‌కి వెళ్లానని, అక్కడ రెండ్రోజుల చికిత్స అనంతరం అదే నెల 15న ఇంటికి వచ్చినట్లు చెప్పారు. అప్పటి నుంచి మందులు వాడుతున్నానన్నారు. ఆరోగ్యం బాగుందని చెప్పారు. వైద్యులు రవితేజనాయక్, పాల్‌రవి మాట్లాడుతూ ఒక రకమైన కీటకం కాటు వల్ల ఇటువంటి లక్షణాలు వస్తాయని, ఇది అంటువ్యాధి కాదని గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

దివ్యాంగులకు సేవ ఆదర్శనీయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జ్యోతి ఫౌండేషన్ సంస్థ దివ్యాంగులకు చేస్తున్న సేవ ఆదర్శనీయమని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని సుగాలీ కాలనీలో ఆ సంస్థ ఆధ్వర్యంలో 30 మందికి నిత్యావసర సరకులు అందజేశారు. సేవాసంస్థ బాధ్యురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్ల: ముప్పాళ్ల భవిత కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందజేశారు.

రెంటచింతల: స్థానిక భవిత పాఠశాలలో ఆటల పోటీల్లో విజేతలకు ప్రోత్సాహకాలు ఇచ్చారు.

మాచవరం: స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

అచ్చంపేట, క్రోసూరు: క్రోసూరులోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. విద్యాశాఖాధికారి గణేష్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు కాపాడటం అందరి బాధ్యత అన్నారు. అచ్చంపేటలోనూ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.

మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సమాయత్తమవ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని మూడోవార్డులో బుధవారం పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై స్థానికులు ఫిర్యాదు చేయగా, వాటిపట్ల కఠినంగా వ్యవహరించాలని సీఐ నాగమల్లేశ్వరరావుకు కన్నా సూచించారు.

ఏడాదిలో రూ.5 కోట్ల నిధులు విడుదల

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలోని పేద ప్రజలకు రూ.5 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 71 మంది లబ్ధిదారులకు రూ.60.78 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అందరికీ సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు ఆరోగ్య సమస్యలు వస్తే ఆదుకుంటామన్నారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

రెంటచింతల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల జీతాల పెంపుకోసం తక్షణమే పీఆర్సీ కమిటీ వేయాలని ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు కోరారు. బుధవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ అమలు చేసేలోపు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని తీర్మానం చేశారు. అనంతరం ఎస్టీయూ మండలాధ్యక్షుడిగా కేతావత్ శ్రీనునాయక్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, ఆర్థిక కార్యదర్శిగా లింగమ్మలను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షురాలిగా కృష్ణవేణి, జిల్లా కౌన్సిలర్లుగా బేబిరాణి, భీముడు, నాగేశ్వరరావు, అహమ్మద్, అమలబాబులను ఎంపిక చేశారు.

ఆలయాలకు రూ.4.66 కోట్లు మంజూరు

రెంటచింతల, న్యూస్‌టుడే: మాచర్ల నియోజకవర్గంలోని రెండు ఆలయాలకు రూ.4.66 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తెలిపారు. సత్రశాలకు రూ.3.33 కోట్లు, పేట సన్నిగండ్ల సింగరుట్ల లక్ష్మీనరసింహ ఆలయానికి రూ.1.33 కోట్లు సర్వశ్రేయోనిధి పథకం ద్వారా కేటాయిస్తూ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.

నాలుగు నియంత్రికలు ధ్వంసం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలోని మండాది గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నాలుగు నియంత్రికలను ధ్వంసం చేశారు. మూడు నియంత్రికల్లోని రాగి తీగను ఎత్తుకెళ్లారు. నాలుగో నియంత్రికలో అల్యూమినియం తీగ ఉండటంతో వదిలేసి వెళ్లారు. రైతులు సుంకర శివ, సైదారెడ్డి, షేక్ నాగులు నష్టపోయారు.

కోటనెమలిపురిలో వైద్య శిబిరం

రాజుపాలెం, న్యూస్‌టుడే: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోటనెమలిపురి గ్రామంలో బుధవారం ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి శ్రీనివాస్ పరీక్షలు చేశారు. రోగులకు మందులు పంపిణీ చేశారు.

సైబర్ నేరాలతో జాగ్రత్త

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు కోరారు. పట్టణంలోని 10వ వార్డులో పోలీసుశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు ఖాతాల వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్, 100 నంబరు సేవల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ ఎస్సై యష్ణ, తెదేపా నాయకుడు కొండా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదిలో మృతదేహం

దాచేపల్లి, న్యూస్‌టుడే: పొందుగల గ్రామ పరిధిలోని కృష్ణా నదిలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. నది ఒడ్డుకు కొట్టుకువచ్చిన మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ భాస్కర్ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. మృతుడి వయసు 45 నుంచి 55 ఏళ్ల మధ్య ఉంటుందని, నలుపు రంగు ప్యాంట్, చిలకపచ్చ రంగు షర్ట్ ధరించినట్లుగా ఆయన చెప్పారు.

విభిన్న ప్రతిభావంతుల హక్కులపై అవగాహన

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

దాచేపల్లి, న్యూస్‌టుడే: గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఫాతిమా మాత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల హక్కులు, ప్రభుత్వ పథకాలు, న్యాయ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు షేక్ జానీ బాషా, మందపాటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోండి

మాచర్ల (కారంపూడి): ప్రభుత్వం అందిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని స్థిరపడాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో సీడప్, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇద్దరు బాలికల అదృశ్యం

రెంటచింతల, న్యూస్‌టుడే: రెంటచింతలకు చెందిన ఇద్దరు బాలికలు మంగళవారం అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులు కనిపించకుండా పోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ ధ్యేయం

జానపాడులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని తదితరులు

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, వేదికపై తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్

స్టాల్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని భృగుబండలో బుధవారం ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని, వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ప్రస్తుతం డబుల్ ఇంజిన్ సర్కార్‌వల్ల రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.

పిడుగురాళ్ల: వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతోందని, రైతులు అధునాతన పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం జానపాడులో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రైతులు సజ్జ, జొన్న, కొర్రలు వంటి పంటలు పండించాలని సూచించారు. అనంతరం ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. వైద్యుడు ఉన్నం నాగమల్లికార్జునరావు, పరిశీలకులు కె.రాజశేఖరరెడ్డి, వెంకటేశ్వర్లు, శివన్నారాయణ, శ్రీను, సురేష్, ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: అన్నదాతలు లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. బుధవారం గోలి గ్రామంలో 'రైతన్నా..మీకోసం' నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం, పశుసంవర్ధక, మార్కెటింగ్, ఉద్యాన, సూక్ష్మసేద్యంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం లాభసాటి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహిస్తోందన్నారు. గోలి గ్రామంలో రూ.1.93 కోట్లతో ఆరోగ్యకేంద్రం, రూ.60 లక్షలతో జల్‌జీవన్ పనులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఏడీఏ జగదీష్‌రెడ్డి, ఏఓ లక్ష్మారెడ్డి, నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, రామకృష్ణ, నరసింహారావు పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతులు పట్టి

శ్రీచైతన్య పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్

ఉన్నత పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల, మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. శ్రీచైతన్య పాఠశాలలో ఎల్.శ్రీలక్ష్మి పూజిత, కె.మల్లికార్జునరావు, హెచ్.కుసుమశ్రీ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ జి.అంజిరెడ్డి బహుమతులు అందజేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్.అక్సర్, కె.సౌమ్య, ఎం.స్నేహ ప్రతిభ చాటారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శంకరనారాయణ, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, సుభానీ బహుమతులు అందజేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చోదకులకు సూచనలిస్తున్న వాహనాల తనిఖీ అధికారి శేషిరెడ్డి

కారంపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వ అనుమతులులేని బస్సుల్లో విద్యార్థులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాచర్ల వాహనాల తనిఖీ అధికారి శేషిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులను ఆయన తనిఖీ చేశారు. చోదకులకు పలు సూచనలు చేశారు.

ఆలయ భూముల సర్వే

రెంటచింతల దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలకు పూర్వం 240 ఎకరాలు దాతలు విరాళంగా అందజేశారు. ఆ భూములు కొందరు విక్రయించటంతో స్వాధీనానికి రంగం సిద్ధం చేశారు. బుధవారం తుమ్మకోటలో రామలింగేశ్వర, సీతారామ, జనార్దన ఆలయాలకు చెందిన సుమారు 50 ఎకరాల పంట భూములను సర్వే చేశారు. ఈవో రామిరెడ్డి, వీఆర్వో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణ శుభ్రం

గురజాల, న్యూస్‌టుడే: గురజాల బస్టాండ్ ఆవరణలోని కంపచెట్లను పొక్లెయిన్‌తో తొలగించి, చదును చేశారు. బస్సులు వెళ్లే అంతర్గత రోడ్లపై గోతులను పూడ్చించారు. తెదేపా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు జమ్మిగుంపుల నాగేశ్వరరావు స్వచ్ఛందంగా పనులు చేయించారు. పాతపాటేశ్వరి తిరునాళ్ల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే సూచనల మేరకు పనులు చేయించినట్లు నాగేశ్వరరావు తెలిపారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

పిడుగురాళ్ల: పట్టణంలోని బొగ్గవరపు సీతారామయ్య దివ్యాంగుల శిక్షణ కేంద్రానికి బుధవారం లయన్స్‌క్లబ్ సభ్యులు రెండు సీలింగ్ ఫ్యానులు, సైకిలు, ఇతర ఉపకరణాలు పంపిణీ చేసి, అల్పాహారాన్ని అందజేశారు. భవిత కేంద్రంలోని దివ్యాంగులకు వివేకానంద పాఠశాల డైరెక్టర్ రామకృష్ణ, జనసేన నాయకులు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

మోర్జంపాడు(మాచవరం): స్నేహ హస్తాలు ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం మోర్జంపాడు ప్రధాన, దళితవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఎంఈవో-2 శ్రీధర్ హాజరయ్యారు.

రైతు, కూలీల గొడవ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ధూళిపాళ్లలో రైతులు, జాతీయ రహదారి పనుల కూలీల మధ్య బుధవారం గొడవ జరిగింది. రహదారికి మట్టి తోలుతున్న లారీ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. అక్కడే ఉన్న రైతు తనకు ప్రమాదం జరిగి ఉండేదని పనుల్ని పర్యవేక్షిస్తున్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో రైతు, కార్మికులు గొడవపడ్డారు. పోలీసులు వారిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి

ముప్పాళ్ల: వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా విష పురుగులు, దోమకాటు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మలేరియా సత్తెనపల్లి సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రుద్రవరంలో స్క్రబ్ టైఫస్‌తో ఇంటర్ విద్యార్థిని మృతి చెందిన నేపథ్యంలో బుధవారం గ్రామాన్ని సందర్శించారు. బాధిత కుటుంబంతోపాటు స్థానికులతో మాట్లాడారు.

నిరాశ్రయులకు అండ

దుప్పట్లు, ఆహారం అందజేస్తున్న సేవాసంస్థ బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చలిపంజాతో ఇబ్బందిపడుతున్న తరుణంలో నిరాశ్రయులకు అండగా పట్టణంలోని అమరావతి సేవాసమితి నిలుస్తోంది. ఆ సేవా సంస్థకు చెందిన యువకులు రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రధాన రోడ్లు, కూడళ్లలో రాత్రిపూట నిద్రపోయే వారికి చలికోట్లు, దుప్పట్లు, ఆహారం అందజేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శ్రీను సాయంతో నిరాశ్రయులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లను అందజేసినట్లు సేవాసంస్థ బాధ్యులు వీరాంజనేయులు, నాగమల్లేశ్వరరావు, షారోన్‌కుమార్ తెలిపారు.

చేతికొచ్చిన వరి.. నోటికందేనా?

గామాలపాడు గ్రామంలో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

దాచేపల్లి, మాచవరం, నకరికల్లు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను రైతులను భయపెడుతోంది. వరి పంట చేతికందే సమయంలో చినుకులు రాలడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గత అక్టోబరులో మొంథా తుపాను నుంచి గట్టెక్కి, ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మరో తుపాను ఆందోళనకు గురిచేస్తోంది. దాచేపల్లి మండలంలో సుమారు 600 హెక్టార్లలో రైతులు వరిని సాగు చేశారు. ప్రస్తుతం కోత దశలో ఉంది. అక్కడక్కడ కోతలు ప్రారంభించారు. వర్షం, బలమైన గాలులతో పంట నేలకొరుగుతోంది. కోతలు ఆలస్యమైతే ధాన్యం నేలపాలయ్యే అవకాశం ఉంది. ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కల్లాల్లో ధాన్యం.. మండలంలో వరి కోతలు మొదలయ్యాయి. యంత్రాలు, చేతి కోతలతో ధాన్యాన్ని పొలాలు, మైదాన ప్రాంతాల్లో కుప్పలుగా పోస్తున్నారు. తుపాను నేపథ్యంలో జల్లులు పడుతుండటంతో ధాన్యం తడవకుండా కాపాడేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.

తగ్గిన ధర.. నకరికల్లు మండలం నర్శింగపాడు, త్రిపురపురం, గుండ్లపల్లి, నకరికల్లు, చల్లగుండ్ల, చీమలమర్రి గ్రామాల్లో వరి కోతకు వచ్చింది. కొందరు రైతులు కోతలు కోసి ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోశారు. ధాన్యం తడవకుండా పట్టలు కప్పారు. అయితే ఎక్కువ రోజులు పట్టలు కప్పితే, ధాన్యం మొలకలు వచ్చే ప్రమాదం ఉందని అన్నదాతలు చెబుతున్నారు. తుపాను ముందు 75 కిలోల ధాన్యం రూ.1500 వరకు ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా.. ప్రస్తుతం రూ.1,100తో కొంటున్నారు. తుపానును బూచిగా చూపి ధర తగ్గించేశారని రైతులు వాపోతున్నారు.

స్థిరాస్తి వేలం ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి
ఇ.పి.నెం.152/2023 ఇన్ ఓ.యస్.నెం.263/2023

బిట్వీన్:
వజ్రాల వెంకటరెడ్డి, తండ్రి కోటిరెడ్డి
పెదమక్కెన గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా ...డి.హెచ్.ఆర్.
మరియు
తాడిబోయిన ఆదినారాయణ, తండ్రి సుబ్బారావు, నివాసము
పెదమక్కెన గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా ...జె.డి.ఆర్.

డి.హెచ్.ఆర్. తన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా జె.డి.ఆర్.కు చెందిన స్థిరాస్తి వేలం వేసి తనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం శ్రీ కోర్టు వారిని కోరుచూ పై ఇ.పి. దాఖలు చేసి ఉన్నందున, జె.డి.ఆర్. స్పందిస్తున్నందున ఈ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.19-12-2025న వేలం వేసి వసూలు పరుచుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. కావున ఆసక్తిగలవారు యాపస్తుందిపై తెలిపిన తేదీలో శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై వేలం పాటలో పాల్గొని ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి విక్రయం పొందవల్సినదిగా తెలియపరచటమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా - నరసరావుపేట రి॥ డి సత్తెనపల్లి సబ్ రి - సత్తెనపల్లి మండలం పెదమక్కెన గ్రామ సర్వే నెం. 82-B లో 96.8 చ.గజముల RCC డాబాకి హద్దులు. తూర్పు: గల్లి బజారు, దక్షిణం: తాడిబోయిన నాగేశ్వరరావు భూమి, పడమర: పంచాయితీ బజార్, ఉత్తరం: తలగొండ వీరమ్మ భూమి. ఈ హద్దుల మధ్య 96.8 చ.గజముల RCC డాబా.

డి.హెచ్.ఆర్. విలువ: Rs. 10,00,000/-
ఫీల్డ్ అసిస్టెంట్ విలువ: Rs. 18,00,000/-

Note: Dt. 27-09-2019 తేదిన సిండికేట్ బ్యాంకు ప్రస్తుతం కెనరా బ్యాంకు పెదమక్కెన వారికి మోర్టిగేజ్‌కు లోబడి వేలం పాట జరుగును.
వేలం తేది: 19-12-2025, తదుపరి వాయిదా తేది: 02-01-2026
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సత్తెనపల్లి
Dt.04/12/25
ఉడుముల విద్యాసాగర్ రెడ్డి,
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది, సత్తెనపల్లి,
Cell:91777 38739. Enroll No. AP/1233/2019

(c) eenadu

నది దాటి నానా కష్టాలు పడితేనే వైద్యం

కురుపాం నియోజకవర్గం రెబ్బ గ్రామానికి చెందిన కోలక లక్ష్మి కడుపు నొప్పితో బాధపడుతుండడంతో మరో దారిలేక ఇలా నాగావళి నదిని దాటించి ఆస్పత్రికి చేర్చారు. అర కిలోమీటరు మేర నది దాటించి కిలోమీటరు దూరంలో వత్తాడ(ఒడిశా)కు తీసుకువచ్చారు. అక్కడకు అత్యవసర వాహనం అవసరమని సమాచారం ఇచ్చారు. అయితే అది ఒడిశా భూభాగంలో ఉందని.. ఆంధ్ర సరిహద్దుకు తీసుకువస్తే ఆసుపత్రికి తరలించగలమని సిబ్బంది చెప్పడంతో.. బాధిత కుటుంబ సభ్యులు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కూనేరు వరకు ఆటోలో.. అక్కడ్నుంచి అత్యవసర వాహనంలో రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. బాధితురాలికి అక్కడ ప్రథమ చికిత్స అందించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. – న్యూస్‌టుడే, కొమరాడ

ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టరు ప్రభాకర రెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, ఇతర అధికారులు

ఒకవైపు ఏర్పాట్లు.. మరోవైపు తనిఖీలు

చంద్రబాబు పర్యటనకు చకచకా అడుగులు

హెలిప్యాడ్ వద్ద జాగిలంతో తనిఖీ

పార్వతీపురం, భామిని, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో భామిని ఉండడంతో పోలీసులు మరింత అప్రమత్తమై డేగకన్నుతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవర్ స్వప్నిల్ జగన్నాథ్, వైశాలి ఏర్పాట్లపై సమీక్షించారు. మోడల్ పాఠశాలకు రంగులు వేసే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. గురువారానికి పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు.

1,500 మందితో బందోబస్తు

సీఎం వాయుమార్గంలో భామిని చేరుకుంటుండడంతో హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఈ ప్రాంతాన్ని జాగిలాలతో తనిఖీ చేశారు. ఈ పర్యటనకు సంబంధించి 1,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బత్తిలి నుంచి భామిని వరకు అడుగడుగునా పహారా కాస్తున్నారు. ఏడుగురు డీఎస్పీలు, 24 మంది సీఐలు, 51 మంది ఎస్సైలు విధుల్లో ఉన్నారు.

సంస్కరణాభిలాషి.. చూపాలి ఓ దారి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ అన్నయ్యకు..

విద్యా వ్యవస్థలో మేలైన సంస్కరణలు తీసుకువచ్చి మా భవితకు బాటలు వేసేందుకు మీరు ఎంతో శ్రమిస్తున్నారు. ఆ కష్టాన్ని వమ్ము చేయకుండా చదువుకుంటున్నాం. మూడేళ్లుగా రాష్ట్రస్థాయిలో పదో తరగతి ఫలితాల్లో మన్యం జిల్లా ప్రథమస్థానంలో నిలిచింది. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ రూపకల్పనతో మాలో మరింత ఉత్సాహం నిండింది. చదువుల బాటలో చిన్నచిన్న అవరోధాలు మేం ముందుకెళ్లేందుకు ముళ్లుగా మారుతున్నాయి. మీ దృష్టికి తెస్తే పరిష్కరిస్తారని కొండంత ఆశతో ఈ లేఖ రాస్తున్నాం. న్యూస్‌టుడే, పార్వతీపురం, పట్టణం

కురుపాం బాలికల గురుకులంలో ఆగిన అదనపు తరగతుల నిర్మాణం

మా జిల్లాకు డీఈవో లేరు..

నిజం అన్నయ్యా.. ఒక ఏడాదిగా ఇన్‌ఛార్జి డీఈవోగా నడిపిస్తున్నారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో బాగా మార్కులు తెచ్చుకున్న వాళ్లకి మీరు గతసారి వచ్చినప్పుడు సన్మానించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు డీఈవో ఇన్‌ఛార్జితో నెట్టుకొస్తున్నారు. మీ శాఖను గాడిలో పెట్టేలా ఏదో ఒకటి చేయరూ..

నిధులిస్తేనే తరగదుల్లో పాఠాలు

జిల్లాలో 1,447 పాఠశాలలున్నాయి. తరగతి గదుల కొరతతో ఇబ్బంది పడుతున్నాం. కొందరం చెట్టు నీడన.. పూరి గుడిసెల్లో పలుచోట్ల పాఠాలు వింటున్నాం. తరగతి గదులు అవసరం ఉన్న పాఠశాలలు 569 ఉన్నాయి. కొత్తగా మరమ్మతులు చేస్తే 971 బాగుపడతాయి. గత ప్రభుత్వ పాలనలో మంజూరైన 2,915 పనులకు రూ.144.51 కోట్లు వెచ్చించాలని నిర్ణయించారు. ఐదులో రూ.55.45 కోట్లు మాత్రమే నాటి పాలకులు ఖర్చు చేయడంతో ఆ పనులన్నీ ఆగిపోయాయి. మిగిలిన నిధులిస్తే పాఠాలు కళకళలాడతాయి.

పార్వతీపురం హైస్కూల్‌లో పనిచేయని జల పరికరం

శుద్ధజలం అందకే అనారోగ్యం

జిల్లాలో మొత్తం 96 వేల మంది బడి పిల్లలున్నారు. ఈ మధ్య కురుపాం గురుకులంలో ఇద్దరు పిల్లలు చనిపోయిన విషయం మీకు తెలిసే ఉంటుంది. అక్కడ శుద్ధజలం అందకే సమస్య వచ్చింది. ఇప్పటికీ వాటర్‌ప్లాంట్లు అమర్చని బడులు మా జిల్లాలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో అమర్చినవి మూలకు చేరాయి. గుత్తేదారే నిర్వహణ చూడాలని జిల్లా అధికారులు వాటిని ముట్టుకోవడం లేదు. దీంతో అనారోగ్యం పాలవుతున్నాం.

- ★ నాడు-నేడులో మంజూరైన శుద్ధజల యూనిట్లు: 975
- ★ ఇప్పటికీ అమర్చనివి: 186
- ★ జిల్లావ్యాప్తంగా పనిచేయనివి: 486

చన్నీళ్లే దిక్కు..

సంక్షేమ శాఖలో పిల్లలకు చలికాలం దుప్పట్లు, బెడ్‌షీట్లు పంపిణీ చేయాలి. కిటికీలకు తలుపులు కూడా లేవు. చలిలోనైనా స్నానానికి చన్నీళ్లే దిక్కు. మేం ఉదయాన్నే వణికిపోతున్నాం.. సోలార్ ఆధారంగా నీళ్లను వేడి చేసే యూనిట్లు ఇచ్చారు. అవి పనిచేయడం లేదు. ఈ సమస్యలు వదిలేసేంత చిన్నవి కాదు.. మీరు పరిష్కరించలేనంత పెద్దవి కాదు.. దయచేసి దృష్టి పెట్టరూ..

– ఇట్లు

మీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

లోకేశ్‌తో సమావేశానికి శ్రేణులు సిద్ధం

భామిని, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలతో భామినిలో గురువారం రాత్రి 7 గంటల నుంచి 9 వరకు సాగే సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గానికి చెందిన సుమారు 700 మంది కార్యకర్తలు పాల్గొంటారని తెదేపా వర్గాలు చెబుతున్నాయి. సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే 39 మందికి పార్టీ కార్యాలయం నుంచి పిలుపు అందింది. వీరిని మంత్రి చేతులమీదుగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందించనున్నారు. అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రవణ్‌కుమార్, పార్టీ పాలకొండ ఇన్‌ఛార్జి పి.భూదేవి ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. భామిని మోడల్ పాఠశాలకు కిలోమీటరు దూరంలోనే ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నారు.

మంత్రి లోకేశ్ సమావేశానికి సిద్ధమవుతున్న వేదిక

విభేదాలు వీడేనా..!

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ నియోజకవర్గం తెదేపాకు మొదటి నుంచి కంచుకోటే. వర్గ విభేదాల కారణంగా మూడుసార్లు ప్రతిపక్షానికి అవకాశం కలిగింది. ఎట్టకేలకు కూటమి హయాంలో జనసేన ఇక్కడ జెండా ఎగురవేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా తెదేపా నాయకుల్లో వర్గపోరు తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో భామిని పర్యటనకు విచ్చేస్తున్న ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గురువారం రాత్రి నియోజకవర్గ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ పరిస్థితిపై సమీక్షించనున్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ సమావేశం తమలో నూతనోత్తేజాన్ని నింపుతుందని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

మీరు దృష్టిపెడితే దూరంకావా అవస్థలు!

★ నేడు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం

ఈనాడు, విజయనగరం

ప్రభుత్వం వివిధ రంగాలకు అంచెలంచెలుగా నిధులిస్తున్నా.. ఆశించిన స్థాయిలో పనులు జరగక, సమస్యలు వెంటాడుతున్నాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన గురువారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరగనుంది. ప్రధానాంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ప్రజలకు మేలు జరిగేలా దిశానిర్దేశం చేయాలి.

దారులు.. దయనీయం..

పల్లెపండగ కార్యక్రమంలో రూ.23 కోట్లతో 884 కి.మీ. మేర రోడ్లపై గుంతలు పూడ్చినా.. చాలాచోట్ల పూర్వ పరిస్థితికే చేరాయి. చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి-గర్భాం రహదారి నిర్మాణానికి మూడుసార్లు టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారుల నుంచి స్పందన లేకపోవడం జిల్లాలో ఓ ఉదాహరణ. ప్రధాన రహదారులు, వంతెనల బలోపేతానికి ప్రయత్నించాలి.

బాగుపడని గరివిడి- గర్భాం రోడ్డు

అన్నదాతకు ఏదీ ఆసరా?

ఈ ఏడాది సాధారణం కంటే 25 శాతం ఖరీఫ్ సాగు విస్తీర్ణం పెరిగింది. మొక్కజొన్న పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో పంట దళారులకు అమ్మి నష్టపోయారు. ధాన్యం కొనుగోళ్లలోనూ అయిదు కిలోలు అదనంగా ఇవ్వాలని మిల్లర్లు రైతులను డిమాండు చేస్తున్నారు. అండగా నిలవాలని అన్నదాతలు కోరుతున్నారు.

కాసులతోనే కదలిక..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా తోటపల్లి, తారకరామ తీర్థసాగర్, జంఝావతి, నాగావళి-చంపావతి నదుల అనుసంధాన పనులు పూర్తి చేయాలంటే నిధులు అవసరం. ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం రూ.750 కోట్లు మంజూరు చేయిస్తే పనులు జరిగి, శివారు ఆయకట్టుకు నీరందుతుంది.

రెవెన్యూలో అవినీతి జలగలు

రెవెన్యూ శాఖలో అవినీతి జలగలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి. మ్యుటేషన్లకు కొందరు తహసీల్దార్లు కింది స్థాయి సిబ్బందితో వసూళ్లు చేయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మ్యుటేషన్‌కు ఓ వీఆర్వో రూ.1.60 లక్షలు డిమాండ్ చేసి అనిశాకు పట్టుబడిన ఘటన ఆ శాఖలో అవినీతికి అద్దంపడుతోంది. ప్రభుత్వ భూములు సబ్ డివిజన్లు చేసి ఇతరులకు పంచిపెట్టిన ఓ తహసీల్దారును ఇటీవల కలెక్టర్ సస్పెండ్ చేశారు. మరికొందరు షోకాజ్ నోటీసులు అందుకున్నారు. ఇంత జరుగుతున్నా మార్పు కనిపించడం లేదు. యంత్రాంగం ఈ శాఖను ప్రక్షాళన చేయాల్సి ఉంది.

జలాశయం షట్టర్లకు మరమ్మతులు

ఎడమ కాలువ వద్ద అడ్డుకట్టవేసే పనుల్లో లష్కర్లు

గరుగుబిల్లి మండలం తోటపల్లి జలాశయం నాగావళి ఎడమ కాలువ షట్టర్ల లీకులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రాజెక్టు ఇంజినీరింగ్ యంత్రాంగం చర్యలు తీసుకుంది. దిగువ పంట పొలాలు ముంపునకు గురికాకుండా పాత వంతెన వద్ద కాలువకు అడ్డంగా తాత్కాలికంగా మట్టివేసి పక్కనున్న పూర్వ కాలువకు మళ్లించి నదిలోకి వెళ్లేలా చేశారు. షట్టర్ల మరమ్మతులకు టెండర్లు పిలిచామని ఏఈ వెంకటరమణ తెలిపారు. త్వరలో తలుపులు బాగు చేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

ఉచిత శిక్షణకు గడువు పొడిగింపు

సింధియా(విశాఖపట్నం), న్యూస్‌టుడే: గిరిజన యువతకు ఉచిత వసతితో కూడిన శిక్షణకు ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్(సెమ్స్) సీవోవో గోపీకృష్ణ శివ్వం తెలిపారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన 27 ఏళ్లలోపు వయసు కలిగి ఐటీఐలో ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్ ట్రేడుల్లో, అలాగే డిప్లొమాలో మెకానికల్ పూర్తి చేసిన అభ్యర్థులకు సీఎన్‌సీ ఆపరేటర్ కోర్సులో 2 నెలలు ఉచితంగా శిక్షణ, వసతి ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు విశాఖలోని సింధియా దరి సెమ్స్ కార్యాలయంలో లేదా 83328 61237, 0891-2704010 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

సంకల్ప బలానికి సాహో అనదా సమస్యైనా!

ప్రాక్టికల్స్‌కు షెడ్డు సమకూర్చుకున్న విద్యార్థులు

నిర్మించిన షెడ్డు

ప్రాక్టికల్స్‌కు కష్టమవుతోందని మాస్టారు అంటే నిర్మాణానికి బోధకులు రూ.లక్ష సేకరించి సామగ్రి కొనిచ్చారు. వెల్డర్ ట్రేడ్ విద్యార్థులు షెడ్డు నిర్మాణానికి అవసరమైన చోట వెల్డింగ్ చేశారు.. ఎలక్ట్రికల్ ట్రేడ్ వారు విద్యుత్తు సౌకర్యం కల్పించారు.. ఫిట్టర్ ట్రేడ్ యువత మిగతా పనులు చేపట్టారు. అంతా సంఘటితంగా కదిలి తమ సమస్యను తామే పరిష్కరించుకున్నారు.

సాలూరు పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ.. ప్రస్తుతం 8 కోర్సుల్లో 346 మంది విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. కార్యాలయం కోసం వేరేచోట ఓ భవనాన్ని, కొంత స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. తరగతులు ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్నాయి. చాలీచాలని గదుల్లో తరగతులు మినహా ప్రాక్టికల్స్ పూర్తిస్థాయిలో జరగడం లేదు. దీంతో శిక్షణ సంస్థ అధికారులు, బోధకులు శ్రమదానం చేసి సొంత స్థలంలో ఇలా షెడ్డు నిర్మించారు. లేత్, గ్రైండింగ్ యంత్రాలను అక్కడ అమర్చి వాటిపై విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయిస్తామని శిక్షణ అధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు

నిర్మాణ పనుల్లో విద్యార్థులు

పరిమితి.. ఇంకెప్పుడు పరిణితి!

ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడమే నేరమంటే దండిగాం మార్గంలో ఏకంగా ఇలా నలుగురు వెళ్తున్నారు. ఎక్కడికక్కడ పోలీసులు అపరాధ రుసుము విధిస్తున్నా పలువురిలో మార్పు రావడం లేదు. ప్రమాదకరంగా ప్రయాణిస్తూ ప్రాణాలపైకి తెచ్చుకుని కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు కొందరు యువకులు.

– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

స్పందించారు.. పేరు మార్చారు..

భామిని, న్యూస్‌టుడే: పునర్విభజనలో భాగంగా భామిని మండలం మన్యం జిల్లాలో చేరినా ఆదర్శ పాఠశాల భవనంపై శ్రీకాకుళం జిల్లా పేరే కొనసాగింది. దీనిపై ఈనాడులో 'పైన శ్రీకాకుళం.. దిగువ మన్యం' అనే శీర్షికన బుధవారం చిత్ర వార్త ప్రచురితమయింది. స్పందించిన విద్యాశాఖ అధికారులు భవనంపై జిల్లా పేరు మార్పించారు.

ఆర్టీసీ ఇన్‌ఛార్జి ఈడీగా విజయగీత

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం జోన్-1 ఆర్టీసీ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జి.విజయగీతను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె ప్రస్తుతం గుంటూరు రీజనల్ ప్రబంధకురాలిగా విధుల నిర్వర్తించి ఉద్యోగోన్నతిపై జోనల్ కార్యాలయానికి రానున్నారు. ప్రస్తుతం విజయనగరం ఈడీగా ఉన్న బ్రహ్మానందరెడ్డి ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి ఈడీ(అడ్మిన్)గా బదిలీపై వెళ్తున్నారు.

విజయనగరంలో రేపట్నుంచి ఐఎంఏ సదస్సు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఏటా ఐఎంఏ కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ జాతీయ స్థాయిలో నిర్వహించే వైద్యుల సదస్సు ఈ ఏడాది డిసెంబరు 5, 6, 7 తేదీల్లో తొలిసారిగా విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ సీజీపీ హెడ్‌క్వార్టర్స్ డీన్ డాక్టరు వీఎస్ ప్రసాద్ తెలిపారు. విజయనగరం ఐఎంఏ హాలులో బుధవారం వైద్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సదస్సును ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల నైపుణ్యాభివృద్ధికి పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. వైద్యరంగంపై కృత్రిమ మేధ ప్రభావంపై చెన్నై ప్రొఫెసర్ అరుల్‌రాజ్ ప్రసంగిస్తారన్నారు.

POLYCAB LT/HT Power & Control Cables

Stockist:

SPARK ENTERPRISES

DABAGARDENS, VISAKHAPATNAM.

CELL: 9963223454, 9849022345

e-mail: spa_ark2004@yahoo.com

పిల్లలూ.. విజ్ఞాన విందుకు సిద్ధమా?

8 నుంచి జిల్లాలో సైన్స్ ఫెయిర్

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. బుర్రకు పదును పెట్టి ప్రాజెక్టులను తయారు చేసేందుకు భుజం తడుతోంది. ఏటా మండల, జిల్లా స్థాయి ప్రదర్శనలు ఏర్పాటు చేసి విద్యార్థులను ఉత్తేజపరుస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి వైజ్ఞానిక ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 1705 వరకు ఉన్నాయి. ఇందులో ఉన్నత పాఠశాలలు 300, వాటిలో 28 వేల మంది విద్యార్థులున్నారు.

ఏఏ అంశాలపై అంటే..

వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు వ్యక్తిగతంగా పాల్గొవాలి. ఉపాధ్యాయులు కూడా ప్రాజెక్టులను ప్రదర్శిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణితం, ఎర్త్ అండ్ సైన్సు, అంతరిక్షం, పర్యావరణ విద్య, ఇంజనీరింగ్, బయో సైన్సు లేదా బయో కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్సు అంశాలపై ప్రాజెక్టులను తయారు చేయాలని సూచించారు.

ఏ పోటీ ఎప్పుడంటే....

పాఠశాల స్థాయి పోటీలు ఈనెల 8, మండల స్థాయి 10, జిల్లా స్థాయి 12లోగా ప్రదర్శనలు పూర్తి చేయాలని ఉన్నతాధికారులు నిర్దేశించారు. వైజ్ఞానిక ప్రదర్శనలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది, ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్ణీత సమయానికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సైన్సు అధికారి జి.లక్ష్మణ రావు తెలిపారు.

నీళ్లు.. నిధులున్నాయ్.. చేపట్టాలనే తలంపు తప్ప!

మన్యం జిల్లాలో జలవనరులకు కొదవలేదు. వర్షపు నీరు వృథా కాకుండా ఉండేందుకు అన్ని ప్రాంతాల్లోనూ గొలుసుకట్టు చెరువులున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచనతో ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మేలో నిధులు మంజూరు చేశారు. ఖరీఫ్ ప్రారంభం నేపథ్యంలో పనులు ఆగిపోయాయి. ఇప్పుడు నిర్వహణకు అనువైన కాలమైనా ఆ దిశగా అడుగులు పడడంలేదు. ఆర్థిక ఏడాదిలో వినియోగించకపోతే మెటీరియల్ కాంపొనెంట్ పరంగా సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.

– న్యూస్‌టుడే, పార్వతీపురం

కొమరాడ మండలం గుణదతీలేసులో చెక్‌డ్యాం నిర్మాణానికి గుర్తించిన గెడ్డవాగు

కసరత్తు శూన్యం: జిల్లావ్యాప్తంగా 288 గొలుసుకట్టు చెరువులను మెరుగుపరచాలని నిర్ణయించారు. దీని కోసం రూ.2.17 కోట్లు మంజూరు చేశారు. ఇవి కాకుండా వేతనదారులతో చెరువుల్లో పూడిక తీయించడం, ఆక్రమణల తొలగింపు, చెరువుల చుట్టూ కందకాలు తవ్వించి పరిరక్షించడం, మదుముల మరమ్మతులు చేయడం వంటి పనులను ప్రతిపాదించారు. వీటి ప్రారంభానికి ఇప్పటివరకు కసరత్తు జరగలేదు.

రూ.9.77 కోట్లతో..

జిల్లాలోని 39 గిరిజన ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు కొత్తగా నిర్మించాలని ప్రతిపాదించారు. దీనికోసం రూ.9.77 కోట్లు వెచ్చించేలా అనుమతులు ఇచ్చారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ మెటీరియల్ కాంపొనెంట్‌లో ఈ మొత్తం మంజూరు చేశారు. పనులు స్థానికంగా నిర్వహించుకునే వీలుంది. అన్నీ కొత్తవే కనుక నీటిని మళ్లించి పనులు చేసుకోవచ్చు. కానీ అధికారులు చర్యలు చేపట్టలేదు. చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తయితే 4,645 ఎకరాలకు సాగునీరు అందించగలిగే సామర్థ్యం వస్తుంది.

అనుమతులున్నాయి

ఈ పనులకు కలెక్టర్ అనుమతులు మంజూరు చేశారు. ఎప్పుడైనా చేసుకోవచ్చు. నీరు తగ్గిన తర్వాత పనులు చేయడానికి వీలుకలుగుతుంది.

– కె.రామచంద్రరావు, డ్వామా పీడీ

జనవరిలో మొదలుపెడతాం

టెండర్లను గుర్తించి ఎగువ ప్రాంతాల్లో చెక్‌డ్యాంల పనులు వెంటనే చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించాం. జనవరిలో చెరువుల పనులు మొదలు పెడతాం.

– డీఎస్ ప్రదీప్, జలవనరులశాఖ ఈఈ

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609

(c) eenadu

ఆ యువ ఉద్యోగి పాట పాడితే వృద్ధులైనా చిందేయాల్సిందే.. అంత ఉత్సాహంగా జానపదాలు పాడుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు పాలకొండ మండలానికి చెందిన లావేటి ఉమామహేష్. ఈటీవీలో ప్రేక్షకాదరణ పొందిన శ్రీదేవీ డ్రామా కంపెనీ కార్యక్రమానికి ఇటీవల ఎంపికై ప్రదర్శన ఇచ్చారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఏఈ.. జానపద జావళి

నవగాం గ్రామానికి చెందిన ఉమా మహేష్ బీటెక్ పూర్తి చేసి 2022లో గృహ నిర్మాణ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా చేరారు. ప్రస్తుతం జియ్యమ్మవలసలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిన్నప్పట్నుంచే జానపద పాటలంటే చాలా మక్కువ ఉండడంతో సాధన చేసి, స్టేజీ ప్రోగ్రాంలు ఇస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. స్వయంగా రాసి, ఆకట్టుకు నేబాణిలో పాడుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నారు. విజయనగరానికి చెందిన

రేలారేరేలా బృందంలో సభ్యుడిగా ఇప్పటి వరకు 150కుపైగా ప్రదర్శనలిచ్చారు.

యూట్యూబ్‌లోనూ గుర్తింపు..

ఉమా ఫోక్ సాంగ్స్ పేరిట గతేడాది జులైలో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి 66 వీడియోలు అప్‌లోడ్ చేశారు. ఆయన పాడిన 'కోటదుర్గమ్మ తల్లి వందనాలమ్మా..' 'పాలకొండ వెళ్లి నేను.. పాలకూర తెచ్చినాను', 'నాయుడంటే నాయుడు కాదు', 'పాలకొండలోన పిల్ల బాగున్నాది' తదితర పాటలు మంచి ప్రాచుర్యం పొందాయి. వీటితోపాటు భక్తిపాటలు పాడుతున్నారు.

ఈటీవీకి ఎంపిక కావడం గర్వకారణం

ఈటీవీలో వచ్చే శ్రీదేవీ డ్రామా కంపెనీలో పాటలు పాడేందుకు ఎంపిక కావడం చాలా ఆనందాన్నిచ్చింది. గర్వకారణంగా ఉంది. విజయనగరానికి చెందిన రేలారేరేలా కళాకారుడు రఘు బృందం పదేళ్ల కిందట మా గ్రామంలో ప్రదర్శన ఇచ్చారు. సరదాగా ఆ రోజు నేనూ పాడాను. నాలో ప్రతిభ గుర్తించి మెలకువలు నేర్పించారు. మూడేళ్ల క్రితం నుంచి వారి బృందంతో పాటలు పాడే అవకాశం కల్పించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే.. అవకాశమున్న సమయాల్లో ప్రదర్శనలు ఇస్తున్నాను' అంటూ ఉమా మహేష్ చెప్పారు.

జియ్యమ్మవలసలో గజరాజులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఇటీవల కొమరాడ మండలంలో హల్‌చల్ చేసిన ఏనుగుల గుంపు బాసంగి, గిజబ, గవరమ్మపేట మీదుగా జియ్యమ్మవలస మండలానికి చేరుకున్నాయి. బుధవారం చింతల బెలగాం సమీపంలో తిష్ఠ వేశాయి. దీంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతల నేపథ్యంలో రైతులు పొలాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. కెటిల్ బెల్ కింగ్

రేగిడి, న్యూస్‌టుడే: రష్యా జాతీయ క్రీడైన కెటిల్ బెల్‌లో రేగిడి మండలం ఉనుకూరు గ్రామానికి చెందిన యువకుడు ఎందవ రాహుల్ సత్తాచాటుతున్నాడు. పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు. నవంబరు 28 నుంచి 30 వరకు హంగేరీ దేశంలో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు.

రాహుల్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 7న దిల్లీలో జరిగిన నార్త్ ఇండియా కెటిల్ బెల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం, గుంటూరులో నవంబరు 26న జరిగిన జీఎస్ఐఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం పొందాడు. వచ్చే ఏడాది జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు హరియాణా రోహ్‌తక్‌లో జరగనున్న ఐకేఎంఎఫ్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సాధన చేస్తున్నట్లు పేర్కొన్నాడు.

ప్రశంసాపత్రం, పతకంతో రాహుల్

కెటిల్ బెల్ అంటే?

ఈ క్రీడకు సంబంధించి క్రీడాకారుడు సమయాన్ని ఎంచుకుంటాడు. 10, 12, 30, 60 నిమిషాల వ్యవధిలో బరువుతో కూడిన కెటిల్ బెల్‌ను ఎక్కువసార్లు పైకి ఎత్తాలి. దీని ప్రామాణికంగా ఆయా విభాగాల్లో విజేతలుగా ప్రకటిస్తారు. ఇది రష్యన్ జాతీయ క్రీడ అయినప్పటికీ మనదేశంలోనూ ఆదరణ పొందుతోంది.

గ్రామాల అభివృద్ధికి ఎర్త్ సమ్మిట్

చీపురుపల్లి, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో ఈ నెల 5, 6 తేదీల్లో జాతీయస్థాయిలో జరగనున్న ఎర్త్ సమ్మిట్ గ్రామాలాభివృద్ధి, రైతులు, మహిళా సంఘాల సంక్షేమానికి దోహదపడుతుందని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ రంగం అభివృద్ధికి నూతన సాంకేతికత వినియోగం, ఆర్థిక సేవల్లో కొత్త అవకాశాలను అధ్యయనం చేయడం తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ఐఎంఏఐతో కలిసి నాబార్డ్ నిర్వహిస్తున్న సమ్మిట్‌కు జిల్లా తరపున తాను హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ఎండీలు, అధ్యక్షులను ఆహ్వానించారన్నారు.

హనుమాన్‌కు నాగవల్లి దళార్చన

స్వామి సన్నిధిలో హోమాలు

నగరంలోని సిటీబస్టాండు అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు గాయత్రీశర్మ ఆధ్వర్యంలో స్వామికి వేకువజామున పంచామృతాభిషేకాలు, సహస్ర నాగవల్లి దళార్చన చేశారు. అనంతరం గారెలు, అప్పాలు నైవేద్యంగా పెట్టారు. స్వామి మూలమంత్రంతో హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఆమెకు రక్షణ కవచం!

మహిళలకు అండగా 'షీబాక్స్' ఆన్‌లైన్ పోర్టల్

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

కార్యాలయాలు, విద్యాలయాలు, బస్టాండ్లు, ఇతర పని ప్రదేశాల్లో మహిళలు, బాలికలు, లైంగికంగా, భౌతికంగా దాడులు, వేధింపులకు గురికాకుండా రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. 'షీ బాక్స్' వ్యవస్థ పటిష్ఠతకు చర్యలు తీసుకుంటోంది. సఖీ వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, దుకాణాలతో పాటు వివిధ సంస్థల్లో అవగాహన కల్పించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో ఇప్పటివరకూ 894 అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేశారు. వీరికి మహిళలు తమ సమస్యలను చెప్పుకోవచ్చు. ఇక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీకి పంపిస్తారు. ఆ తర్వాత 90 రోజుల్లో బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తారు.

పనిప్రదేశంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న వన్‌స్టాప్ కేంద్రం సిబ్బంది

ఆన్‌లైన్ ద్వారా భరోసా..

మహిళలు పని ప్రదేశాల్లో ఇబ్బందులను ఒక్కోసారి కమిటీలకు కూడా చెప్పుకోలేరు. అలాంటి వారి కోసం ప్రభుత్వం ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆగస్టు 2024 నుంచి ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఫిర్యాదు చేస్తే వన్‌స్టాప్ సెంటర్‌కు రిఫర్ చేస్తారు. నిర్వాహకులు విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకెళ్తారు. ఇలా ఇప్పటివరకు 17 కేసులు నమోదు కాగా, ఒకటి పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇవీ విధులు..

బాధిత మహిళ ఫిర్యాదు చేస్తే కమిటీ సభ్యులు పరిశీలించి విచారిస్తారు. నివేదిక తయారు చేసి, తీవ్రతను బట్టి బదిలీ, సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగించడం, ఉద్యోగోన్నతి నిలిపివేత, అవసరాన్ని బట్టి అపరాధ రుసుము విధింపు, బాధితురాలికి ఆర్థిక, వైద్య సాయం అందించడానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి పంపిస్తారు. 90 రోజుల్లో పరిష్కారం, శిక్ష ఖరారు చేస్తారు.

అంతర్గత కమిటీలు అంటే..

వేధింపుల నిరోధానికి, సురక్షిత వాతావరణ కల్పనకు కేంద్రం 2013లో పోష్ చట్టం తెచ్చింది. ఆ మేరకు పని ప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంస్థలో ఒక అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి.. తద్వారా ఉద్యోగినుల సమస్యలు పరిష్కరిస్తారు. కమిటీలో సంస్థ యజమాని ఛైర్మన్‌గా, సీనియర్ మహిళా ఉద్యోగి, ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, న్యాయవాది సభ్యులుగా ఉంటారు. అయిదుగురు సభ్యుల్లో ముగ్గురు మహిళలు తప్పనిసరి.

ఎంతో ఉపయోగకరం

నేటికీ ఎంతో మంది మహిళలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేధింపులకు గురవుతున్నారు. ఎవరికీ చెప్పుకోలేక కుంగిపోతున్నారు. అలాంటి వారికి షీ బాక్స్ పోర్టల్ అండగా ఉంది. మహిళలు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. సఖీ కేంద్రం నిర్వాహకులు న్యాయం జరిగేలా చూస్తారు.

- టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

ఉన్నత విద్య లక్ష్యం కావాలి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం డీన్ ఆచార్యులు టి.వి.కృష్ణ, లలిత భాస్కరి, పి.రాధిక పిలుపునిచ్చారు. పార్వతీపురం ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ సీహెచ్ చలపతిరావు అధ్యక్షతన జిల్లా స్థాయిలో జరిగిన 'ఉన్నత విద్యపై అవగాహన' సదస్సులో మాట్లాడారు. 8 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య ప్రయోజనాలను వివరించారు. గ్రామీణ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు ఒక నోడల్ కళాశాలను ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శాంతకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య కృష్ణ, వేదికపై ఆచార్యులు

మంత్రి కారు డ్రైవరుపై ఫిర్యాదు

సాలూరు, న్యూస్‌టుడే: మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర వ్యక్తిగత సహాయకుడు, వైకాపా నాయకుడు ఎ.నాగరాజుపై మంత్రి సంధ్యారాణి కారుడ్రైవరు ఆర్.హరి అసభ్యకర, అనుచిత వాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని వైకాపా నాయకులు ఆరోపించారు. డ్రైవర్‌పై చట్టపరంగా చర్యలు చేపట్టాలని బాధితుడు, వైకాపా నాయకులు బుధవారం పట్టణ సీఐ బి.అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని సీఐ తెలిపారు.

చెరకు టన్ను ధర రూ.3,360

సంకిలిలో 5న గానుగ ప్రారంభం

రేగిడి, న్యూస్‌టుడే: మండలంలోని సంకిలి ఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం 2025-26 సీజన్‌కు గానూ చెరకు ధర ప్రకటించింది. రైతుకు టన్నుకు రూ.3,360 చెల్లించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత సీజన్ కన్నా టన్నుకు రూ.209 పెంచినట్లు వెల్లడించారు. ఈనెల 5 నుంచి గానుగ ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు ప్రకటించిన రాయితీలు గానుగ ముగింపు తర్వాత అందజేస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా క్షేత్రస్థాయిలో ఉన్న ఉద్యోగులను సంప్రదించాలన్నారు.

6 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఈ నెల ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తెలిపారు. బుధవారం ఆయన చందులూరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. సీ, డీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్‌కు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఒరవడితో బోధిస్తారని వివరించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఇది అమలు చేయనున్నామన్నారు. ఈ నెల 5న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జిల్లా అంతటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో కూర్మారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఈవో మాణిక్యంనాయుడు

నారాయణకు ఘంటసాల స్మారక పురస్కారం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రముఖ సంగీత విద్వాంసుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ఈ నెల 5న ప్రముఖ సంగీత కళాకారుడు, గాయకుడు బి.ఎ.నారాయణకు ఘంటసాల స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్ తెలిపారు. వీణ వాయిద్యం, గానంలో తన ప్రతిభతో విజయనగరం ఖ్యాతిని దశదిశల ఇనుమడింప చేసిన నారాయణ ఈ పురస్కారానికి అర్హులని అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

విత్తనాలు, పురుగు మందుల దుకాణం సీజ్

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తున్న దుకాణాన్ని వ్యవసాయ అధికారులు సీజ్ చేసిన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ ఏడీఈ సత్యవతి, వ్యవసాయాధికారిణి శిరీష తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విధి నిర్వహణలో భాగంగా మంగళవారం మామిడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న దుకాణాన్ని పరిశీలించారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నా అనుమతులు రాకుండా అగ్రిమెంట్‌పై రైతులకు విత్తనాలు, పురుగు మందులు అందజేస్తున్నట్లు గమనించి, నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. 750 ప్యాకెట్ల విత్తనాలు, 15 నుంచి 20 వరకు పురుగు మందుల పెట్టెలు ఉన్నట్లు గుర్తించి దుకాణం సీజ్ చేశారు.

ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని మర్రివలస సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం లారీ, వ్యాన్ ఢీకొన్న ఘటనలో మృతి చెందిన వ్యక్తి ఒడిశావాసిగా గుర్తించినట్లు ఎస్.బూర్జవలస ఎస్సై రాజేష్ తెలిపారు. మృతుడు నర్సింగ్ పూజారి(32) స్వస్థలం కొరాపుట్ జిల్లా అంబుగూడ పంచాయతీ సన్నమజూరుమండ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. భార్య బసంత్ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇంటిపెద్ద దుర్మరణం

ప్రసాదరావు (పాతచిత్రం)

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కనిమెట్ట వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భోగాపురం గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి ప్రసాదరావు(43) బుధవారం ప్రత్యేక పనిమీద కారులో శ్రీకాకుళం వెళ్లి తిరిగి వస్తూ పూసపాటిరేగ మండలం కనిమెట్ట కూడలి వద్ద దిగారు. రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య గాయత్రి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

క్షణికావేశం.. తీసింది ప్రాణం

పురుగుమందు తాగి ఆత్మహత్య

బొబ్బిలి, న్యూస్‌టుడే: మద్యం తాగి రావడంతో భార్య కోపగించుకుందని వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన మామిడిపల్లి నాగేంద్రబాబు (25) ఈనెల 1న బొబ్బిలిలోని సింగారపువీధిలో ఉంటున్న అత్తవారింటికి భార్య, పిల్లలతో వచ్చారు. 2న మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య కోప్పడింది. దీంతో క్షణికావేశంలో పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి సోదరుడు చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. మృతుడు తుని వద్ద ఓ ప్రైవేటు కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు.

హత్యపై కొనసాగుతున్న దర్యాప్తు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ మండలం బుక్కూరు గ్రామంలో అనుమానాస్పదంగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ జామి విఠల్ కేసుకు సంబంధించి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలకు అనుగుణంగా విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే పలు నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. స్థానికులు, కుటుంబసభ్యుల నుంచి సమాచారాన్ని ఆరా తీశారు. మృతుని శరీరంపై తీవ్ర గాయాలు ఉండడంతో ప్రాథమికంగా హత్యే అని నిర్ధారణకు వచ్చారు. పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసుల సమక్షంలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై ప్రయోగమూర్తి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ఎస్పీ దామోదర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సంతకవిటి పోలీసు స్టేషన్ పరిధిలో 2020లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు సంవత్సరాల ఆరు నెలల జైలు శిక్ష, రూ.12వేలు చొప్పున జరిమానా విధిస్తూ శ్రీకాకుళం ఎస్సీ, ఎస్టీ కోర్టు కం 4వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్.ఎం.ఫణికుమార్ బుధవారం తీర్పునిచ్చినట్లు ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. గొల్లవలసకు చెందిన చింతాడ అసిరయ్యను ఉపాధి ఆడిట్ సమయంలో అదే గ్రామానికి చెందిన వి.గోపి, కె.రామానాయుడు కులం పేరుతో దూషించి, దాడి చేసి గాయపరిచారని పోలీసులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ కేసు విచారణలో భాగంగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైశిక్షను ఖరారు చేశారని ఎస్పీ తెలిపారు.

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్ మరుపల్లి గజపతినగరంలో 1000 గ॥, 500 గ॥, 200 గ॥ అమ్మకమునకు కలవు. గజం 4000/- ✆ 8179213275.

JOBS

ప్రముఖ కంపెనీ VZM బ్రాంచ్‌లో పనిచేయుటకు * మార్కెటింగ్ టెలికాలర్స్ స్త్రీ/పు * బ్రాంచ్ ఇన్‌ఛార్జ్స్ కావలెను. వసతి + భోజనం + మంచి జీతం & ఇన్సెంటివ్ కలదు. 9896939399.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భక్తులను ఆహ్వానిస్తూ చేసిన ఏర్పాట్లు

నేడు అడ్డాపుశీల ఆలయ గిరిప్రదక్షిణ

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రానికి చేరువలోని అడ్డాపుశీలలో నేడు నిర్వహించే విశ్వేశ్వరాలయ గిరి ప్రదక్షిణకు సిద్ధమైంది. బుధవారం దేవాదాయశాఖ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక్కడ విశ్వేశ్వర ఆలయం కొండ గుహలో ఉంది. 100 ఏళ్ల క్రితం ఆలయ సముదాయం ఏర్పడింది. రాష్ట్రంలో సింహాచలం, అన్నవరం తర్వాత ఇక్కడ గిరిప్రదక్షిణను అభివృద్ధి కమిటీ మొదలు పెట్టింది. గత ఏడాది తొలిసారి అయిదువేల మంది భక్తులు ప్రదక్షిణలో పాల్గొన్నారు. దీంతో ఈ ఏడాది 10 వేల మందితో పర్వత ప్రదక్షిణకు కమిటీ అధ్యక్షుడు తవిటినాయుడు నేతృత్వంలో కొండచుట్టూ అయిదు కి.మీ. మార్గం బాగు చేశారు. గురువారం సాయంత్రం 4 గంటలకు మొదలయ్యే గిరిప్రదక్షిణను విజయవంతం చేయాలని జిల్లా దేవాదాయశాఖ అధికారి ఎస్.రాజారావు కోరారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80081 11237

దివ్యాంగులకు సహకారం అందరి బాధ్యత

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: దివ్యాంగులమనే భావన లేకుండా అన్నింటా ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ సూచించారు. బుధవారం ఆనందగజపతి ఆడిటోరియంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వీరిలో ప్రతిభ, పట్టుదల అసాధారణంగా ఉంటుందన్నారు. వీరికోసం ప్రత్యేక చట్టం తెచ్చారన్నారు. సేవలు అందేలా ప్యానల్ న్యాయవాదులు, పేరా లీగల్ వాలంటీర్లతో ప్రత్యేక విభాగాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఇన్‌ఛార్జి ఏడీ వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ చిట్టిబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ ప్రసాద్, ఎస్ఎస్ఏ సమన్వయకర్త సూర్యారావు, ప్రిన్సిపల్ భారతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎ.కృష్ణప్రసాద్, మాటలను సంజ్ఞలతో దివ్యాంగులకు వివరిస్తున్న లక్ష్మి

పల్లెకే పేరు తెచ్చారు..

హ్యాండ్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, సీతానగరం

సాధించాలన్న తపనకు సాధన జోడిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆ బాలికలు రుజువు చేస్తున్నారు. పుట్టింది మారుమూల పల్లెలో, క్రీడా సాధనకు ఉన్న అవకాశాలు అంతంత మాత్రమే అయినా తమకు ఇష్టమైన క్రీడల్లో మెలకువలను ఆకళింపు చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్థానం సంపాదించి ఊరికే పేరు తీసుకొచ్చారు... పార్వతీపురం ప్రాంతానికి చెందిన బాలికలు. అటు చదువులో.. ఇటు క్రీడలో రాణిస్తున్నారు. ఇటీవల చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ పోటీలకు వెళ్లే జట్టులో స్థానం దక్కించుకున్నారు.

బాల్ పడితే పతకమే..



ఈ బాలికల పేరు ఎస్. నిత్యశ్రీ. పట్టణంలోని ఆర్‌కే కళాశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాది చదువుతోంది. స్వగ్రామం సీతానగరం మండలం చినభోగిలి. తండ్రి మురళీ వ్యాయామ ఉపాధ్యాయుడు. తల్లి రాధ గృహిణి. చిన్నతనం నుంచి ఈమెకు క్రీడలపై ఉన్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు రాష్ట్రస్థాయిలో పతకాలు కైవసం చేసుకుంది. 2023, 2024లో జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో వెండి, కాంస్య పతకాలు సాధించింది. మూడు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తాచాటింది. జనవరిలో గుజరాత్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు సాధన చేస్తోంది.

తండ్రికి ఇష్టమని..

నిహారిక



జ్యోత్స్న

వీరిద్దరి పేర్లు నిహారిక, జ్యోత్స్న. ఇద్దరూ అక్కాచెల్లెళ్లు. పార్వతీపురం మండలం నర్శిపురం. అక్క ఇంటర్, చెల్లి తొమ్మిదో తరగతి చదువుతున్నారు. తండ్రి చిరంజీవి తాపీ మేస్త్రీగా పని చేస్తూ వాలీబాల్, ఇతర క్రీడలు ఆడేవారు. కూతుళ్లను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ప్రోత్సహించేవారు. కొన్నాళ్ల కిందట రైలు ప్రమాదంలో చనిపోయారు. తండ్రికి ఇష్టమైన క్రీడల్లో రాణించాలని ఇద్దరూ తమకిష్టమైన హ్యాండ్ బాల్ క్రీడలో సాధన చేస్తున్నారు. తల్లి ఆదిలక్ష్మి కుమార్తెలను ప్రోత్సహిస్తున్నారు. అండర్-14, 17 విభాగాల్లో ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. గతంలో ఇద్దరూ రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో ఆడి వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు కైవసం చేసుకున్నారు. వీరు జనవరిలో రాజస్థాన్, గుజరాత్‌ల్లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నారు.

'టెట్'ను మినహాయించండి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 2011కు ముందు నియామకం పొందిన ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు కోరారు. ఈ మేరకు విద్యాహక్కు చట్టానికి సవరణ చేయాలని పేర్కొన్నారు. బుధవారం దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

కేంద్రమంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీనివాసులనాయుడు

అమ్మా నాన్నలకు ఇదే మా ఆహ్వానం..

భామిని, న్యూస్‌టుడే: ఈ నెల 5న భామిని ఆదర్శ పాఠశాలలో జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా పీటీఎం-3.0 సమావేశాలకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొంటారని, అందుకు అమ్మా నాన్నలకు ఇదే మా ఆహ్వానం అంటూ భామిని ఆదర్శ పాఠశాల విద్యార్థులతో పాటు పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమంలో పిల్లల ప్రగతి తెలియజేయడమే కాకుండా బడి అభివృద్ధికి ఏం చేయాలో సలహాలు తీసుకుంటారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నిర్వహించేందుకు మార్గదర్శకాలు విద్యాశాఖ విడుదల చేసింది. బోధనలో నూతన పద్ధతుల్ని వీడియోల రూపంలో ప్రదర్శిస్తారు. పలు కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

రోడ్డెక్కిన మురుగు.. చర్యలు కనుమరుగు

పట్టణంలోని ప్రధాన రహదారి వీధి కాలువలు ఆక్రమణలకు గురై, పూడికతో నిండి.. అధ్వానంగా ఉన్నాయి. ప్రధాన రహదారిపైనే మురుగునీరు ప్రవహిస్తుండడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఆంజనేయ కూడలి నుంచి పోలీసు స్టేషన్ వరకు ఉన్న పక్కా కాలువలను సిమెంటు పలకలతో పూర్తిగా కప్పేశారు. దీంతో శుభ్రం చేసేందుకు వీలు కాక మురుగు రోడ్డెక్కుతోంది. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మూడేళ్లుగా.. అసంపూర్తిగా..

నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు రెండో విడతలో అదనపు భవనాలు నిర్మించేందుకు మూడున్నరేళ్ల క్రితం పనులు ప్రారంభించారు. నాడు-నేడులో రూ.32 లక్షలు మంజూరు కాగా గుత్తేదారు నిర్మాణం మొదలు పెట్టారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో పనులు మధ్యలోనే ఆపేశారు. ప్రస్తుతం 160 మంది విద్యార్థులు అయిదు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారు. నిధుల సమస్య ఉందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఎంఈవో శ్రీనివాసరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. – న్యూస్‌టుడే, బలిజిపేట

ఆదమరిస్తే.. ప్రమాదమే!

పార్వతీపురం, శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు చివర్లో కొట్టుకుపోయి, అడుగులోతు గుంతలా మారింది. పార్వతీపురం మండలం అడ్డాపుశీల ఆలయ ముఖద్వారం ప్రాంతంలో బాగా కొట్టుకుపోయింది. ఇక్కడ వాహనాలను తప్పించే క్రమంలో దిగువకు దిగి ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డును సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవలే రోడ్డు వేశామని, మట్టి వేయించి సరి చేస్తామని ఏఈ రాజేంద్ర అన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

చెత్త వేసి.. కలుషితం చేసి..

పాచిపెంట మండలంలో గురివినాయుడుపేట గ్రామ సమీప వట్టిగెడ్డ నది తీరం డంపింగ్ యార్డులను తలపిస్తోంది. గ్రామంలో ఊడ్చిన చెత్త, మురుగు కాలువల్లో తీసిన పూడిక నది ఒడ్డున వేస్తున్నారు. తాగునీరు కలుషితమై రోగాల బారినపడే ప్రమాదముందని పాంచాలి, మోసూరు సహా సాలూరు మండలంలోని పలు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం గ్రామ కార్యదర్శి హుస్సేన్ వద్ద ప్రస్తావించగా.. వట్టిగెడ్డ ఒడ్డున వేసిన చెత్తాచెదారాలను తొలగిస్తామని చెప్పారు. –న్యూస్‌టుడే, పాచిపెంట

రహదారి పూర్తయ్యేదెప్పుడో?

చిలకలవానివలస-పసువువానివలసకు వెళ్లే రోడ్డు పనులు పూర్తికాక చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. 1.6 కి.మీ మేర నిర్మాణానికి రూ.1.6 కోట్లు మంజూరు కాగా గుత్తేదారు పనులు మొదలు పెట్టారు. బిల్లుల సమస్యతో ఆరు నెలలుగా పనులు నిలిచిపోయాయి. పునఃప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని పీఆర్ ఇంజినీరు పార్థసాయి అన్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? మొండెంఖల్లు నుంచి నీలకంఠాపురం వెళ్లే మార్గంలో ఉన్న కైలాసపురం గ్రామ సమీపంలో రహదారి అంచున గుంత ఏర్పడింది. - **రామకృష్ణ, స్థానికుడు** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-ఆర్అండ్‌బీ అధికారులు** - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? పాలకొండ మండలం లుంబూరు గ్రామ రహదారి అధ్వానంగా ఉంది. **-సాత్విక, విద్యార్థిని** ★ నూతన మార్గం నిర్మాణానికి ప్రతిపాదనలు చేశాం. **- జి.రవి, పంచాయతీరాజ్ ఏఈ** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? సన్యాసిరాజుపేట, రాయుడుదొరవలస పంట పొలాలకు నీరు అందించే జంఝావతి కాలువ గుర్రపుడెక్కతో నిండుకుంది. పూడిక తొలగించి సాగునీరు సరఫరాకు చర్యలు చేపట్టాలి (?). **- బి.సింహాచలం, సన్యాసిరాజుపేట** ★ త్వరలో శుభ్రం చేయిస్తాం. **- పవన్, ప్రాజెక్టు ఏఈ** – న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

? పనుకుపేటలో రక్షిత పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు పనులు అసంపూర్తిగా ఉండటంతో తాగునీటి ఇబ్బందులు పడుతున్నాం. **- రామారావు, స్థానికుడు** ★ పనుల పూర్తికి చర్యలు తీసుకుంటాం. **- పవన్‌కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

? వెలగవలస పంచాయతీ బిల్లగుడ్డివలస మార్గంలో గెడ్డపై ఖానా లేక రవాణాకు ఇబ్బందిగా ఉంది. **- సత్యం, బిల్లగుడ్డివలస** ★ పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. **- నాగేశ్వరరావు, డీఈఈ, పీఆర్ ప్రాజెక్టు** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

మబ్బుల కలవరం.. ఇది దినదిన గండం

తడిసిన ధాన్యంతో రైతుల తంటాలు

ఆరబెట్టిన ధాన్యంపై పరదా కప్పుతున్న మహిళలు

దిత్వా తుపాను ప్రభావంతో నాలుగు రోజుల క్రితం అకాల వర్షానికి తడిసిన ధాన్యంతో రైతులు కష్టాలు పడుతున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో కలవరం వీడటం లేదు. మూడు రోజులుగా భానుడు రాకపోవడంతో ధాన్యం ఆరడం లేదు. చేసేది లేక కల్లాల్లో పరదాలపై గాలికి ఆరబెడుతున్నారు. మళ్లీ మబ్బులు రాగానే.. కప్పుకుంటున్నారు. రోజంతా ఇదే తంతు. ఏ మాత్రం ఎండ రావడం లేదని, తేమ అధిక శాతం ఉండి రంగు మారి నాణ్యత తగ్గుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిస్థితి ఇలా..

జిల్లాలో ఈ ఏడాది 1.96 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ఇప్పటివరకు 78 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. 34 వేల ఎకరాల పంట నూర్పులు జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన నూర్పులతో 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. ఇందులో 26 వేల మెట్రిక్ టన్నులు సేకరించారు. మరో 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారిణి ఆర్. అన్నపూర్ణ తెలిపారు.

ఆరబోతకు ఇబ్బందులు

తుపాను ప్రభావం దృష్ట్యా రెండు రోజులు కోతలకు విరామం ఇవ్వాలని వ్యవసాయాధికారులు సూచనలు ఇస్తున్నారు. దీంతో తాత్కాలికంగా నిలుపుదల చేశారు. కోత కోసిన పనలను పొలంలోనే కుప్పలు వేసి తడిసిపోకుండా చూస్తున్నారు. మబ్బులు కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని పార్వతీపురం మండలం చినబొండపల్లి రైతులు సూర్యనారాయణ, కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. బలిజిపేట మండలంలో పంటను ఆరబెట్టే అవకాశం లేక రహదారులను ఆశ్రయిస్తున్నారు. చిలకపల్లి నుంచి వంతరాం వరకు 7 కి.మీ దూరంలో వరి పంటపై పరదాలు కప్పి, రోడ్డుపైనే నిల్వ చేశారు. మంగళవారం జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ గరుగుబిల్లి మండలంలో పర్యటించి పరిస్థితిని చూశారు. మిల్లులను తనిఖీ చేశారు. యంత్రంతో నూర్పులు చేపట్టిన ధాన్యం మూడు, నాలుగు రోజులు ఆరబెట్టాలని రైతులకు సూచించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గ్రామీణం, బలిజిపేట

ఆధునిక పంటలు పండించండి

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

భామిని, న్యూస్‌టుడే: ప్రతి రైతు ఆధునిక వ్యవసాయ పంటలు పండించి, ఆర్థికంగా బలపడాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. బుధవారం భామిని రైతు సేవా కేంద్రంలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఒకే పొలంలో వివిధ రకాల పంటలు పండిస్తే భూసారం పెరుగుతుందన్నారు. ప్రతి ఏడాది వేసిన పంటలే కాకుండా మార్పు చేస్తూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం పండ్ల తోటల పెంపకంలో రైతులకు 100 శాతం రాయితీ లభిస్తుందన్నారు. జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులతోపాటు తెదేపా పాలకొండ ఇన్‌ఛార్జి పడాల భూదేవి, నాయకులు ఉన్నారు.

స్త్రీనిధి రుణాల లక్ష్యం.. రూ.86.65 కోట్లు

పాచిపెంట, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లాలో మహిళా సంఘాల సభ్యుల జీవన మెరుగుకు 2025-2026 ఏడాదిలో రూ.86.65 కోట్ల రుణాలు లక్ష్యం కాగా నవంబరు నాటికి రూ.56 కోట్లు అందించినట్లు స్త్రీనిధి ఏజీఎం కె.కామరాజు తెలిపారు. పాచిపెంట వెలుగు కార్యాలయంలో బుధవారం 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడారు. మిగిలిన రుణాలు వచ్చే ఏడాది జనవరిలోగా అందిస్తామన్నారు. గత ఏడాది 85 నుంచి 86 శాతం రుణాలు వసూలు కాగా.. ఈ సంవత్సరం 95.34 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. వడ్డీ రేటు 11 నుంచి 11.50 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. మహిళా సంఘానికి ప్రస్తుతం రూ.10 లక్షల వరకు రుణం అందిస్తున్నామని, సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోటీలో గెలిచి.. విజేతగా నిలిచి

పాలకొండ: పెదకాపు వీధి పాఠశాలలో ప్రసంగిస్తున్న బాలిక

విజేతలకు బహుమతులు అందజేసిన పార్వతీపురం సురేష్ స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, ఉపాధ్యాయులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన పోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్వతీపురం సురేష్ పాఠశాలలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. జి.నిత్యశ్రీ(9వ తరగతి), వి.సాయిసుశాంత్(9వ తరగతి), జె.చిరాయువు(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ జి.ప్రసాద్, ఏవో రవి, శశికళ తదితరులు బహుమతులు అందజేశారు. పాలకొండ పట్టణంలోని పెదకాపువీధి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎ.ఐశ్వర్య(10వ తరగతి), ఎస్.ధరణి(9వ తరగతి),

సాలూరులో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

పి.నిత్య (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్.రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు ధ్రువపత్రాలు, బహుమతులు అందించారు. సాలూరు పట్టణంలోని డబ్బివీధి ఉన్నత పాఠశాలలో రాజ్యలక్ష్మి సింగ్ (9వ తరగతి) ప్రథమ, షేక్ మీరా (9వ తరగతి) ద్వితీయ, పి.జ్యోత్స్న (8వ తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు గోవింద్, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, పాలకొండ, సాలూరు

బహుమతులు అందుకున్న పెదకాపు వీధి పాఠశాల విద్యార్థులు

ప్రధాన మార్గం శుభ్రం

స్పందనకు వందనం

పార్వతీపురం గ్రామీణం: పట్టణ శివారులోని వైకేఎం, మజ్జిగౌరీ, బాలాజీ కాలనీల వద్ద ప్రధాన మార్గం పక్కన ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను అధికారులు తొలగించి శుభ్రం చేశారు. ఇక్కడ అపరిశుభ్రతపై 'ఈనాడు'లో ఇటీవల వచ్చిన వార్తకు స్పందించారు. ఎంపీడీవో సత్యం, సర్పంచి కృష్ణారావు, సచివాలయ కార్యదర్శి కిషోర్ పనులు చేయించారు.

యువకుడి మరణం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పార్వతీపురం పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. విశాఖలోని గాజువాకలో బార్బర్ దుకాణం నడుపుతున్న గణేష్(28) పట్టణంలోని తన అక్కయ్య ఇంటికి మంగళవారం వచ్చాడు. ఏమైందో తెలియదు కానీ బుధవారం రాత్రి గడ్డిమందు తాగాడు. అపస్మారకస్థితిలోని అతనిని కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

తల్లి మందలించిందని ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: తల్లి మందలించిందని ఫినాయిల్ తాగి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం రాత్రి పార్వతీపురం పట్టణంలో చోటుచేసుకుంది. ఆసుపత్రి, పోలీసుల వివరాల మేరకు.. కొత్తబెలగాం చాకలి వీధికి చెందిన ఇంటర్ విద్యార్థిని పది రోజులుగా కళాశాలకు వెళ్లడం లేదు. చదువు పాడవుతోందన్న ఉద్దేశంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన యువతి ఇంట్లోని ఫినాయిల్ తాగింది. కుటుంబీకులు గమనించి బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సీతంపేట, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన సీతంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. శిలగాం గ్రామానికి చెందిన గిరిజనుడు ఎస్.చంద్రరావు(36) గత 15 ఏళ్లుగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నాడు. దీనికితోడు మద్యానికి అలవాటుపడ్డాడు. అస్వస్థతకు గురికావడంతో గత నెల 30న కుటుంబ సభ్యులు పాలకొండ ప్రాంతీయాసుపత్రికి తరలించారు. ఆపై మెరుగైన వైద్య సేవల కోసం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పొలాల్లో దొంగలు పడ్డారు

సీతానగరం, న్యూస్‌టుడే: పెదభోగిల, లక్ష్మీపురం పంట పొలాల్లో వ్యవసాయ పంపుసెట్లకు చెందిన రాగి తీగలను మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగలించినట్లు రైతులు వాపోతున్నారు. సుమారు 30 మందికి చెందిన గొట్టపు బావుల్లోని మోటార్లను పైకి లాగి రాగి తీగలను మాత్రమే కత్తిరించి అపహరించినట్లు చెబుతున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

దుకాణదారులకు నోటీసులు

పార్వతీపురం గ్రామీణం: తాళ్లబురిడి బజారు కూడలిలోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్వహిస్తున్న దుకాణాలు ఖాళీ చేయాలని ఎంపీడీవో కె.సత్యం ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయిలో షాపుల పరిస్థితిని పరిశీలించారు. షాపుదారులకు నోటీసులు జారీ చేయాలని కార్యదర్శి జగదీష్‌కు సూచించారు. అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే చూపాలని కోరారు.

కోలాటం.. ఇరగదీశారు

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు సందడి చేశారు. బుధవారం బాల సాహిత్యంపై చర్చ జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డి.ములగ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులతో కూడిన దినేష్‌కుమార్ బృందం కోలాట ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి

కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రజలకు తాగునీరు, రహదారులు, విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రభుత్వ విప్ టి.జగదీశ్వరి అన్నారు. కురుపాం మండలం నీలకంఠాపురంలో తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ★ గుమ్మలక్ష్మీపురంలో రూ.70 లక్షలతో మంజూరైన 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకు నిర్మాణ పనులకు జగదీశ్వరి భూమిపూజ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్‌కుమార్ నాయక్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కురుపాం: పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర

సీతానగరం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. సీతానగరం మండలం పనుకుపేటలో 'రైతన్నా.. మీకోసం' నియోజకవర్గ స్థాయి సమావేశానికి అతిథిగా హాజరయ్యారు. ముందుగా పంట పొలాల్లో అపరాలకు డ్రోన్‌తో క్రిమిసంహారక మందు పిచికారీని ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్‌కేలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. వెంగళరాయసాగర్ అదనపు జలాలతో ముంపు సమస్య ఉందని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ, ఏవో అవినాష్, సర్పంచి పద్మావతి, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 72 మంది ఎంపిక

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: గాయత్రి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఎమ్మెల్యే విజయచంద్ర ప్రారంభించారు. పలు సంస్థల ప్రతినిధులు హాజరై, 260 మంది నిరుద్యోగులను పరీక్షించారు. 72 మందిని ఎంపిక చేశారు. ★ పట్టణంలోని 14వ సచివాలయాన్ని విజయచంద్ర తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమయానికి ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

వీరఘట్టం: ఈనెల 5న సీఎం చంద్రబాబు భామిని పర్యటనను విజయవంతం చేయాలని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి నిమ్మక పాండురంగ అన్నారు. వీరఘట్టం పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల కార్యకర్తలతో బుధవారం సమావేశమై, మాట్లాడారు. ఉదయభాస్కర్, జామి లక్ష్మీనారాయణ, బల్ల హరి, చింత ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

బలిజిపేట: గ్రామస్థాయిలో తెదేపా బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని నియోజకవర్గ పరిశీలకుడు డి.లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు బి.రామ్మోహనరావు కోరారు. నూకలవాడ, మురగడాం, నారాయణపురం గ్రామాల్లో బుధవారం నాయకులతో కలిసి పర్యటించారు. రానున్న ఎన్నికల్లో మెజార్టీ పెరిగేందుకు కార్యకర్తలు పాటుపడాలని కోరారు. పెదపాపినాయుడు, గౌరునాయుడు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుపై విచారణ

పాచిపెంట: మోసూరు గ్రామ మహిళా సంఘ సభ్యులు పీజీఆర్ఎస్‌లో చేసిన పరస్పర ఫిర్యాదులపై డీపీఎంలు రామ్మోహన్‌రావు, బంగారమ్మ వెలుగు కార్యాలయంలో బుధవారం విచారణ చేపట్టారు. సంఘంలోని సభ్యురాలి తొలగింపుపై సభ్యులు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న విచారణ అధికారులు సమన్వయంతో సంఘాన్ని ముందుకు నడపాలని సూచించారు.

9న చలో కలెక్టరేట్

పార్వతీపురం గ్రామీణం: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీవీ రమణ డిమాండు చేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈనెల 9న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉప తహసీల్దారు రత్నకుమారికి వినతి అందించారు. వీఆర్ఏ అధ్యక్షుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

వీరఘట్టం, న్యూస్‌టుడే: భాషా నిపుణులు తయారు చేసిన తెలుగు వ్యాకరణ నిధి పుస్తకాలను తలవరం, వండువ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, సూర్యనారాయణ బుధవారం పంపిణీ చేశారు. 293 మంది విద్యార్థులకు అందజేశారు. వీటి ద్వారా పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు సాధించవచ్చని తెలుగు ఉపాధ్యాయులు షర్మిల, చిట్టితల్లి, జనార్దనరావు తెలిపారు.

ఆక్రమిస్తున్నా.. అడగరెందుకో..?

వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అక్రమ నిర్మాణం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మామిడిపల్లిలో వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద శిథిలావస్థకు చేరుకున్న క్వార్టర్స్ ఉన్నాయి. ఇవి క్రమంగా ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. వీటికితోడు రహదారి పక్కనున్న స్థలంలో అక్రమంగా దుకాణాలు వెలుస్తున్నాయి.

లేఖలు రాసినా.. చర్యల్లేవ్

తమ స్థలాల్లో ఆక్రమణలు తొలగించాలని ఆర్అండ్‌బీ శాఖ ఏఈ విజయ్‌కుమార్, వెంగళరాయసాగర్ ప్రాజెక్ట్ ఏఈ రాజశేఖర్ రెవెన్యూ, విద్యుత్తు శాఖాధికారులకు మూడు నెలల కిందట లేఖలు రాసి.. పంపించారు. దీంతో రెండు నెలల క్రితం మామిడిపల్లి పంచాయతీ కార్యదర్శి ఆర్అండ్‌బీ స్థలంలోని దుకాణదారులకు నోటీసులు అందించారు. ఇప్పటివరకూ తదుపరి చర్యలు తీసుకోలేదు. తమకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుతో మామిడిపల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న స్థలం కూడా ఆక్రమణలకు గురవుతోంది. దీనికితోడు వెంగళరాయసాగర్ కాలనీ ఇళ్లను కూడా ఆక్రమించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

సర్వే చేయిస్తున్నాం

ఆక్రమణలపై ఫిర్యాదులను పరిశీలించి, సిబ్బందితో సర్వే నిర్వహిస్తున్నాం. ఆర్అండ్‌బీ స్థలాన్ని మార్కింగ్ చేయిస్తాం.

- నీలకంఠరావు, తహసీల్దారు

సాఫ్ట్‌బాల్‌లో బాలుడి ప్రతిభ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బొడ్డవలస అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఎ.రిషి రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ఇటీవల కడపలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో జిల్లా జట్టు తరఫున ప్రతిభ చూపి.. కాంస్య పతకాన్ని సాధించాడు. ప్రిన్సిపల్ పి.ఎన్.ఎన్.మూర్తి, పీడీ బి.సింహాద్రి, పీఈటీ ఎన్.అప్పలనాయుడు విద్యార్థిని బుధవారం అభినందించారు.

వాహనాల రాకపోకలు నిషేధం

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలం పెదగుడబ సమీప జంఝావతి కాలువ గట్టుపై భారీ వాహనాల రాకపోకలతో పాడైపోతోందని ఇటీవల కలెక్టరు గ్రీవెన్సులో రైతులు, స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ప్రాజెక్టు ఏఈ పవన్ సిబ్బందితో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. గట్టుపై వాహనాలు రాకపోకలు చేయకూడదని చెబుతూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

నెలాఖరులోగా పనులు పూర్తి

సీతంపేట: జీసీసీ ఆధ్వర్యంలో కొత్తూరులో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణ పనులను జీసీసీ ఛైర్మన్ కె.శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసి బంకు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. జీసీసీకి ఆదాయం వచ్చేలా వ్యాపార కార్యకలాపాలు విస్తరిస్తున్నామన్నారు. తెదేపా పాలకొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి పడాల భూదేవి, జీసీసీ అధికారులు జి.సంధ్యారాణి, దాసరి కృష్ణ తదితరులు ఉన్నారు.

సూచనలు చేస్తున్న జీసీసీ ఛైర్మన్

ఎన్ఎస్ఎస్‌తో నాయకత్వ లక్షణాలు

మాట్లాడుతున్న శ్యాంబాబ్

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాల్లో పాల్గొని సేవ చేయడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడతాయని ప్రిన్సిపల్ ఎం.శ్యాంబాబ్ పేర్కొన్నారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం 1, 2 ఆధ్వర్యంలో బుధవారం వడమ, ఇందిరానగర్ కాలనీల్లో సేవా శిబిరాలను ఆయన ప్రారంభించారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షుడు సుంకరి సుధాకర్, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు బి.రాజు, బి.జయమణి, వడమ పాఠశాల హెచ్ఎం జి.విజయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన విద్యార్థుల శ్రమదానం

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గరుగుబిల్లి మండలం సంతోషపురం, సుంకిలో ఉద్యాన కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల రక్షణగోడకు శ్రమదానంతో రంగులు వేశారు. చిన్నారులకు యోగా ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. రైతులకు పండ్లతోటల పెంపకంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. వైద్యశిబిరం నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల గోడకు రంగులు వేస్తున్న దృశ్యం

ARIGI VEERU NAIDU COLLEGE OF LAW
Srungavarapukota (V & M), Vizianagaram Dist.,-535145, A.P
Ph: 9849279967, 9493686918. E-Mail: avncollegeoflaw@gmail.com

ADMISSIONS UNDER SPOT & EWS Quota

Applications are invited to fill the following vacancies in UG Law Courses as per the guidelines issued by the APSCHE & Convener APLAWCET-2025 for the academic year 2025-26 and all the admissions subjected to relevant GOs. The last date for submitting application at the college office is **05.12.2025 before 2 PM.**

	LL.B. 3 Yrs	B.A LL.B. 5 Yrs
Seats Available under Spot Admissions	16	38
EWS Quota	4	6

Date: 03.12.2025 PRINCIPAL

(c) eenadu

సముద్రుడు ముందుకొచ్చేశాడు!

దిత్వా తుపాను ప్రభావంతో కొత్తపట్నం తీరంలోని సముద్రం 50 అడుగుల మేర ముందుకొచ్చింది. సముద్ర అలల తీవ్రతకు ఇసుక తిన్నెలు కోతకు గురయ్యాయి. దీంతో రహదారి పక్కనే సముద్రం ఉన్నట్లుగా కనిపిస్తోంది. సందర్శకులు సముద్రంలోకి వెళ్లకుండా పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. - ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కొత్తపట్నం

మేకు దిగిందా... టైరు గోవిందా

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఒంగోలు నగరంలోని అంబేడ్కర్ భవన్ రహదారిలో వేగనిరోధకాలు పగిలిపోగా, వాటిని అమర్చడానికి వేసిన మేకులు బయటకు చొచ్చుకొచ్చి ప్రమాదకరంగా మారాయి. రహదారిలో రాకపోకలు సాగించే కార్లు, ద్విచక్రవాహనాలు, సైకిళ్ల టైర్లకు మేకులు దిగుతుండడంతో పంచర్లు పడడంతో వాహనాలు దెబ్బతింటున్నాయని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పొదిలి.. దారంతా దుమ్మూధూళి

ఒంగోలు-పొదిలి రహదారిలో దుమ్మూధూళితో వాహనచోదకులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. దుమ్ము భారీగా లేస్తుండటం, గుంతలమయంగా మారడం, అందులో కంకర తేలి ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, పొదిలి

పాలకు పోటీ పడాలి... గుడ్డుకు వారం ఆగాలి!

- ఒంగోలు సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో బాలికల ఆకలి కేకలు

ఉదయం 6 గంటలకు ఎవరైతే నిద్ర లేస్తారో వారికే పాలు దొరుకుతాయి. అది కూడా కేవలం ఇరవై మందికే... సుమారు 450 మందికిపైగా ఉన్న విద్యార్థినుల్లో ఎవరైతే పోటీ పడతారో వారే తాగగలరు. ఇక రోజుకో గుడ్డు ఇవ్వాల్సి ఉండగా వారానికి ఒకటే ఇస్తున్నారు. వార్డెన్ దయ తలిస్తే ఆ వారంలో రెండోది అందుకుంటారు. ఇదీ జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని జేడీ శీలం భవనంలో నడుస్తున్న సాంఘిక సంక్షేమ వసతి గృహం- 1, 2 విద్యార్థినుల దయనీయ పరిస్థితి.
-ఈనాడు, ఒంగోలు

వసతి గృహంలోని విద్యార్థినులు

- పేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ఒంగోలు నగరంలోని ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటూ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్నారు. వార్డెన్ల పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉండడంతో వీరికి నిత్యం మాడిపోయిన అన్నం, నీళ్ల మజ్జిగ వడ్డిస్తున్నారు. అదేమని ప్రశ్నించినా వీళ్ల గోడు పట్టించుకునేవారు లేరు. మెనూ ప్రకారం ప్రతి రోజూ ఉడికించిన గుడ్డు ఇవ్వాల్సి ఉండగా, సక్రమంగా అమలు కావడం లేదు. వారంలో రెండో గుడ్డు ఇవ్వడం అరుదనే చెప్పాలి. ఈ వారంలో నాలుగు సార్లు అన్నం మాడిపోయి వాసన రావడంతో తినలేకపోయామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉదయం పాలు అందించాల్సి ఉండగా, చిన్న గిన్నెతో పాలు పెడతారని, ఎవరు ముందు నిద్ర లేస్తే వారికే పాలు అందుతాయని, తాను ఏ రోజూ పాలు అందుకోలేకపోయానని సక్కుబాయమ్మ కళాశాల డిగ్రీ విద్యార్థిని వాపోయారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయి డిగ్రీలో చేరి ఇక్కడ వసతిగృహంలో చేరింది. కొంతకాలానికే సన్నగా అయిపోవడంతో ఉండలేక ఇంటి నుంచి రోజూ ఆరు గంటల పాటు ప్రయాణిస్తూ కళాశాలకు వెళ్లివస్తోంది.

రోజూ పప్పు.. అన్నమే

గత వారం రోజులుగా చూస్తే విద్యార్థినులకు ప్రతి రోజు మధ్యాహ్నం భోజనంలో పప్పు మాత్రమే వడ్డిస్తున్నారు. కనీసం రోటి పచ్చడి కూడా పెట్టడంలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పూట ఏదోక కూర. అది కూడా ఒక గరిటె మాత్రమే వడ్డిస్తున్నారన్నారు. ఆ కూర కూడా క్యాబేజీ, దొండకాయ, అప్పుడప్పుడు బంగాళా దుంప మాత్రమే ఉంటాయని, క్యారెట్, టమాట వంటివి ఈ మధ్యకాలంలో చూడలేదంటున్నారు. ప్రతిరోజూ నీళ్ల మజ్జిగ ఇస్తున్నారని, అది కూడా మొదట్లో వచ్చిన వారికేనని, చివర్లో వెళితే అది కూడా ఉండదని విద్యార్థినులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

ఎవరైనా తనిఖీలకు వస్తే..

ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఎవరైనా తనిఖీలకు వస్తే ఆ రోజు మెనూ ప్రకారం అన్ని బాగా పెడతారని, మరుసటి రోజు నుంచి మామూలేనని విద్యార్థినులు వాపోతున్నారు. ఒక్కొక్కరి కోసం నెలకు రూ.1,600 చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయిస్తుండగా, వార్డెన్ల పర్యవేక్షణ కొరవడటంతో విద్యార్థినులకు నాసిరకం భోజనం అందుతోంది. తాము పోషకాహారం కావాలని కోరుకోవడం లేదని, నిత్యం మాడిపోయిన అన్నం పెడుతున్నారని, కాస్త బాగా వండి పెడితే చాలని విద్యార్థినులు వేడుకుంటున్నారు.

అసైన్డ్ భూములపై కన్నేసి.. ఫ్రీహోల్డ్ మాటున కాజేసి..!

- నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిన 18 మంది అరెస్టు
- తహసీల్దార్లు, ఆర్.ఐ., వీఆర్వోలకు తాఖీదులు

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. 2003కు ముందు అసైన్డ్ పట్టాలు పొంది సాగులో ఉన్నవారికి ఫ్రీహోల్డ్ చేయాలని గత వైకాపా ప్రభుత్వం 2023లో ఆదేశించింది. ఆ నిర్ణయం అక్రమార్కులకు వరమైంది. రెవెన్యూ అధికారులను లోబరచుకుని అక్రమాలకు తెరలేపారు. ఇలా చేజిక్కించుకున్న భూమిని అమ్మకాల్లో తేడాలు రావడంతో అక్రమాలు బయటపడిన ఘటన దోర్నాల మండలం అయినముక్కల రెవెన్యూ పరిధిలో వెలుగుచూసింది. ఈ వ్యవహారంలో నకిలీ ఆధారాలతో రిజిస్ట్రేషన్ చేసిన 15 మంది, దానికి కారకులైన ముగ్గురు జైలుపాలు కాగా, అసైన్డ్ భూములను ఫ్రీహోల్డ్ చేసిన అప్పటి తహసీల్దారు, ఆర్.ఐ., వీఆర్వోలకు ప్రభుత్వం తాజాగా తాఖీదులు జారీ చేసింది.

అక్రమాలు బయటపడ్డాయిలా...

ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి 12.08.2024న ఫిర్యాదు అందాయి. దీంతో విచారణ జరపాలని మంత్రి కార్యాలయం కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ మార్కాపురం సబ్‌కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించారు. నకిలీ ఆధార్ కార్డులతో రిజిస్ట్రేషన్ చేసిన వారిపై పెద్దదోర్నాల పోలీసు స్టేషన్‌లో రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు 2024, డిసెంబరు 30న కేసు నమోదు చేశారు. దానికి కారణమైన 18 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. భూమి సాగులో లేకపోవడం, పట్టాదారులు స్థానికంగా ఉండకపోవడాన్ని గుర్తించిన మార్కాపురం సబ్‌కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీంతో రెవెన్యూ శాఖ(విజిలెన్స్) అప్పటి తహసీల్దారు వేణుగోపాలరావు, ఆర్.ఐ. నాగేశ్వరరావు, వీఆర్వో రవికుమార్‌లకు నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని కలెక్టర్‌ను ఉత్తర్వులు ఇచ్చారు.

నిర్వాసితులకు పరిహారంగా...

త్రిపురాంతకం మండలంలో 1985లో సాగర్ కాలువకు భూములిచ్చిన 15 మందికి దోర్నాల మండలం అయినముక్కల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 778 నుంచి 783 వరకు ఉన్న 73.59 ఎకరాల అసైన్డ్ భూములు ప్రభుత్వం కేటాయించింది. ఆ భూములు పంటల సాగుకు అనుకూలంగా లేకపోవడంతో వారు పట్టించుకోలేదు. దీంతో వీరికి పెద్దగా వ్యవహరించిన పుల్లారెడ్డి ఆ పట్టాలను స్వాధీనం చేసుకున్నాడు. 28 ఏళ్ల అనంతరం ఫ్రీహోల్డ్‌కు అవకాశం రావడంతో ఆ భూమిని రెవెన్యూ శాఖాధికారులతో కుమ్మక్కై ఫ్రీహోల్డ్ చేయించుకున్నారు.

అయినముక్కల రెవెన్యూ పరిధిలోని ఫ్రీహోల్డ్ భూమి

నకిలీ ఆధార్‌కార్డులు సృష్టించి...

అసలైన పట్టాదారులు స్థానికంగా లేకపోవడంతో వివిధ ప్రాంతాలకు చెందినవారితో పట్టాదారుల పేరిట హైదరాబాద్‌లో నకిలీ ఆధార్ కార్డులు తయారు చేయించారు. గుంటూరు, పామూరుకు చెందిన ముగ్గురికి అమ్మేసి మార్కాపురంలో రిజిస్టర్ చేయించారు. ఆ ముగ్గురు విజయవాడకు చెందిన ఎస్‌పీపీ ఫాంలాండ్స్ సంస్థకు గన్నవరంలో ఎనీవేర్ ద్వారా అమ్మేసి రిజిస్ట్రేషన్ చేయించారు.

ఇదో జంబో మార్కెట్!

చిత్రంలో కనిపిస్తోంది జిల్లా కేంద్రమైన ఒంగోలు నగర నడిబొడ్డున అద్దంకి బస్టాండు సమీపంలో 5.19 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన బాపూజీ మార్కెట్ సముదాయం. సుమారు 800 దుకాణాలతో నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇక్కడ వ్యాపారులతోపాటు దీనిపై ఆధారపడి జీవించేవారు సుమారు 2 వేలమందికిపైగా ఉన్నారు. రోజుకు రూ.50 కోట్ల వరకు టర్నోవర్ జరుగుతుందని అంచనా. నిత్యం 5 వేల మందికిపైగా వినియోగదారులు వస్తుంటారు. దీని ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థకు ఏడాదికి రూ.60 లక్షలు పన్నుల రూపంలో ఆదాయం వస్తోంది. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఇదేనా రైతులకిచ్చే ప్రాధాన్యం?

- ధరల పతనంతో పెట్టుబడీ రాని పరిస్థితి

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం ధరలు అమాంతం పతనమయ్యాయి. వర్షాలు సకాలంలో కురవడం, ఎన్ఎస్పీ నీరు ముందుగానే పంటలకు ఇవ్వడంతో విస్తారంగా వరి సాగు చేపట్టారు. ఖరీఫ్‌లో జిల్లాలో 17 వేల హెక్టార్లలో పంట సాగవ్వగా, ప్రస్తుతం చాలాచోట్ల రైతులు కోతలు ప్రారంభించారు. ఓపక్క తుపాను బెడదతో అల్లాడుతున్న రైతులకు మరో పక్క ధాన్యం ధరలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.

ముటుకుల గ్రామంలో కల్లంలో ఆరబెట్టిన ధాన్యం

అమాంతం దిగజారి...: బోర్లు, చెరువుల కింద ముందాడి సాగు చేసిన పంట ప్రస్తుతం నూర్పిళ్లు చేస్తున్నారు. పదిరోజుల కిందట 75 కిలోల బస్తా ధర రూ.1,600 నుంచి రూ.2,100 మధ్య పలికింది. ప్రస్తుతం రూ.1,300 నుంచి రూ.1,600లకు అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వరి మద్దతు ధర 17 శాతం తేమ ఉంటే రూ.2,330గా నిర్ణయించింది. ఈ రకం బస్తా ప్రస్తుతం రూ.1,600కు అమ్ముతున్నామని పుల్లలచెరువు మండలం ముటుకులకు చెందిన రైతులు చెబుతున్నారు. కోత సమయంలో పంట పొలంలోనే కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదని, 25 శాతం తేమ ఉండే ఇవి రూ.1,300కు అడుగుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇవే ధరలు ఉంటే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని కన్నీటిపర్యంతమవుతున్నారు.



గిట్టుబాటు కాదు: పదెకరాల్లో వరి సాగు చేసి ఇటీవల కోత కోశాను. ఆరిన ధాన్యం మొన్నటిదాకా గిట్టుబాటు ధర పలకగా, ప్రస్తుతం రూ.1,600లకే అడుగుతున్నారు. ఎకరాకు సరాసరి 35 బస్తాల దిగుబడి వచ్చింది. పెట్టుబడులు పెరగడంతో ఈ ధరలను లెక్కేస్తే కూలి సైతం గిట్టుబాటు కాదు. -టి.గోవిందు, రైతు, ముటుకుల

నేడు విద్యాసంస్థల బంద్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ జిల్లావ్యాప్తంగా గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించ నున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.వినోద్ తెలిపారు. మార్కాపురం వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించడంతోపాటు అర్హులైన విద్యార్థులందరికీ షరతులు లేకుండా తల్లికి వందనం ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడంతోపాటు జీవో 77ను రద్దు చేయాలని డిమాండు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపడుతున్నట్లు డీఈవో ఎ.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పోస్టులకు అర్హులైన వారు ఈనెల 5వ తేదీలోగా డీఈవో కార్యాలయానికి దరఖాస్తు అందజేయాలన్నారు. పోస్టుల వివరాలకు ఎంఈవోలను సంప్రదించాలన్నారు. స్కూలు అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ పోస్టులు సుమారు 131 వరకు ఖాళీలున్నట్లు ఆయన వివరించారు.

తీరానికి మణిహారం!

- సముద్రాన్ని ఆనుకుని రహదారి నిర్మాణానికి ప్రతిపాదన

ఈనాడు, ఒంగోలు

హైదరాబాద్, తెలంగాణ జిల్లాల నుంచి పర్యాటకులు పక్కనే ఉన్న చీరాల సముద్ర తీరానికి భారీ సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. జిల్లాలోనూ సముద్రతీరం ఉన్నా చేరుకునేందుకు సరైన రహదారి, రిసార్ట్స్ వంటివి లేకపోవడంతో అభివృద్ధి అంతంతమాత్రంగా ఉంది. సముద్రాన్ని ఆనుకుని రహదారి నిర్మిస్తే, అన్ని రకాలుగా అభివృద్ధికి దోహదం చేస్తుందని జిల్లా ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు.

రాకపోకలకు తప్పని ఇబ్బందులు

కొత్తపట్నం నుంచి సముద్రతీరానికి వెళ్లాలంటే ఇరుకు రహదారిలో వెళ్లాల్సి ఉంటుంది. శని, ఆదివారాలు వస్తే రాకపోకలకు పర్యాటకులకు ఇబ్బందులు తప్పడం లేదు. సముద్ర తీరాన్ని ఆనుకుని రహదారి నిర్మిస్తే, పర్యాటకులు పెరిగే అవకాశం ఉంది. మరోవైపు రహదారి నిర్మిస్తే, ఆ వెంబడి ప్రైవేటు ఆధ్వర్యంలో అతిథి గృహాలు వంటివి నిర్మించేందుకు పోటీ పడతారు. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తపట్నం మండలం గుండమాల నుంచి పల్లెపాలెం, ఈతముక్కల మీదుగా మడనూరు వరకు 21 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. సముద్రానికి 200 నుంచి 300 మీటర్ల దూరంలో ప్రతిపాదించిన ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వ భూములు చాలావరకు అందుబాటులో ఉన్నాయి. మొత్తం మీద పదెకరాల వరకు సేకరిస్తే సరిపోతుంది.

నిధులకు ఎదురుచూపులు

మత్స్యకారులకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే జనార్దన్ రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఇంజినీరింగ్ సిబ్బందితో సర్వే చేయించారు. దాదాపు 10 మీటర్ల వెడల్పుతో నిర్మించే రహదారితో పాటు కాలువలపై వంతెనలు వంటివి నిర్మించాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.21 కోట్ల మేర నిధులు అవసరమవుతాయని భావిస్తున్నారు. సాగరమాల ప్రాజెక్టు కింద అనుమతుల విషయమై ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌కి వినతిపత్రం అందజేశారు. నిధులు సమకూరి రహదారి నిర్మాణం సాకారమైతే రహదారి సముద్రతీర ప్రాంత అభివృద్ధికి మణిహారంగా మారుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

రైలు ప్రయాణికులకు అసౌకర్యం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చెన్నై నుంచి విజయవాడ వైపు పెట్రోలు తరలిస్తున్న గూడ్సు రైలు ఇంజినులో సాంకేతిక లోపంతో పాతసింగరాయకొండ గ్రామ పరిధిలో బుధవారం ఉదయం నిలిచిపోయింది. దీంతో గూడూరు నుంచి విజయవాడ ప్రయాణించే విక్రమ సింహపురి రైలు సుమారు రెండు గంటల పాటు ఉలవపాడు రైలునిలయంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీంతో రైల్వే అధికారులు మరో రైలు ఇంజినుతో ఆగి ఉన్న గూడ్సు రైలును సింగరాయకొండ రైలునిలయానికి తరలించారు. అనంతరం విక్రమ సింహపురి రైలు విజయవాడకు బయలుదేరింది.

పంటకు తెగులు సోకిందంటున్న చల్ల గిరగలకు చెందిన రైతు రమాదేవి

కరివేపాకుకు తెగుళ్ల షాకు

కరివేపాకు రైతు పరిస్థితి దయనీయంగా మారింది.. అకాల వర్షాలు, విపరీతమైన చలి, మంచు ప్రభావంతో ఎక్కడికక్కడే తెగుళ్లు, చీడలు సోకి ఆకులకు రంధ్రాలు పడి ఎందుకూ పనికిరాకుండాపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తెగుళ్ల ఉద్ధృతి తట్టుకోలేక ఎక్కడికక్కడే తోటలను నరికేసి ముళ్ల కంచెలకు వేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి, సంతనూతలపాడు తదితర ప్రాంతాల్లో సుమారు వంద హెక్టార్లలో సాగవుతోంది. పంటలకు సిట్రస్ సైల్లా ,ఆఫిడ్స్, గొంగళి పురుగులు వ్యాపించి ఆకులకు రంధ్రాలు పడడం, రంగు మారి ఎండిపోవడంతో ఎకరాకు సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లింది. దీంతో రైతులు చెట్లను నరికేస్తున్నారు. మరోపక్క కిలో రూ.50కు పైగానే ఉండే ధర ప్రస్తుతం తెగుళ్లతో కేవలం రూ.10కే పడిపోయింది. -న్యూస్‌టుడే, కనిగిరి

రోగులకు మంచి భోజనం అందేనా?

- రిమ్స్‌లో ఫుడ్ కాంట్రాక్టుపై నేడు నిర్ణయం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహార సరఫరా కాంట్రాక్టుపై గురువారం నిర్ణయం తీసుకోనున్నారు. సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ సమక్షంలో కమిటీ సమావేశమై ఆన్‌లైన్‌లో వచ్చిన టెండర్లు పరిశీలించి వారిలో తక్కువ రేటు కోడ్ చేసినవారి అనుభవం ఇతరత్రా అంశాలపై పరిశీలించి ఎంపిక చేయనున్నారు. ఆసుపత్రిలో ఫుడ్ కాంట్రాక్టుకు 8 మంది గుత్తేదారులు టెండర్లు దాఖలు చేశారు. ఆసుపత్రిలో సుమారు 350 మందికి ఉదయం అల్పాహారం, రెండు పూటలా భోజనం, గర్భిణులు, టీబీ, హెచ్ఐవీ రోగులకు హైప్రొటీన్ డైట్ అందించాల్సి ఉంటుంది. సాధారణ భోజనానికి ఒక్కొక్కరికి రోజుకు రూ.84, హైప్రొటీన్ డైట్‌కు రూ.100 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది.

గత వైఫల్యాలకు చెక్ పెడితేనే: గత ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధుల జోక్యంతో డైట్ కాంట్రాక్టును ఏడాదిలో ముగ్గురికి పంచిపెట్టారు. నిబంధన ప్రకారం తక్కువ రేట్ కోడ్ చేసిన వారికి కేటాయించాలి. వైకాపా నేతలు కోరుకున్నవారికి రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి పోటీ పడుతున్న ముగ్గురికి తలా నాలుగు నెలలు భోజనం సరఫరా చేసేవిధంగా ఒప్పందం కుదిర్చారు. ఇది ఆచరణలో అభాసుపాలవ్వడంతో రోగులకు సరైన భోజనం అందక పస్తులుండిన సంఘటనలున్నాయి. ఈ ఏడాది మార్చి ఆఖరితో గడువు ముగిసినా సకాలంలో టెండర్లు పిలవనందున ఒప్పంద కాలం పొడిగించారు. ఎంతోమంది పేదలు వచ్చే ఆసుపత్రిలో మంచి ఆహారం అందించడానికి డైట్ కమిటీ తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పల్లె పాలన మరింత చేరువ

- నేడు మూడు డీడీవో కార్యాలయాల ప్రారంభం

న్యూస్‌టుడే, కలెక్టరేట్

రాష్ట్రంలో పల్లె పాలనను మరింత చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిల్లాలోని మూడు డివిజన్ కేంద్రాల్లో నూతన కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు సిద్ధం చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు జిల్లాలో గురువారం ప్రారంభించిన అనంతరం వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా డీడీవో కార్యాలయ భవనాలు ప్రారంభించనున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, కందుకూరు, చీరాల డివిజన్ కేంద్రాలున్నాయి. తాజాగా జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని పాత జడ్పీ కార్యాలయం, మార్కాపురం వాటర్‌షెడ్ ఏపీడీ కార్యాలయం, కనిగిరిలో స్త్రీశక్తి భవన్‌లో నూతన కార్యాలయ భవనాలు సిద్ధం చేశారు. ఆయా భవనాల ఆధునికీకరణకు జడ్పీ నుంచి నిధులు కేటాయించారు.

ఒంగోలులోని డీడీవో కార్యాలయ భవనం

ప్రక్షాళన దిశగా..: 2020లో ప్రతి డివిజన్‌కు డీఎల్‌డీవోను నియమించినా వారికి కార్యాలయ భవనాలు కేటాయించలేదు. డివిజన్ కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఓ గదిని తీసుకుని విధులు నిర్వహించాలని మార్గదర్శకాలిచ్చారు. అదే సమయంలో జడ్పీ నుంచి ప్రతి కార్యాలయానికి ఇద్దరు సిబ్బందిని సర్దుబాటు చేశారు. పలుచోట్ల డీఎల్‌డీవోలకు కార్యాలయ భవనాల్లేక ప్రభుత్వ కార్యక్రమాలు, పీజీఆర్ఎస్ వంటి సమీక్షల్లోనే వారు కనిపిస్తున్నారు. తాజాగా నూతనంగా ఏర్పాటు చేయనున్న కార్యాలయ భవనాల్లో యుద్ధప్రాతిపదికన డీఎల్‌డీవో, డీఎల్‌పీవో, ఉపాధిహామీ పథకం ఏపీడీ ఛాంబర్లు ఏర్పాటు చేశారు. ఒక్కో కార్యాలయంలో 15 మంది సిబ్బందిని సర్దుబాటు చేసేందుకు ప్రతిపాదించారు. ఇకపై రెవెన్యూ శాఖలో డివిజనల్ స్థాయిలో ఆర్డీవోల తరహాలోనే డీడీవోలు కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షించనున్నారు.

SHAIDA MOULA LAW COLLEGE
Darsi (V&M), Prakasam Dist., 523 247, A.P
Ph: 98489 85128, 96039 94212
E-Mail:shaidamoulalawcollege@gmail.com
ADMISSIONS AVAILABLE UNDER SPOT VACANCY
Applications are invited to fill the following vacancies in UG Law Courses as per the guidelines issued by the APSCHE & Convener APLAWCET-2025 for the academic year 2025-26 and all the admission subjected to relevant GOs. The last date for submitting application at the college office is 05.12.2025 before 2 PM

	B.A LL.B. 3 Yrs	B.B.A. LL.B. 5 Yrs
Seats Available under Spot Admissions	19	42

Date:03.12.2025 PRINCIPAL

పులులకేదీ రక్షణ?

- మార్కాపురం టైగర్ రిజర్వులో 200 పోస్టులు ఖాళీ
- ఎన్ఎస్‌టీఆర్‌లో విధులకు అటవీ అధికారుల అనాసక్తి

నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టు పులుల అవాసానికి అనువుగా ఉండడంతో వాటి సంఖ్య ఏటికేటికి పెరుగుతోంది. ఇటీవల వీటి కదలికలపై ప్రచారం జరుగుతుండటంతో స్మగ్లర్లు వాటిపై కన్నేశారు. వీరిని అడ్డుకునేంత సిబ్బంది, సాంకేతిక వ్యవస్థ లేకపోవడంతో పులుల సంరక్షణపై నీలినీడలు కమ్ముకున్నాయి. గత వైకాపా ఐదేళ్ల పాలనలో సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. -న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

- నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వు పరిధిలో నంద్యాల జిల్లా నంద్యాల, ఆత్మకూరుతోపాటు జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు టైగర్ రిజర్వులు ఉన్నాయి. వీటి పరిధిలో 5.95 లక్షల హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉంది. దీనిని సంరక్షించేందుకు 636 సిబ్బంది అటవీ సిబ్బంది ఉండాల్సి ఉండగా 234 సిబ్బంది మాత్రమే ఉన్నారు. మరో 8 అటవీ రేంజ్‌లకు క్షేత్రాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో ముగ్గురు రేంజర్లు ఇతర ప్రాంతాలకు బదిలీపై పంపించాలని దరఖాస్తులు చేసుకున్నారు. స్క్వాడ్ డీఎఫ్‌వో పోస్టు ఖాళీగా ఉండటంతో అటవీ సిబ్బంది విధుల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది.

సిబ్బంది కొరత వాస్తవమే

సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో అటవీ, పులుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నాం. స్మగ్లర్లు చొరబడకుండా కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నాం.
– విజయకుమార్, ఎన్ఎస్‌టీఆర్ ఫీల్డ్ డైరెక్టర్

- మార్కాపురం అటవీ డివిజన్‌లో గంజివారిపల్లె, నెక్కంటి రేంజ్‌లో క్షేత్రాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండింటిలోనూ దట్టమైన అటవీ ప్రాంతం ఉంది. పులులు, వన్యప్రాణులు అధికంగా సంచరిస్తుంటాయి. వీటి పరిధిలో కృష్ణా నది ఒడ్డున ఉండటంతో నదిలో పడవల ద్వారా స్మగ్లర్లు అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.
- డివిజన్‌లో 32 ఫారెస్టు సెక్షన్ అధికారులు, 88 ఫారెస్ట్ బీటు అధికారులు, 60 అసిస్టెంట్ బీటు అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మార్కాపురం, గిద్దలూరు డివిజన్లలో పని చేస్తే ఇద్దరు రేంజ్ అధికారులు తమను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని అధికారులను కోరుతున్నారు.
- గుంటూరు జోన్ పరిధిలో పనిచేసే అటవీశాఖ సిబ్బంది పదోన్నతి, బదిలీలతో తమను ఎన్ఎస్‌టీఆర్ సర్కిల్‌కు పంపవద్దని ఉన్నతాధికారులకు యూనియన్ అధికారులు విన్నవించుకున్నారు.
- ఎన్ఎస్‌టీఆర్ పరిధి పెద్దదిగా ఉండటం, పులుల అభయారణ్యం కావడంతో దట్టమైన అటవీ ప్రాంతంలో విధులు నిర్వర్తించేందుకు అటవీ సిబ్బంది జంకుతున్నారు.

(c) eenadu

బిందు సేద్యం.. మొక్కకు ప్రాణం

● రాయితీపై పరికరాలు.. సద్వినియోగంతో ప్రయోజనం

మొక్కజొన్న పంటకు ఏర్పాటు చేసిన బిందు సేద్యం పరికరాలు

సాగును ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా బిందు, తుంపర సేద్యం పరికరాలను రాయితీపై అందజేస్తోంది. - న్యూస్‌టుడే, కంభం

ఎస్సీ, ఎస్టీల్లో 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు వంద శాతం, ఇతర చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, 5 నుంచి 10 ఎకరాలు కలిగిన మధ్య తరగతి రైతులకు 90 శాతం, 10 నుంచి 12.5 ఎకరాలు కలిగిన పెద్ద రైతులకు 50 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నారు.

రాయితీలు ఇలా...

రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి భూమి పత్రాలు (పాస్ పుస్తకాలు), ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, బ్యాంకు ఖాతా వివరాలు, ఫోన్ నంబర్‌తో సంప్రదించాలి. రైతు వాటా ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ● నిర్దేశించిన లక్ష్యం పూర్తి అయినప్పటికీ, అర్హులైన రైతులు ముందుకు వస్తే ఏడాది పొడవునా బిందు, తుంపర సేద్యం పరికరాలు మంజూరు చేస్తామని గిద్దలూరు ఉద్యాన శాఖ అధికారి శ్వేత తెలిపారు.

లక్ష్యం... 10 వేల హెక్టార్లు

జిల్లా వ్యాప్తంగా 2025-26 ఏడాదికి 10 వేల హెక్టార్లలో బిందు సేద్య పరికరాలను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుని. కాని ఇప్పటి వరకూ సగం లక్ష్యం కూడా పూర్తి చేయలేదు. 4805 హెక్టార్లకు పరిపాలన అనుమతులు మంజూరయ్యాయి. మరో 5194 హెక్టార్లకు బిందు సేద్యం పరికరాలు అందజేయాల్సి ఉంది.

● నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా బిందు, తుంపర సేద్యం పరికరాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వాటితో నీటి వృథాను అరికట్టడంతో పాటుగా, పంటలకు అవసరం మేరకు ఉపయోగించుకోవచ్చంటున్నారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే ధ్యేయం

విజేతలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ప్రకాశం భవన్‌లో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో మాట్లాడారు. నిబంధనల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.6 వేల పింఛను అందజేస్తున్న విషయం గుర్తుచేశారు. జిల్లాలో సమగ్ర సంక్షేమ పథకాల అమలుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఎన్జీవోలు ముందుకు రావాలని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, నగర మేయర్ గంగాడ సుజాత, డీఆర్వో ఓబులేసు, మెప్మా పీడీ శ్రీహరి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

ముందస్తు చర్యలతోనే వ్యాధుల కట్టడి

చింతలపాలెంలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న డీపీవో వెంకటేశ్వర్లు

జరుగుమల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో వెక్టర్ జబ్బులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బందికి సూచించారు. మండలంలోని చింతలపాలెం గ్రామాన్ని బుధవారం డీపీవో సందర్శించారు. క్లాప్ సిబ్బంది ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలి, అలాగే తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటి పన్నును ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని, ముఖ్యంగా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించి చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాల సేకరణలో అధికారులు

జువ్విగుంటలో ఉన్నత పాఠశాలకు స్థల పరిశీలన

మర్రిపూడి, న్యూస్‌టుడే: మర్రిపూడి మండలంలోని జువ్విగుంటలో ఉన్నత పాఠశాల ఏర్పాటుకు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్థలాన్ని బుధవారం సర్వశిక్ష అభియాన్ ఈఈ వెంకటరత్నం పరిశీలించారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను గతంలో ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరించారు.

● **సొంత నిధులు వెచ్చించిన మాజీ సర్పంచులు:** విద్యార్థులకు సరిపడా గదులు నిర్మించేందుకు స్థలం లేక పోవడంతో విద్యార్థులు అక్కడే గదులు, వరండాల్లో చదువులు కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు బొమ్మినేని ప్రభాకర్, శ్రీను, పసుపులేటి బాలయ్యలు తమ సొంత నిధులతో రెండు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి పాఠశాలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో సర్వశిక్షా అభియాన్ ఈఈ, డీఈ జగన్, ఏఈ హబీబ్ స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన గదులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని ఏఈకి సూచించారు.

గుంతపై మూత ఏర్పాటు

స్పందనకు వందనం

ఒంగోలు వైద్యం, న్యూస్‌టుడే: జీజీహెచ్ గైనకాలజీ విభాగం ఎదుట ప్రమాదకరంగా ఉన్న గుంతపై తాత్కాలికంగా మూత ఏర్పాటు చేశారు. రక్షణ లేని గుంత విషయమై 'రంధ్రం... జరభద్రం' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన చిత్ర కథనానికి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు స్పందించారు. గుంతపై నాపరాళ్లు ఉంచి దానిపై మొక్కతో కూడిన కుండీ ఏర్పాటు చేయించారు.

కాలభైరవుడికి అఖండ దీపారాధన

జరుగుమల్లి, న్యూస్‌టుడే: బిట్రగుంట ప్రసన్న కాలభైరవ స్వామి ఆలయంలో బుధవారం అఖండ దీప ప్రతిష్ఠాపన, విశేష పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తూ పురోహితులు శాస్త్రోక్తంగా వేడుకలను చేపట్టారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న కళాశాల విద్యార్థులు

ఇంజినీరింగ్ విద్యార్థుల రక్తదానం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: క్విస్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ఎన్‌ఎస్‌కేసీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, జీజీహెచ్ బ్లడ్‌బ్యాంకు వారు సహకారం అందించారు. మొత్తం 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ముందుగా శిబిరాన్ని కళాశాల ఛైర్మన్ నిడమానూరి కల్యాణ చక్రవర్తి ప్రారంభించారు. రక్తదానం ప్రాణ దానంతో సమానమని పేర్కొన్నారు. దాతలను అభినందించారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రిదేవి, ప్రిన్సిపల్ హనుమంతరావు, బ్యాంకు ప్రతినిధి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ హత్య కేసులో 12 మంది అరెస్ట్

కనిగిరి, న్యూస్‌టుడే: ఈ ఏడాది అక్టోబరులో స్థానికంగా సంచలనం కలిగించిన పాస్టర్ హత్య కేసుకు సంబంధించి బుధవారం 12 మందిని కనిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కనిగిరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ వివరాలు వెల్లడించారు. కనిగిరి మున్సిపాలిటీలోని మాచవరం గ్రామానికి చెందిన ఉడుముల ప్రకాష్ (48) (మృతుడు) సొంతంగా చర్చి నిర్మించి అక్కడే పాస్టర్‌గా పనిచేస్తూ ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగించాడు. ఈ విషయమై ఆమె తాలూకా బంధువులు అతడిని వద్దని హెచ్చరించారు. అప్పటికీ మానుకోక పోవడంతో ఈ ఏడాది జులైలో చర్చిలో నిద్రిస్తుండగా అతడిని కొట్టి కాలువలో పడేశారు. విషయం తెలిసిన బంధువులు పాస్టర్‌ను స్థానిక సీహెచ్‌సీలో చేర్పించగా తిరిగి దాడి చేస్తారేమోనని భయపడి ఆసుపత్రి నుంచి పారిపోయాడు. తర్వాత అక్టోబర్ నెల 10వ తేదీన ఒంగోలులో షాపింగ్ మాల్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా బంధువులు రిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ అదేనెల 14వ తేదిన మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారించారు. ఎట్టకేలకు మున్సిపాలిటీలోని మాచవరంలో ముద్దాయిలు వెంగయ్య, కొండమ్మ, బాల వెంగయ్య, వెంగళరావు, వంశీ, గురవమ్మ, మధు, గురుబాబు, మాలకొండయ్య, చెన్నకేశవులు, లక్ష్మీప్రసన్న, పిచ్చయ్యలను హత్యానేరం కింద అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. కార్యక్రమంలో కనిగిరి, పీసీపల్లి, హనుమంతునిపాడు, ఎస్సైలు, టి.శ్రీరామ్ పోలీసులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ఇంద్రజాల పెట్టెలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఒకటి, రెండు తరగతుల పిల్లలకు మరింత ఆసక్తికరంగా పాఠాలు బోధించేందుకు వీలుగా జాదూయి పిటారా (ఇంద్రజాల పెట్టెలు)ను ప్రభుత్వం అందజేసింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు 822 ప్రభుత్వ పాఠశాలలకు ఇవి సమకూరాయి. ఈ నెల 5న జరిగే మెగా పీటీఎంల్లో వీటిలోని బోధనోపకరణాలతో ప్రదర్శన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తెలుగు, గణితంపై పిల్లల్లో ఆసక్తి పెంచేలా వివిధ ఉపకరణాలు, పపెట్లు (తోలుబొమ్మలు), ఇంద్రజాలికులు వినియోగించే పలు రకాల వస్తువులు వీటిలో ఉన్నాయి.

ఆక్రమిత భూముల పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల ఆక్రమణ ఉపేక్షించేది లేదని తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి హెచ్చరించారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ఆపై వెంచర్లు వేయడంపై బుధవారం 'ఈనాడు'లో '...నాయకుల దొంగదెబ్బ...అధికారుల మీనమేషాలు' అనే శీర్షికతో వచ్చిన కథనానికి తహసీల్దార్ స్పందించారు. కనిగిరి- పొదిలి రోడ్డు, కనిగిరి- కంభం రోడ్డు, పామూరు రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తదితర ప్రాంతాల్లో ఆక్రమణల్లో ఉన్న ప్రభుత్వ, గ్రేజింగ్, పశువుల బీడు, అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో జిల్లా ఉన్నతాధికార్ల ఆదేశాలతో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారని, అందులో వేసిన వెంచర్లు తొలగించారని, తిరిగి ఆక్రమించడం నేరమన్నారు. ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. గతంలో జిల్లా అధికార్లు ప్రకటించిన జాబితా ప్రకారం అన్నింటిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యకలాపాలకు వినియోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి, వీఆర్వోలు

రైతులకు మెరుగైన ఆదాయమే లక్ష్యం

సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

మద్దిపాడు, న్యూస్‌టుడే: సాగులో ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తేవడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ రాజాబాబు తెలిపారు. మద్దిపాడు మండలం దొడ్డవరంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా... మీ కోసం' కార్యక్రమంలో మాట్లాడారు. నూతన విధానాలపై సాగుదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలోనూ అధికారులు అందుబాటులో ఉండి... వాతావరణం, మార్కెట్ పరిస్థితులపై అవగాహన కల్పిస్తారని వివరించారు. తూర్పు గోదావరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమాన్ని స్క్రీనింగ్ ఏర్పాటు చేసిన తెరపై రైతులతో కలిసి వీక్షించారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, ఎస్సీ, బీసీ సంక్షేమాధికారులు లక్ష్మానాయక్, నిర్మలా జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఏవో స్వర్ణలత, సర్పంచి సుబ్బారావు, తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు. ● మద్దిపాడులోని బీసీ, ఎస్సీ బాలుర వసతిగృహాలను కలెక్టర్ తనిఖీ చేశారు. బీసీ వసతి గృహంలో సౌకర్యాలు సరిగా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. మళ్లీ పరిశీలనకు వచ్చేసరికి అన్నీ సరిచేయాలని వార్డెన్‌ను హెచ్చరించారు.

అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకోండి

మాట్లాడుతున్న పట్టణ ప్రణాళిక ఆర్డీడీ మధుకుమార్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అనధికారిక నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోకపోతే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పట్టణ ప్రణాళిక విభాగం ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పి.మధుకుమార్ తెలిపారు. బీఆర్‌ఎస్‌పై ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ఆగస్టు 31లోపు నిర్మించిన అన్ని అనధికారిక నిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. బిల్డర్లు సకాలంలో దరఖాస్తు చేసుకుని నిర్ణీత రుసుము చెల్లించాలన్నారు. దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బిల్డర్లు, లైసెన్స్‌డ్ ఇంజినీర్లు, మేయర్ సుజాత, క్రెడాయ్ అధ్యక్షుడు రాజేంద్ర, టీపీవో బాబూరావు, ఒడా పీవో ఎంవీవీ ప్రసాద్, ఎల్టీపీల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రం అంతటా ఏఐసీసీ కార్యకలాపాలు

ఎన్నికైన జిల్లా నూతన కమిటీ సభ్యులు

దర్శి, న్యూస్‌టుడే: ఆల్‌ఇండియా క్రిస్టియన్ చర్చి కౌన్సిల్ (ఏఐసీసీ) కార్యకలాపాలను రాష్ట్రం అంతటా విస్తరింపజేస్తామని సంఘ ఛైర్మన్ బిషప్ మోహన్‌దాస్ అన్నారు. దర్శిలో పొదిలి రోడ్డులోని కల్యాణ మండపంలో సంఘ జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 400 మంది పాస్టర్లకు దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఆదామ్‌బాబు, సురేష్, ఇతరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రత్నమంజుల అన్నారు. మండలంలోని వేముల గ్రామంలోని ఆర్‌ఎస్‌కేలో రైతుల కోసం ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షణ ద్వారా తిలకించారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. మండలంలో కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఏవో తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత నీటితోనే ఆరోగ్యం

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ డబ్ల్యూఎస్ డీఈఈ విశ్వనాథరెడ్డి, ఏఈఈ శ్రీకాంత్

కనిగిరి, న్యూస్‌టుడే: సురక్షితమైన నీటిని తాగి ఆరోగ్యకరంగా ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వి.విశ్వనాథరెడ్డి తెలిపారు. జల సురక్ష మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పునుగోడు, ఎస్టీ కాలనీల్లో ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రమైన నీటిని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉండే గ్రామాల్లో తప్పనిసరిగా శుద్ధజలాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో మంచి నీటి ట్యాంకులు శుభ్రం చేయించారు. ఫ్లోరైడ్ పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ శ్రీకాంత్, ప్రజలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

● రూ.10 లక్షల విలువైన బైకుల స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలతో సీఐ, ఎస్సై

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: వరుసగా ద్విచక్ర వాహనాలు దొంగిలిస్తున్న ముఠాను పుల్లలచెరువు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మార్కాపురం డీఎస్పీ నాగరాజు ఈ వివరాలు వెల్లడించారు. పాత చెరువు తండాకు చెందిన ఎం.లక్ష్మానాయక్ గత నెల 29న పుల్లలచెరువు బస్టాండ్ ఆవరణలో తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేయగా, చోరీకి గురైంది. ఫిర్యాదు అందుకున్న ఎస్సై సంపత్‌కుమార్ పాత చోరీ కేసుల్లో నిందితులపై నిఘా పెట్టి విచారించగా.. పల్నాడు జిల్లా వినుకొండ మండలం గణేష్‌పాలేనికి చెందిన చొప్పరపు వేణు, సన్నీ నిందితులుగా తేలడంతో వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ. పది లక్షల విలువైన పదకొండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటికే పది చోరీ కేసులున్నట్లు డీఎస్పీ తెలిపారు. చోరీ కేసును ఛేదించిన పోలీసులు రమేష్, అరుణ్‌కుమార్, వీరాంజనేయులు, వేణు, కాశీబాబు, సత్యనారాయణను డీఎస్పీ, సీఐ అజయ్‌కుమార్ అభినందించారు.

కంటైనర్ నిలిచి రాకపోకలకు అంతరాయం

ఆగిపోయిన వాహనాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: రహదారిపై ఓ భారీ కంటైనర్ నిలిచిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సంఘటన టంగుటూరు మండలం వల్లూరు సమీపంలో 16వ నం.జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చెన్నై- విజయవాడ మార్గంలో వెళ్తున్న ఓ భారీ కంటైనర్ వల్లూరు సమీపానికి వచ్చే సరికి చెన్నై మార్గం వైపు వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలో డివైడర్ మధ్యగా వెళ్లేందుకు వాహన చోదకుడు ప్రయత్నించాడు. ఆ సమయంలో రోడ్డుపై కంటైనర్ నిలిచిపోవడంతో వెనుక వస్తున్న వాహనాలన్నీ ఆగిపోయాయి. ఇలా గంట సేపు రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో భారీ ప్రమాదం ఏదైనా జరిగిందేమోనని ఆందోళన చెందారు. చివరకు ఇతర వాహన చోదకులు, స్థానికులు తీవ్రంగా శ్రమించి కంటైనర్‌ను పంపించారు. తరువాత ట్రాఫిక్ సమస్య తొలగింది.

చిరుత పాదముద్రల గుర్తింపు

సాసర్‌పిట్ వద్ద పాదముద్రను పరిశీలిస్తున్న సిబ్బంది

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గుండంచర్ల సమీపంలోని అటవీ ప్రాంతంలో చిరుతపులి పాదముద్రలను గుర్తించినట్లు అటవీశాఖ ఎఫ్‌బీవో రవికుమార్ తెలిపారు. డిప్యూటీ ఆర్‌వో జి.నాగరాజు, ఎఫ్‌బీవో బాలకుమారితో కలిసి గుండంచర్ల, కలనూతల అటవీప్రాంతంలో బుధవారం పులుల గణనలో భాగంగా పరిశీలిస్తుండగా సాసర్ పిట్స్ వద్ద చిరుత పాదముద్రలు కన్పించాయని చెప్పారు.

సాగర్ కాలువలో విద్యార్థి గల్లంతు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో జారిపడి ఓ ఇంజినీరింగ్ విద్యార్థి గల్లంతైన సంఘటన త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజుపాలేనికి చెందిన పెద్దపూడి **సురేంద్రరెడ్డి** గుంటూరులో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. బంధువుల ఇంట్లో జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం ఇంటికి వచ్చాడు. బుధవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలోని సాగర్ ప్రధాన కాలువ వద్దకు వెళ్లాడు. మధ్యాహ్నం వరకూ ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కాలువ వద్దకు వెళ్లగా, గట్టుపై ద్విచక్ర వాహనం, చెప్పులు కన్పించాయి. దీంతో స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారమివ్వగా తహసీల్దార్ కృష్ణమోహన్, ఎస్సై శివ బసవరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టినా ఎలాంటి ఫలితం కన్పించలేదు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండు వెలుపల మార్గం వద్ద బుధవారం ఒక వృద్ధుడిని కావలి డిపోకు చెందిన బస్సు ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మూలగుంటపాడు గ్రామానికి చెందిన కాపా వెంకట్రామిరెడ్డి వ్యక్తిగత పనుల మీద మండల కేంద్రానికి వచ్చి తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఒంగోలు నుంచి కావలి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ప్రాంగణం వెలుపల రామిరెడ్డిని ఢీకొట్టగా రహదారిపై పడిపోయాడు. బస్సు టైరు అతని ఎడమ కాలుపై వెళ్లగా పాదానికి తీవ్ర రక్త గాయమైంది. స్థానికులు చికిత్స కోసం హుటాహుటిన 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు, జరిమానా విధిస్తూ ఒంగోలు రెండో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎస్కే రోషన్ తీర్పు ఇచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. చీరాలకు చెందిన బి.సత్యనారాయణ వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన కె.రాధాకృష్ణ నుంచి రూ.4.50 లక్షలు అప్పుగా తీసుకున్నారు. బాకీ చెల్లింపు నిమిత్తం రూ.6 లక్షలకు చెక్కు ఇచ్చారు. ఖాతాలో తగినంత నగదు లేక అది చెల్లలేదు. విషయం నోటీసు ద్వారా తెలియజేసినా సరైన స్పందన లేకపోవడంతో కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన న్యాయమూర్తి... నేరం రుజువు కావడంతో నిందితుడికి ఆరు నెలల జైలు, రూ.7 లక్షల జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని ఫిర్యాదికి పరిహారంగా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 132, రిటైల్ లైవ్ - 159, చికెన్ విత్ స్కిన్ - 231, చికెన్ స్కిన్‌లెస్- 262

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

ఇల్లు అపార్ట్‌మెంట్సు ల్యాండ్ డెవలప్‌మెంట్ కొరకు సంప్రదించండి. మాచే నిర్మించబడే నిర్మాణాలకు 5సంవత్సరాలవరకు వారంటీ లభించును. www.mistermason.in ✆6300923212

PLOT FOR SALE

East Facing 364 Sq.Yards Plot in SBI Colony, Kurnool Road, Ongole. is for URGENT sale. No Brokers. Ph: 83285 05374.

JOBS

నెల్లూరు సిటీ ప్రముఖ పాల ఫ్యాక్టరీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం+రూమ్+EPF+ESI కలదు. సెల్: 9705551528.

ఒంగోలు, మార్కాపురం APSRTC కార్గో కౌంటర్ నందు పనిచేయుటకు (M) కావలెను. మంచి జీతం కలదు. సెల్: 95428 67588, 80081 22450

చీరాల నర్సింగ్ కాలేజి హాస్టల్‌కి స్టే చేసే వార్డెన్ కావలెను. వెంటనే సంప్రదించండి. సెల్: 82474 63509, 73969 95852.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 89776 39663

మాంటిస్సోరివారి బట్టర్‌ఫ్లై ప్లేస్కూలు, ఒంగోలు నందు LKG టీచర్స్ కావలెను. స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి. వెంటనే సంప్రదించగలరు. సెల్: 99596 56999

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WANTED

సాయిగౌతమి ఎర్త్ మూవర్స్ & టిప్పర్ సర్వీసెస్ & కన్‌స్ట్రక్షన్‌లో పనిచేయుటకు M.S. ఆఫీస్, Excel లో అనుభవం కల్గిన (స్త్రీ) కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంతనూతలపాడు, శాలరీ: RS. 20,000/-

Cell: 9000429888 9949961572

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ఉత్సాహంగా విద్యార్థుల ఉపన్యాస పోటీలు

కంభం : బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ మధురవాణి, ఉపాధ్యాయినులు

కంభం: స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉపన్యాస పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థినులు తమ ప్రతిభ చూపారు. విద్యార్థినులు వి.జూలి (10వ తరగతి), ఎస్. లహరి (9వ తరగతి), జి.దివ్య (8వ తరగతి) మొదటి మూడు బహుమతులు సాధించారు. వారికి ప్రిన్సిపల్ కె.మధురవాణి, వైస్ ప్రిన్సిపల్ కె.వి.శ్రావణలక్ష్మి, ఉపాధ్యాయినులు ఎం.శారదాదేవి, వి.రేష్మకుమారి బహుమతులు అందజేశారు.

చంద్రబాబుతో మార్కాపురం జిల్లా కల సాకారం

సర్పంచి రమణయ్యను తెదేపాలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: జేసీ అగ్రహారం సర్పంచి మేకల రమణయ్యతో పాటు వైకాపా నాయకులు ఆ పార్టీని వీడారు. ఈ మేరకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా పాలనలో మార్కాపురం జిల్లా చేయకుండా నిర్లక్ష్యం చేశారని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కలను నెరవేర్చారన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ముందుకు వెళుతోందన్నారు. ఆయనతో పాటు వెంకటరంగారెడ్డి, పి.చెన్నారెడ్డి, కొండపోగు సుధాకర్, కత్తి దావీద్, తిమోతి తదితరులు పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

విద్యార్థుల పెద్ద మనస్సు

యర్రగొండపాలెం పట్టణం: త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లెకు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు గోపి కుమారుడు విలియంకేరి (4) దివ్యాంగుడు. చిన్ననాటి నుంచి నడవలేని స్థితిలో ఉన్నాడు. శస్త్ర చికిత్సకు రూ. లక్షల్లో ఖర్చవుతుందని తెలియడంతో స్థానిక చైతన్య పాఠశాల విద్యార్థులు పెద్ద మనసు చేసుకుని రూ.10 వేలు సమీకరించారు. అదేవిధంగా స్థానిక చైతన్యజ్యోతి ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు రూ.9 వేలు వేసుకుని, మొత్తం రూ.19 వేలను బాలుడి తండ్రి గోపికి బుధవారం అందజేశారు. ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు టి.వీరారెడ్డి, కోటేశ్వర్లు, బాబులేనాయక్, రవీంద్రబాబు, ఇమామ్, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నగదు సాయం అందజేస్తున్న ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు

స్థలం కేటాయిస్తే రైతు బజార్ల ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

పొదిలి, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వం స్థలం కేటాయిస్తే మార్కెట్ యార్డు ద్వారా రైతుబజారు ఏర్పాటు చేస్తామని పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రవితేజరెడ్డి చెప్పారు. బుధవారం ఈనాడులో ప్రచురితమైన 'రహదారులే మార్కెట్లు.. విక్రయాలకు పాట్లు' శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఏఎంసీ ద్వారా రైతుబజారు ఏర్పాటు చేసేందుకు స్థలం కొరతగా ఉందన్నారు. స్థలం కేటాయింపునకు తహసీల్దార్‌కు లిఖితపూర్వకంగా లేఖ రాసినట్లు ఆయన చెప్పారు. స్థలం మంజూరుచేస్తే రైతుబజారు నిర్మిస్తామన్నారు.

సిబ్బంది పనితీరు మార్చుకోవాలి

యర్రగొండపాలెం, పట్టణం, న్యూస్‌టుడే: సిబ్బంది పనితీరు మార్చుకోవాలని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు సూచించారు. డీఆర్డీఏ-వెలుగు శాఖపై బుధవారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేర్చడంలో విఫలమవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పనిచేయడం ఇష్టంలేని వారు బదిలీపై వెళ్లాలని హెచ్చరించారు. బీపీఎం పనితీరుపై ఫిర్యాదులు వస్తున్నాయని, సరిచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్త్రీనిధి రుణాల రికవరీపై డీపీఎం నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజుల్లో పూర్తిగా రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, దోర్నాల అధ్యక్షులు మాబు, రెంటపల్లి సుబ్బారెడ్డి, మంత్రూనాయక్, చెవుల అంజయ్య, ఐటీడీపీ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, పోకా సుబ్బయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నేత ఎరిక్షన్‌బాబు, చిత్రంలో పార్టీ నాయకులు, అధికారులు

పొదిలి కొండపై దుష్ప్రచారం తగదు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి కొండ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయాన్ని తరలించేశారంటూ దుష్ప్రచారం చేయడం సరికాదని మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పొదిలిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వామి గుడి పొదిలి భౌగోళిక ప్రాంతంలోనే ఉందని, దానికి సంబంధించిన మెట్లు, దారి అంతా మర్రిపూడి మండలంలో ఉన్నాయన్నారు. గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌లో గతంలో పొదిలి కింద ఏడు, మర్రిపూడి పరిధిలో ఆరు దేవాలయాలు ఉన్నాయన్నారు. ఇప్పుడు మర్రిపూడి కింద ఏడు దేవాలయాలుగా మార్చడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదన్నారు. పొదిలికొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం పొదిలి మండలంలోనే ఉంటుందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి జి.భాస్కర్, నాయకులు ఖుద్దూస్, వెంకట్రామిరెడ్డి, మెహరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన రైల్వే పనులు

● గిద్దలూరులో తప్పని అవస్థలు

మూడో ప్లాట్‌ఫాంపై నాపరాళ్లు వేయకుండా ఇలా..

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం :

రైల్వే నవీకరణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. గిద్దలూరు స్టేషన్‌ను కేంద్ర ప్రభుత్వం గతేడాది అమృత్ స్టేషన్‌గా ఎంపికచేసి అభివృద్ధి చేసేందుకు రూ.11.71 కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులతో ప్లాట్‌ఫాంల ఆధునికీకరణ, ప్రయాణికుల వెయిటింగ్ గదులు, సమాచార సూచిక బోర్డులు, లిఫ్ట్ సౌకర్యం, స్టేషన్ ముఖద్వారం పనులు చేపట్టాల్సి ఉంది. వాటిని దక్కించుకున్న గుత్తేదారుడు ప్లాట్‌ఫాం పైకప్పు పనులు పూర్తి చేసి, వాటి ఎత్తు, పొడవు పెంచారు. మూడో ప్లాట్‌ఫాం నిర్మాణం చేపట్టినా.. ఫ్లోరింగ్ పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలివేశారు. లిఫ్ట్‌ల నిర్మాణం పూర్తయినా నేటికీ వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో వృద్ధులు, వికలాంగులు రెండో, మూడో ప్లాట్‌ఫాంల వద్దకు వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ఆ ప్లాట్‌ఫాంలలో నీటి సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురాలేదు. బోగీలను గుర్తించేవిధంగా బోర్డులు నేటికీ ఏర్పాటు చేయలేదు. దీంతో ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు. వేచి ఉండే గదులను నవీకరించాల్సి ఉండగా, వాటిని పట్టించుకోలేదు. రైల్వే స్టేషన్ ముఖ ద్వారం, ముందుద్వారం వద్ద పచ్చదనం పెంపొందించాల్సి ఉండగా, అవేమీ చేపట్టలేదు. రైల్వే స్టేషన్ ఆవరణలో పే అండ్ యూజ్ మరుగుదొడ్లలో సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేసి లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నిర్మాణం పూర్తయినా వినియోగంలోకి రాని లిఫ్ట్

పేదలకు వరం సీఎం సహాయ నిధి

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంలాంటిదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో 10 మంది బాధితుల నివాసాల వద్దకు వెళ్లి రూ.5,91,554 విలువైన చెక్కులను అందించారు. తెదేపా నాయకులు బాషాపతి నాయుడు, సర్పంచి సుఖ్‌దేవ్, తెదేపా కన్వీనర్ బాబూరావు, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న వసంతలక్ష్మి

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

పొదిలి, న్యూస్‌టుడే: అధికారుల సూచన మేరకు రైతులు పంటలు సాగుచేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని ఉమామహేశ్వరపల్లిలో జరిగిన 'రైతన్నా..మీ కోసం' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కూటమి పాలనలో వ్యవసాయ అనుబంధరంగాలలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. రైతులకు కావల్సిన పరికరాల గురించి అధికారుల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. కందిపప్పు, కారంపొడి వంటివి ప్రాసెస్ చేసి అమ్ముకోవడం వల్ల రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని సూచించారు. వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పి.వేణు, దర్శి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఉద్యాన అధికారి ధనలక్ష్మి, తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం గ్రామీణం: నూతన జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో బుధవారం మార్కాపురంలోని 8వ వార్డులో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అభినందనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేను అభినందించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి.

చేయూతనిస్తే దివ్యాంగులకు భవిత

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: చేయూతనందిస్తే దివ్యాంగులకు మంచి జీవితం సొంతమవుతుందని మార్కాపురం సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ రామచంద్రరావు అన్నారు. స్థానిక బాలల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో చికిత్స తీసుకుంటున్న చిన్నారులను ప్రోత్సహించి బహుమతులు అందించారు.

● యర్రగొండపాలెం పట్టణం: స్థానిక ముస్లిం యూత్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. బియ్యం, కందిపప్పు, నూనె తదితర సరుకులు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, సత్తార్, వికలాంగుల నాయకులు పాలంకయ్య, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కంభం: వివిధ ప్రతిభావంతుల్లో అసాధారణ ప్రతిభ ఉంటుందని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. స్థానిక బోర్డు స్కూల్‌లోని భవిత కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, ఐఈఆర్టీలు క్రాంతికుమార్, అరుణ్‌కుమార్, ఫిజియోథెరపిస్టు సంధ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● రాచర్ల: ఆకవీడు ప్రాథమిక, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు గిద్దలూరుకు చెందిన బాలకోటయ్య, సురేష్ కుమార్ బుధవారం రాత పుస్తకాలు అందజేశారు. స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఎం.వి.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణమూర్తి, ఆంజనేయులు, రవి, చంద్రుడు, వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● అర్ధవీడు: భవిత కేంద్రంలో బుధవారం ఎంఈవో-2 లక్ష్మీనాయక్ పాల్గొని దివ్యాంగ చిన్నారులకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు.

మార్కాపురం: జీజీహెచ్‌లో దివ్యాంగులతో సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రరావు

విద్యార్థులే..ఉపాధ్యాయులైన వేళ..

ఎప్పుడూ చదువులతో కుస్తీ పట్టే విద్యార్థులు కాస్తా..ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల అవతారమెత్తారు. ఈ కార్యక్రమం పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పాఠశాలలో నిర్వహించిన మాక్ పేరెంట్స్ సమావేశం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా, అధికారులు, తల్లిదండ్రుల పాత్రల్లో అలరించారు. - మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:

ఇంటి నుంచే మంచినీళ్ల మోత

వేములకోట ఉన్నత పాఠశాలలోనిదీ చిత్రం. ఈ బడిలో సుమారు 250 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలోని శుద్ధజల ప్లాంటు మరమ్మతులకు గురవ్వడంతో విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. నిర్వహణ లోపంతో ప్లాంటు మరమ్మతులకు గురైంది. దీంతో చాలామంది విద్యార్థులు ఇళ్ల వద్ద నుంచే నీటి సీసాలు తెచ్చుకుని గొంతు తడుపుకుంటున్నారు. - మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

దొనకొండ విలీనంతోనే అభివృద్ధి

దొనకొండ, దర్శి ప్రాంతాలను మార్కాపురం జిల్లాలో విలీనం చేయాలని మార్కాపురం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి నాగేంద్రుడు, గౌరవ అధ్యక్షుడు మీనిగ ప్రసాద్ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలోని కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందనున్న దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురంలో ఉంచడమే సబబు అన్నారు. ఉపాధ్యక్షులు వి.బాలు, నారాయణరెడ్డి, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. - కంభం, న్యూస్‌టుడే:

నాణ్యత పరిశీలిస్తూ..పట్టాలపై పరుగులు

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్‌లో ట్రాక్ నాణ్యతను అధికారులు పరిశీలిస్తున్నారు. బుధవారం ఇంజినీరింగ్ అధికారులు ట్రాక్‌ను నిశితంగా చూశారు. దర్శి నుంచి కనిగిరి వరకు పనులు పూర్తయ్యాయి. ట్రాక్‌పై ట్రాలీ వాహనంలో వచ్చిన అధికారులు వంతెనలు, మలుపుల వద్ద పట్టాల పటిష్ఠతను అంచనా వేశారు. పనులు పూర్తిచేసి రైళ్ల రాకపోకలు ప్రారంభించేందుకు కృషిచేస్తున్నట్లు అధికారులు చెప్పారు. పొదిలిలో రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పొదిలి, న్యూస్‌టుడే:

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు దరఖాస్తులు

త్రిపురాంతకం గ్రామీణం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 5లోగా అకడమిక్ ఇనస్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కేటీ మల్లికార్జున నాయక్ తెలిపారు. మిరియంపల్లి, దూపాడు ఎస్సీ, సోమేపల్లి, పాత అన్నసముద్రం, పాత ముడివేముల, దూపాడు పాఠశాలల్లో ఖాళీగా పోస్టుల్లో ఇన్‌స్ట్రక్టర్ల నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఖాళీల ప్రకటన..

యర్రగొండపాలెం, పుల్లలచెరువు: పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల స్థానంలో 'అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించనుంది. ఈమేరకు మండలాల వారీగా ఖాళీల వివరాలను విద్యాశాఖ ప్రకటించింది. అర్హులైనవారు ఎమ్మార్సీ కార్యాలయాల్లో దరఖాస్తులు 5వ తేదీలోగా సమర్పించాలని వై.పాలెం, పుల్లలచెరువు ఎంఈవోలు ఆంజనేయులు, భాస్కర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

కంభం, న్యూస్‌టుడే : జంగంగుంట్ల ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న పులిగుజ్జు శ్రీవల్లి (12) బుధవారం వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాలిక నాలుగు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుండటంతో ప్రైవేటు వైద్యశాలలో చేర్పించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని ప్రధానోపాధ్యాయుడు గని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సందర్శించారు.

కోటేశ్వరరావు సేవలు ఆదర్శనీయం

పొదిలి, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి దివంగత ఆవులూరి కోటేశ్వరరావు ప్రజలకు ఎనలేని సేవలందించారని మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు. బుధవారం కంభాలపాడులో నిర్వహించిన సంస్మరణ సభలో మాట్లాడారు. తెదేపా నాయకులు ఎ.యల్లమంద, ఇమాంసాహెబ్, ఖుద్దూస్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దళారుల చేతిలో మోసపోవద్దు

త్రిపురాంతకం గ్రామీణం: ధాన్యం అమ్మకాల్లో దళారుల చేతిలో మోసపోవద్దని మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి రైతులకు సూచించారు. త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం రైతు సేవాకేంద్రంలో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలో దూపాడు-1, త్రిపురాంతకం, వెల్లంపల్లి, విశ్వనాథపురం, కంకణాలపల్లి, పాత అన్నసముద్రం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. ధాన్యం అమ్మిన ఆరు గంటలకే రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యం వంద కిలోలు రూ.2389, 75 కిలోలు రూ.1792, గ్రేడ్ బి రకం వంద కిలోలు రూ.2369, 75 కిలోలు రూ.1777కు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహనరావు, ఏవో సంగమేశ్వరరెడ్డి, తెదేపా నాయకుడు వలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత పొలంలో పంట కోసివేత

కంభం, న్యూస్‌టుడే: కందులాపురంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి సాగు చేసిన కంది పంటను రెవెన్యూ అధికారులు బుధవారం కోసివేశారు. ఆర్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన హరికిరణ్ సర్వే నంబర్ 658-ఎలోని రస్తా పోరంబోకు 30 సెంట్ల భూమిలో 26 సెంట్లు ఆక్రమించి కంది సాగు చేశాడు. దీంతో అధికారులు ప్రభుత్వ భూమిలో ఉన్న పంటను కోసివేశారు. ఆ భూమి తాను కొనుగోలు చేసినట్లు హరికిరణ్ తెలిపారు. ఆయన రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దారవీడు, న్యూస్‌టుడే: వైడీపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన దేవెండ్ల జ్యోత్స్న ప్రియ, వలపర్ల రూతు, ఇండ్లచెరువు శిరీష, వెన్నా కృష్ణవేణిని బుధవారం అభినందించారు. మచిలీపట్నం, పులివెందులలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. హరియాణాలో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

శనగ పంట తొలగించారని ఫిర్యాదు

అర్ధవీడు, న్యూస్‌టుడే: పప్పుశనగ పంటను తొలగించారని ఓ రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంభం పట్టణానికి చెందిన శివశంకర్ కాకర్ల సమీపంలో ఎకరన్నర పొలంలో పప్పుశనగ పైరు వేశారు. అయితే కొందరు వ్యక్తులు ఆయన పొలంలోని శనగ పంటను పీకివేశారు. దీంతో తాను జీవనాధారం కోల్పోయానని బాధితుడు అర్ధవీడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పత్తిపై దిగుమతి సుంకాలు పెంచాలి

బేస్తవారపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పత్తి పంట దిగుమతి సుంకాలను తిరిగి 50 శాతం పెంచాలని నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం కార్యదర్శి ఢాకాల పుల్లయ్య డిమాండ్ చేశారు. పత్తి దిగుమతి సుంకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వినతి తహసీల్దార్ జితేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చి, తర్వాత ద్రోహం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి జోసఫ్, ఇతర వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

స్వామిత్వతో ప్రజలకు మేలు

కంభం, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వేతో ప్రజలకు మేలు చేకూరుతుందని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. కందులాపురం పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామ సభ నిర్వహించి మాట్లాడారు.

డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట మండల నూతన డిప్యూటీ ఎంపీడీవోగా **పి.శివబాబు** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరు జిల్లా కొల్లూరు మండలం పోతర్లంక పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

పశ్చిమంలో స్మార్ట్ పంపిణీ పడక

● అధికారుల వద్దే వేల రేషన్‌కార్డులు

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం, పొదిలి :

రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరా వ్యవస్థలో సమూల మార్పులు చేసే ఉద్దేశ్యంతో పాత రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు అందజేసింది. దీన్ని పెద్దఎత్తున ప్రారంభించగా, పశ్చిమ ప్రాంతంలో సింహభాగం కార్డులు అధికారుల వద్దే మూలుగుతున్నాయి. క్యూఆర్ కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ సౌకర్యాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకునేలా రూపొందించారు. దీనివల్ల పారదర్శకత, పోర్టబిలిటీ లక్ష్యాలను చేరుకునే అవకాశముంది. అనేక మండలాల్లో భారీఎత్తున కార్డులు పంపిణీ అయినా, వలసలు, ఈ-కేవైసీ సమస్యలు, చిరునామా మార్పులు, అధికారుల ప్రచార లోపాలు సమస్యలుగా మారాయి. దీంతో వేల సంఖ్యలో స్మార్ట్ కార్డులు సంబంధిత రేషన్ దుకాణాలు, వార్డు, గ్రామ సచివాలయాల వద్ద పెండింగ్‌లో ఉండిపోయినట్లు తెలుస్తోంది.

లబ్ధిదారుల వలసలతో..

కార్డులు అందజేయకపోవడానికి ప్రధాన కారణం వలసలే అని భావిస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో ఎక్కువమంది నిరుపేదలున్నారు. వీరంతా హైదరాబాద్, విజయవాడ, తిరుపతి తదితర నగరాలకు వలసపోవడం వల్ల వారికి అందించే వీలు చిక్కలేదని అధికారులు చెబుతున్నారు. దీనికితోడు కుటుంబ విభజన, కొత్తగా ఆమోదించిన కొత్త కార్డుల ప్రింటింగ్, డెలివరీలో విరామం రావడం కూడా ఓ కారణమని తెలుస్తోంది. బయోమెట్రిక్, ఈ-కేవైసీ లోపాలు సరిచేసే వరకు కార్డు యాక్టివేషన్ ఆలస్యమవ్వడంతో అనుకున్న లక్ష్యాలు చేరుకోలేకపోయారు.

స్పెషల్ డ్రైవ్ చేపడితేనే..

పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలో దాదాపు 11,000కు పైగా రేషన్‌కార్డులు ఇంకా అధికారుల వద్ద మిగిలే ఉన్నాయి. వాటిని వేగంగా లబ్ధిదారుల చేతికి చేర్చాలంటే స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు. గ్రామస్థాయిలో కార్డు పెండింగ్ జాబితాలను బహిరంగంగా ప్రదర్శించడం, మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్ అలెర్ట్‌లు పంపడం ద్వారా మిగిలిన కార్డుల పంపిణీని వేగవంతం చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. లేకుంటే ప్రభుత్వ లక్ష్యం నీరుగారే అవకాశముంది.

వేములకోటలో స్మార్ట్ కార్డుల పంపిణీ

ఎక్కువ మేరకు అందజేశాం

మార్కాపురం మండలంలో స్మార్ట్ కార్డుల పంపిణీ ఎక్కువ మేరకు పూర్తయింది. స్థానికంగా నివాసం ఉండేవారికి దాదాపు పంపిణీ చేశాం. వలసవెళ్లిన ప్రజలు త్వరితగతిన కార్డులు తీసుకోవాలి. లేకుంటే అవి రద్దయ్యే అవకాశముంది.

- కె.చిరంజీవి, మార్కాపురం తహసీల్దారు

పెండింగ్ కార్డులు ఇలా..

మండలం:	మార్కాపురం	పొదిలి	కొనకనమిట్ల	వైపాలెం	త్రిపురాంతకం	పుల్లలచెరువు	దోర్నాల	పెద్దారవీడు
కార్డులు :	2000	927	687	2400	1800	1500	1000	1100

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడ

జోనల్ కార్యాలయం, హైదరాబాద్ జోన్: డోర్ నెం.3-6-289, మొదటి అంతస్తు, కరీమ్ మంజిల్, పాత ఎం.ఎల్.ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500029, ఫోన్: 040-23287201

లీజు ప్రాతిపదికన ఆవరణ కావలెను

బ్యాంక్ ఆఫ్ బరోడ, జోనల్ కార్యాలయం, హైదరాబాద్ వారికి ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లా, **పుల్లలచెరువు మండలం, ముతుకుల** గ్రామం నందు వారి శాఖను ఏర్పాటు చేయుటకు **1000 నుండి 1350** చదరపు అడుగుల కార్పెట్ ఏరియా విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్ నందు అన్ని వసతులు కలిగిన సరిపడా విద్యుత్ సదుపాయం ఉన్న ప్రాంగణం కావలెను. ఆ ప్రాంగణం 3 నెలల వ్యవధిలోపు వినియోగించుటకు సిద్ధంగా ఉండవలెను. ఆసక్తి గలవారు తమ ఆఫర్‌లను రెండు వేర్వేరు సీల్డ్ కవర్‌లలో "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని రాసి పైన పేర్కొన్న చిరునామాకు **ది.24-12-2025** లోపున సమర్పించవలెను. ప్రభుత్వ రంగ యూనిట్లు/ప్రభుత్వ విభాగాలకు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఏదైనా ఇతర వివరాలు లేదా టెండరు డాక్యుమెంట్ల కోసం బ్యాంక్ వెబ్‌సైట్: **www.bankofbaroda.com** కు లాగిన్ అవ్వగలరు. ఎట్టి కారణములు చూపకనే ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను అంగీకరించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంక్‌కు కలదు

అప్లికేషన్‌లు సమర్పించడానికి చివరి తేదీ: **24-12-2025 మ॥ 3.00 గం॥ల** వరకు.

సం/- జనరల్ మేనేజర్, జోనల్ కార్యాలయం, హైదరాబాద్

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

ఆలయాల అభివృద్ధికి రూ.2.13 కోట్ల మంజూరు

సి.ఎస్.పురం: కనిగిరి నియోజకవర్గంలోని మూడు ఆలయాలకు ప్రభుత్వం సర్వశ్రేయో నిధులు(సీజేఎఫ్) కింద రూ.2.13 కోట్లు మంజూరు చేసింది. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఈ నిధులు మంజూరుకు కృషిచేశారు. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో ధ్యాన మందిరం (అన్నదాన భవనం) నిర్మాణానికి రూ.83.33 లక్షలు, హనుమంతునిపాడు మండలం చిన గొల్లపల్లి శ్రీ చెన్నకేశవ, ఆంజనేయస్వామి ఆలయం పునర్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరైనట్లు ఆయా ఆలయాల కార్యనిర్వహణాధికారి ఎస్.నరసింహబాబు తెలిపారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.80 లక్షలు మంజూరయ్యాయి.

కనీస మద్దతు ధరకు ధాన్యం విక్రయాలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: రైతులు కనీస మద్దతు ధరకు ధాన్యం విక్రయించుకోవాలని నాగంబొట్లపాలెం సహకార సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బయ్య స్పష్టం చేశారు. లక్కవరం రైతు సేవా కేంద్రం వద్ద మండల తెదేపా అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏట బి.ప్రసాదరావు, పలువురు తెదేపా నాయకులతో కలిసి కొనుగోలు నిబంధనల పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. వీఏఏ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

నేడు కురిచేడులో అయ్యప్ప స్వామి నగరోత్సవం

కురిచేడు, న్యూస్‌టుడే: ఈనెల 4న అనగా గురువారం సాయంత్రం అయిదు గంటలనుంచి కురిచేడులోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి నగరోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ విషయాన్ని ఆలయ నిర్వాహలు నాసరయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చుట్టూ సమస్యలు.. చూపాలి పరిష్కారాలు

☛ అభివృద్ధికి దూరంగా శివారు ప్రాంతాలు

న్యూస్‌టుడే, కనిగిరి:

మున్సిపాలిటీల్లో శివారు ప్రాంతాల అభివృద్ధికి ఎప్పటికప్పుడు చర్యలు అవసరం. లేకపోతే కనీస సౌకర్యాలకూ నోచుకోక నివాసితులు తీవ్ర ఇబ్బంది పడక తప్పదు. ఇందుకు తాజా ఉదాహరణగా నిలుస్తోంది.. 'కనిగిరి మున్సిపాలిటీ.'

ఏళ్లుగా నెలకొన్నా పట్టించుకున్న వారు లేరు

కనిగిరి మున్సిపాలిటీలో 20 వార్డులుంటే అందులో 50 శాతం వార్డులు శివారు ప్రాంతాలే.. ఈ ప్రాంతాల్లో సమస్యలు ఏళ్లుగా నెలకొన్నా పట్టించుకున్న వారు లేకపోయారు. కూటమి ప్రభుత్వం రాకతో ఓ పక్క మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతున్నా శివారు ప్రాంతాల్లో మాత్రం సమస్యలు కొలిక్కి రావడంలేదు. ప్రధానంగా ఇందిరాకాలనీ, బీసీ కాలనీ, బొగ్గుల గొందికాలనీ, కాశిరెడ్డినగర్, దేవాంగ్‌నగర్, శివనగర్‌కాలనీ, ఎన్జీవోకాలనీ, సాయినగర్, అర్బన్ కాలనీ, చింతపాలెం, శంకవరం, కాశీపురం తదితర ప్రాంతాల్లో మౌలిక వసతుల కోసం ఎదురు చూస్తున్నాయి.

ఏ ప్రాంతంలో చూసినా..

ప్రధానంగా ఏ ప్రాంతంలో చూసినా మురుగు సమస్య, రోడ్ల సమస్య కన్పిస్తోంది. ఉన్న రోడ్లు చిల్ల చెట్లతో నిండిపోయాయి. రోజూ మురుగు కాల్వలు శుభ్రం చేయక పోవడంతో ఎక్కడి కక్కడే నిల్వ చేరి దుర్వాసన వస్తుంది. కొన్ని చోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. ఇంటింటికీ కుళాయి అన్నారు. కానీ ఇంత వరకు ఊసే లేక పోవడంతో నీటిని పట్టుకునేందుకు ట్యాంకరు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని చోట్ల రోడ్లు దెబ్బ తన్నాయి.

ఎన్జీవో కాలనీలో చిల్ల చెట్లతో మూసుకుపోయిన సీసీరోడ్డు

మట్టి రోడ్లు అయితే వర్షం వస్తే బురదమయంగా మారుతున్నాయి. మున్సిపల్ అధికార్లు స్పందించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నిధులు రావడమే ఆలస్యం

ఈ విషయమై మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావును వివరణ కోరగా రోడ్లకు, ఇంటింటికీ కుళాయికి, డ్రైనేజీ కాల్వలకు ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరు కాగానే శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సీఎస్.పురం మండలానికి ఏడు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు మంజూరయ్యాయని ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి కోరారు. చింతలపాలెం, బోయమడుగుల, వెంగనగుంట ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ పోస్టులు, కోవిలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం, పెదగోగులపల్లి ప్రాథమికోన్నత, నల్లమడుగుల, పెదరాజుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారని చెప్పారు. ఈ నెల 5వ తేదీలోపు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఎస్జీటీలకు నెలకు రూ.10 వేలు, స్కూల్ అసిస్టెంట్లకు నెలకి రూ.12,500 గౌరవ వేతనం ఇస్తారన్నారు.

◗ **ఎస్జీటీ ఉద్యోగానికి ..** జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి ఎంపీపీ పాఠశాలలో (ఈహెచ్‌పీ) ఖాళీగా ఉన్న ఒక ఎస్జీటీ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేంద్రవదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ సూచనల మేరకు ఆ పాఠశాలకు ఒక అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించడం జరుగుతుందని కాబట్టి ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తును మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. సందేహాలున్నా, అర్హతలు వివరాలు పూర్తిగా తెలుసుకోవాలన్నా సంప్రదించాలని కోరారు.

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 17/సి/2025

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, జయవరం గ్రామంలోని సర్వే నెం. 38-39 నందుగల చింతతోపులోని 32 చింతచెట్ల ఫలసాయం బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు తేది 08.12.2025న ఉదయం 11.00 గంటలకు జయవరం గ్రామ పంచాయతీ కార్యాలయమునందు వేలంపాట నిర్వహించబడును. సదరు వేలం పాటను ప్రభుత్వ మద్దతు ధర రూ. 9,700/- నిర్ణయించడం జరిగింది. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు తేది. 08.12.2025 ఉదయం 10.00 గం॥ లోపు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.1,500/- చెల్లించి పాటలో పాల్గొనగలరు. హెచ్చుపాడిన వారికి పాట మిగిలిన వారికి రిజిస్ట్రేషన్ ఫీజు వాపసు చెల్లించబడును.

ఇట్లు సం/- పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్
జయవరం గ్రామ పంచాయతీ, టంగుటూరు.

పృథులగిరి అభివృద్ధికి రూ.1.66 కోట్లు మంజూరు

మర్రిపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనృసింహ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చొరవతో రూ.1.66 కోట్లు మంజూరయ్యాయి. దేవస్థాన అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వీటితో దేవాలయం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేవాలయం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన దేవాలయం కొండపైన ఉండటంతో అభివృద్ధి జరగలేదు. ఇటీవల కాలంలో దాతలు, దేవస్థాన అధికారుల చొరవతో మౌలిక వసతులు సమకూరుతున్నాయి.

పృథులగిరి దేవాలయం

దర్శిలో తాగునీటి పరీక్షల నిర్వహణ

దర్శి, న్యూస్‌టుడే: 'జల సురక్ష మాసం' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బుధవారం దర్శిలో తాగునీటి పరీక్షలు నిర్వహించారు. దర్శిలో 12 వ వార్డులో తాగునీటి నమూనాలు సేకరించి, శుద్ధి పరికరాల ద్వారా పరీక్షించారు. వీటిని మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్ పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ ఒక వార్డు చొప్పున నీటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, చిన్నా, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటికి పరీక్షల అనంతరం పరిశీలిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య తదితరులు

చిన్నారుల చదువు తల్లిదండ్రులకు తెలపాలి

దర్శి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పీటీఎం సమావేశంలో పిల్లల చదువుల పురోగతి, ఇతర విషయాలను తల్లిదండ్రులకు తెలపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ అన్నారు. ఈ నెల 5వ తేదీన నిర్వహించే మెగా పీటీఎం నమూనా కార్యక్రమాన్ని బుధవారం దర్శి కస్తూర్బా విద్యాలయంలో నిర్వహించగా, జేసీ పాల్గొని పరిశీలించారు. సమస్యల గురించి విద్యార్థినులకు అడిగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీసీడీవో హేమలత, ఏఎంవో నాగేంద్రనాయక్, ప్లానింగ్ కోఆర్డినేటర్ జ్వాలారత్నం, ఎంఈవోలు మాలకొండయ్య, రమాదేవి, ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. ◗ సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మెగా తల్లిదండ్రుల కార్యక్రమం (పీటీఎం) శుక్రవారం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎంఈవోలు జగన్నాథం ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి సూచించారు. స్థానిక మండల విద్యాశాఖాధి కార్యాలయంలో బుధవారం వారు ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎంఈవో ప్రసాదరావు

మల్లవరం గర్భగుడి జీర్ణోద్ధరణకు నిధులు

మద్దిపాడు: మల్లవరంలోని శ్రీవారి క్షేత్రం గర్భగుడిని రూ.1.50 కోట్లతో జీర్ణోద్ధరణ చేయనున్నట్లు ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మార్నేని రాఘవేంద్రరావు తెలిపారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ చొరవతో దేవాదాయశాఖ నుంచి రూ.కోటి మ్యాచింగ్ గ్రాంట్ మంజూరైనట్లు చెప్పారు. స్థానికంగా రూ.50 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఈ మొత్తంతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. నిధుల విడుదలకు సహకరించిన ఎమ్మెల్యేతో పాటు తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరావుకు ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రమాదేవి

విజేతలతో దర్శి ఎస్వీఆర్ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

ఉపన్యాసం మెచ్చారు.. బహుమతి ఇచ్చారు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ గురుకుల పాఠశాల విద్యార్థినులకు బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎం.సన్వీ, టి.లీల అక్షర, జి.హర్షిణిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ కె.రమాదేవి, ఉపాధ్యాయినులు వరలక్ష్మి, చైతన్య, వెంకటరమణమ్మ, నాగశివ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ● దర్శి: 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు బుధవారం దర్శి ఎస్వీఆర్ పాఠశాలలో జరిగాయి. ప్రతిభ చూపి తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎస్.మణికంఠ, ఎస్.పుష్ప, డి.ఆరాధ్యలకు ప్రిన్సిపల్ సునీత చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు, సాంబయ్య, రమణారెడ్డి, తేజ, కె.శ్రీను, తిరుపతయ్య, యేసురత్నం, చంద్రమోహన్, ఏడుకొండలు, అంజమ్మ, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుకు గాయాలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు నుంచి చిలకపాడు వైపు వెళ్తున్న మినీ వ్యాన్... సంతనూతలపాడు పెట్రోలు బంకు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో సింగరాయకొండకు చెందిన ద్విచక్ర వాహనదారు సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను 108లో వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు గురుకులంలో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలు సందడిగా సాగాయి. క్యారమ్స్, చిత్రలేఖనం, పరుగు, నృత్యం అంశాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఉపాధ్యాయుడు అట్లూరి రామారావు సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎమ్మార్సీ ఉద్యోగి రమాదేవి భోజన వసతి కల్పించారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ బడుల్లో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు ఎంఈవో వెంకారెడ్డి తెలిపారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, విద్యాలయం ప్రిన్సిపల్ కోడెల అనంతయ్య, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.షారోన్‌రాణి, ఐఆర్‌పీ జి.అరుణకుమారి పాల్గొన్నారు.

'కార్మికుల హక్కులు కాపాడుకుందాం'

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను లేబర్ కోడ్‌ల పేరుతో రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) జిల్లా నాయకులు ఎమ్ఎస్ సాయి పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయం వద్ద బుధవారం ఆయన రాష్ట్ర మహాసభల గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. గుంటూరులో ఈ నెల 8,9 తేదీలలో నిర్వహించే ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర మహాసభలకు కార్మికులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు సుల్తాన్‌బాషా, విజయసారథి, శంకరరెడ్డి, మల్లికార్జున, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

దర్శి, న్యూస్‌టుడే: దివ్యాంగులు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను, ఇతర వసతులను వినియోగించుకోవాలని సమగ్రశిక్ష జిల్లా కోఆర్డినేటర్ పి.నాగేంద్ర అన్నారు. దర్శి భవిత కేంద్రంలో బుధవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. దివ్యాంగులకు కల్పిస్తున్న వసతులు, చదువు తరువాత ఉద్యోగ అవకాశాల గురించి నాగేంద్ర వివరించారు. ఈ సందర్భంగా పలు రకాల ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవోలు మాలకొండయ్య, రమాదేవి, ఇతరులు ఆంజనేయులు, గరువర్ధన్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

◗ సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ఎంఈవో రాజాల కొండారెడ్డి స్థానిక ఎస్టీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.ఆంథోని, ఐఈఆర్‌టీ వి.వెంకటరావు, సొసైటీ అధ్యక్షుడు సీహెచ్.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ◗ పీసీపల్లి, న్యూస్‌టుడే: ఎంఈవో సంజీవ్ గోపవరపువారి పల్లిలోని భవిత కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ నాగేశ్వరరావు, పీసీపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి; విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంఈవో నాగేంద్రవదన్

దర్శి: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, ఇతరులు

◗ హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు అన్నిరంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఎంఈవో ఎస్.రమణయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని హెచ్ఎంపాడులో వారికి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు నాలి వెంకటేశ్వర్లు, ఐఈడీ ఉపాధ్యాయులు శ్రీనివాసులు దివ్యాంగులతోపాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

◗ జరుగుమల్లి, న్యూస్‌టుడే: మండలంలోని భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలు మండల విద్యాశాఖ అధికారి నాగేంద్రవదన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ భవిత కేంద్రంలో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న ఫిజియో థెరపి, స్పీచ్ థెరపి వంటి సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నారు.

(c) eenadu

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు
గొర్రెపాటి రామయ్య చౌదరి
Ex.AMC - Kondepi
కొండ్రగుంట శ్రీనివాసరావు
Ex.MPP - Ponnalur
తానికొండ వెంకటేశ్వర్లు
Prop: Mahalakshmi Tobacco Traders
Maderametla
బోయళ్ళ శ్రీనివాసరావు
Archean Granites - VJA
యేలూరి రాంబాబు
Ex. Sarpanch - Kamepalli
ఎ. రాధాకృష్ణ - సుధారాణి
Auditor - HYD
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ, దివ్యాంగుల,
సీనియర్ సిటిజన్ సంక్షేమం మరియు
సచివాలయం, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రివర్యులు
శ్రీ డా॥ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

దివ్యాంగులకు అన్ని విధాలా అండ

చీమకుర్తి, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో రుణాలు అందజేస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి తెలిపారు. చీమకుర్తి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యతో కలిసి మాట్లాడారు. రూ.38.60 లక్షల రుణాలకు సంబంధించి చెక్కులు అందజేశారు. తెదేపా నాయకుడు కాటగ్రడ్డ రమణయ్య దివ్యాంగులకు దుప్పట్లు, ఆటల పోటీల విజేతలకు యడ్లపల్లి రామబ్రహ్మం.. బహుమతులు అందజేశారు. సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు, నాయకులు గొల్లపూడి సుబ్బారావు, శిద్దా సుధాకర్, శేషయ్య, రాంబాబు, కోటేశ్వరరావు, అంజని, శివపార్వతి, తాతినేని రాము, దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు షేక్ మహ్మద్ రఫీ, జె.వెంకట్రావు పాల్గొన్నారు.

జామాయిల్ సాగు.. లాభాలు బాగు

న్యూస్‌టుడే, తాళ్లూరు

రైతులు ఎంతో ఆశతో సాగు చేపట్టిన జామాయిల్ పంట ప్రస్తుతం కనక వర్షం కురిపిస్తోంది. నీటి వసతి తక్కువగా ఉండడం, పెట్టుబడులు పెట్టి పంట సాగుకోసం అధిక శ్రమను చేయలేని రైతులు జామాయిల్ సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు.

జిల్లా పరిధి గ్రామాల రైతులు కూడా..

తాళ్లూరు, విఠలాపురం, కొత్తపాలెం, బొద్దికూరపాడు, వెలుగువారి పాలెం, తదితర గ్రామాల రైతులతోపాటు జిల్లా పరిధిలోని చీమకుర్తి, మద్దిపాడు, ముండ్లమూరు, దర్శి, టంగుటూరు, జరుగుమల్లి, సంతనూతలపాడు, తదితర మండలాల పరిధిలో విస్తారంగా సాగులో ఉంది. పెట్టుబడులు చాలా తక్కువగా ఉండడంతో రైతులు పంట సాగు పట్ల అసక్తి చూపుతున్నారు. దీంతో జిల్లా పరిధిలో సుమారు నలభై వేల ఎకరాల్లో సాగవుతోంది. తొలి ఏడాదిలో కేవలం రూ.20వేలు వంతునే పెట్టుబడులు పెట్టి సాగు చేశారు. తదుపరి రెండేళ్లలో అవసరమైన మేర శ్రమతో పంటను కాపాడుకోవడంతో ప్రస్తుతం కాసులు కురిపిస్తున్నాయి. ఒక్కో ఎకరాలో సాగు ఖర్చులు, కౌలు, ఇతరత్రా పెట్టుబడులన్నీ కలిపి మొత్తం రూ. 50వేలమేరకు రైతులు ఖర్చు చేశారు. గత రెండు, మూడేళ్ల కాలంలో గిట్టుబాటు ధరలు దక్కక రైతులు ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురయ్యారు. ప్రస్తుతం ఊహించిన రీతిలో పుష్కలంగా లాభాలు వస్తుండడంతో ఆనందంగా ఉన్నారు.

భూముల స్థితిగతుల ఆధారంగా..

ఒక్కో ఎకరాలో రైతుల భూముల స్థితిగతులు ఆధారంగా 25 నుంచి 40 టన్నుల వరకూ దిగుబడులు వస్తున్నాయి. సరాసరిగా 25 టన్నుల మేరకు అధిక మంది రైతులు దిగుబడులు సాధించ గలిగారు. ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు టన్ను ధర రూ.ఐదువేల వంతున రైతులకు చెల్లిస్తున్నారు. కూలీలకు అవుతున్న ఖర్చులు, వాహనాల బాడుగలు, ఇతరత్రా ఖర్చులు పోగానే ఆమేర ధరలు దక్కుతున్నాయి. దీంతో ఎకరాలో రూ. 1,25,000ల వరకూ వస్తుండగా పెట్టుబడులు పోగా నికరాదాయం రూ. 75 వేలుపైగా దక్కుతోంది. ఇతర పంటలు దెబ్బతిని నష్టాలను చవిచూసి ఆందోళనలో ఉన్న రైతాంగానికి సుబాబుల్ పంట బాగా ఊరటనిస్తోంది.

కొత్తపాలెం వద్ద లారీలోకి జామాయిల్ కర్రలను లోడింగు చేస్తున్న కూలీలు

పొదిలి కొండపై దుష్ప్రచారం తగదు : పొదిలి, న్యూస్‌టుడే: పొదిలికొండ లక్ష్మీనృసింహస్వామి దేవాలయాన్ని తరలించేశారంటూ దుష్ప్రచారం చేయడం సరికాదని మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పొదిలిలో మాట్లాడుతూ గుడి పొదిలి భౌగోళిక ప్రాంతంలోనే ఉందని, మెట్లు, దారి అంతా మర్రిపూడి మండలంలో ఉన్నాయన్నారు.



రోడ్డు ఇలా.. రాకపోకలు ఎలా?

న్యూస్‌టుడే, తాళ్లూరు: : తాళ్లూరు-అద్దంకి (కుంకుపాడు మీదుగా) రహదారికి మరమ్మతులు కరవై అధ్వానంగా తయారైంది. పెద్ద, పెద్ద గోతులేర్పడి రాకపోకలు సాగించేందుకు వీల్లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు గమ్యం చేరే వరకూ నమ్మకం లేక పోతోంది. రోడ్డు బాగాలేక నిత్యం వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు త్వరితగతిన మరమ్మతులైనా చేయించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై తాళ్లూరు పీఐయూ సబ్‌డివిజన్ ఏఈ శంకరరావును సంప్రదించగా రహదారి అభివృద్ధికి నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు విడుదల కాగానే త్వరితగతిన పనులు చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

అధ్వానంగా ఉన్న రహదారి

నాణ్యత పరిశీలిస్తూ..పట్టాలపై పరుగులు

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్‌లో ట్రాక్ నాణ్యతను అధికారులు పరిశీలిస్తున్నారు. బుధవారం ఇంజినీరింగ్ అధికారులు ట్రాక్‌ను నిశితంగా చూశారు. దర్శి నుంచి కనిగిరి వరకు పనులు పూర్తయ్యాయి. ట్రాక్‌పై ట్రాలీ వాహనంలో వచ్చిన అధికారులు వంతెనలు, మలుపుల వద్ద పట్టాల పటిష్ఠతను అంచనా వేశారు. పనులు పూర్తిచేసి రైళ్ల రాకపోకలు ప్రారంభించేందుకు కృషిచేస్తున్నట్లు అధికారులు చెప్పారు. పొదిలిలో రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. **పొదిలి, న్యూస్‌టుడే:**



మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?:జరుగుమల్లిలో చాలా కాలంగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నాం. వెంటనే చర్యలు తీసుకోగలరు. – **చలమయ్య, జరుగుమల్లి**

✓: త్వరలో గ్రామ పెద్దలతో చర్చించి కాలువలో పూడిక తీయిస్తాం. సమస్యలూ పరిష్కరించేందుకు కృషి చేస్తాం. – **విద్యులత, కార్యదర్శి**

?: తాళ్లూరు మండలం లక్కవరం సచివాలయం సమీపాన మంచినీటి కుళాయి పైపుల నుంచి మంచినీరు లీకవుతూ వృథాగా పోతోంది. అధికారులు తక్షణం సమస్యను పరిష్కరించాలి. – **కోటేష్, లక్కవరం**

✓: సిబ్బందిని పంపించి సమస్యను పరిశీలిస్తాం. త్వరితగతిన కుళాయికి మరమ్మతులు చేయిస్తాం. – **మల్లీశ్వరి, డిప్యూటీ ఎంపీడీఓ**

?: కురిచేడు మండలంలోని పడమర కాశీపురంలోని ఎస్సీ కాలనీలో పక్కా కాలువల్లో మురుగునీరు పారటం లేదు. పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలి. – **నరేష్, రాములు, కురిచేడు**

✓: సిబ్బందిని తొందరగా పంపించి పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. ఇబ్బందులు తొలగిస్తాం. – **రాజేశ్వరి, సర్పంచి**

?:దొనకొండ పంచాయతీలోని బాదాపురంలో నుంచి పొలాల్లోకి వెళ్లే మట్టి రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు ఉండటంతో పండించిన పంట తెచ్చుకోవటానికి ఇబ్బందులు పడుతున్నాం. నడిచేటప్పుడు అవి తగిలి గాయాలు అవుతున్నాయి. చర్యలు తీసుకోగలరు – **నారాయణ, బాదాపురం**

✓: పంచాయతీ నిధులతో చిల్లచెట్లు వారంలో తొలగించి గుంతలు ఉంటే మట్టి పోయిస్తాం. సమస్యలు తొలగిస్తాం. – **కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి**

?: మండలంలోని వల్లాయిపాలెం ఎస్సీ కాలనీలో ట్యాంక్ వద్ద వృథా నీరు చేరటంతో అపరిశుభ్రంగా మారుతోంది. దీంతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోగలరు. – **రాజేష్, మర్రిపూడి**

✓: కార్యదర్శితో మాట్లాడి ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయిస్తాం. పారిశుద్ధ్య చర్యలు సైతం చేపడతాం.– **నాగూర్‌వలీ, ఎంపీడీవో**

- న్యూస్‌టుడే, జరుగుమల్లి, తాళ్లూరు, కురిచేడు, దొనకొండ, మర్రిపూడి



విద్యార్థులకు రోటరీ తోడ్పాటు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఎంఈవోలు డి.వి.నరసింహారావు, కె.శివాజీ పేర్కొన్నారు. చీమకుర్తి ఉన్నత పాఠశాలలో 106 మంది పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పుస్తకాలను క్లబ్ అధ్యక్షుడు తొగటి శ్రీనివాసరావు, ఆయన సోదరుడు మస్తాన్‌లు బుధవారం అందజేశారు. మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్లబ్ కార్యదర్శి పారెళ్ల శ్రీనివాసరావు, ఎ.వీరారెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, జి.చిన వెంకటేశ్వర్లు, ఎం.చలమయ్య, పి.ఆదినారాయణ, ఎన్.సత్యం పాల్గొన్నారు.

వైద్యశాల మంజూరుకు వినతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరుకు యాభై పడకల సామాజిక వైద్యశాల మంజూరుకు చొరవ చూపాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లుకు... తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కనగాల శ్రీను విన్నవించారు. ఇప్పటికే ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి విషయం వెళ్లిందని... స్థల పరిశీలన సైతం చేశారని తెలిపారు.

(c) eenadu

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

తాళ్లూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమంకోసం పలు విధాలుగా తోడ్పాటు అందిస్తుందని మన్నేపల్లి సొసైటీ అధ్యక్షులు జి.రమణారెడ్డి అన్నారు. దారంవారిపాలెం సచివాలయంలో బుధవారం 'రైతన్నా...మీకోసం' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వీఏఏ అమృత, వెటర్నరీ సహాయకుడు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

● హనుమంతునిపాడు: మండలంలోని తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు సభ జరిగింది. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా నల్లజెర్లలో రైతులతో ముచ్చటించిన సీఎం సందేశాన్ని టెలివిజన్ లైవ్ ప్రోగ్రాంను అధికారులతోపాటు రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో రవికుమార్ తోపాటు గ్రామ సర్పంచ్ కూడలి అరుణాదశరథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుందురు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

దారంవారి పాలెంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

హెచ్‌ఎంపాడు: తిమ్మారెడ్డిపల్లిలో సీఎం సందేశాన్ని వీక్షిస్తున్న రైతులు

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దారవీడు, న్యూస్‌టుడే: వైడీపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన దేవెండ్ల జ్యోత్స్నప్రియ, వలపర్ల రూతు, ఇండ్లచెరువు శిరీష, వెన్నా కృష్ణవేణిని బుధవారం అభినందించారు. మచిలీపట్నం, పులివెందులలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. హరియాణాలో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ కార్యాలయం.. సంచార జాతులకు నిలయం

న్యూస్‌టుడే, కనిగిరి:

కనిగిరి మున్సిపాలిటీలోని కాశిరెడ్డినగర్‌లో ఆక్రమణ దారులు మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించి ఏకంగా భవనాన్ని నిర్మించారు. కూటమి నాయకులు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ అధికార్లు భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మున్సిపల్‌శాఖ పరిధిలోని ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చేసి కొద్ది రోజులు కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత అక్కడ నుంచి ఖాళీ చేశారు.

పట్టించుకునే వారే లేకపోయారు..

తరువాత పట్టించుకునే వారు లేకపోయారు. దీంతో సంచార జాతులకు నిలయంగా మారింది. ప్రభుత్వ కార్యాలయం ఇలా వృథా కావడంపై ప్రజలు తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికార్లు స్పందించి తిరిగి భవనాన్ని స్వాధీనం చేసుకుని ఉపయోగంలోకి తీసుకు రావాలని స్థానికులు కోరుతున్నారు.





లైంగిక హింస నియంత్రణకు పోరు

ర్యాలీలో పాల్గొన్న ఐద్వా ప్రతినిధులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకులు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటేనే హింసను అదుపు చేయవచ్చని ఐద్వా జిల్లా కార్యదర్శి కె. రమాదేవి పేర్కొన్నారు. హింసా వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా బుధవారం గాంధీనగర్‌లో ప్రదర్శన చేపట్టారు. మహిళలపై హింస అన్నది ప్రపంచ వ్యాప్తంగా సాధారణ అంశంలా మారడం ఆందోళనకరమన్నారు. లైంగికత ఆధారంగా జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, బి.గోవిందమ్మ, కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బాబూ రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మొదటి రాష్ట్రపతిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ విశేష సేవలందించారని వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు మధుర శ్రీకవి ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆయన జీవిత విశేషాలు తెలియజేశారు. బంతికట్ల నాగేశ్వరరెడ్డి, సిబ్బంది అనిల్ బాబు, గోవిందమ్మ, కృష్ణవేణి, పాఠకులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామనగర్‌లో ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు

జల వనరుల బాగుపై దృష్టి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగర ప్రజలకు సురక్షిత జలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నెలను 'జల రక్ష మాసం'గా ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని నీటి శుద్ధి కేంద్రాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంపింగ్ మెయిన్‌లను మేయర్ సుజాత, ఎంఈ ఐసయ్యతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ నెల మొత్తం తాగు నీటి వనరులు, పైపులైన్ల శుభ్రత పనులు చేపడతామన్నారు. 22 ఈఎల్ఎస్ఆర్‌ల బాగుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. కార్పొరేటర్ చింతపల్లి గోపి, ఏఈ అనిల్, తెదేపా డివిజన్ అధ్యక్షుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

సిరివల్లిని అభినందిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు

ఒంగోలు నగరం, మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కావూరి సిరివల్లి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 పోటీలో ప్రతిభ చాటడంతో ఈ అవకాశం లభించింది. మధ్యప్రదేశ్‌లో త్వరలో జరగనున్న పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా ఆమెను డీఈవో ఎ.కిరణ్‌కుమార్, ఏపీసీ డి.అనిల్‌కుమార్ అభినందించారు. మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు బి.మాల్యాద్రి, పీడీ కె.వనజ, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, సౌజన్య, హాకీ సంఘం ప్రతినిధి రవికుమార్ పాల్గొన్నారు.

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

మల్లవరం గర్భగుడి జీర్ణోద్ధరణకు నిధులు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మల్లవరంలోని శ్రీవారి క్షేత్రం గర్భగుడిని రూ.1.50 కోట్లతో జీర్ణోద్ధరణ చేయనున్నట్లు ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మార్నేని రాఘవేంద్రరావు తెలిపారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ చొరవతో దేవాదాయశాఖ నుంచి రూ.కోటి మ్యాచింగ్ గ్రాంట్ మంజూరైనట్లు చెప్పారు. స్థానికంగా రూ.50 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఈ మొత్తంతో పనులు చేపట్టనున్నట్లు వివరించారు. నిధుల విడుదలకు సహకరించిన ఎమ్మెల్యేతో పాటు తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావుకు ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

మాటలతో మెప్పించారు

బహుమతులు అందుకున్న బాలికలతో ఉపాధ్యాయులు

ఒంగోలు విద్య, న్యూస్‌టుడే: కన్యకాపరమేశ్వరి ఆలయం వీధిలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉపన్యాస పోటీలు సందడిగా సాగాయి. 'విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై 7, 8, 9, 10 తరగతుల బాలికలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. పి.కీర్తి, పి.కార్తిక, ఎస్‌కే మహబుని... ప్రతిభ చాటి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయిని జి.కృష్ణకుమారి చేతులమీదుగా వీరికి బహుమతులు అందజేశారు.

బడి పండగకు రారండోయ్...!

▶ రేపే ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పీటీఎంలు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం, మద్దిపాడు

గత వైకాపా ప్రభుత్వ పాలనలో విద్యాశాఖ నిర్వీర్యమైంది. తగిన ప్రణాళిక లేకుండా ఆంగ్ల మాధ్యమం అమలు, పాఠశాలల విలీనం వంటి చర్యలు చేపట్టడంతో గందరగోళం తలెత్తింది. విద్యా ప్రమాణాలు సైతం దిగజారాయి. తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం... సర్కారు బడులకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించింది. పాఠశాలల్లో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం)లకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు సమావేశాలు పూర్తయ్యాయి. సత్ఫలితాలు రావడంతో మరింత ఘనంగా శుక్రవారం... మూడో మెగా పీటీఎం నిర్వహణకు సిద్ధమవుతోంది.

ఉత్సవ వాతావరణంలో...

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జడ్పీ, ప్రభుత్వ, ఆదర్శ పాఠశాలల్లో పండగ వాతావరణంలో మెగా పీటీఎంల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. పెద్దలను ఆహ్వానించేందుకు ఫ్లెక్సీలు కాకుండా చార్టులు వినియోగిస్తున్నారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో మాట్లాడించి... పిల్లల్లో స్ఫూర్తి నింపేలా కార్యక్రమం రూపొందించారు.

మండలాల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య
ఒంగోలు	215	38,682
కొత్తపట్నం	58	6,723
సంతనూతలపాడు	70	8,536
నాగులుప్పలపాడు	80	7,272
మద్దిపాడు	58	4,878
చీమకుర్తి	93	11,718

పెద్దలకు పాద పూజ చేస్తున్న పిల్లలు

షెడ్యూల్ ఇలా...

▶ ఉదయం 9 గంటలకు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సామాజిక సేవకులు, అధికారులను ఆహ్వానిస్తారు. ▶ 9.30కు పిల్లల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు వివరిస్తారు. బోధనలో అవలంబిస్తున్న నూతన విధానాలను వీడియో రూపంలో ప్రదర్శిస్తారు. ▶ 11 నుంచి 12.45 వరకు తల్లిదండ్రులు వీక్షించేలా టీఎల్ఎం, అటల్ టింకరింగ్ ల్యాబ్, పిల్లలు రూపొందించిన ప్రాజెక్టుల ప్రదర్శన, పాఠశాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు వివరిస్తారు. అనంతరం అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేస్తారు.

జలవనరుల బాగుపై దృష్టి

రామనగర్‌లో ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు, అధికారులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగర ప్రజలకు సురక్షిత జలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈ నెలను 'జల రక్ష మాసం'గా ప్రకటించిన నేపథ్యంలో నగరంలోని నీటి శుద్ధి కేంద్రాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంపింగ్ మెయిన్‌లను మేయర్ సుజాత, ఎంఈ ఐసయ్యతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ నెల మొత్తం తాగునీటి వనరులు, పైపులైన్ల శుభ్రత పనులు చేపడతామన్నారు. 22 ఈఎల్ఎస్ఆర్‌ల బాగుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు. కార్పొరేటర్ చింతపల్లి గోపి, ఏఈ అనిల్, తెదేపా డివిజన్ అధ్యక్షుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ఐద్వా ప్రతినిధులు

లైంగిక హింస నియంత్రణకు పోరు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకులు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటేనే హింసను అదుపు చేయవచ్చని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి పేర్కొన్నారు. హింసా వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా బుధవారం గాంధీనగర్‌లో ప్రదర్శన చేపట్టారు. మహిళలపై హింస అన్నది ప్రపంచ వ్యాప్తంగా సాధారణ అంశంలా మారడం ఆందోళనకరమన్నారు. లైంగికత ఆధారంగా జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, బి.రాజ్యలక్ష్మి, బి.గోవిందమ్మ, కె.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

బాబూ రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మొదటి రాష్ట్రపతిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ విశేష సేవలందించారని వక్తలు కొనియాడారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు మధుర శ్రీకవి ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఆయన జీవిత విశేషాలు తెలియజేశారు. బంతికట్ల నాగేశ్వరరెడ్డి, సిబ్బంది అనిల్ బాబు, గోవిందమ్మ, కృష్ణవేణి, పాఠకులు పాల్గొన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

6న మెగా రక్తదాన శిబిరం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ 70వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 6న నిర్వహిస్తున్న మహా పరినిర్వాణ దివస్‌లో భాగంగా... నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తేళ్ల రవికుమార్ తెలిపారు. ఒంగోలు రిమ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహిస్తున్న శిబిరానికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని.. అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అంబేడ్కర్ అభిమానులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైద్యశాల మంజూరుకు వినతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరుకు యాభై పడకల సామాజిక వైద్యశాల మంజూరుకు చొరవ చూపాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లుకు... తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు కనగాల శ్రీను విన్నవించారు. ఇప్పటికే ఎమ్మెల్యే విజయ్ కుమార్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి విషయం వెళ్లిందని... స్థల పరిశీలన సైతం చేశారని తెలిపారు. నాయకులు భాస్కరరావు, వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు గురుకులంలో బుధవారం నిర్వహించిన క్రీడా పోటీలు సందడిగా సాగాయి. క్యారమ్స్, చిత్రలేఖనం, పరుగు, నృత్యం అంశాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఉపాధ్యాయుడు అట్లూరి రామారావు సహకారంతో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎమ్మార్సీ ఉద్యోగి రమాదేవి భోజన వసతి కల్పించారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ బడుల్లో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నట్లు ఎంఈవో వెంకారెడ్డి తెలిపారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, విద్యాలయం ప్రిన్సిపల్ కోడెల అనంతయ్య, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ఎం.షారోన్‌రాణి, ఐఆర్‌పీ జి.అరుణకుమారి పాల్గొన్నారు. ▶ ఒంగోలు వైద్యం: జీజీహెచ్‌లోని డీఈఐసీ కేంద్రంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సునీత.. అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారుల తల్లిదండ్రులకు జాగ్రత్తలు తెలియజేశారు. చిన్న పిల్లల వైద్యనిపుణులు తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రీతమ్, జయ, విద్య శ్రీవైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న పిల్లలతో ఉపాధ్యాయులు, అధికారులు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

సిరివల్లిని అభినందిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు

ఒంగోలు నగరం, మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కావూరి సిరివల్లి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-14 పోటీలో ప్రతిభ చాటడంతో ఈ అవకాశం లభించింది. మధ్యప్రదేశ్‌లో త్వరలో జరగనున్న పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా ఆమెను డీఈవో ఎ.కిరణ్‌కుమార్, ఏపీసీ డి.అనిల్‌కుమార్ అభినందించారు. మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు బి.మాల్యాద్రి, పీడీ కె.వనజ, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు, సౌజన్య, హాకీ సంఘం ప్రతినిధి రవికుమార్ పాల్గొన్నారు.

అధ్యయన పుస్తకాలతో పదో తరగతి విద్యార్థులు

విద్యార్థులకు రోటరీ తోడ్పాటు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని ఎంఈవోలు డి.వి.నరసింహారావు, కె.శివాజీ పేర్కొన్నారు. చీమకుర్తి ఉన్నత పాఠశాలలో 106 మంది పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పుస్తకాలను క్లబ్ అధ్యక్షుడు తొగటి శ్రీనివాసరావు, ఆయన సోదరుడు మస్తాన్‌లు బుధవారం అందజేశారు. మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్లబ్ కార్యదర్శి పారెళ్ల శ్రీనివాసరావు, ఎ.వీరారెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, జి.చిన వెంకటేశ్వర్లు, ఎం.చలమయ్య, పి.ఆదినారాయణ, ఎన్.సత్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాపాడుకుందాం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను లేబర్ కోడ్‌ల పేరుతో రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి ఉద్యమాల ద్వారా సాధించుకోవాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) జిల్లా నాయకులు ఎమ్ఎస్ సాయి పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయం వద్ద బుధవారం ఆయన రాష్ట్ర మహాసభల గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. గుంటూరులో ఈ నెల 8,9 తేదీలలో నిర్వహించే ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర మహాసభలకు కార్మికులు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు సుల్తాన్‌బాషా, విజయసారథి, శంకరరెడ్డి, మల్లికార్జున, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

నాణ్యత పరిశీలిస్తూ.. పట్టాలపై పరుగులు

నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్‌లో ట్రాక్ నాణ్యతను అధికారులు పరిశీలిస్తున్నారు. బుధవారం ఇంజినీరింగ్ అధికారులు ట్రాక్‌ను నిశితంగా చూశారు. దర్శి నుంచి కనిగిరి వరకు పనులు పూర్తయ్యాయి. ట్రాక్‌పై ట్రాలీ వాహనంలో వచ్చిన అధికారులు వంతెనలు, మలుపుల వద్ద పట్టాల పటిష్ఠతను అంచనా వేశారు. పనులు పూర్తిచేసి రైళ్ల రాకపోకలు ప్రారంభించేందుకు కృషిచేస్తున్నట్లు అధికారులు చెప్పారు. పొదిలిలో రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. - న్యూస్‌టుడే, పొదిలి



(c) eenadu

ఒంగోలు
•ఒంగోలు •సంతనూతలపాడు

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: వైడీపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ చూపిన దేవెండ్ల జ్యోత్స్నప్రియ, వలపర్ల రూతు, ఇండ్లచెరువు శిరీష, వెన్నా కృష్ణవేణిని బుధవారం అభినందించారు. మచిలీపట్నం, పులివెందులలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. హరియాణాలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

రక్షిత పథకాల్లో నీటి నాణ్యతను పరిశీలించాలి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి వనరులు, పథకాలను పరిశీలించి వాటి బాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సురక్షిత తాగునీరు మాసోత్సవంలో భాగంగా... పథకాల్లో నీటి నాణ్యతను పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. కౌశలం సర్వే, సిటిజన్ ఈకేవైసీ, ఆధార్ అనుసంధానం, స్వామిత్వ సర్వే తదితరాలపై సమీక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో ఆశాజ్యోతి, సూపరింటెండెంట్ దక్షిణామూర్తి పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంపే ప్రభుత్వ లక్ష్యం

బండ్లమూడిలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రైతులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రైతుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని ఏవోలు వి.వి.శేషమ్మ, పి.పావని తెలిపారు. పి.తక్కెళ్లపాడు రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో మాట్లాడారు. సాగు ఖర్చులు తగ్గించి, డిమాండ్ ఉన్న పంటలు సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి విధానాలు పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వినిపించారు. ఏఈవో సుబ్బారెడ్డి, డి.వెంకటసుమ, రైతులు పాల్గొన్నారు.

చీమకుర్తి: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న 'రైతన్నా... మీ కోసం' కార్యక్రమాన్ని వీక్షించారు. బండ్లమూడిలో వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ పాల్గొని రైతులకు పంచ సూత్రాల గురించి వివరించారు.

దివ్యాంగులకు అన్ని విధాలా అండ

చెక్కు అందజేస్తున్న అధికారులు, నాయకులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో రుణాలు అందజేస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి తెలిపారు. చీమకుర్తి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్యతో కలిసి మాట్లాడారు. రూ.38.60 లక్షల రుణాలకు సంబంధించి చెక్కులు అందజేశారు. తెదేపా నాయకుడు కాటగ్రడ్డ రమణయ్య దివ్యాంగులకు దుప్పట్లు, ఆటల పోటీల విజేతలకు యడ్లపల్లి రామబ్రహ్మం.. బహుమతులు అందజేశారు. సహకార సంఘం అధ్యక్షుడు పూనాటి వెంకట్రావు, నాయకులు గొల్లపూడి సుబ్బారావు, శిద్దా సుధాకర్, శేషయ్య, రాంబాబు, కోటేశ్వరరావు, అంజని, శివపార్వతి, తాతినేని రాము, దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షుడు షేక్ మహ్మద్ రఫీ, జె.వెంకట్రావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఈదుమూడి ఉన్నత పాఠశాలలో తాత్కాలిక పద్ధతిన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టు (స్కూల్ అసిస్టెంట్ - బయాలాజికల్ సైన్స్) భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏంఈవో రవి తెలిపారు. ఎంపికైన వారు అయిదు నెలల పాటు కొనసాగుతారని, నెలకు రూ.12,500 గౌరవ వేతనం ఉంటుందని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల అయిదో తేదీలోగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ద్విచక్ర వాహనదారుకు గాయాలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు నుంచి చిలకపాడు వైపు వెళ్తున్న మినీ వ్యాన్... సంతనూతలపాడు పెట్రోలు బంకు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో సింగరాయకొండకు చెందిన ద్విచక్ర వాహనదారు సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను 108లో వైద్యశాలకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

తీగలు తగిలి పాడి గేదె మృతి: కొత్తపట్నం, న్యూస్‌టుడే: రాజుపాలెం సమీపంలోని రొయ్యల చెరువుల వద్ద విద్యుత్తు తీగలు తగిలి బుధవారం ఓ గేదె మృతి చెందింది. ప్రమాదకరంగా తీగలు వదిలేయడంతోనే ఘటన చోటుచేసుకుందని బాధిత రైతు వాపోయారు. ఆధారం కోల్పోయినందున న్యాయం చేయాలని విన్నవించారు.

దళారుల చేతిలో మోసపోవద్దు

త్రిపురాంతకం గ్రామీణం: ధాన్యం అమ్మకాల్లో దళారుల చేతిలో మోసపోవద్దని మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి రైతులకు సూచించారు. త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం రైతు సేవాకేంద్రంలో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలో దూపాడు-1, త్రిపురాంతకం, వెల్లంపల్లి, విశ్వనాథపురం, కంకణాలపల్లి, పాత అన్నసముద్రం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. ధాన్యం అమ్మిన ఆరు గంటలకే రైతుల ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యం వంద కిలోలు రూ.2389, 75 కిలోలు రూ.1792, గ్రేడ్ బి రకం వంద కిలోలు రూ.2369, 75 కిలోలు రూ.1777కు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహనరావు, ఏవో సంగమేశ్వర రెడ్డి, తెదేపా నాయకుడు వలరాజు తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు
గొర్రెపాటి రామయ్య చౌదరి
Ex.AMC - Kondepi
కొండ్రగుంట శ్రీనివాసరావు
Ex.MPP - Ponnalur
తానికొండ వెంకటేశ్వర్లు
Prop: Mahalakshmi Tobacco Traders
Maderametla
బోయళ్ళ శ్రీనివాసరావు
Archean Granites - VJA
యేలూరి రాంబాబు
Ex. Sarpanch - Kamepalli
ఏ. రాధాకృష్ణ - సుధారాణి
Auditor - HYD
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమ, దివ్యాంగుల,
సీనియర్ సిటిజన్ సంక్షేమం మరియు
సచివాలయం, గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రివర్యులు
శ్రీ డా॥ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

(c) eenadu

శ్రీరామపట్టాభిషేకం నాటికలో ఓ సన్నివేశం

కర్మభూమిలో భక్తిస్రవంతి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కర్మభూమి పుట్టపర్తిలో సత్యసాయి సన్నిధి భక్తి నిలయంగా విరాజిల్లుతుందనే సందేశాన్ని బాల వికాస్ చిన్నారులు నృత్య నాటికలతో చాటారు. సత్యసాయి మహాసమాధి దర్శించుకోవడానికి సింగపూర్‌లోని సత్యసాయి గ్లోబల్‌కు చెందిన వందలాది భక్తులు పుట్టపర్తి చేరుకున్నారు. బుధవారం సాయికుల్వంత్ మందిరంలో సింగపూర్‌కు చెందిన బాలవికాస్ చిన్నారులు 'సర్కిల్ ఆఫ్ లవ్' పేరిట అద్భుత ఘట్టాలతో నృత్య నాటికలను ప్రదర్శించారు. సత్య సాయి భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. వేలాదిమంది భక్తులు బారులు తీరి మహాసమాధిని దర్శించుకున్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజులూ ఆకాశం మేఘావృతమై చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 27.5 నుంచి 30.5 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 18.4 నుంచి 21.9 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈశాన్య దిశగా గాలులు గంటకు 10 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం గాలిలో తేమ 90 శాతం, మధ్యాహ్నం 70 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

మాతృమూర్తుల నిరీక్షణ!

ధర్మవరం పట్టణం, కదిరి, ముదిగుబ్బ, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానమంత్రి మాతృవందన యోజన (పీఎంఎంవీవై) నగదు ప్రోత్సాహకం కోసం వేలాది మంది గర్భిణులు, బాలింతలు ఎనిమిది నెలలుగా ఎదురుచూస్తున్నారు. తొలిసారి గర్భం దాల్చిన మహిళలకు వైద్య పరీక్షలు, పౌష్టికాహారం సక్రమంగా అందాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పథకం కింద లబ్ధిదారులకు రూ.6,000 నగదు వారి ఖాతాలకు జమ అవుతుంది. కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను లబ్ధిదారులకు అందజేస్తారు. ఈఏడాది ఏప్రిల్ నెల నుంచి పీఎంఎంవీవై నిధులు అందకపోవడంతో మాతృమూర్తుల్లో నిరాశ నెలకొంది.

అవగాహన లోపంతో..

పథకం ప్రారంభించినప్పటి నుంచీ అమలు బాధ్యత వైద్యఆరోగ్య శాఖపై ఉండటంతో ఎప్పటికప్పుడూ లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తుండేవారు. ఇటీవలి కాలంలో బాధ్యతలను ఐసీడీఎస్ శాఖకు అప్పజెప్పారు. ఆ శాఖ సిబ్బంది అవగాహన లేకపోవడంతో లబ్ధిదారుల వివరాలను నమోదు చేయడంలో ఆలస్యం చేశారు.

రూ.3 కోట్లకు పైగానే..

జిల్లా వ్యాప్తంగా 12 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటి పరిధిలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి 5,022 మంది లబ్ధిదారులుగా నమోదు అయ్యారు. మొత్తం రూ.3.32 కోట్లు నగదు వారి ఖాతాలకు జమ కావాల్సి ఉంది. తొలుత అంగన్‌వాడీ టీచర్ల వద్ద గర్భిణులుగా నమోదు చేసుకుంటే 3,000, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కాగానే రూ.1,000, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిన్నారికి మూడు టీకాలను సక్రమంగా వేయించుకుంటే రూ.2,000 అందుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రోత్సాహక నిధులను జమచేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

తూకాల్లో తేడా..
సరఫరాలోనూ స్వాహా!

■ నిర్దేశిత సరకు ఇవ్వడం లేదంటున్న డీలర్లు
■ నష్టపోతున్న రేషన్ కార్డుదారులు

ఈనాడు, పుట్టపర్తి: జిల్లాలో చౌకదుకాణాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంలో అవకతవకలు జరుగుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడుతుండటంతో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. ఈ విషయమై డీలర్లను ప్రశ్నిస్తే.. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచే తూకాలు తక్కువతో సరఫరా చేస్తున్నారని చెబుతున్నారు. అంటే.. గుత్తేదారులు తమకు తక్కువ ఇస్తుండటంతోనే తామూ లబ్ధిదారులకు సరఫరా చేసే మొత్తంలో కొంత తగ్గించి ఇస్తున్నామని పరోక్షంగా చెబుతున్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రతి లబ్ధిదారుకు నెలకు ఐదు కిలోలు చొప్పున బియ్యం అందిస్తోంది. ఇందుకోసం ప్రభుత్వం కిలోకు రూ.44 వెచ్చిస్తోంది. జిల్లాకు ప్రతి నెలా 87,10,680 కిలోలు సరఫరా చేస్తోంది. అంటే.. నెలకు రూ.38.32కోట్లకు పైగా వెచ్చిస్తోంది. ఈనేపథ్యంలో బియ్యం తూకాల్లో మోసాలు జరుగుతుండటంతో కార్డుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధర్మవరం నియోజకవర్గంలోని ఓ చౌకదుకాణంలో 50 కిలోల బస్తా తూకం వేయగా 43 కిలోలు చూపుతోందిలా..

జిల్లా:	శ్రీసత్యసాయి
చౌకదుకాణాలు:	1,367
రేషన్‌కార్డులు:	5,76,203
లబ్ధిదారులు:	17,42,136
ప్రతినెలా ఇచ్చే బియ్యం:	8710.86 మెట్రిక్ టన్నులు

★ ధర్మవరం మార్కెట్ ప్రాంతంలో మంగళవారం ఓ మహిళ చౌక దుకాణం నుంచి బియ్యం తీసుకువెళ్లింది. ఇంటికి వెళ్లి తూకం వేయగా.. 15 కిలోలకుగాను 13.50 కిలోలే వచ్చాయి. వెంటనే వెళ్లి డీలర్‌ను ప్రశ్నించారు. ఆయన బియ్యం బస్తాని తూకం చూడగా 47.600 కిలోలు వచ్చింది. జిల్లాలో చాలా చోట్ల ఇదే పరిస్థితి.

తనిఖీలు చేస్తున్నాం

- వంశీకృష్ణారెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి

చౌక దుకాణాల్లో డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే తనిఖీలు చేస్తున్నాం. నిల్వ సరకులో తేడాలుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతినెలా 20 వరకు కేసులు నమోదు చేస్తున్నాం. తనిఖీలు మరింత విస్తృతం చేస్తాం.

నిల్వ కేంద్రాల్లోనూ తక్కువగా..

జిల్లాకు పశ్చిమగోదావరి నుంచి రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నారు. వాటిని బుక్కపట్నం, గాండ్లపెంట, గోరంట్ల, కదిరి, ముదిగుబ్బ, పెనుకొండ, తనకల్లు, ధర్మవరం, మడకశిర, హిందూపురం, సీకే పల్లి, ఓబుళదేవరచెరువులో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లకు చేరవేస్తున్నారు. అక్కడి నుంచి వాటి పరిధిలోని డీలర్లకు సరకు సరఫరా చేస్తున్నారు. ఇక్కడే తూకాల్లో తేడాలొస్తున్నాయని డీలర్లు అంటున్నారు. ఇటీవల ఓ మండలంలో 50 కిలోల బస్తాను తూకం వేయగా 43.060 వచ్చింది. అంటే.. అన్ని బస్తాల్లోనూ ఇదే తూకాలు ఉండవు. సగటున రెండు కిలోలు తక్కువ వస్తున్నాయని, బస్తా బరువు అదనమని డీలర్లు చెబుతున్నారు. నిల్వ కేంద్రాల్లో బియ్యం తీసుకునే సమయంలో డీలర్లు వేలిముద్రలు తప్పక వేయాలి. అలాంటప్పుడు తూకాల్లో తక్కువ వస్తే అక్కడే ఎందుకు అడగటం లేదని అధికారులు ప్రశ్నిస్తున్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

నీటి పథకం పనుల వేగవంతం చేయండి

■ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన చిన్న, మధ్యతరహా నీటి పథకం పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం కలెక్టరేట్లో చిన్న నీటిపారుదల, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. భూగర్భజలాలు పెరిగేలా ఇరిగేషన్, భూగర్భజల శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. జిల్లాలో చిన్న, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు, ప్రస్తుతం ట్యాంకులలో నీరు ఎంత ఉంది తదితర వివరాలపై ఆరా తీశారు. జిల్లాలో 1,186 చిన్న చెరువుల సామర్థ్యం 15.30 టీఎంసీలని, ప్రస్తుతం 680 చెరువుల్లో 5.702 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఎస్ఈ విశ్వనాథరెడ్డి తెలిపారు. రూ.3.39 కోట్ల వ్యయంతో 198 పనులు చేపట్టామన్నారు. పీఎం కృషి సించాయీ యోజన కింద కేంద్రం 60, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో మరమ్మతులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు సమగ్ర నివేదికలు పంపించినట్లు చెప్పారు. హంద్రీనీవా నీటితో ఇప్పటివరకు 60 చెరువులకు 3.10 టీఎంసీల నీరు నింపినట్లు ఎస్ఈ రాజస్వరూప్‌కుమార్ తెలిపారు. సమావేశంలో సీపీఓ విజయ్‌కుమార్, ఈఈలు మురళి, శ్రీనివాసులు, డీఈలు ప్రసాదరావు, రెడ్డెప్ప, గంగాద్రి పాల్గొన్నారు.

వైభవంగా హనుమద్ వ్రతం

హనుమద్ వ్రతం నిర్వహిస్తున్న వేదపండితులు

వ్రతంలో పాల్గొన్న మాలధారులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కసాపురం నెట్టికంటి స్వామి సన్నిధిలో బుధవారం అశేష భక్త జనం మధ్య హనుమద్ వ్రతం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయాన్నే మూలవిరాట్ అంజన్నకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి. వజ్ర కవచాలంకరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని పులకించిపోయారు. ఈ సందర్భంగా విశేషాలంకరణ చేసిన వేదికపై ఉత్సవమూర్తిని కొలువుదీర్చి.. వేదపండితులు హనుమద్ వ్రతాన్ని చేపట్టారు. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో హనుమాన్ దీక్ష మాలధారులు వచ్చారు. వారు తెచ్చిన ఇరుముడిలోని ద్రవ్యాలు, ఇతర పూజాసామగ్రితో వేదపండితులు ఉత్సవమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారులతో దీక్షను విరమింపజేశారు. భక్తజనం అంజన్న నామస్మరణతో కసాపురం హోరెత్తింది. ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.

వజ్ర కవచాలంకరణలో అంజన్న మూలవిరాట్

ఎండని ధాన్యం.. పలకని ధర

➡ తుపాన్ ప్రభావంతో కర్షకులు విలవిల

రోడ్డుపై ఆరబోసిన ధాన్యం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన వరి చేతికొచ్చే సమయంలో తుపాన్ ప్రభావం రైతులను వణికిస్తోంది. ఎండ లేకపోవడంతో ఇప్పటికే నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి అన్నదాతలు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. వారం రోజులుగా వదలని ముసురు, అడపాదడపా పడుతున్న చినుకులకు ఎక్కడ ధాన్యం తడిసిపోతుందోనని రైతులు టార్పాలిన్ పట్టలు అందుబాటులో ఉంచుకొని గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా కర్షకులు 7,842 హెక్టార్లలో వరి పంటను బోరుబావులు, చెరువుల కింద సాగు చేశారు. ప్రస్తుతం దశల వారీగా పంటను కోస్తున్నారు. మరోవైపు దళారులు ధాన్యం సక్రమంగా ఆరలేదని, ఎక్కువ ధర పలకదంటూ క్వింటాకు రూ.2,200 మాత్రమే ఇస్తామంటున్నారు. తుపాను భయానికి నూర్పిడి చేసిన ధాన్యాన్ని దళారులు అడిగిన ధరకే అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి రామునాయక్‌ను వివరణ కోరగా, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు.

విజయవాడలో తీగలాగితే.. కొమరేపల్లిలో కదిలిన డొంక

■ వేలసంఖ్యలో నకిలీ జనన ధ్రువీకరణ పత్రాల జారీ ■ దీనికి బాధ్యులు ఎవరో నిగ్గు తేలేనా?

"**ఈనాడు, పుట్టపర్తి:** శ్రీసత్యసాయి జిల్లాలోని అగళి మండలం కొమరేపల్లి జనాభా వెయ్యికిలోపే. గ్రామ సచివాలయం నుంచి 3,982 జనన ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయి. అంతేకాదు.. మరో 129 పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సంఖ్య చూస్తేనే అక్కడ ఏం జరుగుతోందో అందరికీ అర్థమవుతోంది. అనధికారికంగా.. అడ్డదిడ్డంగా వేలసంఖ్యలో ధ్రువపత్రాల జారీ జరిగిందన్నది వాస్తవం. దీని వెనుక పాత్ర, సూత్రధారులు ఎవరన్నదే ఇప్పుడు అందర్నీ తొలుస్తున్న ప్రశ్న."

అగళి మండలంలోని రవూడి పంచాయతీ నుంచి 2020లో కొమరేపల్లిని ప్రత్యేక పంచాయతీగా విభజించారు. అప్పటి నుంచి ఇక్కడ నలుగురు కార్యదర్శులుగా పని చేశారు. ప్రస్తుతం మధూడి పంచాయతీ కార్యదర్శి మహేశ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈయన సెప్టెంబరు 9న బాధ్యతలు తీసుకున్నారు. ఐడీ, పాస్‌వర్డ్ కోసం దరఖాస్తు చేసుకోగా అదే నెల 14న ఇచ్చారు. కొత్త ఐడీతో లాగిన్ అయ్యాక ఆయన ఒక జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. ఈఏడాది జనవరి నుంచి అక్టోబరు 31 వరకు జిల్లా మొత్తం 12,507 జననాలు నమోదు కాగా.. కేవలం కొమరేపల్లి పంచాయతీ నుంచే వేల సంఖ్యలో జనన ధ్రువీకరణ పత్రాలు జారీకావడం గమనార్హం. అంతకుముందు పనిచేసిన కార్యదర్శి అసలు ఐడీ, లాగిన్‌ను వినియోగించలేదని చెప్పినట్లు సమాచారం.

అత్యధికం ఏడాదికి పైబడినవే..!

వినయ్‌కుమార్ గుప్తా అనే వ్యక్తి 1985లో పుట్టినట్లు కొమరేపల్లి సచివాలయం నుంచి జనన ధ్రువీకరణ పత్రం జారీ అయింది. అది నకిలీదంటూ అశీష్ గుప్తా విజయవాడలోని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ చేయాలని గతనెల 27న జిల్లా వైద్యాధికారిణి ఫిరోజ్‌బేగంను ఆదేశించారు. ఈనేపథ్యంలో వైద్యశాఖ జిల్లా గణాంక అధికారి కళాధర్ ఆధ్వర్యంలో విచారణ చేయడంతో విషయం వెలుగుచూసింది. సాధారణంగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేయాలంటే ఇంటి వద్ద ప్రసవం జరిగి.. 21 రోజుల్లోపైతే స్థానికంగా ధ్రువపత్రాలు పరిశీలించి పంచాయతీ కార్యదర్శి ఇస్తారు. ఏడాదిలోపైతే.. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే ధ్రువీకరణ పత్రాలన్నీ సక్రమంగా ఉంటే జారీ చేస్తారు. ఏడాది పైబడితే ఆర్డీఓ స్థాయి అధికారికి దరఖాస్తు చేసుకుంటే.. పూర్తిగా విచారించిన మీదటనే జారీకి అవకాశం ఉంటుంది. కొమరేపల్లిలో జారీ చేసినవి ఏడాదికి పైబడినవే అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.

అధికారుల దృష్టికి రాలేదు ఎందుకు?

ఇంత పెద్దస్థాయిలో నకిలీ ధ్రువపత్రాల జారీ జరుగుతున్నా.. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, వైద్య, ఆరోగ్యం, పంచాయతీ, రెవెన్యూ అధికారులకు ఎందుకు తెలియలేదన్నదే ప్రశ్న. పంచాయతీ ఐడీ, పాస్‌వర్డ్‌ను ఎవరైనా దుర్వినియోగం చేస్తున్నారా? లేదంటే వారికి తెలిసే జరుగుతోందా? ఈ వ్యవహారం వెనుక కీలక పాత్ర, సూత్రధారులెవరైనా ఉన్నారా... అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి కొత్త ఐడీ, పాస్‌వర్డ్ తెచ్చుకున్న తర్వాత ఫర్‌గెట్ పాస్‌వర్డు కోసం ఆయన మొబైల్, మెయిల్‌కు దాదాపు 2,500 ఓటీపీలు వచ్చాయంటే పరిస్థితి అర్థమవుతోంది.

విచారణ చేయిస్తున్నాం..

- ఫిరోజ్‌బేగం, జిల్లా వైద్యాధికారిణి

గణంకాధికారుల బృందంతో విచారణ చేయిస్తున్నాం. పంచాయతీ కార్యదర్శిని విచారించగా ఇంతకుముందు జరిగిన వాటికి సంబంధించిన దస్త్రాలేవీ తనవద్ద లేవని తెలిపారు. గతంలో పని చేసిన వారిని పిలిపించి విచారిస్తున్నాం. ఐడీ, పాస్‌వర్డ్ దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు ఎవరు జారీ చేశారు.. ఓటీపీలు ఎక్కడి నుంచి వచ్చాయి అనేది విచారణలో తెలుస్తాయి.

ఆకతాయి వికృతం..
పోయింది నిండు ప్రాణం

■ ఎనిమిది రోజులుగా మృత్యువుతో పోరాడి మరణం

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: చక్కగా చదువుకుని విద్యాబుద్ధులతో ఉజ్వల భవిష్యత్తు అందుకోవాల్సిన ఓ బాలిక, ఓ ఉన్మాద విద్యార్థి ఆగడాలకు బలైంది. ఉత్తమ భవితకు బాటలు వేసుకోవాల్సిన విద్యార్థి గతి తప్పిన చర్యలకు నిండు ప్రాణం అనంత వాయువుల్లో కలిసింది.

శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన విద్యార్థిని స్పందన (17) ధర్మవరం పట్టణం ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇదే మండలానికి చెందిన విద్యార్థి ధర్మవరం పట్టణంలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. రోజూ కళాశాలకు ఆర్టీసీ బస్సులో వెళ్లే క్రమంలో గత నెల 26న విద్యార్థి.. విద్యార్థినికి అసభ్యకర సంజ్ఞలు చేశాడు. విద్యార్థిని ప్రశ్నించడంతో దుర్భాషలాడుతూ బస్సులోనే విచక్షణారహితంగా దాడి చేశాడు. బాధితురాలు తీవ్ర మనస్తాపంతో మొదట ధర్మవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని వివరించింది. జరిగింది చెన్నేకొత్తపల్లిలో కనుక అక్కడికే వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తండ్రితో కలిసి సీకేపల్లి ఠాణాకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలిపింది. సంఘటనపై తీవ్ర మనస్తాపం చెందిన విద్యార్థిని అదే రోజు ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతిచెందింది. విద్యార్థిని ఫిర్యాదు మేరకు ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు చెన్నేకొత్తపల్లి పోలీసులు తెలిపారు.

స్పందన

పోలీసుల నిర్లక్ష్యం ఉంది..: తల్లిదండ్రులు

కుమార్తె మరణ వార్త విన్న తల్లిదండ్రులు అమల, ఆంజనేయులు గుండెలవిసేలా రోదించారు. 8 రోజుల నుంచి ఆస్పత్రిలో అచేతనంగా పడి ఉన్న తమ కుమార్తెను చూసి నరకయాతన అనుభవించామని, ఈ రోజు కాకుంటే రేపైనా మా మధ్యకు వస్తుందని ఆశించామని బోరున విలపించారు. సంఘటన జరిగిన రోజు పోలీసుల నిర్లక్ష్యంతోనే మాకు కడుపుకోత మిగిలిందని ఆక్రోశించారు. పోలీసులు ఇప్పుడు మా అమ్మాయిని తెచ్చివ్వగలరా? అని ప్రశ్నించారు. తక్షణమే స్పందించి దాడి చేసిన విద్యార్థి పట్ల కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ దారుణం జరిగేది కాదని బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.

ప్రధాన ఆకర్షణగా..
అన్వయ్ ద్రవిడ్

కర్ణాటక అండర్-19 క్రికెట్ జట్టు సారథి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: దిగ్గజ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ చిన్న కుమారుడు అన్వయ్ ద్రవిడ్ అండర్-19 కర్ణాటక క్రికెట్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్నాడు. అనంత క్రీడాగ్రామంలో ఆంధ్ర జట్టుతో కర్ణాటక జట్టు 4 రోజుల మ్యాచ్‌లో తలపడింది. కర్ణాటక జట్టుకు సారథిగా ఉన్న అన్వయ్ ద్రవిడ్ బ్యాటింగ్ చేశాడు. అతని బ్యాటింగ్‌ను అందరూ ఆసక్తిగా తిలకించారు. దిగ్గజ క్రికెటర్ కుమారుడు అనంతపురంలో ఆడటం క్రీడాకారులకు ఆసక్తి కలిగించింది. ఈ బాలుడు ముక్కోణపు సిరీస్‌లో తలపడే భారత్ అండర్-19 బి జట్టుకు ఎంపికయ్యాడు. ఈ జట్టు ఆఫ్గానిస్థాన్‌తో పోటీ పడుతుంది. అనంతపురం మైదానంలో ఆడిన ఎంతోమంది క్రికెటర్లు జాతీయ సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. అందులో మహమ్మద్‌కైఫ్, సురేష్ రైనా, యూసుప్ పఠాన్, పీయూష్ చావ్లా, రాబిన్ ఊతప్ప, సునీల్ జోషీ, ప్రవీణ్ కుమార్, సంజయ్ బంగర్ వేణుగోపాల్‌రావు లాంటి క్రికెటర్లు ఇక్కడ రంజీ మ్యాచ్‌లు ఆడి భారత్ జట్టుకు ఎంపికయ్యారు. ఇక్కడ రంజీ ఆడిన ఎమ్మెస్కే ప్రసాద్ భారత జట్టుకు ఆడటంతోపాటు బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం రాహుల్ ద్రవిడ్ చిన్న కుమారుడు కూడా భారత్-బి జట్టుకు ఎంపిక కావడంతో భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ఆడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

7,860 మంది నిరక్షరాస్యుల గుర్తింపు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో 7,860 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించామని, వారికి చదువు చెప్పడానికి వాలంటీర్లను నియమించినట్లు వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి జనార్దన్‌గౌడ్ తెలిపారు. ఉల్లాస్-అక్షర్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో వాలంటీర్లకు శిక్షణ పుస్తకాలను బుధవారం అందజేశారు. పురపాలక శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురపాలిక ఇన్‌ఛార్జి కమిషనర్ సాయికృష్ణ, టీఆర్‌పీఓ విజయ్‌భాస్కర్, ఎంఈవో గోపాల్ నాయక్ పాల్గొన్నారు. తొలుత జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ వయోజన విద్య పూర్తవగానే ఫిబ్రవరి నెలలో ఎఫ్ఎల్ఎన్ ఉత్తీర్ణత పరీక్షలు జరిపి అక్షరాస్యులుగా గుర్తించి ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు.

భూమి పోయింది.. బతుకు వేదనైంది

హిందూపురం, పరిగి, న్యూస్‌టుడే

సమస్య పరిశ్రమలొస్తాయి, ఉద్యోగాలొస్తాయి, ఉపాధి లభిస్తుందని కొండంత ఆశలతో తక్కువ ధరకు రైతులు భూములిచ్చారు. దశాబ్దాలు గడిచిపోతున్నా వాటి ఊసేలేదు. సాగు భూములన్నీ బీళ్లుగా మారాయి. భూములు ఇచ్చిన రైతులు ఉపాధి లేక కూలీలుగా వలస బాటపట్టారు.

ఎక్కడెక్కడ హిందూపురం నియోజకవర్గం 1984లో 38 మంది రైతుల వద్ద 354 ఎకరాల భూమి, చిలమత్తూరు మండలంలో 2008-09లో 11,352 ఎకరాలు, పరిగి మండలంలో 2006-08లో 2,200 ఎకరాలు.

అప్పనంగా.. 1984లో ఏపీఐఐసీ తూముకుంట, గోళ్లాపురం, చౌళూరు గ్రామాలకు చెందిన 38 మంది రైతుల వద్ద 354 ఎకరాల భూమిని రూ.45 వేల చొప్పున సేకరించారు. ఆ భూములను అప్పటి ప్రభుత్వం అతి తక్కువ ధరకు రహేజా కంపెనీకి అందజేసింది. 40 ఏళ్లయినా ఒక్క ఇటుక వేసింది లేదు. అప్పుడు అప్పనంగా కొనేసి.. ప్రస్తుతం ప్లాట్లుగా మార్చి స్థిరాస్తి వ్యాపారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

పరిగి సమీపంలో రైతుల నుంచి సేకరించిన భూములు

ఎన్నో చెప్పారు..

చిలమత్తూరు మండలం కొడికొండ చెక్‌పోస్టు, గోరంట్ల ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు 2008-09లో 11,352 ఎకరాలు.. ఎకరాకు రూ.1.75 లక్షలు చెల్లించి అప్పటి ప్రభుత్వం సేకరించింది. సదరు భూమి లేపాక్షి నాలెడ్జ్‌హబ్‌కు కేటాయించారు. 1.50 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. దాని ఊసేలేదు.

★ పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి, పాపిరెడ్డిపల్లి, పరిగి, మడకశిర మండలం కేతేపల్లి, సి కొడిగేపల్లి గ్రామాల్లో రసాయి ప్రాపర్టీస్ వారు భూములిచ్చిన రైతు కుటుంబాల వారికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని చెప్పి 2006-08లో ఎకరా రూ.30వేల చొప్పున 2,200 ఎకరాలు సేకరించారు. ఇప్పటికీ ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

గొర్రెల కాపరిగా మారాను

- నరసింహప్ప, శ్రీరంగరాజపల్లి, పరిగి మండలం

పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి చూపుతామంటే 3.46 ఎకరాల భూమి ఇచ్చాం. 19 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పరిశ్రమలు ఏర్పాటు చేయలేదు. ఉపాధి చూపలేదు. ప్రస్తుతం గొర్రెల కాపరిగా మారి జీవనం సాగిస్తున్నా.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఘనంగా బాబయ్యస్వామి గంధం మహోత్సవం

పెనుకొండలో బాబయ్యస్వామి సమాధికి గంధం సమర్పిస్తున్న పీఠాధిపతి నజరుల్లాహుస్సేనీ తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే : దక్షిణ భారత దేశంలోనే ప్రసిద్ధి చెందిన పెనుకొండ బాబయ్య స్వామి దర్గా 753వ గంధం మహోత్సవం మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత పీఠాధిపతి నజరుల్లాహుస్సేనీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందల్‌మహల్ నుంచి దర్గా వరకు వేలాది మంది భక్తులతో ఊరేగింపుగా పీఠాధిపతి గంధం తీసుకువచ్చి స్వామి సమాధికి సమర్పించారు. గంధం వేడుకలను తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. గంధం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పనులు చేయాలంటే లంచం ఇవ్వాల్సిందే..

● వీఆర్వో డిమాండ్ ● సామాజిక మాధ్యమాల్లో ఆడియో వైరల్

నార్పల తహసీల్దారు కార్యాలయం వద్ద వివరాలు వెల్లడిస్తున్న రైతులు

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మండలంలో దుగుమర్రి వీఆర్వో వెంకోబరావు రైతుల పనులు చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనని చరవాణిలో ఓ రైతుతో మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో బుధవారం వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే దుగుమర్రి రెవెన్యూ గ్రామ పరిధిలోని రంగాపురం గ్రామ రైతు నాగార్జున, కుళ్లాయప్పకు సంబంధించిన సర్వే నంబరు 19, 90-2లో 5.11 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి వీఆర్వో వెంకోబరావును మూడు నెలల కిందట సంప్రదించారు. సదరు వీఆర్వో ఏకంగా రూ.38 వేలు లంచం డిమాండు చేశారు. మూడు నెలలుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వీఆర్వో వెంకోబరావు భూములను మ్యూటేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రైతులు వీఆర్వోతో ఒప్పందం కుదుర్చుకుని రూ.10 వేలు లంచంగా ఇచ్చారు. అయినా వీఆర్వో రైతుల సమస్యను పరిష్కరించలేదు. రైతులు నేరుగా ఫోన్‌లో రూ.38 వేలు నగదు ఇస్తేనే సంతకం చేస్తానని దబాయించాడు. డబ్బులు ఇవ్వకుంటే ఆర్డీవో కార్యాలయంలో పనులు జరగకుండా మీ పని పెండింగ్‌లో పెట్టిస్తానని రైతులను బెదిరింపులకు గురిచేశారు. బాధితులు వీఆర్వో చరవాణిలో మాట్లాడిన విషయమంతా రికార్డు చేసి మీడియా ప్రతినిధులకు ఇవ్వడంతో పాటు, సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. రైతులు నాగార్జున, వెంటపతి, కుళ్లాయప్ప ఆర్డీవోతో మాట్లాడారు. భూములు ఆన్‌లైన్‌లో ఎక్కించాలని, లంచం అడిగే వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తహసీల్దారు అరుణకుమారిని వివరణ కోరగా రైతులను డబ్బులు డిమాండు చేసిన విషయంపై వీఆర్వో వెంకోబారావుపై నివేదిక తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని వివరించారు.

దానిమ్మ చెట్లకు దుప్పటి..

మంచు దట్టంగా కురిసి నేల మీద పరుచుకున్నట్లు.. ఉన్న ఈ చిత్రం హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి పక్కన అనంతపురం జిల్లాలోని హంపాపురం వద్ద కనిపించింది. ఈ రమణీయ దృశ్యం వెనక పెద్ద కథే ఉంది. ఓ రైతు దానిమ్మ తోట ఇది. పండ్లపైన ఎండ, మంచు పడితే నాణ్యత తగ్గిపోయి.. ఏ మాత్రం ధర పలకదు. ప్రతిసారీ ఇలాగే నష్టపోతున్నా.. ఈసారి వినూత్నంగా ఆలోచించాడు. తోటలోని ప్రతి మొక్కనూ కప్పుతూ.. తెల్లని షీట్‌ను పరిచాడు. ఉదయం జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు మాత్రం ఇదంటే ఇక్కడ మంచు ఇంతలా కురిసింది అంటూ ఆసక్తిగా గమనిస్తున్నారు. - ఈనాడు, అనంతపురం

10th Anniversary
క్రిష్టం డెంటల్ కేర్
A Multi Speciality Dental Hospital
రూ.నెం. 23 to 27, గాంధీ విగ్రహం దగ్గర, న్యూ మున్సిపల్ కాంప్లెక్స్, క్లాక్ టవర్ దగ్గర, అనంతపురం. సెల్: 9949495545
అనంతపురం జిల్లా వాసులకు సువిరించిన క్రిష్టం డెంటల్ కేర్ హాస్పిటల్ 9 సంవత్సరాలు పూర్తిచేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభవేళ జిల్లా వాసులకు మరింత మెరుగైన దంత వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తామని తెలియజేస్తూ...
Dr. Shiva Raj Kristam, BDS, MDS
Conservative & Endodontist
(Root Canal Specialist)
Dr. Sindhu Thallam, BDS
Cosmotic Dental Surgeon
NABH
ANDHRA PRADESH STATE GOVERNMENT
EMPLOYEES HEALTH SCHEME

ఏడుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో నిర్వహిస్తున్న 3, 5 సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఏడు మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. హిందూపురం బాలాజీ విద్యామందిర్‌లో నలుగురు, అనంతపురం ఎస్ఎల్ఎన్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థులను డిబార్ చేశామన్నారు.

కాశీవిశ్వేశ్వరాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు

మహదేవుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం (రాంనగర్, శారదానగర్), న్యూస్‌టుడే: అనంతపురం నగరం ఒకటో రోడ్డులోని కాశీ విశ్వేశ్వరాలయానికి రూ.3.60 కోట్లు దేవాదాయశాఖ మంజూరు చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లేఖ పంపారని ఎమ్మెల్యే వివరించారు. నగరంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలని మొదటి నుంచి దేవాదాయశాఖ అధికారులకు లేఖలు రాయడం, వ్యక్తిగతంగా కలిసిన మంత్రికి విన్నవించడం, ఆలయానికి సంబంధించిన ఫొటోలు, ఇతరత్రా వివరాలన్నీ ఎమ్మెల్యే మంత్రికి సమర్పించారు. రూ.4.50 కోట్లు ఇవ్వాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.3.60 కోట్లు మంజూరు చేశారని, మిగిలిన రూ.90 లక్షలు (20 శాతం) నిధులు విరాళాల ద్వారా సేకరించుకోవాలని మంత్రి లేఖలో పేర్కొన్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

పంటల సేకరణతో రైతులకు అండగా నిలుస్తాం

మంత్రి పయ్యావుల కేశవ్

అనంత జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు మేలు చేయడమే ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంత కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమ అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. కేశవ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో నిర్దేశిత ప్రాంతాల్లో అరటి రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. ఆయా జిల్లాల అధికార యంత్రాంగాలు రంగంలోకి దిగాయి. రైతులతో నేరుగా మాట్లాడి సమస్య లేకుండా చూస్తున్నాయి. ఒక్క అరటి మాత్రమే కాదు.. మొన్న మామిడి, పొగాకు, ప్రస్తుతం వరి, మొక్కజొన్న.. ఇలా అన్ని రకాల పంటల సేకరణకు ప్రభుత్వం చొరవ చూపిస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అగ్రి వాచ్ అనే సంస్థ మార్కెటింగ్ వ్యవస్థను పరిగణలోకి తీసుకుని ముందస్తుగా రైతులను అప్రమత్తం చేస్తున్నాం. ధరల స్థిరీకరణ, నిత్యావసర ధరలపై నిత్యం సమీక్షించేందుకు ముగ్గురు మంత్రులతో ప్రత్యేక కమిటీ కూడా ఉంది. ఈ కమిటీ ప్రతి రెండు వారాలకోసారి సమీక్ష చేస్తుంది. పీజీఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు దృష్టి సారించాం. ప్రతి అర్జీ పరిష్కరించేలా యంత్రాంగాన్ని ఆదేశించాం. రెవెన్యూ, పోలీసు శాఖల్లోనే 50 శాతానికిపైగా అర్జీలు వస్తున్నాయి' అని మంత్రి వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I, K.LAXMIKALA (Old Name) W/o B.MARUTHI NAIDU, # 7-162-1, Lakshmi Narasaiah Colony, Housing Board, Anantapuramu-515002, A.P. Changed my Name K.LAXMIKALA (Old Name) to KONANKI LAK SHMI KALA (New Name) Hence forth I am being called As KONANKI LAKSHMI KALA for all purpose.

REAL ESTATE
FLAT FOR SALE
3BHK, 2BHK ఫ్లాట్స్ ఆధునిక సౌకర్యాలతో అందుబాటు ధరతో అనంతనగర నడిబొడ్డున నిర్మిస్తున్న మీనాక్షి అపార్ట్మెంట్ నందు కొన్ని ఫ్లాట్స్ మాత్రమే కలవు. 7416560179, 9515651111

JOBS
Staff Required for Callboy/ Caretaker Post in Running Room Yeshwantpura, Bangalore. Attractive Salary. Food & Stay, EPF & ESI also there. For further Information Cont: +91 9032749977.

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం||ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, నగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

S.R.రెడ్డి అపార్ట్మెంట్ గుత్తి నందు పనిచేయుటకు వాచ్‌మెన్ కావలెను. రూమ్ సదుపాయం కలదు. సంప్రదించు Cell No: 9000610030, 9550882407.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

Mypatta కంపెనీ నందు పనిచేయుటకు Office Boy కావలెను (9.00 Am to 07.00 Pm) Inter, బేసిక్ ఆఫీస్ వర్క్ తెలిసుండాలి. శాలరీ (9000-11000) Cell:9000088636.

ENGINEERING
అనంతపూర్ జిల్లా గుంతకల్‌లో పనిచేయుటకు సివిల్ ఇంజనీర్ కావలెను. 5 year's experience, Salary: 35000/-. Contact: 8688010673

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ చిరునామా: గుంతకల్ బ్రాంచి, రాజ్ విహార్ హోటల్ పై అంతస్తు, మెయిన్ రోడ్డు, గుంతకల్.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: **గుంతకల్ బ్రాంచి, రాజ్ విహార్ హోటల్ పై అంతస్తు, మెయిన్ రోడ్డు, గుంతకల్** లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు).

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1. **షేక్ ఖాజా బాసు,** భర్త: షేక్ నజీర్ హుసన్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801. 2. **షేక్ నజీర్ హుస్సేన్,** తండ్రి: బి. హసన్ సాబ్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801. 3. **షేక్ రేష్మా,** భర్త: షేక్ షరీఫ్ బాషా, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801.	09.03.2025 / రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	17-09-2025 / ది. 16.09.2025 తేది నాటికి రూ.31,41,052/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల నలభై ఒక్క వేల యాభై రెండు రూపాయలు మాత్రమే)
4. **షేక్ రబియా బీ,** భర్త: షేక్ ఇబ్రహీం సాబ్, డి.నెం: 6-1130-బి, భాగ్య నగర్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801. 5. **షేక్ షరీఫ్ బాషా,** తండ్రి: షేక్ ఖాజా హుస్సేన్, డి.నెం: 6/2, పోర్టర్ లైన్, గుంతకల్, అనంతపురం జిల్లా-55801.		

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **GNTKLTF2407220004**

ఆస్తి వివరములు: అనంతపురం జిల్లా, గుంతకల్ సబ్-జిల్లా, గుంతకల్ మున్సిపాలిటీ, దండుమిట్ట ఏరియా, భాగ్య నగర్ నివాస ఏరియా, సర్వే నెం. 145, పాత వార్డు నెం. 3, కొత్త వార్డు నెం. 5, ప్రస్తుత వార్డు నెం. 6 లోని స్థలం తూర్పు నుండి పడమర 45 అడుగులు లేదా 13.725 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 40 అడుగులు లేదా 12.200 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం విస్తీర్ణం 200 చదరపు గజాలు లేదా 167.227 చదరపు మీటర్లు, అందులో డోర్ నెం. 6/1437-సి గల ఇల్లు. **హద్దులు: తూర్పు:** ఇబ్రహీం గారి ఇల్లు, **పడమర:** 10 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్రకాశం గారి ఆస్తి, **దక్షిణం:** షేక్ మహబూబ్ గారి ఆస్తి.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: గుంతకల్ — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీస్ చిరునామా: అనంతపురము-2 బ్రాంచి, డి.నెం. 4-56, ప్లాట్ నెం. 56, రెండవ అంతస్తు, ఎస్.బి.ఐ. బ్యాంక్ పైన, విద్యుత్ నగర్, అనంతపురం.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: **అనంతపురము-2 బ్రాంచి, డి.నెం. 4-56, ప్లాట్ నెం. 56, రెండవ అంతస్తు, ఎస్.బి.ఐ. బ్యాంక్ పైన, విద్యుత్ నగర్, అనంతపురం,** లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు).

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1. **ఎ. చంద్రకళ,** భర్త: ఎ. రామాంజినేయులు, నివాసం డి.నెం. 18-374, నీరుగంటి వీధి, అనంతపురం టౌన్ & జిల్లా-515501. 2. **ఎ. రామాంజినేయులు,** తండ్రి: ఎ. వెంకట రమణ, నివాసం డి.నెం. 18-374, నీరుగంటి వీధి, అనంతపురం టౌన్ & జిల్లా-515501. 3. **గొల్లపల్లి రాజ్ కుమార్,** తండ్రి: జి. కేశవ, నివాసం డి.నెం. 1-4-317, గంగా నగర్, అనంతపురం టౌన్ & జిల్లా-515001.	08.12.2024 / రూ. 25,00,000/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	26-09-2025 / ది. 26.09.2025 తేది నాటికి రూ.32,80,603.05/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఎనభై వేల ఆరు వందల మూడు రూపాయల ఐదు పైసలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **ANAN2TF2311290003**

ఆస్తి వివరములు: 1) డాక్యుమెంట్ నెం. 6471/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరా 15.12 సెంట్లు. ఇందులో ఎకరా 10.00 సెంట్లు, అందులో ఎకరా 2.00 సెంట్లు, అందులో ఎకరా 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.26 లోని ఎకరా 0.02.55 సెంట్లు లేదా 0.011 హెక్టార్లు విస్తీర్ణం గల త్రికోణాకార స్థలం. **హద్దులు: తూర్పు:** ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.27, **దక్షిణం:** బళ్లారి రోడ్డు. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 28.2 అడుగులు లేదా 8.58 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర '0', తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 84 అడుగులు లేదా 25.62 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 79 అడుగులు లేదా 24.09 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.02.55 సెంట్లు లేదా 123.42 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

2) డాక్యుమెంట్ నెం. 6469/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరా 15.12 సెంట్లు. ఇందులో ఎకరా 10.00 సెంట్లు, అందులో ఎకరా 2.00 సెంట్లు, అందులో ఎకరా 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.28 లోని ఎకరం 0.09.36 సెంట్లు లేదా 0.037 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.29, **దక్షిణం:** ప్లాట్ నెం.27. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 72.2 అడుగులు లేదా 22.93 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర 52.4 అడుగులు లేదా 15.98 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 68 అడుగులు లేదా 20.74 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 64 అడుగులు లేదా 19.52 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.09.36 సెంట్లు లేదా 453.02 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

3) డాక్యుమెంట్ నెం. 6468/2022 పరిధిలోని ఆస్తి: అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-జిల్లా, రచనపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, సర్కారు డ్రై, సర్వే నెం.56 నందు గల మొత్తం విస్తీర్ణం ఎకరం 15.12 సెంట్లు. ఇందులో ఎకరం 10.00 సెంట్లు, అందులో ఎకరం 2.00 సెంట్లు, అందులో ఎకరం 0.42.84 సెంట్లు లేదా 0.173 హెక్టార్లు విస్తీర్ణం గల ప్లాట్ నెం.26, 27, 28, 29 మరియు 30 లలో, ప్లాట్ నెం.27 లోని ఎకరా 0.06.28 సెంట్లు లేదా 0.026 హెక్టార్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** ఎస్.కె.బషీర్ మరియు కె.గూడు సాబ్ గార్ల యొక్క భూమి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.28, **దక్షిణం:** ప్లాట్ నెం.26. ఈ స్థలం కొలతలు: ఉత్తరం వైపు తూర్పు నుండి పడమర 52.4 అడుగులు లేదా 15.98 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర 28.2 అడుగులు లేదా 8.58 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం నుండి దక్షిణం 72.2 అడుగులు లేదా 22.02 మీటర్లు మరియు పడమర వైపు ఉత్తరం నుండి దక్షిణం 68 అడుగులు లేదా 20.74 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎకరా 0.06.28 సెంట్లు లేదా 303.95 చదరపు గజాల ఖాళీ స్థలం మాత్రమే.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.

ప్రదేశం: అనంతపురం — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విభిన్నమైన ప్రతిభతో అన్ని రంగాల్లో సత్తా

ల్యాప్‌టాప్ అందజేస్తున్న న్యాయసేవ కార్యదర్శి రాజశేఖర్, డీఆర్వో మాలోల, ఏడీ అర్చన

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు విభిన్నమైన ప్రతిభతో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అసిస్టెంట్ కలెక్టరు సచిన్ రహదర్, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్, డీఆర్ఓ మాలోల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం సహాయ సంచాలకులు అర్చన తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టరు ఆదేశాలతో ప్రత్యేకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశామన్నారు. డిగ్రీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఇటీవల నిర్వహించిన పలు క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన దీపికా ఆధ్వర్యంలో మొదటి అంధ మహిళల టీ-20 క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలవడం గర్వకారణం అని కొనియాడారు.

నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

ప్రసంగిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: నూతన ఆవిష్కరణలు, అంకుర సంస్థలు స్థాపించాలనే యువత ఆలోచనలకు తగిన ప్రోత్సాహం అందిస్తామని జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో స్పార్క్ అనే అంశంపై 3 రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, ఎకోసిస్టమ్, నూతన వ్యాపారాలు నిర్వహించాలనుకొనే వారికి సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామన్నారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌గా మలచుకోవాలన్నారు. భవిష్యత్తు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి రతన్‌టాటా ఇన్నోవేషన్ తగిన సహకారం అందిస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో తగిన మార్గదర్శకాలు ఈ కేంద్రం ద్వారా పొందవచ్చన్నారు. డీఐసీ జీఎం శ్రీనివాసయాదవ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఎస్కేయూ అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం ప్రతినిధి చంద్రమౌళి, కేంద్రీయ విశ్వవిద్యాలయం సహాయాచార్యులు అభిషేక్‌పాల్ పాల్గొన్నారు.

సీపీఐ పోరాట నిధి సేకరణ

అనంతపురం, ఆజాద్‌నగర్, న్యూస్‌టుడే: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఆ పార్టీలో పనిచేసిన నాయకుల ఆత్మీయ కలయిక ఈ నెల 11న నగరంలో సీపీఐ పార్టీ నిర్వహించనుంది. బుధవారం నగరంలో సుభాష్‌రోడ్డు, కమలానగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల వద్దకు వెళ్లి 'పోరాట నిధి' సేకరించారు. ఆ పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడి అమరులైన అమరుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సన్మాన సభను లలిత కళాపరిషత్‌లో నిర్వహిస్తామన్నారు. ఈ సభకు సీపీఐ కేంద్ర ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్‌లు హాజరవుతారని తెలిపారు. కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, సంతోశ్, సహాయ కార్యదర్శి కృష్ణుడు, నాయకులు అల్లీపీరా, నారాయణస్వామి, ప్రసాద్ పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కొండయ్య

పామిడి, న్యూస్‌టుడే : పాళ్యం గ్రామానికి చెందిన కొండయ్య (59) అనే వ్యక్తి అప్పుల బాధతో మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండయ్య తనకున్న మూడు ఎకరాల పొలంలో రెండేళ్ల కిందట చీనీ మొక్కలు నాటారు. చీనీ సాగుకు రూ.6లక్షలు అప్పులు కావడంతో ఎలా తీర్చాలో తెలియక బాధపడుతూ ఉండేవాడు. ఈక్రమంలో మంగళవారం పొలంలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని గమనించిన బంధువులు పామిడి ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హుటాహుటిన అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృత్యువాత పడ్డాడు. మృతుడి కుమారుడు గోపాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిప్రసాద్ తెలిపారు.

ఇద్దరు సోదరులకు పాముకాటు

ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

శివనారాయణ

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : తల్లిదండ్రులతో కలిసి ఇంట్లో నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులను పాము కాటు వేసింది. దీంతో ఒకరు మృతిచెందగా మరొకరు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఈఘటన పెద్దవడుగూరు మండలం కండ్లగూడూరు గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అపర్ణ, వీరనారాయణస్వామి దంపతులకు శివరామరాజు, శివనారాయణ సంతానం. వీరు సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు, ఐదో తరగతులు చదువుతున్నారు. మంగళవారం రాత్రి సోదరులిద్దరూ ఇంట్లో నిద్రించారు. అర్ధరాత్రి శివనారాయణ(8), శివరామరాజులకు పాముకాటు వేసింది. వెంటనే గుర్తించిన తల్లిదండ్రులు పిల్లల్ని చికిత్స నిమిత్తం పామిడి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఇద్దరూ పాము కాటుకు గురయ్యారని చెప్పారు. అప్పటికే శివనారాయణ మృతిచెందడంతో కన్నీరుమున్నీరయ్యారు. మిగిలిన మరో బిడ్డనైనా కాపాడుకుందామని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొనఊపిరితో ఉన్న పెద్దకుమారుడు శివరామరాజును ఎలాగైనా బతికించాలని తల్లిదండ్రులు వైద్యులను వేడుకోవడం అందర్నీ కలచివేసింది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - Tender Notice

1	Tender Notice No.	303 to 304/ NCAP/General Funds/2025-26/TO
2	Scope of Work	Providing of CC Roads and Paver blocks and Central Lighting and providing Tractors with Trilors on hire basis in various places in the town.
3	No. of Works	2 Nos.
4	Estimate Cost	Rs. 4.75 to 74.00 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market place available @ https://tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

ANDHRA PRADESH EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION: ANANTHAPURAMU
"e-Procurement Tender Notice"
e-procurement Notice No. EE/APEWIDC/ANTP/NIT/2025-26, Dt. 03-12-2025
Tender NIT No's. 114 to 137/EE/APEWIDC/ANTP/AE/2025-26, Dt: 03-12-2025 Tenders are invited for various works (24 No's) in this Division Est. Cost Rs. 1.00 Lakh to 40.00 Lakhs. Start date of tender: 05-12-2025 at 3:00 P.M. and last date and time for receipt of tender: 11-12-2025 at 04.30 P.M. Further detail can be seen at e-procurement market place at https://tender.apeprocurement.gov.in
Sd/- Executive Engineer, APEWIDC, ANANTHAPURAMU

రోడ్డుప్రమాదంలో ఒకరి దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని 35 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈఘటనపై స్థానికుల వివరాలతో కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు.

30 అక్రమ సిలిండర్లు పట్టివేత

తపోవనం (అనంతపురం), రాంనగర్, న్యూస్‌టుడే : అనంతపురం గ్రామీణం కురుగుంట పంచాయితీ కురుగుంట, వైఎస్ఆర్ కాలనీలో పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు చేశారు. అనంతపురం గ్రామీణం పౌరసరఫరాలశాఖ ఉప తహసీల్దారు బాషా, కురుగుంట వీఆర్వో రామకృష్ణ, ఇతర సిబ్బందితో కలిసి ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించారు. వైఎస్ఆర్ కాలనీలో రామేశ్వరి ఇంట్లో గృహ సిలిండర్ల కొనుగోలు చేస్తుందని, వాటిని నుంచి అక్రమంగా వాణిజ్య సిలిండర్లలో గ్యాస్ నింపడం గుర్తించారు. 14.2 కిలోలు గృహ సిలిండర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్లలోకి గ్యాస్ మార్చడమే కాకుండా 19 కిలోలు కాకుండా 17 కిలోలు వాణిజ్య సిలిండర్లలోకి తక్కువ గ్యాస్ నింపి ఎక్కువ ధరకు అమ్ముకోవడంతో పట్టుకున్నామని సీఎస్‌డీటీ బాషా వివరించారు. గృహాలకు ఉపయోగించే 20 గ్యాస్ ఉన్న సిలిండర్లు, మూడు ఖాళీవి, 8 వాణిజ్య అవసరాలకు ఉపయోగించేవి, తూకం యంత్రం సీజ్ చేశామని, రామేశ్వరిపై 6ఎ కేసు నమోదు చేసి జిల్లా అధికారులు నివేదిక అందజేసినట్లు వివరించారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని ఎంపీ తురువల్లి గ్రామంలోని కాలనీలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠ కోసం బుధవారం కూటమి నాయకులు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని అందజేసినందుకు గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి నాయకులు సీనియర్ నాయకులు మాధవనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, స్థానిక సర్పంచి చిన్నక్క ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. పెనుకొండ మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ వెంకటరామిరెడ్డి, మండల దీక్షల సంఘం అధ్యక్షుడు సిద్దప్ప, మండల కన్వీనర్ నరహరి, నాయకులు పుల్లప్పచౌదరి, మాజీ సర్పంచి అశ్వర్థనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులకు దరఖాస్తులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని వివిధ కస్తూరిబాల్లో ఖాళీగా ఉన్న 14 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 5వ తేదీ సాయంత్రం లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో ఏహెచ్ గంగప్ప అన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఎంఈవో కార్యాలయంలో అందజేయాలన్నారు.

మడకశిర గ్రామీణం: మండలంలో పాఠశాల సహాయకుల(ఎస్‌ఏ) ఎస్‌ఏ బయాలజీ, ఎస్‌ఏ హిందీ, ఎస్‌ఏ సోషియల్, ఎస్‌ఏ ఉర్దూ అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీతో పాటు బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు మడకశిర వనరుల కేంద్రంలో ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హెచ్‌ఆర్‌పల్లి గ్రామంలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. -రవి
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం -సతీశ్‌బాబు, సర్పంచి, దేవరపల్లి
సమస్య: ముత్తుకూరు బీసీ కాలనీలో చెత్తాచెదారం పేరుకుపోయింది. -పావన్న
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. -అమరేశ్, పంచాయతీ కార్యదర్శి, ముత్తుకూరు- న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: పట్టణంలోని పరిగి రోడ్డు నుంచి హస్నాబాద్ వెళ్లే రహదారిలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. -నరేశ్‌కుమార్
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. - శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం. -న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం
సమస్య: మండలంలోని జి.ఎన్.పాళ్యం గ్రామ పైప్రాంతానికి నీరు వెళ్లడం లేదు. -హనుమంతరాయ, స్థానికుడు
సమాధానం: పైప్‌లైన్‌కు గేట్‌వాల్ ఏర్పాటు చేసి సక్రమంగా నీరందిస్తాం. - హరీశ్, సర్పంచి, గుడ్డుగుర్కి
సమస్య: ఆర్.గొల్లపల్లిలో వీధి దీపాలు రాత్రి గల వెలుగుతున్నాయి. -జోగన్న
సమాధానం: గతంలో వేసిన కంట్రోలర్ పాడైపోయింది. వెంటనే కొత్తది ఏర్పాటు చేయిస్తాం. - చిన్నరంగప్ప, సర్పంచి, రత్నగిరి -న్యూస్‌టుడే, రొళ్ల

నీటి దొంగలను పట్టేదెవరు?

◆ 5 వేల అక్రమ కుళాయిలు ◆ పురంలో 200 దాటని వాణిజ్య కనెక్షన్లు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : హిందూపురం రాష్ట్రంలోనే ప్రముఖ వాణిజ్య, పారిశ్రామిక కేంద్రం. దాదాపు రెండు లక్షల జనాభా, 40 వేలకు పైగా భవనాలు ఉన్నాయి. పట్టణంలో నీటి సరఫరా కోసం మున్సిపాలిటీ ఏడాదికి రూ.17 కోట్లు ఖర్చు పెడుతోంది. నీటి పన్ను రూపంలో కేవలం రూ.3 కోట్లు మాత్రమే ఆదాయం వస్తోంది. మిగిలిన రూ.14 కోట్లను ఆస్తి పన్ను, ఇతరత్రా వాటితో వచ్చే ఆదాయాన్ని నీటి సరఫరా కోసం వెచ్చిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా నీటి పన్ను ఆదాయం పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇక్కడ నీటి దొంగలకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

మున్సిపల్ అధికారుల అంచనా ప్రకారమే కనీసం 5 వేల అక్రమ కుళాయిలు ఉన్నాయి. వీటిని సక్రమం మార్చే కుళాయికి అనుమతి రుసుం రూ.10వేలు చొప్పున రూ.5 కోట్లు ఆదాయం వస్తుంది. నెలకు నీటి పన్ను రూ.100 చొప్పున ఏటా రూ.60 లక్షలు శాశ్వతంగా ఆదాయం వస్తుంది.

వాణిజ్య కుళాయిల సంగతేంటి?

లాడ్జీలు, హోటళ్లు, ఇతరత్రా దుకాణాలు, ఫ్యాక్టరీలు, రంగుల అద్దకం పరిశ్రమలు తదితర వాటికి ఇచ్చిన కుళాయి కనెక్షన్లను వాణిజ్య విభాగం కింద పరిగణించి, వాటికి మీటర్లు అమర్చి, కిలో లీటర్లకు నిర్ణీత రుసుమును వసూలు చేయాలి. ఇంత పెద్ద పట్టణంలో వాణిజ్య కుళాయిలు 191 మాత్రమే ఉండటం గమనార్హం.

● కొన్ని ప్రాంతాల్లో పని చేసే వాటర్‌మెన్లకు నెలకు వేలాది రూపాయలు మామూళ్లు వసూలు వస్తున్నాయంటే, నీటి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమాలను గుర్తించి, అడ్డుకోవడానికి అవకాశం ఉన్నా సచివాలయ ఇంజినీర్లు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

మామూళ్ల మత్తులో వాటర్‌మెన్లు

● గతంలో ఓ ఇంజినీర్ ఇంటింటా సర్వేకు రంగం సిద్ధం చేయగా, పట్టణంలోని డి.ఆర్.కాలనీ, ముద్దిరెడ్డిపల్లిలో సర్వే నిర్వహించగా భారీగా అక్రమ కనెక్షన్లు బయట పడటంతో, రాజకీయ నాయకుల రంగంలోకి దిగారు. తర్వాత సర్వే అటకెక్కించారు.

● పట్టణ నడిబొడ్డున ఉన్న లాడ్జీలు, హోటళ్లు అధికంగా ఉన్న ప్రాంతంలో పని చేసే వాటర్‌మెన్‌కు రెండేళ్ల క్రితం బదిలీ చేయడానికి ఓ ఇంజినీర్ ప్రయత్నించి విఫలమయ్యారు. ఉన్నత స్థాయి రాజకీయ నాయకుల ఫోన్ చేసి ఆతన్ని అదే ప్రాంతంలో కొనసాగించాలని ఆదేశాలివ్వడం గమనార్హం.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ వ్రతం

ముత్యాలంకరణలో పంచముఖ ఆంజనేయుడు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే : పట్టణంలోని శాంతి థియేటర్ వెనుకభాగాన సత్యసాయినగర్‌లో ఉన్న పంచముఖాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ వ్రత మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామికి అభిషేకం, సుగంధద్రవ్యాలతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ముత్యాల అలంకరణ చేశారు. అనంతరం ఆలయం అలంకరించిన పూల రథంలో సీతారామలక్ష్మణ, హనుమంతుడి విగ్రహాలు ఉంచి ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆశేష భక్తజన సమూహం నడుమ పవనసూక్త హోమాన్ని నిర్వహించారు. మహిళలు హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త రామకృష్ణప్ప, సహధర్మకర్త వెంకటరాముడు, అర్చకులు శ్రీరామశర్మ, పవన్‌కుమార్‌శర్మ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

'హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి'

హిందూపురం, న్యూస్‌టుడే : హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఏఐఎంఐఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎంఐఎం నాయకులు మాట్లాడుతూ ఇమ్రాన్, మున్నా తదితరులు మాట్లాడుతూ హిందూపురం జిల్లా కేంద్రంగా చూడాలన్నది ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికన్నారు. భౌగోళికంగా, రాజకీయంగా ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం వాణిజ్య కేంద్రంగా కొనసాగుతున్న ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా మార్చితే మరింత అభివృద్ధి చెంది, ప్రజలకు ఉపాధి సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ఈ సమావేశంలో ఇమ్రాన్, అజాద్‌బాషా, నూర్‌అహ్మద్, షఫీ, షారుక్, నయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరికీ పట్టని రహదారి

మండల సరిహద్దు గ్రామం చంద్రబావికి యు.రంగాపురం నుంచి మధ్య ఉన్న రహదారి ధ్వంసమైంది. అటు కర్ణాటక, ఇటు ఆంధ్ర ఈ మధ్యన ఉన్న సుమారు 50 మీటర్ల గుంతల రహదారిని ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇది జాతీయ రహదారికి సంబంధించిందా? లేదా ఆర్అండ్‌బీకి చెందినదా? అనేది అధికారులకే తెలియని పరిస్థితి. రెండేళ్లలో ఈమార్గంలో వందకు పైగా ప్రమాదాలు జరిగాయి. జాతీయ రహదారుల అథారిటీ ఇంజినీర్ సుజిత మాట్లాడుతూ రికార్డును పరిశీలించి మా పరిధిలోకి వస్తే వెంటనే బీటీ రోడ్డు వేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

సిమెంట్ ర్యాంప్‌ను ఏర్పాటు చేయరూ!

పరిగిలోని పైడేటి బస్టాండులోని కాలువపై సిమెంట్ ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలువ శుభ్రం చేయించేందుకు పంచాయతీ అధికారులు కాలువపై ఉన్న సిమెంట్ ర్యాంప్‌ను తొలగించి రోడ్డు పక్కన ఉంచడంతో రహదారి ఇరుకుగా మారింది. యర్రగుంట నుంచి పైడేటి బస్టాండ్ నుంచి హిందూపురం వెళ్లే లారీలు, ఇతర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. -న్యూస్‌టుడే, పరిగి

రాత్రీపగలు.. నిర్లక్ష్యపు వెలుగులు

గోరంట్లలోని చాలాప్రాంతాల్లో వీధి దీపాలు రాత్రి పగలు వెలుగుతూనే ఉన్నాయి. కొన్నేళ్లుగా అదే పరిస్థితి కొనసాగుతున్నా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వెరసి విద్యుత్తుశాఖకు పంచాయతీ చెల్లించాల్సిన బకాయి రూ.8.0 కోట్లకు చేరింది. పంచాయతీ కార్యదర్శి సంజయ్ స్పందిస్తూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నామని, ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు. –న్యూస్‌టుడే, గోరంట్ల

రహదారికి మోక్షమెన్నడో!

హిందూపురంలోని పట్నుగూళ్ల మార్కెట్ నుంచి కట్టకాలవ ద్వారా ఎడమ వైపునకు వెళ్లే ఆర్టీసీ కాలనీలో 5వ క్రాస్‌కు వెళ్లే రహదారి దారుణంగా ఉంది. పాదచారులు, ద్విచక్రవాహనదారులు రహదారిలో ప్రయాణించాలంటే ఆలోచిస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలుస్తోంది. దీంతో ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకొంటామన్నారు. –న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

ఆస్తి పన్ను తగ్గించాలని వినతి

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలో ఉన్న భవనాలకు, నివాసగృహాలకు ఆస్తి పన్ను పెంచి వాటి యజమానులకు నోటీసులు ఇవ్వడంతో బుధవారం రాత్రి 'పురం' ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శికి వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు వినతి పత్రం అందిచామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి దాసా సందేశ్, పలువురు వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా మల్లికార్జున్

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి చెందిన మల్లికార్జున్ వాల్మీకి సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడిగా నియమించినట్లు సంఘం వ్యవస్థాపకులు పులి శ్రీనివాసులు బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పెద్ద బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి వర్గం కోసం కృషి చేస్తామన్నారు.

బాబయ్య భక్తులకు అన్నదానం

భక్తులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే : బాబయ్యస్వామి దర్గా 753వ గంధం, ఉరుసు మహోత్సవానికి వచ్చే వేలాది మంది భక్తులకు రాష్ట్రబీసీ సంక్షేమశాఖమంత్రి సవిత భోజన వసతి కల్పించారు. 15 ఏళ్లుగా బాబయ్యస్వామి భక్తులకు ఏటా వేలాది మందికి భోజనం అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొని సేవలందించారు.

పోటీలతో విజ్ఞాన వికాసం

విద్యారణ్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో విజేతలతో అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని విద్యారణ్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ల ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 10వ తరగతి చదువుతున్న శశాత్‌రామ్‌నాయక్ ప్రథమ, ఎన్.పవన్‌కల్యాణ్ ద్వితీయ, టి.విశాల్ తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి పాఠశాల అధ్యక్షులు జేవీ జయప్రకాశ్, వైఎస్ ప్రిన్సిపల్ జి.కిష్టప్ప, ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు శివరామిరెడ్డి, అంజనామూర్తి, శివకుమార్, సిద్దిక్, రామకృష్ణారెడ్డి, శైలజ, ఆశాబీలు బహుమతులు అందజేశారు.

● హిందూపురంలోని సప్తగిరి జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధ ఏఐతో భవిషత్‌లో వచ్చే మార్పులు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న ఎంఎస్ అశోక్ ప్రథమ, ద్వితీయ ఎంపీసీ చదువుతున్న ఎం.సి.యువతేజ ద్వితీయ, జి.గానని తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి కళాశాల ఏవో ఎ.గంగిరెడ్డి, ప్రిన్సిపల్ బి.మంజునాథ్, బహుమతులు అందజేశారు.

సప్తగిరి జూనియర్ కళాశాలలో.. విజేతలతో ఏవో, ప్రిన్సిపల్

మడకశిర గ్రామీణం,న్యూస్‌టుడే: ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో మండలంలోని హరేసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో 10వ తరగతి విద్యార్థిని నవ్య ప్రథమ, బృందా ద్వితీయ, 9వతరగతి పావని తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు రామదాసు, ఉపాధ్యాయులు దత్తాత్రేయ, వెంకటేశ్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మడకశిర : బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నేత్రపర్వంగా శ్రీవారి కల్యాణోత్సవం

కల్యాణోత్సవంలో వేదపండితులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రసిద్ధిగాంచిన భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం జిల్లడగుంట ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం మార్గశిర శుద్ధ చతుర్దశిని పురస్కరించుకొని శాస్త్రోక్తంగా వేదపండితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీసమేత నరసింహస్వామిని వివిధ పూలమాలలతో చూడముచ్చటగా అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

'గోవింద నామస్మరణతో ముందుకెళ్లండి'

భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ మహేశ్‌కుమార్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆపద సమయంలో ప్రతి భక్తుడు గోవింద నామ స్మరణతో ముందుకెళ్లితే చేరుకోవాల్సిన గమ్యాన్ని సునాయాసంగా చేరుకోగలుగుతామని 'పురం' డీఎస్పీ మహేశ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పాండురంగనగర్ సమీపంలోని అభయాంజనేయస్వామి పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో 200మంది భక్తులు ఆంజనేయుడు, శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలినడకన కలియుగవైకుంఠ సన్నిధికి బయలుదేరి వెళ్లారు. పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగుతుందన్నారు. అభయాంజనేయస్వామి పాదయాత్ర నిర్వాహకులు వైఎన్‌బీ భాస్కర్, వైఎన్‌బీ నటరాజ్, వైఎన్‌బీ గణేశ్, రాయగోపాల్, వైటీ మంజునాథ్, పెద్ద సంఖ్యలతో భక్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీజే కంపల్లెశైలజ

దివ్యాంగులను ప్రోత్సహిద్దాం

హిందూరుపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో దివ్యాంగులకు వివిధ పోటీలు నిర్వహించి బహుతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను ప్రోత్సహించి వారిని వృద్ధికి తీసుకురావాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే బృందం

రాష్ట్ర సరిహద్దుల్లో జాగ్రత్తగా ఉండాలి

కొడికొండ చెక్‌పోస్టు (చిలమత్తూరు), న్యూస్‌టుడే: ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఎక్సైజ్ సిబ్బంది ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కేసులు బాగా నమోదు చేస్తే ప్రశంస పత్రంతో పాటు నగదు బహుమతి ఉంటుందన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని కుర్లపల్లికి చెందిన వృద్ధుడు జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా వాహనం ఢీకొని మృతి చెందాడు. కుర్లపల్లికి చెందిన నారాయణప్ప(70) బుధవారం స్వగ్రామం నుంచి లేపాక్షికి నడుచుకుంటూ వస్తుండగా కొడికొండ చెక్‌పోస్టు-శిర జాతీయ రహదారిపై వాహనం ఢీకొంది. ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పెనుకొండ, న్యూస్‌టుడే : మండలంలోని దుద్దేబండ కూడలి వద్ద గత సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు అనంతపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: కోరేవాండ్లపల్లి సమీపంలో బుధవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వెంకటేశు, దేవేంద్రప్పలు ద్విచక్రవాహనాల్లో ఎదురుపడి ఢీకొన్నారు. ఈఘటనలో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులకు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్సలు అందించారు.

మరో ఘటనలో ఒకరికి..

అగళి, న్యూస్‌టుడే: మండలంలోని బొమ్మసానిపల్లి గ్రామానికి చెందిన దేవరాజు కుమారుడు అశోక్ బుధవారం రాత్రి తన స్వగ్రామానికి ఆటోలో వెళ్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో అశోక్ తలకు గాయం కావడంతో స్థానికులు అగళి ప్రాథమిక కేంద్రానికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో కొద్ది సేపు వేచి చూశారు. ఎంతసేపైనా రాకపోవడంతో ఆందోళన చేశారు.

ద్విచక్ర వాహనాలు స్వాధీనం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పెనుకొండలో బాబయ్యస్వామి గంధం వేడుకల సందర్భంగా మంగళవారం రాత్రి పలువురు యువకులు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ద్విచక్ర వాహనాలను ఎస్సై రమేశ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. సుమారు 40 వాహనాలను జప్తు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్సై, ఏఎస్సై దేవానంద్, హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులను రప్పించి, అన్ని వాహనాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, జరిమానా విధించాక వాహనాలను అప్పగిస్తామన్నారు.

మృతదేహం లభ్యం

పెనుకొండ, న్యూస్‌టుడే : మండలంలోని 44వ జాతీయ రహదారి పుట్టపర్తి కూడలి సమీపంలో డివైడర్ మధ్యలో బుధవారం కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతదేహానికి అక్కడే శవపరీక్షలు నిర్వహించారు. ఈఘటనపై కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇరువురిపై దాడి

సోమందేపల్లి: స్థానిక అంబేడ్కర్ కూడలికి సమీపంలో పుట్టయ్య కాంప్లెక్స్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన దాడి కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. మద్యం తాగిన మత్తులో బాబ్‌జాన్ అలియాస్ జబీవుల్లా, అర్షద్, సందీప్ తదితరులు కలిసి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సాయికుమార్, నరేశ్‌లను ఎలాంటి కారణం లేకుండా దాడి చేసి, చితకబాదినట్లు ఆయన చెప్పారు. ఈ ఘటన సోమందేపల్లిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

'పది' పరీక్షల ఫీజు చెల్లింపునకు ఎమ్మెల్యే హామీ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో చదువుతున్న 3 వేల మంది పదోతరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు చెల్లించనున్నట్లు మడకశిర మండల విద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఇప్పటికే ఫీజులు చెల్లించిన విద్యార్థులకు తిరిగి ఇచ్చేసి ఈ నెల 5న గుడిబండలో నిర్వహించే మెగా పీటీఎం సమావేశంలో ఆయా మండలాల విద్యాధికారులకు విద్యార్థుల ఫీజులకు సంబంధించిన చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

పెనుకొండ, న్యూస్‌టుడే: అనారోగ్యం బారినపడి వైద్య చికిత్స కోసం అప్పుల పాలైన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని 48మంది లబ్ధిదారులకు రూ.20.19 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమిశ్రేణులు పాల్గొన్నారు.

గుత్తేదారుల సమస్యలపై ఏకరవు



సమావేశంలో అధికారులు, గుత్తేదారులు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే : పనులు చేసి ఏళ్లు గడుస్తున్నా, కనీసం బిల్లులు ఆన్‌లైన్‌లో చేరడం లేదు. ప్రీ ఆడిటింగ్ అధికారులు రకరకాల కొర్రీలు వేస్తూ పెడుతున్న ఇబ్బందులతో తట్టుకోలేకపోతున్నామని మున్సిపాలిటీ పలు అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులు వాపోయారు. సాధారణ నిధులు, సబ్ ప్లాన్ నిధుల అభివృద్ధి పనులకు టెండర్లు వేసినా పనులు చేయడానికి గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదు. దీంతో వారితో చర్చించడానికి మున్సిపల్ ఛైర్మన్ రమేశ్, కమిషనర్ మల్లికార్జునలు బుధవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గుత్తేదారులు ప్రీ ఆడిటింగ్ చేసే అధికారుల నుంచి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరవు పెట్టారు. ప్రస్తుతం మున్సిపాలిటీకి అనేక పనులకు సంబంధించి రూ.కోట్లు మంజూరయ్యాయని, పనులు వేగంగా సాగడానికి గుత్తేదారులు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ రమేశ్ గుత్తేదారులను కోరారు. సమస్యలను ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఇంజినీర్ దస్తగిరి, డి.ఇ.లు వాణి, మదన్, లోకేశ్, ఎ.ఇ.లు శంకర్, రాజేంద్ర, పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE AT MADHUGIRI
O.S. No: 154/2024
Ramanjamma ..Plaintiffs
V/s
Kalamma & Ano. ..Defendants
Draft Notice Paper Publication
D-2 Lakshmamma, D/o Late Hanumantharayappa, Aged about 53 years, R/o Pilugondalu Village, Madakasira Taluk, Andhra Pradesh.
Whereas the Plaintiffs are filed the above case against the defendants partition and separate possession of plaintiffs legitimate share in respect of Sy.No. 7/6 measuring 3-22 guntas, situated Chikkanayakanapalya Village, Medigeshi Hobli, Madhugiri Taluk. The above case set down for your appearance.
Hence you are hereby called up on to appear before the court either in person or through advocate on 07-01-2026 at 11:00 clock failing which the matter will proceed placing you Ex-party and decided the matter on merits. Given under my hand and seal of this court on this 28th day Nov. 2025.
By Order of the Court
Shirastedhar, Prl. Senior Civil Judge at Madhugiri
Advocate for Plaintiffs
Neelakantaiah, Advocate,
No. 27, Someshwra Complex, Park Road, Tulasi Tota, Bangaluru - 53.
Mob: 9739187661

మడకశిరలో కేకు కోస్తున్న న్యాయవాదులు

ఘనంగా న్యాయవాదుల దినోత్సవం

మడకశిర, న్యూస్‌టుడే : పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం న్యాయవాదుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా కేకు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు గోవర్దన్‌రెడ్డి, రాధాకృష్ణ, గోవిందప్ప, లోకేశ్, క్రిష్టప్ప, భాస్కర్, గోపాల్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఫ్యాన్లు వితరణ

పెనుకొండ: సాహితీ గగన్‌మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఆడిటోరియానికి అవసరమైన 18 ఫ్యాన్లు, మైక్‌సెట్‌ను బుధవారం సమకూర్చారు. కళాశాలలోని 600 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని ట్రస్ట్ అధ్యక్షుడు న్యాయవాది ప్రతాపరెడ్డి వివరించారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

తల్లిదండ్రుల సమావేశాలు తప్పనిసరి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పేరెంట్స్ మీటింగులు విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి దోహదం చేస్తాయని డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక శాంతినగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఎఫ్ఎల్ఎన్ బేస్‌లైన్ అసెస్‌మెంట్‌కు ఆయన హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల సమావేశాలు తప్పనిసరిగా జరగాలని, ఉపాధ్యాయులకు ఈ దిశగా కృషి చేయాలన్నారు. అనంతరం పిల్లలు రూపొందించిన ఆహ్వాన పత్రికలను పరిశీలించి కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో డైట్ కళాశాల అధ్యాపకురాలు మేరీఎడ్విన్, ఎంఈఓ-1 రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయిని జానకి, యూటీఎఫ్ నాయకుడు రామకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని నేలకోటలో బుధవారం వైదేహి ఆసుపత్రి, సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరానికి చక్కటి స్పందన లభించింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలందాలన్న ఉద్దేశంతో బెంగళూరులోని వైదేహి సూపర్ స్పెషాలిటీ వైద్యులతో శిబిరాన్ని పెట్టామన్నారు. దాదాపు 225 మంది గ్రామస్థులకు వైద్యులు రకరకాల పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. భాజపా మండల సాకే చంద్రశేఖర్, నాయకులు రాము, లక్ష్మీనారాయణ, రాజు, ధనుంజయ, భక్తవత్సల నాయుడు తదితరులు శిబిరాన్ని పర్యవేక్షించారు.

ప్రతిభాపాటవ పోటీల్లో రాణింపు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజాభివృద్ధికి వినియోగించినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆదినారాయణరెడ్డి అన్నారు. బుధవారం కొనసముద్రం గురుకుల పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత స్థానాలు అందుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపన్యసించారు. డి.తేజేశ్వర్ నాయక్, పి.పవన్‌కృష్ణ, వి.విష్ణుసాయి అనే విద్యార్థులు వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచి ప్రిన్సిపల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందుకున్నారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

తనకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని తెదేపా మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం ఈతోడు గ్రామంలో సచివాలయ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పేదల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించిందన్నారు. వీటి అమల్లో సచివాలయ సిబ్బంది పాత్ర కీలకమని, అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎంపీడీఓ రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు సచివాలయ సిబ్బందికి సహకరించి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈఓఆర్డీ మురళి శ్రీనివాసులు, నాయకులు ఉపేంద్రరెడ్డి, రఘు, బాగేపల్లి చలపతి తదితరులు పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో నీటితిప్పలు

ప్రైవేటు ట్యాంకర్లతో కొంటున్న ప్రజలు

చాపలతో చెత్తను వాహనంలోకి వేస్తున్న కార్మికులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి పురపాలిక పరిధిలోని శివారు కాలనీల్లో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ఆయా ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పెద్దమ్మవారిపల్లిలో నాలుగు నెలల క్రితం బోరువేసి మోటారు అమర్చినా, పైపులైను వేయలేదు. పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 1800 మంది నివసిస్తున్నారు. పాత బోరు బుక్కపట్నం చెరువులో మునిగిపోయి, కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో నిలిపివేశారు. అప్పటినుంచి సత్యసాయి తాగునీటి సరఫరా చేస్తున్నారు. పైపులైన్ లేకపోవడంతో ఐదు రోజులుగా నీరు రావడం లేదు. ట్యాంకర్లతో నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారు కాలనీలైన బడేనాయక్ తండా, శిల్పారామం కాలనీల్లోనూ తాగునీటికి తిప్పలు తప్పడం లేదు. దీనిపై పురపాలిక కమిషనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ త్వరలోనే పైపులైను వేయించి సమస్య తీరుస్తామని చెప్పారు.

ట్యాంకరు వద్ద ఇదీ పరిస్థితి..

చెత్త ఎత్తాలన్నా అవస్థలే..

పట్టణంలో పోగవుతున్న చెత్తను వాహనాల్లోకి ఎత్తేందుకు అవసరమైన పరికరాలు లేక కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం చేతికి వేసుకోవడానికి గ్లౌజులు లేవని, పాత చాపలు, గడ్డల సాయంతో చెత్తాచెదారాన్ని ఎత్తి వాహనాల్లో వేయాల్సిన దుస్థితి వచ్చిందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సత్యసాయి శత జయంతి సందర్భంగా పారిశుద్ధ్య పనులకు రూ.లక్షలు వెచ్చించి పరికరాలు కొనుగోలు చేశామని అధికారులు చెబుతున్నారు. మరవన్నీ ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదు. పరికరాలు అందుబాటులో ఉంటే ఎందుకు గ్లౌజులు, టబ్బులు ఇవ్వరని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై శానిటేషన్ అధికారి శివయ్య వివరణ ఇస్తూ పారిశుద్ధ్య పనులు, చెత్త తరలింపునకు అవసరమైన అన్ని పరికరాలు ఉన్నాయని, కార్మికులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యా సహాయక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న విద్యా సహాయకుల (అకాడమీ ఇన్‌స్ట్రక్టర్స్) పోస్టులకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ చెన్నక్రిష్ణ చెప్పారు. ఆయన బుధవారం పోస్టుల వివరాలు తెలిపారు. పురపాలిక తెలుగు ప్రధాన పాఠశాలలో ఎస్జీటీ, నిజాంవలీ కాలనీలోని ఉన్నత విద్యాలయంలో తెలుగు సహాయకుడు, కదిరి మున్సిపల్ హైస్కూల్‌లో తెలుగు, హిందీ, రాజీ, కుటాగుళ్ల పాఠశాలల్లో హిందీ ఒక్కొక్కటి చొప్పున, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం, నిజాంవలీ ఉన్నత విద్యాలయంలో ఫిజికల్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు 6వ తేదీలోపు ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణానికి ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పుట్టపర్తి డీఎస్పీ విజయ్‌కుమార్ హెచ్చరించారు. ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో ఆయన బుధవారం రాత్రి పెడబల్లిలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల భద్రత, మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పలితాలు, సైబర్ క్రైమ్, మోసాలు తదితరాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గొడవలు సృష్టిస్తే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై అవగాహన

గాండ్లపెంట: మండలంలోని చెరువు ముందు తాండాలో స్క్రబ్‌టైఫస్ వ్యాధిపై గ్రామస్థులకు సీహెచ్ఓ నగేష్ అవగాహన కల్పించారు. ఈ వ్యాధి ఓ బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుందన్నారు. పంట పొలాలు, గడ్డివాములు, పొదలు, పక్షిక ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ బ్యాక్టీరియా ఉంటుందని, అది కరిస్తే నల్లటి మచ్చలు ఏర్పడి జ్వరం, ఒళ్లు, పొడి దగ్గు వస్తుందన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఈ వ్యాధి నియంత్రణ సాధ్యమవుతుందన్నారు.

రస్తా సమస్య పరిశీలన

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండలంలోని రెక్కమాను సమీపంలో సర్వే నంబరు 86లో నెలకొన్న రస్తా సమస్యను బుధవారం ఆర్డీఓ వీవీఎస్ శర్మ, తహసీల్దారు బాబురావు పరిశీలించారు. పంటపొలాలకు వెళ్లేందుకు దారి లేకుండా కంచె వేశారని రైతు వెంకటరామ చేసిన ఫిర్యాదు నేపథ్యంలో అధికారులు వెళ్లి పరిశీలించారు. అక్కడి సిబ్బంది, కర్షకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇరువర్గాల రైతులను పిలిపించి మరోసారి సర్వే జరిపి సమస్యను పరిష్కరించాలని సర్వేయర్, వీఆర్వోలకు ఆయన సూచించారు.

రైతన్నలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయం

నల్లమాడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి, పక్కన కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు

నల్లమాడ (పుట్టపర్తి పట్టణం), న్యూస్‌టుడే: ప్రతి ఎకరాకు నీటినందించి అన్నదాతలకు లాభాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అన్నారు. ఆమె బుధవారం నల్లమాడలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీల మేరకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద సత్యసాయి జిల్లాలో 2.65 లక్షలమందికి రూ.178.76 కోట్లు వేసిందన్నారు. రాయితీపై బిందు సేద్య పరికరాలు, నాణ్యమైన ఎరువులు అందించిందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మల్బరీలో అధిక లాభాలు ఆర్జించిన మహిళా రైతు వనజను కలెక్టర్, ఎమ్మెల్యేలు అభినందించారు. కార్యక్రమంలో నీటిపారుదల రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి, ఉద్యానవనాధికారి చంద్రశేఖర్, వ్యవసాయాధికారి రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆయన రెక్కమాను రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కర్షకులు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. కదిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కృష్ణా జలాలు అందించామన్నారు. గాండ్లపెంటలోని చెరువులను వచ్చే ఏడాది కృష్ణా జలాలతో నింపుతామన్నారు. మామిడి తదితర పండ్ల తోటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే బీమా వర్తింపచేస్తాయన్నారు. ఏడు సచివాలయాల పరిధిలో 5103 మంది రైతులను కలిసి ఐదు సూత్రాలను వివరించి ఏపీఏఐఎమ్ఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినట్లు ఏఓ షాదాబ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులతో రూపొందించిన చిత్రం అందరినీ ఆకట్టుకుంది. ఆర్డీఓ వీవీఎస్ శర్మ, ఏడీఏ సనావుల్లా, తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ చంద్రశేఖర్, ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ కొండయ్య, సర్పంచులు శివప్పనాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని 13 పంచాయతీల్లో రైతన్న మీ కోసం కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఏవో లక్ష్మీప్రియ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ తిరిగి పంచసూత్రాలతో రూపొందించిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. సాగులో కొత్త పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం తదితరాలపై అవగాహన కల్పించారు. పంటలకు సీజనల్ వ్యాధులు సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు.

గాండ్లపెంట: ఆకట్టుకున్న ప్రకృతి సేద్యం ఉత్పత్తుల ప్రదర్శన

కదిరి అమ్మాయికి రూ.45లక్షల వార్షిక వేతనం

శ్రీజన్యరెడ్డి

కదిరి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన శ్రీజన్యరెడ్డి అనే ఐఐటీ గ్రాడ్యుయేట్ ఏడాదికి రూ.45లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న నవీ సాఫ్ట్‌వేర్ కంపెనీలో తమ అమ్మాయికి ఉద్యోగావకాశం వచ్చినట్లు ఆమె తల్లిదండ్రులు శ్రీధర్‌రెడ్డి, స్వర్ణలత తెలిపారు. శ్రీజన్యరెడ్డి ఖరగ్‌పూర్‌లో ఐఐటీ చేసిందని, క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం సంపాదించిందని వెల్లడించారు.

బకాయిల చెల్లింపునకు అంగన్‌వాడీల డిమాండ్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించకపోతే 12న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని రాష్ట్ర అంగన్‌వాడీ సహాయకుల సంఘం, ఏఐటీయూసీ నాయకులు బుధవారం జేసీతో అన్నారు. తమకు సకాలంలో జీతాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని, బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు వెంకటేష్, అంగన్‌వాడీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాబున్నీసా, సంపూర్ణమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

మండల వాసులకు ఉపాధి చూపించరూ...

నల్లమాడ (పుట్టపర్తి పట్టణం), న్యూస్‌టుడే: ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్న మండల ప్రజలకు ఇక్కడే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పించాలని తెదేపా నాయకులు కోరారు. వారు బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డికి ఈమేరకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నల్లమాడకు డిగ్రీ కళాశాల కావాలని, రోగుల రద్దీకి అనుగుణంగా ప్రభుత్వాసుపత్రిలో మరో 20 పడకలు అదనంగా పెంచాలని, మార్కెట్‌యార్డును ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో విశ్రాంత ఉపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, బుట్టి నాగభూషణ నాయుడు తదిరులున్నారు.

'అన్నింటా కేంద్ర ప్రభుత్వం విఫలం'

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: నేషనల్ హెరాల్డ్ విషయంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఈడీ నోటీసుల జారీలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వ పాత్ర ఉందని కాంగ్రెస్ నాయకుడు పరమేష్ ఆరోపించారు. ఆయన బుధవారం ఇక్కడ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికే తమ అగ్ర నాయకులకు మరోసారి ఈడీ నోటీసులు వచ్చేలా చేసిందన్నారు. పీఎం మోదీ విభజన రాజకీయాలను ప్రశ్నిస్తున్నందునే ప్రతిపక్షాలను కేసులతో వేధిస్తోందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాల ఎంపీల ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం లేదని, కేంద్రంపై త్వరలో ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు.

భూసర్వే వివాదాలు పరిష్కరించండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో చేపట్టిన భూముల సర్వేలో నెలకొన్న హద్దుల సమస్యలపై వచ్చే ఆఫ్‌లైన్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత సర్వేయర్లపైనే ఉందని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం కలెక్టరేట్‌లో ఆఫ్‌లైన్ దరఖాస్తులపై మండల సర్వేయర్లతో సమీక్షించి దిశానిర్దేశనం చేశారు. జిల్లావ్యాప్తంగా నవంబర్ నెలలో 175 దరఖాస్తులు వచ్చాయన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించిన తర్వాతే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, సర్వే శాఖ ఏడీ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణకు వినతి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: లేపాక్షి మండలం చోళసముద్రం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమం కింద చేపట్టిన పనుల్లో నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల నాయకులు డీఈఓ కృష్ణప్పకు వినతిపత్రం అందించారు. పీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐల రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కొత్తచెరువులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం డీఈఓను కలిసి ఈమేరకు విన్నవించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొదటి, రెండవ విడత పనుల్లో స్వాహా చేసిన రూ.లక్షలను రికవరీ చేయాలన్నారు. డీఈఓను కలిసిన వారిలో విద్యార్థి సంఘం నాయకులు హరి, దామోదర్‌రెడ్డి, గురుప్రసాద్ తదితరులున్నారు.

పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

నల్లచెరువు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కలకలం రేపాయి. బుధవారం ఉదయం బడికి వచ్చిన విద్యార్థులు రకరకాల పిండి ముగ్గులు, నిమ్మకాయలు తదితరాలు ఉండటం గమనించి ఉపాధ్యాయులకు తెలిపారు. వారు పరిశీలించి ఆ ప్రదేశాన్ని సిబ్బంది చేత నీటితో శుభ్రం చేయించారు. విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. ఈ విషయం బయటకు తెలియడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు అండగా చట్టాలు

కార్యక్రమాల్లో పలువురు వక్తలు

తలుపుల: వినికిడి యంత్రం అందజేస్తున్న అధికారులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని, వారికి అండగా బలమైన చట్టాలు ఉన్నాయని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన పోతుకుంటలోని ఆర్డీటీ పాఠశాలలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొని పలు సూచనలు చేశారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదులు చేస్తే న్యాయం జరుగుతుందన్నారు. తాడిమర్రిలోని భవిత కేంద్రంలో మండల విద్యాశాఖాధికారుల ఆధ్వర్యంలో దివ్యాంగులు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు.

తలుపుల, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన దివ్యాంగుల దినోత్సవంలో ఆర్డీటీ ఆర్డీ రఘురాం మాట్లాడారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని చిన్నచూపు చూడటం తగదన్నారు. అనంతరం స్నేహితుల సంస్థ అధ్యక్షుడు మన్సూర్ 18మందికి వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో నసీమా, ఎంఈఓ వెంకటరాముడు, ఏవో నాగమధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తపేట సాయి భారతీయ సేవా సమితి దివ్యాంగుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ విశ్రాంత అధికారి డా.నరసింహులు పాల్గొని మాట్లాడారు. మానసిక దివ్యాంగుల విద్యాభివృద్ధికి సాయి భారతీయ సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం ఆయన విద్యా సామగ్రి, బొమ్మలు అందజేశారు.

కదిరి, న్యూస్‌టుడే: స్థానిక భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుళరెడ్డి హాజరయ్యారు. విభిన్న ప్రతిభావంతులకు ఆటలపోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం, ఉపాధ్యాయులు ప్రశాంత్, డాక్టర్ విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండంలోని భవిత కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో విద్యాధికారులు కృష్ణానాయక్, శ్రీనివాసుల ఆధ్వర్యంలో దివ్యాంగ మండల అధ్యక్షుడు మస్తాన్‌ఖాన్, సభ్యులు బ్రహ్మానందరెడ్డి, గంగన్న తదితరులు కేకు కోశారు. అనంతరం పిల్లలకు పంచిపెట్టారు. కటారుపల్లి మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు టిఫిన్ బాక్సులు, తాగునీటి సీసాలు పంపిణీ చేశారు.

ముదిగుబ్బ: స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏటీఎల్ క్రిష్ణ విభిన్న ప్రతిభావంతులతో కేకు కోయించారు. సిబ్బంది రామాంజినేయులు, జ్యోతి, నాగరత్న, పవన్‌కుమార్, భైరవేశ్వరుడు, దివ్యాంగులు పాల్గొన్నారు.

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక భవిత కార్యాలయంలో ఎంఈవోలు తిరుపాల్‌నాయక్, చెన్నకేశవులు, ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నల్లచెరువు: పరుగు పోటీకి సిద్ధమైన విభిన్న ప్రతిభావంతులు

ధర్మవరం పట్టణం: మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: దివ్యాంగులంటే చులకన భావం వద్దని మనందరితోపాటు వారు సమానమేనని ఎంపీడీఓ బాలకృష్ణుడు, ఎంఈఓ ప్రసన్నకుమార్ నాయకుడు పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లి భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భవిత కేంద్ర ఉపాధ్యాయ, సిబ్బంది దివ్యాంగులు పాఠశాల నుంచి న్యామద్దల కూడలి వరకు చైతన్య ప్రదర్శన నిర్వహించారు.

కనగానపల్లి, న్యూస్‌టుడే: జాలి, దయ మాకొద్దు సహకారం కావాలి.. అంటూ ప్రత్యేక అవసరాల పిల్లలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులు ర్యాలీ నిర్వహించారు. ఎంఈఓ అరుణమ్మ మాట్లాడుతూ...వికలాంగుల్లో విభిన్నమైన ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని వెలికితీసి ప్రోత్సహించాలని సూచించారు.

అంధకారంలో పట్టు పట్టణం

ప్రధాన కూడళ్లలో వెలగని దీపాలు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణం నాణ్యమైన పట్టుచీరలు, చేనేత పరిశ్రమకు పెట్టింది పేరు. ఇక్కడికి ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులతో పాటు శుభ కార్యక్రమాలకు చీరల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రాత్రివేళల్లోనూ రద్దీగానే ఉంటుంది. పట్టణంలో కొద్దిగా చీకటిపడగానే ప్రధాన కూడళ్లతో పాటు చిన్నపాటి వీధుల్లోనూ దీపాలు వెలగకపోవడం చూసి వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రధాన రోడ్డు, విభాజకాలకు ఇరువైపులా ఉన్న ఇళ్లు, దుకాణాల నుంచి వచ్చే వెలుతురే దారి చూపుతుండటం గమనార్హం.

ఎక్కడెక్కడ చీకట్లంటే..

- జనసమ్మర్ద ప్రాంతాలైన గాంధీనగర్, శ్మశానవాటిక రోడ్డు, కొత్తపేట, మున్సిపల్ కార్యాలయం, ఎల్‌సీకేపురం, బస్టాండు సమీపంలోని ప్రియాంకా నగర్, ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి ఎల్1, 2 కాలనీలు చీకట్లలోనే మగ్గుతున్నాయి.
- శ్మశానవాటిక సమీపంలో దారి పొడవునా వీధిదీపాలు వేసినా వెలగక వాహనచోదకులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో ఎక్కువ మలుపులు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేవరకు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక శివారు కాలనీల్లో పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఇదే అదనుగా దొంగలు రెచ్చిపోతున్నారు.

చిమ్మచీకటిగా ఉన్న శ్మశానవాటిక కూడలి

ఏటా రూ.లక్షల్లో ఖర్చు

విచిత్రమేమంటే వీధి దీపాల పేరిట పురపాలిక రూ.లక్షలు వెచ్చిస్తోంది. వార్డులతో పాటు డివైడర్ల మధ్యలో 510 వీధి దీపాలు, 6,070 పెట్రోమాక్స్ లైట్లు అమర్చారు. ఇవి పాడైతే మరమ్మతులకు, వెలగకపోతే కొత్తవి వేయడానికి పట్టణ బడ్జెట్ నుంచి ఏటా రూ.లక్షలు మంజూరు చేస్తున్నారు. మరి ఆ సొమ్మంతా ఏమైందో తెలియడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

అన్నిచోట్లా వెలిగేలా చూస్తాం

పట్టణంలోని ప్రతి వార్డు, కూడళ్లలో ఏర్పాటు చేయడానికి అవసరమైన వీధిదీపాలు ఉన్నాయి. ఇంజినీరింగ్ కార్మికుల కొరతతో సమస్య నెలకొన్న మాట వాస్తవమే. త్వరలోనే అన్నిచోట్లా కొత్తవి అమర్చి చీకట్లు తొలగిస్తాం. **-కళావతి, పురపాలిక జేఈ, ధర్మవరం**

పేదలకు ఇళ్ల పట్టాలివ్వరా?

తనకల్లు, న్యూస్‌టుడే: నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య డిమాండ్ చేశారు. ఆయన బుధవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. బొంతలపల్లి పంచాయతీ పరిధిలో సర్వే నంబరు 183-ఎలో ఉన్న 4.28 ఎకరాల్లో పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. మూడేళ్లుగా 150 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

కృష్ణా జలాల చేరికపై హర్షం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండంలోని అతిపెద్ద వంకమద్ది చెరువులో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చెరువు కింద ఆయకట్టు ఉందని, చెరువులో సమృద్ధిగా నీరు ఉండటంతో పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. వంకమద్ది చెరువులో నీరు చేరికను ఎస్ఈ రాజస్వరూప్‌కుమార్, ఈఈ అమరనాథరెడ్డి పరిశీలించారు.

క్రైం కార్నర్

రెండు లారీలు ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని సుందరయ్యకాలనీ సమీపంలో హైవేపై బుధవారం వేకువన రెండు సిమెంటు లారీలు ఢీకొన్నాయి. ఇరువురు డ్రైవర్లు గంగరాజు, మోసిన్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. బెంగళూరు నుంచి ఖాళీ సిమెంట్ లారీ కడప జిల్లా యర్రగుంట్లకు, పల్నాడు జిల్లా దాచేపల్లి నుంచి బెంగళూరుకు సిమెంట్ లోడు లారీ బయలుదేరాయి. రెండూ సుందరయ్య కాలనీ వద్ద ఢీకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను లారీల నుంచి బయటకు తీశారు. అనంతరం 108 వాహనంలో ఇద్దరినీ చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పండ్ల వ్యాపారిపై కేసు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: దానిమ్మ పంట కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా రైతును మోసం చేసిన పండ్ల వ్యాపారిపై కదిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని చౌడేశ్వరీ కాలనీలో ఉంటున్న మోహన్‌కృష్ణ అనే రైతు తలుపుల మండలం గుండువారిపల్లిలోని పొలంలో దానిమ్మ వేశారు. పంటను తెలంగాణలోని హనుమ కొండకు చెందిన పండ్ల వ్యాపారి ఎం.డి.ఆరిఫ్‌కు విక్రయించారు. అతడు రూ.1.22 లక్షలు ఇవ్వకుండా మోసం చేశాడు.

మామపై అల్లుడి దాడి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: దంపతులకు సర్దిచెప్పేందుకు వచ్చిన మామపై అల్లుడు దాడి చేసిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు. . కదిరి మండలం బాలప్పగారిపల్లితండాకు చెందిన గోపాల్ నాయక్ కూతురు, అల్లుడు సురేంద్రనాయక్ కదిరి రైల్వేస్టేషన్ రోడ్డులో ఉంటున్నారు. ఇటీవల భార్యాభర్తలు గొడవపడ్డారు. సమాచారం అందుకున్న గోపాల్‌నాయక్ సర్దిచెప్పడానికి అల్లుడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలో అల్లుడు మామపై దాడిచేసి గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

చీకూచింతా రాకూడదని..!

ఉద్దానంలో విద్యార్థుల కిడ్నీ పనితీరుపై పరిశోధనలు

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

ముత్యాలపేట పాఠశాలలో నమూనాలు సేకరిస్తున్న పరిశోధన సంస్థ సిబ్బంది

ఉద్దానంలో వయసుతో సంబంధం లేకుండా కిడ్నీ వ్యాధి విజృంభిస్తోంది. భావి తరాలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు కిడ్నీ పరీక్షలు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు 'చీమ' అనే పేరుతో ప్రత్యేక ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. పిల్లల్లో మూత్రపిండాల పని తీరు ఎలా ఉందనేదానిపై పరిశోధనలు చేసేందుకు రక్తనమూనాలు సేకరిస్తున్నారు.

350 మందికి పరీక్షలు..

కవిటి మండలంలోని ఇద్దివానిపాలెం, బొరివంక, జగతి, ముత్యాలపేట జడ్పీహెచ్ఎస్‌లకు చెందిన మొత్తం 350 మంది 8, 9 తరగతి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. జార్జ్ సెయింట్ జాన్స్ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వీటిని చేస్తున్నారు.

3 దశల్లో నమూనాల సేకరణ: విద్యార్థులకు ఏడాది పాటు మూడు దశల్లో వైద్య పరీక్షలు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే రెండు దశలు పూర్తయ్యాయి. పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నివేదిత కామత్, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వివేకానంద వీటిని పర్యవేక్షిస్తున్నారు.

1. గతేడాది ఆగస్టు, సెప్టెంబరులో మొదటి దశలో సీరమ్ క్రియాటినైన్ కోసం స్పాట్ సెన్సార్(ర్యాపిడ్), యూరిన్ పరీక్షలు చేశారు. ఇందులో కిడ్నీ పని తీరుపై ప్రయోగాలు చేపట్టారు.
2. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరులో రెండో దశ జరిగింది. అందులో వీనస్ రక్త నమూనాలు, యూరిన్ సేకరించారు. వాటిని విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ల్యాబ్‌లో పరీక్షిస్తున్నారు. దీని ద్వారా సీరం క్రియాటినైన్ హెచ్చుతగ్గులను పరిశీలిస్తున్నారు.
3. మూడోదశలో డీఎన్ఏ, ఆర్ఎన్ఏ, అధునాతన పరీక్షలు చేయనున్నారు.

త్వరలో పూర్తిస్థాయిలో..: ఉద్దానంలో దశాబ్దాలుగా కిడ్నీ వ్యాధితో ఎంతోమంది బాధపడుతున్నారు. పిల్లలు దాని బారిన పడకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షలు చేయిస్తున్నాం. ఇప్పటికే నాలుగు పాఠశాలలను ఎంపిక చేసి పరిశోధనలు చేస్తున్నారు. త్వరలో పూర్తిస్థాయిలో పరిశోధనలు జరిగేలా చర్యలు తీసుకుంటాం.
- బెందాళం అశోక్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం

క్రీడోత్సాహం

జిల్లా కేంద్రంలోని కోడిరామ్మూర్తి క్రీడా మైదానం బుధవారం క్రీడాకారులతో కళకళలాడింది. నెహ్రూయువకేంద్రం, మేరా యువభారత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి.
– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

బస్తాలు దింపలేక.. బాధలు చెప్పలేక..!

చేతికందిన పంటను అమ్ముకునేందుకు వెళ్లిన అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు. పంట కోసిన మొదలు... మిల్లులో అప్పగించే వరకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. బుధవారం ధాన్యం లోడు చేసిన వాహనాలను మిల్లుల వద్దకు తీసుకెళ్లినా సర్వర్ పని చేయకపోవడంతో రైతులు గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది. ఎల్ఎన్‌పేట మండలంలో ఏడీ రహదారిపై వరుసగా నిలిపేసిన ఈ ట్రాక్టర్లే ఇందుకు నిదర్శనం. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలోని పలు మండలాల్లోని అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఐదు నెలల పాటు పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఎ.రవిబాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, మెళియాపుట్టి, పలాస, పాతపట్నం, సోంపేట మండలాల్లో స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం, గణితం, సోషల్ సబ్జెక్టులకు సంబంధించి 24 పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇతర వివరాలకు 85000 56891 నంబరును సంప్రదించాలని కోరారు

50 వసంతాల అనుబంధానికి వారధి



సిక్కోలుకే తలమానికమైన గొట్టా బ్యారేజీ 50 వసంతాలకు చేరువైంది. హిరమండలం పరిధి గొట్టా గ్రామం వద్ద వంశధార నదిపై దీన్ని నిర్మాణానికి 1970లో శంకుస్థాపన చేశారు. 1972లో పనులు ఆరంభించగా.. 1976 నాటికి పూర్తి చేశారు. అదే సమయంలో వంశధార ఎడమ ప్రధాన కాలువను ఏర్పాటు చేశారు. దీని ద్వారా జిల్లాలోని 12 మండలాల్లో 1.48 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. కుడి ప్రధాన కాలువ ద్వారా 2008లో మొదటిసారిగా నీరు విడుదల చేశారు. దీని ఆయకట్టు పరిధి 62 వేల ఎకరాలు. గొట్టాబ్యారేజీ సాగు, తాగునీరు అందజేయడమే కాకుండా ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ప్రజలు రాకపోకలకు ప్రధాన వారధిగా నిలుస్తోంది. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తయితే నది నుంచి దిగువకు వృథాగా పోతున్న వరద నీటిని వంశధార జలాశయంలోకి నింపేందుకు అవకాశం ఏర్పడుతుంది. – న్యూస్‌టుడే, హిరమండలం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా ఉద్యోగుల పని తీరు, అందించే సేవలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని భావించింది. ఆ మేరకు మండలం, పురపాలక సంఘానికి ఒక్కొక్కరు చొప్పున ప్రత్యేకాధికారులను నియమించారు.

సవ్యంగా సేవలందేలా..!

సచివాలయాల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారుల నియామకం

◆ పంచాయతీరాజ్‌శాఖలో గ్రేడ్-1 కార్యదర్శులు, సీనియర్ సహాయకులు, ఈవోలుగా పని చేస్తున్న కొందరికి ఇటీవల డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతులు కల్పించారు.

◆ గతంలో జూనియర్ సహాయకులుగా విధుల్లో చేరిన ఉద్యోగి సీనియర్‌గా ఉద్యోగ విరమణ చేసేవారు. కూటమి ప్రభుత్వం ఆ విధానాన్ని మార్చింది. ఈవోపీఆర్డీ పోస్టును డిప్యూటీ ఎంపీడీవోగా మార్చడంతో పాటు అదనంగా గ్రామ, వార్డు సచివాలయ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది.

జిల్లాలో వివరాలిలా...
- మండలాలు: 30
- డిప్యూటీ ఎంపీడీవోలు: 34
- వార్డు సచివాలయాలు: 75
- గ్రామ సచివాలయాలు: 657

◆ ప్రభుత్వ పథకాల అమలు, పౌరుల సమాచార సేకరణ, విపత్తుల సమయంలో అత్యవసర సేవలందించడం, స్థానిక సమస్యలు పరిష్కరించడం వంటివి సచివాలయ సిబ్బంది విధులు. పర్యవేక్షణ లేమి, జాబ్‌చార్ట్ లేకపోవడంతో కొందరు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేకాధికారుల నియామకంతో పర్యవేక్షణ పెరగనుందని జిల్లా డీఎస్‌డబ్ల్యూ అధికారిణి జి. అరుంధతీదేవి తెలిపారు.

నేరం చేస్తారు.. మకాం మార్చేస్తారు..!

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లాలో ఇతర రాష్ట్రాల నిందితులు చేసిన నేరాలిలా..

ఏడాది	చోరీలు	హత్యాయత్నాలు	అరెస్టు
2023	219	9	67
2024	183	8	59
2025	151	6	28

■ శ్రీకాకుళం నగరం బలగ కుమ్మరి వీధిలో బిహార్ నుంచి వచ్చిన కొందరు ఇల్లు అద్దెకు తీసుకున్నారు. వీధుల్లో తిరుగుతూ దుప్పట్లు విక్రయించేవారు. ఆ సమయంలోనే రెక్కీ నిర్వహించి.. తాళం వేసి ఉన్న ఇళ్లను కొల్లగొట్టి పది రోజులకే పరారయ్యారు. పోలీసులు గుర్తించి ఇంటి యజమానిని స్టేషన్‌కు పిలిపించి విచారించారు.

■ పలాసలో కొన్ని నెలల కిందట ఓ మాజీ కౌన్సిలర్‌ను హత్య చేసేందుకు పొరుగు రాష్ట్రానికి చెందిన దుండగులు కాశీబుగ్గలో ఇల్లు అద్దెకు తీసుకుని ప్రణాళిక వేశారు. అమలు చేసే క్రమంలో పోలీసులకు పట్టుబడ్డారు. ఈ కేసులోనూ ఇంటి యజమాని ఇబ్బందులు పడ్డారు.

ఇటీవల పట్టుబడిన అంతర్రాష్ట్ర దొంగముఠా వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

ఒకప్పుడు వీధిలో కొత్తవారు కనిపిస్తే వారి ఆరా తీసేవారు..? ఇప్పుడెక్కడా ఆ పరిస్థితి కనిపించట్లేదు. పట్టణాల్లో అయితే పక్కింట్లో ఏం జరుగుతుందో కూడా తెలియడం లేదు. ఈ ధోరణి నేరగాళ్లకు కలిసొస్తోంది. కేవలం నేరాలకు పాల్పడేందుకే పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లాకు వస్తున్నారు. ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని లక్ష్యం నెరవేరగానే మాయమవుతున్నారు.

పొరుగు రాష్ట్రాల నుంచి వస్తున్న నిందితులు

చెప్పేదొకటి.. చేసేదొకటి..

కాపలాదారులుగా, బంగారు ఆభరణాల తయారీ దుకాణాల్లో, కలంకారీ, అల్లికలు, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, గ్రానైట్ పరిశ్రమలు, హోటళ్లలో పని చేసేందుకు వస్తున్నారు. మరికొందరు దుస్తులు, ప్లాస్టిక్ సామగ్రి, బొమ్మలు విక్రయించే పేరుతో వచ్చి కొందరు నేరాలకు పాల్పడుతున్నారు.

అద్దెకిచ్చే ముందు ఆరా తీయండి..

ఇల్లు అద్దెకిచ్చే సమయాల్లో యజమానులు పూర్తి వివరాలు తెలుసుకోవాలి. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు. ఎక్కడ.. ఏం పని చేస్తున్నారు. వారితో పాటు ఇంకెవరైనా వచ్చారా? సమూహంగా వస్తే వారందరి వివరాలు కనుక్కోవాలి. అనుమానాస్పదంగా ఉంటే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు.

ఫలితమివ్వని నాకాబందీలు..

జిల్లాలో పోలీసులు నాకాబందీ (కార్డెన్ సెర్చ్)లు నిర్వహిస్తున్నారు. ఎలాంటి గుర్తింపు కార్డులు, ఆధారాల్లేనివారిని గుర్తించి విచారిస్తున్నారు. ఎక్కువగా పత్రాల్లేని ద్విచక్ర వాహనాలనే స్వాధీనం చేసుకుంటున్నారు. నేరగాళ్ల కదలికను పసిగట్టేందుకు నాకాబందీలు ఉపయోగపడట్లేదు.

ఎక్కడెక్కడి నుంచి ఎక్కువగా వస్తున్నారంటే..: ఒడిశా, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలు

మూలపేట పోర్టు నిర్మాణ పనుల గడువు పెంపు

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం: మూలపేట పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు 2026 నవంబరు 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.4,361.91 కోట్లతో పోర్టు నిర్మాణ పనులు 2023 ఏప్రిల్ 18న ప్రారంభించారు. 30 నెలల గడువుతో ఈ ఏడాది అక్టోబరు 17 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ఉప్పు భూముల సేకరణలో తీవ్ర జాప్యం కారణంగా పనులు నెమ్మదించాయి. ఇప్పటికే సౌత్, నార్త్ బ్రేక్ వాటర్స్, రెండు బెర్తుల నిర్మాణంతో 60 శాతం పనులు పూర్తయ్యాయి. పరిపాలన భవనాలు, కస్టమ్స్ కార్యాలయాలు, గోదాంలు పూర్తి చేయాల్సి ఉంది. పెంచిన గడువు తేదీ కంటే ముందుగానే పూర్తిచేసేందుకు గుత్తేదారులు చర్యలు తీసుకుంటున్నారు.

అదే తంతు.. ఆక్రమణల వంతు

కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

– న్యూస్‌టుడే, లావేరు

జిల్లా వ్యాప్తంగా వైకాపా హయాంలో సహజ వనరులు అన్యాక్రాంతమయ్యాయి. ఎక్కడికక్కడ చెరువులు, గెడ్డలు, కొండలు, వాగులు అక్రమార్కుల చెరలోకి వెళ్లిపోయాయి. అప్పట్లో సర్కారు జాగా కనిపిస్తే చాలు రాత్రికి రాత్రే కబ్జా చేసేవారు. గతఐదేళ్ల పాలనలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో అడ్డూఅదుపూ లేకుండా భూదందా జరిగింది. అదే తంతు ఇప్పటికీ కొనసాగుతోంది. గతంలో ఆక్రమణకు గురైనవాటిని అధికారులు ఇప్పటికీ తొలగించకపోవడం శోచనీయం.

లావేరు మండలం చిన్నమురపాక గ్రామ సమీపంలో డాబాల చెరువు ఆక్రమణల చెరలో చిక్కుకొంది. కొందరు నేతలు మొత్తం 112 ఎకరాల విస్తీర్ణంలోని చెరువులో సుమారు 60 ఎకరాల వరకు ఆక్రమించేశారు. అక్కడ వరి, సరుగుడు, కొబ్బరి, నీలగిరి తోటలు వేయడంతో పాటు కల్లాలుగా మార్చేశారు. నోటీసులిచ్చినా ఎవరు స్పందించట్లేదని అధికారులే చెబుతుండటం గమనార్హం.

● రణస్థలం మండలం రామతీర్థాలు కూడలి నుంచి కొండములగాం, విజయనగరం వెళ్లే రహదారిలో ఆక్రమణదారులు గెడ్డను కప్పేశారు. గెడ్డవాగుపైనే భవనాలు, దుకాణాలు నిర్మించారు. ఇంత జరుగుతున్నా అధికారులు కన్నెత్తి చూడట్లేదు. అనుమతుల్లేకపోయినా అడగటం లేదు. ఈ కూడలిలోని దుకాణాలకు డిమాండ్ పెరగడంతో ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు.

● లావేరు మండలం బుడుమూరు నారాయణసాగరం పెద్ద చెరువు 300 ఎకరాల విస్తీర్ణంలో ఉందని దస్త్రాల్లో ఉంది. క్షేత్రస్థాయిలో చూస్తే 150 ఎకరాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. అక్రమణదారులు చెరువు గర్భాన్ని పొలాలుగా మార్చేశారు. ఈ చెరువు జాతీయ రహదారికి అనుకుని ఉండటంతో అధికారులను మభ్యపెట్టి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● ఎచ్చెర్ల మండలంలో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న నారాయణపురం కుడి కాలువను ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం కాలువ సగానికిపైగా పూడుకుపోయింది. ఆ ప్రాంతం శ్రీకాకుళం నగరానికి సమీపంలోని ఉండటంతో సెంటు భూమి ధర సుమారు రూ.14 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు పలుకుతోంది. ఆక్రమణలు పెరిగి శివారు భూములకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది.

రైళ్లు రద్దు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వాల్తేర్ రైల్వే డివిజన్ పరిధిలోని గరివిడి, సిగడాం, చీపురుపల్లి రైల్వేస్టేషన్ల మధ్య ఆటో సిగ్నల్ సిస్టమ్ పనుల కారణంగా మూడు రైళ్లను రద్దు చేస్తున్నట్లు వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు ప్రకటించారని డీఆర్‌యూసీసీ సభ్యుడు కట్టా సూర్యప్రకాశరావు తెలిపారు. 6, 7 తేదీల్లో విశాఖ-పలాస మెమూ (67289, 67290), 5, 7 తేదీల్లో విశాఖ-బ్రహ్మపుర పాసింజర్ (58532), విశాఖ-బ్రహ్మపుర ఎక్స్‌ప్రెస్ (18526), 6, 8 తేదీల్లో బ్రహ్మపుర-విశాఖ పాసింజర్ (58531), బ్రహ్మపుర-విశాఖ ఎక్స్‌ప్రెస్ (18525) రైళ్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

స్వీయ జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ

– ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

ముఖాముఖి

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

'జిల్లాలో ఉదయం పూట పొగ మంచు విపరీతంగా కురుస్తోంది. సాయంత్రం త్వరగా చీకటి పడుతోంది. ఆ వేళల్లో ప్రయాణాలు చేసేవారు రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి' అని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. శాఖాపరంగా చేపడుతున్న భద్రతా చర్యలు, ఇతర అంశాలను 'ఈనాడు' ముఖాముఖిలో ఆయన వివరించారు.

అతి వేగం అసలు వద్దు..

పొగ మంచు కారణంగా రోడ్డు సక్రమంగా కనిపించే అవకాశాలు చాలా తక్కువ. కార్లు నడిపేవారు వేగాన్ని పూర్తిగా నియంత్రించుకోవాలి. ఫోర్ సిగ్నల్స్‌ని వాడాలి..

● దుప్పట్లు, రగ్గులు అమ్మే నెపంతో అంతర్రాష్ట్ర దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడుతుంటారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వండి.

● శివారు కాలనీలు, బహుళ అంతస్తుల భవంతులు, ఇళ్ల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

● ఇంటికి తాళం వేసి దూరప్రాంతాలకు వెళ్లేటప్పుడు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్)ను ఉపయోగించుకుంటే చోరీలకు అడ్డుకట్ట వేయొచ్చు.

ఎక్కడపడితే అక్కడ ఆపొద్దు..

ఎన్‌హెచ్-16, అంతర్రాష్ట్ర ప్రధాన రహదారుల్లో భారీ వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఆపేస్తున్నారు. అలా చేయకుండా రోడ్డు పక్కన పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లో పెట్టిస్తున్నాం. 11 హైవే పెట్రోలింగ్ వాహనాలతో పాటు అదనంగా 15 పోలీసు ద్విచక్ర వాహనాలపై సిబ్బంది తిరుగుతున్నారు.

అందుకే స్టాప్-వాష్-గో...

జిల్లాలో స్టాప్-వాష్-గో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. జాతీయ రహదారిపై లారీలు, బస్సులను నిలిపి చోదకులను అప్రమత్తం చేస్తున్నాం. ముఖం కడిగించి పంపుతున్నాం. బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉన్నారా.. లేదా అనేది తనిఖీ చేస్తున్నాం.

జోరు.. హుషారు..!

నిత్యం రోగులకు సేవలందించడంతో తలమునకలయ్యే వైద్యులు కాసేపు సందడి చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగుతున్న 'సంగ్యాన్' కార్యక్రమం బుధవారం మరింత జోరుగా సాగింది. మూడో రోజు క్విజ్ పోటీలు, కార్యశాలలు, సాయంత్రం వైద్యుల ఫ్యాషన్ షో, నృత్యప్రదర్శనలు, గీతాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల వైద్యులు విద్యార్థులతో కలిసి నృత్యాలు చేసి అదరగొట్టారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

న్యాయశాస్త్రం కోర్సులో తక్షణ ప్రవేశాలు వాయిదా

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల డా. బి. ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని మహాత్మ జ్యోతిరావు పులే న్యాయకళాశాలలో మూడేళ్ల న్యాయవిద్య కోర్సులో మిగులు సీట్ల భర్తీకి గురువారం జరగాల్సిన తక్షణ ప్రవేశాలు వాయిదా వేస్తున్నట్లు రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియ మళ్లీ ఎప్పుడు జరుగుతుందనేది ప్రకటిస్తామన్నారు.



6న దిశా సమావేశం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఈనెల 6న ఉదయం 10.30 గంటలకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించనున్నట్లు జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో పి. కిరణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంబంధిత అధికారులు హాజరవ్వాలని ఆయన కోరారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి స్వాభిమాన్ కార్యక్రమం ద్వారా వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గొండు శంకర్ మాట్లాడుతూ దివ్యాంగుల పై మానవతా దృక్పథంతో సేవలు అందించాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్‌ఛార్జి బి.శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుర్తున్నాయా గ్రంథాలయాలు..?

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రోజురోజుకీ గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. వాటిని పాఠకుల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో అధికారులు విఫలమవుతున్నారు. కనీస సౌకర్యాల మాట అటుంచితే.. కావాల్సిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉండని పరిస్థితి నెలకొంది. మూడేళ్లుగా పుస్తకాల కొనుగోళ్లు లేకపోవడంతో పాత వాటితోనే నెట్టుకొస్తున్నారు.

జిల్లాలో వివరాలిలా..
- కేంద్ర గ్రంథాలయం: 1
- శాఖాగ్రంథాలయాలు: 44
- గ్రామీణ: 5
- ఉద్యోగులు: 33 మంది
- ఇన్‌ఛార్జులు, గుమస్తాలతో నెట్టుకొస్తున్నవి: 10
- రావాల్సిన పన్ను బకాయిలు: రూ.6 కోట్లు

కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు

మూడేళ్లుగా నిలిచిన పుస్తకాల కొనుగోళ్లు

✪ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ప్రతి రోజు 300 నుంచి 400 మంది వరకు పాఠకులు వస్తుంటారు. వారిలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారే ఎక్కువగా ఉంటారు. జిల్లాలో ఎక్కడా బ్యాంకు, డీఎస్సీ, టెట్, గ్రూప్ పరీక్షలు, వర్తమాన వ్యవహారాలకు సంబంధించిన కొత్త పుస్తకాల్లేవు.

✪ గతంలో ఆన్ డిమాండ్ కింద పాఠకులు కోరిన పుస్తకాలు తెప్పించేవారు. 2022 తర్వాత నుంచి కొనుగోలు చేయకపోవడంతో పాతవి ఉపయోగపడక.. చాలా మంది కొని తెచ్చుకుని చదువుకుంటున్నారు.

✪ గ్రంథాలయాలకు నిధుల్లేకపోవడం, సెస్సులు బకాయిలు పేరుకుపోవడం, కమిటీలు నియమించకపోవడంతో ఉద్యోగుల జీతభత్యాలు, అద్దెలు, విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకూ ఇబ్బందులు పడుతున్నారు.

✪ 'నిధుల్లేకనే పుస్తకాలు కొనలేకపోతున్నాం. స్థానిక సంస్థల నుంచి సెస్సు బకాయిలు వసూలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం' అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి శంకరరావు తెలిపారు

(c) eenadu

డిమాండ్ ఉన్న వస్తువులు తయారు చేస్తే ఆదాయం

శిక్షకురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో జేసీ, ఆర్డీవో

సారవకోట, న్యూస్‌టుడే: ప్రజలకు అవసరమైన వస్తువులను తయారు చేస్తే మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందని, తద్వారా ఆదాయం పెరుగుతుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. లేపాక్షి ఆధ్వర్యంలో బుడితిలో జరుగుతున్న కంచు, ఇత్తడి కార్మికుల శిక్షణ కేంద్రాన్ని, వారు తయారు చేసిన వస్తువులను జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. శిక్షణ తరగతులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ విధానాలను మాస్టర్ శిక్షకులు అద్దాల రామకృష్ణ, సూర్యకళ దంపతులు కలెక్టర్‌కు వివరించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తహసీల్దార్ విజయలక్ష్మి ఉన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తద్వారా సానుకూల దృక్పథం అలవడుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కె.సుధ అన్నారు. ఎన్‌వైకే మేరా యువభారత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడామైదానంలో బుధవారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం గౌరవ అతిథిగా పాల్గొన్న సెట్‌శ్రీ సీఈవో వి.వి.అప్పలనాయుడు పోటీలను ప్రారంభించారు. క్రమశిక్షణ, మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని ఎన్‌వైకే డీడీ వెంకట్ ఉజ్వల్ అన్నారు. జిల్లాలో మందస, కోటబొమ్మాళి, నరసన్నపేట, గార బ్లాక్‌ల వారీగా విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో విజేతలైన వారికి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎ.మహేష్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, పర్యాటకశాఖ అధికారి నారాయణరావు పాల్గొన్నారు.

ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

పవర్ ప్లాంట్ వద్దంటూ నిరసన

ప్రతులను మంటల్లో వేసి దహనం చేస్తున్న గిరిజనులు

బూర్జ, న్యూస్‌టుడే: తమ ప్రాంతంలో థర్మల్ పవర్ ప్లాంట్ వద్దని, పోడు వ్యవసాయం చేసుకునే జీవిస్తామని ఆదివాసీలు పేర్కొన్నారు. ఈమేరకు బూర్జ మండలం జంగాలపాడులో బుధవారం ప్లకార్డులతో నిరసన చేపట్టారు. థర్మల్ పవర్ ప్లాంట్ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకునే వరకు తమ పోరాటం తప్పదన్నారు. అనంతరం ప్రతులను మంటల్లో వేసి దహనం చేశారు. పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్‌దొర, కార్యదర్శి సింహాచలం, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జిల్లాలో పుణ్యక్షేత్రాల జాబితా తయారు చేయండి

శ్రీకాకుళం సాంస్కృతికం, నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు, ప్రసిద్ధ దేవాలయాల జాబితాలను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దేవాదాయశాఖ సహాయ కమిషనరు, ఈవోలను ఆదేశించారు. ఆయా ఈవోల పరిధిలో ఉన్న దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు వివరాలు, విశేషాలు, చరిత్ర, స్థల పురాణాల వివరాలు వారం రోజుల్లో పంపించాలన్నారు. అరసవల్లి రథసప్తమి పర్వదినం రోజున వచ్చే భక్తుల వివరాలను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో దేవాదాయశాఖ ఈవోలు, పర్యాటకశాఖాధికారి నారాయణరావు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ తత్కాల్ ప్రవేశాల దరఖాస్తు గడువు ఈనెల 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆదిత్యుని ఆలయ భూముల సర్వే

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయానికి చెందిన భూముల స్థితిగతులు తెలుసుకునేందుకు దేవాదాయ, రెవెన్యూశాఖ అధికారులు బుధవారం సర్వే చేపట్టారు. ఆలయానికి గతంలో దాతలు ఇచ్చిన భూములు క్షేత్రస్థాయిలో ఏ స్థితిలో ఉన్నాయో నిర్ధారించేందుకు దేవాదాయశాఖ మంత్రి ఎ.రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సర్వే నిర్వహించారు. అరసవల్లి, వప్పంగి, శ్రీకాకుళం నగరంలోని పలుచోట్ల సర్వే చేపట్టినట్లు జిల్లా దేవాదాయశాఖ అధికారి ప్రసాద్ పట్నాయక్ తెలిపారు. శ్రీకాకుళం తహసీల్దారు గణపతిరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సర్వే చేస్తున్న దేవాదాయశాఖ అధికారులు

ఆధునిక శస్త్రచికిత్సలపై అవగాహన

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆధునిక శస్త్రచికిత్సలపై పూర్తిస్థాయి అవగాహన అవసరమని ఎముకల విభాగాధిపతి లుకలాపు ప్రసన్నకుమార్ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్థో సెమినార్ హాలులో బుధవారం శస్త్రచికిత్సలపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ శస్త్రచికిత్సల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ ఎ.అచ్యుతరావు, ఇతర వైద్యులు కె.సంజీవ్, కె.శ్రీనివాస్, సీనియర్ రెసిడెంట్ సౌజన్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎముకల విభాగాధిపతి ప్రసన్నకుమార్

పశుదాణాకు ముప్పు..!

యంత్రాల వినియోగంతో మేత సమస్య



జిల్లా వివరాలు	
ఆవులు, ఎద్దులు	3.41 లక్షలు
గేదె జాతి పశువులు	25 వేలు
వ్యవసాయ విస్తీర్ణం	3.9 లక్షల ఎకరాలు

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

రోజురోజుకూ వ్యవసాయంలో యాంత్రీకరణ పెరుగుతుండటంతో ఓ వైపు రైతులకు కూలీల సమస్య తగ్గుతుండటం శుభ పరిణామమే అయినప్పటికీ పాడి పశువులపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. గతంలో వరి పంటను కూలీలతో కోయించి కొంత గడ్డి చొప్పల(కట్టలు) రూపంలో కట్టి వాటిని కొట్టి ధాన్యం తీసేవారు. ఇలా వచ్చిన గడ్డిని కొంత పశువుల కోసం ఉపయోగించగా మరి కొంత ఇళ్ల పైకప్పులు వేసుకొనేందుకు వాడేవారు.

★ ఎద్దులు, దున్నల సాయంతో, తర్వాత సులభతరం కోసం ట్రాక్టర్లతో నూర్పులు చేసేవారు. ప్రస్తుతం వ్యవసాయ యాంత్రీకరణ ప్రారంభంలో వరి నూర్పిడి యంత్రం పేర్లతో వేరు వేరు యంత్రాలు వచ్చాయి. ఈ విధానంలో వరి కోసిన తర్వాత కుప్పలు పెట్టి యంత్రం సాయంతో నూర్పిడి చేస్తున్నారు. ఇలా వచ్చిన గడ్డి కొంతమేర గుండగా మారుతోంది. మరో విధానంలో కంబైన్డ్ హార్వెస్టర్లు పొలంలోని పంటను కోసి ధాన్యాన్ని వేరు చేస్తోంది. దీని ద్వారా వచ్చే గడ్డి పశువుల దాణాకు పెద్దగా ఉపయోగపడటం లేదు. సాధారణంగా కూలీల సమస్య ఎదుర్కొంటున్న రైతులకు ఈ విధానాలు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ పాడి రైతులకు ఇదో శాపంలా మారుతోంది.

★ పశువుల దాణా కోసం ప్రత్యేకంగా గడ్డి విత్తనాలు వేసుకొనే పరిస్థితి ఏర్పడుతోంది. రబీలో సాగునీటి సమస్యలు ఉండటంతో గడ్డిని పెంచుకునేందుకు వీలు ఉండటంలేదు. దీనికి తోడు చాలా మంది పాడి రైతులకు సొంత పొలాలు లేని పరిస్థితులున్నాయి. ఇలాంటి వారు గతంలో రైతుల వద్ద నుంచి ట్రాక్టర్లతో ఎకరా గడ్డి రూ.3 నుంచి 4వేల వరకు చెల్లించి ఇళ్ల వద్ద నిల్వ చేసుకునేవారు. యాంత్రీకరణ పుణ్యమా అని ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో పశుపోషణ కష్టంగా మారి పశువులను అమ్ముకుంటున్నారు.

★ పుట్టగొడుగుల తయారీకీ వరి గడ్డిని ఉపయోగిస్తారు. గడ్డి సమస్య కారణంగా దీనిపై ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్న యువత, మహిళలు పుట్టగొడుగుల పెంపకాన్ని విడిచిపెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి.... ప్రస్తుతం గడ్డి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో పశువైద్యశాఖ ద్వారా ఊరూరా పశుగ్రాసం పేరిట గడ్డి పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహించేది. ప్రస్తుతం ఈ పథకం ఉపాధి హామీలో కొనసాగుతోంది. దీనికి ప్రభుత్వం వేతనాలు, ఇతర అవసరాల పేరిట రూ.33 వేల వరకు చెల్లిస్తుంది.
– డాక్టర్ శిరీష, పశువైద్యాధికారి, కంచిలి

12న రెవెన్యూ సర్వీసుల సంఘ ఎన్నిక

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కలెక్టరేట్, శ్రీకాకుళం, టెక్కలి, పలాస యూనిట్లకు సంబంధించి ఏపీ రెవెన్యూ సర్వీసుల సంఘ ఎన్నికలు ఈనెల 12న నిర్వహించనున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీరాములు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎన్నికల ప్రకటన జారీ చేసినట్లు పేర్కొన్నారు.

జాడుపల్లి సర్పంచి చెక్ పవర్ రద్దు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జాడుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు అధికారులు దర్యాప్తు చేపట్టారు. వారి నివేదిక ఆధారంగా జిల్లా పంచాయతీ అధికారి కె.భారతిసౌజన్య చర్యలు తీసుకున్నారు. సర్పంచి జనపరెడ్డి గాయత్రి చెక్ పవర్ 3 నెలలు రద్దు చేస్తూ ఆమె ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. రూ.4.47 లక్షల నిధులకు సంబంధించి వివరాలు చూపకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

బంగారం కోసమే చంపేశారు

శిథిలబావిలో వృద్ధురాలి మృతదేహాన్ని పడేసిన దుండగులు

లావేరు, న్యూస్‌టుడే: బంగారం కోసం ఓ వృద్ధురాలిని గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేసి శిథిల బావిలో పడేసిన ఘటన లావేరు మండలం మురపాకలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మురపాకకు చెందిన పార్వతమ్మ(65) ఈనెల 1న పశువులను మేతకు తీసుకెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. రోజంతా గాలించిన కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ బృందాలు పరిసర ప్రాంతాల్లో రాత్రి వరకు వెతికినప్పటికీ ఫలితం లేకపోయింది. బుధవారం కల్లానికి సమీపంలో ఉన్న రెండు నేల బావుల్లో వెతకగా ఓ శిథిల బావిలో మృతదేహం కనిపించింది. ఘటనా స్థలానికి పోలీసులు, రణస్థలం అగ్నిమాపక సిబ్బంది చేరుకుని స్థానికుల సాయంతో బయటకు తీశారు. పార్వతమ్మ ముక్కు, చెవుల వద్ద తీవ్ర గాయాలు, తల వెంట్రుకలు, చీర కాలిపోయి ఉండటంతో దుండగులు ఆమెను బంగారం కోసం హత్యచేసి అనంతరం నిప్పంటించి మృతదేహాన్ని బావిలో పడేసి పరారైనట్లు నిర్ధారణకు వచ్చారు. తమ తల్లిని కిరాతకంగా హత్య చేయడంపై కుమారులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనా స్థలాన్ని జేఆర్‌పురం ఇన్‌ఛార్జి సీఐ సత్యనారాయణ పరిశీలించారు. పార్వతమ్మ కుమారుడు లక్ష్మణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని లావేరు ఎస్సై కె.అప్పలసూరి తెలిపారు.

వివాహిత దారుణ హత్య?

గురుగుబెల్లి తులసీరత్నం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట సమీపంలో జాతీయ రహదారిపై ఓ వివాహిత దారుణ స్థితిలో హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. ఎచ్చెర్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పొందూరు మండలం పిల్లలవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి తులసీరత్నం(43)కు ఆమదాలవలస మండలం కొత్తవలసకు చెందిన కూర్మారావుతో కొన్నేళ్ల కిందట వివాహమైంది. వీరు శ్రీకాకుళం నగరం ఏఎస్ఎన్ కాలనీలో 14 ఏళ్ల నుంచి అద్దె ఇంట్లో ఉంటున్నారు. కూర్మారావు ఫినాయిల్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై ఇంటి వద్దే ఉంటున్నారు. ఈమె కొంతకాలంగా చర్మ వ్యాధికి చికిత్స పొందుతోంది. ఈనెల 2న వైద్యుడి వద్దకు వెళ్తానని చెప్పి సాయంత్రం బయటకు వెళ్లి రాత్రయినా ఇంటికి రాలేదు. ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారిని, బంధువులను సంప్రదించారు. ఆచూకీ లేకపోవడంతో శ్రీకాకుళం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా ఈమె మృతదేహం బుధవారం ఉదయం కేశవరావుపేట సమీపంలో జాతీయ రహదారిపై ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎచ్చెర్ల, రణస్థలం, జి.సిగడాం ఎస్సైలు జి.లక్ష్మణరావు, ఎం.చిరంజీవి, వి.సందీప్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలి మెడపై తాడుతో బలంగా బిగించి హత్య చేసినట్లు ఆనవాళ్లు గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదంలో ధాన్యం బస్తాలు దగ్ధం

హిరమండలం పరిధి గులుమూరు సమీపంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పులి పద్మావతికి చెందిన 57, గొర్లె లచ్చన్నకు చెందిన 36 ధాన్యం బస్తాలు కాలి బూడిదయ్యాయి. దీంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నూర్పు చేసిన ధాన్యాన్ని ట్రక్ షీట్ రాకపోవడంతో గ్రామ సమీపంలోని ఆలయం వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంచామని బాధిత రైతులు చెబుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే బస్తాలకు నిప్పు పెట్టారని వాపోయారు. కొన్ని బస్తాలు కాలిపోగా.. మిగిలిన ధాన్యం అగ్ని కీలలకు పొగ వాసన పట్టాయని, ఇవి ఎందుకు ఉపయోగపడవని ఆవేదన వ్యక్తం చేశారు. హిరమండలం పోలీసులు బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులకు రైతులు సమాచారం ఇచ్చారు.
– న్యూస్‌టుడే, హిరమండలం

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో అనిత, వైద్యాధికారులు

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కె.అనిత స్పష్టం చేశారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ ఆధారిత హింస నివారణ, మెడికో లీగల్ కేర్ అందించడంపై జిల్లా కార్యాలయంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పీసీపీఎన్‌డీటీ చట్టం గోడప్రతులు ఆవిష్కరించారు. డీసీహెచ్ఎస్ కల్యాణ్‌బాబు, అదనపు డీఎంహెచ్‌వో తాడేల శ్రీకాంత్, డిప్యూటీ డీఎంహెచ్‌వో మేరీక్యాథరిన్, డీఐవో రామదాసు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఐడీసీ ఎస్ఈగా ఉద్యోగోన్నతి

సుబ్రహ్మణ్యం

కోటబొమ్మాళి: ఏపీఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) శ్రీకాకుళం ఈఈ కేవీవీ సుబ్రహ్మణ్యంకు విశాఖపట్నం ఎస్ఈగా ప్రభుత్వం ఉద్యోగోన్నతి కల్పించింది. ఈమేరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సంస్థ డీఈఈగా చేరిన ఈయన ఈఈగా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం ఎస్ఈ అయ్యారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన వ్యక్తికి జైలు

శ్రీకాకుళం నేరవార్త విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన సారవకోట మండలం కుమ్మరిగుండ గ్రామానికి చెందిన శివశంకర్‌కు ఐదు రోజులు జైలు శిక్ష విధిస్తూ బుధవారం సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. శివరామకృష్ణ తీర్పు వెలువరించారు. నగరంలోని పీఎస్ఎన్ఎం స్కూల్ సమీపాన బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతుండగా అతన్ని రెండో పట్టణ ఎస్ఐ రామారావు పట్టుకున్నారు.

వాలీబాల్ జట్టుకు విద్యార్థుల ఎంపిక

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయ స్థాయిలో వాలీబాల్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు తెలిపారు. ఎంపికైనవారిని బుధవారం ఆయన అభినందించారు. ఎ.తేజస్, డి.నితిన్‌కుమార్, వై.హర్షవర్ధన్, కె.ఆదర్శ్, జి.జగదీశ్వరరావు, జి.రాఘవ ఎంపికయ్యారు. అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపల్ హరిత, పీడీ బి.మోహనరావు, జ్యోతికుమార్ ఉన్నారు.

విద్యార్థులతో అధ్యాపకులు

భద్రతా సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నిరసన తెలియజేస్తున్న ఇఫ్టూ నాయకులు, భద్రతా సిబ్బంది

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఇఫ్టూ నేతలు డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఆవరణలో బుధవారం సెక్యూరిటీ గార్డుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడి శ్రీకాంత్, దుర్గాసి గణేష్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు వేతనం రూ.18,600 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, అయినా ఏజెన్సీ సిబ్బందిని మోసం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికీ మూడు నెలల పీఎఫ్ చెల్లించలేదని, గత మూడు నెలలుగా వేతనాలివ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. అనంతరం తమ డిమాండ్లను వివరిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే :నగరంలో హోటల్స్ యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్ హెచ్చరించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయంలో వాటి యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. హోటల్‌ల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్యాధికారి సుధీర్‌కుమార్, జిల్లా హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్ట నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎ.సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..

నేరవార్తా విభాగం: నగరంలో ఆటోలు నడిపే వారంతా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించరాదని, రహదారిపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ రామారావు హెచ్చరించారు. పొట్టి శ్రీరాములు కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002, ఏ.పి.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నరసన్నపేట బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): 1) శ్రీ తంగుడు కిషోర్ కుమార్ [illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 09-01-2026, ఉ॥ 3.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

[illegible]

రిజర్వు ధర: రూ.1,67,15,000/- ధరావత్తు సొమ్ము: రూ.16,71,500/-

[illegible]

తేదీ: 02.12.2025, ప్రదేశం: విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ (బ్రాంచ్ (13591), విశాఖపట్నం
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 23.12.2025, ఉ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: 22.12.2025, సాయంత్రం 6.00 గం.ల లోపు

క్ర. సం	ఋణగ్రహీత/హామీదారుల & బ్రాంచ్ పేర్లు	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	[illegible]	[illegible]	రూ. 23.36 లక్షలు	రూ. 2.34 లక్షలు

[illegible]

www.canarabank.com

తేదీ: 28.11.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

Field Officers (5) work place: VSP, VZM, SKLM. Salary Rs.20,000/- free accom & food. ALFA Real Estates VZM ✆ 9396268200.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

విజయ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ శ్రీకాకుళంలో పనిచేయుటకు అనుభవంగల మహిళా వార్డెన్ అడ్మినిస్ట్రేటర్, డ్రైవర్ కావలెను. 9333463333.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం|| డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనీఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

ఆటో ర్యాలీ కాదు..

ఇక్కడ ఆటోల వరుసను చూసి ఏదో ర్యాలీ చేస్తున్నారు అనుకుంటున్నారా.. అదేమి కాదండీ.. వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను గమ్య స్థానాలకు తీసుకెళ్లేందుకు వచ్చిన ఆటోలివి. ఈ పాఠశాలలో సుమారు 300 మంది వరకు నువ్వలరేవుకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా 2 కి.మీ. మేర ప్రయాణం చేయాల్సి ఉంది. ఆ సమయంలో రహదారి వద్ద ఆటోలు ఇలా వరుసలో పెట్టి తీసుకెళ్తుండగా.. బుధవారం 'న్యూస్‌టుడే' కెమెరా బంధించింది. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మాదకద్రవ్యాలు వద్దు..

వజ్రపుకొత్తూరు గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం: మాదకద్రవ్యాల జోలికి పోవద్దని కళాశాల ప్రిన్సిపల్ రమేష్ హితవు పలికారు. గోవిందపురం జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవాపథకం విద్యార్థులు మూడో రోజు మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ★ లొద్దపుట్టి జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామీణ ఎస్సై జనార్దనరావు సామాజిక అంశాలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు.

గోవిందపురంలో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు

పోటీతత్వం అలవర్చుకోవాలి

విద్యార్థుల్లో పోటీతత్వం అలవర్చుకోవాలని పలాస మదర్‌థెరిసా విద్యాలయం కరస్పాండెంట్ వజ్జ గంగాభవానీ అన్నారు. విద్యాలయం ఆవరణలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా.. బి.ధాత్రి (10వ తరగతి), బి.తనూజ (9వ తరగతి), టి.రుత్విక్ (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు ఆర్.ప్రసాదరావు, కె.జోగారావు, టి.కూర్మారావు, శశిరేఖ, ఆర్.కల్పన, ఆర్.లక్ష్మణరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

ప్రగతి బాటపై ఆశలు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి పంచాయతీ శివరాంపురం గ్రామం ఉప్పుటేరును ఆనుకొని ఉంది. ఈ గ్రామస్థులు తుపాను మాట విని పిస్తే చాలు హడలిపోతారు. ఎందుకంటే ఈ ఊరుకు పక్కా రహదారి లేదు. దీంతో భారీ వర్షాలతో వరదలు ముంచెత్తితే రాకపోకలు నిలిచిపోతాయి. ఏరులోకి వరదలు పోటెత్తడంతో ఉన్న మార్గం కూడా నీటిలో మునిగిపోతుంది.

అధ్వానంగా శివరాంపురం రోడ్డు

దారి చూపండి

శివరాంపురంలో 90 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ చిన్న గ్రామం వజ్రపుకొత్తూరు అధికార కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉంది. అయినా ఇటు పంచాయతీ ప్రతినిధులు అటు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. పదేళ్లకు పైగా అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయకపోవడమే దీనికి ఉదాహరణ. గల్లీ రోడ్డు నుంచి ఆ ఊరుకు కేవలం 1.2 కి.మీ. వీటి మధ్యలో ఉప్పుటేరు వరద పరుపు ఉంది. ఇక్కడ బీటీ రోడ్డుతోపాటు వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

★ గత తెదేపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శివాజీ పక్కా రోడ్డు ఏర్పాటుకు 1.19 కోట్ల నిధులు మంజూరు చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం వైకాపా ప్రభుత్వం 2020లో తారురోడ్డు పనులకు గ్రామీణ రహదారుల పథకం (ఏఐబీ-ఈఏపీ) కింద సుమారు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు మరో శిలాఫలకం ఆవిష్కరించారు. ఆపై సగం పనులతో వదిలేశారు.

★ ఒక్కోసారి రెండు, మూడు రోజులు బయటకు రాలేని పరిస్థితి. సకాలంలో సహాయక చర్యలు కూడా అందని దుస్థితి. పిల్లలు చదువులకూ ఆటంకం. మరో పక్క రాళ్లు తేలి గోతులతో ప్రయాణం అస్తవ్యస్తం. తాడు ద్వారానో, ట్రాక్టర్ల మీదనో ప్రమాదకర ప్రయాణాలతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంకెప్పుడు రహదారి కష్టాలు గట్టెక్కుతాయని స్థానికులు ఎదురు చూస్తున్నారు.

వరద ప్రవాహంలో ట్రాక్టర్‌పై రాకపోకలు సాగిస్తున్న గ్రామస్థులు

చర్యలు చేపట్టాం

కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కట్టుబడి ఉంది. శివరాంపురం రోడ్డును కూడా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే సంబంధిత అధికారులతో సమీక్ష చేసి నివేదిక తీసుకున్నాం. ఈ సమస్యను అసెంబ్లీలో కూడా లేవనెత్తాను. గతంలో మంజూరైన ఏఐబీ గ్రాంటుతో కొన్ని ఇబ్బందులున్నాయి. వీటిని అధిగమించి నిధులు మంజూరు చేస్తాం.
– గౌతు శిరీష, ఎమ్మెల్యే, పలాస

ఐటీలో విద్య.. ఉజ్వల భవితకు నాంది

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఐటీలో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ డా.రాజ్‌కుమార్ బల్ల అన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి ఐఐటీ ప్రవేశ అర్హత సాధించిన విద్యార్థినులు గుడియా జ్యోతి, బారి ఈశ్వరి, పూజిత బాడిత్యలను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది కూడా అత్యధికులు సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. ఆయనను ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు సత్కరించారు. ఉప ప్రిన్సిపల్ దుర్యోధన దొళాయి, కెమిస్ట్రీ అధ్యాపకులు శివకుమార్, అధ్యాపకులు సీతమ్మ, సంతోష్‌కుమార్, మోహనరావు, త్రిపాఠి పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు

నేడు, రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

హరిపురం (మందస), న్యూస్‌టుడే: అంబుగాం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతు పనుల నిమిత్తం గురు, శుక్రవారాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జీవీ రమణ తెలిపారు. చినలొహరిబంద, కొత్తపేట, దుమ్మోలూరు, మామిడిపల్లి, జానకినగర్‌కు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
(10 AM TO 1 PM)
8008574279
9063144707

సమస్య: ఇచ్ఛాపురం పురపాలక పరిధి అచ్చమ్మపేటలో రోడ్డు, కాలువలు లేక ఇబ్బందిపడుతున్నాం.
- కె.జగన్నాథరెడ్డి, ఇచ్ఛాపురం

సమాధానం: పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

గుంత పూడ్చేశారు

స్పందనకు వందనం

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మండల పరిషత్తు కార్యాలయం వీధిలో గుంతను పూడ్చేశారు. దీనిపై ఇటీవల 'గుంతతో చింత' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పురాధికారులు స్పందించారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా పొక్లెయిన్‌తో గుంతను పూడ్చారు. – న్యూస్‌టుడే, పలాస

ప్రమాదం అంచున నీటి వనరు

డొంకూరులో ఇళ్ల మధ్య నిర్మించిన నేల బావి ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. కేవలం రెండు అడుగుల ఎత్తులో బావి గట్టు ఉండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారుల సైతం అక్కడే ఆటలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నిర్లక్ష్యానికి అయిదేళ్లు..

మందస మండలం బొగాబంద పంచాయతీ డబార్సింగిలోని సామాజిక భవనమిది. అయిదేళ్ల కిందట నిర్మాణ పనులు ప్రారంభించారు. సగం పనులతో వదిలేశారు. బిల్లులు కాక గుత్తేదారు పనులు ఆపేశారు. దీనిపై ఐటీడీఏ డీఈఈ కృష్ణకుమార్‌ను వివరణ కోరగా బిల్లులు జమయ్యేలా చర్యలు తీసుకుని, భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, మందస

నీరు నిలవదు.. దాహం తీరదు

సన్యాసిపుట్టుగ సమీపంలో పశువుల కోసం నీటి తొట్టె ఏర్పాటు చేశారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అది మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. తొట్టెకు పగుళ్లు ఏర్పడటంతో అందులో నీరు నిల్వ ఉండే పరిస్థితి లేకుండా పోయింది. ఈ విషయమై ఏపీవో శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి, తొట్టె అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అనుసంధానం.. అధ్వానం..

ఎత్తుగా ఉన్న పాత జాతీయరహదారి మార్కెట్ కూడలి నుంచి చాలా లోతుగా ఉండే మార్కెట్ రోడ్డుకు వచ్చే కూడలి ప్రమాదకరంగా ఉంది. అప్రోచ్ రోడ్డు ఉన్నా, ఏటవాలుగా ఉండటంతో ఇటు నుంచి వెళ్లేవారు మెయిన్ రోడ్డుపై వచ్చే వాహనాలను గమనించే లోగా వాహనం అదుపు తప్పుతోంది. ప్రధాన రహదారి నుంచి చిరు వ్యాపారులు మార్కెట్ రోడ్డును ఆక్రమించడంతో అవస్థలు తప్పడంలేదు. అవసరమైన చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పల్లెల ఆర్థిక పురోగతే లక్ష్యం

యు.రాయపాడులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు/గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లెల ఆర్థిక పురోగతికి రహదారుల అభివృద్ధి ఎంతో కీలకమని, ఆ దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సుంకరజగన్నాథపురం, కొత్తపేట, కొమరల్తాడ, దేవునల్తాడ పంచాయతీ పరిధిలో చేపట్టిన బీటీ రహదారుల ప్రారంభోత్సవాలు, మంచినీటి ట్యాంకుల నిర్మాణాల భూమిపూజ, మొంథా తుపానుతో జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామీణ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సుపరిపాలన అందిస్తోందన్నారు. అప్పలరాజు మంత్రిగా ఉండి కూడా సొంత గ్రామానికి రహదారి వేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. నాయకులు అఖిల్, పాపారావు, అప్పారావు, మోహనరావు, సురేష్, ఈశ్వరరావు, రమణ, జేజేరావు, రామకృష్ణ, రఘు పాల్గొన్నారు.

రబీ సాగుకు కార్యాచరణ.. వజ్రపుకొత్తూరు, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం, సోంపేట: వ్యవసాయంలో సాంకేతికతతోపాటు నూతన విధానాలు అమలు చేస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని, రబీ సాగుకు జీవీఏ కార్యాచరణ పథకాలు సిద్ధం చేస్తున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఏడీఏలు భవానీ శంకర్, రామారావు అన్నారు. బుధవారం రైతన్న మీకోసంలో భాగంగా కవిటి, కంచిలి మండలం కొల్లూరు, ఇచ్ఛాపురం మండలం ఈదుపురం, వజ్రపుకొత్తూరు, సోంపేట మండలం సోంపేట, బారువ, సిరిమామిడి, పాలవలస, బేసిరామచంద్రపురం రైతు సేవా కేంద్రాల్లో రబీ పంటపై సమగ్ర ప్రణాళిక కార్యశాల నిర్వహించారు.

సేవలతోనే గుర్తింపు.. ఇచ్ఛాపురం గ్రామీణం, వజ్రపుకొత్తూరు: ఉపాధ్యాయులకు వారు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంఈవోలు అప్పారావు, విశ్వనాథం అన్నారు. బలరాంపురం ప్రాథమిక పాఠశాలలో సేవలందించి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు సూర్య ప్రభాకర్‌రావు, శేఖర్, నీలవేణి, సత్యవతి, గంగన్న దొర, ఆసి ధర్మరాజులను బుధవారం సన్మానించారు. ★ పల్లిసారథికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరమణ, రుద్రమూర్తి, కృష్ణారావును జన చైతన్య ఆర్ట్స్ సభ్యులు జ్ఞాపికలతో సన్మానం చేశారు.

ఆర్థిక సాయం.. సోంపేట, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన దర్జీ సింహాచలం కృష్ణారావు కుటుంబానికి లోకనాథేశ్వర కుట్టుపని సంక్షేమసంఘం ప్రతినిధులు బుధవారం రూ.6వేలు, నిత్యావసరాలు అందజేశారు. ★ కవిటి మండలం శిలగాం గ్రామానికి చెందిన దుండంగి గంగారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ సభ్యులు బాధితుడికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

వేడుకగా హనుమత్ వ్రతాలు

పూజలందుకుంటున్న కోదండరామస్వామివారు

ఇచ్ఛాపురం శ్రీకోదండరామస్వామి, పలాస పట్టణంలో ఉలాసపేటలో వెంకటేశ్వర ఆలయాల్లో సామూహిక హనుమత్ వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏటా మార్గశిర త్రయోదశి పర్వదినాన అన్ని రామాలయాలు, హనుమత్ దేవాలయాల్లో ఈ పూజలు జరుగుతాయి. వేకువజామున సుప్రభాత సేవ అనంతరం ప్రసన్నాంజనేయస్వామివారికి పాలు, పంచామృతాలు, ఫలరసాలతో భక్తులే స్వయంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు శ్రీరామ నామాన్ని జపించారు. సాకేత్, రవికుమార్, మల్లిబాబు, శ్రీరామ్, కృష్ణారావు, చిరంజీవి, గోపీనాథ్‌రెడ్డి, త్రినాథసాహు, తులసీదాస్ కుటుంబసభ్యులు పూజల్లో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, పలాస

దివ్యాంగులకు ప్రోత్సాహం అవసరం

పలాస రైల్వేకాలనీలో దివ్యాంగులకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

సోంపేట, కంచిలి, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, పలాస, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: దివ్యాంగులకు న్యాయ సహాయం కావాలంటే అందిస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ గనీ అన్నారు. పలాస రైల్వేకాలనీలో మండల న్యాయసేవాసంఘం ఆధ్వర్యంలో అవగాహన చేపట్టారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలోని పలు భవిత కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం ముత్యాలమ్మపేటలోని భవిత కేంద్రాల్లో వివిధ పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు అందజేశారు. కంచిలిలో ఇటీవల జిల్లా స్థాయి దివ్యాంగుల పోటీల్లో షాట్‌పుట్‌లో ప్రథమస్థానంలో నిలిచిన పి.కార్తీక్, పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచిన చరణ్‌లను అభినందించారు. న్యాయవాదులు నాగేశ్వరరావు, సీహెచ్.దివ్యశ్రీ, పారాలీగల్ వాలంటీర్లు వై.తిరుపతిరావు, డి.అనంత్, ఎంఈవోలు శివరాంప్రసాద్, చిట్టిబాబు, ధనంజయ మజ్జి, ఎస్.రామకృష్ణ, కవిటి ఎంపీడీవో ఎల్.త్రినాథ్, భవిత కేంద్రాల ప్రధానోపాధ్యాయులు చాణిక్య, వరలక్ష్మి, ధనలక్ష్మీబాయి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సూర్యారావు, వాసుదేవు ఫిజియోథెరపిస్టు అమూల్య పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించకుంటే చర్యలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: అతిసార తదితర వ్యాధులు ప్రబలే ఈ కాలంలో అల్పాహారాలు, ఇతర తినుబండారాల విక్రయ కేంద్రాల్లో శుచి, శుభ్రత ముఖ్యమని పుర కమిషనర్ నల్లి రమేష్ అన్నారు. ఇచ్ఛాపురం పట్టణంలోని అన్ని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల యజమానులతో బుధవారం సమావేశం నిర్వహించారు. వారు పాటించాల్సిన నియమాలు వివరించారు. వేడి పదార్థాలనే విక్రయించాలని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. పాటించని కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ పాల్గొన్నారు.

చెరువు అక్రమాలపై పరిశీలన

సోంపేట, న్యూస్‌టుడే: బిరుసువాడలో కొత్త బందచెరువు అక్రమాలపై రైతు సంఘం నాయకులు పదే పదే ఫిర్యాదులు చేస్తుండటంతో అధికారులు స్పందించారు. బుధవారం చెరువును రెవెన్యూ అధికారులు పరిశీలించారు. సర్వేయర్ నాగేశ్వరరావు చెరువు సరిహద్దులు గుర్తించి, చెరువు గర్భం మూడు ఎకరాలకు పైగా ఆక్రమణకు గురైందని పేర్కొన్నారు. ఆక్రమణలకు గురైన వాటిని తొలగిస్తామన్నారు.

ఈతరానికి వేదికేది?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆటలంటే అందరికీ గుర్తొచ్చేవి క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో.. కానీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగలిగే క్రీడ ఈత.. ఈ క్రీడాంశాన్ని ఇచ్ఛాపురం యువతకు పరిచయం చేసి, వారిలో ఉన్న సత్తాను వెలికితీస్తున్నారు శిక్షకులు సుబాను, బత్తుల రామారావు. సుబాను మంచి ఈతగాడు కాగా, రామారావు వెటరన్ క్రీడాకారుడు. వీరు చెరువుల్లో చేపలను వేటాడే వృత్తిగా ఉన్న కంద్ర యువతకు తర్ఫీదునిస్తున్నారు. గత మూడేళ్లుగా పతకాల వేటలో జిల్లా, రాష్ట్ర, జాతీయ వేదికలపై వారు తమ ప్రావీణ్యాన్ని చూపుతున్నారు. అయినా ఈత నేర్పడానికి సరైన వేదికలు లేక చెరువుల్లోనే శిక్షణ తీసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

▶ వీరంతా స్వదేశీ మత్స్యకార కుటుంబాల నుంచి వచ్చినవారే. ఈదుపురానికి చెందిన గోవింద్ ఈతలో రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ స్థాయి పోటీల్లో ఒక స్వర్ణం, రెండు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నాడు. జాతీయస్థాయి స్వర్ణ పతకమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. సింహాచలం రాష్ట్రస్థాయిలో రజతం, జిల్లా స్థాయిలో స్వర్ణం అందుకున్నాడు.

▶ 100 మీటర్ల బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్, స్పీడ్ స్ట్రోక్, 200 మీటర్ల బటర్ ఫ్లై.. తదితర విన్యాసాల్లో పట్టు సాధించిన ఇచ్ఛాపురం క్రీడాకారులు సింహాచలం బెహరా, రమ్మో బెహరా, నరేష్‌కుమార్ బెహరా, సాగర బెహరా, గోవింద్ బెహరా, నిరాకరో బెహరా, తరుణ్ బెహరా 2023లో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మూడు రోజులపాటు జరిగే రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికై సత్తా చాటారు. వీరిలో గోవింద్, సింహాచలం, తరుణ్ జాతీయ స్విమ్మింగ్ పోటీలకు ఎంపికై 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు.

బ్యాక్‌స్ట్రోక్ క్రీడాంశ సాధనలో విద్యార్థులు, శిక్షకులు

▶ జిల్లా కేంద్రంలో తప్పా ఎక్కడా ఈత కొలనులు లేవు. పోటీలు ఏవైనా అక్కడకు వెళ్లాల్సిందే. ఇచ్ఛాపురంలో టూరిజం పార్కు ఆవరణలో కొంత స్థలాన్ని స్విమ్మింగ్ పూల్‌గా మార్చితే క్రీడాకారులకు అవస్థలు తప్పుతాయని జిల్లా కోచ్ ఎండీ సుబాను పేర్కొన్నారు. నీటికొలనులో ఆణిముత్యాలను గుర్తించి, తగిన ప్రోత్సాహంతో సాధన చేయిస్తున్నామని, ఈ ఏడాది జాతీయ పతకాలే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేస్తున్నారని వెటరన్ క్రీడాకారుడు రామారావు అన్నారు.

▶ గుమ్మడి శైలజ ఈ ఏడాది విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో రజతం సాధించి, జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈ బాలిక ఇచ్ఛాపురం కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ చదువుతోంది. ప్రిన్సిపల్ డా.పి.శిరీష ప్రోత్సాహంతో క్రీడల్లో చక్కగా రాణిస్తోంది.

▶ ఈదుపురంలో పదో తరగతి చదువుతున్న సోమేష్ అండర్ 19 విభాగంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని అభినందనలు అందుకున్నాడు. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మహాలక్ష్మి బెహరా విశాఖలో జరిగిన స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపిక

మందస, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన కౌశల్ ప్రతిభ పోటీల్లో మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు ధనలక్ష్మి, నిఖిత, మహశ్రీ, ఉష సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. క్విజ్, పోస్టర్, రీల్స్ విభాగాల్లో జరిగిన పోటీల్లో వీరు సత్తా చాటారు. ఈ నెల 27న తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ మేరకు ఎంపికైన వారిని ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సోలమన్ బుధవారం పాఠశాల వద్ద అభినందించారు.

మందుబాబులకు జరిమానా.. కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి బుధవారం తీర్పు ఇచ్చారని సీఐ సూర్యనారాయణ పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన 8 మందికి రూ.1000లు చొప్పున జరిమానా విధించారని సీఐ తెలిపారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన.. వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తపేటలో గోవిందపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు వాహినీ ప్రియాంక, వినయ్ కుమార్ నేతృత్వంలో బుధవారం స్క్రబ్ టైఫస్ డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై సూచనలు చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే శిరీష సందర్శించి వైద్యులతో మాట్లాడారు.

పాఠశాల పరిశీలన.. పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: దానగోర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సమగ్ర శిక్షా ఏఈ బెనర్జీ బుధవారం పరిశీలించారు. కిచెన్ షెడ్, పాఠశాల భవనానికి సంబంధించిన మరమ్మతులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందిందని, వారి ఆదేశాలకు మేరకు పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. పాఠశాల భవనానికి రూ.6 లక్షలు, కిచెన్ షెడ్‌కు రూ.3 లక్షలతో అంచనాలు వేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు జగన్నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ నమూనా పరీక్షలో విజేతలకు అభినందన

పీఆర్‌టీయూ మండల, పట్టణ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఉపకార వేతన నమూనా పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈవో అప్పారావు అభినందించారు. ఇచ్ఛాపురంలోని కాదా లక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలకు జ్ఞాపికలతోపాటు రూ.1000 చొప్పున నగదు బహుమతులు అందించారు. ఈ నమూనా పరీక్షలు నియోజకవర్గ స్థాయిలో గత ఆదివారం నిర్వహించగా పుర బాలికోన్నత పాఠశాల విద్యార్థిని తిప్పన భారతి, తోటూరు ఎంపీయూపీ విద్యార్థి దక్కత మహేష్, కంచిలి మండలం ఎంఎస్ పురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని నల్లాన అఖిల, కవిటి మండలం ఆర్.బెలగాం విద్యార్థిని తిప్పన దీక్ష విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కె.సూర్యారావు, డైట్ అధ్యాపకుడు శరత్, పీఆర్‌టీయూ ప్రతినిధులు పి.చంద్రశేఖర్, ఎం.చంద్రశేఖర్, ఎం.ఈశ్వరి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

యూటీఎఫ్ కార్యవర్గ ఎన్నిక

ఏపీ యూటీఎఫ్ కంచిలి మండల కార్యవర్గాన్ని ఆ శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా త్రినాథ్ సాహు, అధ్యక్షుడిగా మురళీనాయక్, ప్రధాన కార్యదర్శిగా పి.లక్ష్మణరావు, సహాధ్యక్షుడిగా ఎస్.హేమసుందర్, మహిళా అధ్యక్షురాలిగా కె.జీవనజ్యోతి, కోశాధికారిగా కృష్ణకుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నిరంజన్ బెహరాతోపాటు మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు ఎల్.బాబూరావు, జిల్లా కార్యదర్శి మురళీప్రకాష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సుదర్శన బెహరా, వెంకటరావు తదితరుల సమక్షంలో జరిగాయి. – న్యూస్‌టుడే, కంచిలి

వైకాపా సంతకాల సేకరణ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపడుతున్న సంతకాల సేకరణ ఇచ్ఛాపురంలో పూర్తయింది. ఈ మేరకు స్థానిక పుర కార్యాలయంలో పురాధ్యక్షురాలు రాజలక్ష్మి ఆ ప్రతులను జడ్పీ అధ్యక్షురాలు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త విజయకు బుధవారం అందించారు. తొలుత బాలికల జూనియర్ కళాశాల ప్రధాన ద్వారం వద్ద వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. పుర ఉపాధ్యక్షురాలు, పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు భారతీదివ్య, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళులు

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: భారతదేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్, ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ సేవలు మరువలేనివని ఏవో ఎం.రాణి అన్నారు. బుధవారం రాజేంద్ర ప్రసాద్ జయంతి, ధ్యాన్‌చంద్ వర్ధంతి సందర్భంగా కల్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ ఇచ్ఛాపురం శాంతినికేతన్ విద్యాలయంలో అధ్యక్షుడు దక్కత కృష్ణమూర్తిరెడ్డి రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. మేనేజర్ పూరి, ఇంటరాక్ట్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మోహనప్రియ, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కవిటి కల్యాణి పాఠశాలలో...

సుబ్బారావు పాణిగ్రహి సంస్మరణ సభ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజా కళామండలి, ప్రజా సంఘాల నాయకులు

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: సాంస్కృతిక యోధుడు, ప్రజా కళాకారుడు సుబ్బారావు పాణిగ్రహి సంస్మరణ సభ బొడ్డపాడులో ఈనెల 22న నిర్వహించనున్నట్లు ప్రజా కళామండలి సభ్యులు తెలిపారు. ఈ మేరకు బొడ్డపాడులో బుధవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవులు, సాలిన కుమార్, శ్రీరాములు, శ్రీకాంత్, కె.నీలకంఠం, బాలకృష్ణ, కుసుమ, రామకృష్ణ పాల్గొన్నారు.

దైవప్రార్థనలతో ఫ్యామిలీ క్రిస్మస్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ఆంధ్ర బాప్టిస్టు చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్, అన్వేష్ వివిధ ప్రార్థన మందిరాల సంఘ కాపరులు, దైవ సేవకులతో ఫ్యామిలీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఓ భవనంలో బుధవారం ఆంధ్ర బాప్టిస్టు చర్చి సంఘ కాపరి యూవీ జాన్సన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాజమహేంద్రవరం నుంచి వచ్చిన దైవసేవకులు పాస్టర్ సంతోష్‌రెడ్డి క్రిస్మస్ వర్తమానం వినిపించారు. పాల్గొన్న సంఘ కాపరులు, దైవసేవకులు, వారి కుటుంబ సభ్యులకు బహుమతులు అందించారు. ప్రార్థనలు చేశారు. హెబ్రోన్ మిషన్ స్కూల్ డైరెక్టర్ జాన్ వెస్లీ, అప్పాజీ, బెనర్జీ, అబ్రహం, ప్రకాశ్ బాబు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రత్తి అన్వేష్

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

జలుమూరు, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్పీవో ఆర్.గోపీబాల అన్నారు. జలుమూరు మండలం లింగాలవలసలో బుధవారం ఆయన పర్యటించారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని ప్రజలకు సూచించారు. వారానికి రెండు సార్లు తాగునీటి బావులు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. పంచాయతీ కార్యదర్శి ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

పోలాకి, న్యూస్‌టుడే: ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. బుధవారం దీర్ఘాశిలో నిర్వహించిన రైతన్న.. మీకోసం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సాగులో పాత విధానాలకు స్వస్తి పలికి శాస్త్రవేత్తలు, అధికారులు సూచనలు పాటించాలని అన్నదాతలకు సూచించారు. ఏడీ ఎల్.వి. మధు, పీఏసీఎస్ అధ్యక్షుడు బైరి భాస్కరరావు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

టెక్కలి మండలం రావివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ప్రధానోపాధ్యాయురాలు ఆర్. యమున సూచించారు. పి.యోగిత (9వ తరగతి), జి.మణికంఠ (10వ తరగతి), జి.సాహితి (10వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రతిభకు మెరుగులు దిద్దుకోవాలి

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై బుధవారం ఉపన్యాస పోటీలు జరిగాయి. నిరంతరం ప్రతిభకు మెరుగులు దిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పిట్ట గంగన్న విద్యార్థులకు సూచించారు. కింజరాపు రుత్విక (9వ తరగతి), మద్దిల రమ్య (10వ తరగతి), వాడ్రేవు భారతి (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రతిభ చూపారు.. విజేతలుగా నిలిచారు

పాతపట్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.లావణ్య (9వ తరగతి) సీహెచ్.చంద్రకళ (8వ తరగతి), ఎన్.మన్మథరావు (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు రామారావు, వెంకట్రావు, భాస్కరరావు, వాసుదేవరావు, బాబూరావు, కమలమ్మ విజేతలకు బహుమతులు అందించారు.

– న్యూస్‌టుడే, పాతపట్నం

బజారు కనపడదు.. రైతు గోడు వినపడదు

– న్యూస్‌టుడే, కొత్తూరు

రాష్ట్ర సరిహద్దులోని నియోజకవర్గం పాతపట్నంలో ఐదు మండలాలు, రెండు మేజర్ పంచాయతీలున్నాయి. సుమారు రెండున్నర లక్షల జనాభా ఉన్న చోట రైతు బజార్లు లేక రైతులు, కొనుగోలుదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ ప్రాంతంలో వంశధార, మహేంద్రతనయ నదీ తీర గ్రామాలు కూరగాయలు, ఆకుకూరల పంటలకు ప్రసిద్ధి. ఫలసాయాన్ని విక్రయించడానికి అవకాశం లేకుండా పోయింది.

ఇదీ పరిస్థితి..

★ కొత్తూరు మండలంలో సిరుసువాడ, కుంటిభద్ర, లబ్బ, ఇరపాడు, కర్లెమ్మ, కొత్తూరు, పొన్నుటూరు, మాతల, కడుము గ్రామాల్లోని రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. వారంతా కొత్తూరు కూడలికి తీసుకొచ్చి అమ్మకాలు చేపడుతున్నారు. కొంతమంది మధ్యవర్తులు అన్నదాతల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి పాలకొండ, రాజాం, విజయనగరం, పర్లాఖెముండి వంటి ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

కొత్తూరులో రహదారిపై కూరగాయల విక్రయాలు

★ పాతపట్నం మండలంలోని సీది, తామర, తీమర, కొరసవాడ, కాగువాడ, బూరగాం, షరాళి, రొంపివలస, తిడ్డిమి గ్రామాల్లోని రైతులు కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. మార్కెట్ సదుపాయం లేక పోవడంతో మండల కేంద్రానికి తీసుకొచ్చి దళారులు చెప్పిన ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. దీని ప్రభావం కొనుగోలుదారుడిపై పడి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మెళియాపుట్టి, చాపర గ్రామాల రైతులు సైతం పాతపట్నంకు తీసుకొచ్చి విక్రయిస్తున్నారు.

★ హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాల రైతులు హిరమండలం కూడలికి తీసుకొచ్చి రహదారి పైనే విక్రయాలు చేపడుతున్నారు.

దళారి చెప్పిందే ధర

ఆరుగాలం శ్రమించి, మదుపులు పెట్టి రెండెకరాల్లో కూరగాయలు సాగు చేస్తున్నాం. కొత్తూరు తీసుకొచ్చి దళారి చెప్పిన ధరకే అమ్మాల్సి వస్తుండటంతో పెట్టుబడి సైతం రావడం లేదు. పాలకులు స్పందించి, ఇబ్బందులు తీర్చాలి.

– జగన్నాథం, కర్లెమ్మ, కొత్తూరు మండలం

చర్యలు తీసుకుంటాం

పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోనూ రైతుబజార్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. సమస్యలను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించాం. అసెంబ్లీలోనూ ప్రస్తావించాం.

– మామిడి గోవిందరావు, ఎమ్మెల్యే, పాతపట్నం

ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

ప్రతిజ్ఞ చేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని యూటీఎఫ్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన నరసన్నపేట కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్.అప్పయ్య, గౌరవాధ్యక్షుడిగా భూషణరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హోటళ్లలో పరిశుభ్రత అవసరం

నరసన్నపేట, న్యూస్‌టుడే: హోటళ్లలో పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేశ్వర ప్రసాద్ సూచించారు. మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం హోటల్ యజమానుల సమావేశం జరిగింది. అధికారులు దాక్షాయణి, రమేష్ పాల్గొన్నారు.

మధ్యలో ముప్పు.. ఎవరిదీ తప్పు..?

టెక్కలి పట్టణంలోని ప్రధాన మార్గంలో డీఎస్పీ కార్యాలయం ఎదురుగా రహదారి మధ్యలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. రోడ్డు కింద భాగం నుంచి ఎర్రన్నాయుడు సమగ్ర రక్షిత నీటిపథకం పైపులైను వెళ్తోంది. దాని పైన పలక ఇటీవల విరిగిపోయింది. సమస్యపై గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ మోహన్ మాట్లాడుతూ.. భారీ వాహనాల రాకపోకల వల్ల సిమెంటు పలకలు విరిగిపోతున్నాయని, 2 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

కాలువ లేదు.. మురుగు కదలదు

మెళియాపుట్టి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి వచ్చే నీరు మురుగు పక్కనే ఉన్న రహదారిపైకి వస్తోంది. దీంతో ఉద్దానం ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది, ఉల్లాసపేట గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాడుక నీరు మళ్లించేందుకు కాలువ లేక పోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని పాఠశాల యాజమాన్యం వాపోతున్నారు. ఈ విషయాన్ని ఐటీడీఏ డీఈ రాజు దృష్టికి తీసుకెళ్లగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

వీడని గ్రహణం.. కలగని మోక్షం

జలుమూరు మండలం గుగ్గిలిలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి 2017లో రూ.7.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. శ్లాబ్ దశ వరకు పూర్తయ్యాక.. బిల్లులు అందక పనులు ముందుకు సాగలేదు. దీంతో శిథిలావస్థకు చేరిన సిమెంటు రేకుల భవనంలో కేంద్రం నిర్వహిస్తున్నారు. సమస్యను అధికారులకు తెలియజేసినా ప్రయోజనం లేదని సర్పంచి పార్వతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంచనాలు రూపొందించామని పంచాయతీరాజ్ శాఖ జేఈ కె.శ్రీధర్ చెప్పారు. – న్యూస్‌టుడే, జలుమూరు

గట్టు కొట్టుకుపోతోంది..!

వంశధార ఎడమ ప్రధాన కాలువపై కిష్టపురం, తాటిపర్తి గ్రామాలకు వెళ్లేందుకు నిర్మించిన వంతెనకు ఆనుకుని ఉన్న ప్రధాన గట్టు కొట్టుకుపోతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో పరిస్థితి ఇలా ఉండటంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే గట్టును పటిష్ఠం చేయాలని అంతా కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాన్ని నివారిస్తామని ఏఈ లోకేశ్ స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

మాట్లాడుతున్న ఎంపీపీ వాన గోపి

జలుమూరు, న్యూస్‌టుడే: కలిసికట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరు మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఆయన అధ్యక్షతన జరిగింది. ధాన్యం కొనుగోలు సమయంలో వ్యవసాయాధికారి కె.రవికుమార్ సమావేశానికి హాజరు కాకపోవడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రబీ సీజన్‌కు సంబంధించి సాగునీరు విడుదలపై అధికారులు స్పష్టమైన ప్రకటన జారీ చేయాలని పాగోడు సర్పంచి మన్మథరావు సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ సచివాలయం నిర్మాణం పూర్తి అయినప్పటికీ బిల్లు చెల్లించలేదని జోనంకి సర్పంచి రమణమ్మ పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మెండ విజయశాంతి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తర్ర బలరాం, మండల ఉపాధ్యక్షుడు తంగి మురళీకృష్ణ, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దారు జె.రామారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: రావిచెంద్రి కూడలి వద్ద రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చిన్నకొల్లివలస గ్రామానికి చెందిన పట్టా ముఖలింగం అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

ఆటో బోల్తాపడి బాలుడికి..

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం శోభ కూడలి వద్ద సున్నాపురం వైపు వెళ్తున్న లగేజీ ఆటో బుధవారం అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో ఆటోలో ఉన్న బాలుడు బి.యశ్వంత్ గాయపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అబాకస్ పోటీల్లో ప్రతిభ

నరసన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో స్థానిక గీతాంజలి పాఠశాల విద్యార్థిని నేతింటి యక్షిత మొదటి స్థానం సాధించింది. నరసన్నపేట సమీపంలోని ఓ కల్యాణ మండపంలో బుధవారం విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ కోటిబాబు అభినందించారు.

రైతులతో కలెక్టర్ సమావేశం

సారవకోట, న్యూస్‌టుడే: బుడితి రైతు సేవా కేంద్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ రైతులతో బుధవారం సమావేశమయ్యారు. ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సేంద్రియ సాగుపై అధికారులు అవగాహన కల్పించాలని పీఏసీఎస్ సభ్యుడు బోర ధనంజయనాయుడు కోరారు. రబీ కోసం కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయాధికారులకు కలెక్టర్ సూచించారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, మండల ప్రత్యేకాధికారి ఎం.లోకనాథం, ఎంపీడీవో మోహన్‌కుమార్, తహసీల్దార్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి జి.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా నక్క రామారావు, అధ్యక్షుడిగా సనపల డిల్లీశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పాలపర్తి చిన్నారావు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యవర్గంతో ప్రతిజ్ఞ చేయించారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు

టెక్కలి పట్టణం(నందిగాం), కోటబొమ్మాళి, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: నందిగాం మండలం లఖిదాసుపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. విజేతలకు మాజీ సర్పంచి మాదిన లోకనాథం, ప్రధానోపాధ్యాయుడు చిలుకు కృష్ణారావు బహుమతులు అందజేశారు. పోటీల నియోజకవర్గ ఇన్‌ఛార్జి నాగళ్ల రమేష్ పాల్గొన్నారు. ★కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల బాలికలు కబడ్డీలో జూనియర్ విభాగంలో ప్రథమస్థానం, ఖోఖోలో సీనియర్ విభాగంలో ద్వితీయస్థానం సాధించారు. బాలురు జూనియర్ విభాగంలో ఖోఖోలో ద్వితీయస్థానం దక్కించుకున్నారు. ★ ఎల్ఎన్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలను మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి ప్రారంభించారు.

లఖిదాసుపురంలో కబడ్డీలో తలపడుతున్న బాలికలు

వేగ నియంత్రణ తప్పనిసరి

నరసన్నపేట, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులకు వేగ నియంత్రణ తప్పనిసరని రవాణా శాఖ టెక్కలి ఎంవీఐ డి.సంజీవరావు సూచించారు. నరసన్నపేట పరిధిలో పాఠశాల బస్సులను బుధవారం ఆయన పరిశీలించారు. నిబంధనలు అతిక్రమిస్తే నోటీసులు జారీ చేస్తామన్నారు.

మందుబాబులకు జరిమానా

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి టెక్కలి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ యు.మాధురి రూ.10వేలు చొప్పున జరిమానా విధించినట్లు మెళియాపుట్టి ఎస్సై పి.రమేష్‌బాబు బుధవారం తెలిపారు. మరో ఐదుగురికి రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు పేర్కొన్నారు.

నవతల- శ్రీముఖలింగం రోడ్డు అభివృద్ధికి రూ.4.35 కోట్లు

హిరమండలం, న్యూస్‌టుడే: నవతల- శ్రీముఖలింగం రహదారి అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.4.35 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గోవిందరావు తెలిపారు. బుధవారం మండలంలోని ఎం.అవలంగి గ్రామం వద్ద పనులు చేపట్టేందుకు ఆయన శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ సభ్యుడు బుచ్చిబాబు, తెదేపా మండలాధ్యక్షుడు ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గోవిందరావు, చిత్రంలో నాయకులు, అధికారులు

టెక్కలి పట్టణం: క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రం అందిస్తున్న సివిల్ జడ్జి నిర్మల

దివ్యాంగుల హక్కుల్ని కాపాడాలి

టెక్కలి పట్టణం, మెళియాపుట్టి, జలుమూరు, సారవకోట, న్యూస్‌టుడే: దివ్యాంగుల హక్కుల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహించారు.

పేరుకే మేజర్.. అభివృద్ధిలో బేజార్

– న్యూస్‌టుడే, హిరమండలం

హిరమండలం పేరుకే మేజర్ పంచాయతీ అయినా కానీ అభివృద్ధిలో మైనర్ పంచాయతీ కంటే దారుణంగా పరిస్థితి మారింది. పంచాయతీలో 16 వార్డుల్లో 18 వేలకు పైగా జనాభా ఉన్నారు. ప్రజల అవసరాలకు తగిన సౌకర్యాలు, వసతులు లేవు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా సమస్యలు మాత్రం తీరడం లేదు. పంచాయతీలోని వనరులను వినియోగంలోకి తీసుకురాలేక పోతున్నారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కోవెల వీధిలో పేరుకుపోయిన వ్యర్థాలు

నిరుపయోగంగా వదిలేశారు

★ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో అలికాం- బత్తిలి రహదారి పక్కన దశాబ్దాల క్రితం జన్మభూమి నిధులతో మార్కెట్ భవనం నిర్మించారు. దీనిని చిన్న చిన్న దుకాణాలుగా విభజించి చిరు వ్యాపారులకు అప్పగించారు. వారు దాన్ని వినియోగించకుండా ఏబీ రహదారికి ఇరువైపులా దుకాణాలు నిర్వహిస్తున్నారు. దీంతో మార్కెట్ భవనంలో చెత్త పేరుకుపోయి నిరుపయోగంగా మారింది. చుట్టుపక్కల నివాసితులు దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ భవనంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి లీజుకు ఇస్తే పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

★ మోనింగివాని చెరువు పక్కన ఉన్న పాత బస్టాండు భవనం ఉపయోగంలో లేదు. శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేసి, వాణిజ్య సముదాయాలు నిర్మిస్తే మేలు జరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

★ పాత బస్టాండు ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనం గదులు నిరుపయోగంగా మారాయి. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

★ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే రహదారిలో కుష్ఠువ్యాధి నియంత్రణ ఆసుపత్రి భవనం వినియోగానికి దూరమైంది. విలువైన స్థలం కబ్జాకు గురవుతోంది. ఇక్కడ గోదాములు నిర్మిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

సమస్యలను పంచాయతీ పాలకవర్గ సమావేశంలో చర్చించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. పాత బస్టాండు భవనం స్థానంలో కొత్తగా వాణిజ్య సముదాయం నిర్మించేందుకు నిధుల మంజూరుకు ప్రతిపాదనలు చేశాం. వంశధార జలాశయం నిర్మాణం వల్ల చాలా గ్రామాలు ఖాళీ అవడంతో మేజర్ పంచాయతీకి ఆదాయ వనరులు తగ్గాయి.

– కాళీప్రసాదరావు, ఎంపీడీవో, హిరమండలం

వర్షానికి చెరువులా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం

మెనూ పాటించాలి

విద్యార్థుల కోసం వండిన కూరను పరిశీలిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే ఆహారంలో మెనూ తప్పనిసరిగా పాటించాలని కోటబొమ్మాళి ఇన్‌ఛార్జి ఎంపీడీవో కిల్లారి నారాయణరావు, ఎంఈవో డబీరు గోవిందరావు పేర్కొన్నారు. స్థానిక మహాత్మా జ్యోతీరావ్ పులే పాఠశాలను బుధవారం వారు ఆకస్మికంగా సందర్శించారు. 219 మంది విద్యార్థులు కోసం కూర తక్కువ వండటంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఒక విద్యార్థికి 130 గ్రాములు పెట్టాలి.. ఇది సరిపోతుందా అని ప్రిన్సిపల్ వెంకటలక్ష్మిని అడిగారు. స్టాక్ రిజిస్టర్‌లో దిద్దుబాట్లను గుర్తించారు. డిప్యూటీ వార్డెన్ బేబీకుమారి, సహాయ ప్రిన్సిపల్ రాంబాబు ఉన్నారు.

పరిశోధన పత్రానికి పేటెంట్

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.సతీష్‌కుమార్ పరిశోధన పత్రానికి పేటెంట్ హక్కులు లభించాయని ప్రిన్సిపల్ టి.గోవిందమ్మ తెలిపారు. 'స్మార్ట్ సిటీల్లో సుస్థిరమైన ఎలక్ట్రిక్ వాహన పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత పర్యవేక్షణ' అంశంపై ఈయన పరిశోధన చేశారు. సహ అధ్యాపకులు అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం



(c) eenadu

శ్రీకాకుళం

●శ్రీకాకుళం ●ఆమదాలవలస ●ఎచ్చెర్ల

ఎచ్చెర్ల నియోజకవర్గంలో సమస్యలా?

నేడే డయల్ యువర్ ఎమ్మెల్యే

ఎచ్చెర్ల నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులా, రహదార్లు అసంపూర్తిగా ఉన్నాయా, మౌలిక వసతుల సమస్య వేధిస్తోందా, రెవెన్యూ సమస్యలు పీడిస్తున్నాయా, అర్హత ఉన్నా.. సంక్షేమపథకాలు అందడం లేదా? సాగునీటి సమస్యలా ఏదైనా.. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు దృష్టికి తీసుకెళ్లే అవకాశం 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల్లో సమస్యలు నేరుగా తెలిపి పరిష్కారం పొందొచ్చు. నిర్దేశించిన సమయంలో కింద సూచించిన నంబరుకు ఫోను చేయడమే.

● తేదీ 04-12-2025 (గురువారం) ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు

సంప్రదించాల్సిన నంబరు: 94417 07625, 98662 29477

తెరపై ఈనాడు

● మారుతి: బిజినెస్ మేన్ ● కిన్నెర : ప్రేమంటే ● కీర్తన: జనతా బార్ ● కీర్తిక: స్కూల్ లైఫ్ ● ఎస్వీసీ(రామలక్ష్మణ): గర్ల్ ఫ్రెండ్ ● సూర్యమహల్: రాజు వెడ్స్ రాంబాయి ● సరస్వతి : ఆంధ్రా కింగ్ తాలూకా – న్యూస్‌టుడే,పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

★ సమస్య: పుర పరిధిలోని మూడో వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం ప్రస్తుతం పనిచేయడం లేదు. -గణపతి, స్థానికుడు సమాధానం: పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. -రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

★ సమస్య: పట్టణంలోని రైల్వేస్టేషన్, ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద కుక్కలు సంచారం అధికంగా ఉండటంతో ప్రయాణికులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - జనార్దనరావు, స్థానికుడు సమాధానం: కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం. -జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆటకు దూరం.. కానరాని మైదానం

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం. కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తే పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు.

బాల్యం నుంచే పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించేలా ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వర్షం పడితే తోలాపి ఉన్నత పాఠశాల మైదానం దుస్థితి

● నియోజకవర్గంలో 284 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 103 బడుల్లో మైదానాలు ఉన్నప్పటికీ అరకొర వసతులతో కనిపిస్తున్నాయి. గడ్డి పెరగడం, రాళ్లు, మట్టి దిబ్బలు ఉంటున్నాయి. కొన్ని చోట్ల లోతట్టుగా ఉండటంతో వర్షానికి నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఆడుకునే అవకాశం ఉండటం లేదు.

● పొందూరు మండలంలో తోలాపి ఉన్నత పాఠశాలలో మైదానం అధ్వానంగా ఉంది. చిన్నపాటి వర్షం కురిసినా చెరువు తలపిస్తోంది. మిగతా పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆమదాలవలస మండలంలోనే పలు గ్రామాల్లోనూ అదే దుస్థితి.

● సరుబుజ్జిలి మండలంలో గోనెపాడు, చిగురువలస, బప్పడాం, కొండవలస, పాలవలస తదితర గ్రామాల్లో పాఠశాలల్లో ఆటస్థలాలు లేవు. బూర్జ మండలంలోని బడుల్లో స్థలాలు లేక, ఉన్న వాటిలో సౌకర్యాలు కానరాక విద్యార్థులు పూర్తిగా ఆసక్తి కోల్పోతున్నారు.

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు

మండలం	పాఠశాలలు	మైదానాలు లేనివి
పొందూరు	69	36
ఆమదాలవలస	99	60
సరుబుజ్జిలి	53	43
బూర్జ	63	42

సమస్యను ఉన్నతాధికారులకు నివేదించాం

పాఠశాలల్లో ఉన్న మైదానాలు, ఇబ్బందులు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించాం. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించే విధంగా చర్యలు తీసుకుంటాం.

– ఆర్.విజయకుమారి, డిప్యూటీ డీఈవో, శ్రీకాకుళం

జాతీయ పోటీలకు రెజ్లర్లు ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన నలుగురు రెజ్లర్లు ఈనెల 11,12 తేదీల్లో గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా నుంచి బుధవారం చిత్తూరులో నిర్వహించిన సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్న ఎల్.సాగర్ (70), కె.సూర్య (74), పి.నితీష్ యాదవ్(92) కిలోల విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించగా.. బి.తేజేశ్వరరావు(65) కాంస్య పతకం పొందాడు. క్రీడాకారులను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి కోదండరామన్న, శిక్షకులు గోవిందరావు అభినందించారు.

చరవాణిపై తమదైన వాణి వినిపించారు

శ్రీకాకుళం నగరం బలగ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసపోటీల్లో పాల్గొన్నారు. మితిమీరిన వినియోగం చేటు చేస్తుందని పరిజ్ఞానం కోసం పరిమితంగా చరవాణి వాడుకోవాలని తమదైన వాణి వినిపించారు. వై.కృపారాణి(10వ తరగతి), కె.లోహిత్‌కుమార్(8వ తరగతి), ఎం.యశ్వంత్‌కుమార్(10వ తరగతి) ఉత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు రామనాథం, ఉపాధ్యాయులు త్రినాథరావు విజేతలను అభినందించి బహుమతులు అందించారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కనీస వేతనం చెల్లించకపోతే చర్యలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: కనీస వేతనం చెల్లించకపోతే చర్యలు తప్పవని సహాయ కార్మిక అధికారి ఎం.నీల భానుబాబు తెలిపారు. బుధవారం జిల్లాలోని పలు దుకాణాలు, ఫిల్లింగ్ స్టేషన్లలో పని చేస్తున్న కార్మికులకు ఉప కార్మిక కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు కనీస వేతనాలు ఇచ్చామని, ఈ శ్రమ్ కార్డులు అందజేశామని చెప్పారు. దస్త్రాలు సక్రమంగా నిర్వహించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

సీసీ కాలువలేవీ..

శ్రీకాకుళం నగరంలోని రామలక్ష్మణ కూడలి సమీపంలోని బ్యాంకర్స్ కాలనీలో సీసీ కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షం కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండిపోతోందని వాపోతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఈఈ బి.శ్రీనివాసులను వివరణ కోరగా నిధుల లభ్యత ఆధారంగా సీసీ కాలువలు నిర్మిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పేరుకుపోయిన నిర్లక్ష్యం..

ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యుల పేట ప్రభుత్వ పాఠశాల సమీపంలో పనికిరాని మొక్కలు తొలగించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు చెబుతున్నారు. గత కొంత కాలంగా మొక్కలు పేరుకుపోవడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని సర్పంచి బొడ్డేపల్లి గౌరీపతి పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

రోడ్డెక్కుతున్నా చూడరా..

పొందూరులో అగ్రహారం వీధిలోని మంచినీటి ట్యాంకు వద్ద రెండు వారాలుగా సాంకేతిక లోపాలతో తాగునీరు రోడ్డు మీదకు ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తాగునీరు సురక్షితమేనా..?

జి.సిగడాం మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో గతంలో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిల పైపులైన్లు మురుగు కాలువల్లో దర్శనమిస్తున్నాయి. దీంతో తాగునీరు కలుషితం అవుతోందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల సీసీ రహదారుల నిర్మాణం చేపట్టడంతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

వృథా.. పట్టదా!

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని కిల్లిపాలెం రక్షిత మంచినీటి సరఫరా ప్రధాన పైపులైను పాడైంది. దీంతో కొద్ది రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో తాగునీరందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, ఈఈ బి.శ్రీనివాసులను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పంటమార్పిడితో ఆర్థిక ప్రయోజనం

గార: రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు కాటా చీటీలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

గార, శ్రీకాకుళం గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: ఎప్పుడూ ఒకే రకమైన పంట వేయడం వల్ల దిగుబడి తగ్గడమే కాక ఆర్థిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, పంట మార్పిడితో మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా బలపడవచ్చని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం రామచంద్రాపురం రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వ్యవసాయశాఖ డి.డి. కె.త్రినాథస్వామి, ఏడీ బగ్గు రజని, వివిధ విభాగాల అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు. ●జి.సిగడాంలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ప్రారంభించారు. ● శ్రీకాకుళం గ్రామీణం మండలం నైరలో గ్రామంలో జరిగిన కార్యక్రమానికి బీఆర్ఆర్ వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ రవీంద్రబాబు, సర్పంచ్ అరవల రాంప్రతాప్, మాజీ సర్పంచ్ కృష్ణమోహన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

చరవాణిలో వివరాలను చూపిస్తూ చిన్నారికి అవగాహన కల్పిస్తున్న డీఈవో రవిబాబు

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని నందికొండ ప్రాథమిక పాఠశాలను ఆయన బుధవారం సందర్శించారు. పలు దస్త్రాలను పరిశీలించారు. ఎంఈవోలు-1,2 డి.బాలరాజు, కె.శ్రీనివాసరావు, సీఆర్ఎంటీలు బెండి చిన్నారావు, అంబటి రోహిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి నిధులు

సరుబుజ్జిలి: మండలంలోని తెలికిపెంట గ్రామంలో శ్రీరామాలయం నిర్మాణానికి రూ.40 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు తెలిపారు. ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించాలని గ్రామ ప్రజలతో కలిసి ఇటీవల ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. స్థానిక సర్పంచి నందివాడ రాజ్యలక్ష్మి, గ్రామస్థులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి స్థలంపై తగాదా

రణస్థలం, న్యూస్‌టుడే : మండలంలోని కృష్ణాపురంలో ఇంటి స్థలం కోసం తగాదా పడి కొట్లాటకు దిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆ గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసరావు, ముల్లు రామకృష్ణ ఇంటి స్థలం కోసం బుధవారం గొడవకు దిగారు. అనంతరం ఇరువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూటమితో దివ్యాంగులకు భరోసా

కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని వక్తలు అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలు చేపట్టారు. దివ్యాంగ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం,బూర్జ, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి, జి.సిగడాం

ఆమదాలవలస: ర్యాలీలో ఎంఈవో రాములు తదితరులు

ఖాజీపేటలో మనీషాకు ఆర్థిక సాయం చేస్తున్న లయన్స్‌క్లబ్ హర్షవల్లి ప్రతినిధులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: పాత జాతీయరహదారిపై ఎచ్చెర్ల మండలం పోలీసు క్వార్టర్స్ వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. లావేరు మండలం పెద్దలింగాలవలస గ్రామానికి చెందిన చందన గణేష్, బీఆర్ఏయూలో బీటెక్ ఆఖరు సంవత్సరం చదువుతున్న పాలిశెట్టి చందు ద్విచక్రవాహనంపై ఎచ్చెర్ల నుంచి శ్రీకాకుళం వైపు వస్తూ ఏఆర్ కార్యాలయం వద్ద రహదారి విభాగినిని బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో ద్విచక్రవాహనం టైర్ పేలి రోడ్డుపై ఇద్దరూ కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే వారిని శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గణేష్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు వివరాలు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లా మోర్చాలకు అధ్యక్షుల నియామకం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ జిల్లా మోర్చాలకు అధ్యక్షుల నియామకం జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది. పార్టీకి సంబంధించి డా.పైడి సింధూర (మహిళా మోర్చా), లక్కోజు ధర్మారావు (ఓబీసీ మోర్చా), కిల్లి లక్ష్మణరావు (కిసాన్ మోర్చా)లను నియమించారు. వీరిని సత్కరించి నియామక పత్రాలు జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు అందజేశారు. నాయకులు అట్టాడ రవిబాబ్జి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కొండయ్య మృతికి సంతాపం

శ్రీకాకుళం నగరం, ఆమదాలవలస పట్టణం: జిల్లా సీఐటీయూ వ్యవస్థాపకుల్లో ఒకరైన మెట్ట కొండయ్య మృతి పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవీ నాగేశ్వరరావు, సీహెచ్ నరసింగరావు బుధవారం సంతాపం తెలిపారు. కార్మికుల కోసం కొండయ్య చేసిన సేవలు వెలకట్టలేనివని వారు కొనియాడారు. ఆమదాలవలసలో ఆయన మృతదేహానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, నాయకులు నివాళులర్పించారు.

చింతాడ రవికుమార్‌పై ఫిర్యాదు

ఆమదాలవలస పట్టణం: వైకాపా నాయకుడు చింతాడ రవికుమార్‌పై తెదేపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత కొన్ని నెలలుగా ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై అనవసర ఆరోపణలు చేస్తూ, ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగేలా చింతాడ రవి కుమార్ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు నూక రాజు, పట్టణ అధ్యక్షుడు మురళీధరరావు, తమ్మినేని గీతాసాగర్ పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకులను ఆదుకోండి

రణస్థలం,: క్షేత్ర సహాయకులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.అమ్మన్నాయుడు అన్నారు. ఉపాధి క్షేత్ర సహాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

స్థల దాతకు సన్మానం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలోని దండివీధిలోని రహదారి నిర్మాణం కోసం స్థలాన్ని శంబుమహంతి వెంకటగిరి దానం చేశారు. ఆయన్ను ఏపీ కనీస వేతనాల కమిటీ సభ్యుడు విభూది సూరిబాబు బుధవారం సత్కరించారు. ఖరీదైన స్థలాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

బూర్జ: బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల అన్నారు. బూర్జ మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారుల కుటుంబాలకు రూ.6 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మార్క్‌ఫెడ్ డైరెక్టరు ఆనెపు రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు వావిలపల్లి సీతారాంబాబు పాల్గొన్నారు.

మనోవికాస కేంద్రం సందర్శన

పాతబస్టాండ్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు బుధవారం శ్రీకాకుళంలోని బెహరా మనోవికాస కేంద్రాన్ని సందర్శించారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని కేంద్రంలోని చిన్నారులతో మాట్లాడి మిఠాయిలు అందించారు. సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది జి.ఇందిరాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను అడ్డుకోవడం తగదు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రజా ఉద్యమాలను ప్రభుత్వం అడ్డుకోవడంతో పౌరుల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. నగరంలోని సుందరయ్య భవన్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.వెంకటరమణ, వామపక్ష నేతలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు. పొందూరు మండలం కింతలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నారీశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు సక్రమంగా ఉంచాలి

ఆమదాలవలస గ్రామీణం : సచివాలయాల్లో దస్త్రాలు సక్రమంగా ఉంచాలని మండల సచివాలయాల అధికారి రామ్మోహన్ అన్నారు. మండలంలోని సైలాడ పంచాయతీ సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. కార్యదర్శులు బగాతి నాగరాజు, మాజీ సర్పంచి జోగి చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

నీటి తొట్టె.. అలంకారప్రాయమే..!

– న్యూస్‌టుడే, బూర్జ

ఉపాధి పథకం ద్వారా పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామాల్లో నీటి తొట్టెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు 8 నెలల కావొస్తున్నా ఇంకా పలుచోట్ల పూర్తిస్థాయిలో పనులు పూర్తికాలేదు. మిగతా గ్రామాల్లో నిర్మించినవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఒక్కో తొట్టె నిర్మాణానికి రూ.34 వేలు కేటాయించారు. బిల్లులు మంజూరుకాక పోవడంతో గుత్తేదారులు ఇబ్బందులు పడుతున్నారు.

అధికారుల అలసత్వంతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు

★ గ్రామాల శివారులో, ప్రధాన రహదారులకు అనుకుని చేపట్టిన నిర్మాణాల్లో పలు తొట్టెలకు రంగులు వేయలేదు. కొన్నిచోట్ల అరకొర పనులతో వదిలేశారు. పలు గ్రామాల్లో తొట్టెల్లో నీటిని నింపేలా పైపులైన్ల సౌకర్యం లేక రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

★ ఉన్నత అధికారుల పరిశీలన మేరకు సమీప ఇళ్లల్లో బోర్ల నుంచి పైపుల ద్వారా తొట్టెలో నీటిని నింపినా.. శాశ్వతంగా తొట్టెల్లో నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.

పీఎల్‌దేవిపేట వద్ద వృథాగా నీటి తొట్టె

ఆమదాలవలస నియోజకవర్గం వివరాలు

మండలం	మంజూరైనవి	పూర్తి చేసినవి
బూర్జ	21	21
ఆమదాలవలస	30	21
పొందూరు	29	22
సరుబుజ్జిలి	16	16

చర్యలు తీసుకుంటాం..

గ్రామాల్లో పశువుల దాహార్తిని తీర్చేవిధంగా చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తాం. పూర్తయిన తొట్టెల్లో నీటితో నింపేలా స్థానిక సిబ్బందికి సూచిస్తాం. నీటి సౌకర్యం లేని చోట పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నాం. గుత్తేదారులకు బిల్లులు చెల్లింపుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- రవి, లక్ష్మీనర్సమ్మ, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు
నాలుగు మండలాల ఏపీవోలు

ఈనాడు
తిరుపతి
గురువారం డిసెంబరు 4, 2025

దిత్వా దడ.. జనం గడగడ

నాయుడుపేట మండలం కాపులూరు ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థుల అవస్థలు

కోట మండలం విద్యానగర్ ఉపకేంద్రంలో నీరు

రాత్రి 8 గంటల వరకు వర్షపాతం నమోదు (మి.మీ.లలో)
- తొట్టంబేడు: 93.04
- ఏర్పేడు: 76.06
- ఓజిలి: 72.02
- శ్రీకాళహస్తి: 71.06
- దొరవారిసత్రం: 65.08
- సూళ్లూరుపేట: 65.04
- పెళ్లకూరు: 61.04
- సత్యవేడు: 57.00

దిత్వా తుపాను ధాటికి చిట్టమూరు, తడ, చిల్లకూరు, పెళ్లకూరు, కోట వంటి తీర ప్రాంతాలు చివురుటాకులా వణికాయి. గత అయిదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు ఏకమయ్యాయి. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. తడ మండలంలో దాదాపు 850 ఎకరాల మేర వరి పంట నీట మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. చేనిగుంట, గ్రద్దగుంట, కొండూరు, కాదలూరు, మాంబట్టు, వెండ్లూరుపాడు, పాములమిట్ట, కారిజాత, వాటంబేడు పంచాయతీల్లోని పొలాలు ముంపులో చిక్కుకున్నాయి. పెరివయవట్టు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలోకి నీరు రావడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. గోడకూలి రేణుకమ్మ(59) మృతి చెందిన ఘటన బుధవారం తొట్టంబేడు మండలంలోని కాసరంలో చోటుచేసుకుంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రేణుకమ్మ నివాసముంటున్న పూరిగుడిసె మట్టిగోడలకు తేమచేరడంతో కుప్పకూలింది. రేణుకమ్మ శిథిలాల కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

తడ మండలం కొండూరు వద్ద నీట మునిగిన పొలాలు

- శ్రీకాళహస్తి వద్ద స్వర్ణముఖి నదికి భారీఎత్తున వరదనీరు చేరుతోంది. ప్రస్తుతం ఆనకట్ట వద్ద 13,500 క్యూసెక్కుల ప్రవాహ ఉద్ధృతి కొనసాగుతోంది. కేవీబీపురంలోని కాళంగి జలశయానికి భారీగా వరదనీరు చేరుతుండటంతో ఏడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

తడ మండలం కారిజాత చెరువుకు గండిపడింది. గురువారం జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కలెక్టర్ డా.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడులు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే బృందం

వాకాడులో శివాలయంలోకి చేరిన వరద

విందూరులో ఆటోపై కూలిన విద్యుత్తు స్తంభం

కాళంగి నది వద్ద నిలిచిన రాకపోకలు

ఆకలి తీర్చి.. దప్పిక మరచి..!

- మధ్యాహ్న భోజన వేళ విద్యార్థులకు ఇక్కట్లు
- ఆరుబయట వంటతో అన్నంలోకి దుమ్ము, ధూళి

రేణిగుంట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన అన్నం గడ్డలుగా ఉంది. సాంబారు బాగానే ఉంది. వర్షం వస్తే వరండాలోకి నీరు చేరుతోంది. దీంతో తరగతి గదిలో కూర్చుని తినాల్సి వస్తోంది. పాఠశాల మధ్యలో ఉన్న ఖాళీ ప్రదేశం బురదమయమవుతోంది.

పాఠశాలలకు వచ్చే చిన్నారులు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని మరింత మెరుగుపరిచింది. రోజూ మెనూను సక్రమంగా అమలు చేస్తున్నారు. ఎంఈవో-2లు రోజూ పర్యవేక్షిస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా అడపాదడపా అన్నం గట్టిగా ఉండటం, ముద్దగా తయారవుతోన్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. కొన్నిచోట్ల రక్షిత నీటిశుద్ధి యంత్రాలు లేకపోవడం, మరమ్మతులకు గురవ్వడం, వంట చేసే ప్రదేశాలు శుభ్రంగా లేనందున విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని చోట్ల స్థలాభావంతో ఆరుబయటే వండుతున్నారు. ఫలితంగా దుమ్ము ధూళి చెలరేగి వంటల్లో పడుతున్నాయి.

పరిశీలన

- తిరుపతి జిల్లాలోని పాఠశాలలు: 2,259
- విద్యార్థులు: 1,45,605 మంది

మరమ్మతులు చేస్తేనే..

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ప్రధానంగా ఆర్వో ప్లాంట్లు లేకపోవడమే సమస్యగా మారింది. వైకాపా హయాంలో 'నాడు-నేడు' కింద తొలి, రెండో విడత పనులు చేపట్టిన పాఠశాలల్లో వీటిని అమర్చినా నిర్వహణ కరవైంది. దీంతో అవి మూలకు చేరాయి. సంబంధిత ఏజెన్సీలకు ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇచ్చినా బాగు చేయడానికి ముందుకు రావడం లేదు. పలుచోట్ల ఉపాధ్యాయులే కొంత మొత్తం వేసుకుని మరమ్మతులు చేయిస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో అలాగే వదిలేయడంతో విద్యార్థులు బయటి నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. పలువురు మధ్యాహ్న సమయంలో పాఠశాలను వదిలి ఇళ్లకు వెళుతున్నారు. కుప్పం, పలమనేరు, శ్రీకాళహస్తి, గూడూరు, సత్యవేడు నియోజకవర్గాల్లో ప్రధానంగా మరమ్మతులు చేయాలి.

వర్షమొస్తే అంతే

జిల్లాలోని దాదాపు 30 శాతం పాఠశాలలకు సరిపడా వంట గదుల్లేవు. ఆరుబయటే వండుతున్నారు. ఇలాంటి చోట వర్షం వచ్చినప్పుడు అవస్థలు ఎదురవుతున్నాయి. పలమనేరు, పుంగనూరు, సత్యవేడు, చంద్రగిరి నియోజకవర్గాల్లో ఈ దుస్థితి అధికంగా ఉంది. కొన్ని చోట్ల వరండాలూ సరిగ్గా లేనందున చెట్ల కింద తినాల్సి వస్తోంది.

ఈనాడు- తిరుపతి, న్యూస్‌టుడే బృందం

ఒడిసిపట్టి.. ఒడిలో నింపి..

ఏర్పేడులోని తిరుపతి ఐఐటీ ఆవరణలోని చెరువులు ఇవి. వర్షాకాలంలో కొండల్లోంచి జాలువారే ఊట జలాలు వృథా కాకుండా కాలువల ద్వారా ఇక్కడి నీటి వనరుల్లోకి చేరేలా చేశారు. ఏకంగా 8.37 కోట్ల లీటర్ల నీటి లభ్యతకు వీలయ్యేలా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఊటజలాలతో ఇక్కడి చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి, ఏర్పేడు

715 మందికి జేఈఎల్‌ఎంలుగా ఉద్యోగోన్నతి

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న జేఎల్‌ఎం-2(ఎనర్జీ అసిస్టెంట్లు)లకు శుభవార్త. విద్యుత్ సంస్థల్లో విలీనం చేస్తూ జేఈఎల్‌ఎంలుగా ఉద్యోగోన్నతి కల్పించి విద్యుత్ శాఖలో విలీనం చేస్తూ బుధవారం ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తాజా ఉత్తర్వులతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 715 మంది, జిల్లాలో 352 మంది ఉద్యోగోన్నతి పొందారు. వీరికి ఎస్పీడీసీఎల్ ఉద్యోగులకు వర్తిస్తున్న సర్వీసు నిబంధనలన్నీ వర్తింపజేస్తారు. తమకు ఉద్యోగోన్నతి కల్పించి సంస్థలో విలీనం చేసినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు.

అయ్యో.. మకనా

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ వేంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో బుధవారం 25 ఏళ్ల వయసున్న మకనా ఏనుగు చికిత్స పొందుతూ మృతి చెందింది. గత నెల 30 తేదీన చిత్తూరు పశ్చిమ రేంజ్ పరిధి పరదరామి రిజర్వ్ ఫారెస్ట్‌లోని గుడ్డివాని చెరువు సమీపంలో తీవ్రంగా గాయపడి, కదల్లేని స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం జూ పార్కుకు తరలించారు. మెరుగైన వైద్యం అందించినా కోలుకోలేదని క్యూరేటర్ సెల్వం తెలిపారు. పోస్ట్ మార్టమ్ నివేదిక ప్రకారం.. ఏనుగు తన గుంపులో జరిగిన పోరాటం (ఇన్ ఫైటింగ్) కారణంగా గాయపడిందని, గుంటలో పడిపోయి ఎక్కువసేపు నీటిలో ఉండటంతో అంటువ్యాధికి గురైందని తెలిపారు. తుంటి (హిప్) కాడో-వెంట్రల్ డిస్‌లొకేషన్, మూత్రాశయంలో చీము ఏర్పడటంతో రక్తం విషపూరితమై ఏనుగు మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు.

ఏనుగు కళేబరం

పాసా.. ఫెయిలా.. చెప్పండి సారూ..!

ఎస్వీయూ డిగ్రీ ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షలు జరిగి ఎనిమిది మాసాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఫలితాలు విడుదల చేయకపోవడం గమనార్హం. మరోవైపు ఈ నెల 9 నుంచి 3, 5 సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి.

ఈ నేపథ్యంలో మొదట రాసిన పరీక్షల్లో పాసయ్యామా.. లేదా అనే సందిగ్ధత విద్యార్థుల్లో నెలకొంది.

సాధారణంగా పరీక్షలు నిర్వహించిన 45 నుంచి 60 రోజుల్లోగా ఫలితాలు వెల్లడించాలి. గరిష్ఠంగా 75 రోజులు. తరువాత సప్లిమెంటరీకి అవకాశం కల్పిస్తారు.

పరీక్షలు నిర్వహించిన తేదీలు (2,4 సెమిస్టర్లు): ఏప్రిల్ 23 నుంచి 30 వరకు
పరీక్షలు రాసింది: సుమారు 24 వేల మంది

అస్తవ్యస్తంగా నిర్వహణ

యూనివర్సిటీ పరీక్షల విభాగం అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలున్నాయి. సమర్థంగా పరీక్షలు నిర్వహించే అధికారులు లేకపోవడం.. అక్కడి సిబ్బందికి వీటిపై పట్టులేకపోవడంతో ఫలితాల విడుదలలో జాప్యం జరుగుతుందని సమాచారం. పరీక్షల విభాగంలో అదనపు సమయం పని చేస్తే వర్సిటీ అదనంగా డబ్బులు చెల్లిస్తోంది. కొంతమంది సిబ్బంది అదనపు సమయం పని చేసినట్లు చూపించి డబ్బులు జేబులో వేసుకుంటున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే ఫలితాల వెల్లడిలో జాప్యం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

త్వరలో వెల్లడిస్తాం: ఆచార్య నరసింగరావు, వీసీ

పరీక్షల విభాగం అధికారులతో మాట్లాడి జాప్యంపై ఆరా తీస్తా. త్వరలోనే ఫలితాలు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటా. లోపాలను సరిదిద్ది విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూస్తా.

హస్తకళ గ్రామానికి ఊపిరి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హస్తకళలకు కాణాచిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కేంద్రంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హస్తకళ గ్రామం (క్రాఫ్ట్ విలేజ్) ఏర్పాటుకు శ్రీకారం చుట్టాయి. వైకాపా హయాంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కేంద్రం నుంచి నిధులు సమకూరినా, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వని కారణంగా పనులు ప్రారంభించిన ఏడాదిన్నరకే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆగిపోయాయి.

శ్రీకాళహస్తి కలంకారీతో పాటు ఇక్కడి కొయ్యబొమ్మలకు గుర్తింపు ఉంది. ఏర్పేడులోని మాధవమాల, పాపానాయుడుపేట, కేవీబీపురంలోని కర్లపూడి, బీఎన్‌కండ్రిగలోని పల్లమాలతో పాటు తిరుపతి గ్రామీణ ప్రాంతాల్లో వెదురుతో చేసే వస్తువులకు డిమాండ్ ఉంది. చేనేత వస్త్రాలకు గుర్తింపు లభిస్తోంది. పర్యాటకుల ఆసక్తికి తగ్గట్టుగా హస్తకళల గ్రామం (క్రాఫ్ట్ విలేజ్) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ప్రారంభం కానున్న హస్తకళ గ్రామ భవన సముదాయం

- ప్రాజెక్టు: హస్తకళ గ్రామం
- మంజూరైన నిధులు: రూ.9.25 కోట్లు
- భవన నిర్మాణాలకు: రూ.7.55 కోట్లు
- తొలి విడత కేటాయింపు: రూ.4.77 కోట్లు
- ప్రాజెక్టు పరిధిలోని కళాకారులు: 10 వేల మందికిపైనే

'కూటమి' నిర్ణయంతో ఆశలు: హస్తకళా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో కళాకారుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర హస్తకళాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ ఇటీవల ఇక్కడి పనులు పరిశీలించారు. నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. 30 రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లు, ఉత్పత్తుల విక్రయాలకు 130 ఎంపోరియాలను అభివృద్ధి చేస్తున్నట్లు కళాకారులకు హామీ ఇచ్చారు. ఆడియో విజువల్ గది, శిక్షణ గదులతో పాటు పర్యాటకులు, హస్తకళాప్రియుల కోసం ఫుడ్‌కోర్టు తదితర వసతులు అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.

నిఘా ఏమైనట్టు..!

మళ్లీ మొదలైన దళారుల దందా

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులకు అడ్డుకట్ట పడటం లేదు. అడుగడుగునా నిఘా ఉన్నా వారిని పూర్తిస్థాయిలో నియంత్రించడంలో ఎలా విఫలమవుతున్నారో ఆ ముక్కంటికే తెలియాలి. దీనికితోడు ఆలయపరంగా తీసుకువచ్చిన నిబంధనలు దళారులకు సిరులు కురిపిస్తున్నాయి.

టికెట్లు లేకుండా దర్శనాలు

టికెట్లు లేకుండా దర్శనాలకు అనుమతించకూడదనే నిబంధన ఉంది. ప్రారంభంలో తూచా పాటించారు. ఐదుగురుంటే కనీసం మూడు రూ.200 టికెట్లు తీసుకుంటూ వచ్చారు. ఆ నిబంధన కాస్త అటకెక్కింది. దీంతో మళ్లీ సి'ఫార్సు' దర్శనాలు అధికమై పోయాయి.

'అంతరాలయం' కుదింపు

రద్దీ సమయాల్లో రూ.500 టికెట్‌లో అంతరాలయ దర్శనాలు అందుబాటులోకి తీసుకువచ్చారు. సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్న కారణంగా శని, ఆది, సోమవారాల్లో అంతరాలయ దర్శనాల సమయం కుదించారు. తద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం తగ్గి దళారులు బాగుపడ్డారు తప్ప ఒరిగింది లేదు. కుదింపు సమయంలో ఎవరినీ అంతరాలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించినా యథేచ్ఛగా ఉచితంగా జరిగిపోతున్నాయి.

క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న సామాన్య భక్తులు

సి'ఫార్సు'లకే పెద్దపీట..

సిఫార్సు దర్శనాలకు తీసుకెళ్లే వారి వివరాలు ఇదివరకు నమోదు చేసేవారు. దీంతో దళారులు, ఇతరులు కొంత భయపడుతూ వచ్చారు. భక్తులను మోసాలకు గురిచేసే దళారులను గుర్తించడం, పోలీసులకు అప్పగించడం, కౌన్సెలింగ్ ఇచ్చి మళ్లీ ఆలయ పరిసరాల్లో కనిపించకుండా ఉండేలా చర్యలు తీసుకుంటూ వచ్చారు. ఇప్పుడా పరిస్థితి వెతికినా కనిపించడం లేదు. దళారులను నియంత్రించలేకపోతున్నారు.

కన్నేసి.. పాగావేసి

ఆక్రమణలో 80 ఎకరాల ప్రభుత్వ భూమి

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: నాయుడుపేట చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భూస్వాములు రూ.12 కోట్లు విలువ చేసే 80 ఎకరాల ప్రభుత్వ భూములను దొరవారిసత్రం మండలంలోని వేణుంబాకలో ఆక్రమించుకున్నారు. గ్రామంలో రెవెన్యూ సర్వే నెంబరు 125లో 8.6, 128లో 9.7, 130లో 49, 143లో 15 ఎకరాల చొప్పున ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ భూముల పక్కన ఉన్న పట్టా భూములను కొందరు భూస్వాములు కొనుగోలు చేసి వీటిని ఆక్రమించుకున్నారు. కొందరు జామాయిల్ సాగు చేస్తున్నారు. మరికొంత మంది దుక్కి దున్ని సాగుకు సిద్ధం చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆక్రమణలు జరుగుతున్నా స్థానిక రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

ఆక్రమించుకున్న భూమిలో జామాయిల్ చెట్లు

నిరుపేదలకు పంపిణీ చేయాలి

భూస్వాములు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు వెలికితీసి గ్రామంలో సెంటు భూమిలేకుండా ఉన్న ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు పంపిణీ చేయాలి. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. – అమ్మద్దీన్, వేణుంబాక సాగునీటి సంఘం అధ్యక్షుడు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.– శైలకుమారి, తహసీల్దారు

రేపు తితిదే డయల్ యువర్ ఈవో

తిరుమల: తితిదే డయల్ యువర్ ఈవో కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 నుంచి 10 వరకు జరగనుంది. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు ఫోన్‌చేసి సందేహాలు, సూచనలపై మాట్లాడవచ్చన్నారు.

ఫోన్ నం 0877-2263261

104FM Tirupati
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

శబరిమల యాత్ర విషాదాంతం

తండ్రీకుమారుల దుర్మరణం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: అయ్యప్ప మాల ధరించి శబరిమలై యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకుమారులు దుర్మరణం పాలయ్యారు. బీఎన్‌కండ్రిగ మండలం కారణికి చెందిన కుర్ల నరేష్(32) వరదయ్యపాళెం మండలం ఇందిరానగర్ పంచాయతీ పద్మావతిపురంలో నివాసం ఉంటున్నారు. రెండు లారీలు నడుపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏటా అయ్యప్పమాల వేసుకొనే తను తండ్రి వేణు(55), చిన్న కుమార్తె చాతుర్య(9)లతో కలిసి సోమవారం కారులో శబరిమలైకు బయలుదేరారు. మంగళవారం ఉదయం దర్శనం అనంతరం తిరుగుప్రయాణంలో విషాదం చోటుచేసుకుంది. కేరళలోని తేని-దిండిగల్ మార్గంలో పెరియకుళం గ్రామం వడుగపట్టి బైపాస్ రోడ్డు వద్ద కారు అదుపుతప్పింది. పక్కనున్న కాజ్‌వేను ఢీకొట్టి గుంతలో పడింది. ఈ ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రగాయాల పాలైన వేణును స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. కుమార్తె చాతుర్య ప్రమాదం నుంచి బయటపడింది. డ్రైవరు మునితేజ కాళ్లు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు భక్తులకు తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నరేష్, వేణు (పాతచిత్రాలు)

తాళపత్ర దహనం.. దీపోత్సవ వైభవం


శ్రీజ్ఞానప్రసూనాంబిక సమేత సోమస్కందమూర్తితో పాటు బాలాదీపాల ఊరేగింపు

తమిళ కార్తికం, కృత్తికా నక్షత్రం పురస్కరించుకుని బుధవారం రాత్రి శ్రీకాళహస్తిలో నిర్వహించిన చొక్కాని ఉత్సవం కనులపండువగా సాగింది. ఆలయ ఆవరణలోని నగరి కుమారుల మండపం వద్ద చొక్కాని మానును ఏర్పాటు చేసి అగ్నికి ఆహుతి చేశారు. తాటిచెట్టు బెరడుకు పత్రాలను గూడుగా అమర్చి ముక్కంటి ఆలయం నుంచి తీసుకువచ్చిన బాలాదీపాలతో వాటిని వెలిగించారు. అనంతరం రక్షను తీసుకువచ్చి అంజి వినాయక స్వామి ఆలయం వద్ద కొలువుదీరిన ఉత్సవర్లకు పెట్టి ధూపదీప, నివేదనలు సమర్పించారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అగ్నికి ఆహుతి అవుతున్న తాళవృక్షం

10వ వర్ధంతి

మంచికి మారుపేరుగా నిలిచి, ప్రేమానురాగాలను పంచిన శ్రీమతి జి.స్వర్ణలత గారు మా నుండి దూరమై నేటికి 10 సం॥లు గడిచిననూ నీ మధురస్మృతులు మరువలేకున్నాము. నీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని మనసారా కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో..

శ్రీమతి జి.స్వర్ణలత
జననం: 24.05.1964 మరణం: 04.12.2015

ఇట్లు:
భర్త: డా॥ జి.సదాశివయ్య, M.D., Prof. of Medicine, Retd. Medical Superintendent SVRRGGH, Tirupati
Clinic: 6-1-74, వరదరాజనగర్, తిరుపతి. Cell: 85001 70074

కుమారుడు: జి.మురళీధర్, M.Tech
కుమార్తె: జి.భార్గవి, B.Tech (USA)
కోడలు: జి.ఇందిరాప్రీతి, MBA
అల్లుడు: ఎం.బాలపరమేశ్వరరావు, M.Tech (USA)
మనవరాలు: జి.లిషిక మీనాక్షి
మనుమడు: ఎం.నిర్వాన్

(c) eenadu

గురుతర బాధ్యత.. సేవలతో సార్థకత

నారాయణవనం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడమే కాదు.. సామాజిక సేవలతో పాఠశాల ప్రగతిలో భాగస్వాములు కావడం తమ గురుతర బాధ్యతగా భావిస్తున్నారు.. వృత్తికి అదే సార్థకత అని చాటి చెబుతున్నారు నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మనోహరి, బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దాసరి మునెయ్య.

విద్యార్థులు ప్రదర్శిస్తున్న కవుల చిత్రపటాలు

ప్రగతికి దారి.. సేవలో 'మనోహరి'

తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో మౌలిక వసతులకు తన సొంత నిధులు వెచ్చించడం, దాతల నుంచి సమీకరించడం ఆమె నైజం. నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మనోహరి ప్రతి విద్యా సంవత్సరం ఆరంభంలో విద్యార్థులకు రాత పుస్తకాలు, ఆటపరికరాలు, విద్యా ఉపకరణాలు అందిస్తున్నారు. గతంలో పనిచేసిన నింద్ర పాఠశాలకు విద్యార్థుల సమావేశ మందిరానికి రూ.1,12,000 వితరణగా అందించారు. పాలమంగళం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు నిర్మిస్తున్న భోజనశాలకు రూ.లక్ష వ్యయం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న నారాయణవనం పాఠశాలలో షెడ్డు నిర్మాణానికి రూ.50వేలు విరాళంగా అందించారు. లక్కీ ఫర్ యూ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.15 లక్షల వ్యయంతో మినీ ఆడిటోరియం నిర్మించేలా కృషి చేశారు. బాలికలకు నాప్‌కిన్లు అందించడం, చేతిరాత నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహించడం, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజులు చెల్లించడం వంటి సేవలను గుప్తంగా చేస్తున్నారు.

తెలుగుతల్లి ఒడిలో 'దాసరి'

విద్యార్థులతో మమేకమై వినూత్న విద్యాబోధనతో నైపుణ్యాన్ని ప్రోత్సహించడం, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సొంత నిధులతో తెలుగు భాషాభివృద్ధికి కృషిచేయడం బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దాసరి మునెయ్య ప్రత్యేకత. నైట్ విజన్ పేరుతో రాత్రివేళ విద్యార్థుల ఇంటికి వెళ్లి పర్యవేక్షించడం ద్వారా చదువుపై దృష్టి సారించేలా కృషిచేశారు. సాహిత్యంపై మక్కువతో శ్రామిక, కర్షక, సైనికుల గొప్పతనంపై కవితలు, బాలల కోసం 200 పద్యాలు రాసి బాలకవి మిత్ర పురస్కారం అందుకున్నారు. పాఠశాలలో మరుగునపడ్డ గ్రంథాలయాన్ని పునరుద్ధరించారు. విద్యార్థుల్లో చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, కథలు, పాటలు, బుర్రకథలు ప్రదర్శింపజేసి.. మరుగునపడిన కళలు ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది తెలుగు భాషా దినోత్సవాన పట్టాభిషేకం పేరుతో 120 మంది కవుల చిత్రపటాలు సొంతనిధులతో తయారు చేయించి ప్రదర్శించారు. దీనికి ప్రపంచ సాహితీసంస్థ శ్రీశ్రీకళావేదిక నుంచి తెలుగుతేజం పురస్కారాన్ని అందుకున్నారు.

లక్ష్యానికి మించి గోకులాలు

☛ రెండో విడతలో 1,304 మంది రైతులకు లబ్ధి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం గోకులం షెడ్లను పెద్దఎత్తున మంజూరు చేస్తోంది. పశుపోషకులకు 90%, జీవాలు, కోళ్ల పెంపకందారులకు 70 శాతం వరకు రాయితీ ఇస్తోంది. ఒక్కో షెడ్డుకు రూ.1.15 - 2.30 లక్షల వరకు కేటాయిస్తుండగా గతేడాది మొదటి విడత నిర్మాణాలు పూర్తయ్యాయి. ప్రస్తుతం రెండో విడతలో 1,200 గోకులాలను కేటాయించగా 1,304 వాటికి అనుమతులు లభించాయి. రూ.25.09 కోట్ల నిధులు వెచ్చించనున్నారు.

మొదటి విడతలో పూర్తయిన గోకులం షెడ్డు

త్వరగా నిధులిస్తేనే ఊరట

మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా 1,507 గోకులాలు నిర్మించుకున్నారు. విడతల వారీగా బిల్లులు చెల్లించాల్సి ఉండగా పనులు పూర్తయినా ఆ ఊసేలేదు. రూ.32 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. బకాయిలను కేంద్రం విడుదల చేయాల్సి ఉందని, త్వరలో జమయ్యే అవకాశం ఉందని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు.

జిల్లాలోని జాబ్‌కార్డులు : 2,70,000 వేతనదారులు: 4,62,361 సగటున పనికి వచ్చేవారు : 45 వేలు

ఉపాధి ఉద్యోగులకు బీమా

ఉమ్మడి జిల్లాలో 1,779 మందికి భద్రత

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక దృష్టి సారించింది.. శ్రామికులతో పాటు ఉద్యోగులకూ భరోసా కల్పించేలా బీమా సదుపాయం అమలు చేయాలని నిర్ణయించింది.. ఉద్యోగులకు ప్రమాదం వాటిల్లితే కుటుంబాలకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టింది.

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీవోలు, ఈసీలు(ఇంజినీరింగ్ కన్సల్టెంట్), సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, పొరుగు సేవల సాంకేతిక సహాయకులు ఈ బీమా పొందేందుకు అర్హులు. ఉమ్మడి జిల్లాలో 1,779 మందికి బీమా భద్రత ఉంటుంది. ఇది వర్తించాలంటే ఉపాధి హామీలో ఉద్యోగం చేస్తున్న వారికి ఎస్‌బీఐలో ఖాతా ఉండాలి. లేనివారు కొత్తగా తెరవాలి. అప్పుడే బీమా వర్తిస్తుంది. రూ.10-25 వేల మధ్య వేతనం పొందే వారికి రూ.3 లక్షలు వ్యక్తిగత బీమా వర్తిస్తుంది. రూ.25-రూ.50 వేల మధ్య వేతనదారులు రూ.12 లక్షల బీమాకు అర్హులు. రూ.50 వేలు-రూ.లక్ష మధ్య వేతనం పొందేవారికి రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది.

చిత్తూరు జిల్లాలో ఇలా..	సాంకేతిక సహాయకులు: 100 మంది ఈసీలు: 31
	ఏపీవోలు: 29 కంప్యూటర్ ఆపరేటర్లు: 60 క్షేత్ర సహాయకులు: 667

అలంకరణలో గంగమ్మతల్లి

వైభవంగా నాలుగు గంగమ్మల జాతర

చంద్రగిరి, న్యూస్‌టుడే: మూడేళ్ల తర్వాత చంద్రగిరిలో నాలుగు గంగమ్మల జాతరను వైభవంగా నిర్వహించారు. బుధవారం వేకువజామున స్వర్ణముఖి నదిలో నాలుగు గంగమ్మ ప్రతిరూపాలు రూపొందించి మాతంగి వేషధారణలో ఉన్న రజకులు గ్రామోత్సవంగా తరలివచ్చారు. దాసరవీధి, జముండ్లవీధి, ఆకుతోటవీధి, దిగువవీధిలోని బలిపీఠాల వద్ద కొలువుదీర్చి పిండితలిగలు, నేతి దీపారాధనలతో మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి, వైకాపా నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు వేర్వేరుగా దర్శించుకున్నారు.

అమ్మవారికి నైవేద్యాలు సమర్పిస్తున్న భక్తులు

దూరవిద్య పీజీ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ దూరవిద్య ఫలితాలను వర్సిటీ అధికారులు బుధవారం వెల్లడించారు. ఎంపీ పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు వెల్లడించారు.

విప్లవాత్మక మార్పులకు 'లీన్' సూత్రాలు

ఈనాడు డిజిటల్, తిరుపతి; ఏర్పేడు, న్యూస్‌టుడే: పరిశ్రమరంగంలో 'లీన్ కన్‌స్ట్రక్షన్' విధానం ప్రవేశపెట్టడమే ఇండియన్ లీన్ కన్‌స్ట్రక్షన్ ఎక్సలెన్స్ (ఎఐఎల్‌సీఈ) సదస్సు ముఖ్య ఉద్దేశమని ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు అవసరమైన 'లీన్' సూత్రాల ఆవశ్యకతను ఆయన వివరించారు. రాష్ట్రంలోని ఓ పట్టణ ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేసేందుకు మంత్రిత్వశాఖతో త్వరలో చర్చించనున్నట్లు తెలిపారు. తిరుపతి ఐఐటీలో నాలుగురోజులపాటు జరిగిన 8వ ఇండియన్ 'లీన్ కన్‌స్ట్రక్షన్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సీసీ)' బుధవారం ముగిసింది. దేశవిదేశాల నుంచి 300 మందికి పైగా పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు సదస్సుకు హాజరై 70 పరిశోధనా పత్రాలు సమర్పించారు. లీన్ ద్వారా ప్రాజెక్టుల నాణ్యత పెంపు, వ్యర్థాల తొలగింపు, నిర్దేశ వ్యయంతో సకాలంలో పూర్తి, వినూత్న పద్ధతులపై సదస్సులో విస్తృతంగా చర్చించారు.

ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా చిత్రపటాన్ని అందుకుంటున్న ప్రకాష్ సాత్వతే

ఉత్తమ పరిశోధన పత్రం ఎంపిక..

సంప్రదాయ పద్ధతికి భిన్నంగా లీన్ సూత్రాల ఆధారంగా సిడ్కో వాటర్ టన్నెల్ ప్రాజెక్టులో వినియోగించిన 'వై-ట్రాక్' టైల్ సిస్టమ్‌పై సమర్పించిన పత్రాన్ని ఉత్తమ పరిశోధన పత్రంగా ఎంపిక చేశారు. దీన్ని లీడ్ చేసిన ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్ సాత్వతే జ్ఞాపికను నిర్వాహకులు అందజేశారు. ఎన్‌ఐటీ కర్ణాటక, సూరత్‌కల్ నుంచి సంజీత్ కుమార్ బృందానికి ఉత్తమ పోస్టర్ జ్ఞాపిక అందజేశారు. 9వ ఐఎల్‌సీసీ-26 కార్యక్రమాన్ని ఐఐటీ బాంబేలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 'వై-ట్రాక్(కాలిఫోర్నియా క్రాసింగ్) ఇన్‌స్టాలేషన్‌తో మూడు లోకో మోటివ్‌లను వినియోగిస్తూ ఒక్క నెలలో 777 మీటర్లు, ఒక్క రోజులో 53 మీటర్లు తవ్వాం. దీనికి ఏకకాలంలో రెండు జాతీయ రికార్డులు సాధించగలిగాం' అని ముంబయి సిడ్కో వాటర్ టన్నెల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్ సాత్వతే తెలిపారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 64,684 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.75 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

మూడు వేల టోకెన్ల జారీ

శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు మూడు వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం ఆరు వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో నాలుగు వందల టోకెన్లు జారీ చేశారు. వరుస వర్షాల రాకతో భక్తుల రాక తగ్గింది.

నేడు తిరుమలలో కార్తిక పర్వ దీపోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో గురువారం సాలకట్ల కార్తిక పర్వ దీపోత్సవాన్ని తితిదే ఘనంగా నిర్వహించనుంది. కార్తిక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాలం కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం నేతి వత్తులతో దీపాలు వెలిగించి విమాన ప్రదక్షిణ చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. తరువాత క్షేత్రంలో దీపాలు ఏర్పాటు చేస్తారు. ఈ కారణంగా గురువారం సహస్రదీపాలంకార, పౌర్ణమి గరుడసేవను తితిదే రద్దు చేసింది.

శివయ్య.. ఉప్పొంగంగ

దిత్వా వర్షాల కారణంగా స్వర్ణముఖి నది నిండుకుండను తలపిస్తూ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. శ్రీకాళహస్తి వద్ద ముక్కంటి ఆలయ పరిసరాల్లో జలసవ్వడి నింపుతూ బంగాళాఖాతం వైపు పరుగులు తీస్తూ కనిపించింది. - ఈనాడు, తిరుపతి

నీటి కళ.. ఆశల వల

తిరుపతి - శ్రీకాళహస్తి మార్గంలోని తొండమనాడు చెరువు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దిత్వా వర్షాలకు వరద నీరు భారీగా చేరుతుండటంతో బుధవారం సాయంత్రం కలుజు పారింది. ఇక్కడే యువకులు చేపలు పడుతూ కనిపించారు. - ఈనాడు, తిరుపతి

ఆలయం ఎదుట జస్టిస్ ఈవీ వేణుగోపాల్ దంపతులు, జస్టిస్ జి.ప్రవీణ్‌కుమార్ దంపతులు ◗ భారత్ బయోటెక్ ఛైర్మన్ కృష్ణ ఎల్ల, సుచిత్ర ఎల్ల దంపతులు ◗ తమిళ హీరో జయం రవి దంపతులు

శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఈవీ వేణుగోపాల్, జస్టిస్ జి.ప్రవీణ్‌కుమార్‌లు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తులకు తితిదే అధికారులు స్వాగతం పలికి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ● ప్రముఖులు: శ్రీవారిని వీఐపీ బ్రేక్ సమయంలో భారత్ బయోటెక్ ఛైర్మన్ కృష్ణ ఎల్ల, తితిదే బోర్డు సభ్యురాలు సుచిత్ర ఎల్ల దంపతులు బుధవారం దర్శించుకున్నారు. వీరితోపాటు తమిళ నటుడు జయంరవి దంపతులు, బుల్లితెర నటులు జస్వంత్ జేసీ, బబ్లు, నటుడు సుధాకర్ కోమల, వైకాపా మాజీమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ శ్రీవారిని దర్శించుకున్నారు.

వైకల్యం ఓడింది.. సంకల్పం గెలిచింది

■ క్రీడల్లో దివ్యాంగుల సత్తా

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంకల్ప బలం ఉండాలే కానీ.. శారీరక వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన దివ్యాంగులు. పట్టుదల, కృషితో తమలోని ప్రతిభను బయటకు తీసి క్రీడల్లో రాణిస్తున్నారు.

స్వర్ణ కాంచనం

యాదమరి మండలం కొటాలకు చెందిన కాంచన పదో తరగతి వరకు చదువుకుంది. పుట్టుకతోనే వైకల్యం వెంటాడింది. అందరితో ఆటలు ఆడలేకపోతున్నామనే బాధ ఆమెను కుంగదీసింది. ఆత్మవిశ్వాసం కోల్పోకుండా షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్కస్ త్రోలో శిక్షణ తీసుకుంది. జిల్లా స్థాయి వేదికలపై మెరిసింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో షాట్‌పుట్, జావెలిన్‌త్రోలో స్వర్ణాలు, డిస్కస్‌త్రోలో రజతం సాధించింది. పారా ఒలింపిక్స్‌లో దేశానికి పతకం తేవడమే తన లక్ష్యమని చెబుతోంది.

కాంచన

కత్తి తిప్పితే పతకాలు..

గంగరాజు శివ

తిరుపతికి చెందిన గంగారాజు శివ చిన్నప్పటి నుంచి దివ్యాంగుడు. డిగ్రీ వరకు చదువుకున్నాడు. ప్రస్తుతం తిరుపతిలో పొరుగు సేవల సంస్థ ద్వారా లిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. చిన్ననాటి నుంచి కత్తిసాముపై ఆసక్తి ఉన్న ఈయన చిత్తూరు డీఎస్ఏ శిక్షకుడు రాఘవ్ కార్తీక్ నేతృత్వంలో రెండేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగిన జాతీయ పారా ఫెన్సింగ్ క్రీడల్లో కాంస్యం గెలిచాడు.

'హిందువులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి'

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిందువులను కించపరిచే రీతిలో, హిందూ దేవతలను అసభ్య పదజాలంతో మాట్లాడటం క్షమించరాని నేరమని, ఆయన క్షమాపణలు చెప్పాలని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. హిందూ దేవతలను విమర్శించే నైతికహక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని, ఆ పార్టీ తీరును మరో పర్యాయం ఆయన బహిర్గతం చేశారని విమర్శించారు.

అడుగేస్తే పడిపోతావ్..

పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ శివారు పులిచెర్ల మార్గంలో ఉన్న ఓ నీటి కుంట మైదానాన్ని తలపిస్తోంది. గ్రామంలోని వృథానీరు, వర్షపు నీరు ఆ కుంటలోకి చేరి అక్కడ నీరు కనిపించకుండా మొత్తం గుర్రపు డెక్క కప్పేసింది. రోడ్డుపై వెళ్లే వారికి ఇది పచ్చటి మైదానంలో కనిపిస్తుంది. దీనివల్ల దుర్వాసన, దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -ఈనాడు, చిత్తూరు

గంగమ్మ గుడికి రూ.లక్ష విరాళం

తిరుపతి (బైరాగిపట్టెడ): తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి నిమిత్తం తిరుపతిలోని శ్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ సి.ప్రకాష్‌గుప్తా రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, ఈవో ఎ.జయకుమార్‌లను కలిసి ఆ మొత్తం సమర్పించారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను వారు సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

పీఎం స్వనిధి రుణాలు మంజూరు చేయండి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి స్వనిధి పథకం కింద అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని ఇన్‌ఛార్జ్ జేసీ మౌర్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన డీసీసీ సమావేశంలో బ్యాంకర్లతో మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ, పాడి రైతులకు రుణాలు అందించాలన్నారు. పంటల బీమాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి ఆర్థిక సాయం అందించాలన్నారు. ఆర్‌బీఐ ఎల్‌డీవో రాజేష్‌కుమార్, యూబీఐ ఆర్‌ఎం రవికుమార్, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, అధికారులు ప్రసాద్, దశరథ రామిరెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు వినతి

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు బుధవారం దిల్లీలో వైకాపా ఎంపీలు మద్దిల గురుమూర్తి, మేడా రఘునాథరెడ్డిలు వినతి పత్రం అందజేశారు. తిరుపతి జిల్లాలో రైల్వే అభివృద్ధికి సంబంధించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

సెమిస్టర్ పరీక్షలకు దరఖాస్తుల స్వీకరణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎమ్మెస్ డేటాసైన్స్ రెగ్యులర్, సప్లిమెంటరీ విద్యార్థులకు సంబంధించి గురువారం నుంచి మూడో సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ పరీక్షల విభాగం నియంత్రణ అధికారి రాజమాణిక్యం బుధవారం ప్రకటనలో తెలిపారు. 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని, 15వ తేదీలోగా వర్సిటీలోని పరీక్షల విభాగం కార్యాలయంలో డౌన్‌లోడ్ చేసిన ప్రతులను అందజేయాలని సూచించారు.

జరిమానా చెల్లింపుపై హైకోర్టులో ఊరట

ఈనాడు, అమరావతి: చిత్తూరు నగర మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త మోహన్ హత్య కేసులో తనకు ఉరిశిక్షతో పాటు రూ.70 లక్షల జరిమానా విధిస్తూ చిత్తూరు జిల్లా ఆరో అదనపు సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రధాన దోషి శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ హైకోర్టులో అప్పీల్ వేశారు. అప్పీల్ పెండింగ్‌లో ఉన్న కారణంగా జరిమానా రూ.70 లక్షల చెల్లింపు విషయంలో స్టే ఇవ్వాలని కోరారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేశ్‌రెడ్డి, జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డితో కూడిన ధర్మాసనం బుధవారం అనుబంధ పిటిషన్‌పై విచారణ జరిపింది. సీఆర్‌పీసీ సెక్షన్ 357(2)ని అనుసరించి అప్పీల్‌పై న్యాయస్థానం నిర్ణయం వెల్లడించేంత వరకు దిగువ కోర్టు విధించిన జరిమానాను చెల్లించాల్సిన అవసరం లేదని గుర్తుచేసింది.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI.
(Women's University)
e-Procurement Tender Notice

NIT No.02/SPMVV/ES/ELE/A1/2025-26 Date.02.12.2025.

Tender are invited for the work of "Electrical Improvements for E-class Room at 1st floor of Computer Science Department in Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati."

Bid document down loading start date	:	05.12.2025 at 3.00 PM
Bid document down loading end date	:	19.12.2025 at 3.00 PM
Last date & time for receipt of bids	:	19.12.2025 up to 3.30 PM
Price bid (Financial bid) opening date	:	20.12.2025 at 11.30 AM

Further details can be seen at Ape-procurement plot form in and University website www.spmvv.ac.in.

REGISTRAR

ఏనుగులకు ట్రాప్

ఏనుగుల జాడ తెలుసుకోవడానికి ట్రాప్ కెమెరాలు అమరుస్తున్నట్లు చిత్తూరు డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ట్రాప్ కెమెరాల్లో రికార్డయిన సమాచారం ప్రకారం పులులు, చిరుతలు, ఏనుగుల జాడ గుర్తిస్తారు. గ్రామాల్లో చిరుతల కదలికలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో చిరుతలు, ఏనుగుల సమాచారం తెలిపి వారిలో భయం పోగొట్టడానికి ఈ కెమెరాలు సహకరిస్తాయన్నారు. ప్రస్తుతం డ్రోన్లతో ఏనుగుల జాడ తెలుసుకోవడానికి యత్నిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 12 కి.మీ. దూరం వేలాడే సోలార్ కంచె నిర్మించామని, మరో 9 కి.మీ. నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. - న్యూస్‌టుడే, పలమనేరు

19 ఏళ్ల యువకుడిపై పీడీ యాక్టు

ఈనాడు- తిరుపతి: తిరుపతి నగరం బొమ్మగుంటకు చెందిన బండి యోగి అనే 19 ఏళ్ల యువకుడిపై పీడీ యాక్టు ప్రయోగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు ఇచ్చింది. గంజాయి కొనుగోలు, అక్రమ రవాణా, నిల్వ, విక్రయానికి సంబంధించి గతంలో అలిపిరి, వెస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. నగరంలోని విద్యార్థులకు కూడా ఇతను గంజాయి సరఫరా చేశారు. కేసులు పెట్టినా అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడం, ప్రజారోగ్యానికి హాని కలుగుతున్నందున పీడీ యాక్టు నమోదు చేశారు.

ఆలస్యంగా వచ్చిన విమానం

రేణిగుంట, న్యూస్‌టుడే: హైదరాబాద్ నుంచి రేణిగుంటకు రాకపోకలు సాగించే ఇండిగో విమానం బుధవారం ఆలస్యంగా నడిచింది. రాత్రి 7.20 గంటలకు ఇక్కడకు చేరుకొని 7.50 గంటలకు తిరిగి వెళ్లాల్సిన ఈ విమానం బుధవారం హైదరాబాదులోనే ఆలస్యంగా బయలుదేరింది. రాత్రి 10 గంటలకు ఇక్కడకు రాగా.. రాత్రి 11 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లింది. ప్రయాణికులకు అవసరమైన ఆహారాన్ని సంస్థ అధికారులు ఏర్పాటు చేయడంతో వారు శాంతించారు. ఈ ఘటనతో అత్యవసరంగా వెళ్లాల్సిన ప్రయాణికులు కాస్త ఇబ్బంది పడ్డారు.

EENADU Classifieds

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర: 9505502346

JOBS

TELE CALLERS Female Q: Any Degree & Basic System Knowledge. N. Sreenatha reddy Recovery Agency, Bairagipatteda, TPT. 9032801545.

అన్న క్యాంటీన్‌కు తిరుపతి నుండి చిత్తూరుకు Food Transport చేయడానికి దోస్త్ వెహికల్‌కు పర్మనెంట్ డ్రైవర్స్ కావలెను. ✆ 99661 29199.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్, రిటైర్డ్‌పర్సన్స్, వివాహితులు & యువత కావలెను. Age: 30 to 65, Qua: Inter to PG ✆ 7675095860

ఇంజినీరింగ్ కాలేజి, యూనివర్సిటీ అడ్మిషన్ల డిపార్టుమెంట్‌లో వర్క్ చేయుటకు అనుభవం కల్గి, డిగ్రీ అర్హత కల్గిన జెంట్స్ & లేడీస్ కావలెను. ✆ 6301511415

తిరుపతిలోని బిస్కెట్ కంపెనీలో పనిచేయుటకు క్యాషియర్స్ అర్హత: ఇంటర్/డిగ్రీ & డెలివరీ బాయ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌కి లేడీస్ కావలెను. Age:25సం|| లోపల, అర్హత:10th క్లాస్ చదువులేకున్నా పర్వాలేదు. ✆ 99660 84429.

తిరుపతిలో మా సంస్థ నందు పనిచేయుటకు గోడౌన్ బాయ్స్ కావలెను. అర్హత: 10th (P/F), జీతం: 12000, ఇంటర్వ్యూ: 4వ తేది టైం: 10am to 6pm. ✆ 99125 61341.

వార్డెన్ (మేల్) వాచ్‌మెన్, ఆయాలు వెంటనే కావలెను. మాతృశ్రీ హైస్కూల్, తిరుపతి. రైల్వేకాలనీ. ✆ 94407 29853.

తిరుపతిలోని సూర్య హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executiveలు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ✆ 99635 75832.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 89776 39662, 89776 39663.

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి
• తిరుపతి • చంద్రగిరి

వామపక్ష పార్టీలు బలోపేతం కావాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: కమ్యూనిస్టు పార్టీలు మరింత బలోపేతం కావడంపై దృష్టి సారించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ అన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో తొలితరం కమ్యూనిస్టు గంధమనేని శివయ్య వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా గంధమనేని శివయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాజకీయ విశ్లేషకుడు పాపారావు, నాయకులు రామానాయుడు, మురళి, చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్, హరికృష్ణ, చారులత, నాగరాజు, సుబ్బు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఎస్వీఎంసీ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: డా.ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అక్టోబరులో నిర్వహించిన పీజీ పరీక్షల్లో ఎస్వీ వైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. రాష్ట్రస్థాయిలో ఆరు విభాగాల్లో మొదటి స్థానం, మరో ముగ్గురు మిగిలిన స్థానాల్లో నిలిచారు. బయోకెమిస్ట్రీ నుంచి డా.స్నేహ, డా.మౌనిక.. ఫార్మకాలజీ విభాగంలో డా.ఎం.లక్ష్మి.. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో డా.జనని, డా.అరవింద్.. సైకియాట్రీ విభాగంలో డా.సుహాని.. పీడియాట్రిక్స్‌లో డా.కేవస్ పవిత్ర, డా.శరణ్య మురుగేషన్, నేత్రవైద్య విభాగంలో డా.బి.శ్రావణి రాణించారు. ప్రిన్సిపల్ డా.రవిప్రభు వారిని సత్కరించారు. వైస్ ప్రిన్సిపళ్లు డా.వెంకటేశ్వర్లు, డా.డీవీఎస్ మూర్తి, డా.ఏఎస్ కిరీటి, డా.భారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులతో వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థినులు

దివ్యజ్ఞానంతో దివ్యాంగుల రాణింపు

తిరుపతి (తితిదే, విద్య), న్యూస్‌టుడే: దివ్యాంగులు తమకున్న లోపాలు మరిచి దివ్యజ్ఞానంతో చదువుల్లో రాణిస్తున్నారని, తితిదే బధిర పాఠశాల ప్రిన్సిపల్ వై.గంగాధర్‌రావు కొనియాడారు. అలిపిరి సమీపంలోని పాఠశాలలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. **తిరుపతి (మహిళా వర్సిటీ) :** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ విద్యా విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. శ్రీష్ మందిర్ ప్రత్యేక పాఠశాలను అధ్యాపకులు, విద్యార్థినులు సందర్శించారు. ఆచార్య బేబీ ప్రసూన, పాఠశాల వ్యవస్థాపకులు వారిజ, స్వర్ణలత పాల్గొన్నారు. **పాకాల:** స్థానిక భవిత కేంద్రంలో జరిగిన వేడుకల్లో ఎంఈవో బాబ్జీ పాల్గొన్నారు. టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఎంఈవో-2 లింగయ్య, హెచ్ఎం మహమ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు. **తిరుపతి (నగరం):** స్థానిక అంబేడ్కర్ భవనంలో పీడబ్ల్యూడీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండమరి సుబ్రహ్మణ్యం, రాధ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ జిల్లా పీడీ శోభన్‌బాబు

విజన్‌తోనే సమాఖ్యల అభివృద్ధి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: సంఘంలోని ప్రతి మహిళ విజన్ కలిగి ఉంటేనే మండల సమాఖ్య అభివృద్ధి సాధిస్తుందని డీఆర్‌డీఏ జిల్లా పీడీ శోభన్‌బాబు పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విజన్‌పై మండలాల ఏపీఎంలు, సీసీలకు, అకౌంటెంట్‌లు, మండల సమాఖ్య సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీడీ ప్రభావతి, డీపీఎం వెంకటేష్, మాధవి, శిక్షకులు మునెయ్య, నరసింహులు, ఏపీఎంలు రాధమ్మ, నాగేశ్వరరావు, పది మండలాలు వెలుగు సిబ్బంది హాజరయ్యారు.

కాల్వ.. నాగులు

నిఘా

- ☛ పెద్దఎత్తున చెరువు, పోరంబోకు భూముల ఆక్రమణ
- ☛ పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: తిరునగరి శివారు పరిధిలో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. వాగువంక, పోరంబోకు స్థలాలు చెరబడుతున్నారు. రాయల కాలంనాటి లింక్ చెరువుల బంధాన్ని తెంపేస్తున్నారు. ఎక్కడికక్కడ ఆక్రమించి వరదజలాలు మళ్లించి మరిన్ని సమస్యలకు కారణమవుతున్నారు. ఇంత జరుగుతున్నా ఇగిగేషన్, రెవెన్యూ అధికారులు చర్యలకు ఉపక్రమించకుండా తూతూమంత్రం చర్యలతో సరిపెడుతున్నారు.

తిరుపతి రూరల్ పరిధిలోని తుమ్మలగుంట, అవిలాల, పాతకాల్వ, రామానుజపల్లి, గొల్లపల్లి చెరువులు గ్రామాలకు అతి సమీపంలో ఉన్నాయి. పేరూరు చెరువు నుంచి పొలాలకు నీటిని పారించడానికి పేరూరు, హరిపురంకాలనీ, జనార్దనకాలనీ, పాతకాల్వ, రామానుజపల్లి వరకు ఒక్కోచోట ఒక్కో వెడల్పుతో కాలువలు ఉన్నాయి. తుమ్మలగుంట చెరువు నుంచి అవిలాల చెరువుకు అనుసంధాన కాలువలు ఉన్నాయి. చెరువుల నీటిని పొలాలకు మళ్లించడానికి పెద్ద కాలువలు ఉన్నాయి. పలుచోట్ల వర్షం నీళ్లు స్వర్ణముఖిలో కలవడానికి కాలువలు ఉన్నాయి. ఆక్రమణదారుల కన్ను వాటిపై పడటంతో ఎక్కడికక్కడ ఆక్రమించి షెడ్లు వేసి పేదలకు అంగట్టేసి రూ.లక్షలు గడిస్తున్నారు.

పాతకాల్వ గ్రామంలో రోడ్డు వేశారిలా (పాతచిత్రం)

ఒకరోజు హడావుడి

పత్రికల్లో కథనాలు వస్తే అధికారులు హల్‌చల్‌చేయడం తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడం రివాజుగా మారింది. కొన్నిచోట్ల రెవెన్యూ అధికారులే ఆక్రమణదారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా రూ.కోట్లు విలువచేసే కాలువ పోరంబోకు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

- పేరూరు చెరువు నుంచి పాత కాల్వ పొలాలకు వెళ్లేదారిలోని కాలువ పోరంబోకును ఓ రియల్టర్ చదునుచేసి రోడ్డు నిర్మించారు. పేరూరు పంచాయతీలోని హరిపురం కాలనీ, జనార్దకాలనీల పరిధిలో ఆక్రమణలు ఉన్నాయి. జాతీయ రహదారికి దక్షిణంగా పేరూరు చెరువు కాలువ పోరంబోకును రైతులు పొలాల్లో కలిపేసుకోవడంతో కాలువ ఆనవాళ్లు కోల్పోయింది.
- అవిలాల చెరువుకు అనుసంధానంగా ఉన్న కాలువలను సైతం ఆక్రమించేశారు. వేదాంతపురం వద్ద ఏకంగా కాలనీలు ఏర్పడ్డాయి. పుదిపట్ల, చెర్లోపల్లి, గొల్లపల్లి, రామానుజపల్లి, చిగురువాడ, మల్లంగుంటలో ఉన్న కాలువ పోరంబోకు భూములు సైతం ఆక్రమణదారుల పరమయ్యాయి. తనపల్లి సమీపంలోని దండాయుధపాణి ఆలయం వెనుక ఉన్న కాలువ క్రమేణా కలిపేసుకుంటున్నా అడిగేవారు లేరు.

ఎస్టీయూ కార్యవర్గం ఏకగ్రీవం

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఎన్నికలు బుధవారం మండలంలోని డి.రామాపురంలో జరిగాయి. డివిజనల్ కన్వీనర్ సి.వాసు పరిశీలకులుగా వ్యవహరించారు. మండల అధ్యక్షుడిగా కె.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.హరినాథ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పరిశీలకులు వెల్లడించారు. గౌరవాధ్యక్షులుగా కె.పురుషోత్తమరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా ఇ.హరిబాబు, సహాధ్యక్షులుగా పి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా నాగేశ్వర్‌లను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

శ్రీనివాసులు

హరినాథ్‌రెడ్డి

రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని.. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఎం మాజీ ఎంపీ పి.మధు డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతిలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధర లేకుండా నష్టపోవడమే కాకుండా అప్పులపాలవుతున్నారన్నారు. వరి పంటకు కనీస మద్దతు ధర లేకపోవడంతో ఉభయగోదావరి జిల్లాల్లో రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు కనీసం 10 - 20 బస్తాల వరి దిగుబడి తగ్గిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేలు ఇస్తామని ప్రకటించి పట్టించుకోలేదని ఆరోపించారు. జిల్లాలోని మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయారన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు కందారపు మురళి, బాలసుబ్రహ్మణ్యం, వందవాసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మధు

అలంకరణలో కాశీవిశ్వనాథుడు

వైభవంగా దీపోత్సవం

తిరుపతి (బైరాగిపట్టెడ) : కపిలేశ్వరాలయంలో కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని దీపోత్సవం ఘనంగా జరిగింది. గర్భాలయం, ఆలయ గోపురం, ప్రాంగణంలో దీపారాధన చేశారు. తరువాత జ్వోలాతోరణం వెలిగించారు. జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ కేపీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు. గాండ్ల కులస్థులు కపిలేశ్వర ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆలయం శిఖర భాగంలో మహాద్వీపాన్ని వెలిగించారు. పాత తిరుచానూరు రోడ్డులోని శ్రీఅన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వనాథ స్వామి వారి ఆలయంలో దీప మహోత్సవం విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయంలో పండ్లు, కూరగాయలతో అలంకరించారు.

కపిలతీర్థం కొండపై మహాదీపం వెలిగిస్తున్న భక్తులు

చంద్రగిరి : శ్రీఅగస్తే శ్వరస్వామి

అడుగేయాలంటే.. ఆలోచించాల్సిందే..!

వర్షాలకు పల్లెదారులు అధ్వానంగా మారిపోయాయి. చెరుకువారిపల్లి పంచాయతీ కొండయ్యగారిపల్లికి వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతింది. ద్విచక్ర వాహనదారులు సైతం సంకోచిస్తున్నారు. నెరబైలు పంచాయతీ తిమ్మాడివాండ్లపల్లె పంచాయతీలోని మట్టిరోడ్డు పూర్తిగా దెబ్బతింది. అధికారులు రోడ్లు బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, యర్రావారిపాలెం**

కాటైనా వేస్తాయి.. కిందైనా పడేస్తాయి

పాకాల మండలంలో కుక్కల గుంపులు హడలెత్తిస్తున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రిపూట వాటిని తెచ్చి వదిలిపెట్టడంతో దామలచెరువు పరిసరాల్లో ఎటుచూసినా కుక్కల గుంపులు స్వైరవిహారం చేస్తున్నాయి. రహదారులపై కనీసం పక్కకు వెళ్లకపోవడంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. వాటిని నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, పాకాల**

ఎన్‌హెచ్ ఎత్తుకు.. కష్టాలు

జాతీయ రహదారి విస్తరణతో గ్రామాల వద్ద రోడ్డు ఐదు నుంచి పది అడుగుల వరకు ఎత్తు పెరగడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పేరూరు పశువులబాట, ఎగువవీధి, భూపాల్‌గార్డెన్, తుమ్మలగుంట, బాలాజీ డెయిరీ పరిధిలో కష్టాలు పడుతున్నారు. ఎన్‌హెచ్ అధికారులు స్పందించి సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)**

శ్వేతాచల చామర్లు

తిరుమలలో ఆహ్లాదం భక్తులను ఆకట్టుకుంటోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కొద్దిరోజులుగా వర్షాలు కొనసాగుతున్నాయి. బుధవారం తగ్గుముఖం పట్టడంతో శ్వేతవర్ణంలోని మేఘాలు సప్తగిరులతో దోబూచులాడుతూ కనిపిస్తున్నాయి. ఈ సుందర దృశ్యాలను భక్తులు ఆస్వాదిస్తున్నారు. తమ చరవాణుల్లో బంధిస్తున్నారు. - **న్యూస్‌టుడే, తిరుమల**

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

తిరుపతి (నగరం), రామచంద్రాపురం, న్యూస్‌టుడే: చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన పులువురు బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ.37.40 లక్షల విలువైన చెక్కులను ఆయన అందజేశారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా... అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందిస్తున్నట్లు చెప్పారు. రామచంద్రాపురం తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు, సింగల్‌విండో ఛైర్మన్ జనార్దన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మహిళకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు

రైతుసేవలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తిరుపతి(వ్యవసాయం, గ్రామీణ), చంద్రగిరి, న్యూస్‌టుడే: రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతన్నా...మీకోసం కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా.రెడ్డిశేఖర్ పర్యవేక్షణలో విద్యార్థులను, అధ్యాపకుల్ని బృందాలుగా విభజించి, ప్రత్యేక వాహనాల్లో తిరుపతి గ్రామీణ, చంద్రగిరి, వడమాలపేట, రామచంద్రాపురం మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు పంపారు. విద్యార్థులు వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పొలాల్లో పర్యటించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. సమస్యల్ని రైతుసేవా కేంద్రాల్లో నిర్వహించిన సమావేశాల్లో చర్చించారు. జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు, కళాశాల అధ్యాపకులు ప్రభుత్వం ప్రకటించిన పంచసూత్రాల లక్ష్యాలను వివరించారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు

39వ వర్ధంతి



మా అందరిని మరియు అశేష బంధుమిత్రులను మీ ఆకస్మిక మరణంతో దుఃఖమునకు గురిచేసి 39సం॥లు అయిననూ, మీరు చూపిన అనురాగం, ఆప్యాయత మరువలేకున్నాం. మీరు నడిచిన అడుగుజాడలలో పయనిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ పయ్యావుల (అవిలాల) రామకృష్ణ
మాజీ సర్పంచ్, అవిలాల గ్రామం
తిరుపతి రూరల్ మండలం.

జననం: 09-02-1938 మరణం: 04-12-1986

కుటుంబసభ్యులు

మునస్వామిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాజారెడ్డి

రుయా ఆసుపత్రి హెచ్‌డీఎస్ సభ్యుడిగా మునస్వామి

తిరుపతి (బైరాగిపట్టెడ): రుయా ఆసుపత్రి హెచ్‌డీఎస్ సభ్యుడిగా జనసేనకు చెందిన మునస్వామికి స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ఆయన స్వగృహం వద్ద నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణిని మునస్వామి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, నేతలు బాబ్జీ, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, సుమన్ బాబు, రాజమోహన్, మధుబాబు, శిరీష, రాధ పాల్గొన్నారు.

స్విమ్స్ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ ఫిజియోథెరపీ విభాగంలో పరిశోధనలు చేసిన విద్యార్థిని కామేశ్వరికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శిల్పా కడియాల ప్రకటించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కుమారి పర్యవేక్షణలో 'కంపారిసన్ ఆఫ్ ది ఎఫికసి ఆఫ్ లో లెవల్ లేజర్ థెరపీ ఆన్ పెరిక్రేనియన్ మయోఫెషియల్ ట్రిగ్గర్ పాయింట్స్ ఇన్ సబ్జెక్ట్స్ విత్ క్రానిక్ టెన్షన్ హెడేక్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. సంచాలకులు డాక్టర్ ఆర్వీ కుమార్, డీన్ అలోక్ సచిన్, ఎంఎస్ డాక్టర్ రామ్, ఆర్ఎంవో కోటిరెడ్డి అభినందించారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఎ.రంగంపేట శాఖ ఖాతాదారులకు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 127 మంది ఖాతాదారులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు దొరైవేలు, యామిని, బ్యాంకు రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు, బ్రాంచ్ మేనేజర్ సుస్మిత పాల్గొన్నారు.

ఎంపీడీవో పోస్టు భర్తీ చేయండి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలంలో ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టును భర్తీ చేయాలని ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, పరిపాలన కష్టతరంగా మారిందన్నారు. సిబ్బంది తరచూ వీవీఐపీ ప్రొటోకాల్ విధుల్లో నిమగ్నమవ్వడంతో, పనిభారం ఎక్కువగా ఉందన్నారు. కలెక్టర్ స్పందించి మండల పరిపాలన సజావుగా సాగడానికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలని కోరారు.

కేంద్ర సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

తిరుపతి (భవానీనగర్) న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించడం తగదని సేవ్ సౌత్ ఇండియా ఉద్యమకారిణి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు జంగాలపల్లి అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. తెలుగుభాష, ప్రాంతాలపై వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆమె.. త్రిభాషా విధానం తెలుగు విద్యార్థుల భవితను దెబ్బతీస్తోందన్నారు. ప్రజలు, మేధావులు ప్రశ్నించకుంటే దేశ స్వాభిమానానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై తితిదే ఈవోతో చర్చలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మంలు బుధవారం దేవస్థానం ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. గ్రీవెన్స్‌లో భాగంగా జాయింట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణారెడ్డి, గంపల వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులు కల్పన, ఎల్ఎన్‌వీ రవికుమార్, హేమసుధా, ప్రధాన కార్యదర్శి ముని వెంకటరెడ్డి పాల్గొన్నారు. 25 పైగా సమస్యలపై ఈవోతో చర్చించారు.

తెలంగాణ గవర్నర్‌ను కలిసిన తితిదే ఛైర్మన్

తిరుమల, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని గవర్నర్ బంగ్లాలో కలిసి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన కోరారు. శ్రీమాన్ గ్రూప్ ఎండీ అనూప్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భోజనంలో పురుగుల కలకలం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ - శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల హాస్టళ్ల విద్యార్థులకు తితిదే ఉచితంగా అందించే భోజనంలో పురుగులు ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. నాణ్యతలేని సాంబారు, పెరుగన్నం పెడుతున్నట్లు వైద్య విద్యార్థులు ఆరోపించారు. నాసిరకం బియ్యం వినియోగంతో పురుగులు కన్పిస్తున్నట్లు వైరల్ చేశారు. దీనిపై స్విమ్స్ సంచాలకుడు ఆర్వీ కుమార్‌ను సంప్రదించగా.. ఆ రోజు మెనూకు ఘటనతో సంబంధం లేదని తెలిపారు. ఆహార నాణ్యతపై విద్యార్థులను ఆరా తీశామన్నారు. కొందరు విద్యార్థులు ప్రత్యేక మెనూ కోరుకుంటున్నారని గుర్తుచేశారు. నెలరోజుల్లో సెంట్రల్ కిచెన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

మహారాజ రాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.E.P: 114/2024
OS: 98/2022

L.రాజమాణిక్యం నాయుడు ...పిటీషనర్/DHR /డిక్రీహోల్డర్
మరియు
P.నిరంజన్ నాయుడు ... ప్రతివాది/JDR

U10 21 RULE 54 CPC NOTICE TO JDR

బు,
P.నిరంజన్ నాయుడు S/o P.చంద్రకుమార్ నాయుడు
డి.నెం:19-12-676 బైరాగిపట్టెడ, తిరుపతి టౌన్(పోస్టు, మండలం మరియు జిల్లా)
సెల్ నెం:9848957888

పై EP నందు DHR కు రావలసిన బాకీ వసూలు నిమిత్తం JDR అయిన నీయొక్క EP షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని జప్తుచేసి వేలం కొరకు వేసియున్నాడు. సదరు EP నందు JDR అయిన నీయొక్క స్థిరాస్తిని ఎందుకు జప్తు చేయకూడదో చెప్పుకొనుటకుగాను (U10 21 RULE 54 CPC NOTICE) 29.12.2025 వ తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు 29.12.2025 వ తేదీ JDR అయిన నీవు పై కోర్టుకు ఉదయం 10.30 గంటలకు నేరులోనైననూ, వకీలు ద్వారా అయిననూ హాజరై నీదుగల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల JDR అయిన నీ పరోక్షముగా తీర్మానించబడును. వాయిదా: 29.12.2025

SCHEDULE

Chittoor Dt, Sri Balaji Reg-district, Chandragiri Sub-district, Chandragiri Mandalam, Sheshapuram Village A/cs, S.No:203/3A and of 0.13 Cents, in that 1/4th Share olny
East: Road, West: Nishanth Layout site, North: House of Rajendra Prasad, South: Vacant Site of Munirathnam Naidu.

శ్రీ కె.అజయ్‌బాబు, పి.రోజా, DHR తరపు న్యాయవాదులు,
తిరుపతి. 9866234770, 8185905769


ఉపాధ్యాయ క్రీడాకారులతో మండల విద్యాశాఖాధికారులు

ఉత్సాహపరిచేందుకే క్రీడల నిర్వహణ

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ప్రభుత్వం క్రీడలు నిర్వహిస్తున్నారని ఎంఈవో మార్కొండయ్య నాయుడు అన్నారు. బుధవారం నెత్తకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు లలితకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయుల మండల స్థాయి క్రీడా పోటీలను ఎంఈవోలు మార్కొండయ్య నాయుడు, జయవేలు ప్రారంభించారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో పాల్గొన్న 17 మందిని, త్రోబాల్ పోటీల్లో పాల్గొన్న 9 మందిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పీడీలు శివకుమార్, ప్రసాద్, గోపీనాథ్, దేవరాజులు, గోవిందరాజులు, భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తీగల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

పాకాల, న్యూస్‌టుడే: నేంద్రగుంట-పెనుమూరు రహదారి పక్కన కె.ఒడ్డేపల్లి సమీపంలోని చెంచులక్ష్మి కాలనీ వద్ద విద్యుత్తు స్తంభానికి చుట్టూ ముళ్లపొదలు, తీగలు అల్లుకుపోవడంపై 'పొదల్లో స్తంభం-అధికారుల చోద్యం' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు, సిబ్బంది పొదలను తొలగించారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో 31 మందికి జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 31 మంది వాహన చోదకులకు జరిమానా విధిస్తూ తిరుపతి మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి ఎం.సంధ్యారాణి బుధవారం తీర్పు వెలువరించినట్లు పోలీసు, కోర్టు సిబ్బంది తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రామానుజం సర్కిల్ శాఖ, తిరుపతి

లాకర్ల బ్రేక్ ఓపెన్ ప్రకటన

ఈ క్రింది పొందుపరచబడిన సేఫ్ డిపాజిట్ లాకర్ల సంబర్లు కిరాయిదారులు లాకర్లు అద్దె సుదీర్ఘ కాలంగా చెల్లించకపోవడం వలన వీటిని Break Open చేయుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు. ఈ క్రింది ప్రకటన ఆధారంగా సదరు కిరాయిదారులు 04.01.2026 తేది శనివారం మ.3.గం॥లలోపు పూర్తి అద్దె బకాయి చెల్లించి, లాకరును క్రమబద్ధీకరించు కొనగలరు లేదా స్వాధీనపరచగలరు. లేని యెడల సదరు లాకరు Break Open చేయబడును.

వ. నెం.	లాకరు నెం.	కిరాయిదారుపేరు	బకాయి మొత్తం (రూ.)
1	సి-1/ 50	కె.శ్రీనివాసులు రెడ్డి, ప్లాటు నెం.259, ఎస్.వి. ఆటోనగర్ తిరుపతి	24000/-

ప్రదేశం: తిరుపతి
తేది :03.12.2025

సం/- బ్రాంచ్ మేనేజర్,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా.

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు



గిరులను కప్పేసిన కరిమబ్బు

దిత్వా తుపాను నేపథ్యంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు పడుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయం కాస్తంత సమయం తెరపించింది. ఆ సమయంలో ముక్కంటి ఆలయాన్ని ఆనుకుని ఉన్న నల్లటి మేఘాలు ఇలా కైలాసగిరులను కప్పేశాయి. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వేదోక్తంగా సంకల్ప పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో చొక్కాని మహోత్సవాన్ని పురస్కరించుకుని సంకల్ప పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయ ఆవరణలోని నగరి కుమారుల మండపం వద్ద తాక్షవృక్షం బెరడుకు విశేష పూజలు జరిపారు. రాత్రి నిర్వహించే చొక్కాని ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కరుణాగురుకుల్‌తో పాటు సూపరింటెండెంట్ నాగభూషణం, తనిఖీ అధికారి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

చొక్కాని మానుకు పవిత్ర జలంతో సంప్రోక్షణలు నిర్వహిస్తున్న అర్చకులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

తెదేపా బలోపేతానికి కృషి

రేణిగుంట : మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఎన్నికల్లో తెదేపా బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం [illegible]

పాఠశాల చెంత.. జర భద్రం

ప్రమాదకరంగా రేణిగుంట జడ్పీ బాలుర, బాలికల పాఠశాల వద్ద సర్వీసు రోడ్డు

వాహనాల జోరుతో విద్యార్థులకు ఇబ్బందులు

రేణిగుంట, న్యూస్‌టుడే: పాఠశాలల వద్ద రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఆకతాయిల వాహనాల వేగంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో సర్వీసు రోడ్లు, గ్రామాల్లోని ప్రధాన రోడ్లు వెంబడి ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద వేగ నిరోధకాలు, జాగ్రత్త చర్యలు చేపట్టాల్సి ఉంది. నియోజకవ[illegible]

ఆకతాయిలతో తిప్పలు

రేణిగుంట జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు సర్వీసు రోడ్డు వెంబడే ఉన్నాయి. దీంతో సీఆర్ఎస్, సీఆర్ఎస్ నివాస సముదాయాల నుంచి రేణిగుంటకు రాకపోకలు సాగించే వారు అధికంగా ఉంటారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఆకతాయిలు అతివేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినులకు తలనొప్పిగా మారింది. ఇంటర్ కళాశాల విద్యార్థినుల సంఖ్య సుమారు 600 మంది వరకు ఉన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వాహనాల సంఖ్య పెరిగాయి.

ప్రధాన సమస్యలు

రేణిగుంట జడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ఆర్సీఎం, కరకంబాడి, ఆర్. మల్లవరం [illegible] మండలంలో ముచ్చివోలు, వెలంపాడు, వేడం, తొండమనాడు, తొట్టంబేడు మండలంలో పెద్దకన్నలి, లింగమనాయుడుపల్లె, కాసారం, గుండెళ్లగుంట జడ్పీ ఉన్న పాఠశాలలన్నీ [illegible]

చర్యలు తీసుకుంటాం

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయించాలని ప్రధానోపాధ్యాయులు ఆయా [illegible]

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

వీధిలైట్లు ఏర్పాటు చేయండి

కేవీబీపురం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని కొట్టరాళ్లమిట్ట కాలనీలో వీధిలైట్లు లేక పోవడంతో రాత్రుల్లో ఇబ్బందిగా మారింది. కాలనీలో పాముల బెడద అధికంగా ఉంది. **- రామయ్య**

సమాధానం: కొట్టరాళ్లమిట్టలో వీధి దీపాలు ఇది వరకే ఏర్పాటు చేశాం. వెలగని విద్యుత్తు దీపాలను పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. **- తరుణాక్ష్యరెడ్డి, ఈవోపీఆర్‌డీ**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: వర్షంతో మురుగంతా రోడ్లపైకి వచ్చేస్తోంది. ఇబ్బందులు తప్పడం లేదు. **- శ్రీనివాస్, దక్షిణకైలాస్‌నగర్**

సమాధానం: సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. **- తిరుమల, పారిశుద్ధ్య విభాగం అధికారి, పురపాలక సంఘం**

[illegible]

కాలువలో కుళాయి మూసివేత

రేణిగుంట: [illegible] దులో 'మైపువేస్తేనే నీరు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి సుజాత పరిశీలించి వస్త్రాలు ఉతికేందుకు ఈ కుళాయిని వాడుతున్నారని, వారికి రెండు రోజుల్లో గ్రామం నుంచే కుళాయి ఇప్పిస్తామని తెలిపారు. కుళాయిని ప్రస్తుతం మూసి వేసినట్లు తెలిపారు.

సువర్ణముఖిలో ప్రవాహ ఉద్ధృతి

విడవని వర్షాలతో సువర్ణముఖి నదిలో ప్రవాహ ఉద్ధృతి గణనీయంగా పెరుగుతోంది. శ్రీకాళహస్తి పట్టణంలోని సువర్ణముఖి ఆనకట్ట వద్ద ప్రవాహం ఉద్ధృతంగా పెరుగుతోందని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. నదిలో బుధవారం 13,500 క్యూసెక్కుల మేర ప్రవాహం కొనసాగుతోందని రాత్రికి మరింతగా పెరిగే అవకాశముందన్నారు.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అరణియార్ జలాశయం వద్ద రైతులతో మాట్లాడుతున్న కోనేటి ఆదిమూలం

అరణియార్ జలాశయ పరిశీలన

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: [illegible] జలాశయంలో నీటిమట్టం, గేట్లతో జరుగుతున్న నీటి విడుదల అంశాలపై ప్రాజెక్టు ఛైర్మన్ రవిరెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి రైతులతో చర్చించారు. వరద తీవ్రరూపం దాల్చితే చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని ఛైర్మన్‌కు సూచించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు, ప్రభుత్వ పథకాల అమలుతీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఒకే గదికి పరిమితమైన ఉపాధి హామీ సిబ్బంది

స్థలం లేక ఇబ్బంది

నాగలాపురం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు అవుతున్నా శాశ్వత భవనం లేక పోవడంతో మండల కార్యాలయ మొదటి అంతస్తులోని ఒక గదిలో రికార్డులతో పాటు సిబ్బంది ఉంటున్నారు. బుధవారం ఉదయం నుంచి విడువకుండా కురిసిన వర్షంతో ఉపాధి హామీ ఏపీవో, సిబ్బంది అడుగు బయటకు పెట్టలేక కార్యాలయ గదికే పరిమితమయ్యారు. గదిలో కుర్చీలు వేస్తే స్థలం సరిపోక పోవడంతో కొందరు కుర్చీలలో, ఎక్కువ మంది నేలపైనే ఇరుక్కుని కూర్చోవాల్సి వచ్చింది. అధికారులు స్పందించి ఉపాధి హామీ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం పట్ల శ్రద్ధ చూపించాల్సి ఉంది.

వచ్చేది 1000.. పోయేది 800

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: అరణియార్ జలాశయానికి వెయ్యి క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా.. స్పిల్‌వేలోని రెండు గేట్లతో 800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ ధరణీకుమార్ తెలిపారు. జలాశయంలోకి వచ్చే నీరు క్రమంగా పెరగటంతో దిగువకు విడుదల చేసే నీటిని 400 క్యూసెక్కుల నుంచి 800 క్యూసెక్కులకు బుధవారం పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. అరణియార్‌లో నీటి మట్టం మంగళవారం 29.5 అడుగులు ఉండగా.. బుధవారం సాయంత్రానికి 30.1 అడుగులకు చేరిందన్నారు. వర్షాలు పెరిగి వరద ఉద్ధృతి అధికమైతే దిగువకు విడుదల చేసే నీటి మోతాదును పెంచుతామన్నారు.

అరణియార్ గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

ఘనంగా శ్రీగంగమ్మదేవి జాతర

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని ఆమందూరు బీసీకాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీగంగమ్మదేవి ఆలయంలో బుధవారం ఘనంగా జాతర నిర్వహించారు. ఆలయం నిర్మించి మండలకాలం పూర్తి కావడంతో శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. అమ్మవారిని ఉత్సవమూర్తిగా తీర్చిదిద్ది గ్రామోత్సవం నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు, మండల నేతలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రొచ్చులో అడుగు తడబడి

పాలమంగళం దక్షిణం నుంచి పాలమంగలం ఉత్తరం వెళ్లే మార్గంలో అరుణానదిపై కాజ్‌వే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అధ్వానంగా మారింది. గత నెల తుపానుకు ఈ కాజ్ దెబ్బతినడంతో అధికారులు తాత్కాలికంగా గ్రావెల్ తోలి చదును చేసి వదిలేశారు. గ్రావెల్ బురదమయంగా మారడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. అడుగు తడబడితే ప్రమాదం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, నారాయణవనం

బాల్యవివాహాలపై అప్రమత్తంగా ఉండాలి

నాగలాపురం : బాల్యవివాహాలు జరిగిన తర్వాత బాలికలు ఇబ్బంది పడే వరకు గోప్యంగా ఉంచడం మంచిపద్ధతి కాదని సీడీపీవో సౌభాగ్యమ్మ సూచించారు. వినోభానగర్, కాళంజేరి, బైటకొడియంబేడు, నందనం, కృష్ణాపురం అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె బుధవారం తనిఖీ చేశారు. శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఆహార పొట్లాల వితరణ

శ్రీకాళహస్తి: రోజుల తరబడి కురుస్తున్న వర్షాలతో కూలీ పనులు లేని కూలీలు, ఆలయం వద్ద యాచకులకు శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు ఆకలి తీర్చారు. బుధవారం పట్టణంలోని పలు పేదలవాడలకు వెళ్లి ఆహార పదార్థాల పొట్లాలను అందజేశారు. ముక్కంటి ఆలయం వద్ద యాచకులకు అందజేశారు. 300 మందికిపైగా ఆహార పదార్థాలు అందజేసినట్లు సత్యసాయిసేవా సమితి ట్రస్టు సమన్వయకర్త పాండురంగయ్యశెట్టి తెలిపారు.

సేంద్రియ ఎరువులతో సత్ఫలితాలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పంటల సాగులో సేంద్రియ ఎరువులు వినియోగించడంతో సత్ఫలితాలు సాధించవచ్చునని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డా. హేమలత తెలిపారు. మండలంలోని అంజిమేడులో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. పచ్చిరొట్టె ఎరువుల వినియోగం, యూరియా వాడకం తగ్గించి భూసారాన్ని పెంపొందించుకోవడం వంటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. లీలావతి, శిల్పారెడ్డి, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర దాసరి సొసైటీ డైరెక్టర్‌గా లోకయ్య .. నారాయణవనం: రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్‌గా మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీకి చెందిన కోలా లోకయ్య బాధ్యతలు చేపట్టారు. బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు.

హుండీ లెక్కింపు రేపు.. శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి, అమ్మవార్ల హుండీలను శుక్రవారం లెక్కించనున్నారు. ఆలయంలోని రాహు, కేతు సర్పదోష అదనపు మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. సమయానికి ఆలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హాజరుకావాలని కోరారు.

సమన్వయంతో ముందుకు సాగుదాం.. కేవీబీపురం: మండలంలోని తెదేపా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల నాయకులు, కార్యకర్తలతో మిద్దికండ్రిగలోని కల్యాణ మండపంలో సమీక్ష నిర్వహించారు. వైకాపా నుంచి తెదేపాలోకి వచ్చిన వగత్తూరు కార్యకర్త లేనిపోని ప్రశ్నలు వేయడంతో తెలుగు తమ్ముళ్లు అడ్డుకున్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, గోపీనాథరెడ్డి, రామాంజనాయుడు పాల్గొన్నారు.

కైలాసకోనలో కార్తిక దీపం

కైలాసకోనలో వెలిగించిన కార్తిక దీపం

నారాయణవనం, న్యూస్‌టుడే: కైలాసకోనలోని శ్రీకామాక్షాంబిక సమేత కైలాసనాథేశ్వరస్వామి ఆలయంలో తమిళ కార్తిక పౌర్ణమి సందర్భంగా కార్తిక దీపం వెలిగించారు. బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లకు రుద్రాభిషేకం, లలిత సహస్రనామ కుంకుమార్చన పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు జలపాతంలో పవిత్ర స్నానాలాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయంలో శివాకృతిలో నేతి దీపాలు, కార్తీక జ్యోతిని భక్తి శ్రద్ధలతో వెలిగించారు. శ్రీసొరకాయలస్వామి ఆలయంలోనూ పూజలు నిర్వహించారు.

బురదమయం.. ఆపై వరాహాల సంచారం

రేణిగుంట పంచాయతీలోని పాంచాలినగర్ ఎంపీపీ పాఠశాల వీధిలో దుర్వాసనతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంపీపీ పాఠశాల ప్రహరీ, అటు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీ మధ్యలోని వీధి దారుణంగా మారింది. రెండు వైపులా బురదమయమై చెత్త పేరుకు పోయి దుర్వాసనతో ఇబ్బందులు తప్పడంలేదు. ఈ ప్రాంతంలో వరాహాలు, శునకాలు రొచ్చరొచ్చు చేస్తున్నాయి. వెంటనే శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.
- న్యూస్‌టుడే, రేణిగుంట

శ్రీకాళహస్తి జాతీయరహదారి పక్కన ఉన్న చెర్లోపల్లి వద్ద ఇలా..

నీట మునిగిన పంట పొలాలు

దిత్వా తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పంటలు నీట మునిగి రైతులు అవస్థలుపడుతున్నారు. శ్రీకాళహస్తి-నాయుడుపేట మార్గంలో వందల ఎకరాల్లో వరి నీటమునిగింది. శ్రీకాళహస్తి వద్ద జాతీయరహదారి పక్కన చెర్లోపల్లి వద్ద పంటలు దెబ్బతిన్నాయి.
- ఈనాడు, తిరుపతి

సత్యవేడులో కుండపోత వర్షం

సత్యవేడు, న్యూస్‌టుడే: దిత్వా తుపాన్ కారణంగా మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఓబులరాజులకండ్రిగ సమీపంలోని గోడ్డేరు వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటరాజులకండ్రిగ చెరువు కలుజు పారడంతో సత్యవేడు-ఊత్తుకోట ప్రధాన రహదారి గుండా వెళ్లే బాలాజీ సాగర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు సూచించారు.

ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గొడ్డేరు వాగు

పారా క్రీడల విజేతలతో ఎంఈవో, ఉపాధ్యాయులు

భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంఈవో యుగంధర్‌రాజు మాట్లాడుతూ.. వైకల్యంతో బాధపడే వ్యక్తికి అవకాశం ఉండి సరైన సహకారాన్ని అందించలేక పోవడం సైతం వైకల్యమే అవుతుందన్నారు. ఇటీవల శ్రీకాళహస్తిలో జరిగిన పారాక్రీడల విజేతలకు ఆయన బహుమతులను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఐఈఆర్టీలు వెంకటరమణ, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చొక్కాని దీపోత్సవం

ఆలయంలో శివలింగాకృతిలో దీపాల శోభ

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లిలో వెలిసిన శ్రీపళ్లికొండేశ్వరాలయ దేవస్థానంలో తమిళ కార్తిక పౌర్ణమి దీపోత్సవాన్ని(చొక్కాని ఉత్సవం) వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం ఆలయంలోని స్వామి, అమ్మవార్లకు ఉభయకర్తగా ఊతుకోటకు చెందిన క్రిష్ణన్‌శెట్టి ఆధ్వర్యంలో పంచామృత మహాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం వాల్మీకేశ్వరస్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి సుగంధ ద్రవ్యాల అభిషేకం చేపట్టారు. సాయంత్రం ఆలయ ప్రాకారంలో దీపాలను వెలిగించి స్వామి, అమ్మవార్లను వృషభవాహనంపై ఊరేగించారు. అనంతరం అగ్నిలింగం(చొక్కాణి ఉత్సవం)ను వెలిగించారు. కార్యనిర్వాహణాధికారి లత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

[illegible]
- న్యూస్‌టుడే, ఏర్పేడు

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయ పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పట్టణ పోలీసుల కథనం మేరకు... కేవీబీపురం మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన భానుప్రకాష్(22) కరకంబాడి పంచాయతీలోని బంధువుల ఇంటిలో [illegible]

పలు ఆలయాల్లో చోరీ

సత్యవేడు, న్యూస్‌టుడే: [illegible]

రోడ్లు.. చిత్తడితో పాట్లు

శివారు ప్రాంతాల్లో అధ్వానం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని శివారు ప్రాంతాల్లో రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. చినుకు పడితే చిత్తడిగా మారిపోతున్నాయి. మొన్నటికి మొన్న మొంథా, తాజాగా దిత్వా తుపాన్లతో వరుసగా వర్షాలు [illegible]

నరక నరకం

[illegible]

దోమలతో మరిన్ని ఇక్కట్లు

[illegible]

దక్షిణ కైలాస నగర్‌లో మట్టిరోడ్డు

(c) eenadu

గూడూరు

●గూడూరు ● వెంకటగిరి ● సూళ్లూరుపేట

కారిజాత చెరువుకు గండి

తడ, న్యూస్‌టుడే: మండలంలోని కారిజాత చెరువుకు బుధవారం గండి పడింది. చెరువు కలుజు సమీపంలో కరకట్ట మీదుగా వరదనీరు పొంగి పారింది. వెంటనే గుర్తించిన రైతులు అక్కడ కట్ట కోతకు గురవకుండా ఇసుక బస్తాలు వేశారు. తహసీల్దారు శరత్‌బాబు, సీఐ మురళీకృష్ణ, ఎస్సై కొండప నాయుడు గ్రామానికి చేరుకొని పరిశీలించారు.

గండి పడిన చోట ఇసుక బస్తాలు వేస్తున్న రైతులు →

ప్రసంగించి.. బహుమతులు పట్టి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను బుధవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పి.కనిష్క, జి.రుత్విక, కె.గీతాంజలి గెలుపొందారు. కరస్పాండెంట్ బి.శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్, మనోజ, గీత, రాఖీ, గీతాలత పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

చల్లకాలువ ఆనకట్టపై పారుతున్న వరద నీరు ❖ కాదలూరు కాజ్‌వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ ❖ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ❖ నిండుకుండలా పులికాట్ సరస్సు

వరద వచ్చె.. ముంపు తెచ్చె

అలుగు పారుతున్న కురుగొండ చెరువు

ముట్టెంబాక వద్ద పొలాల్లోకి చేరుతున్న వరదనీరు

కోట, చిట్టమూరు మండలాల్లో దిత్వా తుపాను ధాటికి స్వర్ణముఖి, చల్ల కాలువ, రొయ్యల వాగు, మామిడి కాలువలు పరిధికి మించి ప్రవహిస్తున్నాయి. దైవాలదిబ్బ తీర ప్రాంత వాసులను తహసీల్దారు జయజయరావు పర్యవేక్షణలో బస్సుల్లో కోటకు తరలిస్తున్నారు. చిట్టమూరు మండలం మల్లం సమీపంలోని రొయ్యలవాగు వంతెనపై వరదనీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. తాడిమేడు, కోగిలి గ్రామాల పరిధిలో రాకపోకలు స్తంభించిపోయాయి. పాలిచర్ల వారిపాలెం వద్ద రోడ్డుపై వరదనీరు చేరడంతో 15 గ్రామాల ప్రజలకు రాకపోకల అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావిత ప్రాంతాలైన కాదలూరు, వాటంబేడు గ్రామాల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ బుధవారం పర్యటించారు. దైవాలదిబ్బ, ఉచ్చూరువారిపాలెం, ఉత్తమ నెల్లూరు, కోట ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను ఆయన పరిశీలించారు. కైవల్య నదిలో వరద నీరు రావడంతో గూడూరు-విందూరు మార్గాల మధ్య రాకపోకలను తహసీల్దార్ ప్రసాద్ నిలిపివేశారు. ఆదిశంకర కళాశాల వైపు వెళ్లే మార్గంలో పంబలేరు వద్ద గ్రామీణ పోలీసులు రాకపోకలు ఆపేశారు. విందూరు గ్రామంలో విద్యుత్తు స్తంభం కూలి ఆటోపై పడడంతో ఆటో ముందు భాగంగా పూర్తిగా దెబ్బతింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పులికాట్ సరస్సు పోటెత్తింది. కేవీబీపురం వద్ద కాళంగి జలాశయానికి 7 గేట్లు ఎత్తివేయడంతో నది ఉగ్రరూపం దాల్చింది. సూళ్లూరుపేటలోని దొండకాలువ, నెర్రికాలువ, చేపకాలువ ఉప్పొంగి రాకపోకలు నిలిచిపోయాయి. బాలిరెడ్డిపాలెం వద్ద వంతెనపై నీరు చేరడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాకాడు- చిట్టమూరు, ముట్టెంబాక- చిట్టమూరు, వావిళ్ల పాలెం-కొండూరు గ్రామాల వద్ద రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండడంతో తాత్కాలికంగా రాకపోకలను తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, ఎస్సై నాగబాబు నిలిపివేశారు. పెళ్లకూరు మండలంలో పెళ్లకూరు, చిల్లకూరు, జీలపాటూరు, చావాలి గ్రామాల్లో ఇటీవల వేసిన వరినాట్లు నీట మునిగాయి. నాయుడుపేట మండలం పుదూరు, విన్నమాల, పండ్లూరు ప్రాంతాల్లో వరినాట్లు దెబ్బతిన్నాయి. తనయాలి వద్ద కాళంగి నది, వెదురుపట్టు వద్ద పాలకాలువ, పూలతోట వద్ద ఉన్న కన్నాకాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పెళ్లకూరు మండలం చెంబేడు, శిరసనంబేడు ఎగువ చెరువుల నుంచి వరదనీరు రావడంతో పెన్నేపల్లి వాగు ఉద్ధృతంగా పారుతోంది. – న్యూస్‌టుడే బృందం

గూడూరు- దుగరాజపట్నం రోడ్డుపై చేరిన నీరు ❖ పెళ్లకూరు వద్ద నీట మునిగిన వరిపైరు ❖ పూలతోట వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కన్నాకాలువ ❖ వెదురుపట్టులో దెబ్బతిన్న పూరిల్లు

బకాయిలు చెల్లించాలని నిరసన

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు బకాయిలను తక్షణమే చెల్లించాలంటూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బుధవారం కార్యాలయం ప్రాంగణంలో కార్మికులు నిరసన తెలిపారు. అశోక్, కందప్ప, మునిరాజా, సురేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వాకాడు,న్యూస్‌టుడే: వాలమేడు ఎస్టీ కాలనీలో మానికల శీనయ్య ఇంట్లో వంట గ్యాస్ లీకై తీవ్రంగా నష్టపోవడంతో జనసేన మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త మస్తానయ్య రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు.

మగ్గం గుంత పరిశీలిస్తున్న విజయానంద్

చేనేతల సమస్యలు పరిష్కరించేలా చర్యలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చేనేత అభివృద్ధి అధికారి విజయానంద్ తెలిపారు. చెన్నూరులో మగ్గం గుంతలను బుధవారం ఆయన పరిశీలించారు. తెదేపా మహిళా నేత మట్టం శ్రావణి మాజీ చేనేత సొసైటీ నాయకులు శ్రీనివాసులు, రాజనాల పాల్గొన్నారు.

కాలువ ఏర్పాటుకు హామీ

తడ, న్యూస్‌టుడే: పూడి గ్రామం వద్ద డ్రైనేజీ కాల్వ ఏర్పాటు చేస్తామని స్వర్ణటోల్ ప్లాజా మేనేజరు రమేష్ హామీ ఇచ్చారు. వర్షం పడినప్పుడల్లా గ్రామానికి వెళ్లే మార్గంలో నీరు చేరి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుండటంతో వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కె.శెల్వం స్వర్ణటోల్ ప్లాజా మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన బుధవారం గ్రామానికి చేరుకొని కాలువ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

'పూర్వవైభవం ఖాయం'

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఏపీలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి, తమిళనాడు ఎంపీ సుధా రామకృష్ణన్ అన్నారు. పట్టణంలోని నాగేశ్వరి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కార్యకర్తలు, నేతలతో సమావేశం నిర్వహించారు. గోపి, మదన్‌మోహన్‌రెడ్డి, పంటా శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆహార పంపిణీ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని బాపూజీ, ఎస్టీ కాలనీ ప్రజలకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ బుధవారం మధ్యాహ్నం ఆహార పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకరరెడ్డి, ఏజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలు చేరుకోవాలి

కోట, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను పూర్తి చేయాలని తెదేపా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. కోటలోని ఎంఆర్సీ భవనంలో బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యాన దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో1, ఎంఈవో2 శిరీష, మస్తానయ్య పాల్గొన్నారు. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని షాదీ మంజిల్‌లో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పాల్గొని దివ్యాంగులకు పలు క్రీడాపోటీలను నిర్వహించి, బుధవారం బహుమతులను అందజేశారు. డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో 6న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

బహుమతులు అందజేస్తున్న జలీల్‌అహ్మద్ తదితరులు

బ్యారేజీకి సైరన్ ఏర్పాటు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడులోని స్వర్ణముఖి బ్యారేజీకి మరో రెండు రోజుల్లో సైరన్ ఏర్పాటు చేస్తున్నట్లు జలవనరుల శాఖ గూడూరు ఈఈ బాబు తెలిపారు. బ్యారేజీలో వరద ప్రవాహాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. బ్యారేజీ వద్ద 13 గేట్లు ఎత్తివేసి 17 వేల క్యూసెక్కులను దిగువకు విడుదల చేశామన్నారు. వరదనీరు అధికంగా వచ్చి గేట్లు ఎత్తే సమయంలో 5 కి.మీ పరిధిలోని అన్నీ గ్రామాలకు సమాచారం తెలిసేలా సైరన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. డీఈ చంద్రశేఖర్, ఏఈలు శ్రీనివాసరావు, కృష్ణయ్య, లీలామోహన్ పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో దిత్వా తుపాను ప్రభావంతో పడిన వర్షాలకు ఇప్పటి వరకు దెబ్బతిన్న ర.భ శాఖ రోడ్లకు రూ.25 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఈఈ రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆయన వాకాడు, కోట, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లో రోడ్లను పరిశీలించారు. డీఈలు చంద్రశేఖర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, ఏఈ చినరాయుడు ఉన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీకి చెందిన 40 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు హైదరాబాద్‌లోని ఇన్ఫోసిస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందారని డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ప్లేస్‌మెంట్ అధికారి కిషాంధర్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విజేతలను కళాశాలలో అభినందించారు.

రైతులకు విత్తన ఉత్పత్తిపై అవగాహన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పాలిచెర్ల గ్రామంలో రైతన్నా- మీ కోసం ముగింపు కార్యక్రమంలో భాగంగా అన్నదాతలకు విత్తన ఉత్పత్తిపై బుధవారం అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ అధికారి సునీత, పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ పాల్గొన్నారు. **పెళ్లకూరు, న్యూస్‌టుడే:** నెలబల్లి రైతు సేవా కేంద్రంలో బుధవారం ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి సిహెచ్ విజయ భారతి, రైతులు పాల్గొన్నారు.

వరాహాల.. స్వైరవిహారం

కోట మండల కాంప్లెక్స్ ప్రాంగణంలో వరాహాలు సంచరిస్తూ స్వైరవిహారం చేస్తున్నాయి. స్థానికులు, కార్యాలయ సిబ్బంది, అధికారులు, పలు గ్రామాల నుంచి పనులపై వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై ఎంపీడీవో దిలీప్ కుమార్‌ను వివరణ కోరగా పందుల బెడద లేకుండా నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కోట

అడుగుకో గుంత... ప్రమాదాల చెంత

మండలంలోని ఉగ్గుమూడి గ్రామం నుంచి డేగవారికండ్రిగ గ్రామానికి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పెద్దగా మారడంతో చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

3 కి.మీలు 8 చోట్ల గోతులు

విద్యానగర్ నుంచి గూడలి వరకు ఉన్న ర.భ రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవలి వర్షాలకు రోడ్డు చెరువును తలపిస్తోంది. విద్యానగర్ నుంచి గూడలి వరకు మూడు కి.మీ రోడ్డుపై 8 చోట్ల భారీ గోతులు పడ్డాయి. ఈ విషయమై ర.భ ఇన్‌చార్జి ఏఈ మల్లికార్జునరావును వివరణ కోరగా త్వరలోనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కోట

బాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ఘనంగా కార్తిక దీపోత్సవం

కోట, న్యూస్‌టుడే: స్థానిక విషభయహర బాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా కార్తిక దీపోత్సవాన్ని నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు చేపట్టారు. విశేష అలంకరణలు చేశారు. అనంతరం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు చేసి, సాయంత్రం కార్తికదీపాన్ని వెలిగించారు.

స్థలం ఆక్రమణ

వెంకటగిరి: అమ్మవారి పేట చెరువు చుట్టుపక్కల ఉన్న సర్వే నంబర్ 215లో ఉన్న స్థలాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించి కంచె వేశారు. ఎమ్మెల్యే రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సంకల్ప పూజలు

శ్రీకాళహసి: ముక్కంటి ఆలయంలో చొక్కాని మహోత్సవాన్ని పురస్కరించుకుని సంకల్ప పూజలు ఘనంగా నిర్వహించారు.

ఆర్డీవో పరిశీలన

నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు:న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలంలో పాలచ్చూరు వద్ద మామిడి కాలువ కాజ్‌వేపై వరద ప్రవాహాన్ని ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దారు హరికృష్ణ పరిశీలించారు.

మామిడి కాలువను పరిశీలిస్తున్న ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దారు హరికృష్ణ

మాట్లాడుతున్న గూడూరు జిల్లా సాధన ఐకాస నాయకులు

గ్రామీణ ప్రాంతాలకు ఉద్యమం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు జిల్లా సాధన కోసం ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లాలని గూడూరు జిల్లా సాధన ఐకాస సభ్యులు తెలిపారు. పట్టణంలోని రోటరీ భవన్‌లో బుధవారం ఐకాస సభ్యులు కార్యాచరణపై చర్చించారు. వారు మాట్లాడుతూ సీఎంకు నియోజకవర్గంలోని అందరి సహకారంతో 10 వేల పోస్టుకార్డులు పంపించేలా లక్ష్యం పెట్టుకున్నామని చెప్పారు. అధికారుల అనుమతి తీసుకొని గడియార స్తంభం కూడలి వద్ద రిలే నిరాహర దీక్ష చేపడతామని వివరించారు. దశరథరామిరెడ్డి, జమాలుల్లా, శంకర్‌రెడ్డి, మణి, భాస్కర్‌గౌడ్, శశికుమార్, సునీల్, నారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పురపాలిక.. వసతులు కల్పించలేక

వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరి పురపాలికగా ఏర్పడి 20 ఏళ్లు గడుస్తోంది. అయినా నేటికీ సరైన వసతులు లేక పురవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రోడ్డు సౌకర్యం లేక పట్టణ ప్రజలు నానా అగచాట్లు పడాల్సి వస్తోంది. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలుస్తోంది. దీంతో నడవడానికి ఆస్కారం ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో 60 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ఇందులో మురికివాడలు దాదాపు 30 పైగా ఉన్నాయి. నేటికి ఈ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ నగర బాట పేరుతో నిధులు వెచ్చించి కొంత మేర కాలువలు, రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. 2014-19 కాలంలో తెదేపా పాలనలో మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో రూ.కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేశారు. ఆ తర్వాత గద్దెనెక్కిన వైకాపా అభివృద్ధి పనులను విస్మరించింది. ప్రధానంగా పురపాలికకు మంజూరైన నిధులను పక్కదారి పట్టించారు. విద్యుత్తు బకాయిలు, ఇతర వాటికి వినియోగించడంతో అభివృద్ధి ఊసే లేకుండా పోయింది.

వివరాలిలా..

పురపాలిక	వెంకటగిరి
ఆవిర్భవించి	20 ఏళ్లు
వార్డులు	25
జనాభా	60 వేలు

రెహమత్ నగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు

శిలాఫలకాలతో సరి

గత వైకాపా పాలనలో పట్టణ పరిధిలో విస్తారంగా శిలాఫలకాలు వేశారు. రోడ్డు పనులు ప్రారంభించేందుకు భారీగా ప్రారంభోత్సవాలు చేశారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ దిశగా పనులు జరిగిన దాఖలాలు లేవు. 4వ వార్డు రెహమత్ నగర్‌కు వెళ్లే మార్గంలో సిమెంటు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టినా గుత్తేదారుడు కీవాల్ నిర్మాణం చేయడంతో నేటికీ మొదలుకాలేదు. బీసీ కాలనీలో అంతర్గత వీధులన్నీ దుస్థితికి చేరాయి.

✦ వార్డుల్లో పడకేసిన సమస్యలు

రిక్తహస్తాలే మిగిలాయి

గత 30 సంవత్సరాల నుంచి ఇక్కడ రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులకు చెప్పినా రిక్తహస్తాలే మిగిలాయి. వర్షాకాలంలో మోకాటిలోతు నీటిలో తిప్పలు పడాల్సి వస్తోంది. ఇకనైనా స్పందించి రోడ్డు, కాలువ నిర్మాణాలు చేపట్టాలి. **- సుబ్రహ్మణ్యం స్థానికుడు**

బురదలో చిక్కుకున్న బస్సు

నాయుడుపేట, పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలంలో చెంబేడు మార్గంలో పుత్తేరి నుంచి శ్రీకాళహస్తి వస్తోన్న ఆర్టీసీ బస్సు పునబాకకండ్రిగ వద్ద ర.భ శాఖ రోడ్డుపై ఎదురుగా వస్తోన్న లారీని తప్పించబోయి రోడ్డు మార్జిన్‌లోకి దిగి ఒక్కసారిగా వాలింది. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: దొరవారిసత్రం, అక్కరపాక, పోలిరెడ్డిపాలెం, అయ్యపాలెం, మినమనమూడి గ్రామాల వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిలలో భారీగా నీరు నిలిచిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో 20 కి.మీలు అదనంగా ప్రయాణించాల్సి వచ్చింది.

రోడ్డు మార్జిన్‌లో కుంగిన బస్సు చక్రాలు, ప్రయాణికుల అవస్థలు

ఏళ్లుగా జాప్యం.. కేటాయించని స్థలం

✦ కార్మికులకు కలగా మారిన వైద్యసేవలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో మేనకూరు పారిశ్రామికవాడ కేంద్రంగా తలపెట్టిన కార్మిక వైద్యశాల గత ఐదేళ్లుగా కలగా మిగిలింది. ఈ ప్రాంతంలో ఉన్న కార్మికులను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ కార్మిక వైద్యశాల ఏర్పాటుకు 2017లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందుకు పారిశ్రామికవాడలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అప్పట్లో ఏపీఐఐసీని ఆదేశించింది. భూములు కేటాయింపు దశలో ఉండగా 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది. ఆసుపత్రిని తడ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని వైకాపా నేతలు నిర్ణయించినా, అయిదేళ్ల కాలంలో కనీసం భూములను కూడా కేటాయించలేక పోయింది. దీంతో కేంద్రం ప్రతిపాదనలను వెనక్కి తీసుకుంది.

అత్యవసరమైతే లేని సదుపాయాలు

మేనకూరు, అత్తివరం పారిశ్రామికవాడల్లో ఉన్న పరిశ్రమల్లో 11 వేల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఇవి కాకుండా చుట్టుపక్కల మండలాల్లో ఉన్న పరిశ్రమల్లో మరో నాలుగు వేల మంది కార్మికులు ఉన్నారు. రసాయన, ఉక్కు, ఇతర ఫార్మా పరిశ్రమల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. వీటిలో పనిచేసే కార్మికులు ప్రతి ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. కానీ ఇందుకు తగినట్లుగా సమీపంలో కార్మికులకు వైద్యశాల అందుబాటులో లేదు. నాయుడుపేట కేంద్రంగా ఉన్న ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుతం వీరు సేవలు పొందుతున్నారు. పరిశ్రమల్లో భారీ ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే అత్యవసర వైద్యం అందించే సదుపాయం స్థానికంగా అందుబాటులో లేదు. చెన్నై, తిరుపతి, నెల్లూరు నగరాలకు క్షతగాత్రులను తీసుకెళ్లే సమయానికి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కూటమి ప్రభుత్వం స్పందించి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానికంగా కార్మిక వైద్యశాల ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. వైద్యశాల ఏర్పాటుపై ఈఎస్ఐ డీఎం సూర్యకాంత్‌తో ప్రస్తావించగా విజయవాడ కార్మిక బీమా కార్యాలయ పరిధిలో ఉందని చెప్పారు.

పరిశ్రమల వివరాలు

పారిశ్రామికవాడలు	2
పరిశ్రమలు సంఖ్య	110
కార్మికులు సంఖ్య	11 వేలు

ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

బాలాయపల్లి: స్నేహితులతో కలసి ఈతకెళ్లిన అలిమిలికి చెందిన పి.ప్రసన్న (32) నాలుగు రోజుల క్రితం గల్లంతయ్యాడు. తండ్రి శీనయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బుధవారం కైవల్యా నది పొడవునా యువకుడి కోసం పోలీసులు గాలించారు. ఎస్సై గోపి వివరాల మేరకు ప్రసన్న అదే గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు గత నెల 30న నిండలి వద్ద కైవల్య నదిలో ఈతకు దిగారు. ప్రసన్న తిరిగి రాలేదు. అతని స్నేహితులను తల్లిదండ్రులు ఆరాతీయగా అసలు విషయం తెలిసింది. వెంటనే వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రసన్న (పాత చిత్రం)

నడిరోడ్డుపై ఆగిన ట్రాలీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విన్నమాల వద్దనున్న రింగు రోడ్డు ఎక్కే చోట సిమెంటు స్తంభాల ట్రాలీ ఒరిగింది. గుంటూరు నుంచి తిరుపతి వైపు వెళ్తున్న భారీ ట్రాలీలోని పొడవాటి సిమెంటు స్తంభాలు రింగు రోడ్డు ఎక్కే క్రమంలో ఒక వైపుకు ఒరగడంతో వెంటనే డ్రైవరు ఆపేశారు. దీంతో రింగురోడ్డు మధ్యలో భారీ ట్రాలీ ఆగింది. ట్రాలీ నడిరోడ్డులో ఆగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహదారులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే వాహనాన్ని పక్కకు తొలగించాలని వారు కోరుతున్నారు.

బహిరంగ వేలం

డిసెంబర్ నెల తేది : 04-12-2025

Vehicle No.	Description	Year
AP26TD-0219	AL DOST	2014

గమనిక : పైన తెలిపిన వాహనముల యొక్క ఋణగ్రహీత(లు) / హామీదారులు మా యందు ఋణం పొంది వాహనము కొనుగోలుచేసి ఋణము చెల్లించనందువలన పలుమార్లు నోటీసులను పంపడమైనది. కాని ఖాతరు చేయనందువలన పలుమార్లు నోటీసు పంపడమైనది. కాని ఖాతరు చేయనందున పై వాహనములను వేలము ద్వారా విక్రయించి ఋణము రాబట్టుకొనుటకు కంపెనీ నిర్ణయించడమైనది. షరతులు వర్తిస్తాయి.

వేలము జరుగు ప్రదేశం : శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, వెంకటాచలం, సర్వేపల్లి రోడ్డు, రైల్వేగేట్ దగ్గర, నెల్లూరు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.53-54, శ్రీనగర్‌కాలనీ, శ్రీనివాస కాంప్లెక్స్, మాగుంట లేఔట్, డమ్రో షోరూం దగ్గర, నెల్లూరు, ఫోన్ : 9849981316, 9849981418.

(c) eenadu

ఈనాడు విశాఖపట్నం

6న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

విశాఖ సాగర తీరాన 5 దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు విశాఖ నగరం వేదిక కాబోతోంది. ఈనెల 6న అక్కయ్యపాలెంలోని విశాఖ పోర్ట్ అథారిటీ డైమండ్ జూబ్లీ స్టేడియంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, స్కిట్స్, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు హాస్య బ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు సునీత, వందేమాతరం శ్రీనివాస్, రమ్య బెహరా, మోహన భోగరాజు, శ్రీకృష్ణ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్‌లు పండు, పల్సర్ బైక్ ఝాన్సీ, మురళీ బాబాయ్‌లు డ్యాన్స్‌లతో అలరిస్తారు. బుల్లితెర నటి, ప్రయోక్త సుమ, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ఈవెంట్ యాంకర్లుగా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి. –ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

రేపు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 5న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు అక్కయ్యపాలెంలోని పోర్ట్ స్టేడియం వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

హనుమత్ వ్రతం.. సర్వశుభప్రదం!

హనుమత్ వ్రతం సందర్భంగా సాగర్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పుష్పాలతో ఆకర్షణీయంగా అలంకరించి పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేడుకగా జరిపారు. –న్యూస్‌టుడే, సాగర్‌నగర్

మీకు అండగా.. మేముండగా!

బాధితులకు పోలీసుల ధైర్యం
'రికవరీ మేళా'లతో ఊరట

ఈనాడు–విశాఖపట్నం: ప్రయాణాల్లో విలువైన వస్తువులు మర్చిపోతుంటాం. ఇళ్లల్లో దొంగలు చొరబడి చోరీ చేస్తారు. సాధారణంగా ఇలా పోయిన నగదు, మొబైల్ ఫోన్లు, బంగారం, వాహనాలు, డాక్యుమెంట్లు తిరిగి దొరకడం పెద్ద సవాలే. అయితే సమగ్ర పరిశీలనతో, ఆధునిక టెక్నాలజీ సాయంతో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొత్తును బాధితులకు అందిస్తున్నారు. ఇందుకు రికవరీ మేళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కొన్ని నెలలుగా విశాఖ పోలీసులు నిర్వహించే రికవరీ మేళాలు నగరవాసులకు కొండంత ఊరట ఇస్తున్నాయి.

"పది రోజుల్లోనే: 'షీలా నగర్ వెంకటేశ్వర కాలనీలో ఉంటున్నాం. జులైలో వంద తులాల బంగారం, రూ.20లక్షల నగదు చోరీకి గురయ్యాయి. అవి అమ్మాయి పెళ్లి కోసం కూడబెట్టినవి. ఇక అమ్మాయి పెళ్లి చేయలేమని బాధపడ్డాం. గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేయగా ధైర్యం చెప్పారు. పది రోజుల్లో మా బంగారం, డబ్బు రికవరీ చేసి మేళాలో అప్పగించారు' అని షీలానగర్‌కు చెందిన నాగమణి సంతోషం వ్యక్తం చేశారు."

రికవరీ మేళాలో బాధితురాలికి నగదు అప్పగిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

సొత్తు పోయిన వెంటనే

- ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నెంబరు: 112

పోలీస్ కంట్రోల్ రూం నెంబరు: 0891–2565454

"ప్రతి ఫిర్యాదు విలువైంది. కోల్పోయిన సొత్తును తిరిగి బాధితులకు అందించడం మాత్రమే మా విధి కాదు. బాధితుల జీవితాల్లో ఆనందం తీసుకురావడం కూడా ఇందులో భాగమే"
- విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

సీపీ శంఖబ్రత బాగ్చీ బాధ్యతలు తీసుకున్నాక

2024 జులై నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు రికవరీ మేళాలు	16
నమోదైన కేసులు	1,154
మేళాల్లో అందించిన సొత్తు విలువ:	రూ. 15,56,87,992

2024 జులై నుంచి 2025 అక్టోబర్ వరకు రికవరీ ఇలా..

బంగారం	13,742 గ్రాములు
వెండి	27,661 గ్రాములు
నగదు	రూ.98.26 లక్షలు
290	ద్విచక్రవాహనాలు
21	ఆటోలు
04	లారీలు
07	కార్లు
5,630	ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు

ధ్రువీకరించుకొని: నేరస్థులను పట్టుకోవడమే కీలకం కాదు...బాధితులకు సొత్తు చేరడం ప్రధానం...అనేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు విశాఖ నగర ప్రజల్లో ధైర్యం నింపుతోంది. రికవరీ చేసిన వందలాది వస్తువులు ఒకే చోట ప్రదర్శనగా పెట్టి సంబంధిత యజమానులను పిలిచి అక్కడ ధ్రువీకరిస్తున్నారు. అప్పగించే కార్యక్రమాన్ని వేడుకలా నిర్వహిస్తున్నారు.

వ్యర్థాల మయం...శుభ్రత మాయం!

న్యూస్‌టుడే, జ్ఞానాపురం: జ్ఞానాపురం సమీప కాన్వెంట్ కూడలిలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో రహదారులు గోతులతో అధ్వానంగా ఉన్నాయి. ఇటీవల అడపాదడపా వర్షాలకు నీరంతా నిల్వ ఉండడంతో పాటు, భారీ వాహనాల రాకపోకలతో మొత్తం బురదమయంగా మారింది. దీనికితోడు నిత్యం మార్కెట్‌లో పోగయ్యే వ్యర్థాలను సకాలంలో తరలించకపోవడంతో పశువులు అక్కడ చేరి వాటిని చెల్లాచెదురు చేయడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. తీవ్ర దుర్వాసన, దోమల వ్యాప్తితో వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నేడు మంత్రి లోకేశ్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా పర్యటన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ గురువారం విశాఖ రానున్నారు. విజయవాడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి 3.40 గంటలకు బయలుదేరి పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్తారు. గురు, శుక్రవారాల్లో పర్యటన ముగిసిన తర్వాత తిరిగి విజయవాడకు పయనమవుతారు.

నగరానికే తలమానికం.. హెల్త్ సిటీ!

విశాఖలో అత్యాధునిక శస్త్రచికిత్సలు

హెల్త్‌సిటీలో ఆసుపత్రులు

ఈనాడు, విశాఖపట్నం: హనుమంతవాక కూడలి నుంచి ముడసర్లోవ రోడ్డు వరకు వరుసగా అన్నీ ఆసుపత్రులే. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న విశాఖ వైద్య విజ్ఞాన సంస్థతోపాటు అనేక ప్రైవేటు ఆసుపత్రులున్నాయి. అదే చినగదిలి పరిధిలోని హెల్త్ సిటీ. రాష్ట్రంలోనే తొలిసారిగా ఏర్పాటుచేసిన హెల్త్ సిటీ వైద్య పర్యాటకాన్ని ఆకర్షిస్తోంది. రోగులు అత్యాధునిక చికిత్స కోసం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లకుండా.. ఇక్కడే అన్నిరకాల శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ★ వాటిలో ఆర్థోపెడిక్, కీళ్ల మార్పిడి, గుండె, సంతాన సాఫల్య, రోబోటిక్ క్యాన్సర్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇక్కడి ఆసుపత్రుల్లో అధునాతన వైద్య పరికరాలతోపాటు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులున్నారు.

2006లో ఏర్పాటు: ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలందించేందుకు 2006లో చినగదిలిలో హెల్త్‌సిటీ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఐఐసీ) దాదాపు 100 ఎకరాలు కేటాయించింది. ప్రైవేటు ఆసుపత్రులు నెలకొల్పడానికి మార్కెట్ ధర కంటే తక్కువకే స్థలాలు కేటాయించారు.

★ అప్పట్లో ఎకరాకు రూ.2.4 కోట్ల నుంచి రూ.4 కోట్ల వరకు తీసుకున్నారు. ప్రస్తుతం అక్కడ 18 ప్రైవేటు ఆసుపత్రులుండగా.. ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి రోగులు వస్తుంటారు.

ఫిర్యాదులూ ఉన్నాయ్..

★ మెరుగైన వైద్యం అందుతుందనే ఆశతో వెళ్తున్న రోగులను కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు దోచుకుంటున్నాయనే ఫిర్యాదులున్నాయి.

★ శస్త్రచికిత్స చేయించుకుంటే వివిధ రుసుముల పేరిట జేబులు గుల్ల చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి.

★ హెల్త్‌సిటీలోని ఆసుపత్రుల్లో మొత్తం ఓపీ సేవల్లో 10 శాతం పేద, దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రజలకు ఉచితంగా అందించాలి.

★ 15 శాతం పడకలు ఉచితంగా పేదలకు చికిత్స అందించేందుకు కేటాయించాలి.

★ ప్రభుత్వ గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచిత చికిత్స అందించాలి. కొన్ని ఆసుపత్రుల్లో ఏపీఐఐసీ విధించిన ఈ నిబంధనలను పట్టించుకోవట్లేదని ఆరోపణలున్నాయి.

మాడవీధుల్లో శోభాయాత్ర నిర్వహిస్తున్న ఈవో సుజాత, అర్చకులు, భక్తులు

నృసింహ దీక్ష.. భక్తులకు రక్ష

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న స్వామి భక్తులు పవిత్రంగా ఆచరించే శ్రీనృసింహ దీక్షలకు బుధవారం సింహగిరిపై శ్రీకారం చుట్టారు. మండలం (41 రోజులు) రోజులపాటు ఈ దీక్షలు కొనసాగనున్నాయి. తొలుత ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో అర్చకులు తులసి మాలలు, రాగిమాడలు, పూజా సామగ్రిని అంతరాలయంలో స్వామి చెంతన ఉంచి పూజలు చేశారు. అనంతరం ఈవో ఎన్.సుజాత, ఏఈవో తిరుమలేశ్వరరావు, అర్చకులు, భక్త బృందాలు దీక్షా సామగ్రితో నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ సింహగిరి మాడవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. తూర్పు మాడవీధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై సింహాద్రినాథుడి ప్రతిరూపాన్ని కొలువుదీర్చి అర్చకులు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపారు. అనంతరం వేదమంత్రాల నడుమ వందలాది మంది భక్తులకు మాలధారణ చేశారు. దీక్షాధారులు నరహరిని సంకీర్తనలతో ఆరాధించారు.

మాలధారణలో పాల్గొన్న భక్తులు

ఒకటే టికెట్ తొమ్మిది ప్రదేశాలు చూడొచ్చు!

ఈనాడు, విశాఖపట్నం: సమీకృత టికెట్ (ఇంటిగ్రేటెడ్ కార్డు)తో పర్యాటకులను ఆకట్టుకునేలా... ఆదాయం పెంచుకునేలా వీఎంఆర్‌డీఏ ప్రణాళిక రూపొందించింది. ఈ కార్డుతో మ్యూజియంలతో పాటు పార్కులను సందర్శించొచ్చు. రోజూ నడకకు వెళ్లేవారు, తరచూ పార్కులను సందర్శించే వారిని దృష్టిలో పెట్టుకొని ఒక రోజు నుంచి ఏడాది కాల పరిమితితో సభ్యత్వ కార్డులు రూపొందిస్తున్నారు. త్వరలోనే వీటిని అందుబాటులోకి తేనున్నారు. వీఎంఆర్‌డీఏకు నగరంలో తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలున్నాయి. తీసుకునే సభ్యత్వం ఆధారంగా ఉచిత ప్రవేశం ఉండనుంది. క్యూఆర్ కోడ్, పాస్ విధానంలో దీన్ని అమలు చేయనున్నారు. దానిపైనే విశాఖ పర్యాటకం గురించి ప్రచారం చేయనున్నారు.

నూతన విధానం ప్రకారం..

కార్డు రకం	గడువు	ధర (రూ.)
ఒక రోజు(టికెట్)	ఒక రోజు	250-300
సిల్వర్	నెల	1,500
గోల్డ్	3 నెలలు	4,000
ప్లాటినం	6 నెలలు	8,000
డైమండ్	ఏడాది	15,000

ప్రస్తుత రుసుంలు ఇలా (రూ.లలో)..

సందర్శనీయ ప్రదేశం	పెద్దలు	పిల్లలు
కురుసురా జలాంతర్గామి	100	50
టీయూ-142	100	50
సీ-హారియర్	100	50
యూహెచ్-3హెచ్ హెలికాప్టర్	100	50
తెలుగు మ్యూజియం	20	10
సెంట్రల్ పార్క్	30	15
వీఎంఆర్‌డీఏ పార్క్	20	10
కైలాసగిరి	10	10
తొట్లకొండ	5	5

రెవెన్యూ పెంచేలా: సమీకృత కార్డుతో పర్యాటకుల వ్యయం తగ్గనుంది. సాధారణ టికెట్‌తో పర్యాటక ప్రదేశాలన్నిటినీ సందర్శించాలంటే పెద్దలకు రూ.485, పిల్లలకు రూ.250 ఖర్చవుతుంది. సమీకృత కార్డు తీసుకుంటే పెద్దలు రూ.250-300తో అన్నీ చూడొచ్చు.

పర్యాటకుల సౌలభ్యం కోసం: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు ఇంటిగ్రేటెడ్ కార్డు కొత్తగా తెస్తున్నాం. ప్రతి చోట టికెట్ తీసుకోవటానికి నిరీక్షించనక్కర్లేదు. అన్నిటికీ కలిపి తీసుకుంటే డబ్బు కూడా ఆదా అవుతుంది. వీటిలో కొన్నైనా ఎంపిక చేసుకోవచ్చు. రెండు నెలల్లో నూతన విధానం అమలులోకి రానుంది. ఇందుకు తగ్గ సాఫ్ట్‌వేర్ సిద్ధమవుతోంది. క్యూఆర్ కోడ్ సాయంతో ఎవరు ఎన్నిసార్లు సందర్శించారనే లెక్క కూడా తెలుసుకోవచ్చు.
– తేజ్‌భరత్, కమిషనర్, వీఎంఆర్‌డీఏ

ఎక్సైజ్ అధికారులపై ఫిర్యాదుతో కలకలం

ఈనాడు–విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా ఎలమంచిలిలో బినామీలతో బార్ ఏర్పాటు చేయించారని, ఇందుకు సొమ్ములు తమ నుంచే వసూలు చేశారని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్, ఎలమంచిలి సీఐ జ్ఞానేశ్వరిపై పలువురు మద్యం వ్యాపారులు అమరావతిలో ఫిర్యాదు చేయడం సంచలనమైంది. వీరిపై విచారణ సాగుతోంది. ఈ ఇద్దరు అధికారులు విశాఖలో పనిచేసి వెళ్లినవారే. సుధీర్ వైకాపా హయాంలో విజయనగరం, విశాఖలో చక్రం తిప్పారు. సీఐ జ్ఞానేశ్వరి ఎస్సైగా పనిచేసి పదోన్నతిపై వెళ్లారు. విశాఖ ఈఎస్ పరిధిలో ఉండే 117 బార్లకు సమయపాలన నుంచి మినహాయింపు ఇచ్చి బార్ల సిండికేట్ నుంచి సుధీర్ ప్రతి నెలా సొమ్ములు అందుకున్నారనే ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి.

సొమ్ముల వసూలు బాగోతం వెలుగులోకి

★ గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కాంపై ప్రస్తుత ప్రభుత్వంలో దర్యాప్తు చేస్తున్న సిట్ ఈఎస్‌కు చెందిన సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎలమంచిలిలో బార్ ప్రారంభించడానికి ముందే ప్రణాళికగా అధికారి అడుగులు వేసినట్లు తెలుస్తోంది. విశాఖ నుంచి సీఐగా పదోన్నతి పొందిన జ్ఞానేశ్వరికి ఎలమంచిలి స్టేషన్‌కు ఇన్‌ఛార్జిగా బాధ్యతలిచ్చారు. అక్కడ ఉన్న సీఐను సెలవులో వెళ్లాలని సూచించగా, ఆయన మధ్యలో తిరిగి విధులకు హాజరవ్వడానికి యత్నించినా పోస్టింగ్ ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. ఇక సదరు అధికారి బార్ కోసం తాను పెట్టిన రూ.26 లక్షల పెట్టుబడిని ఇన్‌ఛార్జి సీఐగా ఉన్న అధికారితో మద్యం వ్యాపారుల నుంచి వసూళ్లు చేయించారనేది ప్రధాన ఆరోపణ. బార్‌ను స్థానిక సిండికేట్ లీడర్‌కు అప్పగించడానికి పావులు కదిపిన విషయం తెలుసుకున్న మద్యం వ్యాపారులు 'పెట్టుబడి మేం పెడితే ఇదేంటి' అని అడ్డం తిరగడంతో ముడుపుల బంధం తెగింది.

★ ఈ వ్యవహారంపై విశాఖలో ఉండే ఓ ఉన్నతాధికారి వద్ద అనకాపల్లి కార్యాలయంలో రెండు, మూడు సార్లు పంచాయితీ పెట్టినా, లాభం లేకపోయింది. సొమ్ములు కూడా వెనక్కి వచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో మద్యం వ్యాపారులు అమరావతిలో ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది.

24వ వర్ధంతి

మీరు మమ్మల్ని వీడి నేటికి 24 సంవత్సరములైనను, మీ మధుర స్మృతులనే స్మరిస్తూ... మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ఇట్లు:
కుమారుడు, కోడలు,
కుమార్తెలు, అల్లుళ్ళు,
మనుమలు, మనుమరాండ్రు
మరియు బంధుమిత్రులు

కీ.శే. చిన్న వెంకటేశ్వర్లు
వ్యవస్థాపకులు
విశాఖాంధ్ర స్టేట్ ఇండస్ట్రీస్
విశాఖపట్నం

తూర్పు తీరం... రక్షణ కవచం

★ వ్యూహాత్మక స్థావరంగా 'ఐఎన్ఎస్ వర్ష'
★ నేడు భారత నేవీ దినోత్సవం

సింధియా, న్యూస్‌టుడే: దాయాది దేశం పాకిస్థాన్‌కు చెందిన పీఎన్ఎస్ ఘాజీ (జలాంతర్గామి)పై 1971లో భారత నౌకాదళం వ్యూహాత్మకంగా దాడిచేసి విజయ బావుటాను ఎగరేయడంతో ఏటా డిసెంబరు 4న భారత ప్రభుత్వం 'నౌకాదళ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ.

యుద్ధనౌకల విన్యాసం

★ నవంబరు ఆఖరు, డిసెంబరు ఒకటి నుంచి కూడా ఆర్కేబీచ్ వద్ద భారత నేవీ యుద్ధనౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సిబ్బంది కవాతు, విన్యాసాలను మూడు రోజుల పాటు ప్రదర్శించి నాలుగో రోజు (డిసెంబరు 4న) తీరంలో ఎంతో అట్టహాసంగా వేడుక జరిపేవారు. ఈ వేడుకల్లో అతిథులకు సైనిక వందనం చేసేవారు.

జాతికి అంకితం: ప్రపంచస్థాయిలో శత్రుదేశాల నుంచి తలెత్తే ఎలాంటి ముప్పునైనా అలవోకగా ఎదుర్కొనేలా భారత నేవీ తన శక్తి సామర్థ్యాన్ని ఏటికేడాది పెంచుకుంటోంది. ఏడాదికాలంలో 12 యుద్ధనౌకలను జాతికి అంకితం చేసి రక్షణ సేవల్లోకి తీసుకున్నారు. వీటిలో ఉదయగిరి, హిమగిరి వంటి ప్రతిష్ఠాత్మక నౌకలు ఉండటం విశేషం. అలాగే వార్‌షిప్ డిజైన్ బ్యూరో ద్వారా అభివృద్ధి చేసిన నౌకగా ఉదయగిరి పేరుగాంచింది.

విశాఖలో ఉత్సవాలు ఇలా..: పదేళ్ల కిందటి వరకు ఏటా నవంబరు ఆఖరి గురు, శుక్ర, శని, ఆదివారాల్లో విశాఖలోని పైపులైను జంక్షన్ వద్ద పెద్దఎత్తున 'నేవీ మేళా'ను నిర్వహించేవారు. ఈ మేళాలో యుద్ధనౌకలు, క్షిపణులు, టార్పెడోలు, జలాంతర్గాముల నమూనాలను ప్రదర్శించేవారు. ఐఎన్ఎస్ శాతవాహన మైదానంలో హెలికాప్టర్, తదితర విన్యాసాలు ఉండేవి. అలాగే శుక్ర, శని, ఆదివారాల్లో నేవల్‌డాక్‌యార్డులో జెట్టీల వద్ద యుద్ధనౌకల సందర్శనకు నగర పౌరులను అనుమతించేవారు.

★ కొవిడ్ తర్వాత కొంత విరామం వచ్చింది. గత ఏడాది ఒడిశాలోని పూరీ తీరాన నేవీ డే వేడుకలు జరపగా.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది కేరళలోని తిరువనంతపురం తీరంలో ఉత్సవాలు జరుపుతుండటం విశేషం.



రాంబిల్లిలో : ఇప్పుడు ఉన్న విశాఖ పాత బేస్‌కు అనుసంధానంగా విశాఖపట్నానికి 40 కి.మీ. దూరంలోని రాంబిల్లిలో అత్యంత ఆధునిక భద్రతతో కూడిన ఐ.ఎన్.ఎస్. వర్ష స్థావర నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇది జలాంతర్గాముల స్థావరంగా పనిచేయనుంది.

'స్థాయీ'లో దోపిడీ ప్రణాళిక!?

257 అంశాలతో భారీ అజెండా రూపకల్పన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 'స్థాయీ' సమావేశం శనివారం జరగనుంది. 257 అంశాలతో అజెండా సిద్ధం చేసి, ఆయా కాపీలను బుధవారం స్థాయీ సభ్యులకు అందజేశారు. ఒకేసారి ఎక్కువ అంశాలను పెట్టడం ద్వారా, ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం దక్కేలా వ్యూహం రచించినట్లు చర్చ సాగుతోంది.

★ యోగాంధ్ర నిర్వహణలో భాగంగా ఏయూలో హెలిప్యాడ్ నిర్మించామని, అక్కడున్న రాళ్లను పగలగొట్టి, తరలించడానికి రూ.4.72 లక్షలు, రూ.3.37 లక్షలు, రూ.4.65 లక్షల చొప్పున ఖర్చయినట్లు జోన్-3 ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదించారు. ఏయూ మైదానంలో రోజూ చాలా మంది ఆటలు ఆడుతుంటారు. వారెవరికీ కనిపించని రాళ్లు ఇంజినీరింగ్ అధికారులకు మాత్రమే కనిపించడం గమనార్హం.

★ 5వ వార్డు నుంచి 13వ వార్డు వరకు సాధారణ పారిశుద్ధ్య కార్మికులతో పాటు, 200 మంది సిబ్బంది కూలి ప్రాతిపదికన పని చేస్తున్నట్లు ప్రతిపాదించారు. కాని క్షేత్రస్థాయిలో కనీసం 30 మంది కూడా అదనంగా లేరనే విమర్శలున్నాయి. ★ సిల్వర్ స్పూన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌కు బీచ్‌రోడ్డులో అదనంగా 367 చదరపు అడుగుల స్థలాన్ని నెలకు రూ.2.29 లక్షల వ్యయంతో లీజుకు ఇచ్చేలా ప్రతిపాదించారు. ప్రస్తుతం సిల్వర్‌స్పూన్‌కు ఇచ్చిన స్థలం కంటే 1010 చదరపు అడుగుల స్థలం అదనంగా వినియోగిస్తున్నారు. ఆ మొత్తం స్థలాన్ని మరోసారి పరిశీలన చేసి, అద్దె నిర్ణయిస్తే, జీవీఎంసీకి ఆదాయం పెరుగుతుందనే సూచనలున్నాయి.

★ పాండురంగాపురంలో జీవీఎంసీ అతిథి గృహానికి రూ.48 లక్షలతో ఫర్నీచర్ కొనుగోలు ప్రతిపాదనపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి.

పలు రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజన్‌లో గరివిడి-సిగడాం- చీపురుపల్లి స్టేషన్ల మధ్య ఆటో సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించిన పనులు చేపడుతున్న నేపథ్యంలో పలు రైళ్లు రద్దు చేయనున్నట్లు వాల్తేర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ ఈనెల 6, 7న విశాఖ-పలాస (67289/90), 5, 7న విశాఖ-బ్రహ్మపుర (58532) (18526), 6, 8న బ్రహ్మపుర- విశాఖ (58531) (18525) రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు.

నేడు 'రెండో గురువారం' పూజలు

వివరాలు 6లో

MANAGEMENT SEATS AVAILABLE
LLB 3years | BA . LLB 5years | LLM 2 years
D.Pharma B.Pharma M.Pharma
Cont : 8332978328, 9154087107

చెప్పింది వినాలి... అడిగినంత ఇవ్వాలి

గాజువాక ఏఎస్ఓ తీరిది
ఎట్టకేలకు అనిశా వలలో

గాజువాక, న్యూస్‌టుడే : రేషన్ సరఫరా వాహనాలను పోలీసుస్టేషన్ నుంచి విడిపించేందుకు అవసరమైన ఆర్డరు ఇవ్వడానికి బాధితుడి నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటూ పౌరసరఫరాల శాఖ సర్కిల్-3 ఏఎస్ఓ టి.కృష్ణ బుధవారం సాయంత్రం అవినీతి నిరోధకశాఖ (అనిశా)అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాలివి. గత ఫిబ్రవరిలో పెదగంట్యాడకు చెందిన నారాయణ, ఆకాశ్‌లు రెండు మినీ వ్యాన్లలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణపై ఏఎస్ఓ కృష్ణ న్యూపోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించి వాహనాల రిలీజ్ ఆర్డరును తెచ్చుకున్నారు. జేసీ ఆ వాహనాలను రిలీజ్ చేయాలని కృష్ణకు ఆదేశాలు జారీచేశారు. అయినా స్పందించకపోగా ఒక్కో వాహనానికి రూ.5వేలు చొప్పున ఇస్తే ఆర్డరు ఇస్తానని ఏఎస్ఓ లంచం డిమాండ్ చేశారు. విసిగిపోయిన బాధితులు మంగళవారం అనిశా అధికారులను ఆశ్రయించారు. బుధవారం రెండు వాహనాల రిలీజ్‌కు బాధితుడు నారాయణ సర్కిల్-3 కార్యాలయంలో రూ.10వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఎస్పీ రమణమూర్తి నేతృత్వంలో నలుగురు సీఐలు, సిబ్బంది దాడులు జరిపారు. కార్యాలయంలోకి ఎవరినీ రానీయకుండా సిబ్బంది రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ఇతర పత్రాలను తనిఖీ చేశారు. కృష్ణను అరెస్టు చేశామని, గురువారం ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపర్చనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఏఎస్ఓ టి.కృష్ణను విచారిస్తున్న డీఎస్పీ రమణమూర్తి

చేయి తడిపితే చాలు: గాజువాక సర్కిల్-3 కార్యాలయంలో మూడేళ్లక్రితం చేరిన కృష్ణపై అనేక ఆరోపణలు ఉన్నాయి. కొందరు దళారులను అనుచరులుగా పెట్టుకుని నెలనెలా ప్రతి రేషన్ డిపో నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారంటూ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లాయి. దిగువ సిబ్బందితో రేషన్ డిపోల్లో తనిఖీలు చేపడుతూ ఏమాత్రం నిత్యావసరాల స్టాక్ ఎక్కువ, తక్కువ ఉన్నా డీలర్లను ఇబ్బందులు పెడుతుంటారన్న విమర్శలు ఉన్నాయి.

'ఉక్కు యాజమాన్య ఉత్తర్వులు చెల్లవు'

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: ఉత్పత్తితో జీతాలు ముడిపెడుతూ ఉక్కు యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులు చెల్లవని ప్రాంతీయ లేబర్ కమిషనర్ చెప్పినట్టు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించేందుకు విడుదల చేసిన ఉత్తర్వులపై ఉక్కులోని మూడు ప్రధాన కార్మిక సంఘాలు కమిషనర్‌కు వేర్వేరుగా ఫిర్యాదు చేయగా... బుధవారం కమిషనర్‌తో జరిగిన సమావేశంలో ఈ మేరకు పేర్కొన్నారన్నారు. అయితే కర్మాగారం ఆర్థిక నష్టాలను చవిచూస్తుందని యాజమాన్యం ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇరు వైపుల వాదనలు విన్న కమిషనర్ తగ్గించిన ఉద్యోగుల జీతాల బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించాలని ఆదేశించినట్టు నాయకులు తెలిపారు. చర్చల్లో యాజమాన్యం నుంచి అధికారులు బి.జోగారావు, బి.శేషగిరి, కె.సుందర్, వైహెచ్.శంకర్, కార్మిక సంఘాల నుంచి కేఎస్ఎన్.రావు, డి.ఆదినారాయణ (ఏఐటీయూసీ) ఎం.రాజశేఖర్, పి.వి.రమణమూర్తి(ఇంటక్), యు. రామస్వామి, జె.అయోధ్యరామ్ (సిటూ)పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, తదితరులు

విశాఖలీగల్, న్యూస్‌టుడే : పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం అందరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలో బుధవారం ఉదయం జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ, న్యాయవాదుల సంఘం, భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'క్లీన్ అండ్ గ్రీన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి సీహెచ్.రాజు మాట్లాడుతూ... పౌరులంతా ఒక్కో మొక్క నాటి, సంరక్షించాలన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ ప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎంకె.శ్రీనివాస్, ఎల్.పార్వతీనాయుడు, జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.యశ్వంత్‌వర్మ. లోక్ అదాలత్ జాతీయ శిక్షకులు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న అదనపు జిల్లా న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు, చిత్రంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

విశాఖ వేదికగా ఐఎఫ్ఆర్, మిలాన్ విన్యాసాలు

వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

సమావేశంలో మాట్లాడుతున్న ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

ఈనాడు–విశాఖపట్నం, సింధియా న్యూస్‌టుడే : నేవీ ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్ విన్యాసాలకు విశాఖ వేదిక కానున్నట్లు ఈస్టర్న్ నేవల్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా తెలిపారు. నేవీ డే సందర్భంగా బుధవారం ఐఎన్ఎస్ హిమగిరి నౌకపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026 ఫిబ్రవరిలో జరగనున్న ఈ విన్యాసాలకు ఇప్పటికే 137 దేశాలకు ఆహ్వానం పంపగా.. అందులో 65 దేశాలు పాల్గొనేందుకు అంగీకరించాయన్నారు. దీనికోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 18న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన దేశ సైనిక శక్తిని చాటిచెప్పామన్నారు. దేశ రక్షణకు ఎల్లప్పుడూ యుద్ధనౌకలు, జలాంతర్గాములు అప్రమత్తంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాదిలో ఆరు కొత్త యుద్ధనౌకలు సేవల్లో చేరగా మరో 51 యుద్ధనౌకలు దేశీయంగా నిర్మాణంలో ఉన్నాయన్నారు. విపత్తుల్లో సహాయక చర్యలకు భారత నేవీ ముందువరుసలో ఉందన్నారు. ప్రస్తుతం శ్రీలంకలో సాగర్‌బంధు పేరిట మానవతా సాయాన్ని అందించే విధుల్లో నౌకాదళం ఉందన్నారు. ఇటీవల ఈస్టిండియా పెట్రో కంపెనీలో జరిగిన ప్రమాద సమయంలోనూ నేవీ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సహాయ చర్యలు చేపట్టామన్నారు.

నేడు 'భారత్- దక్షిణాఫ్రికా' క్రికెటర్ల రాక

స్టేడియాన్ని పరిశీలిస్తున్న ఏసీఏ సీఈఓ గిరీష్ డాంగ్రే, సెలక్షన్ కమిటీ ప్రతినిధి ప్రసాద్ తదితరులు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 6న నగరంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే వన్డే మ్యాచ్‌లో తలపడేందుకు 'భారత్- దక్షిణాఫ్రికా' జట్ల క్రీడాకారులు గురువారం నగరానికి రానున్నారు. సాయంత్రం 4:40 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా బీచ్‌రోడ్డులోని రాడిసన్‌బ్లూ హోటల్‌కు వెళ్తారు. శుక్రవారం ఇరు జట్ల క్రీడాకారులు స్టేడియంలో సాధన చేయనున్నారు. క్రీడాకారుల భద్రతకు పోలీసుశాఖ ప్రత్యేక బందోబస్తు సిద్ధం చేసింది.

★ ఏసీఏ ప్రతినిధులు బుధవారం స్టేడియంలో ఏర్పాట్లపై ఆరా తీశారు. మైదానం, పిచ్, అవుట్‌ఫీల్డ్, గ్యాలరీలు తదితరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ సంఘం(ఏసీఏ) సీఈఓ గిరీష్ డాంగ్రే మాట్లాడుతూ... అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్టేడియం చీఫ్ క్యూరేటర్ నాగమల్లయ్య మాట్లాడుతూ... ఇరుజట్ల బ్యాటింగ్, బౌలింగ్‌కు పూర్తిస్థాయిలో సహకరించేలా పిచ్‌ను తయారు చేశామన్నారు. కార్యక్రమంలో స్టేడియం ఇన్‌ఛార్జి జె.కె.ఎం.రాజు, సెలక్షన్ కమిటీ ప్రతినిధి ఆర్.వి.సి.ప్రసాద్, ఏసీఏ మీడియా మేనేజర్ వై.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆదాయం పెంచేందుకు కృషి

'రైతన్నా మీకోసం' వేదిక వద్దకు ఎడ్లబండిపై వచ్చిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు నాగలి బహూకరించిన రైతులు

ఆనందపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగాన్ని ఆధునిక సాంకేతికతతో జోడించి రైతుల ఆదాయం పెంచేందుకు సర్వే జరిగిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బోని గ్రామంలో బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి చేపట్టిన ఈ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వానికి చేరవేస్తున్నారు. ఆ మేరకు నిధులు, విధులు పక్కా కాకుండా సమగ్ర ప్రణాళిక సిద్ధమవుతోందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రదర్శనను అతిథులంతా తిలకించారు. అంతకుముందు ఎడ్లబండిపై వేదిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే గంటాకు స్థానిక రైతులు ఓ నాగలిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు కె.రామస్వామి, నాయకులు గాడు వెంకటప్పుడు, రామారావు, స్వామినాయుడు, అప్పలరాజు, నాగరాజు, సురాల సత్యవరప్రసాద్, ఉప కలెక్టర్ జ్ఞానవేణి, వ్యవసాయ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన మెడికోలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఆంధ్ర వైద్య కళాశాల మెడికోలు క్రీడా పోటీల్లో ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యాదేవి తెలిపారు. గతనెల 28 నుంచి 30 వరకు ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం జీఎస్ఎల్ మెడికల్ కళాశాల ఆవరణలో అంతర్ మెడికల్ కళాశాలల క్రీడా పోటీలు జరిగాయి. హాజరైన ఏఎంసీ మెడికోలు వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని, టెన్నిస్ పోటీల్లో మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ప్రతిభ చూపిన వారిని బుధవారం కళాశాలలో అభినందించారు. కార్యక్రమంలో క్రీడల విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, పీడీ డాక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు, క్రీడల విభాగం కార్యదర్శి ఎన్.భానుసరీష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, క్రీడల విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ సునీల్‌కుమార్, పీడీ డాక్టర్ ఎం.ఎస్.ఎన్.పాత్రుడు తదితరులు

కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో సీపీ శంఖబ్రతబాగ్చీ, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వివిధ శాఖల అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, అవసరమైతే న్యాయవాదుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్‌తో పాటు, సీపీ శంఖబ్రతబాగ్చీ, ఎమ్మెల్సీ పి.రుద్రభాను, తదితరులు పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు విచారణ దశలో 113 కేసులు, పెండింగ్/ట్రయల్ దశలో 689 కేసులు ఉన్నాయని.. వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. బాధితులకు నిర్ణీత సమయంలో పరిహారం అందించాలన్నారు. సమావేశంలో డీసీపీలు మణికంఠ, మేరీప్రశాంతి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ కె.రామారావు, ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు, ఆర్డీఓ సుధాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రెండో గురువారం' పూజలు

అలంకరణలో అమ్మవారు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం రెండో గురువారం పూజలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి గురువారం పూజల సందర్భంగా ఎదురైన అనుభవాల దృష్ట్యా... వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

★ తెల్లవారు జామున 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాధారణ భక్తులకు నిరంతరంగా అమ్మవారి దర్శనాలు కల్పించనున్నారు. అందుకు తగ్గట్టుగా టౌన్ కొత్తరోడ్డు నుంచి క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

★ పోలీసుల సూచనలతో పార్కింగ్ ప్రదేశం వద్ద రెండు, బురుజుపేట సాయి బాబా గుడి వద్ద ఒకటి, రీడింగ్ రూమ్ అపోలో ఫార్మసీ వద్ద ఒకటి చొప్పున ప్రసాదం విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆలయ ఈఓ కె.శోభారాణి తెలిపారు.

★ దర్శనాలకు వచ్చే అధికారులు, వీఐపీలు ఉదయం 6 గంటల నుంచి 8 గంటలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల్లోపు రావాలని ఈఓ సూచించారు.

★ ఘోషాస్పత్రి, అమ్మవారి ఆలయం, రీడింగ్ రూమ్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 600 మంది పోలీసులు భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. 50కిపైగా సీసీ కెమెరాలను అమర్చారు.

★ క్యూలైన్లలో ఉండే భక్తులు, చిన్నపిల్లలకు అవసరమైన తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు, పాలు పంపిణీ చేయనున్నారు.

★ బుధవారం ఉదయం అమ్మవారిని వెండి ఆభరణాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అప్పన్నస్వామి హుండీ ఆదాయం రూ.1.66కోట్లు

హుండీల ఆదాయం లెక్కింపును పర్యవేక్షిస్తున్న డిప్యూటీ ఈవో రాధ

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. సింహగిరి పరకామణి కేంద్రంలో దేవస్థానం డిప్యూటీ ఈవో సింగం రాధ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది హుండీలను తెరిచారు. 21రోజులకు గాను భక్తులు కానుకల రూపంలో రూ.1,66,01,91 నగదు, 61.150గ్రాముల బంగారం, 6.720 కిలోల వెండి సమర్పించారని రాధ తెలిపారు.

రిక నెం: 234/2024/ఎ1, తేది: 3-12-2025 ఐ.టి.డి.ఎ. పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా

టెండర్ నోటీస్

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, ఐ.టి.డి.ఎ., పాడేరు ప్రాంతమునకు చెందిన 100 మంది గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు YTC వేపగుంట, విశాఖపట్నం నందు సివిల్ సర్వీసు UPSC/APPSC పరీక్షలకు సుమారు 11 నెలలు కాలపరిమితితో ఉచిత కోచింగ్ నిర్వహించబడును. కోచింగ్ ఇచ్చుటకు అనుభవజ్ఞులైన కోచింగ్ కేంద్రాలు అవసరమైయున్నవి. కావున ఆసక్తిగల మరియు అనుభవం కలిగిన కోచింగ్ కేంద్రాలు నుండి సీల్డ్ టెండర్స్ కోరబడుచున్నవి. కోచింగ్ కేంద్రాలు ఐ.టి.డి.ఎ. కార్యాలయము నుండి ఆఫీస్ పనిదినములలో టెండర్ డాక్యుమెంట్ కాస్ట్‌గా రూ.5000/- (Non-Refundable) డి.డి. రూపేణా చెల్లించి టెండర్ డాక్యుమెంట్ తేది: **05-12-2025** నుండి **12-12-2025** మధ్యాహ్నం **1 PM** లోపున తీసుకొని పూర్తి చేసిన టెండర్స్ సీల్డ్ కవర్లలో వుంచి ఐ.టి.డి.ఎ. కార్యాలయము నందు ఉంచిన టెండర్ బాక్స్ నందు తేది: **12-12-2025** మధ్యాహ్నం **3 PM** లోపున వేయవలసినదిగా కోరడమైనది. టెండర్ బాక్స్ అదే రోజు సాయంత్రం **4 PM** తరువాత ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. పాడేరు వారిచే కాని లేక వారిచే నియమించబడిన కమిటీ వారిచే కాని తెరువబడును.

★ **టెండర్ డాక్యుమెంట్ లభించు స్థలము :** ఐ.టి.డి.ఎ. పాడేరు కార్యాలయము తేది:**05-12-2025** నుండి **12-12-2025** మధ్యాహ్నం **1 PM** లోపున

★ **సీల్డ్ టెండర్‌లు స్వీకరించడానికి చివరి తేదీ: 12-12-2025** మధ్యాహ్నం **3 PM** లోపున

ముఖ్య నిబంధనలు :

1. టెండర్స్ ఐ.టి.డి.ఎ. పాడేరు నుండి పొందిన టెండర్ డాక్యుమెంట్ నందు మాత్రమే వేయవలెను. టెండర్ డాక్యుమెంట్ నందు కాక వేరే డాక్యుమెంట్‌లో వేసిన టెండర్లు పరిశీలించబడవు. ప్రతి టెండర్‌లో టెక్నికల్ బిడ్ మరియు ఫైనాన్షియల్ బిడ్ వేరు వేరు కవర్లలో ఉండవలెను. టెండర్ కమిటీ టెక్నికల్ బిడ్ మొదట పరిశీలించబడును. టెక్నికల్ బిడ్‌లో అర్హత పొందిన టెండర్స్ మాత్రమే వారియొక్క ఫైనాన్షియల్ బిడ్ ఓపెన్ చేయబడును.
2. ప్రతి టెండర్ డాక్యుమెంట్‌తోపాటు రూ.1,50,000/- EMD ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. పాడేరు వారి పేరుమీద తీసిన డి.డి. రూపములో జతపరచవలెను. EMD చెల్లించని టెండర్స్ తిరస్కరించబడును.
3. కోచింగ్ కేంద్రాలు అనుభవం మరియు ఇతర వివరములు టెండర్ షెడ్యూల్‌లో పొందుపరచడమైనది.
4. కోచింగ్ కేంద్రాలు జీఎస్టీ చట్టం క్రింద నమోదు చేసుకొని వుండాలి మరియు పాన్‌కార్డు కలిగి వుండాలి. సంబంధిత కాపీలు జతపరచాలి.
5. ఏదైనా టెండర్ లేక అన్ని టెండర్స్ కేన్సిల్ చేసే అధికారము ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. పాడేరు వారికి వున్నది. టెండర్ విషయములో ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ. పాడేరు వారిదే తుది నిర్ణయము.
6. ఇతర నిబంధనలు టెండర్ డాక్యుమెంట్ నందు పొందుపరచడమైనది.

ప్రాజెక్ట్ ఆఫీసర్
ఐ.టి.డి.ఎ., పాడేరు.

దివ్యాంగులకు ఏటా నాలుగు ఉద్యోగ మేళాలు

జ్యోతి వెలిగిస్తున్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జిల్లాలో దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏటా నాలుగు సార్లు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. సిరిపురం బాలల ప్రాంగణంలో బుధవారం ఉదయం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలను తప్పకుండా అందేలా చూస్తామన్నారు. అంధుల క్రికెట్ ప్రపంచకప్‌లో అద్భుత ప్రతిభ చూపిన పాంగి కరుణకుమారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ★ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు మాట్లాడుతూ దివ్యాంగుల్లో అద్భుత శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, వాటిని వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం యూసీడీలోని రెండు దివ్యాంగ స్వయం సహాయక సంఘాలకు రూ.13 లక్షల చెక్కులు అందజేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన 521 మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ కె.కవిత, యూసీడీ పీడీ సత్యవేణి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రామారావు, సీపీవో శ్రీనివాసరావు, ఏసీపీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థులు దశావతారం, లెబన్ హిల్ఫే పాఠశాల విద్యార్థులు వేంకటేశ్వరస్వామి కల్యాణం నృత్యరూపకం, పావని ప్రత్యేక పాఠశాల విద్యార్థులు దాండియా నృత్యాలతో అలరించారు.

దశావతారాల ప్రదర్శనలో హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు

'మోగ్లీ' అందరికీ నచ్చుతుంది..!

నటీనటులు సాక్షి, రోషన్, హర్ష

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : 'మోగ్లీ' సినిమా అందరికీ నచ్చుతుందని కథానాయకుడు రోషన్ కనకాల అన్నారు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బుధవారం హోటల్ గ్రీన్‌పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర బృందం సందడి చేసింది. ఈ సందర్భంగా రోషన్ మాట్లాడుతూ.. 12న విడుదలయ్యే చిత్రంలో చాలా సన్నివేశాలను విశాఖపట్నం, పాడేరు, పార్వతీపురం ప్రాంతాల్లో చిత్రీకరించామన్నారు. విశాఖ అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఇక్కడ నుంచే ప్రచార కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో చిత్ర హీరోయిన్ సాక్షి, హాస్యనటుడు హర్ష పాల్గొన్నారు.

'బెనారస్' స్టేషన్ కోడ్ మార్పు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : నార్త్ ఈస్టర్న్ రైల్వే వారణాసి డివిజన్‌లోని బెనారస్ రైల్వేస్టేషన్ ఆల్ఫాబెటికల్ కోడ్ 'బీఎస్‌బీఎస్' నుంచి 'బీఎన్ఆర్ఎస్'గా మార్పు చేసినట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. రైల్వే ప్రయాణికుల అభ్యర్థన మేరకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు.

కేర్ ఆసుపత్రిని సందర్శించిన ప్రఖ్యాత ఎముకల వైద్యులు స్నిర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఇజ్రాయెల్ దేశానికి చెందిన ప్రఖ్యాత ఎముకల(ఆర్థోపెడిక్) వైద్యులు డాక్టర్ నిమ్రోడ్ స్నిర్ బుధవారం ఆరిలోవ హెల్త్ సిటీలోని కేర్ ఆసుపత్రిని సందర్శించారు. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల్లో కచ్చితత్వాన్ని పెంపొందించడం, ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న ఉత్తమ వైద్య విధానాలను నేర్చుకునేందుకు కేంద్రీకృత జ్ఞాన మార్పిడి కార్యక్రమంలో భాగంగా కేర్ ఆసుపత్రి ఆహ్వానం మేరకు ఆయన విచ్చేసినట్లు ఆసుపత్రి వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఆసుపత్రిలో జరిగిన మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను డాక్టర్ స్నిర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ రవి చంద్ర, సీఓఓ సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేర్ ఆసుపత్రి ఆర్థోపెడిక్ బృందంతో డాక్టర్ స్నిర్

బాలిక శరీరంలో కణితి తొలగింపు

గురుద్వారా, న్యూస్‌టుడే : శరీరంలో కణితి ఏర్పడి, తీవ్రంగా ఇబ్బంది పడిన ఎనిమిదేళ్ల బాలికకు సీతమ్మధార కిమ్స్ ఆసుపత్రి వైద్యులు అత్యాధునిక పద్ధతిలో శస్త్రచికిత్స చేశారని ఆసుపత్రి చీఫ్ కన్సల్టెంట్, ప్యాంక్రియాటిక్ సర్జన్ డాక్టర్ ఎన్.మురళీధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ వివరాలు.. నగరానికి చెందిన బాలిక ఇటీవల తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరింది. పరీక్షించిన వైద్యులు.. ప్యాంక్రియాటిక్ కణితి ఉన్నట్టు గుర్తించారు. మూడు గంటల పాటు శస్త్రచికిత్స చేసి, కణితి తొలగించారు. ప్రస్తుతం బాలిక కోలుకుని, ఆరోగ్యంగా ఉందని తెలిపారు. శస్త్రచికిత్సలో వైద్యులు రవిచంద్రారెడ్డి, గోపాలకృష్ణ, ఇతర సిబ్బంది భాగస్వాములయ్యారు.

సాగు మరింత సులభతరం

అనకాపల్లి, న్యూస్‌టుడే: వరుణ్ జేసీబీ సరికొత్త అగ్రీమాక్స్‌ను బుధవారం అనకాపల్లి మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ డి.శ్రీను మాట్లాడుతూ మాక్స్ ఇంజిన్ శక్తి 36 కేబీతో పనిచేస్తుందన్నారు. వ్యవసాయ సామగ్రి నిర్వహణ కోసం మరింత సులభతరంగా ఉండేలా దీన్ని రూపొందించామన్నారు. వరుణ్ గ్రూపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వినోద్‌కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త యంత్రం వద్ద కంపెనీ ప్రతినిధులు, రైతులు

సెయిల్‌లో విలీనం చేయాలంటూ వినతి


ఎంపీ శ్రీభరత్ సారథ్యంలో కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామికి వినతిపత్రం అందిస్తున్న ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేసి ఆదుకోవాలని, పూర్తిస్థాయి ఛైర్మన్, డైరెక్టర్లను నియమించాలని కోరుతూ ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు కె.వి.డి.ప్రసాద్, కాటం చంద్రరావు విశాఖ ఎంపీ శ్రీభరత్ సారథ్యంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత 10 నెలల క్రితం విశాఖ ఉక్కుకు అందించిన భారీ ఆర్థిక ప్యాకేజీ సక్రమంగా వినియోగించలేదని మంత్రికి వివరించినట్లు అధికార సంఘం ప్రతినిధులు తెలిపారు. కర్మాగారం పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేయడానికి సెయిల్ సహకారం అందించాలని కోరారు.

26న విశాఖలో 'రంగా నాడు'

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఆశా కిరణ్ తదితరులు

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న విశాఖలో 'రంగా నాడు' పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రాధా రంగా రాయల్ అసోసియేషన్ పేర్కొంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ నోవోటెల్ హోటల్‌లో 'రంగా నాడు' గోడపత్రికను వంగవీటి రంగా కుమార్తె ఆశా కిరణ్ ఆవిష్కరించి మాట్లాడారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా డిసెంబరు 26న విశాఖలో రంగా నాడు పేరుతో భారీ సభ పెడుతున్నాం. నేను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు. రాధా రంగా మిత్ర మండలి తరపున పనిచేయడానికి వచ్చా' అని పేర్కొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : అఖిల భారత అంతర్ రైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీలు బుధవారం రైల్వే స్టేడియంలో ప్రారంభమయ్యాయి. డీఆర్ఎం లలిత్‌బోహ్రా ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తూర్పు కోస్తా రైల్వే ఆధ్వర్యంలో క్రీడాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తూర్పుకోస్తా రైల్వే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జ్యోత్స్న బోహ్రా, ఏడీఆర్ఎంలు ఇ.శాంతారామ్, కె.రామారావు, రైల్వే క్రీడాధికారి ఎం.హరనాథ్, ఇతర క్రీడా ప్రతినిధులు సునీల్‌కుమార్, ఎన్.ఉష, వెంకట్రామ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

పోలీసులకు చిక్కిన స్నేహమ్యాక్స్ సంస్థల వ్యవస్థాపకులు

కటికల శివభాగ్యారావు

కటికల క్రాంతి

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ఓ వర్గానికి చెందిన ఉద్యోగులు, సిబ్బందిని నమ్మించి రూ.కోట్ల డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన స్నేహమ్యాక్స్ సంస్థల వ్యవస్థాపకులు గోపాలపట్నం పోలీసులకు ఎట్టకేలకు చిక్కారు. గోపాలపట్నం సీఐ లెంక సన్యాసినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కి చెందిన విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి కటికల శివభాగ్యారావు(65) విశాఖలోని సీతంపేటలో 2008లో ఎస్సీ, ఎస్టీ మ్యూచువల్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో ఉన్న సంస్థను.. భాగస్వామ్యులతో కలిసి 2014లో స్నేహమ్యాక్స్ సొసైటీగా మార్పుచేశారు. ఇందులో చేరినవారికి అధిక వడ్డీలు చెల్లిస్తామని ఆశ చూపించి రూ.50 కోట్ల వరకు డిపాజిట్లు సేకరించిన బోర్డు తిప్పేశారు. దీంతో డిపాజిట్లు కట్టిన వారు తాము మోసపోయామంటూ నగరంలోని పలు స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు. ఈలోపు నిందితులు ఓ ఛానల్ పెట్టి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కోర్టును ఆశ్రయించి కొంతకాలం గడువు తీసుకున్నారు. ఈ గడువు పూర్తికాగానే మంగళవారం రాత్రి కూకట్‌పల్లిలో భాగ్యారావును, అతని కుమారుడు క్రాంతిని గోపాలపట్నం పోలీసులు అరెస్టు చేసి బుధవారం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండుకు తరలించారు. ఇద్దరు డైరెక్టర్లను ఇటీవల అదుపులోకి తీసుకోగా.. మరికొంతమంది డైరెక్టర్లు, ఫౌండర్లలతో పాటు భాగ్యారావు సతీమణి పరారీలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	120	118
లైవ్	147	138
డ్రెస్డ్	213	246
స్కిన్‌లెస్	243	256

EENADU
eClassifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ లోకాల్లో ఉన్న బంగారాన్ని విడిపించి అధిక మొత్తం పైకం ఇవ్వబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీసాయి గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అధిక మొత్తం వెంటనే కొనబడును. ✆ 9908545224.

REAL ESTATE

GENERAL

పోర్టురోడ్డులో ఇండిపెండెంట్ హౌస్ 48గజలు, ఓపెన్ ప్లాటు గజం 9వేలు, 12వేలు, 14వేలు. ప్లాట్లు ఫ్లాట్స్ సేల్ కలదు. ✆ 9701598389.

FLAT FOR SALE

NAD

3Bhk 1800Sft flat E/F 5th flr 2Bhk 965sft S/F 3rd & 5 flr 2Bhk 820sft N/F 5th flr for sale at Vimanagar. ✆ 9446139889

TO LET

SANKARAMATHAM

1250 Sft Flat Fully Finished Car Parking Nr: Sankaramatam Rd, opp: Crown Bakery Veg only For Rent. Ph: 7382941422

JOBS

Managers/ Asst. G.M.S. M/F Age: 45 years for Corporate Company. Preferred Rtd. VRS Officials. Package: 95K/ PM Decide During Personal Interaction as per Norms. Contact: Sanjay, Dy. GM, HR. Ph: 9989245662.

Experienced with 2 Wheeler Site Engineer/ Diploma Civil Engineer for a Interior Design Firm @ Vizag. Salary: 15K+PF+ESI. Ph: 8096910470.

JOB OPPORTUNITY
A Fast Growing Org. No.1 Position in AP Shortly Open New Branches at Vizag.
* CHIEF MANAGERS: 5 Nos. - M/F
Qlf: Working, Retd., State, Central and Private / Public Ltd. Companies
Yearly Package : 10 Lakhs (As per Company Norms)
This Packages decided at the time of Interview on 04-12-2025
Con: B. CHANDRA SEKHAR GM Doctors Colony, VSP
Ph: 9246674326

WALK-IN-INTERVIEW
A multi crore Org. Requires the following candidates in Visakhapatnam division.
*Sr. BRANCH MANAGERS: M/F
Qlf: Retired Gazetted officers and above. Excellent Package (Salary + Allowences.)
*PROBATIONARY OFFICERS: M/F
Qlf: Min. 1 year Exp. in any sector. Age: 30 years & above. (Decent Package)
Packages Decide After Interview
INTERVIEWS ON 4th & 6th - Dec-25
Con: T.V. RAMARAO - D.G.M. SEETHAMMADHARA. Vizag
9553021026
7702999763

అరకు వ్యాలీలో రెస్టారెంట్ కోసం కుక్స్ (వంటవారు) సర్వర్స్ కావలెను. ఫోన్: 9440346269

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్. లెస్ వర్క్, లెస్ టైమ్. ఈజీ వర్క్. నో టార్గెట్. గుడ్ కమీషన్. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్. ✆ 9490972901.

ఆయా కావలెను: స్కూల్లో పని చేయుటకు 45సం॥లోపు ఆడమనిషి కావలెను. N.T. స్కూలు, అక్కయ్యపాలెం, మైలు-18. ✆ 9398704569, 9959094720.

ఓమెగా హాస్పిటల్ నందు వర్కర్స్ కావలెను. భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

FACULTY/ TEACHERS

Wanted Exp. Leady Teachers for 6th to 9th English, Social and 1st & 2nd Hndi. Cont: Success "N" Success School. 9492641179.

Tutors for Full Stack Python, Java Tutors for B.Tech, ECE, EEE Subjects PDC, SS, CS, EDS, Physics, ICSE, CBSE (6-10th) 9397955328.

MEDICAL

ఫార్మసిస్ట్ (M/F) కావలెను. 2-3 సం॥ల అనుభవం ఉండవలెను. జీతం: 18వేలు, Medplus. ✆ 9959991783.

SECURITY GUARDS

Required urgently Security Guard age: 30-50 Yrs, Good Salary with weekly off vizag, Iskatotha, anakapalle, Kakinada. ✆ 9100058959

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనిఫాం-ఫ్రీ. ✆ 63091 17776.

సెక్యూరిటీగార్డ్స్ కావలెను. అర్హత: 10th, Age:25-45. ✆ 2721672, 9440387815

సెక్యూరిటీగార్డ్స్ కావలెను. RTC కాంప్లెక్స్ ఏరియాలో పనిచేయుటకు. జీతం: 12,000/- - 15,000/- ✆ 7780236249 / 6300725191.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రచురించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా పరిశీలించినప్పటికీ పాఠకులకు సూచించేది ఏమిటంటే, ప్రకటనదారుల వివరాలు పూర్తిగా తెలుసుకొని వ్యవహరించాలి.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థియేటర్-1 ఆంధ్ర కింగ్ తాలూకా
థియేటర్-2 - రాజు వెడ్స్ రాంబాయి

అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపిక

గొరపల్లి (పెందుర్తి): పెందుర్తి మండలం గొరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కర్నూరి మురళీహర్ష రాష్ట్రస్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. గుంటూరులో జరిగిన ఎస్జీఎఫ్ క్రీడల్లో అండర్-14 విభాగంలో మురళీహర్ష ప్రతిభ చాటి విశాఖ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కె.సుందర రామం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆతడిని ఉపాధ్యాయులంతా అభినందించారు.

పెందుర్తి

రైతులు సాగు పద్ధతులు మార్చుకోవాలి

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు సాగు పద్ధతులు మార్చుకోవాలని జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు, తదితర నాయకులు సూచించారు. 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని పెందుర్తి మండలం రాంపురంలోని రైతుసేవా కేంద్రంలో రైతులు, నాయకులు వీక్షించారు. మండల వ్యవసాయాధికారి చంద్రావతి, గ్రామ సచివాలయాధికారి గాయత్రి, పశు సంవర్ధక సహాయకుడు గోపాలకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: సంతోష్‌నగర్‌లో వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. –రామారావు, సంతోష్‌నగర్ ✓: వెలగని దీపాలను సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. –హరిబహదూర్, వీధి దీపాల నిర్వహణాధికారి

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ ఎస్సీ, బీసీ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –డి.శేఖర్, ఎస్సీ, బీసీ కాలనీ, సబ్బవరం ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –చై.రాజేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవో, సబ్బవరం

?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద వెంటాడుతోంది. –పి. వెంకటేష్, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తరలిస్తాం. –డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ కూడలి నుంచి ఎన్టీపీసీకి వెళ్లే రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. –కె.మధు, నాయుడుపాలెం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. –లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

ప్రతిభకు ఉపకారం.. భవితకు ప్రోత్సాహం..

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉపాధ్యాయుల సూచనలు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతిభ కలిగిన పేద, మధ్య తరగతి విద్యార్థులను ప్రోత్సహించి ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 8వతరగతి విద్యార్థులకు ఏటా జాతీయ ప్రతిభా పాటవ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) నిర్వహిస్తోంది. 2025-26 ఏడాదికి చెందిన పరీక్షకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 7వ తేదీన పరీక్ష జరగనుంది. ఇందులో ఎంపికైన వారికి 9 నుంచి ఇంటర్ పూర్తయ్యేవరకు ఏటా రూ.12వేలు చొప్పున నాలుగేళ్లపాటు అందుతుంది. ఇందుకోసం పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష 180 మార్కులకు ఉంటుంది. 90 మార్కులకు మెంటల్ ఎబిలిటీ(ఎంఏటీ), మరో 90మార్కులకు స్కొలాస్టిక్ ఎబిలిటీ టెస్టు(ఎస్ఏటీ) ఉంటుంది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సూచనలు వారి మాటల్లోనే.

పరీక్షకు సన్నద్ధమవుతున్న లంకెలపాలెం విద్యార్థులు

గత ప్రశ్నపత్రాల సాధన అవసరం

ఏడు, ఎనిమిది తరగతులకు సంబంధించి గణిత శాస్త్రంలోని సంఖ్యలు, ఆల్జీబ్రా, డేటా హ్యాండ్లింగ్, రేఖాగణితం, క్షేత్ర గణితం, ఆకారాలు, నమూనాలు, బీజగణితం, వాస్తవ జీవితంలో గణిత ఉపయోగాలు వంటి అంశాలపై పూర్తి విశ్లేషణ, అవగాహన కలిగి క్షుణ్ణంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చు. సామాన్యశాస్త్రంలో 7, 8 తరగతులకు సంబంధించిన ఎన్‌సీఈఆర్టీ పుస్తకాల్లోని కణ నిర్మాణం, విద్యుత్, ప్రత్యుత్పత్తి, సూక్ష్మజీవులు, మానవ శరీర వ్యవస్థ, పర్యావరణం వంటి అంశాలపై క్షుణ్ణంగా చదవాలి. కోడింగ్, డీకోడింగ్‌పై దృష్టి సారించాలి. –గొర్రుపాటి పైడిరాజు, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు, పెదముసిడివాడ ఉన్నత పాఠశాల

పాఠ్యాంశాల రివిజన్‌తో సత్ఫలితాలు

సాంఘిక శాస్త్రంలో 7, 8 తరగతుల సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలి. ప్రతి యూనిట్‌లోని ప్రధాన అంశాలను గుర్తు ఉంచుకోవాలి. ప్రధాన తేదీలు, సంఘటనలు, రాజ్యాంగ నిబంధనలు వంటి వాటిని ప్రత్యేక దృష్టితో చదవాలి. సాధన కోసం పూర్వ ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టులు, క్విజ్‌లను ఉపయోగించుకోవాలి. పాఠ్యాంశాలను రివిజన్ చేసుకోవాలి. ఈ పరీక్ష బహుళైచ్ఛిక విధానంలో ఉంటుంది. 7, 8 తరగతుల సైన్స్, సోషల్, గణితంపై పట్టు సాధిస్తే ఈ ఉపకారవేతనాన్ని సులువుగా పొందవచ్చు. –జి.ముత్యాలనాయుడు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, పెదముషిడివాడ

గురువులు చెప్పిన వాటిపై దృష్టి సారించాలి

విద్యార్థులు పాఠ్యాంశ జ్ఞానంతో పాటు మానసిక విశ్లేషణ నైపుణ్యాన్ని పెంపొందించే అంశాలపై సాధన చేయాలి. ఎస్ఏటీ, ఎంఏటీ రెండింటిలోనూ మంచి మార్కులు సాధిస్తే ఉపకార వేతనానికి ఎంపిక కావచ్చు. అదనపు తరగతుల్లో ఉపాధ్యాయులు చెప్పిన అంశాలపై దృష్టి పెట్టాలి. పాఠ్యాంశాలతో పాటు ఇతర అంశాలపైనా పట్టు సాధిస్తే అత్యధిక మార్కులు సాధించడం సులభం. ఈ పరీక్ష వ్యవధి 3 గంటలు గనుక విధిగా సమయపాలన పాటించాలి. –రౌతు నాగేశ్వరరావు, హెచ్ఎం, లంకెలపాలెం హైస్కూలు

అవీ ఇవీ

'పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు'

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోనసీమ కొబ్బరి చెట్ల విషయంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కోరారు. పెందుర్తిలో బుధవారం వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. పవన్‌కల్యాణ్ ఒక ప్రాంతానికో, కులానికో, జాతికో సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి వాడని అన్నారు. కొబ్బరి చెట్ల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలను కొందరు తెలంగాణ నాయకులు వక్రీకరిస్తున్నారన్నారు. వారి దురుద్దేశాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించాలి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను వారికి ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలని పెందుర్తి ఎంఈవో-1 కె.సువర్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా చినముషిడివాడ శాంతినగరం మండల పరిషత్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులైన బాలలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హిందీ బోధకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పెందుర్తి, న్యూస్‌టుడే: సరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ బోధించడానికి స్కూల్ అసిస్టెంటు నియామకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పెందుర్తి ఎంఈవో-1 కె.సువర్ణ ఓ ప్రకటనలో కోరారు. తాత్కాలిక ప్రాతిపదికన చేపట్టే ఈ నియామక ప్రక్రియలో ఎంపికైన వారికి నెలకు రూ.12,500 చొప్పున ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 7వ తేదీ వరకు గౌరవ వేతనంగా చెల్లిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 5వ తేదీలోగా పెందుర్తి మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని కోరారు.

నిరాశ్రయులకు ఆశ్రయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం పినగాడిలోని విస్టం ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో కొన్నాళ్లుగా సంచరిస్తున్న నిరాశ్రయులకు పోలీసులు ఆశ్రయం కల్పించారు. ఈ మేరకు స్థానికులు అనాథలుగా గుర్తించిన సుమారు 55ఏళ్లు పైబడిన ఇద్దరు వ్యక్తులను బుధవారం పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించి ఆశ్రయం కల్పించినట్లు సీఐ సతీశ్‌కుమార్ పేర్కొన్నారు.

ఘనంగా హనుమత్ వ్రతం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి లంకెలపాలెం కూడలిలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో బుధవారం ఉదయం హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు. మార్గశిర శుద్ధ త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు తదితర పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు పరవాడ మండలంలోని ఉపాధ్యాయులకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల మైదానంలో క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈవోలు దివాకర్‌రావు, సాయిశైలజ ప్రారంభించారు. ఉపాధ్యాయినులకు త్రోబాల్, ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరిగాయి. అనకాపల్లిలో డివిజన్ స్థాయిలో త్వరలో జరగనున్న త్రోబాల్‌కు 12మందిని, క్రికెట్‌కు 17 మందిని ఎంపిక చేసినట్లు ఎంఈవోలు పేర్కొన్నారు.

శిక్షణార్థులకు పుస్తకాల వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లిలో త్రెడ్జ్ ఐటీ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహికులకు ఎంఎస్‌ఎంఈలో వృత్తి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణ పొందుతున్న వారికి గురువారం యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.రాజేష్ పుస్తకాలు పంపిణీ చేశారు. త్వరలో మరో బ్యాచ్‌కు 20 రోజుల పాటు శిక్షణ అందిస్తామని నిర్వాహకులు విజయ్‌కుమార్ తదితరులు పేర్కొన్నారు.

నగర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖ మహా నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పరిధిలో రూ.3.53 కోట్లతో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు జరిగాయి. ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ వచ్చే జీవీఎంసీ ఎన్నికల నాటికి వార్డుల్లో సంపూర్ణంగా అభివృద్ధి పనులు చేపట్టి మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. మేయర్ పీలా మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టాక జీవీఎంసీ పరిధిలో సుమారు రూ.300 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేయించానన్నారు. అంతకుముందు పెందుర్తి ప్రధాన రహదారి వద్ద రూ.1.55 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బృందావన్ గార్డెన్స్‌లో రూ.1.98 కోట్లతో క్రీడా థీమ్‌పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శానాపతి వసంత, ఎస్‌ఈ కె.శ్రీనివాసరావు, జోన్-8 ఈఈ దిలీప్, డీఈ ప్రవీణ్, ఏఈ శివరామ్‌ప్రసాద్, భాజపా కన్వీనర్ గొర్లె రామునాయుడు, పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలం నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం కల్వరీ చర్చిలో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ మండలాలకు చెందిన పాస్టర్లు, బిషప్‌లు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేకు కోసి అందరికీ తినిపించారు. ఎలమంచిలి ప్రదీప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం పాస్టర్లకు, మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం చేపట్టిన సామూహిక విందులో అందరూ పాల్గొన్నారు.

క్రిస్మస్ కేకును కోస్తున్న బిషప్‌లు

శంకర్ ఫౌండేషన్‌కు చేయూత

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ యాజమాన్యం సీఎస్‌ఆర్ కార్యక్రమంలో భాగంగా రూ.18.64 లక్షలు విలువ చేసే 'రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ స్క్రీనింగ్' పరికరాన్ని బహూకరించింది. దాన్ని సంబంధిత కంపెనీ డైరెక్టర్ కమొడోర్ రాకేశ్‌ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యాజమాన్యానికి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎ.కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు.

షిప్‌యార్డు యాజమాన్యం సమకూర్చిన పరికరంతో అధికారులు, ఫౌండేషన్ ట్రస్టీలు

అమ్మవారి ప్రసాదాలు సిద్ధం

తయారైన లడ్డూలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ అధికారులు ప్రసాదాలు సిద్ధం చేశారు. రెండో గురువారం 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు 45 వేల లడ్డూలు, 20 వేల పులిహోర, 15 వేల చక్కర పొంగలి ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేశారు. తొలి గురువారం రద్దీ దృష్ట్యా పోలీసులు కొన్ని సూచనలు చేశారు. ఆ మేరకు పార్కింగ్ ప్రదేశంలో ఉన్న ప్రసాదాల విక్రయ కౌంటర్లను మరోచోటకు మార్చారు. దీంతో కాస్త అమ్మకాలు తగ్గాయి. ఈ వారం అలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టారు.

నేడు భారీ అన్నసమారాధన

వెన్నెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరవాడ మండలం వెన్నెలపాలెంలో శ్రీమరిడిమాంబ అమ్మవారి నెల పండగ గురువారం నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు జరుగుతాయని, మధ్యాహ్నం 12 గంటల నుంచి జరిగే భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా బుర్రకథ ప్రదర్శన ఉంటుందని, భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సబ్బవరం, న్యూస్‌టుడే: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆబ్కారీ సీఐ డి.అనిల్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. పరవాడ మండలం తానాంలో మంగళవారం రాత్రి ఓ దుకాణంలో 8 క్వార్టర్ సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకుని దుకాణ యజమాని రొంగలి రమణ (57)ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే కలపాకలో బొండా లక్ష్మి (43)ని అరెస్టు చేసి ఆమె నుంచి 9 క్వార్టర్ సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. నిందితులను బుధవారం కోర్టుకు తరలించామన్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా కాలువ నిర్మాణం'

పరవాడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం పరవాడ గెడ్డవాగులో ప్రభుత్వ నిధులు వెచ్చించి నిబంధనలకు విరుద్ధంగా సీసీ కాలువ నిర్మాణం చేపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పరవాడ మండల తెదేపా కార్యదర్శి పైలా చినఅక్కునాయుడు తదితరులు డిమాండ్ చేశారు. గెడ్డవాగు స్థలం చాలా మేరకు ఉన్నప్పటికీ దాన్ని కొంతమేర వదిలేసి పిల్ల కాలువ మాదిరిగా నిర్మించడమేమిటని ప్రశ్నించారు. గెడ్డవాగు స్థలానికి కనీసం సర్వే హద్దులు కూడా నిర్ణయించకుండా కాలువ నిర్మాణ పనులు చేపట్టడం తగదన్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఉద్యోగమేళాలో 25మంది ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో(యూఈఐ-జీబీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. మొత్తం 65మంది హాజరు రాగా నాలుగు కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 25మంది ఎంపికైనట్లు ప్రకటించారని యూఈఐ-జీబీ డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీకి 9, టాటా ఎలక్ట్రానిక్స్‌కు 6, అపోలో ఫార్మసీకి 3, టెయో ల్యాబ్‌కు ఏడుగురిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగ మేళాకు వచ్చిన అభ్యర్థులు

దర్పణం

నీటి పథకం పూర్తయ్యేదెప్పుడో..

సబ్బవరం మండలం అమృతపురం శివారు సూరెడ్డిపాలెంలో పాత మంచినీటి పథకం శిథిలావస్థకు చేరింది. దాంతో ప్రభుత్వం కొత్త పథకం మంజూరు చేసింది. ఆ మేరకు పనులు చేపట్టి ఏడాది పూర్తయినా ఇంకా కొనసా..గుతూనే ఉంది. ప్రస్తుతం పాత ట్యాంకు ద్వారా క్లోరినేషన్ చేయని నీటినే తాగాల్సి వస్తున్నందున వెంటనే కొత్తది పూర్తయ్యేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సబ్బవరం

స్తంభాలు వేసి వదిలేశారు..

95వవార్డు పరిధి పోర్లుపాలెంలో నాలుగేళ్ల క్రితం విద్యుత్ స్తంభాలు వేసి వాటికి వైర్లు బిగించకుండా వదిలేశారు. ప్రస్తుతం ఉన్న వైర్లు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని సరిచేయాలని స్థానికులు పలుమార్లు మొరపెట్టుకోగా అప్పట్లో స్తంభాలు వేశారు. వేలాడుతున్న వైర్లను స్తంభాలకు బిగించకుండా వదిలేయడంతో నిత్యం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వేపగుంట

నాయుడుపాలెంలో పశు వైద్య శిబిరం

వాడచీపురుపల్లి(పరవాడ), న్యూస్‌టుడే: మండలంలోని నాయుడుపాలెంలో బుధవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది మూగజీవాలకు టీకాలు వేశారు. ఈనెల 15వ తేదీ వరకు గ్రామాల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని వాడచీపురుపల్లి పశువైద్యాధికారి పి.సురేశ్‌కుమార్ కోరారు.

డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రజల్లో పేదరిక నిర్మూలనకు డ్వాక్రా సంఘాల మహిళలను బలోపేతం చేయాలని డీఆర్‌డీఏ పీడీ బి.లక్ష్మీపతి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు రానున్న అయిదేళ్లలో చేపట్టబోయే ప్రణాళికలపై వెలుగు సిబ్బంది, గ్రామ సంఘాల సభ్యులు, ఆనందపురం మండల సమాఖ్య సిబ్బందికి బుధవారం నుంచి చేపట్టిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీటీడీసీ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీపీఎం వైదేహి, ఆనందపురం, పెందుర్తి మండలాల ఏపీఎంలు ఎస్తేర్ రాణి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి

ఇరుముడుల సమర్పణ

కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో బుధవారం ఇరుముడుల సమర్పణ సంప్రదాయబద్ధంగా జరిగింది. మండల దీక్షలు చేపట్టిన పలువురు భక్తులు అయ్యప్ప సన్నిధిలో దీక్షలు విరమించారు. కుటుంబాలతో సహా ఆలయానికి విచ్చేసి గురుస్వాములతో ఇరుముడులు కట్టించుకున్నారు. శరణుఘోషతో మణికంఠుడిని ఆరాధించి పడిమెట్లపై నుంచి ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఇరుముడి ద్రవ్యాలను సమర్పించి మాల విసర్జన చేశారు. అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, దర్శన ఏర్పాట్లు చేశారు.

దివ్యాంగులకు ఉపకరణాలు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీపీసీ దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో బుధవారం దివ్యాంగులకు ఉపకారణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా 90మందికి రూ.9.25 లక్షల విలువ గల వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాలు తదితర ఉపకరణాలను సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్‌శర్మ అందజేశారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులంతా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. జీఎం పద్మప్రియ, సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ఉపకరణాలు అందుకున్న వారితో ఎన్టీపీసీ ఈడీ సమీర్‌శర్మ తదితరులు

యూకో బ్యాంక్ బాలచెరువు బ్రాంచ్ (1588)
సెక్టార్-3, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్, విశాఖపట్నం-530032. E-mail: balach@ucobank.co.in, Ph: 0891-2518560 / 2519121.

{(Rule 8(1)} **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారము **యూకో బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 8 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. శ్రీమతి గొర్రెపాటి సత్య రామ శిరీష దేవి,** భర్త : గొర్రెపాటి శ్రీనివాసరావు, చిరునామా: డి.నెం.31-58-24/24, గ్లోరియా పబ్లిక్ స్కూల్ దగ్గర, దువ్వాడ, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. **2. శ్రీ గొర్రెపాటి శ్రీనివాసరావు,** తండ్రి : సాంబశివరావు, చిరునామా: డి.నెం.31-58-24/24, గ్లోరియా పబ్లిక్ స్కూల్ దగ్గర, దువ్వాడ, ఫేజ్-7, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. **3. శ్రీ కొరిపల్లి మునేశ్వరరావు,** తండ్రి : కె. గంగరాజు, చిరునామా: డి.నెం.6-81-518, ఎమ్ఐజి-26, ఫ్లాట్ నెం.ఎస్1, కళింగ బ్లాక్, వినాయక గుడి, విశ్వేశ్వరాయ నగర్, బిహెచ్‌పివి పోస్ట్, విశాఖపట్నం-530012 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.15,15,600.46 పై** (అక్షరాల పదిహేను లక్షల పదిహేను వేల ఆరు వందల రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు, 2002 నందలి రూలు 8 ప్రకారము ఈ రోజున దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.01.12.2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ఋణగ్రహీత చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.15,15,600.46 పై** (అక్షరాల పదిహేను లక్షల పదిహేను వేల ఆరు వందల రూపాయల నలభై ఆరు పైసలు మాత్రమే) మరియు చెల్లింపు చేయు తేదీ వరకు వడ్డీ మరియు సంభవనీయ ఖర్చులు మరియు ఛార్జీలు మొ॥ వాటితో కలిపి **యూకో బ్యాంక్** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

అనకాపల్లి జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రీ, పరవాడ మండలం, విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధిలో, లంకెలపాలెం గ్రామం వద్ద రామ్ నగర్ లే అవుట్ లోని ప్లాట్ నెం.82, ఎస్.నెం. 173 లోని 300 చ॥గ॥లు / 250.83 చ॥మీ॥లు స్థల విస్తీర్ణంతో గల ఎసి షీట్ రూఫ్ భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.87, **పడమర** : ప్లాట్ నెం.83, **ఉత్తరం** : ప్లాట్ నెం.81. **కొలతలు: తూర్పు వైపు** : 45 అ॥లు / 13.72 మీ॥లు, **దక్షిణం వైపు** : 60 అ॥లు / 18.29 మీ॥లు, **పడమర వైపు**: 45 అ॥లు / 13.72 మీ॥లు, **ఉత్తరం వైపు** : 60 అ॥లు / 18.29 మీ॥లు.,

డాక్యుమెంట్స్ వివరములు : ఒరిజినల్ సేల్ డీడ్ నెం.6060/2022, తేది.20.10.2022, లంకెలపాలెం జాయింట్ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ కొరిపల్లి మునేశ్వరరావు గారి పేరున కలదు.

తేది : 01-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం యూకో బ్యాంక్



భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- **రివాల్వర్ రీటా**
రాములమ్మ- **జనతా బార్**
తాతా- **రాజు వెడ్స్ రాంబాయి**
సప్తగిరి- **ఆంధ్ర కింగ్ తాలుకా**

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో భీమిలి కస్తూర్బా విద్యాలయంలోని విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రైనర్లు వి.దేవీప్రసాద్, పి.రామారావు మాట్లాడుతూ విద్యార్థినులు జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ఏవిధంగా కృషి చేయాలనే అంశాలను వివరించారు. ప్రధానాచార్యులు గంగాకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సదుపాయం కల్పించరూ..

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం బీసీ కాలనీకి ఆనుకుని ఉన్న ఎన్టీఆర్ కాలనీ వాసులు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కనీస వసతులకు నోచుకోలేదు. కాలనీలో నిర్మించిన ఇళ్లకు స్థానిక పంచాయతీ పాలకవర్గం కక్ష సాధింపుతో ఇంటి పన్ను వేయకపోవడంతో నేటికీ విద్యుత్తు సదుపాయం కల్పించలేదని స్థానికులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తమ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో ఉండలేక సమీప కాలనీలోని 4 మీటర్ల నుంచి 30 మంది లబ్ధిదారులు విద్యుత్తు వినియోగిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కొన్ని గృహోపకరణాలు దెబ్బతిన్నాయని ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికారులు తగిన చర్య తీసుకుని తమ సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఇద్దరి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రశాంత్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం స్టేషన్ పరిధిలో ఇద్దరు అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మధురవాడ రెవెన్యూ కాలనీకి చెందిన వి.ప్రశాంత్(36) ఈనెల 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు తండ్రి వి.బాబూరావు పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లాకు చెందిన విద్యార్థిని నెల రోజుల క్రితం కొమ్మాది దరి బక్కన్నపాలెంలోని ఓ వసతిగృహంలో చేరింది. ఈ నెల 2న మధ్యాహ్నం పెరుగు తెచ్చుకోవడానికి బయటకు వెళ్లింది. తిరిగి వసతిగృహానికి రాలేదు. నిర్వాహకులు చుట్టు పక్కల వెతకడంతోపాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అకౌంట్స్ అధికారి ఎ.ఆనందరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో స్వర్ణభారతీనగర్(రుషికొండ)సామాజిక భవనంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిమ్సర్ ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, ఆపరేషన్స్ విభాగాధిపతి డాక్టర్ కార్తిక్ తెలిపారు. ఎండాడ పంచాయతీ మాజీ సర్పంచి చెన్నా దాసు, వల్లూరి రమేష్ తదితర పెద్దల సహాయ సహకారాలతో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ వై.సునీత తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల మదనపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడు, ఎనిమిదో తరగతి చదువుతున్న నెక్కంటి నవ్య, నీల్ జుబిన్‌లు ప్రతిభ చాటారన్నారు. జాతీయస్థాయి పోటీలు జబల్‌పుర్(మధ్యప్రదేశ్)లో ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు జరుగుతాయన్నారు.

వైభవంగా తిరునక్షత్రం పూజలు

స్వామి, అమ్మవార్లు, ఆళ్వార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో జరుగుతున్న తిరుమంగైయాళ్వార్ తిరునక్షత్రం పూజలు బుధవారం కొనసాగాయి. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ నేతృత్వంలో అర్చకులు స్వామి, అమ్మవార్లు, ఆళ్వారాచార్యులను ఆస్థాన మండపంలోని వేదికపై ఆసీనులను చేశారు. ధూపదీప సేవలు చేసి నివేదనలు సమర్పించారు. అధ్యాపకులు నాలాయిర దివ్య ప్రబంధం పారాయణం చేశారు.

ఒప్పంద కార్మికులకు న్యాయం చేయాలి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒప్పంద సేవల కింద పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈ మేరకు భీమిలి సీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపుల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కొండపు ఈశ్వరరావు, అడ్డూరి శంకరరావు, ఆకుల భవానీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ఆనందపురం, న్యూస్‌టుడే: గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలతోనే పూర్వ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందినట్లు ఏఐసీసీ అధికార ప్రతినిధి అహిరే పేర్కొన్నారు. బంటుబిల్లివారి కళ్లాలు రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో బుధవారం చేపట్టిన పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన పార్టీలన్నీ ప్రజలను మాయమాటలతో మోసం చేస్తున్నాయని ఆరోపించారు. పీసీసీ పరిశీలకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐసీసీ అధికార ప్రతినిధి అహిరే

'పది'లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..!

వందరోజుల ప్రణాళిక అమలుకు కార్యాచరణ

చంద్రంపాలెం పాఠశాలలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్న ఉపాధ్యాయిని

కొమ్మాది, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు పదోతరగతి కీలకంగా మారిన నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యాశాఖ 'వందరోజుల' కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు ఆయా సర్కారు పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 6వ తేదీ నుంచి మార్చి 15 వరకు దీన్ని అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు మిగిలినవారు ఉత్తమ మార్కులు సాధించేలా తర్ఫీదు ఇవ్వనున్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయి పెరగడంతోపాటు వారిలో ఆత్మ స్థైర్యం పెంపొందించడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందని నిపుణులు సైతం పేర్కొంటున్నారు.

■ భీమిలి నియోజకవర్గంలో.. ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు భీమునిపట్నం, మధురవాడ, చినగదిలి పరిధిలోని జిల్లా పరిషత్తు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 55 ఉన్నాయి. వాటిలో పదోతరగతి విద్యార్థులు 4014మంది చదువుతున్నారు. ఆయా పాఠశాలల్లో ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు.

■ **సన్నద్ధతకు ప్రత్యేక ప్రణాళిక:** ఈ నెల 6వ తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం 8 నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 5గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా ఎ,బి,సి,డి గ్రేడులుగా విభజించి వెనుకబడి ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రతి రోజు పాఠ్యాంశ నిపుణులు తయారు చేసిన ప్రశ్నపత్రాన్ని ఆన్‌లైన్‌లో తీసుకుని విద్యార్థులతో పరీక్ష రాయించాలి. ఏయే పాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని, వాటిపై మరింత దృష్టి కేంద్రీకరించేలా చూడాలి. మూడు (జనవరి, ఫిబ్రవరి, మార్చి) నెలల పాటు ప్రీఫైనల్, గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహించాలి. ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ఎలా చదువుతున్నారో తెలుసుకుని పూర్తి అవగాహన కలిగించాలి.

■ **ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ:** చంద్రంపాలెం పాఠశాలలో 747 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయనున్నారు. విద్యాశాఖ అందించిన 100 రోజుల ప్రణాళికను అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే పాఠశాలలో అదనపు తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణతతో పాటు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో తర్ఫీదునిస్తున్నాం. - మొలుగు వెంకటరావు, చంద్రంపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం

దారులు ధ్వంసం.. ప్రయాణం నరకం..!

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడలోని ప్రధాన, అంతర్గత రహదారులు ధ్వంసమయ్యాయి. అడుగడుగునా గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి ప్రయాణం నరకప్రాయంగా ఉంటోందని వాహన చోదకులు వాపోతున్నారు. మారికవలస ఓజోన్‌వ్యాలీ నుంచి దేవిమెట్టకు వెళ్లే రహదారి, సేవానగర్ నుంచి కొమ్మాది మాస్టర్ ప్లాన్‌కు వెళ్లే రహదారులపై అడుగుకో గుంత దర్శనమిస్తోంది. వర్షాలు వస్తే మధురవాడలోని అంతర్గత దారులు చెరువులను తలపిస్తున్నాయి. ఇటీవలి తుపానుకు కురిసిన భారీ వర్షాలకు దారులు మరింత ఛిద్రమై రాకపోకలకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారులను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

మారికవలస ఓజోన్‌వ్యాలీ నుంచి దేవిమెట్టకు వెళ్లే రహదారి దుస్థితి

కొమ్మాది మాస్టర్‌ప్లాన్ రోడ్డు ఇలా..

పంచముఖ ఆంజనేయస్వామికి జేజేలు

కొమ్మాది, న్యూస్‌టుడే: హనుమాన్ వ్రతం సందర్భంగా చంద్రంపాలెం జాతరగట్టుపై కొలువైన శ్రీపంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయంలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం సిందూరార్చన, తమలపాకు, పుష్పార్చన చేపట్టారు. గాజువాకకు చెందిన మారుతి భక్తరంజని బృందం సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. పీఎంపాలెంకు చెందిన పద్మావతి కుటుంబసభ్యులు, పిఠాపురంకాలనీకి చెందిన పార్వతీశం కుటుంబసభ్యుల ఆర్థిక సహాయంతో అన్న వితరణ చేశారు. ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లాసూరిబాబు, కార్యదర్శి నాగోతితాతారావు తదితరులు పాల్గొన్నారు. మధురవాడ కూడలి శ్రీసీతారామస్వామి ఆలయంలో కొలువైన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామికి 21 సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి సామూహిక వ్రతాలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

సుందరకాండ పారాయణం చేస్తున్న శ్రీమారుతి భక్తిరంజని బృందం

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

దివ్యాంగుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బోని గ్రామంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చందవరపు కుమార్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల పింఛను రెట్టింపు చేసినట్లు చెప్పారు. దివ్యాంగులకు అవసరమైన పరికరాల కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్థానిక నాయకులు సురాల సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఎంఈవో ఎం.శివరాణి మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికితీసి ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నిర్వాహకులు కెజియా కుమారి, పార్వతి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో నిర్వాహకులు

రెడ్డిపల్లి భవిత కేంద్రం వద్ద అవగాహన ర్యాలీ

పద్మనాభం, న్యూస్‌టుడే: రెడ్డిపల్లి భవిత కేంద్రంలోనూ ఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. మండల విద్యాశాఖాధికారి ఎస్.బాబూలాల్ మాట్లాడుతూ వైకల్యం గల పిల్లల్లో ప్రత్యేక సామర్థ్యాలు అంతర్లీనంగా దాగి ఉంటాయని వాటిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. భవిత కేంద్రం రిసోర్స్‌పర్సన్ ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవామార్గంలో దుర్గంధం బెడద

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-తగరపువలస సేవా మార్గంలో పెద్దిపాలెం వద్ద ఓ విద్యా సంస్థ నిర్వాహకంతో రహదారిపైకి దుర్వాసనతో కూడిన మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగునీటి నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించకుండా సంబంధిత విద్యాసంస్థకు వసతితో కూడిన అనుమతులు ఏవిధంగా జారీ చేశారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పెద్దిపాలెం వద్ద ఇలా..

రూ.28లక్షలతో రహదారులు, కాలువల నిర్మాణం

భూమిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత తదితరులు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు వైఎస్ఆర్‌నగర్, సాయిరాంకాలనీ ప్రాంతాల్లో రూ.28లక్షల నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో వార్డులో ఇప్పటికే రూ.12కోట్ల నిధులతో రహదారులు, కాలువలు, కొండవాలు ప్రాంతాల్లో మెట్లమార్గాలు, భూగర్భ డ్రైనేజీ పనులు చేపడుతున్నామని, ఇంకా తాగునీటి సమస్య పరిష్కారానికి సైతం ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తెదేపా రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మొల్లిలక్ష్మణ్‌రావు, నాయకులు ఈగల రవికుమార్, బొడ్డేపల్లి రంగారావు, రోణంకి నారాయణరావు, గురుగుబెల్లి యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఎస్ఎస్' ప్రత్యేక శిబిరం ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యా పరిషత్ (జీవీపీ)డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్)యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం రుషికొండ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు. జీవీపీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్ శిబిరాన్ని ప్రారంభించారు. రుషికొండ పరిసర ప్రాంతాల్లో ఏడు రోజులపాటు పలు సేవా కార్యక్రమాలు చేపడతామని జీవీపీ సంబంధిత విభాగాధికారి జి.లక్ష్మీనారాయణ తెలిపారు. జీవీపీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.వినయ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డి.సంతోష్‌కుమార్ పాఠశాల హెచ్ఎం పుణ్యవతి మాట్లాడారు.

శిబిరంలో పాల్గొన్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బోస్ తదితరులు

కాలిబాట ఉన్నా.. లేనట్లే..

పిన్నింటివారికళ్లాలు గ్రామం వద్ద ఇలా..

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-శ్రీకాకుళం 16వ జాతీయ రహదారిలో ఆనందపురం నుంచి పెద్దిపాలెం వరకు సేవామార్గం వెంబడి ఏర్పాటు చేసిన కాలిబాట ఉన్నా.. లేనట్లేనని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ సుమారు 2 కిలోమీటర్ల మేర శిథిలమైంది. మరో వైపు కాలిబాట కింద ఏర్పాటు చేసిన వర్షపునీటి కాలువ (డ్రైనేజీ)లో పూర్తిగా మట్టి పేరుకు పోయింది. దాంతో వర్షం కురిస్తే సేవామార్గంపైకి నీరు, మట్టి చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోందని పలువురు వాపోతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఆకట్టుకున్న సాంకేతిక ప్రదర్శన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: టెక్నాలజీ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ (టెప్) కోర్సులో భాగంగా గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు రూపొందించిన నమూనాలను బుధవారం ప్రదర్శించారు. యువత తమ సృజనకు పదును పెట్టి అధునాతన ఉపకరణాలు, త్రీడీ ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, ఇనుము, ప్లాస్టిక్, చెక్కతో సాంకేతిక ఉత్పత్తుల్ని రూపొందించారు. ప్రదర్శనను పరిశీలించిన ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి యువతను అభినందించారు. ★ స్టేడియాల్లో ఎండలు, వర్షాల సమయాల్లో క్రీడల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా 'స్మార్ట్ వెదర్ పారాసోల్ సిస్టమ్'ను మొబైల్ ఫోన్ ద్వారా ఆపరేట్ చేసేలా రూపొందించారు. ఈ క్రమంలో ఆ వాన నీటిని నిల్వ చేసి అగ్నిమాపక కేంద్రాలు, మొక్కలకు వినియోగించడం వంటి ప్రయోజనకర అంశాలకు వాడేలా టెక్నాలజీని అమర్చారు.

రోబోటిక్ ఆర్మ్ రోవర్ పనితీరును వివరిస్తున్న విద్యార్థులు

★ గంటన్నర సమయం ఛార్జింగ్ పెడితే దాదాపు 100 కి.మీ ప్రయాణించే గోకార్ట్ ఎలక్ట్రికల్ వాహనాన్ని విద్యార్థులు రూపొందించారు. మంచానికి పరిమితమైన పక్షవాత రోగుల ప్రయోజనార్థం విద్యార్థులు 'రోబోటిక్ ఆర్మ్ రోవర్'ను రూపొందించారు. రోగి చేతికి అమర్చిన ఈ పరికరాన్ని సొంతంగా ఆపరేట్ చేసుకునేలా సాంకేతికతను జోడించారు. మైన్స్, రసాయన పరిశ్రమల్లో మనుషులు వెళ్లలేని సందర్భాల్లో ఆయా కార్యకలాపాలకు సైతం దీన్ని ఉపయోగించుకోవచ్చు.

గోకార్ట్ ఎలక్ట్రిక్ వాహనంతో విద్యార్థులు

పచ్చదనం పెంపుదల పనులు షురూ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ సమీప బీచ్‌రోడ్డులోని ఈపీడీసీఎల్ కార్యాలయ భవన సముదాయం పరిసరాల్లో బుధవారం నుంచి మొక్కలు నాటే పనులు చేపడుతున్నారు. విద్యుత్తు శాఖలో కొత్తగా చేరిన ఉద్యోగులకు శిక్షణ, సమావేశాల నిర్వహణ వంటి కార్యకలాపాలకు అనువుగా రూ.కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో ఇక్కడ భవన సముదాయాన్ని నిర్మించారు. ఈ మేరకు గతంలోనే ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. అయితే బీచ్‌రోడ్డు, కార్యాలయం ప్రహరీకి మధ్య ఉన్న ఖాళీ స్థలం పిచ్చిమొక్కలతో నిండి ఉంది. దీంతో ఆయా ప్రదేశంలో కూడా మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి అధికారులు సంకల్పించారు.

మొక్కలు నాటడానికి చదును చేస్తున్న దృశ్యం

బీఆర్టీఎస్‌లో కూడళ్ల అభివృద్ధికి ప్రణాళిక

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు సింహాచలం బీఆర్టీఎస్‌లో ప్రధాన కూడళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం తెలిపారు. ఆ మేరకు జోన్-2 డీఈ మణికుమార్, ఏఈ దుర్గాప్రసాద్, ఏసీపీ రామలింగేశ్వరరెడ్డితో కలిసి పాత అడివివరం, మార్కెట్ ప్రాంతం, గోశాల కూడళ్లను పరిశీలించారు. ఆయా కూడళ్ల సుందరీకరణతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూర్ణకుంభం కూడలి వద్ద కార్పొరేటర్ నరసింహం, అధికారులు

వైభవంగా హనుమత్ వ్రతం

సింహాచలం, న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరి మెట్లమార్గంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రతం వైభవోపేతంగా నిర్వహించారు. వేకువజామున ఆలయ అర్చకులు పవన సుతుడికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం లక్ష నాగవల్లీ దళార్చన, పట్టాభిషేక పారాయణం, విశేష హోమాలు, పూర్ణాహుతి సంప్రదాయబద్ధంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో హనుమంతుడిని దర్శించుకున్నారు.

నాగవల్లీ దళార్చన అందుకున్న హనుమంతుడు

హిందూ ధర్మ ప్రచారానికి సైకిల్ యాత్ర

సింహాచలం, న్యూస్‌టుడే: హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయడమే లక్ష్యంగా సైకిల్‌పై నవ నారసింహ క్షేత్ర యాత్ర చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన నరసింహాచారి తెలిపారు. యాత్రలో భాగంగా బుధవారం ఆయన సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విడతల వారీగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధానమైన నారసింహ క్షేత్రాలను సైకిల్‌పై సందర్శించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత ఆదివారం పాలకొల్లులో యాత్రను ప్రారంభించి అంతర్వేది, అప్పన్నపల్లి, అయినవిల్లి, ముక్తేశ్వరం, కుండలేశ్వరం, పిఠాపురం, తదితర క్షేత్రాలు సందర్శిస్తూ సింహాచలం వచ్చినట్లు పేర్కొన్నారు.

సింహగిరికి చేరుకున్న నరసింహాచారి

ఉద్యోగమేళాలో 25మంది ఎంపిక

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో(యూఈఐ-జీబీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. మొత్తం 65మంది హాజరు రాగా నాలుగు కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 25మంది ఎంపికైనట్లు ప్రకటించారని యూఈఐ-జీబీ డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు.

కౌశలం పరీక్షకు సాంకేతిక సమస్యలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కౌశలం పేరిట గ్రామ వార్డు సచివాలయాల్లో నిర్వహిస్తున్న పరీక్షల్లో బుధవారం పలుచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తాయి. సర్వర్ మొరాయించడంతో కొందరు సరిగా పరీక్ష రాయలేకపోయారు. ఈ నేపథ్యంలో మిగిలిన రోజుల్లో జరగనున్న పరీక్షల్లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

తాబేళ్ల మృత్యువాత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరానికి బుధవారం రెండు మృత తాబేళ్లు కొట్టుకొచ్చాయి. ఇటీవల రుషికొండ-సాగర్‌నగర్ బీచ్‌ల మధ్య ఉన్న తీరాలకు తాబేళ్లు విగతజీవులుగా చేరుతున్నాయి. కూర్మాలకు ఇలాంటి దుస్థితి తలెత్తడంపై పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృత తాబేళ్ల నుంచి దుర్వాసన వస్తుండటంతో సందర్శకులు అసౌకర్యానికి గురవుతున్నారు.

మత్స్యకారుల మధ్య సరిహద్దు వివాదం

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: భీమిలి తీరంలో మరపడవలతో చేపలవేట సాగిస్తున్న మత్స్యకారులను స్థానిక సంప్రదాయ మత్స్యకారులు అడ్డుకోవడంతో తలెత్తిన వివాదం ఆశాఖ ఉన్నతాధికారుల వద్దకు చేరింది. భీమునిపట్నం తీరంలో ఇటీవల నిబంధనలు ఉల్లంఘించి చేపలు పడుతున్నారని ఆరోపిస్తూ స్థానిక ఎగువపేట, బోయివీధి, తోటవీధి ప్రాంతాలకు చెందిన సంప్రదాయ మత్స్యకారులు విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి వచ్చి వేట చేస్తున్న మెకనైజ్డ్ బోట్లను అడ్డుకున్నారు. వారు వేటాడిన చేపలను, పరికరాలను స్వాధీనం చేసుకోవడంతో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తి పోలీసుల వరకూ వెళ్లింది. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు ఇరు వర్గాల పెద్దలను, నాయకులను పిలిపించి సీఐ తిరుమలరావు, మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు మాట్లాడడంతో ఈ సమస్య తాత్కాలికంగా ఓ కొలిక్కి వచ్చింది.

స్వల్పకాలిక శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మహిళలకు సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మూడు నెలల వ్యవధి గల ఈ శిక్షణకు డిగ్రీ లేదా ఇంజినీరింగ్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన 18 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు అర్హులు. ఆసక్తి గల వారు 90147 58949 నంబరుకు ఫోనులో సంప్రదించాలని ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ కోరారు.

దివీస్ సాయంతో శ్మశానవాటిక పనులు

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ తూడెం పంచాయతీలోని శ్మశానవాటిక అభివృద్ధికి సహకారం అందించింది. సీఎస్ఆర్ నిధులు రూ.13.16 లక్షలు వెచ్చించి ప్రహరీ తదితర పనులు చేపట్టారు. గేట్లు ఏర్పాటు చేసి రంగులు వేశారు. ఆధునీకరించిన శ్మశానవాటికను సర్పంచి గాలి నర్సయ్యమ్మ బుధవారం ప్రారంభించారు. గ్రామ పెద్దలు, దివీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మోగ్లీ చిత్ర బృందం సందడి

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో మోగ్లీ చిత్ర బృందం బుధవారం సాయంత్రం సందడి చేసింది. చిత్ర ప్రచారంలో భాగంగా నటీనటులంతా సినిమాలోని పలు ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల ఛైర్మన్ ఎన్.సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

ఆర్టీసీ బస్సులు నిలపాలని విన్నపం

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ రైతుబజారు వద్ద సిటీ బస్సులు ఆపాలని స్థానిక మహిళలు కోరుతున్నారు. మహిళలు రైతుబజారులో కూరగాయలు కొనుక్కుని తిరిగి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదు. బస్‌స్టాప్‌నకు వెళ్లేందుకు సుమారు కిలోమీటరు దూరం నడిచి వెళ్లాలి. బరువు సంచులతో అంత దూరం వెళ్లలేక ఆటోలను ఆశ్రయిస్తుంచాల్సి వస్తోంది. దీంతో ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్, టీవీ పాయింట్ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు రైతుబజారుకు రావడం లేదు. ఆరిలోవ వెళ్లే సిటీ బస్సులు ఎర్నిదుర్గమాంబ ఆలయం వద్ద ఆగితే ఉపయోగంగా ఉంటుందని చెబుతున్నారు. ఎమ్మెల్యే వెలగపూడి స్పందించి బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12, 13 వార్డుల పరిధి చినగదిలి దీనదయాళపురం కొండవాలు ప్రాంతంలో దోమలు విపరీతంగా వృద్ధి చెందాయి. రాత్రుళ్లు నిద్ర లేకుండా చేస్తున్నాయి. – పి.భరత్, చినగదిలి ✓: కొండవాలు ప్రాంతం అంతా ఫాగింగ్ చేయిస్తాం. – మంగరాజు, మలేరియా విభాగం

ఇందిరానగర్, (విశాలాక్షినగర్) న్యూస్‌టుడే : ?: పదోవార్డు ఇందిరానగర్ దశరథ రామాలయం ఎదురువీధిలో కొన్నాళ్ల క్రితం క్వారీలారీ ఢీకొట్టడంతో స్తంభం దిమ్మె విరిగిపోయి ప్రమాదకరంగా మారింది. – ఎన్. మానస, ఉపాధ్యాయిని. ✓: స్తంభాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. – శ్వేత, ఏఈ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ రోప్‌వే వద్ద చెత్తకుండీ నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదలగాక దోమలు వృద్ధి చెందుతున్నాయి. – కిలాని యాదవ్, నడక సంఘం ప్రతినిధి. ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. – బుడుమూరి సత్యనారాయణ, పారిశుద్ధ్య అధికారి.

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 23వ వార్డు ప్రియదర్శినికాలనీలో రహదారిపై చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పందించారు. సిబ్బంది చేత చెత్త తరలించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పాతడెయిరీ ఫారం పోస్టాఫీసు నుంచి నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిలో ప్రధాన కాలువ పక్క గోడ లేక ద్విచక్రవాహన చోదకులు, సైకిల్‌పై వెళ్లే చిన్నారులు కాలువలో పడిపోతున్నారని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు గుత్తేదారు రక్షణగోడతోపాటు నేతాజీనగర్‌లో కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 20వ వార్డు పరిధి డాక్టర్స్‌కాలనీ రామరాజు పార్కు ఆవరణలో వ్యర్థాలు పేరుకుపోయాయని బుధవారం 'ఈనాడు'లో వచ్చిన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాశరావు స్పందించారు. వెంటనే సిబ్బందితో చెత్తను తొలగించారు.

మెగా వేదిక.. విద్యార్థుల అభివృద్ధి వీచిక

రేపు కళాశాలల్లో పీటీఎం సమావేశాలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రయివేట్ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు(పీటీఎం) ఈనెల 5న నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో పది ప్రభుత్వ జూనియర్ కళాశాలలతో కలిపి జిల్లా వ్యాప్తంగా మొత్తం 196 కళాశాలల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. ప్రథమ విద్యార్థులు 40,158మంది, ద్వితీయ విద్యార్థులు 40,798 మంది మొత్తం 80,956 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనున్నారు. సంబంధిత ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. కృష్ణాజూనియర్ కళాశాల, ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలల మైదానంలో తల్లిదండ్రుల కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు ఇంటర్ అధికారులు తెలిపారు.

ఆహ్వాన పత్రాలు ప్రదర్శిస్తున్న అధ్యాపకుడు, విద్యార్థులు

■ **అవగాహన కల్పిస్తూ..:** ఈనెల 5న తల్లిదండ్రులు, దాతలు, యాజమాన్య కమిటీ సభ్యులతో అధ్యాపకులు, అధికారులు సమావేశమవుతారు. విద్యార్థుల సమగ్ర పురోగతి నివేదిక, కళాశాల ప్రగతి వివరాలతోపాటు పిల్లల ఆరోగ్య విషయాలను వివరిస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు, మాదక ద్రవ్యాలతో అనర్థాలు, సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తారు. మధ్యాహ్నం శుభతిథి పేరిట సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి కళాశాలలో పండగలా ఈ మెగా వేడుకను నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

■ **పూర్తి వివరాలతో నివేదిక:** సమావేశం జరిగే రోజు విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేస్తారు. మార్కులతోపాటు హాజరు వివరాలు ప్రగతి నివేదికలో పొందుపరుస్తారు. ఆటలు, సాంస్కృతిక, ఇతర రంగాల్లో కనబర్చిన ప్రతిభ, ఆరోగ్యపరంగా ఎత్తు, బరువు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు వాటిల్లో పొందుపరుస్తారు.

■ విద్యార్థులు భవిష్యత్తులో ఏవిధంగా తయారు కావాలో నిర్ణయించడానికే ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి పి.ఉమారాణి, ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు. ప్రతి విద్యార్థి ఏకరూప దుస్తులు ధరించి, తల్లిదండ్రులతో కలిసి సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

నిరంతర శ్రమతో మెరుగైన ఫలితాలు

సీతంపేట, న్యూస్‌టుడే : చిన్నతనం నుంచి నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసంతో చదివితే సివిల్స్ సాధించడం సులువేనని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన విశాఖ పౌర గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం కార్యదర్శి డి.ఎస్.వర్మ, ఉపకార్యదర్శి డి.వి. సూర్యారావు, గ్రంథాలయం అధికారిణి దుర్గారాణి ఆయా విభాగాలపై కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ పలువురు విద్యార్థులు, ఉద్యోగార్థులతో మాట్లాడి.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకులు కలెక్టర్‌ను సత్కరించారు.

రూ.87లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు ఏపీఎస్ఈబీకాలనీ, జేఆర్ నగర్, సింహాద్రిపురం ప్రాంతాల్లోని అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. సుమారు రూ. 87లక్షల వ్యయంతో రహదారులు, పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సత్వరమే పనులు ప్రారంభించి సకాలంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, నాయకులు బోర ధనరెడ్డి, కళావతి, కాలనీసంఘాల నాయకులు రామారావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు

వివాదాలకు కేంద్రంగా పెదవాల్తేరు రైతుబజారు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు రైతుబజారు నిత్యం వివాదాలకు కేంద్రంగా మారుతోంది. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకంటే అధికంగా కూరగాయలు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. పలువురు అనధికారికంగా స్టాల్స్‌లో ఉంటున్నారని ఆరోపిస్తున్నారు. స్టాల్స్ ముందు బెంచీలు వేసి వినియోగదారులు నడవడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. బయట మార్కెట్లకు పెద్ద మొత్తంలో కూరగాయాలు తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నారు. ఒక స్టాల్‌కు నెలకు రూ.9 వేల అద్దె నిర్ణయించారు. ఉదయం పూట ఉండే రైతులు రూ.6 వేలు, మధ్యాహ్నం నుంచి ఉండే వారు రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది. కొంత మంది ఉదయం పూట స్టాల్ తీసుకొని సాయంత్రం వరకు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతుబజారును ప్రక్షాళన చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

వీధి దీపాలను బాగు చేశారు

12, 13 వార్డుల పరిధి కొండవాలు ప్రాంతంలో రాత్రి 7 గంటల వరకు వీధి దీపాలు వెలగడం లేదని, అదే విధంగా ఉదయం 9గంటలైనా ఆరడం లేదని మంగళవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై జీవీఎంసీ విద్యుత్తు విభాగ ఏఈ గాయత్రీ శరణ్య స్పందించారు. బుధవారం సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సాయంత్రం 5 గంటలకు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

– న్యూస్‌టుడే, ఆరిలోవ

ఈనాడు కథనానికి స్పందన

ఎట్టకేలకు రహదారికి మరమ్మతులు

పెదవాల్తేరు డాక్టర్స్ కాలనీ ఎం.జి.ఆర్. పత్తి మలుపులోని రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. ఈ మార్గంలో సుమారు 100 మీటర్ల మేర రహదారిలో 100 గోతులు ఉండేవి. నిత్యం వాహనదారులు ఇబ్బంది పడేవారు. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పేవి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో కథనం వచ్చింది. దీనికి సచివాలయ అధికారులు స్పందించారు. గోతులను బీటీ లేయర్‌తో కప్పి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, పెదవాల్తేరు,

తాగునీరు వృథా

తాగునీటి పైపులైనుకు లీకుపడి మంచినీరు వృథాగా పోతోంది. ఉషోదయ కూడలి బస్‌స్టాప్ వెనుక ప్రాంతంలో 15 రోజుల కిందట ప్రధాన పైపులైనుకు లీక్ పడింది. అప్పటి నుంచి నీరు నేలపాలవుతోంది. దీంతో ఇళ్లలోని కొళాయిల్లో అరకొరగా ధార వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెదవాల్తేరు

దర్పణం

వ్యర్థాలు తొలగవు.. మురుగు కదలదు

11వ వార్డు ఆరిలోవ అంబేడ్కర్ కూడలి ప్రాథమిక పాఠశాల సమీపంలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపించడంతోపాటు దోమలు విపరీతంగా వృద్ధి చెందాయి. కాలువ దగ్గరలో టిఫిను దారాలు అమ్మే తోపుడు బండ్లు, కాయగూరల దుకాణాలు ఉన్నాయి. అపరిశుభ్ర వాతావరణంగా జ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆరిలోవ

స్వల్పకాలిక శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మహిళలకు సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. మూడు నెలల వ్యవధి గల ఈ శిక్షణకు డిగ్రీ లేదా ఇంజినీరింగ్ కోర్సుల్లో ఉత్తీర్ణులై 18 నుంచి 35 ఏళ్లలోపు మహిళలు అర్హులు. ఆసక్తి గల వారు 90147 58949 నంబరుకు ఫోన్‌లో సంప్రదించాలని ప్రధానాచార్యులు డా.సి.హెచ్.మురళీకృష్ణ కోరారు.

ఉత్సాహంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తోటగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులు అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్‌చంద్రబోస్ తదితర దేశనాయకుల వేషధారణల్లో వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు చినగదిలి మండల ఎంఈవో సీహెచ్ రవీంద్రబాబు బహుమతులందించారు. ఉపాధ్యాయులు రమేష్, లక్ష్మణ్, సలీమా, శాంతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులందిస్తున్న ఎంఈఓ రవీంద్రబాబు

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

6న అయ్యప్పస్వామి జాతర

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రెల్లిమిత్ర అయ్యప్పస్వామి సేవా పీఠం ఆధ్వర్యంలోతో ఈనెల 6న చినవాల్తేరులో అయ్యప్పస్వామి జాతర నిర్వహించనున్నారు. ఉత్సవ గోడపత్రికను బుధవారం ఎంవీపీకాలనీలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆవిష్కరించారు. శనివారం సాయంత్రం 4గంటలకు పాతసీబీఐ కూడలి పీఠం నుంచి చినవాల్తేరు పురవీధుల్లో అయ్యప్ప శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురుస్వామి చెన్నా ధనరాజుకుమార్ తెలిపారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ త్రయోదశిని పురస్కరించుకుని ఎంవీపీకాలనీ సెక్టార్-6లో కొలువైన శ్రీవెంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. ప్రసన్నాంజనేయస్వామికి పంచామృతాభిషేకం చేశారు. పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు భద్రం, కార్యదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

అలంకరణలో ఆంజనేయస్వామి

ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి కూడలి నార్త్ శ్రీడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం తమలపాకులు, సిందూరంతో అర్చనలు నిర్వహించామని అర్చకులు నగేష్ శర్మ తెలిపారు. భక్తులు స్వయంగా సిందూరంతో పూజలు చేశారని, అప్పాలు, గారెల దండలు స్వామివారికి సమర్పించారన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించామని ఆలయ అధ్యక్షుడు వి.అప్పారావు తెలిపారు.

చినగదిలిలోని అభయాంజనేయ స్వామి

తయారైన లడ్డూలు

అమ్మవారి ప్రసాదాలు సిద్ధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ అధికారులు ప్రసాదాలు సిద్ధం చేశారు. రెండో గురువారం 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు 45 వేల లడ్డూలు, 20 వేల పులిహోర, 15 వేల చక్కర పొంగలి ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేశారు. తొలి గురువారం రద్దీ దృష్ట్యా పోలీసులు కొన్ని సూచనలు చేశారు. ఆ మేరకు పార్కింగ్ ప్రదేశంలో ఉన్న ప్రసాదాల విక్రయ కౌంటర్లను మరోచోటకు మార్చారు. దీంతో కాస్త అమ్మకాలు తగ్గాయి. ఈ వారం అలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టారు.

'ఉత్తరాంధ్రవాసుల కలల సాకారం'

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర వాసుల కలలు నెరవేరే సమయం వచ్చిందని, గూగుల్ సహా అంతర్జాతీయ సంస్థలు విశాఖకు వస్తున్నాయని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి దేశవిదేశాల నుంచి సంస్థలు వస్తున్నాయన్నారు. తద్వారా ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

హిందూ ధర్మ ప్రచారానికి సైకిల్ యాత్ర

సింహాచలం, న్యూస్‌టుడే: హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయడమే లక్ష్యంగా సైకిల్‌పై నవ నారసింహ క్షేత్ర యాత్ర చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన నరసింహాచారి తెలిపారు. యాత్రలో భాగంగా బుధవారం ఆయన సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విడతల వారీగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధానమైన నారసింహ క్షేత్రాలను సైకిల్‌పై సందర్శించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత ఆదివారం పాలకొల్లులో యాత్రను ప్రారంభించి అంతర్వేది, అప్పన్నపల్లి, అయినవిల్లి, ముక్తేశ్వరం, కుండలేశ్వరం, పిఠాపురం, తదితర క్షేత్రాలు సందర్శిస్తూ సింహాచలం వచ్చినట్లు పేర్కొన్నారు.

సైకిల్ యాత్రగా సింహగిరికి వచ్చిన నరసింహాచారి

కోతలతో జీతాలు చెల్లించడం గర్హనీయం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లిస్తామంటూ ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా నవంబరు నెల జీతాలు ఇవ్వడం గర్హనీయమని సిటూ నాయకులు అన్నారు. దీనిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉక్కు కార్మికులకు అన్యాయం చేస్తూ యాజమాన్యం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలన్నారు. ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించేందుకు ఇచ్చిన ఉత్తర్వులు తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యు.రామస్వామి, జె.అయోధ్యరామ్, పి.శ్రీనివాసరాజు, పుల్లారావు, మధుసూదన్, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిటూ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్

■ **జర్నలిజం విభాగాధిపతిగా ఆచార్య వినయ్‌కుమార్**

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతిగా ఆచార్య సి.ఎం. వినయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ బుధవారం తన కార్యాలయంలో ఆయనకు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్‌ను పలువురు ఆచార్యులు అభినందించారు.

వీసీ ఆచార్య రాజశేఖర్ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న ఆచార్య వినయ్ కుమార్

ఏయూ సమాచారం

■ **ఉద్యోగమేళాలో 25మంది ఎంపిక**

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో(యూఈఐ-జీబీ) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు స్పందన లభించింది. మొత్తం 65మంది హాజరు రాగా నాలుగు కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి 25మంది ఎంపికైనట్లు ప్రకటించారని యూఈఐ-జీబీ డిప్యూటీ చీఫ్ కె.దొరబాబు తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీకి 9, టాటా ఎలక్ట్రానిక్స్‌కు 6, అపోలో ఫార్మసీకి 3, టెయో ల్యాబ్‌కు ఏడుగురిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగ మేళాకు హాజరైన అభ్యర్థులు

గాంధీనగర్ సచివాలయంలో పరీక్షకు హాజరైన అభ్యర్థి

ప్రశాంతంగా 'కౌశలం' పరీక్షలు

మాధవధార, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'కౌశలం' పేరిట నిరుద్యోగులకు ఇంటి వద్దే ఉద్యోగం కల్పించేందుకు నిర్వహిస్తున్న తొలి విడత పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. నియోజకవర్గంలోని 89 సచివాలయాల్లో ఉదయం, మధ్యాహ్నం ఇద్దరేసి చొప్పున పరీక్షకు హాజరవుతున్నారు. సచివాలయాల్లో వెబ్ కెమెరా, హెడ్‌సెట్ ద్వారా అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. 6వ తేదీ వరకు జరిగే తొలి విడతలో 1420 మంది పరీక్షలు రాయనున్నారు.

★ ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారంగా జరుగుతున్నాయి. అయితే చాలా సచివాలయాల్లో కంప్యూటర్లు పాడైపోవడంతో, అడ్మిన్ల కంప్యూటర్లనే పరీక్షలకు ఉపయోగిస్తున్నారు. దీంతో రోజువారీ సచివాలయాల్లో చేయాల్సిన పనులకు కాస్త అంతరాయం కలుగుతుంది. పరీక్షకు 45 నిమిషాల సమయం కేటాయించినప్పటికీ, అంతర్జాలం సమస్య తలెత్తడంతో గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. మలి విడతల్లో జరిగే పరీక్షల సమయానికి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న సాంకేతిక ప్రదర్శన

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: టెక్నాలజీ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ (టెప్) కోర్సులో భాగంగా గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు రూపొందించిన నమూనాలను బుధవారం ప్రదర్శించారు. యువత తమ సృజనకు పదును పెట్టి అధునాతన ఉపకరణాలు, త్రీడీ ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, ఇనుము, ప్లాస్టిక్, చెక్కతో సాంకేతిక ఉత్పత్తుల్ని రూపొందించారు. ప్రదర్శనను పరిశీలించిన ప్రొ-వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి యువతను అభినందించారు.

★ గంటన్నర సమయం ఛార్జింగ్ పెడితే దాదాపు 100 కి.మీ ప్రయాణించే గోకార్ట్ ఎలక్ట్రికల్ వాహనాన్ని విద్యార్థులు రూపొందించారు. మంచానికి పరిమితమైన పక్షవాత రోగుల ప్రయోజనార్థం విద్యార్థులు 'రోబోటిక్ ఆర్మ్ రోవర్'ను రూపొందించారు. రోగి చేతికి అమర్చిన ఈ పరికరాన్ని సొంతంగా ఆపరేట్ చేసుకునేలా సాంకేతికతను జోడించారు. మైన్స్, రసాయన పరిశ్రమల్లో మనుషులు వెళ్లలేని సందర్భాల్లో ఆయా కార్యకలాపాలకు సైతం దీన్ని ఉపయోగించుకోవచ్చు.

★ స్టేడియాల్లో ఎండలు, వర్షాల సమయాల్లో క్రీడల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా 'స్మార్ట్ వెదర్ పారాసోల్ సిస్టమ్'ను మొబైల్ ఫోన్ ద్వారా ఆపరేట్ చేసేలా రూపొందించారు. ఈ క్రమంలో ఆ వాన నీటిని నిల్వ చేసి అగ్నిమాపక కేంద్రాలు, మొక్కలకు వినియోగించడం వంటి ప్రయోజనకర అంశాలకు వాడేలా టెక్నాలజీని అమర్చారు.

గోకార్ట్ ఎలక్ట్రిక్ వాహనంతో విద్యార్థులు

రోబోటిక్ ఆర్మ్ రోవర్ పనితీరును వివరిస్తున్న విద్యార్థులు

నేడు ఉచిత వైద్యశిబిరం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో స్వర్ణభారతీనగర్(రుషికొండ)సామాజిక భవనంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిమ్సర్ ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, ఆపరేషన్స్ విభాగాధిపతి డాక్టర్ కార్తిక్ తెలిపారు. ఎండాడ పంచాయతీ మాజీ సర్పంచి చెన్నా దాసు, వల్లూరి రమేష్ తదితర పెద్దల సహాయ సహకారాలతో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు.

రైలు ఢీకొని ఒప్పంద కార్మికుడి దుర్మరణం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులోని ట్రాఫిక్ విభాగంలో ఒప్పంద కార్మికుడిని గూడ్స్ రైలు ఢీకొనడంతో చెందారు. మిందిప్రాంతానికి చెందిన కె.సూర్యారావు(58) కర్మాగారంలోని ట్రాఫిక్ విభాగంలో తులసీ ఇంజినీరింగ్ వర్క్స్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం విధులకు హాజరై సివిల్ నిర్వహణ పనులు చేయిస్తున్న సమయంలో రైలు ఢీ కొనడంతో శరీరం ముక్కలై అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కె.సూర్యారావు (పాతచిత్రం)

అతిథి అధ్యాపకులను ఆదుకోవాలని వినతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఏయూలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు డాక్టర్ సురేష్‌మీనన్, డాక్టర్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు బుధవారం వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ప్రణవ్‌గోపాల్ హామీ ఇచ్చారు.

Hearty Congratulations

●ఆర్థిక సాధికారతను ఇచ్చే ఒక కప్పు చాయ్ కలను నెరవేర్చుకున్న మెల్బోర్న్ లో స్థిరపడ్డ తెలుగు కుర్రాళ్ళు ● కొన్ని కలలు ఆలోచనల నుండి పుడతాయి.. అలానే ఓ కప్పు చాయ్ నుండి పుట్టుకొచ్చింది ఓ అద్భుత స్వప్నం. వీఆర్ గ్రూప్ ఆస్ట్రేలియా డైరెక్టర్ హర్షా రెడ్డి దుబాయ్ లోని Filli cafe లో మొదటిసారి జాఫ్రాన్ చాయ్ రుచి చూశారు. గొప్పగా ఉందని భావించారు.●దుబాయ్‌లో ఒక చిన్న షాపుగా ప్రారంభమైన Filli cafe చాయ్‌ని ప్రపంచవ్యాప్తంగా 14 దేశాల్లో దూరదృష్టి కలిగిన వ్యాపారవేత్త రఫీహ్ ఫిల్లే లితో వీఆర్ గ్రూప్ కలయికకు నాంది పలికింది. ●మేమిద్దరం చిన్నగా ప్రారంభించాం.. కానీ పెద్ద కలలతో, విలువలతో, మనుషులపై విశ్వాసంతో ముందుకెళ్తాం. అని హర్షారెడ్డి పేర్కొన్నారు. వీఆర్ గ్రూప్ ఆస్ట్రేలియా డైరెక్టర్ హర్షారెడ్డి, ఆపరేషన్ డైరెక్టర్ శరత్ రెడ్డి కలిసి విద్యార్థి దశలో ఎదురైన కష్టాల నుంచి ఎంతో అనుభవాన్ని ఆర్జించారు. ఇవాళ ఆ పయనం.. రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు, ప్రాపర్టీ డెవలప్మెంట్ వంటి పలు రంగాల్లో వ్యాపారాన్ని విస్తరించడానికి దారితీసింది. ఈ విజయాల వెనక ఒక నిబద్ధత గల తెలుగువారి బృందం ఉంది అని వీఆర్ గ్రూప్ బలమని హర్షా చెబుతారు. ● మా బలం మా టీం అంటారాయన. ఈ ప్రయాణం మా ఒక్కరిదే కాదు ఈ కలను నమ్మిన ప్రతి ఒక్కరికీ చెందుతుంది. ఇప్పుడు Filli cafe Melbourne 2026 ఫిబ్రవరిలో 150 Palmers Road వద్ద ప్రారంభం అవ్వడానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం చాయ్ గురించే కాదు.. ఇది ధైర్యం, స్నేహం మరియు ఒక కల ఎంత దూరం వెళ్లగలదో చూపించే తెలుగువారి ప్రయాణం.

with your best wishes... మిత్ర బృందం ADVERTISEMENT

సిబ్బంది సహాయక చర్యలు

అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : పాతనగరం టౌన్‌కొత్తరోడ్డు సమీప అపార్ట్‌మెంట్ రెండో అంతస్తులో బుధవారం ఉదయం విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. ఇంట్లోని స్విచ్‌బోర్డు నుంచి మంటలు రావడంతో నివాసితులు భయాందోళనకు గురయ్యారు. కొంత సామగ్రి కాలిపోవడంతో, దట్టమైన పొగ వ్యాపించింది. స్థానికులు అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

అప్రమత్తతతో చోరీల నియంత్రణ

అవగాహన కల్పిస్తున్న కంచరపాలెం సీఐ చంద్రమౌళి

మాధవధార, న్యూస్‌టుడే : ప్రజా సహకారంతో చోరీల నియంత్రణ సాధ్యమని, అపార్ట్‌మెంట్ నివాసితులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కంచరపాలెం క్రైం సీఐ ఎం.చంద్రమౌళి సూచించారు. బుధవారం సాయంత్రం మురళీనగర్ స్కేటింగ్ పార్క్ వద్ద ఉన్న హిల్‌వ్యూ అపార్ట్‌మెంట్ నివాసితులకు చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు. పండక్కి సొంతూళ్లకు వెళ్లే వారంతా విలువైన ఆభరణాలు, ఇతర వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలన్నారు. సీసీ కెమెరాలు బిగించుకుని, వాటి ఫుటేజీని తరచూ పరిశీలించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: టౌన్‌కొత్తరోడ్డు సమీప యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న మద్యం దుకాణం వద్ద కొందరు వ్యక్తులు బహిరంగంగా మద్యం తాగుతున్నారు. దీంతో కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. -రామారావు.
✓: పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటాం. -చంద్రప్రసాద్, ఒకటో పట్టణ సీఐ.

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: సీతమ్మధార ఎస్‌ఆర్ పిల్లల పార్కు సమీపంలో స్తంభంపై వీధి దీపాలు వెలగడం లేదు. -కృష్ణంరాజు, స్థానికుడు ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - వీధి దీపాల నిర్వహణ అధికారి.

ఆమోదం ఉన్నా.. ఆలస్యమేలా..?

హిందూ శ్మశానవాటికలో కానరాని అభివృద్ధి పనులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 41వ వార్డు కాన్వెంట్‌కూడలి సమీప హిందూ శ్మశానవాటికలో సరైన సౌకర్యాలు లేక, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి పరిస్థితిపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా... అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఇదీ పరిస్థితి...!

★ ఇక్కడి శ్మశానవాటిక మొత్తం 7 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ప్రాంగణం చుట్టూ ఏళ్ల కిందట నిర్మించిన ప్రహరీ శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల వర్షాలకు హాలోసెల్ కూడలి మార్గం వైపు ఉన్న ప్రహరీ కూలిపోయింది. మిగిలిన ప్రహరీ ప్రమాదకరంగా మారింది.

★ రాత్రి సమయాల్లో కాపలాదారుడు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. మృతుల బంధువులు నిరీక్షించే గది మొత్తం అధ్వానంగా మారింది. దహనవాటిక భవనాలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి.

★ శ్మశానవాటికలో సరైన నీటి సదుపాయం లేదు. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరాయి. దాతల సాయంతో నిర్మించిన స్నానాల గది నిరుపయోగంగా మారింది.

★ ప్రాంగణంలోని కాలువలు పూర్తిగా పూడికలతో మూసుకుపోయాయి. వర్షం కురిసినప్పుడల్లా ఆయా పరిసరాల్లో నీరు నిల్వ ఉంటూ, చెరువులా మారుతుంది. స్థానిక రహదారులన్నీ గోతులతో అధ్వానంగా ఉండడంతో, రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

కూలిన ప్రహరీ

చర్యలు తీసుకుంటాం..: శ్మశానవాటికలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. మరోసారి అధికారులతో మాట్లాడి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. -వంశీకృష్ణ, దక్షిణం ఎమ్మెల్యే

ఆదేశాలు.. అమలేది..?

» ఇక్కడి పరిస్థితిపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులతో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని, ప్రజలకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా జోన్-5 ఇంజినీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు.

» శ్మశానవాటికలో చేపట్టే పనులకు జీవీఎంసీ కౌన్సిల్‌లో ఆమోదం దక్కింది. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. సంబంధిత గుత్తేదారు పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నాడు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రశాంతంగా 'కౌశలం' పరీక్షలు

గాంధీనగర్ సచివాలయంలో పరీక్షకు హాజరైన అభ్యర్థి

మాధవధార, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'కౌశలం' పేరిట నిరుద్యోగులకు ఇంటి వద్దే ఉద్యోగం కల్పించేందుకు నిర్వహిస్తున్న తొలి విడత పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. నియోజకవర్గంలోని 89 సచివాలయాల్లో ఉదయం, మధ్యాహ్నం ఇద్దరేసి చొప్పున పరీక్షకు హాజరవుతున్నారు. సచివాలయాల్లో వెబ్ కెమెరా, హెడ్‌సెట్ ద్వారా అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. 6వ తేదీ వరకు జరిగే తొలి విడతలో 1420 మంది పరీక్షలు రాయనున్నారు.

★ ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారంగా జరుగుతున్నాయి. అయితే చాలా సచివాలయాల్లో కంప్యూటర్లు పాడైపోవడంతో, అద్దె కంప్యూటర్లనే పరీక్షలకు ఉపయోగిస్తున్నారు. దీంతో రోజువారీ సచివాలయాల్లో చేయాల్సిన పనులకు అంతరాయం కలుగుతుంది. పరీక్షకు 45 నిమిషాల సమయం కేటాయించినప్పటికీ, అంతర్జాలం సమస్య తలెత్తడంతో గంట నుంచి గంటన్నర సమయం పడుతుంది. మలి విడతల్లో జరిగే పరీక్షల సమయానికి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

స్పందనకు వందనం

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జగదాంబ థియేటర్ సమీప రహదారిపై మ్యాన్‌హోల్ మూత ప్రమాదకరంగా మారిందన్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

ఉక్కు పరిరక్షణకు పోరాటం

మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు సునీల్, చిత్రంలో పార్టీ నాయకులు

నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గం పార్టీశ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని, త్వరలోనే పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని స్టీల్‌ప్లాంట్‌కు తీసుకొస్తామని ఏఐసీసీ పరిశీలకులు సునీల్ కొండాజీ అహిరే అన్నారు. బుధవారం జగదాంబ కూడలిలోని నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గం పార్టీశ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. పార్టీ నాయకులు పవన్‌కుమార్, విక్రమ్, రాజేంద్రప్రసాద్, మార్టిన్ లూథర్, అమర్ జహబేగ్, ప్రియాంక, వేగి వెంకటేశ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం

కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 29వ వార్డు సాయిబాబా గుడి సమీపంలో రూ.10.45 లక్షల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసిన స్పోర్ట్స్ క్లబ్‌ను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరికూటి నారాయణరావు, తెదేపా దక్షిణం ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్, జనసేన నాయకుడు శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

ర్యాలీలో పాల్గొన్న విదేశీయులు, సీఐ దివాకర్, తదితరులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మాదకద్రవ్యాల వినియోగంతో తీవ్ర అనర్థాలు ఎదురవుతాయని మహారాణిపేట స్టేషన్ సీఐ దివాకర్ అన్నారు. నవ సమాజ నిర్మాణంలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పిలుపు మేరకు బుధవారం దండుబజార్‌లో 'శంఖబ్రత సంకల్పం' పేరిట ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో పాటు, పలువురు విదేశీయులు ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ వద్దు.. చదువే ముద్దు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పౌర్ణమి పూజలు

గురుద్వారా, న్యూస్‌టుడే : మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకొని నక్కవానిపాలెం ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేస్తామన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే : ఎన్‌జీజీఓస్ కాలనీ కన్యకాపరమేశ్వరి ప్రాంగణంలోని శ్రీ వైభవ వెంకటేశ్వరుని దివ్యక్షేత్రంలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని గురువారం ఉదయం 6.30 గంటలకు పంచామృతాభిషేకం నిర్వహిస్తామని ఈఓ బండారు ప్రసాద్ తెలిపారు.

8న ఐటీఐలో అప్రెంటీస్ మేళా

కంచరపాలెం, న్యూస్‌టుడే : ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు 8న ఉదయం 9 గంటలకు అప్రెంటీస్ మేళా నిర్వహిస్తామని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సోలమన్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు హాజరుకావాలన్నారు.

● **అలరించిన కవి సమ్మేళనం**

సీతంపేట, న్యూస్‌టుడే : రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాల ఆవరణలో బుధవారం సాయంత్రం సహృదయ సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. సంస్థ ఉపాధ్యక్షులు వేణు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగవతుల సత్యనారాయణమూర్తి, బి.రాధారాణి, సీహెచ్.చిన సూర్యనారాయణ, ఉప్పల అప్పలరాజు, ఎం.పరమేశ్వరరావు, డీఎస్. కుమార్ తదితరులు హాజరై కవితలు చదివి వినిపించారు.

మాట్లాడుతున్న రాధారాణి

27 నుంచి క్రీడా, సాంస్కృతిక పోటీలు

విద్యార్థులతో పాఠశాల నిర్వాహకులు, ఇతర ప్రతినిధులు

గురుద్వారా, న్యూస్‌టుడే : సీతమ్మధారలోని ఎస్‌ఎఫ్‌ఎస్ పాఠశాలలో ఈనెల 27 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీల లోగోను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి సినీనటుడు ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఇలాంటి పోటీలు ఉపకరిస్తాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో విజేతలను జాతీయస్థాయి పోటీలకు పంపుతామని ప్రిన్సిపల్ ఫాదర్ పి.మనోజ్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీనుబాబు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర శ్రమతో మెరుగైన ఫలితాలు

గ్రంథాలయంలో ఉద్యోగార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

సీతంపేట, న్యూస్‌టుడే : చిన్నతనం నుంచి నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసంతో చదివితే సివిల్స్ సాధించడం సులువేనని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన విశాఖ పౌర గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం కార్యదర్శి డి.ఎస్.వర్మ, ఉపకార్యదర్శి డి.వి.సూర్యారావు, గ్రంథాలయం అధికారిణి దుర్గారాణి ఆయా విభాగాలపై కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ పలువురు విద్యార్థులు, ఉద్యోగార్థులతో మాట్లాడి.. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకులు కలెక్టర్‌ను సత్కరించారు.

● **వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు**

మాధవధార, న్యూస్‌టుడే : మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటనపై బుధవారం కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలివి. ఐటీఐ కూడలి సమీప శ్రీరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్న సీహెచ్.గురుమూర్తి(42)కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నాయి. ఆటో నడుపుతూ జీవనం సాగించే గురుమూర్తి, కొంతకాలంగా మానసిక అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నాడు. నాలుగు రోజుల కిందట ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగిరాలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

● **'తత్కాల్' టికెట్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట**

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైల్వే 'తత్కాల్' టికెట్ల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేలా భారతీయ రైల్వే కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్ కేంద్రంలో ఫారంపై రాసిన ఫోన్ నంబర్‌కు ఓటీపీ వెళ్లేలా నూతన వ్యవస్థ రూపొందించారు. నవంబరు 27న పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, 52 రైళ్లకు విస్తరించినట్లు అధికారులు తెలిపారు. త్వరలో అన్ని రైళ్లకు విస్తరిస్తామని పేర్కొన్నారు.

● **కార్మికులకు వస్త్రాల అందజేత**

మాధవధార, న్యూస్‌టుడే : జీవీఎంసీ 51వ వార్డులో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో వస్త్రాలు అందించారు. మాధవధార వుడా కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జీవీఎంసీ సమకూర్చిన వస్త్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● **రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి**

గురుద్వారా, న్యూస్‌టుడే : నగరంలోని రామాటాకీస్ సమీప అంబేడ్కర్ భవనం ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ద్వారకా సబ్‌డివిజన్ ట్రాఫిక్ సీఐ ప్రభాకర్ వివరాల ప్రకారం..... విశాఖకు చెందిన ఎస్.రాజు(48) బుధవారం సాయంత్రం తన స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. అంబేడ్కర్ భవనం సమీపంలోకి వచ్చేసరికి ముందు వెళ్తున్న కారు ఒక్కసారిగా ఆగిపోవడంతో, వెనుక ఉన్న ద్విచక్ర వాహనాన్ని నిలిపేశారు. ఇంతలో మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో వెనుక సీట్లో కూర్చున్న రాజు కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● **నిధుల దుర్వినియోగంపై చర్యలకు ఆదేశం**

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: కృష్ణా జిల్లా గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో 2022లో 69 బిల్లుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా సాధారణ నిధులు రూ.54.97 లక్షలు విడుదల చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు బాధ్యులైన అప్పటి 19 మంది అధికారులపై చర్యలు తీసుకోనున్నారు. వారిలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శేఖర్ ఉన్నారు. ఈయన ప్రస్తుతం విశాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్నారు.

సామాజిక సేవకు ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం కృష్ణాటాకీస్ సమీప స్వామి వివేకానంద సేవా సంస్థ ఆవరణలో బుధవారం మాలధారణ భక్తులకు అల్పాహారం అందించారు. సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అల్పాహారం అందిస్తున్నామని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, ఇతర ప్రతినిధులు శ్రీవత్సవ, సూర్యనారాయణరెడ్డి, గజపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అల్పాహారం అందిస్తున్న నిర్వాహకులు

అమ్మవారి ప్రసాదాలు సిద్ధం

తయారైన లడ్డూలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ అధికారులు ప్రసాదాలు సిద్ధం చేశారు. రెండో గురువారం 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు 45 వేల లడ్డూలు, 20 వేల పులిహోర, 15 వేల చక్కర పొంగలి ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేశారు. తొలి గురువారం రద్దీ దృష్ట్యా పోలీసులు కొన్ని సూచనలు చేశారు. ఆ మేరకు పార్కింగ్ ప్రదేశంలో ఉన్న ప్రసాదాల విక్రయ కౌంటర్లను మరోచోటకు మార్చారు. దీంతో కాస్త అమ్మకాలు తగ్గాయి. ఈ వారం అలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టారు.

భవిత కేంద్రాల్లో... సేవలు సద్వినియోగం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ బాలమణి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓలు రామారావు, బాలమణి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. దివ్యాంగ బాలలకు కేంద్రంలో అందిస్తున్న సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. హెచ్‌ఎం జయంతి రాధాకుమారి, ఉపాధ్యాయురాలు జ్యోతి, సిబ్బంది జగదాంబ, శారద, తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-SCs & STs POA (ACT) COURT AT VIZIANAGARAM
OS. No. 84/2014
Between-
Gedda Narayanappadu and another ...Plaintiffs
And
Mamidi Bangarayya and Others. ...Defendants
NOTICE TO THE 18th DEFENDANT
D.18. Adhada Mutyam, D/o Adhada Atchanna, R/o D.No. 23-22-21, Rajappanaidu Street, Gandhi Bomma dari, Visakhapatnam.
Please take notice that the above matter stands posted to 18.12.2025 for the appearance of the 18th defendant before the Honourable Court by 10.30 A.M. If you fail to appear before this Honourable court in person or through an advocate, on 18.12.2025, AT 10.30 A.M., the above matter will be decided in your absence and ex-parte.
CH. Damodar Rama Mohana Rao (Damu)
ADVOCATE,
Sai Bhavan, D.No: 8-18/1-55, Pradeepnagar, Vizianagaram. 9393328926

నేటి నుంచి కిక్‌బాక్సింగ్ పోటీలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భువనేశ్వర్ వేదికగా నేటి నుంచి 12వ తేదీ వరకు జరిగే జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు విశాఖ నుంచి 30 మంది క్రీడాకారులు బుధవారం బయలుదేరి వెళ్లారు. వారంతా ప్రతిభ చూపి పతకాలు సాధిస్తారని విశాఖ కిక్‌బాక్సింగ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నీలాపు శ్రీనివాసరావు, మల్ల సుధాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు నర్సింగ్ క్రీడా బృందానికి మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు.

పోటీలకు బయలుదేరిన నగర క్రీడాకారులు

భక్తిశ్రద్ధలతో హనుమత్ వ్రతం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం మెయిన్‌రోడ్డులో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున స్వామికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, ఇతర పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కార్పొరేటర్ అప్పలరత్నం తదితరులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ అల్లు జగన్నాథరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కళాశాలకు సామగ్రి వితరణ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలోని వాసవీక్లబ్ స్పోర్ట్స్ విశాఖ డైమండ్స్ ప్రతినిధులు బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సామగ్రిని వితరణ చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు, నోటు పుస్తకాలు తీసుకొచ్చి ప్రిన్సిపల్ ఆర్.మంజులకు అందించారు. సామాజిక బాధ్యతగా వితరణ చేశామని క్లబ్ ప్రతినిధులు అమర్‌నాథ్, మానస తెలిపారు. సభ్యులు మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, అధ్యాపకులు గీతాంజలి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ మంజులకు సామగ్రి అందిస్తున్న ప్రతినిధులు

నేడు దత్త జయంతికి ఏర్పాట్లు

కరపత్రాలు ప్రదర్శిస్తున్న కమిటీ సభ్యులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : రైల్వే న్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో గురువారం దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని.. కరపత్రాలు ఆవిష్కరించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల శేష గిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, NISTALA KRISHNA, S/o. Nistala Somayajulu Sastry residing at D.No. 49-9-14-A-3, Lalithanagar, 2nd Floor, Flat No. 201, Patiballa Mansion, Akkayya palem, Visakhapatnam District - 530016, Andhra Pradesh, changing my wife name from JONNALAGADDA PARVATHAMMA (Old Name) to JONNALAGADDLA PARVATHAMMA (New Name), henceforth my wife being called JONNALAGADDLA PARVATHAMMA (New Name), for all purposes

CHANGE OF NAME
I, NISTALA PARVATHAMMA W/o NISTALA KRISHNA, residing at D.No.49-9-14-A-3, Lalithanagar, 2nd Floor, Flat No.201, Visakhapatnam District-530016, Andhra Pradesh, changing my Name from NISTALA PARVATHAMMA (Old Name) to JONNALAGADDLA PARVATHAMMA (New Name), henceforth I am being called JONNALAGADDLA PARVATHAMMA (New Name), for all purposes

జోనల్ కార్యాలయాల పరిశీలన

అగనంపూడిలో సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్‌గార్గ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసే నూతన జోనల్ కార్యాలయాలను బుధవారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. 51వ వార్డు మాధవధార వుడా లేఅవుట్‌లో, 85వ వార్డు అగనంపూడిలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయాలను అధికారులతో కలిసి సందర్శించారు. అవసరమైన సామగ్రి కొనుగోలు చేసి, వసతులు కల్పించాలన్నారు. ఈనెల 15లోపు కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాధవధారలో నూతన కార్యాలయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా

సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

అల్లిపురం, న్యూస్‌టుడే : నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే, జరిమానా తప్పదని జోన్-4 జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు హెచ్చరించారు. బుధవారం ఆయన జీవీఎంసీ 29, 30, 36, 37వ వార్డుల పరిధి బీచ్‌రోడ్డు, ఏవీఎన్ కళాశాల, ఆసిపాప వీధి, చెంగలరావుపేట, టౌన్‌కొత్తరోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కొన్ని వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను చూసి, స్థానిక పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు, వార్డు పారిశుద్ధ్య కార్యదర్శులను నిలదీశారు. ఇంటింటా చెత్త సేకరణ పక్కాగా జరగాలని, ఇదే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు అప్పారావు, అప్పలరాజు పాల్గొన్నారు.

హిందూ ధర్మ ప్రచారానికి సైకిల్ యాత్ర

సింహగిరికి వచ్చిన నరసింహాచారి

సింహాచలం, న్యూస్‌టుడే: హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయడమే లక్ష్యంగా సైకిల్‌పై నవ నారసింహ క్షేత్ర యాత్ర చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన నరసింహాచారి తెలిపారు. యాత్రలో భాగంగా బుధవారం ఆయన సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విడతల వారీగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధానమైన నారసింహ క్షేత్రాలను సైకిల్‌పై సందర్శించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత ఆదివారం పాలకొల్లులో యాత్రను ప్రారంభించి అంతర్వేది, అప్పన్నపల్లి, అయినవిల్లి, ముక్తేశ్వరం, కుండలేశ్వరం, పిఠాపురం, తదితర క్షేత్రాలు సందర్శిస్తూ సింహాచలం వచ్చినట్లు పేర్కొన్నారు.

బాలల చదువుపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులు, తల్లులతో ఉపాధ్యాయులు

మురళీనగర్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 50వ వార్డు ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సందర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులంతా విద్యార్థుల ఇంటికి వెళ్లి... 5న జరిగే 'మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరుకావాలని తల్లిదండ్రులను ఆహ్వానించారు. మాధవధార, కళింగనగర్ ప్రాంతాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించే సమావేశానికి తల్లిదండ్రులు హాజరుకావాలని హెచ్‌ఎం జయంతి రాధాకుమారి కోరారు.

స్వర్ణోత్సవ (50వ) వివాహ వార్షికోత్సవం
04-12-2025

శ్రీ డా. ఆశపు వరప్రసాద్ శ్రీమతి ఉషారాణి
అప్పుడే మీ వివాహమై 50 వసంతాలైనవా! నిన్న మొన్ననే
మీ ఇరువురు మధుపర్కాలతో కనిపించిన దృశ్యం మా కన్నులలో మెదులుతూనేవుంది.
మీరిరువురు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుఖమైన జీవితం గడపాలని
మా హృదయపూర్వక 50వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
ఆశపు సత్యనారాయణరావు - పుష్పలత / ఉమామోహన్ కాంక్షిత

గాజువాక
• గాజువాక • విశాఖ పశ్చిమం

'ఇంటక్' కాగడాల ప్రదర్శన

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : దేశంలో ఏ సంస్థలోనూ లేని విధంగా ఏకపక్షంగా ఉత్పత్తితో జీతాలను ముడిపెడుతూ గత నెల విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఇంటక్ అధ్యక్షులు పి.వి.రమణమూర్తి సారథ్యంలో ఎల్అండ్‌టీసీ కూడలిలో బుధవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కాగడాలతో ఇంటక్ నాయకులు, కార్యకర్తలు

చిత్రాలు వేసి.. బహుమతులు పొంది..

గాజువాక, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లోని యంగ్ ఇన్వాయిస్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో గాజువాక హైస్కూలు విద్యార్థులు పతకాల పంట పండించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో 9 మంది విజేతలకు బంగారు పతకాలు, 18 మందికి జ్యూరీ అవార్డులను హెచ్ఎం విజయప్రశాంతి, చిత్రలేఖనోపాధ్యాయుడు భావనారుషీ, పలువురు ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.

విజేతలతో ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: జాతీయ రహదారి గాజువాక కూడలిలో ఆటోలను ఇష్టానుసారంగా పెడుతున్నారు. దీనివల్ల సాయంత్రమైతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. – గోవిందరావు, డ్రైవర్స్‌కాలనీ, ముత్యాలు, గాజువాక, **సమాధానం :** అనధికార పార్కింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తాం. –హుస్సేన్, సీఐ

దుర్గంధం నుంచి విముక్తి

స్పందనకు వందనం

గాజువాక, న్యూస్‌టుడే : చినగంట్యాడలో చెరువు పార్కు దుస్థితిపై జీవీఎంసీ యంత్రాంగంలో కదలిక వచ్చింది. 'ఈనాడు'లో బుధవారం 'ముంగిట్లో మురుగు..' శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన జోన్-6 ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్ అదనపు సిబ్బందితో చెరువులో వ్యర్థాలను తీయించి శుభ్రం చేశారు.

సంఖ్య తగ్గింది.. సమస్యలు తెచ్చింది..

మల్కాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు తక్కువ ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సమీపంలోని పాఠశాలకు చేర్చే ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఈ సంకటస్థితి నెలకొంది.

విద్యార్థుల సంఖ్య ఇలా..: జీవీఎంసీ 62వ వార్డు అచ్చెంనాయుడుతోటలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి రెండో తరగతికి విద్యార్థుల సంఖ్య కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారు. జీవీఎంసీ 61వ వార్డు రామకృష్ణాపురంలో ఒకటో తరగతికి నుంచి రెండో తరగతికి విద్యార్థులు కేవలం 5గురు మాత్రమే ఉన్నారు. జీవీఎంసీ 63వ వార్డు చింతలోవలో ఒకటో తరగతి నుంచి రెండో తరగతి విద్యార్థుల సంఖ్య 6 మాత్రమే. జీవీఎంసీ 59వ వార్డు గణపతినగర్‌లో ఒకటో తరగతి నుంచి రెండో తరగతి విద్యార్థులు తొమ్మిది మంది మాత్రమే.

62వ వార్డు అచ్చెంనాయుడులోవ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఒకే ఒక విద్యార్థి

పాఠశాలల్లో పిల్లలు తగ్గుతున్న నేపథ్యంలో...: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న చోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు అవసరం లేదన్న ఉద్దేశంతో ఈ ఏడాది కొత్తగా విద్యాశాఖ ప్రవేశపెట్టిన జీవో నంబరు 117 ప్రకారం ఫౌండేషన్ ప్రైమరీ, బేసిక్ ప్రైమరీ, మెడరన్ ప్రైమరీ మూడు విభాగాలుగా పాఠశాలలను విభజించారు.

ఫౌండేషన్ ప్రైమరీలో.. : పిల్లల సంఖ్య బాగా తక్కువగా ఉన్న పాఠశాలలో కేవలం ఒకటి, రెండో తరగతులను మాత్రమే నిర్వహిస్తారు. మూడు, నాలుగు, ఐదో తరగతి పిల్లలను దగ్గరలో ఉన్న మరో ప్రాథమిక పాఠశాలలో చేర్పిస్తారు. ఇక్కడ చేరిన పిల్లలకు పాఠశాల నుంచి వారి ఇంటికి కిలోమీటరు దూరం దాటితే, పిల్లలు ఇంటికి వెళ్లడానికి వాహన సదుపాయాన్ని ప్రభుత్వమే కల్పిస్తుంది. ప్రస్తుతం పారిశ్రామిక ప్రాంతంలో ఆ నాలుగు పాఠశాలలు ఈ విభాగం పరిధిలోకే వచ్చాయి.

మాకు భారమే : అయితే తమ పిల్లలను ఓ చోట నుంచి బేసిక్ ప్రైమరీ పేరుతో మరోచోటకి పంపించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలుపుతున్నారు. తాము పనులు చేసుకొని ఐదు, ఆరు గంటలకు వస్తామని.. కానీ మా పిల్లలు కొత్త విధానంలో 3.30కే ఇళ్లకు వచ్చేయటం వల్ల వారికి ఇబ్బంది అవుతుందని చెప్పన్నారు.

ప్రజా సంఘాల నాయకుల అభ్యంతరం..: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోకుండా, ఇలా ప్రాథమిక పాఠశాలలను మూడు భాగాలుగా చేసి, చదువులు చెప్పడంపై, విద్యాశాఖ అధికారుల పనితీరును ప్రజాసంఘాల నాయకులు తప్పుపడుతున్నారు. పిల్లలు తక్కువగా ఉన్న ప్రభుత్వ బడుల సమీపంలోనే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రభుత్వ పాఠశాలలకు ఎందుకు ఉండడం లేదని ప్రశ్నిస్తున్నారు.

మెరుగైన విద్యను అందించడమే జీవో లక్ష్యం..

ప్రతి విద్యార్థికి మంచి విద్య అందించాలన్నదే జీవో 117 లక్ష్యం. పాఠశాలలో ఒక్క విద్యార్థి ఉన్నా ఆ విద్యార్థికి విద్యాశాఖ అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుంది. అయితే విద్యార్థులను ఆయా పాఠశాలల్లో చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల తీర్మాన పత్రాన్ని తీసుకుంటాం.

– త్రినాథ్, వెంకటరావు, ములగాడ మండల విద్యాశాఖ అధికారులు

అక్కడ పట్టి.. ఇక్కడ వదిలి

దర్పణం

గాజువాక, న్యూస్‌టుడే : వీధి కుక్కల బెడద గాజువాక పట్టణ వాసులకు చుక్కలు చూపిస్తోంది. జీవీఎంసీ వెటర్నరీ సిబ్బంది ఎక్కడికక్కడ వాటిని పట్టి శస్త్రచికిత్సల అనంతరం తెచ్చి మళ్లీ వీధుల్లో విడిచిపెడుతున్నారు. కొన్నిసార్లు వేరే చోట పట్టినవి తెచ్చి ఊళ్లమీదకు వదులుతున్నారంటూ నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అఫీషియల్‌కాలనీ, పెదగంట్యాడ, శ్రామికనగర్, శ్రీనివాసనగర్‌లో గుంపులుగా తిరుగుతూ అటుగా వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి.

అఫీషియల్‌కాలనీలో కుక్కల గుంపు

వైభవంగా హనుమత్ వ్రతం

సింహాచలం, న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సింహగిరి మెట్లమార్గంలో కొలువైన ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రతం వైభవోపేతంగా నిర్వహించారు. వేకువజామున ఆలయ అర్చకులు పవన సుతుడికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం లక్ష నాగవల్లీ దళార్చన, పట్టాభిషేక పారాయణం, విశేష హోమాలు, పూర్ణాహుతి సంప్రదాయబద్ధంగా జరిగాయి.

స్మార్ట్ మీటర్లపై అపోహలు వద్దు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: ఏపీఈపీడీసీఎల్, అదానీ స్మార్ట్ మీటర్ల నిర్వాహకులు సంయుక్త ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని పారిశ్రామికవేత్తలకు అవగాహన సమావేశం జరిగింది. ఆటోనగర్ వాసి సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యామ్‌బాబు, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్యప్రకాశ్, అదానీ స్మార్ట్ మీటర్ల నిర్వాహక ప్రతినిధి జగదీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శ్యామ్‌బాబు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అవసరం ఉందన్నారు. అపోహలు వద్దని వాటితో ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు తమ ఇబ్బందులు వారి దృష్టికి తెచ్చారు. వాసి అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, వాసి కోశాధికారి సదురూరి ప్రభాకర్, సీనియర్ పారిశ్రామికవేత్తలు సాంబశివరావు, శేషగిరిరావు, బీకేటీ సత్యనారాయణ, కృష్ణప్రసాద్, బాపిరాజు, పారిశ్రామికవేత్తలు, విద్యుత్తు అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యామ్‌బాబు, చిత్రంలో ఆపరేషన్ డైరెక్టర్ సూర్యప్రకాశ్

ఇన్‌ఛార్జి సీఎండీపై న్యాయ విచారణకు డిమాండ్

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీని తొలగించి తక్షణమే అతని అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని ఏఐటీయూసీ బుధవారం విడుదల చేసిన కరపత్రంలో డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కును ఏదో ఒక రకంగా నష్టాలపాలు చేసి కార్మికులను, కర్మాగారాన్ని నాశనం చేయాలనే ఏకైక ఎజెండాతో గత రెండేళ్లుగా కర్మాగారంలో ఎన్నో అసమర్థ నిర్ణయాలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

సామూహిక యోగాభ్యాసాలు



యోగాసనాల సాధన చేస్తూ..

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక హైస్కూల్ ఆవరణలో పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో రాందేవ్‌బాబా శిష్యులు బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులకు సామూహిక యోగాభ్యాసాలు, ఆసనాలు వేయించారు. శ్రీగౌ విశ్వశాంతి యోగ సత్సంగం గురువు డాక్టర్ కొల్లి ఈశ్వరరావు నేతృత్వంలో అవగాహన కలిగించారు. యోగా నేషనల్ రిఫరీ సన్ని బాబూరావు, యోగా ట్రైనర్లు ఆదారి వెంకట సూర్యకళ, శేషారత్నం, యోగా సత్సంగ సభ్యులు మరడాన వెంకటరావు గురూజీలు పాల్గొన్నారు.

భూలోకరెడ్డి స్ఫూర్తితో అడుగులు: పల్లా

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఉక్కు నిర్వాసిత సంఘం అధ్యక్షుడు పులి భూలోకరెడ్డి చూపిన మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పెదగంట్యాడలో భూలోకరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కల్యాణ మండపానికి పులి భూలోకరెడ్డి పేరు నామకరణం చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, తెదేపా నగర ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి, కూటమి నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, దొమ్మేటి పెద మాళ్ల, సమ్మి అప్పారావు, శ్రీమసిరి శ్రీనివాస్, పులి సురేశ్‌రెడ్డి, బసా అప్పలరెడ్డి, మూలకలపల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ లక్ష్మీబాయి, పులి రమణారెడ్డి తదితరులు

మెగా ఆత్మీయ సమావేశానికి ఏర్పాట్లు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 5న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ (విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం) నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశామని ప్రిన్సిపల్ పి.కృష్ణవేణి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులంతా హాజరుకావాలని ఆమె కోరారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు అవసరం

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణలో భాగంగా గోపాలపట్నం క్రైం విభాగం ఆధ్వర్యంలో బుధవారం జీవీఎంసీ 91వ వార్డు పాతగోపాలపట్నంలోని వెంకటాద్రి, శేషాద్రి హిల్స్ అపార్ట్‌మెంట్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. పశ్చిమ క్రైం సీఐ ఎన్.చంద్రమౌళి మాట్లాడుతూ.. దొంగతనాలు పెరుగుతున్నాయని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇళ్లల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. అనంతరం ప్రజలు అనుసరించాల్సిన భద్రతా చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఎస్సై తేజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

అగనంపూడి, న్యూస్‌టుడే : బాల్య వివాహాల రహితంగా భారతదేశాన్ని మార్పు చేయడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి. లక్ష్మి కోరారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అగనంపూడి దరి ఫార్మాసిటీ పునరావాస కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయిని అమ్మాజీ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

9వ సమాజ్ వికాస్ వార్షికోత్సవం

గాజువాక, న్యూస్‌టుడే: సమాజ్ వికాస్ సంస్థ దశమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 9న గాజువాక క్లబ్‌లో అవినీతి వ్యతిరేక దినంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు టీవీ నాగేశ్వరరావు, చిక్కా సత్యనారాయణ, జగదీశ్ ప్రసాద్ తెలిపారు. గాజువాక క్లబ్, లయన్స్ క్లబ్, వాయిస్ ఆఫ్ గాజువాక సౌజన్యంతో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

గెడ్డ కష్టాలు మళ్లీ మొదటికి..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గత ఆరునెలల క్రితం జీవీఎంసీ ప్రజారోగ్య సిబ్బంది శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పేరుతో బీసీ గేటు ప్రధాన గెడ్డల్లో పూడికతీత చేపట్టారు. గుట్టలుగా పేరుకుపోయిన వందలాది టన్నుల చెత్తను 300 టిప్పర్లతో డంపింగ్ యార్డుకు తరలించారు. 20 రోజులపాటు కొనసాగిన డ్రైవ్ పుణ్యమాని గెడ్డలు బాగుపడ్డాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా గత కొద్దిరోజులుగా రాత్రికి రాత్రే కొందరు వ్యర్థాలను తెచ్చి గెడ్డల్లో పోస్తున్నారు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఇన్నాళ్లు చేపట్టిన పూడిక పనులు వృథా అయ్యాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీసీ రోడ్డు గెడ్డలో వ్యర్థాలు

ఫోకస్

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

బీసీరోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే: హనుమత్ వ్రతం పురస్కరించుకుని బుధవారం సార్వ దివస్ కార్యక్రమంలో భాగంగా వీహెచ్‌పీ, భాజపా ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. దయాల్‌నగర్ వద్ద ర్యాలీని భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, వీహెచ్‌పీ నేత శ్రీనివాస్ ప్రారంభించారు. నాయకులు గూటూరు శంకరరావు, కృష్ణారెడ్డి, నాగబాబు, సీతాపతిశర్మ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో వీహెచ్‌పీ, భాజపా నాయకులు

గడ్డిమందు తాగి యువకుడి ఆత్మహత్య

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పార్వతీపురం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. విశాఖలోని గాజువాకలో బార్బర్ దుకాణం నడుపుతున్న గణేష్(28) పట్టణంలోని తన అక్కయ్య ఇంటికి మంగళవారం వచ్చాడు. ఏమైందో తెలియదు కానీ బుధవారం రాత్రి గడ్డిమందు తాగాడు. అపస్మారక స్థితిలోని అతనిని కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

రైలు ఢీ కొని ఒప్పంద కార్మికుడి దుర్మరణం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కులోని ట్రాఫిక్ విభాగంలో ఒప్పంద కార్మికుడిని గూడ్స్ రైలు ఢీకొనడంతో చెందారు. మిండి ప్రాంతానికి చెందిన కె.సూర్యారావు(58) కర్మాగారంలోని ట్రాఫిక్ విభాగంలో తులసీ ఇంజినీరింగ్ వర్క్స్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. బుధవారం విధులకు హాజరై సివిల్ నిర్వహణ పనులు చేయిస్తున్న సమయంలో రైలు ఢీ కొనడంతో శరీరం ముక్కలై అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

శంకర్ ఫౌండేషన్‌కు రెటినోపతి పరికరం అందజేత

సింధియా, న్యూస్‌టుడే: హిందుస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం బుధవారం నగరంలోని శంకర్ ఫౌండేషన్‌కు రూ.18.64 లక్షల విలువగల రెటినోపతి ఇమేజ్ పరికరాన్ని అందించింది. దీనిని సంస్థ డైరెక్టర్ కమొడోర్ రాకేష్‌ప్రసాద్ ప్రారంభించారు. సంస్థ సీఎస్సార్ నిధులతో ఈ పరికరాన్ని అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్, షిప్‌యార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే : దివ్యాంగ పిల్లలకు హిందుస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం బుధవారం వినికిడి పరికరాలను అందించింది. బొబ్బిలిలోని ఏషియన్ అంధ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కమొడోర్ రాకేష్‌ప్రసాద్ వీటిని అందించారు.

శంకర్ ఫౌండేషన్‌లో రెటినోపతి పరికరాన్ని ప్రారంభిస్తున్న షిప్‌యార్డు డైరెక్టర్ రాకేష్ ప్రసాద్

అర్హులందరికీ టిడ్కో గృహాలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: వివిధ కారణాలతో బ్యాంకు రుణాలు మంజూరు కాలేని టిడ్కో గృహాల లబ్ధిదారులందరి సమస్యలు పరిష్కరించి, గృహాలు మంజూరు చేస్తామని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. బుధవారం గోపాలపట్నంలోని ఆయన కార్యాలయంలో పద్మనాభనగర్, ములగాడ టిడ్కో గృహాల లబ్ధిదారులతో రెండో దఫా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, బ్యాంక్ ప్రతినిధులు, యూసీడీ విభాగం ఏపీడీ చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులతో సమావేశమైన ఎమ్మెల్యే గణబాబు

సామాజిక సేవకు కట్టుబడి ఉన్నాం

కరాస, న్యూస్‌టుడే : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) కంచరపాలెం శాఖ ఆర్థిక సహాయంతో 104 ఏరియా ఉన్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయ నెం-2లో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్‌లను బుధవారం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ నార్త్ రీజినల్ మేనేజర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ బ్యాంకింగ్ రంగంలో సేవలే కాకుండా సామాజిక సేవ, దేశాభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారులు నితిన్‌కుమార్‌గుప్తా, సుజాత, సంజయ్‌పాండే, కేవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్.బి.ఐ. అందించిన శానిటరీ ప్యాడ్ బాక్సులు

రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలి : గంటా

కరాస, న్యూస్‌టుడే : గణపతి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 52వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని బుధవారం రాత్రి ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు గంటాను సత్కరించారు. కార్యక్రమంలో మర్రిపాలెం వుడా లేఅవుట్ నివాసితుల సంక్షేమ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో పూజల్లో పాల్గొన్న గంటా, స్థానికులు

పైపుల లీకులు.. బురదగా రహదారులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 86వ వార్డు కొళ్లఫారం రోడ్డు, రాసాలమ్మకాలనీ కూడలి వద్ద పైపులైను పగిలి తాగునీరు లీకవడం వల్ల గోతులుపడ్డాయి. శాతవాహననగర్ నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే మార్గంలో కూడా పైపు లీకువల్ల గుంతలుపడి రహదారి ధ్వంసమైనా నీటి సరఫరా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. లీకులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడితే నీటి వృథా అరికట్టడంతో పాటు రహదారుల్లో గోతులను నియంత్రించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకులు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

శాతవాహననగర్ నుంచి అశోకనగర్‌కు వెళ్లే మార్గంలో..

కొళ్లఫారం రోడ్డు, రాసాలమ్మకాలనీ కూడలిలో గోతుల్లో నిలిచిపోతున్న నీరు

వార్డు అభివృద్ధికి కృషి

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: దశలవారీగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని జీవీఎంసీ 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ అన్నారు. బుధవారం స్థానిక వార్డు పరిధిలోని సంతోశ్‌నగర్-వెంకటాపురం రైల్వే ఐదుమదాల వరకు సుమారు రూ.38 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన బీటీరోడ్లు, విద్యుత్తు హైమాస్టు దీపాలు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ సంక్షేమ డైరెక్టర్ పొన్నాడ రమణ, వార్డు తెదేపా అధ్యక్షులు బొడ్డేటి విజయ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి దాడి సురేశ్, కాలనీ నివాసితులు శేఖర్, ఆదినారాయణ పాల్గొన్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ : **రాజు వెడ్స్ రాంబాయి**, నరసింహం: **ఆంధ్ర కింగ్ తాలూకా**, మౌర్య: **రివాల్వర్ రీటా**, **ఎస్టీబీఎల్‌లో:** స్క్రీన్-1లో నాలుగు ఆటలు: **రోడ్డు టు రివేంజ్**, స్క్రీన్-2లో: **12ఏ రైల్వే కాలనీ**, స్క్రీన్-3: **రాజు వెడ్స్ రాంబాయి**, స్క్రీన్-4: **ప్రేమంటే**

అమ్మవారి ప్రసాదాలు సిద్ధం

వన్‌టౌన్: పాతనగరం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అధికారులు ప్రసాదాలు సిద్ధం చేశారు. రెండో గురువారం 25 వేల నుంచి 30 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఆ మేరకు 45 వేల లడ్డూలు, 20 వేల పులిహోర, 15 వేల చక్కర పొంగలి ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేశారు.

దివ్యాంగులకు సమాజం బాసట

దివ్యాంగ పిల్లలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో సునీత

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : సమాజంలో దివ్యాంగులకు బాసటగా నిలవడానికి అంతా కృషిచేయాలని పెదగంట్యాడ ఎంఈఓ రమణాజీ అన్నారు. బుధవారం పెదగంట్యాడ భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినం పురస్కరించుకుని చిన్నారి విజేతలకు బహుమతులు అందజేశారు. నడుపూరు హెచ్ఎం రాచకొండ శ్రీనివాస్, న్యూపోర్టు ఏఎస్ఐ ఎన్వీ రమణ, నాయకులు భువనేశ్వరి, భవితకేంద్రం నిర్వాహకులు సూర్యనారాయణ, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం (వడ్లపూడి), న్యూస్‌టుడే : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వడ్లపూడిలోని భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించారు. విశాఖ ఐపీఎఫ్‌వో సిబ్బంది, హిందుస్థాన్ షిప్‌యార్డు ఎస్సెస్సీ-1994 బ్యాచ్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సంయుక్తంగా పిల్లలకు బహుమతులు సమకూర్చాయి. ఈ సందర్భంగా గాజువాక మండల విద్యాధికారిణి ఎం.సునీత, ఎంఈవో వెంకట త్రినాథరావు, హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి వి.వెంకటేశ్వరరావు, భవిత కేంద్ర శిక్షకురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : మల్కాపురం పరిధి ప్రకాష్‌నగర్‌ని భవిత కేంద్రంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో.. బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ములగాడ ఎంఈవో వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లంక అరుణకుమారి, ప్రత్యేక ఉపాధ్యాయులు వెంకటలక్ష్మీ, మాధురి పాల్గొన్నారు.

బాలికకు బహుమతి అందజేస్తున్న ఎంఈఓ రమణాజీ, హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు

దివ్యాంగ విద్యార్థుల ఆట.. పాట..

గోపాలపట్నం, న్యూస్‌టుడే : 91వ వార్డు లక్ష్మీనగర్‌లోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం బుధవారం నిర్వహించారు. పిల్లలకు పలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గోపాలపట్నం మండల విద్యాశాఖాధికారి డి.దివాకర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.మోహన్‌రావు, హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు మాధవి, ధనలక్ష్మీ, రమణకుమార్, సింహాచలం, లలిత, ప్రసాద్ పాల్గొన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : దివ్యాంగ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర వెంకటసాయి దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొన్నారు. వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిటూ ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్

కోతలతో జీతాలు చెల్లించడం తగదు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లిస్తామంటూ ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా నవంబరు నెల జీతాలు ఇవ్వడం గర్హనీయమని సిటూ నాయకులు అన్నారు. దీనిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉక్కు కార్మికులకు అన్యాయం చేస్తూ యాజమాన్యం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలన్నారు. ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించేందుకు ఇచ్చిన ఉత్తర్వులు తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యు.రామస్వామి, జె.అయోధ్యరామ్, పి.శ్రీనివాసరాజు, పుల్లారావు, మధుసూదన్, బి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 62వ వార్డు త్రినాథపురంలో బుధవారం యేసుక్రీస్తు ప్రార్థన సహవాస సంఘం చర్చి పాస్టర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కేక్ కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులు చింతా ప్రభాకర్, తెదేపా రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, తెదేపా 62వ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, కూటమి నాయకులు డేవిడ్, ఆది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.గణబాబు

(c) eenadu

ఈనాడు
విజయనగరం
గురువారం డిసెంబరు 4, 2025

వారు బుక్కేశారు.. వీరు బొంకేశారు..

మంత్రిచెప్పినా బీఎంసీసీలపై జరగని విచారణ

> గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో మంజూరైన మిల్క్ చిల్లింగ్ సెంటర్ల భవన నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై నెల రోజుల్లో నివేదిక అందించాలి.
> – ఆగస్టు 24న జరిగిన డీఆర్సీలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత

> జిల్లాలో 234 బీఎంసీయూ యూనిట్లకు, 332 అమూల్ ఎంసీయూలకు భూములిచ్చారు. ఒక్క ప్రాజెక్టూ చేపట్టలేదు. 408 బీఎంసీయూలకు 34 ప్రారంభించాం. అవి వివిధ దశల్లో ఉన్నాయి..
> – ఇదీ పీఆర్ ఇంజినీరింగ్ అధికారుల నివేదిక

ఈనాడు, విజయనగరం

బల్క్ మిల్క్ కలెక్షన్ సెంటర్ల భవనాల నిర్మాణాలపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదేశాలను అధికారులు బేఖాతరు చేశారు. ఎన్ని నిర్మాణాలు చేపట్టారు.. నిధులు దుర్వినియోగమయ్యాయా.. లేదో వివరించాల్సిన అధికారులు కాకిలెక్కలతో మంత్రినే తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. ప్రారంభించిన 34 పనులు ఇప్పటికీ వివిధ దశల్లో ఉన్నాయని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు 'తీసుకున్న చర్యల నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్టు)లో' పేర్కొన్నారు. కలెక్షన్ సెంటర్ల నిర్మాణాలపై నివేదిక కోరితే బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ల ప్రగతిని వివరించినా.. అక్రమాలు జరిగాయో.. లేదో.. పేర్కొనకపోవడం గమనార్హం.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ప్రజాధనం దుర్వినియోగంపై అధికారులు అక్రమార్కులకు వంత పాడారే తప్ప అడ్డుకోలేకపోయారు. తొలుత 615 బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ల భవనాలు నిర్మాణానికి ప్రతిపాదించారు. నిధుల్లేవని 50 నిర్మాణాలకు తగ్గించారు. 34 పనులు ప్రారంభించలేకపోయారు. ఒకటి పూర్తి చేశారు. మిగిలిన 15 చోట్ల ఆరంభ దశలోనే వదిలేశారు. ప్రతి పంచాయతీలో సుమారు రూ. 3 లక్షల వ్యయంతో మిల్క్ కలెక్షన్ సెంటర్ల నిర్మాణ పనులు వెండర్లకు అప్పగించారు.

పరిష్కరించకుండానే ముగింపు

జామి మండలంలో 20 భవనాలకు అనుమతిచ్చారు. పునాదులు కూడా తీయని వాటికి కళ్లు మూసుకుని బిల్లులిచ్చారు. ఎస్.కోట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 96 భవనాలకు నాలుగే పూర్తి చేశారు. దీనిపై కొందరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. విచారించి, నివేదిక ఇవ్వాలని పీడీ, ఎంపీడీవోను కోరారు. ఈ పనులు పర్యవేక్షించే పీఆర్ ఇంజినీరింగ్ అధికారుల జోక్యంతో.. చర్యలు చేపట్టకుండానే స్పందనలో పరిష్కరించినట్లు ముగించేశారు.

ప్రజాప్రతినిధి అండతో..

అక్రమాలపై 'చిల్లింగ్ సెంటర్ల పేరిట చిలక్కొట్టుడు' శీర్షికన 'ఈనాడు'లో జులై 22న కథనం ప్రచురితమైంది. బెంబేలెత్తిన సంబంధిత ఇంజినీరింగ్ అధికారికి జిల్లాలో కీలక ప్రజాప్రతినిధి అండగా నిలిచారు. ఉపాధి హామీ పథకం కింద చేయని పనులు చేసినట్లు మస్తర్లు వేసి వేతనం, వినియోగించిన సామగ్రి మెటీరియల్ కాంపొనెంట్ కింద నిధులు వెచ్చించడం ఇందులో మరో కోణం. ఇలా ఎస్.కోట నియోజకవర్గంలోనే సుమారు 90కి పైగా నిర్మాణాలు చేపట్టకుండా నిధులు మింగేసినట్లు తెలిసింది. అధికారుల నివేదికను పరిశీలించి మంత్రి అనిత ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని సహించం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మ్యుటేషన్లు, ఇతర రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. జేసీ ఎస్.సేధుమాధవన్‌తో కలిసి బుధవారం కలెక్టరేట్ నుంచి దూరదృశ్య సమావేశంలో రెవెన్యూ అధికారులతో వీటిపై సమీక్షించారు. ఈ నెల 14 వరకు ప్రభుత్వం గడువు పెంచినందున అర్హులందరూ ఇళ్ల స్థలాల కోసం పేర్లు నమోదుకు అవకాశం కల్పించాలన్నారు. స్థలాల మంజూరుకు గ్రామాల వారీ ప్రణాళిక, అందుబాటులో ఉన్న స్థలాలు, ఇంకా అవసరమైన స్థలం తదితర వివరాలను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో 12 రెవెన్యూ, అనుబంధశాఖల అంశాలపై ప్రధానంగా చర్చించారు. జేసీ మాట్లాడుతూ బ్యాంక్ గ్యారంటీలు రానిచోట మిల్లర్లతో మాట్లాడాలని సూచించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో మురళీ, రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయం, సర్వే భూములు, గృహనిర్మాణశాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఫెర్రో అల్లాయీస్ ప్రోత్సాహకాల జోష్

న్యూస్‌టుడే- గరివిడి

గత ప్రభుత్వ హయాంలో విద్యుత్తు ఛార్జీల పెంపుతో సంక్షోభంలో పడిన ఫెర్రో అల్లాయీస్ పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం ఊపిరి పోస్తోంది. ఇప్పటికే విద్యుత్తు డిమాండు ఛార్జీలను 90 శాతం తగ్గించి, కొన్నాళ్ల పాటు ప్రోత్సహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్తు శాఖపై మంగళవారం జరిపిన సమీక్షలో ప్రస్తుతం ఈ పరిశ్రమలకు ఇస్తున్న విద్యుత్తు ప్రోత్సాహకాలను ఏడాది పాటు (2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు) పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో జిల్లాలో ఈ పరిశ్రమల మనుగడ, కార్మికుల ఉపాధికి మేలు జరుగుతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి.

గర్భాంలోని ఫెర్రో అల్లాయీస్ పరిశ్రమ

జిల్లాలో 17 ఫెర్రో పరిశ్రమలు ఉన్నాయి. వీటి ద్వారా దాదాపు 10 వేలకు పైగా కార్మికులు ప్రత్యక్షంగా, మరింతమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. ఇవి పూర్తిగా విద్యుత్తు ఆధారిత పరిశ్రమలు. ఒక టన్ను ఫెర్రో లోహాలను ఉత్పత్తి చేయడానికి నాలుగు వేల యూనిట్లు వినియోగిస్తుంటాయి. గత ప్రభుత్వం అదనంగా విద్యుత్తు సుంకం, డిమాండు ఛార్జీలు, ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ పేరుతో అదనపు భారం మోపింది. దీంతో పరిశ్రమలు నడపలేమని యాజమాన్యాలు కోరగా 2023 నవంబరులో డిమాండ్ ఛార్జీల్లో 90 శాతం తగ్గిస్తూ ఏడాది పాటు అమలుకు జీవో ఇచ్చారు. కాలపరిమితి 2024 సెప్టెంబరుతో ముగిసింది. తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని యాజమాన్యాలు ఆశ్రయించగా 2024 అక్టోబరు నుంచి 2025 మార్చి వరకు.. ఇప్పుడు 2026 మార్చి వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

నెలకు రూ.3.78 కోట్లు తగ్గనున్న భారం

జిల్లాలో ఫెర్రో పరిశ్రమలు రోజుకు సుమారుగా 20 లక్షల యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తున్నాయి. డిమాండ్ ఛార్జీలను యూనిట్‌కు 70 పైసలు చొప్పున చెల్లించాల్సి వచ్చేది. వీటిని 90 శాతానికి తగ్గించడంతో యూనిట్‌పై 63 పైసలు చొప్పున భారం తగ్గింది. ఈ లెక్కన జిల్లాలో రోజుకు రూ.12.60 లక్షలు, నెలకు రూ.3.78 కోట్ల భారం తగ్గినట్లయింది.

ఒకవైపు ఏర్పాట్లు.. మరోవైపు తనిఖీలు

హెలిప్యాడ్ వద్ద జాగిలంతో తనిఖీ

చంద్రబాబు పర్యటనకు చకచకా అడుగులు

పార్వతీపురం, భామిని, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో భామిని ఉండడంతో పోలీసులు మరింత అప్రమత్తమై డేగకన్నుతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవర్ స్వప్నిల్ జగన్నాథ్, వైశాలి ఏర్పాట్లపై సమీక్షించారు. మోడల్ పాఠశాలకు రంగులు వేసే కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. గురువారానికి పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు.

1,500 మందితో బందోబస్తు

సీఎం వాయుమార్గంలో భామిని చేరుకుంటుండడంతో హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. బుధవారం ఈ ప్రాంతాన్ని జాగిలాలతో తనిఖీ చేశారు. ఈ పర్యటనకు సంబంధించి 1,500 పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. బత్తిలి నుంచి భామిని వరకు అడుగడుగునా పోలీసులు పహారా కాస్తున్నారు. ఏడుగురు డీఎస్పీలు, 24 మంది సీఐలు, 51 మంది ఎస్సైలు విధుల్లో ఉన్నారు.

సమావేశానికి తెదేపా శ్రేణులు సిద్ధం

తెదేపా కార్యకర్తలతో గురువారం సాయంత్రం 7 గంటల నుంచి 9 వరకు సాగే సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గానికి చెందిన సుమారు 700 మంది కార్యకర్తలు పాల్గొంటారని తెదేపా వర్గాలు చెబుతున్నాయి. సభ్యత్వ నమోదులు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే 39 మందికి పార్టీ కార్యాలయం నుంచి పిలుపు అందింది. వీరిని మంత్రి చేతులమీదుగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందించనున్నారు. అరకు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రవణ్‌కుమార్, పార్టీ పాలకొండ ఇన్‌ఛార్జి పి.భూదేవి ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. భామిని మోడల్ పాఠశాలకు కిలోమీటరు దూరంలోనే ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నారు.

సమావేశానికి సిద్ధమైన వేదిక

మీరు దృష్టిపెడితే సమస్యలు దూరం

ప్రభుత్వం వివిధ రంగాలకు అంచెలంచెలుగా నిధులిస్తున్నా.. ఆశించిన స్థాయిలో పనులు జరగక, సమస్యలు వెంటాడుతున్నాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన గురువారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జరగనుంది. ప్రధానాంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ప్రజలకు మేలు జరిగేలా దిశానిర్దేశం చేయాలి.

ఈనాడు, విజయనగరం

నేడు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం

బాగుపడని గరివిడి- గర్భాం రోడ్డు

దారులు.. దయనీయం..

పల్లెపండగ కార్యక్రమంలో రూ.23 కోట్లతో 884 కి.మీ. మేర రోడ్లపై గుంతలు పూడ్చినా.. చాలాచోట్ల పూర్వ పరిస్థితికే చేరాయి. చీపురుపల్లి నియోజకవర్గంలోని గరివిడి-గర్భాం రహదారి నిర్మాణానికి మూడుసార్లు టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారుల నుంచి స్పందన లేకపోవడం జిల్లాలో ఓ ఉదాహరణ. ప్రధాన రహదారులు, వంతెనల బలోపేతానికి ప్రయత్నించాలి.

అన్నదాతకు ఏదీ ఆసరా?

ఈ ఏడాది సాధారణం కంటే 25 శాతం ఖరీఫ్ సాగు విస్తీర్ణం పెరిగింది. మొక్కజొన్న పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో పంట దళారులకు అమ్మి నష్టపోయారు. ధాన్యం కొనుగోళ్లలోనూ అయిదు కిలోలు అదనంగా ఇవ్వాలని మిల్లర్లు రైతులను డిమాండు చేస్తున్నారు. అండగా నిలవాలని అన్నదాతలు కోరుతున్నారు.

రెవెన్యూలో అవినీతి జలగలు

రెవెన్యూ శాఖలో అవినీతి జలగలు ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నాయి. మ్యుటేషన్లకు కొందరు తహసీల్దార్లు కింది స్థాయి సిబ్బందితో వసూళ్లు చేయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మ్యుటేషన్‌కు ఓ వీఆర్వో రూ.1.60 లక్షలు డిమాండ్ చేసి అనిశాకు పట్టుబడిన ఘటన ఆ శాఖలో అవినీతికి అద్దంపడుతోంది. ప్రభుత్వ భూములు సబ్ డివిజన్లు చేసి ఇతరులకు పంచిపెట్టిన ఓ తహసీల్దారును ఇటీవల కలెక్టర్ సస్పెండ్ చేశారు. మరికొందరు షోకాజ్ నోటీసులు అందుకున్నారు. ఇంత జరుగుతున్నా మార్పు కనిపించడం లేదు. యంత్రాంగం ఈ శాఖను ప్రక్షాళన చేయాల్సి ఉంది.

కాసులతోనే కదలిక..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా తోటపల్లి, తారకరామ తీర్థసాగర్, జంఝావతి, నాగావళి-చంపావతి నదుల అనుసంధాన పనులు పూర్తి చేయాలంటే నిధులు అవసరం. ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం రూ.750 కోట్లు మంజూరు చేయిస్తే పనులు జరిగి, శివారు ఆయకట్టుకు నీరందుతుంది.

గత నిర్ణయాలపై చర్యలేవీ..

- నెల్లిమర్ల పీహెచ్‌సీ భవన నిర్మాణంలో జాప్యంపై ఎమ్మెల్యే నాగమాధవి ప్రశ్నకు ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ బదులిస్తూ సెప్టెంబరు 15న అప్పగిస్తామన్నారు. ఇప్పుడు డిసెంబరు 15 నాటికి అంటున్నారు.
- చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాల్లోని పంట కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి అనిత ఆదేశించారు. ఈ పనులకు రూ.32.53 కోట్ల మంజూరుకు అనుమతి కోరామని సంబంధిత అధికారులు తెలిపారు.
- తోటపల్లి ప్రాజెక్టు నుంచి 900 క్యూసెక్కుల సాగునీరు వాడడం లేదని, నియోజకవర్గాల వారీ వినియోగానికి చర్యలు తీసుకోవాలని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున కోరారు. ఈ చర్యలు చేపట్టలేదు.
- డెంకాడ ఆనకట్టకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారని, తక్షణం పునరుద్ధరించాలని ఎమ్మెల్యే నాగమాధవి కోరారు. రూ.5.43 లక్షల బకాయిలు ఉన్నా సరఫరా పునరుద్ధరించారు.

జిల్లాలో

స్క్రబ్ టైఫస్ కేసుల్లేవ్..

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కడా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాలేదని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఇతర జిల్లాల్లో నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి, ఉచితంగా మందులు పొందొచ్చని సూచించారు. అనారోగ్యంతో వెళ్లిన వారికి కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు పాజిటివ్ ఉందని భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి ద్వారా వారికి నోటీసులు జారీచేసినట్లు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో గురువారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

లక్ష్యం నూరుపోస్తే.. ఫలితాలు పదిలం

6 నుంచి వందరోజుల ప్రణాళిక

న్యూస్‌టుడే- రాజాం

పదోతరగతి పరీక్షలకు సమయం ముంచుకొస్తోంది. శతశాతం ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక ప్రకటించింది. ఈ నెల 6 నుంచి అమల్లోకి రానుంది. మార్చి 15 వరకు కొనసాగించనున్నారు. ఆ మరసటి రోజు నుంచే పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఎఫ్‌ఏ- 1, ఎఫ్- 2లో వచ్చిన ఫలితాల ఆధారంగా పాఠశాలలకు గ్రేడ్లు కేటాయించారు. వీటిపై ప్రత్యేకంగా దృష్టి పెడతారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను సబ్జెక్టుల వారీగా గుర్తించి, ఏ, బీ, సీ, డీ గ్రేడ్లు ఇచ్చారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు దత్తత తీసుకుంటారు.

పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా విధానం మార్చారు. తొలిసారిగా రాష్ట్రస్థాయిలో సిబ్బంది నియామకాలు చేపట్టనున్నారు. ఇన్విజిలేటర్లు, చీఫ్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ల నియామకాలు, మూల్యాంకనం, విధుల కేటాయింపు కమిషనర్ కార్యాలయం నుంచే జరగనుంది.

జిల్లాలో పాఠశాలల గ్రేడ్లు

- మొత్తం పాఠశాలలు: 279
- ఏ గ్రేడ్: 82 ● బి : 147
- సి : 60 ● డి : 08
- విద్యార్థులు: 16,521 మంది

సీడీ గ్రేడులపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలనేది లక్ష్యం. ఇందుకు 100 రోజుల ప్రణాళిక దోహదపడుతుంది. రెండు గంటలు అదనంగా విద్యార్థులకు స్టడీ అవర్, రివిజన్, స్లిప్ టెస్టులకు కేటాయించాం. వెనుకబడిన విద్యార్థులను ఎఫ్‌ఏ-1, ఎఫ్‌ఏ-2 ఆధారంగా గుర్తించాం. సీ, డీ గ్రేడ్‌ల్లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పాం.

– యు.మాణిక్యంనాయుడు, డీఈవో

నడిపించెను మనోనేత్రాలు

ఒకరికి ఒకరు తోడుగా వేదిక వద్దకు వస్తూ..

నర్తించెను మయూరాలు

ఒకరికి ఒకరు తోడుగా. చేయి చేయి కలిపి ఉత్సవానికి చేరుకున్నారు. మనో నేత్రంతో.. మనసు నిండా మాటలతో స్నేహితులతో సందడి చేశారు. అవయవాలు సహకరించకున్నా ఔరా అని పదం కదిపి నాట్యమాడారు. వేదికను దివ్యంగా మార్చేశారు. వేడుకను ఆహూతుల కనులనిండగా నింపేశారు. విజయనగరం ఆనందగజపతి ఆడిటోరియంలో బుధవారం జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో సందడిది. – న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

దివ్యాంగ బాలికల నృత్య ప్రదర్శన

పశువులకూ వస్తున్నాయ్.. వసతి గృహాలు

నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు

> చీపురుపల్లి నియోజకవర్గానికి సంబంధించి చీపురుపల్లి మండలం పేరిపి, బొబ్బిలి నియోజకవర్గానికి బాడంగి మండలం వీరసాగరంలో పశు వసతి గృహాల నిర్మాణం పూర్తికావచ్చింది.

> రాజాం, గజపతినగరం, నెల్లిమర్ల, ఎస్.కోట నియోజకవర్గాల్లో ఇప్పటికే నిర్మాణాల్లో ఉన్న మెగా గోకులాలను వసతి గృహాలుగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు.

న్యూస్‌టుడే- గరివిడి

పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు పశువులకు వసతిగృహాల పేరుతో మెగా గోకులాలను పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేస్తోంది. పశు సంరక్షణ, పోషణకు వీలుగా వసతి కల్పించేందుకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉపాధిహామీ నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలతో వీటిని నిర్మిస్తారు. ఒక్కో దానికి రూ.10 లక్షలు వెచ్చిస్తున్నారు. వీటిలో 20 నుంచి 30 వరకు పశువులు ఆశ్రయం పొందేలా షెడ్లు, స్టోరేజీ గది ఉంటాయి.

బాడంగి మండలం వీరసాగరంలో నిర్మాణం పూర్తయిన పశు వసతిగృహం

జిల్లాలో పశు సంపద

ఆవులు:	3,77,960
గేదెలు:	97,845
గొర్రెలు:	4,48,154
మేకలు:	1,56,511

నిర్వహణ ఇలా..

పశు వసతి గృహాలకు నీరు, పశుగ్రాసాల పెంపకం, బయోగ్యాస్ ప్లాంట్ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. సహకార సంఘాల ద్వారా గడ్డి కత్తిరింపు, పాలు పితికే యంత్రాలు సమకూర్చుతారు. ఇక్కడ లభ్యమయ్యే పేడ నుంచి సేంద్రియ ఎరువు, బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేస్తారు. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో నిర్వహణకు అయ్యే ఖర్చు భరిస్తారు. నిర్వాహణను ఆయా గ్రామాల పరిధిలోని మహిళా, రైతు సంఘాలు, సొసైటీలకు అప్పగిస్తారు. పశుపోషకులు అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు తమ పశువులను ఇక్కడ ఉంచొచ్చు. ఇందుకు నామమాత్రపు రుసుము చెల్లించాలి. పట్టణాల్లో సంరక్షణ లేని పశువులను ఇందులో ఉంచి వాటి పోషణ చూస్తారు.

పాడి రంగం అభివృద్ధి..

ఈ గృహాల ఏర్పాటుతో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. పాల ఉత్పత్తుల పెంపుతో పాటు పశువుల ఆరోగ్యం, మేతకు భరోసా ఉంటుంది. జిల్లాలో ఇప్పటికే రెండుచోట్ల నిర్మాణాలు జరిగాయి. మరో నాలుగుచోట్ల మెగా గోకులాలను వసతి గృహాలుగా అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. విజయనగరం గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది.

– మురళీకృష్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

MANAGEMENT SEATS AVAILABLE
LLB 3years | BA . LLB 5years | LLM 2 years
D.Pharma B.Pharma M.Pharma
Cont : 7382478328, 9491606933

POLYCAB LT/HT Power & Control Cables
Stockist:
SPARK ENTERPRISES
DABAGARDENS, VISAKHAPATNAM.
CELL: 9963223454, 9849022345
e-mail: spa_ark2004@yahoo.com

రుణాల వినియోగంలో జిల్లా ప్రథమం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: స్త్రీనిధి, బ్యాంకు లింకేజీలు, ఉన్నతి, సామాజిక పెట్టుబడి తదితర రుణాలు సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని వెలుగు డీఆర్‌డీఏ అదనపు పథన సంచాలకుడు డా. దాసరి రత్నాకర్ తెలిపారు. బుధవారం ఆయన ఎల్.కోటలో గ్రామైక్య సంఘ సభ్యుల భవిష్యత్తు ప్రణాళిక శిక్షణ కార్యక్రమం పరిశీలించారు. జిల్లాలో మెంటాడ మండలం ప్రథమ స్థానంలో ఉందని, తర్వాతి స్థానాల్లో విజయనగరం, బాడంగి, ఎల్.కోట ఉన్నాయన్నారు. విజన్ బిల్డింగ్ తయారీకి కసరత్తు చేస్తామన్నారు. ఈ నివేదిక ద్వారా గ్రామానికి రూ.20 లక్షలు వరకు వస్తాయన్నారు.

రేపట్నుంచి ఐఎంఏ జాతీయ సదస్సు

సమావేశంలో డాక్టరు వీఎస్ ప్రసాద్, తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఏటా ఐఎంఏ కాలేజ్ ఆఫ్ జనరల్ ప్రాక్టీషనర్స్ జాతీయ స్థాయిలో నిర్వహించే వైద్యుల సదస్సు ఈ ఏడాది డిసెంబరు 5, 6, 7 తేదీల్లో తొలిసారిగా విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ సీజీపీ హెడ్‌క్వార్టర్స్ డీన్ డాక్టరు వీఎస్ ప్రసాద్ తెలిపారు. విజయనగరం ఐఎంఏ హాలులో బుధవారం వైద్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సదస్సును ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షుడు డాక్టరు దిలీప్ భానుశాలి, ఉపాధ్యక్షుడు డాక్టరు బిడినహాళ్, కోశాధికారి డాక్టరు పీయూష్ జైన్‌లు హాజరుకానున్నట్లు చెప్పారు. వైద్యుల నైపుణ్యాభివృద్ధికి పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. వైద్యరంగంపై కృత్రిమ మేధ ప్రభావంపై చెన్నై ప్రొఫెసర్ అరుల్‌రాజ్ ప్రసంగిస్తారన్నారు. ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టరు ఎం.వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఎ.మధుకర్‌రావు, వైద్యులు జేసీ నాయుడు, వి.అశోక్, శ్రీనివాసరావు, మహేంద్ర గిరి, చంద్రదేవ్ వర్మ పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఈడీగా విజయగీత

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరం జోన్-1 ఆర్టీసీ ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జి.విజయగీతను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమె ప్రస్తుతం గుంటూరు రీజనల్ ప్రబంధకులుగా విధుల నిర్వర్తించి ఉద్యోగోన్నతిపై జోనల్ కార్యాలయానికి రానున్నారు. ప్రస్తుతం విజయనగరం ఈడీగా ఉన్న బ్రహ్మానందరెడ్డి ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి ఈడీ(అడ్మిన్)గా బదిలీపై వెళ్తున్నారు.

రైతులకు నష్టం కలగకుండా భూసేకరణ

బొబ్బిలి, న్యూస్‌టుడే: రైతులకు నష్టం లేకుండా భూములను సేకరిస్తామని హెచ్‌పీసీఎల్ అధికారి ఎస్.సుధాసాగర్ అన్నారు. బుధవారం బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో భూసేకరణపై బహిరంగ విచారణ చేపట్టారు. విశాఖ నుంచి రాయపూర్‌కు హెచ్‌పీసీఎల్ సంస్థ భూగర్భ పైపులైను ద్వారా పెట్రోల్, డీజిల్ పంపుతుందని, దీనివల్ల రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కోల్పోయిన భూమికి నష్టపరిహారం అందజేస్తామన్నారు. జె.రంగరాయపురం, అలజంగి, పిరిడి, యమ్మన్నవలస రైతుల అభిప్రాయాలను సేకరించారు. 36 అడుగుల వెడల్పున స్థలం సేకరిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న భూసేకరణాధికారి సుధాసాగర్

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
షష్టి పూర్తి
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా..
ఈనాడు ను
చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

ఏఈ.. జానపద జావళి

ఆ యువ ఉద్యోగి పాట పాడితే వృద్ధులైనా చిందేయాల్సిందే.. అంత ఉత్సాహంగా జానపదాలు పాడుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు పాలకొండ మండలానికి చెందిన లావేటి ఉమామహేష్. ఈటీవీలో ప్రేక్షకాదరణ పొందిన శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమానికి ఇటీవల ఎంపికై ప్రదర్శన ఇచ్చారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

నవగాం గ్రామానికి చెందిన ఉమా మహేష్ బీటెక్ పూర్తి చేసి 2022లో గృహ నిర్మాణ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా చేరారు. ప్రస్తుతం జియ్యమ్మవలసలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. చిన్నప్పట్నుంచే జానపద పాటలంటే చాలా మక్కువ ఉండటంతో సాధన చేసి, స్టేజ్ ప్రోగ్రాంలు ఇస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు. స్వయంగా రాసి, ఆకట్టుకునేలా పాడుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నారు. విజయనగరానికి చెందిన రేలారేరేలా బృందంలో సభ్యుడిగా ఇప్పటి వరకు 150కుపైగా ప్రదర్శనలిచ్చారు.

యూట్యూబ్‌లోనూ గుర్తింపు..

ఉమా ఫోక్ సాంగ్స్ పేరిట గత ఏడాది జులైలో యూట్యూబ్ చానల్ ప్రారంభించి 66 వీడియోలు అప్‌లోడ్ చేశారు. ఆయన పాడిన 'కొటుద్దమ్మ తల్లి వందనాలమ్మా..' 'పాలకొండ వెళ్లి నేను.. పాలకూర తెచ్చినాను', 'నాయుడంటే నాయుడు కాదు', 'పాలకొండలోన పిల్ల బాగున్నాది' తదితర పాటలు మంచి ప్రాచుర్యం పొందాయి. వీటితోపాటు భక్తిపాటలు పాడుతున్నారు.

ఈటీవీకి ఎంపిక కావడం గర్వకారణం

ఈటీవీలో వచ్చే శ్రీదేవి డ్రామా కంపెనీలో పాటలు పాడేందుకు ఎంపిక కావడం చాలా ఆనందాన్నిచ్చింది. గర్వకారణంగా ఉంది. విజయనగరానికి చెందిన రేలారేరేలా కళాకారుడు రాము బృందం పరీక్ష కిందట మా గ్రామంలో ప్రదర్శన ఇచ్చారు. సరదాగా ఆ రోజు నేనూ పాడాను. నాలో ప్రతిభ గుర్తించి మెలకువలు నేర్పించారు. ముఖ్యే క్రితం నుంచి వారి బృందంలో పాటలు పాడే అవకాశం కల్పించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే.. అవకాశమున్నప్పుడు సమయాల్లో ప్రదర్శనలు ఇస్తున్నాను' అంటూ ఉమా మహేష్ చెప్పారు.

జియ్యమ్మవలసలో గజరాజులు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: జనవరి కొమరాడ మండలంలో హల్‌చల్ చేసిన ఏనుగుల గుంపు బాసంగి, బిత్తర, గవరమ్మపేట మీదుగా జియ్యమ్మవలస మండలానికి చేరుకున్నాయి. బుధవారం చింతల బెలగాం సమీపంలో తిష్ట వేశాయి. దీంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కోతల నేపథ్యంలో రైతులు పొలాలకు వెళ్లడానికి భయపడుతున్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. కెటిల్ బెల్ కింగ్

రేగిడి, న్యూస్‌టుడే: రష్యా జాతీయ క్రీడగా కెటిల్ బెల్‌లో రేగిడి మండలం ఉనుకూరు గ్రామానికి చెందిన యువకుడు ఎంపద రాహుల్ సత్తాచాటుతున్నాడు. పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు. నవంబరు 28 నుంచి 30 వరకు హంగేరీ దేశంలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ దక్కించుకున్నారు.

రాహుల్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పని చేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 7న దిల్లీలో జరిగిన నార్త్ ఇండియా కెటిల్ బెల్ చాంపియన్‌షిప్ పోటీల్లో బంగారు పతకం, గుంటూరులో నవంబరు 26న జరిగిన జీఎస్ఏవీ రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం పొందారు. వచ్చే ఏడాది జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు హరియాణా రోహ్‌తక్‌లో జరగనున్న ఐకేఎఫ్ఏ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సాధన చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రశంసాపత్రం, పతకంతో రాహుల్

ఆట ఇలా..

ఈ క్రీడకు సంబంధించి క్రీడాకారుడు సమయాన్ని ఎంచుకుంటాడు. 10, 12, 30, 60 నిమిషాల వ్యవధిలో బరువుతో కూడిన కెటిల్ బెల్‌ను ఎక్కువసార్లు పైకి ఎత్తాలి. దీని ప్రామాణికంగా ఆయా విభాగాల్లో విజేతలుగా ప్రకటిస్తారు. ఇది రష్యన్ జాతీయ క్రీడ అయినప్పటికీ మనదేశంలోనూ ఆదరణ పొందుతోంది.

గ్రామాల అభివృద్ధికి ఎర్త్ సమ్మిట్

చీపురుపల్లి, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో ఈ నెల 5, 6 తేదీల్లో జాతీయస్థాయిలో జరగనున్న ఎర్త్ సమ్మిట్ గ్రామాలాభివృద్ధికి, రైతులు, మహిళా సంఘాల సంక్షేమానికి దోహదపడుతుందని డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయ రంగం అభివృద్ధికి నూతన సాంకేతిక వినియోగం, ఆర్థిక సేవల్లో కొత్త ఆవిష్కారాలు అధ్యయనం చేయడం తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ఐఏఎంఏతో కలిసి నాబార్డ్ నిర్వహిస్తున్న సమ్మిట్‌కు జిల్లా తరఫున తాను హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకులు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ఎండీలు, అధ్యక్షులను ఆహ్వానించారన్నారు.

హనుమాన్‌కు నాగవల్లి దళార్చన

స్వామి సన్నిధిలో హోమాలు

నగరంలోని సిటీబస్టాండు అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు గాయత్రీశర్మ ఆధ్వర్యంలో స్వామికి వేకువజామున పంచామృతాభిషేకాలు, సహస్ర నాగవల్లి దళార్చన చేశారు. అనంతరం గారెలు, అప్పాలు నైవేద్యంగా పెట్టారు. స్వామి మూలమంత్రంతో హోమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఆమెకు రక్షణ కవచం!

మహిళలకు అండగా 'షీబాక్స్' ఆన్‌లైన్ పోర్టల్

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

కార్యాలయాలు, విద్యాలయాలు, బస్టాండ్లు, ఇతర పని ప్రదేశాల్లో మహిళలు, బాలికలు, లైంగికంగా, భౌతికంగా దాడులు, వేధింపులకు గురికాకుండా రక్షణ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. 'షీ బాక్స్' వ్యవస్థ పటిష్టతకు చర్యలు తీసుకుంటోంది. సఖీ వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, దుకాణాలతో పాటు వివిధ సంస్థల్లో అవగాహన కల్పించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో ఇప్పటివరకూ 894 అంతర్గత ఫిర్యాదుల కమిటీలను ఏర్పాటు చేశారు. వీటికి మహిళలు తమ సమస్యలను చెప్పుకోవచ్చు. ఇక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీకి పంపిస్తారు. ఆ తర్వాత 90 రోజుల్లో బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తారు.

పనిప్రదేశంలో మహిళలకు అవగాహన కల్పిస్తున్న వన్‌స్టాప్ కేంద్రం సిబ్బంది

ఆన్‌లైన్ ద్వారా భరోసా..

మహిళలు పని ప్రదేశాల్లో ఇబ్బందులను ఒక్కోసారి కమిటీలకు కూడా చెప్పుకోలేరు. అలాంటి వారి కోసం ప్రభుత్వం ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆగస్టు 2024 నుంచి ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఫిర్యాదు చేస్తే వన్‌స్టాప్ సెంటర్‌కు రిపోర్ట్ చేస్తారు. నిర్వాహకులు విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకెళ్తారు. ఇలా ఇప్పటివరకు 17 కేసులు నమోదు కాగా, ఒకటి పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇవీ విధులు..

బాధిత మహిళ ఫిర్యాదు చేస్తే కమిటీ సభ్యులు పరిశీలించి విచారిస్తారు. నివేదిక తయారు చేసి, తీవ్రతను బట్టి బదిలీ, సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగించడం, ఉద్యోగోన్నతి నిలిపివేత, అవసరాన్ని బట్టి అపరాధ రుసుము విధింపు, బాధితురాలికి ఆర్థిక, వైద్య సాయం అందించడానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి పంపిస్తారు. 90 రోజుల్లో పరిష్కారం, శిక్ష ఖరారు చేస్తారు.

అంతర్గత కమిటీలు అంటే..

వేధింపుల నిరోధానికి, సురక్షిత వాతావరణ కల్పనకు కేంద్రం 2013లో పోష్ చట్టం తెచ్చింది. ఆ మేరకు పని ప్రదేశాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంస్థలో ఒక అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసి.. తద్వారా ఉద్యోగినుల సమస్యలు పరిష్కరిస్తారు. కమిటీలో సంస్థ యజమాని ఛైర్మన్‌గా, సీనియర్ మహిళా ఉద్యోగి, ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, న్యాయవాది సభ్యులుగా ఉంటారు. అయిదుగురు సభ్యుల్లో ముగ్గురు మహిళలు తప్పనిసరి.

ఎంతో ఉపయోగకరం

నేటికీ ఎంతో మంది మహిళలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేధింపులకు గురవుతున్నారు. ఎవరికీ చెప్పుకోలేక కుంగిపోతున్నారు. అలాంటి వారికి షీ బాక్స్ పోర్టల్ అండగా ఉంది. మహిళలు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. సఖీ కేంద్రం నిర్వాహకులు న్యాయం జరిగేలా చూస్తారు.

– టి.విమలారాణి, ఐసీడీఎస్ పథక సంచాలకురాలు

ఉన్నత విద్య లక్ష్యం కావాలి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థులు ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం డీన్ ఆచార్యులు టి.వి.కృష్ణ, లలిత బుచ్చిరాజు, పి.రాధిక పిలుపునిచ్చారు. పార్వతీపురం ఎస్వీ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ సీహెచ్ వలపతిరావు అధ్యక్షతన జిల్లా స్థాయిలో జరిగిన 'ఉన్నత విద్యపై అవగాహన' సదస్సులో మాట్లాడారు. 8 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య ప్రయోజనాలను వివరించారు. గ్రామీణ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు ఒక నోడల్ కళాశాలను ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శాంతకుమారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్య కృష్ణ, వేదికపై ఆచార్యులు

మంత్రి కారు డ్రైవరుపై ఫిర్యాదు

సాలూరు, న్యూస్‌టుడే: మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర వ్యక్తిగత సహాయకుడు, వైకాపా నాయకుడు ఎ.నాగరాజుపై మంత్రి సంధ్యారాణి కారుడ్రైవరు ఆర్.హరి అసభ్యకర, అనుచిత వాఖ్యలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని వైకాపా నాయకులు ఆరోపించారు. డ్రైవర్‌పై చట్టపరంగా చర్యలు చేపట్టాలని బాధితుడు, వైకాపా నాయకులు బుధవారం పట్టణ సీఐ బి.అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసి చర్యలు చేపడతామని సీఐ తెలిపారు.

చెరకు టన్ను ధర రూ.3,360

సంకిలిలో 5న గానుగ ప్రారంభం

రేగిడి, న్యూస్‌టుడే: మండలంలోని సంకిలి ఈఐడీ ప్యారీ చక్కెర కర్మాగారం 2025-26 సీజన్‌కు గానూ చెరకు ధర ప్రకటించింది. రైతుకు టన్నుకు రూ.3,360 చెల్లించనున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత సీజన్ కన్నా టన్నుకు రూ.209 పెంచినట్లు వెల్లడించారు. ఈనెల 5 నుంచి గానుగ ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు ప్రకటించిన రాయితీలు గానుగ ముగింపు తర్వాత అందజేస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా క్షేత్రస్థాయిలో ఉన్న ఉద్యోగులను సంప్రదించాలన్నారు.

6 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఈ నెల ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక అమలు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు తెలిపారు. బుధవారం ఆయన చందులూరు ఉన్నత పాఠశాలను సందర్శించారు. సీ, డీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్‌కు తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఒరవడితో బోధిస్తారని వివరించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఇది అమలు చేయనున్నామన్నారు. ఈ నెల 5న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ జిల్లా అంతటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో కూర్మారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాట్లాడుతున్న డీఈవో మాణిక్యంనాయుడు

ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని మర్రివలస సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం లారీ, వ్యాన్ ఢీకొన్న ఘటనలో మృతి చెందిన వ్యక్తి ఒడిశావాసిగా గుర్తించినట్లు ఎస్.బూర్జవలస ఎస్సై రాజేష్ తెలిపారు. మృతుడు నర్సింగ్ పూజారి(32) స్వస్థలం కొరాపుట్ జిల్లా అంబుగూడ పంచాయతీ సన్నమజూరుమండ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. భార్య బసంత్ పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇంటిపెద్ద దుర్మరణం

ప్రసాదరావు (పాతచిత్రం)

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కనిమెట్ట వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భోగాపురం గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి ప్రసాదరావు(43) బుధవారం ప్రత్యేక పనిమీద కారులో శ్రీకాకుళం వెళ్లి తిరిగి వస్తూ పూసపాటిరేగ మండలం కనిమెట్ట కూడలి వద్ద దిగారు. రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య గాయత్రి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

క్షణికావేశం.. తీసింది ప్రాణం

పురుగుమందు తాగి ఆత్మహత్య

బొబ్బిలి, న్యూస్‌టుడే: మద్యం తాగి రావడంతో భార్య కోపగించుకుందని వ్యక్తి పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బొబ్బిలి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన మామిడిపల్లి నాగేంద్రబాబు (25) ఈనెల 1న బొబ్బిలిలోని సింగారపువీధిలో ఉంటున్న అత్తవారింటికి భార్య, పిల్లలతో వచ్చారు. 2న మద్యం తాగి ఇంటికి రావడంతో భార్య కోప్పడింది. దీంతో క్షణికావేశంలో పురుగుమందు తాగాడు. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్ తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి సోదరుడు చైతన్యకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సతీష్‌కుమార్ తెలిపారు. మృతుడు తుని వద్ద ఓ ప్రైవేటు కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు.

హత్యపై కొనసాగుతున్న దర్యాప్తు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ మండలం బుక్కూరు గ్రామంలో అనుమానాస్పదంగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ జామి విఠల్ కేసుకు సంబంధించి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలకు అనుగుణంగా విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే పలు నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. స్థానికులు, కుటుంబసభ్యుల నుంచి సమాచారాన్ని ఆరా తీశారు. మృతుని శరీరంపై తీవ్ర గాయాలు ఉండడంతో ప్రాథమికంగా హత్యే అని నిర్ధారణకు వచ్చారు. పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసుల సమక్షంలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై ప్రయోగమూర్తి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ఎస్పీ దామోదర్

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సంతకవిటి పోలీసు స్టేషన్ పరిధిలో 2020లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరు నిందితులకు నాలుగు సంవత్సరాల ఆరు నెలల జైలు శిక్ష, రూ.12వేలు చొప్పున జరిమానా విధిస్తూ శ్రీకాకుళం ఎస్సీ, ఎస్టీ కోర్టు కం 4వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎస్ఎం.ఫణికుమార్ బుధవారం తీర్పునిచ్చినట్లు ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. గొల్లవలసకు చెందిన చింతాడ అసిరయ్యను ఉపాధి ఆడిట్ సమయంలో అదే గ్రామానికి చెందిన వి.గోపి, కె.రామానాయుడు కులం పేరుతో దూషించి, దాడి చేసి గాయపరిచారని పోలీసులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ కేసు విచారణలో భాగంగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైశిక్షను ఖరారు చేశారని ఎస్పీ తెలిపారు.

ARIGI VEERU NAIDU COLLEGE OF LAW

Srungavarapukota (V & M), Vizianagaram Dist.,-535145, A.P

Ph: 9849279967, 9493686918. E-Mail: avncollegeoflaw@gmail.com

ADMISSIONS UNDER SPOT & EWS Quota

Applications are invited to fill the following vacancies in UG Law Courses as per the guidelines issued by the APSCHE & Convener APLAWCET-2025 for the academic year 2025-26 and all the admissions subjected to relevant GOs. The last date for submitting application at the college office is **05.12.2025 before 2 PM.**

	LL.B. 3 Yrs	B.A LL.B. 5 Yrs
Seats Available under Spot Admissions	16	38
EWS Quota	4	6

Date: 03.12.2025 PRINCIPAL

Roc. No. 75/2023/E1, Dt.03.12.2025

BOBBILI MUNICIPALITY

e.PROCUREMENT TENDER NOTICE

Sl.No.	Nit No.	No. of works	Estimated cost
1	09/2025-26/DyEE/1-30, Dt.29.11.2025	30	Rs.107.29 lakhs

Bid Document Downloading Start Date	04.12.2025 at 3.00 PM
Bid Document Downloading End Date	10.12.2025 at 3.00 PM
Last Date & Time for receipt of Bids	10.12.2025 at 4.00 PM
Technical Bid opening Date	10.12.2025 at 5.00 PM

Note: Other details please read e.procurement market plan https://tender.apeprocurement.gov.in

Sd/ xxx

Commissioner, Bobbili Municipality.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : విజయనగరం
రికవరీ సెక్షన్, పాత బాలాజీ జంక్షన్,
రింగ్ రోడ్డు, విజయనగరం-535002, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, విజయనగరం అధీకృత అధికారిచే నిర్మాణాత్మకం/లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 24-12-2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24-12-2025 మ॥ 03:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 24-12-2025, మ॥ 12.00 గం.ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. **పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును** RTGS/NEFT **ద్వారా తేది: 24-12-2025, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.**

కెనరా బ్యాంక్, రాజాం బ్రాంచ్, ఫోన్: 94949 75737 / 98482 62049

1 ఋణగ్రహీత : శ్రీ వజ్జిపర్తి రాము మరియు హామీదారు: శ్రీ గొర్లెల దుర్గారావు.
బకాయి మొత్తం: తేది.02.12.2025 నాటికి రూ.14,88,082.59/- + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్థి వివరములు
షెడ్యూలు-ఎ: శ్రీకాకుళం జిల్లా, సంతకవిటి మండలం, రాజాం నగర పంచాయతీ, పొనుగుటివలస గ్రామం, సర్వే నెం. 108-1 లో 437.67 చ॥గ॥ల ఖాళీ స్థలంలో యుఎంఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్, కార్తికేయ ఎన్‌క్లేవ్ పేరుతో నిర్మించిన ఇల్లు. హద్దులు: తూర్పు: విశ్వనాథం యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, దక్షిణం: ఇతరుల ఖాళీ స్థలం, పడమర: గిరాడ తవిటినాయుడు యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: 30 అ॥ల రోడ్డు.
షెడ్యూలు-బి: శ్రీకాకుళం జిల్లా, సంతకవిటి మండలం, రాజాం నగర పంచాయతీ, పొనుగుటివలస గ్రామం, సర్వేనెం. 108-1 సందు మొత్తం 437.67 చ॥గ॥ల విస్తీర్ణంలో యుఎంఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారు కార్తికేయ ఎన్‌క్లేవ్ అనే పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్, రెండవ అంతస్తులో 1075 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో మరియు 100 చ॥అ॥ల కారు పార్కింగ్ మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం 54.70 చ॥గ॥ వాటాతో గల ఆర్‌సిసి స్లాబ్ పోర్షన్ యూనిట్-1. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు వరండా.

రిజర్వు ధర: రూ. 22,97,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 2,29,700/-

కెనరా బ్యాంక్, పూల్‌భాగ్ బ్రాంచ్, ఫోన్: 83310 15676 / 98852 81085

2 ఋణగ్రహీత : 1) శ్రీ కడగల ఆనంద్, తండ్రి: లేటు కడగల సత్యం (ఋణగ్రహీత), 2) శ్రీ కోడి బాబూజీ, తండ్రి : కోడి రాము నాయుడు (హామీదారు)
బకాయి మొత్తం: తేది.02.12.2025 నాటికి రూ.17,80,176.14/- + తదుపరి వడ్డీ, ఖర్చులు & ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్థి వివరములు
షెడ్యూల్-ఎ: విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, దిబ్బగుడ్డివలస గ్రామపంచాయతీ, రాయదప్ప రంగరాయపురం, పాత బొబ్బిలి గ్రామం, హెచ్/ఒ బొబ్బిలి, సర్వే నెం.145/4 భాగం, ప్లాట్ నెం. 5,6,7,8 నందు 2070.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో "శ్రీ లక్ష్మీ సాయి మేఘ టౌన్‌షిప్" అందులో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 35 చ॥గ॥ల (29.26 చ॥మీ॥) శ్రీ కడగల ఆనంద్ పేరునగలదు. కొలతలు: తూర్పు నుండి పడమర: 121 అ॥ (36.905 మీ.), ఉత్తరం నుండి దక్షిణం: 154 అ॥ (46.970 మీ.), విస్తీర్ణం: 2074.44 చ॥గ॥ (1731.09 చ॥మీ॥). హద్దులు: తూర్పు: టిఎవిఎస్ఎస్ఆర్‌బి వర్మ స్థలం, దక్షిణం: ప్లాట్ నెంబు. 2,3,4 ఖాళీ స్థలాలు, పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 9,10,11,12,13,14,15 ఖాళీ స్థలాలు.
షెడ్యూల్-బి: ఎ-షెడ్యూల్ స్థలంలో నిర్మించిన "స్వాతి ఆర్కేడ్" ఎ-బ్లాక్ ఆర్.సి.సి స్లాబ్ బిల్డింగ్ మొదటి అంతస్తులోని ప్లింత్ ఏరియా 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎఎఫ్-4. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఎఫ్-4కు హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఎఎఫ్-5, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం.ఎఎఫ్-3, ఉత్తరం: ఉమ్మడి వరండా.

రిజర్వు ధర: రూ. 12,60,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 1,26,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచి మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, విజయనగరం ప్రాంతీయ కార్యాలయం నందు ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 02.12.2025, ప్రదేశం: విజయనగరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

దివ్యాంగులకు సహకారం అందరి బాధ్యత

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎ.కృష్ణప్రసాద్, మాటలను సంజ్ఞలతో దివ్యాంగులకు వివరిస్తున్న లక్ష్మి

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: దివ్యాంగులమనే భావన లేకుండా అన్నింటా ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ సూచించారు. బుధవారం ఆనందగజపతి ఆడిటోరియంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులు, ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వీరిలో ప్రతిభ, పట్టుదల అసాధారణంగా ఉంటుందన్నారు. వీరికోసం ప్రత్యేక చట్టం తెచ్చారన్నారు. సేవలు అందేలా ప్యానల్ న్యాయవాదులు, పేరా లీగల్ వాలంటీర్లతో ప్రత్యేక విభాగాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, ఇన్‌ఛార్జి ఏడీ వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ చిట్టిబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ ప్రసాద్, ఎస్ఎస్ఏ సమన్వయకర్త సూర్యారావు, ప్రిన్సిపల్ భారతి పాల్గొన్నారు.

నారాయణకు ఘంటసాల స్మారక పురస్కారం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రముఖ సంగీత విద్వాంసుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ఈ నెల 5న ప్రముఖ సంగీత కళాకారుడు, గాయకుడు బి.ఎ.నారాయణకు ఘంటసాల స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు సముద్రాల గురుప్రసాద్ తెలిపారు. వీణ వాయిద్యం, గానంలో తన ప్రతిభతో విజయనగరం ఖ్యాతిని దశదిశల ఇనుమడింప చేసిన నారాయణ ఈ పురస్కారానికి అర్హులని అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

టెట్‌ను మినహాయించండి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 2011కు ముందు నియామకం పొందిన ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులకు టెట్(ఉపాధ్యాయ అర్హత పరీక్ష) నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉత్తరాంధ్రా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు కోరారు. ఈ మేరకు విద్యాహక్కు చట్టానికి సవరణ చేయాలని పేర్కొన్నారు. బుధవారం దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.



కేంద్రమంత్రికి వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీనివాసులనాయుడు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	250	260

రాకోడు గ్రామ సర్వేయర్ సరెండర్

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం మండలం రాకోడులో భూముల మ్యుటేషన్‌కు లంచం అడుగుతున్నారని రైతులు ఫిర్యాదు చేయడంతో రాకోడు వీఆర్వో సంతోష్‌ను మలిచర్లకు, మలిచర్ల వీఆర్వో లక్ష్మణమూర్తిని రాకోడుకు అధికారులు చేశారు. రాకోడు సర్వేయర్ పవన్ సేవలు మండలంలో వద్దంటూ జిల్లా సర్వే కార్యాలయానికి సరెండర్ చేశారు. గత నెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన 'అక్రమానికి హద్దులేవ్' కథనంపై వివరణ ఇవ్వాలని ఉన్నతాధికారులు కోరినట్లు తహసీల్దారు కూర్మనాథరావు తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్ మరుపల్లి, గజపతినగరంలో 1000 గ॥, 500 గ॥, 200 గ॥ అమ్మకమునకు కలవు. గజం 4000/- ✆ 8179213275.

JOBS

ప్రముఖ కంపెనీ VZM బ్రాంచ్‌లో పనిచేయుటకు * మార్కెటింగ్ టెలికాలర్స్ స్త్రీ/పు * బ్రాంచ్ ఇన్‌ఛార్జిస్ కావలెను. వసతి + భోజనం + మంచి జీతం & ఇన్సెంటివ్ కలదు. 9896939399.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీసంస్థలో విశాఖస్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్ 150 మంది 8గం॥ డ్యూటీ జీతం 18815/- PF, ESI సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11మంది (Ex -Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం:30,000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

? రామభద్రపురంలో గ్రామ సచివాలయానికి వెళ్లే రహదారిపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ భయపెడుతున్నాయి. **- స్థానికులు** ★ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. **- వెంకటరమణ, ఈవోపీఆర్డీ** – రామభద్రపురం

? మీసాలపేట అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం నిర్మించండి. **- స్థానికులు** ★ ప్రభుత్వానికి ప్రతిపాదిస్తాం. **- ఆరుద్ర, సీడీపీవో** – గుర్ల

? కొర్లాం గ్రామ కూడలిలో కుళాయి చుట్టూ మురుగు దర్శనమిస్తోంది. **- స్థానికులు** ★ తక్షణమే మురుగు తొలగిస్తాం. **- విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

చెత్త చింత తీరింది

స్పందనకు వందనం

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: పెదమానాపురం ఏత వీధి సమీపంలో చెత్త పేరుకుపోయి స్థానికులు అవస్థలు పడేవారు. దీనిపై ఇటీవల వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టారు. చెత్త తొలగింపజేశారు.

వ్యర్థాల తొలగింపు

రాజాం పట్టణం, న్యూస్‌టుడే: పొనుగుటివలస వార్డు సచివాలయం పరిధిలోని రాజాం- సంతకవిటి ప్రధాన రహదారి పక్కన చెత్త వేస్తున్నారు. దీనిపై ఈనెల 3న వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించి, చెత్త తొలగింపజేశారు.

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు

గుర్ల, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని గుర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీధర్ అన్నారు. అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. శరీరంపై చిన్న నల్లని మచ్చలను గుర్తిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాళ్లు చేతులు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలన్నారు. ప్రజలకు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలన్నారు.

తెరపై ఈనాడు

రాజాంలో.. ★ ఎస్వీసీ సీతారామా: **ఆంధ్రా కింగ్ తాలూకా** ★ ఎస్వీసీ సీతారామా మినీ: **రాజు వెడ్స్ రాంబాయి** ★ ఎస్వీసీ అప్సర: **అఖండ-2..** బొబ్బిలిలో.. ★ లక్ష్మీ: **ఆంధ్రా కింగ్ తాలూకా** ★ వాసవి: **రాజు వెడ్స్ రాంబాయి** ★ టీబీఆర్: **అఖండ-2**

ఉపన్యాసం.. బహుమతులు సొంతం

గజపతినగరం మండలం జిన్నాం ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. పదో తరగతికి చెందిన కె.నిఖిత, కె.మౌనిక, ఎస్.తేజశ్వని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్ఎం సన్యాసినాయుడు, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

నిధుల కొరత.. జీతాలందక వెత

న్యూస్‌టుడే– రేగిడి, తెర్లాం

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, సంపద కేంద్రాలకు చెత్తను తరలించేందుకు గతంలో క్లాప్ మిత్రలను నియమించారు. వారికి పంచాయతీ నుంచి జీతాలు చెల్లించాల్సిందిగా నిర్ణయించారు. నెలల తరబడి వేతనాలు అందక వారు ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు వస్తే గానీ పూట గడవని పరిస్థితుల్లో ఎప్పుడు జీతం వస్తుందోనని ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరికీ సుమారు రెండు నుంచి మూడు నెలల వరకు బకాయిలు ఉన్నాయి. పిల్లల చదువులు, అనారోగ్యాలు, ఇంటి అవసరాలు నెట్టుకురావడం కష్టంగా మారుతోందని వాపోతున్నారు.

పనసలవలసలో చెత్త సేకరిస్తున్న క్లాప్ మిత్ర

రాజాం నియోజకవర్గంలోని రేగిడి, రాజాం, వంగర, సంతకవిటి మండలాల్లో 123 పంచాయతీలు ఉండగా.. 274 మంది పనిచేస్తున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలోని బొబ్బిలి, తెర్లాం, బాడంగి, రామభద్రపురం మండలాల్లో 110 పంచాయతీల్లో 257 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరికీ నెలకు రూ.6 వేలు వేతనం చెల్లించే పద్ధతిపై నియమించారు.

త్వరితగతిన చెల్లించేలా చూస్తాం.. పంచాయతీల్లో నిధుల కొరత కారణంగా జాప్యం జరుగుతోంది. సెప్టెంబరు, నవంబరు నెలల్లో కొంత చెల్లించాం. మిగతావి త్వరలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం. – నాలుగు మండలాల ఈవోపీఆర్డీలు హేమసుందర్, ఎన్.మూసా, రామారావు, శ్రీనివాసరావు

బొబ్బిలిలో ఇదీ పరిస్థితి..

బొబ్బిలి నియోజకవర్గంలో ఇటీవల 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో కొంతమందికి అక్టోబర్ వరకు చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారు. ● తెర్లాం మండలంలో 33 పంచాయతీల్లో 73 మంది, బాడంగి మండలంలోని 25 పంచాయతీల్లో 55 మంది, బొబ్బిలిలో 30 పంచాయతీలకు 75 మంది, రామభద్రపురంలో 22 పంచాయతీలకు 54 మంది పని చేస్తున్నారు. ఒక్కొక్కరికీ రెండు నుంచి మూడు నెలల వరకు జీతాలు రావాల్సి ఉంది.

రాజాం నియోజకవర్గం వివరాలు..

మండలం	పంచాయతీలు	క్లాప్ మిత్రలు	బకాయిలు (రూ.లక్షల్లో)
రాజాం	21	67	9.42
రేగిడి	39	79	6.33
వంగర	29	52	7.92
సంతకవిటి	34	76	6.66

ప్రతిభ చూపారు.. పతకం పొందారు

రాజాం పట్టణంలోని వేదగాయత్రి జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఆకట్టుకున్నారు. పి.గురుచరణ్ తేజ (మొదటి ఏడాది), పి.మీనాక్షి (రెండో ఏడాది), వి.దాలమ్మ (రెండో ఏడాది) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ గట్టి పాపారావు, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు ఆర్.సాయిరాం, పి.జగదీష్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

ప్రసంగం.. ప్రశంసనీయం

బొబ్బిలి పట్టణంలోని విద్వాన్ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చారు. సీహెచ్ కీర్తి (మొదటి ఏడాది), లక్ష్మీ ప్రవల్లిక (రెండో ఏడాది), వి.కల్యాణి (రెండో ఏడాది) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాలరావు, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసాద్, అధ్యాపకుడు ధర్మారావు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

సదుపాయాల కరవు.. సమస్యల నెలవు

అభివృద్ధికి దూరంగా గరివిడి

గరివిడి, న్యూస్‌టుడే: కొండపాలెం (గరివిడి) మేజరు పంచాయతీ అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గరివిడి ప్రధాన రహదారి నుంచి కొండపాలెం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కాలువలు లేవు. దీంతో వర్షం నీరు రోడ్డు పక్కన నివాసిత గృహాల్లోకి చేరుతోంది. శ్మశానవాటికకు రహదారి సదుపాయం లేదు. ఈ ప్రాంతానికి తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా ఉంది. గరివిడి ఉపాధ్యాయకాలనీ నీటి ట్యాంకు ప్రధాన పైప్‌లైను నుంచి నేరుగా నీరు సరఫరా చేస్తున్నారు. ఇంటింటి కుళాయిలకు నీరు అందడం లేదు. ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు చేయాల్సి ఉంది.

రహదారులు లేని జగనన్న కాలనీ

వీధి దీపాలు, రహదారులు లేవు..

గరివిడి శివారున కొత్తగా ఏర్పడిన జగనన్న కాలనీలో సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ కాలనీలో సుమారు 300 వరకు నివాసిత గృహాలున్నాయి. విద్యుత్తు లైన్లు ఉన్నా వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. కాలనీలో చీకట్లు రాజ్యమేలుతున్నాయి. కొన్ని వీధుల్లో స్థానికులు సొంత ఖర్చుతో దీపాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. వీధి కుళాయిల సదుపాయం లేదు. మట్టి రోడ్లకు ఇరువైపులా కాలువల్లేవు. పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీకి సూచించామని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

పనులు అడ్డుకోవడం నేరం

రామభద్రపురం, న్యూస్‌టుడే: కొట్టక్కి రెవెన్యూ పరిధిలోని ఎంఎస్ఎంఈ పార్కు పనులను అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని తహసీల్దారు రఫీజాన్, సీఐ నారాయణరావు అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, జేసీ రాజేష్ తదితరులు నాయకులతో చర్చలు జరిపారు. రూ.8 లక్షలు పరిహారం, అదనంగా రెండు ఎకరాలు ఇవ్వాలని గిరిజనులు డిమాండు చేశారు. కొండప్రాంతంలో ఇచ్చిన భూమిని చదును చేసి అప్పగిస్తామని అధికారులు చెప్పారు. త్వరలో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా

బాడంగి, న్యూస్‌టుడే: కోడూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమ, రమ్య రాష్ట్రస్థాయి హ్యాండ్ పోటీల్లో రెండో స్థానం సాధించారని హెచ్ఎం శ్రీదేవి తెలిపారు. ★ **దత్తిరాజేరు:** షికారుగంజి ఆదర్శ పాఠశాల విద్యార్థినులు బి.చంద్రహాసిని, జి.హారిక రాష్ట్రస్థాయి క్రికెట్‌లో కాంస్య పతకాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఈశ్వరరావు పేర్కొన్నారు. **సంతకవిటి:** మండవకురిటి ఉన్నత పాఠశాల విద్యార్థిని మీసాల భవ్యశ్రీ శ్రీకాకుళంలో నిర్వహించిన ఖేలో ఇండియా పోటీల్లో జావెలిన్ త్రోలో మూడో స్థానంలో నిలించిందని హెచ్ఎం రమణమ్మ తెలిపారు.

మాదకద్రవ్యాలతో అనర్థం

గజపతినగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సీఐ జీఏవీ రమణ అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం బూడిపేటలో గజపతినగరం డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పించారు. ★ **గుర్ల:** ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుర్ల ఎస్సై పి.నారాయణరావు అన్నారు. గుర్ల మండలం వల్లాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ రంగం బలోపేతమే లక్ష్యం

బొండపల్లి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం గొట్లాం గ్రామం సచివాలయ పరిధిలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో మాట్లాడారు. మిద్దె పంటల సాగుకు జిల్లా సహకార బ్యాంకు తరఫున సహకారం అందిస్తామని ఛైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు. డీఏవో జీటీ రామారావు, మాజీ మంత్రి పడాల అరుణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

ప్రత్యేకావసరాల పిల్లల ప్రతిభ

బాడంగి, న్యూస్‌టుడే: విజయనగరం విజ్జీ మైదానంలో సమగ్ర శిక్షా, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో బాడంగి గ్రామానికి చెందిన ప్రత్యేకావసరాల పిల్లలు భవ్యశ్రీ లాంగ్ జంప్, పరుగు పందెం, మణిదీపిక పరుగు, అనిల్, అజయ్ పరుగు, షాట్‌పుట్ పోటీల్లో పతకాలు సాధించారు. విద్యార్థులను బుధవారం ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, గండి సరిత, హెచ్ఎం సత్యనారాయణ అభినందించారు.

22 మంది ఉద్యోగాలకు ఎంపిక

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం పిరిడి గోకుల్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విప్రో సంస్థ నిర్వహించిన పూల్ క్యాంపస్ డ్రైవ్‌లో 22 మంది కొలువులు సాధించారు. జిల్లాలోని పలు కళాశాలల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారని, రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి నియామకాలు చేపట్టామని సంస్థ హెచ్ఆర్ వి.నాగరాజు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, డైరెక్టర్ సుమలత, ఎండీ బొత్స వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామభద్రపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన రామభద్రపురంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. రామభద్రపురం మండలం మామిడివలస గ్రామానికి చెందిన మండల సన్యాసిరావు (50) కర్రల వ్యాపారం చేస్తుంటారు. గతనెల 28న రామభద్రపురంలో పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా జాతీయ రహదారిపై బూసాయవలస వద్ద కారు ఢీకొంది. తలకు బలమైన గాయమవడంతో బంధువులు రామభద్రపురంలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. ఈయన గతంలో రామభద్రపురం పీఏసీఎస్ అధ్యక్షుడిగా పనిచేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాల అందజేత

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి శాఖాగ్రంథాలయానికి కారుణ్య ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం పుస్తకాలు అందజేశారు. 'ఈనాడు' పిలుపుతో కారుణ్య ఫౌండేషన్ అధినేత జేసీ రాజు స్పందించారు. రూ.15 వేలు విలువైన పుస్తకాలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఇందులో ఇటీవల కొన్ని ఇచ్చారు. బుధవారం మరికొన్ని అందజేశారు. గ్రంథాలయాధికారి స్వర్ణలత, కారుణ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.30 వేల విరాళం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి వేంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదాల వితరణకు రూ.30 వేల విరాళాన్ని గర్భాం ఎస్ఎంఎస్ ఫెర్రో పరిశ్రమ యాజమాన్యం తరపున యూనిట్ హెడ్ వాకాడ గోపీ బుధవారం ఆలయ కమిటీకి అందించారు.

జీడి, మామిడి రైతులకు శిక్షణ

గరివిడి, న్యూస్‌టుడే: వెదుళ్లవలసలో ఉద్యాన శాఖ అధికారులు బుధవారం జీడి, మామిడి రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఉద్యాన శాస్త్రవేత్త ఎస్.శ్రీనివాసరావు పంట యాజమాన్య పద్ధతులు, ఎరువులు, సస్యరక్షణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఉద్యాన సహాయకురాలు సుజాత పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

రామభద్రపురం: పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డిప్యూటీ డీఈవో మోహన్‌రావు అన్నారు. బుధవారం రామభద్రపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. 5న జరగనున్న తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అన్నదాతలు వినియోగించుకుని అభివృద్ధి చెందాలని జేసీ సేధుమాధవన్ అన్నారు. బుధవారం కొర్లాం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. బిందు సేద్యం పరికరాలను రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండతామరాపల్లి గ్రామంలో టమాటా సహా వివిధ కూరగాయల పంటలను పరిశీలించారు. జిల్లా ఉద్యానశాఖాధికారి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

కొండతామరపల్లిలో పంట పరిశీలిస్తున్న జేసీ

జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణం

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం పెదనడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన కిలారి ఇందు టెన్నీకాయిట్ పోటీల్లో ప్రతిభ చూపింది. గతనెల 26 నుంచి 30 వరకు జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన 42వ జాతీయస్థాయి మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం సాధించినట్లు హెచ్ఎం తిరుపతిరావు తెలిపారు.

ఎంఈవోకు ఉద్యోగ విరమణ సత్కారం

వంగర, న్యూస్‌టుడే: వంగర ఎంఈవో పాలిశెట్టి వెంకటరావు సేవలు ఎనలేనివని అధికారులు కొనియాడారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఎంఈవో దంపతులను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా సత్కరించారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. తహసీల్దార్ పి.రామారావు, మరో ఎంఈవో కూర్మినాయుడు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని కళాభారతిలో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాభారతి నిర్వాహకులు నంబియార్ వేణుగోపాలరావు, పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జానపద కళలు, కోలాటం, బిందెల డాన్సులతో అలరించారు.



దివ్యాంగులను ఆదరించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి శారదాంబ

రాజాం, న్యూస్‌టుడే: దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు కె.శారదాంబ పేర్కొన్నారు. బుధవారం రాజాం భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. అర్హులకు వైకల్య ధ్రువపత్రాలు జారీ కాలేదని ఉపాధ్యాయులు ఎస్.హరిబాబు, వి.శ్రీనివాసరావు వివరించారు. అర్జీ ఇస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: దివ్యాంగుల్లో చాలామంది పలు రంగాల్లో రాణించి ఇతరులకు ఆదర్శంగా ఉన్నారని గజపతినగరం కోర్టు న్యాయమూర్తి బి.విజయ్‌రాజ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రాన్ని సందర్శించారు. 13న నిర్వహించనున్న లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించారు. ఎంఈవోలు విమలమ్మ, సాయిచక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఏపీడీ సావిత్రి

గజపతినగరం, న్యూస్‌టుడే: రానున్న అయిదేళ్లలో ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధికి మహిళా సంఘాల సభ్యులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డీఆర్‌డీఏ అదనపు పథక సంచాలకురాలు కె.సావిత్రి అన్నారు. గ్రామీణ జీవనోపాధుల మిషన్ ద్వారా గతంలో 2, 3వ విడత శిక్షణ పొందిన సిబ్బందితో పాటు గజపతినగరం మండల సమాఖ్య సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.



(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

ఉపన్యసించి.. బహుమతి సాధించి..

కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నగరంలో బాబామెట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.రాణి బాయి (ఎనిమిదో తరగతి), ఎం.యామిలి ప్రియ (ఎనిమిదో తరగతి), పి.పూజిత(ఎనిమిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు ఇ.రామునాయుడు ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటరత్నం, కె.తౌడు, పి.అపర్ణ, బి.ఆశారాణి, కె.స్వాతి, రిజ్వానాబేగమ్ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ★ కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో జరిగిన పోటీల్లో కె.లహరి (తొమ్మిదో తరగతి), బి.నాని (ఎనిమిదో తరగతి), జి.యోషిత(ఏడో తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ ఎం.స్వరూప, డైరెక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ, ప్రధానోపాధ్యాయుడు పి.శేఖర్, ఉపాధ్యాయులు బి.లత, యు.వి.రాజ్యలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

బాబామెట్ట బాలికల పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, హెచ్ఎం, ఉపాధ్యాయులు

పాట ఆవిష్కరణ... కంటోన్మెంట్: ప్రజా వాగ్గేయకారుడు వంగపండు ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ఇవ్వాలని ఎం.ఎస్.ఎం.ఈ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ పిలుపునిచ్చారు. విజయనగరంలోని జీఎస్ఆర్ హోటల్‌లో 'ఏం పిల్లడో ఎల్దమొస్తవా' అనే పాటను ఆయన ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర చరిత్రను ఆటపాటల రూపంలో ప్రజలకు అందించిన కవి వంగపండు అన్నారు.

ఎల్.కోట తహసీల్దారుకు పదోన్నతి.. విద్యావిభాగం, న్యూస్‌టుడే: లక్కవరపుకోట తహసీల్దారు కోరాడ శ్రీనివాసరావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనను అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు భూసేకరణ విభాగం ప్రత్యేక ఉప కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

రూ.కోట్లు ఖర్చయినా.. ఆహ్లాదం కలేనా?

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని పలు చెరువులు అధ్వానంగా మారాయి. ఆక్రమణకు గురైనవి కొన్నైతే, ఆధునికీకరణ చేసినా నిర్వహణ లేక మురికి కూపాలుగా ఉన్నవి మరికొన్ని. రూ.కోట్లు ఖర్చు చేసి కష్టాలు మిగిల్చారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగరంలోని నీలాటి చెరువు దుస్థితి...

ఇదీ పరిస్థితి..

పెద్దచెరువు ఆక్రమణలతో కుచించుకుపోయింది. నగరంలో మురుగునీరంతా ఎనిమిది అవుట్‌లెట్‌ల ద్వారా ఇందులోకి చేరుతుండడంతో కాలుష్యంగా మారింది. మొక్కలు కూడా లేవు. ★ బుచ్చెన్నకోనేరు వద్ద దీపాలు లేకపోవడంతో చీకటి పడితే అంధకారంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది.

నగరంలో ప్రధాన చెరువుల పరిస్థితి

కోమటి చెరువు వద్ద వాకింగ్ ట్రాక్ ఇలా..

చుట్టూ వేసిన ఫెన్సింగ్ ఊడిపోయింది. నడకదారి పాడైంది. ఆక్రమణలూ జరిగినట్టు చెబుతున్నారు. చెత్త కుప్పలు పేరుకుపోయాయి. చేపలు చనిపోవడంతో దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. ★ జమ్ముదారిలోని కోమటి చెరువు వ్యర్థాల గుట్టలతో కనిపిస్తోంది. వాకింగ్ ట్రాక్ నిర్వహణ లేక పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. అరకొర సదుపాయాలతో కనిపిస్తోంది. ★ నీలాటి చెరువు గర్భం అపరిశుభ్రంగా ఉంది. వాకింగ్ ట్రాక్ అధ్వానంగా ఉండడంతో లేక నడకకు వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు. ★ అయ్యకోనేరులో చుట్టు పక్కల నుంచి వాడుక నీరు కలుస్తోంది. దీపాలు సక్రమంగా వెలగడం లేదు.

రూ.9.69 కోట్లతో పనులు.. నగరంలో 90 వరకు చెరువులున్నట్లు రికార్డులు పేర్కొంటున్నా, క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. చాలా ఆక్రమణలకు గురయ్యాయి. వైకాపా హయాంలో అయిదు చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.5.59 కోట్లు, అమృత్ 2.0 నుంచి రూ.4.10 కోట్లు వచ్చాయి. దీంతో కోమటి చెరువు, అయ్యకోనేరు, పెద్ద చెరువు, నీలాటి చెరువు, బుచ్చెన్న కోనేరును ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధునికీకరణ పనులు చేపట్టింది. నాణ్యత లేక అధ్వానంగా మారాయని విమర్శలు వస్తున్నాయి.

స్వాధీనం చేసుకోలేదు..

నగరంలోని ఈ అయిదు చెరువులు అమృత్ 2.0 నిధులతో ఏపీజీ అండ్ బీసీ పనులు పూర్తి చేసింది. ఇంకా నగర పాలక సంస్థ స్వాధీనం చేసుకోలేదు. చేసిన పనులకు సంబంధించి వివరాలు అడిగాం. చెరువుల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించాం. దీపాలు, నిర్వహణపైన చర్యలు తీసుకుంటున్నాం.
– పి.నల్లనయ్య, కమిషనరు

తెరపై ఈనాడు

★ ఎస్వీఎస్ : **ఆంధ్రాకింగ్ తాలూకా, అఖండ 2** ★ శ్రీకృష్ణ : **రాజు వెడ్స్ రాంబాయి** ★ ఆదిత్య : **జనతా బార్** ★ లీలామహల్ : **రివాల్వర్ రీటా, అఖండ 2** ★ రంజనీ స్క్రీన్- 1 **ఆంధ్రాకింగ్ తాలూకా** ★ శివరంజనీ స్క్రీన్-2 : **అంఖడ 2** ★ హిమగిరి : **ద గర్ల్‌ఫ్రెండ్** ★ సప్తగిరి : **అఖండ 2**
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ఉపాధి పనులు వేగవంతం చేయాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలి డ్వామా పీడీ శారదాదేవి అన్నారు. బుధవారం సారిపల్లిలో పనులు పరిశీలించారు. వేతనదారులకు పనులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కొలతల ప్రకారం చేయాలన్నారు. వేతన దారులతో మాట్లాడి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో కె.రామకృష్ణరాజు, ఏపీవో రామారావు, ఈసీ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

?: సుబ్రమణ్యంపేట పార్కు వద్ద డంపర్ బిన్ నుంచి చెత్త తరలించడం లేదు. **- స్థానికులు** ★ సిబ్బందిని పంపించి తరలిస్తాం. **- కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి**

?: పేర్లవారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. **- స్థానికులు** ★ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **- స్రవంతి, ఏఈ, నగర పాలక సంస్థ** – విజయనగరం పట్టణం

?: గుంకలాంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉండడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది **- స్థానికులు** ★ శుభ్రం చేయిస్తాం. **- శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ, విజయనగరం**
– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

దీపాలు వెలిగాయి

స్పందనకు వందనం

నగరంలోని పీఎస్ఆర్ కాలనీ, వైఎస్సార్ నగర్‌లో దీపాలు వెలిగేలా సిబ్బంది చర్యలు తీసుకున్నారు. మేమున్నాం. మీకు తోడుగాకు స్థానికులు సమస్యను తెలియజేశారు. ఏఈ స్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

నగరంలోని కంటోన్మెంట్ సెయింట్ మేరీస్ పాఠశాల సమీపంలో రెండు, మూడు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు వంగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత చర్యలు చేపడతామని స్థానిక విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

చెత్త సమస్య తీరేదెప్పుడో?

ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. చెత్త తొలగింపులో మాత్రం సిబ్బంది అలసత్వం వహించడంతో ఎక్కడికక్కడే వ్యర్థాలు నిలిచిపోతున్నాయి. సుబ్రహ్మణ్యం పేట, సంకరవీధి, మహారాజపేట తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దుర్వాసన వస్తూ, రోగాలకు కారణమవుతోందని స్థానికులు వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

భక్తిశ్రద్ధలతో హనుమాన్ వ్రతాలు

పూజలు చేస్తున్న అర్చకస్వాములు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో బుధవారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ వ్రతాలు, పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. అనంతరం యాగశాలలో సుందరకాండ హవనం చేశారు. ఉత్సవమూర్తులకు నిత్య కల్యాణం జరిపించారు. మార్గశిర మాసం శుద్ధ త్రయోదశి, భరణి నక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అర్చకులు తెలిపారు. ఆంజనేయస్వామికి పంచామృతంతో అభిషేకం చేశారు. సింధూరంతో సహస్రనామార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వై.శ్రీనివాసరావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలపై దృష్టిసారించాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: సైనిక్ పాఠశాల విద్యార్థులు ధైర్యం, పట్టుదల, సమాచారమార్పిడి, చొరవ కలిగి ఉండాలని విశ్రాంత లెఫ్టినెంటు జనరల్ ఎస్.రవిశంకర్ కోరారు. ఈ లక్షణాలు కల్గిన విద్యార్థులు గొప్ప సైనిక అధికారులుగా, పౌర నాయకులుగా మారుతున్నారు. బుధవారం కోరుకొండ సైనిక్‌స్కూల్‌లో 'నాయకత్వం, విజిత జట్టు' అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు దేశ సేవ చేయాలని, ముఖ్యంగా కొత్త ఆవిష్కరణలు సాధించడంపై దృష్టి సారించాలని కోరారు. రవిశంకర్‌ను ప్రిన్సిపల్ గ్రూప్ కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి జ్ఞాపికతో సన్మానించారు. సహాయ ప్రిన్సిపల్ వింగ్ కమాండర్ కిరణ్ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ శాస్త్రితో లెఫ్టినెంటు జనరల్ రవిశంకర్

మౌలిక వసతుల కల్పనకు కృషి

రాజుల తమ్మాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి

డెంకాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. పేదల పంచాయతీ రాజుల తమ్మాపురంలో మన ప్రజలతో - మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింది రూ. 71.40 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు, కల్వర్టులు నిర్మించామన్నారు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.53 లక్షలతో మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి ఇంటికీ తాగునీరందిస్తామన్నారు. ఎంపీపీ బి.వాసుదేవరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సామాజిక పురోగతికి విశేష కృషి

కొండబాబును సత్కరిస్తున్న బాబ్జీ తదితరులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: జిల్లాలో విభిన్న ప్రతిభావంతులను ఒకే వేదిక పైకి చేర్చి సామాజిక పురోగతికి దశాబ్దకాలంగా కృషి చేస్తున్న కొండబాబు అభినందనీయమని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విభిన్న దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా పౌర వేదిక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ కొండబాబు విభిన్న ప్రతిభావంతులతో పాటు హిజ్రాలు, వయోవృద్ధులకు అన్నివిధాల అండగా ఉంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రరావు, ప్రభాకరరావు, గోపాలరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

14న జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

ఎస్.కోట: ఈ నెల 14న జిల్లా స్థాయి వెటరన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సీఈవో పి.శ్రీరాములు బుధవారం పేర్కొన్నారు. విజేతలను విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు 79891 99534కు సంప్రదించాలన్నారు.

సీసీ కెమెరాల వితరణ

ఎస్.కోట: పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహానికి ఎమ్మెల్యే రమురాజు నాలుగు సీసీ కెమెరాలను బుధవారం అందజేశారు. ఇటీవల వసతి గృహంలో జరుగుతున్న అవాంఛనీయ సంఘటనల నేపథ్యంలో బాలికల భద్రత దృష్ట్యా అందజేశామన్నారు.

మౌలిక సదుపాయాల సమస్యలతో ఉక్కిరిబిక్కిరి

సింగపూర్‌సిటీకి వెళ్లే రహదారి దుస్థితి

నగరంలో దాసన్నపేట ప్రాంతంలో అపార్టుమెంట్ సంస్కృతి విస్తరించింది. ఇక్కడ సింగపూర్‌సిటీ, డాల్ఫిన్ హైట్స్ వంటి బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. అదే స్థాయిలో తాగునీరు, రోడ్లు, కాలువల సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. వీటితోపాటు పలు అపార్టుమెంట్లకు నీటి సరఫరా జరగడం లేదు. పైపులైన్లు లేక కుళాయిలు మంజూరు కావడం లేదని పేర్కొంటున్నారు. బోరు, క్యాన్ నీరే దిక్కవుతోంది. డాల్ఫిన్ హైట్స్ వద్ద చేపట్టిన పార్కు నిర్మాణ పనులు అరకొరగా జరిగాయన్నారు. జగన్నాథ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో రహదారులు, కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దాసన్నపేట నుంచి సింగపూర్ సిటీకి వెళ్లే ప్రధాన దారి మట్టిది కావడంతో వర్షాలు పడితే అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి ఉందన్నారు. వీధి దీపాలు వెలగడం లేదని వాపోయారు. ఆయా ప్రాంతాలను పరిశీలించి నిధుల లభ్యత మేరకు సదుపాయాలు కల్పిస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. –న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

అధ్వానంగా కాలువలు

స్వచ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలి

సచివాలయంలో తనిఖీ చేస్తున్న కమిషనరు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న అన్నక్యాంటీన్‌ను కమిషనరు పి.నల్లనయ్య పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా క్యాంటీన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం 50వ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ సచివాలయంగా తీర్చిదిద్దాలని చెప్పారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

లెఫ్టినెంట్ కల్నల్ కార్తీక్‌కు బహుమతిని అందజేస్తున్న ఛాన్సలర్ రాజు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులంతా క్రమశిక్షణతో మెలగాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు నిజాయతీగా ఉండాలన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ యు.కార్తీక్ ఐక్యరాజ్యసమితిలో ఉపాధి అవకాశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఆయా రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రిజిస్ట్రార్ పల్లవి, ప్రొఫెసర్ జీఎస్ఎన్.రాజు కమాండింగ్ అధికారి కార్తీక్‌ను ఘనంగా సత్కరించారు. లెఫ్టినెంట్ ఎ.సతీష్ నాయక్, సుబేదార్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ప్రతిభ అసాధారణం

న్యాయవార్తా విభాగం, అర్బన్, డెంకాడ, కొత్తవలస, ఎల్.కోట, వేపాడ, జామి, న్యూస్‌టుడే: దివ్యాంగులు శారీరకంగా, మానసికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, వారి ప్రతిభ అసాధారణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవర్నికైనా అవసరం ఉంటే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. అనంతరం నిర్వహించిన మెగా వైద్యశిబిరంలో 148 మందికి రక్త, 126 మందికి కంటి, 92 మందికి దంత పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ★ డెంకాడలో ఉప విద్యాశాఖాధికారి కేవీ రమణ, ఎంఈవో-2 ఆర్.కృష్ణ పాల్గొన్నారు. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత

డెంకాడలో విద్యార్థికి బహుమతి ఇస్తున్న డీఈవో రమణ

సమస్యలు పరిష్కరించరూ

విజయనగరం బాబామెట్ట: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించకపోవడంతో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని 'బ్లాక్‌డే'గా పరిగణిస్తూ బుధవారం కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు కె.శంకరరావు, పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఎన్.జేసుదాసుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సదరం ధ్రువపత్రాలు మంజూరు చేయడం లేదని, పథకాల లబ్ధి కోల్పోతున్నామని వాపోయారు.

పరిశ్రమల రాయితీ విడుదల

విజయనగరం గ్రామీణం: విజయనగరం జిల్లాలో ఫెర్రోల్లాయిస్, ఇతర పరిశ్రమలకు వివిధ రాయితీల కింద రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.27.28 కోట్లు విడుదల చేసింది. పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన బకాయిల్లో 20 శాతం ప్రభుత్వం రాయితీ విడుదల చేసిందని పరిశ్రమల శాఖ ఏడీ బోనెల రామకృష్ణ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. 75 యూనిట్లకు సంబంధించి పరిశ్రమల ఖాతాల్లో రాయితీ సొమ్ము జమచేశామన్నారు.

13న లోక్ అదాలత్

విజయనగరం అర్బన్: జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పూల్‌బాగ్ కాలనీ హనుమాన్‌నగర్‌లోని ఎంఆర్ వీజీఆర్ పీజీ బాలుర వసతిగృహం ప్రాంగణంలోని కోర్టు భవనంలో ఉదయం 10 గంటలకు ఉంటుందన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన విజయనగరం జిల్లా, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, రాజులవీధి కాపురస్తులు లేటు సూరావజుల వెంకట రామలింగేశ్వరరావు గారి కుమారుడు సూరావజుల కామేశ్వరరావు గారు ఇచ్చిన భోగట్టా ప్రకారం...

నా క్లయింట్ తే: 24.11.2025 దిన ఉదయం గం॥ 10.30ని॥ ప్రాంతంలో తన స్వగృహం నుంచి అంబటిసత్రం వైపునకు తన యొక్క ఒరిజనల్ దస్తావేజులు జిరాక్స్‌లు తీయు నిమిత్తం వెళ్లినారు. సదరు దస్తావేజులో తన యొక్క ఇంటి ఒరిజనల్ దస్తావేజుల లింకు దస్తావేజులు డాక్యుమెంట్ నెంబరు. 2374/1944, తేది. 16.08.1944 పోయినవి. వెళ్లిన మార్గం వెంబడి వెతికి చూడగా సదరు దస్తావేజులు ఎక్కడా దొరకలేదు. కావున సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికినా ఏ విధమైన చట్టవ్యతిరేక చర్యలు చేయరాదని అట్టివి చెల్లనేరవని, భవిష్యత్‌లో నా క్లయింట్‌ను బంధింపజాలవని మరియు సదరు దస్తావేజులు దొరికిన యెడల నా క్లయింట్‌కు అందజేయగలరని ఈ పత్రికా ద్వారా ప్రకటన చేయడమైనది. సదరు ఒరిజనల్ లింకు దస్తావేజులు పోయినవని శ్రీ విజయనగరం II-టౌన్ పోలీసుస్టేషన్ యందు ఫిర్యాదు చేసియున్నామని తెలియజేయడమైనది. ఫిర్యాదు నెం. MLD 012500603060, తేది. 03/12/2025. ఇట్లు

సంఘంరెడ్డి మధుసూదనరావు, న్యాయవాది, శివాలయం వీధి, విజయనగరం. Cell: 9440163944, 9052446888

జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

ప్రిన్సిపల్, పీఈటీ, శిక్షకుడితో యోగి కార్తీక్

కొత్తవలస, న్యూస్‌టుడే: మండలంలోని ఓపీ జిందాల్ భారతి పాఠశాల విద్యార్థి అడ్డూరి యోగి కార్తీక్ జాతీయ కరాటే పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పీవీఎస్ఎస్ విశ్వనాథం బుధవారం తెలిపారు. అండర్-14లో 55 కిలోల విభాగంలో గత నెల 24, 25 తేదీల్లో రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచాడన్నారు. ఇదే పాఠశాలకు చెందిన ఇ.దేవకీలత 35 కిలోల విభాగంలో వెండి పతకం సాధించింది. వీరిని పాఠశాల కార్యదర్శి దినేష్‌శర్మ, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, శిక్షకుడు సూరిబాబు, పీఈటీ అప్పలనాయుడు అభినందించారు.

డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలి

డెంకాడ, వేపాడ, జామి, న్యూస్‌టుడే: రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయాధికారిణి టి.సంగీత కోరారు. రైతన్నా మీకోసం వారోత్సవాలు ముగింపు సందర్భంగా మండలంలోని అక్కివరం, పినతాడివాడ గ్రామాల్లో బుధవారం సదస్సులు నిర్వహించారు. వచ్చే ఖరీఫ్, రబీ సీజన్‌కు సంబంధించి ప్రణాళికలు తయారు చేశామన్నారు. అధునాతన పద్ధతులతో సాగు చేయాలన్నారు. కరపత్రాలను ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, పినతాడివాడ మాజీ సర్పంచి పల్లె భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యుడు వి.అచ్చింనాయుడు, ఏఈవో రామకోటి పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఏవో సంగీత

ఎన్‌హెచ్ అభివృద్ధికి 72.83 ఎకరాల సేకరణ

విశాఖపట్నం-అరకు జాతీయ రహదారి విస్తరణకు కొత్తవలస మండల పరిధిలో ప్రతిపాదించిన వాటిలో ఇప్పటివరకు 72.83 ఎకరాలు సేకరించినట్లు తహసీల్దారు(ఎఫ్ఏసీ) సునీత చెప్పారు. భూసేకరణ అధికారులకు క్లెయిమ్‌లు పంపామని, త్వరలో రైతుల ఖాతాలకు పరిహారం జమ చేస్తామన్నారు. బుధవారం ఆమె 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో పలు విషయాలు వెల్లడించారు. –న్యూస్‌టుడే, కొత్తవలస

ముఖాముఖిలో తహసీల్దారు (ఎఫ్ఏసీ) సునీత

ముఖాముఖి

★ విశాఖపట్నం-అరకు జాతీయ రహదారిలో పెందుర్తి-బొడ్డవర మధ్య రోడ్డు విస్తరణకు మండలంలో చింతలపాలెం, ఎం.ఆర్.పురం, తుమ్మికాపల్లి, వీరభద్రపురం, నిమ్మలపాలెం, దత్తి, ఉత్తరాపల్లి పరిధిలో 95.23 ఎకరాలు ప్రైవేటు, 23.72 ఎకరాలు ప్రభుత్వ భూమి సేకరిస్తున్నారు. ఇందులో 23.60 ఎకరాలు క్లెయిమ్‌లు పంపాల్సి ఉంది. త్వరితగతిన పూర్తి చేస్తాం.

★ హెచ్‌పీసీఎల్ పైపులైను నిర్మాణానికి ప్రతిపాదించిన భూముల కోసం ఇప్పటికే రైతులతో సమావేశాలు నిర్వహించారు. దీని వల్ల భూములు పోవు. రైతులకు పరిహారం చెల్లిస్తారు. ఆ భూమిని రైతులు అనుభవించొచ్చు.

★ రాయపూర్-విశాఖపట్నం జాతీయ హరిత రహదారికి ఉత్తరాపల్లి, చిన్నిపాలెం, దత్తి రెవెన్యూ గ్రామాల పరిధిలో సదుపాయాలు, ఇతర అవసరాల కోసం భూములు సేకరించాల్సి ఉంది. అధికారులు చర్యలు చేపడుతున్నారు.

★ కొత్తవలస -విజయనగరం మధ్య నాలుగో రైల్వే మార్గం నిర్మాణానికి గజిట్ పబ్లికేషన్ అందలేదు. వస్తే పరిశీలించి భూముల సేకరణకు చర్యలు చేపడతాం. ప్రభుత్వ భూములు రక్షిస్తాం. శాశ్వత కట్టడాలకు అవకాశం ఉండదు.

★ బలిఘట్టం రెవెన్యూలో ఏపీఐఐసీ పారిశ్రామిక వాడకి 66 ఎకరాలు గతంలోనే అప్పగించారు. 13.90 ఎకరాలకు సంబంధించి కోర్టులో వ్యాజ్యం నడుస్తోంది.

★ సుజల స్రవంతి కాలువ నిర్మాణానికి భూసేకరణపై ఎటువంటి సమాచారం లేదు. గతంలో సర్వే, మార్కింగ్, రైతులతో సమావేశాలు నిర్వహించారు.

★ రెవెన్యూ సమస్యలపై సంబంధిత దస్త్రాలతో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి న్యాయం చేస్తాం.

★ ప్రభుత్వ భూముల పరిరక్షణకు బాధ్యతాయుతంగా పనిచేస్తాం. ఆక్రమణలు జరగకుండా నిఘా పెట్టాం. ఇటీవల కొన్ని తొలగించాం. ఇంకా ఉంటే గుర్తించి చర్యలు తీసుకుంటాం.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL (JUNIOR DIVISION) JUDGE AT VIZIANAGARAM
E.P.14/2025 IN O.S.281/2020

Between:
Bogapurapu Kannam Naidu ...Plaintiff/D.Hr
And:
Debariki Mahendra ...Defendant/J.Dr

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, వాది తనకు ప్రతివాది నుండి రావలసిన సొమ్ము రాబట్టు నిమిత్తం పై నెంబరు ఈ.పి దాఖలు చేసియున్నందున సదరు కోర్టు వారు ప్రతివాదికి చెందిన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు తే.22-12-2025 దీన నిర్ణయించినందున సదరు వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఉదయం 10:30 గం॥ల లగాయితూ సాయంత్రం 5:00 గం॥ల లోపు పై కోర్టులో హాజరు అయ్యి పాడుకొనగలరు.

SCHEDULE

All that site measuring in an extent of 117 square yards or 97.827 square meters of vacant land together with RCC Slabbed House, bearing D.No.1-17/3-5, Survey No.33/25, Plot No.164 of Goka Peta Veedhi, V.T Agraharam Colony, Ward No.34, Vizianagaram District within the limits of Vizianagaram 1st BIT W-B: Vizianagaram Municipal Corporation of Vizianagaram and within the Registration Sub Registrar Office of Vizianagaram, Vizianagaram District and bounded as follows:-
East: House of the Goka Rangayya
South: Tiled House of the Debariki Appalanarasamma
North : Rasta. **West:** : House site of Goka Bhima Rao

Measurements:-

East to South	: 46.00 feet or 38.46 mts
West to North	: 44.00 feet or 36.79 mts
DHR Value	: Rs.10,00,000/-
Amin value	: Rs. 30,00,000/-
JDR value	: Not furnished

D.S.K BAPUJI, Advocate
D.No.14-1-125, Flat No.A, Prince Apartments, Nowroji Road, Maharanipeta, Visakhapatnam-530 002 Cell No.8639977334
Visakhapatnam,
Date: 03-12-2025

ఈనాడు పశ్చిమగోదావరి

గురువారం డిసెంబరు 4, 2025

రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీల ఆదాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమలలో శ్రీవారి హుండీల ఆదాయం రికార్డు స్థాయిలో లభించింది. బుధవారం దేవస్థానం ప్రమోద కల్యాణ మండపంలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ ఆలయ అధికారులు హుండీలు తెరిచి వచ్చిన సొమ్ము లెక్కించారు. గడిచిన 29 రోజులకు గాను రూ.3.12 కోట్లు నగదు, 392 గ్రాముల బంగారం, 5.659 గ్రాముల వెండి లభించినట్లు ఈవో ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి వెల్లడించారు. చెల్లని పాత నోట్లతోపాటు పలుదేశాల విదేశీ కరెన్సీ కూడా వచ్చినట్లు చెప్పారు.

పీఎం ఆవాస్ యోజనకు రెట్టింపు దరఖాస్తులు

14 వరకు గడువు పొడిగింపు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 ద్వారా గృహ నిర్మాణ సాయం పొందేందుకు కూటమి ప్రభుత్వం ఈనెల 14 వరకూ గడువును పొడిగించింది. సొంత స్థలం ఉన్న వారితోపాటు, స్థలం లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవచ్చునని గృహ నిర్మాణ శాఖ అధికారులు వెల్లడించారు. పథకం ప్రారంభించక ముందు జిల్లా వ్యాప్తంగా 7,313 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు సాయం అందిస్తుందన్న సమాచారంతో దరఖాస్తుల సంఖ్య రెట్టింపైంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ 14,296 మంది దరఖాస్తు చేసుకున్నట్లు గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చయ్య తెలిపారు.

ఇవి ఉండాలి.. పీఎం ఆవాస్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ సహాయకులను సంప్రదించాలి. ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ లేదా పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా, పాస్‌పోర్టు సైజు ఫొటోలు జత చేయాలి. ఇంటి స్థలం లేని వారు స్థలానికి సంబంధించిన పత్రాలు మినహా మిగిలినవి జత చేయాల్సి ఉంటుంది.

దూరమైనా భారం మాదే

యలమంచిలి మండలం బాడవలో రేపూరి పుల్లారావు కుటుంబం ఊరికి దూరంగా నివసిస్తోంది. విద్యుత్తు కనెక్షన్ పొందాలంటే ప్రత్యేకంగా స్తంభాలు వేసుకుని.. తీగల ఖర్చులన్నీ భరించాల్సి ఉండటంతో.. ఆ పేద కుటుంబం 38 ఏళ్లుగా విద్యుత్తు వెలుగులకు దూరంగా ఉండిపోయింది. తాజాగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపీఈఆర్‌సీ) తీసుకొచ్చిన సంస్కరణలతో.. నాలుగు రోజుల కిందట ఉచితంగానే కనెక్షన్ ఇచ్చారు.

30 రోజుల్లోనే కరెంట్ కనెక్షన్

గ్రామ శివారులో నిర్మించుకున్న ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్ కావాలంటే వెంటనే అయ్యేపని కాదు. పైగా అక్కడకు సరఫరా వెళ్లాలంటే స్తంభాలు, తీగలకయ్యే వ్యయమంతా వినియోగదారులే భరించాలి. ఇందుకు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఈ సమస్యలకు చెక్ పెట్టి.. సేవల్లో జవాబుదారీతనం పెంచేలా విద్యుత్తు శాఖ చర్యలు చేపట్టింది.

అర్హత: పేద, మధ్య తరగతి కుటుంబాలు అర్హులు. మీటరుకు రుసుం చెల్లిస్తే చాలు. దరఖాస్తు చేసిన 30 రోజుల్లోపు కనెక్షన్ మంజూరు చేస్తారు. లేకపోతే సంబంధిత అధికారులు, సిబ్బందికి జరిమానా విధిస్తారు.

ఊరట: గతంలో ఒక స్తంభం ఏర్పాటుకు రూ.18 వేలు చెల్లించాల్సి వచ్చేది. తాజా ఉత్తర్వుల ప్రకారం అర్హులందరికీ మూడు స్తంభాల వరకు ఉచితంగా ఏర్పాటు చేస్తారు. తీగలూ ఎలాంటి రుసుం లేకుండా లాగుతారు. అవకాశాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలకొల్లు ఏడీఈ రామకృష్ణ కోరారు.

- న్యూస్‌టుడే, యలమంచిలి

వాహన యజమానులకు.. సహన పరీక్ష

పొరుగు జిల్లాలకు వెళ్తేనే ఎఫ్‌సీ దూరం.. ఆర్థికంగానూ భారం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రవాణా వాహనాలకు సామర్థ్య పరీక్షలు (ఎఫ్‌సీ) చేయించుకోవాలంటే ఇక పొరుగు జిల్లాలకు వెళ్లాల్సిందే. ఇప్పటివరకు జిల్లాలో రవాణా శాఖ కార్యాలయం వద్ద జరిగేవి. ఈ నెల ఒకటి నుంచి ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)లోనే వాటిని చేయించాలని కేంద్రం సూచించింది. ఉమ్మడి జిల్లాలో ఆ కేంద్రం లేదు. దీంతో ఇటు ఎన్టీఆర్ అటు తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు వెళ్లాలి.

రవాణా వాహనం ఎనిమిదేళ్ల లోపువైతే రెండేళ్లకోసారి, అది దాటితే ఏడాదికోసారి ఎఫ్‌సీ చేయించుకోవాలి. ఆ కేటగిరీ వాహనాలు రెండు జిల్లాల్లో 78,339 ఉన్నాయి. సామర్థ్య పరీక్ష కోసం పొరుగు జిల్లాలకు వెళ్లడమంటే ఎంతో శ్రమతో కూడుకున్న పని. తీరా అక్కడికి వెళ్లే వాహనాలు బారులు తీరి ఉన్నా.. సాంకేతిక సమస్య ఎదురై పని జరగకపోయినా మరుసటి రోజు వరకు అక్కడ ఉండిపోవాల్సిందే. ఉదా: భీమవరంలోని ఓ ఆటోను రాజానగరం తీసుకెళ్లాలంటే 115 కి.మీ. అదే రెండు వైపులా అయితే 230 కి.మీ దూరం. తక్కువగా ఒకవైపు మూడు గంటల సమయం పడుతుంది. శ్రమతో పాటు రూ.వేలల్లో ఖర్చవుతుంది.

పశ్చిమలో కొన్ని ప్రాంతాల నుంచి పొరుగున ఉన్న జిల్లాలకు వెళ్లాలంటే..

ఎక్కడి నుంచి ఎక్కడికి	కి.మీ	ప్రయాణం (గంటలు)
భీమవరం - విజయవాడ	130	3.30
భీమవరం - మచిలీపట్నం	78.4	2
భీమవరం - రాజానగరం	115	3
నరసాపురం- అమలాపురం	44.4	1.45
నరసాపురం- మచిలీపట్నం	43.1	1.10
తణుకు - రాజానగరం	74.4	2.00
తాడేపల్లిగూడెం-విజయవాడ	112	2.15

పునరాలోచించాలి

ఆటో నుంచి లారీ వరకు, మినీ వ్యాను నుంచి బస్సు వరకు పక్క జిల్లాలకు తీసుకెళ్లి పరీక్షలు చేయించడమంటే మాటలు కాదు. స్లాట్ బుకింగ్‌లు నిలిపివేయడం దారుణం. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

- కె.మావుళ్లు, నాగేశ్వరరావు, లారీల యజమానులు

ఏర్పాటుకు స్థలాలు చూశాం

ఏటీఎస్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పశ్చిమలోని పాలకోడేరు మండలం కోరుకొల్లు వద్ద, ఏలూరు జిల్లాలో కలపర్రు టోల్‌ప్లాజా సమీపంలో ఏర్పాటుకు స్థలాలు పరిశీలించాం.

- కృష్ణారావు, జిల్లా రవాణాధికారి (పశ్చిమగోదావరి), ఇన్‌ఛార్జి జిల్లా అధికారి (ఏలూరు జిల్లా)

జై జై హనుమా

నందమూరుగరువు (వీరవాసరం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధి చెందిన నందమూరుగరువులోని శ్రీరామభక్తాంజనేయస్వామి 60వ వార్షిక మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోసేనురాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావులు ఉత్సవ విగ్రహాలను హంస వాహనంలో ఉంచి గ్రామోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళతాళాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సంగీత విభావరులు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి.

కలగా విరిసి.. కర్నటి మెరిసి!

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కలలు కంటే సరిపోదు. ఆ కలల సాకారానికి శ్రమించాలి. నిత్య సాధన చేయాలి. అలవోకగా బరువులెత్తాలి. ప్రత్యర్థులను చిత్తు చేయాలి. అప్పుడే విజయం వరిస్తుంది. పతకాలు మణిహారాలై.. మెడలో మాణిక్యాలవుతాయి. ఇలాగే కష్టపడుతున్నారు.. ఏలూరు ఫిరంగుల దిబ్బకు చెందిన కర్నటి నాగరామలక్ష్మి. నాన్న వెంకట కృష్ణ దినసరి కూలీ, అమ్మ గృహిణి. నాగరామలక్ష్మి భీమవరం డీఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తూ.. తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్న యువతి

అంతర్జాతీయ పతకమే లక్ష్యంగా ముందుకు..

అలా.. మొదలై.. ఏలూరు ఇండోర్ స్టేడియంలో నాలుగేళ్ల కిందట వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతున్నాయి. వాటిని చూసేందుకు నాగరామలక్ష్మి స్నేహితులతో సరదాగా వెళ్లారు. ఆ పోటీలు చూసి.. తాను వెయిట్ లిఫ్టర్ కావాలనుకున్నారు. వెనువెంటనే సీనియర్ శిక్షకుడు ఎం.రమేశ్ బాబు వద్ద చేరిపోయారు. రోజూ ఇండోర్ స్టేడియంలో ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ పొందుతున్నారు.

రజతాలు.. కావాలి స్వర్ణాలు

ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో అనేక పతకాలు సొంతం చేసుకున్నారు. 2024-25, 2025-26లో వరుసగా రెండేళ్లపాటు హిమాచల్‌ప్రదేశ్ వేదికగా నిర్వహించిన జాతీయ పోటీల్లో రజత పతకాలు సొంతం చేసుకున్నారు. ఇటీవల బిహార్‌లో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లోనూ రజతం సాధించారు. 'నాకు కరణం మల్లీశ్వరి స్ఫూర్తి. అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలన్నదే లక్ష్యం' అని నాగరామలక్ష్మి తెలిపారు.

నిరంతర కృషితో ఉన్నత స్థాయి

విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని నిరంతరం కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. పెనుగొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను ఆమె బుధవారం సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, తాగునీరు, ఆహార పట్టిక అమలు, ఇతర వసతులపై ఆరా తీశారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అనవసర అంశాల జోలికి వెళ్లొద్దని హితవు పలికారు. అనంతరం ఓజోన్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఒలింపియాడ్, జాతీయ స్థాయి చిత్రలేఖనం, పోస్టర్ మేకింగ్ పోటీల్లో విజేతలకు పతకాలు, ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా బాలికలతో బృంద చిత్రం దిగారు. - న్యూస్‌టుడే, పెనుగొండ

సమైక్య పెంపు.. సమాఖ్య గెలుపు

చేపల సాగులో మహిళల వినూత్న ఒరవడి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఆ మహిళలు ఇంటికే పరిమితం కాలేదు. తమ కాళ్లపై తాము నిలబడ్డాలనుకున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో.. సెర్ప్ సహకారంతో నూతన అధ్యాయానికి నాంది పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రశంసలందుకున్నారు. . జిల్లా సమాఖ్యకు చెందిన అయిదుగురు సభ్యురాళ్లు. స్థానిక టీటీడీసీ ఆవరణలో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం విధానంలో తొమ్మిది నెలల కిందట చేపల సాగును ప్రారంభించారు.

ట్యాంకులో కొరమీను పిల్లలను వదులుతున్న సెర్ప్ సీఈవో కరుణ

నాలుగు నెలల్లో

సమాఖ్య సభ్యురాళ్లు గంగారత్నం, కృపామణి, శాంతకుమారి, సయ్యద్ సుల్తానా, సర్లకుమారి బృందం చేపల సాగు చేపట్టారు. షెడ్డు కింద 15 వేల లీటర్ల సామర్థ్యమున్న ట్యాంకు నిర్మించారు. మరో చిన్నపాటి చెరువు ఏర్పాటు చేసుకున్నారు. పది గ్రాముల పరిమాణమున్న వెయ్యి కొరమీను చేప పిల్లలు వదిలి, మేత వేశారు. నాలుగు నెలల్లో ఒక్కో చేప సుమారు 400 గ్రాముల బరువు వరకు పెరిగింది.

రూ.2 లక్షల ఆదాయం

ట్యాంకులో పెంచిన చేపలను మొదట పట్టి రూ.2,49,536కు విక్రయించారు. సీడ్, మేత తదితర ఖర్చులు రూ.1,27,000 పోగా.. రూ.1,22,336 మేర ఆదాయం మిగిలిందని జిల్లా సమాఖ్య ప్రతినిధి సయ్యద్ సుల్తానా తెలిపారు. మూడ్రోజుల కిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉంగుటూరు మండలం నల్లమాడులో పర్యటించగా.. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో చేపడుతున్న చేపల సాగు స్టాల్‌ను సందర్శించారు. ఈ నూతన విధానం భేషుగ్గా ఉందని.. రాష్ట్రమంతటా అమలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించడం విశేషం.

చేపలు పట్టి తీసుకొస్తున్న సిబ్బంది

ఇంటి నుంచే.. పాస్‌పోర్టు!



ఉన్నత చదువులు, ఉపాధి, పర్యాటక ప్రాంతాల సందర్శన ఇలా అనేక అవసరాలకు పాస్‌పోర్ట్ అవసరమవుతుంది. అది కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాలని చాలా మంది అనుకుంటారు. అవసరం లేదండీ.. ఇంటి నుంచే సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. అది ఎలాగో తెలుసుకుందాం రండి..

నూజివీడు, న్యూస్‌టుడే

ఇదీ ప్రక్రియ... ● ముందుగా https://www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌తో రిజిస్టర్ అయ్యాక దరఖాస్తు నింపాలి. ● వ్యక్తిగత వివరాల, చిరునామా, ఇతర వివరాలు నమోదు చేయాలి. ● దరఖాస్తును సబ్‌మిట్ చేయగానే రిఫరెన్స్ నంబర్ (ఏఆర్ఎన్)వస్తుంది. ● పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.1,000 చొప్పున రుసుము చెల్లించాలి. ● ఆ తర్వాత ఏ రోజు, ఎన్ని గంటలకు ఎక్కడికి రావాలో సూచిస్తారు.

ఇవి మర్చిపోవద్దు.. ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డుతో పాటు జనన ధ్రువపత్రం ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏ ఒక్కటి తీసుకెళ్లినా చిరునామా గుర్తింపుగా పరిగణిస్తారు. ● దరఖాస్తు ఫీజు చెల్లించిన రసీదుతో పాటు అన్ని ధ్రువపత్రాలు అసలు, నకళ్లతో కేటాయించిన సమయానికి అరగంట ముందే పాస్‌పోర్ట్ సేవా కేంద్రానికి చేరుకోవాలి. ● పత్రాలు పరిశీలించాక ఫొటో, వేలి ముద్రలు తీసుకుని నంబరు కేటాయిస్తారు. అనంతరం పోలీసు విచారణ పూర్తయ్యాక.. అన్నీ సక్రమంగా ఉంటే ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్ట్ ఇంటికే వస్తుంది.

ఇసుక కష్టమే!

నిల్వలు నిండుకున్నాయ్..

పక్క జిల్లాలకు వెళ్తేనే దొరికేది

ఆచంట నిల్వ కేంద్రంలో ఖాళీ అయిన ఇసుక

భీమవరం టూటౌన్, పాలకోడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ఏడు చోట్ల నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. చాలా చోట్ల ఇసుక నిండుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జిల్లా ప్రజల అవసరాల కోసం జులైలో సుమారు 1.20 లక్షల టన్నుల మేర సిద్ధం చేశారు. నెల రోజుల కిందట విక్రయాలు చేపట్టగా అనతి కాలంలోనే నిల్వలు తరిగిపోయాయి. ఆచంట, పాలకొల్లు, భీమవరం, నరసాపురం, తణుకులో పూర్తిగా ఖాళీ కాగా ఉండి, తాడేపల్లిగూడెంలో కొద్దిపాటి నిల్వలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అత్యధికంగా తాడేపల్లిగూడెంలో 35 వేల టన్నులు, ఉండిలో 29 వేల టన్నులు, ఆచంటలో 20 వేల టన్నులు, పాలకొల్లులో 20 వేల టన్నులు అప్పట్లో నిల్వ చేశారు.

● పాలకోడేరు మండలం మోగల్లుకు చెందిన శివరాజు ఇంటి నిర్మాణానికి ఇసుక అవసరమై దళారులను సంప్రదించగా.. కొవ్వూరు నుంచి ఆరు యూనిట్ల లారీలో తెప్పించారు. ఇందుకు రవాణా ఛార్జీలతో కలిపి రూ.14,500 తీసుకున్నారు.

● ఆచంట నియోజకవర్గ పరిధిలోని సిద్ధాంతం, దొంగరావిపాలెం, ములపర్రు పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా నిల్వ చేసిన ఇసుకను టన్ను రూ.600 వరకు విక్రయిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని స్టాకు యార్డుల్లో లేక తప్పనిసరి పరిస్థితుల్లో నిర్మాణదారులు కొనుగోలు చేస్తున్నారు.

సీఆర్ జోన్ పరిధిలోకి... జిల్లా పరిధిలో ఆరు ఓపెన్, అయిదు బోట్‌మ్యాన్ రీచ్‌లు ఉన్నా సీఆర్ జోన్ పరిధిలోకి వెళ్లిపోవడంతో పర్యావరణ, కాలుష్య నియంత్రణ బోర్డు అనుమతులు రాలేదు. దాంతో రీచ్‌లు తెరుచుకోకపోవడంతో సుమారు ఏడాదిన్నరగా ఇసుక కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చినా జిల్లా వాసులకు అందని ద్రాక్షలా మారింది. చేసేది లేక సమీప జిల్లాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలోని రీచ్‌ల నుంచి కొనుగోలు చేస్తున్నారు.

ఇదే అదునుగా దోపిడీ.. ప్రజల అవసరాలను దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. సుమారు రెండు వారాల కిందట ఆరు యూనిట్ల ఇసుకను రవాణా ఛార్జీలతో కలిపి రూ.10 వేల వరకు విక్రయించగా, ప్రస్తుతం రూ.13 వేల నుంచి రూ.14 వేల వరకు తీసుకుంటున్నారు. దీంతో నిర్మాణదారులకు అదనపు భారం పడుతోంది. జిల్లా అవసరాలకు పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఇన్‌ఛార్జి ఏడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

ధాన్యలక్ష్ములొస్తున్నారు!

- మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోళ్లు
- ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో అమలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఉపాధి కల్పనతో అతివల అభ్యున్నతికి బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ పంటల సేకరణకు రైతు ఉత్పాదక కేంద్రాలు (ఎఫ్‌పీవో) ఏర్పాటు చేసి కమీషన్ ప్రాతిపదికన మార్కెటింగ్ చేయడానికి రంగం సిద్ధం చేసింది. 2014-19 మధ్య కొనసాగిన ఈ కేంద్రాల ద్వారా అప్పట్లో మహిళలు ఖరీఫ్, రబీ ధాన్యం సేకరించి పెద్ద మొత్తంలో ఆదాయం పొందారు. అనంతరం వైకాపా అధికారంలోకి వచ్చాక ఆ బాధ్యతల నుంచి మహిళా సంఘాలను తప్పించి సొసైటీలకే పరిమితం చేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొన్ని మార్పులతో మళ్లీ మహిళలకు ధాన్యం సేకరణ బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది.

నమూనా ప్రాజెక్టుగా.. తాడేపల్లిగూడెం, పెంటపాడు, పెనుగొండ మండలాల్లో ఇప్పటికే రైతు ఉత్పాదక కేంద్రాలుండగా కొత్తగా ఆచంట, పోడూరు, యలమంచిలి, నరసాపురం, మొగల్తూరు మండలాల్లో మహిళల ఆధ్వర్యంలో వీటిని ప్రయోగాత్మంగా ప్రారంభిస్తున్నారు. ఆయా మండలాల్లో 20 నుంచి 40 వరకు స్వయం సహాయక సంఘాలను దీనికోసం ఎంపిక చేయనున్నారు. ఆయా సంఘాల్లోని సభ్యులకు ఎన్జీవో సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వనున్నారు. ప్రస్తుత సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లతో సేవలు ప్రారంభించినా భవిష్యత్తులో ఆక్వా, ఉద్యాన ఉత్పత్తులను సైతం సేకరించి మార్కెటింగ్ చేయాలనే యోచనలతో మొగల్తూరు మండలాన్ని కూడా ఎంపిక చేశారు.

రొయ్యకు బీమా.. రైతుకు ధీమా!

అనుమతి ఉన్న చెరువులకు వర్తింపు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల కారణంగా వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నప్పుడు బీమా పరిహారం ద్వారా అన్నదాతలకు కొంత మేర ఊరట లభిస్తుంది. రొయ్యల సాగుకు మాత్రం ఇలాంటి సదుపాయం లేకపోవడంతో పంట దెబ్బతిన్నప్పుడు సాగుదారులు కుదేలవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన జాతీయ బీమారంగ సంస్థ ఆక్వా సాగుకూ ఈ సదుపాయం కల్పించాలని భావించింది. అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా(ఏఐసీ) ఆధ్వర్యంలో ఆక్వా రైతుల బీమా-2025 పాలసీని తీసుకొచ్చింది.

ఎకరాకు రూ.12 వేలు

జాతీయ ఆక్వాకల్చర్ ఆథారిటీ ద్వారా అనుమతులు పొందిన చెరువుల్లో వెనామీ, టైగర్, స్కాంపీ రొయ్యల సాగుకు బీమా వర్తించనుంది. తుపానులు, వరదల సమయంలో నష్టం వాటిల్లినప్పుడు, వేసవిలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావానికి గురైనప్పుడు, విష ప్రయోగం జరిగినపుడు, వ్యాధులు చుట్టిముట్టినప్పుడు బీమా వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..	ఆక్వా సాగు విస్తీర్ణం	వార్షిక ఉత్పత్తి	వార్షిక టర్నోవర్
	2.90 లక్షల ఎకరాలు	4 లక్షల టన్నులు	రూ. 18వేల కోట్లు

● తగిన దస్త్రాలు, అనుమతులున్న చెరువులకు ఎకరాకు రూ. 12 వేల చొప్పున ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఏదైనా నష్టం వాటిల్లితే తీవ్రతను బట్టి రూ. 3 లక్షల వరకు పరిహారం వస్తుందని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. సాగు ప్రారంభమైన 15 రోజుల నుంచి 130 రోజుల వరకు బీమా వర్తిస్తుందని యలమంచిలి మత్స్యశాఖ అధికారి ఏడుకొండలు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు సమీప ఏఐసీ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శతమానం.. హేలాపురికి బహుమానం

చరిత్రలో కొన్ని కట్టడాలు శాశ్వతంగా నిలిచిపోతాయి. మరికొన్ని నిర్మాణాలు ప్రజల సేవల్లో నిరంతరం తరిస్తాయి. ఈ కోవకే చెందుతోంది.. 1919లో ఏలూరు కోటదిబ్బపై ఆంగ్లేయులు నిర్మించిన సర్వీసు రిజర్వాయర్. సుమారు 106 ఏళ్లుగా ఒకటో పట్టణంలో పలు ప్రాంతాలకు రెండుపూటలా నీరందిస్తోంది. వందేళ్లు దాటినా.. ఈ జలాశయం చెక్కు చెదరలేదు. పైన నీటి నిల్వ ట్యాంకు, కింద సొరంగం తరహాలు గదులుండటం విశేషం. ఇక్కడ విధులు నిర్వర్తించే సిబ్బంది ఎండ, వాన నుంచి సొరంగంలో రక్షణ పొందుతుంటారు. 6.82 లక్షల లీటర్ల సామర్థ్యమున్న జలాశయం నుంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తాగునీరు తీసుకెళ్తుంటారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

పంచాయతీరాజ్‌లో సంస్కరణలు

జిల్లాలో మూడు డీడీవో కార్యాలయాలు

వీరవాసరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణలు చేపట్టింది. రెవెన్యూ శాఖలో ఆర్డీవోల మాదిరిగా డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌లను (డీఎల్‌డీవో) డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌లుగా (డీడీవో) మార్చింది. వారి కోసం ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేసింది. జిల్లాలోని భీమవరం కేంద్రంగా పక్కనే ఉన్న విస్సాకోడేరు, తాడేపల్లిగూడెం, నరసాపురం పట్టణాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన డీడీవో కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్ గురువారం చిత్తూరులో నిర్వహించే సభ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి తెలిపారు.

ఇవీ విధులు: గ్రామ, వార్డు సచివాలయాల పర్యవేక్షణ, ఉపాధి హామీ, గ్రామ పంచాయతీలపై అజమాయిషీలను డీడీవోలకు అప్పగించనున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు అప్పగించే వీరికి కార్యాలయంలో కావాల్సిన సిబ్బందిని కూడా నియమిస్తున్నారు.



(c) eenadu

మాజీ సైనికుల కుటుంబాలకు అండగా నిలుద్దాం

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఎస్పీ విద్యార్థులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మాజీ సైనికుల కుటుంబాలకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కలెక్టర్ నాగరాణి పేర్కొన్నారు. డిసెంబరు 7న జరిగే సాయుధ దళాల పతాక దినోత్సవానికి సంబంధించిన గోడపత్రికను ఆమె బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. మొదటగా ఆమె విరాళం అందించారు. దేశభద్రత కోసం అహర్నిశలు పని చేసేవారు సైనికులేనని అన్నారు. విరాళాలు ఇచ్చే వారు జిల్లా సైనిక సంక్షేమాధికారి చరవాణి నంబరు 86888 17953లో సంప్రదించాలన్నారు.

యువతకు కంప్యూటర్ శిక్షణ

ఉండి, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన/ఏపీఎస్ఎస్‌డీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత 60 రోజుల స్వల్పకాలిక కంప్యూటర్ కోర్సులో శిక్షణకు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏలూరు జిల్లా ప్రధానాధికారి డి.వేణుగోపాల్ సూచించారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఆపై చదివిన అభ్యర్థులు ఉండి ప్రభుత్వ ఐటీఐలో సంప్రదించాలని సూచించారు.

మూగ రోదన.. రైతన్న వేదన!

పశు వైద్యశాలల్లో నామమాత్రపు సేవలే | వైద్యులు, సిబ్బంది కొరతే కారణం

పెనుమంట్ర, నరసాపురం గ్రామీణ, పోడూరు, మొగల్తూరు, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ పశువైద్యశాలల్లో కేవలం వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా పాడి పశువులకు సకాలంలో చికిత్స అందడం గగనంగా మారింది. కొలువులు ఖాళీగా ఉన్న చోట్ల సమీప ఆసుపత్రి వైద్యులకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించి నెట్టుకొస్తున్నారు. దీంతో అత్యవసర సమయాల్లో పశువులకు వైద్యం అందక రైతులు తల్లడిల్లుతున్నారు. దిగువ స్థాయి సిబ్బంది కూడా లేకపోవడంతో ఉన్న కొద్ది మంది వైద్యులపై అదనపు భారం పడుతోంది. కొన్ని డివిజన్లలో సహాయ సంచాలకుల పోస్టులు సైతం ఖాళీగా ఉండటంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణకు అవకాశం లేకుండా పోయింది.

పెనుగొండ మండలం సిద్ధాంతంలో పశు వైద్యశాల ఇది. ఇక్కడ వైద్యుడు లేకపోవడంతో వెటర్నరీ సహాయకుడితో నెట్టుకొస్తున్నారు. సిద్ధాంతం, దొంగరావిపాలెం గ్రామాల పరిధిలో పాడి రైతులకు ఈ వైద్యశాలే ఆధారం. ఇది నామమాత్రపు వైద్య సేవలకే పరిమితం కావడంతో పశు పోషకులకు అవస్థలు తప్పడం లేదు.

ఇదీ పరిస్థితి

☛ పండితవిల్లూరు పశువైద్యశాలలో అటెండర్, సహాయకుడి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో చిన్నచిన్న పనులు సైతం వైద్యుడే చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోడూరులో సైతం అటెండర్ పోస్టు ఖాళీ. ఆచంట, వల్లూరు కొడమంచిలి, ఎ.వేమవరంలో పశువైద్య డిస్పెన్సరీలు ఉన్నా మండలం మొత్తానికి ఒక వైద్యుడే అందుబాటులో ఉన్నారు.

☛ పెనుమంట్ర మండలంలో మార్టేరు ఏడీఏ కార్యాలయం పరిధిలో మూడుగురు వైద్యులు అవసరం కాగా ఒక్కరు మాత్రమే విధుల్లో ఉన్నారు. బ్రాహ్మణచెరువు వైద్యుడు ఆలమూరు ఆసుపత్రి ఇన్‌ఛార్జి బాధ్యతలు చూస్తున్నారు. మార్టేరు ఏడీఏ పోస్టు ఆరు నెలల నుంచి ఖాళీగా ఉండటంతో ఎల్ ఎస్ఏలు వైద్యం చేస్తున్నారు.

☛ నరసాపురం నియోజకవర్గం మొత్తానికి ఒక వైద్యుడు మాత్రమే మిగిలారు. కొప్పర్రు, ఎల్బీచర్ల, మొగల్తూరు ఆసుపత్రులకు నరసాపురం పట్టణ వైద్యుడు సురేంద్ర ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. నరసాపురం ఏడీఏ పోస్టుకూ ఆయనే ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఒకే వ్యక్తి ఇన్ని బాధ్యతలు నిర్వహించడం భారంగా మారింది.

ఈనాడు-ఏలూరు అతివేగం.. మద్యం తాగి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడంతోనే అధికంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల్లో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదానికి డ్రైవర్ మద్యం తాగి వేగంగా నడపడమే కారణమని దర్యాప్తులో తేలింది. ఇలాంటి ఉల్లంఘనలను 'డాష్ కెమెరా'లతో గుర్తించేలా ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించారు. ఈ విధానం విజయవంతం కావడంతో జిల్లా నుంచి బయలుదేరే వెళ్లే 32 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో అమలు చేయాలని నిర్ణయించారు.

రయ్‌మన్నారో పట్టేస్తాయ్!

పనిచేస్తుందిలా..

డ్రైవర్ సీటు వద్ద అతను కనిపించేలా ఎదురుగా డాష్ కెమెరా బిగిస్తారు. వీటిని పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేస్తారు. అతివేగం, బస్సు నడుపుతున్నా, సెల్‌ఫోన్ మాట్లాడినా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్నా వెంటనే పోలీసు కమాండ్ కంట్రోల్ రూంకు నోటిఫికేషన్, అలర్ట్ మెసేజ్‌లు వస్తాయి.

ఇక అన్ని ట్రావెల్స్ బస్సులకు

డాష్‌కెమెరాలు ఇప్పటికే పోలీసు రోడ్డు సేఫ్టీ వాహనంలో ఉన్నారు పరిశీలించారు. 80 కి.మీ. మించకుండా వేగ పరిమితి నిర్ణయించారు. పోలీసులు స్పీడ్ మీటరును అందుకు అనుగుణంగా లాక్ చేయలేదు. వాహనం ఒకరోజు అంతకు మించి వేగంతో వెళ్లినట్లు సందేశం వచ్చింది. దానికి స్పీడ్ మీటరు లాక్ చేసి పరిశీలించగా నిర్దేశిత పరిమితి వేగంతోనే ప్రయాణించినట్లు గుర్తించారు. తొలి దశలో జిల్లా నుంచి వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులకు ఏర్పాటు చేసేలా డీటీసీ ఆర్టీవో అధికారులను కోరారు.

దాటారో వేటే

80 కి.మీ మించి వేగం వెళ్లకుండా బస్సులకు పరిమితి విధిస్తారు. ఉల్లంఘిస్తే కమాండ్ కంట్రోల్ రూంకు అలర్ట్ మెసేజ్ వచ్చేలా ఆప్షన్ ఉందన్నారు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్. ఈ కెమెరా సౌకర్యమున్న వాహనం ప్రమాదానికి గురైతే అరలైట్ అవడంతో గుర్తించి పట్టేస్తారని తెలుస్తుంది. అంతర్రాష్ట్ర జాతీయ రహదారి పక్కన ఆపిన రోడ్ సేఫ్టీ వాహనాలకు ఉండే కెమెరాల ద్వారా గుర్తించి అపరాధ రుసుము విధిస్తారు.

ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో ఇబ్బందులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆక్వా ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఎగుమతుల్లో ఇబ్బందులు ఉన్నాయని ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ రాజ్యసభలో ప్రస్తావించారు. బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. స్థానికంగా రొయ్యలను ఎక్కువగా వినియోగించేలా ప్రోత్సహించాలని, దీని వల్ల ఆక్వా రైతులు ఎగుమతుల సంక్షోభాన్ని అధిగమించవచ్చని పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో ఎంపీ సత్యనారాయణ

★ ఢిల్లీలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను ఆయన నివాసంలో ఎంపీ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, డబుల్ ఇంజిన్ సర్కారులో జరుగుతున్న అభివృద్ధి, పోలవరం, అమరావతి నిర్మాణం తదితర విషయాలపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

వైద్య విద్యార్థుల వాలీబాల్ రాష్ట్ర జట్టు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విద్యా కళాశాల పురుషుల వైద్య విద్యార్థుల వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపికలు బుధవారం స్థానిక ఆశ్రం వైద్య కళాశాలలో నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర జట్టులో సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ జట్టు ఈ నెల 10 నుంచి 14 వరకు కర్ణాటకలో నిర్వహించే అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీల్లో తలపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాక్టర్ ఈ.తిరుమూర్తి, డాక్టర్ కె.వెంకటరావు, వీవీఎస్ఎం శ్రీనివాసరాజు ఎంపిక కమిటీగా వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి కౌశల్-2025 పోటీలకు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కౌశల్ జిల్లా సమన్వయకర్త రేపాక వెంకట్రామయ్య తెలిపారు. వారిలో మీసాల ఎస్.వి.కె.ప్రశాంత్, ఎస్.సతీష్, కుంకం హేమ, ఎన్.ఎస్.సుదీప్ (అత్తిలి), బి.హ్యమ్లప్రియ (కుమదవల్లి), టి.లక్ష్మీశ, పెదపూడి చాందిని, కె.లావణ్య, పి.ఆనంద్‌బాబు (కొడమంచిలి), ఎం.దుర్గాభవాని (వెండి), జి.జోషిని, టి.లోహిత (గుట్లపాడు), ఐ.రక్షిత శ్రీగాయత్రి (కొమ్ముచిక్కాల) ఉన్నారని చెప్పారు.

నకిలీ నోట్ల జమకు యత్నించిన వారికి రిమాండ్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నకిలీ కరెన్సీ నోట్లను ఏటీఎంలో డిపాజిట్ చేసేందుకు యత్నించిన ఐదుగురికి కోర్టు రిమాండ్ విధించింది. పోలీసుల కథనం ప్రకారం.. గుడివాకలంకకు చెందిన సైదు సతీశ్ (ప్రస్తుతం తూర్పు వీధిలో ఉంటున్నాడు), చాటపర్రుకు చెందిన కొలుసు జయంత్, ఏలూరు తూర్పు వీధికి చెందిన వేమాల శివ, వైఎస్సార్ కాలనీకి చెందిన గోరిపర్తి నాగబాబు, పాలకోడేరు మండలం గరగపర్రుకు చెందిన చెన్నా వెంకట సూర్యనారాయణ ఈ ఏడాది మే నెలలో చాటపర్రు కెనరా బ్యాంకు ఏటీఎంలో నకిలీ నోట్లను డిపాజిట్ చేసేందుకు యత్నించారు. బ్యాంకు అధికారులు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించారు. దీనిపై ఏలూరు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో అప్పట్లో కేసు నమోదు అవ్వగా.. పోలీసులు వారిని పట్టుకుని బుధవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. వారికి న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

భద్రత ముఖ్యం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: విద్యాసంస్థల బస్సుల డ్రైవర్లు కచ్చితంగా రహదారి నిబంధనలు పాటించాలని మోటారు వాహన తనిఖీ అధికారులు సత్యనారాయణ, రవికుమార్ సూచించారు. భీమవరంలోని తిరుమల విద్యాసంస్థ ప్రాంగణంలో వారు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్సుల్లో అగ్ని మాపక పరికరం పనితీరు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఏఎంవీఐలు తేజ, నరేంద్ర, ప్రాబు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకర పంటలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన పంటలు పండించాలని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు. అత్తిలి మండలం స్కిన్నెరపురంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాహుల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన పంటలు పండించాలని రైతులకు సూచించారు. అనంతరం స్కిన్నెరపురంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి గోనె సంచులు, బరకాలు పరిశీలించారు. రైతులకు ఏ సమయంలోనైనా ఇవ్వడానికి గోనె సంచులు, బరకాలు రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యం తేమ శాతాన్ని సాంకేతిక ద్వారా ఆర్ద్ర వెల్లించాలని సహకార సంఘ అధికారులను ఆదేశించారు. అనంతరం రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పోస్ విధానంలో సరకుల పంపిణీ విధానాన్ని పరిశీలించి సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎంపీ రమేష్, తహసీల్దార్ దశిక వంశీ, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో సంచులు, బరకాలను పరిశీలిస్తున్న జేసీ

చిన్నా.. తొలి ప్రసవంలోనే వారసుడివి జన్మించావు..
అమ్మ వద్ద నడక.. నాన్నతో నడక నేర్చావు..
కన్నా.. ముద్దుముద్దు మాటలతో మురిపించావు.. అల్లరి పనులు చేస్తూ ఆకట్టుకున్నావు..
నాన్న.. బడికెళ్తానన్నావు.. అఆలు నేర్చుకుంటానన్నావు..
ఇంటికొచ్చాక మిఠాయిలు కొనివ్వాలన్నావు..
కానీ.. విధి ఆటాడింది.. మృత్యువు కాటేసింది.. నిన్ను దూరం చేసింది.. మమ్మల్ని నరకంలోకి నెట్టింది.

మధ్యాహ్న భోజనానికి ఇంటికొచ్చి.. తిరిగి అంగన్‌వాడీ కేంద్రానికెళ్తున్న ఐదేళ్ల బాలుడిని పాము కాటేసింది. ఈ ఘటన వేలేరుపాడు మండలం రామవరంలో బుధవారం చోటుచేసుకుంది.

విధి ఆటాడింది.. మృత్యువు కాటేసింది..!


హన్సిక్

వద్ద కాల్వశ్ర్తుల్లో తీర్చుకుంటుండగా.. పాము కరిచింది. విషయాన్ని బాలుడు అంగన్‌వాడీ కార్యకర్తకు చెప్పాడు. ఆమె కుటుంబ సభ్యులకు సమాచారమివ్వారు. వారు జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా బాలుడు మృతి చెందాడు. ఒక్కగానొక కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలోనూ విషాదం అలముకుంది.

కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన దివాకర్, దీపిక దంపతులకు కుమారుడు హన్సిక్(5), కుమార్తె ఉన్నారు. భార్యాభర్తలిద్దరూ కూలి పనులు చేసుకుంటూ పిల్లలను పోషిస్తున్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇంటికొచ్చిన బాలుడు.. అమ్మ చేతి గోరుముద్దలు తిని తిరిగి కేంద్రానికి బయల్దేరారు. మార్గం మధ్యలోని పాడుపడిన ఇంటి

ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిష్కారం

మాట్లాడుతున్న ఏపీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఐక్యంగా పోరాడితేనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని ఏపీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో ఏపీ ఎన్జీవోల సమావేశాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. జిల్లాల విభజన తర్వాత 26 జిల్లాల్లో సంఘాల పునర్నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పింఛనుదారులకు సంబంధించి రూ.14200 కోట్ల బకాయిలు వారి ఖాతాల్లో జమ చేసేలా కృషి చేస్తున్నామన్నారు. 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ కమిటీ నియమిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా అడ్‌హాక్ కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డీవీ రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెనుమరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు శివప్రసాద్, రాంప్రసాద్ పాల్గొన్నారు. ★ ఏపీ ఎన్జీవోల జిల్లా అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్‌గా ఉదిసి వెంకట పాండురంగారావు, ఫైనాన్స్ మెంబర్‌గా అల్లూరి శ్రీనివాసరాజు, సభ్యులుగా ఎంఆర్‌కే రాజు, దేవాబత్తుల నాగదేవి, ఇంజేటి రమేష్, సుంకర వెంకటేష్‌లను నియమించారు.

బహిరంగ వేలం

తేది: 05-12-2025 (శుక్రవారం)

Veh. No.	Vehicle Description	Year
AP39VB852	ERTIGA VDI BSIV	2019
AP05CD4299	ERTIGA VDI BSIV	2012
AP31TP4199	TATA YODHA PICK UP BS6	2020
AP39CK7777	TATA LPT 3118 CUMMINS FBT	2018
AP39CA1114	JOHN DEERE 5310 BUILT HARVESTER	2018
AP16TC9117	AL 3116 IL FBT (VJY YARD)	2012
AP16TC0518	TATA LPT 3118 CUMMINS FBT	2012
AP16TX0657	MAHINDRA IMPERIO SC 2WD	2017
AP39TA7571	BAJAJ RE MAX DSL P (VJY YARD)	2020
AP05EE0336	VITARA BREZZA LDI	2017
AP16TG1122	TATA LPK 2518 FBT	2014
AP39TM0653	AL DOST PLUS	2020
AP16CV0023	ALTO 800 LXI BS IV	2014
AP31CS9123	MARUTI ERTIGA ZDI BSIV	2014
AP39W8333	SWARAJ MAZDA SAMRAT FBT	2018
AP05TN4155	TATA LPK 2518 FBT	2018
AP39U1140	AL BADA DOST I4 BS6	2022
AP39UC7999	KYLO D4 MDI CRDE 2WD BS3	2017
AP37TK3227	AL U TRUCK 2518 FBT-T	2018
AP16TG4665	AL 2518 FBT	2018
AP37TK2659	TATA SE 1613 CUMMINS FBT-T	2018
AP37BP2233	SWIFT VDI DIESEL 5 SEATER	2012
AP07TT6339	AL E COMET 1212 FBT	2017
AP05ET2227	MAHINDRA BOLERO MAXITRUCK +	2017
AP05CA0456	SWIFT DZIRE VDI DIESEL 5 STR	2014
AP03BE4329	BOLERO ZLX BS4 DIESEL 7 STR	2013
AP39TF5501	EICHER PRO 1114 XP FBT	2019
AP39Y0298	TATA SFC 407-6 WHEEL FBT	2019
AP37DD1174	MAHINDRA 475 DI	2015
AP37UC7877	TATA INTRA V30 BS6	2022
AP39TH6699	TATA LPK 2518 FBT	2019
AP38TR7542	TATA ACE GOLD BS6 DIESEL	2020
AP37TJ1088	BHARAT BENZ 1617R FBT	2018
AP37TJ4917	AL DOST	2014
AP37TD1699	TATA SE 1613 TURBO FBT-T	2012
AP37TB1252	MAHINDRA ALFA PLUS	2019
AP37TD7119	TATA ACE MEGA	2016
AP37TJ1078	MAHINDRA TUV300	2018
AP37TJ0427	APE PASSENGER-P	2018
AP37TD7178	TATA SK 1613 TURBO FBT	2016
AP16TS0901	TATA ACE MEGA XL	2017
AP37X9988	AL TUSKER SUPER 2214 FBT	2009
AP39TN5639	TATA LPT 3518 FBT	2020

వేలం జరుగు ప్రదేశం

శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా Ltd., NH-16, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజానగరం, E.G.Dt.

శ్రీరామ్ ఫైనాన్స్ Ltd.,

D.No. 22C-7-2, పాతబస్టాండ్ దగ్గర, బడేటివారి వీధి, పవర్‌పేట, ఏలూరు - 534002

08812-223388, 98499 81384

వేగంగా.. సులభంగా!

ప్రతి గ్రామంలోనూ తపాలా బ్యాంకు సేవలు

సత్యవరంలో ఇళ్లకు వెళ్లి ఖాతాలు తెరుస్తున్న సిబ్బంది

ఆచంట, న్యూస్‌టుడే: ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. దీనిలో భాగంగా అన్ని గ్రామాలకు ఇండియా పోస్ట్ (భారతీయ తపాలా) పేమెంట్ బ్యాంకు సేవలను విస్తరిస్తున్నారు. మొదట్లో ఉపాధి హామీ శ్రామికులు, అల్పాదాయ వర్గాలను దృష్టిలో పెట్టుకుని బ్యాంకింగ్ సేవలు ప్రారంభించగా.. క్రమంగా అన్ని వర్గాలకు ఆరోగ్య బీమా సదుపాయంతో ప్రీమియం ఖాతాలు, అదనపు సేవలను అందుబాటులోకి తెచ్చారు.

కేవలం రూ.200తో..

సొంత ఊళ్లో తపాలా కార్యాలయానికి ఆధార్ కార్డు, చరవాణి తీసుకెళ్లి కేవలం రూ.200తో ఖాతా తెరవడంతో పాటు నిమిషాల వ్యవధిలోనే క్యూఆర్ కార్డు ఉచితంగా పొందవచ్చు. ● ఈ కార్డు ద్వారా దేశంలోని ఏ తపాలా కార్యాలయంలోనైనా బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవచ్చు. నగదు లావాదేవీలు ఉచితంగా చేసుకోవచ్చు. ● ఐపీపీబీ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని, కార్డుపై ఉన్న ఖాతా సంఖ్య, ఐడీ తదితర వివరాలు నమోదు చేసి డిజిటల్ సేవలు పొందొచ్చు.

పథకాలకు అనుసంధానం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన నగదు జమ చేసేందుకు ఈ ఖాతా ఉపయోగపడుతోంది. విద్యుత్తు బిల్లులు, గ్యాస్, మొబైల్ రీఛార్జి, బీమా ప్రీమియం, డీటీహెచ్ వంటి చెల్లింపులకు అవకాశం ఉంది. కార్మికులు ఈ-శ్రమ్ కార్డులు, పింఛనుదారులు లైఫ్ సర్టిఫికెట్లను నిర్ణీత రుసుము చెల్లించి సులభంగా పొందవచ్చు. సొమ్మును ఇతర ఖాతాలకు మళ్లించడం వంటి సేవలు ఉచితం. ప్రీమియం ఖాతాలు తెరిచిన వారు అనేక ప్రయోజనాలు పొందొచ్చని, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సదుపాయంతో పాటు గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు పొందవచ్చని ఐపీపీబీ జిల్లా అధికారి శ్రీకల్యాణ్ తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ఇలా..

ప్రధాన కార్యాలయం: భీమవరం
పరిధి: భీమవరం, తాడేపల్లిగూడెం డివిజన్లు, పాలకొల్లు, తణుకు సబ్‌డివిజన్లు
సేవలందిస్తున్న గ్రామాలు: 515
ఖాతాదారులు: 5.10 లక్షలు

దీక్షలో విద్యార్థిని | పాఠశాల వద్ద భక్తుల ఆందోళన

పరీక్షలకు అనుమతి నిరాకరణ

పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ యాదగిరి

నరసాపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షలో ఉన్న విద్యార్థిని పరీక్షలు రాసేందుకు పాఠశాల యాజమాన్యం అనుమతి నిరాకరించిన ఘటన నరసాపురం పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, భక్తుల కథనం ప్రకారం.. నరసాపురంలోని జె.సికిలె పాఠశాలలో మొగల్తూరు మండలం శేరేపాలేనికి చెందిన తణుకుల సాయి కుమార్తె నాలుగో తరగతి చదువుతోంది. ఆ బాలిక ఇటీవల భవానీ దీక్ష చేపట్టారు. దీంతో ఆమెను పాఠశాలలో నిర్వహిస్తున్న అంతర్గత పరీక్షలకు యాజమాన్యం అనుమతించలేదు. సమాచారం తెలుసుకున్న హైందవ సంఘాల సభ్యులు, భవానీ దీక్షధారణ భక్తులు పెద్ద ఎత్తున పాఠశాల వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు. సీఐలు బి.యాదగిరి, జి.దుర్గాప్రసాద్, పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది అక్కడికు చేరుకుని పరిస్థితిని అదుపు చేశారు. గతేడాది కూడా అయ్యప్ప దీక్షలో ఉన్న విద్యార్థిని పరీక్షలకు అనుమతించలేదని, దీనిపై యాజమాన్యం సమాధానం చెప్పాలని ఆందోళనకారులు పట్టుబట్టారు. ఈ పరిణామాలతో పాఠశాల ప్రిన్సిపల్ సుప్రజ తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. అనంతరం పాఠశాల ప్రతినిధులు వచ్చి ఆ బాలికకు తరువాత ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులకు తెలపడంతో వివాదం సద్దుమణిగింది.

హత్యా రాజకీయాలకు చిరునామా వైకాపా : బొలిశెట్టి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్లు, విమానాలు కూలిపోతే బాగుండునని మాజీ మంత్రి పేర్ని నాని కోరుకుంటున్నారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మండి పడ్డారు. బుధవారం సాయంత్రం తన విడిది కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాని వ్యాఖ్యలతో కూటమి నాయకులపై వైకాపా కుట్ర చేస్తుందేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు. నాని పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రానికి మంచి చేయాలి, అందరినీ అభివృద్ధిలోకి తీసుకురావాలి అనే ఆలోచన చేసే నాయకులని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ కోరుకుంటే విమానం కొనే కుటుంబం ఆయన వెంట ఉందన్నారు. అలాంటి వ్యక్తిని విమానం ఎవరు ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలనడం నాని కుటిల బుద్ధిని బయట పెడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ సొమ్ముతో విదేశాలకు వెళ్లినప్పుడు ఎందుకు అడగలేదు అని ప్రశ్నించారు. అవినీతి, హత్యా రాజకీయాలకు వైకాపా ప్రభుత్వం చిరునామాగా ఉంటే.. అభివృద్ధికి, సామాన్యుడి జీవితానికి భరోసా ఇస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98660 27578.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ విష్ణు ప్రియ ఫిష్ ఫీడ్స్, డి.నెం.5-121/3, 4వ అంతస్తు, ఎమ్.పి. వీధి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534204. **2. శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు,** ఫ్లాట్ నెం.జి-1, బి-బ్లాక్, జీఎస్ఆర్ రాయల్, ఎఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534204. **3. శ్రీమతి నడింపల్లి జగన్నాథ,** ఫ్లాట్ నెం.జి-1, బి-బ్లాక్, జీఎస్ఆర్ రాయల్, ఎఎస్ఆర్ నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534204. **డిమాండ్ నోటీసు తేది: 30-09-2024**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30-09-2024 నాటికి **రూ.1,48,85,543/- + తేది.01.10.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.28-11-2025 నాటికి **రూ.1,91,41,992/- + తేది.29.11.2025** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు:

ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మున్సిపల్ ఏరియా, భీమవరం, శివరావుపేట వద్ద వార్డు నెం.36, ఆర్.ఎస్.నెం.121/1, 122/3 లోని 500 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.2-12-4 మరియు 2-12-8 లతో ఎసిసి షీట్ షెడ్స్‌తో గల భూమి యావత్తు ఆస్తి భీమవరం జాయింట్ రిజిస్ట్రార్ వద్ద తేది.23.04.2012న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2556/2012 ప్రకారం శ్రీ నడింపల్లి వెంకట సత్య సుబ్బరాజు, తండ్రి : శ్రీ నడింపల్లి సూరపరాజు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు :** పెనుమత్స సూర్యనారాయణ రాజు గారి స్థలం - 99".5' అ॥లు, **పడమర :** వేమానంద మరియు సీతా రత్నం మరియు కూనపరాజు ఝాన్సీ లక్ష్మి గార్ల స్థలం - 99".4' అ॥లు, **ఉత్తరం:** దరఖాస్తుదారుని వేరొక స్థలం - 45".1' అ॥లు, **దక్షిణం :** రోడ్డు - 45".6' అ॥లు.,

రిజర్వు ధర : రూ.2,93,00,000/-	ధరావత్తు : రూ.29,30,000/-	బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 05-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:04-12-2025 నుండి 04-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% **TDS** ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:29-11-2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దాడి ఘటనపై కేసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులపై చేసిన దాడి ఘటనపై టూటౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్న గాది రాకేశ్ రెడ్డి, మూడో సంవత్సరం చదువుతున్న సిద్ధార్థ రాయుడు, మనీష్ జోషి మరికొందరు కలిసి ఈ నెల ఒకటో తేదీన రాత్రి వైద్య కళాశాల వసతిగృహంలో జూనియర్ విద్యార్థులపై దాడి చేశారని బాధితులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మహిళను భవనంపై నుంచి తోసి హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. యలమంచిలి మండలానికి చెందిన తాడి రాధ (29), సుధాకర్ ఆరేళ్లుగా సహ జీనవం చేస్తున్నారు. వీరు ఏడాది నుంచి పాలకొల్లు టిడ్కో సముదాయంలో ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న సుధాకర్ మంగళవారం తెల్లవారుజామున ఆమెతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో ఆమెను భవనం నాలుగో అంతస్తుపైకి లాక్కెళ్లి కిందికి తోశాడు. ఈ ఘటనలో రాధ అక్కడికక్కడే మృతి చెందగా సుధాకర్ పరారయ్యాడు. అతడు బుధవారం ఆ ప్రాంతంలో ఉన్న మద్యం దుకాణం వద్ద సంచరిస్తుండగా గ్రామీణ సీఐ జి.శ్రీనివాస్, పట్టణ ఎస్సై జి.పృథ్వీ సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. నిందితుడిని పాలకొల్లు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 144, 153, 164 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మాట్లాడుతున్న వరప్రసాద్

తణుకు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి, ఆ ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మెడికల్ వర్తకుల భవనంలో జరిగిన ఓబీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈనెల 15న పార్లమెంటు వద్ద జరిగే మహాధర్నాకు బీసీ ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, మహిళలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఈపనగండ్ల శ్రీనివాస్, ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాటపర్తి పోసిబాబు, నాయకులు ముద్దాడ భవాని యాదవ్, మనుబర్తి లలిత, కృష్ణంరాజు సత్యనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా తణుకు పట్టణ మహిళా అధ్యక్షురాలిగా కటారి మమత, ఉపాధ్యక్షురాలిగా ఎన్.వెంకట శివ తేజస్విని, సంయుక్త కార్యదర్శిగా జయలక్ష్మి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా శ్యామలక్ష్మి, ఓబీసీ మహిళా సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా గంట లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు సీహెచ్.చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ మేరకు వరప్రసాద్ యాదవ్ వారికి నియామక పత్రాలు అందజేశారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

కొవ్వూరు మరియు జంగారెడ్డిగూడెం బ్రాంచ్‌లలో పనిచేయుటకు బిజినెస్ మరియు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont Cell: 85006 44978, 88863 33600.

TO LET

COMMERCIAL

భీమవరం బ్యాంక్ కాలని రోడ్డు చినపేట ఆంజనేయస్వామి వారి గుడి దగ్గర 2 షాపులు (పొడవు 14X8 వెడల్పు) అద్దెకు కలవు. సంప్ర: 63015 79709.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K ✆ 8977639662, 8977639663

అక్షర ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నందు లేడీ టెలీకాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ. జీతం: 12 to 15 వేలు. భీమవరం. 86887 42447, 77026 90999.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

భీమవరం

•భీమవరం •ఉండి

అందుబాటులో ఉచిత బరకాలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం భద్రపరుచుకోవడానికి రైతు సేవ కేంద్రాలు, సహకార సంఘాల్లో ఉచిత బరకాలను అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. తుపాను నేపథ్యంలో జిల్లాలో 2,750 బరకాలను రైతులు వినియోగించుకున్నట్లు చెప్పారు. అవసరమైన వారు దగ్గర్లోని ఆర్‌ఎస్‌కేలు, సహకార సంఘాల నుంచి తీసుకెళ్లి మళ్లీ వాటిని తిరిగి అప్పగించాలన్నారు.

31 నుంచి మహాసభలు

వీరవాసరం, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని నాయకుడు ఎం.ఆంజనేయులు కోరారు. బుధవారం వీరవాసరం మిల్లు కార్మికులతో సమావేశమైన ఆయన మహాసభల గోడపత్రాన్ని విడుదల చేశారు.

ఉపన్యాసంలో దిట్టలు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందజేస్తున్న ఆదిత్య పాఠశాల ఉపాధ్యాయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని ఆదిత్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీలో ఎం.చరణ్ (8వ తరగతి), ఎండీ పాతిమా (7వ తరగతి), పి.మోహిత్ కార్తికేయ(7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించగా పాఠశాల ఛైర్మన్, డైరెక్టర్ కృష్ణంరాజు, ప్రిన్సిపల్ సత్యనారాయణ బహుమతులు అందజేశారు.

విజేతలతో రవీంద్ర ఆంగ్ల మాధ్యమ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

✦ రవీంద్ర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పి.షణ్ముఖ ప్రియ(9వ తరగతి), ఎం.చరణ్(7వ తరగతి), ఎం.శ్రీఆషా (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా ప్రిన్సిపల్ ఎం.కామేశ్వరరావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడు సిద్ధాపురం రైల్వేగేటు సమీపంలో చెత్త పారబోస్తున్నారు. దీంతో రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. **- స్థానికులు**

✔ పరిశీలించి చెత్తను తొలగిస్తాం. ఆ ప్రాంతంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- సాకేత్‌బాబు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్**

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్త పూసలమర్రులో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉంది. కచ్చా డ్రెయిన్లు అయినా తవ్వించాలి. **- వెంకటేశ్వరరావు**

✔సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయప్రసాద్, పంచాయతీ విస్తరణాధికారి**

ఉండి, న్యూస్‌టుడే: స్పందనకు వందనం

ఉండి కొండ్రోతుపేటలోని జంగాలుల కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని ఈ నెల 2న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ స్పందించి కొత్తగా వేయించారు.

చూడరా నన్ను.. లోపలంతా మన్ను

పూడిక, ఆక్రమణల చెరలో ఉండి అక్విడెక్టు

ఉండి, న్యూస్‌టుడే : అదో దీర్ఘకాలిక సమస్య. కాలం గడిచే కొద్దీ జటిలంగా మారుతోంది. ఉండి, ఆకివీడు, గణపవరం, పాలకోడేరు మండలాల్లోని వివిధ ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లోని పంటను ముంపుబారిన పడేస్తున్న బొండాడ మేజర్ డ్రైనేజీ ప్రక్షాళన చేపట్టాలని అన్నదాతలు చాలాకాలంగా కోరుతున్నారు. కనీసం ఉండి అక్విడెక్టుకు ఎగువ, దిగువ ప్రాంతాల్లో మురుగు సాఫీగా ముందుకెళ్లేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసున్నారు.

● బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో బొండాడ మేజర్ డ్రెయిన్, ప్రధాన పంట కాలువలు కలిసే ప్రాంతంలో ఉండి అక్విడెక్టును నిర్మించారు. కొంతకాలంగా ఇక్కడ నిర్వహణ లేదు. దీంతో కట్టడం శిథిలావస్థకు చేరింది. వెలివర్రు వంతెన నుంచి వాండ్రం వెళ్లే దారిలోని రైల్వే ట్రాక్ దిగువ వరకు మురుగు నీటి పారుదల వ్యవస్థకు తీవ్ర అవరోధాలు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఎక్కువ భాగం ఆక్రమణల చెరలో చిక్కి డ్రెయిన్ అంతర్భాగం వివిధచోట్ల మూసుకుపోతోంది. అత్యవసరంగా మట్టి పూడికతీత పనులు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రధానంగా అక్విడెక్టు ఎగువ, దిగువ భాగాల్లోనైనా అన్ని రకాల అవరోధాలను పూర్తిస్థాయిలో తొలగిస్తేనే మురుగు సాఫీగా ముందుకెళ్తోంది. దీనిపై మురుగునీటి పారుదల శాఖ ఏఈ జయప్రకాష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ కిలోమీటరున్నర పరిధిలో డ్రెయినేజీ ప్రక్షాళన పనులకు రూ.12 లక్షల వరకూ ఖర్చవుతోందని పేర్కొన్నారు.

☛ ఈ చిత్రం ఉండి అక్విడెక్టు ఎగువ భాగం. గుర్రపుడెక్క, తూడు, ప్లాస్టిక్, థర్మాకోల్ వ్యర్థాలతో మురుగునీటి పారుదల వ్యవస్థకు తీవ్ర అవరోధంగా మారింది. అక్విడెక్టు కింద మట్టి, ఇతర వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో వర్షాకాలంలో ఇక్కడ తరచు ముంపు సమస్య వస్తోంది.

☛ ఇది అక్విడెక్టు దిగువ ప్రాంతం. ఇక్కడ మురుగు నీరు సాఫీగా ముందుకెళ్లడం లేదు. ఆక్రమణల తొలగింపుతో పాటు డ్రెయిన్ ప్రక్షాళన పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

భజే వాయుపుత్రం

సోమేశ్వరుని సన్నిధిలో ఆంజనేయస్వామి

హంస వాహనంపై దాసాంజనేయస్వామి ఊరేగింపు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: హనుమద్ వ్రత మహోత్సవాలు సందర్భంగా పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలోని భక్తాంజనేయస్వామి ఉపాలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష తమలపాకుల పూజ, హోమం నిర్వహించారు. గరగపర్రు రోడ్డులో సువర్చలా వీరసంజీవ ఆంజనేయస్వామి ఆలయంలో, ఆదర్శనగర్‌లోని కోదండ రామాలయంలోని ఆంజనేయస్వామి ఉపాలయంలో విశేష పూజలు, హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం చేశారు. 17వ వార్డులోని దాసాంజనేయస్వామి, నాచువారి కూడలిలోని పంచముఖ ఆంజనేయస్వామి, సుంకరపద్దయ్య వీధిలోని అభయాంజనేయస్వామి, నర్సయ్యఅగ్రహారం కూడలిలో సువర్చలా సమేత ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : భీమవరం కొత్త బస్టాండ్ వెనుక ఉన్న దాసాంజనేయస్వామి ఆలయంలో హనుమద్ వ్రత మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి స్వామికి పూజలు చేసి ఊరేగింపు ప్రారంభించారు. హంస వాహనంపై సీతారామాంజనేయుల ఉత్సవమూర్తులను ప్రధాన రహదారుల మీదుగా మేళతాళాలతో ఊరేగించారు. రాత్రి లక్ష తమలపాకులతో పూజ చేశారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: మోగల్లులో సువర్చలా సమేత ఆంజనేయస్వామికి అర్చకులు నారాయణశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, అర్చన జరిపారు.

స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపిక

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: తోలేరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వీరవల్లి గౌతమ బుద్ధ, పెచ్చెట్టి బిందుశ్రీ మంజు జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గడ్డం కిశోర్‌కుమార్ తెలిపారు. ఇటీవల శృంగవృక్షంలో జరిగిన 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 నెట్‌బాల్ పోటీల్లో పెచ్చెట్టి బిందుశ్రీమంజు, జుత్తిగ చరిష్మా, కోడి చాందిని, కప్పల శిరీష, వీరవల్లి గౌతమ బుద్ధ, జక్కంశెట్టి హిమశంకర్, ఇళ్ల చరణ్‌కుమార్, మనోజ్ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని వ్యాయామ ఉపాధ్యాయుడు పూడి శ్రీనివాసు తెలిపారు.

విద్యార్థులతో ఉపాధ్యాయులు

పోలీసులకు కృతజ్ఞత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సైబర్ కేసును రోజుల వ్యవధిలో ఛేదించి నగదు రికవరీ చేసిన ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, భీమవరం రెండో పట్టణ సీఐ జి.కాళీచరణ్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం బాధితుడైన విశ్రాంత ప్రొఫెసర్ శర్మ, అతని మిత్రులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రూ.78.60 లక్షలను సైబర్ ముఠా లాగేసిందని ఫిర్యాదు ఇచ్చిన వెంటనే సీఐ, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముఠా గుట్టురట్టు చేయడంతో పాటు డబ్బులను రాబట్టారని అన్నారు.

ఎస్పీ అస్మి, సీఐ కాళీచరణ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శర్మ, బంధుమిత్రులు

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు ఏసుమణి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఆర్ ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ చదువుతున్న బి.ఏసుమణి రాష్ట్ర వాలీబాల్ జట్టులో స్థానం పొందినట్లు తాత్కాలిక ప్రిన్సిపల్ కె.అరవిందస్వామి తెలిపారు.

అంగన్‌వాడీ పోస్టులకు ముఖాముఖి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: భీమవరం డివిజన్‌లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ముఖాముఖి నిర్వహించారు. భీమవరం, ఆకివీడు ప్రాజెక్టు, గణపవరం మండలంలో 39 పోస్టులకు 81 మంది హాజరైనట్లు ఐసీడీఎస్ పీడీ లక్ష్మి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిగూడెం, నరసాపురం డివిజన్లో ముఖాముఖిలు పూర్తయ్యాక కలెక్టర్ ఖరారు చేస్తారని ఆర్డీవో చెప్పారు. కార్యక్రమంలో సీడీపీవోలు లక్ష్మీకాంతం, వాణీవిజయరత్నం పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ చేస్తున్న ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సీడీపీవోలు

ప్రతిభతోనే గుర్తింపు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి శిక్షణ ఇస్తే రాణిస్తారని భీమవరం ఒకటో అదనపు సివిల్ జడ్జి పి.హనీష అన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బలుసుమూడిలోని శ్రీవేంకటేశ్వర బధిరోన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులను వేధించినా, తిట్టినా శిక్షార్హులవుతారన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.న్యూటన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులతో న్యాయమూర్తి హనీష

పరికరాల అందజేత అభినందనీయం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విష్ణు కళాశాలలు విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెంది మరింత సేవ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి అన్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరంలోని శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో కె.విజయలక్ష్మికి రూ.1.20 లక్షల విలువైన ట్రైబైక్, రాజమహేంద్రవరానికి చెందిన సెంటర్‌ఫర్ విజువల్లీ ఛాలెంజ్‌డ్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ స్టిక్‌లు, ప్రపంచ, దేశ, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మ్యాప్‌లు, మెడికల్ డిస్పెన్సెర్, ఆబ్జెక్ట్ డిటెక్షన్ తదితర వాటిని అందజేశారు. కళాశాల విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ఏటా ఉచితంగా పంపిణీ చేయడం అభినందించదగిన విషయమన్నారు. శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కె.వి.విష్ణురాజు, సెంటర్ ఫర్ విజువల్లీ ఛాలెంజ్‌డ్ మేనేజింగ్ ట్రస్టీ యు.వి.రమణరాజు పాల్గొన్నారు.

ట్రై బైక్‌ను అందించిన ప్రొఫెసర్ మధుమూర్తి, విష్ణురాజు

చట్టాలపై అవగాహన తప్పనిసరి

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: నూతన చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ఎన్.శ్రీనివాసరావు సూచించారు. బొండాడ పంచాయతీ కార్యాలయంలో నూతన చట్టాలపై గ్రామస్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్పంచి మన్నే నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చివరిలో తుపాను అలజడి

అదనపు వ్యయం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ నారుమడి వేసిన దగ్గర నుంచి వరిపంట చేతికొచ్చే వరకు ప్రతికూల వాతావరణం వెంటాడింది. ఆరంభంలో అధిక వర్షాలు, మధ్యలో మొంథా తుపాను, చివరిలో 'దిత్వా' ప్రభావంతో చి'వరి'కి రైతుకు కష్టమే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో 47,576 ఎకరాల్లో వరి సాగైంది. మొంథా తుపాను సమయంలో ఈదురుగాలులతో కూడిన అధిక వర్షాల వల్ల ప్రత్యక్షంగా 4,970 మంది రైతులు సాగుచేసిన 6,482 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. మిగిలిన వరి చేలు ఈనిక, గింజ గట్టి పడే సమయంలో కురిసిన వర్షాలకు, అనంతరం వ్యాధుల ప్రభావంతో దిగుబడి తగ్గింది. ఎకరాకు 25-28 బస్తాల మధ్యే దిగుబడులు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

ఆకివీడులో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

భారీ గాలి, వర్షాలు కురిసినప్పుడు నేలకొరిగిన వరి చేలను నిలబెట్టి కట్టలు కట్టుకోవడానికి, ముంపు నీటిని మోటార్లతో బయటకు తోడుకునేందుకు, పురుగు మందులు చల్లడానికి అదనపు ఖర్చులు పెట్టాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. 'దిత్వా' తుపాను ప్రభావంతో మారిన వాతావరణ పరిస్థితుల్లో కోత యంత్రాలు అందుబాటులో లేక.. కూలీలతో వరిచేలు కోయించాల్సి వస్తోంది. ధాన్యం ఆరబెట్టుకునేందుకు, ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు అద్దెకు బరకాలు తెచ్చుకోవాల్సి వస్తోందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

తుందుర్రు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమ అవుతున్నాయని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. తుందుర్రులో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాయకులతో కలిసి చంద్రబాబు కార్యక్రమాన్ని వీక్షించారు. ఏపీఐఐసీ ఛైర్మన్, తెదేపా జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాతరామచంద్రరాజు, మండల వ్యవసాయాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

తుందుర్రు: కార్యక్రమంలో పాల్గొన్న తోట సీతారామలక్ష్మి, రామరాజు

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ప్రతి రైతు ఆధునిక వ్యవసాయ మెలకువలు తెలుసుకోవాలని ఏడీఏ కె.ప్రతాప్‌జీవన్ సూచించారు. కాళ్లలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు తమ స్మార్ట్ ఫోన్లలో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వాటిలో పేర్కొన్న సూచనల ఆధారంగా ముందుకు సాగాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పి.సోమేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పెన్మెత్స విశ్వనాథరాజు పాల్గొన్నారు.

ఉండి, న్యూస్‌టుడే: ఉండి రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసంలో ఉండి డీసీ వైస్ ఛైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, ఏవో నిమ్మల శ్రీనివాస్, తెదేపా మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు తదితరులు పాల్గొని నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

చినఅమిరం (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: చినఅమిరంలో జరిగిన రైతన్నా మీకోసంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. నీటి సంఘం అధ్యక్షుడు మురళీరాజు పాల్గొన్నారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: రైతులకు ఆదాయం సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పాలకోడేరు ఏవో బి.సంధ్య తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసంలో పాల్గొన్నారు. పీఏసీఎస్ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు, డిప్యూటీ తహసీల్దారు ఎం.రఘు పాల్గొన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు పాల్గొని రైతులు వరిసాగులో ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ఎంపీడీవో బాబూరావు, ఏవో ప్రియదర్శిని, ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుడు మర్రివాడ వెంకట్రావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా, గొంట్లా గణపతి పాల్గొన్నారు.

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మాజీ మంత్రి, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత అన్నారు. తోలేరులో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో స్థానిక రైతులను కలిసి ప్రభుత్వం అందజేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకాలు, రాయితీలు, నూతన సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్, ఏవో బిన్నీబాబు పాల్గొన్నారు. ✦ వీరవాసరం రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గుల్లిపల్లి విజయలక్ష్మి, సొసైటీ ఛైర్మన్ వీరవల్లి శ్రీనివాసరావు, భాజపా మండల అధ్యక్షుడు వేండ్ర దివాకర్ పాల్గొన్నారు.

తోలేరులో రైతులకు కరపత్రం అందిస్తున్న మాజీ మంత్రి సుజాత

తాగునీరు రాదు.. మురుగు పోదు

3 వార్డు నివేదన

జనాభా: 3,200

ప్రధాన ప్రాంతాలు: అమృతరావు కాలనీ, శ్రీరామపురం, ఉలవర్తన పేట, మళ్లింపు రహదారి ప్రాంతం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీలోని మూడో వార్డు పరిధిలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. కుళాయిల ద్వారా పూర్తిస్థాయిలో శుద్ధి చేయని నీటినే సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు మురుగునీటి సమస్యతో పాటు వర్షం కురిసినప్పుడల్లా ముంపు సమస్య ఎదురవుతోంది. వీటితో పాటు పలు నివాసిత ప్రాంతాల పరిధిలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. వార్డులోని నివాసిత ప్రాంతాలను పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

అమృతరావుకాలనీ పరిధిలో అయిదు సీసీ రోడ్లు, మూడు సీసీ డ్రెయిన్లు నిర్మించాల్సి ఉంది. శ్రీరామపురంలో నాలుగు సీసీ రోడ్లు అవసరం. ప్రధాన డ్రెయినేజీ ఏర్పాటు చేయాలి. ఉలవర్తన పేటలోని ప్రధాన రహదారి పలు చోట్ల కుంగి, పగుళ్లు ఏర్పడ్డాయి. మళ్లింపు రహదారిలో 800 మీటర్ల పొడవునా రక్షణ గోడ, దారిని అభివృద్ధి చేయాల్సి ఉంది. ఐసీడీఎస్ కార్యాలయానికి వెళ్లే రహదారిలో డ్రెయినేజీ ఎత్తు పెంచాలి. అందేవారి బోదెను ప్రక్షాళన చేయాలి. శ్రీరామపురం, అమృతరావుకాలనీలో సుమారు 10 విద్యుత్తు స్తంభాలు కొత్తవి వేయాలి. అమృతరావు కాలనీలో అల్ప విద్యుత్తు సమస్య వెంటాడుతోంది. ఆ ప్రాంతంలో త్రీఫేజ్ లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది.

మట్టి రోడ్డుగా శ్రీరామపురం వెళ్లే మార్గం

క్యాన్సర్‌పై అవగాహన

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం శ్రీమతి కొల్లా భాస్కరమ్మ శ్రీ వీరరాఘవులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళల్లో వచ్చే క్యాన్సర్‌పై ట్రస్ట్ సభ్యులు అవగాహన కల్పించారు. త్వరలో ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆకుల మౌనిక, కొండ్రెడ్డి నారాయణ గిరీష్‌లు పాల్గొన్నారు.

నీటి వనరులను కాపాడుకోవాలి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. డీఎన్నార్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం అనాకోడేరు గ్రామంలో బుధవారం నిర్వహించారు.

కరాటేలో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నేషనల్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో భీమవరం ఆదిత్య పాఠశాల ఆరో తరగతి విద్యార్థి పి.ధనుష్ సోమలింగాచారి బంగారు పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్, బి.యుగసుధ తెలిపారు. గత నెల 29, 30లో విశాఖపట్నంలో పోటీలు జరిగాయన్నారు.

బాబూ రాజేంద్రప్రసాద్‌ది కీలకపాత్ర

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూరాజేంద్రప్రసాద్ దేశనిర్మాణంలో కీలకంగా నిలిచారని వక్తలు పేర్కొన్నారు. స్థానిక క్విట్‌ఇండియా స్థూపం వద్ద బుధవారం ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించి పలువురికి పండ్లు పంపిణీ చేశారు. భీమవరం బార్ అసోషియేషన్ అధ్యక్షుడు న్యూటన్, కార్యక్రమ కన్వీనర్ అరసవల్లి సుబ్రహ్మణ్యం, కంతేటి వెంకట్రాజు, ఐజక్‌బాబు పాల్గొన్నారు.

న్యూటన్‌ను సన్మానిస్తున్న ప్రముఖులు

శ్మశానవాటిక పనుల పరిశీలన

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: సీసలిలో హిందూ శ్మశానవాటిక అభివృద్ధికి ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ఎంపీగా ఉన్న సమయంలో రూ.10 లక్షల నిధులు కేటాయించారు. వాటితో చేపట్టిన భవన నిర్మాణ పనులను ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, తెదేపా గ్రామాధ్యక్షుడు టీవీవీ సత్యనారాయణ, నూకల వెంకటస్వామి, గణేశ్న వెంకటరామకృష్ణ, కొటికలపూడి నాగేశ్వరరావు, తోట మధు, నక్కా హరిబాబు పరిశీలించి పలు సూచనలు చేశారు.



రోడ్డు కుంగి.. ప్రాణాలను మింగి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి పెదకాపవరం వరకు 12 కిలోమీటర్లు ఉన్న ప్రధాన మార్గంలో ఆకివీడు, కోళ్లపర్రు, గుమ్ములూరు, పెదకాపవరం, చినకాపవరం గ్రామాల పరిధిలోని రోడ్డు కొంతమేర కుంగిపోయింది. పలు చోట్ల భారీ గోతులు ఏర్పడ్డాయి. వాహనచోదకులు వేగంగా వచ్చి కుంగిపోయిన ప్రాంతాలను, గోతులను దగ్గరకు వచ్చేవరకు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

కోళ్లపర్రు వద్ద గోతులు

కూలే వరకు చూస్తుంటారా..

15 ఏళ్ల క్రితమే భారీ వాహనాల నిషేధం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నుంచి కోళ్లపర్రు గ్రామానికి వెళ్లే రహదారిలో చినకాపవరం డ్రెయిన్‌పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై నుంచి రోజూ పాఠశాలలు, కళాశాలలు, చేపలు, రొయ్యల మేతలు, ఉత్పత్తుల రవాణా వాహనాలతో పాటు పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. సుమారు 15 ఏళ్ల క్రితమే అధికారులు ఈ వంతెన సామర్థ్యాన్ని పరిశీలించి భారీ వాహనాలు రాకపోకలను నిషేధించారు. కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదించారు. అప్పటి నుంచి ప్రభుత్వాలు మారాయి గానీ అడుగులు పడలేదు. రానురానూ వంతెన బలహీనపడుతోంది. ఈ విషయం తెలియని చోదకులు భారీ వాహనాలతో రాకపోకలు సాగిస్తున్నారు. దీనిపై ఆర్ అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా హెచ్చరిక బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

శిథిలావస్థలో వంతెన

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

జాతీయ రహదారికి మరమ్మతులు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం నియోజకవర్గ పరిధిలో 216వ నంబరు జాతీయ రహదారి, డ్రెయిన్లు, ఉప్పుటేరుపై దానికి ఉన్న వంతెనలపై గుంతలు ఏర్పడి వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనిపై గత నెల 23న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ మచిలీపట్నం ప్రాజెక్టు ఏఈ వెంకటరమణ స్పందించి మరమ్మతులు చేయించారు.

పైపులైను వాల్వుకు.. నరసాపురం పట్టణంలోని పార్కు రోడ్డులో షిర్డీసాయి బాబా ఆలయ సమీపాన పైపులైన కంట్రోలు వాల్వు లీకేజీతో శుద్ధిజలాలు వృథాగా పోతున్నాయి. ఈ అంశంపై గత నెల 28న 'శుద్ధజలాలు వృథా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పురపాలక డీఈ ఆర్.గంగావరప్రసాద్ స్పందించి మరమ్మతులు చేయించారు.

హనుమద్ వ్రత మహోత్సవాలు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం పూలపల్లి దాసాంజనేయ స్వామి ఆలయంలో హనుమద్ వ్రత మహోత్సవాల్లో భాగంగా బుధవారం పంచామృతాలతో అభిషేకాలు, తమలపాకుల పూజలు చేశారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మొగల్తూరు రోడ్డులోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం ఉదయం అభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? బస్టాండు సమీపాన రహదారిపై చెత్త వేస్తున్నారు. ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.- **ఎం. శంకరరావు, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం.- **పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలో జాతీయ రహదారి పక్కన పలు చోట్ల తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురయ్యాయి. - **వీవీ సత్యనారాయణ, నరసాపురం**

✔ మరమ్మతులు చేయిస్తాం.- **గంగావరప్రసాద్, ఇన్‌ఛార్జి కమిషనర్**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? పేరుపాలెంసౌత్‌లో ప్రధాన రహదారిలో వీధిదీపాలు వెలగడం లేదు. - **వెంకటనారాయణ, పేరుపాలెం**

✔ మరమ్మతులు చేయిస్తాం. - **ఎం.నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో**

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పాలకొల్లులోని త్సవటపల్లి వారి వీధిలో కొద్ది రోజులుగా డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - **ప్రసాద్, స్థానికుడు**

✔ శుభ్రం చేయిస్తాం. - **లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

ఎదురు చూస్తున్నాం.. మా వైపు చూడకపోతారా అని!

నిరుపయోగంగా సామాజిక భవనాలు

పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామ శివారు ఘటాలదిబ్బలో దాదాపు 20 ఏళ్ల క్రితం చేపట్టిన బీసీ సామాజిక భవనం నిర్మాణం నేటికీ కొలిక్కిరాకపోవడంతో ఇలా నిరుపయోగంగా మిగిలింది. ఈ భవనం పరిస్థితిని అధికారులు, నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో వివిధ వర్గాల వారి అవసరాల కోసం నిర్మించిన సామాజిక భవనాలు యంత్రాంగం నిర్లక్ష్యానికి ఆనవాళ్లుగా దర్శనమిస్తున్నాయి. రూ.లక్షలు నిధులు వెచ్చించి నిర్మించిన ఈ భవనాలను గతంలో ప్రారంభించి కొన్నాళ్ల పాటు వినియోగించారు. తరవాత వాటి నిర్వహణను గాలికి వదిలేయడంతో క్రమంగా శిథిలావస్థకు చేరుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొన్నేళ్ల కిందట చేపట్టిన భవన నిర్మాణాలు వివిధ కారణాలతో అసంపూర్తిగా నిలిచిపోయాయి.

మల్లవరంలో ఇలా..

ఇదీ పరిస్థితి... ☛ నరసాపురం మండలం మల్లవరంలో 2010లో అప్పటి ఎంపీ కనుమూరి బాపిరాజు మంజూరు చేసిన నియోజకవర్గ అభివృద్ధి నిధులతో ఎస్సీ సామాజిక భవనం నిర్మించారు. దీనిని ప్రారంభించాక కొన్నాళ్లపాటు వినియోగించారు. రానురాను నిర్వహణ లోపాలతో భవనం నిరుపయోగంగా మారింది. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడవిలా మారింది. భవనం లోపల ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు దెబ్బతిన్నాయి.

☛ మల్లవరం పెద లంకలో 2000 సంవత్సరంలో అప్పటి కేంద్ర మంత్రి కృష్ణంరాజు ఎంపీ నిధులు రూ.6 లక్షల వ్యయంతో ఎస్సీ సామాజిక భవనాన్ని నిర్మించారు. ఇది కూడా నిర్వహణ లేమితో శిథిలస్థితికి చేరింది.

☛ సీతారాంపురం నార్త్‌లోని కొత్త కాలనీలో రూ. 4 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది.

శాస్త్రోక్తంగా వాసవీ హోమం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని వాసవీ శాంతిధామ్ బుధవారం కర్ణాటక రాష్ట్రం హసన్ జిల్లా నుంచి నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. అర్చకుడు శిష్టా మణికంఠ తదితరులు వారితో సామూహికంగా గోమాత పూజలు, వాసవీ మాత మరకత ప్రతిమకు కుంకుమార్చనలు చేయించారు. అనంతరం వాసవీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

రాజగోపాల స్వామికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాల స్వామి ఆలయంలో బుధవారం పంచామృతాభిషేకాలు, తోమాల సేవ, సహస్ర నామార్చనలు వైభవంగా నిర్వహించారు. అష్ట బుధవార ప్రదక్షిణ దీక్షల్లో భాగంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, బెల్లం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

తూర్పుతాళ్లు: మాట్లాడుతున్న రామరాజు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెదేపా నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. తూర్పుతాళ్లులో బుధవారం రైతులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉండి కేవీకే శాస్త్రవేత్తలు కె.శ్రీనివాస్, విజయలక్ష్మి మాట్లాడుతూ వేరుశనగ సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, వ్యవసాయాధికారి ఎ.ప్రేమలత పాల్గొన్నారు.

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, సర్పంచి వెంకన్న పాల్గొన్నారు.

అందుబాటులో ఉచిత బరకాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం భద్రపరుచుకోవడానికి రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల్లో ఉచిత బరకాలను అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. తుపాను నేపథ్యంలో జిల్లాలో 2,750 బరకాలను రైతులు వినియోగించుకున్నట్లు చెప్పారు. అవసరమైన వారు దగ్గర్లోని ఆర్ఎస్‌కేలు, సహకార సంఘాల నుంచి తీసుకెళ్లి మళ్లీ వాటిని తిరిగి అప్పగించాలన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో.. ఇబ్బందులుంటే ఫిర్యాదు చేయండి: కలెక్టర్

మార్టేరు, న్యూస్‌టుడే: ధాన్యం పట్టుబడికి ఇస్తున్న సంచులన్నీ బాగుంటున్నాయా.. ఏదైనా ఇబ్బంది ఉందా, రవాణా సమస్యలు ఉంటే చెప్పండి అంటూ కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులను ఆరా తీశారు. బ్రాహ్మణచెరువు- మార్టేరు మార్గంలో వెలగలేరు వద్ద రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఆమె బుధవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం విక్రయాల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే తక్షణం స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని.. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సొసైటీ వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని.. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మార్టేరు: సంచుల నాణ్యతను పరిశీలిస్తున్న నాగరాణి

పెనుగొండ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. పెనుగొండలోని కల్యాణ మండపంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా..మీకోసం' గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని రైతులకు రూ.3.5 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించామన్నారు. రైతులు ఎరువుల వినియోగం తగ్గించి వ్యవసాయాధికారుల సలహాలతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. సర్పంచి నక్కా శ్యామలాదేవి, జిల్లా వ్యవసాయాధికారి జడ్.వెంకటేశ్వరరావు, మార్టేరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సీహెచ్.శ్రీనివాసరావు, మార్టేరు నీటి సంఘం డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ జక్కంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

సామాజిక ఆసుపత్రిలో పరిశీలన

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ నాగరాణి బుధవారం సందర్శించారు. వైద్య సేవల తీరుపై రోగులను ఆరా తీశారు. ప్రసూతి వార్డు, పురుషుల వార్డు, ఆయుష్, రక్తపరీక్షల గది, మరుగుదొడ్లను పరిశీలించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పోడూరు, న్యూస్‌టుడే: రైతులకు నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేసి ఎగుమతి, దిగుమతుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏఎంసీ వైస్ ఛైర్మన్ దాసరి రత్నరాజు కోరారు. జిన్నూరులో బుధవారం జరిగిన 'రైతన్నా మీ కోసం' గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడీఏ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం రూపొందించిన యాప్‌పై క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు.

శంకుస్థాపన పూజల్లో వెంకట్

గ్రామాల అభివృద్ధికి కృషి

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్ అన్నారు. చినమల్లం గ్రామంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తాగునీటి ట్యాంకులు, సీసీ రహదారుల నిర్మాణాలకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. సర్పంచి చిట్టూరి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు ఏడుకొండలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

6న చదరంగం టోర్నీ

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు యూరోకిడ్స్ పాఠశాలలో ఈ నెల 6న చదరంగం క్రీడలో ఏక కాల ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారుడు ఎన్.కృష్ణతేజ దీనిలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందన్నారు.

అదనపు నైపుణ్యాలతో ఉత్తమ అవకాశాలు

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో అదనపు నైపుణ్యాలు పెంపొందించుకుంటేనే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగాయి. 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో ఆర్.దేవకీనందన్ కిశోర్ (9వ తరగతి), పీహెచ్. రూపా భవానీ (10వ తరగతి), కె.బాలసంతోష్ (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్ఎం కె.గోపీకృష్ణ, ఉపాధ్యాయుడు కె.వెంకటేశ్వరరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

నరసాపురంలో..

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని శ్రీసూర్య ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో యాళ్ల ఉజ్జీవ రాణి (తొమ్మిదో తరగతి), దాసరి రోహన్ (పదో తరగతి), కడలి స్వాతి (పదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, బోయి రామచంద్రా రెడ్డి, టి.కృష్ణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

చిట్టడవిలా శ్మశాన వాటిక

పోడూరు, న్యూస్‌టుడే: కవిటంలో శ్మశాన వాటిక ఆవరణలో పొదలు, పిచ్చిమొక్కలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. కవిటం గ్రామానికి చేర్చి సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ శ్మశాన వాటికి చుట్టూ ప్రహరీ, ఇరువైపులా సీసీ రహదారులు నిర్మించారు. గ్రామంలో 14 సామాజిక వర్గాల వారు దీనిని వినియోగించుకుంటున్నారు. ఆవరణ అధ్వానంగా మారడంతో పాములు, విష కీటకాల బెడద పెరిగిపోయిందని, అంత్యక్రియల నిర్వహణకు అవస్థలు తప్పడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఇన్‌ఛార్జి కార్యదర్శి ఖండవల్లి సన్నీ స్పందిస్తూ పంచాయతీలో తీర్మానం చేసి శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.

దారి.. జారిపోయేలా మారి!

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం మొగల్తూరు నుంచి పడమటిపాలెం, కొత్తపాలెం, వెంప మీదుగా జిల్లా కేంద్రమైన భీమవరం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిపై భారీ గుంతలతో అధ్వానంగా మారింది. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి మడుగులను తలపిస్తున్నాయి. చిరుజల్లులకు కూడా రహదారి మొత్తం బురదగా మారుతోంది. కాళీపట్నం నుంచి భీమవరం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిపై పలుచోట్ల గుంతలు పడ్డాయి. వారతిప్ప నుంచి వెంప వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు పలుచోట్ల దిగబడింది. ఈ మార్గంలో ప్రయాణించే వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యను ఆర్అండ్‌బీ డీఈ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయా రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని, అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు.

మొగల్తూరు- భీమవరం రహదారి ఇలా..

ఆధునిక చికిత్సలతో క్యాన్సర్ నయం

శిబిరంలో మాట్లాడుతున్న చైతన్యరాజు

పోడూరు, న్యూస్‌టుడే: ఆధునిక చికిత్స విధానాలతో క్యాన్సర్‌ను నయం చేయవచ్చని కిమ్స్ ఆసుపత్రి ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) పేర్కొన్నారు. పోడూరులోని క్షత్రియ కల్యాణ మండపంలో గ్లోబస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పందేటి భూపతిరాజు, కిమ్స్ ఆసుపత్రి, మెడ్ యునైటెడ్ హాస్పటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 220 మందికి పరీక్షలు నిర్వహించారు. 35 మంది కిమ్స్ వైద్య బృందం, పీహెచ్‌సీ వైద్యాధికారులు సుప్రజ, శ్రీవాసవి సేవలందించారు. గ్లోబల్ ఫౌండేషన్ కన్వీనర్ రుద్రరాజు రమేష్‌రాజు, సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మనోధైర్యాన్ని వీడొద్దు

సరకులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జానకిరామ్

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: మనో ధైర్యాన్ని వీడకుండా అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ సూచించారు. పట్టణంలోని వలంధరరేవులో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మదర్ థెరిస్సా దివ్యాంగుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిక్కాల వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు బియ్యం, నిత్యావసర సరకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. పీఎన్ఎస్ ట్రస్టు ఛైర్మన్ బొల్లా సతీశ్‌కుమార్, సభ్యులు కొల్లాటి నాగరాజు, కడలి ఏసు, ఉందుర్తి రాబర్ట్, గుత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదరిద్దాం

మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ కార్యదర్శి ప్రకాశ్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: దివ్యాంగులపై ప్రతి ఒక్కరూ ఆదరణ చూపాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్నా ప్రకాశ్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రుస్తుంబాద పంచాయతీ కార్యాలయంలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో దివ్యాంగులకు సకాలంలో సదరం ధ్రువపత్రాలు అందజేసి వారికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలన్నారు. దివ్యాంగులకు అర్హత ఉండి ఎలాంటి ప్రభుత్వ సాయం అందకపోతే కోర్టు ప్రాంగణంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్జీ చేసుకునే సదుపాయం ఉందని, అలాంటి వారికి తక్షణం న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. సర్పంచి బందెల భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు చల్లా దానయ్య నాయుడు, ప్యానల్ న్యాయవాదులు నక్కా ఆనందబాబు, కె.శిరీష పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కొత్తపల్లి

నరసాపురం, న్యూస్‌టుడే: కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల పర్యటకు వచ్చిన ముఖ్యమంత్రిని సుబ్బారాయుడు మర్యాదపూర్వకంగా కలిసి కండువా కప్పారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

పంట కోత ప్రయోగాలతో మేలు

పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: పంట కోతల ప్రయోగాలతో రైతులకు మేలు జరుగుతోందని ఏఎస్‌వో ఎస్.దుర్గా సాయి అన్నారు. బుధవారం పెనుగొండలో నిర్వహించిన పంట కోత ప్రయోగాలను ఏఎస్‌వో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉన్న గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని 4 చోట్ల పంట కోత ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా ఎకరాకు 30- 32 బస్తాల దిగుబడి వచ్చినట్లు అంచనా వేశామన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రదర్శనలో పెనుమదం పాఠశాల విద్యార్థులు, అధికారులు

పోడూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలలో అనేక అనర్థాలు ఎదురవుతాయని ఐసీడీఎస్ అధికారిణి నాగరత్నం పేర్కొన్నారు. పెనుమదం, గుమ్మలూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సులు, ప్రదర్శనలు నిర్వహించారు. సంస్థాగత సేవల రక్షణ అధికారిణి మమతశ్రీ మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. కిశోర బాలికలు శుభ్రతను పాటించాలని, ఎవరైనా లైంగిక వేధింపులకు గురి చేస్తే 1098 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

ప్రదర్శనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని అధ్యాపకులు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్-2 వాలంటీర్లు సీతారాంపురం సౌత్ గ్రామంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ స్థానంలో వస్త్ర సంచులు వాడాలని సూచించారు. అనంతరం యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యశాల నిర్వహించారు. కళాశాల పాలకవర్గ ఛైర్మన్ కేవీ సత్యనారాయణ, కోశాధికారి కేవీ స్వామి, పాలకవర్గ సభ్యుడు శ్రీహరి, ప్రిన్సిపల్ ఎస్. సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

పి.గన్నవరం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. పెనుగొండ మండలం రాజుగూడేనికి చెందిన గంగోలు ఫణి(41) కుటుంబంతో సహా పదేళ్లుగా పి.గన్నవరం మండలం బెల్లంపూడిలో నివాసం ఉంటున్నాడు. నవంబరు 26న డాబా మెట్లపై నుంచి దిగుతూ పడిపోయాడు. తలకు గాయం కావడంతో స్థానిక వైద్యుడితో వైద్యం చేయించుకున్నాడు. అనంతరం పి.గన్నవరం సామాజిక ఆసుపత్రి, అక్కడి నుంచి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఫణి భార్య మరియమ్మ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

మొగల్తూరు వద్ద జాతీయ రహదారిపై పనిచేయని వీధి దీపాలు

వాహనం వస్తేనే వెలుగులు

మొగల్తూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై రాత్రి వేళ కాలినడకన, సైకిళ్లపై ప్రయాణించే ప్రజలు వెలుగుల కోసం వాహనాలు వచ్చే వరకు వేచి చూడాల్సి వస్తోంది. జిల్లాలో 216వ నంబరు జాతీయ రహదారిపై పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడంలేదు. చించినాడ నుంచి లోసరి వరకు 42 కిలోమీటర్ల మేర ఉన్న జాతీయ రహదారి వెంబడి గ్రామాలు, నరసాపురం పట్టణ పరిధిలో గతంలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ సక్రమంగా లేదు. దీంతో రాత్రి వేళ రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ మచిలీపట్నం ప్రాజెక్టు ఏఈ వెంకటరమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే మరమ్మతులు చేయించేలా చర్యలు చేపడతామన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలకు విజయకేతనం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం లంకలకోడేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్తు ఆధ్వర్యంలో రూపొందించిన విజయకేతనం పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కె.రాజశేఖర్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

పుస్తకాలతో విద్యార్థులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో యలమంచిలి మండలం అడవిపాలెంలో వారం రోజుల పాటు నిర్వహించిన జాతీయ సేవాశిబిరం బుధవారంతో ముగిసింది. ముగింపు వేడుకల్లో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు సేవాశిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించడం అభినందనీయమన్నారు. స్థానిక నాయకుడు చెరుకూరి అంజిబాబు, అధ్యాపకులు ఎం.రామకృష్ణ, వి.విజయలక్ష్మి, బి.వెంకటస్వామి పాల్గొన్నారు.

బహుమతులతో విజేతల బృందచిత్రం

ప్రజాప్రతినిధులను వేధిస్తే సహించం: వైకాపా

కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగనాథరాజు, నాయకులు

పోడూరు, న్యూస్‌టుడే: వైకాపాకు చెందిన ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను అధికారులు విచారణ పేరిట వేధిస్తే సహించబోమని ఆ పార్టీ ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకువాడ శ్రీరంగనాథరాజు పేర్కొన్నారు. తూర్పుపాలెంలోని వైకాపా కార్యాలయం వద్ద ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, నాయకులు కర్రి వేణుబాబు, వాసురెడ్డి, చిన్నం ఏడుకొండలు, సుంకర సీతారామ్, పోతుమూడి రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై దాణా

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా పంపిణీ కార్యక్రమాన్ని పాలకొల్లు ప్రాంతీయ పశు వైద్యశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. వైద్యాధికారి జి.సత్యనారాయణ, తెదేపా పట్టణ నాయకులు పాల్గొని పలువురి రైతులకు దాణా అందజేశారు. వైద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ వైద్యశాలకు 4 టన్నుల దాణా కేటాయించగా పట్టణ పరిధిలో 40 మంది పశు పోషకులకు అందజేసినట్లు తెలిపారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల విజయవంతానికి పిలుపు

గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న సీఐ ఆదిప్రసాద్ తదితరులు

తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు ఈనెల 12, 13, 14 తేదీల్లో తిరుపతి పట్టణంలో నిర్వహిస్తారని సంఘ జిల్లా జాయింట్ కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. 47వ జిల్లా సభలు తాడేపల్లిగూడెంలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రాలను తాడేపల్లిగూడెం పట్టణ సి.ఐ బి.ఆదిప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గణేష్, గౌతమ్, కార్యదర్శి తాడికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఖర్చు తగ్గించుకోవాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకుంటేనే అధికాదాయాన్ని పొందగలుగుతారని వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు అన్నారు. రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమాలను మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం నిర్వహించారు. ఇరగవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దాళ్వా పంటకు సన్న రకాలను పండించాలన్నారు. యూరియా, పురుగుమందుల వాడకం తగ్గించి నాణ్యమైన దిగుబడి సాధించాలన్నారు. పంట బోదెలు శుభ్రం చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతన్నా మీకోసం యాప్‌ను 2200 మంది రైతుల చరవాణుల్లో డౌన్‌లోడ్ చేశామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం కడకట్ల రామాలయం వీధిలోని మురుగు బోదెలో వ్యర్థాలు పేరుకుని నీరు నిల్వ ఉంటోంది. - గోపి, స్థానికుడు

✔ చర్యలు చేపడతాం. -సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? రామారావుపేటలోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి విషపురుగులకు నిలయంగా మారింది. -విజయ్, స్థానికుడు

✔ చర్యలు చేపడతాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

అధికారులతో సమీక్షిస్తున్న సత్యవతి

ఎక్కువ కేసుల రాజీకి కృషి

తణుకు, న్యూస్‌టుడే: ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయడానికి అధికారులు తమ వంతు కృషి చేయాలని తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి కోరారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, న్యాయవాదులతో ఆమె సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజీపడే క్రిమినల్, చెక్‌బౌన్స్, కుటుంబ తగాదాలు, ప్రీలిటిగేషన్, బ్యాంకు, టెలిఫోన్ బకాయి తదితర అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.కృష్ణ సత్యలత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి సాయిరాం పోతార్లంక, రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.కృష్ణవేణి, బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్ తాడి ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్ పాల్గొన్నారు.

రూ.లక్షలు వెచ్చించి.. వినియోగం మరిచి

నిరుపయోగంగా ఎంఆర్ఎఫ్ కేంద్రాలు

కడకట్ల సెంటరులో మొలిచిన పిచ్చిమొక్కలు

కడకట్ల, యాగర్లపల్లి (తాడేపల్లిగూడెం వన్ టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో చెత్త సమస్య పరిష్కారానికి నిర్మించిన ఎంఆర్ఎఫ్ కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. పట్టణంలో రోజూ 85 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా.. వాటిలో సుమారు 7 టన్నుల వరకు ఘన వ్యర్థాలు ఉంటాయి. వాటిని పట్టణానికి దూరంగా తరలించడం పెద్ద సమస్యగా మారింది. ఈ చెత్తను వేసేందుకు రూ.కోట్లు విలువ చేసే భూములను కేటాయించాల్సి వస్తోంది. పరిసర ప్రాంతాలు కలుషితమవుతున్నాయి. ఈ సమస్యను కొంత మేర పరిష్కరించేందుకు తాడేపల్లిగూడెం పట్టణంలో రెండు ఎంఆర్ఎఫ్(మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) కేంద్రాలను నిర్మించారు. వీటిని నిర్మించి ఐదేళ్లు గడుస్తున్నా ఇంకా వినియోగంలోకి తీసుకురాలేదు.

రూ.36 లక్షలు కేటాయింపు

పురపాలక సంఘంలో మూడు ఎం.ఆర్.ఎఫ్ కేంద్రాల నిర్మాణానికి రూ.36 లక్షలు కేటాయించారు. ఒకటి కడకట్ల, రెండోది యాగర్లపల్లి నూతన పైవంతెన కింద నిర్మించారు. మూడో కేంద్రాన్ని తాడేపల్లి చెరువు సమీపంలో నిర్మించేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టగా.. స్థానికుల నుంచి వ్యతిరేకత రావడంతో పనులు ముందుకు సాగలేదు. రెండు కేంద్రాలు పూర్తి చేసి అయిదేళ్లు కావస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేదు. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వాటి చుట్టూ తుప్పలు, డొంకలు పెరిగాయి. కేంద్రాలకు అమర్చిన రేకులు తుప్పు పట్టి ఊడిపోతున్నాయి.

ప్రారంభిస్తే ఆదాయ వనరే!

పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సేకరించిన వ్యర్థాలను ఎం.ఆర్.ఎఫ్ కేంద్రాలకు తరలిస్తారు. అక్కడ తడి, పొడి వ్యర్థాలను వేరు చేస్తారు. పొడి చెత్తలో ఉండే పేపర్, గ్లాస్, ప్లాస్టిక్, పాలిథిన్, ఇనుము వంటి పదార్థాలను వేరుచేసి ప్రత్యేక గదుల్లో భద్రపరుస్తారు. తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేసి బయట విక్రయించడం ద్వారా పురపాలక సంఘానికి ఆదాయ వనరుగా మారే అవకాశం ఉంది. వ్యర్థాలతో పాటు పట్టణంలో పాలిథిన్ సమస్య తీరుతుంది.

నిర్వహణకు చర్యలు

పట్టణంలో ఉన్న రెండు ఎంఆర్ఎఫ్ కేంద్రాల నిర్వహణకు చర్యలు చేపట్టాం. పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి వ్యర్థాల సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం. -ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

తణుకు, న్యూస్‌టుడే: తణుకు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్(హైదరాబాదు) సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ ఏపీ సేవాయజ్ఞం కోఆర్డినేటర్ చిట్టూరి సుజాత, జోన్ లయన్స్ జోన్ ఛైర్‌పర్సన్ కోసూరి పద్మావతి పేర్కొన్నారు. స్వర్ణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత చిట్టూరి సుజాత ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక లిటిల్ ప్యారడైజ్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ శిబిరాన్ని ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందన్నారు. 4 రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో తణుకు క్లబ్ అధ్యక్షుడు బూరుగుపల్లి వెంకట్‌రావు, కోశాధికారి గొరస దుర్గామహేష్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీనారాయణపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన(5 నెలల కాలానికి) స్కూల్ అసిస్టెంట్ సోషల్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అత్తిలి మండల ఎంఈవో1 రమేశ్ తెలిపారు. ఈనెల 5వ తేదీలోగా మండల విద్యాశాఖాధికారికి దరఖాస్తులు అందజేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.12,500 చొప్పున గౌరవ వేతనం అందజేస్తారని తెలిపారు.

ఆర్వోబీ భూ సేకరణకు సర్వే

సర్వే చేపడుతున్న అధికారులు

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆర్వోబీ భూ సేకరణ సర్వేలో భాగంగా పెంటపాడు మండలం ప్రత్తిపాడు, ఆరుగొలను గేటు, నవాబుపాలెం గేటు ప్రాంతాలను బుధవారం రెవెన్యూ, రైల్వే, పురపాలక అధికారులు పరిశీలించారు. సర్వే చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో నూతన ఆర్వోబీ నిర్మాణానికి ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఎంత మేరకు అందుబాటులో ఉన్నాయో లెక్క తేల్చనున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో వారంతా సమావేశమయ్యారు. కార్యక్రమంలో పెంటపాడు మండల సర్వేయర్ దీప్తి లాస్య, గ్రామ సర్వేయర్లు, కె.నవీన్, హేమంత్, జి.హేమంత్, పావని, రెవెన్యూ అధికారి వైవీ మంగరాజు, మండల ల్యాండ్ సర్వే అధికారి చక్రవర్తి, తాడేపల్లిగూడెం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రౌతు రామకృష్ణ పాల్గొన్నారు.

ఉపన్యసించి.. విజేతలుగా నిలిచి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

తణుకు: విజేతలతో ఉపాధ్యాయులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తణుకు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యూఎన్ఎస్.భార్గవ్, సీహెచ్.సుమలత, ఎస్‌కే.సమీరా వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.కామేశ్వరి, ఎన్.జానకి పాల్గొన్నారు.

★ తణుకు మండలం వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో వి.గీతిక, టి.షణ్ముఖశ్రీ వైష్ణవి, పి.సాయి స్వరూప వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు జి.రాధాకృష్ణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వసుంధర, ఆర్.వి.ఎస్.సూర్యనారాయణ పాల్గొన్నారు.

వేల్పూరు పాఠశాలలో..

ముఖ్యమంత్రి సహాయనిధి.. పేదల పెన్నిధి

చెక్కులు అందజేసిన లబ్ధిదారులతో బాబ్జీ, నాయకులు

భాగ్యలక్ష్మిపేట, గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదలకు పెన్నిధిగా నిలుస్తుందని ఏపీ భవన నిర్మాణ, ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. భాగ్యలక్ష్మిపేటలోని తెదేపా విడిది కార్యాలయంలో బుధవారం ఆయన నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. 32 మందికి రూ.20,85,381 విలువైన చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ★ ఆరోగ్యశ్రీ వర్తించని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని భాజపా నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ అన్నారు. ఆయన బుధవారం నాయకులతో కలిసి గణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విడిది కార్యాలయం వద్ద రూ.30 లక్షలు విలువగల చెక్కులను పేదలకు అందించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక చెక్కులు పంపిణీ చేసిన బొలిశెట్టి శ్రీనివాస్‌ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు పుల్లా బాబీ, కాశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలో ఈనెల 1న జరిగిన హిందూ సమ్మేళనం విజయవంతమవడంతో భాజపా నాయకుడు గట్టిం మాణిక్యాలరావు గణేష్ నగర్‌లోని గణపతి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ శాఖ సభ్యులు ముత్తా రామారావు, పేరూరి బాలకాశియ్య, పి.ఆర్.కుమార్, దుర్గారావు, ఎల్.ఎస్.ఎన్.గట్టిం సింధు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫ్రైడే డ్రైడే

తణుకు, న్యూస్‌టుడే: వారం రోజులుపైబడి కదలకుండా ఉన్న నీటి నిల్వలు దోమపుట్టుకకు స్థావరాలని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 9, 10 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఫ్రైడే డ్రైడేపై ప్రజలకు ఉన్న అవగాహనను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బేబీ, వార్డ్ హెల్త్ సెక్రెటరీ సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న వెంకటేశ్వరరావు

ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమబోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ఆయనతో కలిసి 'రైతన్న మీకోసం' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.

సత్వర సేవలందించాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలకు సత్వర సేవలందించాలని ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కార్యదర్శులతో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప ఎంపీడీవో వి.వెంకట నారాయణను కార్యదర్శులకు పరిచయం చేశారు.

అలరించిన సంగీత విభావరి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సుబ్బారాయుడి షష్ఠి పందిరిలో ఏర్పాటు చేసిన పలు రకాల దుకాణాల వద్ద బుధవారం భక్తులు ఉత్సాహంగా విక్రయాలు చేశారు. కళావేదికపై మ్యాజిక్ షో, వెంకీ ఆర్కెస్ట్రా ఆహూతులను అలరించాయి.

పాక్షికంగా కూలిన రెయిలింగ్

అదుపు తప్పితే అంతే

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణం నుంచి కొమరవరం వెళ్లే ప్రధాన రహదారిలో పశువుల వైద్యశాల సమీపంలో పిల్ల కాలువపై ఉన్న వంతెన రెయిలింగ్ కొంతమేర కూలిపోయింది. తణుకు పట్టణం, కొమరవరం, వేల్పూర్ రోడ్డుకు వెళ్లే ప్రధాన కూడలి కావడంతో నిత్యం అనేకమంది ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదకరమైన మలుపు ఉండటం, రెయిలింగ్ ధ్వంసం కావడంతో చోదకులు ఈ మార్గంలో వెళ్లేందుకు భయపడుతున్నారు. గతంలో కొన్ని వాహనాలు అదుపు తప్పి కాలువలో పడిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. రెయిలింగ్ మరమ్మతు చర్యలు చేపడతామని ర.భ శాఖ ఏఈ యశ్వంత్ తెలిపారు.

ఏళ్లుగా.. అలంకారప్రాయంగా

వృథాగా ఫైబర్ నెట్ పరికరాలు

తణుకు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు అందజేసిన ఫైబర్ నెట్ పరికరాలు నేడు నిరుపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంతాలకు అంతర్జాల సేవలు అందించి సాంకేతికతను చేరువ చేసేందుకు వైకాపా ప్రభుత్వం మూడేళ్ల కిందట ఏపీ ఫైబర్ సామగ్రిని ప్రతి పంచాయతీకి అందించింది. దీంతో ప్రభుత్వ పథకాలు, ఆన్‌లైన్ ప్రక్రియ పనులు వేగవంతమవుతాయని అంతా భావించారు. ఏళ్లు గడుస్తున్నా వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో మూలకు చేరాయి.

అందుబాటులోకి వస్తే మేలు

ప్రతి సచివాలయం ద్వారా 500 రకాలు సేవలు అందించాల్సి ఉండగా అంతర్జాల సదుపాయం అరకొరగా ఉండటంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీల్లో నెట్ వర్క్ సమస్యలు వేధిస్తుండటంతో సిబ్బంది హాట్ స్పాట్ ద్వారా చరవాణుల్లో అంతర్జాల సౌకర్యాన్ని వినియోగించాల్సి వస్తోంది. అసలే పంచాయతీల్లో నిధులు లేక ఇబ్బందులు పడుతుంటే అంతర్జాలానికి అదనపు ఖర్చు భారంగా మారుతోందని సిబ్బంది వాపోతున్నారు. ఫైబర్ నెట్ సేవలు అందుబాటులోకి తీసుకువస్తే ఆయ పంచాయతీలకు మేలు చేకూరుతుందని అధికారులు చెబుతున్నారు.

రూ.లక్షలు వృథా..

అంతర్జాలం కనెక్షన్ ఇచ్చేందుకు ఏపీ ఫైబర్ డెల్టా పేరుతో ఆప్టికల్ లైన్ టెర్మినల్ (ఒఎల్‌టీ) పరికరాన్ని పంచాయతీలకు అందజేశారు. ఇందుకోసం తణుకు నియోజకవర్గంలో మొత్తం 48 పంచాయతీలకు రూ.72 లక్షలు వెచ్చించారు. ఏళ్ల తరబడి వాటిని ఉపయోగించకపోవడంతో పనిచేయకపోవచ్చని చెబుతున్నారు. దీంతో రూ.లక్షల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది.

ఇరగవరంలో మూలకు చేరిన ఫైబర్‌నెట్ పరికరం

కరపత్రాలను చూపుతున్న నాయకులు

6, 7 తేదీల్లో లిబరేషన్ రాష్ట్ర మహాసభలు

తణుకు, న్యూస్‌టుడే: కడపలో ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహించే సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ తొమ్మిదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకుడు టి.అప్పలస్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని దువ్వలో బుధవారం పార్టీ మహాసభల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకట నరసింహ, ప్రసాద్, లాల్, నవీన్, శ్రీరాముల వెంకటేష్, బషీర్ పాల్గొన్నారు.

కమిషనర్ వార్డు పర్యటన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు సిబ్బందితో కలిసి బుధవారం 18వ వార్డులో పర్యటించారు. స్థానికులు, కూటమి నాయకులతోనూ మాట్లాడి అక్కడి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ 18వ వార్డులో కచ్చా, శాశ్వత డ్రెయిన్లు, రోడ్లు లేక ప్రజలు చాలా ఏళ్ల నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ఎస్.వి.ఆర్.సర్కిల్ వద్ద ఫుడ్‌కోర్టులు తొలగించి ఆ ప్రాంతంలో షెడ్లు నిర్మించి వ్యాపారులకు అద్దెకు ఇస్తామని తెలిపారు. సర్కిల్ ప్రక్కన 'ఐలవ్ తాడేపల్లిగూడెం' అనే బోర్డులు ఏర్పాటు చేస్తామని, కె.ఎన్.రోడ్డులో వున్న జిల్లాపరిషత్ హైస్కూలు గోడ దగ్గర కూడా సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈయనతో పాటు టౌన్‌ప్లానింగ్ అధికారి జగదీష్, మున్సిపల్ సిబ్బంది, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మెగా పేరెంట్స్ సమావేశం

మాట్లాడుతున్న ఎంపీడీవో రాంప్రసాద్

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 5న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పెంటపాడు ఎంపీడీవో రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎంఈవో-1 ఎం.శ్రీనివాస్, ఎంఈవో-2రామకృష్ణలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల పురోగతిని వారి తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో మెరుగైన సేవలందించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు వాసురాజు, చిట్టెమ్మ, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

మాట్లాడుతున్న బేబీ

మారంపల్లి, మోదుగగుంట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: బాల్యవివాహాలు అనర్థాన్ని తెచ్చిపెడతాయని తాడేపల్లిగూడెం మండల సూపర్‌వైజర్లు కె.శ్రీదేవి, బేబీ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల్య వివాహ ముక్తభారత్ 100 రోజుల కార్యక్రమాన్ని మండలంలోని మారంపల్లి, మోదుగగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా బాల్య వివాహాలు చేసుకోరాదని సూచించారు. బాలికలు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీవీ సత్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ శుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

హౌసింగ్‌బోర్డు కూడలి(తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డు కూడలిలో బస్‌షెల్టర్, మురుగుబోదె వ్యర్థాలతో నిండిపోవడంతో డిసెంబరు 2న 'ఇది బస్ షెల్టరా' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం మున్సిపల్ శానిటరీ సిబ్బంది మురుగుబోదెలో వ్యర్థాలను తొలగించి, బస్‌షెల్టర్‌ను శుభ్రం చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆకుతీగపాడు గ్రామానికి చెందిన కొల్నాటి శ్రీదేవి(46) వృత్తి పరంగా హైదరాబాదులో నివసిస్తున్నారు. ఈ క్రమంలో పింఛను సొమ్ములు తీసుకునేందుకు స్వగ్రామం వచ్చారు. ఈ నెల ఒకటో తేదీన ఆమె ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పెంటపాడు ఎస్‌టీవీఎన్ పాఠశాల సమీపంలో జారిపోతున్న చెప్పును సరిచేసుకునే క్రమంలో ముందుకు పడిపోయారు. ఈ ఘటనలో ఆమె తలకు బలమైన గాయమైంది. తొలుత తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరుడు నాగసత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రాజేంద్ర బుధవారం తెలిపారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిలిచిన సేవలు

ఇబ్బందులు పడిన కక్షిదారులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తడంతో ఆరుగంటల పాటు సేవలు నిలిచిపోయాయి. కక్షిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయానికి అంతర్జాలం సేవలు నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. ఉదయం 10 గంటలకు స్లాట్ బుక్‌చేసుకున్న కక్షిదారులు సాయంత్రం నాలుగు గంటల వరకు వేచి చూడాల్సి వచ్చింది. అప్పటికి సాంకేతిక సమస్యను సిబ్బంది సరిచేయడంతో కక్షిదారులు ఊపిరిపీల్చుకున్నారు. సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.

శోభాయమానంగా తెప్పోత్సవం

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి(నాగమ్మ తల్లి) షష్ఠి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయం పక్కనున్న చెరువులో బుధవారం రాత్రి శోభాయమానంగా తెప్పోత్సవం నిర్వహించారు. విద్యుద్దీపాలతో అలంకరించిన హంస వాహనంపై నాగమ్మ ఆశీనులై జలవిహారం చేశారు. ఉదయం అశ్వరథంపై అమ్మవారిని ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు నాగమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

వైభవంగా హనుమద్ వ్రతం

తాడేపల్లిగూడెం: పూజల్లో పాల్గొన్న భక్తులు

తాడేపల్లిగూడెం అర్బన్, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రామచంద్రరావుపేటలో శ్రీకృష్ణ ధ్యానయోగ మందిరంలో హనమద్ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇవటూరి శశికాంత్ శర్మ భక్తులతో వ్రతాలు చేయించారు. కార్యక్రమంలో మేడపాటి సత్తిరెడ్డి, కోడె సాయిబాలాజీ, కొప్పిశెట్టి శ్రీరామచంద్రమూర్తి భక్తులు పాల్గొన్నారు. కార్యదర్శి ఇందుకూరి మోహనరావు, అధ్యక్షులు నాగమోహనరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ● స్థానిక హౌసింగ్‌బోర్డు కూడలిలో సువర్చలా సుందర అభయాంజనేయస్వామి ఆలయంలో బుధవారం వేదపండితులు హనుమద్వ్రతం వైభవంగా నిర్వహించారు. తాడి రామకృష్ణారెడ్డి దంపతులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వ్రతాలు ఆచరించారు. కార్యదర్శి ఆకుల నరసింహమూర్తి భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించారు. ● పెంటపాడు మండలం అలంపురం, యానాలపల్లి, పరిమెళ్ల గ్రామాల్లో హనుమద్ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ● అత్తిలి బస్టాండు కూడలి నుంచి పెద్దవంతెనకు వెళ్లే మార్గంలో కొలువైన పంచముఖ ఆంజనేయుడికి హనుమద్ వ్రతం ఆలయ అర్చకులు వాడపల్లి రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని తమలపాకులు, రకరకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరణ చేశారు.

అత్తిలి: పంచముఖ ఆంజనేయస్వామి

5 నుంచి రక్షణ మహోత్సవాలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెంలోని కొండయ్య చెరువు ఏరియాలో వున్న ఫెయిత్ చర్చి ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు రక్షణ మహోత్సవాలు జరుగుతాయని సవల కన్వీనర్ సుష్మిత ఆనంద్ గెడ్డం బుధవారం తెలిపారు. తొలిరోజు సంస్థ వ్యవస్థాపకుడు బిషప్ జి.రక్షణానందం, జి.రూత్‌నీలం ప్రసంగిస్తారని, 6న విజయవాడ క్రైస్ట్ టెంపుల్ పాస్టర్ పాల్ ఇమ్మానుయేల్ పాల్గొంటారని, 7న బ్రదర్ అనిల్‌కుమార్ పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు.

దివ్యాంగులపై వివక్ష చూపొద్దు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పెంటపాడులోని భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంఈవో-1 శ్రీనివాస్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు తాడేపల్లిమోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల వివక్షత చూపవద్దన్నారు. ముందుగా కేకును కోసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయిని సాయి స్వరూప, సిబ్బంది సునీత, జయలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆటలపోటీలు.. తాడేపల్లిగూడెంఅర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో పేరిచర్ల ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు ఎస్.కె.బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పేరిచర్ల ఫౌండేషన్ దివ్యాంగ పిల్లలకు అనేక విధాలుగా సహాయం అందిస్తోందని కొనియాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్ జొన్నల సతీష్‌కుమార్, ఆకుల సతీష్ నాయుడు, మేకల మృత్యుంజయ ఫిజియోథెరపిస్టు అల్లు శ్రీకృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న మురళీకృష్ణంరాజు

పంట కోత ప్రయోగాలతో మేలు

పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: పంట కోతల ప్రయోగాలతో రైతులకు మేలు జరుగుతోందని ఏఎస్‌వో ఎస్.దుర్గాసాయి అన్నారు. బుధవారం పెనుగొండలో నిర్వహించిన పంట కోత ప్రయోగాలను ఏఎస్‌వో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉన్న గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని 4 చోట్ల పంట కోత ప్రయోగాలు చేస్తున్నట్లు చెప్పారు. వీటి ద్వారా ఎకరాకు 30- 32 బస్తాల దిగుబడి వచ్చినట్లు అంచనా వేశామన్నారు.

మహారాజశ్రీ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

డెటార్ ఐ.పి.నెం. 54/2025

బిట్వీన్:

వానపల్లి వీర్రాజు.. పిటిషనర్

మరియు

పరిమి వీరభద్రరావు మరియు 17 ఇతరులున్నూ ... రెస్పాండెంట్లు

పై శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా యావన్మందికీ తెలియజేయునది పై పిటిషనర్ తాను పిటిషనులో పేర్కొన్న యావత్తు రెస్పాండెంట్లపై తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై శ్రీ కోర్టు యందు డెటార్ ఐ.పి.నెం. 54/2025 దాఖలు జేసియున్నారు. సదరు వ్యాజ్యమును గూర్చి ఎవరికైనా ఎట్టి అభ్యంతరములున్నా ది. 7-1-2026 సం॥రం తేదీన ఉదయం 10.30 ని॥లకు పైన పేర్కొన్న శ్రీ కోర్టు వారి ఎదుట తాము స్వయముగా గాని లేదా వాది యొక్క న్యాయవాది ద్వారా గాని హాజరై వారి యొక్క అభ్యంతరములను తెలియపర్చుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు సదరు వ్యాజ్యము తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

సం/- **దూలం రత్నశేఖర్,** అడ్వకేట్

తాడేపల్లిగూడెం | తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా

3-12-2025 | ఫోన్ నెం: 96661 16658

(c) eenadu

ఎక్సైజ్‌శాఖలో పేలుతున్న మందుపాతర

నకిలీ వ్యవహారంలో 33కు చేరిన నిందితుల సంఖ్య

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- ములకలచెరువు: ములకలచెరువు నకిలీ మద్యం తయారీ బండారం బయటపడి సరిగ్గా రెండు నెలలు కావా.. 'మందుపాతరలా' పేలిన ఈ ఉదంతం ఇప్పటికే ఎన్నో మలుపులు తిరిగి దర్యాప్తు చేసే కొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇంటి దొంగలు ఒక్కొక్కరుగా బయటపడుతుండగా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వైకాపా మూలాలు వెలుగులోకి వచ్చి మాజీ మంత్రి జోగి రమేష్ సోదరులను కటకటాల పాల్జేసింది. ములకలచెరువు సీఐ హిమబిందు పాత్ర ఉందని కారణంతో ఆమెపై సస్పెన్షన్ వేటు పడింది. తాజాగా కానిస్టేబుల్ బాస్కర్ పాత్ర ఆధారాలతో సహా లభ్యం కాగా ఆయనా సస్పెన్షన్ గురయ్యారు. కేసులో జోగి రమేష్ సోదరులను చేర్చగా వారూ ఈ వ్యవహారంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. విచారణ కొనసాగే కొద్దీ పలువురి హస్తం ఉన్నట్లు బయటపడుతోంది. కలెక్టర్.. ఇతరత్రా సాంకేతిక ఆధారాలతో నిందితులు, వారికి అండగా నిలిచిన అధికార యంత్రాంగం, సిబ్బందిని గుర్తిస్తున్నారు. పరారీలో ఉన్న తెదేపా నుంచి తొలగించబడిన జయచంద్రారెడ్డి, ఆయన బావమర్ది గిరిధర్‌రెడ్డి, వారి అనుచరులు రాజేష్, అన్న రాసుల కోసం గాలింపు వేట కొనసాగుతోంది. కీలక నిందితుడు జనార్దన్‌రావును కస్టడీకి తీసుకుని విచారించే అవకాశం ఉంది. ఈ కేసులో మొదట 25 మంది నిందితుల జాబితా ఉండగా క్రమంగా 33కు చేరుకుంది. వీరిలో 29 మంది అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ పోలీసులు నలుగురిపై బదిలీ వేటు పడింది. ఏ-1 జనార్దన్‌రావు అనుచరుడు ఏ-2 కట్టా రాజు రాసిన డైరీ పుటలు తెరిచేకొద్దీ జాతకాలు బయటకొస్తున్నాయి.

రెండు జిల్లాలకు యూరియా వచ్చింది

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రబీ పంట కాలానికి సంబంధించి వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలకు అవసరమైన యూరియా బుధవారం కడప రైల్వేస్టేషన్‌కు ర్యాక్‌లో వచ్చింది. ఈ నిల్వలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. కడపకు వచ్చిన 700 టన్నుల్లో 400 ప్రైవేట్ డీలర్లకు, 300 మార్క్‌ఫెడ్‌కు, అన్నమయ్య జిల్లాకు వచ్చిన 600 టన్నుల్లో 250 ప్రైవేట్ డీలర్లకు, 350 మార్క్‌ఫెడ్‌కు పంపినట్లు అధికారులు తెలిపారు.

మిన్నంటిన శరణు ఘోష



వేంపల్లె, న్యూస్‌టుడే: అయ్యప్ప శరణు ఘోషతో వేంపల్లె బుధవారం మార్మోగింది. స్థానిక వాసవీ కల్యాణ మండపంలో అయ్యప్ప స్వామి మండల పూజ, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చేపట్టిన గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కళారూపాలు, డోలు వాయిద్యాలు, కోలాటం, నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి.

వెన్నుపోటు దారులు

ఇష్టారీతిన అనధికారిక వేగ నియంత్రికలు

తరచూ ప్రమాదాలు.. అనారోగ్య సమస్యలు

జిల్లాలో రహదారుల వివరాలు:
- జాతీయ : 308.9 కిలో మీటర్లు
- రాష్ట్ర : 864.2 కిలోమీటర్లు
- పంచాయతీరాజ్ : 10,167.9 కిలో మీటర్లు

'నిబంధనలకు విరుద్ధంగా వేగ నియంత్రికలు(స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటుతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తొలగించేలా లేదా ఐఆర్‌సీ(ఇండియన్ రోడ్ కాంగ్రెస్) ప్రమాణాలకు అనుగుణంగా సరిదిద్దేలా చర్యలు చేపట్టాలి' ఇవీ జాతీయ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు. నగర పంచాయతీ, మున్సిపాలిటీ, నగర పాలక ప్రాంతాల్లో అనుమతి లేని స్పీడ్ బ్రేకర్లతో వాహనదారులు తరచూ అవస్థలు పడుతున్నారు. పెద్ద పట్టణాల్లో ఇబ్బడిముబ్బడిగా వీటిని అనధికారికంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వాస్తవానికి వీటి ఏర్పాటులో నిబంధనలు పాటించాలి. ప్రతి స్పీడ్ బ్రేకర్ 3.7 మీటర్ల వెడల్పు, 0.10 మీటర్లు(10 సెంటీ మీటర్లు) ఎత్తు ఉండాలి. వాహనం పైకెక్కి దిగేటప్పుడు(బంప్) 17 మీటర్ల వ్యాసార్థం ఉండాలి. స్పష్టంగా కనిపించేలా తెలుపు, పసుపు రంగులు వేయాలి. ముందు వేగ నిరోధకం ఉందని సూచించే హెచ్చరిక బోర్డు 40 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ఈ విషయాలను పట్టించుకోవడం లేదు. **- న్యూస్‌టుడే, జమ్మలమడుగు, కడప నేరవార్తలు, మారుతీ నగర్, ప్రొద్దుటూరు**

నగరం/ పట్టణం : కడప	ప్రొద్దుటూరు	జమ్మలమడుగు
విస్తీర్ణం: 164 చదరపు కిలో మీటర్లు	7.125 చ.కి.మీ	4.64 చ.కి.మీ
జనాభా: 4.50 లక్షలు	2.50 లక్షలు	55,743
అన్ని వాహనాలు: 2.15 లక్షలు	1.20 లక్షలు(దాదాపు)	సుమారు 20 వేలు
అనధికారిక వేగ నియంత్రికలు: 750-800	సుమారు 950	సుమారు 200

వాహనాలు పాడవుతాయి

స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనాలు వేగంగా వెళ్లడం వల్ల త్వరగా దెబ్బతింటాయి. ఫోర్క్ సీల్ (హ్యాండిల్ వద్ద), షాక్ గేర్లు, ఆయిల్ సీల్ తదితర భాగాలు త్వరగా మరమ్మతులకు గురవుతాయి. పలువురు వాహనదారులు షాక్ గేర్లు దెబ్బతిన్నాయని వస్తున్నారు. ఒక్కసారి షాక్ గేర్లు మార్చాలంటే రూ.300 నుంచి రూ. 500 వరకు ఖర్చు వస్తుంది. **- షాబు, మెకానిక్, కడప**

వెన్ను నొప్పితో ఆసుపత్రికి వస్తున్నారు

వెన్నునొప్పితో బాధపడుతున్న వారికి స్పీడ్ బ్రేకర్లు చాలా ప్రమాదకరం. ప్రస్తుతం రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చే వారు ఎక్కువగా ఇదే సమస్య చెబుతున్నారు. అన్ని వయసుల వారికి ముఖ్యంగా మహిళలు, వృద్ధుల్లో వెన్నుపూస సంబంధ సమస్యలు తలెత్తుతాయి. అధిక వేగంతో స్పీడ్ బ్రేకర్స్ వద్ద అదుపు తప్పి గాయాలైన ట్రామా కేసులు కూడా రిమ్స్‌కు అధికంగా వస్తున్నాయి. **- డాక్టర్ మోహన్ సిద్ధార్థ, మధుసూదన్‌రెడ్డి, వైద్యులు**

హోరెత్తిన స్వాగత వేడుక

వైవీయూ (కడప), న్యూస్‌టుడే: యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ విద్యార్థుల స్వాగత వేడుక బుధవారం సందడిగా సాగింది. కొత్త వారికి స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ఆడిపాడారు. తొలుత ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తదితరులు మాట్లాడారు. విద్యార్థి దశలోనే నిర్దిష్ట లక్ష్యాలను ప్రణాళికాయుతంగా సాధించి ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఉద్బోధించారు.

నృత్యం చేస్తున్న ఎంబీఏ విద్యార్థినులు

6న జడ్పీ సర్వసభ్య సమావేశం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, డ్వామా, డీఆర్డీఏ, ఐసీడీఎస్, ఏపీఎస్‌పీడీసీఎల్, పీఆర్-ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, నీటిపారుదలశాఖ, పశుసంవర్ధక శాఖ, విద్యాశాఖలతో పాటు జడ్పీ ఛైర్మన్ అనుమతితో ఇతర అంశాలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని, జడ్పీటీసీ సభ్యులు, ఇతర ఆహ్వానితులు సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

వందేభారతం.. వచ్చేదెన్నటికో కడప గుమ్మం!



కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆరేళ్ల క్రితమే దేశంలో పరుగులు తీయడం ఆరంభించింది. గంటకు 130 కిలో మీటర్ల వేగంతో పయనించే ఈ సెమీ హైస్పీడ్ రైలు.. కడప పట్టాలపై ఎప్పుడు పరుగులు తీస్తుందా అని జిల్లా వాసులు ఎదురుచూస్తున్నారు.

ట్రయల్ రన్‌తో సరి

వందేభారత్‌ను రేణిగుంట నుంచి కడపకు ఆరు నెలల క్రితం ఒకసారి ట్రయల్ రన్ కోసం నడిపారు. దీంతో త్వరలోనే మన పట్టాలపై పరుగులు తీస్తుందని జిల్లా వాసులు ఆశించారు. అయితే ఇప్పటి వరకు ఇటుగా నడుపుతున్నట్లు రైల్వే అధికారులు స్పష్టం చేయలేదు. ఈ మార్గంలో 130 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా ట్రాక్ సామర్థ్యాన్ని మూడేళ్ల క్రితమే ఇంజినీరింగ్ అధికారులు మెరుగు పరిచారు. అయినా వందే భారత్ భాగ్యం లేకపోయింది.

కీలక మార్గం మరి

జిల్లాకు చెందిన చాలా మంది చదువు, ఉపాధి కోసం చెన్నై, హైదరాబాద్‌కు తరచూ వెళ్తుంటారు. కలియుగ దైవమైన వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు నిత్యం వందల మంది తరలి వెళ్తారు. సికింద్రాబాద్ నుంచి తిరుపతి / సికింద్రాబాద్-చెన్నైల మధ్య వందేభారత్ నడిపితే పెద్దసంఖ్యలో ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి కడప మీదుగా సికింద్రాబాద్-చెన్నై(740 కిలోమీటర్లు), సికింద్రాబాద్- తిరుపతి(625 కి.మీ)ల మధ్య ఒక వందే భారత్ రైలును నడపాలని జిల్లా వాసులు కోరుకుంటున్నారు. ఈ దిశగా పార్లమెంట్ సభ్యులు, రాజకీయ ప్రముఖులు కేంద్రంపై ఒత్తిడి తేవాల్సి ఉంది.

మధుసూదనుడు.. స్నేక్‌హితుడు

ఫోన్ చేస్తే.. పాములు పట్టేస్తారు

పామును చూడగానే చాలామంది ఆమడ దూరం పరిగెడతారు. హాని చేస్తుందేమోనని కొందరు చంపేస్తుంటారు. సింహాద్రిపురం మండలం బిదనంచెర్లకు చెందిన 'స్నేక్ క్యాచర్' మధుసూదన్‌రెడ్డి అందుకు పూర్తి భిన్నం. పాము వచ్చిందని ఒక్క ఫోన్ చేస్తే చాలు.. వెంటనే స్పందిస్తారు. ఏమాత్రం భయం, బెరుకు లేకుండా చాకచక్యంగా పట్టుకుంటారు. ఆ తర్వాత వాటిని సురక్షితంగా అడవుల్లో వదిలేస్తారు. 2019 నుంచి ఇప్పటి వరకు సుమారు వెయ్యికి పైగా ఇలా పట్టుకున్నారు. 'స్నేక్‌మ్యాన్' గానూ గుర్తింపు పొందారు. మధుసూదన్‌రెడ్డి పట్టుకున్న వాటిలో నాగపాము, కొండచిలువ, జెర్రిపోతు, రక్తపింజరి, కట్లపాములు, పూడుపాము, చెట్లపై ఉండే పచ్చారుపాము, పుట్టపింజరి, నీటిపాములు వంటి అనేక రకాలుండటం విశేషం. ఎక్కడైనా పాము ఉంటే వెంటనే తన చరవాణి నంబరు 9866660195కు సమాచారం ఇవ్వాలని మధుసూదన్‌రెడ్డి చెబుతారు. **- న్యూస్‌టుడే, కొండాపురం**

వీరి వీరి గుమ్మడి.. ఆ లబ్ధిదారులేరీ!

యాభై వేల రేషన్ కార్డులు వెనక్కి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చౌక దుకాణాల్లో అక్రమాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేసింది. వీటిని నవంబరు 30వ తేదీలోపు లబ్ధిదారులకు అందించాలని ఆదేశించింది. అందుకు అనుగుణంగా అధికారులు ప్రక్రియ చేపట్టారు. గడువు ముగిసే నాటికి జిల్లాలో యాభై వేలకు పైగా రేషన్ కార్డులు పంపిణీకి నోచుకోకుండా ఉండిపోయాయి. సంబంధిత లబ్ధిదారులు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. ఇవన్నీ ప్రస్తుతం స్మార్ట్‌కార్డులు ఆయా డీలర్లు, తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఉండిపోయాయి. వీటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది.

జిల్లాలో మొత్తం రేషన్‌కార్డులు: 5,73,675
పంపిణీకి నోచక మిగిలినవి: 52,267
డీలర్ల నుంచి పంపిణీ చేసినవి: 5,21,408

రెవెన్యూ డివిజన్	మొత్తం కార్డులు	పంపిణీకి నోచనవి
బద్వేలు	1,15,148	12,291
జమ్మలమడుగు	1,92,309	18,928
కడప	1,75,439	15,946
పులివెందుల	90,779	5,102

ఇష్టారీతిన మ్యాపింగ్‌తో సమస్యలు

గత వైకాపా పాలనలో సచివాలయాల పరిధిలోని వాలంటర్లతో రేషన్ కార్డుల మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టారు. ఇదే అదనుగా అనుకూలురకు అప్పనంగా కార్డులు మంజూరు చేయించారు. మ్యాపింగ్ ప్రక్రియను ఇష్టానురాజ్యంగా చేపట్టారు. కార్డును సమీపంలోని చౌకదుకాణంలో కాకుండా సుదూరానికి మార్చారు. దీంతో తమ కార్డు ఎక్కడుందో లబ్ధిదారులకు తెలియని పరిస్థితి నెలకొంది. ఇటువంటి వారిలో పలువురు తమ స్మార్ట్ కార్డులు తీసుకోలేకపోతున్నారు. మృతులవి కూడా కొన్ని తొలగించలేదు. దీంతో ఈ సమస్య తలెత్తింది.

గతినే మార్చే ఓ యువతా

లంకమలలో ఇన్ టు ద నేచర్ బృందం సభ్యులు

అట్లూరు, న్యూస్‌టుడే: లంకమల అభయారణ్యం జీవ వైవిధ్యంతో పాటు పుణ్య క్షేత్రాలకు నెలవు. ఆలయాలకు వచ్చే భక్తులు మొక్కులు తీర్చుకోవడంతో పాటు అక్కడే భోజనాలు, స్నానాలు ఆచరిస్తుంటారు. ఈ క్రమంలో అనేక వ్యర్థాలు పోగవుతున్నాయి. ఈ పరిస్థితిని కొందరు యువకులు గమనించారు. అడవి తల్లి ఒడి కాలుష్య కాసారంగా మారుతుండటంపై కలత చెందారు. ఎవరో వస్తారని ఎదురు చూడకుండా తామే స్వచ్ఛతకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకున్నారు. తొలుత పందొమ్మిది మంది 'ఇన్ టు ద నేచర్' పేరుతో జట్టు కట్టారు. కరోనా సమయం నుంచి అడవిలోని పుణ్యక్షేత్రాల వద్ద స్వచ్ఛతా పనులు తరచూ చేపడుతున్నారు. వీరి కృషిని చూసి మరికొందరు తోడయ్యారు. ప్రస్తుతం ఆ సంఖ్య వంద మందికి పైగా దాటింది.

కలిసి కదిలిన అధికారులు

కరోనా నుంచి ప్రారంభమైన స్వచ్ఛతా కార్యక్రమం అప్పటి బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణను ఆకర్షించింది. ఈ బృందంతో కలిసి 2023లో లంకమలలో వ్యర్థాలను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. 2024లో వీరికి అటవీ శాఖ అధికారులు కూడా తోడయ్యారు. బృందంతో పాటు కలిసి వెళ్లి ప్లాస్టిక్‌తో పాటు ఇతర వ్యర్థ పదార్థాలను తొలగిస్తున్నారు. ఆ తర్వాత ట్రాక్టర్ ద్వారా అటవీ ప్రాంతానికి దూరంగా తరలిస్తున్నారు. సీడ్ బాల్స్‌ను తయారు చేసి లంకమల అటవీ ప్రాంతంలో మొక్కలు లేని ప్రాంతాల్లో విత్తుతున్నారు. ఎన్నో అద్భుతాలకు దట్టమైన అడవులు నెలవులని.. వాటిని పరిరక్షించడం మా బాధ్యతగా తెలిపేందుకు ఈ సంకల్పానికి శ్రీకారం చుట్టినట్లు బృందంలోని వివేక్, అరణ్య శేఖర్, సునీల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కడప నాగిరెడ్డి, శివానందరెడ్డి తదితరులు తెలిపారు.

ట్రాక్టర్‌లో వ్యర్థాల తరలింపు

ఆంధ్రా ఊటీ.. పగలే చీకటి

బి.కొత్తకోట మండలం హార్సిలీహిల్స్‌లో ఎడతెరిపి లేకుండా మంచు కురుస్తుండడంతో పట్టపగలే చీకటి కమ్మేస్తోంది. ఈ హిల్ స్టేషన్ చేరడానికి మృత్యుమలుపులతో కూడిన పది కిలోమీటర్ల ఘాట్ రోడ్డుపై లైట్లు వేసుకుని డ్రైవర్లు రాకపోకలను సాగిస్తున్నారు. బుధవారం కొండపై నెలకొన్న వాతావరణ పరిస్థితులు ఊటీని తలపించాయి. తుపాను ప్రభావంతో ఈ ప్రాంతంలో దాదాపుగా సూర్యుడు కనుమరుగైపోయాడు. వణికించే చలిలో పర్యాటకులు ప్రకృతి అందాలను వీక్షిస్తున్నారు. **- న్యూస్‌టుడే, బి.కొత్తకోట**

ఓబులేసుకోనలో ఆగని భూ దందా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరు రెవెన్యూ గ్రామం వెంకటాయపల్లె శివారు ఓబులేసుకోన సమీపంలో అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఇక్కడ ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమిస్తున్నారు. వాటిలో ఏకంగా సౌర కంచె ఏర్పాటు చేస్తున్నారు. అయినా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. సర్వే సంఖ్య 89.74 ఎకరాలు, సర్వే నంబరు 661లో 1,778.23 ఎకరాలు ఉంది. రెవెన్యూ రికార్డుల్లో రాళ్ల గుట్ట, కొండగా నమోదైంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన కీలక నాయకులు ఇక్కడ అక్రమంగా పాగా వేశారు. ముళ్లపొదలు, కంప చెట్లను యంత్రాలతో తొలగించారు. అప్పట్లో అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా అడ్డుకోలేదు. దీంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోయారు. గొట్టపు బావులు తవ్వించి మోటార్లు అమర్చారు. బిందు సేద్యం పరికరాలను ఏర్పాటు చేసుకుని మామిడి, బత్తాయి, నిమ్మ పంటలు సాగు చేశారు. తాజాగా ఖాళీ స్థలాలను చెరబడుతున్నారు. గత రెండు రోజులుగా సౌర విద్యుత్తు కంచె ఏర్పాటు పనులు చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో కంచె అమర్చినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారని, తొలగిస్తామని తహసీల్దార్ డి.దామోదర్‌రెడ్డి తెలిపారు.

శతాబ్దానికి ఆమె ఒక్కరు

సిద్దవటం, న్యూస్‌టుడే: 1921వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు(శతాబ్దానికి పైగా) సిద్దవటం అటవీ శాఖలో మహిళా అధికారిణి ఎవరూ విధులు నిర్వహించలేదు. మొట్టమొదటిసారి ఓ మహిళ అటవీ అధికారిణిగా **కళావతి** విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతల్లో భాగంగా ఆమె ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు ఇరవై కేసులు నమోదు చేసి 25 మంది నిందితులను అరెస్టు చేశారు. సిద్దవటం రేంజ్ అటవీ ప్రాంతంలో మరుగున పడిన నాలుగో శతాబ్దపు పురాతన శాసనాలు, ఆదిమానవుల ఆవాసాలను వెలుగులోకి తెచ్చారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు. ఇదంతా ఆమె ఇతర ఉద్యోగాలు కాదని ఇష్టంతో వచ్చి చేస్తుండటం విశేషం.

- **ఇతర ఉద్యోగాలు కాదని...:** కళావతిది సత్యసాయిజిల్లా కనగానిపల్లె మండలం తూముచెర్ల. 2015లో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ ఎస్సై, కమ్యూనికేషన్ ఎస్సై, జైలర్, తపాలా శాఖలో సీజీఏ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కమ్యూనికేషన్ ఎస్సైగా విధుల్లో చేరి 2018 నుంచి 2021 వరకు పనిచేశారు. ఆమెకు ప్రకృతి, ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం కావడంతో అటవీ శాఖలో పని చేసేందుకు ఆసక్తి చూపేవారు. ఈ క్రమంలోనే ప్రకటన వెలువడటంతో పరీక్ష రాసి ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం 2023లో సిద్దవటంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. నాలుగు ఉద్యోగాలు వచ్చినప్పటికీ కాదని.. తనకు ఇష్టమైన అటవీ శాఖలో విధులు నిర్వహించడం ఆనందంగా ఉందంటారు కళావతి.

అలా.. అడవిని చుట్టొద్దాం

ఎకో టూరిజం ఏర్పాటుకు సన్నాహాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: ఎత్తైన వృక్షాలు పచ్చని తోరణాల్లా రా రమ్మని ఆహ్వానిస్తుంటాయి. లోయలు.. జలపాతాలు హృదయాన్ని మురిపిస్తాయి. పంచరంగుల పాలపిట్టల హొయలు.. చెంగు చెంగున గెంతే లేడి పిల్లల గంతులు.. కలివికోడి దాగుడు మూతలు లంకమల అభయారణ్యం సొంతం. అరుదైన వన్యప్రాణులకు పెట్టనికోటగా విరాజిల్లుతోంది. విలువైన వన సంపద కలిగి పచ్చదనంతో ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా అలరారుతోంది. ఇంతటి ప్రత్యేకతను సంతరించుకున్న సిద్దవటం లంకమల అడవులు ప్రకృతి ప్రేమికులను త్వరలో ఆహ్వానిస్తున్నాయి. ఆ దిశగా అటవీ శాఖ అధికారులు ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు. ఈ విషయమై డీఎఫ్‌వో వినీత్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ సంపద పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. అటవీ ప్రాంతాల్లో ఉన్న చారిత్రక సంపదపై అవగాహన కల్పించేందుకు ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. సౌకర్యాల కల్పనకు పర్యాటక శాఖ అధికారులతో చర్చిస్తున్నామని.. నిధులు మంజూరవ్వగానే పనులు చేపడుతామని తెలిపారు.

అడవి తల్లి.. వైవిధ్య ఒడి...

- లంకమల అభయారణ్య విస్తీర్ణం: 46,442.82 హెక్టార్లు
- సిద్దవటం రేంజ్: 26,392.75 హెక్టార్లు
- వన్యప్రాణులు: 24 రకాలు
- గడ్డిజాతి మొక్కలు: 109
- వృక్షజాతులు: 270
- పక్షులు: 113
- పాములు: 18
- ఔషధ మొక్కలు: 102

- ఎకో టూరిజం ఏర్పాటుకు అటవీ అధికారులు సిద్దవటం శివారులోని అటవీ చెక్‌పోస్ట్ పక్కన పార్కింగ్, కపర్థీశ్వర స్వామి, వనేశ్వరం, నిత్యపూజస్వామి కోవెల అటవీ ప్రాంతం పరిసరాల్లో జీపు సఫారీ, వాకింగ్ ట్రాక్, టెంట్ హౌస్, పిల్లల పార్క్, ట్రెక్కింగ్, బేస్‌క్యాంపుల వద్ద టెంట్ హౌస్, మరికొన్ని సౌకర్యాలకు ప్రతిపాదించారు.

లంకమలలో వన్యప్రాణులు

- ప్రముఖ శైవ క్షేత్రంగా ప్రసిద్ధినొందిన నిత్యపూజస్వామి కోవెల, కపర్థీశ్వర స్వామి, లంకమల్లేశ్వరస్వామి, వనేశ్వరం, గోపాలస్వామి ఆలయం, మరికొన్ని పురాతన కోవెలలు భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాయి.

- కోవెలల వద్ద జలపాతాలు కొండ పైనుంచి గుండా లోకి దూకుతూ కనువిందు చేస్తుంటాయి.



- గడ్డి జింకలు, పొద దుప్పులు, కొండ గొర్రెలు, అడవి కోళ్లు ఆకర్షిస్తాయి.

గర్వకారణం.. వారసత్వ ఉత్సవం

జనవరి 9 నుంచి కార్యక్రమాలు!

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట ఆరోసారి వారసత్వ ఉత్సవాలకు సిద్ధమైంది. జనవరి 9, 10, 11 తేదీల్లో వేడుకలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించినట్లు సమాచారం. ముందుగా జనవరి ఆరు నుంచి ఎనిమిదో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా శోభాయాత్రలు, ర్యాలీలు వంటి ప్రచారం చేపట్టాలని, ఆ తర్వాత ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకుగాను జాతీయ స్థాయిలో పేరొందిన సంగీత, నృత్య బృందాలను రప్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్సవాలకు సంబంధించి కలెక్టర్ శ్రీధర్ ఇప్పటికే గండికోటను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్సవాలు ఇప్పటికి అయిదుసార్లు(2015, 2017, 2018, 2019, 2020) సాగాయి. చంద్రబాబు హయాంలో నాలుగుసార్లు, జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఒకసారి వీటిని నిర్వహించారు.

(c) eenadu

పత్తికి తెగుళ్లు.. కర్షకులకు కన్నీళ్లు

ఈ ఏడాది పత్తి రైతులకు నష్టాలు తప్పడం లేదు. పంట వేసినప్పటి నుంచి సాగు నీరు రాక, జోర్లు ఎండిపోయి కష్టాలు పడ్డారు. ప్రస్తుతం పంట కోతకొచ్చే సమయంలో తెగుళ్లు సోకడంతో దిగుబడి రాక సాగు తొలగిస్తున్నారు. మైలవరం మండలం దుగ్గనపల్లి సమీపంలో ఓ రైతు నాలుగు ఎకరాల్లో పత్తి సాగుచేశారు. తెగుళ్లతో దిగుబడి రాదని భావించి తొలగించి ట్రాక్టర్‌తో తొలగించారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల్లో 1696 ఎకరాలు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. - న్యూస్‌టుడే, మైలవరం

పసిడిపురి... జాగ్రత్త మరి!

ఇటీవలి పరిణామాలపై ఉన్నతాధికారుల సమీక్ష

ఈనాడు, కడప : పసిడిపురిగా పేరుగాంచిన ప్రొద్దుటూరులో ఇటీవల జరిగిన పరిణామాలపై ఉన్నతాధికారులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరికలు చేశారు. ఈ విషయమై కలెక్టర్ శ్రీధర్, డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌లు ఇటీవల అంతర్గతంగా సమావేశమయ్యారు. వ్యాపారాల్లో ముంబయిని తలపించే ప్రొద్దుటూరు ద్వారా ఏపీతో పాటు పలు ప్రభుత్వ ప్రైవేట్ రాబడులు భారీగా వస్తున్నాయని గుర్తు చేసుకున్నారు. కేసుల విషయంలో దాపరికంతో వ్యవహరించడం, మఫ్టీ పోలీసులు బంగారం వ్యాపారిని అపహరించడం, ఆ తర్వాత పరిణామాలు సంచలనం కలిగించడంపైనా ప్రభుత్వం సైతం తీవ్రంగానే పరిగణించింది. ఈ నేపథ్యంలో బంగారం వ్యాపారిపై కేసు నమోదు చేసిన పక్షంలో చట్ట ప్రకారం అరెస్టు చేయకుండా అపహరణకు పరిస్థితులు దారితీయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇలాంటి వాతావరణం తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక పోలీసులను వారు హెచ్చరించారు. శాంతిభద్రతలు, ట్రాఫిక్, మార్కెటింగ్ సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. త్వరలో ఆచరణలో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ విషయమై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డితోనూ చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ నిర్ణయించారు.

భూమి చుట్టూ సమస్యలు

పరిష్కారానికి చర్యలు చేపట్టిన యంత్రాంగం

ఈనాడు, కడప: భూసమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందుకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చొరవ చూపారు. ముందుగా దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వాటిని గుర్తించారు. సదరు అర్జీదారులను ముందస్తుగా సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగాన్ని ఒక వేదిక పైకి తెచ్చారు. ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పేరిట కడప కలెక్టరేట్‌లో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయపరమైన ఇబ్బందులున్నవి మినహా మిగతా వాటికి పరిష్కారం చూపారు. అర్జీదారులతో పాటు అధికార యంత్రాంగానికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, బద్వేలు, జమ్మలమడుగు, కడప, పులివెందుల ఆర్డీవోలు చంద్రమోహన్, సాయిశ్రీ, జాన్ ఇర్విన్, చిన్నయ్య, జిల్లా సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు.

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

● రమణమ్మకు బ్రహ్మంగారి మఠం మండలం ఎగువ నేలటూరు. వంశపారంపర్యంగా సంక్రమించిన 13.91 ఎకరాల పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో లేకుండా రీసర్వేలో తొలగించారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారుల అలసత్వం బయటపడింది. వెంటనే సమస్య పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు.

● మైదుకూరు మండలం లింగాలదిన్నెపాడు చెందిన వి. చిన్నబాబయ్యకు ఆరెకరాల పొలం ఉంది. దారి లేకపోవడంతో కొన్నేళ్లుగా బీడుగా పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ స్పందించారు. వెంటనే దారి చూపాలని, పట్టించుకోకుంటే ఎలా అని తహసీల్దార్‌ను మందలించారు.

❖ అంగన్వాడీల్లో బాధపడుతున్న అయ్యవారయ్యది అట్లూరు మండలం మాడపూరు. ఇతనికి 1990లో నివాస స్థలం ఇవ్వగా ఇతరులు ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టకుండా అడ్డుకుంటున్నారు. సమస్య తెలుసుకున్న కలెక్టర్ పోలీసు రక్షణ కల్పించి గృహ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

రేపు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

ఈనాడు, కడప: జిల్లా వ్యాప్తంగా 'మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్' శుక్రవారం నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, దాతలు తరలిరావాలని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పిలుపునిచ్చారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సమస్యలు, ప్రవర్తన, క్రీడలు, కళలపై చర్చతో పాటు దాతలు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. కడపలోని తన కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. 'జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాల స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 1,967 పాఠశాలల్లో 1,29,177 మంది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొంటారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎక్కువగా హాజరవుతారు. ఈసారి తండ్రులు సైతం కలిసి రావాలని ఆహ్వానిస్తున్నాం. ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక అధికారి ప్రత్యేకంగా ఇస్తున్నాం' అని వివరించారు. కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్ పాల్గొన్నారు.

21న మైదుకూరులో యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు

కడప విద్య, న్యూస్‌టుడే: మైదుకూరు పట్టణంలో ఈ నెల 21వ తేదీన యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించనున్నామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడెం విజయకుమార్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. బోధనేతర కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను నిరంతరం భాగస్వాములను చేస్తూ బోధనకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు బాలాజీ, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

8న అప్రెంటిస్ మేళా

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కడప నగరంలోని ప్రభుత్వ డీఎల్‌టీసీ, ఐటీఐలో డిసెంబరు 8వ తేదీ ఉదయం 10 గంటలకు అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ మైనారిటీల ఐటీఐ ప్రిన్సిపల్ జ్ఞానకుమార్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు తమ పదో తరగతి మార్కుల జాబితా, ఐటీఐ మార్కుల జాబితా, ఐటీఐ ఎన్‌టీసీ సర్టిఫికెట్టు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా పుస్తకం, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు తీసుకుని తప్పక హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి అప్రెంటిస్ శిక్షణలో భాగంగా నెలకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు స్టైఫండ్‌గా కంపెనీ వారు చెల్లిస్తారన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఆందోళన

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట బుధవారం ఏపీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు రూ.20లకు పెంచాలన్నారు. కార్మికులు అతి తక్కువ వేతనంతో పిల్లలకు భోజనం వండి పెడుతున్నారన్నారు. 20 ఏళ్లుగా సేవలందించినా కార్మికులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు ఉండటం లేదన్నారు. అనంతరం డీఈవో షంషుద్దీన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గౌరవాధ్యక్షుడు చాంద్‌బాషా, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామాక్షమ్మ, సులోచనమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ఆలయ జీర్ణోద్ధరణ పనులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: తిరుమల తొలిగడప దేవుని కడపలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో ఆలయ జీర్ణోద్ధరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గర్భగుడి, గోపురం, అమ్మవారి ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనులు మూడు నెలలుగా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న మండపంలో బాలాలయం ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని ఆలయ అధికారులు వెల్లడించారు.

విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళ్లాలి

వైవీయూ, న్యూస్‌టుడే: కళాశాల ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని యోగివేమన విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ నూతన ఎంబీఏ విద్యార్థులకు సూచించారు. స్థానిక వైవీయూలో బుధవారం ఎంబీఏ శాఖలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం బిజినెస్ అండ్ మేనేజ్మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాస్, లా అండ్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ సుబ్బరాయుడు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారెడ్డి, బీవోఎస్ ఛైర్మన్ డాక్టర్ గంగయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

సందేశమిస్తున్న బిషప్ సంతోష్ ప్రసన్నరావు.. ప్రార్థనలు చేస్తున్న విశ్వాసులు

ముగిసిన సీఎస్ఐ చర్చి వార్షికోత్సవం

కలసపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పురాతన సీఎస్ఐ చర్చి 138వ వార్షికోత్సవం బుధవారంతో వైభవంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పురాతన చర్చిలో సామూహిక ప్రార్థనలు చేశారు. నంద్యాల డయాసిస్ బిషప్ కామనూరి సంతోష్ ప్రసన్నరావు సందేశమిచ్చారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోరుమామిళ్ల సీఐ హేమసుందర్‌రావు, ఎస్సై తిమోతి 200 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. వైద్యాధికారులు శైలజ, సాయితేజ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి సేవలు అందించారు.

తూకాల్లో మోసం చేస్తే కఠిన చర్యలు

స్పందనకు వందనం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: తూకాల్లో మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతలు శాఖ ఇన్‌స్పెక్టర్ పీఏఎం పరమేశ్వరకుమార్ హెచ్చరించారు. తూకాల్లో జరుగుతున్న మోసాలపై 'తూకాల తనిఖీల్లో తకరారు' అనే శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 2న కథనం ప్రచురితమైంది. దీనికి బుధవారం ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ స్పందించి ఎరువులు, రసాయన మందుల దుకాణాలు, కూరగాయల మార్కెట్లో తనిఖీలు నిర్వహించారు. మొత్తం 20 కేసులు నమోదు చేసి రూ.2,10,300 అపరాధ రుసుం విధించినట్లు వెల్లడించారు.

అధిక కేసుల పరిష్కారానికి చర్యలు

సమావేశమైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 13వ తేదీ నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని బుధవారం జిల్లాలోని అందరి న్యాయమూర్తులతో వర్చువల్ పద్ధతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కువ సంఖ్యతో కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని మండల న్యాయసేవా సమితి న్యాయమూర్తులతో పాటు కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

కాశినాయన ఆరాధనోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవాలకు ఏర్పాటు చేసిన ముఖద్వారం

కాశినాయన, న్యూస్‌టుడే: కాశిరెడ్డినాయన ఆరాధనోత్సవాలు జ్యోతి క్షేత్రంలో గురువారం ఘనంగా ప్రారంభకానున్నాయి. ఉత్సవాలకు వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు వివరించారు.

పోరుమామిళ్ల : కాశినాయన ఆరాధనోత్సవాలకు పోరుమామిళ్ల నుంచి జ్యోతి క్షేత్రానికి 25 బస్సులను ఏర్పాటు చేశామని మైదుకూరు డీఎం శ్రీలత తెలిపారు. పోరుమామిళ్ల నుంచి ఓబులాపురం మీదుగా జ్యోతి క్షేత్రానికి ఈ సర్వీసు ఏర్పాటు చేశామన్నారు. అలాగే బద్వేలు, మైదుకూరు, గిద్దలూరు, డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

షాట్‌పుట్ విసురుతున్న విభిన్న ప్రతిభావంతురాలు

విజేతకు జ్ఞాపిక అందిస్తున్న జడ్జి బాబాఫకృద్దీన్, డీఈవో షంషుద్దీన్ తదితరులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శంకరాపురంలోని అంధుల పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 500 మంది విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. వీరికి షాట్ పుట్, టగ్ ఆఫ్ వార్, 50 మీటర్ల పరుగు పోటీలు నిర్వహించారు. విభిన్న, టీజీ, సీనియర్ సిటిజన్ల సంక్షేమ అధికారి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పోటీలకు జడ్జి బాబాఫకృద్దీన్, డీఈవో షంషుద్దీన్, డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషా హాజరయ్యారు. అనంతరం క్రీడాపోటీల్లో విజేతలకు అతిథులు మెమెంటోలు అందించారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు

ప్రసంగిస్తున్న డైరెక్టర్

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని డైరెక్టర్ కుమారస్వామిగుప్తా అన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బుధవారం ఏర్పాటు చేసిన క్వాంటమ్ కంప్యూటింగ్ కార్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనుందని ఆయన చెప్పారు. ఈ కార్యశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ అంతర్జాలం ద్వారా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో దార్వాడ్ ఐఐటీ అధ్యాపకుడు అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మింగేసిన ఇద్దరు అధికారులు

ఈనాడు, కడప: బ్రహ్మంగారిమఠం మండలం దిరసవంచ గ్రామ సచివాలయ భవన నిర్మాణంలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలింది. ఈ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం అప్పట్లో మండల ఎంఈవోగా పని చేసి ప్రస్తుతం పోరుమామిళ్ల పీఆర్ ఏఈగా పని చేస్తున్న జి.ప్రతాప్‌రావు, అప్పట్లో డీఈఈగా పని చేసి ఎస్ఈగా ఉద్యోగ విరమణ చేసిన వి.రామచంద్రారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఇద్దరు అధికారులపై సంయుక్తంగా శిక్షణాత్మక చర్యలు తీసుకుని నివేదిక అందించాలని సూచించింది. వీరిద్దరూ కలిసి నిర్మాణ పనులు చేయకనే చేసినట్లు కొలతలు నమోదు చేసి 2020-21లో రూ.10,16,921 మేర బిల్లు చెల్లించినట్లు విచారణలో తేలింది. రామచంద్రారెడ్డి పాత్రను ప్రముఖంగా బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రస్తావించింది.

6వ తేదీ నుంచి సీపీబ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలు

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సీపీబ్రౌన్ వర్ధంతిని పురస్కరించుకుని 6వ తేదీ నుంచి 12 వరకు వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పద్మల పర్యవేక్షణలో బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తామని ఆమె తెలిపారు.

OFFICE OF THE SUPERINTENDENT, GOVT. GENERAL HOSPITAL, KADAPA

Rc. No. 2154/G1/GGH/KDP/2021, Dated: 03-12-2025

TENDER NOTIFICATION

Sealed Tenders are invited from the Medical Agencies in the State for supply of Drugs and Medicines, Surgical Disposables and Lab items and also Ortho Implants through the local purchase for use in Govt. General Hospital, Kadapa for a period of two years.

The Tender forms and list of items along with terms and conditions can be obtained from the office of the Superintendent, Govt. General Hospital, Kadapa on payment of **Rs.5000.00** by way of **Demand Draft** taken in any Nationalized Bank payable at Kadapa in favour of the **Convenor, HDS, Govt. General Hospital, Kadapa** in person on any working day from 10.30 AM to 5.00 PM.

Date of issue of Tender forms	: 04-12-2025 to 20-12-2025
Date of Receipt of Tender forms	: 04-12-2025
Last date for submission of Tenders	: 20-12-2025 upto 5 P.M.
Opening of Tenders	: 22-12-2025

Sd/- ADDL. DME/ SUPERINTENDENT, GOVT. GENERAL HOSPITAL, KADAPA.

Sd/- JOINT COLLECTOR/ CHAIRMAN, DISTRICT PURCHASE COMMITTEE, KADAPA.

పీహెచ్‌సీ స్వీపర్ ఆత్మహత్యాయత్నం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మోరగుడి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం వివాదం చోటుచేసుకుంది. ఆరోగ్య కేంద్రంలో స్వీపర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సుజాతకు వైద్యురాలు తస్మియా సెలవులు ఇవ్వలేదని, దీనిపై వీరిద్దరి మధ్య గొడవ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం సుజాత ఆసుపత్రి హాజరు పట్టికను జిరాక్స్ తీసుకునేందుకు బయటకు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వైద్యురాలు తస్మియా సుజాతను మందలించారు. దీంతో సుజాత మనస్తాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ఆమెపై నీరు చల్లారు. విషయం తెలుసుకున్న సుజాత భర్త గోపాల్‌దాసు, బంధువులు ఆసుపత్రికి వచ్చి సిబ్బందిపై దాడి చేశారు. విధి నిర్వహణలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్‌పై దాడి చేశారు. ఈ విషయమై వైద్యురాలు తస్మియా పోలీసులు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో సిద్దవటం వాసి దుర్మరణం

సిద్దవటం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా చెర్లోపల్లిలోని జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్దవటం మండలం కమ్మపాలేనికి చెందిన ఒకరు దుర్మరణం చెందారు. సిద్దవటం మండలం జంగాలపల్లె పరిధిలోని కమ్మపాలేనికి చెందిన **వేలూరు శ్రీనివాసులు(45)**కు భార్య కొండమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ క్రమంలో నెల రోజుల కిందట అయ్యప్ప మాల ధరించిన ఆయన మండలంలోని తోటి భక్తులతో కలిసి నవంబరు 28వ తేదీ కారులో శబరిమల వెళ్లారు. తిరిగి అదే వాహనంలో అందరితో కలిసి ఇంటికి బయలుదేరారు. మార్గ మధ్యలో చిత్తూరు జిల్లా చెర్లోపల్లి జాతీయ రహదారి వద్ద అల్పాహారం తినేందుకు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన మరో కారు ఆయన్ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఆయన మృతిని జీర్ణించుకోలేక భార్య, కుమారులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఆటోను ఢీకొన్న కారు

● పదిమంది కూలీలకు గాయాలు

బోల్తాపడిన ఆటో

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పురపాలకలోని గుంటూరు కొట్టాలు వద్ద జాతీయ రహదారిపై కూలీలు వెళ్లే ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో 10 మంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా సరస్వతీపేటకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. చాపాడు మండలంలో పొలం పనులకు వెళ్లిన కూలీలు ఖాజీపేట మీదుగా తిరిగి వస్తున్న సమయంలో గుంటూరు కొట్టాలు వద్ద కొందరు కూలీలు దిగారు. కొద్ది దూరం వెళ్లగానే వెనుకనే వస్తున్న కారు ఢీకొనడంతో ఆటో బోల్తాపడింది. సమాచారం తెలుసుకున్న సీఐ కె.రమణారెడ్డి, పురపాలక కమిషనర్ వై.రంగస్వామి సంఘటనా స్థలం చేరుకుని గాయపడిన కూలీలను ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. చీపాటి లక్ష్మీదేవి, చెన్నం లక్షుమ్మ, మూలె ఓబులమ్మ, మందిరెడ్డి నారాయణమ్మ, చాగంరెడ్డి వెంకటసుబ్బమ్మ, చాగంరెడ్డి నాగలక్షుమ్మ, బుజ్జమ్మ, ఆటో చోదకుడు రమణారెడ్డిలతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిని కడప రిమ్స్‌కు తరలించారు. మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సరికొత్తగా పంచాయతీరాజ్ వ్యవస్థ

నేడు డీఎల్‌డీవో నూతన కార్యాలయం ప్రారంభం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ వ్యవస్థలో లోపాలు సవరించడమే కాకుండా. . మెరుగైన పాలన అందించేందుకు నూతన అధ్యాయానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 77 డీఎల్‌డీవో కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ నెల 4వ తేదీన చిత్తూరు నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో కడప జడ్పీ ఆవరణలో ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది.

పంచాయతీరాజ్ శాఖలో మార్పులు

కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నారు. ఇకపై రెవెన్యూ శాఖలో డివిజనల్ స్థాయిలో ఆర్డీవోల మాదిరిగా డీఎల్‌డీవోలు కూడా అభివృద్ధి పథకాల అమలు పర్యవేక్షించనున్నారు. గత వైకాపా ప్రభుత్వం డీఎల్‌డీవో కార్యాలయాలకు కనీసం నిధులను కూడా కేటాయించేది కాదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకున్న మార్పుతో డివిజన్ స్థాయి వ్యవస్థ బలోపేతం కానుంది. ఉపాధి హామీ పథకం ఏపీడీ, డీఎల్‌పీవోలు కూడా డీఎల్‌డీవో పరిధిలో పని చేయనున్నారు. వీరికి 15 మంది సిబ్బందిని కేటాయించారు. దీంతో పాటు డీఎల్‌డీవోలకు సంపూర్ణ అధికారాలు, పర్యవేక్షణ ఆజమాయిషీ ఇవ్వడంతో అభివృద్ధి పథకాలు ప్రజలకు వేగంగా అందుతాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

బలోపేతం కానున్న పర్యవేక్షణ

మండల పరిషత్తు కార్యాలయాలపై పర్యవేక్షణ జడ్పీ సీఈవో, గ్రామ పంచాయతీలపై డీపీవో ఇన్నాళ్లు పర్యవేక్షించేవారు. అయితే పంచాయతీరాజ్ శాఖలో డివిజనల్ స్థాయిలో అధికారులు ఉండేవారు కాదు. దీంతో పర్యవేక్షణ కష్టమయ్యేది. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో జవాబుదారీతనం లోపించడంతో ప్రజలకు మెరుగైన సేవలు అందేవి కావు. ఈ శాఖలో లోపాలను ఎప్పటికప్పుడు గ్రహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖను పటిష్ఠం చేసేందుకు చర్యలు తీసుకుంటూ వచ్చారు. అందులో భాగంగా డివిజన్ స్థాయిలో పట్టు సాధించేందుకు.. ఉద్యోగుల్లో జవాబుదారీ తనం తీసుకువచ్చేందుకు డివిజన్‌స్థాయి వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు.

సీతారాముల కల్యాణం నేడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 9.30 గంటలకు సీతారాముల కల్యాణం నిర్వహిస్తామని ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాములోరి పెళ్లి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. రామయ్య పరిణయం చేయించాలనే భక్తులు ఒక టికెట్‌కు రూ.వెయ్యి రుసుం చెల్లించాలన్నారు.

లావనూరులో కొండచిలువ కలకలం

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లావనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో కొండచిలువ కలకలం సృష్టించింది. బుధవారం నివాసాల వద్దకు సుమారు ఏడు అడుగులకుపైగా పొడవున్న కొండ చిలువను చూసి కాలనీవాసులు భయంతో పరుగులు తీశారు. పాములు పట్టే వ్యక్తికి సమాచారం ఇవ్వడంతో దాన్ని పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

MH Fruits కంపెనీ నందు పట్టణాలవారిగా TLగా పని చేయడానికి బాయ్స్ కావలెను. నెల జీతం: 15000 నుండి 20000/-. సెల్: 7075663936.

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను /పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం,జీతం 20K ✆ 8977639662, 8977639663

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ప్రొద్దుటూరు
• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రాజుపాళెంలో సంజీవరాయని స్వామి

రాజుపాళెం, కొండాపురం, దువ్వూరు, న్యూస్‌టుడే: రాజుపాళెం మండలంలోని వెల్లాల సంజీవరాయని స్వామికి బుధవారం హనుమాన్ వ్రతం వైభవంగా నిర్వహించారు. కొండాపురం రామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటలో హనుమాన్ వ్రతం చేశారు.

హుండీ ఆదాయం లెక్కింపు: ప్రొద్దుటూరు పట్టణం: ప్రొద్దుటూరు వసంతపేటలోని చౌడేశ్వరీదేవాలయం హుండీ ఆదాయం లెక్కించగా రూ.2.57లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యుడు లక్ష్మీరెడ్డి తెలిపారు.

బేస్‌బాల్ పోటీల్లో బాలికల సత్తా

మౌనిక, సఫియా

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థులు మౌనిక, సఫియాలు బేస్‌బాల్ పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు తల్లం ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు గండికోట ప్రసాదు తెలిపారు. రాష్ట్రస్థాయి అండర్-14 విభాగంలో మౌనిక, అండర్-17విభాగంలో సఫియా సత్తా చాటారని వివరించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రొద్దుటూరులో ప్రజాదర్బార్ నేడు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు తెదేపా కార్యాలయంలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను, విజ్ఞప్తులను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత శిక్షణ.. భవితకు నిచ్చెన

• పీఎం విశ్వకర్మ యోజనతో యువతకు లబ్ధి

ప్రొద్దుటూరు తపాలా కార్యాలయంలో లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లు అందజేస్తున్న అధికారులు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ ఆధ్వర్యంలో మెరుగైన సుస్థిర జీవనోపాధులను కల్పించాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సంప్రదాయ చేతి వృత్తిదారులకు భరోసా కల్పిస్తున్నారు. పని నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమంతో పాటు లాభసాటి ఆదాయం వచ్చేలా చేయూతనిస్తున్నారు. 2024-25లో ఈ పథకం కింద నమోదు చేసుకున్న దరఖాస్తుదారులకు వృత్తిపరంగా ఉపకరణాలు, యంత్రాలను ఉచితంగా పంపిణీ అందజేశారు. గతేడాది మైదుకూరు, కడప ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల్లో రోజుకు రూ.500 చొప్పున ఉపకారవేతనం, ధ్రువపత్రాలు ఇచ్చారు. ప్రొద్దుటూరు పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లోని 168 మంది రజకులకు వాషింగ్ మిషన్లు, 150 మంది నేతన్నలకు పరికరాలు, 291 మంది భవన నిర్మాణ మేస్త్రీలకు పరికరాలు, మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చారు. ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు, పులివెందుల ప్రధాన తపాలా కార్యాలయాలకు దశలవారీగా సరఫరా చేసిన వీటిని వృత్తికారులకు పోస్టల్ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికులకు మేలు

విశ్వకర్మ యోజనతో ఉచితంగా పంపిణీ చేసిన ఆధునిక యంత్రాల వినియోగంతో భవన నిర్మాణ పనులకు సౌలభ్యంగా ఉంది. శిక్షణ సందర్భంగా వృత్తి నైపుణ్యం పెంపొందించడానికి అవగాహన కల్పించి పరికరాలు అందించారు. దీంతో నిర్మాణ సమయంలో ఉపయుక్తంగా ఉంది. - అంజి, మేస్త్రీ, శంకరాపురం, పెద్దశెట్టిపల్లె పంచాయతీ

పనిభారం తగ్గింది

వస్త్రాలను శుభ్రం చేసేందుకు వాషింగ్ మిషన్ వినియోగిస్తున్నాం. దీంతో పనిభారం, సమయం ఆదాతో పాటు శారీరక శ్రమ తగ్గుతోంది. శిక్షణలో వస్త్రాల శుభ్రతకు పాటించాల్సిన జాగ్రత్తలను నేర్పించారు.
- సాయి దేవి, నేతాజీ నగర్-I

కుట్టు మిషన్ తీసుకున్నా

కుట్టు మిషన్‌తో పాటు ఇతర సామగ్రి తీసుకున్నాను. చీరల ఫాల్స్, చేతి సంచులు, మాస్కులు, లైనింగ్, జాకెట్లు కుట్టేందుకు శిక్షణ ఉపయోగపడింది. పిల్లల చదువుతో పాటు కుటుంబ ఖర్చులకు తన వంతుగా డబ్బు ఇస్తున్నాను.
- భార్గవి, ఆచార్ల కాలనీ, గోపవరం

అల్లికలపై తర్ఫీదు

విశ్వకర్మ యోజనలో నమోదు చేసుకున్న దరఖాస్తు ఆమోదం పొందడంతో కుట్టు, అల్లికలపై మైదుకూరులో శిక్షణ ఇచ్చారు. ఉపకారవేతనంతో పాటు శిక్షణ తీసుకున్నట్లు ధ్రువీకరణపత్రం ఇచ్చారు. రూ.10,493 విలువైన కుట్టు యంత్రం, ఇతర సామగ్రి ఉచితంగా అందజేశారు.
- వై.లావణ్య, బొల్లవరం ఎస్సీ కాలనీ

సమస్యల పరిష్కారానికే రైతన్నా మీకోసం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

పెద్దశెట్టిపల్లెలో రైతులకు సూచనలిస్తున్న డీఏవో చంద్రానాయక్

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లెలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఏవో చంద్రానాయక్, ఏడీఏ అనిత, ఎంఏవో వరహరికుమార్, కొత్తపల్లె సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. • శనగ పంటను ఆశించే పచ్చ పురుగు నివారణకు పక్షి స్థావరాలు తప్పనిసరని వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ రైతులకు సూచించారు. బుధవారం ఏడీఏ అనితా అధ్యక్షతన ఆయన మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి శనగపంటను పరిశీలించారు. • అన్నదాత సమస్యలు పరిష్కరించడమే రైతన్నా మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లేల లింగారెడ్డి అన్నారు. మండలంలోని చెన్నమరాజుపల్లె రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పశు వైద్య కళాశాల విద్యార్థులు, వీఏఏ సుమలత, పశువైద్య సహాయకురాలు స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE X JUDICIAL MAGISTRATE OF FIRST-CLASS RANGAREDDY DISTRICT AT KUKATPALLY.
D.V.C. No. 31 OF 2025
BETWEEN:
Smt.U.Annapurna @ D.Annapurna
Master D.Thejas Reddy @Trinadh Reddy
...Complainants
AND
Desireddy Janardhan Reddy and others
...Respondents
To
1. **Desireddy Janardhan Reddy**, S/o Desireddy Chalapathi Reddy
2. **Smt.Pavani**, W/o D.Sudershan Reddy Both R/o H.No.3/389 & 3/390, SS and Sridevi Apartment, Flat No.201, Proddatur-516360 YSR Kadapa District. A.P. State

WHEREAS the above named complainants have instituted the above said case under the provisions of Domestic Violence Act against you

You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 17-12-2025 in the forenoon to answer claim and further you are hereby directed to file on that day written statement/counter/reply of your defense and to produce on said day all documents in your possession or power upon which be your defense.

Take notice that in default of your appearance on the day before mentioned the court, the matter will be heard and determined in your absence as exparte.

(BY THE ORDER OF THE COURT)
CHETLURU SREENIVAS
G.GIRIH, P.VIJAYA SARDHI Advocates,
6-3-248/K/G2, Banjara Hills,
Hyderabad-500034

బ్రహ్మంసాగర్‌లో చేపపిల్లల విడుదల

చేపపిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: బ్రహ్మంసాగర్‌లో బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ఎఫ్‌డీవో బాలరాజు, డీడీ నాగయ్య, ఏడీఈ సుస్మిత, ఎంపీడీవో రామచంద్రారెడ్డి బుధవారం 12లక్షల చేపపిల్లలను నీటిలో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో బాగంగా చేపపిల్లలను జలాశయంలో విడుదల చేశామన్నారు. త్వరలో మరో 18 లక్షల చేపపిల్లలను వదలుతామన్నారు. తెదేపా నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

● అభివృద్ధి పనులకు భూమిపూజ..

మైదుకూరు: మైదుకూరు పురపాలక శ్రీనగరంలో బుధవారం సిమెంట్‌రోడ్డు, మురుగుకాలువ పనులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భూమిపూజ చేశారు. రూ.17లక్షల వ్యయంతో చేపట్టే పనులను సకాలంలో నాణ్యతతో చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. త్వరలో రూ.10కోట్లు విలువ చేసే పనులు మంజూరు కానున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. పురపాలక కమిషనర్ వై.రంగస్వామి, ఏఈ నిరంజన్‌రెడ్డితోపాటు తెదేపా నాయకులు పాల్గొన్నారు. ● మైదుకూరు పట్టణ సమీప ఎర్రచెరువులో బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా చేప పిల్లలను వదిలారు. చెరువులో 2 లక్షల చేప పిల్లలను వదిలినట్లు వివరించారు.

డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్‌ను జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసులు వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

మహిళలకు చెక్కు పంపిణీ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలు ఉత్పత్తులను తయారీ చేసి మహిళా మార్ట్‌లో విక్రయించాలని తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. పోరుమామిళ్ల వెలుగు మహిళా మార్ట్‌లో సభ్యులకు వచ్చిన లాభం రూ.7,45,172 విలువైన చెక్కును సభ్యులకు అందజేశారు. మహిళలు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకుడు బొజ్జా రోషన్న, తెదేపా మండల అధ్యక్షుడు భైరవప్రసాదు, డీపీఎం రఘునాథ్‌రెడ్డి, సర్పంచి సుధాకర్, ఏపీఎం వీరాంజనేయులు, వెలుగు మహిళా మార్ట్ సీసీ నాయుడు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు చర్యలు

కొండాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఎంఈవోలు ఓబులేశు, రామయ్య బుధవారం తెలిపారు. మండలంలోని పొట్టిపాడు జడ్పీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ పోస్టు భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తుతో పాటు విద్యార్హత పత్రాలు, బ్యాంకు ఖాతా సంఖ్య, ఫొటోలతో ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.


21వ వర్ధంతి
'యేసు మృతిపొంది తిరిగి లేచెనని నమ్మిన యెడల యేసు నందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడా వెంటబెట్టుకొని వచ్చును.' 1 థెస్స. - 4:14
అందరి మనసులు ఆకట్టుకొని అందని లోకానికి చేరి 21 సంవత్సరాలు గడిచిననూ మీతో గడిపిన క్షణాల్ని మరువలేము. ఇప్పటికీ, ఎప్పటికీ నిన్ను తలుస్తూ నీ ఆత్మకు శాంతి కలగాలని స్మరిస్తూ... మా కన్నీటి నివాళి.
సత్తెనపల్లి ప్రతాప్ మనోహర్ దేవదత్తు
Teacher
జననం : 06.04.1965 మరణం : 4-12-2004
భార్య : డి.వాణి హెవీన
Office Superintendent, ఏరియా హాస్పిటల్, రాజంపేట.
కుమారుడు : ఎస్.రుత్విక్ అశోక్ మనోహర్
కుమార్తెలు : ఎస్.డెన్ని శ్రీహిత మనోహర్, ఎస్.డీన సాహితి మనోహర్

6వ వర్ధంతి
మంచికీ, మానవత్వానికీ మారుపేరుగా నిలిచి అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన కీ॥శే॥ కడప నారాయణ గారు మా నుండి భౌతికంగా దూరమై దైవసన్నిధికి చేరి 6 సం॥లు గడిచిననూ మీ జ్ఞాపకాలు స్మరిస్తూ... మీ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము.
కీ॥శే॥ కడప నారాయణ
Ex.MPTC
దొరసానిపల్లె, ప్రొద్దుటూరు.
జననం : 1-1-1937 మరణం : 4-12-2019
కుమారులు, కోడళ్ళు, కుమార్తెలు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు

ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు ప్రాంతీయ వైద్యశాలను అన్నమయ్య జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయ క్వాలిటీ మేనేజరు నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఆసుపత్రిని సందర్శించి ప్రతి విభాగాన్ని పరిశీలించారు. వైద్యుల పనితీరు, సమయపాలన గురించి ఆరా తీశారు. ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రఫీక్‌పాషా పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కార్యాలయ క్వాలిటీ మేనేజరు నాగరాణి చిత్రంలో సూపరింటెండెంట్ రఫీక్‌పాషా

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

మైదుకూరులో ప్రసంగిస్తున్న న్యాయమూర్తి ఖాజామొయినుద్దీన్

జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు, కలసపాడు, పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : దివ్యాంగులపై చిన్నచూపు వద్దని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మైదుకూరులో న్యాయసేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎస్.ఖాజామొయినుద్దీన్ పాల్గొని మాట్లాడారు. బద్వేలులో సాయిరాం విభిన్న ప్రతిభావంతుల సంఘానికి రుణ సాయం కింద రూ.5 లక్షల మెగా చెక్కును పుర కమిషనర్ నరసింహారెడ్డి అందజేశారు. జమ్మలమడుగు భవిత కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పోరుమామిళ్ల భవితకేంద్రంలో ప్రతిభచాటిన దివ్యాంగులకు బహుమతులు అందచేశారు. కలసపాడు మండలం పిడుగుపల్లె ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎం.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగ ఉపాధ్యాయుడు బి.రామచంద్రారెడ్డిని సన్మానించారు.

క్రీడలతో మానసికోల్లాసం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విశ్రాంత ఇంజినీరు దామోదర్‌రెడ్డి, హెచ్ఎం జ్యోతిషా పేర్కొన్నారు. బుధవారం బద్వేలు పట్టణంలోని ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో బద్వేలు, జమ్మలమడుగు, మైదుకూరు డివిజన్లకు సంబంధించిన విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, క్రికెట్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మైలవరం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నగదు చోరీ.. కేసు నమోదు

పెద్దముడియం: మండల పరిధిలోని సుద్దపల్లె గ్రామంలో సింగం వెంకటలక్ష్మమ్మ ఇంటిలోని రూ.3.5 లక్షల నగదు చోరీకి గురైనట్లు ఆమె కుమారుడు జయవర్ధన్‌రెడ్డి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 2న వెంకటలక్ష్మమ్మ కూలీ పనికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం, బీరువాను పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ సుబ్బరావు తెలిపారు.

నిందితులను శిక్షించాలని నిరసన

జమ్మలమడుగు: నెల్లూరులో గంజాయికి వ్యతిరేకంగా పోరాడి ముఠా చేతిలో హత్యకు గురైన కళాకారుడు పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. హత్యకు నిరసనగా బుధవారం రాత్రి స్థానిక పాత బస్టాండ్‌లోని గాంధీ కూడలిలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నారాయణ, ముని, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల్లో సమన్యాయం పాటించాలి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగోన్నతుల్లో సమన్యాయం పాటించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ మేరకు స్థానిక గాంధీరోడ్డులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు, పట్టణ జేఏసీ అధ్యక్షుడు మస్తాన్, నాగార్జున, జేఏసీ సభ్యులు సురేష్, రఫీ, శివ, శంకర్‌రెడ్డి, సుదర్శన్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం

భవనాల పక్కనే జరుగుతున్న నిర్మాణపనులు

పిల్లరు కనిపించేలా తవ్వకాలు

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడులోని గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడు జడ్పీ ఉన్నత పాఠశాలకు నూతనంగా నిర్మించిన భవనాలు ప్రారంభించకుండానే గోతులు పడుతున్నాయి. రూ.3 కోట్లతో నూతన భవనాలు నిర్మించినా కొన్నేళ్లుగా ప్రారంభానికి నోచుకోలేదు. తాజాగా స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పక్కనే నాడు-నేడు కింద రూ.41.64 లక్షలతో నిర్మించిన భవనాల కింద గోతులు పడేలా పునాది పనులు చేశారు. దీంతో భవనంలోని బండచప్పట దెబ్బతినే అవకాశముంది. తర్వాత భవనాలకు ముప్పు వాటిల్లే అవకాశముంది. ఇంజినీర్ల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని స్థానికంగా విమర్శలున్నాయి. ఈ సమస్యపై పంచాయతీరాజ్ ఇంజినీరు చంద్రమౌళిని వివరణ కోరగా భవనం కిందపడిన గోతులను పూడ్చివేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ద్వితీయ వర్ధంతి
ఆత్మీయత, ఆప్యాయత కలగలిగి.. కల్మషం లేని మహోన్నత వ్యక్తిగా..
మీ జీవన ప్రయాణములో, క్రమశిక్షణే ఊపిరిగా.. కష్టమే ఇష్టంగా..
చెరగని చిరునవ్వుతో అందరి హృదయాలలో గొప్ప పేరును
సంపాదించుకున్న మీరు భౌతికంగా దూరమైనా
మీ మధురస్మృతులు, జ్ఞాపకాలు ఎప్పటికి మాలో పదిలం...
మా తండ్రి గారైన
సారథిప్రెస్, శ్రీరంగ కార్డ్స్ అధినేత
శ్రీ చెన్నంశెట్టి రంగస్వామి గారి
ద్వితీయ వర్ధంతి సందర్భముగా
మా నాన్న గారి ఎనలేని ప్రేమను స్మరించుకుంటూ...
వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ...
కుమారులు మరియు సారథిప్రెస్ రంగప్ప గారి కుటుంబ సభ్యులు
జననం 1949 కార్తీక పౌర్ణమి
మరణం 2023 కార్తీక సప్తమి

అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుప్రజ

బద్వేలు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బద్వేలులో మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎన్.సుప్రజ, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారు హాజరయ్యారు. బద్వేలు మార్కెట్ యార్డు ఏర్పాటుకు దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి కృషి ఎనలేనిదని స్పష్టం చేశారు. బద్వేలు మార్కెట్లో నిలిచిపోయిన పనులను పూర్తి చేయడంతో పాటు రైతు బజారును ప్రారంభిస్తామన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా సుప్రజ, వైస్‌ఛైర్మన్‌గా బి.రవీంద్రారెడ్డి, డైరెక్టర్లగా కె.రాజమ్మ, బి.లక్ష్మీదేవి ఎస్.ప్రతాప్, ఎస్‌బి.రసూల్, శివకుమార్, కుప్పయ్య, టి.హుసేనమ్మ, కె.వెంకటసుబ్బయ్య, కె.నాగరాజు, చంద్రకళావతి, ఎం.నౌషద్ బేగం, సీహెచ్.సుబ్బారావు, బి.ప్రత్యూషలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదరెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రంతూ, భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, కూటమి నాయకుడు బొజ్జా రోషన్న, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రలతో విజ్ఞానం

గండికోటలో అంబేడ్కర్ గురుకుల పాఠశాల బాలికలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాల అంబేడ్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థినులు బుధవారం గండికోటకు విజ్ఞాన విహారయాత్ర వెళ్లారు. మొత్తం 46 మంది ప్రత్యేక బస్సులో వెళ్లారు. చదువుతో పాటు విజ్ఞానం అవసరమని వైస్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, సిరి తెలిపారు.

దుకాణదారులకు స్థలం కేటాయింపు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో పాత సత్రాలను తొలగించిన ప్రదేశంలో బుధవారం దుకాణదారులకు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పోలీసు బందోబస్తు మధ్య హద్దులతో కూడిన స్థలాలను కేటాయించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 25 మందికి స్థలాలు కేటాయించారు. మిగిలి ఉన్న స్థలంలో ఎవ్వరికి కేటాయించకుండా మఠం అవసరాల మేరకు వినియోగించుకుంటామన్నారు.

శ్రద్ధాంజలి
శ్రీ గాధంశెట్టి రామ వెంకటసుబ్బయ్య గారు తేదీ : 03.12.2025 బుధవారం పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వీరి అంతిమయాత్ర తేదీ : 05.12.2025 శుక్రవారం మా స్వగృహం నుండి బయలుదేరి ఆర్యవైశ్య శ్మశానవాటిక నందు జరుగును.
శోకతప్త హృదయాలతో...
శ్రీ గాధంశెట్టి రామ వెంకటసుబ్బయ్య (మోహన్)
(S/O పూజ్య గాధంశెట్టి సోమయ్యశెట్టి-లక్ష్మీదేవమ్మ)
3/252, ప్రకాష్‌నగర్, గౌతం స్కూల్ దగ్గర, ప్రొద్దుటూరు.
జననం : 03.04.1940 మరణం : 03.12.2025
భార్య : గాధంశెట్టి వెంకట సుబ్బమ్మ
కుమారులు :
Er. జి.చంద్రశేఖర్ (USA)
Dr. జి.కిరణ్‌కుమార్ BDS
మరియు కుటుంబ సభ్యులు
Cell : 9440359442, 9440180770, 9440094321

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

అరటి పంటలో తెగుళ్లను వివరిస్తున్న శాస్త్రవేత్త శిరీష, అధికారులు

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: అరటి తోటల సాగులో సస్యరక్షణ చర్యలతో మెరుగైన దిగుబడులు సాధించటంతో పాటుగా ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చని అరటి పరిశోధనాకేంద్రం శాస్త్రవేత్త శిరీష అన్నారు. మండలంలోని బలపనూరు, గురిజాల గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన అరటి రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పలు సూచనలు ఇచ్చారు. అనంతరం జిల్లా ఉద్యానాధికారి సతీష్ మాట్లాడుతూ. . కాయలు శీతాకాలం దెబ్బతినకుండా ఉండాలంటే ప్లాస్టిక్ తొడుగులు వాడాలన్నారు. మండల ఉద్యాన అధికారి మధుమల్లేశ్వరరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

తాగు నీటి పథకాల పరిశీలన

సీపీడబ్ల్యూఎస్ పథకాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అంజలాదేవి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులకు తాగునీటిని సరఫరా చేసే సీపీడబ్ల్యూఎస్ (సమగ్ర రక్షిత మంచి నీటి) పథకాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అంజలాదేవి బుధవారం తనిఖీ చేశారు. మంచినీటి పథకంలో క్లోరినేషన్ జరిగే విధానాన్ని బుధవారం ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆటో క్లోరినేషన్ విధానం ద్వారా నీటిని శుద్ధి చేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. సరఫరాలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట ఏఈఈ శశివర్ధ ఉన్నారు.

వడ్డెరుల సంక్షేమానికి కృషి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలో వడ్డెరుల సంక్షేమానికి తెదేపా ఎంతో కృషి చేస్తోందని జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు రమణయ్య, బాలకొండయ్యలు అన్నారు. వడ్డెర సంక్షేమ సంఘం నగర అధ్యక్షులుగా ప్రసాద్, నగర యువత అధ్యక్షుడిగా శివకుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం కడపలోని ఆ సంఘం కార్యాలయంలో వారిని సన్మానించారు. వారు మాట్లాడుతూ.. నగరంలో వడ్డే ఓబన్న కాంస్య విగ్రహం ఏర్పాటుకు కలెక్టర్ సిఫారసు లేఖ ఇవ్వడం సంతోషమన్నారు. జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రగిరినారాయణ, నాయకులు వెంకటసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నగర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ప్రసాద్, శివకుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

కార్మికుల బిడ్డలు.. హాకీలో వీరులు

● స్టిక్ చేతపడితే పతకాల పంటే ● పులివెందుల క్రీడాకారులు ఆదర్శం

పులివెందుల, న్యూస్‌టుడే: వారిది పేద కుటుంబం. చిన్నప్పటి నుంచి హాకీపై మక్కువతో కఠోర సాధన చేసి అండర్-14 విభాగంలో రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వారే పులివెందులకు చెందిన చరిత, రాజశేఖర్. వీరు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొననున్నారు. వారి నేపథ్యంపై కథనం.

హాకీ ఆడుతున్న క్రీడాకారులు

భారత జట్టు తరపున ఆడాలన్నదే లక్ష్యం

అమ్మానాన్న నక్కా రాజశేఖర్, అనూషలు పులివెందులలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ నన్ను కష్టపడి చదివిస్తున్నారు. నాకు చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఎంతో ఇష్టం. హాకీపై ఉన్న ఆసక్తిని గుర్తించిన వారు ఎంతగానో ప్రోత్సహించారు. కోచ్ రవికుమార్ నుంచి తర్ఫీదు పొందాను. గత నెల తిరుపతి జిల్లా చంద్రగిరిలో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ జట్టుకు ఎంపికయ్యాను. భవిష్యత్తులో భారత హాకీ జట్టుకు ఎంపిక కావాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. **- నక్కా చరిత, రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాకారిణి**

క్రీడల కోటాలో ఉద్యోగం సాధిస్తా

జాతీయ స్థాయి హాకీ క్రీడా పోటీల్లో విజయం సాధించేలా కోచ్ మమ్మల్ని సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని దేశం తరఫున ఆడాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నా. నాన్న సునీల్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. అమ్మ వసుంధర గృహిణి. వారితో పాటు కోచ్ ప్రోత్సాహంతో ముందుకెళ్తున్నా. భవిష్యత్తులో క్రీడల కోటాలో ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం ఉంది. **- చాగలమర్రి జగన్‌మోహన్, రాష్ట్ర స్థాయి హాకీ క్రీడాకారుడు**

స్వచ్ఛ పంచాయతీ పురస్కారం కమలాపురానికి రావాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి

కమలాపురం, న్యూస్‌టుడే: స్వచ్ఛ పంచాయతీ అవార్డు ఈ సారి కమలాపురానికే వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో బుధవారం ఎంపీపీ గండి భారతి అధ్యక్షతన ఎంపీడీవో కిజియా ఆధ్వర్యంలో మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రోజూ కార్యదర్శులు గ్రామీణుల వద్దకు వెళ్లి పరిసరాల్లో చెత్తాచెదారం వేయొద్దంటూ అవగాహన కల్పించాలన్నారు. రైల్వే గేట్‌తో ఇబ్బందులు పడుతున్నామని పాచికలపాడు సర్పంచి రామసుబ్బారెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ 'రెండు రోజుల్లో ఆర్వోబీకి టెండర్లు పిలుస్తారని.. సంక్రాంతిలోపు పనులు ప్రారంభమవుతాయని.. ఏడాదిన్నర లోపు పూర్తవుతుందని చెప్పారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. జడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర, ఉప ఎంపీపీ చెన్న కేశవరెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయితీపై దాణా పంపిణీ : పందిళ్లపల్లెలో రైతులకు 50 శాతం రాయితీతో పశువుల దాణాను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, కమలాపురం సహాయ సంచాలకులు ఉత్తయ్యలతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు.

ఘనంగా హనుమత్ వ్రతం

ప్రత్యేకాలంకరణలో అంజన్న

చక్రాయపేట, న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన గండి శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుమల వేద పాఠశాల రామానుజాచార్యులు శిష్య బృందం, ఆలయ ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజారమేష్‌ల నేతృత్వంలో చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య, మాజీ ఆలయ ఛైర్మన్ వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు తీరని అన్యాయం

వేంపల్లె, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆరోపించారు. వేంపల్లెలో బుధవారం ఆయన మాట్లాడారు. అరటి, చీనీ, నిమ్మ, మామిడి, మిర్చి, పొగాకు, ఉల్లి లాంటి పంటకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారన్నారు. రైతులకు ఇన్‌పుట్ రాయితీ అందలేదన్నారు.

అనధికార నిర్మాణాలను సత్వరం క్రమబద్ధీకరించుకోవాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో అనుమతి లేకుండా నిర్మించిన అనధికార నిర్మాణాలను సత్వరం క్రమబద్ధీకరించుకోవాలని కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ కృష్ణసింగ్, వేంపల్లె గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసిందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువును 2026 జనవరి 26 వరకు పొడిగించిందన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ సజావుగా సాగాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: పేదలకు నిత్యావసర సరకుల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఇవ్వొద్దని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యుడు డాక్టర్ హరీష్ అన్నారు. వేంపల్లె పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న రేషన్ దుకాణాలను బుధవారం పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణదారులు కార్డుదారులకు ఇచ్చే నిత్యావసరాల్లో తూకం తగ్గించి ఇస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. పులివెందుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ చొక్కం మల్లికార్జున, ఇడుపులపాయ జయచంద్రుడు పాల్గొన్నారు.

అధిక ఫీజుల వసూళ్లపై విచారణకు డిమాండ్

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడిన కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పాఠశాల విద్య ఆర్జేడీ కార్యాలయం ఎదుట బుధవారం విద్యార్థి, యువజన సంఘాలు, పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అధిక ఫీజులు వసూలు చేసిన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా విద్యా శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. నాయకులు అంకన్న, ఓబులేసుయాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పేరుతో మోసం

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తానని నగదు తీసుకుని మోసగించిన వ్యక్తిపై సంతపేట పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. సంతపేటలో కామాక్షి నివాసం ఉంటున్నారు. వేములకు చెందిన రాజశేఖర్ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె వద్ద 2021లో రూ.5 లక్షల నగదు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకపోవడంతో ఆమె నిలదీయగా రూ. లక్ష తిరిగి ఇచ్చాడు. కామాక్షి, ఆమె కుమార్తె నగదు అవసరమని రాజశేఖర్‌ను సాయం అడిగారు. ఆయన వారి వద్ద ఉన్న 40 గ్రాముల బంగారు ఆభరణాలను ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలో పెట్టి రూ. 3,29,400 రుణం ఇప్పించాడు. వారికి తెలియకుండా అదే బంగారంపై అదనంగా మరో రూ.60 వేలు రాజశేఖర్ తీసుకున్నాడని బాధితులకు ఇటీవల తెలిసింది. దీంతో వారు ప్రశ్నించగా స్పందించలేదు. ఈ మేరకు బాధితురాలు బుధవారం సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న బడి బస్సుల తనిఖీలు

బస్సులో అగ్ని నిరోధక పరికరాన్ని పరిశీలిస్తున్న బ్రేక్ ఇన్‌స్పెక్టరు విజయభాస్కర్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: పాఠశాలల బస్సులను రవాణా శాఖ అధికారులు నాలుగు రోజులుగా ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. నాలుగు రవాణాశాఖ కార్యాలయాల పరిధిలో 62 బస్సులను తనిఖీ చేయగా వాటిల్లో 38 బస్సులు నిబంధనల మేరకు ఉండగా, 24 బస్సుల్లో లోపాలున్నాయి. వాటిన్నింటికి నోటీసులిచ్చి పంపించారు. కడపలోని ఆర్టీవో కార్యాలయంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయ భాస్కర్ వాహనాలను పరిశీలించారు. లోపాలున్న బస్సులను తిరిగి బాగు చేసుకొని రావాలని యజమానులకు సూచించారు. తనిఖీలు చేయించుకోకుండా రోడ్డు ఎక్కితే కేసులు నమోదు చేసి, బస్సును జప్తు చేస్తామని తెలిపారు.

సాంకేతిక పద్ధతుల్లో పంటల సాగు లాభదాయకం

పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, ఏవో తదితరులు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పాతసంగటిపల్లె గ్రామ సచివాలయంలో కార్యశాల ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సాగులో ఉన్న శనగ, మినుము, నువ్వుల పంటల్లో వచ్చే వివిధ రకాల తెగుళ్లు వాటి నివారణకు సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. శాస్త్రవేత్త సునీల్, ఏవో కృష్ణ సుమంత్‌రెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల: ప్రకృతి వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పులివెందుల ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పులివెందుల మండలం యర్రబల్లె-2 సచివాలయం, ఇ.కొత్తపల్లె రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. రైతులకు చేకూరే ప్రయోజనాలను వ్యవసాయ శాఖ సిబ్బంది వారం రోజులకు ప్రభుత్వ పథకాలను వివరించిందన్నారు. మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందించాలి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యం పెంపొందించాలని ఎంఈవో-2 వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. మండలంలోని మృకుండాశ్రమం ప్రాథమిక పాఠశాల, కొత్తమాధవరంలోని శ్రీకర్ విద్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు. పిల్లలతో ముఖాముఖి నిర్వహించారు. ఎంఈవో-2 మాట్లాడుతూ.. భావి పౌరులకు నైతిక విలువలను నేర్పించాలని గురువులకు సూచించారు. విద్యార్థి వికాసానికి శాస్త్ర విజ్ఞానం, దైవ విశ్వాసం రెండు కీలకమేనని తెలిపారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎంఈవో-2 బ్రహ్మయ్య

ప్రతి కార్యకర్త సైనికుడవ్వాలి

మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రతి కార్యకర్త ఓ సైనికుడై వైకాపా కోసం పని చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పులివెందులలోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి మండల, గ్రామ కమిటీల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని.. అభివృద్ధి పనులు చేపట్టకుండా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు ఎలా అడుగుతారన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలో కేవలం కుట్రలు, కుతంత్రాలు చేసి గెలిచారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కూటమి గెలిచే ప్రసక్తే లేదన్నారు. వైకాపా జెండా ఎగురవేయడం ఖాయమని చెప్పారు. వైకాపా ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 4 వరకు జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఉపాధ్యక్షుడు నరసయ్య పిలుపునిచ్చారు. ఒంటిమిట్టలో బుధవారం ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర విధానాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని పోరాటం చేస్తున్నామని, మోదీ సర్కారు మాత్రం స్పందించడం లేదన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌బాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజీ-28, క్యారెట్-60, బీన్స్-55, బీట్‌రూట్-45, కీర-30, దోస-40, దొండకాయలు-50, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-30, మిరపకాయలు 40, వంకాయలు-20, బెండకాయలు-40, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-55, అలసందకాయలు-50, ఆనపకాయలు-60, ఉల్లిపాయలు-20, 25.

బాధ్యతలు స్వీకరించిన ఏపీసీ

కడప విద్య, న్యూస్‌టుడే : జిల్లా సమగ్రశిక్ష అదనపు పథక సమన్వయకర్త (ఏపీసీ)గా ప్రేమంత్‌కుమార్ బుధవారం నగరంలోని జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా ఏపీసీగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో విధులు నిర్వర్తించిన ఈయనను ప్రభుత్వం జిల్లాకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. జిల్లా ఏపీసీగా ఉన్న నిత్యానందరాజులు నంద్యాల ఏపీసీగా బదిలీపై వెళ్లారు.

కార్పొరేట్ సంస్థల సేవలో తరిస్తున్న ప్రభుత్వాలు

మారుతీనగర్, న్యూస్‌టుడే: కేంద్రంతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి కార్పొరేట్ సంస్థల సేవలో మునిగి తేలుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ తెగనమ్ముతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర విమర్శించారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం నగర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ 12 ఏళ్ల పాలనలో అన్ని రంగాల్లో విఫలం చెందారని కేవలం అంబానీ, ఆదానీ, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడంలో సఫలమయ్యారని విమర్శించారు. సమావేశంలో నగర కార్యదర్శి వెంకటశివ, నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు మంజూరుకు డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: అర్హులందరికీ కూటమి ప్రభుత్వం నివాస స్థలాలు, ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం పేదలకు ఇవ్వాల్సిన పథకాలపై రాకపా రాష్ట్ర కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం స్పందించి పేద ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీ స్థానిక నగరపాలక కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ది రామయ్య, రాకపా నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, తస్లీం, బాల చెన్నయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనిస్తే అద్భుతమైన ఫలితాలు

దివ్యాంగులకు గృహోపకరణాలను అందిస్తున్న ఎంఈవో రామానాయుడు, పురపాలక కమిషనర్ రాముడు

పులివెందుల, న్యూస్‌టుడే: దివ్యాంగులకు చేయూతనిస్తే అన్ని రంగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని ఎంఈవో రామానాయుడు, పురపాలక కమిషనర్ రాముడు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని భవిత పాఠశాలలో బుధవారం వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగుల స్ఫూర్తిదాత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మానవత స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ డీవీ కొండారెడ్డి దివ్యాంగులకు గృహోపకరణాలు పంపిణీ చేశారు. పులివెందుల ప్రాంత దివ్యాంగులకు విజేత పాఠశాల ఓ వరం లాంటిదని వైకాపా ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ విజయభాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లె: దివ్యాంగుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ యోగీశ్వరబాబు పేర్కొన్నారు. స్థానిక భవిత దివ్యాంగుల వనరుల కేంద్రంలో చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు.

పూల గుత్తపత్రాల పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: రాజంపేట మండలం బోయనపల్లెలో తితిదే నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కైంకర్యాలు, మూలవరులు, దేవతామూర్తుల అలంకరణకు అవసరమైన పూలు సరఫరా చేయడానికి బుధవారం టెండర్లు పిలిచారు. ఇద్దరు గుత్తేదారులు పోటీపడ్డారు. రాయచోటికి చెందిన పద్మావతి కిలోకి రూ. 98కు సరఫరా చేస్తామని ముందుకు రావడంతో ఆమెకు సరఫరా బాధ్యతలు అప్పగించాలని ఇక్కడి నుంచి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఏఈ కళావతి, పర్యవేక్షకుడు హనుమంతయ్య పాల్గొన్నారు.

డ్రోన్లతో మత్తుపై నిఘా



డ్రోన్ కెమెరాతో గంజాయి, డ్రగ్స్ తాగే వారిపై నిఘా పెట్టిన పోలీసులు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ ఆదేశాల మేరకు ఒకటో పట్టణ ఠాణా పరిధిలోని ఖాళీ ప్రదేశాలు, పాడుబడిన భవనాలపై డ్రోన్ కెమెరాలతో పోలీసులు జల్లెడ పట్టారు. గంజాయి, డ్రగ్స్ ఇతరత్ర మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని కాపాడేందుకు డ్రోన్ కెమెరాలతో వారిని గుర్తిస్తున్నారు. పాతబస్టాండు, బుగ్గవంక వంతెన, గుర్రాలగడ్డ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ తాగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

❖ జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా ఠాణాల పరిధిలోని ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు లేవని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఎవరైనా తాము పోలీసులమంటూ భయపెట్టి డబ్బులు అడిగితే వెంటనే సమీపంలోని ఠాణాకు ఫోన్ చేయాలని తెలిపారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

నిధులొచ్చేనా.. చెరువు బాగు పడేనా!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట మండల పరిధి కోనరాజుపల్లె ఎగువన అటవీ ప్రాంతంలో ఉన్న అశ్వర్థ నారాయణ చెరువు నిర్వహణను పాలకులు గాలికొదిలేశారు. దీని కట్ట 2001 అక్టోబరులో వచ్చిన వరదలకు తెగిపోయింది. నీటిని విడుదల చేసే తూము ప్రాంతంలో కోతకు గురైంది. ఇప్పటికే 24 ఏళ్లు కాలం కరిగిపోయింది. ఇంత వరకు మరమ్మతులకు నోచుకోలేదు. గతంలో పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో ఈ చెరువు ఉండేది. ఆ తర్వాత పెనుశిల నరసింహ అభయారణ్యం పరిధిలోకి చేర్చారు. ఆయకట్టు 80 ఎకరాలు ఉంది. రెండు దశాబ్దాలు గడిచినా నేటికీ ఎలాంటి పనులు చేపట్టలేదు.

✶ పాతికేళ్ల కిందట కొండలు, కోనల్లో సంచరిస్తున్న వన్యప్రాణులు, అడవి జంతువులకు తాగేందుకు నీరు సరిపడా అందుబాటులో ఉండేది.

ఎప్పుడు చూసినా జలసవ్వడితో సందడిగా ఉండే చెరువు ప్రస్తుతం బోసిపోయి దర్శనమిస్తోంది. కట్ట తెగిపోయిన సమయంలో పంచాయతీ రాజ్ శాఖ అనుమతి తీసుకుని నీటి పారుదల శాఖ సాంకేతిక నిపుణులు మరమ్మతులు చేయాలని మొదట్లో సంకల్పించినా కొంతమేర చేసిన తర్వాత అటవీ శాఖ అధికారులు అనుమతి లేదంటూ పనులు ఆపేశారు. ఆ తర్వాత ఇంతవరకు కదలిక లేదు.

చెరువులో నుంచి దిగువనకు వెళ్తున్న నీరు

ప్రభుత్వానికి అదనపు భారం

✶ వేసవి కాలం వస్తే కోనరాజుపల్లెలో తాగు సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. తాగేందుకు గుక్కెడు జలం దొరక్క ట్యాంకర్ల ద్వారా రవాణా చేయాల్సి వస్తోంది. దప్పిక చూపులు రాకుండా ప్రత్యామ్నాయంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ట్యాంకర్లను ఏర్పాటు చేసి సరఫరా చేస్తున్నారు. ఏటా ప్రభుత్వంపై అదనపు భారం పడుతోంది. రెండేళ్ల కిందట జల వనరుల శాఖ అధికారులు సర్వే చేసి రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు. ఇప్పటికీ ఎలాంటి ఆమోదం లభించలేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ రాక

06, 07.12.2025న తేదీన మొదటి శని, ఆదివారము కడప "బొల్లినేని డయాగ్నస్టిక్ సెంటర్" నందు

డా॥ సి.యస్.శ్రీనివాసరాజు, M.D., D.M., గుండె వ్యాధుల సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్

బొల్లినేని డయాగ్నస్టిక్ సెంటర్

పాలెం పాపయ్య వీధి, కడప.

08562-273698, Cell : 9848120449.

21వ వర్ధంతి



సత్తెనపల్లి ప్రతాప మనోహర్ దేవదత్తు

Teacher

జననం : 06.04.1965 మరణం : 4-12-2004

భార్య : డి.వాణి పెవిలిన, Office Superintendent

కుమారుడు : ఎస్.ఋత్విక్ అశోక్ మనోహర్

చతుర్థ వర్ధంతి

ప్రేమకు, స్నేహానికి, మంచికి, మానవతకు ఆదర్శంగా నిలిచిన నువ్వు మా నుండి దూరమై 4 సంవత్సరాలైనా నిరంతరం నీ జ్ఞాపకాలు వెంటాడుతునే ఉన్నాయి. నీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో... అశ్రునయనాలతో...

నాన్న : చల్లా లక్ష్మిరెడ్డి, APGB, Retd. Manager

అమ్మ : లింగందిన్నె రాజేశ్వరి, Asst. Manager Retd. APGB, Kadapa.

కీ॥శే॥ చల్లా మనోజ్‌కుమార్‌రెడ్డి

జననం : 28.11.1990

మరణం : 04.12.2021

చెల్లెలు : డా॥ చల్లా ఇంద్రాణి, D.M. (Neuro)..

అమ్మమ్మ : లింగందిన్నె ప్రమీల మరియు బంధుమిత్రులు

(c) eenadu